Andhra University Series No. 18.

HISTORY

OF

TELUGU LANGUAGE

(IN TWO VOLUMES)

BY

C. NARAYANA RAO, M.A., L.T., Ph.D.,

Lecturer in Languages, C. D. College, Anantapur.

(Published from the income derived from the Maharajah of Bobbili Endowment for the furtherance of research in Sanskrit and Telugu.)

VOL. II.



WALTAIR.

PRINTERS :

ANANDA PRESS, MADRAS.

1937.

All Rights Reserved]

[**Rs. 6.**

[30-c-27(17-2-37)—300]

ఆంధ్ర విశ్వకళాపరిషద్ గ్రంథమాల

(18-వ ప్రచురణము)

శ్రీ

ఆంధ్రభాషాచరిత్రము

కర్త:

చిలుకూరి నారాయణరావు, ఎమ్. ఏ., ఎల్. టి., పి హెచ్. డి.

సంస్కృతాంధ్ర కర్ణాటక భాషాధ్యాపకుడు,

రాయలసీమ కళాశాల, అనంతపురము.

2-వ భాగము.

వాల్తేరు.

1937

ముద్రణ:

ఆనంద ముద్రణాలయమునందు

ముద్రితము.

సర్వస్వామ్య సంకలితము]

[రూ. 6-0-0

ఆంధ్రభాషా చరిత్రము.

ఏడవ ప్రకరణము.

వ్యాకరణము.

వాక్యము.

ఇంతవఱకును ప్రత్యేకధ్వనులు, ధ్వనులకు గుఱుతులగు వర్ణములు, ధ్వనుల సముదాయములగు పదములు, పదములచేరిక గలిగిన సమాసములు, అను విషయములను గూర్చి ముచ్చటించియుంటిమి. కాని, యివి యెవ్వి యును భాషకాఁజాలవు. మనోగతాభిప్రాయము సంపూర్ణము నఖండమైన దనియు, నట్టి సంపూర్ణాఖండాభిప్రాయమును దెలుపఁగల ధ్వని వాక్యమే యగుననియు నాఱవయధ్యాయము నాదియందు సూచించియుంటిమి. 'పుస్తకము' అను పదమునందు పు, స్త, క, ము, అను ప్రత్యేకాక్షరములు గుఱుతులుగాఁ గల ధ్వనులకు స్వతంత్రార్థ మెట్లు లేదో, యట్లే 'నేను పుస్తక మును చదువుచున్నాను' అను వాక్యమున 'నేను, పుస్తకమును, చదువు చున్నాను' అను ప్రత్యేకపదములకును స్వతంత్రార్థము లేదు. సంపూర్ణ వాక్యమే యొక యభిప్రాయమునకు గుఱుతై యర్థవంత మగుచున్నది. వైయాకరణులు వాక్యమును పదములుగా విడఁదీయుట యస్వాభావికమును కృత్రిమము నగుచున్నది. తెలియనివారి కర్థవివరణముఁ జేయుటకై వారట్లు విడఁదీయుదురు.

వాక్యము ప్రధానము కాదనియు స్వతంత్రార్థములుగల ప్రత్యేక పదముల సముదాయమే వాక్యమనియు, వాక్యమందలి పదముల యర్థము కంటె వాక్యమునర్థము భిన్నము కాదనియు పదవాదు లందురు. కాని, యీ వాదమును వైయాకరణు లంగీకరింపలేదు. శబ్దరూపమగు వాక్య మవ్యక్త మును, నిత్యమును నఖండమునగు వాక్యస్ఫోటమునకు వ్యక్తరూపము. అవ్యక్త, నిత్య, అఖండబ్రహ్మమునుండి వ్యక్తానిత్య ఖండ ప్రపంచ మెట్లు కలుగుచు న్నదో యట్లే అవ్యక్త నిత్యాఖండ స్ఫోటమునుండి వ్యక్తానిత్య ఖండవాక్య మును గలుగుచున్నది. వ్యక్తవాక్కుచ్చరింపఁబడినంతనే మఱుఁగుపడిపోవు చున్నను దానికి మూలమగు స్ఫోట మెల్లప్పుడును వికారము నొందక యట్లే యుండును. కావుననే యనేక కాలములందు భిన్నవాక్యములతోఁ దెలుపఁబడిన

యభిప్రాయము మాత్ర మొక్కటియేయై మాఅకయుండును. వాక్యమే సంపూర్ణస్వతంత్రాభిప్రాయమును దెలుపునది. స్వతంత్రములై, స్వతంత్రార్థములు గలవిగఁ గాన్పించు పదముల యర్థము వాక్యమునర్థమునంకు లీనమై పోవును. వాక్యమున కర్థము ప్రతిభవలనఁ గలుగుచున్నది. ఈ ప్రతిభ ప్రతివ్యక్తికిని సహజమైనది; పూర్వజన్మవాసనవలన నది కలుగుచున్నది. అది యింద్రియములనుండికాని, యనుభవమువలనఁ గాని కలుగునది కాదు. ఈ ప్రతిభకు సంస్కారము, భావన యను పేళ్లును గలవు.

వాక్యమనఁగా నేమో సరిగ నిర్వచించుట కష్టసాధ్యమే. పదముల సముదాయము వాక్యమనుట పొసఁగదు. వాక్యమునందలి పదములకు ఆసత్తి, సాకాంక్ష, యోగ్యత, అను మూఁడు లక్షణము లుండవలెను. ఆసత్తియనఁగా అత్యంతసామీప్యము. పదములు వెంటవెంటనే యుచ్చరింపఁబడకపోయిన యెడల వాక్యత్వము సిద్ధింపదు. 'నేను', 'ఇంటికి', 'పోయితిని' అను పదములను వ్యవధానముతో వేర్వేఱు కాలములం దుచ్చరించినచో నభిప్రాయము వ్యక్తము కాకపోవుటచేత నవి వాక్యమును గల్పింపఁ జాలవు. అట్టిపదముల నొకదానితరువాత నొకటిగా వెంటవెంటనే యుచ్చరింపనలెను. అట్లుచ్చరించినను నా పదములకు సాకాంక్ష—అనఁగా పరస్పరసంబంధము లేనిచో వాక్యత్వము సిద్ధింపదు. 'ఆవు గుఱ్ఱము కాకి చదివె' అని యిట్లు పదముల నొకదాని తరువాత నొకదాని నుచ్చరించినచో నది వాక్యము కానేరదు. ఇట్టి సాకాంక్షయుండినను నా పదములు వాక్యమునఁ జేరుటకు యోగ్యత యుండవలెను. 'అగ్నిచే చల్లారు చున్నాఁడు' అను పదముల కూర్పునం దగ్నికి చల్లార్చు యోగ్యత లేకపోవుటచేత నవి వాక్యమును గల్పింపఁజాలవు. ఆసత్తి, సాకాంక్ష, యోగ్యత, అను గుణములుగల పదములు చేరునప్పుడే సంపూర్ణమగు నొక వాక్యము వ్యక్తమయి దాని స్ఫోటమునకు గుఱుతుగ నేర్పడును.

వాక్య మెట్లేర్పడుచున్న దనువిషయమున ననేకాభిప్రాయములు గలవు. అందొకటి యాఖ్యాత శబ్దమొక్కటే వాక్యము కాఁగలదనునది. 'కురియుచున్నది' అను తిఙంత శబ్దమువలననే 'వర్షము కురియుచున్నది; ఆకాశమునుండి వర్షము కురియుచున్నది; ఆకాశమునుండి సారంగన వర్షము కురియుచున్నది; ఆకాశముననున్న మేఘములనుండి సారంగన వర్షము కురియుచున్నది' అని యీ రీతిగా నెన్నివాక్యార్థము లయినను కలుగఁ గలవు. ఈ వాక్యము లన్నిటియందును 'కురియుచున్నది' అను ఆఖ్యాతశబ్దమే ప్రధాన్యమును వహించుచున్నది. తక్కిన శబ్దములను వ్యక్తీకరింపకపోయినను నవి యాఖ్యాతశబ్దమున లీనములై యుండనే యుండును. వాక్యమయిన

ఆఖ్యాతపదము నిపాతము, కారకము, విశేషణము, అవ్యయము ననువానిలో నొకదానితో నయినను నన్నిటితో నయినను నుపయోగింప నచ్చును. 'గట్టిగా చదువుచున్నాఁడు; అన్నమును నండుచున్నాఁడు; అనిశమును పనిచేయుచున్నాఁడు' ఇత్యాది వాక్యవిన్యాసమునం దీవిషయము గోచరింపఁ గలదు. ఇందువలన వాక్యమున నాఖ్యాతశబ్దము ముఖ్యమయినదనియు, తక్కిన వానుషంగికము లనియుఁ దెలియఁ గలదు. కాని వాక్యమున తిఙంతశబ్ద మొక్కటే యుండవలెనను నియమము లేదు. అనేక క్రియాపదములున్నను వాని కొండొంటితో సంబంధముండి, వానిలో నొక్కక్రియకు మాత్రము ప్రాధాన్యమున్నయెడల నవి యన్నియును గలిసి యేకవాక్య మగును. 'స్నానము చేసినాఁడు, అన్నము వండుకొన్నాఁడు, తిన్నాఁడు' అను దానిలో మూఁడు క్రియాపదములున్నను, నందు 'తినుట' అను క్రియకు ప్రాధాన్యముండుటచే నవి యన్నియుఁ గలిసి యేకవాక్య మగుచున్నది. దీనికంతటికిని స్ఫోటమొక్కటియే. ఇట్టి యభిప్రాయము ననుసరించియే పరస్పరసంబంధముగల యభిప్రాయములను వ్యక్తముచేయు ననేకవాక్యముల సముదాయమగు నొకగ్రంథమంతయును నేకవాక్యమే యనియు, నట్టివాక్య మునకు 'గ్రంథస్ఫోటము' మూలమనియు నొక యభిప్రాయము బయలు దేరినది.

పై విచారమునుబట్టి యాఖ్యాతపదమే వాక్యమని యేర్పడినను గొందఱు తిఙంతపదమేకాక సుబంతపదమును వాక్యము కావచ్చు ననుచున్నారు. 'గాయకుఁడు పాడుచున్నాఁడు' అనుదానియందు 'పాడుచున్నాఁడు' అను క్రియాపదము లేకున్నను 'గాయకుఁడు' అను సుబంతపదమునలననే 'పాట' అను క్రియ వ్యక్తమగుచుండుటచే 'గాయకుఁడు' అను నొక్కటియే వాక్యము కాఁగలదని వారి వాదము. అయినను 'పాట' అను వ్యాపారమును దెలుపుటచేతనే 'గాయకుఁడు' అను పదమునకు వాక్యత్వము సిద్ధించుచుండుటచే వాక్యమునఁ గ్రియయే ప్రధానమయినదని తెలియకపోదు.

స్ఫోటవాదము ప్రకారము స్ఫోటమనునది మూలప్రకృతి. అదియే సత్యము. ధ్వని దాని కొకలక్షణము. స్ఫోటము బాహ్యమును, అభ్యంతరమును నని రెండువిధములు. బాహ్యస్ఫోటమును జాతిస్ఫోటము, వ్యక్తిస్ఫోటము నని రెండువిధములుగ నేర్పఱుపవచ్చును. సంఘాతమైన ధ్వని—అనఁగా, ఏకాభిప్రాయములకూడిక జాతిస్ఫోటము వ్యక్తిస్ఫోట మేకమయి ననన్యమయి యుండును. దానిని భాగములుగ విడఁదీయ వీలులేదు. అది బుద్ధ్యనుసంహృతివలనఁ గలుగుచున్నవి. స్ఫోటవాదమా ప్రకార మఖండమగు వాక్యమఖండము; నిరంశము; అనఁగా దానిని విభజింప సాధ్యము కాదు. అది జాతి

స్ఫోటముగఁ గాని వ్యక్తిస్ఫోటముగఁ గాని యుండవచ్చును. ఆ స్ఫోట ముపాధి భేదమువలన నేకభాషయందు వివిధవాక్యములుగను, ననేకభాషలయం దనేక విధములగు వాక్యములుగను వ్యక్తమగుచుండును. ఆయాజాతులయొక్కయు, వ్యక్తులయొక్కయు వాగింద్రియ నిర్మాణాది కారణములవలన వివిధభాషల యందును, ఏకభాషయందును నేకస్ఫోటమున కేకకాలమందు ననేకకాలము లందును వివిధవాక్యము లుత్పన్నములగుచున్నవి.

ఖండపక్షమువారి ప్రకారము వాక్యము (i) క్రియాపదము (ii) పద క్రమము (iii) పదసంఘాతము (iv) ఆద్యపదము (v) సాకాంక్షగల సుప్తి ఙంతపదములు అనువానిలో నొకటి యగుచున్నది. వీనిలో పదక్రమము ముఖ్యమయినది. క్రమమనుట తోడనే పౌర్వాపర్యము స్ఫురించుచున్నది. వాక్యమునందలి ప్రతిపదమును కర్తృత్వ, కర్మత్వాద్యర్థములలో నొకదానిని తెలియఁ జేయుచుండును. ఈ యర్థము లొకదాని తరువాత నొకటిగ నొక క్రమము ననుసరించి యితరార్థ విశేషములతో వాక్యమున వ్యక్తమగు చుండును. చైత్రుఁడు పుస్తకమును చదువుచున్నాఁడు - అను వాక్యమునకు 'చైత్రుఁడు కర్తగను, పుస్తకము కర్మగను గల చదువుట అనుక్రియ' అని యర్థము చెప్పవలెను. ఇందు ప్రత్యేకపదముల యర్థముల కూఁడికవలన గలి గిన యర్థమునకు కర్మత్వము మొదలగునవి విశేషార్థమును గలిగించుచుండును. ఈ విశేషార్థ మొక క్రమము ననుసరించి వ్యక్తమగుచుండును. ఈ క్రమమే వాక్యమునఁ బ్రధానాంశము; అదిలేక వాక్యత్వము సిద్ధింపదు.

ఖండపక్షమువారి వాక్యనిర్వచనములను భాట్టమతమును ప్రాభాకర మతమును ననుసరించి రెండువిధములుగ నేర్పఱుపవచ్చును. కుమారిలభట్టు వాదమునకు 'అభిహితాన్వయవాద' మనిపేరు. ఈ వాదము ప్రకారము వాక్య ము 'పదసంఘాతము' కాని, 'పదక్రమము' కాని యగుచున్నది. ప్రభాక రుని వాదమునకు 'అన్వితాభిధాన వాద' మనిపేరు. దీని ప్రకారము వాక్యము, ఆఖ్యాతమో, ఆద్యపదమో, సాకాంక్షమగు సర్వపదసముదాయమో యగును. ఈ రెండువాదములును వాక్యము నర్థమునకు సంబంధించినవి.

పై విచారమువలన వాక్యమనఁగానేమి, వాక్యము నర్థమనఁగానేమి యను విషయమున ననేకాభిప్రాయములు బయలుదేరుట చే నీ విషయము చాల వివాదగ్రస్తమయినది. స్ఫోటవాదము ప్రకారము ప్రతిభయే వాక్యము నర్థమగుచున్నది. క్రియయే వాక్యమని యాఖ్యాతవాది యనుచున్నాఁడు. అభిహితాన్వయవాది 'సంసర్గము' వాక్యము నర్థమని తలంచుచున్నాఁడు; అనఁగా వాక్యమునందలి పదముల యర్థముకంటె భిన్నమగు తాత్పర్యార్థము ఔచిత్యమువలన బోధకమగుచున్నదని యాతని యభిప్రాయము. దీనినే

విలక్షణ బోధయని యాతఁ డనుచున్నాఁడు. కాని, అన్వితాభిధానవాది వాక్య మందలి పదముల యర్థమే వాక్యము నర్థమని చెప్పును. అభిహితాన్వయ వాది ప్రతిపాదించిన విలక్షణబోధ వాక్యములోని పదములయర్థముల సము దాయమే కాని వానికి భిన్నము కాదని యాతని యభిప్రాయము.

పై వాదములలో నేది సరియైన దను విషయమును నిర్ణయించుట కష్టసాధ్యము. పదములు ప్రధానము లనువారును, వాక్యమంతయును ప్రధా నమనువారును గూడఁ దమవాదములకు మంచి యుపపత్తులను జూపక పోలేదు. కాని, యీ రెండుమతములందును గూడ నభిప్రాయప్రకటనము నకు వాక్యమే మూలమను విషయమును వైయాకరణులందఱు నంగీకరించి యున్నారు. అట్టి సంపూర్ణవాక్యమునందలి యంశములను విడఁదీసి వాని కాయా రూపము లెట్లు కలిగినవని నిర్ణయించుటకు వైయాకరణులు ప్రవర్తిం చిరి. వాక్యమునందలి యీయీభాగముల వ్యాకరించుట, అనఁగా విడఁదీయుటకే వ్యాకరణమని పేరు.

పదజాతములు.

వాక్యమునం దంశములుగాఁ జేరు పదములు (i) నామములు (ii) ఆఖ్యాతములు (iii) ఉపసర్గములు (iv) నిపాతములు, అని నాలుగు విధము లుగా నుండునని యాస్కుఁడు తెలిపియున్నాఁడు. ఐంద్రవ్యాకరణమున 'పద' మనున దొక్కటే యనియు, పదములు వర్గములుగా విభజింప వీలులేదనియుఁ దెలుపఁబడినట్లు దుర్గుఁడు నిరుక్త వ్యాఖ్యయందు వ్రాసియున్నాఁడు. 'సుప్తి ఙంతం పదమ్' అను పాణిని సూత్రము ననుసరించి కొందఱు పదములను సుబం తములు, తిఙంతములు, ననురెండు వర్గములుగ విభజించియున్నారు. కొందఱు యాస్కుఁడు వివరించిన నాలుగు వర్గములకును 'గతి', 'కర్మప్రవచనీయము' లను జేర్చి దశజాతము లాఱని తెలిపియున్నారు.

పై వానిలో నామము, ఆఖ్యాతము, అనున వర్గవంతములుగాన్రున ముఖ్యములయినట్లు వైయాకరణులు చెప్పుచున్నారు. ఉపసర్గములకును నిపా తములకును స్వతంత్రార్థము లేదు. అవి నామాఖ్యాతములతోఁ జేరి వానికర్థ విశేషములను గల్పించుచున్నవి. కొంద ఱుపసర్గ నిపాతములును నర్థవంత ములే యనుచున్నారు.

యాస్కుని పదవిభాగమున సర్వనామములును, విశేషణములును అవ్య యములును గానరావు. సర్వనామములును నొకరీతి నామములే యను నభి ప్రాయముతో నాతఁడు వానిని ప్రత్యేకవర్గముగ వివరించియుండకపోవ చ్చును. లేదా, అవి వస్తూపలక్షణమును దెలియఁజేయుచు విశేషణము లగు చున్నవను భావమునన్నైనను వానిని విడిచియుండవచ్చును. విశేషణములు

నామములు తెలుపు వస్తువుల గుణములను దెలుపుటచే నవి నామములకంటె భిన్నములు కాఁజాలవు. అట్లే అవ్యయములును క్రియలతో నన్వయించుచు వానిలక్షణమునే కలిగియుండుటచే నాఖ్యాతములకంటె వేఱుకావు. లేదా, అవ్యయములకు నపుంసకలింగము, ద్వితీయావిభక్తి, ఏకవచనము అనునవి విధింపఁబడి యుండుటచే వానిని నామములుగఁ బరిగణించినను తప్పులేదు. కావున యాస్కుని విభాగమే సరియైన దైనట్లు తోఁచుచున్నది.

ప్రకృతి ప్రత్యయ విభాగము.

వైయాకరణులు పదములను పదజాతములుగ విభజించి యూరకొనలేదు. పదములనుండి వానియందుండు ప్రకృతి, ప్రత్యయములనుగూడ విడఁదీసిరి. ఇట్లు విడఁదీయుటకు సంస్కారమనిపేరు. ఇట్లు శబ్దముల సంస్కారమును దెలుపుటకే శబ్దానుశాసన మనిపేరు. శబ్దము ననుసరించి శాసించుటయే శబ్దానుశాసనము. శబ్దములు లోకమునందు సహజములుగ నుండునవి. అవి వైయాకరణుఁడు కల్పించునట్టివికావు. శబ్దముల నెవ్వఁడును సృష్టిచేయలేదు. ''కుమ్మరివాని యింటికిపోయి, 'కుమ్మరీ, నాకుకుండలుచేయు' మన్నట్లు వైయాకరణునియొద్దకుపోయి, 'ఓయీ, నాకు శబ్దములను చేయుము' అని యెన్నఁడు ననరు.'' శబ్దమెల్లప్పుడును నఖండముగనే యుండును. వానియందలి ప్రకృతి ప్రత్యయములను విడదీయుట వైయాకరణ కల్పనము. ప్రకృతి ప్రత్యయములం దొకదానిని విడిచి యొకటి ప్రత్యేకముగ నుండఁజాలదు. కాని, యనేక శబ్దములను గూర్చి మీమాంస చేయఁదలపెట్టిన వైయాకరణుఁడు వానియందలి యన్వయవ్యతిరేకములను గుర్తించి వానిని ప్రకృతులుగను ప్రత్యయములుగను విడఁదీయును. రాముఁడు, భీముఁడు మనుష్యుఁడు మొదలగు వానిలో నాతనికి 'డుజ్' అనునది సంతమందు సామాన్యముగఁ గాన్పించుచుండుటచే నది ప్రత్యయమనియు, నొకదానికొకటి పోలని రాము, భీము, మనుష్య అనునవి ప్రాతిపదికములనియు నాతఁడేర్పాటు చేయును. అట్లే, చేయుచున్నాఁడు, చేసెను, చేయును అనువానిలో 'చేయు' అనునది సామాన్యముగ నుండుటచే నది ప్రకృతి, లేక ధాతువనియు, డుజ్, ఎను, ను, అనునవి ప్రత్యయములనియు 'చున్న' మొదలగున వాయా యర్థములం భాగములుగా పచ్చిన వనియుఁ దెలుపును.

ప్రకృతులును ప్రత్యయములునుగూడ స్వతంత్రార్థబోధకములే యనువారును లేకపోలేదు. కొన్ని ప్రత్యయములను ప్రకృతితో కలిసి కాక ప్రత్యేకముగఁ గూడఁ బ్రయోగింపవచ్చు ననుమాట నిజమే. ఇంతవలనఁ బ్రత్యయములును నొకప్పుడు సంపూర్ణపదములుగ నుండెనని తెలిసికొనవచ్చును. కాని, లోకమున నిది ప్రకృతి, యిది ప్రత్యయము అను జ్ఞానము

కలిగి శబ్దములను ప్రయోగింపరు. పదములను ప్రకృతి ప్రత్యయములుగ విడదీయుట వైయాకరణుడు చేయుపనియే కాని వేఱుకాదు.

పదజాతములలో నామపదములు నాఖ్యాతములును ముఖ్యములు. అందు నామపదములకు విశేషణములును సర్వనామములును ఆఖ్యాతముల కవ్యయములు నుపలక్షణములు. కావున తొలుత నామపదములనుగూర్చియు, పిమ్మట విశేషణములనుగూర్చియు, పిదప సర్వనామములనుగూర్చియు తదుపరి ఆఖ్యాతములనుగూర్చియు, తరువాత నవ్యయములనుగూర్చియు నిక ముచ్చటింపఁబడును.

నామపదములు లింగ, వచన, విభక్తులను గలిగియుండును. మొదట సంస్కృత నామపదముల లింగమునుగూర్చి విచారింతము.

లింగము.

సంస్కృతమున లింగము శబ్దగతము. ఆయా శబ్దముల యంశములను బట్టి యవి పుం, స్త్రీ, నపుంసకలింగములలో నెవ్వియో నిశ్చితము లగుచుండును. ఆ శబ్దములు తెలుపు జంతువులయు, వస్తువులయు జాతినిబట్టి సంస్కృతమున లింగము నిర్ణీతముకాదు. ఉదాహరణమునకు—మిత్రమ్ = స్నేహితుఁడు, ఇది పుంలింగ శబ్దముకాదు; నపుంసకలింగ శబ్దము. దారాః = భార్య, ఇది స్త్రీలింగముకాదు, పుంలింగము. వృక్షః = చెట్టు. ఇది నపుంసకలింగముకాదు, పుంలింగము. ఇట్లే, వృక్షః, శాఖా, ఫలమ్, అను శబ్దములు మూఁడును జడవాచకములైనను, శాఖాఫలములు వృక్షమునకు సంబంధించిన భాగములైనను, వానిలో వృక్షశబ్దము పుంలింగము, శాఖాశబ్దము స్త్రీలింగము, ఫల శబ్దము నపుంసకలింగము. అదేరీతిగా, దారాః, భార్యా, కలత్రమ్, అను మూఁడును పెండ్లామను నర్థము కలవి, కాని వేర్వేఱు లింగములకుఁ జెందినవి. వానిలో 'దారాః' పుంలింగము, 'భార్యా' స్త్రీలింగము, 'కలత్రమ్' నపుంసకలింగము.

స్థూలదృష్టికి సంస్కృతమున లింగవివేక మిరీతిగనున్నను, సూక్ష్మముగ నాలోచించినచో శబ్దముల యంతములనుబట్టియే లింగమును నిర్ణయించుట సాధ్యము కానట్లు తెలియకపోదు. అకారాంతశబ్దములు పుం నపుంసకలింగములలో నేవయినఁ గావచ్చును; కొన్నియెడల నేకశబ్దమే పుంలింగముగాని నపుంసకలింగముగాని కావచ్చును. ఇ, ఉ, ఋ, లంతమందుగల శబ్దములు కొన్ని పుంలింగములు, కొన్ని స్త్రీలింగములు, కొన్ని నపుంసకలింగములు. ఈయచ్చులలో నేదయిన నంతమందుగల ఏకశబ్దమే పుంనపుంసకలింగములలో నొకటయికాని, పుంస్త్రీలింగములలో నొకటయికాని యుండవచ్చును.

ఇట్లే, హలంతశబ్దములందును నేకహల్లంతమందుగల శబ్దములు నియతముగ నేదో యొకలింగము నాశ్రయించియుండుననియుఁ జెప్ప నీలులేదు. ఇట్లు సంస్కృతమున ననియతస్థితిక మగుటచేతను, లోకము నాశ్రయించి యుండుట చేతను, లింగమశిష్యమని చెప్పదురు. అయినను నీ లింగనిర్ణయ విషయమునఁ గొన్ని సాధారణ నియమములను వైయాకరణు లేర్పఱచి యున్నారు. అవి యీక్రింద వివరింపఁబడినవి.

స్త్రీలింగము.

1. ఋ-కారాంత శబ్దములలో 'మాతృ, దుహితృ, స్వసృ, యాతృ, ననాందృ' శబ్దములు మాత్రమే స్త్రీలింగములు.

2. '-అని' ప్రత్యయాంత ధాతువులును, '-ఊ' ప్రత్యయాంత ధాతువులును స్త్రీలింగములు: ఉదా. అపనిః, చమూఃకాని—

అశని, భరణి, అరణి, శబ్దములు పుంలింగములుకూడ నగును.

3. '-మి', '-ని', అను ప్రత్యయము లంతమందుగల శబ్దములు స్త్రీలింగములు: ఉదా. భూమిః, గ్లానిఃకాని—

(అ) వహ్ని, వృష్ణి, అగ్ని శబ్దములు పుంలింగములు.

(ఆ) శ్రోణి, యోని, ఊర్మి శబ్దములు పుంలింగములు కూడను.

4. '-క్తి' అంతములన్నియు స్త్రీలింగములు. ఉదా. కృతి, స్మృతి, మతి మొదలయినవి. కాని—

పతి, నృపతి, స్థపతి, భూపతి, ఇట్లు 'పతి' శబ్దముతోఁ గూడినవి పుంలింగములు.

5. ఈ కారాంత శబ్దములన్నియు స్త్రీలింగములు. ఉదా. లక్ష్మీఃమొదలయినవి.

6. 'ఊఙ్', 'ఆప్' అను ప్రత్యయము లంతమందుగల శబ్దములు స్త్రీలింగములు: ఉదా. కురూఃవిద్యా మొదలయినవి.

7. ఈ, ఊ, లంతమందుగల యేకాక్షర శబ్దములు స్త్రీలింగములు: ఉదా. శ్రీఃభూఃమొదలయినవి.

8. వింశతిఃత్రింశత్, చత్వారింశత్, పంచాశత్, షష్టిఃసప్తతిఃఅశీతిఃనవతిఃఅను సంఖ్యావాచకములు స్త్రీలింగములు.

9. 'దుందుభి' శబ్దము జూదములోని పాచిక యను నర్థమునందును, 'నాభి' శబ్దము 'ఒక క్షత్రియుఁడు' అనునర్థము లేనప్పుడును స్త్రీలింగములు. ఇతరార్థములం దవి పుంలింగములు.

10. తల్-అంత శబ్దములు స్త్రీ లింగములు. ఉదా. శుక్లతా, బ్రాహ్మణతా, గ్రామతా, దేవతా మొదలయినవి.

11. భూమి, విద్యుత్, సరిత్, లతా, పనితా అను శబ్దములును, అదే యర్థముగల యితర శబ్దములును స్త్రీలింగములు. కాని, 'భూః, సౌదామనీ, నిమ్నగా, వల్లీ, యోషిత్' మొదలగునవి స్త్రీలింగములు. కాని, 'యూథప్' శబ్దము సరిద్వాచకమైనను నపుంసకలింగము.

12. భాః, స్రుక్, స్రక్, దిక్, ఉష్ణిక్, ఉపానహ్, శబ్దములు స్త్రీలింగములు.

13. స్థూణ, ఊర్ణ శబ్దములు స్త్రీలింగములు, నపుంసకలింగములు కూడ నగును. అనగా వాని రూపములు స్థూణా, స్థూణమ్; ఊర్ణా, ఊర్ణమ్ అని రెండు విధములుగ నుండును. కాని, స్థూణశబ్దమునకు గృహశబ్దమును, ఊర్ణ శబ్దమునకు శశశబ్దమును బూర్వమందుచేరి సమసించినచో నవి నపుంసకరూపములనే పొందును. గృహస్థూణమ్, శశోర్ణమ్.

14. ప్రావృట్, విప్రుట్, ద్యుట్, త్రుట్, విట్, త్విట్ అను శబ్దములు స్త్రీలింగములు.

15. దర్వి, విది, వేది, స్వని, శాని, అద్రి, వేశి, కృషి, ఓషధి, కటి, అంగులి శబ్దములు స్త్రీలింగములు. వీనికి జపి కూడచేరి 'దర్వీ' మొదలగు రూపములును నేర్పడును.

16. లిథి, నాడి, రుచి, విచి, నాలి, ధూలి, కకి, కేలి, ఛవి, రాత్రి మొదలగు శబ్దములు స్త్రీలింగములు.

17. శష్కులి, రాజి, కుటి, అశని, వర్తి, భ్రుకుటి, త్రుటి, వలి, పంక్తి శబ్దములు స్త్రీలింగములు.

18. ప్రతిపద్, ఆపద్, విపద్, సంపద్, శరద్, సంసద్, పరిషద్, ఉషస్, సంవిత్, క్షుత్, పుత్, ముత్, సమిధ్ శబ్దములు స్త్రీలింగములు.

19. ఆశీః, ధూః, పూః, గోః, ద్యౌః శబ్దములు స్త్రీలింగములు.

20. అప్, సుమనస్ (పుష్పమును నర్థమునందు), సమా, సికతా, వర్షా శబ్దములు స్త్రీలింగములు. వీనిని బహుళవచనమునందే సాధారణముగ వాడవలెను. సుమనశ్శబ్దము దేవతావాచియైనచో పుంలింగము.

21. స్రక్, త్వక్, జ్యోక్, వాక్, యవాగూ, నౌ, స్విక్, శబ్దములు స్త్రీలింగములు.

22. త్రుటి, సీమన్, సంబధ్యా శబ్దములు స్త్రీలింగములు.

23. చుల్లి, వేణి, ఖారి, శబ్దములు స్త్రీలింగములు.

24. తారా, ధారా, జ్యోత్స్నా మొదలగునవి స్త్రీలింగములు గూడ నగును.

25. శలాకా శబ్దము నిత్యముగా స్త్రీలింగమగును.

పుంలింగము.

1. ఘఞ్, అప్, ఘఞ్ ప్రత్యయము లంతమందుగల శబ్దములు: పాకః, త్యాగః, కరః, గరః, విస్తరః, గోచరః, చయః, జయః మొద. కాని, భయ, లింగ, భగ శబ్దములు నపుంసకలింగములు.

2. నఙ్ ప్రత్యయ మంతనుందుగల శబ్దములు: యజ్ఞః, యత్నః, మొద. కాని, యాచ్ఞా శబ్దము స్త్రీలింగము.

3. కి-ప్రత్యయాంతనుగు 'ఘు' ప్రత్యయముగల శబ్దములు: ఆధిః, నిధిః, ఉదధిః మొద. కాని, 'ఇషుధి' శబ్దము స్త్రీలింగము కూడనగును.

4. దేవ, అసుర, ఆత్మన్, స్వర్గ, గిరి, సముద్ర, నఖ, కేశ, దంత, స్తన, భుజ, కంఠ, ఖడ్గ, శర, పంక శబ్దములును వాని యర్థములు గల యితర శబ్దములును పుంలింగములు: సురాః, దైత్యాః, క్షేత్రజ్ఞః, నాకః, పర్వతః, అబ్ధిః, కరరుహాః, శిరోరుహాః, దశనః, కుచః, దోః, గలః, కరవాలః, మార్గణః, కర్దమః మొద. కాని—

(అ) స్వర్గవాచులగు 'త్రివిష్టప, త్రిభువన' శబ్దములు నపుంసకములు.

(అ) స్వర్గవాచి 'ద్యౌ' శబ్దము స్త్రీలింగము.

(ఇ) శరవాచి 'ఇషు' శబ్దమును, భుజవాచి 'బాహు' శబ్దమును స్త్రీలింగములు కూడనగును.

(ఈ) శరవాచకములగు 'బాణ, కాండ' శబ్దములు నపుంసకలింగములు గూడ నగును.

5. న-కారాంత శబ్దములు పుంలింగములు: రాజన్, తక్షన్, మొద. చర్మ, వర్మ, మొదలగు న-కారాంత శబ్దములు నపుంసకములని ముందు వివరింపఁబడునుగాన అట్టివి పుంలింగములు కావు.

6. క్రతు, పురుష, కపోల, గుల్ఫ, మేఘ శబ్దములును వా యర్థములు గల యితర శబ్దములును పుంలింగములు. ఉదా. అధ్వరః, నరః, గండ, ప్రపదః, నీరదః మొద. కాని, మేఘవాచియగు అభ్రశబ్దము నపుంసలింగము.

7. ఉకారాంత శబ్దములు: ప్రభుః, ఇక్షుః, మొద. కాని—

(అ) ధేను, రజ్జు, కుహూ, సరయూ, తను, రేణు, ప్రియంగు శబ్దములు స్త్రీలింగములు. రజ్జుశబ్దము సమాసగతమైనప్పుడు పుంలింగము గూడ నగును. ఉదా. తృతీయైకవచనము: కర్కటరజ్జ్వా, కర్కటరజ్జునా మొదలయినవి.

(ఆ) శ్మశ్రు, జాను, వసు (ధనమను నర్థమందు), స్వాదు, అశ్రు, జతు, త్రపు, తాలు, దారు, కసేరు, వస్తు, పస్తు శబ్దములు నపుంసకములు

(ఇ) మద్గు, మధు, సీధు, శీధు, సాను, కమండలు శబ్దములు నపుంసకములు గూడ నగును.

8. కకార ముపధగాఁగల శబ్దములు పుంలింగములు. ఉదా. స్తబకః, కల్కః మొద. కాని—

(అ) చిబుక, శాలూక, ప్రతిపదిక, అంశుక, ఉల్ముక శబ్దములు నపుంసకములు.

(ఆ) కంటక, అనీక, సరక, మోదక; చషక, మస్తక, పుస్తక, తడాక, నిష్క, శుష్క, నిష్పేష్క, పినాక, భాండక, పిండక, కటక, శండక, పిటక, తాలక, ఫలక, పులాక శబ్దములు నపుంసకములు గూడ నగును.

9. టకార ముపధగాఁ గల శబ్దములు పుంలింగములు. ఉదా. ఘటః, పటః మొద. కాని—

(అ) కిరీట, ముకుట, లలాట, వట, వీట, శృంగాట, కరాట, లోష్ట శబ్దములు నపుంసకములు.

(ఆ) కుట, కూట, కపట, కవాట, కర్పట, నట, నికట, కీట, కట శబ్దములు నపుంసకములు గూడ నగును.

10. ణకార ముపధగాఁగల శబ్దములు పుంలింగములు. ఉదా. గుణః, గణః, పాషాణః మొద. కాని—

(అ) ఋణ, లవణ, పర్ణ, తోరణ, ఉష్ణ శబ్దములు నపుంసకములు.

(ఆ) కార్షాపణ, స్వర్ణ, సువర్ణ, వ్రణ, చరణ, వృషణ, విషాణ, చూర్ణ, తృణ శబ్దములు నపుంసకములు గూడ నగును.

11. థకార ముపధగాఁగల శబ్దములు పుంలింగములు. ఉదా. రథః మొద. కాని—

(అ) కాష్ఠ; పృష్ఠ, సిక్థ, ఉక్థ శబ్దములు నపుంసకములు. దిగర్థకమగు కాష్ఠాశబ్దము స్త్రీలింగము.

(ఆ) తీర్థ, ప్రోక్ష, యూక్ష, గాథ శబ్దములు నపుంసకములు గూడ నగును.

12. సకార ముపధగాఁగల శబ్దములు పుంలింగములు. ఉదా. ఇనఃఫేనఃమొద. కాని—

(అ) జఘన, అజిన, తుహిన, కానన, వన, వృజిన, విపిన, వేతన, శాసన, సోపాన, మిథున, శ్మశాన, రత్న, నిమ్న, చిహ్న శబ్దములు నపుంసక లింగములు.

(ఆ) యాన, మాన, అభిధాన, నలిన, పులిన, ఉద్యాన, శయన, ఆసన, స్థాన, చందన, ఆలాన, సమాన, భవన, వసన, సంభావన, విమాన శబ్దములు నపుంసకములు గూడ నగును.

13. పకార ముపధగాఁగల శబ్దములు పుంలింగములు. ఉదా. యూపఃదీపఃసర్పఃమొదలయినవి. కాని—

(అ) పాప, రూప, ఉడప, తల్ప, శిల్ప, పుష్ప, శష్ప, సమీప, అంతరీప, శబ్దములు నపుంసకములు.

(ఆ) శూర్ప, కుతప, కుణప, ద్వీప, విటప శబ్దములు నపుంసకములు గూడ నగును.

14. భకార ముపధగాఁగల శబ్దములు పుంలింగములు. ఉదా. స్తంభఃకుంభఃమొదలయినవి. కాని—

(అ) తలభ శబ్దము నపుంసకము. (ఆ) జృంభ శబ్దము నపుంసకము కూడ నగును.

15. మకార ముపధగాఁగల శబ్దములు పుంలింగములు. ఉదా. సోమఃభీమఃమొదలయినవి. కాని—

(అ) రుక్మ, సిధ్మ, యుధ్మ, ఇధ్మ, గుల్మ, అధ్యాత్మ, కుంకుమ, శబ్దములు నపుంసకములు.

(ఆ) సంగ్రామ, చాడిమ, కుసుమ, ఆశ్రమ, క్షేమ, తామ, హోమ, ఉద్దామ శబ్దములు నపుంసకలింగములు కూడను.

16. యకార ముపధగాఁగల శబ్దములు పుంలింగములు. ఉదా. సమయఃహయఃమొద. కాని—

(అ) కిసలయ, హృదయ, ఇంద్రియ, ఉత్తరీయ శబ్దములు నపుంసకములు.

(ఆ) గోమయ, కషాయ, మలయ, అన్వయ, అవ్యయ శబ్దములు నపుంసకములు కూడను.

17. శేష ముపధగాఁగల శబ్దములు పుంలింగములు. ఉదా. శూరః, అంకురః మొద. కాని—

(అ) ద్వార, అగ్ర, స్థార, తక్ర, వప్ర, క్షిప్ర, క్షుద్ర, నార, తీర, దూర, కృచ్ఛ్ర, రంధ్ర, అశ్ర, శ్వభ్ర, భీర, గభీర, గౌర, విచిత్ర, కేయూర, కేదార, ఉదర, అజస్ర, శరీర, కంకర, మందార, పంజర, అజర, జఠర, ఆజిర, వైర, చామర, పుష్కర, గహ్వర, కుహర, కుటీర, కులీర, చత్వర, కాశ్మీర, నీర, అంబర, శిశిర, తంత్ర, యంత్ర, క్షత్ర, క్షేత్ర, మిత్ర, కళత్ర, చిత్ర, మూత్ర, సూత్ర, వక్త్ర, నేత్ర, గోత్ర, అంస లిత్ర, ఫలత్ర, శస్త్ర, శాస్త్ర, వస్త్ర, పత్ర, పాత్ర, ఛత్ర శబ్దములు నపుంసకములు.

(ఆ) చక్ర, వజ్ర, అంధకార, సార, ఆవార, పార, క్షీర, తోమర, శృంగార, భృంగార, మందార, ఉశీర, తిమిర, శిశిర శబ్దములు నపుంసక ములుకూడ నగును.

* మందార, శిశిర శబ్దములు (అ), (ఆ) ల రెండింటను పఠితము గుట విచార్యము.

18. షకార ముపధగాఁగల శబ్దములు పుంలింగములు. ఉదా. వృషః, వృక్షః, మొద. కాని—

(అ) శిరీష, జోష, అంబరీష, పీయూష, పురీష, కల్మష, శబ్ద ములు నపుంసకములు.

(ఆ) యూష, కరీష, మిష, విష, వర్ష, శబ్దములు నపుంసకములుకూడ నగును.

19. సకార ముపధగాఁగల శబ్దములు పుంలింగములు. ఉదా. వత్సః, వాయసః, మహానసః, మొద. కాని—

(అ) పనస, బిస, బుస, సాహస శబ్దములు నపుంసకములు.

(ఆ) చమస, అంస, రస, నిర్యాస, ఉపవాస, కార్పాస, వాస, మాస, కాస, కాంస, మాంస శబ్దములు నపుంసకములుగూడ నగును. ప్రాణివాచ కము కానప్పుడు 'కంస' శబ్దమును పుం నపుంసకోభయలింగమగును.

20. రశ్మి, దివస శబ్దములును నా యర్థములు గల యితరములును పుం లింగములు. కావున, మయూఖ (రశ్మి), ఘస్ర (దివస) మొదలగు శబ్దము

లును పుంలింగములగును. కాని, 'దీధితి' (=రశ్మి) శబ్దము స్త్రీలింగము. దిన (దివస), అహన్ (దివస) శబ్దములు నపుంసకములు.

21. మానా (కొలత)ర్థక శబ్దములు పుంలింగములు. ఉదా. కుడవః, ప్రస్థః మొద. కాని—

(అ) ద్రోణ, ఆఢక శబ్దములు, నపుంసకములు గూడనగును.

(ఆ) ఖారీ, మానికా శబ్దములు స్త్రీలింగములు మాత్రమగును.

22. దార, అక్షత, లాజ, అను శబ్దములు పుం లింగములు. వీనికి బహు వచనమునందే ప్రయోగము.

23. నాడీ, అప, జన, అనువానికి వరుసగా వ్రణ, అంగ, పద, అను శబ్దములు చేరి, పుంలింగములగును. నాడీవ్రణః, అపాంగః, జనపదః, వ్రణ, అంగ, పద, శబ్దము లుభయలింగము లయినను, నీ సమాసములం దవి నపుంస కములు కావు. పుంలింగములే.

24. మరుత్, గరుత్, తరట్, ఋత్విక్, శబ్దములు పుంలింగములు.

25. ఋషి, రాశి, ధృతి, గ్రంథి, క్రిమి, ధ్వని, వలి, కాలి, మాలి, కవి, కవి, కపి, మని శబ్దములు పుంలింగములు.

26. ధ్వజ, గజ, ముంజ, పుంజ శబ్దములు పుంలింగములు.

27. హస్త, కుంత, అంత, వ్రాత, వాత, దూత, ధూత, సూత, చూత, ముహూర్త శబ్దములు పుంలింగములు. అమరుఁడు ముహూర్త శబ్ద మును పుం నపుంసకోభయలింగముగఁ జెప్పినాఁడు.

28. షండ, మండ, కరండ, భరండ, వరండ, తుండ, గండ, ముండ, పాషండ, శిఖండ, శబ్దములు పుంలింగములు.

29. వంశ, అంశ, పురోడాశ శబ్దములు పుంలింగములు.

30. హ్రద, కంద, కుంద, బుద్బుద, శబ్ద, అను శబ్దములు పుంలింగ ములు.

31. అర్ఘ, పథి, మథి, బుభుక్షి, స్తంబ, నితంబ, పూగ శబ్దములు పుంలింగములు.

32. పల్లవ, పల్వల, కఫ, రేఫ, కటాహ, నిర్వ్యూహ, నుఖ, మణి, తరంగ, తురంగ, గంధ, స్కంధ, మృదంగ, సంగ, సముద్ర, డంఖ, శబ్దములు పుంలింగములు.

33. సారథి, అతిథి, కుక్షి, బస్తి, పాణి, అంజలి శబ్దములు పుంలింగ ములు.

నపుంసకలింగము.

1. భావార్థమున ల్యుప్ ప్రత్యయము చేరిన శబ్దములు: ఉదా. హసనమ్ మొదలయినవి.

2. భావార్థమున నిష్ఠార్థము గల శబ్దములు: హసితమ్, గీతమ్ మొదలయినవి.

3. తద్ధిత ప్రత్యయములగు '-త్వ,' 'ష్యఞ్' లు చేరిన శబ్దములు: శుక్లత్వమ్, శౌక్ల్యమ్, చాతుర్యమ్, సామగ్ర్యమ్, ఔచిత్యమ్ మొద. షిత్వ సామర్థ్యముచే వీనికి స్త్రీత్వముగూడ నగును. ఉదా. చాతురీ, సామగ్రీ, ఔచితీ మొదలయినవి.

4. బ్రాహ్మణాది జాతుల గుణ, కర్మలను దెలియఁజేయు శబ్దములు: బ్రాహ్మణ్యమ్.

5. యత్, అ, ఢక్, యక్, అఞ్, ణ్యఞ్, ఛ, అను ప్రత్యయములు భావకర్మార్థమునఁ జేరిన శబ్దములు. ఉదా. స్తేయమ్, సఖ్యమ్, కాపేయమ్, ఆధిపత్యమ్, ఔష్ట్రమ్, వైవాహ్యమ్, పితాపుత్రకమ్, ఆచ్ఛావాకీయమ్.

6. అవ్యయీభావ సమాసములన్నియు నపుంసకములు. ఉదా. అధిస్త్రి మొదలయినవి.

7. ద్వంద్వసమాసమున నేకత్వమును బోధించు శబ్దములు: పాణిపాదమ్ మొదలయినవి.

8. వైదికభాషయందు 'హేమంతశిశిరౌ', 'అహోరాత్రే' అను సమాసములు.

9. శరచ్ఛాయమ్, ఇనసభమ్ మున్నగు తత్పురుషసమాసములు.

10. తత్పురుషసమాసమున 'సురా, సేనా, ఛాయా, శాలా, నిశా' శబ్దములు చేరునప్పుడు నపుంసకలింగమును స్త్రీలింగమును గూడ నగును.

11. మిగిలిన తత్పురుషసమాసముల లింగము పరశబ్దము లింగమునే కలిగియుండును.

(అ) రాత్ర, అహ్న, అహఃశబ్దములు పుంలింగములు. (ఆ) రాత్రి శబ్దము సంఖ్యాపూర్వమైనచో నపుంసకలింగము. ఉదా. త్రిరాత్రమ్. సంఖ్యాపూర్వము కానప్పుడు 'సర్వరాత్రః'. ద్విగుసమాసము నపుంసకలింగమందేకాక స్త్రీలింగమునందు నుండును. ఉదా. పంచమూలీ, త్రిభువనమ్ మొదలయినవి.

12. ఇస్, ఉస్, లంతమందుగల శబ్దములు: హవిస్, ధనుస్ మొదలయినవి. కాని—

'అర్చిస్' శబ్దము స్త్రీలింగముకూడ నగును. 'ఛదిస్' శబ్దము స్త్రీలింగము మాత్రము.

13. ముఖ, నయన, లోహ, వన, మాంస, రుధిర, కార్ముక, వివర, జల, హల, ధన, అన్న శబ్దములును, నాయర్థములుగల యితర శబ్దములును నపుంసకములు. ఉదా. ఆననమ్, లోచనమ్, కాలమ్, గహనమ్, ఆమిషమ్, రక్తమ్, శరాసనమ్, బిలమ్, వారి, లాంగలమ్, ద్రవిణమ్, అశనమ్ మొదలయినవి. కాని—

(అ) సీర (హల), అర్థ (ధన), ఓదన (అన్న) శబ్దములు పుంలింగములు మాత్ర మగును.

(ఆ) వక్త్ర (ముఖ); నేత్ర (నయన), అరణ్య (వన), గాండీవ (కార్ముక) శబ్దములు పుంలింగములు గూడ నగును.

(ఇ) అటవీ (వన) శబ్దము స్త్రీలింగను మాత్ర మగును.

14. లకార ముపధగాఁగల శబ్దములు నపుంసకలింగములు. ఉదా. కులమ్, కూలమ్, స్థలమ్ మొదలయినవి. కాని—

(అ) తూల, ఉపల, తాల, కుసూల, తరల, కంబల, దేవల, వృషల శబ్దములు పుం లింగములు.

(ఆ) శీల, మూల, మంగల, సాల, కమల, తల, ముసల, కుండల, పలల, మృణాల, వాల, నిగల, పలాల, బిడాల, ఖిల, శూల శబ్దములు పుంలింగములుకూడ నగును.

15. సంఖ్యలలో సహస్ర శబ్దము నపుంసకలింగము. ఒకప్పుడిది పుంలింగముకూడను. శత, అయుత, ప్రయుత శబ్దములు పుం, నపుంస కోభయ లింగములు; లక్ష, కోటి శబ్దములు స్త్రీలింగములు; శంకు శబ్దము పుం లింగము.

16. మన్ ప్రత్యయాంతములయి, కర్తృవాచులుకాని, రెండచ్చులుగల శబ్దములు నపుంసకలింగములు. ఉదా. చర్మ, వర్మ, నామ, రోమ మొదలయినవి. కాని—

(అ) బ్రహ్మన్ శబ్దము పుం లింగము కూడ నగును.

17. 'అస్' అంతమందుగలిగి, రెండచ్చులుగల శబ్దములు నపుంసకములు: ఉదా. యశస్, మనస్, తపస్ మొదలయినవి.

'అప్సరస్' శబ్దము స్త్రీలింగము. ఇది సాధారణముగ బహువచనము నందే యుండును.

18. త్రాంతములు నపుంసకలింగములు. ఉదా. పత్రమ్, ఛత్రమ్ మొదలయినవి. కాని—

(అ) యాత్రా, మాత్రా, భస్త్రా, దంష్ట్రా, వరత్రా, శబ్దములు స్త్రీలింగములు మాత్ర మగును.

(ఆ) భృత్ర, అమిత్ర, ఛాత్ర, పుత్ర, మంత్ర, వృత్ర, మేథ్ర, ఉష్ట్ర, శబ్దములు పుం లింగములు.

(ఇ) పత్ర, పాత్ర, పవిత్ర, సూత్ర, ఛత్ర శబ్దములు పుం లింగ ములు గూడ నగును.

19. బల, కుసుమ, శుల్వ, పత్తన, రణ శబ్దములును, ఆయుధములుగల యితరములును నపుంసకలింగములు. కావున, వీర్య (బల) మొదలగునవియు నపుంసకములు.

(అ) పద్మ, కమల, ఉత్పల శబ్దములు పుం లింగములు గూడ నగును.

(ఆ) ఆహవ, సంగ్రామ శబ్దములు పుం లింగములు మాత్రమగును.

(ఇ) ఆజి శబ్దము స్త్రీలింగము మాత్రమగును.

20. ఫలజాతిని తెలుపు శబ్దములు నపుంసకలింగములు. ఉదా. ఆమలకమ్, ఆమ్రమ్ మొదలయినవి. వృక్షజాతిని తెలుపు శబ్దములు కొన్నియెడల స్త్రీలింగములు మాత్రమగును. ఉదా. హరీతకీ మొదలయినవి.

21. విద్యుత్, జగత్, సకృత్, శకృత్, పృషత్, శకృత్, యకృత్, ఉదశ్విత్ శబ్దములు నపుంసకములు.

22. నవనీత, ఆవత, అనాసృత, అమృత, నిమిత్త, విత్త, చిత్త, పిత్త, వ్రత, రజత, వృత్త, పలిత శబ్దములును, శౌద్ధ, కులిశ, దైవ, పీఠ, కుండ, అంక, అంగ, దధి, సక్థి, అక్షి, ఆస్య, ఆస్పద, ఆకాశ, కణ్వ, బీజ శబ్దము లును నపుంసకలింగములు. * 'దైవ' శబ్దము పుం లింగముకూడ నగును.

23. ధాన్య, ఆజ్య, సస్య, రూప్య, పణ్య, నర్మ్య, భృష్య, హావ్య, కవ్య, కావ్య, సత్య, అపత్య, మూల్య, శిక్య, కుడ్య, మద్య, హార్మ్య, తూర్య, సైన్య శబ్దములు నపుంసకలింగములు.

24. ద్వంద్వ, బర్హ, దుఃఖ, బడిశ, పిచ్ఛ, బింబ, కుటుంబ, కవచ, వర, శర, వృందారక శబ్దములు నపుంసకములు.

25. ఇంద్రియమను నర్థమున 'అక్షి' శబ్దము నపుంసకలింగము.

స్త్రీ, పు ముభయ లింగము.

1. (అ) గో, నుణి, యష్టి, ముష్టి, పాటలి, నస్తి; శాల్మలి, త్రుటి, మసి, నుక్తి.

(ఆ) మృత్యు, సీధు, కర్కంధు, కిష్కు, కండు, రేణు శబ్దములు స్త్రీ పు ముభయలింగములు.

2. ఉకారాంతమగు గుణవాచకశబ్దములు మూఁడు లింగములందును నుండును. ఉదా. పటు, పటుః, పట్వీ మొదలయినవి.

3. తద్ధిత రూపములందు అపత్యార్థకములు పుం స్త్రీ లింగముల రెండింట నుండును. ఉదా. ఔపగవః, ఔపగవీ మొదలయినవి.

పుం నపుంసకోభయలింగము.

1. (అ) ఘృత, భూత, ముస్త, శ్వేలిత, ఐరావత, పుస్తక, బుస్త, లోహిత.

(ఆ) శృంగ, అర్ఘ, నిదాఘ, ఉద్యను, శల్య, దృష.

(ఇ) వ్రజ, కుంజ, కుథ, కూర్చ, ప్రస్థ, దర్భ, అర్భ, అర్ధ, ఋచ, దర్భ, పుచ్ఛ.

(ఈ) కబంధ, ఔషధ, ఆయుధ, అంత.

(ఊ) దండ, మండ, ఖండ, శత, సైంధవ, పార్శ్వ, ఆకాశ, కుశ, కాశ, అంకుశ, కులిశ.

(ఋ) గృహ, మేహ, దేహ, పట్ట, పటహ, అష్టాపద, అంబుద, కకుద, అను శబ్దములు పుం నపుంసకోభయలింగములు.

ఇంతవఱకును వివరించినది శబ్దగతలింగము. ఇట్టిదిగాక స్త్రీలింగము నేర్పఱించుటకు స్త్రీ ప్రత్యయములను జేర్చుటయు సంస్కృతమున నెక్కువ ప్రచారమం దున్నది. అట్టి ప్రత్యయములు చేరునప్పుడు కొన్ని యాగమాక్షరములు చేరుటయుఁ గలదు. ఈ క్రింద నా యా ప్రత్యయములును, ఆగమాక్షరములును నుదాహరణములతో వివరింపఁబడియున్నవి. ఆయాప్రత్యయములను జేర్చికొన సమర్థములగు శబ్దములను గూర్చియే యీ వివరణము చేయఁబడినదిగాని, తత్తాన్నదృశ్యముగల సకలశబ్దములకును నాయా ప్రత్యయములు చేరు ననుకొనరాదు.

1. టాప్ :

i. అజాదిశబ్దముల తుది యత్తుకంబె టాప్ ప్రత్యయము వచ్చును. ఉదా. అజా, ఏడకా, అశ్వా, చటకా, మూషికా.

ii. సమ్, భస్త్ర, అజిన, శణ, పిండ, శబ్దములు పూర్వమందుగల ఫల శబ్దముకంటె టాప్ వచ్చును: సంఫలా, భస్త్రఫలా, అజినఫలా, శణఫలా, పిండఫలా.

iii. సదచ్, కాండ, ప్రాంత, శత, ఏక శబ్దపూర్వకమగు పుష్పశబ్దము కంటె టాప్ వచ్చును: సత్పుష్పా, ప్రాక్పుష్పా, ప్రత్యక్పుష్పా, కాండపుష్పా, ప్రాంతపుష్పా, శతపుష్పా, ఏకపుష్పా.

iv. జాతివాచకమును, మహచ్ఛబ్దపూర్వకము కానట్టియు శూద్ర శబ్దముకంటె టాప్ వచ్చును: శూద్రా;-కాని, పుం యోగమున 'శూద్రీ' యగును. మహచ్ఛబ్దపూర్వకమైన 'మహాశూద్రీ' అగును.

v. నఞ్ పూర్వకమగు మూలశబ్దముకంటె టాప్ వచ్చును: అమూలా.

2. జీప్:

i. ఉగిదంతమగు ప్రాతిపదికముకంటె స్త్రీలింగమున జీప్ వచ్చును: ఉదా. భవతీ, పచంతీ, దీవ్యంతీ మొదలయినవి. వీనియందు నుమాగమము విశేషము. ఉఖాస్రత్, పర్ణధ్వత్, అనువానికి జీప్ రాదు. 'అంచితి'కి వచ్చును: ప్రాచీ, ప్రతీచీ.

ii. వన్నంత శబ్దములకు జీప్ వచ్చును. రేఫ మంతాగమముగాఁ గూడఁ జేరును: వన్నంతమనుటచే జ్వనిప్, క్వనిప్, వనిప్, లు గూడ గ్రహింపఁబడును. ఉదా. అతిసుత్వరీ, అతిధీవరీ, శర్వరీ. కాని, హశంతధాతువునకు విధింపఁబడిన వన్నంత శబ్దములమీఁదను, వన్నంత శబ్దము లంతమందుగల శబ్దముల మీఁదను జీప్ప్రత్యయమును, రాగమమును రావు. అవావా బ్రాహ్మణీ; రాజయుధ్వా. బహువ్రీహిసమాసమున జీప్పును రాగమమును వైకల్పికముగ వచ్చును; ఉదా. బహుధీవరీ, బహుధీవా.

iii. 'పాద్' శబ్దము సమాసమందుచేరి యీ సమాసమునంతమందున్నప్పుడు జీప్పు వైకల్పికముగా వచ్చును: ద్విపదీ, ద్విపాత్-కాని యీ సమాసము బుక్కును దెలుపునప్పుడు 'పాత్' శబ్దముకంటె టాప్ వచ్చును. జీప్ రాదు: ద్విపదా బుక్, ఏకపదా. పఞ్చ, చతుశ్శబ్దములపై టాప్ రాదు: పఞ్చ, చతస్రః.

iv. మన్నంతశబ్దములకంటె జీప్ రాదు: సీమా, సీమానౌ. బహువ్రీహిసమాసాంతమగు అన్ అంతశబ్దములకంటెనుగూడ జీప్ రాదు: బహుయజ్వా, బహుయజ్వానౌ. ఇట్టి మన్నంత, అన్నంతశబ్దములకంటె డాప్ ప్రత్యయము వైకల్పికముగ వచ్చును: ఉదా. సీమా, సీమే, సీమానౌ; దామా, దామే,

దామానౌ; బహుయజ్వా, బహుయజ్వే, బహుయజ్వానౌ మొదలయినవి. కాని, బహువ్రీహిసమాసమున ఉపధావర్ణము లోపించుసట్టి అన్నంతశబ్దముల కంటె జీప్ వైకల్పికముగ వచ్చును. ఉదా. బహురాజ్ఞీ, బహురాజ్ఞ్యౌ; బహురాజా, బహురాజే, బహురాజానౌ.

v. ప్రత్యయస్థమగు కకారమునకుఁ బూర్వమందుండు అకారమునకు 'ఆప్' పరమై, ఆ 'ఆప్' పై సుప్పు పరముగా నుండనిచో ఇకార మాదేశ మగును: ఉదా. సార్వికా, కారికా.

(అకారమున కనుటచే 'నౌకా' శబ్దమునఁ గలుగదు. ప్రత్యయస్థ మగుటచేత 'శకా' శబ్దమునఁ గలుగదు. సుప్పు పరముగా నుండనిచో ననుటచే 'బహుపరివ్రాజకా (నగరీ)' అనుదానియందు కలుగదు. కకారమున కను టచే 'నందనా' శబ్దమునఁ గలుగదు. 'కకారమునకుఁ బూర్వమందుండు' అను టచే 'కటుకా' శబ్దమునఁ గలుగదు. ఆప్ పరమై యున్నప్పు డనుటచే 'రాకా' శబ్దమునఁ గలుగదు. 'ఆప్' అనుటచే 'కారకః' శబ్దమునఁ గలుగదు.)

మామక, నరక, శబ్దములకు పై సూత్రము వర్తింపకున్నను వాని కా కార్యము కలుగును: మామికా, నరికా.-త్యక్, త్యప్ ప్రత్యయాంతశబ్దముల కును బై కార్యము కలుగును: దాక్షిణాత్యికా, ఇహత్యికా. త్యకన్ ప్రత్య యాంతముల కా కార్యము రాదు: అధిత్యకా, ఉపత్యకా. ఇట్లీ సమాసమున ఉత్తరపదలోపమైనచో నా కార్యము కలుగదు: దేవదత్తికా, దేవకా.-ఝీపక మొదలగు శబ్దములకును నా కార్యము రాదు: ఝీపకా, ధ్రువకా, కన్యకా, చటకా.—పఝీవాచ్యమైనప్పుడు ప్రాచ్యుల వ్యవహారమున 'వర్తకా' యగును; ఉదీచ్యుల వ్యవహారమున 'వర్తికా' యగును. 'తారక' యనఁగా నక్షత్రము, 'తారిక' యనఁగా 'దాసి'. 'పర్ణకా' యనఁగా బట్ట; 'పర్ణికా' యనఁగా వ్యాఖ్యాత. 'అష్టకా' యనఁగా పితృదేవత్యము, 'అష్టికా' అనున దొకకొలఁత పాత్ర.-సూతకా, పుత్త్రికా, వృందారకా, శబ్దములకు వైకల్పికముగా నగును: సూతకా, సూతికా; పుత్త్రకా, పుత్త్రికా; వృందారకా, వృందారికా. ఉదీచ్యులమతమున 'యక' అంతనుందుగల శబ్దములకుఁ గలుగు ఆకారస్థాన మున, కకారమునకుఁ బూర్వమందున్న అకారమునకు మాఱుగ ఇకారము వైకల్పికముగ వచ్చును: ఆర్యకా, ఆర్యికా; చటకకా, చటకికా; ధాత్వంత య, క, కారములపై ఇకారము నిత్యముగా నగును: నునయికా, సుపాకికా. అభాషితపుంస్కశబ్దములకు విధింపఁబడిన అకారమునకు మాఱుగ ఇకార మగును: గంగకా, గంగికా; ఇట్టివానియందు 'ఆ'కారముకూడ వైకల్పికముగ నగును: గంగాకా.

vi. ఉపసర్జనము లేని అదంతములగు "టిత్, ఢ్, అణ్, అఞ్, ద్వ్యసచ్, దఘ్నచ్, మాత్రచ్, తయప్, ఠక్, ఠఞ్, కఞ్, క్వరప్" అను ప్రత్యయములాంతమందుగల శబ్దములకంటె 'ఙీప్' వచ్చును. ఉదా. (1) టిత్ - కురుచరః, కురుచరీ; నదః, నదీ; (2) ఢ్-సౌపర్ణేయః, సౌపర్ణేయీ; (3) అణ్-ఐంద్రః, ఐంద్రీ; (4) అఞ్-ఔత్సః, ఔత్సీ; ఔదపానః, ఔదపానీ; (5) ద్వ్యసచ్-ఊరుద్వ్యసః, ఊరుద్వ్యసీ; (6) దఘ్నచ్-ఊరుదఘ్నః, ఊరుదఘ్నీ; (7) మాత్రచ్ - ఊరుమాత్రః, ఊరుమాత్రీ; (8) తయప్ - పంచతయః, పంచతయీ; దశతయః, దశతయీ; (9) ఠక్ ఆక్షికః, ఆక్షికీ; శాలాకికః, శాలాకికీ; (10) ఠఞ్ - లావనికః, లావనికీ; (11) కఞ్ - యాదృశః, యాదృశీ; తాదృశః, తాదృశీ; (12) క్వరప్-ఇత్వరః, ఇత్వరీ; నస్వరః, నస్వరీ; మొదలైనవి.

తాచ్ఛీల్యకార్థకమగు ణ-ప్రత్యయాంతముకంటెఁ గూడ ఙీప్ వచ్చును: చౌరః, చౌరీ; తాపసః, తాపసీ.

నఞ్, స్నఞ్, ఈకక్, ఖ్యున్ అను ప్రత్యయము లంతమందుగల శబ్దములకంటెను, తరుణ, తలున, శబ్దములకంటెను గూడ ఙీప్ వచ్చును ఉదా. నఞ్-స్త్రైణః, స్త్రైణీ; స్నఞ్ - పౌస్నః, పౌస్నీ; ఈకక్ - శాఙ్కికః, శాఙ్కికీ; ఖ్యున్-ఆఢ్యంకరణీ; మొదలయినవి. తరుణః, తరుణీ; తలునః, తలునీ.

యఞ్ ప్రత్యయాంతశబ్దములకంటెఁ గూడ ఙీప్ వచ్చును: గార్గ్యః, గార్గీ, హల్లునకు తద్ధిత యకారమునకుఁ బూర్వమందు హల్లుండినచో దానికి ఈత్ పరమైనప్పుడు యకారము లోపించును: గార్గ్యాః, గార్గ్యీ. ఇట్టి లోపము అపత్యార్థమునందే వచ్చును. కావున, ద్వీపమునందు పుట్టినది 'ద్వైపాయనః' యగునుగాని 'ద్వీపీ' అని కాదు.

ప్రాచ్య వైయాకరణులమతమున యఞ్ - ప్రత్యయాంతములకంటె 'ష్ణ' అను ఆగమము చేరును. 'ష్ణ' లో ష-కారమిద్వర్ణము. ఇట్టి ప్రత్యయము లంతలి ఫ, ఢ, ఛ, ఖ, ఘు అను వర్ణముల స్థానమున వరుసగా 'ఆయ, ఏయ్, ఈక, ఈయ్' అనునవి యాదేశములుగా వచ్చును. 'గార్గ్య' అను పదమునుండి పుట్టిన తద్ధితమగు 'గార్గ్యాయణ' శబ్దమువై ఙీప్ రాఁగా 'గార్గ్యాయణీ' అని యగును. ఇట్లే 'వాత్స్యాయనీ.' గార్గీ, వాత్సీ అను రూపములుగూడఁ గలవు.

గర్గాది గణములో నంతర్గణమైన లోహితాదిక తాంతశబ్దములగు యఞ్ంతములవై 'ష్ణ' వచ్చును. ఉదా. లౌహిత్యాయనః, లౌహిత్యాయనీ; కాత్యాయనః, కాత్యాయనీ:—ఇట్లే కౌరవ్య, మాండూకశబ్దములవైఁ గూడ

నగును: కౌరవ్యాయణీ, మాండూకాయణీ. ఆనురశబ్దముపై గూడ నిట్లే యగును: ఆనురాయణీ.

vi. ప్రథమవయోవాచులగు నదంత శబ్దములపై స్త్రీ లింగమున 'జీప్' వచ్చును. ఉదా. కుమారః, కుమారీ. చరమవయోవాచులుగాని అదంతశబ్దములపై 'జీప్' వచ్చునని చెప్పవచ్చును. ఉదా. వధూటీ, చిరంటీ.- కన్యాశబ్దముపై జీప్ రాదు.

vii. అదంతమగు ద్విగుసమాసముపై జీప్ వచ్చును. ఉదా. త్రిలోకీ. పరిమాణవాచకములు కానట్టి శబ్దములును బిస్త, ఆచిత, కంబల్య శబ్దములును ద్విగుసమాసమున నుత్తరశబ్దములుగా లేనప్పుడు తద్ధితలోపము కలిగినచో జీప్ రాదు. ఉదా. పంచాశ్వా, ద్విబిస్తా, ద్వ్యాచితా, ద్వికంబల్యా. పరిమాణవాచకమైనచో 'ద్వ్యష్టకీ'; సమాహారవాచి యైనచో 'పంచాశ్వీ' మొదలయినవి.

ద్విగుసమాసము 'కాండ' శబ్దాంతమై క్షేత్రపరిమాణమును నిర్దేశించినప్పుడు జీప్ రాదు. ఉదా. ద్వికాండా, క్షేత్రభక్తిః. క్షేత్ర పరిమాణమును దెలుపునప్పుడు 'ద్వికాండీ రజ్జుః.'

ద్విగుసమాసమున పురుషశబ్దము పరిమాణవాచకమై యుత్తరపదముగా నిలిచి తద్ధితలోపము కలిగినచో జీప్ వైకల్పికముగా నగును. ఉదా. ద్విపురుషీ, ద్విపురుషా (పరిఖా).

ఊధస్ శబ్దము బహువ్రీహిసమాసమున నుత్తరపదముగా నున్నప్పుడు 'అనజ్' అనునది ఆదేశముగా వచ్చును. బహువ్రీహిసమాసమున ఊధశ్శబ్దముపై స్త్రీత్వమున 'ఢాప్', 'జీప్'లు రావు, 'జీష్' వచ్చును. ఉదా. కుండోధ్నీ. స్త్రీత్వమున ననుటచే 'కుండోధ్నో ధైనుకమ్'. ఇచట 'అనజ్' ఆదేశముకూడ రాదు.—కాని, సంఖ్యావాచకముగాని, అవ్యయముగాని 'ఊధస్' శబ్దమునకు బహువ్రీహిసమాసమునఁ బూర్వపదముగా వచ్చినచో 'జీప్' వచ్చును, 'జీష్' రాదు. ఉదా. ద్వ్యూధ్నీ, అత్యూధ్నీ; ఇయ్యది బహువ్రీహియందుమాత్రము వచ్చును. 'ఊధ్నో అతిక్రాంతా' అని విగ్రహము చేయునప్పుడు 'అత్యూధాః' అగును.

(viii) సంఖ్యాదియై 'దామ', 'హాయన' శబ్దాంతమగు 'దామ' 'హాయన' శబ్దములతో నంతనుగు బహువ్రీహిసమాసమున 'జీప్' వచ్చును. ఉదా. ద్విదామ్నీ, ద్విహాయనీ (బాలా.)—త్రి, చతుర్ అను సంఖ్యావాచకములు సమాసాదినిగల హాయన శబ్దమందలి నకారమునకు ణత్వము కూడ నగును. వయోవాచక సమాసగత 'హాయన' శబ్దమునకు మాత్రము

'జీప్' 'ణ'త్వములు ప్రాప్తించును. ఉదా. త్రిహాయనీ, చతుర్హాయణీ. వయో వాచకము కానప్పుడు, త్రిహాయనా, చతుర్హాయనా (శాలా).

ix. అన్నంతమై ఉపధా లోపముగల బహువ్రీహిసమాసము సంజ్ఞా వాచకమయినప్పుడును వేదమునందును జీప్ వచ్చును. ఉదా. సురాజ్ఞి (ఒక నగరము పేరు); వేదమునందు-'శతమూర్ధ్నీ'. ఇట్లే సంజ్ఞావాచకములందును, వేదమునందును 'కేవల, మామక, భాగధేయ, పాప, అపర, సమాన, ఆర్యకృత, సుమంగల, భేషజ' శబ్దములు బహువ్రీహిసమాసమున సంఖ్యా వాచక పూర్వపదములైనప్పుడును, వేదమునందును జీప్పును పొందును: కేవలీ, మామకీ, భాగధేయీ, పాపీ, అపరీ, సమానీ, ఆర్యకృతీ, సుమంగలీ, భేషజీ. ఇతర స్థలములయందు 'కేవలా' మొదలగు రూపములు. లోకమందు సంజ్ఞావాచకము కానప్పుడు 'మామికా' (బుద్ధిః) అగును. మాతులపత్ని 'మామీ', 'మామకీ'.

x. అంతర్వత్, పతివత్ శబ్దములకు 'సుక్కు'ను 'జీప్పు'ను వచ్చును: అంతర్వత్నీ, పతివత్నీ, జీవద్భర్తృకయైన గర్భిణి అంతర్వత్నీ. ఇతరత్ర మతుప్పు నిపతింపఁబడును: పతిమతీ, పృథివీ.

xi. యజ్ఞసంబంధము గలిగినప్పుడు పతి శబ్దమునకు స్త్రీత్వమున నకారాదేశము వచ్చును: పత్నీ 'వసిష్ఠుని పత్ని' యనఁగా వసిష్ఠకృత క్రతుఫల భోక్త్రి యని యర్థము.

'స' అనునది పూర్వమందు గల 'పతి' శబ్దమునకు స్త్రీత్వమున నకారాదేశము వైకల్పికముగ వచ్చును. గృహపతిః, గృహపత్నీ, అను రెండు రూపములును స్త్రీలింగములే. ఇట్లే, దృషపతిః, దృషపత్నీ; వృషలపతిః, వృషలపత్నీ. వృషలపత్నీ శబ్దమునందు నుక్కు వచ్చుట యజ్ఞసంబంధముచేతఁగాదు; 'పత్నివంటిది' అని ఔపచారికము. స - పూర్వమనుటచేత 'గవాంపతిః' అనునది స్త్రీవాచకమగును. సపత్నాది శబ్దములందు నుక్కు నిత్యముగా వచ్చును: సపత్నీ, ఏకపత్నీ, వీరపత్నీ మొదలయినవి

xii. 'పూతక్రతు' శబ్దమువై 'ఐ' అనున దాదేశముగా వచ్చును: పూతక్రతాయీ. ఇట్లే 'వృషాకపి, అగ్ని, కుసిత, కుసీద ('కుసీద'కాదు) శబ్దములవై ఉదాత్తమగు 'ఐ' ఆదేశమగును: వృషాకపాయీ, ఆగ్నాయీ, కుసితాయీ, కుసిదాయీ.

'మను' శబ్దమువై 'ఔ' అనునదియు వైకల్పికముగ వచ్చును: మనావీ, మానాయీ, మనుః.

xiii. రంగును దెలియఁజేయు శబ్దములందుపధిగానుండు అనుదాత్తాంతమగు 'త'కారమునకు 'న'కార మాదేశముగా వచ్చి, జీప్పు కలుగును. ఏతా

(= చిత్రవర్ణముగలది), ఏనీ, రోహితా (ఎఱ్ఱనిరంగుగలది), రోహిణీ. 'శ్వేతా' అనునది అనుదాత్తాంతము కాదు. కావున 'శ్వేనా' అనురూపము లేదు. 'పిశఙ్గ' శబ్దముపై గూడ జీప్ వైకల్పికముగ వచ్చును. పిశఙ్గీ, పిశఙ్గా. వేదమున 'క్నా'ంత శబ్దములమీదను జీప్ వచ్చును. అసిక్నీ, పలిక్నీ. 'అవదాత' శబ్దమునకు 'శుద్ధమైన వర్ణము' అని యర్థము; 'తెలుపు' కాదు. కావున అవదాతీ, అవదానీ, అను రూపములు రావు.

3. జీష్.

i. తోపధభిన్నములై, అనుదాత్తాంతములు కాని వర్ణవాచక శబ్దములపై జీష్ వచ్చును; జీప్ రాదు. కల్మాషీ, సారంగీ. అనుదాత్తాంతములు కావు గావున 'కృష్ణా', 'కపిలా' అను రూపములుమాత్రముండును.

ii. షిదంతములకంతెను, గౌరాది శబ్దములకంతెను 'జీష్' వచ్చును. ఉదా. నర్తకీ, గౌరీ. - "గౌర, మత్స్య, మనుష్య, శృంగ, పింగల, హయ, గవయ, ముకయ, బుష్య, పుట, తూణ, దుణ, క్రోణ, హరిణ, కాకణ, పటర, ఉణక, ఆమలక, కువల, బింబ, బదర, కర్కర, తర్కార, శర్కార, పుష్కర, శిఖండ, సదల, శుష్కాండ, సనంద, సుషమ, నుషవ, అలీంద, గుడుల, పాండశ, ఆఢక, ఆనంద, అశ్వత్థ, నుపాట, ఆపచ్చిక, శష్కుల, సూర్ప, శూర్ప, సూత్ర, యూష, యూథ, సూప, పూప, మేయ, వల్లక, ఘూతక, సల్లక, మాలక, మాలత, సాల్వక, వేతస, బృస, అతస, ఉభయ, భృంగ, దహ, మథ, ఛేద, పేశ, మేద, శ్వన్, తక్షన్, అనుడుహ్ (అనడ్వాహ్), ఏషణ (కరణార్థమున), దేహ, దేహల, కాకాదన, గవాదన, తేజన, రజన, లవణ, ఔద్దాహమని, గౌతమ, పారక, అయఃస్థూణ, భౌరిక, భౌలికి, భౌలింగి, యాన, మేఘ, ఆలంబి, ఆలజి, ఆలబ్ధి, ఆలక్ష్మీ, కేవాల, ఆపక, ఆరట, నట, టోట, నోట, మూలాట, శాతన, పోతర, పాతన, పాటన, ఆస్తరణ, అధికరణ, అధికార, ఆగ్రహాయణ, ప్రత్యవరోహిన్, సేచన, నుమంగల (సంజ్ఞాయందు), అండర, నుంపర, మంగల, మంథర, మండల, పట, పిండ, పిటక, షండ, ఊర్ద, గుర్ద, శమ, సూద, ఆర్ద, హృద, పాండ, భాండ, లోహాండ, కదర, కల, కందర, తరుణ, తలున, కల్మాష, బృహత్, మహత్, సోమ, సౌధర్మ, రోహిణీ, రేవతీ (నక్షత్రము), వికల, నిష్కల, పుష్కల, కటా క్రోష్ణి వచనే; పిప్పల్యాదేశ్చ (పిప్పల్యాదులు :-పిప్పలీ, హరీతకీ, కోశాతకీ, శమీ, వరీ, శరీ, పృథివీ, క్రోష్టి, మాతామహీ, పితామహీ)—ఇది గౌరాదిగణము.

iii. సూర్య, తిష్య, అగస్త్య, మత్స్య, శబ్దములం దుపధగానున్న యకారమునకు లోపముగలిగి, దానిపై జీష్ చేరును: సూరీ, తైషీ, అగస్తీ, మత్సీ.

iv. జానపద, కుండ, గోళ, స్థల, భాజ, నాగ, కాల, నీల, కుశ, కాముక, కబర శబ్దములకు వరుసగా వృత్తి, అమత్ర, అవపనా, అకృత్రిమా, శ్రాణా, స్థూలా, పర్ణ, అనాచ్ఛాదన, అయోవికార, మైదునేచ్ఛా, కేశవేశ అనుసర్థములందు జీష్ వచ్చును.

1. జానపదీ = ఒకవృత్తి; జానపదీ (ఆద్యుదాత్తమగుటచే జీప్) = జానపదస్త్రీ.

2. కుండీ = కుండ; కుండా = తండ్రి బ్రతికి యుండఁగా జారునికి పుట్టిన కూఁతురు.

3. గోణీ = గోనె, చింకిగుడ్డ; గోణా = ఒక సంజ్ఞావాచక శబ్దము.

4. స్థలీ = దున్ననినేల; స్థలా = దున్ననినేల.

5. భాజీ = ఉడికించిన అన్నము మొదలయినవి; భాజా=ఉడికించనిది.

6. నాగీ = స్థూలమైనయేనుఁగు; సర్పపరమైనచో దీర్ఘమైనది; నాగా = సాధారణమైన యేనుఁగు లేక పాము.

7. కాలీ = నలుపురంగు; కాలా = ఒక సంజ్ఞావాచకశబ్దము.

8. నీలీ = నీలవర్ణము, నీలా = నీలిరంగుగలబట్ట; ('నీలినీ' అని కూడ రూపము గలదు. నీలీ శబ్దము నీలి పైరునకును జెల్లును. ప్రాణివిషయమునను నీలీశబ్దము నుపయోగింపవచ్చును; నీలీగాఁ.-సంజ్ఞావాచకమైనప్పుడు 'నీలీ', 'నీలా' అని రెండు రూపములు నుండును.

9. కుశీ = నాఁగలి యినుపమొన; కుశా = త్రాడు, దర్భ.

10. కాముకీ = మైథునేచ్ఛగల స్త్రీ; కాముకా = ధనమును గోరు స్త్రీ.

11. కబరీ = కొప్పు; కబరా = చిత్రమైనది (విశేషణము).

ప్రాచ్యులమతమున 'శోణ' శబ్దముకంటె 'జీష్' వచ్చును: శోణీ. శోణా.

v. ఉదంతములగు గుణవాచకశబ్దములకంటె 'జీష్' వైకల్పికముగ వచ్చును: మృద్వీ, మృదుః.

(ఉదంతమనుటచేత 'శుచి' శబ్దముపై రాదు. గుణవచనమనుటచే 'ఆఖు' (ఎలుక) శబ్దముపై రాదు. 'ఖరు' (= పతిని స్వయముగా వరించు కన్య) శబ్దము మీఁదను, ఉపధావర్ణము సంయుక్తాక్షరముగాఁగల శబ్దముల మీఁదను 'జీష్' రాదు: పాండుః).

vi. 'బహు' మొదలగు శబ్దములకంటెఁ గూడ 'జీష్' వైకల్పికముగ వచ్చును: బహ్వీ, బహుః.

('క్తిన్' కాని కృత్ప్రత్యయమగు 'ఇ'కారముపైఁ గూడ నిట్లే యగును: రాత్రిఃరాత్రీ; రాజిఃరాజీ. 'క్తిన్' అర్థములేని యెట్టి పదాంత ఇకారము మీఁదనైనను జీష్ వచ్చునని కొంద అందురు: శకటిఃశకటీ.-'పద్ధతి' శబ్దము 'క్తి' స్నంతమైనను దానికంఁటె జీష్ వైకల్పికముగ నచ్చును: పద్ధతిఃపద్ధతీ.)

vi. 'ఈమె ఇతనిభార్య' అని ప్రత్యేకముగాఁ జెప్పినప్పుడు పుంవాచక శబ్దముపై జీష్ వచ్చును: గోపస్య స్త్రీ గోపీ. (కాని, 'పాలికా' శబ్ద ముత్తర పదముగాఁ గల సమాసములందు జీష్ రాదు: గోపాలికా, అశ్వపాలికా. సూర్యునిస్త్రీ దేవతావాచియైనచో 'ఆప్' వచ్చి 'సూర్యా' అగును. మనుష్య స్త్రీయైనచో 'సూరీ' = కుంతి.

vii. ఇంద్ర, వరుణ, భవ, శర్వ, రుద్ర, మృడ, హిమ, అరణ్య, యవ, యవన, మాతుల, ఆచార్య శబ్దములపై 'ఆనుక్' ఆగమమును దాని కంఁటె 'జీష్'ను వచ్చును: ఇంద్రాణీ, వరుణానీ, భవానీ, శర్వాణీ, రుద్రాణీ, మృడానీ, హిమానీ (ఎక్కువ మంచు), అరణ్యానీ (దట్టమైన యడవి), యవానీ (పుచ్చిన యవధాన్యము), యవనానీ (యవనుల లిపి విశేషము), మాతులానీ (మాతులీ అను రూపమును గలదు), ఆచార్యానీ, ఆచార్యాణీ ('ఆచార్య' శబ్ద ముపై 'అణ్' వచ్చినది. ఆచార్యాని యనఁగా ఆచార్యుని భార్య. 'ఆచార్యా' అనురూపమును గలదు; 'స్వయం వ్యాఖ్యాత్రి' అని దీనియర్థము).

ఉపాధ్యాయ శబ్దముమీఁదఁ గూడ 'ఆనుక్', 'జీష్'లు వైకల్పికముగ వచ్చును: ఉపాధ్యాయానీ = ఉపాధ్యాయుని భార్య; ఉపాధ్యాయా = స్వయ ముగా అధ్యయనము చేయించుస్త్రి.

అర్య, ఋత్విగ్య శబ్దములపైఁ గూడ స్వార్థమున ఆనుక్, జీష్, లు వైకల్పికముగ వచ్చును: అర్యానీ, అర్యా = స్వామిని; లేక వైశ్యస్త్రీ. పుంయోగమున 'అర్యీ, ఋత్విగ్యీ' అను రూపములు కలుగును. బ్రాహ్మణ శబ్దముపై కర్మణ్యర్థమున 'అణ్' వచ్చి 'బ్రహ్మను తీసికొని వచ్చినది. లేక జీవింపఁజేయునది' అను నర్థమున 'బ్రాహ్మణీ' అను రూపము కలుగును.

viii. దేనిచే అమ్మఁబడినదో ఆ వస్తువును దెలుపు శబ్దము సమాస మున పూర్వమందు గల 'క్రీత' శబ్దముకంఁటె జీష్ వచ్చును: వస్త్రక్రీతీ.— ఒకప్పుడు రాదు: ధనక్రీతా.

ix. కరణవాచకశబ్దముపై సమాసమునఁ జేరిన క్తాంతశబ్దముకంఁటె అల్పార్థమున జీష్ వచ్చును: అభ్రలిఢ్హీ ద్యౌఃమేఘములు కొంచెముగా వ్యాపించిన యాకాశము.

x. క్తాంతమై, అంతోదాత్తమై, అదంతమగు బహువ్రీహిసమాసమున జీష్ వచ్చును. ఈ విధి జాతివాచకశబ్దము పూర్వపదమైనప్పుడే వర్తించును. కావున, 'బహు, నఞ్, సు, కాల, సుఖ' మొదలగునవి పూర్వపదములైనచో జీష్ రాదు. ఉదా. ఊరుభిన్నీ; కాని,— బహుకృతా. 'జాత' అనునది పూర్వపదమైనచో జీష్‌రాదు. దంతజాతా.—అగ్నిసాక్షికముగ పాణిగ్రహణము చేసినస్త్రీ 'పాణిగృహీతి'; ఇతర విధముల పాణిగ్రహణము గలిగినది పాణిగృహీత = జారిణి.

xi. క్తాంతమై, అంతోదాత్తమై; అదంతమగు బహువ్రీహిసమాసమున పూర్వపదము దేహమందలి యొకయంగమును దెలుపు శబ్దముకానిచో జీష్ వైకల్పముగ వచ్చును: ఉదా. సురాపీతీ, సురాపీతా. కాని,—ఊరుభిన్నీ ('ఊరుభిన్నా' అని కాదు).

xii. సమాసమున నుత్తరపదము దేహములోని యొకయంగమును దెలుపునదై, అముఖ్యమైనదై, దాని యుపధావర్ణము సంయుక్తాక్షరము కానప్పుడు జీష్ వైకల్పికముగా వచ్చును. ఉదా. అతికేశీ, అతికేశా; చంద్రముఖీ, చంద్రముఖా, సుస్తనీ, సుస్తనా (ప్రతిమా);—కాని, సంయోగోపధము కావున 'సుగుల్ఫా' ('సుగుల్ఫీ' అని కాదు).

xiii. సమాసమున 'బహు, సు, నఞ్, కాల, సుఖ' మొదలగునవి పూర్వమందులేని నాసిక, ఉదర, ఓష్ఠ, జంఘా, దంత, కర్ణ, శృంగ శబ్దములపై జీష్ వైకల్పికముగ వచ్చును. ఉదా. తుంగనాసికీ, తుంగనాసికా;—కాని, సునాసికా, అనాసికా (సునాసికీ, అనాసికీ, అనఁగూడదు). అంగ, గాత్ర, కంఠ శబ్దముల మీఁదఁగూడ (బహు, సు, మొదలయినవి పూర్వమందున్నను) జీష్ వైకల్పికముగ వచ్చును. ఉదా. స్వంగీ, స్వంగా;—'పుచ్ఛ' శబ్దముకంటెఁగూడ నిట్లే యగును. ఉదా. సుపుచ్ఛీ, సుపుచ్ఛా;—పుచ్ఛశబ్దము కబర, మణి, విష, శర, శబ్దములపై సమాసమందు చేరినచో నిత్యముగా జీష్‌వచ్చును: కబరపుచ్ఛీ = నెమలి. ఉపమానవాచకములపై పక్ష, పుచ్ఛ, శబ్దములు సమాసమునఁ జేరిన యెడల జీష్ నిత్యముగా వచ్చును: ఉలూకపక్షీశాలా; ఉలూకపుచ్ఛీసేనా.

xiv. దేహములోని యొక యంగమును దెలియఁజేయుచు, క్రోడాదిగణమునఁ జేరిన శబ్దముగాని, రెంటికంటె నెక్కువ యచ్చులుగల శబ్దముగాని సమాసమున నుత్తరపదమైనప్పుడు 'జీష్' రాదు. క్రోడయనఁగా గుట్టపు ఉరము. (క్రోడ, నఖ, ఖుర, ఊఖా, వాల, శఫ, గుద; భగ గల, ఘోణ, నాల, భుజ, కర మొదలగునవి క్రోడాదిగణమునఁ జేరినవి). ఉదా. కల్యాణక్రోడా, సుజఘనా.

xv. సహ, నష్, విద్యమాన, శబ్దములు పూర్వపదములుగా నుండి దేహావయవబోధక పదము లుత్తరపదములుగానున్న సమాసములపై జీష్ రాదు: సుకేశా, అకేశా, విద్యమాన నాసికా.

xvi. సఖ, ముఖశబ్దములు సమాసోత్తరపదములై సంజ్ఞాభ్యాచకము లయినయెడల జీష్‌రాదు. ఉదా. శూర్పణఖా, గౌరముఖా. సంజ్ఞావాచకము కానప్పుడు 'తామ్రముఖీ కన్యా'.

xvi. దిగర్థక శబ్దము పూర్వపదమును, దేహావయవమును దెలుపునది యుత్తరపదమునుగాఁగల సమాసమున 'జీప్' కు మాఱుగ 'జీష్' వచ్చును. ఉదా. ప్రాఙ్ముఖీ.

xvii. సఖ శబ్దముపై లౌకికభాషలో జీష్‌వచ్చును: సఖీ.

xviii. యకార ముపధగాలేని, స్త్రీవిషయముకాని జాతివాచక పద ముకంటె జీష్‌వచ్చును: ఉదా. తటీ, వృషలీ, మొద. గోత్ర, చరణ, శబ్ద ముల మీఁదను ఈ జాతి కార్యమగును: ఉదా. ఔపగవీ, కఠీ, బహ్వృచీ, మొద. కాని, యకార ముపధగాఁగల 'హయ, గవయ, ముకయ, మనుష్య, మత్స్య,' శబ్దములపై జీష్‌వచ్చును: హయీ, గవయీ, ముకయీ, మనుషీ (మనుష్యపదములో య-లోపము), మత్స్యీ.

xix. పాక, కర్ణ, పర్ణ, పుష్ప, ఫల, మూల, వాల, అనునవి సమాస మున నుత్తరపదములైనప్పుడు వానికంటె జీష్‌వచ్చును: ఓదనపాకీ, శంకు కర్ణీ, శాలపర్ణీ, శంఖపుష్పీ, దాసీఫలీ, దర్భమూలీ, గోవాలీ, మొదలయినవి. ఈ పదములన్నియు ఓషధివిశేషవాచకములుగ రూఢములు.

xx. మనుష్యజాతిని తెలుపు ఇకారాంత పదములపై జీష్‌వచ్చును: దాక్షీ. ఈ కార్యము యోపధ శబ్దములపైఁ గూడ వచ్చును: ఉదమేయః, ఔదమేయీ. మనుష్యజాతి యనుటచే 'తిత్తిరి' శబ్దముపై జీష్‌వచ్చి తిత్తిరీ, అని కాదు.

4. ఊఙ్.

i. ఉకారాంతములై, యకార ముపధగాలేని మనుష్యజాతి వాచకపద ములపై 'ఊఙ్' వచ్చును. ఉదా. కురూణాం. అధ్వర్యుశబ్దము యోపధముగావున ఊఙ్ రాదు.—అప్రాణిజాతివాచకములును, రజ్జ్వాది పదభిన్నములునగు పద ములపైఁ గూడ నిట్లే యగును. ఉదా. అలాబూనాం, కర్కంధూనాం. వీనికి పుం లింగములోఁ గూడ నివే రూపములైనను స్వరమున భేదమున్నది.

ii. సంజ్ఞావాచకములై 'బాహు' అను పద మంతమందుగల సమాస ములపై ఊజ్ వచ్చును. ఉదా. భద్రబాహూఃి. — సంజ్ఞావాచకము కానప్పుడు—వృత్తబాహుఃి.

iii. 'పద్దు' శబ్దముమీఁదను 'ఊజ్' వచ్చును: పద్దూఃి. ఇట్లే శ్వశుర శబ్దము మీఁదను వచ్చును: శ్వశ్రూఃి.

iv. ఉపమానవాచకము పూర్వపదమై, ఊరుశబ్ద ముత్తరపదమగు సమాసమునకును ఊజ్ వచ్చును: కరభోరూఃి.

v. పూర్వపద ముపమానవాచకము కాకున్నను, అది 'సంహిత, శఫ, లక్షణ, వామ' పదములలో నొకటియై యుత్తరపద మూరుశబ్దమైనను ఊజ్ వచ్చును: సంహితోరూఃి, శఫోరూఃి, లక్షణోరూఃి, వామోరూఃి.

vi. కద్రు, కమండలు శబ్దములు సంజ్ఞావాచకములై నచో వానికంకె 'ఊజ్' వచ్చును: కద్రూఃి, కమండలూఃి.—సంజ్ఞావాచకములు కానప్పుడు 'కద్రుఃి, కమండలుఃి.'

5. జీన్.

శార్ఙ్గరవాది శబ్దములం దకారాంతములగు జాతివాచక పదములపై జీన్ వచ్చును. ఉదా: శార్ఙ్గరవీ, బైదీ. (శార్ఙ్గరవ, కాపటవ, గార్గ్యులవ, బ్రాహ్మణ, గౌతమ, కామండలేయ, బ్రాహ్మణకృతేయ, ఆతిథేయ, ఆనిధేయ, ఆశ్వోకేయ, వాత్స్యాయన, మాంజాయన, కైకసేయ, కాప్య, శైబ్య, ఐహి, పర్యేహి, అశ్మరథ్య, ఔదపాన, అరాల, చండాల, వతండ, భోగవద్, గార్గమత్, పుత్ర—ఇవి శార్ఙ్గరవాదులు.) నృ, నర, శబ్దములపై వృద్ధివచ్చును: నారీ.

6. ఆప్.

యజంతములపై ఆప్. వచ్చును: అంబష్ట్యా, కారీషగంధ్యా. షకారముమీఁదను అఞంతములమీఁదను ఆప్ వచ్చును. ఉదా. పౌతిమాష్యా. 'ఆవట్య' శబ్దముమీఁదఁగూడ ఆప్ వచ్చును: ఆవట్యా.

7. తి.

యువన్ శబ్దముపై 'తి' అను తద్ధితప్రత్యయము వచ్చును: యువతిఃి. అనుపసర్జనమందే 'యువతి' అను రూపము వచ్చును. సమాసమున 'బహు యువా.' 'యువతీ' శబ్దము యౌతిథాతువు శత్రంతముపై జీప్ చేరుటవలనఁ గలిగినది.

పైని వివరించినదానినిబట్టి సంస్కృతమున లింగము శబ్దగతముగ సాధారణముగఁ గాన్పించుచున్నను, కవులవాడుకయం దనేకశబ్దముల లింగము

తార్కారగుచు వచ్చెనని తెలిసికొనవచ్చును. ఒకప్పు డొకయర్థముగల యనేక శబ్దము లేకలింగమును గలిగియుండుటయుఁ గాననగును. ఒక కేశబ్దము పుం నపుంసకలింగములందుగాని, పుం స్త్రీ లింగములందుగాని, మూఁడు లింగములందుగాని వాడఁబడుచుండెను. ఇట్లు లింగవ్యవస్థ తొలుత నిర్ధారితమై యుండినను, రాను రాను నియమహీనమగుచు వచ్చెను. నైని వివరించిన శబ్దముల లింగముల విషయమై నిఘంటుకారులు వేర్వేఱుగఁ దెలిపియుండుటయు నిట్టి యవ్యవస్థకు లక్ష్మణ మనకతీరదు. కాని, యింకను జాతినిబట్టి లింగమేర్పడుట సంస్కృతమునఁ గలుగలేదు. కొన్నియెడల నట్టి జాతిలింగము గోచరించుచున్నను, నట్టి నియమము మాత్రము సంస్కృతభాష నుపయోగించినవారి మనస్సుల నావేశింపలేదు. ఇట్లు సంస్కృతమున నవ్యవస్థనందిన లింగము విషయమునఁ బ్రాకృతమున నింకను నెక్కువ యవ్యవస్థ యేర్పడెను.

ప్రాకృతమున లింగము.

సంస్కృతమందలి హలంత శబ్దములన్నియుఁ బ్రాకృతమున నజంతములయి యజంతములవలెనే లింగ, వచన, విభక్తుల నందఁజొచ్చినవి. లింగవిషయమున వ్యత్యయము గలిగినది; వచనమున ద్వివచనము లోపించినది; విభక్తిప్రత్యయములు చాలవఱకు సమసిపోయినవి. ఇట్లు స్వరూపమునఁ జాలవఱకు మాఱియుండిన ప్రాకృతభాషలయందు సంస్కృతమునందే యవ్యవస్థత నందిన లింగజ్ఞానము మఱింత వ్యత్యయమగుట వింతగాదు. "లిఙ్గించ" అని సంస్కృతమునందువలెనే ప్రాకృతములందును మూఁడు లింగములను నెఱుఁగవలెనను సూత్రముప్రక్కనే ప్రాకృతలక్షణకారుఁడు "కృచిద్వ్యత్యయః" అనుదానిని పొందుపఱిచినాఁడు. దీని కుదాహరణములుగ నాతఁడు సంస్కృతమున స్త్రీలింగమగు విద్యుచ్ఛబ్దము ప్రాకృతమున 'విజ్జుణో' అను పుం లింగ రూపమగుననియు, పుం లింగమగు దేవశబ్దము నపుంసక లింగమగుననియుఁ జెప్పి, "దేవాణి రక్ఖంతు" అను నుదాహరణము నిచ్చియున్నాఁడు - ప్రాకృతమునందలి యీ లింగవ్యత్యయమునుగూర్చి హేమచంద్రుఁడు తన ప్రాకృతవ్యాకరణమునఁ గొంచె మెక్కువగ వివరించియున్నాఁడు.

సంస్కృతము	ప్రాకృతము
(1) ప్రావృట్ (స్త్రీ)	పాఉసో (పుం.)
శరత్ (స్త్రీ)	సరఓ (పుం.)

(2) డామక్, శిరస్, నభస్ శబ్దములుతప్ప తక్కిన నకారాంత, సకారాంత శబ్దములన్నియుఁ బ్రాకృతముల పుం లింగములగును. ఉదా.

సంస్కృతము.	ప్రాకృతము.
యశస్ (నపుం.)	జసో (పుం.)
పయస్ (నపుం.)	పఓ (పుం.)
తమస్ (నపుం.)	తమో (పుం.)
ఉరస్ (నపుం.)	ఉరో (పుం.)
జన్మ (నపుం.)	జమ్మో (పుం.)
నర్మ (నపుం.)	నమ్మో (పుం.)
మర్మ (నపుం.)	మమ్మో (పుం.)

కాని, దామ (దామం), శిరస్ (సిరం); నభస్ (నభం) అగును.

(3) అక్ష శబ్దమును ఆ యర్థమును బోధించు శబ్దములును, వచన, మొదలగు శబ్దములును వైకల్పికముగా ప్రాకృతమున స్త్రీలింగములగును. ఉదా. ఏసా అచ్ఛీ (స్త్రీలింగము, ఏకవచనము); అచ్ఛీణి (నపుంసకలింగము, బహువచనము); చక్ఖూ (స్త్రీలింగము, ఏకవచనము); చక్ఖూణి (నపుం. బహు.); నయణా (స్త్రీ. ఏక.); నయణాణి (నపుం. బహు.); లోఅణా (స్త్రీ. ఏక.); లోఅణాణి (నపుం. బహు.); వయణా = వచన (స్త్రీ. ఏక.); వయణాణి (నపుం. బహు.); ఇచ్ఛీ, విజ్జణా, విజ్జూఏ; కులో, కులం; ఛందో, ఛందం; మాహప్పో, మాహప్పం = మాహాత్మ్యమ్; దుఃఖా, దుఃఖాణి; భాయణా, భాయణాణి మొదలయినవి.

(4) గుణ, మొదలగు శబ్దములు వైకల్పికముగా క్లీబములగును. ఉదా. గుణాణి = గుణాని, గుణా = గుణాః; దేవాణి = దేవాని; దేవా = దేవాః; బిందూణి = బిందూని; బిందుణో = బిందవః, ఖగ్గం = ఖడ్గమ్. (ప్రథమావి.), ఖగ్గో = ఖడ్గః; మండలగ్గం = మండలాగ్రమ్ (ప్ర. వి.), మండలగ్గో = మండలాగ్రః, కరరుహం (ప్ర. వి.) కరరుహమ్; కరరుహో = కరరుహాః); రుక్ఖాణి = వృక్షాణి; రుక్ఖా = వృక్షాః.

(5) ఇమనిజంతములును, అంజల్యాదిశబ్దములును ప్రాకృతమున వైకల్పికముగ స్త్రీలింగములగును. ఉదా. ఏసా గరిమా, ఏస గరిమా; ఏసా మహిమా, ఏస మహిమా; ఏసా నిల్లజ్జిమా, ఏస నిల్లజ్జిమా; ఏసా దుత్తిమా, ఏస ధుత్తిమా; ఏసా అంజలీ, ఏస అంజలీ; పిట్ఠీ, పిట్ఠం; అచ్ఛీ, అచ్ఛిం; పణ్హా, పణ్హో; చోరిఆ, చోరిఅం; కుచ్ఛీ, కుచ్ఛిం; బలీ, బలిం; నిహీ, నిహిం; విహీ, విహిం; రస్సీ, రస్సిం; గంఠీ, గంఠిం మొదలైనవి.

ప్రాకృతమునఁ గలిగిన లింగవ్యత్యయమును గూర్చిన యీ క్రింది యుదాహరణములు పిశెల్ పండితుఁడు రచించిన ప్రాకృత వ్యాకరణమునుండి గ్రహింపఁబడినవి.

ఆఁడు తేఁడు వాఁడు = ఆపస్తేకోవాయుఃడు.
తుంగోచ్చిఅ హోఁఇ మనో = తుంగమేన భవతి మనఃడు.
ఏస సరో = ఏత త్సరఃడు.
ఖుషిఓ మహేంఁడస్స జసో = * ఖుషితో మహేంద్రస్య యశఃడు.
అణ్ణో అణ్ణస్స మణో = అన్య దన్యస్య మనఃడు.
మారుఅ-లద్ధ-థామో మహిఓ = మారుత-లబ్ధ-స్థామ మహో-రజఃడు.
తమాల-కసణో తమో = తమాల - కృష్ణం తమఃడు.
తారిసో అ ఉరో = తాదృశం చ ఉరఃడు.
తవో కఓ = తపఃకృతమ్.
సుమణం = సుమనస్.
మనమ్ = మనస్.
తఓ థాణాణి = త్రీణి స్థానాని.
దంతాఇం = దంతాస్ మొదలయినవి.

ఆధునికార్యభాషలయందు లింగము.

ఇట్లు ప్రాచీన ప్రాకృతభాషలయం దస్తవ్యస్తమయిన శాబ్దికలింగము నేఁటి యనేకార్యభాషలందు మఱింత వ్యత్యయమునొంది యొకదిక్కును తెన్నునులేక యున్నది. కొన్నిటియం దసహజమగు నీ లింగము విడనాడఁబడి, జాతినిబట్టి లింగ మేర్పడఁజొచ్చినది. అట్టిభాషలలో నీ విధానము చాలవఱకు ద్రావిడభాషామార్గము ననుసరించుచున్నది. నేఁటి కొన్ని యార్యభాషలనున్న యీ లింగప్రక్రియ యీక్రింద పొందుపఱుపఁబడినది.

1. **బంగాళీభాష:** ఇందు మనుష్యవాచక శబ్దములకు మాత్రము ప్రథమా బహువచనమున '-రా', '-ఏరా' అను ప్రత్యయములు చేరును. తిర్యగ్జడవాచక శబ్దముల బహువచనము ప్రత్యేక బహువచన బోధక శబ్దములను జేర్చుటనలనఁ గలుగును. ఇందు విశేష్యముల లింగము ననుసరించి విశేషణముల లింగము మాఱదు.

2. **అస్సామీభాష:** విశేష్యములలింగము ననుసరించి యిందు విశేషణముల లింగము మాఱదు.

3. **తూర్పు హిందీభాషాభేదములు:—**

i. **అవధీభాష:** ఈ భాషలో క్రియారూపములందు పుంలింగ స్త్రీలింగముల భేదము కానవచ్చుచున్నది. ఈ భేదము ప్రథమపురుషమందేకాక యుత్తమ మధ్యమపురుషములందును గలదు.

ii. బఘేలీభాష: ఇందు విశేష్యములలింగము ననుసరించి విశేషణముల లింగము మాఱదు.

iii. ఛటిస్‌గఢీభాష: ఇందు ఆకారాంతములగు తద్భవవిశేషణముల స్త్రీలింగమునందు 'ఆ'కు బదులుగ 'ఈ' కారము చేరును. కాని, యీ నియమము సార్వత్రికముకాదు. తక్కిన విశేషణముల లింగము విశేష్యమునుబట్టి మాఱదు.

4. ఖాస్-కురాభాష: ఇందు లింగము జాతి ననుసరించి యుండును. స్త్రీవాచకము లన్నియు స్త్రీలింగములు. తక్కినవన్నియు పుంలింగములు. ఇట్టి మార్పునకు టిబెటో - బర్మనుభాషల ప్రాబల్యము కారణమని గ్రియర్సన్ పండితుఁడభిప్రాయపడుచున్నాఁడు. ఇందు వర్తమాన క్రియలయందును నఞర్థక క్రియలయందును ప్రథమ, మధ్యమ పురుషములందు పుంస్త్రీ లింగ భేదము కానవచ్చుచున్నది. ఉత్తమపురుషమునం దీభేదము లేదు. భూతకాలమునను ఈభేదము గలదుగాని యది ప్రథమపురుషక్రియలయందే కాన్పించుచున్నది.

5. మధ్యపహాటీ, లేక, కుమావనీ భాష: ఇందు ప్రథమపురుషమున పుంస్త్రీ లింగముల వేర్వేఱు రూపములును బహువచనమున రెంటికి నొక్కటే రూపమును గాన్పించుచున్నది. భూత, అద్యతనభూత, అనద్యతనభూతకాలిక క్రియలయందు పుంస్త్రీ భేదముల ననుసరించి క్రియారూపములును మాఱును.

6. ఖస్‌పర్జియాభాష: ఇందలి క్రియారూపములలో మధ్యమపురుషైకవచనమున భూతకాలమున పుంస్త్రీ భేదమును జూపించు ప్రత్యేకరూపములున్నవి; ప్రథమపురుషమున నీ భేదమేకవచనమందేకాక బహువచనమునందును గలదు.

7. గర్హ్వాలీభాష: తద్భవ విశేషణములు తప్ప తక్కిన విశేషణములు విశేష్యముల లింగమును బొందవు. అవి మాఱక యట్లే నిలుచును. భవిష్యత్కాలిక క్రియారూపములం దన్నిపురుషములందును నీ భాషలో పుంస్త్రీ భేదము ననుసరించి ప్రత్యేకరూపము లున్నవి.

8. పడమటి పహాటీ భాషలు:

i. బఘాటీభాష: ఇందు క్రియారూపములలో భవిష్యత్కాలమందు ప్రథమపురుషమున పుంస్త్రీ లింగములకుఁ బ్రత్యేకరూపములున్నవి.

ii. కిఉన్థాలీభాష, : iii. ముల్వీభాష: ఈ రెంటియందును బఘాటీ (i) యందువలెనే యున్నది.

iv. మండ్రాఅలీ: ఇందు వర్తమానకాలమున మూఁడు పురుషములం దును పుంస్త్రీలింగములకుఁ బ్రత్యేకరూపము లున్నవి.

v. గాదీభాష: ఇందు వర్తమాన భవిష్యత్కాలములయందు మూఁడు పురుషములందును బుంస్త్రీ లింగములందు ప్రత్యేకరూపము లున్నవి.

vi. భద్రవాహీ, భలేసీ భాషలు: వీనిలో భవిష్యత్కాలిక క్రియల యందు పుంస్త్రీలింగములఁ బ్రత్యేకరూపము లున్నవి.

vii. పాడరీభాష }
viii. గుజరిభాష } ఈ రెంటియందును భద్రవాహీ భలేసీ భాషల యందువలెనే యున్నది.

9. పష్టోభాష: ఇందసద్యతన భూతకాలిక క్రియల మూఁడు పురుషము లందును బుంస్త్రీభేదము ననుసరించి ప్రత్యేకరూపములు గలవు.

10. ఓర్మూతీభాష: ఈ భాషయందు ప్రాణివాచకశబ్దములకు జాతి లింగము వాడుకలో నున్నది. ఇందు సాధారణముగ మహదూహ్యపములకు సరి పోను మహతీరూపములు ప్రత్యేకశబ్దములచేఁ దెలుపఁబడును. ఈ భాషలో కొన్ని విశేషణములు విశేష్యముల లింగము ననుసరించి మాఱుచుండును గాని యట్టి విశేషణములు క్వాచిత్కముగ మాత్రమున్నవి; అనేక విశేషణ శబ్దము లట్లు మార్పునొందవు. ఇందలి క్రియారూపములు భూత, అసమాప్త భూత, అనద్యతనభూత, అసమాప్త భవిష్యత్, అనద్యతన భవిష్యత్కాలము లందు పుంస్త్రీ భేదముల ననుసరించి ప్రత్యేకరూపముల నందుచుండును.

11. బెలోచీభాష: ఈ భాషలో శాబ్దికలింగము లేదు. విశేష్యముల లింగము ననుసరించి విశేషణశబ్దముల లింగము మాఱదు.

12. బుండేలీభాష: ఇందు భవిష్యత్కాలిక క్రియలలో పుంస్త్రీభేద ముచే ప్రత్యేకరూపములు గలవు.

13. బనఫారీభాష: ఇందు భూతకాలిక చేదర్థమునందును, భూతార్థ క్రియాజన్యవిశేషణములపను పుంస్త్రీభేదముచేతఁ బ్రత్యేకరూపములు గలవు.

14. పంజాబీభాష: పుంస్త్రీభేదముచేఁ బ్రత్యేకరూపము లీభాష యందు వర్తమాన, భూతకాలక్రియలయందును గలవు.

15. మాల్వాలీభాష: సమాప్త భూతకాల క్రియలయందును, భవిష్యత్కాలిక క్రియలలో నొకదెగనందును మూఁడు పురుషములలోను పుంస్త్రీభేదముచేఁ బ్రత్యేకరూపములు గలవు.

16. సింధీభాష: ఇందు శాబ్దికలింగ మంతరించిపోవుచున్నది; చాల మట్టుకు జాతిలింగ మనుసరింపఁబడుచున్నది. ఆ, ఈ, ఊ, అంతమందు గల విశేష్యములు పురుషనామము లైనప్పుడు పుంలింగములును, స్త్రీనామము లైనప్పుడు స్త్రీలింగములును నగుచున్నవి. జడవాచకములును, గుణవాచక పదములును స్త్రీలింగము లగుచున్నవి. ఉదాహరణములు: రాజా = రాజు (పుం.); హత్యా=హత్య (స్త్రీ); సాథీ=స్నేహితుఁడు (పుం.); గోలీ=బానిస స్త్రీ (స్త్రీ.); రహ్నూ = ఒకస్థలమున నివాసము గలవాఁడు (పుం.); ఆబిరూ=గౌరవము (స్త్రీ.) క్రియారూపములలో భూత భవిష్యత్కాలములందును, నిర్ధారిత వర్తమానకాలమునందును, అసమాప్త భూతకాలమునందును, వర్తమానాపరిసమాప్త చేదర్థకరూపములందును పుంస్త్రీభేదములచేఁ బ్రత్యేకరూపములున్నవి.

పిశాచభాషలు.

17. బాష్గలీ: ఇందు జడవాచకశబ్దము లనేకములు స్త్రీలింగములుగనున్నవి. ప్రాణివాచకములలో జాతిలింగమునుమాత్ర మనుసరింపఁబడుచున్నది. సాధారణముగ విశేష్య, విశేషణముల లింగభేదమును దెలుపకుండుటయే యీ భాషయందలి ముఖ్యలక్షణముగ నున్నది. కొన్ని విశేషణములు విశేష్యముల లింగము ననుసరించి మార్పు నొందవు.

18. వైఅలాభాష: ఇందు జాతిలింగమున్నది. మహన్మహతీరూపముల భేద మిక్రిందివిధముగఁ దెలుపఁబడుచున్నది.

i. శబ్దములయంతమందుగల యచ్చుల మార్పుచేతను. ఉదా. దబల = బాలుఁడు; దబలీ = బాలిక మొదలయినవి.

ii. వేర్వేఱుపదముల నుపయోగించియు. ఉదా. మనష్ = మనుష్యుఁడు, మేసి = ఆఁడుది; త్ర = ఎద్దు; గా = ఆవు మొదలయినవి.

iii. మహన్మహతీ భేదమును దెలుపుటకుఁ బ్రత్యేకపదముల నాయాపదములకుఁ బూర్వమందు చేర్చుటవలనను. ఉదా. చూ=మగకుక్క; సరేస్తా - చూ, లేక, ఇస్త్రేకీ - చూ = ఆఁడుకుక్క మొదలయినవి.

ఈ భాషలో విశేష్యముల లింగవిభక్తుల ననుసరించి, విశేషణముల లింగవిభక్తిరూపములు మాఱును. కొన్ని సందర్భములం దీభాషలోని క్రియలలో లింగభేదమును గానించుచున్నదిగాని యట్టిభేద మనుననియే చెప్పవచ్చును.

19. కలాపాభాష: ఇందు శాబ్దికలింగములేదు. ప్రాణివాచకశబ్దముల కొకరీతిగను, అప్రాణివాచకముల కొకరీతిగను విభక్తిప్రత్యయములఁ జేర్చు విధాన మిందు గలదు. ఈభాషలో విశేషణములకు లింగము లేదు. వానిపై విభక్తిప్రత్యయములును జేరవు.

20. గనంబటీభాష: ఇందు ప్రథమేతరవిభక్తులలో విశేషణము లకు మార్పు గలుగదు.

21. పసాంబుభాష: ఇందు విశేషణములకు లింగభేదములేదు. క్రియా రూపములలో భూతకాలమున పుంస్త్రీభేదములచేఁ బ్రత్యేకరూపము లున్నవి.

22. షినాభాష: ఇందు విశేషణములు విశేష్యముల లింగవచనముల ననుసరించి మాఱుచుండునుగాని, వాని విభక్తిరూపముల నందవు. ఇందు వర్తమాన, భూత, అపరిసమాప్తభూత, అనద్యతనభూతకాలిక క్రియారూపము లందు పుంస్త్రీభేదముచేఁ బ్రత్యేకరూపములు గలవు.

23. ద్రాస్‌దేశమంచలి భోక్పాభాష: దీనిలో విశేషణములు విశేష్య ముల లింగము ననుసరించి మాఱుట చాల నరుదు. అన్నికాలముల క్రియా రూపములందును పుంస్త్రీభేదముచేఁ బ్రత్యేకరూపములు గలవు.

24. ఉహాహానుదేశపు భోక్పాభాష: ఇందు విశేష్యములందు శాబ్దిక లింగము స్పష్టముగా లేదు. వర్తమాన, భూతకాలిక క్రియలందు పుంస్త్రీ భేదముచేఁ బ్రత్యేకరూపము లున్నవి.

25. కాశ్మీరీభాష: ఇందు ప్రాణివాచకశబ్దములకు జాతిలింగము మాత్రము గలదు. జడవాచకశబ్దముల లింగ మాయాశబ్దముల యంతమందు గల మాత్రాచ్చుల మార్పులవలనఁ దెలియఁ జేయఁబడును. (ఈ భాషయందు మాత్రాచ్చులయందలి మార్పులవలన ననేక వ్యాకరణకార్యములు కలుగు చుండును. వాని నన్నిటిని వివరించుట యనావశ్యకము. కాని, శబ్దమందలి యొక యచ్చు మాఱుటవలనఁగాని, శబ్దమునకు మఱియొకయచ్చును జేర్చుటవలనఁ గాని, శబ్దగతాచ్చులు మాఱునట్టి సంప్రదాయము తెనుఁగునకు గొంతవఱకుఁ గాన్పించుచున్నదని మఱియొకచోటఁ జెప్పఁబడి యున్నది.) విశేషణములను విశేష్యములుగ వాడినఁగప్ప, కేవలవిశేషణములై విశేష్యములకుఁ బూర్వము చేరునప్పుడు మాత్రమే సెట్టినూగ్యను గలుగదు. ఈ భాషలో భూత, వర్త మానక్రియారూపములును, అనద్యతనభూతకాలిక క్రియాజన్యవిశేషణ ములును, పుంస్త్రీభేదము ననుసరించి ప్రత్యేకరూపములఁ గాంచుచుండును.

26. భోత్వాలీభాష: ఇందు విశేష్యముల లింగవచన విభక్తుల ననుస రించి వాని విశేషణములందు మార్పులు గలుగవు.

27. బురుషస్కీ, లేక, ఖజునాభాష: ఇందు జాతిలింగమే కలదు; మహన్మహతీరూపములు ప్రత్యేకముగఁ గలవు. తిర్యగ్జడవాచకపదములు మహన్మహతీ రూపములనుండి వేఱుపడి యుండును.

28. మగహీభాష: ఇందు విశేషణములు విశేష్యముల ననుసరించి మాఱవు.

29. భోజ్‌పురీభాష: ప్రామాణిక భోజ్‌పురీభాషలో విశేష్యముల ననుసరించి వాని విశేషణములు మాఱవు. భూత, నభవిష్యత్కాలిక క్రియారూపములందు పుంస్త్రీభేదముచేఁ బ్రత్యేకరూపము లుండును.

30. ఒరియాభాష: ఇందు జాతిలింగమున్నది. మహత్వమహద్విధాన మున్నది.

31. మరాఠీభాష: ఇందు అప్రాణివాచకశబ్దముల యేకబహువచన రూపములును, ప్రాణివాచకశబ్దముల బహువచనరూపములును నపుంసకములు. ప్రాణివాచక బహువచనరూపములు మహన్మహతీ సామాన్యరూపములుగ నుండును; లేదా, అట్టిభేద మనిర్ధారితముగ విడిచిపెట్టఁబడును. కొంకణదేశపు మరాఠీభాషయందు రజస్వలలుకాని కన్యకలవిషయమున నపుంసక లింగైకవచనమును వాడుదురు. గౌరవార్థమున స్త్రీలకు నపుంసక లింగబహువచనము నుపయోగింతురు. ఆకారాంతవిశేషణములు తప్ప దక్కిన విశేషణములు విశేష్యముల ననుసరించి మాఱ్పునొందవు.

32. హళబీభాష: ఇందును విశేషణములు విశేష్యముల లింగవచనముల ననుసరించి మార్పులఁ జెందవు.

ద్రావిడభాషలలో లింగము.

కాల్డువెల్లుపండితుఁడు ద్రావిడభాషలలోని లింగము ఇండో-యూరోపియను భాషలయందలి లింగమును బోలక, చాలవఱకు సిథియను భాషలలోని లింగమును బోలియున్నదనియు, ఇండో-యూరోపియను భాషలను మాట్లాడు జాతులవారు అధికభావనాసంపత్సంకలితులు గావున ననుష్యపురుష, స్త్రీవాచకశబ్దములకుపుంస్త్రీలింగప్రత్యయములను సహజముగఁ జేర్చుటయేకాక, తిర్యగ్జడవాచకశబ్దములు దెలుపు నాయానస్తువులకును గుణవాచకశబ్దములకును గూడ పుంస్త్రీభేదమును గల్పించి, వానికి ప్రాణప్రతిష్ఠచేసి, తమ కవితాదృష్టిని వెల్లడించిరనియు, సిథియనుభాషలను మాట్లాడువారట్లుచేయక తిర్యగ్జడవాచకములను నపుంసకలింగములుగఁ దలంచిరి సరేకదా, బుద్ధియుతులగు మానవ పురుషస్త్రీలనుగూడ నప్రాణివస్తువుల జతఁజేర్చి వానికిని నపుంసక లింగత్వము నంటఁ గట్టి, ప్రాణ్యప్రాణ్యవాచకముల నన్నిటి నొక్కవర్గము

లోనికి దింపి తమభావనాబలహీనతను ప్రకటించిరనియు, ద్రావిడభాషలను మాట్లాడువాడు సిథియనుభాషలను మాట్లాడువారివలెనే పుంస్త్రీవాచకశబ్దములకుఁ బ్రత్యేక ప్రత్యయములను జేర్పక వానిని తిర్యగ్జడవాచకములతో సమానముగఁ బరిగణించుటచే ద్రావిడభాష లీ విషయమున సిథియను భాషా సంప్రదాయము ననుసరించుచున్నవిగాని ఇండో-యూరోపియను భాషా సంప్రదాయము ననుసరింపలేదనియు వ్రాసియున్నాఁడు.

కాల్డ్‌వెల్లుపండితుఁడు వెల్లడించిన యీ యభిప్రాయ మాతని భావనా బలమును కవితాశక్తిని వెల్లడించుచున్నదిగాని వాస్తవముగ నాలోచించినచో ఇండో-యూరోపియను భాషలను మాట్లాడువారి భావనాబలమును, సిథియను ద్రావిడభాషలను మాట్లాడువారి భావనాబలహీనతను నెంతమాత్రమును వెల్లడించఁజాలవు. స్త్రీయైన పెండ్లామును భార్యవలె స్త్రీలింగమం దుంచక, ఒకప్పుడు మగవానినిచేసి 'దార' అనియు, ఒకప్పు డామెకు నపుంసకత్వము నారోపించి 'కళత్ర' మనియుఁ జెప్పుట యేటిభావన? పాషాణమును పుంలింగముచేసి, శిలను స్త్రీలింగము చేయనేల? ఆహవ, సంగ్రామములు పురుషోచితములు కావుననా యవి పుంలింగము లగుట? అయిన రణము నపుంసకులు చేయుననియు, ఆజి స్త్రీలు చేయుననియు గావున వానికి నపుంసక, స్త్రీలింగములు వరుసగ నారోపింపఁబడినవని చెప్పనగునా? సంగ్రామ రణాజులయందు గావలసిన వీర్య, బలములు నపుంసకములనుట యేటిభావన? వ్యాకరణగ్రంథమున కక్ష్మీలతాదోషము లేదుగావున చెప్పవలసివచ్చినది— స్త్రీత్వ చిహ్నమగు నవయవవాచక పదమునకు పుంలింగత్వమును గల్పించి, పుంస్త్వ చిహ్నద్యోతకమగు పదమునకు నపుంసకత్వమును గల్పించుట యెంతటి తెలివి?

సిథియను, ద్రావిడభాషలను మాట్లాడువా రన్నిశబ్దములను ఏకరూపత యను చావుమట్టమునకుఁ (dead level of uniformity) దెచ్చుటయేకాక వానినన్నిటిని నిర్జీవపదార్థవాచకములుగఁ జేసిరని కాల్డ్‌వెల్లుగా రనిరి. సంస్కృతభాషావిషయమునఁ గూడ నీ విధముగనే చెప్పనచ్చును. సంస్కృత భాషయందు పుం, స్త్రీ, నపుంసకలింగ ప్రత్యయములు విశేష్యములలోఁ గొంత నటకు నున్నచో, ద్రావిడభాషలయం దాభేదము వానికి సంబంధించిన క్రియా రూపములందు గన్పించుచునే యున్నదిగదా! రూపమెట్లున్నను క్రియగదా ముఖ్యమైనది? సంస్కృతి మేమిచేసినది? శబ్దములకు రూపభేదమును గల్పించి నను, క్రియలోనన్నిటిని నపుంసకములఁ జేసినై చినదిగదా! స భవతి, సా భవతి, తద్భవతి, అని మూఁడులింగములందును క్రియలకేకరూపముగలిగి

యన్నియుఁ జావు మట్టమునకు వచ్చినవేకదా ! అందువలన ద్రావిడులే బుద్ధిశాలురు, భావనా బలసంపన్నులును, ఇండో - యూరోపియను జాతులవారు కారు నని చెప్పనగునా ?

కావున భావనాశక్తివాదము సరియైనదికాదు. పుం, నపుంసక భేదములను శబ్దములవిషయమునఁ గల్పించినది వైయాకరణులుగాని, తత్తద్భాషలను మాట్లాడు జనులుకారు. ఇండో - యూరోపియను భాషలయందు విశేష్యములు వానివాని యంతాక్షరములనుబట్టి వేర్వేఱువర్గములుగఁ జాలవఱకు నేర్పడియుండెను. ఆయా యంతములుగల శబ్దములకు వచనవిభక్తులు చెప్పవలసినప్పు డాయావర్గముల శబ్దములన్నియు నేకరీతిగ మార్పుల నొందుచు వచ్చెను. వీనివిషయమై, పుంస్త్వ, స్త్రీత్వ, నపుంసకత్వములను యథార్థముగ నూహించుట సమంజసముకాదు. సంస్కృతమునను జాతిలింగము లేదనుట పొరబాటు. టాప్, జీప్, జీష్, డాప్ మొదలగు ప్రత్యయములు తత్తదాగమ వర్ణములతోఁ బురుషవాచక శబ్దములఁ గూడి స్త్రీవాచకములును స్త్రీలింగములు నగుచున్నవి గదా! పురుషవాచకములు కాని పుంలింగశబ్దములకుఁ గూడ నా ప్రత్యయములు చేరుట యవి తన్నదృశాంతము లగుటయే కారణము. ఇఁక ద్రావిడభాషలయందువలె పురుషవాచకములకుఁ దగిన స్త్రీవాచకములు ప్రత్యేక శబ్దములచే నిరూపింపఁ బడుటయు సంస్కృతమునఁ గల సంప్రదాయమే : ఉదా. పురుషః, స్త్రీ; పితృ, మాతృ, భ్రాతృ, స్వసృ; వరః, వధూఃi; జామాతృ, స్నుషా; భావుకః; వధూనీ మొదలయినవి. ఆడు, మగ అనుసర్థములుగల శబ్దములఁ జేర్చి లింగమును నిరూపించుటయు సంస్కృత సంప్రదాయావిరుద్ధమే. ఉదా. పురుషసంతానమ్, స్త్రీసంతానమ్, పురుషశిశుః, స్త్రీశిశుః మొదలయినవి. ఒక్కటే శబ్దము స్త్రీపురుష సామాన్యవాచకముగ నుండుట కుదాహరణములు : జనః, బంధుః, కవిః మొదలయినవి. ఒకప్పుడు స్త్రీపురుషసామాన్యవాచకముగ నుండిన గోశబ్దము రానురాను స్త్రీవాచకముగ నిలిచిపోయినది.

మహదమహద్వాచకములు.

తెనుఁగునను దక్కిన ద్రావిడభాషలయందును సంస్కృతాది భాషలయందువలెఁగాక పుం స్త్రీ నపుంసక లింగములను దెలుపు ప్రత్యేక ప్రత్యయములు లేవనియు, నందుచేత ద్రావిడ భాషలలోని పదములన్నియు సాధారణముగ నపుంసకలింగ రూపములతోనే యుండుననియుఁ గాల్డ్‌వెల్లు చెప్పుచు నిది కారణముగా ద్రావిడ సంస్కృత భాషలకు పరస్పరసంబంధము లేదని చెప్పియున్నాఁడు. సంస్కృతమునందే వ్యాకరణలింగ మనియతముగా నుండెననియు, ప్రాకృతాది భాషలలో లింగబోధక ప్రత్యయములు సాధారణముగ

వికారమునుబొంది, లింగజ్ఞాన మంతరించుటచే నీవిషయమున ననేకవ్యత్యాసములు గలిగినవనియు, ఇంకను వ్యాకరణలింగమును బాటింప యత్నించుచున్న యాధునికార్యభాషలలోఁ గూడ శబ్దములకు నియతలింగము కానరాక చాలవ్యత్యాసములు కలిగినవనియు, నాధుని కార్యభాషలయందు వలెనే ద్రావిడభాషలయందును తొల్లింటి వ్యాకరణలింగము లోపించి, స్త్రీ, పుం, నపుంసక జాతులను దెలుపుట యావశ్యకమగు పట్టులు ప్రత్యేకపదములను, పదవికారములగు ప్రత్యయములను జేర్చి యాజ్ఞానమును జనులు పొందుచుండిరనియు నింతకుముందు తెలిపియున్నాము. అట్టి జ్ఞానమును గలిగించు పదములలోను, ప్రత్యయములలోను గొన్నిపదములకుఁ దరువాతను, కొన్ని వానికిఁ బూర్వమందును జేరుచు వచ్చినవి. స్త్రీజాతిని పుంజాతినిఁ ప్రత్యేకించుటకిట్టి ప్రత్యయములు సాధారణముగఁ జేరుచుండును. ఆరెండింటిని ప్రత్యేకించినచోఁ దిర్యగ్జడ వాచకములకుఁ ప్రత్యేకసంజ్ఞ యక్కఱలేదు. అయినను దిర్యగ్వాచకములందును స్త్రీ, పుం భేదమును దెలుపవలసినపుడు ప్రత్యేకపదప్రత్యయములతో నాభేదమును గల్పించుట యనానశ్యక మయ్యెను. అట్టి పదప్రత్యయములు చేరనప్పుడు మహదమహద్వాచకములు ప్రత్యేకపదములుగా నుండును. ఈ విధాన మొక్కద్రావిడభాషలయందే కాక యార్య భాషలయందును గానవచ్చుచున్నది.

(1) పదములను పూర్వమందు చేర్చుట.

సంస్కృతము: అపత్యము—పుమపత్యము, స్త్ర్యపత్యము; పురుషశిశువు, స్త్రీశిశువు మొదలయినవి.

ఇంగ్లీషు: Child (చైల్డ్)—He-child (హీ - చైల్డ్), She-child (షీ - చైల్డ్) మొదలయినవి. Ass—He-ass, She-ass మొదలయినవి.

తెనుఁగు: బిడ్డ—మగబిడ్డ, ఆఁడుబిడ్డ మొదలయినవి. గాడిద—మగగాడిద, ఆఁడుగాడిద మొదలయినవి.

తెనుఁగున మహద్వాచకములను దెలుపుటకు 'పోతు' అనియు, మహతీతిర్యగ్వాచకములను దెలుపుటకు 'పెంటి' యనియుఁ బదములకుఁ బూర్వమందు చేర్చుటయుఁ గలదు.

(2) మహస్మహతీవాచకములు వేర్వేఱుగా నుండుట.

సంస్కృతము: భ్రాత, స్వస; పిత, మాత; వరుఁడు, వధువు; జానూత, స్నుష మొదలయినవి.

ఇంగ్లీషు: Brother (బ్రదర్), Sister (సిస్టర్); Father (ఫాదర్), Mother (మదర్) మొదలయినవి.

తెనుఁగు : తండ్రి, తల్లి; అన్న, అక్క-; తమ్ముఁడు, చెల్లెలు; మామ, అత్త మొదలయినవి.

(3) పదములను ప్రత్యయములను పరమందు చేర్చుట.

పదములకుఁ బరమందుచేరి మహా న్మహత్యర్థములను దెలియఁజేయు ప్రత్యయములును బదములును నీ క్రింద వర్గీకరింపఁబడినవి:—

I. మహద్వాచకములు.

పురుషులను తెలియఁజేయు పేళ్లు మహద్వాచకములు. సాధారణముగ. దెనుఁగున నిట్టి పేళ్లకు-డుజ్ ప్రత్యయమునుగాని యితర ప్రత్యయములను గాని జేర్చుట కానరాదు. అట్టి పదములు సందర్భమును బట్టి మహదర్థమును గాని, మహత్యర్థమునుగాని కలిగి యుండును. కాని, కొన్నిటికి మహదర్థము మాత్రము కాన్పించు చున్నది. ఉదా:—

(అ) మహద్వాచకములు : ప్రత్యయములు లేనివి.

ఊబ = పేడి, నపుంసకుఁడు; ప్రేపుడు = అధికుఁడు; దొర, నంబి; పైద= పిల్లవాఁడు; కన్నడి; వెఁ(వె)గ(-గ్గ,-వ)డ; మాసటి = శూరుఁడు; నలువ; పడాలు, పడవాలు, రాజు, రారాజు (లింగ-, పోతుల మొద.); అరుసు, గేస్తు, బచ్చు, వెజ్జు, పేడి, గామిడి, దళవాయి; రుసి, జోసి, మంతిరి, బొమ్మ చారి, బోయ (రేవు-, సదరు మొద.); చదువులయ్య, దాసరయ్య, నల్లసయ్య, బాపనయ్య, ఎంబన్న, దేవర, వెనకయ్య, కన్నయ్య, కంబమయ్య, జియ్య, హనుమ, బమ్మ, తురక, మిత్త, ఒజ్జ, రాచ, జోగి, నియోగి మొదలయినవి.

మనుష్యుల రక్తసంబంధమును దెలుపు కొన్ని మహద్వాచక పదములు ప్రత్యయరహితములుగఁ గానవచ్చుచున్నవి. ఉదా. అన్న, అబ్బ, అయ్య (-య), కొడుకు, తండ్రి, తంబు, తాత, నాయన, నాన్న, పితర, పెండ్లికొడుకు, పెనిమిటి, బావ, మామ మొదలయినవి.

(ఆ) మహద్వాచకములు : ప్రత్యయములు గలవి.

1.—అఁడు: అడియఁడు, అనుమఁడు, అరుహుఁడు, ఊలుపఁడు, కొడుకఁడు, చెడుగఁడు, దుడుకఁడు, పొడవడు, వడుగడు.

2.—ఆఁడు: ఆఁడు ప్రత్యయ మెప్పుడును బహువచన లకారము మీఁదనే చేరుచుండును. ఇది '-వాఁడు'లోని తొలివకారము లోపించుట వలన నేర్పడినది.—

కఱతలాఁడు, కఱుదులాఁడు, కొడిమెలాఁడు, చిన్నెలాఁడు, సెక్కు-లాఁడు, తక్కు-లాఁడు, నేరుపులాఁడు, పోకలాఁడు, బిరుదులాఁడు, బూమె లాఁడు, బొంకులాఁడు, (మటు) మాయలాఁడు, రజ్జులాఁడు, వగలాఁడు, వన్నె లాఁడు, వాఁడులాఁడు.

కొన్ని యెడల నీ ప్రత్యయ మమహద్వాచక పదములయందును గాన్పించును: బొక్కలాఁడు = సర్పము.

3.—ఇఁడి : కట్టిఁడి.

4.—ఇయఁడు : బొట్టియఁడు.

5.—ఇయుఁడు : కొండియుఁడు.

6.—ఈకుఁడు : తా(చా)ళీకుఁడు.

7.—ఈఁడు : అటమటీఁడు, ఆగడీఁడు, ఉక్కడీఁడు, ఉక్కీఁడు, ఉద్దీఁడు, ఊడిగీఁడు, ఎకిమీ(?)ఁడు, ఎక్కటీఁడు, ఒంటరీఁడు, ఒడ్డీఁడు, కత్తళీఁడు, కన్నడీఁడు, కమతీఁడు, కమ్మటీఁడు, కమ్మతీఁడు, కమ్మరీఁడు, కల్లరీఁడు, కాసీఁడు, కుంచెనీఁడు, కొండీఁడు, కోడిగీఁడు, గారడీఁడు, డింగరీఁడు, తిండీఁడు, తెరువాటీఁడు, తోఁటీఁడు, తిమ్మరీఁడు, చాఁపరీఁడు, చానరీఁడు, దిండీఁడు, దిమ్మరీఁడు, దుంపగీఁడు, - నీఁడు, పాండీఁడు, ప్రల్లదీఁడు, బవినీఁడు; బాన సీఁడు, బూటకీఁడు, బొందలీఁడు, బోయీఁడు, మచ్చరీఁడు, ముదడీఁడు, మన్నీఁడు, మొక్కడీఁడు, రక్కసీఁడు, వానీఁడు, వెగ్గలీఁడు, వెట్టీఁడు, సంగడీఁడు, సాలీఁడు, సావలీఁడు, సుంకరీఁడు, సుంకీఁడు, హెగ్గడీఁడు.

వై యుదాహరణములలో 'ఈఁడు' ప్రత్యయము స్వార్థమునందు వచ్చినది. శీలార్థమునను నది బహువచన లకారమునై వచ్చును: వాట్లీఁడు.

అమహద్వాచకములయందును - ఈఁడు ప్రత్యయము కాన్పించు చున్నది. ఏకలీఁడు = అడవిపంది; ఒడ్డీఁడు = ఉడ్డీసగతిగల పావురాయి; సాలీఁడు.

8. ఉఁడు: అంకుఁడు, అక్కజుఁడు, అతగుఁడు, అవఘళుఁడు, ఆరె కుఁడు, ఇచ్చకుఁడు, ఇతవుఁడు, ఉక్కలుఁడు, ఉక్కివుఁడు, ఉత్తుఁడు, ఎల్లిదుఁడు, ఒడయుఁడు, కమనుఁడు, కావరు(-లు)ఁడు, కందుఁడు, కఱకంతుఁడు, కుచ్చి తుఁడు, కొమరుఁడు, కొమాఁకుఁడు, గరుటూ(ల)మంతుఁడు, గాణుఁడు, గాయ కుఁడు, గాళికుఁడు, చదురుఁడు, చాదస్తుఁడు, చెలువుఁడు, జముఁడు, తమ్ముఁడు, తిరుఁడు, దట్టుఁడు, దుగినుఁడు, దుస్సనేనుఁడు, నాయకుఁడు, నెయ్యుఁడు, పాల నుఁడు, పాఱుఁడు, పితకుఁడు, పుడమిఁశుఁడు, ప్రల్లదుఁడు, బండగుఁడు, బందు గు(వు)ఁడు, బత్తుఁడు, బలియుఁడు, బలువుఁడు, బల్లిదుఁడు, బాపనుఁడు, బూట కుఁడు, బెట్టిదుఁడు, బెడిదుఁడు, బొప్పుఁడు, మల్లకుఁడు, రక్కసుఁడు, వియ్యం కుఁడు, విరటుఁడు, వివ్వచ్చుఁడు, వెన్నుఁడు, సడ్డకుఁడు, సిరిమంతుఁడు, సుక్కు రుఁడు, సెల్లుఁడు, సొబగుఁడు.

9. ఎఁడు: ఎడ్డెఁడు, బొత్తెఁడు.

10. డు : అట్టిడు, ఇట్టిడు, ఎట్టిడు; (తోడి) యల్లుడు, కున్నడు, క్రిం చుడు, గుండడు, గుమ్మడు, గేస్తుడు, గొల్లడు, జగిలెడు, జన్నడు, జాణడు, జోస్యుడు, నట్టుగు(-వు)డు, పాపడు, మావతుడు, (ఇలు-, నెయ్యపు-, పసిడి-, పాప-, పుడమి-, వైడి-) లేడు, వితాకుడు, వ్రేడు.

11. కాడు:—ఈ ప్రత్యయము (1) చేయువాడు (2) కలవాడు (3) శీలముగలవాడు, (4) నృత్తిగలవాడు, అనునర్థములందును (5) స్వార్థ (6) నీచార్థములందును చేరి మహదర్థబోధకమగును. కాడు ప్రత్యయము చేరునప్పు డొకచో పూర్వపదము తుది నువర్ణములోపించును.

అంకకాడు, అంటు-, అంప-, అక్కఱ-, అక్కసు-, అడవ-, అట మట-, అన్నె, అబ్బ-, అర-, అలరువిలు-, ఆగడ-, ఆణి-, ఆయ-, ఆయతి-, ఆస్తి-, ఆబూతి-, ఈటె-, ఈగి (-వి)-, ఈసు-, ఉద్ది-, ఎడ-, ఎత్తు (-తు) బరి-, ఎమ్మె-, ఎలమి-, ఏవ-, ఒంటరి-, ఒడిసెల-, ఒత్తు-, ఒరుదల-, కక్కు తితి-, కటారి-, కమత-, కవణ-, కావలి-, కినుక-, కీలు-, కుంటెన-, కైలా ట-, కొంచె-, కొండి-, కొటి (-ట్టి)-, కొలువు-, కొల్ల-, కోటి-, కోడె-, కోప-, కోలు-, గగ్గుల-, గద్దతి-, గమి-, గుత్త-, గుమి-, గుఱి-, గుల్ల-, గెలుపు-, గొంగడి-, గొంటు-, గొనబు-, చాగ-, చికిలి-, చిటి-, చిల్లర-, చెలి-, చెలిమి-, చేత-, చేరువ-, చేవడి-, చొరవ-, జగిలె-, జజ్జర-, జట్టి-, జంత్ర-, జల్లి-, జాడ-, జాల-, జుమ్మ-, జూద-, టాటోటు-, తవళి-, డాలు-, తక్కిడి-, తరి-, తరువు-, తాపి-, తాలిమి-, తిండి-, తిత్తి-, తుటారి-, తూలి-, తెక్కలి-, తెరవేట-, తెరువాటు-, తేర-, తేరు-, త్రిమ్మట-, దం దన-, దబ్బఱ-, దాడి-, దొడ్డ-, దోపు-, దోపుడు-, నచ్చు-, నంటు-, నట్టువ-, ననుపు-, నాణె-, నిమిత-, నీటు-, నెఱ-, నేత-, నేరుపు-, నేస్త-, నొడి-, పచ్చె-, పంత-, పండె-, పారపత్తె-, పీలి-, పువ్విలు-, పేరిమి-, పొత్తు-, పొందు-, పోటు-, బంది-, బండె-, బయ-, బరి-, బలిమి-, బూమె-, బేర-, మన్నె-, మర-, మాట-, మాయ-, మాలిమి-, ముడి-, మొన-, రంత-, రాయిడి-, అంప-, లోత్త-, లంజె-, వగ-, వడి-, వన్నె-, వల-, వలపు-, వల్లడి-, విట-, విలు-, విలువ-, వీర-, వెచ్చ-, వేట-, వేగిర- వేడుక-; వైపు-, వ్రాత-, వ్రాయస-, సంగడి-, సంగాత-, సం దడి-, సిబ్బితి-, సుతి-, సూడు-, సేద్య-, సొగసు-, హెగ్గడి-, హొంత-, హాసు-.

ఒకప్పుడు - కాడు ప్రత్యయము తిర్యగ్జడవాచకములందును గాన వచ్చును. ఒట్టికాడు = చిలుక, గోరువంక; ఒంటికాడు = పంది, ఒంటరి కాడు = పంది.

12. - గాఁడు: ఇది 'కాఁడు' నకు రూపాంతరము.

అత-, ఆత-, ఇత-, ఈత-, ఎత,- ఏత-, అంద-, అమాంత-, ఆత్ర-, ఆలె-, కన్న-, నోల-, గాలి-, చొఱి-, జీత-, డోసు-, తిరిప-, తోయ-, పాళె-, పిల్ల-, పెత్తన-, పోటి-, పోఱి-, బిచ్చ- బుచ్చి-, బూచి-, మొన-, లుల్లి-, వేస-, సన్న,-సూన-.

ఒకప్పుడు - గాఁడు ప్రత్యయము తిర్యగ్జడ వాచకములయందును గాన వచ్చుచున్నది.

పక్షులు.

అంబటిజోరిగాఁడు, ఆసకప్పెరగాఁడు, కాటిగాఁడు, గిజిగాఁడు, గిజ్జి గాఁడు = పచ్చపిట్ట; గుంపుములుపుగాఁడు; పోలిగాఁడు; సల్లబ్బిగాఁడు; తోఁచి గాఁడు = ఒకడేగ; తోనిగాఁడు = ఒకడేగ.

జంతువులు.

గాలిగాఁడు = గాడిద; బొవురుగాఁడు = బొవురుబిల్లి, ఇబ్బందిగాఁడు = బెబ్బులికిని చిఱుతపులికిని పుట్టినపులి; పూచిగాఁడు = ఒకకుక్కపేరు; అనుమంతిగాఁడు = ఒక కుక్కపేరు.

చెట్లు.

పొర్లుగాఁడు = క్రోటపుచ్చిక.

13. గారు: ఇది ' - కాఁడు, - గాఁడు' లకు బహువచనరూపము. దీనిని గౌరవార్థమందు వాడుదురు: అయ్యగారు. మహత్వ్యర్థమునను దీనిని వాడవచ్చును. అమ్మగారు, రాణిగారు.

14. తుఁడు: పగ(-వ)తుఁడు, మార్తుఁడు, పచ్చ-, అలరు-, పూ (విలుతుఁడు).

15. వాఁడు : (i) ధాతుజ విశేషణములపై : అందిపొందిన-, ఉన్న-, ఏలిన,- కల-, కానని-, చేగల-, అల్లు-, చాలు-, నడుచు-, చను.

(ii) విశేషణములపై : గట్టి-, చిన్న-, పిచ్చి, వెలి-, ఎడ-, కడ.

(iii) విశేష్యములపై : లెస్స-, లేకి-, వింత-, తుది-, పగ-, పని-, పల్లాయనంబు-, వెట్టి.

(iv) విశేష్యముల షష్ఠీవిభక్త్యేకవచనరూపములపై : తోడి-, పాలి-, పొట్టకూటి-, వింటి-, వెనుకటి-.

(v) షష్ఠీ బహువచనరూపములపై : అంతలపొంతల-, అప్పల-, పనుల-, పాముల-, బుడుబుడుక్కల-,-పూసల-.

(vi) కర్మధారయమున ముపర్ణమున కాదేశముగా వచ్చిన పు-వర్ణ ముపై: పట్టపు-, సన్నపు-.

(vii) శీలార్థమున: అల్లు-, చిప్పె.

(viii) వాసస్థానార్థమున: నీరుకాయ-, వెలివాడ-.

(ix) మతుబర్థమున: దిన(-స్న) మొల-.

(x) స్వార్థమున: చోఱి-, తమ్ము-, నట్టు-, మగ.

(xi) వృత్త్యర్థమున: కొమ్ము-, జీనిగిరి-, డుబుడుక్క--, తోఁట-, దబ్బ-, పంచాణంబు-, పఱిగ-, పసుల-, పాముల-, సాలేరు-, పూసల-, పూటకూటి-, పొట్టకూటి-, బుక్కా--, బుడుబుడుక్కుల-, వంట-, వాతగాని-, వింటి-, వేగు-, సాలె-.

(xii) జాతివాచకములందు: ఈడిగ-, కమసాల-, కుట్రపు-, కుడిమి-, గవుండ్ర-, రాచ.

(xiii) దేహావయవములనుబట్టి: కొంగకాళ్ళ-, గద్దముక్కు--, గాడిద కాళ్ళ-, గూని-, గేడెకాళ్ళ-, తొంటిచేతి-, తొట్టి-, దొడ్డికాళ్ళ-, నడ్డిముక్కు--, నత్తి-, పంగటికాళ్ళ-, పుటకాలి-, పొట్ట-, బట్టతల-, బుడ్డ-, బుజ్జిముక్కు--, బూరకాలి-, బొజ్జ.

(xiv) ఆలంకారికముగ: పెద్దవిన్నపమువాఁడు = చెవిటివాఁడు.

16. -వారు: (i) 'అయ్య' పైఁ జేరి యిది యుపాధ్యాయుఁడు అను నర్థము నిచ్చును. దీనిని మహతీవాచకపదములపైఁ గూడ వాడవచ్చును: రాణివారు. 'అమ్మ' పైఁ జేరి యిది స్త్రీదేవతావాచక మగును.

(ii) జాతివాచకములయందు: కొండ-, కోలల-, పండా-, బ్రద్దల.

17. వాండ్రు: గాజుల-, పనస-, పిచ్చుగుంటి.

18. ఆతఁడు: ఇంటి యాతఁడు.

మహతీ వాచకములు.

అకారాంతములు.

దేశ్యములు: కుంక, జోటిక, పారిక, నంగ, ఎలనాగ, గొంజ, ముండ, బిడ, బిడ్డ (ఈ పదము రాయలసీమలో ఆఁడుదానికే వ్యవహారమున నున్నది; ఉత్తరసర్కారులలో మహన్మహతీవాచకము), ఆడుబిడ్డ, చోఱిబుడుత, అత్త, చాన, లతకూన, చెడిప, పాప (ఈ పదము రాయలసీమలో ఆఁడుదానికే చెల్లును); ఇంటిపాప, జొత్తుపాప, పిన్నపాప, కొమ, కోమ, కొమ్మ, (పడపుఁ

గొమ్మ), (కొమ్ము) మాచకమ్మ, నవల, అడవ, అతిన, ఐదువ, చెలువ, తెఱువ, మగువ.

వైకృతములు: అక (అక్క), పాఱుటక్క, బాపనక్క, కైక, ఱాగ, దుగ్గ, వంజ, జెట్ట, గాణ, ఉవిద, ముగుద, అప, అప్ప, అమ, అమ్మ (అంకమ్మ, ఎఱ్ఱపోతమ్మ, ఎల్లమ్మ, గంగమ్మ, గంగసమ్మ, గంటలమ్మ, పూటకూళ్లమ్మ, పెద్దమ్మ, పెద్దింటమ్మ), ముత్యాలమ్మ, సోమిదమ్మ, కన్నియ, చేడియ, లయ్య, అచ్చర, చదుర, అవ, అవ్వ, ముత్తవ్వ, రక్కెస.

ఇకారాంతములు.

దేశ్యములు: కలికి, చిలుకలకొలికి, నంగనాచి, కలువకంటి, క్రాలు గంటి, తెలిగంటి, తొగకంటి, మచ్చికంటి, వాలుగంటి, వాలుగకంటి, గొంటి, పెంటి, బోటి, అలరు,- ఇంచు-, ఇగురు-, చిగురు-, తలిరు-, తియ్య-, తీగ-, సన-, పువు-, పువ్వాడు-, పూ-, పూవు-, మించు-, విరి-(బోడి), దుండి, క్రొత్తడి, తెంపి, ముండమోపి, మోపి, జఱభి, గట్టివాయి, ఒయా(-య్యా)రి, ఓయారి, తుటారి, పోరి, బిత్తరి, మిటారి; ఉగ్గలి, తొయ్యలి, పైదలి, ఉచ్చ మల్లి, తలి, తల్లి, బిడ్డతల్లి, మాఱుదల్లి, సవతితల్లి.

వైకృతములు: సకి, సింగి, దుగ్గి, లచ్చి, జూజి, జోటి, సీమాటి, చండి, జోగిణి, రాణి, ఇంతి, గొంతి, ఆరంజోతి, సవతి, దాది, ద్రోవది, చిత్తిని, జక్కిని, జవ్వని, నాగిని, సుకిని, సాని (ఎఱుక-, ఏలిక-, ఒజ్జ-, దొర-, నాగప-, నాప-, మంతర-, విద్యపు-, వేలుపు-, సోమి-); (నురిడి) మహాలక్ష్మి, లక్ష్మి, అమ్మి, అమ్మాయి, తాయి, దేవేరి, మానికదారి, సింగారి, కోమలి, దాదిలి, బసవి.

ఉకారాంతములు.

దేశ్యములు: అంకు, తోఁబుట్టుగు, తోడఁబుట్టుగు, ఆఁడుపడుచు, తోడఁబుట్టు, ఆడుతోడు, గొడ్డు, పుట్టుగొడ్డు, తొత్తు, పెండ్లి(-ండ్లాము), కూఁతురు, ఆఁడుకూఁతురు, పెండ్లికూఁతురు, నాంచారు, మైలారు, పోలేఱు, ఆలు, గట్టువాలు, మందప్రోయాలు, కోడలు, తోడికోడలు, మనుమరాలు, ఆఁడుఁబుట్టువు, తోఁబుట్టువు, తోడఁబుట్టువు, మేపుట్టువు.

వైకృతములు: పొత్తువు.

ఎకారాంతములు.

వైకృతములు: కొమిరె, కన్నె.

ఓకారాంతములు.

దేశ్యము: ముత్తో.

- త ప్రత్యయాంతములు.

దేశ్యములు: అఱవత, ఎఱుకత, కుమ్మరత, కొఱవత, చాకిత, నెలఁత, పల్లెత, పాఱుత, బాపత, బోయత, మిండత, ముట్టుత, మెలఁత, వానెత. వ్రే(వే)ఁత, జంత.

వైకృతములు: గొల్లత, వడ్లత.

- ఇత ప్రత్యయాంతములు.

వైకృతములు: కొమ(-మా)రిత (-ర్), గరిత, ముదిత.

- ఇంత ప్రత్యయాంతములు.

దేశ్యములు: చూలింత.

- ఎత ప్రత్యయాంతములు.

దేశ్యములు: బంకెత, బోయెత, మాలెత, అంకెత, లంజెత.

వైకృతములు: గుబ్బెత, చెంచెత, జాణెత, వానెత.

- ఎంత ప్రత్యయాంతములు.

దేశ్యములు: బాలెంత.

- తి ప్రత్యయాంతములు.

దేశ్యములు: గోతి, నాతి, పడతి (గడన-), పొలతి, మడఁతి, వలఁతి.—* త, తి-ప్రత్యయాంత మహతీవాచకములపై -'ఉక' ప్రత్యయము స్వార్థమునందు చేరుటయును గలదు: పొలతుక, నెలఁతుక, పడతుక, నాతుక, వెలఁదుక.

- ది ప్రత్యయాంతములు.

ఆఁటది, ఆఁడ(-ఁడు)ది, పడుచుది, బోగముది, వెలఁది (ఆట-).—* విశేషణాదులపై ఊఁడ -ది ప్రత్యయముచేరి మహత్యర్థమును సూచించును; ఇది మహతీతరామహదర్థమునందును వచ్చును: చిన్నది, పెద్దది, గొప్పది, చెడ్డది మొదలయినవి.

- అలు ప్రత్యయాంతములు.

కోడలు, చెలి(-ల్లి)యలు, చెల్లెలు, మఱఁదలు.

- ఆఁడి ప్రత్యయాంతములు.

ఈ ప్రత్యయ మెప్పుడును బహువచన లకారముమీఁదనే చేరుచుండును: ఎమ్మెలాఁడి, ఒప్పులాఁడి, ఒఱపులాఁడి, కులుకులాఁడి, గచ్చులాఁడి, గుబ్బలాఁడి, చిన్నెలాఁడి, చివ్వలాఁడి, చొక్కులాఁడి, తక్కులాఁడి, తనుకులాఁడి, పోకలాఁడి, బాగులాఁడి, బూమెలాఁడి, బొంకులాఁడి, మాయలాఁడి, ముద్దు

లాఁడి, మెచ్చులాఁడి, రజ్జులాఁడి, రంపెలాఁడి, అంకులాఁడి, వగలాఁడి, వన్నెలాఁడి, విటుకులాఁడి.

- ఆలు ప్రత్యయాంతములు.

i. ఇది చేరునప్పుడు సాధారణముగ రుగాగమము కలుగును: ఈ 'ర' వర్ణము బహువచనచిహ్నము కావచ్చును. అక్క–జురాలు, ఐదువరాలు, ఒడయురాలు, గేస్తురాలు, గొడ్డురాలు, చనవురాలు, జవరాలు, జోగురాలు, నెయ్యురాలు, నేస్తురాలు, పక్కెరాలు, పగతురాలు, ప్రల్లదురాలు, బాలెంతరాలు, బెట్టిదురాలు, బెడిదురాలు, మిసిమింతురాలు, (ముని) మనుమరాలు, విటురాలు, వింతరాలు, వియ్యంకురాలు, వియ్యపురాలు, వెజ్జురాలు.

ii. ఒకప్పు డిది చేరునప్పుడు ఇతరాగమవర్ణములును జేరుట గలదు: పురుటియాలు, పురుటాలు, పేరటాలు, అంకటాలు, మగనాలు.

iii. రు-గాగమము కలుగునప్పుడు మువర్ణాంతశబ్దముల తుది మువర్ణమునకుఁ బూర్వమున పుగాగమ మగును: వియ్యపురాలు, నెయ్యపురాలు.

iv. కొన్నియెడల నెట్టియాగమమును గలుగదు: ఇల్లాలు, ఏరాలు, చూలాలు, పోరియాలు, వెలయాలు.

- కత్తె, - కత్తియ ప్రత్యయములు.

అంటు-, అడప-, అంద-, అనుఁగు-, ఆట-, ఎడ-, ఎల్లాపి-, కటారి-, కుంకెన-, కొంచె-, కొండె-, కొల్ల-, కోప-, గడన-, గమి-, గోటు-, తగులాట-, తరువు-, తాఁట-, తాపి-, తాలిమి-, తిండి-, తుటారి-, తెలివి-, తేర-, దందన-, దబ్బఱ-, దొడ్డ-, నంటు-, ననుపు-, నాణె-, నీటు-, నేస్త-, పొంత-, పొత్తు-, బండె-, బూమె-, బేర-, బోటి-, బోన(ము)-, రాయిడి-, రిత్త-, వంట-, వగ-, వన్నె-, వలపు-, విట-, వీర-, వెల్లాట-, వేగిర-, వేడుక-, సంగాత-, సిగ్గరి-, సిబ్బితి-, సొగసు-, సోడె-, హెచ్చడి-.

- గుమ్మ.

ముద్దు(ల)గుమ్మ.

III. మహన్మహతీ వాచకములు.

తెనుఁగున ననేకపదములు మహన్మహతీ సాధారణముగ వాడఁబడుచున్నవి. అట్టి వీక్రింద వాని యంతముల ప్రకారము వర్గీకరింపఁబడినవి.

(అ) అదంతములు.

దేశ్యములు: డంక, లెంక (లేఁక); కుంటుపిచ్చుక, బురుక; క్రిక్క, బ(బ్ర)క్క; గొంగ, జట్టింగ, డొ(దొ)ంగ, గడి(-ండి)దొంగ; గొరగ, వటగ;

కోఁచ; తూఁట; కేడ, బోడ; గొడ్డ, బిడ్డ; బుడుత; లంద; అంబేద; కూన; కున్న, పన్న; చనుప, పాప(చంటి-, పసి-, పుట్టు-); దూబ, ద్రాబ; జోడు కోడియ, తోఁటమాలియ, దాయ; గండ్ర, పులుగర, ముచ్చుగోర, వఱర, వెంబర; తల్లి; అంగజాల, గోల, పెఱనెల, పెద్దతల, రెచ్చెల; గొల్ల; గట్టివ, తులువ, దొడవ, పలువ, పొడువ, పొలువ; గిరస, బానిస; అన్నగళ.

వైకృతములు: బిక్క; మూఁగ (పుట్టు-, చెవిటి-), బొడిగ; పోడ, జాణ; ప్రాత; తొంద, పంద; అనద, పేద, బీద; పెద్ద (బడి-); కుంటెన; ఆకతాయ, ఎడ్డియ, ఠవర, డగ(-గ్గ)ర, వదర; కుట్టి; అడబాల, బేల; పిల్ల; గఱువ, నట్టువ; కూళ.

(ఆ) - ఈక

దేశ్యము: పుచ్చడీక.

(ఇ) - ఉక.

వైకృతము చిఱుతుక.

(ఈ) ఆ దంతములు.

దేశ్యము: గట్టివా.
వైకృతము: బడవా, బందా.

(ఉ) ఇదంతములు.

దేశ్యములు.

సొరదోఁకి; చెరికి, తమకి; కొరవంజి; నసగూఁటి; తెఱగంటి, తెలిదమ్మికంటి, పసిఁడికంటి, పెడకంటి, కుంటి, నొప్పిగుంటి; అవిటి, (కన్నవిటి), ఆరకాటి, కఱటి, చెవిటి, మేటి; జెట్టి, పట్టి (పట్టి); వాతవాఁడి; గోడి, చేబోడి, జావడి, తిరుముడి, సిసిడి, బోడి, నుగుడి; గుడ్డి, పుట్టుగుడ్డి; సాహిణి; దనువంది; చలపాది, చలవాది, నెఱివాది, పరవాది, బిగాది; పిసిని; ఉలిపి, ఉలుపి, ఎల్లాపి; ఎదిరి, తెగుదారి, బరి, నయగారి, నొడికారి, బయకారి; వెట్టి, పుట్టువెట్టి; చూలి, చెలి, తఱుసలి, పింగలి, బిత్తలి; ఎబ్బెరాసి, కట్టుపకాసి, దరిబేసి, వెక్కసి; సుమాళి.

- ఇడి, - ఈఁడి

ఒఱపిడి, ప్రాయిడి, వీటిఁడి, వేటిఁడి, వెరవిఁడి, వెఱపిఁడి, సిగ్గిఁడి.

- ఱి

అఱుకురి, కల్లరి, పుట్టుకల్లరి.

- అరి.

ఆలరి, ఈబరి, ఈవరి, ఉక్కరి, ఏతరి, ఒంటరి, ఒఱపరి, ఒసపరి, ఒళవరి, ఓరుపరి, కలమరి, కాపరి, ఆలకాపరి, కాలరి, కుడుపరి, కూరుపరి, గడుసరి, గుడుసరి, గొంటరి, చదువరి, చనవరి, చలమరి, చుఱుకరి, చూపరి, చెఱుపరి, చెలిమరి, చొప్పరి, డి(ది)మ్మరి, తగవరి, తఱుగరి, తిరిపరి, తీరుపరి, తుంటరి, తెంపరి, తెరువరి, త్రిప్పరి, త్రిమ్మరి, త్రోపరి, త్రోవరి, దళవరి, దాపరి, దోపరి, నగవరి, నిజమరి, నుడువరి, నెప్పరి, నెయ్యరి, నెఱసరి, నెలవరి, నెళవరి, నేరుపరి, నోవరి, పనుపరి, పఱిగరి, పులసరి, (తేరు) పూన్పరి, పెనపరి, పెనుపరి, పొలపరి, పొలమరి, పోటరి, ప్రేలరి, ప్రోపరి, లగ్గరి, బాగరి, బేలరి, బొంకరి, మనుపరి, మెణకరి, మేఁతరి, లావరి, వంటరి, వశారి, వఱపరి, విడుపరి, వితరుర, వెడ్డరి, వెరవరి, వేగరి, వేఁటరి, వేసరి, సామరి, సిగ్గరి; సూనరి, సూసరి, సోమరి.

- ఆరి.

కిలారి, కీలారి, పిసినారి, పిళ్లారి, పెచ్చారి, బిటారి.

- అఱి.

కన్నఱి, గద్దఱి, గుజాఱి, దబ్బఱి.

వైకృతములు.

పిఱికి, ఓడంగి; కోణంగి; చూగి; బైరాగి; కొనటి; పొట్టి, సెట్టి; కన్నడి; కిగ్గాడి; గారడి; హెగ్గడి; విన్నాణి; సంగాతి; వాఁపి; కుడిపి; సామి, (కొనుర-); తారి, దోసకారి, దునె(-నే)దారి ?; నిరాబారి, పగదారి, పడగదారి, పడి(ణి)హారి, బాటసారి, మూకరి, రాయబారి, సీకారి; కుట్టి; వెక(-క్క)లి; వెంగలి; తపసి; తుపాసి, పిసాసి; మట్టసి; మానిసి; కాలు - , చాలు - , నీరు - , పాటు - , పులు - , పోటు - , బెండు (మానిసి); రక్కసి (రాకాసి), బొమ్మరాకాసి, విసువాసి, సన్నాసి, (దొరకు - ; దొరకోలు -), సావాసి, సుకవాసి, సోమాసి.

- ఱి.

ఇతవరి; కంచరి; కఱికరి; కీలరి; బూదరి; టక్కరి; తక్కరి; తలవరి ?; తలారి ?; తోఁటరి; తూఁడరి; దిచ్చరి; దిన్నరి; పూజ(జా-)రి; రూపరి; సుంకరి; హితవరి; బండారి.

- ఱి.

బండారి.

-రి

ఉపమరి; చౌదరి; లేకరి; సాకిరి; గుట్టుసాకిరి.

(ఊ) ఉదంతములు.

దేశ్యములు.

చీఁకు; టంకు, మంకు; అనుఁగు, వెడఁగు, తుఱుగు, పినుగు, పిలుగు, వెరుగు, నడుగు, పుట్టువడుగు, వేగు; పడుచు, వెళుచు; ముచ్చు; ఔజు; గొంటు, పిచ్చు(క)కుంటు; కనుకుట్టు, చట్టు, తుట్టు, తోఁబుట్టు, సంచికట్టు; తొండు; చేదోడు, చోడు, సూడు; సైదోడు; పలువిత్తు, వెంగలివిత్తు, వెంబరవిత్తు; ఎఱగందు, కనుఁగందు; హాసదు; కాఁపు (ఇంటి-; తోఁట-; పంట-; పడి-; పసి-; పారి-; పాలి-, పూఁట-; పెద్ద-); కుదుపు; చల్లజంపు; (తరి-; విలు-) దాలుపు, కుదుపు, (ఇఱు-; నేల-) వేలుపు; దోము; (తోడి-; తొలి-) చూలు; బొడుగోలు; మెడ(మడి)వాలు; కందువు, కాలిపుట్టువు, వెరువు, వడువు; కట్టుపకాసు; అచ్చాళు, నురి(రె-)యాళు.

ము - వర్ణాంతములు.

అరగడము; చుట్టము; నాలిబూతము; పాలిచుట్టము; వియ్యము; వీయము; వెట్టము.

వైకృతములు.

గొఱకు; నినుఁగు; జోగు; జొగ్గు; కి(క్రి)ంచు; చెంచు; అలుచు; గుజ్జు; మఱుగుజ్జు; బంటు (కాలి-; పోటు-); చోటు; వరపుడు; దుడ్డు; బట్టగుత్తు, బిరుదాయత్తు; చందు; విందు; కలువవిందు; జోదు; (సాదన-; నడ-); దొడ్డు; ప్రొద్దు; వెక్కిరు; బాసవాలు; నినువు; పబువు; వరవు; సినువు.

ము - వర్ణాంతములు.

సబము.

(ఋు) ఎదంతములు.

దేశ్యములు: దుడ్డి; దేబె.
వైకృతములు: ఎడ్డి, చిట్లుకత్తె; తోఁటనూలె.

- వారు.

అమ్మవారు (= దేవత), అయ్యవారు (= ఉపాధ్యాయుఁడు); రాణివారు, ప్రభువువారు, ఏలినవారు.

శీలార్థక ప్రత్యయములు.

ఈక్రింది ప్రత్యయములును బదములునుజేరి శీలమును దెలియఁజేయుచు మహన్మహత్యర్థముల రెంటియందును వర్తించును:-

1. అంగి: ఆడంగి.

2. కట్టె: పెడసర-.

3. కాకి: పలు-, పల్-.

4. కారి: గడ-, చలప, మాట-, వల-, హొంత-.

5. కుప్ప: నచ్చు-.

6. కొయ్య: గుండ-.

7. కొఱవి: చేట్ల-, త్రోపనం-.

8. కోరి, కోరు: మిండల-. (ఇది హిందూస్థానీ ప్రత్యయము.)

9. క్రచ్చ: కయ్యాల-.

10. గంప: కలపన-.

11. గుంటి: నొప్పి-.

12. గొంటి: తెగు (-వు)లు-, తెవ్ల-.

13. గొట్టు: ఈబరి-, ఉలిపి-, చాడీ-; తిరిప-, తిట్టి-, దేవురు-, దొంబులి-, నచ్చు-, పిసిని-, వలిపిరి-, వాఁపిరి.

14. గొండి: ఇచ్చ-, చిల్ల-, చేరు-, జగడ-, తగులు-, దూల-, లంచ-.

15. చేట : చెఱుపనఁ-.

16. తిండి: దూఁ (?) బఱి(?)-.

17. దారి: మాయ-. (ఇది హిందూస్థానీ ప్రత్యయము.)

18. నంగ: మాటి-.

19. పోతు: అగచాట్ల-, అప్పుల-, ఉడుకుఁ-, ఉడుఁ, కచ్చె-, క్రు(కు)ళ్లు-, గొడ్డుఁ-, చనురుఁ-, చండి-, తిండి-, తిరుగుఁ-, తోడుఁ-, త్రాగుఁ-, త్రుళ్లుఁ-, దూల-, నిక్కుఁ-, నిదు (ద్దు)ర-, నేరఁ-, పాఱుఁ-, పొగరుఁ-, బండెల-, బం-, బెదరుఁ-, బోరెం-, మాయ-, అంకుఁ-, వదరుఁ.

20. బండి: నవ్వుల-.

21. బలి: దండు-.

22. బాగులు: వెట్టి-.

23. మాడి: అగచాట్ల-, కట్ల-, కడగండ్ల-, కొట్ల-, జగడాల-, జిత్తుల-, తలకొట్ల-, తొత్తుల-, పాట్ల-, పెట్ట-, పెట్ల-, బికిరాల-, మంట-, మందుల-, లంపుల-, సుళ్ల-.

24. మిడుకు: ఉదుగు-.

25. ము(మ్ము)చ్చు: గరిడి-, నాలి-, బంక-, లొట్టి-, (తిర్యక్కు: కొండ-.)

26. రట్టు: వాత-.

27. వాలు: చిలుము-.

మతుబొద్యర్థములఁజేరు ప్రత్యయములను పదములను నామూపర్గ ముల క్రిందఁ జూచికొనవలెను.

కులవాచక పదములు.

(1) కులవాచకపదములు సాధారణముగ నదంతములై యుండును: అఱువ, ఆదివెలమ, ఆసర, ఈండ్ర, ఈడిగ, ఉప్పర, ఎఱుకల, ఎఱ్ఱగొల్ల, ఏతుల, కంచర, కమ్మర, కరణకమ్మ, కరిణ, కాటిపాప, కుమ్మర, కురుప (-బ, మ, -వ), కైకోల, కొణిన, కొఱవ, కోయ, గొడగర, గొల్ల, గౌర, చాకల, జేండ్ర, తట్ర, తంబళ, తమ్మళ, తొగట, తోఁచ, దేండ్ర, దొమ్మర, పద్మవెలమ, పలుపట్టడ, పట్ర, పిళ్ళ, పూనిగొల్ల, బడగ, బలిజ, బాపన, బెస్త, బోయ, మంగల, మాదిగ, మాల, ముత (-త్త) రాచ, మేదర, లింగబలిజ, వెలమ, సదరుబోయ, మొదలయినవి.

(2) కొన్ని 'ఇ, ఎ' లంతమందు గలవై యున్నవి. ఇవి 'ఇక' ప్రత్య యాంతములయి ప్రాకృతమున నా ప్రత్యయము నకి 'ఇయ' గ మాఱఁగా చానికి వికారములై తెనుఁగునఁ జేరియుండవలెను.

ఆసాది, ఏకరి, ఏనాది, ఒడ్డి, కాసె, చచ్చుడి, చా(సా)తాని, పరికి, బేరి, రట్టడి (రడి, రడ్డి, రెడి, రెడ్డి), వైజాతి, సాలె.--ఇట్టివికొన్ని మాత్రమే తెనుఁగునఁ గలవు.

(3) 'తెలగా' అనుపద మాకారాంతము.

(4) కొన్ని ఉదంత కులవాచక పదములును గలవు: ఎఱుకు, కొమ్ము, గౌడు, జక్కులు, లొంపు, సాఁతు మొదలయినవి.

(5) అన్నికులవాచక పదములమీఁదను బహువచన - లువర్ణము గాని, వారు, వాండ్రు, వాళ్లు పదములుగాని చేరవచ్చును.

కులమునకుఁ జెందిన వ్యక్తులు.

కులమునకుఁ జెందిన వ్యక్తుల నామములు సాధారణముగ ఇదంతములై యుండును. అట్లు లేనప్పుడు కులవాచక పదముపై 'వాఁడు' అనుపదము చేరును.

ఆసరి, ఉప్పరి, కబ్బలి, ఏకరి, కమ్మరి, కామాటి, కుమ్మరి, కోమటి, గూబరి, గొడగరి, గొడారి, గోదరి, గోసఁగి, చాకలి, చాకి, జలగరి, జాదిలి, జాలరి, జాలారి, తంబళి, తమ్మళి, దాసరి, దొమ్మరి, నేఁతరి, పింజారి, బేహ (-హా)రి, మంగలి, మంగి, మేదరి, మొదలాఁకి, రంగరి, వడ్ర (-డ్ల)ంగి, సంపాసారి, సానలి, సొన్నారి.

సమూహవాచక పదములు.

మహన్మహతీవాచకములకుఁ జెందినవి.

గుంపు, దండు, మంది; కొలము, పజ (-జ్జ), బలగము, వంగడము, సంతు, సాతు.

లింగమనఁగా గుఱుతు, చిహ్నము. పుంలింగమనఁగా పురుషునికి గుఱుతు; స్త్రీలింగమనఁగా స్త్రీకి గుఱుతు; నపుంసకలింగమనఁగా పుంలింగము కాని దానికి గుఱుతని యర్థము చెప్పవలెను; కాని, యందు స్త్రీలింగమును చేర్చరు; పుం స్త్రీ లింగములు రెండును కానిది నపుంసకలింగమందురు.

పురుషత్వ స్త్రీత్వములకును పుం స్త్రీలింగములకును సంస్కృతాది భాషలయందు సంబంధము లేదు. శబ్దముల యంతములే యందు పుం స్త్రీలింగత్వములను గల్పించునట్టి గుఱుతులు. కాని, పురుషత్వ పుంలింగములకును, స్త్రీత్వ స్త్రీలింగములకును నేదియో యొకరీతి సంబంధముండ వచ్చునని యూహించి అందము మొదలగు సంతోషజనకములగు గుణములు గలవి స్త్రీత్వము గలవనియు, బలము, వీర్యము మొదలగు గుణములుగలవి పురుషత్వము గలవనియుఁ గొందఱందురు. కాని, యిది సరియైనట్లు తోఁపదు. 'పువ్వు' సుకుమారమైనది, అందమైనది, పరిమళించునదియు నైనను పుష్ప వాచక శబ్దములన్నియు సంస్కృతమున నపుంసకలింగములే యగుచున్నవి.

స్తనకేశవతి స్త్రీయనియు, మీసములు గడ్డములుగలవాఁడు పురుషుఁడనియు నీ రెండును లేనిది నపుంసకమనియుఁ బతంజలియనెను. స్తనముల మాట యెట్లున్నను బురుషుఁడును గేశములను బెంచుకొనవచ్చును గనుక యీ నిర్వచనమును సరిగలేదు. ప్రసవ వినఁకియందు, అనఁగా ఒకదానిని పుట్టించుటకు సమర్థుఁడైనవాఁడు పురుషుఁడనియు, సంస్థాన వినఁకియందు

అనఁగా వృద్ధిచేయుటకు సమర్థమైనది స్త్రీయనియు, ఈ రెండు లక్షణములును లేనిది నపుంసకమనియు నాతఁడే తెలిపియున్నాఁడు. స్త్రీ, పురుష లక్షణములగు ప్రసవ సంస్థానములకు నడుమనుండు 'స్థితి' యను లక్షణముగలది నపుంసకమని కైయటుని యభిప్రాయము. అనఁగా నపుంసకలింగశబ్ద వాచ్యమగు వస్తువునందు శక్తి యనంతముగా నుండి క్షీణింపదని యాతని యభిప్రాయము. అందుచేతనే యనంతమగు నిర్గుణబ్రహ్మము నపుంసకలింగ సంజ్ఞచే నిర్దేశింపఁబడుట కాఁబోలు.

ఏది యెట్లున్నను, సంస్కృతమందే లింగజ్ఞానము సరిగ లేకపోయెను. వ్యాకరణ లింగమునకును లోకవ్యవహారమున వస్తువులకుఁ గల జాతిలింగమునకును భేదముండుచునే యుండెను. గ్రంథములందును జాతిలింగము వాడఁబడుచుండెను. ఇట్టి యవ్యవస్థిత లింగమగుటచేతనే "పఠిష్యతి హ్యుచ్చారయ్యో లింగమశిష్యం లోకాశ్రయత్వాల్లింగస్యేతి" అని మహాభాష్యకర్త చెప్పి యూరకొన్నాఁడు.

ఇతర-ఇండో-యూరోపియనుభాషలలో లింగము.

ఒకానొకప్పుడు శబ్దముల యంతముల ప్రకారము లింగము గలుగుచుండిన ఇండో యూరోపియను భాషలలో నీ విధానము రానురాను లోపించిపోయినది. ఇంగ్లీషున father, mother; brother, sister, boy, girl, king, queen, మొదలగువానిలోని యంతములనుబట్టి లింగమేర్పడకున్నది. లింగజ్ఞానమింకను కొంత మిగిలియున్న జర్మను భాషలోఁగూడ శబ్దముల యంతములనుబట్టి కాక, వానికిఁ బూర్వమునఁ జేర్చు నిర్దేశార్థక విశేషణములనుబట్టి లింగము కొంతవఱకు గుర్తింపఁబడుచున్నది. Leib=దేహము, Anker=లంగరు; Auster=ఎండ్రకాయ; Frau = స్త్రీ; Weib = స్త్రీ; Fenster = కిటికి, మొదలగు శబ్దముల యంతములనుబట్టి లింగనిర్ణయముచేయ వీలులేదు. der Leib, der Anker అనువానిలో 'der'ను చేర్చుటవలన Leib, Anker అనునవి పుంలింగములనియు; die Auster, die Frau, అనువానిలో 'die' ని చేర్చుటవలన Auster. Frau, అనునవి స్త్రీలింగములనియు, das Weib, das Fenster, అనువానిలో 'das' ను చేర్చుటవలన Weib, Fenster అను పదములు నపుంసకలింగములనియుఁ దెలిసికొనవలెనే కాని మఱియొకదారి లేదు.

లింగముల సంఖ్యయందును నాయాభాషలయందు భేదము గలదు. ఇంగ్లీషు, జర్మను, లాటిను, గ్రీకు, సంస్కృతము, స్లావికు భాషలలో మూఁడు లింగములు గలవు. రోమాన్సుభాషలలోను స్కాండినేవియను భాషలలోను

రెండే లింగములు గలవు. ఆఫ్రికా ఖండమునందలి కొన్ని బంటూ-భాషలలో నిరువదియొక్క లింగములు గలవు. బంటూ వర్గమునకుఁ జేరిన నుబియ-భాషలో వచన పురుషముల ననుసరించి లింగమును మాఱుచుండును. 'నేను' నకు ఒక లింగము; నాకును, నా ప్రక్కవారికిని ఒక లింగము; 'నీవు'నకు ఒక లింగము; నీకును నీ ప్రక్కవారికిని ఒక లింగము; ఒక్క పురుషునికి ఒక లింగము; అనేకులకు మఱియొక లింగము; ఒక చిన్నవస్తువున కొకలింగము; అనేకములగు చిన్నవస్తువులకు వేఱొకలింగము; గుణవాచకపదముల కింక నొకలింగము; ఈ రీతిగా నిరువదియొక్క లింగములు గలవు.

ప్రాకృతములో లింగము.

ప్రాకృతభాషలలో సంస్కృతమునందలి పుం నపుంసకలింగముల విషయమునఁ జాల వ్యత్యాసములు గలిగినవి. (i) సంస్కృతమున పుంలింగపదము లయినవి ప్రాకృతమున నపుంసకలింగము లయినవి: ఉదా. జో పాహసి సో లేహి=యత్ ప్రార్థయసే తత్ లభస్వ; మత్తాణి = మాత్రాః; విక్కమం= విక్రమః; దేవాణి = దేవాః మొద. (ii) సంస్కృతమున నపుంసకలింగము లయినవి ప్రాకృతమునఁ బుంలింగములయినవి: ఉదా. తుంగో చ్చిఅ హోఇ మణో = తుంగమేవ భవతి మనః; ఏస సరో = ఏతత్ సరః; ఖుడిఓ మహేం దస్స జసో = * త్రుటితం మహేంద్రస్య యశః; అణ్ణో అణ్ణస్సమణో = అన్య దన్యస్య మనః; తమాలకసణో తమో = తమాలకృష్ణం తమః; మరణే=మరణమ్; తాణి అమ్హాపియరో పుచ్ఛియాణి = తావంబాపితరౌ పృష్టౌ; కమ్మో= కర్మ; మమ్మో = మర్మ; జమ్మో = జన్మ; మొద.

అధునికార్య భాషలయందలి లింగము.

ఇట్లవ్యవస్థితమగు లింగమింకను గొన్ని యుత్తరార్య భాషలయందు కొంతవఱకు మిగిలియున్నది. కొన్నిటియం దది లోపించుటచే నందు ద్రావిడ భాషలయందువలెనే మహాదసుహాదర్థములనుబట్టియే వ్యవహారము నడచుచున్నది. ఈ విషయ మింతకుముందు వివరింపఁబడినది. వ్యాకరణలింగ మతి ప్రాచీనకాలమునందే హిందూస్థానార్యభాషలయందు లోపించుచు వచ్చిన దని భాషా శాస్త్రజ్ఞు లొప్పుకొనుచున్నారు. కాని, యిట్లు వ్యాకరణలింగము లోపించుటకుఁ గారణమేమను విషయమున భిన్నాభిప్రాయములు గలవు. టిబెటో-బర్మను భాషలలోఁడి సంపర్కమువలన నిట్లు గలిగినదని యూలే బ్లాకుగారనుచున్నారు (Langue Marathe, * 180); కాని, వ్యాకరణలింగము కొద్దిగనో గొప్పగనో క్రీ. శ. పదుమూఁడు, పదునాలుగు శతాబ్దములవఱకును గొన్ని యాధునికార్యభాషలలోఁ గనఁబడుచుండుటచేతను, టిబెటో-బర్మను

భాషలతో నెట్టి సంపర్కమును గలిగియుండని పశ్చిమ-బంగాళా, ఒడియా భాషలలోఁగూడ నిట్టిమార్పు గలిగియుండుటచేతను నీ వాదము సరికాదేమో యని సందేహించుచు, కోల్ భాషల సంపర్కమువలన నిట్లు జరిగియుండ వచ్చునని సునీతి కుమారఛాటర్జీగారు రనుచున్నారు. (Orig. and devpt. of the Beng. Lang., పు. 722.) అప్పటి కోలుభాషల స్వరూపమును దెలిసి కొనుటకు మన కాధారములు లేవు కావున నిదియు నొక యూహయే యగు చున్నది. కొన్ని యాధుని కార్యభాషలందు ప్రాణ్యప్రాణివాచకములను బట్టి వర్గనుల నేర్పఱుచుట ద్రావిడభాషా సంపర్కము మూలముననే కలి గినదని ఛాటర్జీగారు తెలిపిరి. కాని, యీ విషయమునను భావనాశక్తియే యాధారముగాని మఱియొకటి కానరాదు. ఆనాఁటి ద్రావిడభాషలనఁగా నేవి? వాని స్వరూపమెట్టిది? అను ప్రశ్నములకు సరియగు సమాధానము రానంతవఱకును, లింగమునందలి వ్యత్యాసము హిందూస్థానార్యభాషలయం దును, ద్రావిడభాషలయందును నొక్కతీరుననే కలిగినదని యిప్పటి కొప్పు కొనవలసి యున్నది.

వచనము.

లోకములో వస్తువులుగాని ప్రాణులుగాని నానావిధములయినవి కాన్పించుచున్నవి. అం దొకొక్కవస్తువునో, ప్రాణినో మనము గుర్తించు నప్పు డావస్తువునుగాని ప్రాణినిగాని తెలుపుపద మేకవచనమునం దున్నదని వైయాకరణులందురు. ఒకటికంటె నెక్కువ వస్తువులనుగాని ప్రాణులనుగాని తెలుపు పదములు బహువచనమునం దున్నవని యందురు. సంస్కృతమునం దును దానికి సంబంధించిన పూర్వకాలపు ఇండో-యూరోపియను భాషలయం దును రెండు వస్తువులకుఁగాని, ప్రాణులకుఁగాని, గుణవాచక క్రియావాచక పదములకుఁగాని ప్రత్యేకముగ ద్వివచన మనునది యుండెడిది. రెండింటికిఁ బ్రత్యేకముగా ద్వివచన మాకాలమం దేలకావలసివచ్చెనో మనకిప్పుడు తెలి యదు. ద్వివచనము తొలుత జంటలుగా నెల్లప్పుడును ప్రకృతియందు గాన వచ్చు వస్తువుల విషయముననే వాడుచుండెడివారు కాఁబోలు. వేదమున మిత్రావరుణులు, నాసత్యులు, మొదలగువారు జంటదేవతలు గావున వారి నామములను దెలుపుటకుఁ బ్రత్యేకవచనము కావలసినట్లు వారికిఁ దోఁచి యుండును. అట్లే మానవదేహమునఁ గొన్ని యవయవములు సాధారణముగ జంటలుగనే కానవచ్చుచుండుటచే, పాదములు, హస్తములు, నేత్రములు, కర్ణములు, స్తనములు, కటీములు, నాసాపుటములు మొదలగువానిని దెలుపు టకు ద్వివచన ముపయోగింపఁ బడుచుండెడిది. రానురాను ద్వివచన మన్ని యెడ లను నుపయోగింపఁబడుచుండెను. కాని, రెండు వస్తువులను దెలుపుట కొక

వచనమున్నప్పుడు, మూఁడింటికి, నాల్గిటికి, ఐదిటికి, నీ రీతిగాఁ బ్రత్యేకముగ ననంతములగు ప్రత్యేకవచనము లేల యుండఁగూడదో తెలియదు. ఇట్టి యభిప్రాయము ననుసరించియే కావలయు ననంతవచనముల నేర్పఱుచుట సాధ్యమగాకపోవుటను, రెండింటికిఁ బ్రత్యేకముగ వచనము నేర్పఱుచుట యస్వాభావికమగుటచేతను, ఏక, బహువచనములను రెండుమాత్రమే జన వ్యవహారమున నిలిచినవి. ఒకదానిని తెలుపు పదమేకవచనమునం దున్న దనియు నొకటికంటె నెక్కువదానిని దెలుపు పదము బహువచనమునందున్న దనియు మాత్రము జనులు గ్రహింపసాగిరి. ఆధునిక ప్రపంచభాషలలో నేక బహువచనములే కాని ద్వివచనము కానరాదు.

ద్వివచనము.

సంస్కృతమునను, ప్రాచీన ఇండో-యూరోపియను భాషలందును ఇద్దఱు, రెండు, అను సంఖ్యను దెలుపుటకుఁ బ్రత్యేక విభక్త్యంత రూపములుండెడివనియు, నట్టిరూపములు ద్రావిడభాషలయందు లేవు గావున ద్రావిడ భాష లిండో-యూరోపియను భాషానర్గమునకుఁ జేరినవి గావనియుఁ జెప్పు వాదము సరికాదు. భాషల చరిత్రమందు నుడికారము మాఱిపోవుచుఁ గొన్ని వ్యాకరణరూపములు లోపించి, వాని స్థానమున నితర రూపములు నిలుచుచుండుట సహజమే. ఇండో-యూరోపియను వర్గమునకుఁ జేరిన యనేకభాషల ప్రాచీనావస్థయందే ద్వివచనము లోపించి, దాని స్థానమున బహువచనమే ప్రచారములోనికి వచ్చినది. ఉదాహరణమునకు నేటి యింగ్లీషుభాషలో ద్వివచనరూపములు లేవు. ఈ యింగ్లీషు భాషకుఁ బ్రాచీనావస్థను దెలుపు 'ఆంగ్లో-సాక్సను' భాషయందును లేవు. దానికిఁ బ్రాచీన రూపమగు గాథికు భాషయందును లేవు. అందుచేత నింగ్లీషు ఇండో-యూరోపియను భాషా వర్గమునకుఁ జేరినది గాదని చెప్పఁగూడదు. ఇట్లే యితరములగు నైరోపీయ భాషలయందును జరిగినది. ఆయా ఐరోపీయ భాషలయందు ద్వివచనము లోపించుటకుఁ గారణము ద్వివచనము లేని యితరభాషాకుటుంబముల సంపర్కమనవచ్చునా? అయినచో నా భాషాకుటుంబము లేవి?

నేటి హిందూస్థానార్యభాషలయందును ద్వివచనము లేదు. వాని ప్రాచీనావస్థయందును నది యున్నట్లు కానరాదు. అది యా భాషలయందు లోపించుటకు ద్రావిడభాషల, లేదా అనార్యభాషల, సంపర్కమే కారణమని కొందఱందురు. ఇట్టి వాదము యూరోపియనుభాషల విషయమున బయలు దేర లేదు. యూరోపియను భాషలందు ద్వివచనలోపము సహజమును, భారతీయార్యభాషల విషయమున నితరభాషాసంపర్కమూలమును నని చెప్పనగునా?

సంస్కృతభాషయందే కొన్నియెడల ద్వివచనమునకు బదులుగ బహు వచనమును వాడు నాచారము వచ్చినది. "అస్మదోద్వయోశ్చ" అను సూత్రము ప్రకారము అస్మచ్ఛబ్ద ఏకవచన ద్వివచనములకు మాఱుగ బహువచనము నుపయోగింపవచ్చును. 'అహం బ్రవీమి', 'ఆవాం బ్రూవః', అనువానికి మాఱుగ 'వయం బ్రూమః' అనవచ్చును. ఏకవచనమునకు మాఱుగ బహువచనము గలుగుట యన్ని భాషలయందును గొన్ని సందర్భములందు గౌరవార్థములఁ గలుగుచుండును. ఇచట మనకుఁ గావలసినది ద్వివచనమునకు బహువచనము గలుగుటయే. అయినను 'అస్మ'చ్ఛబ్దము విశేషణముతోఁ గూడియున్నచో సంస్కృతమున నేక ద్వివచనములకు మాఱుగ బహువచనము నుపయోగింపరాదు. "పటు రహం బ్రవీమి" "పటూ ఆవాం బ్రూవః" అనుచోట్ల "పటవో వయం బ్రూమః" అనఁగూడదు.

ఇట్లే నక్షత్రవాచకములగు 'ఫల్గునీ, ప్రోష్ఠపదా' అను పదములు రెండేసి నక్షత్రముల గుంపులకు పేళ్లు. కావున నా పదములు ద్వివచనమునం దుండవలసియున్నను వానిని బహువచనమునందును వాడవచ్చును. 'ఉదితే పూర్వే ఫల్గునీ్యౌ; ఉదితాఃపూర్వాఃఫల్గున్యఃపూర్వే ప్రోష్ఠపదే, పూర్వాఃప్రోష్ఠపదాఃʼ అను రెండేసి రూపములును సంస్కృతమున సాధువులే.

సంస్కృతమునను నితరములగు ఇండో యూరోపియనుభాషలయందును ద్వివచనము నిలిచినది. కాని, ప్రాకృతముననే ద్వివచనము లోపించి దాని స్థానమున బహువచనము మాత్రము నిలిచినది. ఉదాహరణములు:— మహారాష్ట్రి: బలకేశవాణం = బలకేశవయోఃʼ (గౌడవహో 26); హత్థా థరథరంతి (హాలుని సప్తశతి, 165); కణ్ణేసు = కర్ణయోఃʼ (రావణవహో 5, 65); అచ్ఛీహిం = అక్షిణీʼ (గౌడవహో 44);—అర్ధమాగధి: జణగా = జనకౌ (ఆయారంగసుత్త 1, 6, 1, 6); పవాణాఓ = ఉపానహౌ (ఠాణంగసుత్త 359); భుమగాఓ, అచ్ఛీణి, కణ్ణా, ఉట్ఠా, అగ్గహత్థా, హత్థేసు, ణయణా, జాణూఇం, జంఘూఓ, పాయా, పాయేసు = భ్రువౌ, అక్షిణీ, కర్ణౌ, ఓష్ఠౌ, అగ్రహస్తౌ, హస్తయోఃʼ, స్తనకౌ, జానునీ, జంఘే, పాదౌ, పాదయోఃʼ (ఉవాస గదసాఓ * 94);—జైనమహారాష్ట్రి: హత్థా, పాయా = హస్తౌ, పాదౌ; తణ్హాచుహాఓ=తృష్ణాక్షుధౌ (ద్వారావతి, 500, 7); దోవి పుత్తా జమలగా = ద్వావపి పుత్రౌ యమలకౌ, చిత్తసంభూఏహిం = చిత్రసంభూతాభ్యామ్;— శౌరసేని: మాహవ-మఅరందా ఆఅచ్ఛంతి = మాధవ-మకరందావాగచ్ఛతఃʼ (మాలతీమాధవము, 29౩, 4); రామరావణాణం = రామ-రావణయోఃʼ (బాలరామాయణము, 260, 21); సీదా-రామేహిం = సీతారామా

భ్యామ్ (ప్రసన్నరాఘవము 64, 5); సిరీ - సరస్వదీణం = శ్రీ-సరస్వత్యోః (విద్ధసాలభంజిక 108, 5);—మాగధి: లామ-కణ్హాణం = రామ-కృష్ణయోః (కంసవధము 48, 20); అమ్హే హి లుహిలం పివమ్హ = ఆవా మపి రుధిరం పిబావ (వేణీ-సంహారము 35, 21); కలేమ్హ = కరవావ (చండకౌశికము 68, 15, 71, 10); దాక్షిణాత్య: చందణక - వీరఏహిం = చందనక - వీరకాభ్యామ్ (మృచ్ఛకటికము 105, 8); సుంభ - నిసుంభే = శుంభ - నిశుంభౌ (మృచ్ఛకటికము 105, 22);—అపభ్రంశము: రావణ-రామహా, పట్టణ - గామహా = రామరావణయోఃు, పట్టణ - గ్రామయోః (హేమచంద్రుడు, 4, 407);—మొద.

ఆధునికార్యభాషలయందును వానితోఁ బాటు ద్రావిడభాషలయందును నీ ప్రాకృతసంప్రదాయము ననుసరించియే ద్వివచనము లోపించి యేక బహువచనములు మాత్రము మిగిలియున్నవి.

ద్రావిడభాషలలో పదములన్నియుఁ బ్రత్యయవిహీనములనియు నందు చేత మహాదమహాద్వివక్షయర్థగతమేకాని ప్రత్యేకప్రత్యయములచేఁ గలుగదనియు, నట్టిప్రత్యయము లెవ్వియైననున్నచో నవియన్నియుఁ దత్సమపదముల సామ్యమున నర్వాచీనకాలమునఁ జేరినచే యనియుఁ గావున రూపమున ద్రావిడపదములన్నియు సమహత్తులేయనియుఁ గాల్డువెల్ల భిప్రాయపడినాఁడు. ఈ యభియప్రాయము సరియైనదేకాని యీ విషయమున సంస్కృతమునకును ద్రావిడభాషలకునుగల భేదము ననుసరించి యీ రెండింటికి నెట్టిసంబంధమును లేదనుటమాత్రము సరిగాలేదు. సంస్కృతము ననంతరచరిత్రమును గమనించి యపభ్రంశభాషలచరిత్రమును నపభ్రంశభాషాజన్యములగు నాధునికార్యభాషాపదముల స్వరూపమును గుర్తించినచోఁ గాల్డువెల్లు నభిప్రాయమున సారములేనట్లు తెలియకపోదు. అపభ్రంశప్రాకృతములలోను నేటి సింధీ మొదలగు భాషలలోను ప్రథమైకవచనమున నన్నిపదములును నుకారాంతములైయుండి రూపమున ద్రావిడభాషలయందువలెనే సమహత్తులవలెఁ గాన్పించును. అర్థమునుబట్టియే యవి మహాద్యాచకములో యమహాద్యాచకములో తెలిసికొనఁ బగును.

ద్రావిడభాషలయం దమహాద్యాచక పదములన్నియు నేకవచనము నందే యుండుననియు వానికిఁ బూర్వమందు సంఖ్యావాచకపదము చేరినను నాపదముపై బహువచనప్రత్యయము సాధారణముగఁ జేరదనియు, నొకవేళ చేరినను దానితో సంబంధించిన క్రియాపదమువాత్ర మెన్నఁడును బహువచనమున నుండదనియుఁ గాల్డువెల్లు చెప్పియున్నాఁడు. ఈ సందర్భమున బహువచన తత్త్వమును గొంచెము విచారించుట యావశ్యకము కాకపోదు.

ఏకత్వమా ? బహుత్వమా ?

వ్యాకరణమునఁ బ్రత్యయములను జేర్చు విషయమున బహువచనము నందున్న పదములు దెలుపు వస్తుప్రలకును మనస్సునకును గల సంబంధము నాలోచించినచో నేకత్వమే కాని బహుత్వము గోచరింపదేమో యని తోఁచు చున్నది. ఏకత్వవిషయమునను నొక యవ్యక్తమును సాముదాయికమును నగు నొకబింబము మన మనస్సునఁ బ్రతిఫలించుచుండును. 'గోవు' అనుపదము నుచ్చరించునపుడు మనస్సు నెదుటఁ గానఁబడు బింబమెట్టిది? అది యెట్టిని యావా? తెల్లనిదా? నల్లనిదా? మచ్చలుగలదా? పెద్దకొమ్ములదా? చిన్న కొమ్ములదా? ముసలిదా? లేఁతవయసుదా? పాలిచ్చునదా? వట్టిపోయినదా? అది వీనిలోఁ నెట్టిదియుఁ గాదు; వీని లక్షణములన్నియు నం దిమిడియుండును. మన మింతకుఁ బూర్వము చూచియుండిన యావుల లక్షణములన్నియు దాని యం దుండును. మైసూరి యావులనుగాని, యింగ్లీషు ఆవులనుగాని మన మింతకుముందు చూచియుండనిచో వాని ప్రత్యేకలక్షణములు దానియందుఁ గాన్పింపవు. కావున 'గోవు' అను పదము నుచ్చరించునపుడు మన మనసు నెదుట గోచరించు నావు ప్రత్యేకవ్యక్తికాదు. అది సాముదాయికలక్షణము గల యవ్యక్తమైనయావు. ఆ యావురూప మందఱికిను నొక్కతీరుగఁ గాన్పిం పదు. వారివారి గోవుల యనుభవము ననుసరించి యా యవ్యక్తరూపము గూడ భేదించుచుండును. కావున 'గోవు' అను నేకవచనమందున్న పదమునం దనేకత్వముగూడఁ గాన్పించుచున్నది. అట్లే 'గోవు' శబ్దమునకు బహువచన లు - వర్ణముఁజేర్చి 'గోవులు' అని యుచ్చరించినను మనస్సునందలి ప్రతి బింబము సాముదాయికమేకాని, యందు చిన్నయావులు, పెద్దయావులు, ఎట్టియావులు, నల్లయావులు మొదలయిన ప్రత్యేకమయిన యావులస్వరూప ములు వేర్వేఱుగఁ గాన్పింపవు. కావున బహుత్వమునం దేకత్వమే కాన్పించు చున్నవి. కావున నేకత్వ బహుత్వములను భేదము కాల్పనికమేకాని వాస్త వికముకాదని తేలుచున్నది. మానసికముగ నెట్లున్నను, లోకవ్యవహారమున మాత్రము ఏకము, అనేకము అను భేదముండుటచేతను నా భేదమును దెలు పుటకు బహువచనమునఁ బ్రత్యేకవర్ణము సాధారణముగఁ గనఁబడుచుండుట చేతను బహువచనమును గూర్చి వ్యాకరణములందు విచారము చేయవలసి యున్నది. కావున ద్రావిడభాషలయందును నార్యభాషలయందును గల బహువచనప్రత్యయములను గూర్చి విచారింతము.

ద్రావిడభాషలలో బహువచనము.

కాల్డువెల్లు ద్రావిడభాషలలోని బహువచనమును గూర్చి వివర్శించి యా విషయమున సిథియనుభాషావర్గముతో ద్రావిడభాషల కెక్కువ పోలిక

గలదనియు, నిండోయూరోపియను భాషావర్గముతో సంబంధము లేదనియుఁ జెప్పుచు, ద్రావిడభాషలకును నిండో యూరోపియను భాషలకును బహువచనమును దెలుపుపట్లఁగల భేదముల నిట్లు వివరించినాఁడు.

(1) కొన్ని సముదాయార్థక శబ్దములందు తప్ప, ప్రాచీన ఇండో-యూరోపియను భాషలలో నేకవచనమునకును బహువచనమునకును ప్రస్ఫుట మగు భేదము కాన్పించుచున్నది. సిథియను భాషావర్గమునందు బహువచన విధాన మంత బిగువుగ నుండక, వచనము సాధారణముగ నస్పష్టముగ విడిచి వేయఁబడును; ప్రకరణమునుబట్టియే వచననును దెలిసికొనవలసియుండును.

(2) తమిళమున నమహద్వాచకములకు సాధారణముగ బహువచన ప్రత్యయములు చేరవు; ఇండోయూరోపియను భాషలలో నట్లుగాదు.

(3) ఇండోయూరోపియను భాషలలో విభక్తివచనము లొక్కటే ప్రత్యయముచేఁ దెలుపఁబడుచున్నవి; సిథియనుభాషలలోఁ బ్రత్యేకమగు బహువచనప్రత్యయము, విభక్తిప్రత్యయమునకుఁ బూర్వమునఁ జేర్పఁ బడును.

(4) ద్రావిడభాషలలో మహదమహద్విషయమునుసరించి బహువచన విధానము భేదించును; ఇండో - యూరోపియను భాషలలో నట్లుగాదు.

పై భేదములలో మూఁడవదానికిఁ దప్పఁ దక్కినవానికి కాల్డువెల్లు సరియగు నుదాహరణముల నీయలేదు. బహువచన ప్రత్యయమును, విభక్తి ప్రత్యయమును వేర్వేఱుగ నుండుటి యొక ద్రావిడభాషలయందే కాక, ప్రాకృతములందును, వాని పరిణామరూపములగు నేటి యార్యభాషల యందును గూడఁ గలదు. సంస్కృతమునందలి శబ్దముల తుది ప్రత్యయము లన్నియుఁ బ్రాకృతములం దనేకవిధములుగమాఱి తమ ప్రత్యయత్వమును గోల్పోయినవి. అందుచే నేటి యార్యభాషలయందు ద్రావిడభాషలయందువలెఁ దిరుగ బహువచనప్రత్యయములను, విభక్తి ప్రత్యయములను ప్రత్యేకముగఁ దెలుపు పదములు చేరవలసివచ్చినది. ఈ పదములు మఱలఁ గొన్ని యెడలఁ బ్రత్యయములుగ మాఱినవి. విభక్తికొఱకుఁ జేరినపదములు ప్రత్యయములుగ మాఱినవి; లేదా, విభక్తి ప్రతిరూప కావ్యయములుగ నిలిచినవి. ఈ విషయమున ద్రావిడభాషలకును నేటి యార్యభాషలకును నెట్టి భేదమును లేదు.

కాల్డువెల్లు ద్రావిడభాషలకును నిండో యూరోపియను భాషలకును జూపిన మొదటిభేద మొక్క తమిళభాషకుమాత్ర మనువర్తించును; తక్కిన ద్రావిడభాషలయం దది పొసఁగదు. తమిళమున 'నాల్కుమాడు మెయ్యిఱిదు'

(నాలుగు ఎద్దు మేయుచున్నది) అను వాక్యము తెనుఁగువాడుకకుఁ జాల విరుద్ధము; కాని, తెనుఁగునను నిట్టివాడుక లేకపోలేదు: నాలుగుమంది, పది మంది (జనము); సంతర్పణలో వెయ్యివిస్తరి పడినది; అతనికి వెయ్యి గొట్టె ఉన్నది; ఈ గాడెలో నాలుగుబండి ధాన్యము పట్టును; ఇట్టి ప్రయోగము లెన్నియో తెనుఁగు నుడికారమునఁ గాన్పించును. ఇట్లే కన్నడ మళయాళ ములకుఁ గూడును. తమిళమునందును 'నాల్కు మూడుగళ్ మేయ్దిన్ఱన' (నాలుగు ఎడ్లు మేయుచున్నవి) అను వాడుక లేకపోలేదు.

కాల్డువెల్లు తెలిపిన రెండవభేదమును బైదాని యట్టిదే.

నాల్గవ కారణమును గూర్చి కొంత విచారింప వలసియున్నది. తమిళ మున 'అర్' అనునది మహాన్మహతీ బహువచన ప్రత్యయమనియు (మనిదర్, అవర్ మొద.), 'గళ్, వు' అనునవి అమహద్బహువచన ప్రత్యయములనియుఁ (కుదిరెగళ్, అవు మొద.), గాల్డువెల్లు నభిప్రాయము. తమిళమునఁ జారిత్రక ముగ నిది సరియో కాదో చెప్పవీలులేదు గాని, తెనుఁగు కన్నడములం దట్టి నియమము లేదు. ప్రాచీనకన్నడమున 'అర్' ప్రత్యయము నశ్లే 'గళ్' ప్రత్యయమును మహాన్మహతీ బహువచనములందు గానఁబడుచున్నది. తెనుఁ గునఁ గొన్నిటియం దనఁగా లకార ముపగగాఁగలిగిన యకారాంత మహద్వా చకముల యందును (బాలురు మొద.), ప్రథమపురుష మహద్వాచకసర్వ నామములందును, మఱికొలఁది స్థలములందును 'ఱు' వర్ణము బహువచనమును దెలుపుచున్నది గాని తక్కిన యన్నిచోట్లను మహదమహద్విషయ లేక 'లు' ప్రత్యయమే వాడఁబడుచున్నది.

ఈ క్రింద నేటి యార్యభాషలయందలి ద్రావిడభాషలతో సంబం ధించిన బహువచనసంప్రదాయము వివరింపఁబడినది. ఆయా విషయములు "లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా" (Linguistic Survey of India) అను సంపుటములనుండి యుద్ధరింపఁబడినవి.

(1) ఏక బహువచనములం దొక్కటే రూపముగల భాషలు: ద్రావిడ భాషలు: తమిళము; ఆర్యభాషలు: మయాంగ్, కుత్మాలి - థర్, పడుమటి భోజ్‌పురీ, ప్రామాణికమరాఠీ, కొంకణీ, లహండా, బష్‌గలీ, వై-అలా, వసీ వెరి, కాశ్మీరీ, సిరాజీ, తోర్వాలీ, మైయా, పడుమటి హిందీ, బ్రజ్, బుం దేలీ, మేవాటీ, మాల్వీ, జయపురీ, మాత్వాతీ, పష్తో.

వై భాషలలో బహువచన ప్రత్యయములు లే వనుకొనఁగూడదు. కొన్నిశబ్దములకు మాత్రము ప్రత్యయము చేరదు.

(2)

(1) (i) ద్రావిడభాషలు: తమిళము: గళ్, గ, ఆంగ్; కొరవ: గ, గళు, ంగ: కైకాడీ: గా, ఆంగ్; బుర్గండి: ఆంగ్; కన్నడము: గళు, కళు, గోళ్, గోడ్; బిజాపురీ: గోళ్; గోలరీ: గోడ్; సేఓసీ: గోట్; కురుమ్వారీ: గాండ్లు; బడగ: కళు; గోండీ: క,జ్ఞ్, స్క; కూఇ: గా, ంగా, స్కా; తెలుఁగు: కులు; బ్రాహుఇ: ఆక్, ఇక్; మళయాళము: గళ్, క్కళ్, అవర్గళ్, ఆర్గళ్; కురుఖు: గుఠీ; పర్జీ: కుల్; కొలమి: కోల్; భిలీ: కుళ్; నాయికీ: కోర్.

(ii) ఆర్యభాషలు: రాజ్‌బంగ్సీ; గులా*, ఘుర్;-హైజోంగు: గిలా; సిల్హెటులోని యూగ్నేయ ప్రదేశమందలి భాష: గుక్; ఉక్; ప్రామాణికమైన అస్సామీ: బిలాక్; పడుమటి అస్సామీ: గిలాక్; కుర్మాలీ-థర్: గులా; బష్‌గలీ: కిలె; వై-అలా: కెలె; వీసీ-వెరి: కిల్, కిలి; గవర్-బతి: గిల, గిలె; జెబాకీ: గక్.

(3) (i) ద్రావిడభాషలు: తమిళము: అర్, ఆర్, ఓర్, అవర్; కొరవ: అర్, అరు, మూర్, మూరు;-కన్నడము: అర్, ఆర్, ఇర్, ఈర్; గోండీ: రు; కూఇ: రు; తెలుఁగు: రు, ఱు; మళయాళము: అర్, ఆర్, మూర్, అన్నార్, అవర్; సంబల్‌పురపుకురుఖు: ఆర్, ఈర్, ఓర్; మాల్తో: ర్; పర్జీ: ఏర్; కొలమి: ఊర్, ర్; నాయికీ: కోర్.

(ii) ఆర్యభాషలు: బంగాళీ: ఏరా; రాజ్‌బంగ్సీ: రా*, ఘుర్: తూర్పు-సిల్హెటు తూర్పుభాగము: రా; గిల్గితీ: రె, అరె; గురేజీ: ఆర్; కనౌజీ: హ్వార్, హ్వారు; మాల్వీ: హూర్; ఖాస్ - కురా: హరు, హెరు; రాజస్థానీ: హూర్, హూరో, హూనో; ఛట్టీస్‌గఢీ = హర్.

V. సంపుటము, భాగము I.

బంగాళీభాష (పుట 34).

మనుష్యులపేళ్లకు మాత్రము ప్రథమా బహువచనమున '-ఏరా' అను ప్రత్యయము చేరును: సంతాన్, సంతానే = బాలుఁడు; బహు. సంతానేరా;-ఇతరజీవుల పేళ్లకు బహుత్వబోధకమగు నొకపదము చేరును: కుక్కుర్ - సకల్ = కుక్కలు. జడవాచకములకును బహువచన మిట్లే కలుగును: గాచ్ఛ-సకల్ = చెట్లు.

మాన్‌భూమ్‌లోని 'ఖతియా - ఠార్' భాష (పుట. 91.)

ఏకవచనరూపమే బహువచనమున వాడఁబడును; కావలసినచో బంగాళీ భాషయందలి బహువచన ప్రత్యయముల నుపయోగింతురు.

రాజ్ బంగ్సీ భాష (పుట 164)

రా, లేక, గులా అనునవి సామాన్య బహువచన ప్రత్యయములు: బాలక్ - రా, బాలక్ - గులా = బాలకులు; 'గిలా' ను కూడ బహువచన ప్రత్యయముగ వాడవచ్చును. ఈ పదము లొకప్పుడు ప్రాతిపదికమునకుఁగాక షష్ఠ్యేకవచన రూపమునకుఁ జేర్పఁబడును: ఉదా. సాతేర్ - గులా = సహవాసులు; 'గులా' కు మాఱుగ 'ఘర్' అనియు వాడవచ్చును: చాక రేర్ - ఘర్ = చాకర్లు, సేవకులు; బంధుర్ - ఘర్ = బందుగులు; సఖర్ - ఘర్ = స్నేహితులు. కొన్ని ప్రదేశములందు - 'లా' అను బహువచన ప్రత్యయమును జేరును: హి-లా; ఇ-లా=ఇవి; ఐ-లా=అవి; జేయ్ - లా = ఏవి; చాక్రియా - లా = చాకరులు, సేవకులు; కస్బీ-లా = లంజలు.

మిమెన్సింగులోని హైజోంగుభాషలో (పుట 214) సాధారణముగ బహువచనమున 'గిలా' అనునది చేరును.

తూర్పు సిల్హెటులోని తూర్పుభాగమున (పుట 225) మానవులను దెలుపు పదములకు బహుత్వమున - 'రా' చేరును: మానుష్, మానుషే; బహు. మానుష్-రా. ఒకప్పుడు బహువచనమున - ఆఇన్ అనునదియుఁ జేరును: ఘురాఇన్ = ఇండ్లు; గాసాఇన్ = చెట్లు.

సిల్హెట్లోని యూగ్నేయ భాగమందలి భాష (పుట 293) కొన్ని బహువచనములు 'హల' ప్రత్యయము చేరి కలుగును: చాయర్ - హల - రే = చాకరులకు. కొన్ని నామవాచకములకు బహువచనమున - గున్, లేక, ఉన్ ప్రత్యయముచేరును; కుఉర్-గున్ = కుక్కలు, ఘోటా - ఉన్ = గుఱ్ఱములు. సాధారణముగ - 'రా' అను నదియే బహువచన ప్రత్యయము.

అస్సామీ భాష.

ప్రామాణికమైన అస్సామీ (పుట 402)

ప్రథమైకవచన రూపములకు '-బిలాక్,' '-బోర్,' లేక '-హ్ఁత్' అను ప్రత్యయముఁ జేర్చుటవలనఁ బ్రథమా బహువచనరూప మేర్పడును. ఇట్లు చేరినపిదప 'మానుహ్ = మనుష్యుఁడు' అను పదమునకుఁ జేరినట్లే విభక్తి ప్రత్యయములు చేరును.

పడుమటి అస్సామీ (పుట 414)

-హ్ఁత్, - హ్ఁత్, అనునవి బహువచన ప్రత్యయములు. 'సాకార్-గిలా-కక్' = చాకరులకు, అనురూపమున రాజబంగ్సీ బహువచన ప్రత్యయము - గిలాక్ కనఁబడుచున్నది.

మయూంగ్ (పుట 421)

సకలశబ్ద పర్యాయములగు - 'హాబీ,' - 'లోకెయ్' అనుపదములను జేర్చుటవలన బహువచనము కలుగును. ప్రకరణమునుబట్టి వచనము స్పష్టము కానప్పుడే బహువచన ప్రత్యయము చేరును. 'జెలా' కు 'జెలెయ్' బహువచనమయినట్లే, 'లోక్' అనుదానికి 'లోకెయ్' అనునదియు బహువచన రూపమైనట్లు తోచుచున్నది.

సంపుటము V-భాగము II.

బిహారీ భాష.

మైథిలీ (పుట 26)

సముదాయ వాచకములగు - సభ్, - సబహీ, - లోక అనుపదము లఁజేర్చుట వలన బహువచన మేర్పడును. నేనా = బాలుఁడు; బహు. నేనా - సభ్; నేనా-సబహి; నేనా - లోకని = బాలురు.

మగహీ (పుట 38)

పదముతుది దీర్ఘాచ్చు హ్రస్వమయి, దానిపై 'న్' చేరుటవలన బహువచన మేర్పడును. ఘూరా = గుఱ్ఱము; బహు. ఘూరన్; ఘర్ = ఇల్లు; బహు. ఘరన్. - సబ్, -లోగ్, అను సముదాయవాచకపదములను జేర్చుట వలనఁ గూడ బహువచన మేర్పడును: ఘోరా-సబ్ = గుఱ్ఱములు; రాజా - లోగ్ = రాజులు.

భోజ్‌పురీ (పుట 50)

పదము తుది దీర్ఘాచ్చును హ్రస్వముచేసి - ని, - న్హీ, - న్, లను చేర్చుటవలన బహువచనమేర్పడును: ఘోటా = గుఱ్ఱము; బహు. ఘోటని, ఘోటన్హీ, ఘోటన్; ఘర్ = ఇల్లు; బహు. ఘరని, ఘరన్హీ, ఘరన్. సబ్, లోగ్, మొదలగు సముదాయవాచకపదములఁ జేర్చియు బహువచనమును జెప్పవచ్చును: ఘోటా - సబ్; రాజా - లోగ్.

కుమాన్నీ-థర్ (పుట 147)

బహువచనరూపమునకును నేకవచనరూపమునకును భేదము లేదు. కాని, మానవవాచకపదములకు బహువచనమున - 'గులా' చేరును: మునిస్-గులా-కే = సేవకులకు; బాబు-గులా-క్ = బాబులకు.

పడుమటి భోజ్‌పురీ (పుట 249)

ఏక బహువచనరూపములకు భేదములేదు.—అన్ అను బహువచన ప్రత్యయ మరుదుగ వాడుకయందున్నది.

నాగ్‌పురియా (పుట 280)

'మన్' అను బహువచన ప్రత్యయ మీ భాషలోనికి ఛటీస్‌గఢీ భాష నుండి వచ్చినది. ఇదియైనను ప్రాణివాచకపదములకే చేరుచుండును.

ఒరియా.

ప్రామాణికభాష (పుట 380)

(1) మహన్మహతీవాచకములు, స్థలములు:—మానే; ఉదా. పురుష-మానే; వ్యవహారమున 'పురుషే'. - 'మానే' కు మాఱుగ - 'దల, - లోక' మొదలగు సముదాయవాచకపదములను వాడవచ్చును. ఇవి చేరునప్పుడు ఏకవచనమునందువలెనే బహువచనమునందు విభక్తిప్రత్యయములు చేరును.

(2) తిర్యగ్జడవాచకములు:— -సబు, - సకల, మొదలగు సముదాయ వాచకములఁ జేర్చుటవలన బహువచన మేర్పడును.—మాన ప్రత్యయము చేరినచో నది -'మాన' అని నిలుచును గాని - మానే యని కాదు.

సంపుటము VI.

తూర్పు హిందీ.

ప్రామాణికభాష.

(1) వే, వనె, వన్; (2) నె, అన్; (3) ఇన్.

బఘేలీ.

ఏ, ఐ.

ఛత్తిస్‌ఘఢీ.

మన్ (తఱుచుగ దీనిని చేర్చకుండుటయుఁ గలదు), సబ్, సబో, సబ్బ, జేమా, జేమ్మా, అనువానిని పదములకుఁ బూర్వమునఁ జేర్చియు బహువచనము చెప్పవచ్చును. వీనిని జేర్చునప్పుడు - మన్ ప్రత్యయమును చేర్చినఁ జేర్పవచ్చును.

సంపుటము VII.

మరాఠీ.

ప్రామాణికభాష.

(1) 'ఆ'కారాంత పుంలింగపదములకు బహువచనము 'ఆ'కు మాఱుగ 'ఏ' చేర్చుటవలనఁ గలుగును: ఘోడా, ఘోడే. తక్కిన పుంలింగశబ్దములకు బహువచన మేకవచనరూపమే.

(2) (i) చాల స్త్రీలింగశబ్దములకు 'ఆ' చేర్చుటవలన బహువచన మేర్పడును:—జీభ్ = నాలుక; జీభా = నాలుకలు.

(ii) ఊ కారాంతములగు కొన్ని స్త్రీలింగశబ్దములకు బహువచన మున మార్పు గలుగదు: దారూ = సారాయి, సారాయులు.

(3) 'ఏ' అంతమందుగల నపుంసకలింగశబ్దములకు బహువచనమున తుది 'ఏ' కారము 'ఈ' గా మాఱును: తాళే = చెఱువు; తాళీ = చెఱువులు. తక్కిన నపుంసకలింగపదముల కన్నిటికి బహువచనమున 'ఏ' వచ్చును: ఘుర్ = ఇల్లు; ఘురే = ఇండ్లు; మోతీ = ముత్యము; మోత్యే = ముత్యములు.

(4) ఇ దుదంతశబ్దములకు బహువచనమున మార్పు గలుగదు: కవి = కవి, కవులు; ధేను = ఆవు, ఆవులు.

కొంకణీ.

ఈ భాషయందు నామవాచకముల బహువచనము ప్రామాణిక మరాఠీభాషయందువలెనే కలుగును; కాని స్త్రీలింగ బహువచన ప్రత్యయములు 'ఓ, ఈ, ఒ' లును, బలహీన ప్రాతిపదికముల నపుంసకలింగ బహువచన ప్రత్యయము ఆ యును నగును. రాణ్యో=రాణులు, వైర్‌ల్యా=ఏండ్లు. ఇతర బహువచన ప్రత్యయములు.

ప్రథమ ఏక.	ప్రథమ బహు.
పుం. ఉ: పుతు = కొడుకు	అ: పుత = కొడుకులు.
స్త్రీ. అ: ధువ = కూఁతురు	ఒ: ధువ్వె = కూఁతులు.
ఇ: పొరి = కూఁతురు	ఈ: పొరీ = కూఁతులు.
నపుం. అ: చిత్తల = జింక	ఆ: చిత్తలా = జింకలు.

హలబీ.

ఛత్తిస్‌ఘటీలో వలె నిందు బహువచనము - మన్ చేర్చుటవలనఁ గలుగును: బాబా - మన్ = తండ్రులు; సాధారణముగ బహువచన ప్రత్యయము చేరదు; లేదా, సముదాయవాచకపద మొకటి చేరుచుండును: హున్ = వాఁడు; హున్ - మన్ = వారు; నౌకర్ - సబో - కే = నౌకరులకు; ఖుబే - ఘోడా, లేక జుగే - ఘోడా = గుఱ్ఱములు.

LIBRARY
Acc No. 874
Dated.....
Hyderabad - 500 134.

సంపుటము VIII-భాగము I.

సింధీ.

ఏకవచనరూపమే బహువచనముగ నుండును. ఒకప్పుడు దానికి డో చేరును; ఒకప్పుడు ఏకవచనము తుదిని 'అ' అను నస్పష్టాచ్చు చేరి బహుత్వము తెలుపఁబడును.

లహాండా.

దీని ప్రామాణికభాషలో నాలు విధములుగ బహువచన మేర్పడుచున్నది. ఈ యుదాహరణముల వలన నీ విషయము బోధపడును.

(1) ఘోటా - ఘోటే; (2) కుక్కుర్ - కుక్కర్; (3) ఘుర్ - ఘుర్; (4) గల్ల = మాట - గల్లా; (5) అక్ష్ - అక్షీ; (6) హాష్ - హాఖూ.

సంపుటము VIII-భాగము II.

దర్దికు లేక పిశాచభాషలు.

బష్‌గలీ.

ఈ క్రింది యుదాహరణమువలన నిందలి బహువచన విధానము బోధపడఁగలదు:

	ఏక.	బహు.
i.	తొత్ = తండ్రి	తొత్; తొత్ - కిలె = తండ్రులు.
ii.	మష్చో = మనుష్యుఁడు	మష్చోఆన్ = మనుష్యులు.
iii.	అరొ = ఎద్దు	అరొ = ఎడ్లు.
iv.	గఒ - ఆవు	గో (ఆవులు)
v.	కుటి = కుక్క	కుటి = కుక్కలు
vi.	రక్యున్ = జింక	రక్యుసో = జింకలు.

వై-అలా.

ప్రకరణమునుబట్టి స్పష్టపడనప్పుడు తప్ప సాధారణముగ బహువచనమున నేకవచనరూపమే యుండును. బహువచనమును ప్రత్యేకముగఁ దెలుప వలసినప్పుడు సముదాయవాచకపద మొకటి చేరును: — మనష్=మనుష్యుఁడు; మనష్ - కెలె = మనుష్యులు; త్ర = ఎద్దు; ఎచ్చు-త్ర = ఎడ్లు; తత-తెకెలె; గుత్ - గుతె.

వసీ-వెరి, లేక, వెరొన్.

బహువచన మనేకవిధములుగ నున్నది. ఉదాహరణములు:—

ఏక.	బహు.
(1) యూ = తండ్రి	యూ-కిల్, యూ-కిలి.
(2) లుష్తు = కొమార్తె	లుష్త్-కిల్, లుష్త్-కిలి.
పిఏ = కొడుకు	పిఏ; పిఏ-కిలి.
వజ్రెమి = మనుష్యుడు	వజ్రెమి.
వెస్తె = ఆడుది	వెస్తెబ.
ఈరి = గుఱ్ఱము	ఈరిబ.
ఱెుష్త్ = ఎద్దు	ఱెుష్తెబ
గూర్ = ఆవు	గూరొ
కిరుఖ్ = కుక్క	కిరో

గవర్‌బతి, లేక నర్సాతీ.

బాబ్ = తండ్రి, బాబ్ - గిల; జూ = కొమార్తె, జూ - గిల;
లాతి = మనుష్యుడు - మనుష్ (బహువచనము లేదు.)
గిలె, - నప్ మొదలగు సముదాయవాచక పదములను జేర్చుటవలన బహువచన మేర్పడును.

పషాయి.

ఈ క్రింది యుదాహరణములవలన నాయా బహువచన ప్రత్యయము లను దెలిసికొనవచ్చును :—

ఏక.	బహు.
(1) తాతీ (తండ్రి)	తాతీ - లాక్.
ప్రథమేతరవిభక్తి: తాతిస్	తాత్-కులీ, తాత్-కులియ్, తాతీ-లాస్
(2) ఆద్‌అమీ=మనుష్యుడు	ఆద్‌అమీ, ఆదమన్.
(3) వేయ (కొమార్తె)	వేఁయుల

ప్రథమేతరవిభక్తి: వేయ్‌అస్ వేలయ్‌అనా, నయా

తూర్పు పషాయిభాషలో బహువచనమున - ఏలా అను ప్రత్యయము చేరును: గోటా - గోటేలా. పడునటి పషాయిభాషలో - ఏలా, లేక - లా అను ప్రత్యయమొక్కటే బహుత్వమును దెలుపును.

ఖోవారు.

(1) సాధారణముగ నేకవచనరూపమే బహువచనమునందును నుప యోగపడును.

(2) ఒకప్పుడు - అ, - ఆన్, - ఎన్ అనునవి బహువచన ప్రత్యయ ములుగఁ జేరును.

షినా.

గిల్గితీ.

రె, - ఆరె, అనునవి కొన్నియెడల బహువచన ప్రత్యయము లగును: చారె = కొడుకులు; పేజోరె = చెప్పులు; దీజోరె = కొమార్తెలు.

గురేజీ.

ఒకప్పు డీ భాషయందు బహువచనము - ఆర్ ప్రత్యయమును జేర్చుట వలనఁ గలుగును : సన్స = అక్కచెల్లెలు; సజోర్ = అక్కచెల్లెండ్రు.

కోహిస్థానీ.

ఒకప్పుడు - ఆల్ అనునది బహువచన ప్రత్యయమగును . ఈస్ =స్త్రీ; ఈసాల్ = స్త్రీలు.

పిశాచభాషలగు కాశ్మీరీ, సిరాజీ, తోర్వాలీ, మైయా, మొదలగు వానిలో నొకప్పుడు బహువచనమున నేకవచన రూపమే వాడుకయం దున్నది.

సంపుటము IX - భాగము I.

పడుమటి హిందీ.

ఆకారంత పుంలింగ తద్భవశబ్దములకు మాత్రము 'ఆ' కు బదులు 'ఏ' చేరి బహువచన మేర్పడును. ఆ శబ్దములందును బంధుత్వ వాచక శబ్ద ములు బహుత్వమున నట్లే నిలుచును. ఇతరవర్ణము లంతమందుగల శబ్దముల కేక బహువచనములందు భేదములేదు.

కనౌజీ.

విశేష్యములకును సర్వనామములకును గూడ - హ్వార్, - హ్వారు అను ప్రత్యయములను జేర్చుటవలన బహువచన మీభాషయం దేర్పడును.

సంపుటము IX - భాగము II.

బ్రజ్; బుందేలీ, మేవాటీ, మాల్వీ, జయపురీ, మత్స్యాటీ, భాషల యందు బలహీన పుంలింగశబ్దములకు బహువచన ప్రత్యయము చేరదు. మాల్వీభాషలో - 'హూర్' అను ప్రత్యయము చేరును.

సంపుటము IX-భాగము II.

పహాటీ, గుజరీ భాషలు.

ఖాస్ - కురా

- హరు ప్రత్యయముఁ జేర్చుటవలన బహువచన మేర్పడును. ఒక ప్పుడు - హెరు కూడఁ జేరును: ఉదా. చాకర్ - హరు; కేటా - హరు మొదలయినవి. ఈ ప్రత్యయము తిర్యగ్జడ వాచకములకుఁ జేరదు. చూ. మాల్వీ - రాజస్థానీ: - హూర్,-హూరో,-హూనో; కనౌజీ: హ్వార్; హ్వర్; ఛటీస్‌గఢీ: - హర్.

సంపుటము X.

ఐరేనియన్ భాషలు.

పష్తోభాషలోఁ గొన్ని శబ్దముల బహువచన మేకవచన రూపముగనే యుండును. ఓర్మటీ భాషలోఁ గొన్నిశబ్దములకు - అన్నీ, - గన్నీ ప్రత్యయ ములుచేరి బహువచన మేర్పడును: హాతీ = ఏనుఁగ; హత్యన్నీ = ఏనుఁగలు; మాహీ=చేఁప; మాహీ-గన్నీ = చేఁపలు. జోబాకీ, సంగ్లీచీ, లేక ఇష్కాష్మీ భాషలో నొకప్పుడు - గన్ చేరి బహువచన మేర్పడును.

ద్రావిడభాషలలో బహువచన ప్రత్యయములు.

ఇఁక ద్రావిడభాషలలో బహువచన విధానమును వివరింతము.

(1)కొన్ని ద్రావిడభాషలలో తిర్యగ్జడ వాచకములకే బహువచన రూపములందు భేదము లేదు.

(2)ఆ యా భాషల యందు చేరు బహువచన ప్రత్యయములు:

(i) తమిళము: అ, అర్, గళ్; వ్యవహారముగ: గ, ఆళ్, ఆ, ఆంగ్; మ్.

కొరవ : అర్, అరు, మార్, మారు, గ, గళు, ంగ.

కైకాడి : గా, ఆంగ్.

బుర్గండి : ఆంగ్.

(ii) కన్నడము : గళు; వ్యవహారము: గోళ్, గోడ్; ల్, లా; అర్ ఆర్, ఇర్, ఈర్; మ్.

20022
3-9-87
UNIVERSITY OF HYDERABAD LIBRARY

బిజాపురీ : గోళ్.

గోలరీ : గోడ్.

నేబనీ : గోట్.

కురుమ్బావారీ : గాండ్లు.

బడగ : కళు.

(iii) గోండీ : క, బ్ల్, స్క్, రు.

(iv) కూఇ : రు, వి, గా, ంగా, స్కా.

(v) తెలుఁగు : లు, రు, కులు; ము, ఱు.

(vi) బ్రాహుఇ : ఆక్, ఇక్.

(vii) మళయాళము: గళ్, క్కళ్; అర్, మార్, అన్నార్, అవ ర్గళ్, ఆర్గళ్; అ.

(viii) కురుఖు : ఆక్, గుఠీ.

(సంబల్‌పురమున) : ఆర్, ఈర్, ఓర్.

(ix) మాల్తో : ర్.

పర్జీ : ఏర్, ల్, కుల్.

కొలమి : ఉల్, కోల్, ఉర్, ర్.

బసీమునందలి భిలీభాష : ళ్, కుళ్.

నాయికీ : కోర్, ల్.

పై ప్రత్యయములకును నేటి యార్యభాషలలోని ప్రత్యయములకును బహువచనమునఁ గల పోలిక లీక్రింద వర్ణీకరింపఁబడినవి.

(4) (i) ద్రావిడభాషలు: తమిళము: ఆళ్, కన్నడము: వ్యవహారము- ల్, లా, తెలుఁగు: లు: పర్జీ: ల్, కొలమి: ఉల్; భిలీ: ళ్; నాయికీ: ల్.

(ii) అర్యభాషలు: సిల్హెటు ఆగ్నేయభాగము: హల; పషాయి: లాన్; లాన్; ల; ఏలా; లా, కోహిస్థానీ: ఆల్.

(5) (i) ద్రావిడభాషలు: తమిళము, మళయాళము, తుళు, కన్న డము, తెలుఁగు: మ్, ము. (సర్వనామములందు) కొరవ: మార్, మారు; మళయాళము: మార్, అన్నార్.

(ii) ఆర్యభాషలు: ఒఱియా: మానే, మాన; ప్రామాణిక ప్రాచ్య హిందీ: వె, వనె, వన్; హలబీ: మన్; సింధీ: ఊ; నాగ్‌పురియా: మన్; చట్టిస్ గఢీ: మన్.

(6) (i) ద్రావిడభాషలు: తమిళ మళయాళములు: అం

(ii) ఆర్యభాషలు: పడుమటి భోజ్‌పురీ: అన్; ప్రామాణిక మరాఠీ. ఆ; కొంకణీ: ఓ, ఒ; లహండా: ఆ; వసీ-వెరి: ఒ; ఖోవారు: అ, ఆన్, ఎన్.

పై వివరణము వలన ద్రావిడార్యభాషలకు బహువచనమునఁ గల సన్నిహిత సంబంధము స్పష్టపడఁ గలదు. ద్రావిడభాషలనుండి యార్యభాషలు భారతవర్షమం దంతటను నీ ప్రత్యయముల నెరవు తెచ్చికొన్నవని కొంద అనవచ్చును. అయినను గావచ్చును; ఆర్యభాషలింకను ద్రావిడభాషల కెట్లు సంబంధించియున్నవో చూచి యీ యెరవువాదమును గూర్చి యాలో చింతము.

ద్రావిడభాషలలోని బహువచన ప్రత్యయముల యుత్పత్తి.

ప్రాచీన ఇండో-ఆర్యభాషలలోని ద్వివచనము మధ్యఇండో - ఆర్య యుగమునాఁటి కంతరించినది. ప్రాకృతములలో ద్వివచనము లేదు. తరువాతి కాలమున నేకబహువచనముల భేదముగూడఁ గొన్ని యార్యభాషలలో లోపించినది; కొన్నిటిలో మిగిలినది. ప్రాచీన బహువచన ప్రత్యయము లం దలి తుదియచ్చులు లోపించుటచే నేకబహువచన రూపములకు గొన్ని భాషలయందు భేదము లేకుండఁ బోయినది. ఇట్లు బహువచన ప్రత్యయములోపించుట తృతీయయందును షష్ఠియందును దప్ప తక్కిన యన్నివిభక్తులందును గలిగినది. వికారమునొందిన తృతీయా బహువచన ప్రత్యయమును, షష్ఠీ బహువచన ప్రత్యయమును సామాన్య బహువచన ప్రత్యయముగ నాయా భాషలయందు సంక్రమించినది. 'భిస్' ప్రత్యయ ప్రాకృత రూపమగు అహి, ఏహి, హి, అనునవి బంగాళీ, ఒడియా, బిహారీ, మున్నగు భాషలయందు అఇ, లుగామాఱి, ప్రథమా బహువచన ప్రత్యయముగాఁ గూడఁ గాన్పించుచున్నది. ఉదా. బం. లోకే; సబే మొదలయినవి.

'ఆనామ్' అను షష్ఠీబహువచనప్రత్యయము ఇతరవిభక్తుల బహువచన ప్రత్యయముగాఁ జేరుట బంగాళీ మున్నగు భాషలలో స్పష్టముగఁ గాన నగును. ఈ 'ఆనామ్' అను ప్రత్యయము 'ఆన్, అన్, ఆణ్, అణ్, ఆళ్' లుగా మాఱి దేశవాచకముగా భారతవర్షమున ననేక ప్రాంతములను దెలుపుచున్నది. 'భోటాన్' = భోటానామ్ (దేశః); కోల్హాన్ = కోల్హా (కోలుజాతి) నామ్ (దేశః); మళయాళమ్ = మలయా (పర్వతదేశ) నాం (దేశః); కొంకణము = కొంగా (కొంగుదేశమువారు) నాం (దేశః); తెలింగా (తెలుఁగువారి) ణామ్ (దేశః) మొదలయినవి. మళయాళ శబ్దవ్యుత్పత్తిని జెప్పుచు కాల్డువెల్లు - ఆళ ప్రత్యయము 'ఆళ్ = ఏలు' అను ధాతువునుండి పుట్టినదని చెప్పుట సరికానట్లు తోచుచున్నది.

'అహి = అఇ = ఏ' యను తృతీయా బహువచన ప్రత్యయమును, 'ఆనామ్ = ఆన్, ఆణ్, ఆళ్, అన్, అళ్' అను షష్ఠీబహువచన ప్రత్యయమును సర్వవిభక్తి సామాన్యప్రత్యయముగ నేర్పడని సందర్భములం దన్ని యాధునికార్యభాషలయందును సముదాయవాచక శబ్దములను జేర్చి బహువచనములను జెప్పికొనుట పరిపాటి యైనది. ఇట్టి సంప్రదాయము ప్రాకృతమునందే పొడచూపినది. బహువచన ప్రత్యయములుగ నార్యభాషలందు గల సముదాయవాచకములలో 'జన = జన్; గణ = గణ్; గళ్; మన, మాన = మనుష్య; అనేక=అనేఅ, అనే, నే; సకల=సకల్, సఏల; లోక = లోఅ;సర్వ = సభ, సబ, సబ్; సమస్త, సవ్వ; కుల=కుల్, గుల, గుల్' అనునవి ముఖ్యములైనవి. వీనికిని నాయా ద్రావిడభాషా బహువచన ప్రత్యయములకును గల సంబంధము సులభముగ బోధపడఁ గలదు. గణ = గణ్ = గళ్; మన = మ్, మ, ము; లోక = లోఅ = లు; కుల = గుల, కుల్, గుల్, మున్నగు వ్యుత్పత్తులు స్పష్టముగనే యున్నవి. కాని, ద్రావిడభాషల కార్యభాషా సంబంధము నొల్లని కాల్డువెల్లు, సునీత్‌కుమార్ ఛాటర్జీ ప్రభృతు లీ సంబంధము నేర్పఱుచుట భ్రమజనితమని యందురు; ఎందుకో తెలియదు; తామును ద్రావిడభాషా బహువచన ప్రత్యయములకుఁ దగిన వ్యుత్పత్తిని చెప్పఁజాలరు.

స్వామినాథ అయ్యరుగారు 'కళ్' ప్రత్యయమును 'క+ళ్' గా విభజించి 'క'-వర్ణము స్వార్థిక క-ప్రత్యయముగ నిర్వచించిరి. అయినను గావచ్చును. అప్పుడు 'లు, ళ్' ప్రత్యయనుల వ్యుత్పత్తిని జెప్పవలెను. ఈ 'ల్' అనునవి ఇండో - జెర్మానిక్ ప్రథమా విభక్తిక 'న్త్' (చూ. భరన్త్ మొదలయినవి) నుండి కలిగినదని అయ్యరుగా రనిరి. మహతీ ప్రత్యయమగు 'ల్, ళ్' లు గూడ 'న్త్' భవములనియే వారు నిర్వచించిరి. ఇట్లనుటకంటె నితర కార్యభాషా బహువచనరూపములందలి 'ల' కారమునకువలె దీనికిని 'లోక' శబ్దమునుండి వ్యుత్పత్తిని గల్పించుట సమంజసము.

మహన్మహతీప్రత్యయమగు 'ర్, ఱు, అు' అనువానికి సరిపోవు రేఫయుక్త బహువచనప్రత్యయము లనేకములగు నిండో-ఆర్యభాషలయందున్నట్లింతకుముందే తెలుపఁబడినది. ఈ బహువచనరేఫము నుత్పత్తినిగూర్చి విచారింపవలసియున్నది. బంగాళీభాషలో సర్వసాధారణమగు ప్రథమా బహువచనప్రత్యయములు, '- రా,' '- ఏరా,' అనునవి. ఇవి ద్రావిడభాషలయందువలె మనుష్యులపేళ్లకు మాత్రము చేరును: ఇఙ్లీ, రాజ్ - బంగ్‌సీ, తూర్పు-సిల్హెట్ భాషయందును గానవచ్చుచున్నది. దర్దిక (పిశాచ) భాషయగు 'షినా' లో - 'రె', - 'ఆరె' అనునవి బహువచనప్రత్యయములు, గుజేజీభాషలో - 'ఆర్', కనౌజీ భాషలో - హ్వార్, హ్వారు, అను ప్రత్యయ

ములు బహువచనబోధకము లగుచున్నవి. బ్రజ్, బుందేలీ, మేవాటీ, మాల్వీ, జయపురీ, మాఱ్వాటీ, భాషలలో - 'హూఁర్' అను బహువచన ప్రత్యయము గలదు. ఖాస్ - కురా భాషయందు 'హీరు', 'హెరు' అనునవి గలవు. ఈ భాషలన్నియు నార్యభాషలే. ద్రావిడభాషా ప్రత్యయమగు '-రు' వర్ణ మిన్నిభాషలయందును జొరఁబడినదని చెప్పుటకంటె, నాయా యార్యభాషలయందువలె నిందును నున్నదనియు, ద్రావిడభాషలును నీ విషయమునఁగూడ నార్యభాషాలక్షణమును గలిగియున్నవనియు, నా భాషలలో నా ప్రత్యయమెట్లు కలిగెనో ద్రావిడభాషలయందును నట్లే కలిగినదనియుఁ జెప్పుట యుక్తముగదా.

బంగాళీభాషలోని యీ -రా,-ఏరా, అను బహువచనప్రత్యయములఁ గూర్చి ఛాటర్జీగారిట్లు చెప్పుచున్నారు. ఈ ప్రత్యయములు షష్ఠీ బహువచనములు. తొలుత వీని తరువాత సముదాయవాచకములగు 'సబ్', 'సకల్' మొదలగు పదములుచేరి, ప్రథమా రూపము లేర్పడుచుండెను. రాసురా నా సముదాయవాచకశబ్దముల యావశ్యకత తగ్గిపోయి - రా, - ఏరా, ప్రత్యయము లంతమందుగల రూపములు ప్రథమా బహువచనరూపములుగ నిలిచినవి. శేషమంతమందుగల సర్వనామ బహువచనరూపములు నిట్లే కలిగినవి. తొలుత 'ఆమ్రారా - (ఆమారా-, అమరా) సొబొ = మేము (కన్న. ఆమ్); తోమ్రారా - (తోమారా-, తోమరా-) సొబొ = తమరు = మీరు; అను మొదలగు రూపములుండి 'అమరా, తోమరా' మొదలగు షష్ఠీ బహువచన రూపములే ప్రథమా బహువచనరూపములుగ భాషయందు నిలిచినవి. ఇట్లే ఏ-రా, ఏరా సబ్ = వీరు, వీరందఱు; తా-రా = వారు, తారు, అను రూపములును గలిగినవి. ద్రావిడభాషలయందలి బహువచన -రువర్ణమును నిట్లే కలిగియుండవచ్చును.

తెనుఁగున బహువచనము.

తత్సమపదముల బహువచనము.

తత్సమాచ్చికపదము లన్నిటిమీఁదను తెనుఁగున -లువర్ణము బహువచనమున సాధారణముగఁ జేరుచుండును. తత్సమశబ్దములలో నది మహద్వాచకమగు డుజ్ ప్రత్యయస్థానమున వచ్చును. డుమంతములు కాని శబ్దములపై నది యాగమముగానే చేరును. ము, వు, వర్ణకము లంతమందుగల శబ్దములకు - ము, వు వర్ణకేతరవిభక్తులు పరంబగునపుడు ప్రథమైకవచనేతర విభక్తులందు డుజ్వర్ణకము లోపించినట్లే యీ ము, వు వర్ణకములును లోపించుననియు, కాని యవి మఱల నాగమరూపమునఁ జేరుచుండుననియు

ము, వు, వర్ణకములకు వర్తించు వ్యాకరణవిధు లాగమ ము-, -వు, వర్ణకములకును వర్తించుననియు వైయాకరణులు చెప్పుచున్నారు. ఇట్లు చెప్పుట శాస్త్రార్థముగాని వాస్తవికముకాదు. ము, వు, వర్ణకములు నిజముగ లోపింపను లేదు; మఱల నవి యాగమాక్షరములుగఁ జేరనులేదు. తత్సమ ము - వర్ణకాంతశబ్దనుల మువర్ణక మెన్నడును లోపింపదు; కాని, తత్సమ వు-వర్ణకము ప్రథమైకవచనేతర విభక్తులందు బహుళముగ లోపించుట గలదు; ఉదా: వజ్రములు, రథములు, వనములు; రాహువులు, రాహులు; సానువులు, సానులు; తరువులు, తరులు; కృకవాకువులు, కృకవాకులు;- మధువులు, వధువులు, క్రతువులు మొదలయినవి. (మధులు, వధులు, క్రతులు మొదలగు బహువచనరూపములు గానరావు.) బహువచన లు, ల-నర్ణకములును, ప్రత్యయాగమరూపమగు నకారమును పరమగునపుడు ప్రథమైకవచనమందు వర్ణకముగాను, వైయాకరణుల ప్రకార మాగమముగాను వచ్చిన 'ము' వర్ణమునకు లోపమును దత్పూర్వస్వరమునకు దీర్ఘమును గలుగుచుండును. లోక వ్యవహారమున నీ కార్యము నిత్యము; గ్రంథములందలి యీ కార్యమును గూర్చి చిన్నయసూరి వైకల్పికత్వమును దెలుపుచు 'ఒకానొకచో' నట్లగునని సూత్రమునందుచేర్చి తత్సూత్రవివరణమున 'ఒకానొకచోట' ననుటచేత నీ కార్యంబునకుం బ్రయోగవైరళ్యంబు సూచింపఁబడియె' నని వ్రాసెను. ఈ వివరణము నాధారముగాఁ జేసికొని యనేకులు నేఁడిట్టిరూపము లసాధువు లనుకొని వానిని వ్రాఁతలయందు నిషేధించుచున్నారు. ఆంధ్రశబ్దచింతామణిలో "వికృతౌ క్వచి చ్చలోపో మోర్ధీర్ఘ శ్చాత ఆదిమస్య భవేత్" అను సూత్రమున ములోప తత్పూరస్వరదీర్ఘకార్యములు వికృతిశబ్దములయందు కలుగునని చెప్పఁబడినది. దీని నాధారముగఁ జేసికొని "'సంస్కృతపదంబు గృతులఁ దత్సమము సేయునపుడు ముత్వమయిన దీర్ఘమయినఁ జెల్లు' నిత్యాద్యాధునికానాం లక్షణ మతీవ దూషణగ్రస్తమితి స్పష్టమేవ" అని యహోబలుఁడు చెప్పినాఁడు. కాని, వెంటనే 'మానుగ ధృతరాష్ట్రుఁడు ప్రాణానం గలుగంగ' అను తిక్కన ప్రయోగము స్మరణకు రాఁగా, 'ప్రాణానన్' అను రూపమునకు సాధుత్వముఁ గల్పింపనెంచి 'ఉతామత్ర (పాఠాంతరము: అసంబుద్ధౌ) భవే ద్వా వు రస్త్రియాం ల్వాదివర్ణకే, ప్రాయశో వైకృతపదే లోపో దీర్ఘశ్చ మోర్మతః" అను సధర్వణకారికయందు ప్రాయికముగా వైకృతపదములందు మువర్ణలోపమును బూర్వస్వరమునకు దీర్ఘమును గలుగునను ప్రాయోగ్రహణముచేఁ దిక్కన ప్రయోగము సాధు వగుచున్నదని తెలిసికొనుమన్నాఁడు. ఈ సమాధానము తత్సమశబ్దములవిషయమున నెట్లు పొసఁగునో తెలియదు. 'ప్రాయికముగా వైకృతపదములం దీకార్యము కలుగు'

ననుటచే వైకృతపదములం దీకార్య మొకప్పుడు కలుగుననియే యర్థమగును గాని తత్సమపదములందు కలుగునని బోధపడదు. కావున నాంధ్యశబ్దచింతామణ్యాధర్వణకారికల మతమున ములోప, తత్పూర్వస్వరదీర్ఘములు వికృతి పదములకే చెల్లుననుట నిశ్చయమగుచున్నది. నన్నయ భారతభాగవతమున తత్సమ పదములందుగాని, వైకృతపదములందుగాని యిట్టి మార్పుకలుగుట కుదాహరణములు కానరావు; కాని, నాఁటిశాసనములలోఁ నిట్టిరూపములు కాన్పించుచునే యున్నవి. తత్సమములందు: దీపానకు (ద. ఇం. శా. IV. 939; 1000; V. 1005); వైకృతములందు: మిరియాలు (ద. ఇం. శా. V. 65, 66); గుండానకు (ద. ఇం. శా. V. 1114); కుంచాలు (ద. ఇం. శా. IV. 1064; V. 68.) అహోబలు ననుసరించి కావలయుఁ జిన్నయసూరి తన సూత్రమును దత్సమపరిచ్ఛేదమునఁ జేర్చి 'ప్రాయశః' అనుపదమును 'ఒకానొకచో' నని యాంధ్రీకరించినాఁడు. కాని, యాతఁ డనుకొని నట్లీకార్య మునకు వైరళ్యము లేదు. లోకమున '-ములు' అంతమందుగల బహువచన రూపములు లేనేలేవని చెప్పనచ్చును. గ్రంథములందును ములోప తత్పూర్వ స్వరదీర్ఘములు గల బహువచనరూపము లనేకములు ప్రయోగింపఁ బడియున్నవి. కాని యీ రూపము లసాధువులను నభిప్రాయమాధునికలాక్షణికుల కందఱికిను విడువకున్నది. కూచిమంచి తిమ్మకవివంటి యుదారలాక్షణికుఁడుఁ గూడ నిట్టిరూపములు గ్రామ్యములనియే తలంచినాఁడు. అతఁడు తన సర్వ లక్షణ సారసంగ్రహమున (విభక్తిప్రకరణము, 14), 'వనము, కాలము, ప్రాణము, ధనము, డింద, మన ముకారాంతములకు నా లెనయు నొక్క తతిని మూలోయి దీర్ఘముల్ దాపలి దెసవర్ణములకు విభక్తులునచ్చు నభవ' యని వ్రాసినను, గ్రామ్యత్వమును నిర్ణయించుపట్టున, 'తగిలివర్ణంబు లెక్కువ తక్కువలుగ నియమమెడలించి పల్కునవియె తలంప గ్రామ్యమగు చుండుఁ బరులఁ దెగడెడుచోట్లఁ జెప్పఁదగునవి కలధౌతశిఖరిసదన'; ప్రకట ముగఁ గృతులనాకడ నీకడయనుచుఁ బలుకుచోటనాడ నీడయనిన వర్ణలోప మగు ఫలములకు 'ఫలాలనంగ హెచ్చు నీలకంఠ' అని వ్రాయుటచే ఫలాలను రూపము గ్రామ్యమనియే యాతఁడు తలంచినాఁడు. ఇట్లే యిప్పటి పండితులను దలంచుచున్నారు. ఇట్టి ప్రయోగములకు గ్రంథములనుండి కొన్ని యుదాహరణములు:

తల్లీ! యిన్నిదినాలకేనియు సుధాధారాసస్యందియై యుల్లంబున్ సుఖియింపఁజేయు పలు కెట్లోవింటి (భీమ. II. 120); రప్పాలాలు (చంద్రశే. I. 12); కొన్నిదినాల బుణాను బంధముల్ (రాధామా. III. పు. 44); తోరణాలమేల్కట్లు (రాధామా. III. పు. 59); దినాలలో (రాధామా. III. పు. 69); దెవాలఁ బ్రార్థించి (తొండమాన్. ఆం. సా. పరి. ప. 1913, పు. 315); మొదలయినవి.

డు మంతశబ్దముల ప్రథమైకవచన డుజ్వర్ణమునకు బహువచనమున లోపముగలిగి దానిస్థానమున బహువచనమున లువర్ణము చేరును. ఉదా: పురుషుఁడు, పురుషులు; బ్రాహ్మఁడు, బ్రాహ్మలు (ద. ఇం. శా. VI. 1096); ఆత్రేయ గోత్రుఁడు, ఆత్రేయ గోత్రులు; - 'గోత్రులు' అని కూడఁ గలదు. (ఆత్రేయ గోత్రుల్లైన - ద. ఇం. శా. VI. 982.) ఇట్లే, వ్యవహారమున 'రాముల్లు, భీముల్లు' మొదలయిన బహువచనరూపములు కాననచ్చు చున్నవి. కాని, 'అదంతమయి దీర్ఘపూర్వలోపధంబయిన మహద్వాచక తత్సమ పదములందు విభక్తి లకారమునకు బహువచనమున రేఫమగును': [1] ఉదా. బాలుఁడు, బాలురు; నృపాలుఁడు, నృపాలురు మొదలయినవి. దయాళు, కరుణాళు[2], కృపాళు మొదలగు మతుబర్థక - ఆళు ప్రత్యయాంత శబ్దములు ఉదంతము లయినను వానికి బహువచనమున రేఫమే వచ్చును. 'చోళుఁడు' అనునది తత్సమపదమైనచో దానికి బహువచనమున 'చోళురు' అను బహువచనరూపము కలుగునేమో తెలియదు; 'చోళులు' అనురూపము ను ప్రసిద్ధముగా నున్నది. 'ద్విత్వయుక్తలాంతంబు మీఁది 'లుల' లకును 'రుర లాదేశంబగు' నని ప్రౌఢ వ్యాకరణకారుఁడు తెలిపి 'అరరే!...వీరారి మల్లురకున్ మట్టియగున్' అను రామాభ్యుదయమున ప్రథమాశ్వాసస్థపద్యము నుదాహరించెను; ఇట్లే, పోతన "చెల్లా చెదరైరి పాతి చిక్కిన మల్లుర్" (భాగ. X. I. 1371) అని ప్రయోగించెను. కాని, యిచట 'మల్లుల్' అని నను సరిపోవును. తిక్కనమాత్రము 'మల్లులు' అనియే ప్రయోగించియు

---

1. 'లుజసో లశసోఽలాంతాత్, లాంతాత్తు రుకా తయోఃక్రమేణ స్తః' అను నాంధ్రశబ్దచింతామణి సూత్రమున దీర్ఘపూర్వలోపధశబ్దములకు మాత్రముగాక యన్ని లాంత శబ్దములకును బహువచనమున రేఫమగునని తెలుపఁబడినది; కావున నీ సూత్రమున కతివ్యాప్తి దోషము పట్టినదని యైనను చెప్పవలెను; లేదా, యీ సూత్రకారుని మతమున జటిలుఁడు, కుటిలుఁడు మొదలగు పదములకును జటిలురు, కుటిలురు మొదలగు బహువచనరూపములు కలుగునని యైన చెప్పవలెను. ఇదిగాక, 'లాంతాత్' అనుటవలన అద్యుక్త లకారమునకే యీ కార్యము కలుగునుగాని, ఇ దుత్సహిత లకారమునకుఁ గలుగదనియు గ్రహింపవచ్చును. లాంతాత్తను నపుడు లకారముపై నెట్టియచ్చున్నను బహువచనమున రేఫము వచ్చు నన్నచో 'దయాళురు' మొదలగు రూపములకు గతికలుగును. కాని, వానితోఁ బాటు 'పుణ్యశాలురు' మొదలగు రూపములును సాధువు లగును.

2. ఆలుచ్ ప్రత్యయము దయాశబ్దమునుమీఁదనే చేరునుగాని, కరుణా, కృపా మొదలగు వానిపైఁ గలుదనియు, కరుణాల, కృపాల, అను నిట్టిరూపములు 'బాల' శబ్దమువంటి వనియు నవి అకారాంతములనియు, కావున వానికి కరుణాలురు, కృపాలురు, అనురూపములు కలుగుట కాక్షేపము లేదనియు గుప్తార్థప్రకాశికాకారుల మతము.

న్నాఁడు. 'వలసిన ... పెనంగుజెట్టి మ, ల్లులవిఱుతున్' (విరా. I. 223, ప్రస స్థానము); జెట్టిమల్లులతోనిప్ప డట్టు వ్రాలె; నీదువేడ్కకుఁ బెనఁగెద నేర్చినట్లు (విరా. II. 13); చిక్కనిమల్లులు (విరా. II. 20); వలలుఁ డనంగ ... జెట్టిమ, ల్లుల విఱుచున్ (విరా. V. 323 ప్రసస్థానము.) 'సావిదల్లుఁడు' అనుపదము నకు 'సావిదల్లులు' అనియే బహువచనరూపము ప్రయోగములఁ గాన్పించు చున్నది. 'భిల్లుఁడు' అనుదానికి 'భిల్లురు' అను రూపముండునేమో తెలియదు. 'భిల్లులు' అను రూపము ప్రసిద్ధము. 'మల్లురు' మొదలగు రేఫాంత బహు వచనము లర్వాచీనకాలమున 'అల్లురు' మొదలగు వానిపోలిక నేర్పడియుం డును. 'దీనురకు' అని ద. ఇం. శా. VI. 628 లో నున్నది.

"స్వర్గివాచి దేవ, సురశబ్దంబు లేకత్వ బహుత్వంబులం బ్రయోగింపం బడు." 'దేవుఁడు' అను పదమునకు 'దేవులు' అను బహువచనరూపము లేదు. 'భూదేవుఁడు' అనునది స్వర్గివాచికాదు కావున దానికి 'భూదేవులు' అను బహువచనరూపము కలుగును. వ్యవహారమునమాత్రము 'దేవుళ్లు' అను రూప మెక్కువ ప్రచారమం దున్నది. 'దేవ' శబ్దమునకు 'దేవఁడు' అను ప్రథమైకవచనరూపము పదునొకండవశతాబ్దమునుండియు శాసనములందు కానవచ్చుచున్నది. దానికి 'దేవరు' అను బహువచనరూపమును గాన్పించు చున్నది. కాని, యట్టివేయగు 'లింగఁడు' మొదలగువానికి 'లింగరు' మొద లగు బహువచనరూపములు లేవు. స్వర్గివాచి సురశబ్దమువాత్ర మెప్పుడును బహువచనమందే వాడఁబడును: సకలసురలు.—'భూసుర' శబ్దము స్వర్గివాచి కాదు గావున దానికి బహువచనరూపము 'భూసురులు' అనియే యుండును. 'అసుర' శబ్దమునకు మహత్తునందు ప్రథమైకవచనమున అసుర, అసురుఁడు, అను రెండురూపములు నుండును; బహువచనమున 'అసురులు' అను రూప మొక్కటిమాత్రము గలదు; సమాసమున 'అసురుఁడు' అనియే యేకవచన రూపము: బకాసురుఁడు. ఇట్లే, యోధ, యోధుఁడు అనునవి యేకవచన రూపములు; యోధులు అని మాత్రము బహువచనరూపము.

సంస్కృత ఇదంత శబ్దములు తత్సమము లగునపుడు వానిపైఁ బ్రథ మైకవచన డుజ్ ప్రత్యయముచేరదు. ఈ యిదంతశబ్దములపై బహువచన లు-వర్ణము పరమగునపు డాయిత్వమున కుత్వము వచ్చును: హరి, హరులు; మతి, మతులు; వారి, వారులు.

సంస్కృత ఉదూదోదంత శబ్దములు తత్సమము లగునపుడు వానిపై ప్రథమైకవచనమున వుసర్గము వచ్చును. బహువచనమున నీ వుసర్గమునుపై లువర్ణము చేరును. ఉదంత పుంలింగశబ్దములపైఁ జేరు వుసర్గమా బహుళ ముగ లోపించును: బాహుప్పళించి; బాహువులు, బాహులు (భార. విరా. I.

234. క్రో. III. 91.) శత్రువులు, శత్రులు (భార. VI. ఆర. 72. శాంతి. II. 405); జంతువులు, జంతులు (భార. ఆర. V. 57); సానువులు, సానులు; బంధువులు, బంధులు (భార. విరా. II. 70)—బాహు అనునది ప్రథమైక వచనరూపమయినట్లు శత్రు, జంతు, సాను, అనునవికావు.

'సంస్కృతసమంబులం దికారాంతములైన శబ్దముల యుపధా 'చ, జ' లు బహువచనంబు పరంబగునపుడు దంత్యములగును: వీచి, వీచులు; రోచి, రోచులు; వాజి, వాజులు; రాజి, రాజులు మొదలయినవి. ఇట్టి శబ్దములందు తాలవ్యమగు నుపధా 'శ' వర్ణముగూడ బహువచనమున దంత్యమగు 'స' వర్ణముగ బహుళముగ మాఱును: రాశి, రాసులు; - కాని, మాంసాశి (-శులు); నుకేశి (-శులు), వేశి, వేశులు;-'కాశి' (పట్టణము) కి బహువచన మేమియో నిర్ణయింపఁ బ్రమాణములేదు. బహ్వచనమున 'సమితి' శబ్దము నందలి యుపోత్త మేత్వమునకుఁ నేఁటి వ్యవహారమున నుత్వము కలుగుచున్నది: సముతులు.

'కంచుకి' శబ్దమునకు బహువచన లు-వర్ణము పరమగునపు డుచ్చారణమున 'కంచుకులు' అని చవర్ణము దంత్యముగ వ్యవహారమున వినఁబడుచున్నది.

'దృష్టి' శబ్దమునకు బహువచన రూపమయిన 'దృష్టులు' 'దృష్లు' అను రూపము తోడను భారతమునఁ బ్రయోగింపఁబడి యున్నది. (విరా. II. 74; ఇట్లే నన్నయ.)

వైకృతశబ్దముల బహువచనము.

లు-వర్ణముగాక తెనుఁగున -రు, -ఱు వర్ణములును నొకచో బహువచన బోధకములుగఁ జేరుచుండును. ఇవిగాక యొకప్పుడు వ, మ, వర్ణములును బహువచనమునఁ గానవచ్చుచున్నవి. కొన్ని శబ్దములపై -కులు, -గులు, అనునవి చేరుచుండును. ఇవి యితర ద్రావిడ భాషలలోని, 'కళు, గళు' అను దాని వికారము లనవచ్చును. ఆయా యంతములు గల యేకవచన రూపములపై నేయే బహువచన ప్రత్యయములు చేరునో యీ క్రింద వివరింపఁబడుచున్నది.

1. ఆచ్చికములగు మహాద్వాచక డుజ్వర్ణాంత శబ్దములు.

i.—"ఆఁడు ప్రత్యయాంతములు:—వీని బహువచన లకారమునకు శేషమును, దానికిముందు పూర్ణబిందు పూర్వక డ-కారమును నగును. శబ్దశాస్త్రప్రకారము వీని బహువచనములు - ఱు చేరుటవలనఁ గలుగుననియు; వీని యేకవచన రూపములు ప్రాచీన ద్రావిడ భాషావస్థనుండియు వచ్చిన -అన్

అంత రూపములనియుఁ జెలిసి కొనవచ్చును. ద్రావిడమున న్+అు = న్డు, ణ్డు, గమాఅుచుండును. గండన్+అు = గండన్డు = గణ్డణ్డు; శాసనములందు 'వేవాన్డు, మగన్డు,' మొదలగు రూపములు కానవచ్చుచున్నవి. కాని, '-ండ్రు' అంతమందుగల బహువచనరూపములను భారతకవులు వాడినట్లు కానరాదు. పదునాల్గవ శతాబ్దమునుండియు నవి గ్రంథములలోని కెక్కియుండును.

మగఁడు, బహు. మగలు; అనియే భారతప్రయోగములు. దండి మగలు (భార. ద్రో. iii. 218); పోటుమగలు (భార. విరా. v. 89; ద్రో. iii. 170); మగలరాజు (భార. ద్రో. II. 239); మగలు (భాగ. VIII. 59).

ఈ క్రింది పదములు వ్యవహారభ్రష్టములై యుండుటచేతను, పూర్వ గ్రంథములందు వీని బహువచనరూపము లెవ్వియో నిర్ణయించుటకుఁ దగిన ప్రమాణములు లేకుండుట చేతను, వాని బహువచన రూపములు -లు, -రు, -ండ్రు, -ళ్లులలో దేనితోనంతమయ్యెడివో తెలిసికొన వీలులేకున్నది. అడియఁడు, బహు. ఆడియలు అయియుండ వచ్చును; అనుమఁడు, బహు. అనుమలు కావచ్చును, అరుహఁడు, బహు. అరుహలు; ఉలుపఁడు (-లు ? ళ్లు?); ఒడయఁడు (-లు); 'ఒడయరు' అను రూపము కన్నడమునుండి వచ్చియుండును; కొడుకఁడు (బహువచనము ? లు ? రు ? ండ్రు? ళ్లు ?); గండఁడు, బహు. గండలు; 'గండర గండఁడు' అను చానిలో బహువచన రు-వర్ణము కాన్పించుచున్నది. గండండ్రు, గండండ్లు, గండళ్లు అను రూపములు కలవో లేవో తెలియదు. గుండఁడు, బహు. గుండలు కావచ్చును; చెడుగఁడు, బహు. ? ; దుడుకఁడు, బహు. ? ; పొడవఁడు, బహు. పొడవళ్లు ? ; మిండఁడు, బహు. 'మిండలు' అని బహువచన రూపము వ్యవహారమున నున్నది; మిండండ్రు అను రూపమున్నదో లేదో తెలియదు; గున్నఁడు, బహు. గుమ్మలు (గుమ్మండ్రు, గుమ్మళ్లు, గుమ్మరు, అను రూపములుండ వేమో.) నాయఁడు, బహు. నాయలు, నాయళ్లు, అను రూపములు వ్యవహారమున నున్నవి, నాయండ్లు; నాయండ్రు, అని యనవచ్చునో రాదో తెలియదు, పొడవఁడు, బహు. 'పొడవలు' కావచ్చును. పొడవండ్రు, పొడవళ్లు, అను రూపములున్నవో లేవో తెలియదు. వడుగఁడు, బహు. వడుగలు ? -ండ్రు ? -ండ్లు ? ఇదేరీతిగ కోటఁడు, జుమ్మఁడు, దమ్మఁడు, దుడుకఁడు, జాణఁడు, నడగఁడు, నరసింగఁడు, నాగఁడు, నిడుపఁడు, నీలఁడు, పులియఁడు, బొల్లఁడు, పొదఁడు, పాపఁడు, బుడుతఁడు, బాపఁడు, మనుమఁడు, బొమ్మఁడు, తిమ్మఁడు, పోఁడు, పోలఁడు, ప్రోడఁడు, బండఁడు, బయ్యఁడు, బసవఁడు, బిడ్డఁడు, రాయఁడు, మన్నియఁడు, అప్పఁడు, నరియఁడు, ముదుకఁడు, ఱోయఁడు, బురు

కఁడు, బూరఁడు, బొల్లఁడు, బోడఁడు, మాలఁడు, రంగఁడు, కుఱ్ఱఁడు, మూలఁడు, వెలమఁడు, గొల్లఁడు, రేవఁడు, లింగఁడు, వడుగఁడు, సింగఁడు, సిరంగఁడు మొదలయిన వాని బహువచన రూపములు ము-వర్ణాంతము లై యుండును. అతఁడు, ఇతఁడు, ఎతఁడు అను సర్వనామములకు బహువచన రూపములు లేనేలేవు; వానికి 'వాఁడు'నకు బహువచనమగు 'వారు, వాండ్రు, వాండ్లు, వాంళ్లు, వాళ్లు' అను రూపములే బహువచన రూపము లగుచున్నవి. మిండండ్రు, గండండ్రు అని చిన్నయసూరి యిచ్చిన యుదాహరణముల కైనను సరియైన ప్రయోగములు చిక్కలేదు. వ్యవహారమున నా రూపములు లేనే లేవు; మిండలు, గండలు అనియే లోకమున వినఁబడుచున్నది.

ii. ఆఁడు ప్రత్యయాంతములు:—ఆఁడు ప్రత్యయము మతుబర్థమున షష్ఠీబహువచన ల-వర్ణము పై చేరుచుండును. అది 'వాఁడు' అను సర్వనామ మునఁ దొలి వకారము లోపించుటచే నేర్పడినది. ఆఁడు ప్రత్యయాంత శబ్ద ములకు బహువచన మెట్లుకలుగునో తెలియదు. తగిన ప్రయోగములు లేవు. మహతీ ప్రత్యయమగు - ఆఁడి చేరిన పదములకువలె దీనికిని బహువచనము కలుగునా యని సందేహము కలుగుచున్నది; లేదా, లు వర్ణమునకు శేషా దేశమును దానికిఁ బూర్వము బిందుపూర్వక డకారమును గలుగునా ? కఱత లాఁడు, బహు. కఱతలాఁడులు (-లాళ్లు ? లాండ్రు ?); ఇట్లే - కఱదు లాఁడు, కొడిమెలాఁడు, చిన్నెలాఁడు, చెక్కలాఁడు, తక్కలాఁడు, నేపుపు లాఁడు, పోకలాఁడు, బిరుదులాఁడు, బూమెలాఁడు, బొంకులాఁడు, బొక్క లాఁడు, రజ్జులాఁడు, వగలాఁడు, వన్నెలాఁడు, వాదులాఁడు మొదలయిన పదముల విషయమునను బహువచన రూపములను నిర్ణయించుట కాధార ములు లేవు.

iii - ఇఁడు ప్రత్యయాంతములు:—అట్టిఁడు (భార. సభా. I. 276; ఆది. IV. 167); ఇట్టిఁడు (భార. ఆది. V. 234); అను పదములకు అట్టిరు (భార. ఆది. IV. 17; సభా. I. 234); ఇట్టిరు (భార. ఆది. IV. 187; ఆది. VII. 73; ఆర. IV. 157) అను బహువచన రూపములు కానవచ్చుచున్నవి. కాని, ఎట్టిఁడు (భార. ఆది. IV. 251; రామా. నుం. ఎట్టిఁడు నా నిజేశుఁడు) అను రూపమునకు బహువచన రూపము కానరాలేదు. అట్టిరు, ఇట్టిరు అను రూపముల పోలికను 'ఎట్టిరు' అనుదాని నూహించుకొనవలె నేమో. ఈ బహు వచన రూపము లిట్లుండఁగా నేటి గ్రంథకర్తలు అట్టిఁడులు, అట్టిండ్రు, ఇట్టిఁడులు, ఇట్టిండ్రు, ఎట్టిఁడులు, ఎట్టిండ్రు అను బహువచన రూపములను ప్రయోగించుచున్నారు. పూర్వ గ్రాంథికసంప్రదాయము తెలియకుండు

టయు, విపరీత పాండిత్యమును జూపనభిలాషయునే దీనికిఁ గారణము.—'వెట్టిఁడు' అను పదమునకు బహువచనరూపమేమో తెలియదు.

iv. - ఇయఁడు ప్రత్యయాంతములు:—'బొట్టియఁడు' అను దానికి 'బొట్టియలు' అని బహువచన రూపము కలుగు నేమోకాని, 'కన్నడియఁడు' అను దానికెట్లు కలుగునో తెలిసికొనుట కష్టము. ఇట్లే, తక్కిన - ఇయఁడు ప్రత్యయాంత శబ్దముల విషయమునను సందేహము కలుగు చున్నది.

v. - ఇయుఁడు ప్రత్యయాంతములు:—'ఒడయుఁడు' అను పదమునకు 'ఒడయులు' అను బహువచన రూపము కలుగునేమో తెలియదు. -'ఇయుఁడు' అంతమందు గల యితరపదముల విషయమునను నిందే.

vi. - ఈఁడు ప్రత్యయాంతములు:—ఈఁడు ప్రత్యయాంత శబ్దములకు బహువచనమున డుజ్ స్థానమున లు-వర్ణము వచ్చును: మందడీఁడు, బహు. మందడీలు (భార. విరా. I 95); మన్నీఁడు, బహు. మన్నీలు (భార. శాం. I. 9); ఉక్కీఁడు, బహు. ఉక్కీలు (నిర్వ. III.); ఎక్కటీఁడు, బహు. ఎక్కటీలు (చంద్ర భా.); ఏకలీఁడు, బహు. ఏకలీలు (హరి. నల. II); కమతీఁడు, బహు. కమతీలు (సారం. I.); ఇట్లే అటమటీఁడు, ఉక్కడీఁడు, ఉద్దీఁడు, ఊడిగీఁడు, ఎకిమీఁడు, ఒంటరీఁడు, ఒడ్డీఁడు, కత్తళీఁడు, కన్నడీఁడు, కమ్మటీఁడు, కమ్మతీఁడు, కమ్మరీఁడు, కల్లరీఁడు, కాసీఁడు, కుంకునీఁడు, కొండీఁడు, కోడిగీఁడు, తిండీఁడు, గారడీఁడు, డింగరీఁడు, తెరువాటీఁడు, తోటీఁడు, త్రిమ్మరీఁడు, దాఁపరీఁడు, దావరీఁడు, దిండీఁడు, దిమ్మరీఁడు, దుండగీఁడు, పాండీఁడు, ప్రల్లదీఁడు, బవినీఁడు, బానసీఁడు, బూటకీఁడు, బొందడీఁడు, బోయీఁడు, మచ్చరీఁడు, మావటీఁడు, మాస్టీఁడు, మొక్కడీఁడు, రక్కసీఁడు, వాట్లీఁడు, వానీఁడు, వెగ్గలీఁడు, వెట్టీఁడు, సంగడీఁడు, సాలీఁడు, సావలీఁడు, సుంకరీఁడు, సుంకీఁడు, హెగ్గడీఁడు—మొదలగు వానికిని డుజ్వర్ణ స్థానమున లువర్ణము చేరుటవలననే బహువచనరూపము లేర్పడునని యనుకొనవలెను. -'ండ్రు, -ండ్లు,'తో బహువచన రూపములు కలుగునేమో తెలియదు; ప్రయోగములు కానరాలేదు.

vii. - ఉఁడు ప్రత్యయాంతములు:—తత్సమ శబ్దములందువలె ఉత్వ డుజ్జులు చేరిన యాచ్చికశబ్దముల బహువచనమున డుజ్ స్థానమున లు-గాని, రు-గాని రావచ్చును:

ఒడయుఁడు, బహు. ఒడయులు (భార. శాంతి. II. 2); ఎల్లిదుఁడు, బహు. ఎల్లిదులు (నిర్వ. VIII.); బెట్టిదుఁడు, బహు. బెట్టిదులు (భార. విరా. IV. 54): లావంతుఁడు, బహు: లావంతులు (భార. విరా. II. 161);

కాని, బలియురు (భార. భీష్మ. III. 6); నెయ్యురు (భార. ఆర. VI. 62; ఆర. VII. 297; శాంతి. III. 512; అను. II. 271.)-'మల్లుఁడు' అనుదానికి 'మల్లులు' అనియే బహువచన రూపము; 'మల్లురు' అనురూపము 'అల్లున' అనుదాని పోలిక నాధునికకవు లుపయోగించిరి. అతగుఁడు, అవఘళుఁడు, ఉక్కలుఁడు, ఉక్కిన్రుఁడు, కమనుఁడు, కావరుఁడు, కూళుఁడు, దట్టుఁడు, దాళకుఁడు, చెలువుఁడు, తమ్ముఁడు (కన్నడము. తమ్ము); తాళీకుఁడు, దాళీకుఁడు, పాఱుఁడు, ప్రల్లదుఁడు, బత్తుఁడు, బూటకుఁడు, విశాకుఁడు, వియ్యంకుఁడు మొదలగు శబ్దములకును బహువచనమున డుజ్ స్థానమున లు-వర్ణమే వచ్చును.

viii. - డుజ్ ప్రత్యయాంతములు:—'అల్లుఁడు' అను పదమునకు 'అల్లువాఁడు' అని యర్థము చెప్పదురుకాని, అది కన్నడములోని 'అళియ' శబ్దముతో సంబంధించినది. 'అళియఁడు' అను రూపము తెనుఁగున నెన్నడైన నుండెనేమో కాని, యిది 'అల్లుఁడు' అను రూపముతోనే తెనుఁగు గ్రంథము లందు కాన్పించుచున్నది. 'అల్లువాఁడు' అను రూపము తప్పు వ్యుత్పత్తివలన నేర్పడిన కృతకరూపము; అది లోకములో నెక్కడను వినఁబడదు. 'అల్లుఁడు' అనుదానికి బహువచన రూపము తొలుత 'అల్లురు' అనియే యుండెను. (భార. ఆది. VIII. 53; ఉద్యో. IV. 122.) 'అల్లుండ్రు' అనురూపము గ్రంథముల నున్నదేమో తెలియదు. కాని యారూపము మాండలికముగ నుండియుండ వలెను. వ్యవహారమున 'అల్లుళ్లు' అను దానికిఁ బూర్వరూపములు 'అల్లుండ్లు, అల్లుండ్రు' అని యుండవలెను. 'అల్లులు' అని మాత్రము బహువచనరూపము గలుగదు. 'అల్లులలో మల్లు గొప్పవాఁడు' అను సామెత మాత్రముగలదు.

పగతుఁడు, మార్తుఁడు, (అలరు) విలుతుఁడు, అను శబ్దములలో 'తు' అను నాగమాక్షరము పగ, మాఱు, విలు అనుపదములపైఁ జేరినది. ఈ '-తు' వర్ణము తమిళమున షష్ఠీవిభక్తి ప్రత్యయము చేరకపూర్వము కొన్ని పదములపై నుపవిభక్తిగ నుపయోగించు '-త్తు' వర్ణముతో సంబంధించినది. పగతుఁడు, మార్తుఁడు అను శబ్దములకు పగతురు (భార. ఆర. VI. 27); మార్తురు (ద్రోణ. III. 242; III. 304; సౌప్తి. I. 53); అనునవి బహువచన రూపములు. (అలరు-) విలుతుఁడు అనుదానికి బహువచనమేమో తెలియదు. - 'విలుతులు' అగునేమో.

viii. కాఁడు ప్రత్యయాంతములు:—"కా ప్రత్యయంబు మీఁది బహువచన లకారంబునకు లఘ్వులఘు రేఫంబులును, లఘు రేఫంబునకు ముందు బిందుపూర్వక డకారంబునగు. విలుకాండ్రు, విలుకాఱు; వేఁటకాండ్రు, వేఁటకాఱు; వేడుకకాండ్రు, వేడుకకాఱు.-"చిన్నయసూరి. ఈ సూత్రమునఁ జెప్పఁబడిన వానిలో ఱు-వర్ణ కాంత బహువచనరూపములు ప్రాచీనములు.

నన్నయ భారతమున 'సంగడికాఁడు, * దాపికాఁడు, నేర్పుకాఁడు, పరికాఁడు' అను నేకవచన రూపములున్నవి కాని,-కాఁడు ప్రత్యయాంత శబ్దముల బహువచనరూపములు ప్రయోగింపఁబడి యుండలేదు. అతనికాలమున నవియెట్లుండునో తెలియదు. తిక్కన 'తెక్కలికాఱు (భార. స్త్రీ. I. 44); వేఁటకాఱు (స్త్రీ. I. 102) అని ప్రయోగించెను. నిబద్ధకాఱు (ద. ఇం. శా. V. 220); మనవితికాఱు (ద. ఇం. శా. V. 176.) తిక్కన '-కాఱు' వైమరల బహువచనలు-వర్ణమును గూడ వాడినాఁడు. "వేఁటక, కాఱులు జాలరులు సూచి" (శాంతి. III.)

'-కాండ్రు' తోడి బహువచన రూపములు పదునాల్గవ శతాబ్దమునుండియుఁ గానవచ్చుచున్నవి. చెలికాండ్రు (భాగ. VII. 122); సంగడికాండ్రు (భాగ. VII. 211); తరిగాండ్రు (భాగ. VIII. 206); వేఁటకకాండ్రు (ఉ. రా. IV.); కటారికాండ్రు (కళా. VIII.); గమికాండ్రు (అచ్చ. రా. ఆర.) - బత్తుకాఱు (ద. ఇం. శా. VI. 955); వాస్యకం (కాం) అకు (ద. ఇం. శా. VI. 1116) అని నున్నవి అు వర్ణము శాసనములందు కనఁబడుచున్నది. '-కాండ్రు' వైమరల బహువచన రువర్ణము చేరుటయుఁ గలదు. గమికాండ్రురు (అచ్చ. రా. ఆర.)

పురుషసంజ్ఞావాచక శబ్దములకు 'గాఁడు' చేరి నీచార్థము నిచ్చును; దాని బహువచనన రూపమగు 'గారు' గౌరవార్థమున నేకవచనబోధకమగును. గౌరవార్థమున బహువచనమున 'గారులు' అగును; 'గాఁడు' నకు గాండ్రు, బహువచనమయి నీచ, గౌరవార్థములందుకాక సామాన్యార్థమునఁ బ్రయోగింపఁబడును, దాని వికారమగు 'గాళ్లు' నీచార్థమున బహువచన బోధకమగును. 'అయ్యంగారు' మొదలగు రెండేసి బహువచన ప్రత్యయములు చేరియు నేకవచన బోధకములే యగును. అట్లే 'పంతులుగారు, శాస్త్రులుగారు, మొదలగు వానియందును రెండేసి బహువచనసంజ్ఞలు చేరియు నేకవచనమునే తెలుపుచున్నవి. 'పంతులవారు' అను రెండు బహువచన ప్రత్యయములు చేరిన యేకవచనబోధకపదమునకు 'పంతుళ్లవారు' అనునది బహువచన రూపము; ఇందు మూఁడు బహువచనప్రత్యయములు చేరినవి. శాసనములందును వ్యవహారమునందును - గారు అనునది ప్రథమమొఁదఁ జేరుటయే కాక దానికిఁ బూర్వమందు అనుస్వారము కూడఁ జేరుచుండును: వేమారెడ్డింగారు (ద. ఇం. శా. V. 2); చిట్టమరునుంగారు (ద. ఇం. శా. IV. 702); ఓబుళరాజుంగారు (ద. ఇం. శా. IV. 279); తిరుపణి పిళ్లంగారికి (ద. ఇం. శా. IV. 282); ఖోజా అల్లింగారు (ద. ఇం. శా. IV. 711); సూరనంగారు (ద. ఇం. శా. V. 36); చిన్నా దేవమ్మంగారు (ద. ఇం. శా. VI. 695);

తిరుమలమ్మంగారు (ద. ఇం. శా. IV. 702):—ఒకప్పుడు - గారు ద్వితీయా రూపములపై వచ్చును: యల్లా భక్తునింగారికి (ద. ఇం. శా. IV. 702); ఇట్లే, రామా రాయనింగారు. బహువచనరూపముపై ననుస్వారము చేరఁగా దానిపై 'గారు' చేరుటయుఁ గలదు; శ్రీ రంగరాజులుంగారు (ద. ఇం. శా. IV. 279), రామా పండితులుంగారు (ద. ఇం. శా. IV. 696); ఒకప్పుడనేక గౌరవ వాచకపదములు చేరునప్పుడు 'గారు' తుది పదముపైఁ జేరును; సోమాపండితులు లింగాం పండితులు మంలా పండితులుంగారు (ద. ఇం. శా. IV. 699).

ix. - వాఁడు ప్రత్యయాంతములు:—'-వాఁడు' అను సర్వనామ మంత మందుచేరిన శబ్దముల బహువచనరూపములందు 'వాఁడు' కు గల బహువచన రూపములు 'వాఁడు'నకు మాఱుగఁ జేరును. అట్టివానిలో 'వారు' అంతమందు గలవి ప్రాచీనములు; 'వాండ్రు' అంతమందు గలవి యర్వాచీనములు; నన్నయ భారతమున -'వాండ్రు'తో రూపములు లేవు. తిక్కన గ్రంథము లందు కనఁబడుచున్నవి. అంత నట్టువారు (భార. సౌ. II. 3); కొంచెపువారు (భార. ఉ. I. 14); బాసలవారు (భార. విరా. III. 166); మగవారు (భార. ఉ. I. 247); వేగులవారు (భార. ద్రో. II. 204); అర్వాచీనకాలమున నిట్టి యెడల '-వాండ్రు' అనియుఁ జేరుచుండెను. '-వాండ్రు' పై మఱల బహు వచన '-రు-'వర్ణము చేరుటయుఁ గలదు: 'వెలివాండ్రురపల్లియ (భార. శాంతి. III. 284).

ఇతరములగు -డుజ్ ప్రత్యయాంతములు:—"ఱే ప్రభృతుల బహు వచనమునకు ముందు డుజ్జగు" నని చిన్నయసూరి చెప్పెనుగాని యీ ప్రభృతు లెవ్వియో తెలుపలేదు. 'బోఁడు, వ్రేఁడు' పదములుమాత్ర మట్టివి కాన వచ్చుచున్నవి. వానికి బోలు, వ్రేలు, అను బహువచనరూపములే కాని బోండ్లు, వ్రేండ్లు, అనునవి కానరావు.

2. ఆచ్చికములగు ము-వర్ణాంతశబ్దములు:—

i. సాధారణముగ పృథఙ్మైకవచన ము వర్ణముపై గ్రంథములందు లు-వర్ణమే బహువచనమునఁ జేరుచుండును: కొంచెములు (భార. ఆర. IV. 192, 292); పగ్గములు (భార. ఆర. V. 92); బాహిరములు (భార. విరా. I. 137); గొనయములు (విరా. I. 172); వంటకములు (భార. I. 219); పావడ ములు (భార. విరా. III. 74); మతకములు (భార. విరా. II. 295); లంచ ముల్ (భార. విరా. II. 334); దెంచనమ్ములు (భార. విరా. III. 167); కావరములు (భార. ఉ. III. 28); మీసంబుల్ (భార. VI. 94) మొద లయినవి.

ii. "లులనలు పరంబులగు నపు డొకానొకచో ముగాగమంబునకు లోపంబును దత్పూర్వ స్వరంబునకు దీర్ఘంబును విభాషనగు: వ్రజ్రములు, వజ్రాలు మొదలయినవి." - చిన్నయసూరి. దీనిపై విమర్శను మీఁదఁ జూడ నగును. తొలుతనుండియు నీమార్పు తెలుఁగునఁ గానవచ్చుచునే యున్నది. చిన్నయసూరి యన్నట్లు దీనికిఁ బ్రయోగ వైరల్యము లేదు. నన్నయ భారత భాగమున నిందు కుదాహరణములు లేకున్నను నాఁటి శాసనములందు గాన వచ్చుచునే యున్నవి. ఉదా. 11-వ శతాబ్దమున మిరియాలు (ద. ఇం. శా. V. 65, 66); గుండానకు (ద. ఇం. శా. V. 1114); కుంచాలు (ద. ఇం. శా. IV. 1064; V. 68); తరువాతి కాలమున: కళ్యాలు (భార. విరా. I. 95; కర్ణ. I. 140); చుట్టాలు (భార. అను. IV. 382; భాగ. I. 233; II. 53; పాండు. III. 18); నిజాలు (భాగ. VI. 200); బోనాలు (భార. ఉ. III. 229); గురాలు (ఉ. నై. 70); వియ్యాలు (ఉ. హరి. III. 82); వేసాలు (దశా. 313); గుఱాలు (పాండు. II. 38; రామాభ్యు. VII. 274); మీసాలు (మను. II; పాండు. III. 66) అలుపాలు (భార. ఉద్యో. III. 117); చందాన (భార. ఆశ్ర. I. 103); సారసానకు (భార. భీ. I. 142); ఆఁకొన్నతనాన (భీమ. II. 120); ముత్యాలు (శృం. నై. VIII. 161); బేరానకు (శుక. పు. 47); - మొదలయినవి. చోద్యాలు (వరాహ. I. 3); పంతాలు (కళా. I. 147); ముత్యాలు (పాండు. II. 175); బేహారాలు (వరాహ. IX. 125); గంగాళాలు (వరాహ. IV) మొ.

iii. ఒకప్పుడు ఢిట్టివోట్ల 'ఆ' కు 'ఏ' కూడవచ్చును: ముత్తేలు (యయా. పు. 7); కళ్లేలు (రంగరా. III. 204); కడేలు (యయా. పు. 16); బల్లేలు (రంగరా. III. 200); బిడేన (యయా. పు. 17).

iv. ఒకప్పుడు మువర్ణము లోపింపఁగాఁ గలిగిన అకారదీర్ఘమునకు హ్రస్వమును గలుగుచుండును. చుట్టలు (భార. శల్య. II. 134; విరా. I. 49); మీసలు (భార. ఆర. VI. 315; భాగ. VI. 92; 318); కుంచము, కుంచములు; కుంచాలు, కుంచలు (ద. ఇం. శాసనములు) మొదలయినవి.

v. ఆ-త్వము పూర్వమందుగల ము-కారాంతపదములు మువర్ణకాంత ములవలెఁ గాన్పించును. వానికి బహువచన లు-వర్ణము పరమగునపుడు ము వర్ణము లోపించును: జాజాము, జాజాలు; ఏతాము, ఏతాలు; పెండ్లాము (భాగ. III. 982), పెండ్లాలు.

vi. 'మొదవు' శబ్దమునకు 'మొదవులు, మోదాలు, మోదలు' అను మూఁడు బహువచన రూపములును శాసనములందు గాన్పించుచున్నవి.

3. మహతీవాచక ప్రత్యయములు:—

i. - ఆఁడి ప్రత్యయాంతములు:—'ఆఁడి' అనునది మహద్వాచక మగు - ఆఁడు ప్రత్యయమువలె షష్ఠీ బహువచన రూపములమీఁదనే చేరు చుండును: కులుకులాఁడి, వన్నెలాఁడి మొదలయినవి. వీనికి ఇదంతశబ్దములకు వలెనే బహువచనరూపములు గలుగును: కులుకులాఁడులు, వన్నెలాఁడులు మొదలయినవి. కులుకులాళ్లు మొదలగురూపములు కలుగనేమో.

ii. -త,- తి-, తుక-, ద-, ది-, దుక మొదలగు మహత్యర్థబోధక ప్రత్యయములపై లువర్ణము చేరును; ఇత్వమున కుత్వము కలుగును: నెలఁతలు, పొలఁతులు, నెలతుకలు, ఉవిదలు, వెలఁదులు, వెలదుకలు మొదలయినవి; గోతి, గోతులు.

iii. లి-వర్ణాంత మహతీవాచకపదములపై బహువచన లువర్ణముచేరి తత్పూర్వమందున్న యిత్తునకు ఉత్తు కలుగును: చెలి, చెలులు; తోయ్యలి, తోయ్యలులు; ఉగ్మలి, ఉగ్మలులు; పైదలి, పైదలులు మొదలయినవి. తోయ్యళ్లు, ఉగ్మళ్లు, పైదళ్లు, అను రూపములు కలుగవు. - 'ఆలి' కి 'ఆలు' కువలె 'ఆండ్రు' అగును. 'ఆలులు' అని బహువచనరూపము కలుగునేమో తెలియదు. 'చూలి'కి బహువచనరూపము 'చూలు'కు వలె 'చూళ్లు' అగు నేమో; 'చూండ్రు' అనికాదు.

iv. లు-వర్ణాంత మహతీవాచకపదముల బహువచనమున వాని తుది లు-వర్ణము లోపించి, బహువచన లువర్ణమునకు రువర్ణ మాదేశమయి దాని పూర్వమందు బిందుపూర్వక షకారము నిలుచును: ఆలు, ఆండ్రు; చెలియలు, చెలియండ్రు; చెల్లెలు, చెల్లెండ్రు; మఱఁదలు, మఱఁదండ్రు మొదలయినవి. ఈలుపుటాండ్రు (భార. ఆర. VII. 61); 'ఈలుపుటాలు' అను ప్రయోగము కనఁబడలేదు. కోడండ్రు (భాగ. I. 267); ముద్దరాండ్రు, వింతరాండ్రు (భాగ. VI. 255); అక్కసెలియండ్రు (భాగ. VIII. 183); అక్కాచెల్లెండ్రు (భాగ. VIII. 473); ఆండ్రు (భార. విరా. II. 231).

-'ఆండ్రు' పై మరల బహువచనరు - వర్ణము చేరునా? ఆండ్రురు (భార. అశ్వ. IV. 69; స్వర్గా. I. 65; విరా. II. 140.) ఇది 'ఆండురు' అను శిథిలరూపము కావచ్చును.

'ఏరాలు' అనుపదమునకు బహువచనమేమో తెలియదు. 'ఏరళ్లు' అని లోకమున వినఁబడుచున్నది. ఇది ప్రాచీనరూపమగు 'ఏరండ్రు' అను దాని వికృతికావలెను. అపుడు ప్రాచీనకాలమున 'ఏరాలు'కు హ్రస్వరూప మగు 'ఏరలు'కు 'ఏరండ్రు' అను బహువచన రూపముండెడిదని యూహింప వలెను. ఇట్లే, 'గొడ్రాలు'కు బహువచనరూపము లోకమున 'గొడ్రాళ్లు'

అని వినఁబడుచున్నది. పూర్వకాలమున 'గొడ్రాండ్రు' అను రూపముండెడిదేమో; ప్రయోగములు కానరావు.

'గట్టువాలు' అనుపదమునకు బహువచనమేమో తెలియదు; 'గట్టివాళ్లు' అగునేమో! 'గట్టువాండ్రు' అని కాదేమో! 'గట్టివా' శబ్దమువలెనిది 'గట్టువా' అనుశబ్దమయి దానిమీఁద బహువచన లు-వర్ణము చేరుటవలన నీ రూపము కలుగలేదు. కావున నిది 'గట్టువ + ఆలు' అయి యుండవలెను. 'గట్టివ'కు "గట్టివచేతలుంబనలుఁ గల్లదనంబులు" అని ప్రయోగమున్నది (పాంచా. I.); అట్లే "గట్టివాజూడ లెట్టుగాఁ బట్టువడియె" (నీలా. III.) గట్టివా యొక్కతె (ఉ. రా. III.) 'గట్టివా' అనునది 'గట్టివ'కు మొదటి రూపమని శబ్దరత్నాకరకారుఁడు దానికి 'ధూర్తుఁడు, ధూర్తురాలు' అనురెండర్థములను జెప్పెను. ఇట్లు చెప్పుట సరికానట్లు తోఁచుచున్నది. 'గట్టివ' మహాద్వాచకమును, దానికి 'గట్టివా' మహతీరూపము నయినట్లు కానవచ్చుచున్నది. 'గట్టువాలు' పదము 'గట్టున + ఆలు' అను పదములసమూహమే కావచ్చును కాని, 'గట్టువ'కు ప్రయోగము కానరాదు.

v. " కూఁతుశబ్దము ప్రథమైక వచనంబునకు రునర్ణంబగు. కూఁతు రు—కూఁతులు.—కూఁతురులు, కూఁతుళ్లు, కూఁతిరి నీ త్యాది రూపంబులు గ్రామ్యంబులని యెఱుంగునది. "— చిన్నయసూరి బాలవ్యాకరణము. ఆచ్చి. 8.

పైసూత్రమువలన ' కూఁతురు ' శబ్దమునకు 'కూఁతులు ' అనునదియే బహువచన రూపమనియు, కూఁతురులు, కూఁతుళ్లు అనురూపములు వ్యవహారమునం దున్నను వానిని గ్రంథములం దుపయోగింప ననర్హములనియుఁ దేలుచున్నది. 'కూఁతుండ్రు' అనుబహువచనరూపము నుదాహరింపక పోయినను నది గ్రామ్యమే యయినట్లు చిన్నయసూరి యభిప్రాయము కానోపును.

చిన్నయసూరి 'కూఁతు' శబ్దమును ప్రాతిపదికముగఁ దలంచి దానిపైఁ బ్రథమైకవచన ప్రత్యయముగ రు- వర్ణమువచ్చుననితలంచి యుండవచ్చును. 'కూఁతు' అనునది యే పూర్వగ్రంథమందును ప్రథమైకవచన రూపముగాఁ బ్రయోగింపఁబడి యుండకున్నను నేఁటి కొందఱు కవులును బండితులును దానినే ప్రథమైకవచనమునఁ బ్రయోగించుచున్నారు. ఇది తప్పు. 'కూఁతురు' అనునది మహతీవాచకపదము. అందు 'రు' అనునది మహతీబోధకమగు ప్రథమైకవచన ప్రత్యయమనిచెప్పుట పొరబాటు. 'కూఁతురు' అను పదమునకు 'కూఁతుఱు' అనియు రూపాంతరము కలదు. 'కూఁతురు (-ఱు)' అనుప్రథమైకవచన రూపమందలి తుది 'రు', 'ఱు' అనునవి కొన్నియెడలఁ బ్రథమైకవచనేతర విభక్తులందు లోపించునని సూత్రించుట సమంజసముగ నుండియుండును

'కూఁతురు' లోని తుది రు-వర్ణము ప్రథమైకవచనప్రత్యయ మందురేని 'చెల్లెలు, మఱఁదలు' మొదలగువానియందలి తుది లు-వర్ణమును బ్రథమైకవచన ప్రత్యయమే యని చెప్పవలయును. కాని, యట్లు చెప్పముగదా. చెల్లెలు, మఱఁదలు అను వానిలోని 'లు' అనునది మహత్యర్థబోధకవర్ణమనియు, - ఆలు పదమునందలి తునుకయనియు నందుము. 'కూఁతురు' శబ్దములోని రు-వర్ణ మట్టి మహత్యర్థబోధకవర్ణముగానైనఁ గానరాదు. శబ్దస్వరూపమే యది యని తోఁపకపోదు. కావున 'కూఁతురులు, కూఁతుళ్లు, కూఁతుండ్రు' మొదలగు బహువచనరూపములు సాధువులే యగుచున్నవి. వీనిని పూర్వవైయాకరణులనఁగాఁ గేతనయు విన్నకోట పెద్దన్నయు నుదాహరింపకున్నను నహోబలుఁడుదాహరించియే యున్నాఁడు. పూర్వకవులు 'కూఁతురులు' అనురూపమును బ్రయోగింపకున్నను 'కూఁతుండ్రు' అనురూపమును వాఁడియున్నారు. 'కూఁతుళ్లు' అనురూపము నర్వాచీనకవులెల్లరును వాఁడినారు. నేటిగ్రంథకర్తలందఱుఁ దమగ్రంథములందు 'కూఁతుండ్రు, కూఁతుళ్లు, కూఁతురులు' అనురూపములను వాడుచునేయున్నారు. చిన్నయసూరియే 'కూఁతుండ్రు' అని ప్రయోగించెను. కాని, చిన్నయసూరి వ్యాకరణమే నేటికొందఱికి పరమప్రమాణమగుటచే వారు 'కూఁతు' అనుదానిని ప్రథమైకవచనమున వాడుచున్నారు. 'ద్రౌపది ద్రువదునికూఁతు,' 'నేనామెకూఁతను,' 'నీవు వాని కూఁతవు' అను నిట్టి కృత్రిమరూపములు నేఁడు వాడఁబడుచున్నవి. 'కూఁతుళ్లు, కూఁతుండ్రు' మొదలగు ప్రాచీనకవుల ప్రయోగములను నేటి పరిష్కర్తలు దిద్దివేయ సాహసించుచున్నారు. వా రెంతదిద్దినను ముద్రితగ్రంథములందింకను నీ రూపములు నిలిచియేయున్నవి. అట్టిప్రయోగము లీక్రిందఁ జూపబడినవి:—

"నిబిడతమసు వితానము నీడఁగాఁగఁ, బొండ్లికూతుండ్రి చందాన వెడలివచ్చు, జారిణుల వానకాలాన జారతతిని, నొక్కటిగఁ గూర్చు నెవఁడింక నోరుపొంక." - పార్వతి III. పు. 26.

" రాచకూఁతుండ్రు సుతుల సంగ్రామనిరత హృదయులగువారిఁ గాంచఁ గోరుదురకాఁడె." - తుక. పు. 114.

" అస్తిప్రాప్తి నామధేయలయిన కంసభార్య లిద్దఱు దనకూఁతుండ్రు గావున. " — హరి. ఉ. 1. 4.

" పెండ్లికాని కూఁతుండ్రున్న పక్షమందు. " — హిందూధర్మశాస్త్రసంగ్రహము; చిన్నయసూరి, పు. 47., పేరా, 194.

"ఘనవిలాసవతులు గౌసల్య గైక సుమిత్రయనెడి పేళ్లఁబేర్మి మీఱి, వారిశనునకు ముప్పురనుఁగు గూఁతుళ్లు వారల వరించునంచుఁ దెలిసె నధిప." —నిర్వ. వి. రా. పు. 58. రాచకూఁతుండ్రు. భార. స్త్రీ. II. 166.

vi. 'బో (?) టి' శబ్దము సబిందుకమా ? నిర్బిందుకమా? భాగవతమున VIII-వ స్కంధమున—

" తేఁటియొకటి యెరు ప్రియకును, మాటికిమాటికిని నాగమదజల గంధం బేటికినని తనుఁబొందెడు, బోటికినందిచ్చు నిండుబోటుఁ దనమునన్."

అని 'బోటి' నిర్బిందుకముగ శబ్దరత్నాకరమున నుదాహరింపఁబడినది. ముద్రిత భాగవతగ్రంథమునండును నట్లేయున్నది. కాని, 'ఏఁటికి' అనునప్పుడు బిందువుండవలెనని మనకుఁదెలియును. ఏమిటికిలోని 'మ' కారములోపించుటచే నది సబిందుకమే. 'మాటికి' లోఁగూడ నరసున్న నొరుగంటి కవులుప యోగించినారు. కావున, 'బోఁటి' సబిందుక మయినట్లే కాన్పించుచున్నది. దీనికి బహువచనము 'బోంట్లు, బోఁటులు' అనికావలెను.

'పోఁడి' అంతమందుగల 'పువ్వుబోఁడి, అలరుబోఁడి' మొదలగువానికిఁ 'బోఁడులు, బోండ్లు' అని బహువచనమునవచ్చును. పువ్వుబోండ్లు (భాగ. VI. 255).

'ఆఁడుది' అను పదమునకు 'ఆఁడువి' అని బహువచనరూపము కలుగదు; 'ఆఁడువారు' అని చెప్పికొనవలెను.

మహన్మహతీసామాన్యవాచకపదములు.

మహన్మహతీ సామాన్య వాచకపదములన్నియు ఆయా యంతములు గల మహతీతరామహద్వాచక పదములవలెనే బహువచనరూపములను బొందును. ముదుసలి, వెంగలి, వెకలి అనుపదములకు వరుసగా ముదుసల్లు, ముదుసళ్ళులు, ముదుసలులు; వెంగలులు, వెకలులు, అనునవి బహువచనరూపములు. ముదుసండ్రు; వెంగండ్రు, వెంగళ్లు, వెకండ్రు, వెకళ్లు, అనురూపములు గలుగవు. ముదుసల్లు (భార. ఆర. V. 121); వెంగలులు (భార. ద్రో. II. 192).

పగఱు, చూపఱు, అనునాని కేకవచనరూపములు లేవు: పగవాఁడు, చూచువాఁడు అనునవి వానియేకవచనమును దెలుపును. పగఁడు, చూపఁడు,- అను నేకవచనరూపములు లేవు. పగఱు (భార. ద్రో. II. 144; భీష్మ. I. 154; ఉద్యో. I. 287; అశ్వ. I. 124; ఆర. VI. 194.); చూపఱు (భార. విరా. V. 37, 124; భీష్మ. IV. 289; ద్రోణ. II. 127; శల్య. I. 221,87.) మొదలయినవి. 'చూపఱు' వై మరల 'లు' - వర్ణమునుచేర్చి యర్వాచీన గ్రంథకర్తలు ప్రయోగించియున్నారు గాని, యా రూపములు కృత్రిమములు కావచ్చును. చూపఱులు (ఉ. రా. I. పు. 11); చూపఱులకు (కవిక. II. 104); మొదలయినవి. లోకమున నీ రూపము నేఁడు లేదు. 'చూపఱు'కు

'చూపఱు' అను రూపాంతరము నున్నది; ఇది 'అంపఱు' వంటిది; 'అంపఱు' కును బూర్వరూపము 'అంపఱు' అని యుండవలెను. భార. విరా. I. 82 లోని 'చూపఱు లెంతయు వెక్కసంపడకే' అను నచ్చుపాఠము తప్పకావలయును. దానికి 'చూపఱు యెంతయు' అను పాఠాంతరము గలదు. ఱు-వర్ణాంత బహు వచనరూపములు ప్రాచీనములు; ఱ - వర్ణాంతరూపములు తరువాతి కాల మున నేర్పడినవి. అందఱు, ఇందఱు, ఎందఱు, అనురూపములు నిట్టివే. 'పగఱ వారు' అని నిర్వ. IV. 5 లో నున్నది.

'కాల్వారు' అను బహువచన రూపమున కేకవచన రూపమేమో తెలి యదు. 'కాల్వాఁడు' అనునదిలేదు. 'కాలివాఁడు' అనునదియులేదు.

'కనలు' అనున దేకవచనరూపము; అది బహువచన రూప మును భ్రనుచే నందుండి తరువాతి కాలమున తెనుఁగువారు 'కవ' యను నేకవచన రూపము నేర్పాటుచేసికొనిరి. కన్నడము: కవల్; తమిళము: కవడు, కవర్, మళయాళము: కవర; తుళు: కబర్.

'పడవాలు' సాధారణముగ మహాద్వాచకముగ నుండి బహువచనమున 'పడవాళ్లు' అను రూపమును బొందుచున్నది. (భార. భీష్మ. I. 82; శల్య. I. 98); రామా. యుద్ధ. న 'పడాళులు' అని ప్రయోగింపఁ బడియున్నది. స్త్రీ సైన్యాధిపత్యమును వహించినయెడల నామెను గూడ 'పడవాలు' అని పిలువ వచ్చునో కూడదో తెలియదు.

వాదోడు, చేదోడు, సైదోడు, సూడు శబ్దములకు బహువచన మెట్లు కలుగునో నిర్ణయించుట కష్టము: వాదోడులు, చేదోడులు, సైదోడులు, సూడులు అని మాత్ర ముండునేమో. వాదోళ్లు, చేదోళ్లు మొదలగు ద్విత్వ ళ-కార రూపము లుండవు. వాదోడు, చేదోడు, సైదోడు, అను పదములు నిత్యైకవచనము లైనను గావచ్చును.

"కొన్ని డుమంతంబుల బహువచన లకారంబునకు రేఫంబును దానికి ముందు పూర్ణబిందుపూర్వక డకారంబునగు." "ఆల్వాదుల బహువచన లకారంబునకు, రేఫంబును ముందటి లువర్ణంబునకు బిందుపూర్వక డకారం బునగు" అని చిన్నయసూరి నిత్యవిధులను గల్పించినాఁడు. ఇందువలన కోడండ్లు, కోడళ్లు, అల్లుండ్లు, అల్లుళ్లు, కోమాళ్లు మొదలగు రూపములకు లక్ష ణము లేకపోయినది. ఇట్టి రూపములు వ్యవహారమున నున్నవి. కావ్యము లందును గలవు.

సీ. అపజయంబెఱుఁగని-యచటిరాచకోమాళ్లు రణమున వెనుకయీ - రామునగుదు (రు) (రాధా. II. 38)

మ. తల్లిదండ్రుల్ ... గూడఁబెట్టిన ధనంబుల్ లోకమందుం గొమ్మా ల్లవిగా కెవ్వరివమ్మ (సారం. II. 84)

శా. నగర్లోనికిన్, బోరో శారో కొమాళ్లు (సారం. III. 10).

సీ. నెనరుతోఁ బినతల్లి యని కొమా ల్లింటికి వచ్చిన దయఁ జూచు వారులేరె (సారం. III. 47)

చెల్లెండ్లపై (విజయ. II. పుట 23); కోడండ్లకున్ (శివనుధా. III. 99); కోడండ్లో (శుక. I. పు. 11); కునూళ్లు (హంస. III. 29, 30).

"కాప్రత్యయంబు మీఁది బహువచన లకారంబునకు లఘ్వులఘు రేఫంబులును లఘు రేఫంబునకు ముందు బిందుపూర్వక డకారంబునగు: విలు కాండ్రు, విలుకాఱు మొదలయినవి" అని చిన్నయసూరి వ్రాసెను. అం దుచే, తెక్కలిగాండ్లు, మిండగీండ్లు మొదలగువాని కాఁకరముఁ గల్పింపఁ డయ్యెను. అట్లే, మహాద్వాచక తదర్థ, ఇదమర్థక సర్వనామములకు 'వారు, వాగలు, వాండ్రు; వీరు, వీరలు, వీండ్రు' అను రూపములను చెప్పి యూర కొనెను. వాండ్లు, వీండ్లు మొదలగు కావ్యప్రయోగముల కాతఁడు గతికల్పింప లేదు. ప్రయోగములు:—గీ. దండి తెక్కలి గాండ్లకు - మిండగీండ్ల, కింపుగా మబ్బు మసిఁజల్లు (అచ్చ తె. భాగ. పుట. 583)

శా. వాండ్లు నీవిండ్లునుం బడంతి యనుచున్ వాక్రుచ్చుఁ గావించు, తా విం డ్లంబుల్ శిశుపాలుఁడందుఁగొని తీ-విం బై కొనం దోడ నిల్లాండ్ల న్వారి జయించి (రాధా. III. పుట. 49)

మత్తుగాండ్లు (బసవ. పీఠ. III. పు. 79); సంగడికాండ్లు (బసవ. పీఠ. 1. పు. 8); జూదరికాండ్లు (సానం. II. 29); కొండెగాండ్లు (సానం. IV. పు. 64); కోడెగాండ్లు (సానం. V. పు. 88); పండెగాళ్లు (హంస. III. 212); అర్థివాండ్లు (నృసిం. శత.); ఆండ్లు, లంచగాండ్లు (వేణుగో. శత. 52).

మహతీత రామహాద్వాచకపదముల బహువచనము.

మహతీత రామహాద్వాచకపదములను వాని యంతాక్షరముల ప్రకా రము వర్గీకరించి వాని బహువచనము లెట్లు కలుగునో తెలిసికొనుట యుక్త ముగా నుండును. ఈక్రింద అ, ఆ, ఇ, ఈ, ఉ లతో అంతమగు పదము లకు వానితోఁ జేరియున్న యంత్యహల్లుల ననుసరించి బహువచన రూపములు వివరింపఁ బడును. బహువచనమున నేవేని పదములందు మార్పులు కలిగిన యెడల నవియుఁ దెలుపఁబడును.

1. అకారాంత పదములు.

i అకారాంత శబ్దములన్నిటిమీఁదను బహువచనమున లువర్ణము చేరును: పోక, పోకలు; కుక్క, కుక్కలు; వంక, వంకలు; మొగ్గ, మొగ్గలు; దొంగ, దొంగలు; పోచ, పోచలు; మచ్చ, మచ్చలు; అంచ, అంచలు; గుంజ, గుంజలు; ఒజ్జ, ఒజ్జలు; వాజ, వాజలు; ఆట, ఆటలు; గుట్ట, గుట్టలు, మంట, మంటలు; కాఁడ, కాఁడలు; మండ, మండలు; గుడ్డ, గుడ్డలు; ఉడుత, ఉడుతలు; పుంత, పుంతలు; అత్త, అత్తలు; ప్రమిద, ప్రమిదలు; వంద, వందలు; ముద్ద, ముద్దలు; వాన, వానలు; సున్న, సున్నలు; చాఁప, చాఁపలు; పాప, పాపలు; చెంప, చెంపలు; కప్ప, కప్పలు; గూబ, గూబలు; రెంబ, రెంబలు; దెబ్బ, దెబ్బలు; చెలమ; చెలమలు; బొమ్మ, బొమ్మలు; కాయ, కాయలు, వెయ్య, వెయ్యలు; కూర, కూరలు; పాఱ, పాఱలు; మొట్ట, మొట్టలు; నేల, నేలలు; బల్ల, బల్లలు; మొదవ, మొదవలు; గువ్వ, గువ్వలు; ఊళ, ఊళలు; కళ్ళ, కళ్ళలు.

ii. 'నెల, శబ్దమునకు బహువచన ప్రత్యయమగు 'లు' పరమగునప్పుడు 'ల' వర్ణముమీఁది 'అ' త్తు లోపించును. ఈ లోపము లవర్ణాంతములగు నన్ని శబ్దములమీఁదను కలుగదు; నెలలు, నెల్లు. (కలలు, కల్లు; గొలలు, గొల్లు; వెలలు, వెల్లు, వలలు, వల్లు అని కాదు.)

గీ. దర్పణము నీడ దోఁచు నా-తామ్ర కాంతి, నెవ్వనికి వాఁడు నార్నెల్ల కేఁగు దివికి (కాశీఖండము. V. 262.)

మ. నెలరెన్నెల్లకుఁ జీరచిక్కెఁ ద్రిజగన్నిర్మాత యిల్లాలికిన్. (కాళహస్తి మాహాత్మ్యము. II. 79.)

క. తనబింబ మద్దమునఁ జూచినఁ దలలేకున్నవాఁడు చెల్లును రెన్నెల్లను (జైమినీ భారతము VIII. 100.)

గీ. ఇపుడు నార్నెల్ల కొకపరి - యిందుధరుని (బసవపురాణము, పీఠపర్తి III. 106.).

చ. నె, న్నడలు దొడంబడం దొడఁగె - నాతికిఁ దొమ్మిదినెల్లు నిండఁగన్. (యయాతి చరిత్రము, 67.)

మ. తెప్పున నార్నెల్లకు జీవనం బచటనం-పూర్ణంబుగా నుంపఁగన్. (వేంకటేశ్వర మాహాత్మ్యము. పుట. 106.)

ఆ. వె. పిండరూపమగుచుఁ - బెంపొంది మూన్నెల్ల కవయవములు వుట్టు - ననఘుచరిత (సానందోపాఖ్యానము, పుట. 66.)

2. ఆకారాంత పదములు.

1. ఆకారాంతపదము లన్నిటి మీఁదను బహువచనమున లు వర్ణము చేరును: నవలా, నవలాలు; నేజా, నేజాలు. నతనాభిన్నవలా నొకానొక మరున్నారీ శిరోరత్నమున్ (మను. II.); II. కల్వమొగ్గనేజానటు చిమ్మి (భాను. III.) నవలా, నేజా, శబ్దముల తుదిదీర్ఘమునకు హ్రస్వమును నొకప్పుడు కలుగును. అన్నవల ముద్దుమోమును, దిన్నని నెన్నడుము నగవుదేఱెడు కన్నుల్ (విక్ర. V.); అనుఁగుఁ జుట్టంబైన యలవసంతునిరాక విరవాజి బలు నేజ విఱుఁగఁబూచి (చం॰ద్రా. III). III. 'నేజా' శబ్దము క్లీబసమమై మువర్ణకమునుగూడఁ బొందును: నేజము గొని యిప్పోటున నే జము నిన్ జేర్తు ననుచు (శశాం. V).

3. ఇదంతశబ్దములు.

i. తత్సమేకారాంతశబ్దములకువలె బహువచన లువర్ణముచేరునప్పుడాచ్చికేకారంతశబ్దముల తుది ఇత్తున కుత్తు కలుగును: కాకి, కాకులు; కంకి, కంకులు; దుక్కి, దుక్కులు; జిగి, జిగులు; ముంగి, ముంగులు; బుగ్గి, బుగ్గులు; గోఁచి, గోఁచులు; సంచి, సంచులు; కచ్చి, కచ్చులు; కాజి, కాజులు; గంజి, గంజులు; గజ్జి, గజ్జులు, కుంపటి, కుంపటులు; వెంటి, వెంటులు; చట్టి, చట్టులు; గడి, గడులు; గండి, గండులు; గడ్డి, గడ్డులు; జక్కిణి, జక్కిణులు; కోఁతి, కోఁతులు; దొంతి, దొంతులు; కత్తి, కత్తులు; గది, గదులు; గొంది, గొందులు; కొద్ది, కొద్దులు; పని, పనులు; ఉన్ని, ఉన్నులు; తఱిపి, తఱిపులు; కలయంపి, కలయంపులు; పుప్పి, పుప్పులు; ఊబి, ఊబులు; నంబి, నంబులు; గొబ్బి, గొబ్బులు; ఓరిమి, ఓరిములు; కమ్మి, కమ్ములు;అల్లరి, అల్లరులు; తఱి, తఱులు; మట్టి, మట్టులు; కరువలి, కరువలులు; నల్లి, నల్లులు; వెదవి, వెదవులు; జువ్వి, జువ్వులు; బేసి, బేసులు; తొస్సి, తొస్సులు; రహి, రహులు?; ఎగతాళి, ఎగతాళులు; మిల్లి, మిల్లులు.

ii. "వికృతియం దికారాంతముల యుపోత్తమేత్వంబునకు బహువచనంబు పరంబగునపు డుత్వంబగు. ఇచ్చట వికృతిశబ్దంబుచే సంస్కృత సమేతరంబు గ్రహింపవలయు: కలికి, కలుకులు; ములికి, ములుకులు; చెలిమి, చెలుములు; బలిమి, బలుములు. ఉపోత్తమేత్వంబున కనుటంజేసి జిగి, నిసి, ఇత్యాదులం దుత్వంబు లేదు. జిగులు, నిసులు.

"ర, ల, దోపధ నవార్థాదుల యుపోత్తమేత్వంబున కుత్వంబు గలుగదు. పందిరి, పందిరులు; పిడికిలి, పిడికిళులు; రాపిడి, రాపిడులు; తొమ్మిది, తొమ్మిదులు." చిన్నయసూరి.

ఇచట నుపో త్తమ మనఁగా మూఁడక్షరములును నంతకెక్కువయుఁ గల పదములందు తుది వర్ణమునకుఁ బూర్వవర్ణము; అనఁగా ఉపధకుఁ బూర్వ వర్ణము.

చిన్నయసూరి చెప్పిన సూత్రమునందలి బాహుళకత్వముచేత నింకను గొన్నిచోట్లఁ బైకార్యములు కలుగవనియుఁ గొన్నిశబ్దములలో నుపో త్త మేత్వమునకేకాక యుపోపో త్తమేత్వమునకును నుత్వము గలుగుననియుఁ దెలియనగును.

i. ఉపో త్తమేత్వమున కుత్వము కలుగనందుకు: సిబ్బితి, సిబ్బితులు; జక్కని, జక్కనులు.

ii. ర, ల, దోపధ నవార్థాములలో నుత్వము కలుగుటకు: ఉరిడి, ఉరుడులు; మరిడి, మరుడులు; గరిడి, గరుడులు; అలికిడి, అలుకుడులు; కురిడి, కురుడులు; నరిడి, నరుడులు; ఉదిరి, ఉదురులు; తండిరి, తండురులు; తొమ్మిదికి వ్యవహారమున తొమ్మిదులు అనియే బహువచనరూపము; తొమ్మిదులు అని శ్రీనాథుఁడు 'మి'నియతిస్థానమున వాఁడివాఁడు (కాశీ. III. 181.) ఇది కకూ క్తి కావచ్చును. 'తొమ్మిదులు' అని శకుంతలాపరిణయము రెండవయాశ్వాస మున (పుట 45) వాడఁబడినది.

'రాపిడి'కి 'రాపుడులు' అనియు బహువచనరూపము గలదు; పత్తిరి, తిత్తిరి, పదములకు వ్యవహారమున పత్తురులు, తిత్తురులు, అను బహువచన రూపములు వినఁబడుచున్నవి.

iii. ఉపోపో త్తమేత్వమునకును నుత్వము కలుగుటకు: అలికిడి, అలుకుడులు; ఎనిమిది, ఎనుముదులు.

iv. తత్సమశబ్దములందును నుపో త్తమేత్వమున కుత్వమొకప్పుడు కలుగ వచ్చును: సమితి, సముతులు.

v. ఒకరితి, ఎవరితి, అనుపదములపై లువర్ణముచేరి ఒకరితులు, ఎవ రితులు, అను రూపములు కలుగవు.

టి వర్ణాంతశబ్దములు బహువచనమున - టులు అంతములుగా మాఱును; - టు మీఁదిఉత్వము వైకల్పికముగా లోపించును: కోమటి, కోమ టులు, కోమట్లు; చక్కటి, చక్కటులు; చక్కట్లు; పెంటి, పెంటులు, పెంట్లు. తత్సమమగు 'కోటి, దృష్టి, శబ్దములమీఁదను నిట్లేయగును: కోటులు, కోట్లు; దృష్టులు, దృష్టు. ఖండబిందుపూర్వక టి వర్ణాంతశబ్దములకు బహువచ నమునఁ గలుగు -'టులు' లోని 'టు' మీఁది యుత్వము లోపించునపుడు ఖండ

బిందువునకుఁ బూర్ణబిందువు వచ్చును: తేఁటి, తేఁటులు (భార. అను. I. 181); తేంట్లు; (భాగ. VIII. 104); బోఁటి, బోఁటులు, బోంట్లు; - 'ట్టి' అంత మందుగల పదముల బహువచనరూపములలోని 'ట్టులు' అను దానిలోని 'ట్టు' లోని యుత్వమేకాక యొక టవ వర్ణముగూడ వైకల్పికముగ లోపించును: ఉట్టి, ఉట్టులు, ఉట్లు; జెట్టి, జెట్టులు, జెట్లు; పుట్టి, పుట్టులు, పుట్లు; సెట్టి, సెట్టులు, సెట్లు;-కొన్నియెడల నీమార్పు కలుగకపోవచ్చును: చిట్టి, చిట్టులు; మట్టి, మట్టులు; ముట్టి, ముట్టులు మొదలయినవి.

-'టి' వర్ణాంత శబ్దములపై బహువచన లువర్ణము చేరునప్పుడు 'టు' వర్ణముమీఁది యుత్వము వైకల్పికముగ లోపించును: తిట్టువాటు, తిట్టువాట్లు (భార. ఉద్యోగ. III. 37.) తఱటు, తఱటులు, తఱట్లు (భాగ. V. ii. 140.) 'ఒఱటు' నకు 'ఒఱట్లు' అనుబహువచనరూపము కలుగుననియే తోఁచుచున్నది. ఒఱటులు (భార.అను. V. 93.)

-'టు' అంతమందుగల శబ్దములకు బహువచన ల కారము చేరునప్పుడుత్వమేకాక యొకటకారమును లోపించును: కట్టుఁబట్లు, కట్టుఁబట్టులు, కట్టుఁబట్లు (భార. భీష్మ. I. 82.); చుట్టు, చుట్టులు, చుట్లు (చుట్లనుండి-భార. ద్రో. II. 78); పరిచుట్లు (భాగ. VIII. 209); మేలుకట్టు, మేలుకట్టులు, మేలుకట్లు (భార. ఉద్యో. I. 93); వీడుఁబట్టు, వీడుఁబట్టులు, వీడుఁబట్లు (భార. అశ్వ. I. 136.)

ఖండబిందు పూర్వక టు వర్ణాంత పదములకు బహువచన ల కారము చేరునపుడు టు వర్ణముమీఁది యుత్వము లోపించునపుడు వైకల్పికముగ ఖండబిందువు పూర్ణబిందువగును: తూఁటు, తూఁటులు, తూంట్లు (భాగ. III. 1003.)

-ది వర్ణాంతశబ్దములకు బహువచన లకారము చేరునపు డిత్వమున కుత్వముకలిగి, డకారమునకు ళకారముగూడ నాదేశమగును; డువర్ణముమీఁది యుత్వము లోపించును: లేడి, లేడులు (భార. విరా. III. 37.); లేళ్లు (భార. శల్య. I. 232; ద్రోణ. IV. 142; భీష్మ. II. 157); గుడి, గుడులు, గుడ్లు గుళ్లు (భార. ఆశ్ర. I. 7); అంగడి, అంగడులు, అంగళ్లు (భార. శాంతి. II. 383;); అలజడి, అలజడులు, ఆలజళ్లు (భార. శాంతి. II. 337, అశ్వ. IV. 155); అట్టళ్లు (భాగ. VII. 96; X. ii. 838-దీనికేకవచనము 'అట్టడి' యో 'అట్టలి' యో నిర్ణయింపఁ బ్రయోగము గానరాలేదు); నడవళ్లు (భాగ. III. 387): పొడి, పొడులు, పొళ్లు (భీమ. III. 357.); మడి,మళ్లు (కళా. IV, 97); మెరవడి (ణి), మెరవళ్లు(ఉ.రా. పు. 78);నాడి, నాళులు (కళా. V. 162);పలు

కుబడి, పలుకుబళ్లు (వరహా. I. 9.); పచ్చడి, పచ్చడులు, పచ్చళ్లు; నూ(ను) తిపిడి, నూ(ను) తిపిడులు, నూ(ను) తిపిళ్లు; కురిమిడి, కురిమిడులు, కురిమిళ్లు; సొలిమిడి, సొలిమిడులు, సొలిమిళ్లు, రాపిడి, రాపి (పు?) డులు, రాపి (పు) ళ్లు; గరిమిడి, గరిమిడులు, గరిమిళ్లు మొదలయినవి.

పంగిడి, చప్పిడి, పిసిడి, శబ్దములకు పంగిళ్లు, చప్పిళ్లు, పిసిళ్లు, అను రూపములు కలుగునో కలుగవో తెలియదు. తడి, నుడి, మిడి, పడి, వడి, విడి మొదలగు వానికి - 'ళ్లు' తోడిబహువచన రూపములు గలవు.

కావళ్లులు (భార. మూ I. 29);; వేళ్లులు (భార. ద్రో. II. 25); మొదలగు 'ళ్లులు' అంతమందుగల బహువచన రూపములును నున్నవి.

వ్యవహారమున - 'ళ్లు' అంతమందుగల బహువచనరూపములే వినవచ్చుచున్నవి; -'డులు' రూపములు వినబడుట యరుదు.-'ళ్లులు' రూపములు కవులు పద్యగణములకొఱకు గల్పించినవిగఁ దోఁచుచున్నవి.

ఖండబిందుపూర్వక ఁడివర్ణమంతమందుగల శబ్దములకు బహువచనలు-ప్రత్యయము చేరునప్పుడు 'డి''డు' గ మాఱుటయే కాక, ఖండబిందువును వైకల్పికముగఁ బూర్ణ బిందువగును:పసిఁడి, పసిఁడిలు, పసిండ్లు; కాఁడి, కాఁడులు, కాండ్లు (భార. విరా. V. 53); ('కాళ్లు' అని వ్యవహారమునఁ గలదు.)-కొన్ని యెడల -ఁడులు' '-ండ్లు' గమాఱునో మాఱదో తెలియదు: గాఁడి(గాండ్లు?) చూఁడి, చూండ్లు); తాఁడి (తాండ్లు?); పాఁడి (పాండ్లు?) వాఁడి (వాండ్లు?), వేఁడి (వేండ్లు?); పూఁబోఁడి మొదలగు మహతీ వాచకపదములకు పూఁబోఁడులు, పూఁబోండ్లు, పూఁబోళ్లు, అను బహువచనరూపములు గలుగును. కవికర్ణరసాయనము IV. 37 లో పువ్వుఁబోంట్లు అను రూపము కానవచ్చుచున్నది.

'-ండి'అంతమందుగల శబ్దములు బహువచనములు'ండులు'అంతమందు గలవై 'డు' మీఁది యుత్వము లోపింపఁగా-'ండ్లు' అంతమందు కలవగను: గిండి, గిండులు, గిండ్లు; తిండి, తిండులు, తిండ్లు; బండి, బండులు, బండ్లు. కొన్నిచోట్ల నట్లగునో కాదోనిర్ణయింప వీలులేదు: కొండి (కొండ్లు?); తొండి (తొండ్లు?), దండి (దండ్లు?); దుండి(దుండ్లు?); దొండి(దొండ్లు?); బగ్గుండి(బగ్గుండ్లు?); వెండి (వెండ్లు).

'-ండ్లు' రూపములలో 'డ' కు 'ళ' ఆదేశమయి'-ండ్లు' అను రూపమును పొందియుండుట శాసనములందు కానవచ్చుచున్నది. స్థిరవర్ణమునకుఁ బూర్వమందాచ్చిక పదములలో ననుస్వార ముండదను కారణమునఁ జిన్నయసూరి యిట్టిరూపము లుండవని తలంచెను; కాని, శాసనములం దట్టి రూప

ములు గలవు. రానురాను-'ంళ్లు' లోని యనుస్వారోచ్చారణము లోపింపఁగా -'ళ్లు' తోడి బహువచనరూపములు ప్రచారములోనికి వచ్చినవి: బళ్లు, తిళ్లు, మొదలగునవి. కొన్నిచోట్ల నిట్టిశబ్దములకు - 'ళ్లు' తోడిబహువచన రూపములు గలుగవు.

'-డ్డి' అంతమందుగల శబ్దములకు బహువచనమున '-డ్డులు' అను దంతమందు రాఁగా నందు 'డ్డు' లోని యుత్వమును నొక డకారమునున లోపించుటయుఁ కలదు. ఇట్టి 'డ్లు' అను బహువచన రూపమునకు 'ళ్లు' ఆదేశముకాదు: గుడ్డి, గుడ్డులు, గుడ్లు; బుడ్డి, బుడ్డులు, బుడ్లు; దిడ్డి, దిడ్డులు; దిడ్లు;—అడ్డి (అడ్లు), నడ్డి (నడ్లు); గడ్డి (గడ్లు); మడ్డి (మడ్లు) అను బహువచన రూపములు వ్యవహారమున నున్నవి.

'-డు' అంతమందుగల పదములపై బహువచనమున లువర్ణము చేరఁగా 'డు' మీఁది యుత్వము లోపించుటయు, డకారమునకు ళకార మాదేశముగా వచ్చుటయుఁ గలుగును. కీడు, కీడులు, (భార. ఆశ్ర. V. 432), కీళులు, కీళ్లు. (భార. ఆశ్ర. I. 90; శాంతి. III. 71); వఱిడు, వఱిడులు, వఱిళులు (భార. కర్ణ II. 116; శల్య. II. 240), వఱిళ్లు; మెదడు, మెదడులు, మెదళులు (భార. శల్య. I. 130), మెదళ్లు; అఱువుడు, అఱువుడులు, అఱువుళులు, అఱువుళ్లు (భార. విరా. V. 36; ద్రో. II. 39; III. 203; భీష్మ. III. 306; 233); వీడు, వీడులు (భార. అను. I. 51), వీళులు (భార. ఉద్యో. III. 303); వీళ్లు (భార. ఉద్యో. IV. 269, 382); చప్పుడు, చప్పుడులు, చప్పుళులు, చప్పుళ్లు (భార. భీష్మ. I. 267; III. 247; భాగ. VIII. 55); - ఇల్లేడు, పేడు, పేడులు, పేళులు, పేళ్లు; నేరేడు (మొద.), నేరేడులు, నేరేళులు, నేరేళ్లు (మొద.); నంజుడు, నంజుడులు, నంజుళులు, నంజుళ్లు; - తోడు (=సాహాయ్యము, సాహాయ్యకుఁడు) అనుపదమునకు తోళులు, తోళ్లు, అను బహువచన రూపములులేవేమో. ఇల్లేలు, గడు, గాడు, గోడు, చౌడు, చోడు, జాడు, తౌడు, తెరలుడు, బోడు, రాడు, పదములకును - ళ్లుతోడి బహువచన రూపములు లేవు. 'కోడి' శబ్దమునకు 'కోడులు' అనురూపము గ్రంథములందు కానరాలేదు. గ్రంథములందును వ్యవహారమునందును 'కోళ్లు' అనురూపమే యున్నది.

ఖండ బిందుపూర్వక ఉపధ్మాంత శబ్దములపై బహువచన లువర్ణము చేరునప్పుడు ఖండబిందువున కొకప్పుడు పూర్ణబిందువు వచ్చును. అప్పుడు 'డ' కారమునకు ళకార మాదేశమయి '-ంళ్లు' కాఁగా ననుస్వారము లోపించి 'ళ్లు' అను బహువచనరూపము కలుగును. ఈ 'ళ్లు' 'ళులు' గఁగూడ విడిపో

వును; ఏఁడు, ఏఁడులు, ఏండ్లు (భార. శాంతి. V. 46), ఏళ్లు, చెన్నబ. పు. 29); ఏళులు; తూఁడు, తూఁడులు, తూండ్లు (భార. అను. III. 220), తూళ్లు, తూళులు; గూఁడు, గూఁడులు, గూండ్లు, గూళ్లు, గూళులు; - 'నాఁడు' కు 'నాఁడులు', 'నాళ్లు,''నాళులు' అనియేకాని 'నాండ్లు'అను బహువచన రూపము లేదు. నాళ్లు (భార. అర. V. 223; భీష్మ. I. 64; ద్రోణ. I. 59; 130; కర్ణ. I. 53; శాంతి. III. 66; అను. II. 83).

పూర్ణబిందుపూర్వక డువర్ణాంతపదములపై బహువచన లువర్ణము చేరునపుడు తఱచుగ 'డు' మీఁది యుత్వము లోపించును. ఈ - 'ండ్లు' 'ంళ్లు' గను'ళ్లు' గనుమాఱుటగలదు. గుండు, గుండులు, గుండ్లు (భార. ద్రోణ. III.67; సౌ. I. 197, భాగ. III. 988); పండు, పండులు (భార. అను. I. 50); పండ్లు (భాగ. V. ii. 21), పళ్లు; ఇట్లే, పుండు, పుండులు, పుండ్లు. పుళ్లు; దిండు, దిండులు, దిండ్లు, దిళ్లు; గొబ్బండు, గొబ్బండులు, గొబ్బండ్లు, గొబ్బళ్లు; మొదలయినవి. లొండు, రొండు, బొండు, బెండు, చెండు, చుండు, లకు, 'ండ్లు' తోడి బహువచనరూపములు గలుగవు.

'డ్డు' అంతమందుగల శబ్దములకు బహువచన లువర్ణము పరమగునపుడు 'డ్డు' లోని తుదియుత్వమును నొక డకారమును లోపించుటయుఁ గలదు. ఇట్లేర్పడిన 'డ్లు' 'ళ్లు, ళులు' గా మాఱదు. గుడ్డు, గుడ్డులు, గుడ్లు (భాగ. III. 702); ఇట్లే, అడ్డు, ఒడ్డు, గొడ్డు, జిడ్డు, తెడ్డు, దుడ్డు, బడ్డు, బొడ్డు, ఱొడ్డు, లొడ్డు, వెడ్డు, సొడ్డు, లకును దెలిసికొనవలెను.

'ణి' అంతమందుగల 'పింగాణి' శబ్దమునకు 'పింగాండ్లు' అను బహువచన రూపము వరాహపురాణము నాల్గవ అశ్వాసమున వాడఁబడినది.

'ది, - ఁది, - ంది, - ద్ది' అను నంతమందుగల శబ్దముల బహువచన లకారమునకు ముందు వాని తుదియుత్వమున కుత్వము కలుగును.-దు,- ఁదు, -ందు, - ద్దు, లపై బహువచనమున లువర్ణము చేరును. ఇట్లేర్పడిన బహువచన రూపములందలి దులు, ఁదులు, ద్దులు, లందు '-డులు, - ఁడులు,- ఁడ్డులు' లందు గలుగు లోపాదికార్యములు కలుగవు. - 'ఎద్దు' శబ్దమునకు బహువచనమున 'ఎడ్లు' అనియు రూపము కలుగును. 'ఎడ్లు' లోని డకారమునకు ళకారముగూడ నరుదుగ నాదేశమగునని తెలుపుటకు శబ్దరత్నాకరమున "బండ్లు కట్టింపు పై బరువు లెక్కింపు మీఁ దెళ్లను బూన్పు కావళ్లనునుపు" (హరి. పూ. VI.) అను నుదాహరణ మీఁబడినది. కాని, లోకమున 'ఎడ్లు' అనురూపమేకాని, 'ఎళ్లు' అనునది లేకుండుటచేతను, కావళ్లకు 'కావడ్లు' అను రూపమును నుండుటచేతను, 'ఎడ్లను బూన్పు కావడ్ల నునుపు' అనుపాఠమే సరియైనదనియును 'ఎళ్లు' అనురూపము లేదనియుఁ జెప్పవచ్చును.'ఎద్దు'

శబ్దము ఆవు, ఎద్దు, ఎనుము, లకు సామాన్య వాచకముగ తొలుత నుపయోగింపఁబడి యుండవచ్చును. శాసనములలో 'ఇనుపమెడ్లు' అని కానవచ్చుచున్నది. ఈ పదము 'ఎనుము' లకు పర్యాయ వాచకమయినట్లు కనఁబడుచున్నది. (చూ. తమిళము: ఎఱుదు. కన్నడము, ఎత్తు = ఎద్దు; కన్నడము; ఎఱుమె = ఎనుము.) ఎడ్లు - భార. ఆర. IV. 349;

'కోన' శబ్దమునకు బహువచన లువర్ణము పరమగునపు డొకచో దాని తుది యత్వమునకు దీర్ఘము కలుగును: కోనాలగొంది (పాండు V. 296.) ఇది 'కోణములగొంది' కి రూపాంతరమైనను గావచ్చును.

'ను' వర్ణాంత శబ్దములను వాని బహువచన రూపములనుబట్టి మూఁడు వర్గములుగా విభజింపవచ్చును: (i) ను వర్ణము లోపించునవి (ii) ను వర్ణము లోపించి లుప్తశేషముపై 'ఁకులు' గాని 'ఁగులు' గాని చేరునవి (iii) ను వర్ణము లోపింపక లువర్ణము చేరునవి, అని.

(i) నువర్ణము లోపించునవి: చేను, చేలు; పేను, పేలు; మీను, మీలు (భార. అను. II. 262); - వ్యవహారమున చేనులు, పేనులు, అనురూపములును గలవు. 'మీను' నేఁడు వ్యవహారమున లేదు. దానికి 'మీనులు' అను బహువచనరూపము కవిక. III. 48; IV. 41; చెన్నబ. పు. 123. లో కానవచ్చుచున్నది.

(ii) (అ) ను వర్ణముఁలోపించి బహువచనమున 'ఁకులు' చేరునవి: కలను, కలఁకులు: కెలను, కెలఁకులు (భార. ద్రో. V. 132; శల్య. I. 53; అను. I. 181; భాగ. VIII. 213); కొలను, కొలఁకులు (భార. ఆర. IV. 332; అను. I. 181), గవను, గవఁకులు (భాగ. IV. 767); మ్రానను, మ్రాఁకులు (భార. ఆర. VII. 99; భీష్మ. I. 251; అను. II. 9); ఇఱ్లు, కొఱను, కొఱఁకులు, నెఱను, నెఱఁకులు; వరను, వరఁకులు; వలను (దిక్కు-అనునర్థమున), వలఁకులు (ఉపాయమను నర్థమున నీ రూపము కలుగదు); పై పదములలో కొలను, గవను, మ్రాను, అనుపదములు మాత్రము నేటి వ్యవహారమున నున్నవి; వ్యవహారమున వానికి కొలనులు, గవనులు, మ్రానులు, అను బహువచన రూపములను గలవు. 'ముసలి మానుల్' అని వసుచరిత్ర కారుఁడు (ఆశ్వాసము I.) శ్లేషించినాఁడు.

(ఆ) బహువచనమున నువర్ణము లోపించి-'ఁగులు' చేరునవి: రేను, రేఁగులు; గోను, గోఁగులు. - ఉత్తరేను, సంబరేను, శబ్దములకు బహువచనమున నీకార్యము గలుగదు.

(iii) బహువచనమున ను వర్ణము నిలిచి లు వర్ణము చేరునవి:

(అ) కొలను శబ్దము వంటివి: అదను, చదును, జడను, జతను, పదును, పసను, సొబను.

(ఆ) మీను, మ్యానును, గోను శబ్దములవంటివి: కొను, గూను, జాను, జీను, మేను, వీను.

కన్ను శబ్దమునకు బహువచనము 'కన్నులు.' ప్రాచీనకవు లిట్లేవాడిరి. కాని, కండ్లు, కళ్లు, అను రూపములు వ్యవహారమందును నర్వాచీన కావ్యము లందును గలవు. వీనికెవ్వరును లక్షణముఁ గల్పింప కుండుట యీ రూపముల దోషముకాదు.

చ. మొగంబునఁ బొట్టుదిద్ది యంజనము గండ్లఁ దీర్చి (కవిజనచ. చ. IV. 178).

ఆ. వె. నేఁడు, గలిగెఁ జూడఁ గళ్లకఱవుదీఱ (నిర్వ. విరా. పు. 35)

సీ. కడగండ్ల బడువారిఁగడగండ్ల నీఱ్చించి (నిర్వ. వి. రా. పు. 147)

క. కళ్లంగి వేసినట్లా, త్రుళ్లెడమున మోహంబట్టి (ప్రబో. పు. 41)

చ. వింతచేష్టలం గడువడిఁ దానొకొక్కయెడఁ గండ్లెఱజేయుచు (రాజశే. III. 26)

ఆ. వె. ముండ్లకట్టె నొకని - కండ్లువెటికి (సానం. పు. 26.)

గీ. కొందఱి, కండ్లు వెటికి నిమ్మ - పండ్లుగుచ్చి (సానం. III. 57)

ఇట్లే, 'చన్ను' శబ్దమునకు 'చన్నులు' బహువచనరూపము; అర్వాచీన కవులు 'చండ్లు' అనివాడిరి. వ్యవహారమున 'చళ్లు' అని వినఁబడుచున్నది. 'న్ను' అంతమందుగల తక్కిన శబ్దముల కన్నిటికిని బహువచనమున 'లు' వర్ణము మాత్రము చేరును. నువర్ణమునకెట్టి వికారమును గలుగదు.

వైభక్తిక మువర్ణముకాని మువర్ణముతో నంతమగు కొన్ని శబ్దము లకు బహువచన లువర్ణము చేరునపు డా మువర్ణము వైకల్పికముగ లోపిం చును: ఉదా. జామ, జాములు, జాలు (కాశీ. V. 333; మను; వేంక. పంచ. IV. 164); పెండ్లామ, పెండ్లాములు, పెండ్లాలు ('పెండ్లము' వైలు వర్ణము నకు పూర్వమందు 'ము' లోపము కలుగదు); జాజామ, జాజాములు, జాజాలు; గుడ్డామ, గుడ్డాలు; జుంజామ, జుంజాలు; దోణామ, దోణాలు; గోతామ, గోతాలు మొదలయినవి. ఈ మువర్ణము దీర్ఘముల మీఁద నున్నప్పుడే కొన్నియెడల బహువచనమున లోపించుచుండును. ఆమ, ఈమ, గామ, గీమ,గోను, చీమ, తీమ, తూమ, దీమ, నామ, నోమ,

పాము, పేము, బాము, బోము, మోము, వాము, వేము, సాము లకు బహువచన లు వర్ణమునకుముందు లోపము గలుగదు. ఇల్లు, అనుము, ఆలము, ఇనుము, ఇఱుము, ఇల్లము, ఇనుము, పెనము మొదలగు వానియందును బహువచనమున ము వర్ణము లోపింపదు.

(i) కొన్ని - యి వర్ణాంతశబ్దములపై బహువచన లు వర్ణము చేరునప్పుడు యకారమునకు తకార మాదేశమగును: చేయి, చేతులు; దాయి, దాతులు; నూయి, నూతులు; పీయి, పీతులు; నేయి, నేతులు.

(ii) కొన్ని - యి వర్ణాంతశబ్దముల తుది యి వర్ణము బహువచన మున లోపించును: వ్రాయి, వ్రాలు; రేయి, రేలు; ఱాయి, ఱాలు; ప్రాయి, ప్రాలు; 'ఱాయి' కి 'ఱాళ్లు' అనియు బహువచనరూపము వ్యవహారమునఁ గలదు.

(iii) కొన్ని - యి వర్ణాంతశబ్దముల బహువచనరూపములను నిర్ణయించుట కష్టము: కూయి, మెయి, కుయి, దోయి, బాయి, రోయి, ప్రాయి, రొయి, నుయి, గొయి.

(iv) 'వాయి' కి బహువచనము 'వాతులు'; కాని, ఉప్పలవాయి, కరవాయి, అరవాయి, దళవాయి మొదలగు పదములకు బహువచనము నిర్ణయింప నాధారములు లేవు. అమ్మాయి, అబ్బాయి, శబ్దములకు అమ్మాయిలు, అబ్బాయిలు, అని వ్యవహారమున బహువచన రూపములు వినఁబడుచున్నవి.

(v) 'పాయి' కి 'పాలు' అనియు, 'కయి' కి 'కేలు' అనియు బహువచన రూపము లగునేమో. 'పాలు' బాగున్నవి, రుచిగానున్నవి, అని బహువచనము నందే యుపయోగింతుము. పయశ్శబ్ద భవమగు 'పాయి' యిపుడు పిల్లల విషయమునసే యుపయోగింపఁబడుచున్నది. "కొడుకుఁ, బాయని యక్కఁనఁబట్టి పాలిండ్లన్ నొత్తి" (హరిశ్చ. భా. II.).

'కేలు' ఏకవచనమునందును బహువచనమునందును గూడ గ్రంథములం దుపయోగింపఁబడినట్లు తోఁచుచున్నది; కాని, యిదమిత్థ మని నిర్ణయింపవీలు లేకున్నది. "వడి నొడు గఱచి వలకేల్ నిడుచన గనయమునఁ బెనఁచి (భార. ఆది. VII. 175.) ఇందు నన్నయ 'కేలు' శబ్దము నేకవచనమున నుపయోగించినాఁడు. "అని కేలు మొగిచి మ్రొక్కిన" (ఆది. V. 20); "కొందఱు మొగిన కేలుమొగిచి మ్రొక్కిరి" (ఆర. II. 12) లో దానిని బహువచనమున వాడినాఁడు. ఆర. V. 277లో, 'ఇరుకేల' అనియున్నది; ఇచట నిది బహువచనమో యేకవచనమో తెలియదు. ఇరు, ఇను, మూ, నలు, అనువానిపైఁ జేరిన పదము లేకవచనమునందే సాధారణముగఁ గాన్పించుచున్నవి. ఇరుచే

యునెత్తి (భార. మౌ. I. 151); ఇరుదెఱంగు (ఉద్యో. IV. 168; V. అను. 14f, 181; అశ్వ. II. III; మౌ. I. 54, 58); ఇరుపీనుఁగు (భీష్మ. II. 209; ఇరుప్రొద్దు (శాంతి. IV. 368; అను. V. 8; అశ్వ. II. 168); ఇరుమేను (భీష్మ. I. 251); ఇరుమూఁడు (భీష్మ. I. 273); ఇరుపఱియ (కర్ణ. I. 94; సౌ. I. 192); ఇరువాఁగు (నిర్వ. V. 73; విరా. III. 170; భీష్మ. II. 42; 290, 395; III. 208, 315; ద్రోణ. I. 271; V. 278; కర్ణ. I. 69); ఇనుమడి (విరా. II. 45; అను. IV. 419); ఇనుమాటు (భాగ. II. 227); ఇనుమాఱు (కర్ణ. III. 317); ముత్తునియ (భీష్మ. II. 53, 79; ద్రోణ. IV. 27); నలుగడ (ద్రోణ. III. 62; కర్ణ. I. 5; శాంతి. V. 440; అను. I. 287); నలుమడి (ద్రోణ. II. 213); కాని, ఇరుకేలంకుల (ద్రోణ. V. 142, ఇది వచనమున నున్నది; 'కెలనక్' అనినను తప్పు లేదు); ఇరుతెఱఁగుల సైనికులకు (ద్రోణ. I. 135, దీనిని 'ఇరుతెఱఁగుఁ సైనికులకు' అని సవరింప వీలున్నది); ఇరువంకలక్ (ఉద్యో. III. 253, ఇది వచనమున నున్నది; 'ఇరువంకక్' అని యుండినేమో); నలుదిక్కులక్ (ద్రోణ. II. 79; దిక్కునక్' అని యుండవచ్చును); నల్దిక్కుల మన్నీలు (శల్య. I. 9; 'దిక్కున' అని యుండవచ్చును);—ఇట్లున్నను విరాటపర్వము III. 198లో 'ఇరువాఁగులు' అని 'లు'వర్ణము ప్రాసస్థానమం దున్నది. ఇందువలన ఇరు, మూ, నలు,లవై జేరు పద మేకవచనమం దయినను బహువచనమం దయినను నుండవచ్చు నని తేలుచున్నది. కావున 'ఇరుకేలక్' అనుచోట 'కేలు' ఏకవచనరూపమో, బహువచనరూపమో నిర్ణయించుట కష్టము. 'కేలు' ఏకవచనరూప మైనచో దానికి 'కేళ్లు' అనుబహువచనరూప ముండవలెను. కాని, యది గ్రంథములందు కానరాదు. 'కయి'కి 'కేలు' బహువచనరూపము కానిచో దానికి బహువచనరూప మేమై యుండును? కయి, కేలు, అను రెండును నేఁడు వ్యవహారభ్రష్టములు గావున నీ విషయమై యేమి చెప్పుటకును వీలులే కున్నది.

రి-వర్ణాంతపదములపై బహువచన లువర్ణము పరమగునపుడు సాధారణముగ 'రి' మీఁది యిత్వమున కుత్వము వచ్చును. ఈ యుకారము లోపించుచుండును.

అరి, అరులు; అల్లరి (-రులు); ఉదిరి (-రులు); ఉరి (-రులు) ఊపిరి (-రులు); ఎడారి (-రులు); తిరి (-రులు); విరి (-రులు); సరి (-రులు) మొదలయినవి. వీని యన్నిటియందును '-రులు', '-ర్లు' గ, మాఱును. ఈ 'ర్లు' 'ళ్లు' గ మాఱదు.

'వరి' శబ్దమునకు 'వడ్లు' అనునది బహువచనరూపము.

'సీవిరి' శబ్దమున కర్థ మేమో తెలియదు. "తెల్లసీవిరులును వెల్లనిగొడుగునై, యల్లవాఁడె పాండవాగ్రజుండు" (భార. కర్ణ. I. 190) దీనికి "తెల్లనైన సిడము, తెల్లనిగొడుగునై" అని పాఠాంతరము గలదు "కడలుకొనఁ జుట్టు పట్టెడు గొడుగు లెవ్వి, యెసక మెసగంగ సీవిరు లేలపట్టరు" (శల్య. II. 402.) ఇందు ముద్రితపాఠమున 'సీవురులు' అని యున్నది. దీనికి సంస్కృత భారతమున "క్వ తే తదమలం ఛత్రం వ్యజనం క్వ చ పార్థివ" అని యున్నది. దీనిని బట్టి శ. ర-కారుఁడు 'సీవిరి' కి 'ఆలవట్టము' అని యర్థము వ్రాసెను. ఉద్యోగపర్వము IV. 123లో "ఉచితగతిఁ జేరి వంది, ప్రచయము గీర్తింప నెక్కి రథమం దొనరన్, ఖచియించిన వజ్రంబుల, రుచులను బొలుపారు సీవిరులు బెరయంగన్"అని యున్నది. ఇందు 'బెరయంగన్' అనఁగా నర్థమేమి? 'వ్యాపింపన్' అని యర్థము చెప్పవచ్చునా? అయిన 'సీవిరులు=ఆలవట్టములు' వ్యాపించుట యేమి? ఇచట 'సీవిరులు' అనుటకు 'నాసిగులు' అను పాఠాంతర మున్నది. కాని, 'నాసిరి(?)' శబ్దరత్నాకరమున లేదు. 'నాసిరి' కర్థ మేమి? 'సీవిరి' యేకవచనరూప మగునా? లేక నిత్యబహువచనమా? లేదా,'సీవిరులు' మరులు, అరులు, మొదలగువానివలె నేకవచనరూపమా? 'సీవిరి' 'సీవురు' అనువానిలో నేది సరియైనరూపము? 'సీవిరి' యేకవచనమైనచో బహువచన మున దాని యుపోత్త మేత్వమున కుత్వము కలిగినదా?

రు-వర్ణాంతశబ్దములపై బహువచన లువర్ణము చేరునప్పుడు 'రు'మీఁది యుత్వము లోపించును. చాలపదములలో నీ 'ర్లు' 'ళ్లు'గా మాఱును. ఈ 'ళ్లు' 'ళులు'గా గ్రంథములలో శిథిలమైకూడఁ గాన్పించుచున్నది. వ్యవహారమున '-ళులు' రూపము లుండవు. -ఎదురు, ఎదురులు, ఎదుర్లు, ఎదుళ్లు(భార. ఉద్యో. III. 228); నీరు, (నీరులు?), (నీర్లు?), నీళ్లు (భార. ఆది. IV. 128; V. 18; VI. 173, 179, 219; ఆర. I. ఆర. 6; XI. 87); కన్నీళ్లు (భార. ఆది. VII. 268; VI. 259); నీళులు (భార. ఆది. IV. 86; V. 259; ఉద్యో. II. 125; భీష్మ. III. 156; ద్రోణ. III. 160, 161; శాంతి. IV. 413); కన్నీళులు ద్రోణ. IV. 333; ఆశ్ర. I. 164); ఎసరు, ఎసరులు (భార. ఉద్యో. IV. 116); ఎసర్లు (?), ఎసళ్లు; కుదురు, కుదురులు, కుదుర్లు, కుదుళ్లు (భాగ. VIII. 55); పేరు, పేరులు, పేర్లు, పేళ్లు, పేళులు, (భార. శాంతి. V. 626, VI. 436; అశ్వ. II. 156); ఊరు, ఊరులు, ఊర్లు, ఊళ్లు, ఊళులు (భార. ఆది. V. 267; విరా. III. 119; ఉద్యో. II. 219; శాంతి. II. 386; ఆశ్ర. I. 7, 102); తుమురు, తుమురులు (తుత్తుమురులు, భార. భీష్మ. I. 267); తుముర్లు, తుముళ్లు (భార. ద్రోణ. I. 341; నోరు, నోరులు, నోర్లు, నోళ్లు (భార. ద్రో. II. 87); వేరు, వేరులు, వేర్లు, వేళ్లు (భార. ఆది. II. 140; సౌ. I. 16);

గోరు, గోరులు, గోర్లు, గోళ్లు (భార. విరా. I. 148; సౌ. I. 153); చిగురు, చిగురులు (భార. విరా. II. 67); చిగుర్లు, చిగుళ్లు, చిగుళులు (భార. విరా. V. 402); నగరు, నగరులు, నగర్లు, నగళ్లు (భార. ఉద్యో. III. 153); నగళులు (భార. విరా. I. 130); ఏరు, ఏరులు, ఏర్లు, ఏళ్లు; కరుదు, కరుదులు (-ర్లు, -ళ్లు); చీఁపురు (-లు, రులు, -ర్లు -ళ్లు); నల్లేరు (లు, - రులు, - ర్లు, - ళ్లు); నుదురు (-లు, -రులు, -ర్లు, -ళ్లు, -); వెదురు (-లు-రులు, -ర్లు, -ళ్లు.) అంబరు, అవురు, అకరు, అగురు, అనరు, అంబరు, అలరు, అవురు, ఉల్లారు, ఎలరు, ఓరు, కనరు, కనురు, కారు, కిసరు, కోరు, కౌరు, గండారు, గగు (గ్గు) రు, గదురు, గన్నె (న్నే) రు, గరు, గలిజె (జే)రు, గుబు (ము) రు, గురు, గొవరు, గౌరు, చమురు, చౌరు, జిగురు, డొగరు, తలిరు, తేరు, తైరు, తొగరు, తోట్రు, నెత్తురు, నెత్తురులు (విరా. I. 148); నౌరు, పీరు, పైరు, మేరు, మోరు, సారు, సోరు, సౌరు, అను పదముల బహువచనరూపములు - 'ళ్లు' తో, అంతము కావు.

ఱు-వర్ణాంతశబ్దములలో 'ఏఱు' అను దానికిమాత్రము 'ఏఱులు' (భార. శాంతి. III. 280); సెలయేఱులు (భార. భీష్మ. II. 240; భాగ. VI. 221), ఏళ్లు, ఏళ్లు, అను బహువచనరూపములు గలుగును. తక్కినవానికి లువర్ణము చేరును; 'ఱులు' - 'ళ్లు'గ మాఱదు.

ల-వర్ణాంత శబ్దములలో 'నెల' కు బహువచనరూపమగు 'నెలలు' మాత్రము 'నెల్లు' అని యగును. ఉదాహరణము లదంతశబ్దముల బహువచన రూపములలో నీయఁబడినవి.

ళి-వర్ణాంతపదముల బహువచనమున లు వర్ణము చేరి పదాంత మందలి యిత్వమున కుత్వము కలుగును; ఒకప్పుడు పదము నుపోత్త మేత్వమున కును నుత్వము కలుగును. ఇట్లేర్పడిన - 'లులు' 'ళ్లు' గ మాఱుటయు, '-ళ్లు' '-ళులు' గా విడుటయుఁగూడఁ గలుగుచుండును: 'వేనలి' కి బహువచనరూపమగు 'వేనలులు' (భార. స్త్రీ. I. 98) అనుదానియందు తప్ప సాధారణముగ '-లులు' తోడి బహువచనరూపము లరుదనియే చెప్పవచ్చును. '-ళులు' తోడిరూపములు కేవల గ్రాంథికములు; పద్యగణాది సౌకర్యముకొఱకు వానిని కవులుకల్పించి యుందురు.

ల-వర్ణాంత శబ్దములలో 'నెల' కు 'నెలలు, నెల్లు' అను రెండు బహువచనరూపము కాన్పించు చున్నవి. ఇట్లే, 'కుచ్చె'లకు కుచ్చెలలు, కుచ్చెళ్లు' అను బహువచనరూపము లున్నవి. వ్యవహారమున 'ఒడిసెల, ఒడిసెళ్లు; కల, కల్లు; గె(గొ) ల, గె(గొ)ల్లు; గోల, గోల్లు; తల, తల్లు; తొల, తొల్లు; దూల, దూల్లు; నేల, నేల్లు, మూల, మూల్లు; వల, వల్లు; వెన్నెల, వెన్నెళ్లు; వెల,

వెల్లు; చీల, చీల్లు' అను బహువచనరూపములు వినఁబడుచున్నవి గాని వానికి గ్రంథములందు ప్రయోగములు కానరావు. 'తొక్కిల, తొట్టిల, లకు తొక్కిల్లు, తొట్టిల్లు' అని వ్యవహారమున బహువచనము కలదు; గ్రంథముల లోను నుండునేమో. "అడ్డాళ్లలో నున్నప్పుడే బిడ్డలు" అను నానుడిలో 'అడ్డాళ్లు' అనునది నిత్యబహువచనముగా నున్నది; దీని కేకవచనరూపము 'అడ్డాల' అని యుండునా? లేక 'అడ్డములు = అడ్డాలుఅని చెప్పి, అడ్డాలు అను బహువచనరూపమునపై మరల బహువచన లు-నర్ణము చేరిన దని చెప్ప వలెనా?

లి-నర్ణాంత శబ్దములలోఁ గొన్నిటిపై బహువచన లు వర్ణము చేరునప్పుడు 'లి' 'లు' గా మాత్రము మాఱును: వేనలి, వేనలులు (భార. స్త్రీ. I. 98); ఇలి, ఇలులు; (ఉగ్మలి, ఉగ్మలులు); ఉలి, ఉలులు; ఓకలి, ఓకలులు; కడలి, కడలులు; కరువలి, కరువలులు, కలి, కలులు; కూలి, కూలులు; కొలి, కొలులు (తొలులుఁ గొలులు-ఉ. హరి. V.); గాలి, గాలులు; గిలి, గిలులు; చీలి, చీలులు; చెలి, చెలులు; చూలి, చూలులు (-ళ్లు?); జాబిలి, జాబిలులు (-ళ్లు?)జాలి, జాలులు; జోలి; జోలులు, తాలి, తాలులు; (తొయ్యలి, తొయ్యలులు - కళా. III. 255); తొలి, తొలులు (తొలులుఁ గొలులు- ఉ. హరి. V.); దాలి, దాలులు; నాలి, నాలులు (కూలినాలులు); నులి, నులులు; పులి, పులులు; పొలి, పొలులు; బలి, బలులు; మెలి, మెలులు; లాలి, లాలులు; వలి, వలులు; గుబ్బలి, గుబ్బలులు; జిలిబిలి, జిలిబిలులు; మొద లయినవి. వ్యవహారమున బహువచన లువర్ణమునకుఁ బూర్వమం దున్న యత్వమునకు లోపము వినఁబడుచున్నది. కూల్లు, నాల్లు, పుల్లు, మొద.

కొన్ని లి-వర్ణాంత శబ్దములపై బహువచన లువర్ణము చేరునప్పుడు లి వర్ణమునకు బిందుపూర్వక డకార మాదేశ మయి -ండ్లు తోడి బహువచన రూపము లేర్పడును. ఈ -ండ్లు, -ళ్లుగ మాఱి శాసనములందు కాన్పించు చున్నది. గ్రంథములందును వ్యవహారమునందును నదియే 'ళ్లు' గ నిరను స్వారమై కానవచ్చుచున్నది. ఇట్టివానిలోఁ గొన్నిటికి -ండ్లు తోడి రూపము లకు గ్రంథములందును వ్యవహారమునందును ప్రయోగములు గానరా కున్నవి. కాఁగిండ్లు (మను. II. 54) అను ప్రయోగ మున్నది గాని యది '-ండ్లు తోడి రూపమును స్థిరపఱుపఁ జాలదు. కొన్నిటికి -లులుతోడి రూపములు కానరావు. గ్రంథములందు -లులు, -ళులు తోడి బహువచనరూపములు గాన్పించినను నవి కృత్రిమములును, గణాదులకొఱ కేర్పడినవియును నని తోఁచుచున్నది. ఉదా. ఎరగలి, ఎరగళ్లు (భార. కర్ణ. II. 227); చెక్కిలి, చెక్కిళ్లు; వాకిలి, వాకిళ్లు (భార. ఆర. VII. 107; శాంతి. II. 383); వేవిలి

(ఏకవచనరూప మున్నదా?), వేవిళ్లు; కప్పలి, కప్పళ్లు; తొంగిలి, తొంగిళ్లు (-డ్లు); ఎక్కిలి, ఎక్కిళ్లు; ఓకిలి, ఓకిళ్లు; అంకిలి, అంకిళ్లు; అంగిలి, అంగిళ్లు; ఆఁకలి, ఆఁకళ్లు; (అట్టాఁకలి - దీనికి బహువచనము లేదు); దోసి (-యి) లి, దోసి, (-యి) ళ్లు; పొంగిలి, పొంగిళ్లు; పింపిలి, పింపిళ్లు; ఎంగిలి, ఎంగిళ్లు; ముంగిలి, ముంగిళ్లు; కమికిలి, కమికిళ్లు; పుడిసిలి, పుడిసిళ్లు; పిడికిలి, పిడికిళ్లు; పుక్కిలి, పుక్కిళ్లు; లొడితిలి, లొడితిళ్లు; గుప్పిలి, గుప్పిళ్లు; గుక్కిలి, గుక్కిళ్లు; నాఁగలి, నాఁగళ్లు; నెమిలి, నెమిళ్లు; సందిలి, సందిళ్లు; పట్టిలి, పట్టిళ్లు; ('పట్టెళ్లు' అని వ్యవహారరూపము); పొంగలి, పొంగళ్లు; పొక్కిలి, పొక్కిళ్లు; పొక్కలి, పొక్కళ్లు; పొదిగిలి, పొదిగిళ్లు; బచ్చలి, బచ్చళ్లు; మించిలి, మించిళ్లు; బొణలి, బొణళ్లు; ముదుసలి, ముదుసళ్లు; (మను. IV. 36);—పై లి-వర్ణాంత శబ్దములకు - డ్లు తోడి బహువచనరూపములు కానరావు. 'మంగలి' కి 'మంగడ్లు' (ద. ఇం. శా. VI. 250) అను బహువచనరూపము కానవచ్చుచున్నది. ఇట్లే, 'చాకలి', 'చాకడ్లు'. 'కంసాలి' అను వానికి 'కంసాడ్లు' అని బహువచనరూపములు కలుగునా? 'మొగలి' కిని 'మొగడ్లు' అను బహువచనరూపము కలదు. (ద. ఇం. శా. VI. 628. మొగడ్ల చెఱువు.) 'చిమ్మిలి' కి బహువచనరూపము 'చిమ్మిళ్లు' అగునా? 'పిప్పలి' తత్సమపద మయినను దానికి 'పిప్పళ్లు' అను బహువచనరూపము గలదు.

ఎంగిళులు (భార. కర్ణ. II. 54); వాకిళులు (భార. శాంతి. IV. 97)-ఇట్టి రూపములు పద్యగణములు సరిపోవుటకుఁ గవులు చేసిన శిథిలరూపములు.

పూర్వకాలపు శాసనములలో 'ఎంగిడ్లు' మొదలగు '-డ్లు' తోడి బహువచనరూపములు కాన్పించుచున్నవి. లి-వర్ణాంత శబ్దములు తొలుత డి-వర్ణాంతములుగ నుండెడి వేమో. లేదా, '-ళ్లు' లోని తొలి 'ళ' కారము డకారముగ మాఱి యైన నుండవచ్చును.

తిరుగలి, గొడ్డలి, కొడవలి, గుద్దలి, కాఁగిలి (కాఁగిండ్లు, మను. II. 54); కాఁగిళ్లు; వీనికి -ండ్లు, -ళ్లు ల తోడి రెండేసి బహువచనరూపములు గలవు.

ఆలి, ఆవిలి, ఇక్కిలి, ఇరివిలి, ఒంపిలి, ఒడిపిలి, ముచ్చిలి, చలి, జంగిలి, చెంగలి, కుఱఁగలి, ముంగలి, వెనుకలి, పింగలి, చిందిలి, ఒంజిలి, ఒంటిలి, అరగలి, కొడి(-ణి)దిలి, గబ్బిలి, జమిలి, గుమి(-బి)లి, ఆర్మిలి, ఎక్కిలి, జిగిలి, దూఁకలి, నలి, అట్టాఁకలి, నేలి, జుట్టిలి, బడిలి, నర్మిలి, తనకలి, నెంజిలి, పక్కిలి, పికిలి, పిక్కిలి, మూగిలి, వింజిలి, అను పదములకు బహువచనరూపము లున్నట్లు కానరాదు.

'పెండ్లి' శబ్దమునకు బహువచన లు-వర్ణము చేరునపుడు లి-వర్ణము లోపింపదు: పెండ్లిండ్లు (పేర్వేర బొమ్మల పెండ్లిండ్లు సేయుచు - భాగ. X ద. ఇం. శా. IV. 803). పెండ్లిండ్లకు. వ్యవహారమునను గ్రంథములందును నిందలి రెండు -ండ్లును- ళ్లుగ మాఱును. పెళ్లిళ్లు. పెండ్లిశబ్దమువంటివే యగు గొండ్లి, తొండ్లి, బొండ్లి, అనువానికి బహువచనరూపము లెట్లుండునో తెలియదు. ద. ఇం. శా. IV. 784 లో 'పెణ్ణిండ్లు' అని యున్నది.

'జమలి ముక్కాలి' శబ్దమునకు 'జమలి ముక్కాళ్లు, జమలి ముక్కాలులు' అను బహువచనరూపములు కలుగునేమో తెలియదు. 'చెక్కాలి' కి 'చెక్కా' అను రూపాంతరము గలదు; దాని బహువచనరూపము 'చెక్కాలు' అగును. 'ప్రబ్బలికి బహువచనరూపము 'ప్రబ్బళ్లు' అని యగునేమో తెలియదు; శబ్దరత్నాకరమున 'ప్రబ్బలి' శబ్దముక్రింద 'ప్రబ్బలార!' అను నుదాహరణ మున్నది; 'ప్రబ్బ' అను నేకవచనరూపమునకు గ్రంథములందు ప్రయోగము కానరాదు.

'గొబ్బిళ్లు' అను బహువచనరూపమున కేకవచనమున 'గొబ్బిలి' అని యుండునా? 'గొబ్బి' అని వ్యవహారమున నున్నది. 'గొబ్బి' కే 'గొబ్బిళ్లు' బహువచనరూపమా? 'గొబ్బి'కి బహువచనము'గొబ్బులు'కావలెను; దానిపై మఱియొక బహువచన లు-వర్ణము చేరినచో 'గొబ్బులులు' అని యగును. 'లులు' 'ళ్లు' గా మాఱినచో 'గొబ్బుళ్లు' అగును గాని 'గొబ్బిళ్లు' అని కాదు. కావున 'గొబ్బి' కి రూపాంతరము 'గొబ్బిలి' అని యుండవలెను. అది భాష నుండి లోపించి దాని బహువచనరూప మగు 'గొబ్బిళ్లు' మాత్రము నిలిచిన దని చెప్పవలెను.

లు-వర్ణాంతశబ్దములకు బహువచన లు వర్ణము పరమగునపుడు 'లులు' 'ళ్లు' గా మాఱును: ఒడలు, ఒడళ్లు (భార. ద్రో. V. 286; కర్ణ. V. 213); కాలు, కాళ్లు (భార. ఆది. V. 18, 224; VI. 289; ద్రో. II. 292; విరా. I. 228. II. 17; 250; అను. I. 232); తెవులు, తెవుళ్లు (భార. అను. V. 429); పగలు, పగళ్లు (భాగ. II. 16); పాలు, పాళ్లు = భాగములు (భార. ఆది. VII. 221; శాంతి. V. 46); మొగిలు, మొగిళ్లు (భార. ద్రో. I. 361); మొదలు, మొదళ్లు (భాగ. III. 638); - ఇల్లు, కీలు, కీళ్లు; తాఁబేలు, తాఁబేళ్లు; తేలు, తేళ్లు; తోలు, తోళ్లు; నూలు, నూళ్లు; దిగులు, దిగుళ్లు(?); పగులు, పగుళ్లు; పొటె (-ట్టె) లు, పొటె (ట్టె) ళ్లు; బదులు, బదుళ్లు; ఓలు, ఓళ్లు; సవాలు (హిం.), సవాళ్లు; రూలు (ఇంగ్లీషు), రూళ్లు; సీలు (ఇంగ్లీషు), సీళ్లు; కోలు అంతమందు గల పదములు 'కోళ్లు' అని

బహువచనమం దగును (ఎదురుకోలు, ఎదురుకోళ్లు; మొద.); కడలు, కడళ్లు; కుండేలు, కుండేళ్లు; క్రోలు, క్రోళ్లు; గన్గోలు, గన్గోళ్లు; చాలు, చాళ్లు; చూలు, చూళ్లు; మేలు, మేళ్లు; వీలు, వీళ్లు; మొదలయినవి.

గ్రంథములలో '-ళ్లు' 'ళులు' గ మాఱుట గానవచ్చుచున్నది. ఇది కేవలము గణాది సౌకర్యముకొఱకయి యుండవచ్చును. ముద్రిత గ్రంథములలో 'ళ్లు' పై మఱల బహువచన - లువర్ణము చేరుట గాననచ్చుచున్నను నట్టి ప్రయోగములు వ్యవహారమున నెన్నడయిన నుండెనా యని సందేహింపవలసి యున్నది: ఉదా. ఒడళులు (భార. విరా. III. 167; శల్య. I. 105); కాళులు (భార. శల్య. I. 104; శాంతి. IV 182; భీష్మ. II. 211; విరా. III. 8); చూలు, చూళ్లు, చూళులు (పద్మపు. XI. 81); తోడేళులు (భార. శాంతి. III. 423); పాళులు (భార. అర. IV. 286); మొగిళులు (భార. ద్రో. I. 132. II. 44; భీష్మ. II. 216; అను. IV. 113); వ్రేళులు (భార. విరా. I. 148,) మొదలయినవి; కాళ్లులు (భార. విరా. I. 78); పాళ్లులు (భార. అను. II. 237).

'-లులు' తోడిరూపములును కవికల్పితములే యని తోఁచుచున్నది. మేలులు (భార. శాంతి. IV. 171); మొదలయినవి.

'వాలు' శబ్దమునకు 'హాలులు' అనియే బహువచనరూప మయినట్లు తోఁచుచున్నది. 'వాళ్లు' అను రూపము లేదేమో. ఇట్లే, కరవాలు, కొంగవాలు (కుక్కల నొంపఁ జూచి మఱి కొందఱు గొన్నిటిఁ గొంగవాలులఁ బక్కలు సించినన్ - యయాతి.); కొసవాలు, మొదలయినవి. 'నటవాలు' (= అశ్వగతి విశేషము) అను పదమునకు 'నటవాళ్లు' అని బహువచనరూపము కలుగునా? ఇట్లే, సేలు, మొదలగువానికిని బహువచనరూపములు తెలియవు.

'కాళ్లు' అను రూపము గ్రామ్యమని యప్పకవి యన్నదాని కర్థమేమో తెలియదు. అది యనౌచిత్య గ్రామ్య మని యాతని యభిప్రాయమై యుండవచ్చును. అర్థమునందు గాని, బహువచనరూపమందు గాని యాతఁడు దానికి గ్రామ్యత్వము నూహించి యుండఁడు. భారతకవులేమి తరువాతి వా రేమి 'కాళ్ల' కనౌచిత్య గ్రామ్యత్వము నూహించి యుండలేదు.

'వ్రేళ్లులు' అను కాశీఖండము IV. 121 వ పద్యములోని రూపము వ్రేళులు' అని యుండవలెను.

'-ల్లు' అంతమందు గల కొన్నిశబ్దములకు బహువచన లు-వర్ణము పర మగునపుడు '-ల్లులు' '-ండ్లు' గ మాఱును. '-ండ్లు' అనునది '-ంళ్లు', '-ళ్లు' గఁ గూడ మాఱును. '-ండ్లు ను '-ండులు' గ శిథిలము చేసి కవులు గణ

సౌకర్యముకొఱకు వాడుకొందురు: పొదరిల్లు, పొదరిండ్లు (భాగ. VIII. 30); పల్లు, పండ్లు (భార. అను. I. 147); ఇల్లు, ఇండులు (భార. మహాప్ర. I. 11); విల్లు, విండ్లు (భార. దోగ్ధ. III. 83); విండులు (భార. విరా. I. 172; దోగ్ధ. I. 291); పాలిండ్లు (భార. విరా. IV. 26), దీని కేకవచనరూప మగు 'పాలిల్లు' అనుదానికి ప్రయోగము లేదు; అది వ్యవహారమునను లేదు; కల్లు, కండ్లు; వడగల్లు, వడగండ్లు, మొద; ముల్లు, ముండ్లు; ఇండ్లులు (నిర్వ. VI. 39) అను ప్రయోగ మచ్చుప్రతులలో నున్నది; అది 'ఇండులు' అని యుండన లెనేమో.

చెల్లు, చొల్లు, జ(ద)ల్లు, జొల్లు, పిల్లు, పుల్లు, పెల్లు, పొల్లు, మల్లు, తెల్లు లకు బహువచనమున -ండ్లు తోడి రూపములు గలుగవు. వానిపై బహువచన లు-వర్ణమువాత్రము చేరును: జల్లులు, మొదలయినవి. 'ఇల్లు' అను పదమునకు 'ఇల్లులు' అను బహువచనరూప మొకచోటఁ గానంబడుచున్నది. గోకులమిల్లులు.

వు - వర్ణాంత శబ్దములలో 'చెయువు' అనుదాని బహువచన లకార మునకువాత్ర మలఘురేఫము విభాష నగు నని చిన్నయసూరి చెప్పెను. చెయ్వులు (భార. భీష్మ. III. 350); ఎలర్చుఁ జెయ్వులఁ జిత్తజుకేళిఁ దేలె (భార. ఉద్యో. II.); చెయ్వులు (భాగ. VI. 519); .. అు వర్ణముతోడి బహువచనరూప మర్వాచీనమై యుండును. 'కాయ్వు, తెలివు, ఉలివు' మొదలగువానిపై బహువచనమున నలఘురేఫము రాదు. కాయ్వులు (భార. ఉద్యో. II. 109).

బహువచనము పరమగునపు డావు ప్రభృతుల తుదియచ్చురంబునకు లోపంబు విభాష నగునిన చిన్నయసూరి. ఆవులు, ఆలు; జాములు, జాలు; చుట్ట ములు, చుట్టలు; మీసములు, మీసలు; అను నుదాహరణముల నిచ్చెను. 'ఆవు'నకుఁ బూర్వరూపము కన్నడమున 'ఆ' అని యున్నది. 'ఆ' అను నేక వచనరూపము తెనుఁగున లేకున్నను దాని బహువచనరూప మగు 'ఆలు' మాత్రము తెనుఁగున నిలిచినది. 'ఆలు'(భార. ఉద్యో. I. 254.) 'ఆలు' అను బహువచనరూపము నేటి వ్యవహారమున వ్యక్తముగ లేకున్నను 'ఆలమంద, ఆలకాపరి' మొదలగు సమాసములందు నిలిచి యున్నది. 'ఆవు' శబ్దమునకు బహువచనరూపము 'ఆవులు' అగును. 'ఆవు' శబ్దమువంటి రూపమునే కలిగిన చావు, తావు, నోవు, ప్రేవు, ప్రోవు, మావు, మోవు, లావు, అను పద ములపై లువర్ణము చేరునప్పుడు దాని తుది వు - వర్ణమునకు లోపము గలు గదు. 'పూవు' శబ్దమునకు పూవులు, పూలు అను రెండు బహువచన రూప ములున్నవి. వీనిలో 'పూలు' ప్రాచీనరూపము; కన్నడమున నేకవచనమున

'పూ' అని యుండును. 'పూ' అని యేకవచనమునఁ దెనుఁగునను ప్రాచీన కవిప్రయోగముకలదు. 'నూవు' శబ్దమునకు 'నూలు' అను బహువచన రూపమున్న దేమో చెప్పలేము. 'నూలుండ, నూలపిండి' అని వ్యవహారమున వినఁబడుచున్నది.

మీసము, చుట్టము, మొదలగు వానిని జిన్నయసూరి యీవుప్రభృతులలోఁ జేర్చుట విచార్యము. 'ఆవు' పదమునకును వానికిని రూపమునఁ బోలికలేదు. మీసములు, మీసాలు, మీసలు; చుట్టనులు, చుట్టాలు, చుట్టలు, అని యీరూపముల నిష్పత్తియగుచున్నది. 'ఆలు' కు అట్లు చెప్పవీలువేదు. ముగణాంత శబ్దముల బహువచనమున ముగణము లోపించి తత్పూర్వమందున్న యత్తునకు దీర్ఘము కలుగునట్లే వు వర్ణాంతమగు 'మొదవు' శబ్దములోని తుది వువర్ణము లోపించి, తత్పూర్వమగు నత్తునకు దీర్ఘముకలిగి 'మోదాలు' అను బహువచనరూప మేర్పడుటకు శాసనములం దనేక ప్రయోగములు గలవు. 'మోదాలు' నకు 'మోదలు' అనియు రూపాంతరము గలదు. మోఁబాలు (ద. ఇం. శా. IV. 715, 718, 721, 725, 727, 729, 730, 732. 735, 742, 743, 746, మొద.), మోదలు (ద. ఇం. శా. IV. 724, 733, 766, 1048, 1110 మొద).

నిత్యైకవచనములు.

1. కొన్ని శబ్దముల తుది ద్విత్వాల్లున నొకటి లోపింపఁగా మిగిలిన యేకవచన రూపమువై బహువచన లువర్ణము చేరదు: అన్న, అన; అప్ప, అప; అమ్మ, అమ; అక్క, అక; ముక్క, ముకు; చిట్టి, చిటి; పొట్టి, పొటి; లొట్ట, లొట; రెడ్డి, రెడి; రడ్డి, రడి; పెద్ద, పెద; చిన్న, చిన; పిన్న, పిన; పొన్న, పొన; సన్నె, సనె; కుమ్మి, కుమి; దుమ్ము, దుము; కొఱ్ఱు, కొఱు; గొఱ్ఱె, గొఱె; జెఱ్ఱి, జెఱి; తొఱ్ఱు, తొఱు; పొట్ట, పొట; కఱ్ఱి, కఱి; మొఱ్ఱి, మొఱి; తల్లి, తలి; పల్లు, పలు; పుల్ల, పుల; ఇల్లు, ఇలు; పుల్లు, పులు; విల్లు, విలు; పువ్వు, పువు; మువ్వ, మువ; కుళ్ళా, కుళా; మొదలగువానికి అనలు, అపలు, మొదలగు బహువచన రూపములుండవు.

కాని, కొన్నిటి కిట్టియెడల బహువచనమున లువర్ణము చేరుటయుఁ గలదు:—

నిప్పట్టు, నిప్పటు, నిప్పటులు; లొట్టిపిట్ట, లొట్టిపిట, లొట్టిపిట్టలు; బిడ్డ, బిడ, బిడలు; తాయెత్తు, తాయెతు, తాయెతులు; రావుత్తు, రావుతు, రావుతులు; కన్ను, కను, కనులు; బసవన్న, బసవన, బసవనలు; కొమ్మ, కొమ,

కొమలు; నాగవల్లి, నాగవలి, నాగవలులు; జాబిల్లి, జాబిలి, జాబిలులు; కువ్వ, కువ, కువలు; నువ్వు, నువు, నువులు, దిననున్, దినను, దిననులు మొదలయినవి.

2. అక్కడ మొదలగు సమస్త పదములకు బహువచన ప్రత్యయము చేరదు: అక్కడ, ఇక్కడ, ఎక్కడ; అచ్చట, ఇచ్చట, ఎచ్చట; అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు; ఆవల, ఈవల, ఏవల; ఆనాఁడు, ఈనాఁడు, ఏనాఁడు; మొదలయినవి. అక్కడ, ఇక్కడ, ఎక్కడ అను పదములందు 'కడ' కు ప్రాధాన్యము వివక్షించునపుడు సప్తమీ విభక్తియందు బహువచనమున లువర్ణము చేరును: అక్కడలన్, ఇక్కడలన్, ఎక్కడలన్.

3. సస్యవాచక శబ్దము లెల్లప్పుడు నేకవచనమునందే ప్రయోగింపఁబడును: కంది, పెసర, మినుము, వరి, ఆరుగ, చోడి, సెనగ, మొదలయినవి.

4. కొన్ని తీఁగల పేళ్లును నేకవచనమునందే ప్రయోగింపఁబడును: బీర, కాకర, గుమ్మడి, బచ్చలి, దొండ మొదలయినవి.

5. కొన్ని సంభార వాచకపదములు నిత్యైక వచనములు: నూనె, ఆముదము, ఉప్పు, చింతపండు, ఇంగువ, పసుపు మొదలయినవి. ఇట్లే, "అగరు కేసరి కదంబ మంబరు పునుంగు జవ్వాది హరిణమదము, బుక్కయత్తరు గోవ గంబూరబోలు చట్టకలపంబు పన్నీటఁ జాఁదిపూసి (హంస. V).

6. లోహవాచకశబ్దములును నిత్యైకవచనములు: వెండి, రాగి ఇత్తడి, బంగారము, కంచు మొదలయినవి.

7. సరి, సాటి, ఈడు, ఎన మొదలగు సమానార్థక పదములకు బహువచనరూపములు గలుగవు. 'కన్నులు వెన్నుల్, సురుచిర పదములు రదములు, నిరువురకుంజూడ నొక్కయాడియునికిన్' (రా.కిష్కిం.) 'సతులీభార్గవికి భాగ్యసంపద నెనయే' (భార. ఆది. III.); నీకెనయె మానవనాథులు (భార. సభా. I.); దీనికినెనకావు నుఁ డీతలంపనేధర్మంబుల్ (భార. అను. II.); 'సభలెల్ల! ... నవి దీనికిసరిగా వత్యంత విభవ సౌందర్యములఁ' (భార. సభా. I.); 'ఆ పురూరవుఁడా దస్యులాజయంతుఁ డాపులస్త్యనిమనుమఁ డీయధిపుతోడ సాటి యగుదురె' (నైష. VI.) 'ప్రధానులు దక్కినవారు సాటియే మామిడి వీరభద్రునకు' (నైష. I.) - 'సరులులేని దృక్షంజన శాబకములు' (నైష. III.) మొదలగుచోట్లఁ బై శబ్దములలో సాటి, ఈడు, లకు బహువచనములు గ్రంథములందును గొన్ని మండలనుల వ్యవహారమునందును కానఁబడుచున్నవి.

8. గుణ, రస, వాచకములైన దేశ్య విశేషణ శబ్దములు నిత్యైక వచనములుగ నుండును: ఈ కాగితములు తెలుపు; ఆ బట్టలు ఎఱుపు; మామిడి పండ్లు తీపు; చింతకాయలు పులుపు; కాకరకాయలు చేఁదు మొద.

9. కొన్ని యితర శబ్దములకును బహువచనమునఁ బ్రయోగము గ్రంథములందును వ్యవహారమునందును గూడ లేదు: అని = యుద్ధము; చక్కలి గిలి, పోరచి, రోయి, అర (అ) మర (అ), ముస్నీరు, ఇడుమ ('ఇడుమలఁ గుడువదె' అని భార. II. 234 లో ప్రయోగమున్నదిగాని యది 'ఇడుమంగుడువదె' అనియే యుండవలెను).

10. కొన్ని రోగములపే ళ్లేకవచనమునం దుండును: అయిర, ఉంగిడి, ఉక్కిస, దగ్గు, జలుబు, ఉబ్బస, ఱొంప మొదలయినవి. 'ఏల పల్కవు చెప్పవే యన్న నీకు, నరిమియో కోపయో యంగిటిముల్లో' (భల్లా. III.)

11. 'పొల్ల' పొల్లు, అనువాని నేకవచనమునందే యుపయోగింపవలసి నను (చలము రోషము పొల్లయునై - భార. ఆర. IV. 357) 'పొల్లలు' అను బహువచనరూపమును గాన్పించుచున్నది. (పొల్లలు - భార. ఆర. IV, 294.)

12. 'తాయి' కి బహువచనరూపము లేదు; అట్లే ఒకరితి, ఒకరిత, మొదలయిన యేకార్థక మహతీవాచకపదములకును, 'ఎవరిత' మొదలగు వానికిని బహువచనరూపములు లేవు.

బహువచనములైనను నిత్యైకవచన తుల్యములైనపదములు.

అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని, రెండు మొదలుగాఁగల యమహద్వాచక సంఖ్యావాచకపదములు రూపమున నేకవచనములుగ నున్నను బహువచనము లే. రెండు మొదలగు నమహద్బోధక సంఖ్యావాచకపదములకు బహువచన లువర్ణము చేర్చుటయుఁ గలదు: రెండు రెళ్లు, మూఁడుమూళ్లు, నాలుగు పదులు మొదలయినవి. సంఖ్యా వాచకపదములు సమూహార్థకములగు నపుడేకవచనమందును, అట్టి సమూహముల బహుత్వమును దెలుపవలసినపుడు బహువచనమందును నుపయోగింపఁబడును: రెండుపదులు ఇరువది మొద.

సమాసమునందు సంఖ్యావాచకపదము పూర్వపదముగా నున్నప్పుడు సమస్తపదము తఱుచుగ నేకవచనాంతమగును: ఇరువాగు, ఇరుగేలు, ఇద్దుము, ఇక్కట్టు, ఇరాఱు, ఈనాఱు, ఇబ్బంది, ఇబ్బడి, ఇమ్మడి, ఇడుగడ, ఇడుమ, ఇనుమడి, ఇనుమాఱు, ఇనుమిక్కిలి, ఇన్నూఱు, ఇరుఁదలపాము, ఇరుఁదల పులుగు, ఇరువాయికట్టు, ఇరువది, ఇరుస, ఇల్లను; ఈరేడు; ముక్కాక, ముక్కాలు, ముచ్చివుక, ముక్కన్ను, ముక్క(క్కా)లిపీఁట, ముక్కాని, ముక్కారు, ముకొక్కటిక, ముకోణము, ముకోల, ముచ్చిచ్చు, ముచ్చెలక,

ముచ్చట్లు, ముచ్చే(చ్చి) మూఁడు, ముచ్చవలము, ముత్తుము, మున్నూఱు, ముప్పది, ముప్పాతిక, ముప్పావు, ముప్పావులా, ముప్పిరి, ముప్పూఁట, ముప్పొంగు, ముప్పాద్దు, ముబ్బడి, ముమ్మడి, ముమ్మూఁడు, ముయ్యంచు, ముయ్యంచుతుంగ, ముయ్యడ, ముయ్యేలగుట్ట, ముయ్యాకుఁబొన్న, ముయ్యాఱు, ముయ్యేడు, ముయ్యేఱు, మువ్వంచాకు, మువ్వంచ, మువ్వంటు, మువ్వన్నె (మెకముపిల్లు), మువ్వీసము; ననూఱు, నలుగడ, నలుమూల, నల్తుము, (నల్తుము), నలువది, నలుసాల; ఏఁబది, ఏఁదుము, ఏనూఱు; అఱువది, ఆర్దుము, ఆరూఱు, ఆఱుస; ఏడ్దుము, ఏణ్ణూఱు, డెబ్బది; ఎనమందుము, ఎనమనూ (-న్నూ) ఱు, ఎనుఁబది; తొంబది, తొమ్మనూ (న్నూ)ఱు, తొంబ (-మ్మ) నూఱు, తొమ్మందుము.

రెండు, మూఁడు, నాలుగు, ఐదు, ఆఱు, ఏడు, ఎనిమిది, తొమ్మిది అనుసంఖ్యావాచకపదముల తఱువాత వచ్చు విశేషణము బహువచనమునందే యుండును; వానికి ఇర్, ఇరు, ఇను; ము, మూ; నలు, నాలు; ఏను; అఱు, ఆర్; ఏడ్ (-ళ్); ఎన, ఎను; తొం; అనునవి సమాసములఁ బూర్వపదములుగ నిలిచినచో వానిపైఁ జేరుపదములు సాధారణముగ నేకవచనరూపముతోడనే యుండును. సాధారణముగ ననుటచే నొకప్పుడు ఇరుఁదలలు, ముచ్చెమటలు, నలుగడలు, ఏనాళ్లు, మొదలగు బహువచన రూపములును గలుగునని గ్రహింపవలెను.

ఏకవచనములయినను బహువచనరూపములవలెఁ గానవచ్చు పదములు.

ఈక్రిందిపదములు బహువచనములను భ్రమను గల్పించుచున్నవి. కాని యవి తొలుత బహువచనములుకావు; వానినుండి తెనుఁగున మరల నేకవచన రూపములు కలుగలేదు!

అగచాట్లు (కన్న. ఏక. అగచాటలు); అంగలు (-ఆర్చు, కన్న. ఏక. అంగల్); ఆనాలు = ఆనవాలు = ఇవురఁ గాచినపాలు; ఇనుళ్లు (కన్న. ఏక. ఈచల్); తొప్పలు, దోరలు (కన్న. ఏక. తొప్పల్ = ఒత్తుగా రాలిన చిన్న యాకుల సమూహము) పొట్లు (పొడల కాయ); (కన్న. ఏక. పడవల, పడల; మరాఠీ, ఏక. పడవళ); అబిసీలు (ఇది గాఁబ్వబాబాలనెక్కి క్రొవ్విరి తావి యబిసీల్ దువాళించునట్టి బయలు, చంద్ర.) హిం. ఏక. అబ్‌సీల్; అరులు (కన్న. ఏక. అరుళ్); ఇరులు (కన్న. ఏక. ఇరుళ్) ఇర్ల్లవారము (భార. శల్య. II. 86); కురులు (కన్న. ఏక. కురుళ్); భాగ. VIII. 279; VI. 101; మరులు (కన్న. ఏక. మరుళ్); అఱవఱులు భార. ద్రో. III. 158; భాగ. VIII. 217; (కన్న. ఏక. అఱవఱుల్); నూఱెలు (భార. ద్రో. II. 295,

III. 179; స్త్రీ. I. 119; II. 19; ఉద్యో. III. 183); కాని, 'సూరెగిల్లు' అను నామధాతువున 'సూరె' అను నేకవచనరూపము కాన్పించుచున్నది; క్రేళ్లు (ఉఱుకు) దాఁటు భార. విరా. II. 38; నరలు, 'కలయ నరలునచ్చి తల తెల్లనై నంతఁజేసి యెట్లు నీకుఁ జేరు నెఱుక (భార. ఆర. IV. 201);'నరలుగల కామునైనను దరుణులు రోయుదురు' (భార. ఆది.)—నర అనఁగా 'వెండ్రుక కలయందు కనఁబడు తెలుపు' అనుఅర్థము శబ్ద రత్నాకరమునన్నది. దీనికి భారతమున 'నరలు' అనియే ప్రయోగమున్నది. 'నరలు' బహువచనమును భ్రమచే దరువాతి వారు దానినుండి 'నర' యను మఱియొక యేకవచన రూపమును గన్పించికొనిరి. అవ్విభు తలనొక నరయున్నఁ జూపి తరలాక్షి యనుక (మార్క. VII); 'అలుగులఁబడు' అను భార. విరా. III. 50 లోని ముద్రితపాఠము 'అలుగుల' లోని ల-కారము బహువచనబోధక మను భ్రమచేతఁ గలిగినది; 'అలగులము + పడు' అను పదముల కలయిక వలన నా శబ్దపల్లవము కలిగినది; 'అలువులు' = కంటికొన అనుదానిలోని లు-వర్ణము బహువచన బోధకము కాదేమో (భార. విరా. V. 240); కేకిసలు (భార. మూ. I. 41; శేష. I; హంస IV; బహు. II.); తుంపెసలు (భాగ. XII. 688)-ఈపదము లేకవచనములే; కన్నడమున-'సల్' అంత శబ్దము లేకవచనములు;- 'క్రేళ్లు' ఇది 'కెరలు' నకు రూపాంతరము కానోపును. 'కెంపు దళుకొత్తు వాలుతోఁ గ్రేళ్లువాఱు నావృకోదరుపై' (భార. భీష్మ. II.); 'కేలిమై నొక్కట లీలఁ గ్రేళ్లుటకెడు వాలుగ సోగల మేలుడించి (భార. విరా. II.); 'హయము క్రేళ్లుఱుకునో యని రెండు కడలందు వాగెపట్టిరి మత్స్య వత్సపతులు (కళా. II.); 'క్రేళ్లుటకెం దొలఁగం బగతుని, యఱకడనుండి భువిమీఁద కబ్బలియుఱుక' (హరి. పూ. VII.); 'రోహిణాద్రియ పెక్కు రూపులై యున్నట్లు క్రీడాచలంబుల క్రేళ్లుగలిగి' (రా. యు. కాం.); 'మీలు క్రేళ్లుదాఁటుచు మాటికిని సముల్లోల కల్లోలములఁదేలు క్రమముఁగన్గొంఁటె;' (విష్ణు. పూ. II.); 'అడ్డంపు నిడుపు టూఁబడ్డలగతి మన్నుఁబిళ్లు డొంకలనుండి క్రేళ్లుదాఁట' (మను. II.);'అల జలంబులు ధాత్రి నవఘళింపకమున్న క్రేళ్లుబ్బు వారి యకీర్తిపంకము' (కాశీ. V.);—గుంజులాడు—తమి. కుంజల్ = ఈడిగిలఁబడుట; 'గుదగుదలాడు' మొదలగు కొన్ని శబ్దములలో 'దల్, సల్, చల్, పల్' మొదలగు వర్ణము లంతమందుగల పదములు 'అల్' అను కృత్తద్ధిత ప్రత్యయము చేరుటవలన నేర్పడిన యేకవచన రూపములు, కాని, యవి బహువచన రూపములనియే తెనుఁగువారు తలంపఁ జొచ్చిరి. వానిలోఁ గొన్నిటి తుదివర్ణమగు లువర్ణము బహువచన ప్రత్యయమను భ్రమచే వారు మరల లువర్ణ రహితములగు నేకవచనరూపముల నేర్పాటు చేసి

కొనిరి; కొన్నిటి కట్లుచేయలేదు. గుసగుసలు, గెగ్గలు, గొప్పలు, గోరుపులాడు, గోర్పిల్లాడు (దీనికి 'గోర్పిలి' అను నేకవచనరూపము కానరాదు), చిటచిట లాడు, చిదురలు, చిదురుపలు, చిఱుతలు కవియు, చుంగులు, చుమ్మలు చుట్టు, చెమికలు (దీనికి 'చెమిక' అను నేకవచన రూపములేదు), తలముళ్లు = వేట కాని, లేక దొంగయొక్క సాధనము; కన్నడమున 'ముల్లు' కు 'ముళ్లు, ముల్, అనునది యేకవచనరూపము; తుంపెసలాడు, తుప్పలుదూలు; నంబెరుమాళ్లు, పెరుమాళ్లు, అనునానిలో 'ఆళ్' అనునది యేకవచనమును దెలియఁజేయును; 'గోవాళ్లు' శబ్దమునిట్టిదే. 'నీకుఁదగిన గోవాళ్లు మహిన్ నెమకి నగరాదె' మను. (IV.) కన్నడమున గోప శబ్దభవము 'గోవ' అనియున్నది. 'గోవాళ్' అనఁగా 'గొల్లవాఁడు' అని యర్థము; 'గొల్ల' శబ్దమూలంకారికముగ 'వెట్టి' వానికిఁ దెనుఁగున నుపయోగింపఁబడును; కావున పై ప్రయోగమున 'గోవాళ్లఁ' అనఁగా 'వెట్టివానిని' అని యర్థము చెప్పికొనవచ్చునేమో. కాని, శబ్ద రత్నాకరమున నాపదమునకు 'యౌవనము గలవాఁడు'అని యర్థమున్నది; అది బహువచన మయినట్లు తెలుపఁబడినది. 'గోవ + వారలు' అని దానికి విగ్ర హము చెప్పఁబడినది. 'గోవసు' 'యౌవనము, మనోజ్ఞము' అని యర్థము వ్రాయఁబడినది. 'గోవ' కుఁ బ్రత్యేకముగఁ బ్రయోగములేదు. 'గోము' నకు 'గోవు' అని రూపాంతరముండునా? ఉన్నయెడల 'గోవాళ్లు' అను పద మునను 'విలాస పురుషుఁడు' అని యర్థము చెప్పికొనవచ్చును. ఎట్లయినను 'గోవాళ్లు' అనుపదము బహువచనరూపము కాదు. -'నవ్వుటాలు'(భార. ఉద్యో. III. 61.) అనునది 'నవ్వులాట' కు రూపాంతరము; 'నవ్వుటా' అను నేక వచనరూపములేదు. - నామసులు; ఇది యేకవచనరూపము కానోపును: 'బలి తపుఁ బ్రహ్మాండమను పాళిఘటిం చటమీఁదఁ బడ్డ జీ, వులనెడు సారెలుంచి రహిపుట్టఁగ నమ్మిహిరేందునామసుల్ గలిగిన నామరుల్ గొని యలౌకిక చిత్ర దురోదరంబుగా, నలరమతోడ నాడు కమలాక్షుఁడు మైకోనెఁ గంటె జూదమున్ (చమ. I.); - నెరవులు = చుట్టుఁబట్లు (భార. విరా. I.) 243, 245; (III. 26), ఈ యర్థమున నిది యేకవచనమే యగునని తోఁచు చున్నది; వ్యాసనము, మార్గము. పూర్తి, మొదలగు నర్థములందు 'నెరవు' అను నేకవచన రూపమున్నది; పడలు = బ. రాసులు, అ శబ్ద రత్నా కరము. ' ఏచిన పొదలఁబడల్పఁడ ' (భార. ఆర. II.) అని ప్రయోగము; కన్న డమున 'పడల్' అనఁగా పడుట, సాటు, అని యర్థము. ఈ యర్థమందే యీ ప్రయోగమున 'పడలు' పదము వాడఁబడినది. అది యేకవచనమే కాని బహువచనము కాదు;—పానలు = బ. సందేహము, అని శబ్ద రత్నాకరము; ' బసవా యనఁగ విన్న బానలొండేల, పసి బాలలకునైన బ్రబలదే భక్తి'

(భల్లా. II. భాగ.); 'పానలు' ఏకవచనమే కాని బహువచనముకాదు; 'పాన' అను నేకవచన రూపములేదు. పింపిసలు; వసివాళ్లు; 'వసివాడ్ (-ళ్)' అను నేకవచన రూపముపై నుత్వము చేరునపుడు 'ళ'కు ద్విత్వము కలిగి నది; విచ్చవిచ్చలు; వీచోఁపులు; వెట్టిబాగులు; సకినల మంచము; ఇందలి 'సకినలు' అనుదానికి 'సకిన' అను నేకవచన రూపములేదు; సగ్గిస ముగ్గిసలు; సిల్లు: 'దే. వి. బ. (ఏనుఁగును పొడిచెడు) బరిగోల,' 'మ. హిమవత్పాదవ నాంత కేలిరతిమై నేపార కోపారుణ, క్రమ నేత్రాంచలమై ప్రభూత మద రేఖంబైన గంధద్విపేం, ద్రముడాయంజని సిల్లుసూపుట సుమీ ధర్మాత్మ నత్యుగ్ర విక్రము గాంతేయవరిష్ఠు నీవు దొడరంగాఁజూచు టూహింపఁ గన్ - భార. ఆర. VI. మొదటి రూపము, 'సిడులు' అని శబ్దరత్నాకరము, 'సిడి' కి బహువచనరూపము 'సిల్లు' అని శబ్దరత్నాకరకారుని యభిప్రాయము. కాని యిట్టి సందర్భమున నేకవచనమగు 'సిడి' కి ప్రయోగములేదు. 'సిడి' యనఁగా 'ఏతపుత్రాను: 'ఏతపుసిడి దావంగినఁ బాతాళపు నీరుదెచ్చు.'-సిడులజాతరకు నాటిన స్తంభముమీఁది యడ్డత్రాను 'అంభోధరముమీఁద నసియాడు నైరావతియుఁబోలె సిడివ్రేలెఁ దెఱవ యోర్తు' పాండు III. ఇది గంపసిడి, గాలపుసిడి అని ద్వివిధము, అని శ. ర. ఈ యర్థములు ఏనుఁగు నకు సిల్లుచూపుట యనునప్పుడు కుదురవు. కన్నడమున, 'సిడి' విశేష్య మగు నపుడు సూక్ష్మత్వము, ఇనుపకొక్కెము, చెదరుట, ఇనుప మరబోను, తృప్తిచే మొగము మొత్తుట; భయము, కలవరము (చూ. తెనుఁగు: చిడి ముడిపాటు), ఏనుఁగుమదము, అను నర్థములు గలవు. కన్నడమున 'సిడి' కి 'సిడిల్' అనునది పూర్వరూపము; ఏకవచనము. అనేకములగు లకారాంత పదములందువలెఁ గన్నడమున నిందలి తుది లకారము లోపించి క్రొత్త యేకవచనరూప మేర్పడినది. తెనుఁగున నేనుఁగు విషయమునఁజూపునది 'సిల్లు' గాని 'సిడి' కాదు. 'సిల్లు' కు 'మదము' అనికాని 'అంకుశము' అనికాని యర్థము చెప్పవలెను. ఈ పద మేకవచనమే కాని బహువచన మయినట్లు తోఁచదు. (చూ. భార. ద్రో. II. 114; విరా. V. 81; ఆర. IV. 175; మొద.)— కుప్పన (-లు)ఁ గూరలు, (భార. ఆర. V. 7); సూరెలు; సీవిరి అని శ. ర. లో నేకవచనము; ఇట్టి రూపమున్నట్లు తోఁచదు. 'సీవిరులు' అని యే ప్రయోగములు; 'సీవురులు' అనియు ముద్రిత పాఠముగలదు.-చిదురుపలు: ఇది యేకవచనరూపము (భార. భీష్మ. II. 66, 361); దీని నుండి 'చిదురుప' అను నేకవచనరూప మర్వాచీన కాలమునఁ గల్పించి నట్లున్నది'-చిట్టలు = ఆశ్చర్యము, 'నీదుమహత్త్వ మెంతయుఁ జిట్టలుగాదె' (భార. ఆర. V. 223); ద్రోణ. V. 25;—చిట్టలు గట్టుమంట (భార. ద్రో. III.

152) ఇందును ఏకవచనము. నిక్కలువడు (భాగ. VII. 209); సెరలు: ఎట్టి సెరలు (భార. ద్రోణ. III. 178).

కేలు: ఇది యేకవచనమో బహువచనమో నిర్ణయించుట కష్టము. కైకిది తొలుత బహువచన రూపమయి యేకవచనమునఁగూడ ప్రయోగింపబడియుండును. పెడకేలుకట్టి (భార. అర. VI. 251; విరా. III. 12); ఒక కేలన్ (భార. అశ్వ. I. 153); వలకేలు (భార. అను. IV. 113); కరినాథు కేల్ నిడుదకొమ్మలతో బెరయంగఁ ద్రుంప; ఈ ప్రయోగములలో' కేలు' ఏకవచనముగఁ గాన్పించుచున్నది. ఇరుగేలఁబట్టి (భార. స్త్రీ. I. 130); కేలు మొగిచి (భార. శాంతి. I. 385); అను. I. 250); కేలుమొగిడ్చి (భార. అను. I. 163; III. 281; అశ్వ. I. 218); ఈ ప్రయోగములలో 'కేలు' బహువచనము; పలుపంచలు: (ఇంద్రుని యిల్లాలు పలుపంచలును జాలిఁబడియెనేఁడు - భాగ. VIII. 474); దవ్వులు, ఇమ్మలు: వాని దవ్వులన పరిత్యజించి (భార. V. 43); దొడవ్వులంజూచి (భార. భీష్మ. II. 183). ఉ. హరి. II. 16; III, 87; కాశీ. IV. 260 ఇమ్ములనుండి (భార. అర. V. 120.) ఇట్టి చోట్ల నీ రెండు పదములును నేకవచనమునందే ప్రయోగింపఁబడినవి.— కుమ్మెలు: శ. ర. లో 'కుమ్మె' అని నూపఁబడినది; కాని యిట్టి యేకవచన రూపమునకుఁ బ్రయోగములులేవు; - మక్కెలు = ఎముకలు; దీనికి 'మక్కె' అను నేకవచనరూపము కానరాదు; 'మక్కెలు' అను నేకవచనరూపమే బహువచనమున వాడఁబడి యుండవచ్చును. సొమ్ములవ్రాలు (భాగ. II. 188); కడుపు 'చుమ్మలు' చుట్టు; 'చెట్టలు' పట్టు (భార. సౌ. 197) మొదలగు వానిలో 'సొమ్ములు, చుమ్మలు, చెట్టలు' అనునవి తొలుత నేకవచన రూపములే; ఓరంత ప్రొద్దులకు (మను. V. 7).

లు - వర్ణాంతైకవచనరూపములందు తుది లువర్ణము బహువచన ప్రత్యయమను భ్రమచే నేర్పడిన క్రొత్త యేకవచనరూపములును దెనుఁగున గలవు. వీనిలోఁ గొన్ని లు-వర్ణాంతములగు ప్రాఁత యేకవచనరూపములును వాడుకయం దున్నవి.

i. ఇతర ద్రావిడభాషలయం దేకవచనములు లువర్ణాంతములై తెనుఁగున నా వర్ణములోపించిన పదములు: ఆట (కన్న. ఆటల్, ఆటలె, ఆట్లె); ఈతచెట్టు (కన్న. ఈచల్; తమి. ఈజ్జల్); ఊండ (కన్న. ఉన్దల్), కుప్ప (తమి. కుప్పల్); గుడిన (-సె) (కన్న. గుడ (-డి) సల్); మళ. కడిఞ్ఞల్ తుళు. గుడిచ (-స) ల్; గురుగు = ఒక పువ్వు (కన్న. గురుగులు); జమ్ము = ఒకగడ్డి (కన్న. జబ్బులు = జల + పులు?); తెక్క (కన్న. తిక్కలు); తె మ్మెరలు

తెమ్మెర (కన్న. తెమ్మెరల్); తొక్క (కన్న. తొగలు); పుచ్చి (కన్న. పుటిచిల్); పక్క (కన్న. పక్కెళ, హక్కెళ); తొగ(-వ), కన్న. తొగల్; (తమి. వలజల్); కొన (కన్న. కొనల్); అన (కన్న. అనల్); ఎంగెన (కన్న. ఎంగెనల్); ఎగిసె (కన్న. ఎగిసల్); కొ(గొ?)దలు (కన్న. కొదలు); చూ. అదగొదలు; సిబ్బి (కన్న. చిబ్బల(-లు), చిబ్బలు); ముట్టు=మైల (కన్న. ముట్టల్, ముట్టిల్, ముట్టి); మఱుస (కన్న. మఱుసల్).

ii. ఇతర ద్రావిడభాషలయందునలె లు-వర్ణాంతశబ్దము తెనుఁగున నిలిచి యేకవచన బోధకమైనను దానినుండి లువర్ణము లోపించిన మఱియొక యేకవచన మేర్పడును:—

అంచెలు (అంచెలంచెలక్ - మను. IV. 62), అంచె (తమి. మళ. అంచల్, అంజల్); ఊరులు, ఊరి (కన్న. ఊరల్); కవలు, కన (కన్న. కవల్; తుళు. కబర్; తమి. కవర్); 'కవలు' కు 'కవళ్లు' అని బహువచనరూపమున్నది. 'ఎడనెడను గనళ్లఁ దడబడకుండఁగ గుఱుతులు మదిఁ బాదు కొలిపి నిలిపి' (కళా. IV); (అద)గొదలు, గొద, కొద (కన్న. కొదలు); చెదలు, చెద (కన్న. గెదలు; మళ, చిదలు, చిదలె, చిదళ్; తమి. చిదలై, చిల్, చెల్లు); తెట్టెలు, తెట్టె (కన్న. తెట్టెల్); తెప్పలు, తెప్ప (కన్న. తెప్పల్); తొట్టెల, తొట్టె, తొట్టి (కన్న. తొట్టిల్); ఒడిసెల, ఒడిసె, (కన్న. ఒడిసెల్); నొగలు, నొగ (కన్న. నొగల్); 'నొగలు' భారతమున నేకవచనమునఁ బ్రయోగింపఁబడి యుండును. 'నొగ' అనియు నందు రూపము కాన్పించుచున్నది. 'పగ్గంబులు నొగలముడిచి' (భార. విరా. IV. 73); నొగలు (ద్రోణ. III. 25); ఉద్యో. III. 48; IV. 125; ద్రోణ. IV. 154; సౌ. II. 53); నొగ (విరా. III. 169; ద్రో. III. 124; 104' అను పాఠము తప్పు. 'పొదరు' (విరా. భార. II. 112 III. 82); పొద (కన్న. పొదల్); 'పొద' కు తెనుఁగున 'పొదలు' అను బహువచనరూపమును నున్నది (భార. ఉద్యో. III. 183); నిచ్చలు, నిచ్చ (రెండును నేకవచనరూపములే).

iii. అన్యదేశ్యములగు లు-వర్ణాంతైకవచనరూపముల విషయమునను గొన్నియెడల నిట్టి భ్రమకలిగినది. ఇంగ్లీషు: కనిస్టేబిలు, కనిస్టేబు; హిందూస్థానీ: ముటాలు, ముటా.

iv. కన్నడమున 'అంతలు, ఇంతలు, ఎంతలు, అత్తలు, ఇత్తలు, ఎత్తలు' అనుపదము లేకవచనములు; తెనుఁగున 'అంతలు, ఇంతలు, ఎంతలు' అనునవి బహువచనములను భ్రమను గలిగించుటచే నందుండి 'అంత, ఇంత, ఎంత' అను నేకవచనరూపము లేర్పడినవి. ప్రాచీనాంధ్రవాఙ్మయమున 'అంతలు, ఇంతలు, ఎంతలు' అనునవి యేకవచనమునందే ప్రయోగింపఁబడి

నవి; వానికి సంబంధించిన విశేష్యములు బహువచనమునం దున్నను నవి యేకవచనరూపములే. అంతలుసేసి (భార. ఉద్యో. III. 101); అంతలంతలు వడి (ఉద్యో. III. 201); అంతలంతలు (ఉద్యో. IV. 73); చచ్చునంతలు వడి (అను. IV. 274); అంతలంతలు మాటలు (స్త్రీ). I. 12); నుయోధనుఁ డింతలుసేసె (ఉద్యో. III. 47); ఇంతలు పాపము లాచరించునే (ఉద్యో. III. 83); ఇంతలేసిదొరలు (ఉద్యో. III. 95, -'ఇంతలు' మహద్వాచకపదములకును విశేషణముగ నున్నది); ఇంతింతలు సెక్కలై (ద్రోణ. II. 99); ఇంతింతలు (భాగ. II. 25).

కన్నడమందలి 'అత్తలు; ఇత్తలు, ఎత్తలు' అను రూపములు తెనుఁగున 'అట్లు, ఇట్లు, ఎట్లు' అనురూపములతోఁ గాన్పించుచున్నవి. అవి బహువచనరూపములను భ్రమచేఁ గావలయుఁ దెనుఁగువారు వానినుండి 'అట్టు, ఇట్టు, ఎట్టు' అనురూపములను గల్పించి కొనిరి. నేటి వ్యవహారమునఁ గూడ నీరెండువిధములగు రూపములును గాన్పించుచున్నవి. 'అట్లు, ఇట్లు, ఎట్లు' అనున వవ్యయములు గావున వానివిషయమున బహువచనజ్ఞానము కలుగదు.

vi. మల్లె, జాజి, మొదలగు నేకవచనరూపము లాయా వృక్షజాతులను దెలుపును; మల్లెలు, జాజులు, మొదలగు బహువచనరూపములు పుష్పములను సూచించును.

vii. 'నీరు-' దీనికి బహువచనము 'నీళ్లు' అగునుగాని యర్థమున భేదము గానరాదు: నీరు తేఁటగా నున్నది, నీళ్లు తేఁటగా నున్నవి. 'మున్నీరు' శబ్దమునకు 'మున్నీళ్లు' అను బహువచనరూపము గలుగదు. 'పాలు' తొలుత 'పాయి' (సం. పయస్) కి బహువచనరూపమే యైనను వాడుకయం దేకవచనముగా వాడఁబడుచున్నది; దీనికి బహువచనరూపము లేదు. 'పాలు రుచిగా నున్నది' అని కొన్ని మండలములందు వ్యవహారమున్నది కాని సాధారణముగ దానితో బహువచనక్రియయే చేరుచుండును.

viii. ద్రవ్యవాచకపదములు సమూహార్థకములై యేకవచనమున వాడఁబడును; ఆద్రవ్యములకు సంబంధించిన విడివిడివస్తువులను దెలుపునపుడు బహువచనమునఁ బ్రయోగింపఁబడును: ఈయిల్లు కట్టుటకు లక్షయిటిక పట్టినది; పునాదులకోసము పదివేలతాయి తెప్పించినాను; నాలుగిటికలు ఇక్కడ పెట్టు; పదితాళ్లు తీసికొనిరా.

నిత్యబహువచనములు.

1. అందఱు, ఇందఱు, ఎందఱు, కొందఱు, పెక్కురు, పెక్కండ్రు, పలుగు(-వు)రు(-ండ్రు), ఇరువురు, ఇద్దఱు, నలువు(-గు)రు, ఏవు(-గు)రు, ఐదు

గురు. ఆఱువు(-గు)రు, వీడ్వురు, ఏడుగురు, ఎనమండ్రు, ఎనమండుగురు, తొమ్మండ్రు, తొమ్మండుగురు, పదువు(-గు)రు, పదురు, పదుండ్రు, పదునొక్కండ్రు, పదునొక్కరు, పన్నిరువురు, పన్నిద్దఱు, పండ్రెండుగురు, పదుమువ్వు(-గ్గు)రు, పదునలువు(-గు)రు, పదునేవు(-గు)రు, పదునాఱ్వురు, పదునాఱుగురు, పదునేడ్వురు, పదునెనమండ్రు, పదునెనమండుగురు, పందొమ్మండ్రు, పందొమ్మండుగురు, ఇరువండ్రు, ఇరువదియొక్కరు(-ండ్రు), ... ముప్పండ్రు ...; నలువండ్రు ...; ఏబండ్రు ...; ఱువండ్రు; డెబ్బండ్రు ...; ఎనుబండ్రు ...; తొంబండ్రు ...; నూర్వు(-ర్గు)రు ...; వేవురు; ఈ సంఖ్యావాచక మహాన్మహతీ బోధకపదము లెప్పుడును బహువచనరూపముల తోడనే యుండును; వాని కేకవచనరూపము లుండుటకు వీలులేదు. 'చూపఱు' పై లు-వర్ణము ను త్తరాంధ్రకవులు చేర్చిరి: చూపఱులు (ఉ. రా. I. పు. II); చూపఱులకు (కవిక. II. 104).

2. ధాన్యవాచకశబ్దములు సాధారణముగ బహువచనరూపముల తోడనే యుండును; వాని యేకవచనరూపములు తత్తత్సస్యవాచకములై యేకవచనమునందే యుండును:—

అక్కఱ్లు, అలసందెలు, ఆముదాలు, ఆరెనఱ్లు, ఆవాలు, ఱ్లు, ఉద్దులు, ఉలవలు, ఎండువులు, ఒదివిరి ప్రాలు, కందులు, కస్తురిపట్టియలు, కాకితెక్కలు, కుఱినువ్వులు, కొఱ్ఱినువ్వులు, గంజెలు, గరుడసరులు, గుత్తివల్లెలు, గోధుమలు, చిఱువఱ్లు, చెంద్రవంకలు, జొన్నలు, చేమపూరాజనములు, చోళ్లు, జవలు, తవిడెలు, తిరువరంగములు, ధనియాలు, నూగులు, నువ్వులు, పాలకన్నులు, పునాసలు, నెమిలీవఱ్లు, పిచ్చిపెసలు, పెసలు, పేరాముదాలు, పొంగుప్రాలు, మినుములు, మెంతులు, రాగులు, రెడ్డిపాలవంకలు, తెక్కపాయలు, సన్నమండిగలు, సెనగలు, మొదలయినవి.

3. కొన్ని వి త్తనములపేళ్లును బహువచన రూపముతోడనే వాడుక యందున్నవి: గసగసాలు, మోదుగ మాడలు, కనుపాలవిత్తులు, కాపీగింజలు, మొదలయినవి.

4. కొన్ని యాటలపేళ్లు బహువచన రూపముతో నుండును:—

అచ్చనగ (-గు) ండ్లు (గాయలు). అచ్చనలు, అప్పళాలు, ఆలంకలు, ఈనెగాజులు, ఈలకూతలు, ఉప్పనఁబళ్లెలు, ఏలపాటలు, ఓమనఁగాయలు (-గుంటలు), కనుమూసి గంతలు, కుందికాళ్లు, కుప్పిగంతులు, కుప్పీలు, గీరనగింజలు, గుంటచాళ్లు, గుజగుజతొక్కులు, గూవనాలు, ఓగుళ్లు, గుడిగుడిగుంచాలు, గొబ్బిళ్లు, గోడిపళ్లెలు, గోర్పిళ్లు, చిక్కనా బిల్లలు, గ్రచ్చకాయలు,

చిమ్మిబిల్లలు, చిఱుతనబిల్లలు, చీకటిమొటికిళ్లు, జాబిళ్లు, డాఁ (దా) గన (డాఁగలి, డాఁగుడు (రు)) మూఁతలు (ముచ్చులు), డింకీలు, తూరనఁగోలలు (-తుంకములు), బొట్టనగోలలు, బొమ్మరాలు, వామనములు, వెన్నెలకుప్పలు, సరిబేనులు, సాగటాలు. కొన్ని యాటలపే ల్లేకవచనమునందే యుండును: గట్టినబోది, చిట్టిపట్టె, దూఱుదుంకెన, తన్నుబిల్ల, గుండనఁగాలు, కుందెనగుడి (-గిడి); తూనరతుక్కము మొద.

5. కొన్ని భక్ష్యములపేళ్లు బహువచనరూపములతోడనే కాన్పించుచున్నవి; అంగకొల్లెలు, అడుకులు, అమృతకలశములు, ఇడికుడకలు, ఉక్కిరలు, గుగ్గిళ్లు, చక్కిరబుడగలు, జిల్లేడుకాయలు, జీడెలు, నేగులు, పడికుడుకలు, పాలకాయలు, పిండిపోకలు, పుడు (-ణు) కులు, పోళీలు, బూరియలు, లడ్డువములు, సుకియలు, మొదలయినవి.

6. కొన్ని యాభరణముల నామములును బహువచనములందే కాన్పించుచున్నవి.

అంటుపోగులు, అడ్డిగలు, ఒంట్లు, కనుపులగుండ్లు, కమ్మపంజులు, కుట్టుపోగులు, కుండపోగులు, గీఱుగాజులు, గుమ్మతీలు, గొడుగుమెట్టెలు, చిటుకెన బొద్దులు, చెంపసరులు, చెంపకల్లీలు, చెవులపూవులు, చేకట్లు, చౌకట్టు (-టు)లు, జంపులు, జుమికీలు, జోత్తులు, (భార. విరా. I. 228); పంజులకమ్మలు, పాఁజేబులు, పాటీలు, పోఁచీలు, బావిలీగొలుసులు, బిందీలు, వీరమద్దియలు (-మధ్యములు, ముద్దియలు, ముద్రికలు) మొదలయినవి. ఇట్టు కొన్ని పదము లేకవచనమందే యుండుట గలదు, బన్నసరము, బుగడ, బిరికీ మొదలయినవి.

7. కొన్ని మనుష్యజాతులపేళ్లు: అజినులు, కరణకమ్మలు, కరిణులు, కాఁపులు, జక్కలు, పంపరెడ్లు, పద్మనాయకులు (-వెలమలు); పిచ్చుగుంటు వాండ్రు, బడగులు, కోమట్లు, భట్రాజులు మొదలయినవి.

8. కొన్ని వృత్తుల నవలంబించిన వారిపేళ్లు; కోలలవారు, గాజుల వాండ్రు మొదలయినవి.

9. ఇతరములు: అడ్డాలు ('ఆడ్డాలలో నున్నప్పుడే బిడ్డలు, గడ్డాలు వచ్చిన తరువాత బిడ్డలా?); అంకెళ్లు, అంక (-ంకా) పొంకము (-ంకా) లు; అంట్లు, అంతికలు, అక్షింతలు, అంపసెలలు, (భార. ఉద్యో. IV. 192); అపరాలు, అదరులు, అమడలు, అమ్మనలు; అర (అ) వర (అ) లు, అగచాట్లు, అగవాళ్లు, అడిగండ్లు, అడుకులు (భార. ద్రోణ. IV. 89); అడ్డవాట్లు, అడ్డసాళ్లు, (భార. ద్రో. I. 262); అరిగాళ్లు, అరిమెనకుండలు, అవివలు (భార. భీష్మ. II. 136, అవువుళ్లు, అలకలు, అల్లుఁడుకోమాళ్లు, ఆగడపలు, ఆడంగులు, ఆసాసలు, ఇట్టింకులు, ఇట్టియలు, ఇల్లిగ్గులు; ఇసితింతలు, ఉద్దాలు,

ఎండమావులు, (భాగ. V. 168; VI. 556) ఎత్తుగడ్డలు, ఏటికోళ్లు, ఒంట్లు, ఒడిబ్రాలు, ఒదిగిళ్లు, ఓలచెంగనాలు; కక (-కా) వికలు, కటకటాలు, కటుమరలు, కడగండ్లు, కడికండలు, కనుపొట్టలు, కఱదలు, కఱుకుట్లు (కుమా. భా. I. IV. 60); కనఱులు, కాఱులు, కుప్పీలు, కేకిసలు, కైచాపులు, గండ్రికలు, గగ్గలు, గప్పాలు, గస్తీలు, గిడిగిళ్లు, గిరిగిటలు, గుంజుళ్లు; గుండ్రలు, గుత్తిపండ్లు, గుదిగుంజలు, గుదియకఱ్ఱలు, గుఱుములు, గోవాళ్లు, చింకలు, చిచ్చుబుడ్లు, చిట్టంటుచేతలు, చిట్టంటులు, చిట్టుములు, చిదురుపలు, చీవాట్లు, చుంగులు, చెంగనాలు, చేరుడులు (ళ్లు), చందమామ గుక్కిళ్లు, చందురనంకలు (-కూనలు); జంపాలు, జంకెలు (భార. భీష్మ. II. 113); జతిగెలు, జోతలు, జోబిల్లు, డింగిళ్లు, తప్పుదెబ్బలు, తలమునుకలు (భార. భీష్మ, III. 119); తళ్లు, తానకాళ్లు (-కోళ్లు), తుందునుకలు, తుంపిళ్లు, తుంపెసలు, తొంగిళ్లు, తొలుచదువులు, దండెపుబీటలు, దిక్కమొగములు దీవనబ్రాలు, దొడ్డికాళ్లు, ధవళములు, నక్కిళ్లు, నల్లిండ్లు, నామగులు, నీరుకాళ్లు, నుచ్చిళ్లు, నులివాళ్లు, నెత్తఱులు, పంచకరపాటులు, పంబుదాళ్లు, పచ్చబ్రాలు, పడలు, పల్లఱపులు, పానలు, పాఱుటాకులు, పాలపండ్లు, పాలబుగ్గలు, పాలిండ్లు (వరాహ. IV. 153), పాలెలు, పావటీలు, పానలు, పాగా (-వా)లు, పింపిసలు, పింపిళ్లు, పితరులు, పితాళ్లు, పిసికిళ్లు, పుడి (-ణి) కిళ్లు, పులకలు, పూజెకుండలు, పూజెగులు, పూటికూళ్లు, (ఏడలు) పూడులు (మను. I. 73), పెండ్లికట్లు, పెండ్లికుండలు, పెద్దలు, పెనుమినుకులు, పేణ్లిళ్లు, పేలలు, ప్రేలాలు (ఉ. హరి. IV. 216); పొంగునీళ్లు, పోకిళ్లు, పోలానిగంటలు, ప్రజదువులు (మినుకులు), ప్రాలు, బయ్యంకలు, బాగములు, బిట్టుబిళ్లు (ఇది యవ్యయముగా నుపయోగింపఁ బడుచున్నది; ఏక. బిట్టుబిడి?); బొరుగు (-వు)లు, బోరుతలుపులు, మంగలికోళ్లు, మంచినీళ్లు, మగచెయ్యాలు, మదన చేతులు, మిడిగ్రుడ్లు, మిడుగుఱులు; మిడుగుఱు; అని యేకవచనరూపమును గలదు. దిశల మిడుగుఱు చెదరె (భాగ. III. 604); ముకు (-క్కు)గ్రోళ్లు, ముక్కిళ్లు, ముట్టునీళ్లు, మెఱికలు, లాకలు, లూడుపులు, వంగుళ్లు, వాటపద్యములు, వానకాళ్లు, విళంగీలు, వైరవులు, సడింపులు, సెనగపేడలు (హర. II. 9); సేసలు, సోరణగండ్లు (భార. ఉద్యో. II. 112), కుచ్చెళ్లు (దీని కేకవచనముగ 'కుచ్చె' అను రూపము శబ్దత్నాకరమున నీఁబడినదిగాని, దానికి ప్రయోగము లేదు; వ్యవహారమునను గ్రంథములందును నీపదము బహువచనాంతముగానే యున్నది. 'కుచ్చెళ్లు' అను బహువచనరూపము గలుగుటకు 'కుచ్చెలు' అను నేకవచనరూప ముండవలెను; కాని యట్టి రూపము

లేదు. 'కుచ్చె'కు బహువచనరూప మగు 'కుచ్చెలు'కు ప్రోగులు అని యర్థము.

పైవానిలోఁ గొన్నిటికి వృత్తియం దేకవచనరూపము గలుగును: అదరుటగ్గి, ఎండువుఁ దట్ట మొద.

10. (i) కొన్ని అ - వర్ణాంత శబ్దములు బహువచనరూపములై యుండవచ్చును. అవి యేకవచనరూపము లను భ్రమచే వానిపై మరల లువ ర్ణము చేరుచునచ్చినది: చిందఱ, (చీఁదఱ), దబ్బఱ, పాఁతఱ, (చెవులు సిందఱ గొన - భాగ. VII. 210); (చిందఱ) వందఱ (భార. భీష్మ. I. 26). వీనికి వరుసగా చిందు, దబ్బు, పాఁతు, నందు, అనుసవి యేకవచనరూపములు గావచ్చును. కాని. 'శ్రుతిపుటములు చీఁదఱలుపోవ' (భోజ. VI.); చిందఱ వందఱలై (భాగ. III. 116; VI. 337).

'మిడుఁగుఱు' తొలుత నేకవచనరూపమే (కన్న. మిణుగుఱులు = మినుకు పురుగు).

'చిచ్చు' నకు 'చిచ్చఱ', 'చిచ్చుఱ' అను రెండును బహువచనరూప ములే. చిచ్చఱకన్ను (భార. భీష్మ. III. 299); చిచ్చఱకోల (భాగ. I. 282); చి, చ్చఱపిడుగు (భార. విరా. V. 143, యతిస్థానము); చి, చ్చుఱపిడుగు (భార. విరా. IV. 83, యతిస్థానము); ఇట్లే, 'అమ్ము' బహు. అంపఱ; తమ్ము, బహు. తంపఱ మొద.

(ii) 'చింపిఱి': ఇది 'చిమ్ము' నుండి కలిగిన బహువచనరూపమై యుండు ను; జుంజుఱు: దీని నేకవచనము 'జుజ్జు' అయియుండును; తుంపర: ఇది 'తుమ్ము' నకు బహువచనమా? తుమ్మునప్పుడు కలుగు నోటినుండియు ముక్కునుండియు వెడలు నీటిబొట్లు సమూహమని తొలుత నర్థమై. పిదపనట్లు చిమ్ము నీటిబొట్ల కన్నిటికిని నదివర్తించెనా?—'తుంపర'కు 'తుంపరలు' అనియు బహువచన రూపమున్నది. (భాగ. VIII. 209), తుమురు (భార. ద్రోణ. IV. 177) అని బహువచనమునఁ బ్రయోగమున్నది; దీనికి 'తుమురులు' అనియు భారతమున బహువచనరూపము కాన్పించుచున్నది.

తొలుత బహువచనములై తరువాత నేకవచనమున నుపయోగింపఁ బడిన పదములును గొన్ని కలవు: 'పంతులు': దీని కేకవచన మనఁదగు 'పంతు' తెనుఁగునలేదు; మరాఠి యందున్నది. 'మోరేపంత్' మొదలయినవి. దీనికి పాలి, ప్రాకృతములందు 'భంతే' అని రూపము. ఇది 'భనంతః' అను బహు వచన రూపమునకు వికృతి. దీనినిబట్టి 'పంతు' అనునదియే బహువచన రూప మనియు, ఆ గౌరవము చాలక తెనుఁగున 'పంతులు' అని యేకవచనార్థ ముననే మఱియొక బహువచన లు-వర్ణమును జేర్చికొనిరనియు, దీనికి బహు

వచనముగ 'పంతుళ్లు' అని యేర్పడినదనియు, ఇంకను గౌరవముకొఱకు 'పంతుళ్లవారు, పంతులవారు, అని తెనుఁగువారు పిలిపించుకొన నెంతు రనియుఁ దెలిసికొనవచ్చును.

తిరునాళ్ల : 'తిరునాళ్లు' అనఁగా నుత్సవదినములు; ఉత్సవదినములకు సంబంధించిన పండుగ 'తిరునాళ్ల'; తొలుత నిది బహువచనమైనను నేకవచ నమునగూడఁ బ్రయోగింపఁబడుచున్నది.

పిల్లు = గడ్డి వెంటి; దీనికి 'పిరి', లేక 'పిఱి' అను నేకవచనరూప మున్నను నీ బహువచనరూపమే యేకవచనమునను నుపయోగింపఁబడు చున్నది.

తొలుత నేకవచన రూపములకు బహువచనరూపములు గలుగఁగా, నా బహువచన రూపములనుండి మరలఁ గలిగిన యేకవచన రూపములు కొన్ని గలవు. అట్టివానిలోఁ గొన్ని తెనుఁగునకు మొదటి యవస్థలోనే కలిగి నవి. అట్టివానిలో -క, -ఁక, -ంక, -క్క; -కు, -ఁకు, -ంకు, -క్కు; -గ, -ఁగ, -ంగ, -గ్గ; -గు, -ఁగు, -ంగు, -గ్గు; అను వర్ణములతో నంతమగు ననేక పదములు చేరినవనియు, నవి '-కలు, -కులు, -గలు, -గులు' అను ద్రావిడ బహువచన ప్రత్యయము లేకవచన రూపములపైఁ జేరఁగా నం దొక్క -లువర్ణ మే బహువచన రూపము లనుకొని యేకవచనరూపములందలి క, కు, గ, గు, లను వదలుటవలన నీ క్రొత్తరూపము లేర్పడినవనియు శబ్ద శాస్త్రజ్ఞులందురు. కాని, యీ క్రొత్త యేకవచనము లందలి క, కు, క్క, క్కు; గ, గు, గ్గ, గ్గు, లు స్వార్థమునఁ జేరిన కవర్ణమును దద్వికారములును నని యైనఁ జెప్పవచ్చును. కొన్ని ను- వర్ణాం తైకవచన రూపములకు రూపాం తరములుగ నేర్పడిన కు, గు వర్ణాంతపదములను గూర్చిమాత్ర మవి 'కులు, గులు' అను బహువచనప్రత్యయములలోని లు-వర్ణమును వేఱుచేయఁగా మిగిలినవని మాత్రము చెప్పవచ్చును. కొలను, కొలఁకులు, కొలఁకు; కలను, కలఁకులు, కలఁకు; వలను, వలఁకులు, వలఁకు; గవను, గవఁకులు, గవఁకు; గోను, గోఁగులు, గోఁగు; దేను, దేఁగులు, దేఁగు; మొదలయినవి. ఇందు కు, గు, లంతమందుగల యేకవచన రూపము లర్వాచీనములు.

ఔపవిభక్తిక పదముల బహువచనము.

ఔపవిభక్తిక పదములు సాధారణముగ -టు, -ఁడు, -డు, -ండు, -ను, -న్ను, -యి, -రు, -ఱు, -ఱ్ఱు, -లి, -లు, -ల్లు, అను వర్ణములతో నంతమగు చుండును. వాని బహువచన రూపములను గూర్చి యీ ప్రకరణ మున నింతకుముందు వివరింపఁబడినది; కాని, వానిని గూర్చి యొక్క విష

యము మాత్రము వివరింపవలసి యున్నది. ఇవర్ణమే యుపవిభక్తి యనియు దానికిఁ బూర్వమందున్న ట్, త్, అను వర్ణము లుపవిభక్తులు చేరునప్పుడు డంతకుఁ బూర్వమే యా యా శబ్దములందుండిన హల్లులకుఁ గలుగు వికారము లనియు విభక్తి ప్రకరణమునఁ దెలుపఁబడును. ఔపవిభక్తిక ములగు యి వర్ణాంత శబ్దముల బహువచన లువర్ణమునకుఁ బూర్వమందు ప్రథమేతర విభక్త్యేకవచనమున నున్న '-త్' అనునది నిలుచుచుండును: చేయి, చేతులు; చేతిని, చేతులను; మొద. కాని, రు, ఱు, లి, లు, ల్లు, లకు వచ్చు 'ట్, త్' లు బహువచనమున నిలువవు. గోరు, గోరులు, గోళ్లు, (గోటులు, గోట్లు, అని కాదు); గోటిని, గోళ్లను ('గోటులను' అని కాదు); గోటిచే, గోళ్లచే ('గోట్లచే' అని కాదు); ఏఱు, ఏఱులు, ఏళ్లు, (ఏటులు అని కాదు); ఏటిని, ఏళ్లను (ఏట్లను అని కాదు); రోఁకలి, రోఁకళ్లు (రోఁకట్లు అని కాదు); రోఁకలితో, రోఁకళ్లతో (రోఁకట్లతో అని కాదు); మొదలు, మొదలులు, మొదళ్లు (మొదట్లు అని కాదు), మొదటికి, మొదళ్లకు (మొదట్లకు అని కాదు); విల్లు, విండ్లు (వింట్లు అని కాదు); వింటిచే, విండ్లచే (వింట్లచే అని కాదు). ఇట్టియెడల ప్రథమైకవచనేతర విభక్తులందు టకారమునకు డకార మాదేశమగు (Voicing) నని చెప్పుకొనవలెనని తోఁచుచున్నది. అప్పుడు గోట్లు = గోడ్లు = గోళ్లు; ఏట్లు = ఏడ్లు = ఏళ్లు, మొదట్లు = మొదడ్లు = మొదళ్లు, రోఁకట్లు = రోఁకడ్లు = రోఁకళ్లు; వింట్లు = విండ్లు = వింళ్లు = విల్లు, అనురీతి మార్పులు కలిగినవని చెప్పుకొనవలెను. -ఱు 'అంతమందు గల శబ్దముల బహువచనమును గూర్చి మాత్రము సందేహము కలుగుచున్నది. అఱ్ఱులు, అఱుతులు; గొఱ్ఱులచేఁ, గొఱుతులచేఁ; పఱ్ఱులకు, పఱుతులకు, మొదలగు రూపాంతరము లుండునేమో విచారింపవలసియుండును.

సమాసములందును, శబ్దపల్లనములందును, కొన్ని కృత్తద్ధిత ప్రత్యయములు చేరునప్పుడు కానవచ్చు నేకబహువచన నియమములను గూర్చి తత్తద్విషయములను జర్చించునప్పుడు వివరింపఁబడినది కావున నిచట నా విషయమై తెలుపుట పునరుక్తమగును. సర్వనామ శబ్దములయు క్రియాపదములయు బహువచన విధానమును గూర్చి యా యా ప్రకరణములందు వివరింపఁబడును.

అన్యదేశ్యశబ్దముల బహువచనరూపములు.

హిందూస్థానీ పదములు.

1. హ్రస్వాచ్చు లంతమందు గల హిందూస్థానీపదముల బహువచన మాచ్చికపదములకువలెఁ గలుగును. ఉదా:—

అదంతములు: రూపాయ, రూపాయలు ('రూపాయి' కి 'రూపాయులు' అను బహువచనరూపము లేదు); సరిపెణ, సరిపెణలు; టపాకాయ, టపాకాయలు మొదలగునవి.

ఇదంతములు: తనాబి, తనాబులు; పిల్లాఁడి(-ణి),పిల్లాఁడు(ణు)లు, పిల్లాండ్లు; బికారి, బికారులు; పంపిణి, పంపిణులు; చావడి, చావళ్లు; చీటి, చీట్లు; సురతాణి, సురతాణులు; సన్కాని, సన్కానులు; సారాయి, సారాయులు; కళాయి, కళాయులు; సుకారి, సుకారులు; మాగాణి, మాగాణులు; ఇళ్లు, కానులు, ఏగానులు.

ఉదంతములు: తట్టు(లు), జీను(లు), తబుకు(లు), చాకు(లు), సత్తు(లు), సేర్లు, డబ్బులు, బదుళ్లు, నకళ్లు, రుమాళ్లు మామూళ్లు, హసీళ్లు, నజరులు (ర్లు) మొదలయినవి.

2. ఆకారాంతములగు హిందూస్థానీ శబ్దముల తుది దీర్ఘమునకు హ్రస్వము కలుగదు: పహారాలు, తర్జుమాలు, మసోయిదాలు, హోదాలు, మజాకాలు, మేజాలు, ఫర్మానాలు, ఖాజాలు, తాలూకాలు, జిల్లాలు, దావాలు, ఆవర్జాలు, కైఫ్యాలు, నమూనాలు, ఖాయిదాలు, ముచ్చిలకాలు, జెండాలు, బిచానాలు, తగాదాలు, తాషామర్పాలు, బాజాలు మొదలయినవి. వీని కేకవచనమునందును తుది దీర్ఘమునకు హ్రస్వము కలుగును.

3. (i) అనేకములయిన ఈకారాంత హిందూస్థానీ శబ్దములకు బహువచనమున లువర్ణము చేరునపుడు సాధారణముగ దీర్ఘమునకు హ్రస్వము కలుగదు; కావున ఇత్వమున కుత్వముకాదు: ఉదా. గరిడీలు (కెంపుటోడు బిళ్లల గరిడీలు - వసు. IV; సానుగరిడీలు మాకు గోత్రామరేంద్ర.-మను II.); పాళీలు (భాగ. XI); బోయీలు, జట్టీలు, పట్టీలు, ('రొట్టి'కి, బహు; రొట్టులు అనికాదు; 'రొట్టె'కు రొట్టెలు అగును); దట్టీలు, లట్టీలు, వెట్టీలు, గుమ్మతీలు, దమ్మిడీలు మొదలయినవి. వీని కేకవచనమున దీర్ఘమునకు హ్రస్వము వైకల్పికముగ నగును.

(ii) 'దీర్ఘపూర్వక' 'యి' వర్ణమ అంతమందుగల హిందూస్థానీ పదముల తుది యిత్తునకు బహువచనమున దొల్లింటి దీర్ఘము మరల గాన్పించును: ఇలాయీలు, బోయీలు, కసాయీలు మొదలయినవి.

కొన్ని యెడల దీర్ఘము మరల గాన్పించక లు వర్ణమునకు పూర్వమందు 'యి' 'యు'గ మాఱుటయుఁ గలదు: (తగ సూర్యప్రభ లాయిలాయులును జంద్రజ్యోత్స్నలున్ .- హంస. III.); ఇళ్లు, కబాయులు, ముద్దాయులు, మిటాయులు, తురాయులు, బడాయులు, బజాయులు, డమాయులు'

పంజాయులు, అవాయులు, కసాయులు మొదలగు బహువచనరూపములును గలుగవచ్చును.

ఇక్లీ, లకోరీ, లకోరి, లకోరీలు లకోరులు; తేజీ, తేజి, తేజీలు, తేజులు; (కోమటులెల్ల నర్థపులు గుఱ్ఱములెల్లను దేజు లప్పరిన్. విక్ర. I); ఇక్లీ, జాడీ, జాడి, జాడీలు, జాడులు (జాళ్లు అనవచ్చునేమో). పల్లకీ, పల్లకీలు (కళా. II. 8); పల్లకులు అని యనవచ్చునేమో కాని దివ్వెటి (టీ), దివ్వెటీలు (వేం. పంచ. పు. 14). 'దివ్వెటులు' అను రూపము లేదు.

ఇంగ్లీషు, ఇతరాన్యదేశ్యములు.

ఇంగ్లీషు పదములును నితరాన్యదేశ్య పదములును దెనుఁగునఁ బొందిన యేకవచన రూపములపై తెనుఁగు మర్యాద ననుసరించియే, బహువచన రూపముల నొందును: మిషనరీలు, గవర్నరులు, తువాళ్లు మొదలయినవి. కేరేజీలు, కేరేజులు; మేరేజీలు, మేరేజులు, కాలేజీలు, కాలేజులు, మొదలగు రూపములును గలవు.-జివర్ణాంత పదములకుఁదప్ప తక్కిన యికారాంత పద ములకు బహువచనమున నిత్తుస కుత్తు కలుగదు; 'మిషనరులు' మొదలగు బహువచన రూపములు లేవు.

శాసనము లందు గానవచ్చు కొన్ని బహువచనరూపములు.

ఈ క్రింది బహువచనరూపములు దక్షిణ హిందూదేశ శాసనముల 4, 5, 6 సంపుటములలోఁ గానవచ్చు చున్నవి. ఇందలి సంఖ్యలు సంపుట ములను అందలి శాసనసంఖ్యను దెలుపును.

1. మహాద్వాచకములు: ఆవ్వ్యారు బోలవసమున (IV. 1008) ఏక వచనము 'బోఁడు'; దీనురకు (VI. 628)-ఏక. దీనుఁడు; బ్రాహ్మలకు (VI. 1096), ఏక. బ్రాహ్మఁడు; వాస్యకంఱకు = వాంశికులకు (VI. 1116), ఒత్తు కాంఱు (VI. 955), ఏక. ఒత్తుకాఁడు; మనవితికాఱు (V. 176), ఏక. మన నితికాఁడు; నిబన్ధకాఱు (V. 220). ఏక. నిబన్ధకాఁడు; పెరుమాండ్లకు (VI. 602) = -ళ్లకు.

2. మహతీవాచకములు: నాయకుఱాలు (V. 1311), ఇందలి శకట రేఫము బహుసచన బోధకము, ఆణ్డ్రి (IV. 1270, 1271, 1272, 1274, 1275, A) ఏక. ఆలు.

3. కులవాచకపదములు: పులవరు, దొంఱా, మాళలు, కఱులువరు, కుమ్మరులు, కోనికాండ్రు (VI. 729.).

4. '-గారు' = ఏకత్వబోధకమై గౌరవార్థమున: వేమా రెడ్డింగారు (V. 2). మంచెనంగారిచేత (V. 137), తిరుపణి పిళ్ళంగారికి (IV. 282), ఓబుళరాజుంగారి కొమారుండ్లు శ్రీరంగరాజులుంగారు (IV. 279); రామా పండితులుంగారు. (IV. 686); యల్లా భక్తునింగారికి (IV. 702); తిరుమల మ్మంగారు, లక్కంమ్మంగారు (IV. 702); చిన్నా దేవమ్మంగారిచేత సమ ర్పించిన (IV. 695), సూరనంగారే (V. 36), భోజా అల్లింగారు (IV. 711), చిట్టమరసుంగారు (IV. 702); తమ తల్లిదండ్రింగారికిన్ని (IV. 789); -సోనూపండితులు లింగాం పండితులు మంలా పండితులుంగారు (IV. 699)

5. -'వారు' పదముచేరినవి: కొన్ని యేకవచనమున గౌరవార్థ బోధ కములగును: మహారాజులు అయ్యవారు (IV. 686), సోమయాజులవార్కి, ఆరాధ్యులవార్కి, పండితులవార్కి, (IV. 699);—సానివారు (IV. 702); కోమటిపెండ్లిని కూంత్తువారు రూక అచ్చువారు (కూంత్తువా రనఁగా పెండ్లి కూఁతురివారు, ఆఁడుపెండ్లివారు).

6. నంబ్యళ్లకు (VI. 923), దీనికి ఏకవచనమున 'నంబియఁడు' అని యగునేమో;—ఆత్రేయ గోత్రుల్లైన (IV. 982).

7. 'తల్లిదండ్రులకు' అనుటకు (తమ) తల్లితండ్రికి (IV. 919), తల్లిం దండ్రికి (IV. 752), తమ తల్లిదండ్రిగారికిన్ని, (IV. 789.)—అను ప్రయో గములు కానవచ్చుచున్నవి.

III. మహతీత రామహాద్వాచకములు:—

1. అపాలు (VI. 695), అప్పాలు (VI. 731), ఒరయాలు (VI. 727), కక్కరాలు కఖరాలు (VI. 695), (VI. 731), గదురు నుచ్యాలు (VI. 731), వడిఅప్పాలు (VI. 737), పానకాలు (VI. 695), పానాలు (VI. 731); పిఠాలు (VI. 695), పెద్దఅప్పాలు (VI. 727), బడాలు (VI. 695), మిరియాతోల సంబారాలు (VI. 695), విడియాలు (VI. 933), స్వాదు మనోహరాలు (VI. 695).

2. మూఁడు గాలాలాను = మూఁడు కాలములను (V. 155.)

3. నాడీలు (VI. 695), హంసకల్లీలు (VI. 695.)

4. అరిశలు, కర్పూర కాంత్తులు, సారసేతులు (VI. 695), కూరలు, ఊరుంగాయలు (IV. 981), అముదలు, పెరువుపప్పులు, కుడుములు, పప్పు అటికలు (VI. 731.)

5. మొదవులు, మోదాలు, మోదలు (VI. 1009).

6. కుంచ్చ. ఏక. (VI. 1000). కుంచలు = కుంచములు (VI. 986.)

7. పుడ్లులు = పుట్లు (VI. 135), ఏక. పుట్టి,—పుష్పవాటికగట్లు, కొన్నగట్లు (VI. 1004.) జోస్యసల్లయభట్లు (IV. 1078),—పెగ్గడ్లు (V. 1185), రెండువాడ్లకున్ను = రెండువాడలకున్ను (IV. 970), వాడ్లు = వాడలు (IV. 748);—గుడ్లు = గుడులు (IV. 749); (VI. 123, 124); పచ్చళ్లు (IV. 981); మామిళ్లు = ళ్లు (IV. 784), ఏనాళ్లు = అయిదు దినములు (VI. 1128), నంజుడ్లు (IV. 1015, 1021), (కుంచడు) పైళ్లు (?); రెండు వె (o) అడ్లు = పెరడులు (VI. 1066);—మనోహరలడ్లు (VI. 923);—మత్తు. ఏక, (IV. 766), మత్తులు, మత్తురు (VI. 591)మఱు తురులు (VI. 649), మత్తు ఱు (VI. 624);—మఱుతుళ్లు ఎడ్లు (IV. 1015) వెల్లెడ్లు (VI. 143, 636), వీడ్లు (IV. 1015); కొట్టాడ్ల పత్తి (V. 139), ఆడ్ల పట్టు (VI. 112), ఆడ్లు (VI. 585), ఊడ్లు (VI. 236, 585), ఊళ్లు (VI. 1040); నీడ్లు (VI. 1011, V. 213), పేళ్లు (VI. 938);—తగడ్లు = తగఱులు = పొట్టేళ్లు (VI. 218), మూడ్లు = మూఱులు (V. 216, 117, 218), మూళ్లు= మూఱులు (VI. 979):—గుడికట్టు కుచ్చెళ్లు (IV. 709), ఏక. కుచ్చెల; పడి కట్టు కుచ్చళ్లు (IV. 709);—ఎంగిడ్లు (IV. 1015); పెండ్లిండ్లకు (IV. 803), మంగడ్ల కొమ్మన (VI. 250), మొగడ్ల (=ళ్ళ) చెఱువు (VI. 628,) ఏక. మొగలి;—కాహడ్లు = కాహళులు (IV. 675), నొంచెడ్లపురము (VI. 748).

బహువచనమున నర్థవిశేషములు.

కొన్ని పదములపై బహువచన లు - వర్ణము చేరునపు డర్థవిశేషము లును వేఱర్థములును కలుగుచుండును :—

i. అంకిలి = కలఁత, అడ్డగింత, ఆపద; అంకిళ్లు = దవుడక్రింది కీళ్లు;—అంటు = స్పర్శము, కూడిక, అశౌచము, ముట్టు; అంట్లు = వండికడుగని పాత్రములు, అంటుపేలు;—అంతిక సం. = అక్క, ఒక యౌషధి, ప్రాయ్యి, సమీపము; అంతికలు, దే. = చాఁపవలె నల్లిన కసవు తడకలు; అనరు = సంక టము; అనరులు = జీవస్థానము, మర్మము; అపరము = ఇతరము, క్రిందిది, మీఁదిది, మృతినొందిన తరువాతి సంస్కారము; అపరాలు = పయర ధాన్యము; ఆడంగి = ఆడుదాని స్వభావముగల పురుషుఁడు; ఆడంగులు = ఆడు వారు; ఉప్పుడు = ఉప్పుట, ఆవిరిపోక యుడికించుట; ఉప్పుళ్లు = ఉప్పుడు బియ్యము; ఊను = పనిలేనికాలము, వృత్తాంతము; ఊనులు = కాలక్షేపము కొఱకు మాట్లాడు మాటలు; ఎదురుకోలు; = ఎదురుకొనుట; ఎదురుకోళ్లు = వివాహమునందు పెండ్లికొమార్తెవారు పెండ్లికొడుకువారి కెదురుగాఁబోయి

యూహ్యానించు నొక యాచారము; నాఁడు = దినము; (ఏ) నాళ్లు = అయిదు దినములు, వివాహానంతరము వియ్యంకు లొకరికొకరికి పంపెడుసారె; ఒత్తు = అదుముడు, తఱుచుఁదనము, మెత్త, ఆక్రమణము; ఒత్తులు = బిడ్డలచేతి యాభరణము; ఒండు = ఒకటి; ఒండ్లు = ఇతరములు, ఇతరులు; గుంజిలి = గోపనము; గుంజిళ్లు = కూర్చుండి లేచుచుండుటలు; చింక = చిన్నకాలువ; చింకలు = రెల్లులలోనుండు జొన్నలు; తంతియ = తీఁగ; తంతియలు = మెట్లు (' అనిమిషకోటి దైత్యవధ మాత్మను మర్మకయుండఁ దెల్పఁగా, వెను కొని కోట తంతియల వెంబడిగా దిగివచ్చి నందనం, దనుగిను నన్నచోఁ బిదప దాని సమున్నతిఁ జెప్పనేటికిన్.—భద్రా. I.); తచ్చన = కపటము; తచ్చనలు = పరిహాస వచనములు; ఉల్లసము = ఉత్సాహము; ఉల్లసనులు = ఉల్లసపు మాటలు; ప్రల్లదము = పారుష్యము; ప్రల్లదములు = పరుషపు మాటలు; బెట్టిదము, బేడిదము = ఉద్ధతి, కార్యము; బెట్టిదములు, బెడిద ములు = పరుషవచనములు; అనరు = సంకటము; అనరులు = జీవస్థానము, మర్మము; కవ = జంట; కవలు = కవలబిడ్డలు; కొమరు = ప్రాయము; కొమరులు = కుమార్లు, దూలపు గుజ్జులు; గొప్ప = త్రవ్వుట; గొప్పలు = త్రవ్విన మంటిదిబ్బలు; చాఁప = ఏ చాఁపయైనను సరే; చాఁపలు = (ఒక ప్పుడు) చిక్కు చాఁపలు; ప్రొద్దు = సూర్యుఁడు, కాలము; ప్రొద్దులు = ప్రసవసమయము; రవ = సన్నని నూక, వజ్రపు తునుక; రవలు = చిన్న తుపాకి గుండ్లు, వజ్రపు తునుకలు; సడింపు=బియ్యము దంచుట; సడింపులు = దంచినబియ్యము; మైల = మాలిన్యము, మలినవస్త్రము; మైలలు = మలిన వస్త్రములు; వేవిలి = పొలము; వేవిళ్లు = ఒక గర్భిణీ లక్షణము; జాబిలి = చంద్రుఁడు; జాబిళ్లు = ఒక పిల్లలయాట; కాఱు = పరుషము, పారుష్యము; కాఱులు = పరుషవచనములు (భార. కర్ణ. II. 93); సొమ్ము = ధనము; సొమ్ములు = ధనములు, ఆభరణములు, పశువులు, (ఆవులు) (ఆర. IV. 294, 347; భాగ. I. 13); నార = చెట్టునార; నారలు = నారబట్టలు; (నారలుగట్టి కూరలశనంబుగ - భార. ఆర. V. 349).

ii. క్రొత్త, ప్రాఁత, పెద్ద, చిన్న, పిన్న, మొదలగునవి విశేషణము లయినను మహన్మహతీబోధక విశేష్యములుగఁగూడ నేకవచనమున నుపయో గింపఁబడును; బహువచనమున క్రొత్తలు, ప్రాఁతలు, పెద్దలు, చిన్నలు, పిన్నలు అను రూపములు గలిగి క్రొత్తవారు, ప్రాఁతకాలమునుండియు నున్న వారు, పెద్దవారు, చిన్నవారు, పిన్నవారు, అను నర్థములను బొందును. (మేము) కారవుల ప్రాఁతలము (భార. విరా. I. 285).

iii. పచ్చ, కెంపు, నీలము అనునవి యేకవచనమున రంగులకును జాతి తూలకును వర్తించును; బహువచనమున (పచ్చలు, కెంపులు, నీలములు) జాతితూలను మాత్రము తెలుపును.

iv. అవ్వ, ఒడ్డి, కాఁపు, కమ్మ, అంగజాల, కంసాల, కుమ్మర మొద లగున యేకవచనమున జాతి, వృత్తి మాత్రపరములు; వాని బహువచన రూపములు తత్తజ్జాతులకుఁ జెందిన మనుష్యులను దెలుపును. ఏకవచనమున మనుష్యపరముగ వాడునప్పుడు వానిపై 'వాఁడు' అను తచ్ఛబ్దము చేరును.

v. రాగి, వరి, కంది, మినుము, మొదలగు నేకవచనరూపములు సస్య వాచకములు; వాని బహువచన రూపములగు రాగులు, వడ్లు, కందులు, మిను ములు, మొదలగునవి ధాన్యవాచకములు.

బహువచనమును గూర్చిన కొన్ని విశేషములు. ప్రశ్నలు.

భాషకు ప్రాణము లనఁదగినవానిలో బహువచన మొకటి. బహు వచనరూపముల కేకవచన రూపములుగాని, యేకవచనరూపములకు బహు వచనరూపములుగాని చెప్పలేనియెడల నా భాష పరిచితమయినది కాదని నిస్సంశయముగఁ జెప్పనచ్చును. జీవద్భాషలో బహువచనమును వాడుకను బట్టి సందేహము లేకుండ నిర్ణయించుకొనవచ్చును; ఒక బహువచన రూప మున కేకవచన రూపముగాని, యేకవచన రూపమునకు బహువచన రూపము గాని వాడుకలో లేనప్పుడు తెనుఁగువారి నేటి వాడుకలో నట్టి రూపములు లేవు అని తెనుఁగువారు చెప్పికోఁ గలరు. సామ్యమునుబట్టి యా యా రూప ములను గల్పించి వాడినయెడల నీతఁడు తెనుఁగువాఁడు కాడు, అని వెంటనే చెప్పనచ్చును. జీవల్లోకమునుండి భ్రష్టమయిన ప్రాచీన భాషావిషయమున నాయారూపములు నేటికిని నిలిచియుండినఁదప్ప యిదమిత్థమని నిర్ణయింప వీలులేకుండును. ప్రాచీన భాష వాడుకనుండి తొలఁగి యుండుటచే దానిని గూర్చి పరిశోధనములుచేసి శాస్త్రసృష్టితో నున్న రూపములను వర్గీకరించి, 'ప్రాచీన భాషావిషయమున మాకు తెలిసినదింతే' యని పరిశోధకులు తెలుపఁగలరు. వారయినను నిది యిట్లే యుండవలెను అని శాసింపలేరు. ప్రాచీనపదముల బహువచన నిర్ణయ సందర్భమున నెన్నియో సందేహము లున్నవని యింతవఱకు వ్రాసినదానిబట్టి స్పష్టమయి యుండును. ఆయా సందర్భములందు చేర్చుటకు వీలుపడని కొన్ని విషయముల నిచ్చటఁజేర్చి యీ వచనమును గూర్చిన ప్రకరణమును ముగింపనలసి యున్నది.

బాలుఁడు : దీనికి బహువచనము 'బాలులు' అనవచ్చునా ? అనఁగూడ నిచో 'బాలులార' అను సంబోధనరూప మెట్లు గలిగినది ? అది తప్పా ? 'బాలురార !' అనవలెనా ? 'బాలుండ్రు' అను రూపము కలుగునా ?

సొబగుఁడు : దీనికి బహువచనరూప మేమి ? సొబగులు ? సొబగురు ? సొబగుండ్రు ? సొబగుఱు ?

పగతుఁడు : దీనికి 'పగతులు, పగతుఱు' అను బహువచనరూపములు గలుగునా ?

మూర్తుఁడు : 'ధూర్తులు' అనునట్లు 'మూర్తులు' అనవచ్చునా ?

బాఁపనుఁడు : బహువచనము ? బాఁపనులు ? బాఁపనురు ? బాఁపనుండ్రు ?

తమ్ముఁడు : 'అల్లుండ్రు' వలె 'తమ్ముండ్రు' అనవచ్చునా ? అనఁగూడనిచో వ్యవహారమున 'తమ్ముళ్లు' అనురూప మెట్లు కలిగినది ?

కొమరుఁడు : 'కొమార్లు, కొమాళ్లు' అనునట్లు 'కొమర్లు, కొమళ్లు' అని యనవచ్చునా ? 'కొమారుఁడు' కు కొమాళ్లగునట్లు, 'వజీరుఁడు' కు 'వజీళ్లు' అగునా ?

ఒక (కొ)రుఁడు : దీనికి 'ఒక (-కొ) ర్లు' అను బహువచనరూపములు గలవా ?

సంద్రుఁడు: 'చంద్రులు' అనునట్లు చంద్రార్థమున 'సంద్రులు' అనవచ్చునా ?

ఉక్కఁవుఁడు : బహువచనము ? 'ఉక్కఁవులు' అనుటకుఁ బ్రమాణ మేమి ?

రక్కనుఁడు : దీనికి 'రక్కనుండ్రు' అను బహువచనరూప మున్నదా?

చెలువుఁడు : దీనికి బహువచన రూపమేమి ? చెలువులు? చెలువుండ్రు?

ఒకొ (క్కొ)రుఁడు : దీనికి బహువచనము 'ఒకొ (క్కొ) రులు' అని కాన్పించుచున్నది. ఒకొరుండ్రు, ఒకొరుళ్లు, అని యనవచ్చునా ?

ఒకఁడు : అమహద్వాచక మగునపుడు దీనికి బహువచనరూప మేమి ? ఒకలు ? ఒకరు ? ఒకండ్రు ?

పదునొకఁడు : దీనికి 'పదునొకండులు' అని బహువచనరూప మున్నది. 'ఒకఁడులు' అని వ్యక్తముగఁ బ్రయోగింపవచ్చునా ? అమహత్తున 'పదునొకలు, పదునొకరు, పదునొకండ్రు' అనవచ్చునా ?

రెంటికంటె నెక్కువ వర్ణములుగలిగి '-ఆయి' అంతమందుగల శబ్దములబహువచన రూపములను నిర్ణయించుట కష్టము: అబ్బాయి (-యిలు? -యులు?), అమ్మాయి (-యిలు? యులు?), పాపాయి (-యిలు? యులు?), ఆకతాయి (-యిలు? యులు?), కంకణాయి, గబ్బిడా (-లా-ళా) యి; ఉవ్వాయి, తరువాయి, తువ్వాయి, దిగువాయి, బొమ్మడాయి, వెన్నడాయి, అవాయి, తిమ్మాయి, రామాయి, ఇలాయి (దీనికి 'ఇలాయులు' అని యొకకవి బహువచన రూపమును ప్రయోగించెను. 'తగసూర్య ప్రభ లా యిలాయులును జంద్రజ్యోతులున్ - హంస. III.); కబాయి, కసాయి, చీకువాయి, జిబడాయి, జీనువాయి, ముద్దాయి, మిటాయి, తురాయి, డమాయి, జజాయి, పంజాయి, సవాయి, పావురాయి.

'వడగండ్లు': దీనికి 'వడగలి, వడగల్లు' అనున వేకవచనరూపములు కావచ్చునుగాని వానికిఁ ప్రయోగములు గానరావు. 'నెయ్యురు': దీనికి 'నెయ్యుఁడు' ఏకవచనరూపమై యుండవలెను; కాని, ప్రయోగము? పగఱు, కాల్వురు, చూపఱు, చెయ్వుఱు, అనువాని కేకవచనరూపములు కానరావు.

'పాదుగిళ్ళు' (వరాహ. VI. 5): దీని కేకవచనరూపము 'పొదుగిలి' యా, 'పొదిగిలి' యా? ప్రయోగములు? 'పొత్తిళ్లు, తొంగిళ్లు,' వీని కేకవచనమున 'పొత్తిలి, తొంగిలి' అనవచ్చునేమో కాని ప్రయోగము మృగ్యములు; 'పొత్తిటన్' అను నొపవిభక్తిక రూపమున్నది. 'పాత్తుల శిశువు': దీనికి 'పొత్తు' అను నేకవచనరూప మున్నట్లు గానరాదు. 'పోచిళ్లు పాతురు' (ప్రభలిం. I. పు. 23): దీనికేకవచనమున 'పోచిలి' యగునా? ప్రయోగము? అర్థ మస్పష్టము.

'సారి: పర్యాయము = ఒకసారి, రెండుసారులు (-ర్లు); కాని 'సారె సారెకున్'; 'సారి సారికిన్' అని యందురా? 'సారె' = పర్యాయము అను నర్థమున 'సారెలు' అను బహువచనరూపము లేదు. బూరియ = బూరె, బహు. బూరెలు; బూరెల మూఁకుడు = బూర్ల మూఁకుడు అనవలెనా? 'బూర్లెమూఁకుడు' అనవలెనా? అట్లే, 'గార్లతట్టయా'? 'గార్లెతట్టయా'?

'ఒక్కచోన్' అనవచ్చును; 'రెండు చోలన్' అనఁగూడదు. 'ఇమ్మొయిన్ - బహువచనము:' 'రహిన్' అని సప్తమ్యేకవచనమునందే యవ్యయార్థమునఁ ప్రయోగము; దీనికి 'రహులు, రహులన్' మొదలగు బహువచన రూపములును గలవా? ఇట్లే సరవిన్, కరణిన్, ఒగిన్, మొగిన్ మొదలయినవి.

'వ్రేఁతలు' అనుటకు శకుంతలాపరిణయము, I. పు. 20 లో 'వ్రేయులు' అను రూపము కానవచ్చుచున్నది; దాని కేకవచనరూపములు 'వ్రేయి, వ్రేయు' అనునవి కావలెను కాని, యా రూపములు తెనుఁగున లేవు.

హలవసానములు పరములగునపు డసంయుక్తములును, ప్రథమా బహువచన ప్రత్యయములును నగు లు, రు, వర్ణముల యుత్వము వైకల్పికముగ లోపించును: 'వారి దప్రతతుల్ సాల్వడి నల్లడం జెదరఁగాఁ బాఱెన్ మనోవేగుఁడై, పతగేంద్రుండమృతాంతికంబునకుఁ దత్పాలుర్ భయంబందఁగన్.' భార. ఆది. II. పలువుర్, కవుల్, మొద: —పగఱు, కాళ్లు, వేఁటకాండ్రు, బండ్లు మొదలగువానియం దుత్వమునకు లోపములేదు. 'పుత్రుల్లేని' అని వరాహపురాణము IX. 86 లో ప్రయోగమున్నది. వ్యవహారమున నున్న 'మీకూ మాకూ మాటల్లేవ్ గుప్‌చప్!', 'చొంగలు మా మూటల్లాక్కొన్నారు', 'బల్లల్లేని పిల్లలున్ను, పుస్తకాల్లేనివాళ్లున్ను ఇంటికి పొండి'—అను నిట్టి ప్రయోగములు సురక్షితము లగుచున్నవి. ఇట్టి యుల్లోపము వ్యవహారమునఁగాని, కావ్యములందుగాని యన్ని చోట్లను గలుగదు. 'దొంగల్ మా మూటల్ లాక్కొని పారిపాయినార్' అని వ్యవహారమునఁగాని, 'పాఁడవులు వచ్చినవార్' అని కావ్యములందుగాని (?) యుండదు.

బహుత్వంబున ద్వితీయాది విభక్తులందు ప్రథమా బహువచన ప్రత్యయము తుది యుత్వమున కత్వమగును. వనములు, వనములను; బాలురు, బాలురతోన్; పగఱు, పగఱవలన; వేడుకకాండ్రు, వేడుకకాండ్రకంటెన్; కాళ్లు, కాళ్ళయందు; గుండ్లు, గుండ్లన్ మొదలయినవి.

'స్త్రీసమంబులగు విశేషణంబులయు, మువర్ణకాంత విశేషణంబులయు బహువచనంబున కేకవచనంబు బహుళంబుగా నగు.' బాల. కారక. 20. ఉదా. మాటలు పెక్కేల -పెక్కులేల; కులిశధారల్ గుంఠితంబయ్యె; ఇష్టమగు (ఇష్టములగు) పదార్థములు.

పూజ్యతయం దేకవచనమున కొకప్పుడు బహువచనము వచ్చును: శంకరాచార్యులు. ఒకప్పుడు పూజయందు రెండు బహువచన ప్రత్యయములు చేరును: మధ్వాచార్యులవారు; -వారలు; మొద. ఒకప్పుడు మూఁడు బహువచన ప్రత్యయములు చేరును: మీరలు (ఇందు మ్, ర్, ల్, అను మూఁడును బహువచన బోధకములే.)

బహువచన ప్రత్యయముపై మరల బహువచన ప్రత్యయములు చేరుట తెనుఁగునఁ గాన్పించుచుండుట గలదు. ఈ విషయమును గుర్తించియే "అపి సంయుక్త సమాస్తో భూయోఽంతేలుః ప్రదృశ్యతే నామ్నామ్" అని యాంధ్రశబ్దచింతామణి కారుఁడు సూత్రించినాఁడు. మరల -లువర్ణము చేరుననుటచే దాని కాదేశముగావచ్చు రువర్ణమును గూడ గ్రహింపవలసి యుండును. కావున, నీళ్లులు, ఊళ్లులు, తాళ్లులు, కాళ్లులు, ఆండ్రురు, పెక్కుం

డ్రురు మొదలగు రూపములును నున్నవని చింతామణికారుని యభిప్రాయము కాని, యిట్టి రూపములు ప్రాచీన శాసనములం దెచ్చటను గానరాకున్నవి ముద్రిత గ్రంథములలో విండ్లులన్ (భార. ఆర. VI. 233); అడ్డసాళ్లు (భార. ఆర. V. 29); ఏండ్లులు (భార. శాంతి. VI. 224); కీళ్లులు (భార. శాంతి. 154, 232); ఎన్నాళ్లులు (భార. ఆశ్ర. II. 15) మొదలగు ప్రయోగములు కానవచ్చుచున్నవి. కాని, విండులన్, అడ్డసాళులు, ఏండులు, కీళులు, ఎన్నాళులు, మొదలగు రూపములే సరియైన వైనట్లు తోచుచున్నది. అడ్డసాళులు (విరా. I. 72) మొదలగు రూపములే యెక్కువగ గ్రంథములందు కాన్పించుచున్నవి. దీర్ఘముపై సంయుక్త బహువచనము కలుగునపు డాసంయుక్తాక్షరమును శిథిలముచేసి రెండు హల్లుల నడుమను గణములకొఱకు నుత్తును గవులు చేర్చుచుందురు. హ్రస్వ స్వరముమీఁదను వారట్లే చేయుదురు గాని యట్టిచోట్ల సంయుక్త బహువచనముపై మరల బహువచనలు, రు, వర్ణములను జేర్చుట కుదాహరణములు గానరావు. ముదుసళులు (భార. ఆది. VIII. 38); మొదళులు (భార. ఆది. V. 170); ఎరవళులు (భార. భీష్మ. I. 83); మొగిళులు (భార. భీష్మ. I. 9); ఒడళులు (భార. ఉద్యో. III. 224) పఱమొయిళులు (భార. విరా. IV. 86); మొదలగు రూపములు కాన్పించుచున్నవిగాని, ముదుసళ్లులు, మొదళ్లులు, ఎరవళ్లులు, మొగిళ్లులు, మొయిళ్లులు, ఒడళ్లులు, అనునిట్టు రూపములు ముద్రిత గ్రంథములందును గానరాకున్నవి. ఇట్లే, ఆండ్రురు, పెక్కండ్రురు మొదలగు ముద్రిత పాఠములకు ఆండురు, పెక్కండురు మొదలగునవియే సరియగు రూపములగునట్లు తోచుచున్నది. ఆరూపము లయినను గవికల్పితములే కాని, వ్యవహారమున నెన్నడైన నున్నట్లు గానరావు.

విభక్తి.

'విభక్తి' యనఁగా విభజింపఁ బడినది. సుప్ తిజంతము పదము. నామములపై సుప్పులును ధాతువులపై తిఙ్ఞులును చేరి పదము లగుచుండును. సుప్తిఙాదులకుఁ బ్రత్యయము లని పేరు. సుప్పులును తిఙ్ఞులును పదములతో నెల్లప్పుడును గలిసియే యుండును. వానికిఁ బ్రత్యేక ప్రయోగము లేదు. సుప్పులును తిఙ్ఞులును చేరిన మూలరూపమునకుఁ బ్రాతిపదికము, లేక, ప్రకృతి యని పేరు. ఈ ప్రకృతి రూపము ప్రత్యయముతోఁ గూడక ప్రత్యేకముగఁ బ్రయోగింపఁబడదు. కాని, వైయాకరణులు శబ్దస్వరూపమును నిర్ణయించుటకుఁ బదములను ప్రకృతులుగను ప్రత్యయములుగను విడఁదీయుదురు. వీనిలోఁ ప్రాతిపదికమున ధాత్వర్థము కొంతవఱకు గోచరించు చుండునుగాని ప్రత్యేకింపఁబడిన ప్రత్యయమునకు ప్రత్యేకార్థముండదని కొందఱందురు. కాని, కొందఱు దానికిని ప్రత్యేకార్థము కలదనియు, 'అర్థం ప్రత్యాయయతీతి ప్రత్యయః' అను వ్యుత్పత్తిని బట్టియే దాని కర్థము గలదని తెలియుచున్నదనియు నందురు. ప్రత్యయము లొకప్పుడు పదములుగనే యుండి, రాను రాను వికారములను బొంది ప్రత్యేకార్థవత్త్వమును గోల్పోయియుఁ ప్రాతిపదికములతో నిత్యసంయోగముఁ బొంది, వానికిని వాక్యమందలి యితర పదములకును గల సంబంధమును స్పష్టము చేయుట కుపయోగించుచున్నవనియు తెలుపు వాదమున కీయభిప్రాయము తోడ్పడుచున్నది.

అన్వయ వ్యతిరేకములను గుర్తించి వైయాకరణులు ప్రత్యయములను ప్రాతిపదికములనుండి విడఁదీయుదురు. సంస్కృతమునఁ బ్రథమైకవచనమున 'రామః' అను పదమునందు 'రామ' అనియు 'స్' అనియు రెండు భాగములు కాన్పించుచున్నవి. అట్లే, హరిః, గురుః మొదలగువానిలోఁ గూడ 'హరి, గురు' అను భాగములును 'స్' అను భాగమును గాన్పించుచున్నవి. వీనిలో 'రామ, హరి, గురు' అను భాగములు మాఱుచుండఁగా 'స్' అనుభాగ మన్నిటికిని సమానముగా నిలిచియున్నది. ఈ భాగమునకుఁ బ్రత్యేకముగ నర్థము లేదు. అది తత్పూర్వ భాగములకుఁ జేరి యాయా వ్యక్తులొకొక్కరే యున్నారని బోధించుచున్నది. 'రామౌ' అనునప్పుడు 'రామ' అనుభాగము నిలిచి, 'స్' అనునది పోయి దానిస్థానమున 'ఔ' అని చేరినది. ఇట్లే, కృష్ణౌ, వృక్షౌ మొదలగువానియందును 'ఔ' అనునది సమానముగాఁ గాన్పించుచు నా యా వ్యక్తులు రెండేసి యున్నవని తెలుపుచున్నది.

తత్పూర్వభాగములతోఁ గలియకయున్నప్పుడు 'ఔ' కుఁ బ్రత్యేకార్థము లేదు. కావున 'ఔ' అనునదియుఁ బ్రత్యయమే యగుచున్నది. అది ద్వివచనబోధక ప్రత్యయమని వైయాకరణుఁడనును. ఈ రీతిగా నేఁడు (ఎనిమిది) విభక్తులందును ఏక, ద్వి, బహువచనములందు వేర్వేఱు ప్రత్యయములు నిలిచి వేర్వేఱు సంబంధములను దెలుపుచుండఁగా నా ప్రత్యయములు చేరినట్టి భాగము లర్థవంతములై తాము ప్రాతిపదికసంజ్ఞను బొందుచున్నవి. ప్రాతిపదిక ప్రత్యయ సంయోజనమువలన నేర్పడు భాషలయందెల్ల పదముల నిట్లే విడఁదీయుట వైయాకరణసంప్రదాయమై యున్నది.

సంస్కృతమున 'స్ (ఉ) ఔ జ (స్); అమ్ ఔ (ట్) (ఛ్)అస్; (ట్) ఆ భ్యామ్ భిస్; (జ్) ఏ భ్యామ్ భ్యస్; (జ్)అస్(ఇ) భ్యామ్ భ్యస్; (జ్) అస్ ఓస్ ఆమ్; (జ్)ఇ ఓస్ సు(ప్)' అను ప్రత్యయముల పట్టికలో మొదటి 'సు' అనునదియుఁ దుది 'ప్' అను ఇద్వర్ణమును గలిసి 'సుప్' అను ప్రత్యాహార మేర్పడుచున్నది. ఇది యీ పట్టికయందలి ప్రత్యయముల నన్నిటిని సంక్షేపముగ బోధించును. ఈ సంస్కృత ప్రత్యాహారమునే తెనుఁగు వైయాకరణులు తెనుఁగు విభక్తులకును బ్రత్యాహారముగ వాడుచున్నారు. తెనుఁగున 'సుప్' ప్రత్యాహార మసమంజసమైనను ననేక నిషయములందు వలె తెనుఁగునను సంస్కృతపరిభాష వాడుకలోనికి వచ్చినది. సుప్ప్రత్యయము లన్నియు నామముల మీఁదనే చేరును గనుక, వీనిని నామవిభక్తులనుటయుఁ గలదు.

'తి (ప్), తస్, (ఝ్) ఇ; సి (ప్), థస్, థ; మి (ప్), వస్, మస్; త్, ఆతామ్, (ఝ్) అ; థాస్, ఆథామ్, ధ్వమ్; ఇ (ట్), వహి, మహి (జ్)' అను ప్రత్యయములు ధాతువులపైఁ జేరి సంపూర్ణక్రియాపదముల నేర్పఱుచును. వీనిలో మొదటి 'తి' యును, తుది 'జ్' అను నిద్వర్ణమును గలిసి 'తిజ్' అను ప్రత్యాహారమనఁబడును. తిజ్గులనఁగాఁ గ్రియాపదముల నేర్పఱుచుటకు ధాతువులపైఁ జేరు ప్రత్యయములు. తెనుఁగువైయాకరణులు తెనుఁగు క్రియలయందు చేరు ప్రత్యయములకు సంస్కృత సంప్రదాయము ననుసరించి 'తిజ్గు' లనుటయుఁ గలదు. చిన్నయసూర్యాదులు వీనికి 'డుజ్, రు; వు, రు; ను, ముష్' అను ప్రత్యయములను బట్టి తెనుఁగున 'డుముష్' ప్రత్యాహార మును గల్పించిరి. ఈప్రకరణమున దెనుఁగునందలి సుబ్విధానమును గూర్చి మాత్రము తెలుపఁబడును.

సంస్కృతమునందలి సుబ్విధానమునకును ద్రావిడభాషలలోని సుబ్విధానమునకును జాలభేదము గలదు. (1) సంస్కృతమున నొక్కొక్క విభక్తియందును నేక, ద్వి, బహువచనములను మూఁడువచనములు గలవు; ద్రావిడభాష

లలో నేక, బహువచనము లను రెండే కలవు. (2) సంస్కృతమున నొకొక్క వచనమున ప్రత్యేక విభక్తులందు ప్రత్యేక విభక్తి ప్రత్యయము లున్నవి; ద్రావిడభాషలలో నొకొక్క విభక్తియందు నేకవచనమునను బహువచనము ననుగూడ నొక్కటే విభక్తిప్రత్యయము చేరును; ఈ విభక్తిప్రత్యయములు బహువచనమున బహువచనబోధకమగు ప్రత్యేకప్రత్యయముపైఁ జేరును. (3) సంస్కృతమున విభక్తిప్రత్యయము వచనమును గూడఁ దెలుపును; ద్రావిడభాషలలో నది వచనమును దెలుపదు; వచనమును దెలుపుటకు ప్రత్యేక ప్రత్యయము చేరును; ఈ బహువచన ప్రత్యయ మన్నివిభక్తులయందును నొక్కటియే యైయుండును. (4) సంస్కృతమున నామపదముల యంతముల ననుసరించి ప్రథమేతర విభక్తులయందు ప్రాతిపదికరూపము భేదించుచుండును; ఉదా. షష్ఠీఏకవచనము: రామస్య, హరేః, మరుతః, అస్య మొద. ద్రావిడభాషలలో ప్రాతిపదిక రూపమునందిట్టి మార్పులు కలుగవు; ఏమయిన మార్పులు కానవచ్చినను నవి సంస్కృతము నందలి మార్పులవంటివి కావు.

పై కారణములను బట్టి కాల్డ్వెల్లు సంస్కృతమునకును ద్రావిడభాషలకును సంబంధములేదను తనయూహా కొకయాధారమును గల్పించుకొన్నాడు. కేవల సంస్కృతముతోఁ బోల్చినప్పుడు ద్రావిడభాషలకు సంస్కృతముతో సంబంధము లేనట్లే కాన్పించును. కాని, సంస్కృతము ననంతరచరిత్రము నాలోచించినచో సంస్కృతద్రావిడముల పరస్పర సంబంధము గోచరింపఁగలదు. ఈ విషయమును నిర్ణయించుటకు సంస్కృతమునను ప్రాచీనప్రాకృత భాషలలోను, ఆధునిక ప్రాకృతభాషలలోను నీ సుబ్విధాన మెట్లున్నదో కొంచెము వివరింపవలసియున్నది.

సంస్కృతమున సుప్ప్రత్యయములు.

1. సంస్కృతమున నీ క్రింది సుబంత ప్రత్యయములు పేర్కొనఁబడినవి:

	ఏ.	ద్వి.	బహు.
ప్రథమా విభక్తి	స్ (డ)	ఔ	(జ్) అస్
ద్వితీయా విభక్తి	అమ్	ఔ (ట్)	(శ) అస్
తృతీయా విభక్తి	(ట్) ఆ	భ్యామ్	భిస్
చతుర్థీ విభక్తి	(జ్) ఏ	భ్యామ్	భ్యస్
పంచమీ విభక్తి	(జ్) అస్ (ఇ)	భ్యామ్	భ్యస్
షష్ఠీ విభక్తి	(జ్) అస్	ఓస్	ఆమ్
సప్తమీ విభక్తి	(జ్) ఇ	ఓస్	సు (ప్)

2. వై ప్రత్యయము లన్ని ప్రాతిపదికముల మీఁదను నొక్క రీతి జేరవు; వానికిఁ బూర్వమందు కొన్ని యెడలఁ గొన్ని యాగమవర్ణములు చేచుండును. కొన్ని యెడల నాయావిభక్తి ప్రత్యయములకు మాఱుగ వే ప్రత్యయములు చేరుచుండును. కొన్ని శబ్దములవై విభక్తి ప్రత్యయముల లోపించును. ఇట్టి విషయముల నన్నిటి నిచట వివరింప వీలులేదు; కాని దిఙ్మాత్రముగాఁ గొన్ని మాత్రము చూపఁబడుచున్నవి. ప్రాకృతాది భాషలయందు ద్వివచనము లేకపోవుటచే నీ క్రింద ద్వివచనరూపములఁగూర్చి వివరింపలేదు.

ప్రథమైక వచనము: ఆకారాంత ఈకారాంత శబ్దములమీఁదను కొన్ని నపుంసకలింగ పదములమీఁదను, హలంతశబ్దముల మీఁదను, కొన్ని సర్వనామ శబ్దములమీఁదను ప్రథమైక వచన ప్రత్యయమగు 'స్' చేరుఁ ఉదా. మాలా, నదీ, వారి, మధు, సరిత్, శిరస్, అహమ్, త్వమ్ మొద. అకారాంత నపుంసకలింగ శబ్దములవై సుస్థానమున 'అమ్' చేరును: ఉదా. ఫలమ్:— సు - లోపము కలుగునపు డా శబ్దములందలి యజ్ఞులు లం దొకచో మార్పులు కలుగుచుండును: ఉదా. హనుమాన్, సఖా, అనడ్వాన్ మొద. కొన్ని నపుంసకలింగ హలంతశబ్దములవైఁ బ్రత్యయము చేరకుండుటయే కాక యా శబ్దముల తుదిహల్లుకూడ లోపించును: ఉదా. నామ మొద లయినవి.

ప్రథమా బహువచనము: అజంత నపుంసకలింగ శబ్దముల ప్రథమా బహువచనమున అస్ - స్థానమున -'ని' చేరును; 'ని' చేరునపుడు తత్పూర్వ స్వరమునకు దీర్ఘము కలుగును: ఉదా. ఫలాని, వారీణి, మధూని. హలంత నపుంసకలింగ శబ్దములకు ప్రథమా బహువచనమున తుది హల్లువై ఇ-నర్ణమును, హల్లునకుఁ బూర్వమందు 'న్' ను చేరుచుండును: మహాంతి, శిరాంసి, జగంతి మొద. కొన్ని సర్వనామముల బహువచనము ప్రత్యేక రూపములను దాల్చియుండును: వయమ్, యూయమ్, తే, సర్వే మొద. 'అస్' చేరునపుడు తత్పూర్వ స్వరములకుఁ గొన్ని యెడల గుణము వచ్చును: హరి + అస్ = హరే + అస్ = హరయ్ + అస్ = హరయః; ఇట్లే, వాయవః మొద.— కొన్ని 'అస్' అంత నపుంసకలింగ శబ్దముల తుది నకారము లోపింపఁగా మిగిలిన రూపముల తుదియచ్చు ననుసరించి బహువచనరూపము లేర్పడును: నామాని.

ద్వితీయైకవచనము: ద్వితీయైకవచన ప్రత్యయమగు 'అమ్' లోని తొలి అకారము కొన్ని యెడల లోపించును: రామమ్, ఫలమ్, హరిమ్, మాలామ్, నదీమ్, వాయుమ్, వధూమ్ మొద. కొన్ని యెడల ననఁగా నపుంసక లింగ శబ్ద

ములపై నెట్టి ప్రత్యయమును జేరదు: వారి, మధు, మహత్ మొదలయినవి. కొన్ని హలంత శబ్దములపై విభక్తి ప్రత్యయము చేరకుండుటయేకాక యా శబ్దముల తుది హల్లుకూడ లోపించును: ఉదా. నామ.

ద్వితీయా బహువచనము: ద్వితీయా బహువచనమున అకారాంత పుంలింగశబ్దములపై 'అస్' చేరును: రామాస్; దీర్ఘాజంతబ్దములపై 'స్' మాత్రము చేరును: మాలాః, నదీః మొద. నపుంసకలింగశబ్దముల ద్వితీయా బహువచన రూపములు ప్రథమా బహువచన రూపములవలెనే యుండును: ఫలాని, వారీణి, మధూని, జగంతి, శిరాంసి మొద.

తృతీయైకవచనము: అకారాంత పుంనపుంసకలింగపదములపై 'ఆ' స్థానమున 'ఇన'వచ్చును. రామేణ, ఫలేన; ఇ, ఉ లంతమందుగల శబ్దములపై గొన్నియెడల 'నా' చేరును: హరిణా, వారిణా, వాయునా, మధునా మొద. కొన్నియెడల 'నా' వైకల్పికముగ జేరును: మతినా, మత్యా మొద. ఆకారాంతశబ్దముల తుది యచ్చునకు హ్రస్వము కలిగి యా హ్రస్వాచ్చుపై 'య్' ఆగమముగా వచ్చును: మాలయా మొద.

తృతీయా బహువచనము: అకారాంత శబ్దములపై తృతీయా బహువచనమున 'ఐస్' వచ్చును: రామైః, ఫలైః మొద.

చతుర్థ్యేకవచనము: అకారాంత శబ్దములపై చతుర్థ్యేక వచనమున 'ఏ'స్థానమున'అయ' నచ్చును: రామాయ, ఫలాయ; అకారాంత శబ్దములపై 'య్' ఆగమముగా వచ్చి, వైభక్తిక 'ఏ' కారమునకు 'ఐ' ఆదేశమగును: మాలాయై; కొన్నియెడల నాగమాక్షరము లేకయే 'ఐ' అనునది విభక్తి ప్రత్యయముగా జేరును: నద్యై మొద. సర్వనామ పదములందు 'స్య', 'స్మై' అను నాగమాక్షరములపై 'ఐ' చేరును: సర్వస్మై, సర్వస్యై, మొద.

చతుర్థీ బహువచనము: అకారాంత శబ్దములపై 'భ్యస్' చేరునపుడు వాని తుది అకారము ఏకారముగ మాఱును: రామేభ్యః, ఫలేభ్యః మొద.

పంచమ్యేకవచనము: అకారాంత పుం నపుంసకలింగ శబ్దములకు పంచమ్యేకవచన స్థానమున '-అత్' అనునది చేరుచుండును: రామాత్; ఫలాత్; సర్వనామ పదములకు '-అత్, అస్'లు చేరుటకుఁ బూర్వము వరుసగా 'స్మ' 'స్య' లాగమములగునా? సర్వస్మాత్, సర్వస్యాః.

ఋ-కారాంత శబ్దములతుది ఋ-కారమునకు 'ఉ' కార మాదేశమై, పంచమ్యేకవచనమున 'స్' మాత్రము చేరును: పితుః మొద.

పంచమి బహువచనము: చతుర్థీ బహువచనమునందువలెనే పంచమీ బహువచనమునందును రూపములు గలుగును.

షష్ఠ్యేకవచనము: షష్ఠ్యేకవచనమున అకారాంత పుంనపుంసకలింగ పదములపై 'అస్' స్థానమున 'స్య' చేరును: రామస్య, ఫలస్య. స్త్రీలింగ సర్వనామ శబ్దములపై 'అస్' చేరుటకుఁ బూర్వము 'స్య' ఆగమముగాఁ జేరును: సర్వస్యాఃతస్యాఃతస్యాఃత

మయినది ధ్వనులయందు కలుగు సహజమగు మార్పు. ఇంతకుముందు తెలిపిన ట్లనేకములగు మార్పులుగలిగి శబ్దముల తొల్లింటి స్వరూపము పోల్చుకొన వీలు లేనంతగమాఱినది. ఈ మార్పు ప్రత్యయములకుఁగూడ సోఁకినది. ప్రత్యయములుశబ్దముల తుదనుండుటచే వానిపై నూఁత(accent)చెడి యీయీ ప్రాకృత భాషలందు కొన్నియెడల నవి మాఱుటయుఁ గొన్నియెడల లోపించుటయుఁ గలిగినది. ఇట్టి మార్పులవలన వేఱ్వేరు విభక్తిరూపము లేక రూపమును బొందుట సంభవించినది. ఆ మార్పుల నన్నిటి నిట వివరించుటనావశ్యకము. ఈ క్రింద ప్రాకృతసుబంతములం దెట్టి తబ్బిబ్బులు గలిగినవో తెలుపుట కాయా ప్రత్యయములు వివిధవిభక్త్యర్థముల నెట్లు పొందినవో తెలుపఁబడుచున్నది.

ప్రా:—అ.

ప్ర. ఏ. (సం. పుం. అ), గఅ=గజఃi పావయ=పావకఃi సుపురిస=సుపురుషఃi మాగ. కామ=గ్రామఃi మాగ. చండాల=చండాలఃi మాగ. ణల=నలఃi మాగ. పంచయ్యనా = పంచజనఃi

(సం. స్త్రీ. ఆ), సేవిద = సేవితాi కృతా+ఇతి = కడత్తి.

(సం. స్త్రీ. ఔ), ణావ = నౌఃi

(సం. నపుం. అస్). మాగ. శిల = శిరస్.

ప్ర. బ. (సం. పుం. అ), అప. పుత్త = పుత్రాఃi

ద్వి. బ. (సం. పుం. అ). అప. పుత్త = పుత్రాన్.

తృ. ఏ. (సం. పుం. ఋ), పిఅర = పిత్రా.

సం. ప్ర. ఏ. (సం పుం. అ), మాగ. అర్ధమా. మాగ. పుత్త = పుత్ర;

(సం. పుం. ఋ). మహా. (పిఅ, పిఅర.)

ప్రా:—అ ఊ.

ప్ర. బ. (సం. పుం. ఇ), మహా. అర్ధమా. జైమహా. అగ్గఊ=అగ్నయఃi

ప్ర. ఏ. (సం. పుం. అ), ఫణిహారా = ప్రతీహారఃi వీసా = విషం; కందా = కందఃi చందా = చంద్రఃi కంతా = కాంతఃi సీఅలా = శీతలఃi దడ్ఢ = దగ్ధఃi

(సం. స్త్రీ. ఆ), మహా. మూలా= మూలా; ప్రా. శౌ. పట్టికా=పట్టికా.

(సం. పుం. ఋ), మహా. అర్ధమా. జైమహా. భత్తా=భర్తా; మహా. పిఅ=పితా; శౌర. మాగ. పిదా=పితా.

(సం. స్త్రీ. ఔ), అర్ధమా. నావా = నౌఃi శౌర. ణావా=నౌఃi

2. వై ప్రత్యయము లన్ని ప్రాతిపదికముల మీఁదను నొక్క రీతి జేరవు; వానికిఁ బూర్వమందు కొన్నియెడలఁ గొన్ని యాగమవర్ణములు చుండును. కొన్నియెడల నాయావిభక్తి ప్రత్యయములకు మాఱుగ వే ప్రత్యయములు చేరుచుండును. కొన్ని శబ్దములవై విభక్తి ప్రత్యయము లోపించును. ఇట్టి విషయముల నన్నిటి నిచట వివరింప వీలులేదు; కాని దిజా త్రముగాఁ గొన్ని మాత్రము చూపఁబడుచున్నవి. ప్రాకృతాది భాషల యందు ద్వివచనము లేకపోవుటచే నీ క్రింద ద్వివచనరూపములఁగూర్చి వివరింపలేదు.

ప్రథమైక వచనము: ఆకారాంత ఈకారాంత శబ్దములమీఁదను కొన్ని నపుంసకలింగ పదములమీఁదను, హలంతశబ్దముల మీఁదను, కొన్ని సర్వనామ శబ్దములమీఁదను ప్రథమైక వచన ప్రత్యయమగు 'స్' చేరదు: ఉదా. మాలా, నదీ, వారి, మధు, సరిత్, శిరస్, అహమ్, త్వమ్ మొదల. అకారాంత నపుంసకలింగ శబ్దములవై సుస్థానమున 'అమ్' చేరును: ఉదా. ఫలమ్:— సు - లోపము కలుగునపు డా శబ్దములందలి యజ్ఞలు లం దొకచో మార్పులు కలుగుచుండును: ఉదా. హనుమాన్, సఖా, అనడ్వాన్ మొదల కొన్ని నపుంసకలింగ హలంతశబ్దములవైఁ బ్రత్యయము చేరకుండుటయేఁ కాక యా శబ్దముల తుదిహల్లుకూడ లోపించును: ఉదా. నామ మొదలయినవి.

ప్రథమా బహువచనము: అజంత నపుంసకలింగ శబ్దముల ప్రథమా బహువచనమున అస్ - స్థానమున -'ని' చేరును; 'ని' చేరునపుడు తత్పూర్వ స్వరమునకు దీర్ఘము కలుగును: ఉదా. ఫలాని, వారీణి, మధూని. హలంత నపుంసకలింగ శబ్దములకు ప్రథమా బహువచనమున తుది హల్లువై ఇ-వర్ణము, హల్లునకుఁ బూర్వమందు 'న' ను చేరుచుండును: మహాంతి, శిరాంసి జగంతి మొద. కొన్ని సర్వనామముల బహువచనము ప్రత్యేక రూపములను దాల్చియుండును: వయమ్, యూయమ్, తే, సర్వే మొద. 'అస్' చేరునపుడు తత్పూర్వ స్వరములకుఁ గొన్నియెడల గుణము వచ్చును: హరి + అస్ = హరే + అస్ = హరయ్ + అస్ = హరయః; ఇట్లే, వాయవః మొద.— కొన్ని 'అస్' అంత నపుంసకలింగ శబ్దముల తుది సకారము లోపింపఁగా మిగిలిన రూపముల తుదియచ్చు ననుసరించి బహువచనరూపము లేర్పడును: నామాని.

ద్వితీయైకవచనము: ద్వితీయైకవచన ప్రత్యయమగు 'అమ్' లోని తొలి అకారము కొన్నియెడల లోపించును: రామమ్, ఫలమ్, హరిమ్, మాలామ్, నదీమ్, వాయుమ్, వధూమ్ మొద. కొన్నియెడల ననఁగా నపుంసక లింగ శ

ములపై నెట్టి ప్రత్యయమును జేరదు: వారి, మధు, మహత్ మొదలయినవి. కొన్ని హలంత శబ్దములపై విభక్తి ప్రత్యయము చేరకుండుటయేకాక యా శబ్దముల తుది హల్లుకూడ లోపించును: ఉదా. నామ.

ద్వితీయా బహువచనము: ద్వితీయా బహువచనమున అకారాంత పుంలింగశబ్దములపై 'అన్' చేరును: రామాన్; దీర్ఘాజంతబ్దములపై 'న్' సూత్రము చేరును: మాలాః, నదీః మొద. నపుంసకలింగశబ్దముల ద్వితీయా బహువచన రూపములు ప్రథమా బహువచన రూపములవలెనే యుండును: ఫలాని, వారీణి, మధూని, జగంతి, శిరాంసి మొద.

తృతీయైకవచనము: అకారాంత పుంనపుంసకలింగపదములపై 'ఆ' స్థానమున 'ఇన'వచ్చును. రామేణ, ఫలేన; ఇ, ఉ లంతమందుగల శబ్దములపై గొన్నియెడల 'నా' చేరును: హరిణా, వారిణా, వాయునా, మధునా మొద. కొన్నియెడల 'నా' వైకల్పికముగ జేరును: మతినా, మత్యా మొద. ఆకారాంతశబ్దముల తుది యచ్చునకు హ్రస్వము కలిగి యా హ్రస్వాచ్చుపై 'య్' ఆగమముగా వచ్చును: మాలయా మొద.

తృతీయా బహువచనము: అకారాంత శబ్దములపై తృతీయా బహువచనమున 'ఐస్' వచ్చును: రామైః, ఫలైః మొద.

చతుర్థ్యేకవచనము: అకారాంత శబ్దములపై చతుర్థ్యేక వచనమున 'ఏ'స్థానమున'అయ' నచ్చును: రామాయ, ఫలాయ; అకారాంత శబ్దములపై 'య్' ఆగమముగా వచ్చి, వైభక్తిక 'ఏ' కారమునకు 'ఐ' ఆదేశమగును: మాలాయై; కొన్నియెడల నాగమాక్షరము లేకయే 'ఐ' అనునది విభక్తి ప్రత్యయముగా జేరును: నద్యై మొద. సర్వనామ పదములందు 'స్య', 'స్మ' అను నాగమాక్షరములపై 'ఐ' చేరును: సర్వస్మై, సర్వస్యై, మొద.

చతుర్థీ బహువచనము: అకారాంత శబ్దములపై 'భ్యస్' చేరునపుడు వాని తుది అకారము ఏకారముగ మాఱును: రామేభ్యః, ఫలేభ్యః మొద.

పంచమ్యేకవచనము: అకారాంత పుం నపుంసకలింగ శబ్దములకు పంచమ్యేకవచన స్థానమున '-అత్' అనునది చేరుచుండును: రామాత్; ఫలాత్; సర్వనామ పదములకు '-అత్, అస్'లు చేరుటకుఁ బూర్వము వరుసగా 'స్మ' 'స్య' లాగమములగునా? సర్వస్మాత్, సర్వస్యాః.

ఋ-కారాంత శబ్దములతుది ఋ-కారమునకు 'ఉ' కార మాదేశమై, పంచమ్యేకవచనమున 'స్' మాత్రము చేరును: పితుః మొద.

పంచమీ బహువచనము: చతుర్థీ బహువచనమునందువలెనే పంచమీ బహువచనమునందును రూపములు గలుగును.

షష్ఠ్యేకవచనము: షష్ఠ్యేకవచనమున అకారాంత పుంనపుంసకలింగ పదములపై 'అస్' స్థానమున 'స్య' చేరును: రామస్య, ఫలస్య. స్త్రీలింగ సర్వనామ శబ్దములపై 'అస్' చేరుటకుఁ బూర్వము 'స్య' ఆగమముగాఁ జేరును: సర్వస్యాఃతస్యాఃతస్యాఃత

మయినది ధ్వనులయందు కలుగు సహజమగు మార్పు. ఇంతకుముందు తెలిపిన ట్లనేకములగు మార్పులుగలిగి శబ్దముల తొల్లింటి స్వరూపము పోల్చుకొన వీలు లేనంతగమాఱినది. ఈ మార్పు ప్రత్యయములకుఁగూడ సోఁకినది. ప్రత్యయములుశబ్దముల తుదనుండుటచే వానిపై నూఁత(accent)చెడి యీయీ ప్రాకృత భాషలందు కొన్నియెడల నవి మాఱుటయుఁ గొన్నియెడల లోపించుటయుఁ గలిగినది. ఇట్టి మార్పులవలన వేర్వేరు విభక్తిరూపము లేక రూపమును బొందుట సంభవించినది. ఆ మార్పుల నన్నిటి నిట వివరించుటనావశ్యకము. ఈ క్రింద ప్రాకృతనుబంతములం దెట్టి తబ్బిబ్బులు గలిగినవో తెలుపుట కాయా ప్రత్యయములు వివిధవిభక్త్యర్థముల నెట్లు పొందినవో తెలుపఁబడుచున్నది.

ప్రా:—అ.

ప్ర. ఏ. (సం. పుం. అ), గఅ=గజఃు; పావయ=పావకఃు ; నుపురిస=నుపురుషఃు ; మాగ. కామ=గ్రామఃు ; మాగ. చండాల=చండాలఃు ; మాగ. ణల=నలఃు ; మాగ. పంచయ్యనా = పంచజనఃు.

(సం. స్త్రీ. ఆ), సేవిద = సేవితా; కృతా+ఇతి = కడత్తి.

(సం. స్త్రీ. ఔ), ణావ = నౌఃు.

(సం. నపుం. అన్). మాగ. శిల = శిరన్.

ప్ర. బ. (సం. పుం. అ), అప. పుత్త = పుత్రఃు

ద్వి. బ. (సం. పుం. అ). అప. పుత్త = పుత్రాన్.

తృ. ఏ. (సం. పుం. ఋు), పిఅర = పిత్రా.

సం. ప్ర. ఏ. (సం పుం. అ), మాగ. అర్ధమా. మాగ. పుత్త = పుత్ర; (సం. పుం. ఋు). మహా. (పిఅ, పిఅర.)

ప్రా:—అ ఊ.

ప్ర. బ. (సం. పుం. ఇ), మహా. అర్ధమా. జైమహా. అగ్గఊ=అగ్నయఃు

ప్ర. ఏ. (సం. పుం. అ), ఫణిహారా = ప్రతీహారఃు; వీసా = విషం; కందా = కందఃు ; చందా = చంద్రఃు ; కంతా = కాంతఃు ; సీఅలా = శీతలఃు ; దడ్ఢ = దగ్ధఃు.

(సం. స్త్రీ. ఆ), మహా. మాలా= మాలా; ప్రా. శౌ. పట్టికా=పట్టికా.

(సం. పుం. ఋు), మహా. అర్ధమా. జైమహా. భత్తా=భర్తా ; మహా. పిఅ=పితా; శౌర. మాగ. పిదా=పితా.

(సం. స్త్రీ. ఔ), అర్ధమా. నావా = నౌఃు ; శౌర. ణావా=నౌఃు.

ప్ర. బ. (సం. పుం. అ), ఫణిహారా=ప్రతీహారాః ; వీసా=విపాః ; కందా = కందాః ; చందా=చంద్రాః ; కంతా=కాంతాః ; సీఅలా=శీతలాః ; దడ్ఢా=దగ్ధాః ; ప్రా. శౌ. విజౌ. పతీభాగా = ప్రతిభాగాః ; అద్ధికా = అర్థికాః ; కోలికా = కోలికాః ; గామేయికా = గ్రామేయికాః ; ఆయుత్తా = ఆయుక్తాః ; మహా. అర్ధమా. అప. పుత్తా = పుత్రాః.

(సం. నపుం. అ), జైమహా. అర్ధమా. ఫలా=ఫలాని.

(సం. స్త్రీ. ఆ), మహా. అర్ధమా. జైమహా. మాగ. మాలా=మాలాః ; ప్రా. శౌ. బాధా=బాధాః ; ప్రా. శౌ. పిలా=పీడాః.

(సం. పుం. ఋ.), అర్ధమా. భత్తా=భర్తారః

(సం. స్త్రీ. ఓ.), అర్ధమా. గవా=గావః.

ద్వి. ఏ. (సం. స్త్రీ. ఆ), ప్రా. శౌ. బాధా=బాధామ్; ప్రా. శౌ. పిలా=పీడామ్.

ద్వి. బ. (సం. పుం. అ), మహా. అర్ధమా. అప. పుత్తా=పుత్రాన్.

(సం. నపుం. అ), జైమహా. అర్ధమా. ఫలా=ఫలాని.

(సం. స్త్రీ. ఆ), మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మాలా = మాలాః.

పం. ఏ. (సం. పుం. అ), మహా. అర్ధమా, జైమహా. జైశౌర. పుత్తా=పుత్రాత్ ; భయా = భయాత్ ; ప్రా. శౌ. విజౌ. కాంచీపురా = కాంచీపురాత్.

సం. ప్ర. ఏ. (సం. పుం. అ), మహా. అర్ధమా. పుత్రా=పుత్ర.

(సం. స్త్రీ. ఆ.), మహా. మాలా=మాలే.

(సం. పుం. ఋ.) మహా. భత్తా=భర్తృ; మహా. పిఆ=పితృ;

సం. ప్ర. బ. (సం. పుం. అ.) మహా. అర్ధమా. పుత్తా=పుత్రాః

(సం. నపుం. అ.) అర్ధమా. జైమహా. ఫలా = ఫలాని.

(సం. స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మాలా = మాలాః.

ప్రా—ఆయ.

చ. ఏ. (సం. పుం. అ.) అర్ధమా. పుత్తాయ (పద్యములలో) = పుత్రాయ.

(సం. నపుం. అ.) ప్రాశౌ. విజౌ. వాససత సహస్సాయ = వర్షశత సహస్రాయ.

ప్రా—ఆయే.

చ. ఏ. (సం. పుం. అ.) ప్రాశౌ. విజౌ. అణాతాయే = అజ్ఞాతాయ.

ప్రా—ఆఅ.

తృ. ఏ. (సం. స్త్రీ. ఆ.) మహా. **మా**లాఅ = మాలయా.

చ. ఏ. (సం. పుం. ఆ.) మాగ. పుత్తాఅ (పద్యములలో) = పుత్రాయ;
మహా. పుత్తాఅ = పుత్రాయ.

పం. ఏ. (సం. స్త్రీ. ఆ.) **మహా.** అర్ధమా. జైమహా. [మాలాఅ] = **మా**లాయాఃం.

ష. ఏ. (సం. స్త్రీ. ఆ.) మహా. **మా**లాఅ = మాలాయాఃం.

స. ఏ. (సం. స్త్రీ. ఆ.) మహా. **మా**లాఅ = మాలాయామ్.

ప్రా—ఆఉ.

ప్ర. బ. (సం. స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. జైమహా. మాలాఉ = **మా**లాఃం.

ద్వి. బ. (సం. స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. జైమహా. **మా**లాఉ = మాలాఃం.

పం. ఏ. (సం. పుం. ఆ.) **మహా.** అర్ధమా. జైమహా. పుత్తాఉ = పుత్రాత్.

(సం. స్త్రీ. ఆ.) మహా. ఆర్ధమా. జై మహా. **మా**లాయాఃం = **మా**లాఉఃం.

పం. బ. (సం. పుం. ఆ.) మహా. [పుత్తాఉ] = పుత్రేభ్యఃం.

(సం. స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. [మాలాఉ] = మాలాభ్యఃం.

సం. ప్ర. బ. (సం. స్త్రీ. ఆ.) **మహా.** అర్ధమా. జైమహా. **మా**లాఉ = మాలాఃం.

ప్రా—ఆఎ.

తృ. ఏ. (సం. స్త్రీ. ఆ.) మహా. అప. మాలాఎ = **మా**లయా.

ప్రా—ఆఏ.

తృ. ఏ. (సం. స్త్రీ. ఆ.) మహా. **మా**లాఎ=మాలయా.

(సం. స్త్రీ. ఔ.) అర్ధమా. నావాఏ=నావా.

చ. ఏ. (సం. పుం. అ.) అర్ధమా. జైమహా. పుత్తాఏ=పుత్రాయ; అర్ధమా. సాగపాగాయే=శాకపాకాభ్యామ్ (ద్వివచనమున కేకవచనము; పుంలింగ రూపమునకు స్త్రీలింగరూపము. శాకపాకాయ=శాకపాకాయై.)

(సం. నపుం. ఆ.) దేవత్తాఏ = దేవతాయ; రుక్ఖత్తాఏ = వృక్షత్వాయ; గోణత్తాఏ=గోత్వాయ; హంసత్తాఏ=హంసత్వాయ మొద.

(సం. స్త్రీ. ఆ.) మహా. **మా**లాఏ=**మా**లాయై.

పం. ఏ. (సం. స్త్రీ. ఆ.) శౌర. మాగ. మాలాఏ = మాలాయాఃం.

ష. ఏ. (సం. స్త్రీ. ఆ.) మహా. మాలాఏ = మాలాయాఃం.

స. ఏ. (సం. స్త్రీ. ఆ.) **మహా. మా**లాఏ = మాలాయామ్.

ప్ర—ఆఁ.

ప్ర. బ. (సం. పుం. అ.) అర్ధమా. పుత్తాఁ = పుత్రాఃఁ.

(సం. స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మాలాఁ = మాలాఃఁ.

(సం. స్త్రీ. ఓ.) మహా. గాఁ = గావఃఁ.

ద్వి. బ. (సం. స్త్రీ. అ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మాలాఁ = మూలాఃఁ.

(సం. స్త్రీ. ఔ.) అర్ధమా. నావాఁ = నావఃఁ.

పం. ఏ. (సం. పుం. అ.) మహా. అర్ధమా. జైమహా. పుత్తాఁ = పుత్రాత్ .

(సం. స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. జైమహా. మాలాఁ = మాలాయాఃఁ = మాలాతఃఁ.

పం. బ. (సం. పుం. అ.) మహా. [పుత్తాఁ] = పుత్రేభ్యఃఁ.

(సం. స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. మాలాఁ = మాలాభ్యఃఁ.

సం. ప్ర. బ. (సం. స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మూలాఁ =మాలాఃఁ.

ప్ర—ఇ.

ప్ర. ఏ. (సం. స్త్రీ. ఇ.) పాణజాఇ = ప్రాణజాతిఃఁ.

(సం. నపుం. ఇ.) మహా. శౌర. మాగ. దహీ = దధి.

(సం. పుం. అ.) మాగ. సక్కీ = శక్యఃఁ.

(సం. నపుం. అస్.) మాగ. శిలీ = శిరస్.

ప్ర. బ. (సం. స్త్రీ. ఇ.) పాణజాఇ = ప్రాణజాతయఃఁ.

(సం. నపుం. అ.) మహా. అర్ధమా. జైమహా. ఫలాఇ = ఫలాని.

(సం. నపుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. దహీఇ= దధీని.

ద్వి. ఏ. (సం. నపుం. ఇ.), మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. దహీ= దధి.

ద్వి. బహు. (సం. నపుం. అ.) మహా. అర్ధమా. జైమహా. ఫలాఇ = ఫలాని.

తృ. ఏ. (సం. స్త్రీ. ఆ.) మహా. మాలాఇ = మాలయా.

పం. ఏ. (సం. స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. జైమహా. మాలాఇ = మాలాయాఃఁ.

ష. ఏ. (సం. స్త్రీ. ఆ.) మహా. మాలాఇ = మాలాయాఃఁ.

న. ఏ. (నం. స్త్రీ. ఆ.) మహా. మాలాఇ = మాలాయామ్.

(నం. పుం. ఇ.) మహా. అగ్గి = అగ్నే.

(నం. నపుం. ఇ.) మహా. దహీ = దధి.

(నం. పుం. అ.) అప. పుత్తి = పుత్రే.

సం. ప్ర. బ. (నం. నపుం. అ.) అర్ధమా. జైమహా. ఫలాఇ = ఫలాని.

ప్రా—ఇ.

ప్ర. బహు. (నం. నపుం. అ.) మహా. అప. ఫలాఇ = ఫలాని.

ద్వి. బహు. (నం. నపుం. అ.) మహా. అప. ఫలాఇ = ఫలాని.

(నం. నపుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. దహీ ఇ = దధీని.

సం. ప్ర. బహు. (నం. నపుం. అ.) మహా. అప. ఫలాఇ = ఫలాని.

(నం. నపుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. దహీ ఇ = దధీని.

ప్రా—ఇం.

ప్ర. బహు. (నం. నపుం. అ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. ఫలాఇం = ఫలాని.

(నం. నపుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. దహీ ఇం = దధీని.

(నం. స్త్రీ. ఊ.) మహా. అర్ధమా. జైమహా. మధూఇం = మధూని.

(నం. స్త్రీ. ఓ.) మహా. గోణాఇం = గావః.

ద్వి. బహు. (నం. నపుం. అ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. అప. ఫలాఇం = ఫలాని.

(నం. నపుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. దహీ ఇం = దధీని.

సం. ప్ర. బహు. (నం నపుం. అ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. అప. ఫలాఇం = ఫలాని.

(నం. నపుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. దహీ ఇం = దధీని.

ప్ర—ఈ.

ప్ర. ఏ. (సం. పుం. ఇ.) మహా. అగ్గీ = అగ్నిః.

(సం. నపుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. దహీ = దధి.

(సం. స్త్రీ. ఓ.) మహా. గాఈ = గౌః; జైమహా. గోణీ = గౌః; అర్ధమా. గావీ = గౌః.

ప్ర. బ. (సం. నపుం. అ.) మహా. అర్ధమా. జైమహా. ఫలాఈ = ఫలాని.

(సం. పుం. అ.) మహా. అర్ధమా. జైమహా. అగ్గీ = అగ్నయః.

(సం. నపుం. ఇ.) మహా. అర్ధనూ. జైమహా. శౌర. మాగ. దహీ = దధీని.

(సం. నపుం. ఉ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మాహూ ఈ = మధూని.

(సం. పుం. ఋ.) అర్ధమా. పిఈ = పితరః.

ద్వి. ఏ. (సం. నపుం. ఇ.) మహా. జైమహా. దహీ = దధి.

ద్వి. బ. (సం. నపుం. అ.) మహా. అర్ధమా. జైమహా. ఫలాఈ = ఫలాని.

(సం. పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. అగ్గీ = అగ్నీన్.

(సం. నపుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. దహీ = దధీని.

(సం. నపుం. ఉ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మహూ ఈ = మధూని.

సం. ప్ర. ఏ. (సం. పుం. ఇ.) మహా. అగ్గీ = అగ్నే.

సం. ప్ర. బ. (సం. పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. అగ్గీ = అగ్నయః.

(సం నపుం. ఇ.) మహా. అర్ధనూ. జైమహా. శౌర. మాగ. దహీ = దధీని.

(సం. నపుం. అ.) అర్ధనూ. జైమహా. ఫలాఈ = ఫలాని.

(సం. నపుం. ఉ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మహూ ఈ = మధూని.

ప్ర—ఈఉ.

పం. ఏ. (సం. పుం. ఇ.) మహా. జైమహా. అగ్గీఉ = అగ్నిభ్యః.

ప్రా—ఈఓ.

ప్ర. బ. (సం. పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. అగ్గీఓ= అగ్నయః.
ష. ఏ. (సం. పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. అగ్గీఓ = అగ్నేః = అగ్నీతః.

ష. బ. (సం. పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. అగ్గీఓ = అగ్నిభ్యః.

ప్రా—ఊ.

ప్ర. ఏ. అపభ్రంశములో నకారాంత పుం నపుంసకలింగశబ్దములు ప్రథమైక వచనమున నుకారాంతము లగును.

(నం పుం. అ.) అప. పుత్తు = పుత్రః;

(సం. నపుం. అ.) అప. ఫలు = ఫలమ్; ఘరు = గృహమ్;

(సం. నపుం. ఊ.) మహా. అర్ధమా. జైమహా. శౌర.మాగ. మహు= మధు.

ప్ర. బ. (సం. నపుం. అ.) అప. ఘరు = గృహాణి.

ద్వి. ఏ. (సం. పుం. అ.) అప. పుత్తు = పుత్రమ్.

(సం. నపుం. అ.) అప. ఫలు = ఫలమ్.

(సం. నపుం. ఊ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మహు= మధు.

సం. ప్ర. ఏ. (సం. నపుం. ఊ.) మహా. అర్ధమా. జైమహా. మధు = మధు.

ప్రా—ఊ.

ప్ర. ఏ. (సం. పుం. ఊ.) మహా. వాఊ = వాయుః.

ప్ర. బ. (సం. పుం. ఊ.) మహా. అర్ధమా. జైమహా. వాఅఊ = వాయవః.

(సం. నపుం. ఊ.) మహా. అర్ధమా. జైమహా. మహూ = మధూని.

ద్వి. బ. (సం. నపుం. ఊ.) మహా అర్ధమా. జైమహా. మహూ = మధూని.

సం. ప్ర. బ. (సం. నపుం. ఊ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మహూ = మధూని.

ప్రా—ఊఉ.

ష. ఏ. (సం. పుం. ఊ.) మహా. అర్ధమా. జైమహా. వాఊఉ = వాయోః.

ప్రా—ఊఓ.

ప్ర. బ. (సం. పుం. ఊ.) మహా. అర్ధమా. జైమహా. వాఊఓ = వాయవః.

ద్వి. బ. (సం. పుం. ఊ.) మహా. అర్ధమా. జైమహా. వాఊఓ = వాయూన్.

పం. బ. (సం. పుం. ఉ.) మహా. అర్ధమా. [వాఉఓ] = వాయుభ్యః.

ష. ఏ. (సం. పుం. ఉ.) మహా. అర్ధమా. జై మహా. [వాఉఓ] = వాయోః.

ప్రా. - ఎ.

స. ఏ. (సం. పుం. అ.) అప. పుత్తే = పుత్రే.

ప్రా. - ఏ.

ప్ర. ఏ. (సం. పుం. అ.) మాగ. సక్కే = శక్యః; మాగ. అర్ధమా. పుత్తే= పుత్రః

(సం. పు. ఋు) అర్ధమా. భత్తారే = భర్తా.

(సం. నపుం. అస్) మాగ. శిలే=శిరస్.

(సం. స్త్రీ. ఓ.) అర్ధమా గవే = గౌః.

ద్వి. బ. (సం. పుం. అ.) మహా. అర్ధమా. అప. పుత్తే=పుత్రాన్; ప్రాశా. విజశా. వల్లవే=పల్లవాన్; గోవల్లవే=గోపల్లవాన్; అమచ్చే = అమాత్యాన్; ఆరకాధికతే=ఆరక్షాధికృతాన్; గుమికే=గుమ్మికాన్; తూథికే = [తూథి]కాన్; భోజకే = భోజకాన్; దేసాధికతాదీకే= దేశాధికృతాదికాన్.

(సం. పుం. ఋు.) మహా. [పిఅరే]=పిత్రూన్; శౌర. పిదరే=పిత్రూన్.

తృ. ఏ. (సం. పుం. అ.) అప. పుత్తే=పుత్రేణ.

స. ఏ. (సం. పుం. అ.) మహా. అర్ధమా. జై మహా. శౌర. మాగ. పైశాచి జైశౌర. అప. ప్రాశా. పుత్తే=పుత్రే; విసయే=విషయే; చిల్లరేకకొడుంబకే = చిల్లరేకకుటుంబకే.

(సం. పుం. ఋు.) జై మహా. శౌర. భత్తారే=భర్తరి.

సం. ప్ర. ఏ. (సం. పుం. అ.) మాగ. పుత్తే = పుత్ర.

(సం. స్త్రీ. ఆ.) మహా. మాలే=మాలే.

ప్రా—ఏం.

తృ. ఏ. (సం. పుం. అ.) అప. పుత్తేం=పుత్రేణ.

ప్రా—ఓ.

ప్ర. ఏ. (సం. పుం. అ.) మహా. అర్ధమా. పుత్తో=పుత్రః; ప్రాశా. విజశా. మహారాజాధిరాజో=మహారాజాధిరాజః; భారద్వాయో=భారద్వాజః; పతిభాగో=ప్రతిభాగః.

(సం. పుం. ఋు.); మహా. అర్ధమా. జై మహా. భత్తారో=భర్తా; మహా [పిఅరో] = పితా.

(సం. స్త్రీ. ఓ.), అర్ధమా. మాగ. గోణో=గాఃు; గో=గాఃు.

ప్ర. బ. (సం. పుం. ఋు.). మహా. [పిఅరో] = పితరఃు; అర్ధమా. జైమహా. పియరో = పితరఃు; శౌర. పిదరో=పితరఃు.

సం. ప్ర. ఏ. (సం. పుం. అ.) అర్ధమా. పుత్తో=పుత్ర.

(సం. పుం. ఋు.) మహా. పిఅరో = పితఃు.

సం. ప్ర. బ. (సం. పుం. ఋు); అర్ధమా. భత్తారో = భర్తారఃు.

ప్రా—ణ.

తృ. ఏ. (సం. పుం. అ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. జైశౌర. మాగ. అప. పైశాచి. పుత్తేణ=పుత్రేణ; అప. పుత్తిణ, = పుత్రేణ (ప్రాశా. విజశా.మదేన లిఖితేన.)

(సం. పుం. ఇ) అప. అగ్గిణ=అగ్నినా.

(సం. పుం. ఉ.) అప. వాఉణ=వాయునా.

(సం. పుం. ఋు.) మహా. [పిఅరేణ]=పిత్రా.

ష. బ. (సం. పుం. అ.) మహా. అర్ధమా. పుత్తాణ=పుత్రాణామ్; ప్రాశా. విజశా. పల్లవాణ=పల్లవానామ్; మణుసాణ=మనుష్యాణామ్; తత్థవాణ = తత్స్థానానామ్; భాతుకాణ = భ్రాతృకానామ్;

(సం. స్త్రీ. ఆ.) మహా. మాలాణ=మాలానామ్.

(సం. పుం. ఇ.) మహా. అగ్గీణ=అగ్నీనామ్.

(సం. పుం. ఉ.) మహా. అర్ధమా. జైమహా. వాఊనా=వాయూణామ్.

ప్రా—ణం.

తృ. ఏ. (సం. పుం. అ.) మహా. అర్ధమా. జైమహా. పుత్తేణం=పుత్రేణ.

ష. బ. (సం. పుం. అ.) మహా. అర్ధమా. శౌర. మాగ. అప. పుత్తాణం = పుత్రాణామ్; ప్రాశా. విజశా. పల్లవాణం=పల్లవానామ్; బమ్హణాణం= బ్రాహ్మణానామ్; పముఖాణం=ప్రముఖానామ్.

(సం. స్త్రీ. ఆ.) శౌర. మాగ. మాలాణం=మాలానామ్.

(సం. పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. అగ్గీణం = అగ్నీనామ్.

(సం. పుం. ఉ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. వాఊణం = వాయూనామ్.

(సం. పుం. ఋు.), అర్ధమా. పిఈణం, పిఉణం, = పిత్ర్యాణామ్.

ప్రా—ణా.

తృ. ఏ. (సం. పుం. ఇ.) మహా. అప. అగ్గిణా=అగ్నినా.

(సం. పుం. ఉ) మహా. అప. వాఉణా=వాయునా.

(సం. పుం. ఋు.) మహా. పిఉణా=పిత్రా; శౌర. మాగ. పిదుణా=పిత్రా

ష. బ. (సం. పుం. అ.) మహా. అర్ధమా. పుత్తాణా=పుత్రాణామ్.

(సం. స్త్రీ. ఆ.) మహా. అర్ధమా మాలాణా = మాలానామ్.

(సం. పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. అగ్గిణా=అగ్నీనామ్.

(సం. పుం. ఉ.) మహా. అర్ధమా. జైమహా. వాఉణా=వాయూనామ్

ప్రా—ణి.

ప్ర. బ. (సం. నపుం. అ.) అర్ధమా. జైమహా. జైశౌర. ఫలాణి = ఫలాని.

(సం. నపుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. దహీణి = దధీని.

(సం. నపుం. ఉ) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మఉణి = మధూని.

ద్వి. బ. (సం. నపుం. అ) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. ఫలాణి = ఫలాని.

సం. ప్ర. బ. (సం. నపుం. అ.) అర్ధమా. జైమహా. జైశౌర. ఫలాణి = ఫలాని.

(సం. నపుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. దహీణి = దధీని.

ప్రా—ణో.

ప్ర. బ. (సం. పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. శౌర. అగ్గిణో = అగ్నయః.

(సం. పుం. ఉ.) మహా. అర్ధమా. జైమహా. వాఉణో = వాయవః.

(సం. పుం. ఋు.) మహా. [పిఉణో] = పితరః.

ద్వి. బ. (సం. పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. అగ్గిణో = అగ్నీన్.

(సం. పుం. ఋు.) మహా. [పిఉణో] = పిత్ర్యాన్.

పం. ఏ. (సం. పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. అగ్గిణో = అగ్నేః.

(సం. పుం. ఉ.) మహా. అర్ధమా. జైమహా. [వాఉణో] = వాయోఃం.

ష. ఏ. (సం. పుం. ఉ.) మహా. అర్ధమా, జైమహా. శౌర. మాగ. వాఉణో = వాయోఃం.

(సం. పుం. ఋు.) మహా. అర్ధమా. భత్తుణో = భర్తుఃం, మహా. అర్ధమా. జైమహా. పిఉణో = పితుఃం; శౌర. మాగ. పిదుణో = పితుఃం.

సం. ప్ర. బ. (సం. పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా. అగ్గిణో = అగ్నయఃం.

ప్రా—తు.

పం. ఏ. (సం. పుం. అ.) పైశాచి. ప్రాశా. పుత్తాతు = పుత్రాత్.

ప్రా—తో.

పం. ఏ. (సం. పుం. అ.) పైశాచి. ప్రాశా. పుత్తాతో = పుత్రాత్.

ప్రా—త్తో.

పం. ఏ. (సం. పుం. ఆ.) మహా. (పుత్తత్తో) = పుత్రాత్.

(సం. స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. జైమహా. [మాలత్తో] = మాలాయాఃం (= మాలాతఃం ?)

(సం. పుం. ఇ.) మహా. అర్ధమా జైమహా. [అగ్గిత్తో]=అగ్నేఃం.

(సం. పుం. ఉ.) మహా. అర్ధమా. జైమహా. [వాఉత్తో] =వాయోఃం [= వాయుతఃం ?]

పం. బ. (సం. పుం. అ.) మహా. [పుత్తత్తో] = పుత్రేభ్యఃం.

(సం. పుం. ఇ.), మహా. అర్ధమా. జైమహా. [అగ్గిత్తో] = అగ్నిభ్యఃం (= అగ్నితఃం ?)

(సం. పుం. ఉ), మహా. అర్ధమా. [వాఉత్తో] = వాయుభ్యఃం (= వాయుతఃం ?)

ప్రా.— దు.

పం. ఏ. (సం. పుం. అ.) జైశౌర. పుత్తాదు = పుత్రాత్.

ప్రా.— దో

పం. ఏ. (సం. పుం. అ.). శౌర. జైశౌర. మాగ. పుత్తాదో.

(సం. స్త్రీ. ఆ.) శౌర. మాగ. మాలాదో = మాలాయాఃం (= మాలాతఃం)

(సం. పుం. ఇ.) జై శౌర. శౌర. (మాగ.), అగ్గీదో = అగ్నేః (= అగ్నితఃగి)

ప్రా.—ం = మ్

ప్ర. ఏ. (సం. పుం. అ.), మహా. ఫలం = ఫలమ్.
(సం. పుం. ఇ.). మహా. [అగ్నిం] = అగ్నిః.
(సం. నపుం. ఇ.), మహా. అర్ధమా. జై మహా. శౌర. మాగ. దహిం = దధి.
(సం. పుం. ఉ.). మహా. వాఉం = వాయుః.

ద్వి. ఏ. (సం. పుం. అ.) మహా. పుత్తం = పుత్రమ్; ప్రాశా. విజశా. పరిహారం = పరిహారం; వాటక (ం) = వాటమ్; పువ్వదత్తం = పూర్వదత్తమ్; నివతణం = నివర్తనమ్; వారణం = వారణం.
(సం. నపుం. అ), ప్రాశా. విజశా. ఉపరిలిఖతం = ఉపరిలిఖతం. ఆణతమ్ = ఆనతమ్, ఆజ్ఞప్తం; మహా. ఫలం = ఫలమ్.
(సం. స్త్రీ. ఆ.) మహా. మాలం = మాలామ్.
(సం. పుం. ఇ.), మహా. అగ్గిం = అగ్నిమ్.
(సం. నపుం. ఇ.), మహా. అర్ధమా. జై మహా. శౌర. మాగ. దహిం = దధి
(సం. పుం. ఉ.). మహా. వాఉం = వాయుమ్.
(సం. నపుం. ఉ.) మహా. అర్ధమా. జై మహా. శౌర. మాగ. మహుం = మధు.
(సం. పుం. ఋ.) మహా. భత్తారం. మాగ. భత్తాలం = భర్తారమ్.
(సం. స్త్రీ. ఔ.) మహా. అర్ధమా. ణావం = నావమ్; అర్ధమా. నావం = నావమ్.

తృ. ఏ. (సం. పుం. ఇ.) అప. అగ్గిం = అగ్నినా.
(సం. పుం. ఉ.) అప. వాఉం = వాయునా.

ష. బ. (సం. స్త్రీ. ఓ.) మహా. గవం = గవామ్.

సం. ప్ర. ఏ. (సం. పుం. ఋ.) మహా. పిఅరం = పితః.

ప్రా.—ంమి.

స. ఏ. (సం. పుం. అ.) అర్ధమా. పుత్తంమి = పుత్రే.
(సం. పుం. ఇ.) అర్ధమా. జై మహా. అగ్గిమి = అగ్నౌ.
(సం. పుం. ఉ.) అర్ధమా. జై మహా. వాఉంమి = వాయౌ.

ప్రా.—మ్మి.

స. ఏ. (సం. పుం. అ.), మహా. జైశౌర. అర్ధమా. పుత్తమ్మి = పుత్రే.
(సం. పుం. ఇ), మహా. అగ్గిమ్మి = అగ్నౌ.
(సం. పుం. ఉ.), మహా. అర్ధమా. జైమహా. వాఉమ్మి = వాయౌ.

ప్రా—ంసి.

స. ఏ. (సం. పుం. అ.), అర్ధమా. పుత్తంసి = పుత్రే.
(సం. స్త్రీ. ఆ.), అర్ధమా. గిరిగుహాంసి = గిరిగుహాయామ్.
(సం. పుం. ఇ.), అర్ధమా. జైమహా. అగ్గింసి = అగ్నౌ.
(సం. పుం. ఉ.), అర్ధమా. వాఉంసి = వాయౌ.

ప్రా—శ్మి.

ష. ఏ. (సం. పుం. ఉ.), మాగ. వాఉశ్మి = వాయోః.

ప్రా—స.

ష. ఏ. (సం. పుం. అ.), ప్రాశా. విజశా. [కులగో త్తస] = కులగోత్రస్య.
(సం. పుం. ఇ.), ప్రాశా. విజశా. భట్టిస = భట్టేః.

ప్రా—సుంతో.

పం. బ. (సం. పుం. అ.), మహా. [పుత్తాసుంతో, పుత్తేసుంతో] = పుత్రేభ్యః.
(సం. స్త్రీ. ఆ.), మహా. అర్ధమా. [మాలాసుంతో] = మాలాభ్యః.
(సం. పుం. ఇ.), మహా. అర్ధమా. జైమహా. [అగ్గీసుంతో] = అగ్నిభ్యః.
(సం. పుం. ఉ.), మహా. అర్ధమా. [వాఉసుంతో] = వాయుభ్యః.

ప్రా—స్స.

ష. ఏ. (సం. పుం. అ.), మహా. పుత్తస్స; ప్రాశా. విజశా. కులగో త్తస్స = కులగోత్రస్య; సాసణస్స = శాసనస్య; [దేవకులస్స] = దేవకులస్య.
(సం. పుం. ఉ.), మహా. అర్ధమా. జైమహా. వాఉస్స = వాయోః.
(సం. పుం. ఋ.), అర్ధమా. పిఉస్స = పితుః; జైమహా. పియరస్స = పితుః; అర్ధమా. భత్తారస్స = భర్తుః.

ప్రా—న్ను.

ష. ఏ. (సం. పుం. ఆ.), అప. పుత్తన్ను = పుత్రస్య.

ప్రా—హ.

ష. ఏ. (సం. పుం. అ.), అప. పుత్తహ; మాగ. పుత్తాహ = పుత్రస్య.
(సం. పుం. ఋ.), అప. పిఅరహ = పితుః.

ప్రా—హా.

ష. బ. (సం. పుం. అ.), అప. పుత్తహా; అప. (మాగ.) పుత్తాహా = పుత్రాణామ్.

(సం. పుం. ఇ.), అప. అగ్గిహా = అగ్నీనామ్.
(సం. పుం. ఉ.), అప. వాఉహా = వాయూనామ్.

ప్రా—హి.

తృ. బ. (సం. పుం. అ.), అప. పుత్తహి; మహా. అర్ధమా. జైమహా. జైశౌర. అప. పుత్తేహి = పుత్రైః. విజశౌ. ఏవమాదికేహి = ఏవమాదికైః. పరివారేహి = పరివారైః.

(సం. స్త్రీ. ఆ.), మహా. అర్ధమా. జైమహా. మాలాహి, = మాలాభిః.
(సం. పుం. ఇ.), మహా. అర్ధమా. జైమహా. అప. అగ్గిహి = అగ్నిభిః
(సం. పుం. ఉ.). మహా. అర్ధమా. జైమహా. వాఉహి = వాయుభిః.
(సం. పుం. ఋ.), అర్ధమా. భత్తారేహి = భర్తృభిః.

పం. ఏ. (సం. పుం. అ.), మహా. పుత్తాహి = పుత్రాత్.
(సం. పుం. ఇ.). మహా. అర్ధమా. జైమహా. అగ్గిహి = అగ్నేః.

పం. బ. (సం. పుం. అ.), మహా. [పుత్తాహి] = మత్రేభ్యః; [పుత్తేహి] = పుత్రేభ్యః.

ప్రా. - హిం.

ద్వి. బ. (సం. పుం. ఇ.), మహా. అగ్గిహిం = అగ్నీన్.

తృ. బ. (సం. పుం. అ.), అప. పుత్తహిం; మహా. అర్ధమా. జైమహా. జైశౌర. శౌర. మాగ. అప. పుత్తేహిం = పుత్రైః.
(సం. స్త్రీ. ఆ.), మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. మాలాహిం = మాలాభిః.

(సం. పుం. ఇ.), అర్ధమా. జైమహా. శౌర. మాగ. అగ్గిహిం=అగ్నిభిః.
(సం. పుం. ఉ.), మహా. అర్ధమా. జైమహా. శౌర. మాగ. వాఉహిం = వాయుభిః.

(సం. పుం. ఋ.), అర్ధమా. పిఉహిం, పిఊహిం, [పిఅరేహిం] = పితృభిః.

(సం. స్త్రీ. ఓ.), మహా. గోహిం = గోభిః.

పం. బ. (సం. పుం. అ.), మహా. అర్ధమా. జైమహా. పుత్తేహిం=పుత్రేభ్యః.
స. బ. (సం. పుం. అ.), మాగ. పుత్తేహిం = పుత్రేషు.

ప్ర. - హింతో.

పం. ఏ. (సం. పుం. అ.), మహా. పుత్తాహింతో = పుత్రాత్.

(సం. స్త్రీ. ఆ)., మహా. అర్ధమా. జైమహా. మాలాహింతో = మాలాయాః.

(సం. పుం. ఇ.), మహా. అర్ధమా. జైమహా. అగ్గీహింతో = అగ్నేః,

(సం. పుం. ఉ.), మహా. అర్ధమా. జైమహా. [వాఊహింతో] = వాయోః.

పం. బ. (సం. పుం. అ.), మహా. [పుత్తాహింతో], అర్ధమా. పుత్తేహింతో = పుత్రేభ్యః.

(సం. స్త్రీ. ఆ.), మహా. అర్ధమా. మాలాహింతో = మాలాభ్యః.

(సం. పుం. ఇ.), మహా. అర్ధమా. జైమహా. అగ్గీహింతో= అగ్నిభ్యః

(సం. పుం. ఉ.), మహా. అర్ధమా. వా ఊహింతో = వాయుభ్యః.

ప్ర. - హీ.

తృ. బ. (సం. పుం. అ.), అప. పుత్తహీ; మహా. అర్ధమా. జైమహా. జైశ్చోర. అప. పుత్తేహీ = పుత్రైః.

(సం. స్త్రీ. ఆ.), మహా. అర్ధమా. జైమహా. మాలాహీ = మాలాభిః.

(సం. పుం. ఇ.), అప. అగ్గిహీ = అగ్నిభిః.

న. బ. (సం. పుం. అ.), అప. పుత్తహీ, [పుత్తిహీ, పుత్తేహీ.]

ప్ర. - హు.

పం. ఏ. (సం. పుం. అ.), అప. పుత్తాహు = పుత్రాత్.

పం. బ. (సం. స్త్రీ. ఆ), అప. మాలాహు = మాలాభ్యః.

ష. బ. (సం స్త్రీ. ఆ.), అప. [మాలహు] = మాలానామ్.

ప్ర. - హూ.

పం. బ. (సం. పుం. అ.), అప. పుత్తహూ = పుత్రేభ్యః.

(సం. పుం. ఇ.), అప. అగ్గిహూ = అగ్నిభ్యః.

(సం. పుం. ఉ.), అప. వాఉహూ = వాయుభ్యః.

ష. బ. (సం. పుం. ఇ.), అప. అగ్గిహూ = అగ్నీనామ్.

(సం. పుం. ఉ.), అప. వాఉవూ = వాయూనామ్.

ప్రా. - హే.

సం. ఏ. (సం. పుం. అ.), అప. పుత్తాహే = పుత్రాత్.
(సం. స్త్రీ. ఆ.), అప. మాలహే, మాలాహే = మాలాయాఃస.
(సం. పుం. ఇ.), అప. అగ్గీహే = అగ్నేః.
(సం. పుం. ఉ.), అప. వాఉహే = వాయోఃస.

ష. ఏ. (సం. పుం. ఉ.), అప. [వాఉహే] = వాయోఃస.

ప్రా—హో.

ష. ఏ. (సం. పుం. అ.), అప. పుత్తహో = పుత్రస్యస.

సం. ప్ర. బ. (సం. పుం. అ.), అప. పుత్తహో = పుత్రాఃస.

ప్రా—హో.

ష. ఏ. (సం. పుం. అ.), అప. పుత్తహో = పుత్రస్యస.

సం. ప్ర. బ. (సం. పుం. అ.), అప. పుత్తహో, పుత్తాహో = పుత్రాఃస.
(సం. పుం. ఇ.), అప. అగ్గిహో = అగ్నయఃస.
(సం. పుం. ఉ.), అప. వాఉహో = వాయవఃస.

పైని వివరించిన ప్రత్యయము లీక్రింద నాయా విభక్తులుగ వర్గీకరింపఁబడుచున్నవి:—

ప్ర. ఏ.

1. అ. (పుం. అ.) మహా. మాగ. ...
(స్త్రీ. ఆ. ఊ.) మహా.
(నపుం. అస్.) మాగ.
2. ఆ. (పుం. అ.) మహా. ... ...
(స్త్రీ. ఆ. మహా. చూపై శా.
(పుం. బు.) మహా. అర్ధమా.
పైజె మహా. శౌర. మాగ.
(స్త్రీ. ఊ.) అర్ధమా. శౌర.

ప్ర. బ.

1. అ. (పుం. అ.) అప.
2. అఊ (పుం. ఇ.) మహా. అర్ధమా.
పైజె మహా.
3. ఆ. (పుం. అ.) మహా. అర్ధమా. అప.
(నపుం. అ.) పైజెమహా. అర్ధమా.
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా.
పైజె మహా. మాగ. చూపై శా.
(పుం. బు.) అర్ధమా.
(స్త్రీ. ఓ.) అర్ధమా.
4. ఆఉ. (స్త్రీ. ఆ.) మహా.
5. ఆఓ. (పుం. అ.) అర్ధమా.
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా.

ప్ర. ఏ.

3. ఇ. (పుం. అ.) మాగ. ... .
(స్త్రీ. ఇ.) మహా.
(నపుం. ఇ.) మహా. శౌర. మాగ
(నపుం. అన్.) మాగ.

4. ఈ. (పుం. ఇ.) మహా. ... .
(నపుం. ఇ.) మహా. అర్ధమా.
పైజె మహా.
(స్త్రీ. ఓ) మహా. అర్ధనూ.
పైజె మహా.

5. ఉ. (పుం. అ. (అప.
(నపుం. అ.) అప.
(నపుం. ఉ.) మహా. అర్ధమా.
పైజె మహా. శౌర. మాగ.

ప్ర. బ.

పైజె మహా. శౌర. మాగ.
(స్త్రీ. ఓ.) మహా.

6. ఇ. (స్త్రీ. ఇ.) మహా.
(నపుం. ఇ.) మహా. అర్ధమా.
పైజె మహా. శౌర. మాగ.
(నపుం. అ.) మహా. అర్ధమా.
పైజె మహా.

7. ఇ. (నపుం. అ.) మహా. అప.

8. ఇం. (నపుం. అ.) మహా. అర్ధమా.
పైజె మహా. శౌర. మాగ.
(నపుం. ఇ.) మహా. అర్ధమా.
పైజె మహా. శౌర. మాగ.
(స్త్రీ. ఊ.) మహా. అర్ధమా.
పైజె మహా.
(స్త్రీ. ఓ.) మహా.

9. ఈ. (నపుం. అ.) మహా. అర్ధమా.
పైజె మహా.
(పుం. ఇ.) మహా. అర్ధమా.
పైజె మహా.
(నపుం. ఇ.) మహా. అర్ధమా.
పైజె మహా. శౌర. మాగ.
(నపుం. ఊ.) మహా. అర్ధమా.
పైజె మహా. శౌర. మాగ.
(పుం. ఋు.) అర్ధమా.

10. ఈఓ. (పుం. ఇ.)మహా. అర్ధమా.
పైజె మహా. శౌర.

11. ఊ. (నపుం. అ.) అప.

12. ఊ. (పుం. ఊ.) మహా, అర్ధమా.
పైజె మహా.
(నపుం. ఊ.) మహా. అర్ధమా.
పైజెమహా.

ప్ర. ఏ.

6. ఊ. (పుం. ఉ.) అప.

7. ఏ (పుం. అ.) మాగ. అర్ధమా.
(పుం. ఋు.) అర్ధమా.
(నపుం. అన్.) మాగ.
(స్త్రీ. ఓ.) అర్ధమా

8. ఓ (పుం. అ.) మహా. అర్ధమా. ప్రాశా. విజశా. ...
(పుం. ఋు.) మహా. అర్ధమా. నైజై మహా.
(స్త్రీ. ఓ.) అర్ధమా. మాగ.

9. ం = మ్ (నపుం. అ.) మహా.
(పుం. ఇ.) మహా.
(నపుం. ఇ.) మహా. అర్ధమా. నైజై మహా. శౌర. మాగ.
(పుం. ఉ.) మహా.

ద్వి. ఏ.

1. ఆ (స్త్రీ. ఆ.) చూనైశా. ... ...

ప్ర. బ.

13. ఊఓ. (పుం. ఉ.) మహా. అర్ధమా. నైమహా.

14. ఓ (పుం. ఋు.) మహా. అర్ధమా. నైజై మహా. శౌర.

15. ణి (నపుం. అ.) అర్ధమా. నైజై మహా. నైజై శౌర.
(నపుం. ఇ.) మహా. అర్ధమా. నైజై మహా. శౌర. మాగ.
(నపుం. ఉ.) మహా. అర్ధమా. నైజై మహా. శౌర. మాగ.

16. ణో (పుం. ఇ.) మహా. అర్ధమా. నైజై మహా. శౌర.
(పుం. ఉ.) మహా. అర్ధమా. నైజై మహా.
(పుం. ఋు.) మహా.

ద్వి. బ.

1. అ. (పుం. అ.) అప.

2. ఆ. (పుం. అ.) మహా. అర్ధమా. అప
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా నైజై మహా. శౌర. మాగ.

ద్వి. ఏ.	ద్వి. బ.
	3. ఆఁ. (స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. వైజె మహా.
	4. ఆఁట (స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. వైజె మహా. శౌర. మాగ. (స్త్రీ. జ్ఞా.) అర్ధమా.
2. ఇ (నపుం. ఇ.) మహా. అర్ధమా. వైజెమహా. శౌర. మాగ.	5. ఇ. (నపుం. అ.) మహా. అర్ధమా. వైజె మహా.
	6. ఇ. (నపుం. అ.) మహా. అప. (నపుం. ఇ.) మహా. అర్ధమా. వైజె మహా. శౌర. మాగ.
	7. ఇం (నపుం. ఆ.) మహా. అర్ధమా. వైజె మహా. శౌర. మాగ. అప. (నపుం. ఇ.) మహా. అర్ధమా. వైజె మహా శౌర మాగ.
3. ఈ (నపుం. ఇ.) మహా. వైజె మహా.	8. ఈ (నపుం. అ.) మహా. అర్ధమా. వైజె మహా. (నపుం. ఇ.) మహా. అర్ధమా. వైజె మహా. (నపుం. ఇ.) మహా. అర్ధమా. వైజె మహా. శౌర. మాగ. (నపుం. ఊ.) మహా. అర్ధమా. వైజె మహా. శౌర. మాగ.
4. ఊ (పుం. అ.) అప. (నపుం. అ.) అప. (నపుం. ఊ.) మహా. అర్ధమా. వైజె మహా. శౌర. మాగ.	9. ఊ. (నపుం. ఊ.) మహా. అర్ధమా. వైజె మహా.
	10. ఊఁట (పుం.ఊ.) మహా. అర్ధమా. వైజె మహా.
5. ం=మ్ (పుం. అ.) మహా. ప్రాశా. విజశా. (నపుం. అ) ప్రాశా. విజశా. (స్త్రీ. అ.) మహా. (పుం. ఇ.) మహా. (నపుం. ఇ.) మహా. అర్ధమా.	11. ఏ. (పుం. అ.) మహా. అర్ధమా. అప. (పుం. ఋు.) మహా. శౌర.

ప్రై మహా. శౌర. మాగ.
(పుం. ఉ.) మహా.
(నపుం. ఉ.) మహా. అర్ధమా
ప్రై మహా, శౌర. మాగ.
(పుం. బు.) మహా. మాగ.
(స్త్రీ. జ.) మహా. అర్ధమా.

తృ. ఏ.

1. అ (పుం. బు.) మహా
2. ఆ (స్త్రీ. ఆ.) మహా.
3. ఆఎ (స్త్రీ. ఆ.) అప.
4. ఆఏ (స్త్రీ. ఆ.) మహా.
(స్త్రీ. జ.) అర్ధమా.
5. ఇ (స్త్రీ. ఆ.) మహా.
6. ఏ (పుం. అ.) అప.
7. ఏం (పుం. అ.) అప.
8. ం=మ్ (పుం. ఇ.) అప.
(పుం. ఉ.) అప.
9. ణ (పుం. అ.) మహా. అర్ధమా.
ప్రై మహా. శౌర. ప్రై శౌర.
మాగ. అప. ప్రై శా.
12. ణి (నపుం. అ.) మహా. అర్ధమా
ప్రై మహా. శౌర. మాగ.
13. ణో (పుం. ఇ.) మహా. అర్ధమా
ప్రై మహా.
(పుం. బు.) మహా.
14. హిం (పుం. ఇ.) మహా.

తృ. బ.

1. హి (పుం. అ.) మహా. అర్ధమా.
ప్రై మహా. ప్రై శౌర. అప.
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా.
ప్రై మహా.
(పుం. ఇ.) మహా. అర్ధమా.
ప్రై మహా. అప.
(పుం. ఉ.) మహా. ప్రై మహా.
(పుం. బు.) అర్ధమా.
2. హిం (పుం. అ.) మహా. అర్ధమా.
ప్రైమహా. ప్రై శౌర. శౌర. మాగ.
అప.
(పుం. ఇ.) అర్ధమా. ప్రైమహా.
శౌర. మాగ.
(పుం. ఉ.) మహా. అర్ధమా.
ప్రై మహా, శౌర. మాగ.
3. హి (పుం. అ.) మహా. అర్ధమా.
ప్రై మహా. ప్రై శౌర. అప.
(స్త్రీ. ఆ.) మహా, అర్ధమా.
ప్రై మహా.
(పుం. ఇ.) అప.

(పుం. ఇ.) అప.
(పుం. ఊ) అప.
(పుం. ఋు.) మహా.

10. ణం (పుం. అ.) మహా. అర్ధమా. జైమహా.

11. ణా (పుం ఇ.) మహా. అప.
(పుం. ఊ.) మహా. అప.
(పుం. ఋు.) మహా. శౌర. మాగ

చ. ఏ.

1. ఆఅ (పుం. అ.) మహా. మాగ.
2. ఆఏ (పుం. అ.) అర్ధమా. జై మహా.
(నపుం. అ.) మాగ.
(స్త్రీ. ఆ.) మహా.
3. ఆయ (పుం. అ.) అర్ధమా.
4. ఆయే (నపుం. అ.) చూపై శౌ.
(పుం. అ.) మహా. మాగ.

చ. బ.

చతుర్థీ బహువచనమున షష్ఠీ బహువచనమునందలి ప్రత్యయములో యన్ని ప్రాకృతములందును గాన్పించు చున్నవి. చతుర్థ్యేకవచన ప్రత్యయ ములలో 'ఆఅ' 'ఆఏ' లు షష్ఠ్యేక వచనమందును గాన్పించుచున్నవి.

పం. ఏ.

1. ఆ (పుం. అ.) మహా. అర్ధమా. జైమహా. జై శౌర. చూపై శౌ.
2. ఆఅ (స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. జైమహా.
3. ఆఉ (పుం. అ.) మహా. అర్ధమా. జైమహా.
4. ఆఏ (స్త్రీ. ఆ.) శౌర. మాగ.
5. ఆఓ (పుం. అ.) మహా. అర్ధమా. జైమహా.
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. జైమహా.
6. ఇ (స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. జైమహా.
7. ఈఉ (పుం. ఇ.) మహా. జై మహా.
8. ఈఓ (పుం ఇ.) మహా. అర్ధమా. జై మహా.

పం. బ.

1. ఆ అ(పుం. అ.) మహా.
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా.

2. ఆఓ (పుం. అ.) మహా.
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా.

3. ఈఓ (పుం. ఇ.) మహా. అర్ధమా. జైమహా.

9, ఊఉ (పుం. ఉ.) మహా. అర్ధమా. ద్వైమహా.
10. ణో (పుం. ఇ.) మహా. అర్ధమా. ద్వైమహా,
(పుం. ఉ.) మహా. అర్ధమా ద్వైమహా.
11. తు (పుం. ఇ.) వైశా. చూవైశా.
12. తో (పుం. అ.) వైశా. చూ వైశా.
13, త్తో (పుం. అ.) మహా ... ...
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. ద్వైమహా.
(పుం. ఇ.) మహా. అర్ధమా. ద్వైమహా.
(పుం. ఉ.) మహా. అర్ధమా. ద్వైమహా.
14. దు (పుం. అ.) ద్వైశౌర.
15. దో (పుం. అ. శౌర. ద్వైశౌర. మాగ.
(స్త్రీ. ఆ.) శౌర. మాగ.
(పుం. ఇ.) శౌర. ద్వైశౌర. (మాగ.)
16. హి (పుం. అ.) మహా. ... ...
(పుం. ఇ.) మహా. అర్ధమా. ద్వైమహా.
17. హింతో (పుం. అ.) మహా.
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. ద్వైమహా.
(పుం. ఇ.) మహా. అర్ధమా. ద్వైమహా.
(పుం. ఉ.) మహా. అర్ధమా. ద్వైమహా.

4. ఊఓ (పుం. ఉ.) మహా. అర్ధమా.
5. త్తో (పుం. అ.) మహా.
(పుం. ఇ.) మహా. అర్ధమా. ద్వైమహా.
(పుం. ఉ.) మహా. అర్ధమా.
6. సుంతో (పుం. అ.) మహా.
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా.
(పుం. ఇ.) మహా. అర్ధమా. ద్వైమహా.
(పుం. ఉ.) మహా. అర్ధమా.
7. హి (పుం. అ.) మహా.
8. హిం (పుం. అ.) మహా. అర్ధమా. ద్వైమహా.
9. హింతో (పుం.అ.) మహా అర్ధమా.
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా.
(పుం. ఇ.) మహా. అర్ధమా. ద్వైమహా.
(పుం. ఉ.) మహా. అర్ధమా.

18. హు (పుం. అ.) అప.

19. హే (పుం. అ. ఇ. ఉ; స్త్రీ. ఆ) అప.

ష. ఏ.

1. ఆఅ (స్త్రీ. ఆ.) మహా.
2. ఆఏ (స్త్రీ. ఆ.) మహా.
3. ఇ (స్త్రీ. ఆ.) మహా.
4. ఊఓ (పుం. ఉ.) మహా. అర్ధమా. వైజె మహా.
5. ణో (పుం. ఉ.) మహా. అర్ధమా. వైజె మహా. శౌర. మాగ.
(పుం. ఋు. మహా. అర్ధమా. వైజె మహా. శౌర. మాగ.

10. హు (స్త్రీ. ఆ.) అప.
11. హూ (పుం. అ.) అప.
(పుం. ఇ.) అప.
(పుం. ఉ.) అప.

ష. బ.

1. ం=మ్ (స్త్రీ. ఓ.) మహా.
2. ణ. (పుం. అ.) మహా. అర్ధమా. ప్రాశా. విజశా.
(స్త్రీ. ఆ.) మహా.
(పుం. ఇ.) మహా.
(పుం. ఉ.) మహా. అర్ధమా. వైజె మహా.
3. ణం (పుం. అ.) మహా. అర్ధమా. శౌర. మాగ. ప్రాశా. విజశా.
(స్త్రీ. ఆ.) శౌర. మాగ.
(పుం ఇ.) మహా. అర్ధమా. వైజె మహా. శౌర. మాగ.
(పుం. ఉ.) మహా. అర్ధమా. వైజె మహా. శౌర. మాగ.
(పుం. ఋు.) అర్ధమా.
4. ణా (పుం. అ.) మహా. అర్ధమా.
(స్త్రీ. ఆ.) మహా. అర్ధమా.
(పుం. ఇ.) మహా. అర్ధమా. వైజె మహా.
(పుం. ఉ.) మహా. అర్ధమా. వైజె మహా.

ష. ఏ.

6.శ్మ (పుం. ఉ.) మాగ.
7. స. (పుం. అ.) చూపైశా.
(పుం. ఇ.) చూపైశా.
8. స్న. (పుం.అ.) మహా. చూపైశా.
(పుం. ఉ.) మహా. అర్ధమా. పైజై మహా.
(పుం. ఋు.) అర్ధమా. పైజైమహా.
9. స్ను (పుం. అ.) అప.
10. హ (పుం. అ. మాగ.
(పుం. ఋు.) అప.
11. హే (పుం. ఉ.) అప.
12. హో (పుం. అ.) అప.
13. హో (పుం. అ.) అప.

ష. బ.

5. హా (పుం. అ.) అప. (మాగ.)
(పుం. ఇ.) అప.
(పుం. ఉ.) అప.
6. హు (స్త్రీ. ఆ.) అప.
7. హూ (అం. ఇ. ఉ.) అప.

స. ఏ.

1. ఆఅ (స్త్రీ. ఆ.) మహా.
2. ఆఏ (స్త్రీ. ఆ.) మహా.
(పుం. అ.) అప.
3. ఇ (స్త్రీ. ఆ.) మహా.
(పుం. ఇ.) మహా.
(నపుం. ఇ.) మహా.
4. ఎ. (పుం. అ.) అప.
5. ఏ. (పుం. అ.) మహా. అర్ధమా. పైజైమహా. శౌర. మాగ. పైశా. చూపైశా. పైజైశౌర. అప.
6. ంమి (పుం. అ.) అర్ధమా
(పుం. ఇ.) అర్ధమా. పైజైమహా.
(పుం. ఉ.) అర్ధమా. పైజైమహా.
7. మ్మి (పుం. అ.) మహా. అర్ధమా. పైజైశౌర.

స. బ.

ప. ఏ.

(పుం. ఇ.) మహా.
(పుం. ఊ.) మహా. అర్ధమా. ప్రై మహా.

8. ంసి (పుం. అ.) అర్ధమా.
(స్త్రీ. ఆ.) అర్ధమా.
(పుం. ఇ.) అర్ధమా. ప్రై మహా.
(పుం. ఊ.) అర్ధమా.

నం. ప్ర. ఏ.

1. అ (పుం. అ.) మాగ. అర్ధమా.
2. ఆ (పుం. అ.) మహా. అర్ధమా.
(స్త్రీ. ఆ.) మహా.
(పుం. ఋు.) మహా.
3. ఆఅ (స్త్రీ. ఆ.) మహా.
4. ఈ (పుం. ఈ.) మహా.... ...

ప. బ.

1. హిం (పుం. అ.) మాగ.
2. హీ (పుం. అ.) అప.

సం. ప్ర. బ.

1. ఆ. (పుం. అ.) మహా. అర్ధమా.
(నపుం. అ.) అర్ధమా. ప్రై మహా.
(స్త్రీ. ఆ.) మహా అర్ధమా. ప్రై మహా. శౌర. మాగ.
2. ఆఊ. (స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. ప్రైప్రై మహా.
3. ఆఓ (స్త్రీ. ఆ.) మహా. అర్ధమా. ప్రైప్రై మహా. శౌర. మాగ.
4. ఇ. (నపుం.అ.) అర్ధమా.ప్రై మహా.
5. ఇ (నపుం. అ.) మహా.
(నపుం. ఇ.) మహా. అర్ధమా. ప్రైప్రై మహా. శౌర. మాగ.
6. ఇం. (నపుం. అ.) మహా. అర్ధమా. ప్రైప్రై మహా. శౌర. మాగ. అప.
(నపుం. ఇ.) మహా. అర్ధమా. ప్రైప్రై మహా. శౌర. మాగ.
7. ఈ. (నపుం.అ.) అర్ధమా.ప్రై మహా
(పుం. ఇ.) మహా. అర్ధమా. ప్రైప్రై మహా.
(నపుం. ఇ.) మహా. అర్ధమా. ప్రైప్రై మహా. శౌర. మాగ.
(నపుం. ఊ.) మహా. అర్ధమా. ప్రైప్రై మహా. శౌర. మాగ.

సం. ప్ర. ఏ.	సం. ప్ర. బ.
5. ఊ (నపుం. ఉ.) మహా. అర్ధమా. ఖైజె మహా.	8. ఊు (నపుం. ఉ.) మహా. అర్ధమా. ఖైజె మహా. శౌర. మాగ.
6. ఏ. (పుం. అ.) మాగ. (స్త్రీ. ఆ.) మహా.	
7. ఓ (పుం. అ.) అర్ధమా. (పుం. ఋు.) మహా.	7. ఓ. (పుం. ఋు.) అర్ధమా.
8. ం=మ్ (పుం. ఋు) మహా.	8. ణి (నపుం. అ.) అర్ధమా. ఖైజె మహా ఖైజె శౌర. (సపుం. ఇం.) మహా. అర్థమా. ఖైజె మహా. శౌర. మాగ.
	9. ణో (పుం. ఇ.) మహా. అర్ధమా. ఖైజె మహా.
	10. హో (పుం. అ.) అప.
	11. హో (పుం. అ. ఇ. ఉ.) అప.

సంస్కృత హలంతశబ్దములు.

(1) సంస్కృత త - కారాంతశబ్దముల తుది తకారము ప్రాకృతమున లోపించును. మిగిలినరూపము నంతమందుగల యచ్చుల ననుసరించి వానికి విభక్తి రూపములు గలుగుచుండును: ఉదా. మహా. ఇందఇణా = ఇంద్రజితా; ఇందఇణో = ఇంద్రజితః; ఇందఇస్స = ఇంద్రజితస్య; ఇందఇమ్మి = ఇంద్రజితి.

(2) ఒకప్పుడు తుది తకారము లోపింపఁగా మిగిలిన రూపము తుది యచ్చునకు దీర్ఘము గలుగును. ఉదా. తడీ = తడిత్; తళీ = తడితమ్; మరూ = మరుత్; విజ్జూ = విద్యుత్; జగత్ = మహా. ప్ర. ఏ. జఅం; అర్ధమా. జగే; అప. జగు;- ద్వి. ఏ. అర్ధమా. జగం = జగతమ్; ఏక. షష్ఠీ. అప. జఅస్సు = జగతః; స. ఏ. మహా. జఅమ్మి = జగతి, జఏ = జగతి; అర్ధమా. జగఊ, జగంసి=జగతి; జైౌ. శౌర. స. ఏ. జగది; అప. జగి = జగతి—— స్త్రీలింగ శబ్దములందు. ప్ర. ఏ. వచనమున తకారముపై ఆ-కారముచేరి, తా = ఆ, యా, లుగా మాఱును; ప్ర. ఏ. మహా. సరిఆ; జైౌ. మహా. సరియా; అప. సరిఅ ('ఆ' కు హ్రస్వము) = సరిత్; మహా. షష్ఠీ. బ. సరిఆహా; అప. తృ. బ. సరిహీ = సరిద్భిః;- విజ్జూఏ, నిజ్జుణా, విజ్జుణో = విద్యుతః (ప్ర. బ.)

(3) (i) -అత్ - మత్ - వత్, అంతమందుగల సంస్కృతశబ్దముల ప్రథమైక వచనరూపముల తుది నకార మనుస్వారమగును; నకారమునకుఁ బూర్వమందున్న ఆకారమునకు హ్రస్వము గలుగును - ఉదా. జాణం = జానన్; విజ్జం = విద్వాన్; చక్ఖుమం = చక్షుష్మాన్; దిట్ఠిమం = దృష్టిమాన్; ఆయవం నాణవం ధమ్మవం బంభవం = ఆత్మవాన్, జ్ఞానవాన్, ధర్మవాన్, బ్రహ్మవాన్; పుట్ఠవం = స్పృష్టవాన్; థామవం = స్థామవాన్; కువ్వం = కుర్వన్; మహం = మహత్; అరహం = అర్హన్; భఅవం = భగవాన్;— కొన్నియెడల నిట్టుమార్పు వైకల్పికముగఁ గలుగును: శౌర. షష్ఠీ. ఏక. రుమణ్ణదో = రుమణ్వతః; కాని, ప్ర. ఏ. రుమణ్ణో = రుమణ్వాన్.

(ii) కొన్నియెడల అత్, మత్, వత్, అనున వంతమందుగల సంస్కృతశబ్దములకుఁ బ్రాకృతమునఁ బ్రథమైకవచనమున- అంత,- మంత, - వంత,- అను నంతములుగల రూపములు ప్రాతిపదికము లగును. ఉదా. పి అంతో = పిబన్; చలంతో = చలన్; గుణవంతో = గుణవాన్; అర్ధమా. మూల మంతే = మూలవాన్; కందమంతే = కందవాన్; వణ్ణమంతే = వర్ణవాన్ గంధమంతే = గంధవాన్;- తృ. ఏ. పిఅంతేణ=పిబతా; జంపంతేణ=జల్పతా ష. ఏ. భగవంతస్స = భగవతః; జాణంతస్స = జానతః; భగవంతస్స = భగవతః; హణుమంతస్స = హనుమతః మొద.

(iii) కొన్నియెడల అత్, మత్, నత్ అంతమందుగల సంస్కృతశబ్దముల తుది తకారము లోపించి తత్పూర్వ స్వరము దీర్ఘమగును: అర్హన్ = అరహా, అరిహా: హనుమాన్ = నుహా. హనుమా మొదలయినవి.

(4) తక్కిన సంస్కృత హలంత శబ్దములకును ప్రాకృతమున సాధారణముగ తుదిహల్లు లోపింపఁగా మిగిలిన యజంతరూపములు ప్రాతిపదికములయి యాయా యజంతపదముల యట్లే విభక్తి రూపములను పొందుచుండును. కొన్నియెడలఁ బ్రథమేతర విభక్తులఁ బజంతశబ్దములకు హలంత రూపములును హలంతశబ్దముల కజంతరూపములును గలుగుట కాన్పించును. ఉదా.

రాఅ, రాఏ = రాజా (ప్ర. ఏ.), రాఅణం, రాఇణం, రాఅం, రాయం = రాజానమ్; రణ్ణా, రాఏణ = రాజ్ఞా, రణ్ణో, రాఅనో, రాఅదు = రాజ్ఞః (ప్ర. ఏ.); రణ్ణో, రాయస్స = రాజ్ఞః (ష. ఏ.); రాఇమ్మి, రాఅమ్మి, రాఏ = రాజ్ఞి, రాజని (స. ఏ.); రాఅనో, రాఉ = రాజానః (ప్ర. బ.); రాఅణో, రాఅ = రాజ్ఞః (ద్వి. బ.); రాఈహిం, రాఏహిం = రాజభిః; రాఈహిం, రాఈహింతో, రాఈసుంతో, రాఅసుంతో = రాజభ్యః (పం. బ.); రాఈణం, రాఇణం, రాఅణం, రాయాణం = రాజ్ఞామ్ (ష. బ.); రాఈసుం, రాఏసుం = రాజసు; అయా, అదా, అప్పా = ఆత్మా (ప్ర. ఏ.); పెమ్మం = ప్రేమన్; పెమ్మస్స = ప్రేమ్ణః; నామం = నామ (ప్ర. ఏ.); కామిస్స = కామినః (ష. ఏ.); మొదలయినవి.

పై వివరణమునుబట్టి ప్రాకృతభాషలయందే విభక్తి ప్రత్యయముల విషయమున నెట్టి యవ్యవస్థ యేర్పడినదో తెలియఁగలదు. కొన్ని ప్రాకృతములలో నేకవచన బహువచన రూపములందు భేదము పోయినది, కొన్నిటిలో ననేకవిభక్తుల కేకరూపము కలిగినది. ఇందువలన నేరూప మేవిభక్త్యర్థమున వాడఁబడినదో తెలిసికొనుట కష్టమైనది. ఈ పరిస్థితులు గ్రాంథిక ప్రాకృతములందే యిట్లుండఁగా వ్యావహారిక ప్రాకృతముల మాట వేఱె చెప్పనక్కఱలేదు. విభక్తి వచనము లొక్కటే ప్రత్యయముచే తెలుపఁబడునవస్థ యంతరింపగా, కేవల విభక్తిని దెలుపు నాధిక్యము లోపింపగాఁ దత్తత్ప్రాకృత భాషలను మాట్లాడుజనులు బహువచనమును దెలుపుటకుఁ బ్రత్యేకపదములను, విభక్తిని దెలుపుటకు నేఱుపదములను వాడుకొనఁ జొచ్చిరి. బహువచనమును గూర్చిన పదము లింతకుముందు వినరింపఁబడినవి. ఈ పదములును వికారములనుఁ గొంది ప్రత్యయములుగ మాఱినవి. విభక్త్యర్థమును బోధించు క్రొత్తపదములును నానాఁటికిని బ్రత్యయములయినవి. ఇవి యేక వచనమున నొకప్పుడు ప్రథమావిభక్త్యేకవచన రూపముమీఁదను నొకప్పుడు

ప్రథమేతర విభక్తి ప్రతిపదికముమీఁదను జేరుచుండెను; బహువచనమున బహువచన బోధక పదముమీఁదనో తద్వికారమగు ప్రత్యయము మీఁదనో చేరుచుండెను. ఆధుని కార్యభాష లనఁబడు హిందీ, బంగాళీ, మరాఠీ మొద లగు భాషలలో నీ విధానము నెలకొనినది. ఇదేవిధానము ద్రావిడభాషలయం దును గాన్పించు చున్నది. ఇందువలన నీ పద్ధతి నాధునికార్యభాషలు ద్రావిడ భాషలనుండి యెరవు తెచ్చుకొనినవని యాధునిక పాశ్చాత్య పండితు లభి ప్రాయపడసాగిరి. ఈ యెరవువాదము సమంజసముగ నున్నట్లు తోఁపదు. ద్రావిడభాషల పూర్వచారిత్ర కావస్థనుగూర్చి మనకుఁ దెలియదు; అట్లే యాధునికార్య భాష లనఁబడు వాని పూర్వచారిత్ర కావస్థయు మనకుఁదెలి యదు. ఈ రెండువర్గముల భాషలకును వాఙ్మయావస్థ కలిగిననాఁటికిఁ గొం చెము పూర్వ మాయాభాషల మాట్లాడు వారి ప్రదేశములందు కనఁబడు శాసనాదులవలనఁ దత్తత్ప్రదేశములందు ప్రాకృతభాష లుండినట్లు మనకుఁ దెలియుచున్నది. కావున నాయా ప్రాకృతభాషలే వివిధ వికారములను బ్రత్యేకముగఁ బొంది ప్రత్యేక భాషలుగఁ బరిణమించినవని యనుకొనుటయే యుక్తి యుక్తమగును గాని, చారిత్ర కాధారములేక ద్రావిడులను నొక జాతివా రార్యులు భరతవర్షమునఁ బ్రవేశించుటకుఁ బూర్వ మీదేశమం దెల్లెడల వ్యాపించి యుండిరనియు, వారిభాష యార్యభాషలకంటెఁ బటుత్వము గలదై, యార్యుల నాగరికతకంటె నెక్కువ నాగరికతను దెలుపునదియై, సమస్త విషముల సాంస్కృతిక భాషల నిర్మాణమునే మార్పగలుగునంతటిశక్తి గలదియై యుండెననుటయుఁ బొసగదు. ద్రావిడభాషలును ప్రాకృతభాషలే; ప్రాకృతభాషలందు గాన్పించు పరిణామమే ద్రావిడభాషల యందును గాన్పించుచున్నది. విభక్త్యర్థములఁ దెలుపు విషయమున నార్యభాష లనఁబడు వానికిని ద్రావిడభాషలకును దగ్గఱ పోలికలు కాన్పించుచున్నవి. ఆ పోలికలను వివరించుటకుఁబూర్వ మాధునికార్య భాషలందలి విభక్తి ప్రత్యయములను, విభక్త్యర్థములఁ దెలియఁజేయు పదములను నిర్ణయించి యీ క్రింద చూపు చున్నాను.

ప్రథమావిభక్తి

ప్రథమయం దార్యభాషలలో సాధారణముగఁ బ్రత్యయములు లేవు. కొన్ని భాషలందునూత్రము కరణ కారకము గలిగిన తృతీయావిభక్తి ప్రత్య యముతోఁ గూడిన రూపము ప్రథమైకవచనముననిలిచినది. బంగాళీ భాషలో ప్రాణివాచక పదములపై నవి సకర్మకక్రియలతోఁ గూడియున్నప్పు డీ ప్రత్య యము చేరుచుండును. ఉదా. బంగాళీ: సంతాన్‌కే; ప్ర. ఏ. సంతానే; పితా, ప్ర. ఏ. పితాయ్ మొద. ఇట్టి సందర్భములందే తూర్పుహిందీ

భాషయందును 'నే' అనుప్రత్యయము చేరును. ఈ ప్రత్యయము సంస్కృత మందలి 'నా' (మునినా, హరిణా మొద.), 'ఇన' (రామేణ, ధనేన మొద.) అను ప్రత్యయముల వికారమని యీభాషల వ్యాకరణములను వ్రాసినవాకు తలంచుచున్నారు. ఈ యభిప్రాయమునే నేటి పాశ్చాత్య విద్వాంసులును భాషాపరిశోధకులును వెల్లడించి యున్నారు. ఈ 'నే' ప్రత్యయము ప్రాచ్య హిందీయందుకంటె ప్రతీచ్య హిందీభాషయం దెక్కువ ప్రచారమునం దున్నది. మరాఠీ భాషయం దిది యేకవచనమున 'నే' గను బహువచనమున 'నీ' గను గాన్పించుచున్నది. కెల్లాగ్ పండితుఁడు తన తూర్పుహిందీవ్యాకరణమున నీ ప్రత్యయమునకు సంస్కృతమునఁ గానవచ్చు తృతీయ యందలి 'నా' మూలము కాదనియు, నది 'లగ్' ధాతు కృదంత రూపమగు 'లగ్య' అను దాని యపభ్రంశరూపమనియుఁ దలంచుచున్నాఁడు.

హైజోంగు భాషలోఁ బ్రథమైక వచనమునఁ బ్రాణివాచక పదములపై -'రా' అనునది చేరును: పలా-రా = పుత్తుఁడు మొద. ఒకప్పుడు ప్రథమైక వచనమునఁ బ్రాణివాచక పదములపై '-ఆ' చేరును: హా పాలా కుబాలే= ఆ పిల్లవాఁడు కొట్టెను; మొద. అస్సామీ భాషలోఁ బ్రథమైక వచనమునఁ సకర్మక క్రియలతోఁ గూడియున్నప్పుడు పదములతుదివర్ణము కొన్ని వికారములను బొందును: ఉదా. మానుహా = మనుష్యుఁడు, ప్ర. ఏ. మానుహే; పుత్ర = పుత్తుఁడు, ప్ర. ఏ. పుత్రయ్; గా = శరీరము, ప్ర. ఏ. గాఇ; సరాఇ = పక్షి, ప్ర. ఏ. సరాయే; సకు = నేత్రము, ప్ర. ఏ. సకు-వే; నాఁ = నావ, ప్ర. ఏ. నా-వే; మొద.

ఇట్లున్నను న ప్రాణివాచక పదము లన్నిటిమీఁదను, ప్రాణివాచక పదముల కొన్నిటిమీఁదను బ్రథమైకవచనమున నెట్టి ప్రత్యయముగాని, ప్రత్యయ సదృశమగు పదముగాని చేరకుండుటయే కానఁబడుచున్నది. ఉదా. బంగాళీ: ప్ర. ఏ. గాఛ్ = చెట్టు; కుక్కుర్ = కుక్క; ఒఱియా: పురుష = పురుషుఁడు; ఘర = ఇల్లు; మొద.

ద్వితీయా విభక్తి

ఉత్తరార్యభాషలలో సాధారణముగాఁ బ్రథమైకవచనరూపమే ద్వితీయైక వచనమునను గానవచ్చును. కాని, కొన్నియెడల చతుర్థీ, షష్ఠీ ప్రత్యయములు చేరియు నీ భాషలయందు ద్వితీయావిభక్త్యర్థమును గలిగించుచుండును. కొన్నిభాషలలో నీ క్రింది చతుర్థీ షష్ఠీ ప్రత్యయములు ద్వితీయావిభక్త్యర్థమునఁ గానవచ్చుచున్నవి:

బంగాళీ:—కే; హైజోంగు:- కే,- గే,- రా అస్సామీ: - అక్, -ఆకే;- క్, - కే; హిందూస్థానీ:- కో; దక్షణీ: కో, కూ, కే, పాఁ, క-పాఁ, కనే; వ్రజభాష: కు, కూ, కా, కఇ, కే; కనౌజీ:కో, కా; బుందేలీ: కో, ఖో; బనాఫరీ: ఖా, కా, కా, కా, పై.

తృతీయా విభక్తి.

తృతీయా విభక్తియం దీ క్రింది ప్రత్యయములును విభక్తి ప్రతిరూప కావ్యయములును గాన వచ్చుచున్నవి :—

బంగాళీ:—తే (ఇది చాల నరుదు);- కర్తృక్; దియా, మొద.- హైజోంగు:- దే,- ది ఆ,-ది.

అస్సామీ:—ఏరే; య్;- ఏ;- రే;- వే;- వేరే; ఉదా: మానుహ్ = మనుష్యుఁడు, తృ. ఏ. మానుహే, మానుహేరే; పుత్ర = పుత్త్రుఁడు, తృ. ఏ. పుత్ర-య్, పుత్ర- ఏరే; గా = శరీరము, గా-యే, గా-రే; సరాయ్ = పక్షి; తృ. ఏ. సరాయే, సరాఇ-రే, సరాయ్-ఏరే; సకు = నేత్రము, తృ. ఏ. సకు-వే, సకు-రే, సకు-వేరే; నావ్ = నావ, తృ. ఏ. నావే, నావేరే మొద.

మైథిలీ లేక ప్రాచీన బిహారీభాష:— ఇందు 'ఎ' అనున దొక్కటే సరియైన తృతీయా విభక్తి ప్రత్యయము. దీనిపై తృతీయావిభక్త్యర్థమునందే యరుదుగ సప్తమీ విభక్తి ప్రత్యయములగు 'ఏ; హి; హి' అను వానిని జేర్చుటయుఁ గలదు.

పశ్చిమ హిందీభాషా భేదమగు బనాఫరీభాష :— ఇందు-'పాఁ' అను నది తృతీయా విభక్త్యర్థమునఁ జేరును.

పంజాబీ భాషలో 'తే, తో, థో, దో' = చేత, తో, వలన, 'న్-ఉండి' అను ప్రత్యయములు తృతీయా విభక్తి ప్రత్యయములుగఁ బరిగణింపఁ బడుచున్నవి.

మరాఠీభాషా భేదమగు కొంకణిలో 'కడ' అునది 'తో' అను తృతీయా విభక్త్యర్థమునఁ బ్రాతిపదికములపైఁ జేరుచుండును : ఉదా. బాపాయ్-కడ= తండ్రితో, తండ్రికడ.

పిశాచ భాషలలో పషాయి భాషయందు 'దే' అను ప్రత్యయమును, వర్షిక్వార్ భాషయందు 'ఇంద' అను ప్రత్యయమును ద్వితీయా విభక్త్యర్థ మున వచ్చును.

చతుర్థీ విభక్తి

ప్రాకృత భాషలలోనే చతుర్థీ, షష్ఠీ విభక్తులకు భేద మంతరించినది రెండింటియందును నాయాభాషలం దొక్కటే విభక్తి ప్రత్యయము చేర సాగినది. దీనికి 'కొఱకు', 'యొక్క' అను రెండర్థములును గుదురుకొనినవి. వాస్తవమైన షష్ఠీవిభక్తి ప్రత్యయముయొక్క వికారరూపములు నేఁడు మరాఠీ మొదలగు కొన్ని యార్యభాషలయందు మాత్రము నిలిచినవి. తక్కిన వానిలో నది కేవలము లోపించుటచే ప్రత్యేకావ్యయములు చేరి యావిభక్త్యర్థముల బోధింప సాగినవి. ఆధుని కార్యభాషలలో చతుర్థీప్రత్యయము లనుపేర నీ క్రిందివి ప్రచారములో నున్నవి.

బంగాళీ :—కే (ప్రాణివాచక పదములమీఁద మాత్రము);-రే.

హైజోంగు:—గే (ద్వితీయా విభక్తియందు వలెనే):-తా ఇ;-ఠిట్; ఉదా. మాస్టర్-ఠిట్ కలే = మాస్టరుతోటి అనెను.

అస్సామీ :—లాఇ;-లాఇకే.

మైథిలీ లేక ప్రామాణిక బిహారీ భాష:—కేఁ;- బనాఫరీభాష: ఖూఁ, కూఁ, కా, కొఁ; కై, = కాజే.

పిశాచ భాషలు:

బాష్కలీ: తఁ, తా, తార్, తా, కే, కా (ఇవి హలంత పదములపై సాధారణముగ వచ్చును; గెఁ, గఁ, ఇవి సాధారణముగ నజంతపదములపై వచ్చును; 'దొగె -దుగా,-తక్క అనునవి కూడ చతుర్థ్యర్థమున వచ్చుచుండుట గలదు.

వై-అలా:—క, -కె; -కేతి, -కనె; గవర్-బతీ:-అ, -అకె; పషాఇ:-ఆంతే; గార్వీ:- కహ్, -కేర్; తోర్వాలీ:-కె, -కీ; మైయా:-గై; వర్షిక్వార్: -ఘు;-బాక.

బ్రజ్-భాష:—కూఁ; బుందేలీ:- ఖో; మాల్వీ:- కే; జైపురీ:- కై, కుఁ, కూఁ, వఇ, కేఁ;

సింధీ:—ఖే, -కనే; హిందూస్థానీ:-కో;-కేలియే; దక్ఖనీ:-కూ, -కూఁ.-కో, -కేతై, -కతై, -కనే: బుందేలీ :-కోఁ, -ఖోఁ; డంగీ:-కై; డాంగ్-భాంగీ: కై.

పంచమీ విభక్తి.

కొన్ని యాధునికార్య భాషలలో, బంచమీ విభక్తి ప్రత్యయము లుగా నీ క్రిందివి వాడఁబడుచున్నవి.

బంగాళీ:—థాకియా, -థాకే; - హైజోంగు:- థాక్కెఆ; - తన్; ఉదా.చేఆ-థాక్కెఆ=నూతనుండి;బాప్-తన్=తండ్రినుండి; మొద. ఒకప్పుడు-తన్-ప్రత్యయము షష్ఠీప్రత్యయముపై జేరుచుండును. ఉదా. బాప్ -లా - తన్=తండ్రినుండి.

పిశాచభాషలు:

బాష్గలీ:— స్తే,- స్త,-స్తై; ఇవిగాక-'త్, - తా, -తా,-తార్' అనునవి గూడఁ బంచమ్యర్థమునసే వాడఁబడుచున్నవి. వీనికి 'వలన, లో, యొక్క, మీఁద, కారణమున, తో,-కు, కొఱకు' మొదలగు ననేకార్థములు గలవు. ఇవియచ్చునకుఁ బరమైనప్పుడు 'ద, దా' మొదలగు రూపములను బొందును.

పై-అల:—కే, -కనె; ఉదా. జూ-కేలిఆ-కనె = కూఁతుళ్లనుండి-వలన; మొద.

గవర్-బతి :- న; ఉదా. మాల-న = ఆస్తినుండి.

పష-ఈ:(i)— ఉదై;-ఊదె,- ఓదై, -ఓద = దగ్గఱ, దగ్గఱనుండి; (ii)-తే = నుండి. బాంగరూ (కర్నల్-పాటియాలా ప్రాంతములందలిభాష)-'కాని-తీ.'

షష్ఠీ విభక్తి.

'యొక్క' విభక్తినిమాత్రమే యాధునికార్యభాషలయందు షష్ఠీవిభక్తిగ నెంచుచున్నారు. 'యొక్క' అనునర్థమున వచ్చు ప్రత్యయములను ద్వితీయాచతుర్థీవిభక్త్యర్థము లందును వాడుట గలదు.

బంగాళీ: ప్రాణివాచకపదములపై -'ఏర్, - ఆర్' అనున వేకవచన మునఁ జేరుచుండును; బహువచనమున - దేర్, - దిగేర్, అనునవి చేరును; ఉదా. సంతానేర్ = సంతానముయొక్క; పితార్ = తండ్రియొక్క; సంతాన్ దేర్ (-దిగేర్) = సంతానములయొక్క; పితాదేర్ = తండ్రులయొక్క.- అప్రాణివాచకపదములపై '-ఏర్' వచ్చును. ఉదా. గాచ్ఛేర్ = చెట్టుయొక్క.

హైజోంగు:—లా;- లాక్; ఉదా. రాజా-లాక్ = రాజుయొక్క; రాణి-లా = రాణియొక్క.

అస్సామీ:-ర్, -అర్,- అరె; ఉదా. మానుహర్, మానువారె = మనుష్యునియొక్క; పుత్రర్, పుత్రరె = కొడుకుయొక్క; గార్, గారె = శరీరముయొక్క; సరాఇర్, సరాఇరె =పక్షియొక్క; సకుర్, సకురె=కంటియొక్క; నావర్, నావరె = నావయొక్క.

మైథిలీ, లేక ప్రామాణిక బిహారీ:—క్, -అక్, -కె, -కర్,-కేర్.

హిందూస్థానీ:—కా,-కే,-కీ; దక్ఖణీ:-కా, (-కే-,కీ);
వ్రజభాష:-కా,-కే,-కీ;

కనౌజ:—కో,-కే,-కీ, బుందేలీ:-కో,- కే,-కీ,-ఖో, కర్నల్ - పాటియాలా ప్రాంతమందలి బాంగరూభాష:- కా,-కే,-కై; డాంగీ:-కో,-కే; డాంగ్‌భాంగీ:-కా,-కై; బనాఫరీ:-కా,-కా,-కే,-కై,-కీ, పంజాబీ;-దా; ఉదా: ఘుర్దా = ఇంటియొక్క; ఘోటేదా-మూహ్ = గుఱ్ఱపుమూతి.

మరాఠీ భాషావికారమగు కాథోడీ భాష:- నా; ఉదా. బాహాస్ - నా = తండ్రియొక్క; మా-నా=నాయొక్క; తూ-నా = నీయొక్క;- కొంకణీ; -కా, కా; ఉదా. మా-కా = నాకు; తా-కా = వారికి; తా-కా = వానికి ఆప్-నా-క్=తనకు మొద.

వ్రజభాష:—కా,- కే,- కీ; బుందేలీ:- కో,-కే,-కీ; రాజస్థానీ భాషా వికారము లగు (I) మేవారీ:- కో,-కా,-కీ; (II) మాల్వీ;-రో,-రా,-రీ; కో, -కా,-కీ;

(III) జైపురీ:—కో,-కా,-కీ; (IV) మార్వాడీ:-రో,-రా,-రీ;

గుజరాతీ:—నో,-నా,-నీ.

పిశాచభాషలు:

బాష్కలీ:—న్క్,-న్; ఇది సంస్కృతమందలి '-స్య' కు వికారము. ఇది సాధారణముగ లోపింపఁగా, మిగిలిన ప్రథమేతరవిభక్తి ప్రాతిపదికరూపమే షష్ఠ్యర్థమున వాడఁబడును: ఉదా ప్ర. ఏ. తొత్ = తండ్రి; ష. ఏ. తొతి, తొతిఓ, తొత్ = తండ్రియొక్క.

పై - అల :—బ;—గవర్ బతీ :—అస; ఉదా. మనుష్-అ-న = మనుష్యుని; బాబ్-అ-స = తండ్రియొక్క; సొర్-అ-స = పందులయొక్క; ఖుదాయ్-అ-స = దేవుని; పుల్తేస్-అ-స = పుత్త్రుని;— లహండా భాష ఉత్తర మాండలిక వికారములందును ఈ- అన ప్రత్యయము షష్ఠ్యర్థమున వాడుకయం దున్నది. ఒకప్పు డిందలి న- వర్ణము ముఖ్యముగా స్త్రీ వాచక పదములపై -నివర్ణముగా మాఱుచుండుటయుఁ గలదు.

షినా :—ఎయ్; ఉదా. పుచెయ్ = పుత్త్రునియొక్క; ఈ 'ఎయ్' ని 'ఐ' గాఁ గూడ వ్రాయుదురు. కర్నల్ బిడల్ఫ్‌గారు దీనిని 'ఏ'గ వ్రాసిరి. ఈ ప్రత్యయమువై నితర విభక్తి ప్రత్యయములు చేరునపుడు దానిని 'ఏ'గనో 'ఎయ్'గనో వ్రాయుదురు.

కాశ్మీరీ, కష్మవారీ భాషలు :—ఉకు: దీని సప్రాణివాచకములును పుంలింగములు నగు పదముల యేకవచనమందు వాడుదురు.

సప్తమీ విభక్తి.

సాధారణముగా నుత్తరహిందూస్థానభాషలలో సప్తమీవిభక్తి యందు ప్రాతిపదికములపై -'ఏ' చేరుచుండును. బంగాళీ: ప్రాణివాచక పదములపై: సంతాన్ = సంతానము, స. ఏ. సంతానే = సంతానమునందు; అప్రాణివాచకపదములపై సప్తమ్యర్థమున 'ఏ' ఒక్కటేకాక -'ఏతే,' '-తే'లుకూడఁ జేరుచుండును: ఉదా. గాఛ్,=చెట్టు; స.ఏ.గాఛ్- తే, గాఛ్ఏతే= చెట్టునందు.

హైజోంగు భాషలో బంగాళీ భాషయందువలెవే యాయా ప్రత్యయములు చేరుచుండును. కాని, -'మి, -ని, -మిని' అను ప్రత్యయములును జేరుట గలదు. ఉదా. ఘర్ = ఇల్లు, స. ఏ. ఘర్ని, ఘర్నిని = ఇంటిలో; దేష-ని = దేశములో.

అస్సామీ భాషలో సప్తమ్యర్థమున -'త్, -తే, -అత్, -అతే'లు ప్రాతిపదికముపైఁ జేరును: ఉదా. మానుహ్ = మనుష్యుఁడు, స. ఏ, మానుహత్, మానుహతే; పుత్ర=కొడుకు, స. ఏ. పుత్రత్, పుత్రతే; గా= శరీరము. స. ఏ. గాత్, గాతే; సరాఇ = పక్షి, స. ఏ. సరాఇత్, సరాఇతే; సకు=కన్ను, స. ఏ. సకుత్, సకుతే; నావ్ = నావ, స. ఏ. నావత్, నావతే.

మైథిలీ, లేక ప్రామాణిక బిహారీ భాషలో '-ఁమే, -ఁమ'లు చేరును.

మరాఠీ భాషా వికారమగు కొంకణీ భాషలో '-లో' అను ప్రత్యయమును గానవచ్చుచున్నది. ఉదా. చోకరాంత్ - లో=చోకర్లలో.

పిశాచ భాషయగు షినా భాషలో '-రో' అనునది సప్తమ్యర్థమునఁ జేరుచుండును: ఉదా. మనుజే- రో = మనుష్యులలో; పూచే- రో = పుత్త్రునిలో; పూచోరో = పుత్త్రులలో. ఈ షినాభాషలో 'క్రింద' అను నర్థముగల '-కిరిహ్' అను ప్రత్యయమును సప్తమ్యర్థముగలదిగాఁ బరిగణింపఁబడుచున్నది.

సంబోధన ప్రథమా విభక్తి.

పిశాచ భాషయగు బొష్టలియందు ప్రాతిపదికముపై '-ఆ', '-ఓ'ల చేరుటవలన సంబోధనార్థము కలుగుచున్నది. ప్రథమా రూపమునకుఁ బూర్వమున 'ఎహ్' అను దానిని జేర్చుటవలనను నీ భాషయందు సంబోధన మేర్పడును. ఇట్లే, మఱికొన్ని యుత్తరార్య భాషలయందును గానవచ్చుచున్నది సింధీ భాషలో ప్రథమావిభక్తి రూపమునకుఁ బూర్వమందు 'హో-, రే-, -అరే, -రి' అను దానిని జేర్చుటవలన సంబోధన మేర్పడుచున్నది.

ద్రావిడ భాషలయందు సుబ్విధానము.

ఇందో- యూరోపియను భాషలలోని విభక్తి ప్రత్యయములు తొలుత ప్రత్యేకపదములుగా నుండి, ప్రాతిపదికరూపములతోఁ గలిసి తత్తత్సంబంధములను దెలుపుచుండెడి వనియు, కాని, రానురాను వివిధమనేక వికారములకు లోనయి ప్రత్యేకార్థరహితములగు ప్రత్యయములుగాఁ బరిణమించినవనియు భాషా శాస్త్రజ్ఞుల యభిప్రాయము, సంస్కృతమువంటి యిందో- ఆర్య భాషలలోని ప్రత్యయములుగూడ నాయా ప్రాకృత భాషలయందింకను వికారములను బొంది యేరీతిగఁ దమ ప్రత్యయత్వమును గోల్పోయినవో ప్రాకృతభాషలయందలి విభక్తులను గూర్చి వివరించినప్పుడు తెలుపఁబడినది. ఇట్లీ విభక్తి ప్రత్యయములు లోపింపఁగా నాయా సంబంధములను దెలుపుటకు మరల నాయా ప్రాకృతభాషల మాటలాడు జనులు క్రొత్తపదముల నుపయోగించుకొనఁ జొచ్చిరి. ఆ పదములును వికారము నొందఁ జొచ్చెను. అందు కొన్ని యెక్కువగ వికారమునొంది మరల ప్రత్యయము లగుచుండఁగా, మఱికొన్ని యంతమార్పు నొందక తమ పదస్వరూపమును సంపూర్ణముగఁ గోల్పోక యుండెను. ఉత్తరార్యభాషలయం దీయవస్థయే వ్యక్తమగుచున్నది. ఈ విషయమున నుత్తరార్య భాషలకును ద్రావిడ భాషలకును సంపూర్ణములగు పోలికలు కాన్పించుచున్నవి. ఇందో-యూరోపియను భాషలలో నేక బహువచనములందు వేర్వేఱు బహువచన ప్రత్యయము లుండినను ప్రాకృతభాషలం దావిధానమంతయు నెట్లంతరించినదో, బహువచనముల దెలుపుటకుఁ బ్రత్యేక పదములును ప్రత్యయములు నెట్లె జేరినవో, పూర్వావస్థయం దేక ప్రత్యయమువలననే తెలుపఁబడుచుండెడి వచన విభక్తులు రానురాను వేర్వేఱుగఁ బ్రత్యేకప్రత్యయముల మూలమున నెట్లు వ్యక్తము కాఁజొచ్చినవో యింతకుఁబూర్వము వివరింపఁబడియున్నది. ఇట్లు వచనమునుండి విడఁబడిన విభక్తివిధానము విభక్తిప్రత్యయములన్నియు మాసిపోవుటవలన నాధునికార్య భాషలయందు విభక్తిప్రతిరూపకావ్యయము లా ధర్మమును నెరవేర్పఁ జొచ్చి

కవి. ఉత్తరార్యభాషలయందువలెనే ద్రావిడభాషలయందును నేక బహువచన ములను భేదములేక రెంటియందును నొక్కటే యవ్యయము వాడుకలోనికి వచ్చినది. కాల్డువెల్లీవిషయమున ద్రావిడభాషలు సిథియను భాషలను బోలి యున్నవని చెప్పెనుగాని, యతఁడనుకొనిన సిథియను భాషాకుటుంబ మనునది లేదని యిటీవలి విద్వాంసులు నిర్ణయించియుండుటచే నాతఁడు తెలిపినపోలిక లను గూర్చి విమర్శింపనక్కఱలేదు.

సంస్కృతమున నాయా యంతములుగల పదములను బట్టివిభక్తి ప్రత్యయములును నవిచేరునట్టి విధానమును భేదించుచుండును. ఉదా. రామః, రామౌ, రామాఃః; ఫలమ్, ఫలే, ఫలాని; హరిః, హరీ, హరయఃః; వారి, వారిణీ, వారీణిః; ధాతా, ధాతారౌ, ధాతారఃః; మరుత్, మరుతౌ, మరుతఃః; గుణవాన్, గుణవంతౌ, గుణవంతఃః; సఃః, తౌ, తే.—ఈ రీతిగా ననేకములగు భేదములు గలవు. కాని, ద్రావిడభాషలయం దిట్టి భేదములులేక యొక్కటే విధాన మనుసరింపఁబడుచున్నది. ప్రథమావిభక్తియందు కొన్ని చిన్న భేదము లున్నను నవి విభక్తి విధానమునకు సంబంధించినవి కావు. ప్రథమేతరవిభక్తి ప్రాతిపదికము సాధారణముగఁ బ్రథమావిభక్తి రూపమే యైయుండును; ఆ రూపమునకుఁ గొంచెము వికారము గలిగినను నదియేర్పడినపిదపఁ దక్కిన విభక్తి ప్రత్యయము లన్నియు నన్నిపదములమీఁదను నొక్కటేతీరునఁ జేరు చుండును.

ద్రావిడభాషలలోని విభక్తులను నైయాకరణులు సంస్కృతవ్యాకరణ మర్యాద ననుసరించి యెనిమిదిగా నేర్పఱిచియున్నారు. కాని, యీవిభక్తులిన్ని యని ద్రావిడభాషల విషయమున నిర్ణయింప వీలులేదు. ఒకొక్కయర్థమును దెలుపుట కొక్కప్రత్యయమో, అవ్యయమో చేరుచుండును. ప్రత్యేకార్థము లుగల ప్రత్యేక ప్రత్యయములనుబట్టి ప్రత్యేకవిభక్తుల నేర్పఱుచుట యుక్తము.

ఇఁక తెనుఁగునందలి విభక్తులనుగూర్చి విచారించుచు, నా విభక్తిప్రత్య యములకును నితరద్రావిడభాషలయందలి వానికినిగల సంబంధమును దెలిపి, ద్రావిడవిభక్తి ప్రత్యయములకును బ్రాకృతభాషలయందలియు నాధునికార్య భాషలయు విభక్తిప్రత్యయములకును గల సంబంధమును విచారింపవలసి యున్నది.

ప్రథమా విభక్తి.

ద్రావిడభాషలలోఁ బ్రథమావిభక్తి ప్రత్యయములు లేవనియు, ఉన్నట్లు కాన్పించునట్టివి వాస్తవముగాఁ బ్రత్యయములు కావనియు, ఆయాపెల్లే యెట్టి ప్రత్యయములను బొందక ప్రథమావిభక్తియం దుపయోగింపఁబడుననియుఁ

గాల్లువెల్లుచెప్పియున్నాఁడు. ఇందు చాలవఱకు సత్యము లేకపోలేదు. సంస్కృతమునందలి విభక్తివిధానము ప్రాకృతములందు వికారముఁబొందుటయు, నట్లునిలిచిన యాయా విభక్తిరూపములందు చాల మార్పులుగలిగి తొల్లింటి విభక్తి స్వరూపమంతయు మఱుగుపడఁగా నాధునికార్య భాషలయందు క్రొత్త పదముల చేరికచే వాక్యమందలి పదముల సంబంధము తెలుపఁబడుచుండుటయుఁ గూర్చి యింతకుముందు వివరింపఁబడినది. ప్రథమావిభక్తియందు మాత్ర మనేకపదములకు ప్రాకృతముద్వారా వికారమునుబొందిన రూపములు నిలిచినవి. కొన్ని భాషలయందు మాత్రము ప్రథమావిభక్త్యర్థమును దెలుపుటకు తృతీయాకారకము ప్రచారములోనికి వచ్చుటచేత తృతీయావిభక్త్యంతపదమే ప్రథమావిభక్త్యంత పదమను భ్రమను గలిగించి ప్రథమావిభక్తి రూపముగా నిలిచిన ట్లుత్తరార్యభాషా తత్త్వజ్ఞులు తెలుపుచున్నారు. ఉదాహరణమునకు సంస్కృతమున "రామఃఅగచ్ఛత్" అనుటకు "రామేణగతమ్" అను నుడికారము కుదురుకొన్నది. ఇట్లే, 'రామోగతః' అను నుడికారమును గలదు. ఈ రెండు నుడికారముల మూలమునను హిందీభాషలో ప్రథమావిభక్తియందు "రామ్ - నే," "రామ్" అను రెండు రూపము లేర్పడినవి. ఇందు మొదటిదానిలోని 'నే' అనునది ప్రథమావిభక్తి ప్రత్యయముగా స్థిరపడినది. దానికి హిందీభాషలో తృతీయావిభక్త్యర్థ మంతరించిపోయినది. కరణార్థమున నా భాషయం దా ప్రత్యయము నిప్పుడు వాడరు. ఈ కరణ కారకము మూలమున నేర్పడిన రూపములు మరాఠీ మొదలగు భాషలయందును గలవు. కాని, యిందు 'నే' అనునది తృతీయావిభక్త్యర్థముననే వాడఁబడుచున్నవి. బంగాళీ, ఒరియా మున్నగు భాషలయం దీ ప్రత్యయము లేదు.

ద్రావిడభాషలయందలి ప్రథమా మహత్ప్రత్యయమగు 'అన్' అనునది హిందీ మొదలగు భాషలయందువలెనే కరణకారకము మూలమున నేర్పడియుండునా యను సందేహము కలుగకపోదు. కాని, యీ యూహకు రెండాక్షేపణ లున్నవి. I. హిందీభాషలో 'నే' ప్రత్యయము సహద్వాచక పదములమీఁదనే కాక యన్ని పదములమీఁదను వచ్చుచుండును. ఉదా:

పుంలింగము.

(1) అకారాంతము: బాలక్ - నే; (2) ఆకారాంతము: లడకే - నే; రాజా - నే; బాప్ - దాదా - నే; బాస్-దాదే-నే (3) ఇకారాంతము: ముని-నే;(4) ఈకారాంతము: మాలీ - నే; (5) ఉకారాంతము: సాధు - నే; (6) ఊకారాంతము: డాకూ - నే; (7) ఏకారాంతము: చౌబే - నే;

(8)ఓకారాంతము: రాసో- నే; (9) ఔకారాంతము: జౌ-నే; (10) సానుస్వార ఓకారాంతము: కోఁహోఁ - నే.

స్త్రీలింగము.

(1) ఆకారాంతము: బహిన్ - నే; (2) ఆకారాంతము: శాలా - నే; (3) యా వర్ణాంతము: బుఢియా - నే; (4) ఇకారాంతము: శక్తి - నే; (5) ఈకారాంతము: దేవీ - నే; (6) ఊకారాంతము: ధేను - నే; (7) ఊకారాంతము: బహూ - నే; (8) ఔకారాంతము: గౌ - నే; (9) సానుస్వార-ఓకారాంతము: సరసోఁ - నే.

II. హిందీభాషలో 'నే' ప్రత్యయము ప్రథమైకవచనమునందే కాక బహువచనమునందును వచ్చును: ఉదా. ఏక. బాలక్ - నే; బహు. బాలకోఁ - నే; ఏక. లడకే - నే; బహు. లడకోఁ - నే; ఏక. రాజా - నే, బహు. రాజాఁఓ - నే మొద.

పయి యాక్షేపణలకు సమాధానములు లేకపోలేదు. హిందీ మొదలగు భాషలయందు శబ్దగత లింగజ్ఞానము కేవల మంతరించిపోలేదు; కాని, - నే ప్రత్యయము ప్రథమావిభక్తి ప్రత్యయమను జ్ఞానము స్థిరపడినది. ఏక బహు వచనములం దనేక పదములకు ప్రాచీన తమిళభాషయందు వలెనే రూప మొక్కటియే యగుటచేత రెండు వచనములందును ప్రథమా ప్రత్యయ ముగా స్థిరపడిన - నే ప్రత్యయము చేరుచున్నది. ద్రావిడభాషలయందు కొన్నియెడల నహాన్మహతీ వాచక పదములకు బహువచన ప్రత్యయము చేరుచుండుటవలన '(అ)న్' ప్రత్యయ మేకవచనమునందును '(అ)ర్' ప్రత్యయము బహువచనమునందును నిలిచినవి. ఈ 'అన్' ప్రత్యయము కేవలము మహద్వాచకములమీఁదనే ద్రావిడభాషలయందు వచ్చుననియు, మహతీత రామహద్వాచక పదములపై 'అమ్' ప్రత్యయము వచ్చుననుటయుఁ బొరపాటయినట్లు కాన్పించుచున్నది. కన్నడమున చెట్టు అనుటకు 'మరం' అని వ్రాతలో కాన్పించుటచేత దానిని 'మరమ్' అని మకారాంతముగఁ జదువు చున్నారు. కాని, దానిని 'మరన్' అనియే చదువవలయునని తోఁచుచున్నది. అది న - కారాంతము కావుననే తెనుఁగున 'మ్రాను' అను ను - వర్ణాంత శబ్ద మేర్పడినది. కన్నడముననే 'మరం + ఇర్దుదు' = మరనిర్దుదు అని యగును గాని 'మరమిర్దుదు' అని కాదు. కావున వ్రాతయందలి నున్న నకారస్థాన మున వచ్చినది కాని, మకారస్థానమున వచ్చినదికాదు. ఇట్లే, కులం = కొలను, మొదలగువానియందును నున్న నకారస్థానమున వచ్చినదే. 'ఫలమ్' అనుదాని

తద్భవముగా తమిళమున 'పలన్' అను పదమున్నట్లు కాల్డువెల్లే వ్రాసి యున్నాఁడు. కాఁబట్టి 'అన్' అనునది కేవలము మహత్ప్రత్యయమని చెప్పు సరికాదు. కాని, 'ఆన్' = మగవాఁడు, అను జ్ఞానము ద్రావిడుల కుండుట గావలయుఁ దక్కిన యార్యభాషలయందువలెనే యేర్పడిన 'అన్' ప్రత్యయము కొన్ని ద్రావిడభాషలయందు ప్రథమైకవచనమున మహత్ప్రత్యయముగా నిలిచినది. ఈ అన్ ప్రత్యయము సర్వనామమునుగు 'అవన్' నుండి యేర్పడినదని కొంద అందురు; అప్పుడును నందలి 'అన్' ప్రత్యయ మెట్లేర్పడినదో నిర్ణయించుకొనవలయును గదా.

'అన్' ప్రత్యయమునకుఁ దోడు కొన్ని ద్రావిడభాషలయందు మహాబోధకముగ 'అళ్' ప్రత్యయము గలదు. ఇది 'ఆలు' అను పదమునుండి కలిగినదని కొందఱమతము; సంస్కృతమందలి 'తా, తి' అను మహతీబోధక స్త్రీలింగప్రత్యయముల వికారమని యార్యభాషా సంప్రదాయజ్ఞులమతము. ఇఁక మహతీత రామహత్ప్రత్యయమగు 'అమ్', 'ము' అనునవి ప్రథమైకవచన ప్రత్యయములుగా మిగిలినవి. ఇవి సంస్కృత ప్రాకృతభాషల కాలమునుండియు మహతీతరామహద్వాచక ప్రత్యయములుగ నున్నవే కాని క్రొత్తవికావు. ఈ 'అమ్' ప్రత్యయమునకును 'అదు' అను ద్రావిడ సర్వనామమునకును సంబంధమును గల్పించుటకుఁ గాల్డువెల్లు చాలఁ బ్రయాసపడియున్నాఁడు. కాని, యీ వ్యుత్పత్తి క్లిష్టమగుటయేకాక యనావశ్యకమునగుచున్నది. తెనుఁగు కన్నడములందు 'వు' అనుదానినిగూడ మహతీతరామద్వాచక ప్రత్యయముగ నెంచుటగలదు. ఇది 'ము' లోని యనునాసికత్వము లోపించుటవలనఁ గొన్నియెడలను, ప్రాకృత భాషలందు సంస్కృత ప్రథమైకవచన ప్రత్యయము వికారమునొంది 'ఉ'గా మాఱుఁగా దానిపై నుచ్చారణముకొఱకుఁ జేరిన 'వ' కారము మూలమునఁ గొన్నియెడలను నేర్పడియున్నదని చెప్పవచ్చును.

పైనిచెప్పిన ప్రత్యయము గాక ప్రథమావిభక్తి ప్రత్యయత్వము దెలుపునవిగాఁ గనఁబడు మఱి రెండు విషయములను గాల్డువెల్లు తెలిపి, యవి ప్రథమాప్రత్యయములు గావని నిర్ధారణ చేసియున్నాఁడు.

(1) కన్నడమున 'నాను, నీను, తాను' అను సర్వనామములలోని తుది 'ను' వర్ణము లోపించియు 'నా, నీ, తా' అనువానినే ప్రథమైకవచనమున వాడుట గలదు కావున, వానితుది 'ను' వర్ణము ప్రథమావిభక్తి ప్రత్యయమని భ్రమపడవచ్చుననియుఁ, గాని యీ 'ను' వర్ణము ప్రథమేతర విభక్త్యేకవచనములందెల్లఁ గానవచ్చుచుండుటచే (ననగె, నినగె మొద.) దానిని ప్రథమావిభక్తి

ప్రత్యయముగ నెంచఁగూడదనియు నాతని యభిప్రాయము. సంస్కృత సంప్రదాయము ప్రకారము ప్రథమావిభక్తి ప్రత్యయము ప్రథమేతర విభక్తులందు నిలువ దనుట సత్యమేకాని ప్రాకృతాది భాషలకాలమునుండియు, ననఁగా సంస్కృత విభక్తి జ్ఞానమంతరించిన కాలమునుండియు ఆ రూపముతుదినున్న వర్ణము విభక్తి ప్రత్యయమయినను గాకున్నను బ్రథమైకవచన రూపములోఁదనే ప్రథమేతరైకవచనరూపములందు వచ్చు ప్రత్యయములుగాని, ప్రత్యయ ప్రతిరూప కావ్యయములుగాని చేరుచుండుట పరిపాటియైనది. మళయాళమునందు 'రామనుక్కు', కన్నడమున 'రామనిగె', తెనుఁగున 'రామునికి' అను రూపములందు 'న' కార మాగమముగా, అర్థరహితముగాఁ జేరినదని పలువు రభిప్రాయపడుచున్నారు. కాని, యీ యూహ సరియైనట్లు తోఁచదు. ప్రథమావిభక్త్యేకవచనమునందలి 'న' కారమే తక్కిన విభక్తులందును గానవచ్చుచున్నదనుటయే యుక్తమని తోఁచుచున్నది. తెనుఁగు వ్యవహారమున 'రాముఁడికి, రాముఁడితో' మొదలగు రూపము లున్నవిగదా. ఇట్లే తెనుఁగున ఫలమునకు, కన్నడమున 'ఫలంగె' మొదలగువాని యందును ప్రత్యయమువలెఁ గానవచ్చు 'ము' వర్ణము లోపింపదు. ఇందలి 'ము' వర్ణమాగమ మువర్ణమని తెనుఁగు వైయాకరణులు సమాధానము చెప్పికొనిరి. ఆగమమని చెప్పినంత మాత్రమున 'ము' వర్ణముయొక్క ప్రథమైకవచనత్వముపోదు. ప్రయోజనములేక, యర్థరహితముగ నెట్టి యాగమ వర్ణములును జేరవు. 'వు' వర్ణము విషయమునఁగూడ నిట్లే యని తెలిసికొనవచ్చును.

(2) కొన్ని ద్రావిడ భాషలయం దుత్తమ, మధ్యమాత్మార్థక సర్వనామములకుఁ బ్రథమావిభక్తియందు దీర్ఘస్వరమును, ప్రథమేతర విభక్తులందు హ్రస్వస్వరమును గాన్పించుటచే దీర్ఘస్వరమునే ప్రథమైకవచన ప్రత్యయముగఁ గొందఱు తలంపవచ్చుననియుఁ గాని, యట్లనుకొనుట పొరపాటనియు, కొన్ని ద్రావిడ భాషలలో నట్లున్నను తెనుఁగు మొదలగువానిలో 'నాకు, నాతో, మాకు, మాతో' మొదలగు రూపములలో దీర్ఘస్వరమే నిలిచియుండుటచేత దీర్ఘత్వము ప్రథమాత్వ బోధకము గాదనియు, నిదిగాక యట్టి యెడల బ్రథమైకవచనమందలి దీర్ఘము ప్రథమేతర విభక్తులందు హ్రస్వమైనదో, ప్రథమేతర విభక్తులందలి హ్రస్వస్వర మూఁదిపలుకుటకొఱకుఁ బ్రథమయందు దీర్ఘమైనదో చెప్ప వీలులేదనియుఁ గాల్డువెల్లు వ్రాసియున్నాఁడు. ఇదియంతయుఁ గాల్డువెల్లు కల్పించుకొన్న కల్పనగాని వేఱుగాదు. దీర్ఘము ప్రథమావిభక్తిత్వ బోధక మని యేవైయాకరణుఁడును ననలేదు.

ప్రపంచమందలి మఱి యే భాషయం దయినను స్వరము దీర్ఘమగుటవలన బ్రథమైక వచనరూప మేర్పడుట గానఁబడదు.

ఏది యెట్లున్నను గొన్ని యాధునికార్య భాషలయందువలె ద్రావిడ భాషలయందును ననేక పదములకుఁ బ్రథమైకవచన ప్రత్యయములు చేరుట లేదనుమాట మాత్రము సత్యమేకాని, తెనుఁగున 'డు, ము, వు, లు' అను నవి ప్రథమావిభక్తి ప్రత్యయములుగ నిరూపింపఁ బడియున్నవి. ఇందు 'డుఁజ్' ప్రత్యయ మితరద్రావిడ భాషలలోని 'అక్' ప్రత్యయముతో సంబంధించినది. ఈ 'అక్' లోని నకారమునకు మూర్ధన్యోచ్చారణము గలుగఁగా నది 'అన్' గా మాఱి, దానిపై నుత్వము చేరునప్పుడు ణకారమునకు ద్విత్వము కలుగుటయు, నందలి రెండవ ణకారమున కనునాసికత్వముపోఁగా 'ణ్డు' అనియేర్పడుటయుఁ గలిగినది. ఈ 'డుఁజ్' వర్ణము తెనుఁగున తత్సమాకారాంత మహదాద్యాచక పదములపై నిత్యముగను తత్సమోకారాంత మహదాద్యాచక శబ్దములపై వైకల్పికముగను జేరుచుండును. తెనుఁగుభాష యునికిని గూర్చి మనకుఁ దెలిసిన ప్రథమకాలమునాఁటికి 'రామండ్డు, భీమండ్డు' మొదలగు రూపము లనేకములు గాన్పించుచున్నవి. 'రాముండ్డు, భీముండ్డు' మొదలగు ప్రాతిపదిక రూపములపై నుత్వము చేరిన రూపములును నాకాలమున లేకపోలేదు. కాని, రానురాను నుత్వవిశిష్ట రూపములే 'డ' కారముమీఁది యుత్వముయొక్క ప్రాబల్యముచేత కాఁబోలు ప్రబలఁజొచ్చినవి. 'ము, వు' అను ప్రత్యయములెట్లు కలిగినవో వానిని వివరింపఁబడియే యున్నది. -లు వర్ణము కేవలము బహువచన బోధకము; అదియుఁ దక్కిన విభక్తులయందు లోపింపదు, కాని దానిపై సంబంధార్థక షష్ఠీ విభక్తి సూచకమగు 'అ' కారము దానిపైఁజేరి ప్రథమేతరవిభక్తి బహువచన రూపములకుఁ బ్రాతిపదిక మగును. డుఁజ్ వర్ణము తత్సమముల మీఁదనేకాక ప్రాచీనార్వాచీన తద్భవ పదములమీఁదను నొకప్పుడు చేరుచుండును. అట్లే 'ము, వు' వర్ణకములును జేరుచుండును. కాని, యనేక ప్రాచీన తద్భవపదములపై నీ వర్ణకములు చేరకయే ప్రథమైక వచనము వ్యక్తమగుచుండును. 'డు, ము, వు' అను ప్రత్యయములు చేరని పదములు సాధారణముగ ప్రాకృతముద్వారా వికారము పొంది యజంతములుగా నిలిచినవై యుండును, కాని వాని యంతమందు వచ్చు నచ్చులు విభక్తులు తీసివేయఁగా మిగిలిన గుఱుతులను జ్ఞానమంతరించి పోయినది.

ద్వితీయావిభక్తి.

ద్రావిడభాషలలోని ద్వితీయావిభక్తి ప్రత్యయములను:

(1) తమిళము: ఎయ్; కొరవ: ఎ; మలయాళము: ఎ; బ్రాహూయి

(2) కొరవ: అన్, ఉన, ని; కైకాడి: అన్,ఉన,ని,ల్; కన్నడము: అన్ను, అ; కురుఖు: న్, అన్, ఇన్; మాల్తో: న్, అన్, ఇన్; కూఇ: ని; గోండీ: ఉన్, కోలాబా: న్; నాయకి: న్, ఉన్; బ్రాహూఇ: ఇన్; తెనుఁగు: న్.

(3) బుర్గండి: క్; గోండీ : క్.

(4) కోలామీ: న్క్; నాయకీ: కున్.

అను నాలుగు వర్గములుగా విభజింపవచ్చును. వీనిలో మొదటివర్గములోని ఎ, ఏ, ఎయ్‌లకు మాగధ్యాదిభాషలలోని ప్రథమా, ద్వితీయా ప్రత్యయమగు 'ఏ' అనునది మూలముగావచ్చును. ద్రావిడప్రత్యయమగు అమ్ లోని తుది నుకారము లోపింపగా మిగిలిన అకారము ఏ, ఎయ్‌లుగా మారినదని కాల్డువె ల్లభిప్రాయపడెను. కాని, యతనికి గుజరాతీ, పంజాబీ మున్నగు నార్యభాషలయందును ద్వితీయావిభక్తి ప్రత్యయములుగ ఎ, ఏలు కనఁబడినవి. రెండవవర్గములోని 'న్' మొదలగువానికి సంస్కృతప్రాకృతములం దలి ద్వితీయావిభక్తిప్రత్యయమగు 'మ్' అనునది మాతృక కావచ్చును. (చూ. రామమ్, హరిమ్, ధేనుమ్ మొద.) ఈ వ్యుత్పత్తిని కాల్డువెల్లును ఒప్పుకొని యున్నాఁడు. మూడవ వర్గములోని 'క' కారము చతుర్థీ ప్రత్యయము నందలిది; చతుర్థీప్రత్యయమునే ద్వితీయార్థమున వాడుట ప్రాచీనప్రాకృతభాషలయందును నాధునికార్యభాషలయందును స్థిరసంప్రదాయముగ నెలకొన్నది. బంగాళీ:-కే; హైజోంగు: -కే, -గే; అస్సామీ:-అక్,-అకే,-కే,-క్; హిందూస్థానీ; దక్షిణీ:-కో,-కూ,-కూ,-కై,-క-కై; -కనే; ప్రజభాష:-కు,-కూ,-కొ,-కఇ,-కే; కనౌజీ:-కో, కా;బుందేలీ:-కో, -ఖో; బనాఫరీ:-ఖా;కా, కా, కొ, కై — ఇవన్నియు ద్వితీయావిభక్తి ప్రత్యయములే. ఈ కకారమునకు మూలమునుగూర్చి చతుర్థీవిభక్తి ప్రత్యయముల విమర్శసందర్భమున వివరింపఁబడును. నాలుగవ వర్గములోని-న్క్,-కున్ అనునవి రెండవ మూఁడవ వర్గములలోని ప్రత్యయముల మిశ్రస్వరూపములు.

"కూర్చి, ల, ను, నయో భవేద్ద్వితీయా తు" అను నాంధ్రశబ్దచింతామణి సూత్రమునఁ "గూర్చి, ల, ను, ని" అనునవి తెనుఁగున ద్వితీయావిభక్తి ప్రత్యయములుగఁ దెలుపఁబడినవి. చిన్నయసూరి ను వర్ణమును మాత్రము ద్వితీయావిభక్తి వర్ణకముగఁ దెలిపియున్నాఁడు. 'ని' అనునది 'ను' వర్ణమునకుఁ గలుగు వికారము గావునను, లవర్ణము బహువచన ప్రత్యయమగుటచేతను, 'కూర్చి' యనునది ప్రత్యయముగాక విభక్తిప్రతిరూపకావ్యయ

మగుటచేతను నాతఁడట్లు చెప్పియుండును. వీనిలో 'ని, ను'లను గూర్చియు, లవర్ణమును గూర్చియు నింతకుముందు దెలుపఁబడినది. 'కూర్చి' యనునది 'కూర్చు' ధాతువునకు క్త్వార్థకరూప మని సాధారణముగఁ జెప్పుచుందురు; అది క్త్వార్థకరూపమగుట వాస్తవమేకాని, * 'కృత్య'=కృత్వా అను సంస్కృత రూపమునకు వికారమనుట తగునేమో. ఇట్టి సందర్భములందు సంస్కృతమున '(అధి) కృత్య' అని యుపయోగించుట గలదుగదా. ఉపసర్గతో కూడకున్నను వేదమునందు 'కృత్య' 'గృహ్య' మొదలగు రూపములను క్త్వార్థకములుగా నుపయోగించుట గలదు. 'కృత్య' కుఁ బ్రాకృతమున 'కిచ్చి' 'కుచ్చి' * 'కురిచి' మొదలగు రూపములగును. నన్నయభారతమున 'కుఱిచి' అను రూపమాత్రము గాన్పించుచున్నది గాని, 'కూర్చి' అను రూపముగాని, 'గుఱించి' అనురూపముగాని లేదు. 'కుఱిచి' కి 'కుఱిచ్చి' అనునది రూపాంతరమయి, యందుండి 'కుఱించి' యనియు నాదిపరుషమునకు సరళాదేశము గలుగుటచేఁ 'గుఱించి'యనియు నేర్పడియుండును. 'కుఱిచ్చి' లోని రెండవ వర్ణముమీఁది యూఁత మొదటి వర్ణముమీఁదికి వచ్చునప్పుడు 'చ్చి' యొక్కద్విత్వముపోయి తొలిస్వరమునకు దీర్ఘము గలిగినది. 'కూర్చి' కి కన్నడమున 'కుఱితు' అనునది సరిపోవును.

తృతీయా విభక్తి.

ద్రావిడభాషలలోని తృతీయావిభక్తి ప్రత్యయములను—.

(1) తమిళ మళయాళములు:— ఆల్; తెనుఁగు:- అన్ (చూ. చేతన్, రోఁకటన్ మొద.)

(2) తమిళ మళయాళములు :- ఒడు, -ఓడు; - ఉడన్; కొరవ:-ఓడు; కన్నడము:-ఒడనె,-ఒడం; -దె, ది(ం),-రిం; తెనుఁగు:తో,తోడ;కురుఖు,మాల్తో: త్రీ, త్రూ; మాల్తో:-త్ ; కూఇ:-ఫై; బ్రాహూఇ:-అట్; తుళు:-డ,-ట.

(3) కన్నడము :-ఇం-ఇంద,-ఇందె,-ఇందం.

(4) తెలుఁగు: చే, చేత, చేసి, మై, మొదలగునవి.

అను మూఁడు వర్గములుగా విభజింపవచ్చును. ఇవి యన్నియు సహార్థబోధకమగు 'తోడ' వర్ణకమునర్థకముగలవి. వీనిలో మొదటివర్గములో నివి సంస్కృత పంచమీవిభక్తిక 'అత్' ప్రత్యయమునకు సంబంధించినవి. పంచమీవిభక్తిని తృతీయకు మాఱుగ వాడుట ప్రాచీనప్రాకృతముల కాలమునుండియు వచ్చినది. 'అత్' అనునది ప్రాకృతమున 'అల్' గా మాఱును. మలయాళమునందును నిట్లే 'అల్' అనునది 'అత్'కు వికారమగుచున్నది. తెలుఁగు నందలి-అన్ ప్రత్యయము దీని వికారమే. కాని, కాల్డువెల్లు 'ఆల్' ప్రత్యయము 'కాల్'=కాలు, అను పదమునుండికాని, 'కాలువ' అను పదమునుండి

కాని, కలిగియుండవచ్చు నని చెప్పియున్నాఁడు. ఏదోయొక వ్యుత్పత్తిని చెప్ప వలెనను నుద్దేశముతప్ప నీయభిప్రాయములో సారమేమియు నున్నట్లుతోఁచదు.

రెండవ వర్గపు ప్రత్యయములతో బంగాళీ:- తే; హైజోంగు: - దే, - దిఆ, - ది; అస్సామీ: - రే, - ఏరే; బనాఫరీ:- తై; పంజాబీ:- తే, - తోఁ ధోఁ, - దోఁ; పషాయి: దే; - అను తృతీయావిభక్తి ప్రత్యయములను బోల్పవచ్చును.-'తో' అను తెనుఁగు ప్రత్యయము సంస్కృతములోని 'తస్' అను ప్రత్యయమునుండి కలిగిన దేమో విచారింపవచ్చును.- 'తస్' అనునది ప్రాకృతమున -'తో', - 'దో' లుగా మాఱును. కాని ప్రాకృతమున 'తు, తో, త్తో, దు, దో' (పుత్తాతు, పుత్తాతో, పుత్తత్తో, పుత్తాదు, పుత్తాదో) అను ప్రత్యయములు పంచమ్యర్థమున వాడఁబడుచున్నవి. పంచమ్యర్థక ప్రత్యయములు తృతీయార్థమున వాడఁబడుట. ప్రాకృతసంప్రదాయావిరుద్ధము. కాల్డువెల్లు 'తోడస్' అను ప్రత్యయము తమిళమందలి 'తొడు=తాకు; తొడర్ = అనుసరించు; తోటిమెయ్ = అనుఁగుఁదనము; తొటుది = సమూహము; తొటు = ఆవులసాల' మొదలగు పదములతో సంబంధము గలిగియున్న ట్లూహించుచున్నాఁడు.

మూఁడవ వర్గములోని -ఇం, - ఇంద, - ఇందె, - ఇందం-అను కన్నడ ప్రత్యయములతో హైజోంగు:- దే, - ది; బిహారీ: ఎ, ఏ, హి, హీ; వర్షిక్వార్:- ఇంద, అను ప్రత్యయములను బోల్పవచ్చును. ప్రాకృతప్రత్యయమగు -'హిం' ను గూడ నీ సందర్భమున స్మరింపవచ్చును.

'తో, చేత, తోడ, చే, చ తృతీయాయాఃఁ' అని యాంధ్ర శబ్దచింతామణి సూత్రము. కాని, చిన్నయసూరి 'చేత, తోడ' లను మాత్రము తృతీయావిభక్తిప్రత్యయముగఁ బేర్కొని, వాని ప్రథమాంతరములు వైకల్పికముగ శేషించునని వేఱొక సూత్రమును గల్పించినాఁడు.

చతుర్థీవిభక్తి.

ద్రావిడభాషలలోని చతుర్థీవిభక్తి ప్రత్యయములను—

(i) తమిళము:- కు, ఉక్కు; కొరవ: - కె, - క, - క్; కైకాడి:- అక్, - క, - కు; బుర్గండి:- క్; మళయాళము:- క్కు; కన్నడము:- గె, - ంగె, - ఇగె, - ఇంగె, - కె, - ఇకె, - కం, - గం; కురుఖు - ఖే, - కే; మల్తో:- ఖే, - కే, - కో, - క్; కూయి:- కి; నాయక్:- కున్; తెనుఁగు:- కిన్, - కున్; - కై, - కొఱకున్; కోలామీ:- న్గ్; తుళు:- కు, - గు, - క, - గ.

(2) మళయాళము:- న్ను; గోండి:- ఉన్; కోలామీ:- న్; నాయకీ:- ఇన్, - ఉన్; బ్రాహూఇ :-ఇన్.

(3) బ్రాహూఇ:- ఏ.

(4) కన్నడము:- ఓస్కర, - ఓసర, - కోస్కర; తెనుఁగు:- కోసము, - కోసరము, *(కోస్కరము)అను నాలుగువర్గములుగా నేర్పఱుపవచ్చును.

వీనిలో మొదటివర్గములోని 'క' కారముతోఁగూడిన ప్రత్యయములు త్తరార్యభాషలయందును సర్వత్ర వ్యాపించియున్నవి. అవి యితరములగు ఆసియాభాషలయందును నున్నట్లు కాల్డువెల్లు తెలిపియున్నాఁడు. ఈ ప్రత్యయము వ్యుత్పత్తినిగూర్చి విచారించుచు నాంగ్లవిద్వాంసులును దదనుయాయులగు భారతీయవిద్వాంసులును దానికిని నార్యభాషలయందలి ప్రత్యయములకును సంబంధము లేదని తలంచుచున్నారు. ఈ సందర్భమున ద్రావిడభాషల ప్రత్యేకత్వవాదమునకు ముఖ్యపురోహితుఁడగు కాల్డువెల్లు మాటలనువివరించి, పిదప నితరుల యభిప్రాయములను దెలుపుట యుక్తము.

"ఉత్తరహిందూస్థాన భాషలలో ద్వితీయా చతుర్థీవిభక్తులకు సాధారణముగా నొక్కటే ప్రత్యయ ముపయోగింపఁబడును."—కాల్డువెల్లు.

ఇది కొన్ని యుత్తర హిందూస్థాన భాషలకు సూత్రము వర్తించును. అట్టి యనేక భాషలలోఁ బ్రథమావిభక్తి రూపమో, దానికిఁ గొంచెము వికారము నొందిన రూపమో ద్వితీయార్థమున నచ్చుచుండును;అట్టి భాషలలోఁ జతుర్థీవిభక్తికిఁ బ్రత్యేక ప్రత్యయము లుండును.

"గోండీభాషయందు తప్ప తక్కిన ద్రావిడభాషలలో ద్వితీయా చతుర్థీవిభక్త్యర్థముల భేదము చాలముఖ్యమును బ్రత్యేకసంజ్ఞతోఁ దెలుపఁబడునదియునై యున్నది."—కాల్డువెల్లు.

గోండీభాషయందేకాక కోలామీ, నాయకీ, బ్రాహూఇ భాషలయందును నీ రెండు విభక్తులకును భేదమంత ముఖ్యము కాదు; అందు వానికిఁ బ్రత్యేకసంజ్ఞలు లేవు. తక్కిన భాషలలోఁ గొన్నిటఁ గూడఁ జతుర్థికిమాఱుగ ద్వితీయ నుపయోగించుట గలదు. "నచ్చ ర్థాముఖ్య కర్మంబునకుఁ దోడ కువర్ణకంబులు ప్రాయికంబుగ నగు. ప్రాయికంబనుటచే నొకానొకచో ద్వితీయయునగు" నను బాలవ్యాకరణ సూత్రమున నీ విషయము సూచింపఁబడినది. "కుంతీ సుతాగ్రణి సంయమీంద్రుఁ బలికె నిట్లని వినయ సంపదలు వెలయ" నను పరిశ్చంద్ర నలోపాఖ్యాన పద్యమునఁ జతుర్థ్యర్థమున ద్వితీయ వాడఁబడినది. ఇట్లే కన్నడమునందును వాడుకగలదు.

"తక్కిన విభక్తులలో వివిధ ప్రత్యయముల నొకటే యర్థమున ద్రావిడభాషలలో వాడవచ్చును గాని, చతుర్థీప్రత్యయము మాత్ర మొక్కటే యున్నది." కాల్డువెల్లు.

ముఖ్యద్రావిడ భాషలలో మలయాళమునందు చతుర్థ్యర్థమున '-క్కు' కాక '-న్ను' కూడ నున్నది. కోలామీ భాషలో '-న్క్' కాక 'న్' కూడనున్నది. నాయకీ భాషలో '-కున్' కాక '-న్, -ఉన్' లు కూడ నున్నవి ఇవి రూపాంతరము లని కాల్డువెల్లు నభిప్రాయము. కాని యవియే ద్వితీయా విభక్తి ప్రత్యయములుకూడ నగునను విషయమును మఱువఁగూడదు.

"ఆయా ద్రావిడభాషలయందు ద్వితీయా, తృతీయా, పంచమీ, సప్తమీ విభక్తులందు వివిధార్థములతో వివిధ ప్రత్యయము లున్నవి; కాని, చతుర్థికి ప్రత్యయ మొక్కటి మాత్ర మున్నది."-కాల్డువెల్లు. పైదానికిచ్చిన సమాధానమే దీనికిని వర్తించును.

చతుర్థీవిభక్త్యర్థమున '-కె' అను ప్రత్యయము ప్రాచీన ఇండో-యూరోపియను భాషలలో లేదు; కాని యాధునికార్యభాషలయందు సాధారణముగఁ గాన్పించుచున్నది. ప్రాకృత భాషలలో సంస్కృత ప్రత్యయములు క్షీణింపఁగా నా యా విభక్త్యర్థములను దెలుపుటకు ప్రత్యేక పదములును నవ్యయములును వాడుకలోనికివచ్చినవి. అట్టివానిలోఁ జతుర్థ్యర్థమునందచ్చినది 'కృతే' అనునది. సంస్కృతమందే యీ యవ్యయము చేరినది. అది ప్రాకృతమున 'కఏ', 'కిఏ', 'కే' లుగమాఱినది. 'కృతస్' 'కృతమ్' అనునవి 'కఓ' 'క్ఓ' 'కు' మొదలగు వికారములఁ బొందినవి. ఈ 'కే', 'కు', మొదలగు ప్రత్యయములు సంబంధార్థక ప్రత్యయమగు క-ప్రత్యయమునుండి కలిగియుండవచ్చునని సునీత్ కుమార ఛాటర్జీగారి యభిప్రాయము. ఈ వికారములను బొందిన రూపములే యాధుని కార్యభాషలయందును వాడఁబడుచున్నవి; ద్రావిడభాషలలోని యవేరూపములును నా ప్రాకృతరూపములే కావనుటకుఁ దగిన కారణములు గానరావు. ఆధునికార్యభాషలలోని యీ ప్రత్యయములు సంస్కృతముతో సంబంధము గలిగియుండుటచేతనే ద్రావిడభాషలలో నవే ప్రత్యయములకును నాధునికార్యభాషలలోని ప్రత్యయములకును నెట్టి సంబంధమును లేదని చెప్పుటకుఁ జాలునని కాల్డువెల్లుగారు తేల్చినారు. ఇట్లు వ్రాయుట తమ వాదముపై నభిమానముచేతఁగాని వేఱు గాదు. అయిన నీ ద్రావిడప్రత్యయములకు మూల మే మని తర్కించుకొని దీనికిని కృదంత ప్రత్యయమగు 'కు' వర్ణకమునకును ప్రాచీన తమిళమునందు కానవచ్చు భవిష్యత్కాల సూచకమగు 'కు'అను క్రియా ప్రత్యయమునకును సంబంధ ముండునేమో పరిశోధనచేయుటవలన లాభమున్నదేమో

యాలోచించుకొనుమన్నారు. ఆ విషయమై తమకే సందేహము గలదని తెలిపినారు.

రెండవవర్గములోని ప్రత్యయములలో మళయాళములోని 'న్ను' అనునది 'క్క' వెనుక ననుస్వారము చేరఁగా 'ంగు' అయి 'ఙ్ఙు', 'న్ను' లుగా మాఱినదని కాల్డువెల్లు నభిప్రాయము. తక్కిన భాషలలోని 'ఇన్,ఉన్' లను గూర్చి యాతఁడు విచారింపలేదు; అవియును మలయాళ ప్రత్యయము వలెనే యేర్పడినవని యాతఁడుచెప్పియుండునేమో. మలయాళ ప్రత్యయమగు 'ఙ్ఙు' కాల్డువెల్లు చెప్పినట్లే యేర్పడి యుండును. కాని, యీ వర్గములోని తక్కిన ప్రత్యయములు ప్రాకృతమందలి '-మ్' అను షష్ఠీ ప్రత్యయముతో సంబంధించినవేమో విచారింపఁ దగును.

మూఁడవ వర్గములోని 'ఏ' అను ప్రత్యయమునకును ప్రాకృతభాష లలోని 'ఆయ, ఆఏ, ఆయే' అను చతుర్థీ ప్రత్యయములకును బోలిక కాన్పించుచున్నది.

ఇఁక నాలుగవ వర్గములోని ప్రత్యయములకు సంస్కృత మందలి 'అవసర' శబ్దము మూలము. అదిప్రాకృతమున 'ఓసర' అని యగును. తమిళమున నది 'ఓసర' అనియే వాడఁబడుచున్నది. కాని, తెనుఁగున నది షష్ఠీ ప్రత్యయమగు 'కు' వర్ణకముతోఁ గలిసి 'కోసర' అను రూపమును దాల్చి నది. తెనుఁగువారి వాడుకయం దది 'కోసరము' అనియే విడఁదీయఁబడు చున్నది. 'కోసరము', 'కోస్రము', * 'కోస్సను', 'కోసము' అనియు మాఱినది. కన్నడమున 'ఓసర' శబ్దము 'కె' ప్రత్యయముతోఁ గలిసినను, నా 'కె' వర్ణకము ప్రత్యేకమయినదనియే కన్నడులు తలంచుచున్నారు. కాని, వెనుకటి 'కె' వర్ణకము ప్రోద్బలముచేత 'ఓసర' లోని సకారమువైఁ గకారముచేరి 'ఓస్కర' అను క్రొత్తరూప మేర్పడినది. కన్నడ దేశప్రాంత మందలి తెనుఁగువారు 'కోసరము, కోసను' అనుటకు 'కోస్కరము' అని యనుటయుఁ గలదు.

పంచమీ విభక్తి.

ద్రావిడభాషలోని పంచమీవిభక్తి ప్రత్యయముల నీ క్రింది వర్గము లుగా నేర్పఱుపవచ్చును:—

(1) తమిళము: ఇన్ఱు; ఇరున్దు, నిన్ఱు; కొరవ లేక యెరుకుల: ఇండె,ఉండ్, ఇండ్రె, ఇందె; కురుఖు; తీ, న్తీ;

(2) బుర్గండి: కే, కున్;

(3) గోండి: **ఆల్**; బ్రాహూఇ: అన్; **తెలుఁగు:** అన్, న్.

(4) గోండి: సే.

(5) కురుఖు: గుస్తీ; మాల్తో: స్తే; కన్నడము: అకిన్న; తెలుఁగు:కంటె; కన్నడము: అత్తణిం, దెసెయింద.

(6) కూయి: అగ్గడ

(7) తెలుఁగు: వలన, పట్టి, ఉండి.

పైవానిలో మొదటివర్గములోని ప్రత్యయములు ప్రాకృతమందలి 'హిం, హింతో' అను ప్రత్యయములతో సంబంధించియున్నవి. రెండవ వర్గమందలి 'కే, కున్' ల నాధునికార్యభాషలలోని ద్వితీయా చతుర్థీ షష్ఠీ ప్రత్యయములగు 'కే, కు' లతోఁ బోల్పవచ్చును; ఒక విభక్తి మఱియొక విభక్త్యర్థమున వచ్చుట సాధారణముగఁ గాన్పించుచున్నది. 'దాని కిది యెక్కువ, దీని కది తక్కువ' అను వాక్యములందు షష్ఠీప్రత్యయమగు 'కు' వర్ణకము పంచమ్యర్థమునవచ్చినది. మూఁడవ వర్గములోని 'ఆల్, అన్,న్' లు సంస్కృతమందలి 'అత్' ప్రత్యయమునకు వికారరూపములు. 'అత్' అనునది ప్రాకృతమున'అల్'గా మాఱును. 'ఆల్'తృతీయావిభక్తిప్రత్యయముగఁగూడ వాడఁబడుచున్నది. నాల్గవవర్గములోని 'సే' ప్రత్యయ మాధునికార్యభాషలలో నిదే యర్థమునఁ గలదు. అయిదవ వర్గమందలి ప్రత్యయములు సంకీర్ణములు. వానిని 'గు+సే+తీ; సే+తే; అకె+ఇంత: కు+అంటె = ఇంత' అని విడదీయవచ్చును. ఆఱవ వర్గమందలి 'అగ్గడ' అనునది ప్రత్యేకపదమయి విభక్త్యర్థమును దెలుప వాడఁబడుచున్నది. ఏడవ వర్గమందలి 'వలన' అనునది 'వలను' = 'దిక్కు' అను పదమునకుఁ బంచమీరూపము; 'పట్టి, ఉండి' అనునవి క్త్వార్థకములు. ఇవి ప్రత్యయములు కావు; విభక్తిప్రతిరూపకావ్యయములు.

ద్రావిడభాషలలో గమనార్థక పంచమీ విభక్తి ప్రత్యయములు లేవనియు పంచమ్యర్థమును దెలియఁజేయు ప్రత్యేకపదములునూత్రమున్న వనియు, నా పదములను సప్తమీ విభక్తి ప్రత్యయమువైఁ జేర్చెదరనియు కాల్డువెల్లు తెలిపియున్నాఁడు. ఆ సప్తమీ విభక్తి ప్రత్యయము తమిళము నందును దానితో సంబంధించిన ద్రావిడ భాషలయందును 'ఇల్, ఇన్' లగను ప్రాచీన కన్నడమునందు 'ఇమ్' గను కానవచ్చుచున్నదని యాతని యభిప్రాయము. ప్రాచీనకన్నడమున తృతీయా పంచమీ సప్తమీ విభక్తి ప్రత్యయముకూడ 'ఇన్' కాని 'ఇమ్' కాదు. నకారస్థానమునఁ జేరిన వ్రాతలోని నున్నను నేఁటివారు మకారముగ నుచ్చరించుట వాస్తవమే కాని పూర్వకాలమున దానిపై నచ్చు చేరునపు డది నకారమే యగుచుండుటచేత

నాప్రత్యయము 'ఇన్' అనియే నిశ్చయింపవలసినది. ఈ 'ఇన్' ప్రత్యయము ద్రావిడపదమగు 'ఇల్' అను గృహవాచక పదమునకు వికారమని కాల్డ్వెల్లు చెప్పియున్నాఁడు. కాని, యీయూహ సరియైనట్లు తోఁపదు. ప్రాచీన ద్రావిడభాషలలో 'ఇన్' కనపడుచున్నది గాని 'ఇల్' కానరాలేదు; కావున 'ఇల్' అను నది 'ఇన్' నుండి యేర్పడిన యర్వాచీనరూపమై యుండును. సంస్కృత సర్వనామముల సప్తమీవిభక్తి రూపములం దున్న 'ఇన్' ప్రత్యయముతో (చూ. తస్మిన్, సర్వస్మిన్, అముష్మిన్ మొద.) కాల్డ్వెల్లు సంబంధమును సూచించెను గాని, దానిని ప్రాకృతములందలి 'హిం' తోఁ బోల్చుటయే యుక్తమయినట్లు తోఁచుచున్నది. ఈ 'ఇన్' ప్రత్యయమును బ్రత్యేకముగఁ బంచమ్యర్థమున వాడవచ్చును. చూ. తమిళము: నులెయిన్ విట్టుమ్ అడవి = కొండనుండి పడు జలపాతము. కాని, సాధారణముగ 'ఇన్' పై నన్యయములను జేర్చి పంచమ్యర్థమును దెలుపుట వాడు లైనది. తమిళమున 'ఇరున్దు, నిన్ఱు' మొదలగువానిని, తెనుఁగున 'ఉండి' మొదలగువానిని చేర్చుచుందురు. తెనుఁగున నికారాంత పదములపై 'ఇన్' ప్రత్యయమును (చూ. హరినుండి), ఉకారాంతశబ్దములపై 'న్' ప్రత్యయమును (చూ. శంభునుండి), అకారాంత శబ్దములపై 'న్ - అన్' ప్రత్యయములను జేర్చుచుందురు (చూ. వనముననుండి.) 'న్ - అన్' అనునవి యుకారాంత మహద్వాచక పదముల మీఁదను జేరును (చూ. చెట్టునను౦డి,) ఈ 'న్ - అన్' ప్రత్యయమునకును 'ఇన్' ప్రత్యయమునకును సంబంధము గలదని కాల్డ్వెల్లంగీకరించి యున్నాఁడు. కన్నడములోని 'అత్తణి' అనునది హళగన్నడ రూపమని కాల్డ్వెల్లును కర్నాటకవైయాకరణులును దెలిపియున్నారుగాని ప్రాచీనకన్నడమున దాని వాడుక చాల విరళము; 'ఇం, ఇంద' అనువాని వాడుకయే విస్తారముగ నున్నది. ఈ 'అత్తణిం' అనునది 'ఆస్థానాత్' అను సంస్కృత రూపములకుఁ బ్రాకృత వికారమగు 'అత్థాణాహిం' అనురూపము ద్వారా వచ్చియుండును. 'దెసెయింద' అనునదియు హళగన్నడమున నంతగ వాడుకయందు లేదు; అది 'దిసాహింతో' అను ప్రాకృతరూపమునుండి యేర్పడియుండును. తుళు భాషలోని 'డ్దు, డ్డ్' అనునవియు తుద భాషలోని 'ఎద్ద్, ఎన్ద్' అనునవియు కన్నడమందలి 'ఇంద'తో సంబంధించినవని కాల్డ్వెల్లు తలంచెను గాని, యవి తమిళమందలి క్త్వార్థక రూపమగు 'ఇరున్దు'తో సంబంధించినవని యైనను జెప్పవచ్చును. తమిళమందలి 'ఇరున్దు'కు కన్నడములోని 'ఇస్ద, ఇద్దు'లు సరిపోవును

షష్ఠీ విభక్తి.

ద్రావిడభాషలలోని షష్ఠివిభక్తి ప్రత్యయముల నీక్రింది వర్గములుగ నేర్పుపవచ్చును:—

(1) తమిళము:—ఉడ్-ఎయ్-ఆ; మలయాళము:- ర్-ఎ; ఉడ్-ఎ, గోండి: ఓర్; బుర్గండి: ఏ, న్-ఏ; కురుఖు: గహ్-ఇ, ఘ్-ఇ, ఘ్-ఏ, గ్-ఏ, క్-ఏ, ఏ, హ్-ఇ, ఇ; మాల్తో: క్-ఇ; కూయి: న్-ఇ: కోలామీ: న్-ఎ; న్-ఎ-త్; నాయకీ: న్-ఏ; తెలుఁగు: ఏకవచనమున 'ఇ.'

(2) కన్నడము: అ; గోండి: ఆ; తెలుఁగు: బహువచనమున: అ; బ్రాహూఇ: న్-ఆ; బహువచనమున: ఆ; ప్రాచీనతమిళము: ఆ.

పైవానిలో మొదటివర్గమునందలి ప్రత్యయములతో మహారాష్ట్రి ప్రాకృతమునందలి-ఆఏ,-ఇ, అను షష్ఠీవిభక్తి ప్రత్యయములను, రెండవవర్గమువానిలోని ప్రత్యయములతో మహారాష్ట్రియందలి 'ఆఅ' అను ప్రత్యయమును, మాగధ్యపభ్రంశభాషలలోని 'ఆ అ, హ' అను ప్రత్యయములను పోల్పవచ్చును.

ద్రావిడభాషలలోని షష్ఠీవిభక్తి ప్రత్యయముల వ్యుత్పత్తినిగూర్చి కాల్డువెల్లు దీర్ఘమగు చర్చ గావించియున్నాఁడు. అతఁడు వాని నేడు శీర్షికల క్రింద నేర్పఱిచియున్నాఁడు.

(1) సర్వనామములలో దీర్ఘస్వరము హ్రస్వమగుటవలన నేర్పడిన షష్ఠీవిభక్తి: తమిళ, మలయాళ, కన్నడభాషలలో సర్వనామముల ప్రథమైకవచన రూపమునందలి దీర్ఘాచ్చు శేషషష్ఠియందు హ్రస్వమగును: ఉదా. తమి. మళ- ప్ర. ఏ, నాన్, నీన్, నామ్, నీమ్, తాన్, తామ్-ష. ఏ. నన్, నిన్, నమ్, నిమ్ తన్, తమ్; కన్న. ష. ఏ. నన్న, నమ్మ, నిన్న, నిమ్మ, తన్న, తమ్మ. శేషషష్ఠీరూప మొకవిధమగు విశేషణత్వమును దెలుపుననియు, విశేష్యము విశేషణత్వమును పొందునప్పుడు దీర్ఘస్వరము హ్రస్వమగుట సహజమనియు, ఈ విధానము సంఖ్యావాచక పదములందు కానవచ్చుచున్నదనియు (చూ. తమి. ఆఱు, అఱుబదు; ఏఱు, ఎఱుబదు, మొద.) నాతఁడు తెలిపియున్నాఁడు.|ఇందు కొంత సత్యము లేకపోలేదు. కాని, యీరీతిగ షష్ఠియందును, విశేష్యములు విశేషణము లగునప్పుడును దీర్ఘస్వరము హ్రస్వమగుట సార్వత్రికముకాదు. చూ. ఏమ్=5; ఏంబదు=50('ఎంబదు' అనికాదు.); కన్నడము: మూఱు, మూవత్తు, ముప్పత్తు; తెనుఁగున సర్వనామములలో షష్ఠియందు దీర్ఘస్వరము హ్రస్వముకాదు: చూ. నేను, మేము, నీవు, మీరు; షష్ఠీరూపములు: నా, మా, నీ, మీ. 'తన, తమ' లలో మాత్రము

షష్ఠియందు హ్రస్వత్వము కాన్పించుచున్నది. కాని, దీర్ఘస్వరము హ్రస్వమగుటవలన షష్ఠీరూప మేర్పడుచున్నదా యను విషయమునఁ గాల్డువెల్లు గూడ సందేహించి, హ్రస్వస్వరముగల రూపములే పూర్వ రూపములును, దీర్ఘస్వరముగలవి యందుండి యేర్పడినవియుఁ గానవచ్చునని వ్రాసి యున్నాఁడు.

(2) తమిళమునందును తెనుఁగునందును నమహద్వాచకపదముల షష్ఠీ రూపములను గలిగించు-అత్తు,-అ(త్)త్రు,-టి, -తి, మొదలగు ప్రత్యయములు:-

ఇవియన్నియు ద్రావిడ సర్వనామమగు 'అదు' యొక్క వికారములని కాల్డువెల్లు నభిప్రాయము. 'అదు' ను విశేషణముగ - అనఁగా షష్ఠ్యర్థమున వాడునప్పుడు దకారమునకు బరుషత్వమును ద్విత్వమును కలుగుట ద్రావిడ భాషా సంప్రదాయానుసారముగా నున్నది. ఇట్లు పరుషత్వ ద్విత్వములు గలుగుట తమిళమునందును సార్వత్రికముగాదు. ఉదా. కుళత్తు మీన్ = కొలనిమీను; మరత్తు - క్ - కొప్పు = న్రూనికొమ్మ; వాతెయ్ - అదు -పటిమ్ = అరటిపండు. ఈ 'దు' యొక్క యిట్టి ప్రయోగము తెనుఁగునను 'నాదుమనవి, తనదు గృహము' మొదలగు చోట్ల సర్వనామములపైఁ గాన్పించుచున్నది. ఇందు 'దు' మాత్రమే షష్ఠీ బోధకము; అది 'అదు' యొక్క లుప్త శేషమగునేమో తెలియను. నాయదుమనవి,తనయదు గృహము అని తెనుఁగునవాడుక లేదు. 'నాయది మనవి, తనయది గృహము' అనియు ననవచ్చును గాని, యిందు 'అది' షష్ఠీ విభక్త్యర్థమునఁ బ్రయోగింప బడలేదు. 'నాది మనవి, తనదిగృహము' అని తెనుఁగువా రనరు. తమిళమునందును 'అదు'కుఁ బ్రత్యేకముగా 'అత్తు, అత్రు' అను షష్ఠీరూపములు గానరావు.కావున 'అత్తు, అత్రు' లు 'అదు'కు వికారరూపములాయనువిషయమున సందేహము తీరకున్నది. కన్నడమునందలి 'ద' (చూ. మరద, గృహద) కును 'అత్తు, అత్రు, తి, టి' లకును సంబంధముగలదు, తమిళమున నొకప్పుడు 'అదు' అనునది షష్ఠీ - సప్తమీ ప్రత్యయమగు - ఇన్ పైఁ జేరుచుండును: ఉదా. మర్ -అత్త్ -ఇన్ -అదు కొప్పు; వాతె -య్ -ఇన్ -అదు పటిమ్.

(3) అమహద్వాచక సర్వనామమగు 'అదు', దాని దీర్ఘరూపమగు 'ఆదు' అనునవియు షష్ఠీ విభక్తి బోధకములుగ ప్రయోగింపఁబడుచుండును. ఇవి సాధారణముగ ప్రథమేతర విభక్తిప్రతిపదిక రూపములపైఁ జేరుచుండును. ఇవిచేరిన రూపములనే వాక్యమునఁ గర్తగాఁగూడ నుపయోగింపవచ్చును. తమిళము: ఎనదు- కెయ్ = నాదుచేయి; ఎనదు పోయిట్రు = నాది (నా ధనము) పోయినది.

'అదు', 'ఆదు'లు వైఁజూపిన 'అత్తు, అత్త్రు, టి, తి' మొదలగు వానివంటివే. ఇవి యన్నియు నేకవచనమునందే చేరును. అదు, ఆదు లు నిర్దేశార్థక సర్వనామము లని కాల్డువెల్లు నభిప్రాయము. అట్లయినచో వాని బహువచన రూపముల నట్లుపయోగింపకుండుటకుఁ గారణము కానరాదు. 'ఎనదు - కెయ్' అన్నట్లు 'ఎనవు - కెయ్‌గళ్' అనఁగూడదు. తెనుఁగునను 'నాదు - చేయి' అనునట్లు 'నావు - చేతులు' అనగూడదు. 'నాదు - చేతులు' అని యనవచ్చునేమో తెలియదు. నాది - చేయి, నావి - చేతులు అని తెనుఁగున వాడుక లేదు. 'దు, అదు, ఆదు' లు చేరిన షష్ఠీరూపముల వాడుక మాత్ర మన్ని ద్రావిడభాషలయందును ప్రాచీన వాఙ్మయమునందు మాత్రము కానవచ్చుచున్నది; నేటి వ్యావహారిక భాషలయం దట్టివాడుక లేదు.

(4) షష్ఠ్యర్థమునఁజేరు 'ఇన్' అను నదియు దాని రూపాంతరములగు 'ని' మొదలగునవియుఁ దొలుత సప్తమీ విభక్తి ప్రత్యయములని కాల్డువెల్లు నభిప్రాయము. తమిళమున 'ఇన్' అనునది షష్ఠ్యర్థమున సర్వసాధారణముగ వాడుకయందున్నది. ఆ భాషలో 'అత్తు' అనునది యమహద్వాచకైకవచన మందును, 'అత్త్రు' అనునది యమహద్వాచక బహువచనమందును వాడఁబడుచుండును. కాని 'ఇన్' అనునది మహదమహద్వివక్షగాని, యేక బహువచన వివక్షగాని లేక యన్నియెడలను వాడఁబడును. మలయాళభాషయందును నిట్టి వాడుకయే కలదు. కన్నడమున మాత్రము 'ఇన్' అనునది యాగమవర్ణముగఁ జేరుచుండును. 'ఇన' అను కన్నడమందలి షష్ఠీప్రత్యయమందు తుది 'అ' వర్ణముమాత్రము షష్ఠ్యర్థబోధకము; 'ఇన్' అనునది యాగమముగఁ జేరినది. తెనుఁగున 'ని' వర్ణమును, దాని రూపాంతరమగు 'న' వర్ణమును షష్ఠియందు వచ్చుచుండునని కాల్డువెల్లు తెలుపుచు నవి తమిళమునందలి 'ఇన్' వర్ణకమునకు రూపాంతరములని చెప్పినాఁడు. ఇందును'న్' వర్ణమాగమాక్షర మనియే యేల చెప్పఁగూడదో తెలియరాదు. 'న' 'ని' లలోని అకార ఇకారములు మాత్రము షష్ఠీబోధకములగుట యొప్పును. కన్నడమున 'ఇన' వర్ణకమువలెనే తెనుఁగున 'న, ని' లేక వచనమునందు మాత్రము చేరుచుండును. కూయి భాషలోఁ దెనుఁగునందువలెనే 'ని' వర్ణమే షష్ఠీవిభక్తి బోధకముగా నున్నది. గోండు భాషలోని, న, నా, ద, ఆ, లును, బ్రాహూయి భాషలోని 'నా'యును, తమిళమందలి 'ఇన్' వర్ణకముతో సంబంధించినవే. ఈ 'ఇన్' వర్ణకమును తమిళ వైయాకరణులు షష్ఠీప్రత్యయముగా నేర్పఱుపలేదు. కాని, విశేష్యములపై - 'ఉడైయ' అను ప్రత్యయము - 'ఇన్' ప్రత్యయము ముందుగాఁ జేరిన రూపముమీఁదనే

చేరుచుండును. ఉదాహరణమునకు అదు+ఉడ్డైయ = 'అదుడ్డైయ' అనికాక, 'అదినుడ్డైయ' అని యగును. తంబి+అదు = 'తంబియదు' అనికాదు. 'తంబియినదు' అని యగును. ఇట్టి సందర్భములలో 'ఇన్' అనునదియే షష్ఠీప్రత్యయమునుకొనవలెను. ఈ 'ఇన్' అనునదియే విశేష్యముల నుండి విశేషణముల నేర్పఱుచుచు సంబంధమును దెలియఁజేయుచుండును: పొన్ - న్ - ఇన్ - కుడమ్ = బంగారుగిన్నె. ఇట్టి సందర్భమందు 'అమ్,' 'అన్,'లు కూడ విశేషణత్వబోధకము లగుచుండును. ఉదా. ఆల్ - అమ్ - పూ = మట్టిపువ్వు; ఆట్రంకరై = ఏటిగట్టు మొద.

ఉత్తరహిందూస్థాన భాషలలో నీ 'ఇన్' ను పోలిన ప్రత్యయము లొక్క గుజరాతీభాషయందుమాత్ర మున్నవని (-నో, - నీ, - నున్) కాల్డువెల్లు తెలిపియున్నాఁడు. కాని, మరాఠీభాషావికారమగు కాథోడీ భాషయందును (-నా), గవర్ - బతీభాషయందును (-అన) గూడ నిట్టి 'న' కారము ముఖ్యాంశముగఁ గల షష్ఠీ ప్రత్యయములు గలవు. నేటి యుత్తర హిందూస్థానభాషలయందుగాక 'ఇన్' తో సంబంధించిన ప్రత్యయములను కాల్డువెల్లు ఇండో - యూరోపియనుభాషలలో నధికముగఁ జూపి యున్నాఁడు. సంస్కృతము :- అన్, - అన; గ్రీకు :- ఓన్, - ఇన్; జెర్మానిక్కు:- ఎన్; - ఇన్; ఆధునికపార్షియను:- ఇన్; కెల్టికు:- న్, - అన్, - ఎన్; లిథువేనియను:- న్, - అన్, - మన్. ఈ సందర్భమున నాతఁడు సంస్కృతమందలి 'మమ = నా,' జెందు: మన = నా, ప్రాచీన పెర్షియను: మనా = నా; గాథికు: మెయ్న = నా; డెయ్న = నీ; సెయ్న = వాని, అను రూపములను గూడ స్మరించియున్నాఁడు. వీనివాని యన్నిటియందును 'న' అనునది షష్ఠీబోధకమై సంబంధార్థమును దెలుపుచున్నది. కాల్డువెల్లీ ప్రత్యయమును తాను సిథియను భాషలనుకొనిన మధ్యఆసియా భాషలయందును జూపియున్నాఁడు, కాని యవి యిండో - యూరోపియను భాషలకు సంబంధించినవి కానని తెలుపుట కాధారము కానరాదు.

(5) షష్ఠీప్రత్యయమగు 'అ' : కాల్డువెల్లు ప్రకారము 'అ' అనునది ద్రావిడభాషలందు ప్రత్యేకముగ షష్ఠీవిభక్తి ప్రత్యయము; అదియే ద్రావిడభాషలందు తొల్లిటి షష్ఠీప్రత్యయము. ఇప్పటి తమిళమున నీ ప్రత్యయ మంతగ నుపయోగమున లేదు. కాని, తమిళ లాక్షణికులు దానిని షష్ఠీప్రత్యయములందు మొట్టమొదటఁ జేర్చియున్నారు. ద్రావిడ భాష లన్నిటియందును నీ ప్రత్యయమున్నది. తెనుఁగున మాత్ర మది బహు వచనమందు మాత్రము వచ్చును. ఉదా. రాముల, అందఱ మొద. ఈ 'అ' ప్రత్యయమును బోలిన షష్ఠీ ప్రత్యయములు సిథియను భాషలందు

లేవనియు నిండో - యూరోపియను భాషలందు మాత్ర మున్నవనియుఁ గాల్డువెల్లు తెలిపియున్నాఁడు. ప్రాకృతములందలి షష్ఠీ ప్రత్యయమును 'ఆ అ' అనునదియు 'య,అ' లుగా పరిణమించిన 'స స్స'లును, 'అ' గా మాతిన 'హ'యు, 'న'గా మాతిన 'ణ, ణా,' లును ద్రావిడభాషలందు షష్ఠీ ప్రత్యయములుగాఁ గాననచ్చుచున్న 'అ, య, న' లకు మూలములై యుండనచ్చును. ఉత్తర హిందూస్థాన భాషలలోని కొన్ని ప్రత్యయముల తుది - 'ఆ' కార మీ షష్ఠిని బోధించునని నా యభిప్రాయము. చూ. హైజోంగు: ల్ - ఆ; పంజాబీ: ద్ - ఆ; కాథోడి: ను - ఆ; మాల్వీ: ర్ - ఆ; మార్వాడీ: ర్ - ఆ; గుజరాతీ: ను - ఉ; వై - అల: బ్ - అ; గవర్ - బతీ: అక్ - అ; వీని యన్నిటిలోను 'ఉ' 'అ'లు మాత్రము షష్ఠీబోధక ములును, 'ల్, ద్, ను, ర్, బ్, అక్' అనున వాగమాక్షరములును నై యుండును.

(6) మలయాళమున షష్ఠ్యేకవచన ప్రత్యయములఁగు 'రె' 'దె' లు: ఇవి 'అదు' అను సర్వనామము వికారములని కాల్డువెల్లు నభిప్రాయము. తెనుఁగువిభక్తి ప్రత్యయములతో వీనికి సంబంధ మంతగా లేకుండుటచే దానిని గూర్చి యిచటఁ జర్చింపలేదు.

వై ప్రత్యయములు కాక తెనుఁగున 'యొక్క,' తమిళమున 'ఉడ్డైయ' అను సహాయక ప్రత్యయములు గలవు. 'ఉడ్డైయ' అనఁగా 'ధన మయిన' అని యర్థము. తెనుఁగునందలి 'యొక్క' కు వ్యుత్పత్తిని సరిగఁ జెప్పుట కష్టము. తెనుఁగు వ్యవహారమున దీనిని షష్ఠీ ప్రత్యయముగ నెవ్వ రును వాడరు. 'ఆయొక్క, ఈ యొక్క' అని కొందఱు ఛాందసులందురు గాని యట్టి వ్యవహారము విరళము. తెనుఁగున గ్రంథములందుఁ గాని శాసనము లందుఁగాని 'యొక్క' గానరాను. దీని యర్థమేమో యిదమిత్థమని చెప్ప లేము. 'నా' యన్నను 'నాయొక్క' యన్నను నర్థమొక్కటే కావున 'యొక్క' కూడ సంబంధార్థమున నూఁతపదముగాఁ జేరుచున్న దనవచ్చును. ఇది తొలుత యకారాదియై యుండియుండదు. 'ఉండి' పదమునాదిని సకా రము చేరి 'నుండి' యని యేర్పడినట్లే 'ఒక్క' అను తొల్లింటిరూపము నాదిని యకారముచేరి 'యొక్క' అని యేర్పడియుండును. కాని, యది యజాదియను జ్ఞానము తెనుఁగువారియందు లోపించియుండును. తొలుత నిది 'ఒక్క'గా నుండినచో దానికిని తమిళ - మళయాళము లందలి 'ఒక్క' అను పదమునకును సంబంధ ముండియుండును. తమిళ - మలయాళములలో ఈ 'ఒక్క'ను షష్ఠీ ప్రత్యయముగ వాడుటగలదు. ఆ భాషలయందు 'ఒక్క' అనునది 'ఒక్క్' = ఒప్పు, తగు, అను నర్థముగల ధాతువునుండి యేర్పడిన

క్రియాజన్య భూతార్థక విశేషణము. మలయాళమున 'ఒక్క' యనఁగా ఒప్పిన, తగిన, యని యర్థము; కీనినుండి తెనుఁగున 'యొక్క' కు 'సంబంధించిన' యను నర్థభేదము గలిగియుండును. తమిళమున 'ఒక్క' కు 'కలిసి,' 'అధికముగా', 'సమానముగా' అను నర్థములు గలవు. ఇందుబట్టి యీ 'ఒక్క' అనునది సంఖ్యార్థబోధకమగు 'ఒక్క'తో సంబంధించినదా యను సందేహమును గలుగక పోదు. యొక్క వ్యుత్పత్తిని గూర్చి యిప్పటి కింతకంటె నెక్కువగ వివరింప వీలులేదు.

సప్తమీ విభక్తి

ద్రావిడభాషలలోని సప్తమీ విభక్తి ప్రత్యయముల నీ క్రింది వర్గములుగా సేర్పఱుప వచ్చును:

(1) తమిళము: ఇల్; కొరవ, లేక, యెరుకుల: ఉల్లి, బల్లి; కైకాడి: అలి, ఉళి; బుర్గండి: అళి, ఉళి; మలయాళము: ఇల్; కన్నడము: అల్లి; ప్రాచీనము: ఒళ్, ఓళ్, ఒళం; తెలుఁగు: లో, లోపల; నాయకీ: లోపుల్.

(2) మలయాళము: ఏ; గోండి: ఏ; బ్రాహూయి: ఆఎ.

(3) బుర్గండి: కో, కే.

(4) కురుఖ: నూ; మల్తో: నో; తెలుఁగు: న.

(5) కోలామి: త్; బ్రాహూయి: టీ; తుళు: దు, డ్, తు, ట్.

(6) తెలుఁగు: అందు.

పైవానిలో (1), (4), (6) వర్గములోనివి స్థలవాచకములు; అందు నూ, నో, న, లు 'లో'కు వికారములయి యుండును. రెండవ వర్గములోని 'ఎ', 'ఆఎ' లు సంస్కృతము ద్వారా ద్రావిడ భాషలయందు చేరియుండును. కో, కే, లు త్తరార్యభాషల ద్వారా చేరియుండును. ఐదవ వర్గములోని ప్రత్యయములు 'ఉళ్' అనునది 'ఉడ్' కాఁగా నందుండి యేర్పడినవని గండర్టుగారభిప్రాయపడియున్నారు. తెనుఁగున 'న' వర్ణము సప్తమీ విభక్తి ప్రత్యయముగా నాంధ్రవైయాకరణులు తెలిపియున్నారు గాని యిది సరియైనట్లు తోఁపదు. ఔపవిభక్తిక పదములవైఁజేసి. 'అక్' ప్రత్యయమే (చూ, చేతన్, ఇంటన్ మొద.), 'వనమునన్' మొదలగు వాని యందును గాన్పించుచున్నది, కావున న వర్ణకము గాక 'అన్' అనునదియే సప్తమీ విభక్తి ప్రత్యయ మనుట యొప్పును. అందుచేత సిద్ధియను భాషలయందును 'న' వర్ణకము సప్తమీ విభక్తి బోధకముగ నున్నదని చూపుటవలనఁ బ్రయోజనము లేదు.

ప్రాకృతభాషలలోని 'ఆ, ఎ, ఇ, ఎ, ఏ' లను పై రెండవ వర్గమం దలి ప్రత్యయములతోను, మి, ంమి, మ్మి, లను మొదటివర్గపు ప్రత్యయ ములతోను పోల్పవచ్చును. ఉత్తర హిందూస్థాన భాషలలో బంగాళీ; 'ఏ' ను పయి రెండవ వర్గమందలి ప్రత్యయములతోను, హైజోంగు: మి, ని, మిని; మైథిలి: మే, లను మొదటి వర్గమందలి ప్రత్యయములతోను, అస్సామీ: త్, తే, అత్, అతే, లను అయిదవ వర్గమందలి ప్రత్యయములతోను, కొం కణి:-లో; షినా:-రో,లను తెనుఁగులోని 'లో' ప్రత్యయముతోను సరిపోల్ప వచ్చును. లో, లోపల, ప్రత్యయములను తెనుఁగు వైయాకరణులు షష్ఠీ ప్రత్యయములలో జేర్చియున్నారుగాని వాస్తవముగనవి యధికరణమునవచ్చు 'అందు' ప్రత్యయమువంటి వగుటచే నవి సప్తమీ విభక్తి ప్రత్యయములే యని చెప్పవలెను.

సంబోధనప్రథమా విభక్తి

సంస్కృతమున అకారాంత పుంనపుంసక శబ్దములయు, ఇకారాంత నపుంసకలింగ శబ్దములయు, అనేక హలంత శబ్దములయుఁ బ్రాతిపదికరూప ములే సంబోధన ప్రథమైక వచనమున నిలుచుచుండును. ఉదా. రామ; ఫల, వారి;మరుత్, సంపద్, విరాట్ మొద. సంబోధన బహువచనమున నన్ని శబ్ద ములకును ప్రథమా బహువచన రూపములే యుండును. సంబోధన ప్రథ మైకవచనమున నితరశబ్దములందు కొన్ని విశేషములు కాన్పించుచున్నవి: హరే; మతి, మతే; నూలే; వాయో; నది; కర్తృ; విద్వన్; నామ మొద. ఈ సంబోధన రూపములకుఁ బూర్వ మేకబహువచన విభక్తులేక 'హే, రే, రేరే' మొదలగు నవ్యయములు నిలుచుటయుఁ గలదు.

ప్రాకృతభాషలలోను నుత్తరార్యభాషలలోను సంబోధనమునఁ గలుగు రూపము లింతకుముందు వివరింపఁబడి యున్నవి. ఇట్టి రూపములన్ని యు ద్రావిడ భాషలయందును నదేరీతిగఁ గలుగుచున్నవి. తమిళ మలయాళము లందు మాత్ర మొక విశేష మున్నది. సంబోధనమునఁ దుది యచ్చును దీర్ఘ ముచేయు వాడుక ననుసరించియే తమిళమునఁ బదములతుది 'ఎయ్' కారము 'ఆయ్' గా మాఱును. ఉదా. తంగెయ్=చెల్లెలు; తంగాయ్!=చెల్లెలా! తెనుఁగు నను నీ సంప్రదాయము క్వాచిత్కముగ నున్నది. ఉదా. పాపాయ్! అమ్మాయ్ మొదలయినవి. ఇట్టిరూపములు పాప, అమ్మ, మొదలగు పదములు 'ఎయ్' కారాంతములుగ నుండిన యవస్థనుండియుఁ దెలుఁగున నిలిచినవనియైనఁ జెప్ప వలెను; లేదా పాపా! అమ్మా!అబ్బా! అను సంబోధనరూపములతుది అత్వముపై 'య' కార మాగమముగా వచ్చినదని యైన చెప్పవచ్చును. లేదా, పాపాయి,

అమ్మాయి, అబ్బాయి, అనురూపముల తుది యిత్వము లోపించి సంబోధన రూపము లేర్పడినవని యైనఁ జెప్పవచ్చును. వ్యవహారమున 'పాపాయ్!' అని పిలుచుటయు, 'పాపాయి' అను ప్రథమైకవచన రూపము తుదియచ్చు దీర్ఘముకాఁగా 'పాపాయీ!' అని పిలుచుటయుఁ గూడఁగలదు. ఈ 'ఆయ్' అను నది మధ్యమ పురుషైక వచన సర్వనామమని కాల్డువెల్లు చెప్పినదిసరికాదేమో. తమిళమున పద్యభాషలో 'ఈక్' అను మధ్యమపురుష బహువచన సర్వనామమును సంబోధనమున 'ఎల్ల' శబ్దముతోఁజేర్చి 'ఎల్లీర్! (=*మీరందరా!) అని యుండుటచే నాతఁ డిట్లు చెప్పియుండును. తమిళమున బహువచనమున 'గళ్' ప్రత్యయమందలి యచ్చును బొడిగించుటవలనను సంబోధన మేర్పడును. ఉదా. పావిగళ్ = పాపులు; పావిగాళ్! = పాపులారా! ఇట్టి ప్రయోగము తక్కిన ద్రావిడ భాషలయందు లేదు.

మిశ్రవిభక్తి ప్రత్యయములు.

విభక్తి ప్రత్యయములను ప్రథమేతరవిభక్తి ప్రాతిపదికముగ నేర్పడిన షష్ఠీవిభక్తి రూపములపైఁజేర్చు సంప్రదాయము సంస్కృతమున 'పుత్రస్య కృతే' మొదలగువానిని బోలిన రూపములనుబట్టి ప్రాకృతమున విస్తరించి, యుత్తర హిందూస్థానీ భాషలయందును ద్రావిడభాషలయందును సంపూర్ణముగ నెలకొన్నది. ద్రావిడభాషలయందు షష్ఠీవిభక్తిరూపముమీఁదనే కాక యితర విభక్తిప్రత్యయములమీఁదను మరల విభక్తిప్రత్యయములు చేరుట గలదు. ఉదా. తమిళము: వీట్టుక్కుళ్ =ఇంటిలో; ఇడత్తిల్కు = ఎడములోకి; మలయాళము; ఇనిక్కుళ్ల = లోకి; కన్నడము: మనెయల్లింద = ఇంటి లోనుండి; తెనుఁగు: గ్రంథములందు: వనమునను౦డి; హిమగిరి నలన నుండి; జ్ఞానముంబట్టి; వనమునకులోపల, ఉరమునయందు మొదలగునవి. తెనుఁగువ్యవహారమున నిట్టిరూపములు కొన్నిలోపించినవి; కాని, యీ సంప్రదాయము మఱికొన్ని ప్రత్యయములకును వ్యాపించినది. ఉదా. కత్తితో కంటె గొడ్డలితో బాగా తెగుతుంది. అందులో కంటె ఇందులో ఎక్కువనీళ్లున్నవి, మొదలయినవి.

సిథియనుభాషలలో విశేష్యములపై సర్వనామములను సమసింపఁజేసి యట్టి సమాసములను విశేష్యములుగ వాడుటగలదు. హంగేరియను భాషనుండి యిట్టి యుదాహరణములను కాల్డువెల్లిచ్చియున్నాఁడు: ఉర్ =ప్రభువు.

ఏక.	బహు.
ఉరమ్ = నాప్రభువు	ఉరైమ్ = నాప్రభువులు.
ఉరద్ = నీ ,,	ఉరైద్ = నీ ,,
ఉర = వాని ,,	ఉరై = వాని ,,

ఏక.	బహు.
ఉరుక్క్ = మా ప్రభువు	ఉరైక్క్ = మా ప్రభువులు
ఉరతొక్ = మీ ,,	ఉరైతొక్ = మీ ,,
ఉరొక్ = వారి ,,	ఉరైక్ = వారి ,,

ఇట్లేర్పడిన సమాసములు విశేష్యములవలెనే విభక్తి ప్రత్యయములను బొందును.

ఉరమ్మక్ (ఉర్-అమ్-నక్) = నా ప్రభువునకు

ఉరుక్క్కునక్ (ఉర్-ఉన్-క్-నక్) = మా ప్రభువునకు

ఉరైమ్మనక్ (ఉర్-ఐమ్-నక్) = నా ప్రభువులకు

ఉరైక్క్కునక్ (ఉర్-ఐన్-క్-నక్) = మా ప్రభువులకు

ఇట్టి సంప్రదాయము ద్రావిడభాషలకు విరుద్ధమనియు నీ విషయమున ద్రావిడభాషలకును సిథియనుభాషలకును నెట్టి సంబంధమును లేకుండుట వింతగా నున్నదనియు కాల్డ్వెల్లు తెలిపియున్నాడు.

తెనుఁగున విభక్తులు

ప్రథమావిభక్తి.

1. డు, ము; వు, లు, అనునవి ప్రథమావిభక్తి ప్రత్యయములని సాధారణముగా చెప్పఁబడుచున్నవి. వీనిచరిత్రమును గూర్చి వేఱొకచో ముచ్చటింపఁబడినది. వీనిలో 'డు' అనునది బిందుపూర్వకముగనే యుండును. ఇది మహద్వాచక ప్రత్యయము. ఇది సాధారణముగ సంస్కృతాకారాంత పుంలింగ మహద్వాచక శబ్దములపైఁజేరుచుండును. 'యోధ, వృద్ధ, మూర్ఖ' మొదలగుచోట్ల నిచ్చేరకుండుటయుఁ గలదు. ఇది చేరునప్పుడు తత్పూర్వ మందలి యత్వముత్వముగా మాఱును. తెనుఁగుభాష ప్రాచీనావస్థయందు డుజ్ఞ్వార్థకమగు నత్వమున కుత్వము సాధారణముగ వచ్చుచుండుట లేదు. ఇకారాంత పుంలింగమహద్వాచక సంస్కృతశబ్దములపై నిదిచేరదు. అకారాంత నపుంసకలింగ మహద్వాచకశబ్దములపై నిది వైకల్పికముగఁ జేరును (మిత్రుఁడు. మిత్రము, మొద.); ఉకారాంత పుంలింగమహద్వాచక శబ్దములపైఁ గూడ నది వైకల్పికముగనే చేరును (ప్రభువు, ప్రభుఁడు మొద.) ఋకారాంత మహద్వాచక శబ్దములకొన్నిటిపై నది చేరనేచేరదు (కర్త, దాత మొద.); కొన్నిటిపై వైకల్పికముగఁ జేరును (విధాతృఁడు, విధాత మొద.) హలంతశబ్దములపై నిదిచేరు విధానము వేఱొకచోఁ జూపఁబడినది. ఆచ్చికశబ్దముల కొన్నిటిమీఁదమాత్రము డుజ్ఞ్వర్థకము చేరుచున్నది.

మువర్ణము విభక్తిప్రత్యయము కాదేమోయని తోఁచుచున్నది. అంత కుఁబూర్వము శబ్దగతమైయున్న మకారముపై నుత్వముచేరుటవలన నిది యేర్పడియుండును. దీనిపై బహువచన లువర్ణముచేరునపుడు 'ము' వర్ణము లోపించి తత్పూర్వమం దున్న అత్వమునకు దీర్ఘము కలుగుచుండును.

వువర్ణముగూడ విభక్తిప్రత్యయము కాదు. ఉత్వముపై 'వ'కార మును దానిపై తెనుఁగుసంద్రదాయము ప్రకార ముత్వమును నాగమము లుగాఁ జేరుటవలన నీ 'వు'వర్ణ మేర్పడినది. ఈ వర్ణముకూడ లోపించుటయుఁ దత్పూర్వ ఉకారము ధీర్ఘమగుటయు నచ్చటచ్చట న్యవహారమున మాత్ర ము కానవచ్చుచున్నది.

లు-వర్ణము ప్రథమాబహువచనమున వచ్చు ప్రత్యయము. ఇందలి 'ఉ'కారము మాత్రము ప్రథమావిభక్తి ద్యోతకము; లకారము తక్కిన విభక్తుల యందును నిలుచుచున్నది.

ప్రథమావిభక్తిని గూర్చిన తక్కిన విషయములు మఱియొకచోట విస్తరింపఁ బడినవి.

"ప్రాతిపదికార్థలింగపరిమాణవచనమాత్రే ప్రథమా," "సంబోధనే చ" అని పాణిని సూత్రించియున్నాఁడు. అనఁగా కేవల ప్రాతిపదికార్థముఁ గలిగియున్నప్పుడును (ఉచ్చైఃనీచైఃఁ), నియతలింగము కలిగి యున్నప్పుడును (కృష్ణఃజ్ఞానమ్, సీతా) ప్రాతిపదికార్థమని చెప్పుదురు. ఈ ప్రాతిపదికార్థము గాక లింగముకూడ భేదించునప్పుడును ప్రథమవచ్చును (తటఃతటీతటమ్); పరిమాణవాచక పదముగూడ ప్రథమావిభక్తియం దుండును. (ద్రోణోవ్రీహిఃఁ); వచనమును దెలుపుపదములును ప్రథమావిభక్తి యం దుండును (ఏకఃద్వౌబహవఃఁ); సంబోధనమును దెలుపు పదమును ప్రథమావిభక్తియం దుండును. (హేరామ !.) సంబోధ్యవాచకపదము ప్రథమయఁదుండునా యను విషయమున నభిప్రాయ భేదమున్నది. కొందఱది యవ్యయ మందురు; కొందఱు విశేషణ మందురు. పాణిని సూత్రముప్రకా రము 'ఉచ్చైఃనీచైఃఁ' మొదలగు నవ్యయములకును ప్రథమావిభక్తిత్వము కలుగుచున్నది. అట్లే తెనుఁగున 'అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు, అట్లు, ఇట్లు, ఎట్లు' మొదలగు నవ్యయములును ప్రథమావిభక్తియం దున్నవని తెలుప వలెను. తెనుఁగున లింగవివక్షకుఁ బ్రాధాన్యములేక, మహదమహదర్థము లకే యుండుటచే నిచట మహదమహత్తులనే లింగ పర్యాయములుగాఁ దీసి కొనవలసి యున్నది. పరిమాణవాచకపదము కొలువఁబడు దానిని దెలుపు పదము తరువాత వచ్చునప్పుడేను ప్రథమావిభక్తిత్వమును బొందుచున్నది; తత్పూర్వమందు చేరినచో మానార్థమున 'ఎడు' వర్ణకము చేరును. 'ఎడు'

వర్ణసహిత మానార్థకపదము ప్రథమయం దున్నదని చెప్ప వీలున్న దేమో తెలియదు. 'ఎడు' వర్ణమేకవచనపదముపైఁ జేరి విశేష్యమునకుఁ బూర్వమందును బరమందును జేరును. సోలెడు పెసలు; పెసలు సోలెడు. 'పెసలు సోల' అనియనుటయుఁ గలదు. బహువచనమం దున్న మానార్థకపదములపై 'ఎడు' వర్ణకము చేరదు. ఉదా. పెసలు రెండు సోలలు. ఇట్టియెడ మానార్థకపదము విశేష్యమునకుఁ బూర్వమందు చేరినచో షష్ఠీరూపమును బొందును: రెండు సోలల పెసలు.

పాణిని సూత్రమునే యించుమించుగ ననుసరించి చిన్నయసూరి "ప్రాతిపదిక సంబోధనోక్తార్థంబులం బ్రథమయగు"నని వ్రాసియున్నాఁడు. నియతోపస్థితికము ప్రాతిపదికమని యాతఁడు నిర్వచించెను; అనఁగా 'రామ' అను ప్రాతిపదికము నుచ్చరించునప్పుడు గలుగు నర్థస్ఫూర్తియే నియతముగా 'రాముఁడు' అని యుచ్చరించు నప్పుడును గలుగుచున్నది. కావున 'రాముఁడు' అను పదము 'రామ' అను ప్రాతిపదికము నర్థమునందే నిలిచి ప్రథమా విభక్త్యంతమును బొందుచున్నది. సంస్కృతమునందువలెఁ గాక తెనుఁగున సంబోధనమున నకారాంత పుంలింగ మహాద్వాచకపదములపై దుజ్వర్ణకము చేరుచున్నది కావున నదియుఁ ప్రథమావిభక్తియందే యున్న దనవచ్చును గాని యిచట సంబోధకమునకై చేరు 'అ, ఆర' మొదలగు ప్రత్యయములకును ప్రథమాత్వమును జెప్పవచ్చునేమో తెలియదు. క్రియచే చెప్పఁబడు వానిని (దానిని) దెలుపు పదమును ప్రథమావిభక్తి యందే యుండును. దీనికే ఉక్తార్థ మని పేరు. 'రాముఁడు రావణుని చంపెను' అనునప్పుడు 'చంపెను' అను క్రియపై 'ఎవఁడు చంపెను?' అను ప్రశ్నముఁగా 'రాముఁడు' అనునది ప్రథమావిభక్తియం దున్నదని యందుము.

ప్రథమేతర విభక్తి ప్రాతిపదికము.

i. తత్సమ పదములు.

తక్కిన ద్రావిడభాషలయందువలెఁ దెనుఁగునను పదముల షష్ఠీ విభక్తి రూపము ప్రథమేతరవిభక్తి ప్రత్యయములు చేరుటకుఁ బ్రాతిపదిక మగుచున్నది. సాధారణముగా తత్సమములం దకారాంత, ఇకారాంతములై ప్రథమా విభక్త్యేకవచనమునఁ దెనుఁగున నిలిచిన పదములే షష్ఠ్యేకవచనమునను నిలుచుచుండును. సీతతోడ, హరికంటె, దాతకు మొద. తెనుఁగున డుమంతము లయిన పదములకుఁ బ్రథమైకవచనమున వచ్చు డుజ్వర్ణము ప్రథమేతర విభక్తులందు లోపించి, దాని స్థానమున షష్ఠ్యేకవచనమున నవర్ణము

బహుళముగ నిలుచును. రామునకు, రామునతోడ; ప్రభునకు, ప్రభుతోడ, విశ్వకర్మునకు, విశ్వకర్మతోడ మొద. డుమంతశబ్దముల యీ 'న' వర్ణమునం దలి యత్వమునకు షష్ఠ్యేకవచనమున నైకల్పికముగను, తక్కిన విభక్తులందు నిత్యముగను ఇత్వము వచ్చును; అట్లు వచ్చునప్పుడు షష్ఠీ కు వర్ణముమీది యత్వమునకును నిత్వము వచ్చును. రామునికై, రామునింగూర్చి; రాముని చేత, రామునికై, రామునివలన, రామునికంటె, రామునికి, రామునియందు; ప్రభునికై, ప్రభునకు; ప్రభునికి; మొద. అజాత ప్రత్యయము చేరునప్పుడీ నివర్ణముమీది యిత్వము వైకల్పికముగ లోపించును. రామునందు మొద. మహదాద్యాచక తత్సమపదముల ప్రథమైకవచనమున నిలిచిన ము వర్ణము ప్రథమేతర విభక్తులందు లోపింపదు. ఆ ము వర్ణము మీదనే షష్ఠ్యేక వచనమున న వర్ణము బహుళముగఁ జేరుచుండును. వనమునకు, వనమున యందు, వనమునకంటె. షష్ఠ్యేకవచనమునఁ దప్పఁ దక్కిన విభక్తులం దీ 'న' వర్ణము బహుళముగ లోపించును. వనమును, వనముచేతఁ, వనముతో (—తోడ), వనముకొఱకు, వనమువలన, వనమునుంగో, వనమునుంగోపల, వనమునఁ; వీనిలో న వర్ణమునకు నిత్యలోపము;—వనమునకంటె, వనమునకంటె, వన మందు, వనమునయందు; ఇచట లోపము వైకల్పికము; 'వనమునందు' అనుచో 'న' వర్ణముమీది యత్వమునకు లోపము. వీనిలో వనమునకంటె, వనమునయందు, అను రూపములు ప్రాచీనములు.

అమహదాద్యాచక నపుంసకాంత తత్సమపదముల పు వర్ణము ప్రథమేతర విభక్తుల యేకవచనమున లోపింపదు. తిరుపుఁ, తిరుపుచేతి, తిరుపువలన, తిరుపునకు, తిరుపునందు మొద. తిరుపు, తిరుపై, తిరుచేతి, తిరువలన, తిరు నకు, తిరునందు; ఇట్లే తనుపు, తనుపై మొదలగు రూపములుండవు.

ద్రావిడభాషలయందు శేష షష్ఠ్యర్థమున 'అ' వర్ణము చేరుచుండును. ఈ 'అ' వర్ణము తెనుఁగునఁ బ్రథమేతర విభక్తుల బహువచనమున తప్పక జేరుచుండును; ఏకవచనమున తత్సమ మహదాద్యాచక పుంలింగ శబ్దములపై వచ్చు నకారముమీది అకారమిట్టిదియే. కన్నడమున 'రామన' అనునది షష్ఠ్యేకవచనరూపము. ఇందు ప్రథమైకవచనమందలి మహదాద్యాచకమగు నకారము లోపింపలేదు. (రామను + అ = రామన.) అట్లే, తెనుఁగునను 'న' వర్ణము భాషాసౌకర్యార్థముఁగాఁ దక్కిన ద్రావిడభాషలయందు వలె నిలిచియున్న మహదాద్యాచకవర్ణమే కాని యర్థరహితమగు నాగమాక్షరము కాదేమో యని తోఁచుచున్నది. ప్రథమేతర విభక్తులందు ప్రథమ యందలి మువ్వర్ణము ఉత్తర సర్వాదులందలి 'వ్యవహారిమున' లోపించును. రామునితో, రామునికి మొదలగు పలుకుబడి యచట సర్వసాధారణము.

పడువటి తెనుఁగు జిల్లాలలో నిట్టి రూపములు లేవు; అందు 'రామునితో, రామునికి' అనియే యందురు. కావున నీ పలుకుబడులు మాండలీకములు; రెండిటియందును బ్రథమైకవచన ప్రత్యయమునకు లోపము లేదు. ఈ మహద్వాచకపదముల ప్రథమేతర విభక్తులందలి 'న' కారము కొన్నాళ్లకర్థరహితము కాఁగా నది యమహద్వాచకపదములందును జేరుచుండెను కాఁబోలు. కాని, ము, వు వర్ణాంతములగు పదముల షష్ఠ్యేక వచనమున నీ 'న' వర్ణము మనకుఁ దెలిసిన తెనుఁగులో తొలి యవస్థనుండియుఁ గానవచ్చుచునే యున్నది. 'ఉరమునయందు, వనమునకంకె' మొదలగువానియందలి 'న' కారము కవి కల్పితమయినఁ గావలెను, లేదా, 'విశఖవట్టనమునవారు, తామరచెఱువునయందు' మొదలగు శాసనస్థ ప్రయోగముల ననుసరించి 'న' వర్ణము షష్ఠ్యేకవచనమునఁ బ్రాచీనకాలమున వ్యవహారమున నున్నదని యైనను జెప్పవలెను.

తెనుఁగున 'ఇ' కారము విశేష్యములనుండి విశేషణముల నేర్పఱుచు వర్ణముగా నున్నది. ఈ యికారమే యించుమించుగ విశేషణముల యర్థమును గలిగిన షష్ఠీ విభక్తియం దుపవిభక్తిగ నెలకొనియున్నది. దీనినిగూర్చి యీ క్రింద సవిస్తరముగఁ జెప్పఁబడును. ఈ యి వర్ణము ప్రోద్బలముచేఁ గావలయు కన్నడముతోఁబాటు 'రామన' మొదలగు షష్ఠ్యేకవచన రూపముల నొకప్పుడు గలిగియుండిన తెనుఁగున 'నాథని, రామని,' మొదలగు రూపములును వచ్చినవి.

ii ఆచ్చికములు.

ఆచ్చికపదము లన్నియు ప్రథమేతరవిభక్త్యేకవచనమునఁ బొందు ప్రాతిపదిక రూపముల ననుసరించి రెండువర్గములుగా నేర్పడుచున్నవి. అందు మొదటివర్గములోనివాని ప్రథమైకవచనరూపమునకుఁ బ్రథమేతర విభక్తులం దెట్టి మార్పును గలుగదు. ఇట్టివానిని గూర్చి ఇచట విచారింపనక్కఱలేదు.

ఔపవిభక్తికములు.

ఔప విభక్తికము లనఁగా నామవిభక్తి ప్రత్యయములు ప్రథమేతర విభక్తులందు పదములకుఁ జేరకపూర్వ మాపదముల ప్రాతిపదికమగు షష్ఠ్యేక వచనరూపము కలుగుటకుఁ జేర్చఁబడు 'ఇ, టి, ంటి, తి' అను వర్ణములు కలిగిన పదములు. అట్టివమునందు విశేష్యములు విశేషణములుగ వాడఁబడునప్పుడు పదముల తుది సరళవర్ణములు పరుషత్వమును ద్విత్వమునుబొందుచుండుట గలదు. విశేష్యములు విశేషణములుగ వాడఁబడునప్పుడు విశేష్యముల తుదనుండు గ, డ, ద, బ లు వరుసగ క్క, ట్ట, త్త, ప్ప లగును. ఈ సం

ప్రదాయము తెనుఁగునను గొంతవఱకుఁ గలదు. ఇదిగాక తెనుఁగున మఱి కొన్ని వర్ణము లంతమందుగల శబ్దములకును షష్ఠ్యేకవచనమునఁ గొత్తవర్ణములు చేరుటయో, పదముల తుదివర్ణములకుఁ గొత్తవర్ణము లాదేశములగుటయో కలుగును. ఇట్లు విశేష్యములను విశేషణములుగ ననఁగా షష్ఠ్యేక వచన రూపములుగ మార్చునట్టి వర్ణముల కుపవిభక్తు లని వైయాకరణులు సంజ్ఞ నేర్పాటు చేసినారు. ఈ యుపవిభక్తు లేయే పదములపైఁ జేరునో వాని కాపవిభక్తికము లనిపేరు. తక్కినవి యనౌపవిభక్తికములు.

ఇ, టి, తి వర్ణము లౌపవిభక్తికము లని చిన్నయసూరి వచించెను. కొందఱు -ంటిని గూడ వీనికిఁ జేర్తురు. "ఔపవిభక్తికవర్ణా ష్టింట్యాదయో భవంతీహ, రుల్యాదే ర్నామ్నాం స్యు స్తే హి విభక్తా సమానే చ" అని యాంధ్రశబ్ద చింతామణికారుఁడు '-ంటి' ని ఔపవిభక్తికములలోఁ జేర్చి యున్నాఁడు. "టింట్యా" దులని యీ సూత్రమున నుండుటచేత 'ప' వర్ణమును గూడ సహోబలపతి యౌపవిభక్తికముగా నెంచియున్నాఁడు. 'ప' వర్ణము షష్ఠీ సమాసమందు 'ము' వర్ణస్థానమున నిలుచునట్టిది. దానికి షష్ఠ్యర్థమున్నను నది యౌపవిభక్తిక మనిపించుకొనదు. ఔపవిభక్తిక మనఁగా విభక్తిప్రత్యయములను జేర్చుటకుఁ బూర్వము పదములపైఁ జేరు పర్ణ మని యర్థము. 'ఇంటన్' అనునట్లు 'పాపన్ (పాము)' మొదలగురూపములు సిద్ధింపవు. 'ప' వర్ణ మౌపవిభక్తికమైనయెడల 'ము' స్థానమునవచ్చు'పు' వర్ణముగూడ నట్టిదే కావలసియుండును.

-ఇ,- టి, - ంటి,- తి, వర్ణము లౌపవిభక్తికములని వ్యాకరణములం దున్నను, ఇందలి'ఇ'వర్ణమొక్కటి మాత్రమే వాస్తవముగ నౌపవిభక్తిక మని చెప్పవలసియుండును; -ట్, -ంట్, -త్, అనువానికి విభక్తిత్వముతో సంబంధము లేదు. ఆ యా పదములపై నివర్ణము చేరునప్పుడు స్వరశాస్త్రము ననుసరించి -ట్, -ంట్-త్, అనున వుచ్చారణమందు కలుగుచుండును. ఏఱు+ఇ=* ఏఱ్ఱు+ఇ* = ఏట్రు+ఇ = *ఏట్టు+ ఇ=* ఏట్టి=ఏటి; పండు + ఇ = పంట్+ఇ= పంటి; వాయి + ఇ = వాయ్ + త్ (ఈ 'త' కారము తెనుఁగు పూర్వావస్థయందు శబ్దగతమై యుండినదే; చూ. తమి. వాతిల్=ద్వారము) + ఇ = * వాయ్తి = * వాత్తి = వాతి; - ఈ రీతిగ నా యాయూపములకు నిష్పత్తిని శబ్దశాస్త్రము ప్రకారము చెప్పికొనవలెను. - ఇ వర్ణమును జేర్చుటవలనఁ గొన్ని విశేష్యములు విశేషణము లగుచున్నవి. షష్ఠీరూపముగూడ నౌపవిభక్తిక మగు విశేషణ మగుటచే నిచటను నా యివర్ణమే చేరుచున్నదని యూహింపవచ్చును.

ఈ సందర్భమున సహోబలుఁడు పడిన మతియొక పొరపాటునుగూర్చి తెలుప వలసియున్నది. "కేషాం చిదుదంతానాం నేతి విభక్తా వునో లుక్ స్యాత్" అను చింతామణి సూత్రమునకు వ్యాఖ్యానము వ్రాయుచు నతఁడు "కేషాం చిదుకారాంతానాం నేతి సప్తమీవిభక్తి పరత ఉనో లుక్ స్యాత్. ఉకారాంతా న్నవర్ణక విధాన మిత్యత్ర ఇదమేవ సూత్రం జ్ఞాపకమ్. చోటున, చోట; ఊరున, ఊర; నడుమున, నడుము; మీఁదున, మీఁద; పేరున, పేర నిత్యాది. బహుళపద మనువర్త్య క్వచిత్ పేరున, చోటున, ఇత్యాదిరూప స్యాపి సాధుత్వ మవగంతవ్యమ్. కేషాంచి దిత్యుక్తేః 'ఆ వైపున' ఇత్యాదౌ న. "ఉదంతా ష్టాంతాఃి స్థానార్థవాచకా యుక్తబోధకాఃి, కాపరేతు భవే దత్వం ల్వంతో లాంతఃి ప్రకారయుక్" ఇత్యధర్వణఃి. ఇటురమ్ము, అటువెన్ము, ఎటు వోయెదు; ఇటకు, అటకు, ఎటకు; అటులువలెఁ, అట్లువలెఁ; అటుకై, ఇత్యాది" అని వివరించియున్నాఁడు. ఈ వివరణము భ్రమజనితము. 'కేషాంచిదుదంతానామ్' అని సూత్రమునఁ దెలుపఁబడిన పదము లోప విభక్తికములని యాతఁడు పొరపడినాఁడు. అథర్వణునివివరణము సరిగానున్నది; కొన్నియుదంత శబ్దము లనఁగా స్థానార్థమునఁ గలిగిన 'అటు, ఇటు, ఎటు,అను నవని యాతని యభిప్రాయము. అవి లోపవిభక్తికములుకావు; అయినను నవి సప్తమీ విభక్తియందు అటున, ఇటున,ఎటున, అనురూపములను బొందక 'అటన్, ఇటన్, ఎటన్' అనురూపములఁ దాల్చుననియు, ప్రకారార్థమున అటు,ఇటు, ఎటు,లపై 'లు' వర్ణముచేరి,'అటులు,ఇటులు,ఎటులు' అనురూపము లను బొందుననియు నాతని యభిప్రాయము. ఇది సమంజసమేకాని ఈ వివర ణమునందును చిన్నభేదమును గుర్తింపవలసి యున్నది. 'అటు, ఇటు, ఎటు'లు దిగర్థకములు; 'అటువోయె' ననఁగా నా దిక్కున కని యర్థము. 'అటన్, ఇటన్, ఎటన్' అనునవి స్థానార్థకములు; 'అటనుండె' ననఁగా నాస్థానమున నని యర్థము. ఇట్టి యర్థభేదమున్నను శబ్ద మొక్కటియేకావున నాతని సూత్ర వివరణమున లోపము లేదు. కాని, యహోబలుని వ్యాఖ్యానము కేవల మసందర్భముగ నున్నది. ఇట్టి వ్యాఖ్యానముల ననుసరించియే యిప్పటి పండి తులు ఊరునకు, చోటునకు, ముందునకు, అందునకు, మొదలగు నస్వాభావిక రూపములను గ్రంథములం దుపయోగించుచున్నారు.

ఆంధ్రశబ్ద చింతామణియందు సహసములను గుఱించి తెలుపు ప్రక రణమున "కార్యా లోపవిభక్తిక వదంతవిధయశ్చ" అను సూత్రమునకు సహసాంతములం దాపవిభక్తికములకు వలెఁ గార్యము లగును అను నర్థము ననుసరించి ముక్కంటి, తమ్మిచూలి, మొదలగువాని తుది - ంటి, 'ఇ' మొద లగునవి యాపవిభక్తికములని కొందఱు భ్రమించుచుందురు. అవి యాపవిభ

క్తికముల 'వంటివి' గాని యౌపవిభక్తికములుగావు; అందలి తుది యివర్ణము మత్వర్థీయ తద్ధితప్రత్యయము.

ఔపవిభక్తిక శబ్దముల వివరణము.

1. (i) -ఁటు వర్ణాంతములలో 'తూఁటు' శబ్ద మౌపవిభక్తికము: తూఁటి.

(ii) -ంటు అంతమందుగల శబ్దములలో 'కుంటు, గంటు' లౌపవిభక్తికములు: కుంటికి, గంటికి.

(iii) -టు వర్ణాంత శబ్దములలో 'చోటు' అనున దౌపవిభక్తికము: చోటికి, చోటన్; 'అచ్చ (చ) టు, ఇచ్చ (చ) టు, ఎచ్చ (చ) టు' లు గూడ నౌపవిభక్తికపదములే: అచ్చటన్, అచ్చటికి మొద. ఇచ్చటన్ (భార. ఆది. IV. 26.); అచట నచట (భార. శాం. II. 91); అచటన్ (భార. అను. IV. 438); అచటి (భార. ఉ. IV. 6); అచటికి (భార. విరా. II. 91; V. 317; శల్య. II. 29); ఇచ్చ టచ్చట (భార. విరా. I. 148); ఇచ్చటచ్చోటన కెచ్చటనైన (భార. విరా. I. 254); ఇచటన్ (భార. విరా. II. 30; ఆర. V. 148); ఇచ్చటన్ (భార. ద్రో. I. 40; శాంతి. VI. 219); ఇచ్చటి (భార. శాంతి. I. 160); ఇచ్చటికి (భార. అర. VII. 23; శాంతి. III. 502); ఎచ్చటన్ (భార. విరా. II. 40; శల్య. II. 54.)— పాటు = విధము- 'ఏపాటనైనన్ (భార. విరా. I. 79); అప్పాటన్ (భార. అను. V. 107; విరా. I. 74; పారిజా. II.; పాటు = అనుభవము, పడుట, అను నర్థములం దౌపవిభక్తికము కాదు. పాటున కింతులోర్తురె (పారిజా. II.)

(iv) 'పిమ్మటన్' (భార. అర. vii. 335) అనునది సప్తమ్యేక వచన రూపమున నున్న యవ్యయము. దీనికిఁ బ్రథమైక వచనమున 'పిమ్మటు' అని కాని 'పిమ్మల్' అని కాని ప్రథమైకవచనరూప ముండవలెను. 'పిన్మాల్' అని అరవమున నున్నది.

2. (i) -డకారాంత శబ్దములలో అక్కడ, ఇక్కడ, ఎక్కడ, లు ప్రాచీనకాలమున నౌపవిభక్తికములు గాకున్నను దరువాతి కాలమున వైకల్పికముగ నౌపవిభక్తికము లగుచున్నవి. అక్కడకు, అక్కడికి మొదలయినవి. ఎక్కడిదానవు (భార. విరా. I. 90); ఎక్కడిమాట (భార. విరా. I. 281); భయము నాకు నెక్కడిది (భార. ఉ. IV. 216); మొద. 'తక్కెడ, రేగ(-వ)డ,' శబ్దములౌపవిభక్తికములు: రేగ (-వ) టినేల, తక్కెటన్. పామరజన వ్యవహారమున ననంతపురముజిల్లాలో 'ఆడ, ఈడ, ఏడ' లౌపవిభక్తికములుగ వాడఁబడుచున్నవి; ఆటికి, ఈటికి, ఏటికి.— 'అఱకడన్ (భార.

. I. 106, భార. ఉ. III. 310. అనునది 'అఱకటన్' అనియుండవలెనేమో. నికి 'అఱకల్, అఱకల' అనునవి ప్రథమైక వచనరూపములై యుండును.

(ii) -'ండి' అంతమందుగల పదములలో కొండి, రొండి, అనున రెండు విభక్తికములు: కొంటన్, రొంటన్; '-ండి' అంతమందుగల పదములు గాలుత '-ండు' అంతము లేదైయుండును. -'ఎల్లుండి' విశేష్యమైనపిమ రెండు విభక్తికపదమై 'ఎల్లుంటికి, ఎల్లుంటన్' అను రూపములు గలిగినవి.

(iii) -'డి' అంతమందుగల శబ్దములలో 'అంగడి, కావడి, గొంగడి, బీడి, అనున రెండువిభక్తికములు: అంగటి, కావటి, గొంగటి, లేటి, కొదమ లేటిన్ (భా. ద్రో. iv. 121,) 'సింగంబు లేడికెట్లు వుట్టు' (భార. కర్ణ. . 307;) అనుపాఠముతప్ప; 'లేటికి' అనియుండవలెను. 'లేడి' యిప్పుడు రెండు విభక్తికముగనుపయోగింపఁ బడుచున్నది. 'నీరాటిలేడ్పు' (కళా. II. 141) లందు 'నీరాడు' అను క్రియాజన్యవిశేషణ మూడవవిభక్తిక విశేష్యముగా నుప యోగింపఁబడినది.

(iv) -'డు' అంతమందుగల శబ్దములలో 'ఏడు, కూడు, తూడు, నాడు, నేడు' రెండువిభక్తికములు: ఏటి, (ఏంటన్, భా. అను. III 304); శాసనములు) ఏంట, ఏట్ట మొద. తూటికూర, నాటిమాట, నేటివిద్య, నేటి యెల్లింటిలోపల (భాగ. X. i. 1593); నేటి యెల్లింటిలోనన్ (భార. . 301); నేటికిఁబోయి (భార. భీ. II. 252) కూటన్, (భా. శాంతి. V. 124) కూటిలోన్ (భాగ. VII. 63); కూటన్ (భార. శాం. V. 224); ఎడు' నర్ణకమూడవ విభక్తికము: పుట్టెంటిపట్టు (S. I. I. VI. 98); అడ్యంటి లెక్క (S. I. I. V. 1180), అడ్డంటి లెక్కను (S. I. I. V. 1157); నగ యంటిలోను (S. I. I. V.); ఇంతెబంటి (శృ. హరి. V. 26); కుత్తుకబంటి, కాలిబంటి, మొలబంటి, మొదలగు వానిలోని 'బంటి' * 'నాటి'కి రూపాం తరమై యుండును; 'నాటి' * 'నాడు' నకారవిభక్తికరూప మగును. లేదా, అది 'పట్టు' అనున రెండవ విభక్తికముకాగా 'పట్టి' అను రూపమేర్పడి యం దుండి * 'పంటి' 'బంటి' అను రూపమేర్పడి యుండును.

(v) -'ండు' అంతమందుగల శబ్దములలో 'పండు, పుండు, రొండు, మండు (శిరోరోగము) తుండు, (?) అనున రెండువిభక్తికములు: 'నిమ్మ' పంటికి, పనసపంటి చందంబున (భార. స్త్రీ. I. 47) పుంటి, రొంటి -(నొప్పి), చుంటితల, గుడ్డతుంటన్ (?).

(vi)-'డు' అంతమందుగల శబ్దములలో 'అంకుడు' (అంకుటివిత్తులు), ఓడు, ఓటి, కాడు-కాటి; (భా. అను. III. 210; హరి. పూ. VIII. 101) కుంకుడు - కుంకుటికాయ; కూడు - కూటికి; కొఱడు - కొఱటి;(మంచము)

కోడు - కోటికి; చవుడు - చవిటి; చవుటఁబెట్టిన విత్తులు (భా. ఉద్యో. III. 77); చవుటనిడినవిత్తులబోలె (భా. అను. III. 181); చౌటనిడిన విత్తును బోలె (భార. అను. III. 181); జిల్లేడు - జిల్లేటి; ('జిల్లెడు - జిల్లెటి' యగునా?); జోడు- జోటి,(-డి) మూమువ్వురతోడి జోడియగుమూర్తి (భార. విరా. I. 185); తంగేడు(-ంగె)డు - తంగేడు(-ంగె)టి (భార. శాంతి. V. 391;అను IV. 164, నృషా. శత. 78); తగడు - తగటి; తవుడు, తవు (వి) టి; తాడు తాటి(సిడము) (భా. మూస. I. 25); తొగడు-తొగటి; తోడు-తోడి(-లోకం బుతోడినారు-భార. విరా. V. 201); శల్యుఁడు వానుదేవుతోడి ఈనువాఁడు (భార. ఉ. IV. 221); ఏయతోడిపాడి (భార. భీ. I. 41; ఆశ్ర. I. 76.) తఱులతోడి పొత్తు (దాశ. శత. 37); తోటిబాలురతోడ నాటలాడి (రాజగో. శత. 36). (నేటి వ్యవహారమున 'తోటికోడలు'); త్రాడు - త్రాటి; త్రాటన్ (భాగ. I. 192); బలుత్రాటన్ (భార. విరా. I. 275); మొలత్రాటన్ (హరి. ఉ. III. 16); పెయ్యదామెనత్రాటన్ (హరి. పూ. V. 243); నిరుడు - నిరటి; నేరె(-రే)ము నేరె(-రే)టి; పదడు - పదటి;పదటఁ గలిపి (హరి. ఉ. IV. 57); పాడు (పదేశము) వంకాయలపాటను (S. I. I. VI. 120); ఎవ్వరుక్ ధర్మముపాటిగారు (భాగ. II. 177) -ఇందు 'పాటి' అనునది * 'పాలు' అనుపదమునుండి యేర్పడి యుండును. పాటి = ధర్మము (హరి. పూ. V. 6) అనునది యీవిభక్తిక రూపమైనను బ్రథమయందు వాడఁబడినది. ఇది 'పాడి' కి రూపాంతరము. పాటి; పురుడు - పురుటి; పురుటికిన్ (భార. ఆర. III. 41); పుసటిల్లు (భాగ. II. 177.) పెరడు-పెరటి;. (భాగన. II. 177. ఆర. III. 241); పోడు - పోటి; బీడు-బీటి (నేల); మూఁకుడు - మూఁకుటి; మెదడు - మెదటి, వీడు, - వీటికి (ఇంద్రువీటిపై - నిర్వ. VI. 62); వీటిపట్టునకు (హరి. పూ. VI. 5); ఇంద్రువీటిపై నడచుచు నుండి (నిర్వ. VI. 62); వ్రేపల్లె వీటిపట్టునకు దొరసె (హరి. పూ. VI. 5) అను నవోప విభక్తికములు- 'రాడు' పదమునకుసప్తమీరూపమగు 'రాటన్' అను దానికి నేడు 'రాట' అను ప్రథమైకవచన రూపముకొత్తగాఁ గలిగినది. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు, లాపవిభక్తికములు. అప్పటఁగోలెను (భార. ఆది. VI. 192); అప్పటికి (భార. ఆర. III. 263; S. I. I. IV. 1323); క్రందుఁగయ్యంబు నప్పటికిన్ (నిర్వ. V. 124); అప్పటప్పటికి (భాగ. VI. 39); అప్పటికప్పటికి (భార. అను. V. 28, ఆశ్ర. I. 157; భాగ. VIII. 210); ఇప్పటిభంగిన్ (భార. విరా. I. 148); ఎప్పటియట్టుల (భార. విరా. III. 55); ఎప్పటిచందముల్ (భార. దోణ. I. 14); ఎప్పటికి(ప్రభా. II. 55)

అర (-న)ఁటి, 'అరఁడు'కు ద్వితీయవిభక్తికరూపము కావచ్చును. (భార. స్త్రీ. I. 12); అనఁటికాయ (S. I. I. VI. 932).

3. (అ) 'త్త' అంతమందుగల 'మెత్త' పదముపై 'టి' వర్ణము నేఁడు చేరుచు మెత్తటి (మన్ను) అను రూపము నొందుచున్నదిగాని యీ 'టి' వర్ణమూపవిభక్తికము కాదు: దీనిపై విభక్తి ప్రత్యయములు చేరవు. (ఆ) అంత, ఇంత, ఎంత, ల నౌపవిభక్తికములుగ నన్నయ వాడలేదు, కాని తరువాతి కాలమున నవి యూపవిభక్తికములుగఁ బ్రయోగింపఁబడినవి. వీనికిఁ బూర్వరూపములు 'అంతలు, ఇంతలు, ఎంతలు' కావుననే లకారము ళకారము కాఁగా నందుపై 'ఇ' చేరి 'టి' వర్ణమేర్పడినది: ఈయంతటకు (హరి. పూ. VIII. 133); అంతంతటకు (భార. అర. VII. 16); ఒకయింతటి పోన (భార. విరా. I. 21); ఇంతటి పనులకుఁ జాలితిమి (భార.భీ. III. 437); ఎంతటిపని (భార. అర. VI. 943; ఉ. IV. 386) ఎంతటిపెద్ద (భార. విరా. I. 31); -అంత, ఇంత, ఎంత, యనియుఁ బ్రయోగములు గలవు. అంత వాఁడెందు నెవ్వరులేరు (భార. ఉ. IV. 258); ఇంత వెట్టివాఁడనుగలను (భార. ఉ. IV. 377.)

4. (అ) 'ఆదటన్' (భార. శాంతి. I. 141.); ఇది 'ఆద'కు సప్తమీరూపమైయుండును. 'తుద' ద్వితీయవిభక్తికము: తుది.

(ఆ) ఒద్ద, వద్ద లపైఁగొంద ఔవర్ణమును జేర్చును. ఒద్దకు, ఒద్దికి; వద్దకు, వద్దికి - ఇవర్ణముతోడి రూపము లసాధువు లనితోఁచుచున్నది. 'తమతమ యొద్దిబలంబులు' (భా. విరా. V. 65) అను పాఠము తప్పకావచ్చును. ఇట్లే 'అతనియొద్ది జోదులు(భా. శాంతి. I. 141.) పుణ్యాశ్రమంబున యొద్దియేట విడిసి (భా. ఉద్యో. III. 146.)

5. (i) 'దు' వర్ణాంతములలో చేఁదు - చేతి (పొట్ల); మీఁదు - మీఁదికి, మీఁదటికి, ద్వితీయవిభక్తిక శబ్దములు. పిఱుఁదు (-ందు) పదమునకు పిఱిఁది(కి), పిఱుందన్ అను విభక్తిరూపము లున్నవి. 'పిఱిందివలన' (భార. ద్రో. III. 47.)

(ii) -'ందు' అంతమందు గలవానిలో 'క్రిందు, ముందు' లౌపవిభక్తికములు: క్రింది, క్రిందటి; ముందటి (కి):-అందు, ఇందు, ఎందు, లపై 'ల' వర్ణముచేరి షష్ఠీరూప మేర్పడును.:-ఉలతోడి రూపములు నేఁడులేవు. ఇందుల మానులు (S. I. I. IV. 994); ఇందుల స్థానపతులు (S. I. I. IV. 722) ఇందులపహిండిఘుఁట (S. I. I. IV. 1019); అందలి, యిందలి విలుకాండ్రు (భా. ఉద్యో. IV. 229). పాఠము తప్పు. అలి (=కన్న. అలి,

కోడు - కోటికి; చవుడు - చవిటి; చవుటఁబెట్టిన విత్తులు (భా. ఉద్యో. III. 77); చవుటనిడినవిత్తులబోలె (భా. అను. III. 181); చౌటనిడిన విత్తును బోలె (భార. అను. III. 181); జిల్లేడు - జిల్లేటి; ('జిల్లెడు - జిల్లెటి' యగునా?); కోడు- జోటి,(-డి) మాముప్పురతోడి జోడియగుమూర్తి (భార. విరా. I. 185); తంగేడు(-ంగె)డు - తంగేడు(-ంగె)టి (భార. శాంతి. V. 391;అను IV. 164, నృషా. శత. 78); తగడు - తగటి; తవుడు. తవు (వి) టి; తాడు తాటి(సిజము) (భా. మూస. I. 26); తోగడు-తోగటి; తోడు-తోడి(-లోకం బుతోడివారు-భార. విరా. V. 201); శల్యుఁడు వానుదేసుతోడి ఈనువాఁడు (భార. ఉ. IV. 221); దయతోడిసాడి (భార. భీ. I. 41; ఆశ్ర. I. 76.) తఱులతోడి పొత్తు (దాశ. శత. 37); తోటిబాలురతోడ నాటలాడి (రాజగో. శత. 36). (నేటి వ్యవహారమున 'తోటికోడలు'); త్రాడు - తాటి; త్రాటన్ (భాగ. I. 192); బలుత్రాటన్ (భార. విరా. I. 275); మొలత్రాటన్ (హరి. ఉ. III. 16); పెయ్యదామెనత్రాటన్ (హరి.పూ. V. 243); నిరుడు - నిటి; నేరె(-రే)డు నేరె(-రే)టి; పదడు - పదటి;పదటఁ గలిపి (హరి. ఉ. IV. 57); పాడు (పదేశము) నంకాయలపాటను (S. I. I. VI. 120); ఎవ్వనుక్ ధర్మముపాటిగాను (భాగ. II. 177) -ఇందు 'పాటి' అనునది * 'పాలు' అనుపదమునుండి యేర్పడి యుండును. పాటి = ధర్మము (హరి. పూ. V. 6) అనునది యావిభక్తిక రూపమైనను బ్రథమయందు వాడఁబడినది. ఇది 'పాడి' కి రూపాంతరము. పాటి; పురుడు - పురుటి; పురుటికిన్ (భార. ఆర. III. 41); పురుటిల్లు (భాగ. II. 177.) పెరడు-పెరటి;. (భాగవ. II. 177. ఆర. III. 241); పోడు - పోటి; బీడు-బీటి (నేల); మూఁకుడు - మూఁకుటి; మెదడు - మెదటి, వీడు, - వీటికి (ఇంద్రువీటిపై - నిర్వ. VI. 62); వీటిపట్టునకు (హరి. పూ. VI. 5); ఇంద్రువీటిపై నడచుచు నుండి (నిర్వ. VI. 62); ప్రేపల్లె వీటిపట్టునకు దొరసె (హరి. పూ. VI. 5) అను నవొప విభక్తికములు- 'రాడు' పదమునకుసప్తమీరూపమగు 'రాటన్' అను దానికి నేడు 'రాట' అను ప్రథమైకవచన రూపముక్రొత్తగాఁ గలిగినది. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు, లొపవిభక్తికములు. అప్పటఁగోలెను (భార. ఆది. VI. 192); అప్పటికి (భార. ఆర. III. 263; S. I. I. IV. 1323); క్రందుఁగయ్యంబు నప్పటికిన్ (నిర్వ. V. 124); అప్పటప్పటికి (భాగ. VI. 39); అప్పటికప్పటికి (భార. అను. V. 28, ఆశ్ర. I. 157; భాగ. VIII. 210); ఇప్పటిభంగిన్ (భార. విరా. I. 148); ఎప్పటియట్టుల (భార. విరా. III. 55); ఎప్పటిచందముల్ (భార. దో. I. 14); ఎప్పటికి(ప్రభా. II. 55)

అర (-న)ఁటి, 'అరఁడు'కు ఔపవిభక్తికరూపము కావచ్చును. (భార. స్త్రీ. I. 32); అనఁటికాయ (S. I. I. VI. 932).

3. (అ) 'త్త' అంతముఁదుగల 'మెత్త' పదముపై 'టి' వర్ణముఁజేఁడు చేరుచు మెత్తటి (మన్ను) అను రూపము నొందుచున్నదిగాని యీ 'టి' వర్ణమూపవిభక్తికము కాదు: దీనిపై విభక్తి ప్రత్యయములు చేరవు. (ఆ) అంత, ఇంత, ఎంత, ల నౌపవిభక్తికములుగ నన్నయ వాడలేదు, కాని తరువాతి కాలమున నవి యూపవిభక్తికములుగఁ బ్రయోగింపఁబడినవి. వీనికిఁ బూర్వరూపములు 'అంతలు, ఇంతలు, ఎంతలు' కావుననే లకారము టుకారము కాఁగా నందుపై 'ఇ' చేరి 'టి' వర్ణమేర్పడినది: ఈయంతటన్ (హరి. పూ. VIII. 133); అంతంతటన్ (భార. అర. VII. 16); ఒకయింతటి లోన (భార. విరా. I. 21); ఇంతటి పనులకుఁ జాలితిమి (భార.భీ. III. 437); ఎంతటిపని (భార. అర. VI. 943; ఉ. IV. 386) ఎంతటిపెద్ద (భార. విరా. I. 31); -అంత, ఇంత, ఎంత, యనియుఁ బ్రయోగములు గలవు. అంత వారెందు నెవ్వరులేరు (భార. ఉ. IV. 258); ఇంత వెఱ్ఱివానినుగలను (భార. ఉ. IV. 377.)

4. (అ) 'ఆదటన్' (భార. శాంతి. I. 141.); ఇది 'ఆద'కు సప్తమీరూపమైయుండును. 'తుద' ఔపవిభక్తికము: తుది.

(ఆ) ఒద్ద, వద్ద లపైఁగొంద తీవర్ణమును జేర్చును. ఒద్దకు, ఒద్దికి; వద్దకు, వద్దికి - ఇవర్ణముతోడి రూపము లసాధువు లనిలోఁచుచున్నది. 'తమతమ యొద్దిబలంబులు' (భా. విరా. V. 65) అను పాఠము తప్పుకావచ్చును. ఇట్లే 'అతనియొద్ది జోదులు(భా. శాంతి. I. 141.) పుణ్యాశ్రమంబున యొద్దియేట విడిసి (భా. ఉద్యో. III. 145.)

5. (i) 'దు' వర్ణాంతములలో చేఁదు - చేఁతి (పొట్లు); మీఁదు - మీఁదికి, మీఁదటికి, ఔపవిభక్తిక శబ్దములు. పిఱుఁదు (-ందు) పదమునకు పిఱిఁది(కి), పిఱుందన్ అను విభక్తిరూపము లున్నవి. 'పిఱిందివలన' (భార. ద్రో. III. 47.)

(ii) -'ందు' అంతమందు గలవానిలో 'క్రిందు, ముందు' లౌపవిభక్తికములు: క్రింది, క్రిందటి; ముందటి (కి):-అందు, ఇందు, ఎందు, లపై 'ల' వర్ణముచేరి షష్ఠీరూప మేర్పడును.:-ఉలతోడి రూపములు నేఁడులేవు. ఇందుల మానులు (S. I. I. IV. 994); ఇందుల స్థానపతులు (S. I. I. IV. 722) ఇందులపహిండిఘుంట (S. I. I. IV. 1019); అందలి, యిందలి విలుకాండ్రు (భా. ఉద్యో. IV. 229). పాఠము తప్పు. అలి (=కన్న. అలి,

అల్లి) అనునదొకప్పుడు 'అందు, ఇందు, ఎందు'లపై జేరియుండును. నేడలి తోడిరూపములు మాండలికములుగనూడ వ్యవహారమునలేవు. 'అందలి యిందలి విలుకాండ్రు' (భార. ఉ. IV. 229) అను ప్రయోగమున 'అందుల యిందుల' అని యుండవలెను. 'అందలి పరాసు' అని పాండు. IV. 49 లో నున్నది.

(iii) 'ప్రొద్దు' శబ్దమూపవిభక్తికము: ప్రొద్దుటనీడ (దేవకీనం. శత. 73) కాని, 'ప్రొద్దునకు' (భాగవ. VIII. 267, 135.)

6. 'న' వర్ణాంతములగు ఎట్టన, నల్లన, పచ్చన, మొదలగు గుణవాచక పదములపై 'ఇ' వర్ణము చేరును గాని, యది విశేషణమును గల్పించునది; ఔపవిభక్తికవర్ణము కాదు. అల్లని నవ్వు. (భార. అర. IV. 260) తళతళని (మను. V. 100); చిక్కని మల్లులు (భా. విరా. II. 20); చిక్కని మనుసులు (భార. అర. V. 333); చిక్కనిపయ్యెఁట (భాస్క. యు. 1665); నల్లనిపట్టు దుప్పటి (రాజగో. శత. 18); పలుచని చెక్కు (భాస్క. యు. 1852) పరుసనివాన (హరి. పూ. IV. పు. 175); నున్నని సెలగోల (హరి. పూ. V. 243); పెలుచని యెఱంగు (హరి. పూ. IV. 222) పలుచని చెక్కు (భాస్క. యు. 1852); చిక్కనిపయ్యెద (భాస్క. యు, 1665); ప్రన్నని (భాస్క. యు. 1205); చిక్కనినునుపులు (భా. అర. V. 333); అల్లనినవ్వు (భా. అర. IV. 260); నల్లని పట్టు దుప్పటి (రాజగో. శత. 18); మెత్తని సంభ్రమంబుతోడి (భార. అర. VII. 215); చిక్కనితావులు (కునూ. భా. II. 169).

(7) (i)-ను వర్ణాంత శబ్దములలో 'అనను, ఉత్తరేను, కెలను, కొలను' గవను, గూను, చేను, జీను, మీను, పనను, మూను, లోను, నలను,' మొద లగున వౌపవిభక్తికములు: అనని ('అనునకు' అని యుండునేమో); ఉత్తరేనిచెట్టు; గూని, చేనకు, జీనికి, పనికి, మీనకే, మూనకే, లోనికి, నలనికి;— కొలనిలోనకు (భా. అను. I. 224); కొలనికాసలి (భార. అను. III. 222); కొలనికిడాసెకు (భార. అర. VII. 397) తామరకొలనిం దల పించెకు (భార. దోగ్ధ. III. 43; కెలనికి (భా. ఉ. II. 8); కెలనకు (భార. శాం. VI. 170);- 'గవనికి (భాస్క. యు. 444) అనుటని 'గవనకు' అని యుండవలెనేమో; 'వాడిన చేనివాఁడు' (భా. శాంతి. VI 594); చేని (భాగ. V. 128); కెలనకు (భార. శాంతి. VI. 170); పదనకు (భార. ఉ. I. 293); పదనికి (భార. ఉ. III. 69); మును (విరా. V. 355.) మని (మునిమాపు. నిర్వ. IX. 84); మటుమీనకు (భాగ. I. 100); తొలుమేనకు (భాస్క. యు. 390; పాండు. IV. 56); కురు

సేనలోనన్ (భార. భీ. II. 17); మ్రానన్ (భార. విరా. I. 168). 'రేను' శబ్ద మనంతపురమున నొపవిభక్తికము: రేనిపండు;

(ii) 'న్న' అంతమందుగల 'తిన్న, నున్న, పిన్న 'లపై 'టి' వర్ణము చేరి తిన్నటి, నున్నటి, కిన్నటి, అని యగును గాని, యవి విశేషణములు; ఔప విభక్తికరూపములు గావు. అవినన్నయవాడినవి గావు. పిన్నటి నవ్వు (భా.రా. ద్రోణ. IV. 72).

నిన్న, మొన్న లపై టి వర్ణనూగముగాఁ జేరును: నిన్నటి, మొన్నటి;-

(iii) అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని, ఔపవిభక్తికములు; కాని, 'కొన్ని నడిగితి (భాగ. II. 261.)

(iv) -'న్ను' అంతమందుగల 'కన్ను, జున్ను, మన్ను, మిన్ను, మున్ను, విన్ను' లొపవిభక్తికములు: 'కంటి, జుంటి, మంటి, మింటి, మున్నిటి, వింటి.' కడకంటి చూడ్కి (భార. విరా. II. 118); కంటికెప్ప (హరి. ఉ. VII. 86); కన్గంటన్ (భాగ. VIII. 240); దర్భగంటిన్ (భార. శల్య. II. 160); మింటి క్రేవన్ (భార. భీ. III. 345); మింటికలయంతయు (భార. ద్రో. III. 152) మింటి (ప్రభా. V. 216; శకుం. II. పు. 24).

జుంటీగ (భాగ. VII. 437); కాని, కన్ననీరు (నిర్వ. V. 120); మిన్ననకు (భాగ. X. I. 253); మిన్నఁబ్రాఁకు (భాగ. III. 1011; ఎండకన్ను వానకన్నును నెఱుంగని పురంధ్రులు (భార. ఆశ్ర. I. 143.)

(8) 'నేపు' తొలుత నొపవిభక్తికము కాదు: కొండొకనేపునకు (భార. భీ. I. 50); నేపునకు (భార. అర. V. 394); ఒక్కింత నేపునకు (ప్రసన్నాన ము - భార. అశ్వ. II. 89.)—

(9) - 'మి' వర్ణాంతమగు 'ఏమి' అను నవ్యయ మొపవిభక్తికము; ఏమిటికి, ఏమిటన్. ఏమిటికతల్ (కళా. V. 51); ఏమిటియందు (భాగ.; IV. 720); ఏమిటివాఁడవై యిచ్చితి పుడమి (భార. శల్య. 11. 74); ఏమిటికి (భార. ద్రో. V. 105; IV. 88; II. 257); ఏమిటన్ (భార. ద్రో. IV.134); ఏమిటివాఁడు (భార. భీ. I. 48); మాకేమిటఁగడమ (భార. అర. V. 115), అద్దేవుని యస్తమించు టేమిటన్ (భార. అర. VII. 423); ఏమిటనైనన్ (భార. అశ్వ. II. 185); ఏమిట నెట్టులరయనలసె నమ్మెయి (భార. విరా. II. 214).

(i) 'ఏమిటి' లో 'మి' మీఁది యిత్వము లోపించి మకార మర్ధాను స్వారముకూడ నగును: ఏఁటి(కి). తృతీయా సప్తములయం దీలోపము కలు

గదు. ఇది యేఁటిమాటలు (భార. అర. IV. 250);ఇవి యేటిమాటలు (భార. ఉ. IV. 377); ఏఁటిది = ఎంతటిది ? (భార. విరా. III. 225); ఈతఁడేఁటి పతి (భార. శాం. I. 361).

కలుగనేఁటికిఁ దల్లులకడుపుచేటు (భాగ. I 14); ఏఁటికి (భార. అర. V. 385; కర్ణ. II. 72); మీరిదియేఁటి కాగడంబు సేసెదరు ? (భార. అను. V. 312);—వ్యవహారమున ఏమిటి, ఏఁటి, అనునవి ప్రథమావిభక్తియందు వాడఁబడుచున్నవి: ఆదేటి, అదియేమిటి. 'ఏమి' అనునది 'ఏమిటి'కి మూఁగ వ్యవహారమున వాడుక యందున్నది: ఏమిమాట ?

(ii) - 'ము' అంతమందుగల 'నడుము' శబ్ద మాపవిభక్తికము : నడిమికి; నడుమన్ (నిర్వ. III. 100; భాగ. I. 73); నడిమితోంట (S. I. I. IV 1021); నడిమియొప్పిదము (శకుం. పరి. II. పు. 32).

(10) - 'యి' వర్ణాంతములగు 'చేయి, డా(దా)యి, నూయి, నేయి, పీయి, ఱాయి, వాయి, అనున వౌపవిభక్తికములు: చేతి, డా(దా)తి, నూతి, పీతి, ఱాతి.— 'పయిఁటేళ' (= పయిటివేళ.) అనియనంతపురమున వ్యవహారము గలదు. 'పయి' పై నౌపవిభక్తిక 'టి' వర్ణముచేరి 'పయిటి' అనురూపమేర్పడినది.

ఉదా. చేతిబలువు (భార. ఉ. IV. 192; ద్రో. IV. 9); చేతియేడ్డ అ (భార. ద్రో. II. 41); ముంజేతన్ (భాగ. IV. 140); నూతికప్పవిధంబున (భార. ఉ. IV. 196); నేతన్=నేతితో (భార. అను. V. 273); నేతిపనటులు (హరి. పూ. VI. 22); నల్లఱాతకట్టి (S. I. I. VI. 1142); వెడఁదవాతి దొడ్డతూపు (భార. భీ. II. 49); వెడందవాతి యమ్మ (భార. భీ. III. 39); పులివాతికండ (భార. ద్రో. III. 127); కత్తివాతియమ్మ (భార. ద్రో. III. 223); వాతివాఁడితనము (భాస్క. నుం. 201); వఱువాతన్ (హరి. పూ. V. 241);—'రేయి' పై -టి, -ంటి, చేరును: రేయింటితెఱంగు (భార. సౌ. I. 228); 'రేము' సామ్యమును బట్టి, 'రాత్రి' శబ్దముమీఁదను 'టి, ంటి' చేరును : రాత్రింటి (S. I. I. VI. 1118).

(11.) (అ) విస్తరి, పందిరి, అను 'రి'వర్ణాంతశబ్దములు నేఁటి వ్యవహారమున నౌపవిభక్తికములుగ వినఁబడుచున్నవి. విస్తట్లో, పందిట్లో; పందిరి రాటలు, పందిటిరాటలు;—'విస్తటియన్నము' అని నేనెచ్చటను వినలేదు.

(ఆ) - రు వర్ణాంతములగు ఊరు (ఊరి); ఎదురు (ఎదిరి, ఎదుటి); ఎసరు (ఎసటి); ఏరు (ఏటికోల); కదురు (కదుటి); తేరు (తేరి); నగరు (నగరి), నీరు (నీరి) ప్రాచీనము; (నీటి); నుదురు (నుదుటి); నెత్తురు (నెత్తుటి); నోరు

నోరి (ప్రాచీనము); నోటి; గోరు - గోరి (ప్రాచీనము); గోటి; కోరు (కోరికి= భాగమునకు); పేరు (పేరికి); వేరు (వేరి); వేఱు (వేఱి, వేఱిటి); ఔపవిభక్తికములు.

ఉదా. ఎదురన్ (భార. ద్రో. IV. 261); కుదుటన్ (భార. విరా. V. 401); కుదుటఁగూడు వెట్టి కుడుచువారలు (భార. ఉ. II. 9); తేరికూబరము (భార. భీ. III. 197); మున్నీటిచేరువ (భార. అను. I. 181); నీరిలోను (భార. అను. I. 232); నీరున్ (భార. I. 255); నడునీటన్ (భార. ద్రో. I. 26.); నీటివ్రాలు (భార. శాం. I. 207); పాలమున్నీటిలోపల (భాగ. VIII. 176); నుదుటన్ (భార. క్రో. IV. 47; భాగ. VII. 61); పెన్నెత్తుటన్ (భార. ద్రో. II. 251); నెత్తురు వెల్లులు (భార. ద్రో. III. 103); నెత్తురుటేరు, భార. ద్రో. I. 146), నెత్రుటేరులు (భార. భీ. III. 225); నెత్తుటంజొత్తిల్లి (భార. ద్రో. II. 137); నోరువ్రేయింతుఁ జుమ్మ (భార. ద్రో. V. 365); నోరికండ (భార. ద్రో. II. 25); నోరికొలఁదుల్ వచరించెదు (భాస్క. యు. 322); తెఱనోటినరుఁడు (ఆంధ్రనా. శత. 38); మాణికమను పేరితో (S. I. I. తంత్రీపాలుండను పేరుతోడ (భార. విరా. I. 100); 700); మాపేరిటన (S. I. I. V. 874); కృతయుగంబు పేరింటియుత్తమ కాలంబు (భార. శాం. VI. 410); వారుగలరు వీరుగలరు పోరికినని చెప్పెదవు (భార. ఉ. IV. 206); తంత్రీపాలు డను పేరితోడ (భార.విరా. I.100)

'కూఁతురు' పదము షష్ఠియం దివర్ణము చేరును. కాని, తృతీయా నప్తములం దౌపవిభక్తిక పదములకుఁ గలుగు కార్యము లీపదమునకుఁ గలుగవు. కావున దీని నౌపవిభక్తికపద మనఁగూడదు.

(ఇ) నల్లేరు, గన్నేరు, పల్లేరు, పైరు, చూరు, కారు, కదురు, వెదురు లౌపవిభక్తికములగునో కావో చెప్పలేము. 'నల్లేటి, గన్నేటి' అని నేను వినలేదు. 'పల్లేటికాయ' అని యే మండలమునందయిన నందురేమో. 'చూరు' కు 'చూఁడి, చుండి' అనునవి షష్ఠ్యేకవచనరూపములై యుండవచ్చును. చూ. చూరెలుక, చూఁడెలుక, చుండెలుక. 'కదుటినూలు' అని యక్కడక్కడ నందురు. 'వెదుటి' అను రూప ముండ దనుకొందును. 'వైటిగాలి' అని వ్యవహారమునఁ గలదు.

(ఈ) 'చిన్నారి, పొన్నారి' (వరాహ. VI. 52; కాశీ. I): - ఇది 'చిన్నారు, పొన్నారు' అను క్రియాజన్య విశేషణములపై ఇ వర్ణము చేరుట వలన నేర్పడినవి.

(ఊ) '—గారు' అను పూజార్థక బహువచన ప్రత్యయ మూప విభక్తిక లక్షణములఁ గలిగియున్నది. ఓజళరాజుంగారి కొమారుండ్డు శ్రీరంగ రాజులుంగారు (S. I. I. IV. 279); తిరుపణపిళ్లంగారికి (S. I. I. IV. 282); యల్లా భక్తునింగారికి (S. I. I. IV. 702); తమ తల్లి దండ్రింగారికిన్ని (S. I. I. IV. 789); మంచెనంగారిచేత క్రయబద్ధమయిన (S. I. I. V. 137); అరియమరాజుగారి పరమాప్తుఁడు (వృషా. శత. 100);—కాని '-గారు' కుఁ దృతీయాసప్తములందు '-గారన్' అను రూపము గలుగదు.

(ఋ) 'నగరు' అను తద్భవపద మూపవిభక్తికము: నగరిశిఖరాన (S. I. I. IV. 938); మొద.

12. (i) 'ల' వర్ణాంత పదములలో ఆ (అ) వ (వు) ల (అప్వల) - ఆ (అ) వలి (అవ్వలి); ఈ (ఇ)వ (ఇన్వ)ల-ఈ(ఇ)వ (ఇవ్వ)లి; ఏవ (ఎవ్వ)ల-ఏవ (ఎవ్వ)లి; ఒడిసెల (ఒడిసెంటన్); కుచ్చెల - కుచ్చెంటన్; దా (డా)పల-దాపలి (-టి); వలపల - వలపలి (-టి); మోసల-మోసలి; నెవ్వల-నెవ్వలి; పింగల-పింగలి;ముంగల - ముంగలి అనునవి యూపవిభక్తికములు.

ఉదా. అవులన్ (భార. శాం. V. 395; అను. II. 110; అను. V. 170; స్త్రీ. II. 45); అవ్వలన్ (భాగ. I. 327); అవ్వలిచన్ను (మను. I. 3); అవ్వలిపని(భాస్క.యు.4); ఆవల (భార. అను. V. 170); ఇవులన్ (భార. II. 110; అశ్వ. I. 63); ఈవల (నిర్వ. VI. 7); దాపలికొమ్మ (భార. భీ. II. 98); దాపలిచేయి (భార. విరా. I. 211); దాపటన్ (భార. భీ. II. 42; ద్రో. III. 47; అను. II. 310); నెవ్వలిసన్ను (కుమా. భా. II. 12, 169, 179); పింగలిగాన్ (నిర్వ. VI. 146); ముంగలిగా (నిర్వ. VI. 146), ముంగలన్ (భాగ. I. 105; వృషా. శత. 86); మోసలన్ (భాస్క. బాల. 94); కోటస్థలంబులోపలి యల్లగడ్డగ్రామం (S. I. I. IV. 981); కడుపులోపలిబిడ్డ (భార. అను. I. 113); నగళుల లోపలిమాట (భార. విరా. I. 130); ఇంటిలోపలఁబోలె (నిర్వ. IV. 61); వలపలిదిక్కు (భార. విరా. I. 291); వలపటన్ (భార. విరా. IV. 249; భీ. II. 42; ద్రో. III. 47; అను. II. 310.)

(ii) 'లి' వర్ణాంతములలో 'అంగిలి, అంబలి, ఆఁకలి, కొడవలి, గొడ్డలి, తిరుగలి' అను నవోపవిభక్తికములు: అంగిటి, అంబటి, ఆఁకటి, కొడవటి, గొడ్డటన్, తిరుగటన్.

ఉదా. ఆఁకటిప్రొద్దు (భార. విరా. II. 215); కాఁగిటన్ (భాస్క. సుం. 14); చెంగటి యెలమావి (మను. III. 75); చెంగటన్ (భాగ. I.16); దోయిటన్ (భార. శాం. V. 205); నాఁగటన్ (భాస్క. బాల. 668); పిడికిటి

పోటు (భార. I. 168); పుక్కిటిబంటినీకు (హరవి. II. 27); పుక్కిటిణము (హరి. వూ. I. 4), పుడిసిటిలోనక్ (భాస్క. సుం. 13); పొదిగిటన్ (భార. శాం. III. 209); తలవాకిటి బోరుఁదలుపు (కళా. VI. 129); వాకిటికిన్ (భార. శాం. V. 320; భాస్క. కి. 135);-కాని, వాకిలిం బుచ్చుము (భార. దో్. II. 270); —'-లి' వర్ణాంతశబ్దములు తొలుత 'ల' కారాంత హలంత శబ్దములు. వానిపై నొపవిభక్తిక 'ఇ' త్వముచేరఁగా తెలుఁగునఁ బ్రథమైకవచనమున నవి నెలకొన్నవి.

(iii) 'లు' వర్ణాంత పదములలో అసలు, ఆలు, కడలు, ఒడలు, కాలు, కుండె(-ండే)లు, కేలు, చేదలు, చాలు, చూలు, చెలియలు, తాఁబే(-మే)లు, తోఁడేలు, నూలు, నొగలు, నొసలు, పగ (-వ) లు, పాలు = భాగము, ప్రోలు, మేలు, మొదలు, ఱోలు, వ్రేలు, అనున వొపవిభక్తికములు : అసలి, ఒడలి, కడలి, కాలి, కుండె (-ండే)టి; కేలి, చదలి, చాలి, చూలి, తాఁబే (-మే)టి; తోఁడేటి, నొసలి(-టి), పాలి, ప్రోలి, మేలి, మొదలి(-టి); ఱోలి (-టి); వ్రేలి—-అసలు, నొసలు, ల 'ల' వర్ణమునకు 'టా' దేశముగూడ నగును : అసటి, నొసటి; ఆలు, కోడలు, చెల్లెలు, చెలియలు, మఱఁదలు, అను వాని షష్ఠియందు ఇ వర్ణము వచ్చును. తృతీయాసప్తములం దొపవిభక్తిక పదములకుఁ గలుగు కార్యములు వీనికి రావు.

ఉదా. (1) సవతాలి ప్రజలు వ్రేందనేర్తురే (భార. భీ. I. 168; ఈగ కాలి యంతయేనియు (భార. శాం. II. 335); నలుగాలివానన్ (భార. శాం. I. 71); మోడ్పుఁగేలితోన్ (భార. అను. IV. 443); చదలికి (భార. అర. VII. 21); చెలియలికట్ట(భార. భీ. II. 217; III. 241; దో్. I. 202); చెలియలికి (భార. దో్. II. 140); మొలనూలిమణులు (భార. స్త్రీ. II. 133); పొత్తినూలిప్రువ్వు (భార. అను. V. 230); నొగలన్ (భార. భీ. III. 260); పట్టపగలింటి సూర్యునిపగిది (భార. కర్ణ. III. 18); పట్టపవలింటి సూర్యుని (భార. దో్. IV. 231); పగలింటియూహనము (భార. సౌ. I. 146); పాలి సమానము (భార. అను. V. 34); పాలివాఁడు (భార. ఆశ్ర. I. 38); పాలన్ =పాలతో (భార. అను. V. 273); పాలికిన్ = ఒద్దకు (భార. III. 19); పాలిటి (భార. I. 522); మేలిచీరలు (భార. అను. IV. 359); కాని, మేలు నకు (భార. అను. IV. 326); మొదలిరాజు (భార. కర్ణ. II. 397); మొదలి నాలవుపాలు (భార. శాం. V. 136); మొదలింటనుండియున్ (భార. విరా. II. 169); మొదలిటి (భార. విరా. I. 179); మొఱటి అనుస దర్వాచీన రూపము; మా మొదలిటివారు = మాపూర్వులు (భార. విరా. I. 179);

ఓటితో (హరి. పూ. V. 246); ఓలన్ (హరి. పూ. V. 243;) భార. విరా. V. 35); నిన్ను జుట్టనవ్వేలనుం జూపవచ్చునే (భార. ద్రో. II. 304).

(iv) 'తొల్లి' ఔపవిభక్తికాంతము: తొల్లిటి, తొంటి, (భా. భీష్మ. I. 219;) అను. V. 91.) తొంటి విధంబు (భార. విరా. I. 96; IV. 96; భీ. I. 219; అను. V. 91; తొల్లిటి (భాగ. I. 241.) 'ఎల్లికి, ఎల్లిటి(-ంటి)' అని షష్ఠీరూపము: నేటి యెల్లింటిలోపల - (భాగవ. XI. 1593); నేటి యెల్లిటిలోనన్ (భార. విరా. V. 301; నన్నయ 'నేఁట నెల్లిటన్' అనును.) కాని, 'ఎల్లి నేఁటిలోన' (నిర్వ. V. 108); 'ఎల్లిట నేఁటన్' అని నన్నయ యును. ఎల్లి ప్రొద్దున (భార. II. 57); 'ఎల్లిటి ప్రొద్దున, అని కాని, ఎల్లిట బ్రొద్దున' అని కాని యనవచ్చును. ఎల్లి యతనితో (నిర్వ. VII. 28); ఇచట 'ఎల్లి' కళీగా వాడఁబడినది; అని ద్రుత ప్రకృతికము గూడనగునా? 'వాఁడెల్లీడుండును, వాఁడెల్లీడుండును; ఎల్లిపోయెద, ఎల్లిఁబోయెద' అను వానిలో నేది నాధువు? 'ఎల్లిటఁబోయెద' నాధువే.

(v) 'ల్లు' అంతమందు గలవానిలో 'ఇల్లు, కల్లు = తాయి, పల్లు = దంతము, ముల్లు, విల్లు' లొప విభక్తికాంతములు: ఇంటి, కంటి, పంటి, మంటి, వింటి (భా. విరా. V. 106); వింటికోపునన్ (భాగవ. I. 473); నింటి కొమ్మలు (భా. ద్రోణ. IV. 222); వింటివాఁడు (భార. విరా. V. 136); కాని' విల్లు నటిముటిం ద్రుంచెన్' (భా. కర్ణ. I. 128;) పాఠముతప్పు, 'వింటిన్' అని యుండవలెను. తీవయింటికి (భా. విరా. II. 308.) ఇంటింటన్ (భాగవ. I. 265); ఇంచిలోపలఁబోలె (నిర్వ. IV. 61); పంటికొద్దిని (రాధా మా. II, పు. 18).

(12) (i) శకటరేఫాంతశబ్దములలో 'డ (ద)గ్గఱ' అనునది 'డగ్గఱు' అను ధాతువునకుఁ దుమున్నర్థకరూపము. ఇది 'ముందఱ'ను పోలియుండుటచేఁ గావలయు విశేష్యమను భ్రమను గల్పించుటచే దానిపై విభక్తి ప్రత్యయములను తెనుఁగువారు చేర్చుచు వచ్చిరి. 'ముందఱను, ముందఱికి' అనునట్లే 'దగ్గఱకు, దగ్గఱికి' అను రూపములును దెనుఁగునఁ జేరినవి. 'ముందఱ' అను దానికి 'ముందఱు' అనునది పూర్వరూపము; 'మందఱు మఱింది' (S. I. I. IV. 667); ఔపవిభక్తికము: ముందటికి, ముందటికి: ముందటన్ (భాగ. III. 169); ముందటి దెసను (భార. ద్రో. III. 47); 'పాఁతఱ' ఔపవిభక్తికమా? "పఱిగలనేరినం గొలుచు పాఁతటికిం గలదే తలంపఁగన్" అను నుత్తర హరివంశపు ప్రయోగము కలదు గాని యది పాఁతఱ' యౌపవిభక్తిత్వమును నిర్ణయింపఁజాలదు. నేటి వ్యవహా

రమున నా పద మాపవిభక్తికము కాదు. 'పడుమఱు'కుఁ బూర్వరూపము 'పడమఱు' అయి యుండవలెను. అరవమున దీని రూపము 'పడుజ్జాయిరు', దీని ప్రథమేతర విభక్తి ప్రాతిపదిక రూపము 'పడుమటి (S. I. I. V. 14); రేపుదొడంగి పడుమటిజామునకు భార. (అశ్వ. IV. 221);

(ii) - 'ఱు' వర్ణాంత శబ్దములలో 'ఏఱు (ఏటికి), మాఱు (మాటికి), కోనేఱు (కోనేటి)' అనున పాపవిభక్తికములు. సెలయేటి (భాగ. VIII. 49); మాఱు తడవ మాటికి; 'మాటి మాటికిన్ (భాగ. VI. 39 భార. ద్రో. II. 13); ముమ్మాటి జలపానము (భార. అను. III. 285); మాఱు (-వేఱు) పదనకు విశేషణ రూపము 'మాఱట'; ధర్మవేత మాఱట తనువు (భార. ఆశ్ర. iI. 77); మాఱట నోరిదానను (భార. ఉ. III. 107); మాఱట రుద్రుఁడు (భాగ. IV. 107; మాఱటమూర్తి (భాగ. X. II. 3); మాఱట చేతులు (హరి. పూ. I. 24);

(iii) - 'ట్లు' అంతమందుగల పదములలో 'అట్లు, కట్లు, కుట్లు, కొట్లు, గొట్లు, పట్లు, మట్లు, మిట్లు, వట్లు' అనునపాపవిభక్తికములు. ఇందు 'మట్లు' అనునది 'పట్లు'కు రూపాంతరము: పస్సుంబట్లు పనుమట్లు, మొదలగు మార్పుల మూలమున నిదియేర్పడినది: పస్సుంబఱితి వారి (S. I. I. V. 147); వెలుదుఱితిందూప్పున (S. I. I. V. 151; 'వెలుదుఱుతన్' అని మొదటి రూపము); అఱుతి తులసిపూసలు (భాస్క. బాల. 45); గంగకఱుత (S. I. I. IV. 662); మిఱుతన్ (భార. శాం. III. 308); కొఱతన్ (వసు. I. 8); అర (అఱి) తన్ (రాఘు. పాం.), అనునవి కొఱుతన్, అఱుతన్, అని యుండవలయును గాని వ్యవహారము ననుసరించియు, శ్లేషకొఱకును నా కవులు వాని నకార మధ్యమములుగ వ్రాసినారు. 'వట్లు': వఱుత= వఱుదన్ = వఱదన్ = *పఱదన్ లేఖక కల్పితము (భార. శాం. III. 56); 'వఱదన్' అను రూపము నుండి 'వఱద' అను ప్రథమైక వచన రూపమేర్పడినది.

(అఱుతన్, కఱుతన్, కుర్తన్, కొట్లన్, గొర్తన్, పఱుతన్, మర్తి, మిర్తి, వఱుతన్.

(13) 'ఒడలు' పదమున కాధునికరూపమగు 'ఒళ్లు'కు 'ఒంటిని, ఒంటన్, ఒంటికోసము, ఒంటినుండి, ఒంటి, ఒంటన్' అను నాపవిభక్తిక రూపములు కలిగినవి.

(14) పైఁజెప్పిన శబ్దములుగాక యమహత్తులగు సంఖ్యావాచక శబ్దములన్నియు నాపవిభక్తికములే:

ఒకఁడు—ఒకటి; రెండు—రెంటి; మూఁడు—మూఁటి; నాలుగు—నాలుగిటి(-ంటి), ఏను—ఏనిటి(-ంటి) కి;ఐదు-ఐదిటి(ంటి)కి,ఆఱు- ఆఱిటి(-ంటి) కి; ఏడు-ఏడిటి (-ంటి) కి; ఎనిమిది- ఎనిమిదిటి (-ంటి)కి; తొమ్మిది-తొమ్మిదిటి (-ంటి)కి, పది - పదిటి (-ంటి - యింటి)కి; ఇట్లే 'ఇరునది' మొదలయినవి; నూఱు-నూటికి; నూఱిటికి (ంటి) కి; వేయి - వేయిటి (-ంటి)కి; అన్ని, ఇన్ని, ఎన్ని,కొన్ని—అ (ఇ, ఎ, కొ)న్నిటి(-ంటి)కి; పెక్కు - పెక్కిటి (-ంటి)కి; మొద. కాని, 'పెక్కునఁ' (భా. ద్రోణ. II. 51) = పెక్కిటిఁ, 'తక్కు' కూడ 'పెక్కు' వంటిదే- 'తక్కటియింతి'(భా. అను. V. 287); తక్కటివి, (భా. అశ్వ. II. 29); తక్కటివారలు (భా. ఉద్యో. IV. 127); తక్కటి (భా. కర్ణ. I. 37), తక్కటివారు (భా. ఉద్యో. I. 59;విరా. V. 265); కాని, తక్కున్నదిశల్ (నిర్వ. V. 44); ఇట్లే 'తక్కుంగల' మొదలయినవి. 'పెల్లు' ఔపవిభక్తికము కానట్లు తోఁచుచున్నది.

* సంఖ్యావాచకపదము లౌపవిభక్తికములుగ న్యూనహారమున నిలకొని యుండుటచేఁ దత్సామ్యమున సంస్కృతశబ్దమగు 'అనేక' అనుదానిని గూడ నౌపవిభక్తికముగ నేఁడు తెనుఁగువారు వ్యవహరించుచు 'అనేకింటికి' అనుచున్నారు. ఈ రూపమాధునిక గ్రంథములందు కానవచ్చుచున్నది. వ్యావహారికభాషలో వ్రాయఁబడిన కొన్ని ప్రాచీనగ్రంథములందును నీ రూపము గాన్పించుచున్నది.

మహద్వాచక సర్వనామ పదములలో మొలుత నసుమహద్వాచకమయిన 'ఒకఁడు' అనునది మహద్వాచకపద మయినపిదప 'ఒకనుఁడు' అను మహద్వాచకపదము షష్ఠీరూపమగు 'ఒకరు' అనునది బహూనచన రూపముగ నిలిచినప్పుడది యౌపవిభక్తికముగ వాడుకయందు నిలిచినది: ఒకరిని, ఒకరికి, మొద. కాని, తృతీయా సప్తములందు దీనిపై 'అన్' అనిరాదు. ఇద్దఱు, ఇరువురు, అందఱు, కొందఱు మొదలగు మహద్వాచక పదముల ప్రథమేతర విభక్తులపై మొలుత 'ఇ' వర్ణముచేరుచుండుట లేదేమో. కాని, పిల్లలమఱ్ఱిపిన వీరభద్రుని కాలమునాఁటి కి 'ఇ' వర్ణ మీశబ్దములపైఁ బ్రథమేతర విభక్తులందు స్థిరపడిన దనుటకు "దనుజుఁబరిమార్చి యందఱి, కని దానవబాధఁ దీర్చి -కృతకృత్యుండై" అను శకుంతలాపరిణయ ప్రయోగ మాధారముగానున్నది. అంతకుఁ బూర్వమందును నెంతో కాలమునుండియు శిష్టన్యూనహారమున నది యుండకుండినచో గ్రంథముల కెక్కుట సంభవింపదు. ఇద్దఱకు, మువ్వురకు, అందఱకు మొదలగు రూపములతోఁబాటు 'ఇద్దఱికి, మువ్వురికి, అందఱికి' మొదలగు రూపములును గ్రంథములందు చేరినవి. అందు మొదటివి

కేవల గ్రాంథికములు; వ్యవహార భ్రష్టములు; రెండవని గ్రంథములందును శిష్ట వ్యవహారమునందును నున్నవి.

(15) సంఖ్యావాచకములు కాని తక్కిన సర్వనామములలో నుపాతీత రామహాద్వాచకములగు అది,ఇది,ఏది, అనునవి యీపవిభక్తికము: ద్వి.దానిక్, తృ.దానన్,ష.దాని, స.దానన్..-'వారు'శబ్దమువై బ్రథమేతరవిభక్తులం దిత్వము చేరును: వారికి,వారిచే మొద. ఈరూప సామ్యముచేతనే 'ఇద్దరికి, అందరికి' మొదలయిన రూపములు ప్రచారములోనికి వచ్చినవి. 'అవి, ఇవి, ఏవి' యను నమహాద్వాచక శబ్దముల మీఁదను 'టి' వర్ణము చేరి 'వాటి, వీటి, వేటి' అను రూపము లర్వాచీనకాలపు గ్రంథములందు ప్రయుక్తములై యున్నవి. ఇవి వ్యవహారమునఁ జిరకాలమునుండియుఁ గలవు, ఈ 'టి' వర్ణము ద్రావిడ సంప్రదాయము ననుసరించి వచ్చినది. అరవము: ప్ర. అవై; (తె. అవి) ద్వి. అవట్టై = అవ్వై = అవ్వై (తె. ప్రాచీనము: వానిక్; ప్రాచీనకాలమునుండియు మాండలికము, అర్వాచీనకాలమున గ్రాంథికము కూడను: వాటిని); ష. అవట్టుక్కు = అవట్రుక్కు = అవట్టుక్కు (తె. రాయలసీమ వ్యవహారము: అవిటికి, ఇవిటికి, ఎవిటికి; ఇతర మండలములందు 'వాటి'కి; ఇది అర్వాచీనకాలమున గ్రాంథికముకూడను; - వానికి అనునది ప్రాచీనరూపము*); మొద.కాని, యిందొక విశేషమున్నది; తృతీయా సప్తములందు వీనికి 'వానన్, వీనన్, వేనన్' అను రూపములుండఁగా 'వాటన్, వీటన్, వేటన్, అను రూపములు మాత్రము కలుగలేదు.

'వీటి'లో అరనున్న యుండవలయునేమో తెలియదు. అప్పకవి "వీటి లోపల నొక మూఁటిచే నడిలేని హీనపాదము ముందు గానఁబడును" అని తన ఛందోగ్రంథమునఁ (IV. 270) బ్రయోగించినాఁడు. దీనినిబట్టి యిందరసున్నయుండవలెనని తోఁచుచున్నది. అప్పుడు 'వీనిటి' అనురూపము నూహించుకొనవలసి యుండును. "వీటి సాటిని మేచి నీబోటి బోటి" (ఉషాక. III. 52) ఇచ్చట 'బోటి'లోనరసున్నయుండవలసినచో 'వీటి'లోఁ గూడ నుండవలెను.

ఔపవిభక్తిక శబ్దములకుఁ బ్రథమేతర విభక్తులందు గలుగు రూపములీక్రింద వివరింపఁబడుచున్నవి:

1. (అ) 'తూఁటి' మొదలగువాని కిత్వంబగును: తూఁటు - తూఁటి; కుంటు - కుంటి; గంటు - గంటి; చోటు - చోటి; అచ్చటు, ఇచ్చటు, ఎచ్చటు - అచ్చటి, ఇచ్చటి, ఎచ్చటి; అదను - అదని; గూను - గూని; చేను - చేని; జీను - జీని; మేను - మేని; మ్రాను - మ్రాని; లోను - లోని; వలను -

వలని; నడుము - నడిమి; ఊరు - ఊరి; తేరు - తేరి; కోరు = భాగము - కోరి; పేరు - పేరి; వేరు - వేరి; ఆ (ఈ, ఏ) వల -అ (ఈ, ఏ) వలి; కడలు - కడలి; కాలు - కాలి; చాలు - చాలి; చూలు -చూలి; పాలు = భాగము - పాలి; మేలు - మేలి; వ్రేలు - వ్రేలి. (ఆ) పేరు, వేఱు లపై 'ఇటి', 'ఇంటి' అను నవికూడఁ జేరును: పేరి, పేరిటి, పేరింటి; వేఱు, వేఱిటి, వేఱింటి.

2. -డ, -ండి, -డి, -ఁడు, -ండు- -డు, -ఱు, అను వర్ణము లంతమందు గల యాఖ్యవిభక్తిక శబ్దములకుఁ బ్రథమేతర విభక్తుల ప్రాతిపదికమున 'డ, ఱ' లకు 'ట' కార మాదేశము కాఁగా, దానిపై 'ఇ' వర్ణము చేరును; తక్కెడ - తక్కెటి; రేగ (న)డ - రేవటి; కొండి - కొంటి; కొండి - కొంటి; అంగడి - అంగటి; కానడి - కానటి; గొంగడి - గొంగటి; లేడి - లేటి; ఒకఁడు - ఒకఁటి; గూఁడు - గూఁటి; తూఁడు - తూఁటి; నాఁడు - నాటి: నేఁడు - నేఁటి, ఒండు - ఒంటి; పండు - పంటి; పుండు - పుంటి; కొండు - కొంటి; చుండు - చుంటి; (రాతి) గుండు - గుంటి?; (బోడి) గుండు - (బోడి) గుంటి (?); తుండు - తుంటి (?); అంకుడు - అంకుటి; కుంకుడు - కుంకుటి; కూడు - కూటి; కొఱడు - కొఱటి; (మంచము) కోడు - కోటి, చవుడు - చవిటి, జిల్లేడు - జిల్లేటి; తంగేడు - తంగేటి; తగడు - తగటి; తవుడు - తవిటి; తాడు - తాటి; తొగడు - తొగటి; తోడు - తోటి; (ఆధుని కము); త్రాడు - త్రాటి; బలుత్రాటకై (భా. విరా. I. 275); మొలత్రాటకై (హరి. ఉ. III. 16); దామెనత్రాటకై (హరిప్ర. V. 243); నేరేడు-నేరేటి; పాడు-పాటి వంకాయల పాటకై (S. I. I. VI. 120); పెరడు, పెరటి, బీడు - బీటి; వీడు-వీటి; ఏఱు - ఏటి; మాఱు - మాటి; కోనేఱు - కోనేటి. - 'మాఱు' పదము శకటరేఫమునకు 'ట' కారాదేశమును దానిపై నిత్వమును గలుగును: మాటి. ఒకప్పు డాశకటరేఫము మీఁద 'ఇటి, ఇంటి' అనునవి పర్యాయమునఁ జేరును; మాఱిటి (-ంటి.)

3. రు, లు, వర్ణము లంతమందుగల కొన్ని శబ్దములపై ఇ వర్ణముచేరి యొకరూపమును, ర, ల లకు టకారమాదేశమయి యొకరూపమును గాన వచ్చుచున్నది. వీనిలో 'ఇ' వర్ణముచేరిన రూపములు ప్రాచీనములును, 'ట' కారమాదేశమున రూపము లర్వాచీనములునై యుండును. లేదా, అవి మాండలిక రూపభేదములయినఁ గానచ్చును. ర, ల లకు డకారము కొన్ని మండలములందు వినఁబడుచుండుటచే నా మండలములందు 'డ'కారమునకు విశేషణత్వమునఁ బరుషోచ్చారణము గలిగి 'ట'కారముగ మాఱియుండును. రేఫముపై నిత్వము చేరునప్పుడు దానికి ద్విత్వము కలిగియైనను 'ట'కారో

చ్చారణమేర్పడి యుండును. ఉదా: ఎదురు-ఎదిరి, ఎదుటి; నీరు-నీరి, నీటి; నోరు-నోరి, నోటి; గోరు-గోరి, గోటి; నొసలు-నొసలి, నొసటి; మొదలు-మొదలి (మొదలిటి, -ంటి, మొదటి); ఱోలు-ఱోలి, ఱోటి.

4. -న్ను అంతమందుగల యూపవిభక్తికశబ్దము లితరద్రావిడభాషల యందు ణకారాంతములు. కన్ను-అర. కన్న. కణ్, కణ్ణు; మన్ను-అర.కన్న. మణ్ మొద. ఈ-'ణ్ణు' పై 'ఇ'కారము చేరునప్పుడు 'ణ్ణి' అని యేర్పడి, పరమందున్న ణకారమునకు మాత్రము పరుషోచ్చారణము గలిగి 'ట్టి' అని యేర్పడినది: కన్ను-కంటి; జున్ను - జుంటి; మిన్ను-మింటి; విన్ను-వింటి. 'వెన్ను' పదమునకు సప్తమీరూపమగు 'వెంటన్' అనునది మాత్ర మున్నది.

-ల్లు అంతమందుగల యూపవిభక్తికశబ్దములు కన్నడమున 'ళ'కారాంతములు. ఈ 'ళ'కారమునకు 'ణ'కారాదేశమును, పరమందలి ణకారమునకుఁ బరుషత్వమును గలిగి, దానిపైఁ జేరిన యిత్వముతోఁ-ంటి తోడి రూపము లేర్పడినవి. లేదా, లకారమునకు నకారాదేశమును, నకారమునకు మూర్ధన్యోచ్చారణమును గలిగియైనను నిట్టి రూపులేర్పడి యుండనచ్చును: ఇల్లు (కూయి: ఇడ్డు=ఇండు); చూ. బహు. ఇండులు), ఇంటి; ముల్లు (కన్న. ముళ్) ముంటి; కల్లు=తాయి-కంటి; పల్లు=దంతము-పంటి; పసనపంటి చందమున (భా.స్త్రీ. I. 47); పంటికొద్దిని' (రాధామా. II. పు. 18); విల్లు (కన్న. బిళ్) వింటి.

5. ప్రొద్దు, ఏమి, వేయి, రేయి, అను పదములపై వైకల్పికముగ 'టి' వర్ణ మాగమముగాఁ జేరును: ఎల్లిప్రొద్దున (భా. భీష్మ. II. 252); ప్రొద్దుటి, ఏమిటి; వేయిటి, రేయిటి.

6. చేఁదు శబ్దము తుదిదకారమునకుఁ బ్రథమేతరవిభక్తులందు పరుషత్వముకలిగి 'త'కారమగును. చేఁతి.

7. -యి వర్ణాంతములగు నోపవిభక్తికశబ్దములపై 'తి' వర్ణముచేరును; అప్పుడు యి వర్ణములోపించును: చేయి-చేతి; దా (డా)యి - దా(డా)తి; నూయి-నూతి; పీయి-పీతి; తాయి-తాతి.

8. 'ఱు' అంతమందుగల శబ్దములపై 'ఇ'వర్ణము చేరునప్పుడు దాని ద్రావిడోచ్చారణమగు 'త్రు' అనుదానియందు వర్ణవ్యత్యయము గలిగి 'ర్తు' అని యేర్పడఁగా, దానిపై 'ఇ' వర్ణముచేరి- 'ర్తి' తోడి రూపములు కలిగినవి: అఱ్ఱు-అర్తి; కఱ్ఱు-కర్తి; కుఱ్ఱు-కుర్తి; కొఱ్ఱు-కొర్తి; గొఱ్ఱు-గొర్తి; పఱ్ఱు-పర్తి; మఱ్ఱు-మర్తి; మిఱ్ఱు-మిర్తి; వఱ్ఱు-వర్తి.

9. ఔపవిభక్తికములగు 'లి' వర్ణాంత పదములందలి తుది యిత్వము ఔపవిభక్తిక ఇ వర్ణమేయైనను, నట్టిషష్ఠీరూపములు తెలుఁగునఁ బ్రథమైకవచనమున నెలకొన్నవి. కావున వాని షష్ఠియందు 'ల' కారమునకు 'ట' కారము మాత్ర మాదేశమయి, పూర్వ మౌపవిభక్తికవర్ణమయి యుండిన యిత్వ మట్లే నిలుచును: నాఁగలి-నాఁగటి; తిరుగలి-తిరుగటి మొద. 'తొల్లి' పదము కూడనిట్టిదే; దీనికి 'తొంటి, తొల్లిటి (-ంటి)' అనునవి షష్ఠీరూపములు.

10. (i) రెండు, మూఁడు, పదముల డకారమునకు టకార మాదేశమగును: రెంటి, మూఁటి;-వానిపై 'టి' వర్ణ మాగమముగానై నవచ్చును;అప్ప డాశబ్దములపై మొదట ఇవర్ణముకూడఁ జేరును: రెండిటి, మూఁడిటి.-ఈ రూపములలో టి వర్ణము పూర్ణానుస్వార పూర్వముగను నుండును: రెండింటి, మూడింటి. 'ఒకఁడు' లోని డకారమునకు టకార మాదేశమయి దానిమీఁద నివర్ణముచేరును. ఇట్లేర్పడిన 'టి' వర్ణము పూర్ణానుస్వారపూర్వముగూడ నగును: ఒకటి, ఒకంటి. (ii). నాలుగు, ఏను, ఐదు, ఆఱు, ఏడు పదములపైఁ బర్యాయమున-ఇటి,-ఇంటి అనునవి చేరును: నాలుగిటి (-ంటి), ఏనిటి (-ంటి), ఐదిటి (-ంటి), ఆఱిటి (-ంటి), ఏడిటి (-ంటి.) iii. ఎనిమిది, తొమ్మిది, పది, అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని అనువానిపై -టి,-ంటి, అనునవి చేరును: ఎనిమిదిటి (-ంటి), తొమ్మిదిటి (-ంటి), పదిటి (-ంటి), అ (ఇ, ఎ,) కొన్నిటి (-ంటి.); కాని, 'కొన్ని నడిగితి' (భాగ. II. 261.)

11. మొదలు, పగలు, పదములపై 'ఇ' వర్ణము మాత్రము చేరును: మొదలి. పగలి; మొదలి నాలవుపాలు (భా. శాంతి. V. 136); మొదలిరాజు: (భా. కర్ణ. II. 397); ఒకప్పుడు వానిపై 'ఇటి, ఇంటి,' అనునవియునుఁ జేరును. మొదలింటనుండియున్ (భా. విరా. II. 169), మొదలిటి (భా. విరా I. 179) మొదలింటి, పగలిటి (-ంటి); ఈ పదములతుది 'ల' కారమునకు 'ట' కార మాదేశము కాఁగా నారూపములపై 'ఇ' వర్ణము చేరుట యాధునికము: మొదటి, పగటి.

12. (అ) క్రిందు, మీఁదు, ముందు, జేపు, రేపు, మాపు, మునుపు, సేపు అనుపదములపై 'టి' వర్ణ మాగమముగాఁ జేరును; చేరుచో వాని యుత్వమున కత్వము వచ్చును: క్రిందటి, మీఁదటి. ముందటి, జేపటి, రేపటి, మాపటి, మునుపటి, సేపటి; 'మీఁదటికీడదియేమి పుట్టునో (భాస్కర. యు. 1730); మాపటి సీడ (దేవకీనం. శత. 73); 'సేపు' పదముతొలుత ననౌపవిభక్తికము. క్రిందు, మీఁదులపై ఇవర్ణము కూడఁ జేరును: క్రింది, మీఁది. 'మున్ను' పై 'ఇటి' మాత్రము చేరును: మున్నిటి. (నున్నటినుండి ?)

(ఆ) అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు, ల డకారమునకు టకారాదేశమును, దానిపై ఇవర్ణమును జేరును; చేరుచో 'పు' మీఁది యుత్వమున కత్వము వచ్చును: అ (ఇ, ఎ) ప్పటి.

13. అంత, ఇంత, ఎంతలపై టి వర్ణము నన్నయకాలమునఁ జేరుట లేదు. తరువాతికాలమునఁ బై కల్పికముగఁ జేరుచువచ్చెను. అ (ఇ, ఎ)ంతటి. ఈ టి-వర్ణమా శబ్దముల పూర్వావస్థయందుండిన అంతలు, ఇంతలు, ఎంతలు, ల తుది 'ల' కారమునకు 'ట' కార మాదేశముకాఁగాఁ గలిగినది. ఇట్లే, తొలుత, వెనుక, పిదప, లపై 'టి' వర్ణముచేరి 'తొలుతటి, వెనుకటి,' పిదపటి, అను రూపములు కలుగుటకు 'తొలుతల్, వెనుకల్, పిదపల్' మొదలగునవి వానికిఁ బూర్వ రూపములగుటయే కారణము: అంత వా రెందు నెవ్వరులేరు (భా. ఉద్యో. IV. 258); ఇంత వెట్టివారునుగలరు (భా. ఉద్యో. IV. 377): అంతం తటన్=అంతంతదూరమున (భా. అర. VII. 16); ఎంతటిపెద్ద (భా. విరా. I. 21); ఒక యింతటిలోన (భా. విరా. I. 21.); ఇంతటిపనులకుఁ జాలితిమి (భా. భీష్మ. III. 437); ఎంతటిపని, భా. అర. VI. 94; ఉద్యో. IV. 386); మాద్రిపిదపటిపట్టి (భా. కర్ణ. II. 378.) ఈయంతటన్ (హరి. పూ. VII. 133.)

14. అనేకములైన తెనుఁగుపదము లొకానొకప్పు డౌపవిభక్తికములై యుండెను. వానిపై ఇత్వముచేరి షష్ఠీరూపము లేర్పడుచుండెను. కాని, యీ యివర్ణము చేరిన రూపములే ప్రథమైకవచనమున స్థిరపడిన నాఁటనుండియు ననౌపవిభక్తికములు కాఁజొచ్చినవి. అట్టివానికిఁ గొన్ని యుదాహరణములు మాత్ర మిచటఁ జేర్పఁబడుచున్నది. చెనఁటి (* చెనఁడు), చెన్నటిపల్కులు (భా. కర్ణ. I. 125); తేఁటి (తేలు) (భాగవ. VIII. 31); తుంటి (*తుండు); వెంటి (*వెండు); అర (-న)ఁటి (*అరఁడు) (భార. స్త్రీ. I. 32; S I. I. VI. 932), అవిటి (అవుడు), ఇం (ఈఁ) జేటి (*ఇం (ఈఁ) జేడు), ఒకటి (ఒకఁడు), కఱటి (*కఱడు), కుంటి (కుంటు), చింగోటి (*చింగోడు), చిల్లోటి (*చిల్లోడు), చీఁకటి (*చీంకల్ చూ. చిమ్మ (చీఁకటి), (చీఁకటి) (చిమ్మంధకారము), చక్కటి (*చక్కల్) చక్కటితోడి బవరంబు (భార. సౌ. I. 24); తరిటి (*తరుడు), పాటి (పాడు), బోఁటి (పోలు), వ్రే (వే) కటి (*వ్రేఁకల్), రేగ (-వ) డి, (రేగ (వ) డ), కాఁడి (*కాఁడ), చూఁడి (చూలు), తాఁడి (తాఁడు), పాఁడి (పాలు=క్షీరము), వాఁడి (వాలు), నొప్పి (నోవు, నొవ్వు,* నొప్పు), పుప్పి (పుప్పు), అల్లరి (అల్లర), ఆలి (ఆలు), తొల్లి (తొల్), నొవ్వి (నొవ్వు), తొట్టి (తొట్టి), వెట్టి (వెఱ ?), మొదలయినవి.

15. (అ) కొన్ని యూపవిభక్తిక పదములందలి తుది ద్విత్వము లోపించును. అట్టి లోపమునొందిన రూపము లౌపవిభక్తికములు కావు: కన్ను—కంటి (కను—?); విల్లు-వింటి (విలు—?); మొదలయినవి.

(ఆ) కొన్ని యూపవిభక్తిక పదముల యాది దీర్ఘము హ్రస్వమును తుది వర్ణమునకు ద్విత్వము గలుగఁగా నేర్పడిన రూపము లౌపవిభక్తికములు కావు: గోయి-గొంతి (గొయ్యి—?), నూయి-నూతి (నుయ్యి—?), మొదలయినవి.

16. ఔపవిభక్తికముల తృతీయా సప్తమీ విభక్తులకు "అను" అను నాదేశము బహుళమని యభిప్రాయపడుచు నేటి నైయాకరణులు కొందఱు 'గోరిచేతను, గోరను; ఊరియందు, ఊరను; గొడ్డటితోన్, గొడ్డటన్' అనురీతి రెండు రూపములు నుండవచ్చునని తెలుపుచున్నారు. 'గోరిచేతను, ఊరియందు, గొడ్డటితో' మొదలగు రూపములు కృతకములు. అట్టివి గ్రాంథికములు కావు; వ్యవహారమున వినఁబడవు; వ్యవహారమున గోరుతో; ఊర్లో (=ఊరులో), ఊళ్లో; గొడ్డలితో, అనియే వినఁబడుచున్నవి.-'లో' అను ప్రత్యయము చేరునప్పుడు మాత్రము 'నోటిలో (నోట్లో) తోటిలో (తోట్లో), మొదలగు నుడికారము గలదు. ఇట్లే, చేతితో, నోటిలో మొదలగు రూపములు నున్నవి. నేటి వ్యవహారమున నీవిషయమునఁ జాల తబ్బిబ్బులు గలిగినవి. కావున, నీవిషయమును వ్యవహారము ననుసరించియే తెలిసికొనవలెను. 'నేటి యెల్లింటిలోపల (భాగ. * I. 1593); నేటి యెల్లిటిలోనన్ (భార. విరా. V. 301); నూఁటిలోన్ (భాగ. VII. 63); సాకినాటిలో (భార. అర. VII. 469); కొలసిలోనన్ (భార. అను. I. 224) ;మాణికము వేరితో (S. I. I. IV. 700); పాలమున్నేటి లోపల (భాగ. VIII. 176); తంత్రీ పాలుండను వేరితోడ (భార. విరా. I. 100.); మోమ్మునఁ గేలితోన్ (భా.అను. IV. 443).

తెనుఁగునందలి యూపవిభక్తి కానౌపవిభక్తిక విభాగ మొకమార్గమనుసరించిలేదు. ఏకనర్ణాంతములగు శబ్దములే కొన్ని యూపవిభక్తికములుగను గొన్ని యనౌపవిభక్తికములుగను నున్నవి. 'చోటు' ఔపవిభక్తికము, కాని, ఆటు, ఈటు, ఊటు, ఏటు, కేటు, చేటు, నీటు, పేటు, పోటు, బేటు, రోటు, లోటు, వాటు మున్నగునవికావు; 'అక్కఱ' తోలుత నౌపవిభక్తికము కాకపోయినను దరువాతికాలమున నైనది; కాని, దాని సామ్యమునఁ దక్కిన డపర్ణాంతపదము, లౌపవిభక్తికములు కాలేదు; కొండి-కొంటి; రొండి-రొంటి-అయినట్లు, తిండి-తింటి, బండి-బంటి మొదలగు రూపములు సిద్ధింపవు. అంగడి-అంగటి అయినట్లు అడబడి, ఆఱడి, ఉమ్మడి, ఊడి,

విడి, మొదలగునవికావు; పండు-పంటి, పుండు-పుంటి, యైనట్లు బొండు-బొంటి, బెండు-బెంటి, అనికావు; అంకుడు-అంకుటి, కుంకుడు-కుంకుటియైనట్లు గోడు-గోటి, చీడు-చీటి, బేడు-బేటి, యని కావు; కరుడు-కరుటి; కరడు-కరటి యగునేమో; క్రిందు-క్రింది, క్రిందటి, అయినట్లు కందు, విందులు మార్పులఁ బొందవు; ముందు-ముందటి యగునుగాని 'ముంది' యనికాదు; ప్రొద్దు-ప్రొద్దుటియైనట్లు, గుడ్డు-గుడ్డుటి కాదు; తిన్న-తిన్నటి; నున్న-నున్నటి యైనట్లు దున్న-దున్నటి కాదు; అన్ను, చెన్ను, తెన్ను, పన్ను, పొన్నులు కన్ను, జున్ను, మన్ను, మిన్ను, విన్ను, వెన్నులవలె నౌపవిభక్తికములు కావు; మున్న-మున్నటి యగునుగాని 'ముంటి' కాదు; చేయి-చేతి; నూయి-నూతి; తూయి-తూతి; వాయి-వాతి యైనట్లు కూయి, డాయి, ప్రాయి, వ్రాయి, అనునవి కూతి, డూతి, ప్రాతి, వ్రాతి యను రూపముల నొందవు. కాను, వీను లుచేను, మేను, మ్రాను, లోను ల వంటివికావు; తూపు, పోపులు, మాపు, తోపు, సేపులవంటివికావు. 'అదరు' 'ఎదురు' వంటిది కాదు; ఆవల, ఈవల, ఏవల, ఆతల, ఈతల, ఏతల లవలె ఊయల, కోయిల, మున్నగునవి యౌపవిభక్తికములు కావు; అంగిలి, ఆఁకలి, మున్నగువానివలె అంకిలి, ఆలి, కడలి, కూలి మున్నగువానిపై నుపవిభక్తులు చేరవు. ఒడలు, కడలులపై నిత్వముచేరునట్లు అరలు, ఇరులు, కోలు మున్నగువానిపైఁ జేరదు; ఇల్లు, కల్లు, ముల్లులవలె చెల్లు, చొల్లు, జొల్లు, పిల్లు, పుల్లు, పొల్లులు చెంటి, చొంటి, జొంటి, పింటి, పుంటి, పొంటి, అను రూపములను దాల్చవు.

ఇట్లుండఁగా నేవియౌపవిభక్తికములో, యేవి యనౌప విభక్తికములో తెలిసికొనుటకు ముఖ్యముగ వ్యవహారమును, గ్రంథములంనలి ప్రయోగములును బ్రమాణమగుచున్నవి. గ్రంథములం దొకకాలమున నౌపవిభక్తికములుగఁ గాన్పించుచున్న వింకొకకాలమున ననౌపవిభక్తికము లగుచున్నవి. తరువాతి కాలమున నౌపవిభక్తికానౌపవిభక్తిక రూపములు రెండును గాన్పించుచున్నవి. రెండును నేకకాలమున నున్నప్పుడు కించి దర్థ భేదములతో వ్యవహారమున నెలకొనుచున్నవి. కవులుమాత్రము వాని కర్థ భేదమును బాటింపక యథేచ్ఛముగ వాడుకొని యున్నారు.

ఉపవిభక్తులు విభక్తి ప్రత్యయములను జేర్చికొనుటకు శబ్దములతోఁ గలియుచున్నను, నట్టి యుపవిభక్తులు చేరిన రూపములపై నన్నివిభక్తి ప్రత్యయములును జేరి యుండనక్కఱలేదు; ముఖ్యముగ నీ యుపవిభక్తులు విశేష్యములనుండి విశేషణముల నేర్పఱుచుటకుఁ జేరినవనియు, నట్టి రూపములను గావలసినచో విభక్తి ప్రత్యయములను జేర్చికొనుటకుఁ బ్రాతిపదికములుగ నుపయోగించుకొనవచ్చుననియుఁ జెప్పవలసియున్నది.

ఔపవిభక్తికములు.

1. నన్నయభారతమున నున్న యీక్రిందిపదములు దరువాతి కాలమున నౌపవిభక్తికములుగ నిలిచినవి:

ఇ.

ఎక్కడ - (కళా. IV. 144) ఎక్కడిది (పాండు V. 107); ఎక్కడికి (శకుం. పరి. II. పు. 32) ఇక్కడికి; ఎదురు (శకుం. పరి. I. పు. 8.) ఎదిరికి; (కళా. II. 41) పోరు-(నిర్వ. III. 15, 95), పోరికి; (నిర్వ. V. 27) పోరిలో; నిర్వ. II. 11 (పోరఁ;) VII. 20; రామాభ్యు. VIII. 18; దశావ. పు. 190; (మీఁదు)-(నిర్వ. VI. 90) మీఁదక్, (నిర్వ. VI. 42, ప్రభా II. 31) మీఁదికి, (దశావ. పు. 62,) మొదలికి;-చోటు-చోటక్ (నిర్వ I. 44,47. II. 56; వరాహ. 143; పాండు. II. 4, 153, III. 100, IV. 81; III. 158(10),150. ప్రభా. I. 132; చోటికి(నిర్వV. 59, 137, VI. 59; హరి.పూ. VIII. పు. 189, శకుం. పరి. III. 48; పాండు. II. 126, V. 21, ప్రభు II. 42.) కేలు (సర్వజ్ఞా. II. 71); ముందఱి = ముందఱుఁ? (నిర్వ. II. 41, 21. నిర్వ. V. 59; IV. 38, 155, పాండు. II. 179, ముందట (హరి. పుం. VIII. 192; కళా I. 181; ప్రభా, II. 42, (పాటు-అప్పాటక్, భా. విరా. I. 74, V. 10); ఏపాటనైనక్ (భా. విరా. I. 79); నేఁడు-పాండు. IV. 61 నేఁటన పండు-(పాండు. V. 230 పంటికి;) (ఉ. రా. పు. 104) ఆఁకలి; (పాండు. III. 156) ఆఁకటక్; లేడి (పాండు. I. 126. III. 131) లేటి; (మను VI. 75; రా. పు. 72; వరాహ. III. 33.)

అప్పటంగోలె (భా. ఆది. VI. 192); అప్పటికి (భా. ఆర. III. 263; S. I. I. VI. 1323); అప్పుడు (నిర్వ. V. 124) అప్పటికిక్; (వరాహ. II. 86;) అప్పటప్పటికి (భాగ. VI. 39); అప్పటికప్పటికి (భా. అను. V. 28; ఆశ్ర. I. 157; భాగవ. VIII. 210); ఇప్పుడు—ఇప్పటిభంగిక్ (భా. విరా. I. 148); ఏఱు—(మను. V. 71, వరాహ II. 53;) పిడికిలి—(వరాహ. VII. 59);ఎప్పుడు—(ప్రభా. V. 52, II. 55;) ఎప్పటి (భా. విరా. III. 55; ద్రోణ. I. 14).

ఏమి—(హరి. పూ. IX. పు. 212;) మాకేమిటఁగడను (భార. ఆర. V. 115.)

కన్ను—(నిర్వ. VI. 80,) కంటి తెప్ప (హరి. ఉ. VII. 86.)

చన్ను—(పాండు. I. 136)

మిన్ను— (ప్రభు II. 31, 82; V. 216 శకుం. పరి. పు. 24.)

పాలు—(హరి. పూ. IV. పు. 82) పాలికి

2. అచ్చోటు, ఇచ్చోటు, ఎచ్చోటు, అనునవి * అచ్చ(చ)టు, *.ఇచ్చ (చ)టు, * ఎచ్చ(చ)టు లుగాఁగూడ మొదటినుండియుఁ గాన్పించు చున్నవి.

అచ్చటి (ప్రభా. I. 100; II. 24, 123; IV. 14, 37, 52, 67); అచ్చటికి (భార. ఆది. VI. 297); అచ్చటన్ (భార. ఆది. III. 106; ఆది VI. 30, 85); అచటికి (భార. విరా. II. 91, V. 317; శల్య. II. 29); అచటన్ (భార.అను. IV. 438), అచటనచట (భార.శాంతి. II. 91); అచటి (భార.ఆది. III. 151. ఉద్యో. IV. 6); ఇచట, ఇచటన్ (భార. విరా. II. 30. భార. ఆర. V. 148); ఇచ్చటన్ (భార.ద్రోణ. I. 40; ఆది. IV. 26, శాంతి. VI. 219); ఇచ్చటికి (భార. శాంతి. ఆర. VII. 23; III. 502); ఇచ్చటివి (భార.శాంతి. II. 160);V. 55, 136), ఎచ్చటి (పాండు. III. 24.); ఎచ్చటన్ (భార. విరా.II. 40, శల్య. II. 54); ఇచ్చటచ్చోటన కెచ్చటనైనన్ (భార. విరా. I. 254);

అచ్చటు (భార. ద్రోణ. IV. 76, మూస. I. 80);ఎచటు (భార.విరా. I. 312); ఆపుర మిచ్చటచ్చటను నాసల వచ్చితి ?

3. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు-వీని యూపవిభక్తికరూపములు అప్పటి, ఇప్పటి, ఎప్పటి, అనునవి. చూ. శకుం. పరి. III. పు. 54 అస్పటఁగోలెను. వీనిని బోలియున్న 'ఉప్పుడు' నకు 'ఉప్పటి' యను ఔపవిభక్తికరూపము వ్యవహారమున వినఁబడుచున్నది. 'చచ్చుడు' నకు ఔపవిభక్తికరూపము 'చచ్చుటి' యగునో 'చచ్చటి' యగునోనిర్ణయింపలేము. రెండురూపములును వ్యవహారమున నున్నవి. 'చప్పటి కూర' అనునప్పుడు 'చప్పటి'కి ప్రథమైకవచన రూపమేమో తెలియదు; 'చప్ప' యగునా? 'చప్పుడు' ఔపవిభక్తికముకాదు.

4. 'డు' వర్ణాంతములైన యూపవిభక్తికశబ్దములు :

'తోడు' దీనిపై మొదటినుండియు 'ఇ'త్వము మాత్రముపవిభక్తి గాఁ జేరుచున్నది. నూ మువ్వురతోడి జోడియగు మూర్తి (భార. విరా. I. 185); లోకంబుతోడివారు (భార.విరా. V. 201); శల్యుఁడు వానుదేవుతోడి యీనువాఁడు (భార. ఉద్యో. IV. 221); దయతోడిపాడి (భార. భీష్మ. I. 41, ఆశ్ర. I.76); తట్టులతోడిపొత్తు (బాశ. శత. 37);-నేటి వ్యవహారమున 'ఇ' చేరునప్పుడు 'డ'కారము పరుషమగుచున్నది. 'నీతోటి వస్తాను, తోటి కోడలు' మొద. తోటిబాలురతోడ నాటలాడి (రాజగో. శత. 36.)

'నాఁడు'—'మఱునాఁడు నాఁటికిన్' (ఆది. VII. 183); వ్యవహారమున 'నాఁటినాటికి, నానాటికి; నేఁడు—దీని యూపవిభక్తికరూపము 'నేటి' (ఉ. హరి. III. 22 లో 'నేఁడిల్లిలోన' అని యున్నది. ఎల్లినేటిలోన (నిర్వ. V. 108).

దీనికి 'నేటియెల్లిటి (ంటి) లోన,' అనికాని 'నేట నెల్లిట (ంట), అనికాని, 'నేఁడెల్లిటి (ంటి) లోన' అనికాని, 'నేఁడెల్లిఁట (ంట)' అనికాని, 'నేటయెల్లి', అనికాని, 'నేటనెల్లి లోన, నేటి యెల్లిలోన' అనికాని, యన వచ్చునో రాదో నిర్ణయింపలేము. ఇట్లే పాండు. IV. 61 'ఎల్లినేటనవచ్చు' అని యున్నది. దీనికిమాఱుగ 'ఎల్లినేఁడు వచ్చు, ఎల్లిట (ంట) నేటవచ్చు, ఎల్లిట (ంట) నేఁడువచ్చు' ఈ మొదలగు రూపములను వాడవచ్చునేమో తెలియదు. ఎల్లిప్రొద్దున(భార.భీష్మ II 252);'ఎల్లియతనితో'—(నిర్వ. VIII. 28) ఇచ్చట 'ఎల్లి' కళ. వాఁడెల్లీడుండును; వాఁడెల్లినీడనుండును; ఎల్లి వ్రొయెద ఎల్లిఁబోయెద, ఎల్లిటఁబోయెద—ఇట్టి ప్రయోగములలో నేవిసాధువులు? ఎల్లుండి యూపవిభక్తికమే; 'ఎల్లుంట' ననవచ్చును (శకు.పరి. III. పు. 56నేట ఱేపటనెల్లి యెల్లుంట.); నేటి యెల్లింటిలోనన్ (భార. విరా. V. 301); నేటి యెల్లింటిలోపల (భాగ. X. I. 1593).

పండు—గ్రంథములలో నిది ఔపవిభక్తికమే కాని వ్యవహారమున నిది యనౌపవిభక్తికమైనది. 'పండులో, పండుతో, పండుకంటె. మొద, గ్రంథములండైనను షష్ఠీవిభక్తియందు తప్ప నితర విభక్తులయందును 'పండు' శబ్ద మూపవిభక్తికముగ వాఁడబడినట్లు కాన్పింపదు.

పదడు—(వరాహ. V. 52) పదటిపాలు; (శాంతి. V.) పదటఁగలుపు; పదటఁగలిపి (హరి. ఉ. IV. 57);కాని, (పండితా. II) పదడుచేపట్టుడు పసిఁడి యైనట్లు.

మారేడు—'మారేటికిఁ బలుమా ఱేటికిఁజన' (యయా. IV); (సర్వ. మా. II. 41) మారేటి; కాని (ఉ. రా. పు. 104); మారేడుఁ బంటికై.

మూకుడు—(పాండు. IV. 173.) శ్రావమూఁకుటన్; వ్యవహారమున 'మూఁకుటిలో, మూఁకుటితో, మూఁకుటికంటె' మొద. 'మూఁకుటి' అన వచ్చునా?

రేగడ, రేగడి, అని శ. ర. 'రేగడి' ఔపవిభక్తిక రూపమగును. ప్రథమైక వచనరూపము 'రేగడు' కావచ్చునా? 'రేగటి మన్నులు' (మను. IV 20); వీడు—(ఉ. హరి. 14.); వీటన్.

క్రిందు—దీనివై కవిత్రయమువారి గ్రంథములలో 'ఇ'త్వమే యుప విభక్తిగఁ జేరుచుండెను. తరువాతి కాలమున 'క్రిందటి' యను నౌపవిభక్తిక రూపమును నేర్పడినది. కళా. II. 161, 181; కొన్నినాళ్లు క్రిందట; (ప్రభా. IV. 82.) క్రిందటి దినములు ,, (V. 53.) క్రిందటికి; ,, (179)

క్రిందటిగా. గ్రాంథికభాషలో 'క్రింది' 'క్రిందటి' శబ్దము లర్థభేదము లేకుండ వాడఁబడుచున్నవి. వ్యవహారమున 'క్రింది' స్థలవాచకము, 'క్రిందటి' కాల వాచకము.

పిఱుందు—(భార. ద్రోణ. III. 47. నిర్వ. VII. 76.)పిఱిందు; కాని. చూ. (వరాహ. VI 10.) దొడ్డతనము పిఱుఁదునఁ దాల్చెన్.

తుద (హరి. పూ. VII. పు. 181.) తుదికి.

ప్రొద్దు—(కాశీ. IV. 27. VI. 24.); ప్రొద్దునకు (భోజరా. V. 336) ఎంత ప్రొద్దుకైన; వ్యవహారమున ప్రొద్దుటికి, ప్రొద్దుటిలో, మొద.

మీఁదు—(వరాహ. I. 151; V. 126.) మీఁదటి (కళా. III. 85.) మీఁదన్; (పాండు. II. 162, 23) మీఁదటన్; (దశావ. పూ. 44; ప్రభా. II. 53; V. 63 మీఁదట, మీఁదిఁ ప్రభా. IV. 52) అటమీఁదటి. మీఁది, 'మీఁదటి' అనునవి ఏకార్థకములు; వ్యవహారమునను నట్లే.

ముందు—దశావ. పు. 264 ముం, దిరికి (యతి) కకూ_ర్తి కావచ్చు ను. వ్యవహారమున 'ముందిటికి' అని యున్నది.

అదను—మను. V. 96 అదనన్; పూర్వాంధ్రము: అదనున.

పదను—పదనన్ (భార. ఉద్యో. I. 293); పదనికి (భార. ఉద్యో. III. 69.)

మేను—తొలుమేనన్ (భాస్క. యు. 390.) లోను-లోనన్ (భార.భీష్మ. II. 17).

కెలను—(నిర్వ. V. 130) కెలనన్; (VI. 139) కెలనికిన్ (భార. ఉద్యో. II. 88.) ఉత్తరాంధ్రము: 'కెలనున' అని కూడ.

మ్రాను—మ్రానన్ (భా. విరా. I. 168).

కొలను—(నిర్వ.III. 72) కొలనన్; (భార.ద్రోణ.III. 43) కొలనిందల పించెన్; కొలనికిడాసెన్ (భార.అర. VII. 39.); కొలని (భార.అను. III. 222).

గవను—కళా. IV. 110 (ఔప); ఉత్తరాంధ్రము: గవనున.

చేను—(చెన్నబ. పు. 22.) చేనికి; (భాగ. V. 123.) చేని.

కన్ను—కన్గంటన్ = చూచి చూచి (భాగ. VIII. 240); కడకంటి చూడ్కి (భార. విరా. II. 118); ఎండకన్ను గానకన్నును నెఱుంగని (భార. ఆశ్ర. I. 143.)

మన్ను—నన్నయ: మన్ననన్ (ఆది. V. 236); 'మంటి' కేమని వాడియుండునో! కాని (వరాహ. II. 19) మంటన్; ఉ.రా. పు. 28 మంటిపై.

మిన్న—మింటికిన్ (పాండు. IV. 293); మిన్ననకు (భాగ. X. 253);మింటి కలయంతయు = మిన్న కలంతమట్టుకు (భార. ద్రోణ. III. 152); మింటిక్రేనన్ (భార. భీష్మ. III. 345); మింటి (శకుం. పరి. II. పు. 24; ప్రభా. V. 26); కాని, మిన్నుఁబ్రాకు (భాగ. III. 1011).

ముందు—ఈ రూపమును నన్నయ యాపవిభక్తికముగ వాడినట్లు కనఁబడదు. 'ముందటన్' అను ప్రయోగములు అచ్చు ప్రతులలో నున్నవి గాని యవి యన్నియు 'ముందఱన్' అనియే యుండవలెనేమో. కాని 'ముందటి' (ద. ఇం. శా. V. 65.) 'ముందిటి, ముందటి' అని కూడ వాడవచ్చునా? 'మున్నిటి' (ప్రభులిం. పు. 129; వృషా. శత. 89).

మేను—ఇది యెప్పుడును నాపవిభక్తికమే. (నిర్వ. VI. 59) మేనన్; (మను. VI. 40.) మేనన్; (కళా. IV. 162) మేనన్; (భాగ I. 100); మఱు మేనన్. ఈ 'మేను' శబ్దము నేటి వ్యవహారమునఁ జాలవఱకు లోపించినది. ఈ 'మేనఁ బ్రాణము లున్నంతవఱకు' అనుటకు వ్యవహారమున 'కంఠములో ప్రాణ మున్నంతవరకు' అని వాడుదురు.

మును—మునిమాపు (నిర్వ. IX. 84.)

లోను—ఇది యీ రూపముతోఁ బ్రయోగింపఁబడియున్నది: "దుర భివేశంబైన యాలోను నిశ్చింతుండై సతికేలు వట్టుకొని చొచ్చెన్" (భార. శాంతి. II); "దేవగణమున సురలున్ లోనుగ" (భార. శాంతి VI); 'ధర్మకోటులన్నియు లోనగు నిర్దగుణ యహింసకు'(భార. ఆను. IV); "లోని' (ద. ఇం. శా. IV. 1132, 1208). 'లో,నికి' (యతి) (మను. II. 21.)

వలను—నిర్వ. V. 23; హరి. పూ. VII. పు. 172. వలనికి; 'వలనున' అని కొన్ని యర్వాచీన ప్రయోగములు కాన్పించుచున్నవి.

చన్న—(నరాహా. III. 92); చంటిన్; (పాండు. I. 136.) చంటి.

మొన్న—దీనిని నన్నయ వాడలేదు గాని 'నిన్నటఁగోలె' (ఆది. VIII. 118) అని వాడియుండుటచే 'మొన్న' కూడ నాకాలమున నాపవిభక్తికమై యుండును. (సమీ. VII. 146.) 'మొన్నమాపు' అని యనాపవిభక్తికముగఁ బ్రయోగము. నేటి వ్యవహారమున 'నిన్న (మొన్న) ఉదయము' 'నిన్నటి (మొన్నటి) మాట (వాడు); మొదలగు చోట్ల రెండు విధములుగను వాడుక గలదు.

మాపు—శకుం. పరి. III. పు. 54 నిన్న మాపటఁగోలె (నిర్వ. VII. 23); మాపటికి (శకుం. పరి. III. 52); మాపటిదాఁక.

మాపటిలోనన్ (భాస్క.కి. 738); మాపటి (S. I. I. IV. 659)

రేపు—రామాభ్యు. VIII. 135 'రేపటఁబట్టి) కాని, రేపునన్ (హరి. పూ. V. 202.)

జేపు—(శకుం. పరి. III. పు. 56.) 'నేటజేపటనెల్లి యొల్లుంట. జేపటి (S. I. I. VI. 1022; IV. 659); జేపటనుండి (భాగ. VII. 63.)

నేపు-జేపు, జేపటి యని యున్నప్పుడు నేపు, నేపటి కూడఁ గావలసి యుండును. కాని ప్రాచీనాంధ్రమున 'నేపు'అనొపవిభక్తిక ముగనే వాడఁబడి యున్నది. ఈ మాట నన్నయ భారత భాగమునఁ గానరాదు. (నిర్వ. V. 119 నేపునన్; కళా. III. 76 ఇంచుక నేపులోన (,, II. 92; IV. 148.) నేపు నకు; ఉ. రా. I. పు. 26 నేపునకు ఉ. రా. I. పు. 16 నేపునకు (సమీ. V. 107. III.) నేపునకు; భార. భీష్మ. I. 50 అర. V. 394; అశ్వ. II. 89. నేపునకు (ప్రాస) కాని, రంగారా. III. 177 నేపటికి.

తూర్పు—తూప్పుటాను (S. I. I. V. 10.)

రాత్రి—రాత్రిటిధూప అవసరం (S. I. I. VI. 847.)

నడుము—ఇది యెల్లప్పుడును నొపవిభక్తికమే. (ఆది. VI. 43; ఆర. I. 235; ఆర. II. 190) నడుమున్; (ఆది. II. 26; IV. 208; VI. 73; VIII. 269 నడుమన; I) S. I. I. IV. 102 (నడిమితోంట;)(ఉ. హరి. I. 186) నడిమిపని; (కాశీ. I. 90; VII. 186) నడిమికి; V. 104; నడిమి వరాహ. III. 8; XII. 10; నడిమికి; పాండు. II. 222 నడుమన; II. 227 (నడుమున్; ప్రభా. I. 58, 139 నడుమున్; I. 63) నడిమి; (కళా. V. 33; భాగ. I. 73) నడుమన్; శకుం. పరి. II. పు. 32. నడిమియొప్పిదము; కాని, కొందఱు కవులు దీని నవొపవిభక్తికముగఁ గూడ వాడియున్నారు. ఉ. రా. పు. 112 నడుమునకు; కూచిమంచి తిమ్మకవి 'నడుముకు' అని ప్రయోగించి నాఁడు. (చూ. చిత్రభా. III. 56.) నడుముకు.

ఏమి—(భార. ద్రోణ. IV. 114)ఏమిటన్; (భార. ద్రోణ. II. 257; V. 105; IV. 88; సర్వ. మా. I. 28; భాగ. IV. 720) ఏమిటియందు;(భార. శల్య. II. 74 ఏమిటివాఁడవు; (భార. భీష్మ. I. 48 ఏమిటివాఁడు; కళా. V. 51) ఏమిటికతల్;భార.అర. V. 385 ఏమిటఁగడమ; (భార. అర.VII. 423 అద్దేవుని యస్తమించుటేమిటన్); (భార అశ్వ. II. 185) ఏమిటనైనన్; (భా.విరా. II. 214) ఎప్పుడయ్యెడనేమిట నెట్టు లరయవలసె నమ్మొయి నారయుము.

'ఏమిటి' అనునది 'ఏఁటి'గ మాఱినది:—అనఘు యిది యేఁటి తపము (ఆది. IV.); ఏఁటిమాట (అర. IV. 350; ఉద్యో. IV. 377; శాంతి. I. 361); ఏఁటిది (భార. విరా. III. 225); ఏఁటికి(భార. అర. V. 385; కర్ణ. II. 72; అను. V. 312 భాగ. 14.)

గ్రాంథిక సంప్రదాయము ననుసరించి 'ఏమిమాట; అదేమిటో; అదేటి; అది యేమిమాటో' అను వ్యవహార రూపముల కాధారము కనఁబడదు. కాని, వ్యవహారము తప్పించుకొనరానిది; నేటి కవు లిట్టి ప్రయోగములను దమ గ్రంథములలోఁ జేయుచున్నారు.

రేయి—(హరి. పూ. VIII. పు. 200;) రేయిటనుండి; (భార. సౌ. I. 228) రేయింటి తెఱంగు.

ఱాయి—(ఆది. VI. 114) ఱాతిమోఁదను; కాని (పాండు. V. 212) ఱాయివంటి.

వాయి—(వరాహ. II. 58) వాతి; వ్యవహారము:నోరూ వాయీ లేని వాఁడు; నా వాతబడ్డాడు.

ఒక్క తరవాయి దొరకొని = ఒక వరుసంబట్టి (హరి. పూ. VII. 81) వఱువాతన (హరి.పూ. V. 241); వాతివాఁడితనము (భాస్క. సుం. 201); నల్ల ఱాతకట్టి (S. I. I. VI. 1142); నేతిపనటులు (హరి. పూ. VI. 22); ముంజేతన (భాగ. IV. 140); చేతియేడ్డెఱ (భార. ద్రోణ. II. 41); చేతి బలువు (భార. ఉద్యో. IV. 192; ద్రోణ. IV. 9); కత్తివాతియమ్మ(భార. ద్రోణ. III. 223); పులివాతికండ (భార. ద్రోణ. III. 127); పెడందవాతి యమ్మ (భార. భీష్మ. III. 39); పెడఁదవాతి దొడ్డతూపు (భార. భీష్మ. II. 49); నూతికప్ప (భార. ఉద్యో. IV. 196); నేతన్=నేతితో (భార. అను. V. 273.)

రాత్రి—రాత్రింటి (S. I. I. VI. 1118.)

ఎదురు—దీనిపైఁ బూర్వకావ్యములం దిత్వము చేరుచుండెను. తరువాతికాలమున రేఫమునకు బ్రథమేతరవిభక్తులందు 'ట్' ఆదేశముగా వచ్చెను. (భార.ద్రోణ. IV. 261); నిర్వ. VI. 92, VII. 78; ఉ. హరి. I. 20; కాశీ. VI. 201); ఎదురన్; కాని, (కళా. III. 80) ఎదుటికడుగు వెట్టదయ్యె; (III. 109 ఎదుటికి;—వ్యవహారమున 'ఎదురెదురుగా, ఎదుటివాఁడు' మొద.) నిర్వ. VII. 78 ఎదురెదురన్, 'ఎదుటెదుటన్' అని యనవచ్చునా?

ఎసరు—ఇది యాపవిభక్తిక మనుటకు వ్యవహారమే ప్రమాణము. ఎసటి పోఁతలు; ఎసటిలో; మొద. గ్రంథములందు ప్రయోగములు మృగ్యములు.

గోరు—'గోరన్' (వరాహ. XII. 32) అని పూర్వప్రయోగములు; 'గోటన్' అని యర్వాచీన ప్రయోగములు. (రామాభ్యు. VI. 195) గోరునకు (అనౌప.)

గారు—రాజుగారి (వృషా. శత. 100); తల్లిదండ్రిగారికిన్ని (S. I. I. IV. 789); ఓబుళరాజుగారి కొమారుండ్డు (S. I. I. IV. 279); తిరుపణి పిళ్ళగారికి (S. I. I. IV. 282); భక్తునిగారికి (S. I. I. IV. 702); మంచెనగారిచేత (S. I. I. V. 137) తొగ = కలువ, ఇది శకుం. పరి. II. పు. 32 లో 'నల్లతొగటశేకు' అని యాపవిభక్తికముగాఁ బ్రయోగింపఁబడినది.

కుదురు—కుదుటఁ గూడువెట్టి కుడుచువారలు (భార. ఉద్యో. II. 93. విరా. V. 403.)

నీరు—దీనివై 'ఇ'త్వము చేరుటయే నన్నయభారత సంప్రదాయము. నీరున్ =నీటిన్ (భార.అను.I. 255); నీరిలోననుండి (ఆది. V.); నీరిలోను (భార. అను. I. 232); అర్వాచీన ప్రయోగములు: (నిర్వ. VII. 76) నున్నీటన్; (రామాభ్యు. VII. 17) కన్నీటివాన; (భాగ. VIII. 176;) పాలమున్నీటిలో పల; (భా. శాంతి.I. 207;) నీటివ్రాలు; (భార. ద్రోణ. I. 26) నడునీటన్; (భార. అను. I. 181) మున్నీటి.

తేరు—ప్రాచీనాంధ్రమున నౌపవిభక్తికము: తేరునన్, తేరునందు, మొదలగు నాధునిక ప్రయోగములు కానవచ్చుచున్నవి. తేరికూబరము (భార. భీష్మ.III. 97).

నగరు—ఈ పదమే యర్వాచీనమైనట్లు తోఁచుచున్నది. ఎట్టాప్రెగడ తొలుత దీనిని వాడినాఁడు. (హరి. పూ. IX. పు. 208) నగరన్;(మను. IV. 33; V. 54) నగరన్. ఇటీవల 'నగరున' అనియుఁ బ్రయోగములు గలవు.

నుదురు—నుదుటన్ (భాగ. VII. 61; భార. ద్రోణ. IV. 47).

నెత్తురు—నన్నయ దీని యాపవిభక్తిక రూపములను వాడలేదు. (ఉ. హరి. I. 45) నెత్తుటఁ జొత్తిల్లి;—న్యవహారమున, అనౌప.కూడ, నెత్తురు వరదలు; నెత్తురు వెల్లులు (భార. ద్రోణ. III. 103); నెత్తురుటేఱు (భార. ద్రోణ. I. 146); నెత్రుటేఱులు (భార. భీష్మ. III. 225); పెన్నెత్తుటన్ (భార. ద్రోణ. II. 251); నెత్తుటంజొత్తిల్లు (భార. ద్రోణ. II. 137.)

నోరు—దీనివైఁ బాలకాలమువఱకు నిత్వమే చేరుచుండును. (ఉ. హరి. III. 52 నోరన్; IV. 263) నోరుసారుండు; (నరాహ. I. 145) నోరిమాట నోరనేయుండంగ; (మను. IV. 98) నోరికి;నోరుబ్రేయింతు (భార. ద్రోణ. V. 365); నోరికండ (భార. ద్రోణ. II. 25; భాస్క. యు. 322) నోరికొలఁదుల్

వచరించెను; నోటికి మొదలయిన రూపములును జాలకాలమునుండియు గ్రంథములందున్నవి. తెఱనోటి నరుఁడు (ఆంధ్రనా. శత. 38).

పేరు = నామము-దీనిపై నెల్లప్పుడును నిత్వమే చేరుచున్నది. తరువాతి కాలమున 'ఇటి' కూడఁ జేరినది. (వరాహ. IX. 99; V. 70) పేరన్;—కాని, (పాండు. II. 156); పేరిటన్ (ప్రభా. I. 54); పేరిటి (భా III. 140); పేరన్; (వశావ. IX. 17) పేరిటి; (పు. 104) పేరు పేరులన్ మాణిక మను పేరితో (S. I. I. IV. 700); మాపేరిటన (S. I. I. V. 834), కృతయుగంబను పేరింటి యుత్తమకాలంబు (భార. శాంతి. VI. 410), తంత్రీపాలుండను పేరితోడ (భార. విరా. I. 100).

పోరు—ప్రాచీనాంధ్రమున నౌపవిభక్తికను; పోరికి (భార. ఉద్యో. IV. 206) అర్వాచీనగ్రంథములలో ననౌప విభక్తికముగఁ గూడఁ గాన్పించుచున్నది—వేం. పంచ. పు. 108 (పోరునకు); (సమా. V. 104) పోరున.

పడుమఱ ... పడుమటి (S. I. I. V. 147); పడుమటిజామునకు (భార. అశ్వ. IV. 221); గ్రంథములును వ్యవహారము నిట్లే.

అందఱు—(విష్ణు. పు. III. 10, 84, 104;) అందఱి (పూర్వరూపము అందఱకు).

ఇందఱు—భారతమున ననౌప విభక్తికము. (వరాహ. XI. 5) ఇందఱికి (యతి)—వ్యవహారమున నిత్వము తప్పక చేరును.

కొందఱు—(విష్ణు. పు. V. 41) కొందఱి(పూర్వరూపము: కొందఱకు).

ఏఱు—ఎల్లప్పుడు నౌప విభక్తికమే. కాని (ఉ. రా. I. పు I.) ఏ, ఱును. '(యతి ప్రసక్తానములు)—కకూకర్తి కావచ్చును; 'కోడేటిపాలాన' (S. I. I.V. 131). సెలయేటి (భాగ. VIII. 49.)

మాఱు—దీనికి 'మాఱాట' అను విశేషణము గలదు; మాఱాటచేతులు (హరి. పూ. I. 24); మాఱాటమూర్తి (భాగ. X. II. 3); అది విభక్తి రూపముగాదు.

మాఱాట రుద్రుఁడు (భాగ. IV. 107); మాఱాట తనుపు (భార. ఆశ్ర. II. 77); మాఱాట నోరిదానను (భార. ఉద్యో. III. 107); మాటి మాటికిన్ (భాగ. VI. 39); భార. ద్రోణ. II. 13); నునూఱాటి జలపానము (భార. అను. II. 285).

కొందఱు—(వరాహ. XI. 130) కొందఱి—చూ. ఇందఱు.

ముందఱు—'ముందఱు మఱింది' (S. I. I. IV. 667) = ముందటి.

ముందఱ (-ఱు?)—(కాశీ. IV. 288; వరాహ. III. 23) ముందఱికి (యతి), (ప్రభా. II. 29) ముందఱి; (పాండు. IV. 224.)ముందఱికి (యతి.); (భాగ. II. 179 III. 169)ముందట;నుందటి దెసను. (భార.ద్రోణ.III. 47).

'ఇఱి కాఁగిటన్'—(నిర్వ. V. 132) 'ఇఱు' అను రూపముగలదా? 'ఇఱియు' లో 'యు' లోపించినదా?

అట్టు—దీనికి సప్తమియందు 'అరతన్' అని రాఘవపాండవీయములో రూపమున్నది. శ్లేషకు కక్కూర్తి.

ఇట్లే నసుచరిత్రము (I) న 'కొఱతంబడున్' అని 'కొట్టు' కు సప్తమి యందు శ్లేష కక్కూర్తి; 'అఱుతి తులసిపూసలు'(భాస్క. బాల. 75); 'పన్నుం బఱితి' (S. I. I. V. 147); వెలుదుఱితిన్ ('వెలుదుఱుతన్' అనుటకు—S. I. I. V. 151); ఱంగకఱుత (S. I. I. IV. 662); పట్టు—పఱుదన్ (-'తన్'కాదు—భార.శాంతి. III. 56); మిఱుతన్ (భార.శాంతి. III. 307.)

వెనుకల (వరాహ. VI. 31) వెనుకటి; ప్రభులిం. పు. 145. వెనుకటి కన్న.

అవుల—ఔప విభక్తికముగాదు; అవులన్ (భార. శాంతి. V. 395, II. 45.)

ఆవల—(నిర్వ. V. 4.) ఆవలి మోము చేసికొని; అవ్వలన్ (భాగ I.)

అవ్వల—(భాస్క. యు. 4.) అవ్వలిపని; అవ్వలన్ (భాగ. I. 327); నెవ్వలిసన్న (కుమా. భా. II. 12, 169, 179);

కడపల—(మను. IV. 115) కడపలన్; వ్యవహారమునను గొన్ని గ్రంథములందును కడపటన్ (ఉ. రా. పు. 60).

దాపల—దాపట (భార. భీష్మ. II. 42; అను. II. 310 ద్రోణ. III. 471); దాపలిచేయి (భార. విరా.I. 211); చాపలికొమ్మ (భా.భీష్మ. II. 98);

మునుపల—(వరాహ. IX. 3) మునుపట; (కళా. V 11, ప్రభా. I. 67) మునుపటి.

'మోసల'—ఔపవిభక్తికము కాదు. మోసలన్ (భాస్క. బాల. 94);

లోపల—(నిర్వ. VI. 35) లోపలి కొలువున; (భాగ. X. రుక్మి.)లోపలి సౌధంబు; కోటస్థలంబులోపలి యల్లకఱడ్డగ్రామం (S. I. I. IV. 981);కడుపు లోపలిబిడ్డ (భార. అను. I. 113); నగళులలోపలి (విరా. I. 139;) హరవి. III. 7) లోపటి; (ప్రభులిం. పు. 114) లోప, లికి (యతి, ప్రాస.)

వలపల—(ఉ. రా. పు. 168) వలపటనుండి; వలపట (భార. ద్రోణ. III. 47; విరా. IV. 249; భీష్మ. II. 42 అను. II. 310) వలపలిదిక్కు (భార. విరా. I. 291).

ముంగల—(భాగ. 105, వృషా. శత. 96.) ముంగలన్.

వెలుపల—(వరాహ. XI. 7.) వెలుపటి కొలువు; (పాండు. III. 150) వెలుపటికి.

మఱుసు—మఱుసునాఁడు (వేం. పంచ. పు. 106); 'మఱుసల్'కు 'మఱుసటి' యని షష్ఠీరూపము.

లివర్ణాంతములు:-ఆఁకలి (వరాహ. VII. 199); ఆఁకటిప్రొద్దు (భా. విరా. II. 215); అఁకంటన్. (XII. 24) కొడవంటన్; (II. 45) కొడవంటి; (కళా. III. 100) కవుంగిట; (భాస్క. నుం. 14 నిర్వ. V. 132) కాఁగిటన్; (మను. III. 110) కుఱుఁగుటన్; (నిర్వ. VII.83) చంకిటన్;-కాని,(నిర్వ. VII; 86) చంకన్; (ప్రభులిం. పు. 178) చిమ్మటుండలు ('చలిమిటుండలు' అన వచ్చునా?) (మను. III. 75) చెంగటి; (భాగవ. I. 16: శకుంపరి. II. పు 38) చెంగటన్; (ప్రభా. V. 179) చెక్కిటన్; (భాస్క. నుం. 13.) పుడిసిటి లోనన్;(మను. IV. 92) తిరుగలి (తిరుగటన్' అనవచ్చునా; ప్రయోగములు?వ్యవహారము: తిరగలి కొట్టుటికుక్క;) (భాస్క. బాల. 668) నాఁగటన్; (ఉ. హరి. I. 10.) (నాఁగటన్; హరవి. II, 27.) పుక్కిటి; (భార. శాంతి. III. 209.)పొదిగిటక్; ముంగిటి పందిటిరాట; (పాండు. V. 236 ప్రభా. III. 102) మఱుసటి; (వరాహ. VIII. 40); రోఁకంటన్; (ఉ. హరి. I. 64) లోఁగిటన్; (కళా.VI. 129; నిర్వ. II. 5)వాకిటి; (భార. శాంతి. V. 320 భాస్క. కి. 135) వాకిటికి; (భార. ద్రోణ. II. 270)వాకిలిఁ బుచ్చుము (పాండు. IV. 233, 242) ముంగిటికిన్; (ప్రభా. IV. 132) సందిట; (దశావ. పు. 277 పరగట) పుక్కిటి సాము (హరి. పు. I. 4); తఱుఁగలి మెఱుఁగులు(భార. విరా. I. 294), పిడికిటి పోటు (భాగ. I. 168); దోయిటన్; (భార. శాంతి. V. 205) 'పట్టిలి' ఔప నిభక్తికమా? పట్టిటన్ అన వచ్చునా?

లువర్ణాంతములు—కాలు (ఉ. హరి. I. 96) కాలన్-ఎప్పుడును నా పవిభక్తికమే. ఈఁగకాలియంతయేనియు (భార. శాంతి. II. 335); నలుగాలివానన్(భార. శాంతి. I. 71); నొసలు(దీనికి 'నొసలి' పూర్వరూపము; 'నొసటి' ఆర్వాచీనరూపము, ఆఱువుపాలిసమాసము (భార. అను. V. 34:) పాలివాఁడు (భార. ఆశ్ర. I. 38) పాలికిన్; (భాగ. III. 19) పాలిటి; (భాగ. I. 521; పాండు. III. 138) నొసలిలోపలి; మేలిచీరలు (భార. అను. IV. 359); మేలు

(ఇదియాపవిభక్తికమే; కాని; (శకుం. పరి. III. పు. 60 భార.అను. IV. 326; మేలునకు), ఓలు-ఓలన్ (భార. విరా. V. 35; హరి. పు.V. 243); పగలు (నన్నయ: పట్టపగల, సభా. II. 299; తిక్కన: పట్టపగలింటి సూర్యుని పగిది; (ఉ. హరి. I.152) పగటి భానుఁడు; (భార. సౌ. I. 146) పగలింటియూహావము; 'పగటి' అర్వాచీన రూపము: (దశావ. పు. 127) పగలిట; పట్టపగలింటి సూర్యుని పగిది (భార. కర్ణ. III. 18); మొదలు-పూర్వపు రూప. మొదలి, మొదలింటి; ఆర్వా. రూపము మొదలిటి (ఉ. రా. I. పు. 11.) మొదలింట నుండియున్ (భార. విరా. II. 169); చెలియలికట్ట (భార. ద్రోణ. I. 202). వెలికి (భాగ. III. 702); జుట్టనవ్రేలనుం జూపవచ్చునే (భార. ద్రోణ. II. 304); చెలియలికి (భార. ద్రోణ. II. 140); చెలియలికట్ట (భార. భీష్మ. II. 217; III. 247 ద్రోణ. I. 202); సవతాలి ప్రజలు వొందనేర్తురే(భార. భీష్మ. I. 168,) చదలికి (భార.అర. VII. 21; మోడ్చుఁగేలితోన్ (భార.అను. IV. 443)-ఈపాఠమునరియైనచో 'కేలు' ఏకవచనమగును.

ఇల్లే, (దశావ. పు. 127) రాత్రిట; (పు. 143) పక్కట; (కాశీ I. 5) పాలియు, ఋషులపాలిటివే యింతలేసిపనులు; మొలనూలిమణులు (భార. శాంతి. II. 133; ద్రోణ. VI. 231); పొత్తినూలి ప్రువ్వు (భార. అను. V. 230).

అంత, ఇంత, ఎంత, లు నన్నయభాషలో నొపవిభక్తికములు కావు. వీనిపై నర్వాచీనకాలమున'టి' వర్ణ మాగమముగా వచ్చెను. (ప్రభా. IV. 116) అంతటను; (V. 192,) అంతట (కళా III. 160) అంతటివాఁడు; (హరి. పూ.VIII. పు. 183.) అది యంతటియందున్; (VIII. పు. 181)ఇంతటి తోడ;(ఉ. హరి. I. 123) అంతటిలో; (నిర్వ. II. 99) అంతటికి; (సర్వ. మూ. I. 39. ఇంతటికన్న; (వరాహా. X. 92) ఎంతటి పని, (ప్రభా. II.55) ఎంతటి,-అంతన్,మొదలగురూపములనుగూడ నర్వాచీనకవులు వాడిరి. (ఉ. హరి. I. 10) అంతనుండి; (ప్రభా. IV. 117) అంతన్ = అంతటన్; (కళా. I. 142) అంత కంతకు=క్రమముగా; (విక్రమా. IV. 17) నీరజాసనుం డింతకు నేరఁడు; (విజ. I.) అంతనుం డిన్నెల సన్నగిల్లె.

అర్వాచీనకాలమున-టివర్ణ ముపవిభక్తిగాఁ జేరిన కొన్ని శబ్దములు, (ఉ. హరి. IV. 28) తెల్లంటి చీర (చూ. నల్లటి, ఎఱ్ఱంటి, పచ్చటి; పచ్చటి (ని) ఆకుఁ 'పచ్చాకు' వేఱు.) తెల్లటిగాన్=తెలియునట్లు (భాస్క. యు. 383) తొల్లి-పూర్వకాలపు రూప. రూపము 'తొంటి' (భార. విరా.I. 96); తొల్లిటి (భాగ. I. 241; ప్రభా. III. 120); తొల్లింటివెద్దలు' మొద. అర్వాచీన

రూపములు. తొలుత, తొలుతటి, తొల్లటి,' మొదలగు నౌపవిభక్తికరూప ములును దరువాతికాలమున వచ్చినవి. (ప్రభులిం. పు. 164) తొలుతటి; (సమీ.VII. 67) తొల్లటి; మొద. కాని, తొలుమేనన్ ('పాండు. IV.56.) — పంగ: దీని పూర్వరూపము 'పంగలి' యగునేమో. (మను. IV. 110) పంగటి కాళ్లు. వ్యవహారమున 'పంగరించు' = పంగలించు? (వేం.పంచ. పు. 106.) పలుచటి.

సంఖ్యా వాచకములు.

ఒంటిన్ (ఉ. రా. I. పు. 13); ఒకటిచే (కళా. V. 27); పదునొకొంటి లెక్కలు (పాండు. III. 191); తొమ్మిదింటిలెక్కలు (పాండు. III. 179); మూఁటిలెక్కలు (పాండు. IV. 5); రెంటిని (మను. IV. 42)-'రెండింటిని' ఇంకనునర్వాచీనము; (విష్ణు. పు. I. 57.) నలుగురికి. (I. 60.) ముగురిన్) పాండు. II. 4.) ఇద్దఱి; నాలుగిటికి (కళా. V. 27)- 'నాలుగింటికి' ఇంకను నర్వాచీనము;డెబ్బదిట (ఉ. హరి. I. 46);-'పదిట' ననవచ్చునా?-అన్నింటిని (ఉ. హరి. I. 140); అన్నింటిపనులు (నిర్వ. I. 63); కొన్నింటన్ (పాండు. II. 212); కొన్నింటినాళులు (హరి. పూ. VIII. పు. 202)

కొండి—ఇది ప్రభులిం. పు. 170 లో నౌపవిభక్తికముగ వాడఁబడి నది. 'కొంటన్'

కాను—ఇది యౌపవిభక్తికమా? కానక్లేతోచుచున్నది.

చదలు (భార. చదలన్; హరవి. 136. చదలునకు);

మ్రోలన్-దీనికి ప్రథమైకవచన రూపమేమో? మ్రోలు?

కడ—ఇది ఔపవిభక్తికముకాదు; కాని, అక్కడ, ఇక్కడ, ఎక్కడ, లౌపవిభక్తికముగ నున్నవి: ఎక్కడిదానవు (భార.విరా. I. 90), ఎక్కడిమాట (భార. విరా. I. 281); భయమునాకెక్కడిది (భార. ఉద్యో. IV. 216.) అఱకడన్ (భార. ఆది. VI. 114, 160; ఉద్యో. III. 310; భాగ. V. I. 106); దీనికి ప్రథమైకవచనరూపము 'అఱకల్' అనునది.'అఱకటన్' అనియే వ్రాతప్రతుల పాఠము. ఈ పాఠాంతరములను గుర్తించియు 'అఱకలి' యను రూపము నూహించియు 'అఱకడన్' అని యేల ముద్రించిరో తెలియదు.

వాడ—దీనిపైఁ ప్రథమేతరవిభక్తియం దిత్వము మాత్రము చేరి, షకారమునకుఁ బరుషత్వముకలుగకున్నరూపము శాసనములందు గలదు: కొండనాతవాడిలోని (S. I. I. VI. 237.)

కట్టు—'ఆడుకట్టన్' (విరా. I. 228), ఇచట 'కట్టు' ఔపవిభక్తికము గఁ బ్రయోగింపఁబడినది.

చక్కటి=ప్రక్క, దగ్గర తావున, ఇది ప్రథమైకవచన రూపముకాదు; ఈ చక్కటి నిలుతమె (భార. విరా. I. 156); ఇచట నప్తమీవిభక్తిరూపమువలె కాన్పించుచున్నది. అయిన దాని ప్రథమైకవచన రూప మికారాంతమైయుండవలెను. 'చక్కటి' అని షష్ఠీరూపము కూడఁగలదు. ఇది తొలుత 'ల' కారంత పదమై 'చక్కల్' అనియుండవలెను. చూ. వెనుక (ల్)+ఇ=వెనుకటి.

దర్భగంటిన్ (భార. శల్య. II. 160)- 'దర్భగంటన్' అనియుండవలె నేమో. అయిన దీని ప్రథమైకవచన రూపము 'కంటు' అగును; ఇది 'కన్ను' అనుపదమునకు రూపాంతర మగును.

పాపటన్ (భార.విరా. I. 228)-'పాపట' అనునది ప్రథమైకవచనరూపమగునా? దీని ప్రథమైకవచన రూపముతొలుత 'పాపల్' అయియుండును; దీనికి 'పాపటన్' అనునది నప్తమ్యేకవచనరూపము. కాని, 'పాపటి' అనుషష్ఠీరూపము నకుఁ బ్రయోగము కానరాదు.

పట్టు—'బంటి' (చూ. కుత్తుకబంటి, మొద.) అనునది 'పట్టు' అను దాని యాపవిభక్తికరూపమై యుండవలెను. పట్టు+ఇ=పట్టి= * పంటి=(సరళాదేశము) బంటి. ఇంతబంటి (ఉ. హరి. V. 26) మొద.

పోల్ రూ. పోన్+ఇ=పోని; పోణ్+ఇ= * పోణ్ణి-* పోణ్ణీ= (సరళాదేశము) బోణ్ణి=బోఁటి; 'వంటి' 'బోణ్ణికి' రూపాంతరమా? లేక 'వలె'కు మూలమయిన * వల్=వన్=వణ్+ఇ=* వణ్ణి=వంటి అని రూపనిష్పత్తిఁగల్పింపవలెనేమో: విత్తువంటి (పాండు. III. 2;) అటువంటి (పాండు. IV. 145; V. 238) ఎటువంటి (పాండు. IV. 160); మావంటి (పాండు. V. 43); కల్పకంబువంటి (పాండు V. 197); తాయివంటి, తాతివంటి, (పాండు. V. 212); 'వంటి' అర్వాచీన గ్రంథములోనున్నది; 'బోఁటి,' 'అట్టి' (భార. ఆర. V. 115) అనునవి ప్రాచీన గ్రంథములనున్నవి.

చట్టన్—ఇది యవ్యయము; 'చట్టు' కు నప్తమ్యేకవచన రూపమై యుండును. 'చట్టన'=చట్+అనన్, అని ప్రాచీన గ్రంథములందున్నది. నేఁడు 'చట్టున' అని వ్యవహారము. 'చట్టన్' అని యాపవిభక్తికముగ (భార. ఆర. IV. 317) లో ప్రయోగమున్నది. మానార్థక ప్రత్యయమగు'-ఎడు'లోని'డ' కారమునకుఁ బరుషత్వమును ఇకారమునుగాని; డు వర్ణముపై ఇటి, ఇంటి, అనునవికాని చేరుచుండును: అడ్డిటికి, అడ్డింటికి, అడ్డడిటికి, అడ్డడింటికి; ఇట్లే తవ్వ, సోల, మాన, మణుగు, వీసె, రూపాయి, అణా, పావలా, దమ్మిడీ మొదలయిన యనేకశబ్దములపై నేఁ డాపవిభక్తికకార్యములు గాన్పించుచున్నవి; పూర్వ కాలపు శాసనములందును నిట్టి వాని కుదాహరణములు గలవు.

'పాటు=విధము' ఔపవిభక్తికము: ఎంతగాలమయిన నిప్పాట భరియించుండనోపక (భార.ఆది. IV. 228); ఇట్లే 'ఎప్పాటన్' (ఆది. I. 114. ఆది. III. 50, ఆది. IV. 70, ఆది. V. 170, సభా. 126, సభా. II. 147, ఆర. II. 110, ఆర. IV. 108, 119, మొద.) షష్ఠీఏకవచనము: పాటి—'ఇప్పాటినోములు దొల్లి కడఁగి నోచితినిగాకేమి (ఆది. IV. 102); ఇట్టిపాటి వెఱపించుటలును మాయలును నేమిసేయు (ఆది. VII. 43.) ఎవ్వరున్ధర్మజుపాటిగారు (భార. ఉద్యో. I. 51;)

పాడి—ఇది తొలుత 'పాడు' అనుపదమునకు షష్ఠ్యేకవచనరూపము; డకారమునకుఁ బరుషత్వము గూడఁగలిగి 'పాటి' యైనది. పాడి, పాటి, అను రెండును బ్రథమైకవచనమున స్థిరపడినవి. "కోటయు మిన్నును దమలోఁ బాటికి జగడింప" (భాగ. X); "మిన్నేటి పాటియుఁ బెన్నయున్నతియు విపాశవాసియుఁ జంద్రభాగ చేగయును" (పాండు. I.); బ్రహ్మదండంబుల పాటియై మర్మంబు లిట్టు నోనాటునే యితనిచేత (భార. భీష్మ. III.); "నావుడు నేమియుఁ బలుక నాలుకలాడక పాటియైన ధాత్రీవరకోటియుండె నొకదిక్కున (ఉ. హరి. III.) అనినవిని యమ్మాటలు పాటిగాఁబట్టి విరాటుండు భయభక్తియుక్తంబుగా వేఁడికొనిన(భార. విరా. V.); "బాదరాయణుభక్తియేపాటి యదియెయొ" (కాశీ. VII.); పాటు=ధర్మము (హరిపూ. V. 6.)

'పువ్వుటమ్మలు (భా. విరా. II. 28), ఇట్లే, 'కఱకుటమ్మ' మొదలగువానిలో 'టి' వర్ణ మాగమముగావచ్చి విశేష్యములను విశేషణములుగ మార్చియుండును.

'పుట్టెంటిపట్టు' (S. I. I. VI. 98); అడ్డంటి లెక్క (S. I. I. V. 1157); అడ్డంటిలెక్క (S. I. I. V. 1180); సగమింటిలోను; వీనిలో 'టి' వర్ణము 'ఎడు' ఔపవిభక్తిక ప్రత్యయమగుటచేఁ గలిగియుండును.

'కటికివాఁడు' (భాగ. X. II. 84); కటికిచీకటితిండి (మను. I.); కటికినగవు (కాశీ. VI. 227); ఇందు 'కటిక' అను పదముపై నిత్వము చేరినది.

'వేఁబోకటి మలయపవనుఁడు', (భార.విరా. II. 238); వేగుంబోకటన్ (భార. ఉద్యో. III. 245); ఇందు'వేఁబోక' పైటి వర్ణము చేరినది; ఇట్లే, 'లేఁగ, లేని లేఁగటికుట్టి (భాగ. I. 395.)

ఇఁక జాలును. ఏవి యౌపవిభక్తికములు, ఏవి యనౌపవిభక్తికములు నని యిప్పటి వాడుకనుబట్టి నిరూపింపవచ్చును. భాష ప్రాచీనావస్థలో నాయా పదముల స్వరూపమెట్లున్నదో చెప్పుట చాలకష్టము. ఎంత పరిశోధించినను నెన్నియో సందేహములు కలుగుచునేయుండును. అచ్చు ప్రతులలోని

పాఠములను బరిష్కర్తలు దిద్దినప్పుడు కష్టమధికమగును. ఒక్క యుదాహరణమునూత్ర మిచ్చి యీపవిభక్తిక పదములఁ గూర్చిన చర్చను ముగింప వలసియున్నది. 'ప్రోలు' అను పద మీపవిభక్తికమా, కాదా?

నన్నయభారతము, అరణ్యపర్వము, IV. 80 లోని :—

క. కనకమయమైన యీ ప్రో, లునఁ దమనుతు లాహవంబులో నమరులచే
త నవధ్యులుగాఁ దగ న, వ్వనజజుచేఁ బడసి రనురవనితలు గరుణన్ ''

అను పద్య ముదాహరించి 'ప్రోలు' అనౌపవిభక్తిక మని తిమ్మకవి తన నర్వలక్షణసారసంగ్రహములో చెప్పియున్నాఁడు. ఈ మాటనుబట్టి గుప్తార్థ ప్రకాశికారుఁడును 'ప్రోలు' అనౌపవిభక్తికముగఁ గూడఁ బ్రయోగింపఁ బడె నని వ్రాసెను. పై పద్యమున 'ప్రోలున' అనుటకు 'ప్రోలును' అను పాఠము వ్రాఁతప్రతులయం దున్నది. ప్రకరణమునుబట్టి 'ప్రోలును' అను పాఠమే సరియైనది. 'అనురవనితలు (1) ఈ ప్రోలిని (2) తమ నుతు లాహవంబులో నమరులచేత నవధ్యులుగాన్' రెండువరములను బడసిరని యీ పద్యము నభిప్రాయము. సంస్కృత మూలమునందును నిట్లే యున్నది. కావున 'ప్రోలును' అను పాఠము ఒప్పు; ఇందు 'ను' వర్ణము సముచ్చయార్థకము. నన్నయకాలమునుండి నేటివఱకును 'ప్రోలు' ఔపవిభక్తికముగానేయున్నది. నేఁడు 'ప్రోలు' స్థలవాచక సంజ్ఞాపదములలో మాత్రము కొన్ని వికారములనుగూడఁ బొందియున్నది. నిడుఁబ్రోలు, అమ్మనఁబ్రోలు, రాయప్రోలు; 'ప్రోలు' 'పోలు, వ్రోలు, మోలు' లుగఁ గూడ మాఱినది: అంపోలు (విశాఖపట్టణంజిల్లా శ్రీకాకుళము నొద్ద); నిడుమోలు (కనకసుందరం), 'నిడుమోలి' వారు; రాయప్రోలు సుబ్బారావు (ప్రోలి అనవలెను.); నిడుదవ్రోలు (నిడుదవ్రోలి); 'పోలు' 'ఓలు' గఁ గూడ మాఱినది. 'ఒంగోలు' వెంకటరంగయ్య; 'ఒంగోలి' అని యనవలెను; అట్లే తెనుఁగు వారందురు. ఈ 'ప్రోలు, దోలు, మోలు, వ్రోలు,ఓలు,డ్-ఓలు' లు నల్లమలలకుఁ బడుమటనున్నట్లు కానరావు; తూర్పు తీరముననే యివి తఱచు; అనంతపురము జిల్లాలో లేవు. 'ప్రోలు' పదము హళగన్నడమున 'పొటిల్' గాను (వాసస్థానము, పెద్దనగరము, పట్టణము); అరవమున : పొటిలి=భూమి, విస్తీర్ణము, గొప్పతనము అను రూపములతో నున్నది. శాసనములలో నిది యీపవిభక్తికముగానే యున్నది. 'ప్రోలి' (S. I. I. IV. 945); 'చేంబ్రోలనుండి' (బెజవాడ యుద్ధనుల్లుని శాసనము) మొదలయినవి. నన్నయభారతమున 'ప్రోలికిన్' (ఆది. I. 116; ఆది. VI. 264, 294) అని ప్రయోగింపబడినది. కావున, తిమ్మకవి తప్పుపాఠమును జూచి భ్రమపడినాఁడని యనవలెను. ఇదిగాక యర్వాచీన కవుల ప్రయోగములు పదముల యీపవిభక్తికత్వానౌపవిభక్తికత్వములను సరిగ నిర్ణయింపఁ

జాలవు. పదునాఱవ శతాబ్దము వాఁటినుండియఁ గొంతవఱకుఁ గృతకభాషయేర్పడినది. ప్రాస, యతి, గణాదులకొఱకుఁ గవులు స్వాతంత్ర్యము వహించి యిచ్చవచ్చినట్లు ప్రయోగించినారు. "వీడు చదివించె నయ్యోడ, వీడ వేడుక బలారి బుధులతోవే, వీడు మణులనఁగఁ దగుతన, వీడునగల మాకములు వివిధాంబరముల్"-వసుచరిత్రము. ఇందు 'డు' ప్రాసము నిమిత్తము 'వీడు' అనోపవిభక్తికముగఁ బ్రయోగింపబడినది. "విన్నన నేఁగు తామరల విందు కిలాతపు నీడలెప్పుడున్" - యయాతి చరిత్రము; ఇందు 'విన్నన' అను ప్రయోగమును ప్రాసముకొఱకే.

ద్వితీయావిభక్తి.

పదము కర్మమును వచించునపుడు దానికి ద్వితీయావిభక్తి కలుగును. ధాతువునకు, ఫలమును వ్యాపారమును నను రెండర్థములు గలవు. వ్యాపారమున కాశ్రయమగు వాఁడు (ఆమె, అది) కర్తయగును. అట్టి కర్తృపదము ప్రథమావిభక్తియం దుండును. ప్రథమావిభక్తికి ప్రకృతియనియుఁ బేరు గలదు. ఇంగ్లీషునఁ బ్రథమావిభక్తికి 'నిలువు' విభక్తియని (Straight case) పేరు. ప్రథమా విభక్త్యర్థము ప్రక్కకు వాలుటచే, అనఁగా నర్థమితరార్థములను బొందుటచేఁ బ్రథమేతర విభక్తులగు ననియు, వానికి 'వాలు' విభక్తు (Oblique Cases) లని పేరనియుఁ జెప్పుదురు. ద్వితీయా విభక్తికి వికృతి విభక్తియను పేరును గలదు. ధాత్వర్థఫలమాశ్రయముగాఁ గలది కర్మము. కర్మవాచక పదము ద్వితీయా విభక్తియం దుండి, ద్వితీయా విభక్తి ప్రత్యయములను బొందును.

"కూర్చి, ల, ను, నయోభవే ద్వితీయాతు" అని యాంధ్రశబ్ద చింతామణి 'కూర్చి, ల, ను, ని' అను వానిని ద్వితీయా విభక్తి ప్రత్యయములుగ వివరించు చున్నది.

కూర్చి: ఇది ప్రత్యయముగాఁ దెనుఁగున మొదటినుండియు లేదు. భారతమున నన్నయ 'కుఱిచి' అని వాడినాఁడు. ఇది 'కుఱి (-అు?) చు' అను ధాతువునకుఁ క్త్వార్థక రూపము. 'కుఱి (-అు) చు' ధాతువును నందుండి యేర్పడిన యితర వ్యాకరణ రూపములును దెనుఁగున మొదటి నుండియు నున్న ట్లగపడదు. 'కుఱి (-అు)చు' నామధాతువై యుండును. 'కుఱి', 'కుఱిప్ప' అనునవి తమిళ రూపములు. తెనుఁగున 'కుఱి' సరళాదియై 'గుఱి' = (లక్ష్యము) యనురూపము నొందినది. దీనినుండి 'గుఱించు' అను నామధాతువును, నందుండి 'గుఱించి' అనుక్త్వార్థక రూపమును నేర్పడినవి. 'గుఱించి' అనఁగా 'ఉద్దేశించి, లక్ష్యముంచి' అని యర్థము. 'కూర్చి, గుఱించి' యనునవి తెనుఁగున నర్వాచీన ప్రత్యయ రూపములు. ఆ రెండింటిలో 'గుఱించి' పూర్వ

రూపమును 'కూర్చి' తరువాతి కాలమున నేర్పడిన రూపమునుగఁ గాన్పించు చున్నవి. 'కుఱుచు' అనునది 'కూర్చు'గ మాఱినతరువాత నందుండి 'కూర్చి' యను క్త్వార్థక రూప మేర్పడినది. నన్నయ కాలమునఁ 'గూర్చు' ధాతువు లేకపోలేదు; కాని యందుండి యేర్పడిన 'కూర్చి' అను క్త్వార్థకరూప ముద్దే శార్థమున ద్వితీయార్థ బోధకముగ నేర్పడియుండలేదు. 'కూర్చి' యనున దాంధ్రశబ్దచింతామణి విధించిన రూపమైనచో నన్నయ చింతామణిని రచింపలేదని చెప్పవచ్చును. కాని సూత్రమందలి 'కూర్చి' యపపాఠమును, 'కుఱిచి, ల, ను, నయోభవేద్ద్వితీయాతు' అను పాఠము సాధువు ననుకొన్నచోఁ జింతామణిని నన్నయ కర్తృతా విషయమున బాధయుండదు. 'కుఱిచి' యను పాఠమువలన గణభంగము గలుగదు. కాని, చింతామణి వ్రాఁత ప్రతులలో నొక్కదానియందును 'కుఱిచి' యను పాఠము కానరాదు.

బాలవ్యాకరణమున 'కూర్చి' యనునది ద్వితీయా విభక్తి ప్రత్యయ ముగాఁ దెలుపఁబడ లేదు. 'ఉద్దేశార్థమునందు ద్వితీయకు గుఱిచియు ననుప్రయుక్తంబగు' నని ప్రౌఢ వ్యాకరణకారుఁడు తెలిపినాఁడు. 'కుఱిచి' యనుటయే యాతని యభిప్రాయమై యుండనోపును. 'కుఱిచియు' నని సముచ్చయార్థకముగఁ జెప్పుటచే 'గుఱించి, కూర్చి' యనునవియుఁ గలుగు నని యాతని యాశయము కావలయును గాని 'సముచ్చయ గ్రహణము కూర్చి జ్ఞాపనార్థ' మని మాత్ర మాతఁడే చెప్పి యూరకొన్నాఁడు.

కుఱిచి, గుఱించి, కూర్చి యనునవి ద్వితీయా ప్రత్యయమగు నువర్ణము మీఁదనే చేర్పఁబడుచుండును; ఇందువలన విభక్తి ప్రత్యయముపై మఱల విభక్తి ప్రత్యయము చేరుచున్నదని చెప్పవలసి యుండును. ఇట్లు చెప్పుట కంటె నవి ప్రత్యే కావ్యయము లని చెప్పుటయే యుక్తముగ నుండును.

ఉదాహరణములు:—

నన్నుఁగుఱిచి (హరి. పూ. I. 101); మమ్ముఁగుఱిచి (హరి. పూ. II. 91); నిన్నుఁగుఱిచి (హరి. పూ. I. 131); నన్నుగుఱిచి (హరి. ఉ. V. 26); కుఱిచి (భాస్క. యు. 1081); ఈ యార్యజనంబులు నిన్నుఁ గుఱించి వచ్చిన వారు (భార. ఆర. IV, 364); ఆతనిం గుఱించి (భార. శల్య. II. 73); కృప గుఱించి = లక్ష్యముతోఁ గృపఁజూపి (దాశ. శత. 40).

'కుఱిచి' యనునది వ్యవహితము గూడనగును: 'అబ్జాసనుఁడు దన్ను నర్థితోఁ గుఱిచి యజించుట గోరి సృజించె సురల' (హరి. పూ. I.) కూర్చి, గుఱించి, అనువానిని గూడ వ్యవహితముగ ప్రయోగింప వచ్చును.

చిన్నయసూరి 'ను' వర్ణమునుమాత్రము ద్వితీయా విభక్తి ప్రత్య యముగఁ జెప్పినాఁడు 'డుమంతంబునకు ద్వితీయా ద్యేకవచనంబు పరంబగు

నపుడు నిగాగమంబు సర్వత్ర విభాషనగు నను' సూత్రమును గల్పించి, ఆ నివర్ణముపై ద్వితీయా వైభక్తిక ను - వర్ణకము చేరఁగా 'ఇకారంబు మీఁది కు, ము, వు, క్రియా విభక్తుల యుత్వంబున కిత్వంబగు' నను మఱియొక సూత్రముచే విభక్తిప్రత్యయమగు ని - వర్ణకమును సాధించినాఁడు. ఆంధ్రశబ్దచింతామణిలోని 'మహత్తో నిలౌ విభక్తా టాదా వచనద్వయే క్రమేణ స్తః' అను సూత్రముచే 'ని' వర్ణము తృతీయా ద్యేకవచనము లందు సాధ్య మగుచున్నది. ఈ నివర్ణ మాగమాత్మక మైనది. ద్వితీయ యందు ని - వర్ణమును బ్రత్యయముగఁ జెప్పి యుండుటచేతఁ దృతీయా ద్యేక వచనములందు నివర్ణమాగమముగా వచ్చునని చింతామణియందు చెప్పవలసి వచ్చినది. చింతామణి ప్రకారము 'నిరమో మహతాం, లుక్చస్యాత్' అను సూత్రము చొప్పున నకారాంత మహదాద్యాచక పదములమీఁద ద్వితీయ యందు నిగాగమము వచ్చును గావున 'రామునిని' మొదలగు రూపములుసాధ్య ము లగుచున్నవి. బాలవ్యాకరణము ప్రకారముగూడ 'రామునిని' వంటి రూపములేర్పడఁగా నిందలితుది నివర్ణము ద్రుతాంతముకానున 'రామునినిన్' వంటిరూపములును సాధ్యము లగుచున్నవి. నిగాగమము వైకల్పికము కాఁబట్టి 'రాము+నున్' అని యుండఁగా 'డుమంతంబు మీఁది నువర్ణకంబు నుత్వంబగు' నను సూత్రమును గల్పించి చిన్నయసూరి 'రామునిన్' అను నిట్టి రూపము లను సాధించెను. నిగాగమ వైకల్పికత్వముచే 'రామును' అను నిట్టి రూప ములును బాలవ్యాకరణము చొప్పున సాధ్యములయినను నట్టివి ప్రయోగము లందు మృగ్యములు. 'రామును' వంటి రూపములలోని నువర్ణము నుత్వము లోపించి, 'రాముఁన్' వంటి రూపము లేర్పడుటకు బాలవ్యాకరణమున సూత్రములేదు.

ఇంతవఱకును వివరించినది తన్న మాకారాంత డుమంతములకు వర్తిం చును. "అనుదంతములగు తెనుఁగు డుమంతములకును నిగాగమము నిత్య ముగా నగును" అని చిన్నయసూరి వచించెను. దీని ప్రకారము 'మగఁడు' అను పదమునకు ద్వితీయైకవచనమున 'మగ + నున్' అని కాఁగా, 'ని' గాగమము కలిగి 'మగ + ని + నున్' అయి, 'ఇకారంబు మీఁది కు, ను, వు, క్రియా విభక్తుల యుత్వంబున కిత్వంబగు' నను సూత్రము చొప్పున 'మగని నిన్' అను రూప మేర్పడుచున్నది. నిగాగమము నిత్య మనుటచే 'రామును' అనునట్లు 'మగను' అను రూప మేర్పడదు. అనుదంతముల కనుటచే 'బాపి నీఁడు, కన్నమనేఁడు' మొదలగు పదముల ద్వితీయైకవచనమునందును నిగా గమము నిత్యముగ నయి 'బాపినీనినిన్, కన్నమనేనినిన్' అను రూపములే బాలవ్యాకరణము ప్రకారము సిద్ధించుచున్నవి; కాని, బాపినీనిన్, భాషి

నీన్, కన్ననునేనిన్, కన్నమనేన్; అను నిట్టి రూపములు సిద్ధింపవు. ఉదంత ములగు తమ్ముఁడు, అల్లుఁడు, మొదలగువానికి నిగాగమము వైకల్పికము. కావున, తమ్మునున్, తమ్మునినిన్, అల్లునున్, 'అల్లునినిన్' మొదలగు రూపము లేర్పడుచున్నవి. ప్రయోగములందు 'తమ్మున్, తమ్మునిన్' అల్లున్, అల్లు నిన్' అను రూపములే కాన్పించు చున్నవి గాని వై రూపములు కానరా కున్నవి. ఉ దృదంతములగు తత్సమ శబ్దముల కదంతములకు వలె నిగాగమము వైకల్పిక మనియే చిన్నయసూరియభిప్రాయము. ఇందువలన శంభును (న్), శంభునిని (న్); విధాతృను (న్), విధాతృనిని(న్)అను నిట్టి రూపము లేర్పడు చున్నవి. కాని, శంభునున్, విధాతృనున్, మొదలగు రూపములు ప్రయోగము లందు మృగ్యములు; 'శంభున్, విధాతృన్' మొదలగు రూపములకు వ్యాక రణములందు గతి కానరాదు.

డుమంతములు కానట్టి తత్సమాచ్చిక పదములలో నికారాంతములపై నివర్ణకమును, దక్కిన వానిపై నువర్ణకమును ద్వితీయైకవచనమునఁ జేరును. ఉదా. హరిని, కోతిని, స్త్రీని, తేజీని:—కాని, దాతను, మాటను; నవలాను; వాక్కును, గట్టును; వస్త్రమును; మొద.

ఔపవిభక్తిక శబ్దముల ద్వితీయా ద్యేకవచనముల ప్రాతి పదికము లిదంతములుగ నుండును గావున ద్వితీయావైభక్తిక నువర్ణకము నివర్ణ కముగ మాఱును. కావున, ఊరినిన్, నేతినిన్, ఏటినిన్, ఇంటినిన్, అను నిట్టిరూపము లేర్పడును. కాని, ప్రయోగములందు కానవచ్చు 'ఊరిన్, నేతిన్, ఏటిన్, ఇంటిన్' మొదలగు రూపములు వ్యాకరణముల ప్రకారము సాధ్య ములు కావు.

ఇఁక నాంధ్రశబ్దచింతామణి చెప్పిన లనర్ణము మిగిలినది. ఇది ద్వితీయా విభక్తి ప్రత్యయమా యను విషయము విచారింపవలసియున్నది. ద్వితీయావి భక్తి ప్రత్యయపరిగణనసూత్రమునకేకాక 'శసోలఃు' అనుసూత్రమునకు 'ల' అను విభక్తిప్రత్యయ మెప్పుడువచ్చునో ప్రత్యేకముగఁ జింతామణియందు చెప్పఁబడినది. ఇదిగాక యీ లవర్ణము తృతీయాది విభక్తి బహువచనములం దాగమవర్ణముగ వచ్చునని చెప్పఁబడినది. ప్రథమేతరబహువచనములందు బహువచనసూచకముగవచ్చు ల వర్ణము ద్వితీయయందు ప్రత్యయముగను తృతీయాదులయం దాగమవర్ణముగను వచ్చునని చెప్పుటయందలి యభిప్రా యము తృతీయాదులయందు లవర్ణము వైభక్తిక మన్నచో దానిపై మఱల విభక్తిప్రత్యయములు చేరునని చెప్పుట శాస్త్రసంప్రదాయముకాదని చెప్పు టయే కాని, ద్వితీయాబహువచనమున ల వర్ణమును విభక్తిప్రత్యయముగఁ జెప్పుటవలన ద్వితీయైకబహువచనములందు క్రమముగా 'దాతనున్, దాత

లన్; హరినిన్, హరులన్; శంభునిన్, శంభులన్' అను నిట్టి రూపములే సిద్ధించుచున్నవిగాని, ప్రయోగరూఢములైన 'దాతన్, దాతలను(న్); హరిన్, హరులను (న్); శంభున్, శంభులను (న్), మొదలగురూపములు చింతామణి ప్రకారము సాధ్యములుకావు. ఇట్టిరూపములను సాధించుటకు 'వాక్యాంతగత పదానాంచ,' 'కవిభల్లకైః క్రియాణాం నామ్నాంచోల్లోప ఇష్యతేహి' మొదలగు సూత్రములను బలవంతముగ నీ విషయమున ననుసంధించుట సమంజసము కాదు. ఆ సూత్రములు వేఱువ్యాకరణరూపములను సాధించుటకేర్పడినవి. ఇట్టియనుపపత్తి నూహించియే కావలయుఁ జిన్నయసూరి తృతీయాది బహువచనములందు వచ్చు లవర్ణమునేకాక ద్వితీయాబహువచనమున వచ్చు దానిని గూడ నాగమ లవర్ణముగ నెంచియున్నాఁడు. కావున నాతని ప్రకారము ద్వితీయయందు వచ్చు ల వర్ణము బహువచనబోధకమగు నాగమ లవర్ణముగాని విభక్తిప్రత్యయమగు ల వర్ణముకాదు. కావున, నాతని యభిప్రాయమున 'రాములను (న్)' వంటి రూపములు సాధ్యములగుచున్నవి.

తృతీయా విభక్తి.

''తో, చేత, తోడ, చే చ తృతీయాయాఃʼʼ అని యాంధ్రశబ్ద చింతామణి. ''చేత, తోడ తృతీయ'' అని చిన్నయసూరిచెప్పి ''చేత, తోడ, ల ప్రథమాక్షరంబులు వైకల్పికంబుగా శేషించు'' నను మతియొకసూత్రముచే 'చే, తో' లను సాధించియున్నాఁడు. 'చేతన్' అనునది 'చేయి' పదమునకును 'తోడ' అనునది 'తోడు (=సహాయము)' పదమునకును తృతీయా-పంచమీ-సప్తమ్యేకవచనమున వచ్చు రూపమని యందురు. 'చేయి' కి 'చే' పూర్వరూపమనియు దానికి సప్తమ్యేకవచనరూపము 'చేన్' అనియు, నా రూపమే తృతీయా పంచములందును వచ్చుననియుఁ గూడఁ జెప్పుదురు. 'తో' అనునది సంస్కృత 'తస్' ప్రత్యయమునకుఁ బ్రాకృతరూపమై యున్నది. అర్థమునందును రూపమునందును తెనుఁగునందలి 'తో' ప్రత్యయ మీ ప్రాకృత ప్రత్యయమును బోలియున్నది.

'చే' ప్రత్యయమును హిందీ మొదలగు భాషలలోని తృతీయా పంచమీ విభక్తిక 'సే' ప్రత్యయముతోఁ బోల్పవచ్చును. తెనుఁగు 'చే' ప్రత్యయమునకును హిందీ 'సే' ప్రత్యయమునకును నర్థమునందును వాడుకయందును భేదములేదు. హిందీ 'సే' ప్రత్యయము ప్రాకృతమందలి పంచమీ ప్రత్యయమగు 'నుంతో'నుండి కలిగినదని హార్ణలీ పండితుఁడును గోవింద నారాయణ మిశ్రపండితుఁడును దలంచుయున్నారు. కెల్లాగ్ పండితుఁడది 'సమ' అను సంస్కృతశబ్దమునకు వికార మనుచున్నాఁడుకాని 'సే' కు 'సమ' అను నర్థములేదు కావున నీ వ్యుత్పత్తి సమంజసముగలేదు. హిందీ 'సే

ప్రత్యయమునకు వ్యుత్పత్తినాకిట్లు తోఁచుచున్నది. ఉత్తరార్యభాషలయందు ద్రావిడభాషలయందువలె షష్ఠ్యేకవచనరూపము ప్రథమేతర విభక్తులందు ప్రాతిపదికమగుచున్నది. సంస్కృత షష్ఠ్యేకవచనప్రత్యయమగు 'స్య' అను దాని వికారమగు 'స్స' అనునది ప్రాకృతభాషలయం దకారాంత పదముల మీఁదనేకాక యన్ని శబ్దములమీఁదను చేరుచున్నది: హరిస్స, (* హరిస్య); విష్ణుస్స(=* విష్ణుస్య); హణుమంతస్య (=* హనుమంతస్య; రాజస్స(=*రాజస్య); జసస్స (* యశస్య); మొద. సంస్కృత తృతీయావిభక్తి ప్రత్యయమగు 'ఇన' అనునది ప్రాకృతమున 'ఇ, ఇం' మొదలగు వికారములను బొందినది. తృతీయా బహువచనప్రత్యయమగు 'భిస్' కూడఁ బ్రాకృతమున 'హిం, ఇం' లుగ మాఱినది. ఈ రీతిగ 'స+ఇం'=సేం, సే, సే, లుగ్మాఱియదినేఁటియార్య భాషలందు తృతీయైక బహువచన ప్రత్యయముగఁ గానవచ్చుచున్నది. హళగన్నడమున 'ఇం' అనునదియే తృతీయాప్రత్యయము. తెనుఁగున 'చేన్' ప్రత్యయమును నీ రీతిగనే కలిగియుండవచ్చును.

'చేత' లోని 'త' వర్ణము ప్రాకృత 'సుంతో, హింతో' అను వాని లోని 'తో' కు వికారమునై యుండును. 'త' అనునది మాగధీ ప్రాకృతవికారములగు బంగాలీ, అస్సామీ, మొదలగుభాషలలో సప్తమీ ప్రత్యయముగఁ గాన్పించుచున్నది. ఈ సప్తమీప్రత్యయమే తృతీయా పంచమీ లందును నెలకొన్నది. ఈ 'త' ప్రత్యయము 'అంతః' అను నవ్యయమునకు వికారమని సునీతికుమారచాటర్జీ యభిప్రాయపడుచున్నాఁడు. 'చేత'లోని తవర్ణ మీ రీతిగనై నను గలిగియుండవచ్చును. 'తోడ' లోని 'డ' వర్ణమునకును 'త=ట=డ' అనురీతిని వ్యుత్పత్తిని గల్పింపవచ్చును.

పై ప్రత్యయములేకాక తెనుఁగున 'చేసి, మెయి, మై' అనునవియుఁ దృతీయార్థమున వచ్చును. వీనిలో 'చేసి' అనునది 'చేయు' ధాతువునకు క్త్వార్థకరూపము. "కొన్నియెడలఁ జేత విభక్త్యర్థకవర్ణకంబులకును వలన వర్ణకంబునకును దటుపుగఁజేసి యనుప్రయుక్తంబగు" నని ప్రౌఢవ్యాకరణము. ఇది సాధారణముగ మహతీతరామహాద్వాచకపదములపై ద్రుతము చేరఁగా నాద్రుతముపైఁ జేరుచుండును: వచ్చుటంజేసి, రామిం జేసి; భారత భారతీ శుభగభస్తిచయంబులఁజేసి, మొద. ఇట్టి రూపములందలి ద్రుతము ద్వితీయావిభక్తిక నుస్థానమునఁగాక, తృతీయార్థమునవచ్చు 'అన్' అను దానితో సంబంధించియుండును. ఈ 'అన్' అనునది సాధారణముగ ఔప విభక్తికశబ్దముల తృతీయా, పంచమీ, సప్తమీ విభక్తులయందు జడవాచక పదముల మీఁదనే చేరును. కొన్ని యిదంత జడవాచక తత్సమాచ్ఛిక శబ్ద

ముల మీఁద 'న్' మాత్రము కాన్పించును. 'శక్తిన్ = శక్తితో, శక్తిచే; శక్తిన్' అన్నను, 'శక్తించేసి' యన్నను నొక్కటే. 'చేసి' యను దానిని చేర్చుట పునరుక్తిగఁ దోఁచును.

'జడపదంబులమీఁది' 'తోడ' కు 'మెయి, మై' లు వికల్పంబుగ నగు నని ప్రౌఢవ్యాకరణకర్త సూత్రించినాఁడు. 'చేసి' వలెఁగాక 'మెయి,మై'లు దృష్టాంతములు. తృతీయావిభక్తియందు 'తోడ'కు మాఱుగ వచ్చు 'మెయి,మై'లుగాక 'మయి,మెయి,మై' అనునవి శరీరము, విధము, మొదలగు నర్థమునందును విశేష్యములుగఁ గూడఁ గానవచ్చుచున్నవి; ఇట్లే మ(మె)యి కొను (-కోలు), మై (మే)కొను (-కోలు) అను వానిలోఁగూడ నివికాన్పించు చున్నవి. కాని, యివియెవ్వియు తృతీయావిభక్త్యార్థమునవచ్చు ప్రత్యయ ములుకావు.'మెయి, మై' లకువెంబడి అను నర్థము శబ్దరత్నాకరమునన్నది. "ఏకరసమయక్షేత్రమనేకౌషధి రసమయంబయిన యట్లునుమీ, యేకవిధమైన బుద్ధి యనేకములగు కర్మములమెయిం బోక నృపా." (భార. శాంతి. IV. 195.) తృతీయార్థమున వచ్చు 'మెయి,మై,లకును 'వెంబడిని, వంకన్, మధ్య మున, అనుసరించి' మొదలగు నర్థములను జెప్పికొన్న సరిపోవును. ప్రౌఢవ్యాక రణకర్తచెప్పినట్లు 'తోడ' కు మెయి,మైలు వచ్చునని చెప్పఁగూడదు. 'తోడ' కుఁ గల యర్థములన్నియు మెయి, మై లకు లేవు. 'మెయి,మై'లు సంస్కృత 'మధ్యే'అను 'మధ్య' శబ్దపు సప్తమ్యేక వచనరూపమునకు వికారము లై యుండును.'మధ్యము'నకుఁ దెనుఁగున 'మయము' అను తద్భవరూపముగలదు; 'మధ్యే'అనునది ప్రాకృతమున 'మాఝే=మాయే=మాఏ'లుగా మాఱి హిందీ మొదలగు భాషలలో 'మే'గా సప్తమీ ప్రత్యయముగ వాడఁబడుచున్నది.సప్త మీరూపములే తృతీయా పంచములందును వాడఁబడుట ద్రావిడభాషలందును నుత్తరార్యభాషలందును సంప్రదాయమయినది. ఆ సంప్రదాయము ననుస రించి ప్రాకృతమందలి 'మాయే' అను రూపము తెనుఁగున 'మెయి,మై'లను రూపములతోఁ ద్వితీయార్థమున నెలకొన్నదని చెప్పవచ్చును; లేదా, ప్రాకృత మందలి సప్తమ్యేకవచన ప్రత్యయములగు 'మ్మి, ంమి, మ్హి' అనువానికి తెనుఁగునందలి 'మెయి, మై'లు వికారములని యైనఁ జెప్పవచ్చును. ఈ రెండి టిలో మొదటిసవ్యుత్పత్తియే సరియైనట్లు తోఁచుచున్నది.

చేత, చే.

కర్తృవాచకపదములపై చేత,చే, అను తృతీయా విభక్తిప్రతిరూప కావ్యయములుచేరును. ధాతువునర్థముచేఁ దెలుపఁబడు వ్యాపారమున కాశ్రయ మగువాఁడు (-అది) కర్త. హేత్వర్థమందును, కరణార్థమందును, గ్రహించు ననుసరముగల పంచమీవిభక్తియందువచ్చు ప్రత్యయమునకు మాఱుగను

యవ్యయములు చేరుచుండును. ఉద్దిష్టఫలమును సాధించుటకుఁదగిన పదార్థము హేతువనఁబడును: ఉదా. ధనముచేత మదము హెచ్చును, విద్యచేత వినయముగలుగును. ధనమువలన, విద్యవలన, ననియు ననవచ్చును. ఉద్దిష్టఫలసిద్ధికిక్కువగఁదోడ్పడు పదార్థము కరణమనఁబడును: ఉదా. ఖడ్గముచేత ఖండించెను; కోలచేతఁ గూలనేసెను; ఖడ్గముతోడ, కోలతోడ, ననియు ననవచ్చును. 'గ్రహించు' అనునర్థముగల పంచమీవిభక్తికిమాఱుగ: జరాసంధుఁడు రాజులచేతఁ గప్పంబుఁగొనియె; 'రాజులవలన'ననియు ననవచ్చును. 'చేత'వర్ణకమునుపయోగించుపట్లనెల్ల 'చే' వర్ణకమును నుపయోగింపవచ్చును.

రామరాజయ్యగారిచేతను సదాశివరాయలకు విన్నపం చేయించ్చి (S. I. I. IV. 280); ఒరుచేపడవు (ఇందు 'చే'అనునది ద్రుతాంతముగ వాడఁబడలేదు. భా. విరా. I. 278); పగఱచేక్ (భా. అర. VI. 194); ఉపవాసములచేఁగట్టిన (వరాహ. II. 176); వేఱొకటి చేతక్ = తోడక్ (సర్వేశ్వరశత. 68.); వారు నీచేవత్తురు (భా. ఉ. II. 202; = నీకువశులై.) దానపుచేతనొచ్చి (నిర్వ. V. 30); నీచేతఁజెడ (నిర్వ. V. 47); మొద.

చేసి.

చేత,చే, వలన, తోడ, అనువాని యర్థములందు 'చేసి' అనునదియుఁ జేరుచుండును. అదిచేరునప్పుడు అక్, క్, నక్,లు ఆగమములుగా జేరును. పురాణించుటంజేసి (భా. విరా. I. 286); ఉన్నతిఁజేసి, ప్రసన్నత్వమునఁజేసి, స్థైర్యమునఁజేసి (చెన్నమల్లుశత.), ఈ ధమ్మిక్పునంజేసి (S. I. I. IV. 661); ఒప్పటంజేసి (S. I. I. IV. 675); ఈనునఁజేసి (భాస్క. యు. 1812); మాపుణ్యమునఁజేసి, ఆవేశమునఁజేసి (కుమా. భా. I. 395.) మొద. ఈ అక్, క్, నక్, లుతృతీయార్థమునఁజేరినవైనను వానివై మరల 'చేసి' చేరుట పునరుక్తియేయయినను నట్టి ప్రయోగములు కాన్పించుచున్నవి. ఒకప్పుడేవార్థక 'అ'కారముపై 'చేసి' 'పరమగును: దానచేసి, మొద. ఒకప్పుడు కతక్, కతమునక్, కారణమునక్, మైక్, వలనక్, మొదలగువానివై 'చేసి' యనుప్రయుక్తమగును: పుత్త్రకతనఁజేసి (భాగ. IV. 406); పూర్తిమైఁజేసి (చెన్నమల్లుశత. 1. ఇందఱును నిన్నిభంగుల నిడుమ కుడువ వలసె ధర్మత నూభవు వలనఁజేసి (భా. విరా. II.) ప్రథమారూపములమీఁదను నది తృతీయార్థమునఁజేరును: కాపేయముసేసి = కాపేయమునంజేసి (భాస్క. సుం. 496); అట్లే ద్వితీయారూపములమీఁదను జేరును: తండ్రిపనుపుఁజేసి ముదిమిఁగొని జవ్వనంబిచ్చె (భా. ఆది. IV.); వెలివెట్టిరే బాడబులు పరాశరు పట్టి దాశకన్యకేళి తప్పుఁజేసి (మను. II.): తెల్లనై నంతఁజేసి యెట్లు నీకుఁజేరు

నెఱుక (భా. అర. IV. 201; అయినంతమాత్రముచేత' ననియర్థము. ఇచట 'చేసి' అనునది 'అంతన్' అనునవ్యయముపైఁజేరినది.); నాతప్పునుఁగాఁజేసి (బసవపు. పు. 22; ఇచట 'కాన్' అను నన్నంత క్రియావ్యవధానము గా వచ్చినది.)

ధాతుజవిశేషణములపైఁ 'దానన్' అను తచ్ఛబ్ద తృతీయారూపము చేరుటవలనను దృతీయార్థము గలుగుచుండును: పొనరించినదానన్ (నిర్వ. II. 95=పొనరించుటచేత): 'దానన్' అనుదానిపై మరల 'చేసి' చేరుచుండును: దానంజేసి, పొనరించినదానంజేసి; మొద.

తోడ, తో.

1. 'కరణసహార్థ తుల్యార్థయోగంబులం దృతీయకుం దోడవర్ణకంబగు.' కరణము: కోలతోడఁగూలనేసె; సహార్థము: రాజు సేనలతోడ వచ్చె; తుల్యార్థము: చైత్రునితోడ మైత్రుండు తుల్యుండు.'' బాలవ్యాకరణము.

2. 'వచ్యర్థాముఖ్యకర్మంబునకుఁ దోడవర్ణకము ప్రాయికముగా నగు. బాలవ్యాకరణము.—'అను' మొదలగుకొన్ని ధాతువులు ద్వికర్మకములుగ నుండును. ఆ రెండుకర్మములయందునొకటి ద్వితీయయందే యుండును. అది ముఖ్యకర్మము; రెండవదానిపై ద్వితీయాప్రత్యయములేకాక తృతీయాషష్ఠీ విభక్తిప్రత్యములనుగూడఁ బర్యాయమునఁ జేర్పవచ్చును. అట్టివాని కముఖ్య కర్మము లనిపేరు. ద్వికర్మకధాతువులలో 'వచ్' అనుసంస్కృతధాతువునకును దదర్థకములగు నితరధాతువులకును (అను, చెప్పు, పలుకు, మొద.) నంబంధించిన యముఖ్యకర్మములపై తోడవర్ణకముగూడఁజేరును. ఉదా. మైత్రుండు చైత్రునితోడనిట్లనియె; 'మైత్రుండు చైత్రు నిట్లనియె' ననియు ననవచ్చును. 'కొంత పొద్దు జరపు కుంతీసుతాగ్రణి సంయమీంద్రుఁ బలికె నిట్లని వినయ సంపదలు వెలయ (హరిశ్చ. I.)

3. 'ఉపయోగంబునం దాఖ్యాతకుం దోడవర్ణకంబగు. నియమపూర్వక విద్యాస్వీకారం బుపయోగం బనంబడు. రామకృష్ణులు సాందీపనితోడ వేదం బులం జదివిరి.'' బాలవ్యాకరణము.

4. ఒకానొకచోఁ దోడకుఁ బ్రత్యేక ప్రయోగంబునుం జూపట్టెడి: ఉదా. స్తంభగత రత్నపుత్రిక తనదు బోఁటియని విలోకించి తోడ మాటాడ కునికి నలుగడల సూచి (రామాభ్యు. IV.) ప్రౌఢవ్యాకరణము. తోఁగొని (భా. విరా. III. 126, 152); తోన = వెంటనే (భా. భీ. I. 238; అర. VII. 134); తో రాన్ (భా. అను III. 70); తోరాఁగన్ (భా. అను. V.

450); తో నరుగుదేరఁగా(భార. విరా. I. 59); తోనరుగన్ (భార.ఉ.IV. 80). తో నడువన్, తో నేతేరన్ (భార. భీ. I. 112); తోనెక్కి (భార. శల్య. I; 307), మొద.

తోడ, తో, లకుఁ గొన్ని ప్రయోగములు.

బిమ్మటితోడన్ (భాస్క. నుం. 29); బిమ్మటితోడన్ (భాస్క. నుం. 85); పదిలముతోడన్ (భాస్క. యు. 1322); ఇంతటితోడన్ (హరి. పూ. VIII. 82); గదతోడం గద చుట్టిరాన్ (భార. శల్య. II. 259); కళ్యాలతోడ (భార. క. I. 140); పుయిలోటతోడ (భార. విరా. III. 205); పేరితోడన్ (భార. విరా. I. 100; నన్నయ:పేరన్); ఇంతతోఁ గయ్యముడిగి శాంతుఁడవు గమ్ము (భార. క. I. 34; నన్నయ: ఇంతకు, ఇంతటన్; తోన్ = అవధితో); ఎక్కుడుగ వలయు నను తలంపుతోమనుట(భార. శాం. II. 262); = తలంపు నన్; సంగడములతో (భార. భీ. I. 93); అంతతోన=అంతటన్ (భార. ద్రో. I. 111); పరిపాటితోన్=పరిపాటిన్ (భార. ఆర. VI. 4); కొత్తరఁగలతోన్ (హరి. ఉ. VII. 86); ఈరసతోన్ (భాస్క. యు. 1971); ఎడమడుగగు మదితో (హరి. పూ. I. 85); గట్టితడపు లెలమితోఁగట్టి = ఎలమిన్ (హరి. పూ. V. 254); చిగురులతో (భార. విరా. II. 67); తన యిచ్చతోఁబడియె= ఇచ్చన్ (భార. ఉ. III. 358); తత్తజ్జాతితోఁ బండ్లగున్ (సర్వేశ్వరశత. 87= అనుసరించి); విగువ్యక్తనతో (S. I. I. 672; కు వర్ణకము చేరునప్పటి వలె నగాగమము); క్రమంబుతోడ = క్రమముగా (నిర్వ. V. 44); మరువము మొలవఁగఁదోడనె పరిమళ ముదయించు (విక్ర. I. 191; వ్యవథానము), మొద.

తోడుతన్.

'తోడన్' అనుటకు 'తోడుతన్' అనియు పదునాల్గవ శతాబ్దము నుండియు కావ్యములందు రూపాంతరము గాన్పించుచున్నది. ఇది 'తోడ్తోన్= తోడు+తోన్' అనుదానికి రూపాంతరమై యుండును. 'తోడ్తోన్' = వెంటనే అనునది కేవలావ్యయముగ నుపయోగపడుచుండఁగా 'తోడుతన్' అనునది 'తోడన్' వలె విభక్తి ప్రత్యయముగా నుపయోగపడుచున్నది. కాని, 'తోడన్' కు కలుగు కార్యములు 'తోడుతన్' కు కలుగవు. తోడ్తోన్ (భార. విరా. II. 321; ద్రో. I. 255; కర్ణ. II. 295; ఉ. హరి. II. 14; మొద.) ఇట్లే, 'తోడుతోడన్' అను నవ్యయమునుగలదు. 'చుక్కలు తోడుతోడఁ దల చూపఁదొడంగె (భార. విరా. II. 319); తోడుతోడఁ బెరుగన్ = వెంట వెంటనే(భార. విరా. II. 349); మొద. 'తోడ్తోన్' అనునది నేటి వ్యవహార మున 'తోడ్తా' అని వినఁబడుచున్నది.—'తోడుతన్' కుదాహరణములు:

మానావమానములకు నోర్చి యడఁకువతోడుతనునికి యరిది (భార. విరా. I.); పగతురచేతిలోఁ బడక ప్రాణముతోడుత నున్నవాఁడవే (భాగ. X. పూ.); వేడ్కతోడుతన్ (భాగ. V. i. 138; XI. 53); చిత్తంబుతోడుతన్ (భాగ. VI. 298); సూక్తులతోడుతన్ (భాగ. VIII. 271); సమ్మానముతోడుత మ్రొక్కుచు (భాస్క. బాల. 13); * దశాన్యతోడుతన్నిలిచి పెనంగఁగాఁ బులుగ నీకు వశంబె (భాస్క. అర. II. 138); నోళ్లతోడుత (భాస్క. యు. 517); ఇట్లే, పాండు. II. 235; కృష్ణరా. II. 113; సారం. I. పు. 6; మొద.

వ్యవహారమున నేఁడు 'తోఁ' మాత్రముపయోగింపఁ బడుచున్నది. 'తోడ' కు మారుగ 'తోటి' అని వినఁబడుచున్నది. ఉదా. వానితోటి మాట్లాడకు, మొద.

మెయి, మయి, మై, మే.

"జడపదంబులమీఁది 'తోడ' కు 'మెయి, మై'లు వికల్పంబుగనగు. ఉదా. అందఱుఁగూడి మోసలకు నర్థిమెయిం జనుదెంచి (నిర్వ. II.); ముక్తి కున్మఖతవహింపఁగావలయు మోహముఁ బాయఁగఁదోచి భక్తిమైన్ (లక్ష్మీ. IV.); అవారణమెయిన్ (భార. దోగ్ధ్రి. IV. 99); పరిపాటిమెయిన్ (భార. ఉ. I. 289; భీ. I. 7); సముత్సకతమెయిన్ (హరి. పూ. IX. 6); కూర్మి మైనిత్తుఁ గండలు గోసియైన (భార. భీ. III. 283); తివుటమైన్ (భార. విరా. V. 395); ఓలిమైన్ (భాగ. V. ii. 124); పౌష్టిమైన్ (భాస్క. యు. 2156); ఎఱుకమెయిన్ (హరి. పూ. V. 242); ఉగ్రసూచ్యర్థిమైన్ (భాస్క. యు. 2107); ఓర్మిమైన్ (కాశీ. II.); మొద. మై, మెయి, అను పదములకు విధమని యర్థము. ఆ యర్థమున నవి ప్రత్యేకముగను బ్రయోగింపఁ బడినవి. ఉదా. ఉచితంపుమెయిన్ (భార. కర్ణ. II. 226); ఇమ్మెయికి మెయిగొనవు (హరి. పూ. I. 131); తగుమైన్ (భార. భీ. I. 93); ఇమ్మైన్ (భార. అర. VI. 21); ఈమైన్ (భాస్క. కిష్కి. 122); కయ్యంబుమైఁ జెప్పుచున్ (భార. భీ. I. 109); నీతలంపుమే గెలువన్ (భార. దోగ్ధ్రి. V. 124);—ఒకప్పుడు మై, మెయి, లు చేరి యన్యయము లేర్పడును: ఉదా. మెయిమైఁ బోవచ్చునే (భాస్క. యు. 1795); ఒంటిమైఁ జిక్కఁగదయ్య (భాస్క. కిష్కి. 355); వేగమైన్ (భార. ఆర. VI. 72);—ఒకప్పుడు 'మెయి, మై' లు 'తోడ' అను నర్థమునఁగాక యితరార్థములందును నుపయోగింపఁబడును: ఉదా. ఏపనిమెయి వర్తిల్లుదు =పనియందు (భార. విరా. I. 108); రాత్రిమైన్ = రాత్రియందు (భాస్క. కిష్కి. 117); బాసమైన్ =బాసపక్రారము (భార. విరా. III. 109);-మెయి, మై, లపై 'కొను' ధాతు వనుప్రయుక్తమై 'స్వీకరించు' అను నర్థమునిచ్చును. ఉదా. ప్రియమైనకార్యంబు మెయికొనంగఁ గనుటకంటెను

(భార. భీ. III. 301); ఇమ్మెయికి మెయికొనవు (హరి. పూ. I. 131); ప్రతిన పూరగింపమేకొని (భార.ద్రో. II. 359); మేకొని (భార.ఉ. IV. 242; ద్రో. II. 359; III. 21), మొద. కాని, మేకొనఁజాలదు = ఓర్వఁజాలదు (భార.విరా. I. 103); 'మై' కి 'తెంచు' అనుబంధముగాఁజేరి 'సమ్మతించు' అను నర్థము నిచ్చును. ఉదా. మైతెంచి (కుమా. భా. II. 327); మొద. 'కార్యంబుమై వాఁడు' కార్యమునందు వ్యాపృతుఁడైనవాఁడు (భాస్క. యు. 486). జడ పదంబులమీఁది 'తోడ' కు మెయి, మై, లగునని ప్రౌఢవ్యాకరణకారుఁడు చెప్పినను నవి తోడ నను నర్థమున గుణవాచకపదములమీఁదనే చేరును గాని వస్తువాచకపదములపైఁ జేరవు. ఖడ్గము మెయింజంపె, లేఖనిమెయిన్ వ్రాసె, మొదలగు ప్రయోగములు గానరావు. 'తోడ' నను నర్థమున నన్నయ మెయి, మై, లను వాడలేదు. ఇవి యెన్నఁడైన వ్యవహారమున నున్నవేమో తెలియదు. నేటి వ్యవహారమున లేవు. కావ్యములం దవి 'న్, అన్' అను తృతీ యావిభక్తిప్రత్యయములకు మాఱుగఁ జేరుచుండును: కూర్మమైన్ =కూర్మన్ ఓర్మమైన్ = ఓర్మన్; అవారణమెయిన్ = అవారణన్; పరిపాటిమెయిన్ = పరిపాటిన్; సముత్సుకతమెయిన్ = సముత్సుకతన్; మొద.

సప్తమియందువలెఁ దృతీయయందును 'అన్, న్' లు ప్రత్యయము లుగఁ జేరును. ఉదాహరణములు మున్నుఁదు చూపఁబడును. పై ప్రత్యయ ములు గాక, తృతీయార్థమున బడిన్, వెంటన్, మొదలగు నవ్యయములును జేరుచుండును :

ఉదా:—చనియెం గేకయను తానుచారికలబడిన్ = తో (భార. విరా. I. 306); మొద. ఇట్లే, కూడన్ = తో (కళా. II. 17); ఈరసమెత్తి= ఈరస ముతో (భార. ఉ. IV. 306); మేదినీతనయుఁడు లక్ష్మణుండుసయితంబుగ (భాస్క. అయో. 61); నిన్నుఁగనుఁగొనఁబడసి నాదు చూడ్కి చరితార్థ మయ్యె (భార. ఉ. I. 273); మొద.

శిరసావహించి (భాగ. IV. 688); ఇట్లే, మనసా, క్రమేణ, మొద లగు సంస్కృత తృతీయాంతరూపములును దెనుఁగు కావ్యములందును వ్యవహారమునందును ప్రయుక్తము లగుచున్నవి.

చతుర్థీవిభక్తి.

'సంప్రదానంబునకుం జతుర్థియగు. త్యాగోద్దేశంబు సంప్రదానంబు నాఁబడు. జనకుండు రామునికొఱకుఁ(కై) గన్యనిచ్చెను. కొన్నియెడల నుద్దేశ్య మాత్రంబునకగు: పురుషార్థంబుకొఱకు యత్నింపవలయు. బాలవ్యాకరణము. 'కై, కొఱకున్' అనునవి తెనుఁగునఁ జతుర్థ్యర్థమునఁ బ్రథమేతరవిభక్తి ప్రతిపదికములపైఁ జేరును. ఇవి సంప్రదానార్థమందే కాక యుద్దేశార్థము

నను వచ్చును. ఉద్దేశార్థమున వీనికిని 'కుఱకు, కూర్చి, గుఱించి' అనువానికిని భేదము లేదు. 'కై' అనునది 'కు+అయి' అనువాని చేరికవలన గలిగినదని యందురు. ఈ పక్షమున 'అయి' అనుదానికి "సహాయపడి, పక్షమును బూని" యనునర్థము వచ్చును. ఈయర్థమున "అయి" అనునది ప్రత్యేకపదమగును; 'కు' అనునదియే ప్రత్యయమగును. బాగుగనాలోచించినచో 'కు, కి' అనునవి వాస్తవముగఁ జతుర్థీవిభక్తి ప్రత్యయములు. వానికి సంబంధించిన తమిళమందలి 'కు', కన్నడమందలి 'కె, క్కె, గె, ంగె, ంగం' మొదలగునవి చతుర్థీవిభక్తి ప్రత్యయములుగనే తమిళ కర్నాటక వైయాకరణులు తెలిపియున్నారు. 'కై' అనునది 'కు+యి' అనువాని సంధివలన నేర్పడిన దనుటకంటె, సంస్కృతమందలి 'కృతే' అను నవ్యయమునకుఁ బ్రాకృతరూపమగు 'కఏ'అనుదాని సంక్షేపరూపమని చెప్పుట యొప్పును.

'కొఱకున్' అను ప్రత్యయమును నన్నయ వాడలేదు; పదునొకండవ శతాబ్దపు శాసనములందుగాని తత్పూర్వపు శాసనములందుఁగాని యది కానరాదు. కాని, యాంధ్రశబ్దచింతామణి దానిని బేరొక్కనుచున్నది. 'కై' అనునది మాత్రము నన్నయ భారతభాగమున మూఁడుసార్లు వచ్చినది. అందొకసారి యతిస్థానమున వచ్చినది; అచట నచ్చే ప్రధానముగా నున్నది; తక్కిన రెండు చోట్లనుబట్టి దాని హల్ప్రధానత్వమును నిర్ణయింప వీలులేదు. 'కు' తో చేరకయే 'అయి' అనునది ప్రత్యేకముగఁ బ్రత్యేకార్థములందు నన్నయభారతమున నుండుటచే 'కై' అనుదానిని నన్నయ 'కు+అయి' అనియే భావించినట్లు నిర్ణయింపవచ్చును. కావున 'కై' అనునది కూడ నన్నయకాలమునఁ జతుర్థ్యర్థక ప్రత్యయముగ లేదనియే తలంపవచ్చును. కాని, యాంధ్రశబ్దచింతామణియం దది చతుర్థీవిభక్తి ప్రత్యయముగనే పేరొక్కనఁబడియున్నది. 'కొఱకు' అనుదానిని 'కొఱ (=ప్రయోజనము)+కు' అని విడఁదీయుదురు. 'అఱ పొఱఁడు కుఱుచచేతులు, నొఱవశరీరంబు గలిగి యొరులకుఁ జూడఁ గొఱగా కుండియు మన్నథు, నొఱపులఁబడియెడు నితండు యువతీప్రియుఁడై (భార. ఆర. II. 134) అను పద్యమున 'కొఱ' యనుపదము నన్నయభారతభాగమున నొక్కసారి మాత్రము వచ్చినది. ఈ 'కొఱకు' 'ప్రయోజనము' అను నర్థమును జెప్పవచ్చునేమో. ఇట్లే 'కొఱగామి, కొఱమాలిన పనులు' మొదలగువానియందును నీయర్థము తోఁచుచున్నది. కాని, 'కొఱ' కు ప్రయోజనమను నర్థ మెట్లుకలిగినదో తెలియరాకున్నది. 'కొఱ' కు 'కొఱఁత' అనునది నుప్రసిద్ధార్థము; ఇతర ద్రావిడభాషలలో తమిళము: కుఱై; మలయాళము: కుఱె; కన్నడము: కొఱె; తుళు: కొఱె, అను పదములకు 'కొఱఁత' యనియే కాని 'అక్కఱ' యను నర్థము లేదు. తెనుఁగునను 'అఱ

గొఱ, కొఱప్రాణము' మొదలగు వానియందు దానికి కొఱఁతయనియే యర్థమున్నది. "ముతిముతి చీఁకటిలో నందఱురాజులు సమగముడిగి తగనెల్లిట్టి కిక్ గొఱ గల కల నగు నడువుఁడు నెఱవగు గోవర్ధనాద్రి నేలకుననుచున్" (ఉ. హరి. IV) లోఁ గూడ 'కొఱ'కు 'కొఱఁత' యనియే యర్థము. 'కొఱ ముట్టు' అనుదానియందు 'కొఱ' యనఁగా 'పని' యనునర్థము కలుగుచున్నది. కొఱమాలిన పనులు, కొఱగాని కొడుకు, మొదలగు వానియందును 'కొఱ' యనునది 'పని' యనునర్థమందే వచ్చుచున్నది. 'కొఱమించు పగడంపు గుండ్ల కంబంబులు' (అచ్చ. రా. అర. కాం.) అను ప్రయోగమున 'కొఱ' యనఁగా 'పనితన' మనునర్థము కలుగుచున్నది. ఈ 'పని' యను నర్థము నుండియే 'ప్రయోజన' మను నర్థవిశేషము కలిగియుండును; గాని, యీయర్థమున నీపదముతో సంబంధించిన యితర ద్రావిడభాషాపదములు కానరాకున్నవి. కావున ప్రయోజనము, పని, యనునర్థములుగల 'కొఱ' యను తెనుఁగుపదము ద్రావిడేతరభాషలనుండి తెనుఁగునఁ జేరియుండును. అది ప్రాకృతపదమైనచో 'కృష, కర్ష' మొదలగు 'కృష్' ధాతుజన్యములగు సంస్కృతశబ్దములకు వికారమగు ప్రాకృతపదమునుండి పుట్టియుండునని చెప్పవచ్చును.

పూర్వకాలపు తెనుఁగున 'పొంకొన్' అను నొక యవ్యయము 'కొఱకు' అను నర్థమున వాడుకయందుండెను. అది నేఁటి వ్యవహారమున నెందును గానరాదు. దాని వ్యుత్పత్తిని గూర్చి 1388-వ పుటలో విచారింపఁ బడినది. ఉదా. విప్రుల మంత్రులఁగా నొనరించితె కార్యసంప్రయోగముపొంకొన్, (భార. సభా. I.), మొద.

కై అను ప్రత్యయము పదము శేషషష్ఠీ రూపమునకుఁ జేరును: రామునికై, నాకై, హరికై, మొద. డుమంతమగు శబ్దముపై 'కై' చేరునప్పుడు 'కు' వర్ణము చేరునప్పటి తీరుననే నగాగమము వచ్చును: రామునకై, శంభునకై, విధాతృనకై, మొద. అర్వాచీన కృతులందు నగాగము లేకుండఁ గూడఁ బ్రయోగములు కాన్పించుచున్నవి: ప్రాచేతనుకై (భాస్క. బాల.3.)

'కొఱకు' 'పొంకొ' అనునవి శేషషష్ఠీరూపముల మీఁదనే కాక, 'తద్ధర్మార్థక ధాతుజ విశేషణముల మీఁదను జేరుచుండును: చేయుకొఱకు, చేయుపొంకొ, మొద.

కొన్ని ప్రయోగములు.

కొఱకు:—i. ప్రథమా రూపములపై: పార్థులతోడివిగ్రహము కొఱక (భార. ఆర. V. 353); నిబ్బదుకు కొఱకు (భాస్క. కిష్కి. 532); కలఁచుట

కొఱకు (భాస్క. నుంద. 199); బ్రహ్మకొఱకు (భాస్క. యుద్ధ. 126); సందర్శనంబు కొఱకు (కళా. IV. 140); సిరికొఱకు (పాండు. II. 40).

ii. శేష షష్ఠీ రూపముపై: బభ్రుకొఱకునై (హరి. ఉ. VI. 260); * 'నాకొఱకు' అనుటకు 'నాదుకొఱకు' అని భాస్క. కిష్కి. 329లో ప్రయోగము గలదు.

iii. తద్ధర్మార్థక ధాతుజ విశేషణములపై: చేయుకొఱకు (భాగ. I. 233, IV. 531; కళా. II. 7); జరుగనీకుండుకొఱకు (భాగ. IV. 31); 'కొఱకు' పై మరల 'అయి' చేరును: సిద్ధించుకొఱకునై (వరాహ. VII. 36); మర్దించుకొఱకునై (శకుం. పరి. II. పు. 22; విష్ణుపు. II. 116), చూపు కొఱకు (కళా. III. 161), మొద.

* గుగ్గిలంబు వెట్టి కొఱకై (S. I. I. V. 529); ఆసీర్వాదంబు సేసికొఱకై (S. I. I. V. 1153)—వీనిలో వెట్టి = వెట్టే; చేసి = చేసే, అని యుండవలెనేమో.

iv. అవ్యయముపై: ఏమికొఱకై (భాగ. VIII. 440); మొద.

కై, కయి:—i. నాకై కసింగొని (నిర్వ. III. 43); నీకై పొరలితిమి (=నీవంకకు, (భార.ఉ.IV. 26); మాకై (భార. అశ్వ. IV.268); ధర్మరక్షణము నకై (భార. మౌ. I. 86); ఆతనికై వేదంబులు విధించె నఖలక్రియలన్ (హరి.ఉ. IV. 51); ఉదరపోషణకై (భార. విరా.II.218); అంబకై పూనివచ్చి (భార. భీ. I.54). నీకయి (భార. అశ్వ. III. 59); గంధమాదనంబునకయిచను చున్న (భార. ఆర. V. 414); నీకయికదా (భార. ద్రో. IV. 263); అమరులకయి సమరంబుసేసి (హరి. ఉ. II. 139); దానింగనుటకయి (భార. భీ. I. 209); దానికై కాదే (భాస్క. యు. 75); తనకై యొరులకయి (హరి. పూ. I. 129).

ii. నగాగమములేకుండ: ప్రాచేతనుకై (భాస్క. బాల. 2); బ్రహ్మ దత్తుకై (భాస్క. బాల. 322): వాయుపుత్త్రుకై (భాస్క. నుం. 492)

iii. కున్+ఐ=కునై: నీకునై (భా. అను. IV. 125); చేయుటకునై (భార. ఆర. VI. 82); * కు+అయి; కున్+అయి: అనునవిచేరి చతుర్థ్యర్థమును బోధించునట్లే 'కున్+కాన్' అనువాని కూడికవలనఁ గూడఁ జతుర్థ్యర్థము ద్యోతకమగును: ఉదా. నాకుఁగాన్ (నిర్వ. VI. 18; VII. 68); నుపర్వుల కుఁగా (ఉ. రా. I. పు. 23); తమ్మునికిఁగాఁగభీష్ముఁడు గన్నియలఁగొని పోయె (భార. ఉ. IV. 280); మాకుంగా దీనిని విడువవలయు (భార. ఆర. V. 438); వైన్యమునకుంగా నొచ్చియున్ (భార. ఉ. IV. 261); త్రావుటకుఁగాన్

(భార. అను. I. 227); ఒకపనికిఁగా (విష్ణుపు. VI. 142); దశబందానకుంగా (S. I. I. IV. 923, శక. 1300.), మొద.

పొంచె:—దీని వ్యుత్పత్తి యేమో నిర్ణయింప వీలులేదు. అఱవము లోని 'పొరుట్టు' అనుదానికిని దీనికిని సంబంధ మున్నదందురు. స్పృశ్ ధాతు జన్యమగు * 'స్పృష్టి' అనుదాని చతుర్థ్యేకవచనము 'స్పృష్టయే' అను దానికి ప్రాకృతమున 'పుట్ఠీఏ) అనియగును; అది తెనుఁగున 'పోంచె' అని యగుట కవకాశమున్నది. కొంచె మించుమించుగ 'స్పృశ్ ధాత్వర్థమంచే 'పొంచె' నుపయోగింపఁబడుచుండుటచే నీ వ్యుత్పత్తి సరియైనదేమో విచారార్హముగ నున్నది.

i. ప్రథమారూపమువై: విప్రులమంత్రులఁగా నొనరించితె కార్య సంప్రయోగముపొంచెన్ (భార. సభా. I.)

ii. తద్ధర్మార్థక ధాతుజవిశేషణములవై: హితమొనర్చు పొంచెన్ (హరి. పూ. VI. 64); జడిపట్టుపొంచె (హరి. పూ. VII. 160); ఋణంబు నీగుపొంచె (హరి. ఉ. I. 94); చేయుపొంచె (హరి. పూ. II. 106); మొద.

కోసము, కోసరము:—'కోసము' అను పదముగూడ చతుర్థీ విభక్త్యర్థకావ్యయముగ గ్రంథములందును వ్యవహారమునందునున్నది. ఇది కన్నడ మందలి 'ఓస్కర' శబ్దముతో సంబంధించినది. కన్నడదేశ ప్రాంతములవారగు నాంధ్రుల వ్యవహారమున నిది 'కోస్కరము' అని వినఁబడుచున్నది. 'అదక్కె + ఓస్కర' = అదకోస్కర, అను సంధిరూపము నాప్రాంతపు తెనుఁగువారు విడదీయునప్పుడు 'కోస్కర' అని వేఱుచేయుటవలన నీ రూప మేర్పడినది. 'కోస్కరము' అనునది 'కోసరము, కోసము' లుగా మాఱి యుండును. ఉదా:

ఉ. ఎవ్వరికోస మీవగలకేమి యిఁకం బదమంచు (అనిరుద్ధ చరిత్రము I. 111).

ఉ. స్థిరభక్తిని గొల్వ్ఁడీ పరా, ధీనులుగాక మీరు వనుదేవకుమారకు ముక్తి కోసమై (అప్పకవీయము IV. 314).

ఉ. భూసుతకోసమేఁ గనక - బొంకితినేనియు (ఉత్తర రామాయణము పుట 313).

సీ. ఎలమితోఁ గపిరాజు చెలిమి పాటించుట, నీ కోసమేకదా - నీరజాక్షి. (ఉత్తర రామాయణము పుట 317).

సీ. వలరాజుకోసమై యలవసంతుఁడు గుంపు సేసిన చిలుకతేజీ లనంగ.
(ఉత్తర రామాయణము I. 21.)

సీ. చెలువాయెఁ గొత్తసందుల వస్త్రమని యెంచుకొన నిడె పయ్యంటకోస మనును (నిరంకుశోపాఖ్యానము. II. 45).

ఉ. మా, కోసము తల్లిదండ్రి లిది - గోయదిగోయని చూచుటాయె.
(తిరుపతి వేంకటకవులు: నానారాజ సందర్శనము.)

తొగకంటికోసమై (రాధికా సాంత్వనము III. 118); ఆడిన కోసము (వైజయంతీ విలాసము III. 96); బంటుకోసమై (వైజయంతీ విలాసము IV. 5.) దాని కోసమై (హంసవింశతి III. 36); రాళ్లకోసమై (కాళహస్తీశ్వర శతకము 23).

ముక్తికోసరము (నరసింహశతకము 7); కూటికోసరముకై (నరసింహ శతకము 52).

ఇతర విభములఁ గూడఁ జతుర్థ్యర్థమును దెలుపుట గలదు: ఏఁగుదేవలయు టే పనిఁబూని (భార. విరా. II. 40); దేవహితార్థ మిమ్మహిం జనము నొందినారము (భార. ఆర. IV. 186); ఏమిటి కతంబునన్ (భార. ద్రో. II. 262); ఏమి గారణంబు వచ్చిరో (భాస్క. కిష్క. 14); ఇట్లు, నిమిత్తము, మొదలయినవి.

పంచమీ విభక్తి.

'పట్టి, వలన, కంటె ఇతి పఞ్చమీ' అని యాంధ్రశబ్దచింతామణి సూత్రము చొప్పననే బాలవ్యాకరణమునఁగూడ 'పట్టి, వలన, కంటె' అనునవి పంచమీవిభక్తి ప్రత్యయములుగాఁ బేర్కొనఁబడినవి. 'స్వాల్ప్యా' అను సంస్కృతత్వాంతరూపమునకుఁ బ్రాకృతరూపమగు 'పట్టి' అను దానినుండి యీ 'పట్టి' వర్ణకము గలిగినదనియుఁ జెప్పవచ్చును. వీనిలో 'పట్టి' అనునది 'పట్టు' అను ధాతువునకుఁ గ్వార్థకరూపము; 'గ్రహించి' అని దాని కర్థము. ఇది పదముల ద్వితీయావిభక్తి రూపములమీఁదఁ జేరుచుండును: జ్ఞానమునుబట్టి; చెప్పుటంబట్టి; ఒకప్పుడిది హేత్వర్థమున నన్నంతక్రియలమీఁదను జేరును: నీవుకలుగఁబట్టి, రాఁబట్టి, కాఁబట్టి, మొద.

'ఎట్టుసమకూరు వీరికి నీప్రభావ మీవు గలుగంగఁబట్టికా కిందువదన' (కాశీ. III. 44); సేవింపఁబట్టి (కాశీ. VII. 18); పావనాత్ముండిలఁ బ్రభవింపంబట్టి; (ప్రభులిం. పు. 111), మొద.

'పట్టి' ని హేత్వర్థమునఁ జేకాక యితరార్థములందును వాడవచ్చును; ఉదా. పెద్దగాలంబునంబట్టి (కాశీ. V. 275; VII. 140); నాటంబట్టియు (విక్ర. V. 215); తడవులంబట్టి (ప్రభా. III. 97; కళా. III. 116); మొద. పట్టి వర్ణకము పైయర్థములందు నేటివ్యవహారమునను గలదు: నీవు రాబట్టి ఈ

పనినెరవేరింది; వాడు ఇవ్వబట్టి యీ అప్పుతీరింది; అప్పటిబట్టీ యిక్కడనే ఉన్నాను; మొద. హేత్వర్థమున నొక్క. 'పట్టి'నేకాక యన్ని ధాతువుల క్త్వార్థక రూపములను వాడవచ్చును. ఉదా. వానితో చెప్పి లాభములేదు; కొట్టి ప్రయోజనము లేదు; చదివి ప్రయోజనమేమి? మొద. ధర్మనందనుఁడు కల్గం బట్టి (భార. ఆర. VI. 61); సత్యగుణనిష్ఠంబట్టి (హరి. పూ. I. 34).

2. "అపాయ భయ జుగుప్సా పరాజయ ప్రమాద గ్రహణ భవన త్రాణ విరా మాంతర్ధి వారణంబు లెద్దాననగు దానికి వలన వర్ణకంబగు. రాజ్యంబువలన భ్రష్టుండయ్యె; చోరునివలన భయపడియె; పాపంబువలన నేవగించె; అధ్యయనమువలన డస్సె; పాడివలనం బరాకువడియె; మైత్రునివలన ధనంబుఁగొనియె; మనువువలనంబ్రజలు వుట్టిరి; చోరునివలనంగాచె; భోగంబు లవలన విరమించె; తల్లివలన డాగె; శోకంబువలన వారించె;-బాలవ్యాకరణము.

మోహంబువలనఁ బ్రమునరులోభంబు (భార.ఆర. IV. 288); వ్రీతుఁడనై తి నీవలన (భార.ఆర. VI. 125); ఇట్టిట్టని సాలవకు రాజువలన నటు గైకే యిన్ (భాస్క. అయో. 86); సకలభయంబులవలనం బాసిన (హరి. పూ. I. 92); సత్రాజిత్తు జనార్దనునివలన శంకించి (హరి. పూ. III. 176); వారికంటె నీకేమిటివలనఁ దక్కువ (హరి. పూ. IV. 81); నీవలన సంతసిల్లితి (హరి. ఉ. X. 274);-ఎల్లవలనఁ గలుగు భువనవానులఁ బిలిచి (హరి. పూ. I. 134-ఇందు 'వలను' ప్రత్యేకపదముగానున్నది).

'వలనన్' అనునది దిగర్థకమగు 'వలను' పదమునకు సప్తమ్యేకవచన రూపము; ఆ రూపమే పంచమ్యర్థమునను వాడఁబడుచున్నది. ఇది 'వల్ల,' 'వల్ల' అనియు వికారము నొందినది. 'వల్ల, వల్ల' లర్వాచీన కావ్యములలోని కెక్కినవి. నేటి వ్యవహారమున 'వల్ల' యే కాని 'వలన, వల్ల'లు లేవు.

'వీ, ణా మానిం బచరించి తుంబురుని వ-ల్లం గన్న గాంధర్వవిద్యా మాహాత్మ్యము (చంద్ర భా. V. 206); తప్పునా, వల్లను గల్లెనంచు జన వల్లభుదేవి నొసంగనైతి (నిర్వ. వి. రా. VI. 218); అల్లేమ చను హాళాహళి, వల్లనెకాదు (బహులా. II. 56); ఈ కళానిధివల్ల నేక దా ..., ఈ వసుధని వల్లనేక దా ..., ఈ మహావిభువల్ల నేక దా ..., ఈ సత్ప్రభునివల్ల నేక దా ... (బిల్హ. II. 55); తేజినందితి మల్లధీరువల్ల (మధు.); చలిమలవల్లనుల్లసిలు చల్ల దనంబును నూనకుండినన్ (మను. II. 10); విశ్వమంత నీ, వల్లను సంభవించు (శివర. పు. 18); ఎవ్వనివల్లఁబుట్టు జగమెల్లను సంతతముం బ్రవర్ధనం బెవ్వని వల్ల లీనమగు నెవ్వనివల్లఁ దిరోహితంబునౌ (శివర. పు. 22); తన్నుఁగనుట వల్ల నీవల్ల ధారుణీవల్ల భాజ్ఞ,మాటి (సారం. III. 95); మొద.

'వలన' కు మాఱుగ 'కు' వర్ణకమును నొకప్పుడు గావ్యములందు వాడుటగలదు. ఉదా. రాజ్యంబునకు భ్రష్టుండయ్యె; చోరునకువెఱచె; మనువునకుం బ్రజలుపుట్టిరి; మొద. గ్రహణ, త్రాణ, విరా, మాంతర్థ్యర్థములం దీ కార్యము గలుగదు: మైత్రునికి ధనంబుఁగొనియె; చోరునకుఁగాచె; భోగంబులకు విరమించె, తల్లికిడాగె, అను నిట్టి ప్రయోగములుండవు. వ్యవహారమున నేఁడు 'వలన' కురూపాంతరమగు 'వల్ల' ను భయ, పరాజయ, గ్రహణ, భవ నార్థములందే వాడుచున్నారు. దొంగలవల్ల భయము; చదువువల్ల అలసట; వారినల్ల పుచ్చుకొన్నాను; గింజలవల్ల మొలకలుపుట్టుతవి; మొద. నేఁడు 'రాజ్యమువల్ల భ్రష్టుడైనాడు; పాపమువల్ల అసహ్యించుకొన్నాడు; ధర్మమువల్ల పరాకుపడినాడు; చోరులవల్ల కాపాడినాడు; తల్లివల్లదాగినాడు, అను నిట్టి వాడుకయున్నను వాని యర్థమునందు చాల మార్పుగలిగినది. ఇందు 'వల్ల' కు 'కారణముచేత' అను నర్థము కలిగినది. 'నేఁడు రాజ్యమువల్ల భ్రష్టుడైనాఁడు' మొదలగువానిలో భ్రష్టతకు రాజ్యమును, ఏవకుఁబాపమును, పరాకునకుధర్మమును, రక్షణమునకుఁ జోరులును, దాగుటకుఁ దల్లియుఁ గారణములను నర్థము గలుగును. 'వలన' కీయర్థమున నర్వాచీన కావ్యములందు ప్రయోగములు గలవు. అందువలన (పాండు. II. 225); మొద. 'ఆపని నావల్లకాదు' మొదలగు వాడుకలును వ్యవహారమునను నర్వాచీన కావ్యములందును నున్నవి.

'ఉండి' యను క్త్వార్థకరూపము పంచమీ విభక్తి ప్రతిరూప కావ్యయముగా నుపయోగింపఁబడినది. అది ద్రుతముతోఁ గలిసి 'నుండి' యై హలాదిగనే విభక్తిప్రత్యయముగఁ బరిగణింపఁబడుచున్నది. వ్యవహారమున 'నుండి'యేకాక ద్రుతముతోఁగూడిన 'ఉంచి' యను క్త్వార్థకరూపమును బంచమీవిభక్త్యంతముగ నిలిచినది. 'ఉండి' 'నుండి' యైనట్లే 'ఉంచి' 'నుంచి' యైనది. ఈ 'నుంచి' ప్రత్యయమును గవులును వాడియున్నారు.

గీ. కాంచి యమ్మంత్రి యెచ్చోట-నుంచివచ్చె. (కృష్ణరాయవిజయము IV. 28.) శా. ...న, న్నుంచే; నాఁటనుంచి (దశావ. పు. 64, 298); అప్పటినుంచి (దశావ. పు. 206); మణిగవాక్షులనుంచి వేనూఱుఁగాంచి (ఉషాక. V. 70); మొద.

'ఉండి' పదము కావ్యములం దొకప్పుడు వలన వర్ణకమున కను ప్రయుక్తమగును. ఉదా. హిమగిరివలననుండి గంగవెడమె; నాకంబువలన నుండి నారదుండువచ్చె, మొద. కదుపులవలననుండి వచ్చెనందగోపుఁడు (హరి. పూ. V. 180.) 'ఉండి' తొలుత సప్తమీ రూపములమీఁదనే వాఁడ

బడుచుండెను. అఱకటనుండి (హరి. పూ. VII. 105); పిన్ననాఁటనుండే నియు (భాగ. VII. II.); పసిపాపనాఁటనుండియు (హరి. ఉ. VIII. 263); అనేకజన్మములనుండే నన్ను (బం. రఘు. శత. 13); వ్యవహారమునను 'వల్లనుండి, వల్లనుంచి' అని వాడుటకలదుగాని యవి హేత్వర్థమున మాత్ర ము వాడఁబడుచున్నవి.

'ఉండి' పదమును 'వలనన్' అను 'వలను' శబ్దము సప్తమ్యేకవచన రూపము మీఁదనేకాక యితరపదముల సప్తమీ రూపములమీఁదను, ద్వితీయా రూపములమీఁదను గూడ వాడవచ్చును: ఉదా. సప్తమీ రూప ములపై: వనమునను౦డి వచ్చె, వనమందుండివచ్చె, వనమునందుండివచ్చె, వనములనుండివచ్చె, వనములందుండివచ్చె, వనములయందుండివచ్చె; ఊర నుండివచ్చె, ఊరియందుండివచ్చె, ఊళ్లనుండివచ్చె, ఊళ్లయందుండివచ్చె; గగనమందుండివచ్చి (భాగ. XII. 900); 'ఎందు' పైఁగూడ 'ఉండి'చేరును: ఎందుండిరాక (భార. శాం. V. 7); ద్వితీయారూపములపై: వనమునుండి వచ్చె, ఊరినుండివచ్చె. నేటివ్యవహారమున ద్వితీయారూపములమీఁదనే 'ఉండి' చేరుచుండును. 'నన్నుండి యీవెలలందవలసె (రాధికా. III. 70); నిన్నుండి (రాధికా. III. 22); తన్నుండి (రాధికా. III. 21); అను నిట్టి ప్రయో గము లర్వాచీనములు. 'ఉండి' పదమును వ్యవధానముతోఁగూడ వాడ వచ్చును: ఉదా. ఎన్నాళ్లనోయుండి = ఎన్నాళ్లనుండియో (పాండు. III. 38.)—'ఉంచి, ఉండు'లు షష్ఠీరూపముల మీఁదను నర్వాచీనకృతులందును నేటి వ్యవహారమునను గాన్పించుచున్నవి. అప్పటినుంచి (దశావ. పు. 206); నానుంచి, మీనుంచి, మొద.

పూర్వకృతులందు పంచమియందు 'కోలెన్' అను పదమును వాడు చుండిరి. ఇది ప్రథమా, సప్తమీ విభక్త్యంతరూపములమీఁదను, భూతా ర్థకధాతుజ విశేషణముల మీఁదను వాడఁబడును: ఉదా. పాపగోలెన్ = చిన్నతనమునుండియు (శకుం. పరి. II. పు. 25); అన్నిదినంబులం గోలెన్ (శకుం. పరి. I. పు. 19); పుట్టినకోలెను (భార. ఆర. V. 10; హరి. ఉ. VI. 207; VIII. 204; హరి. పూ. II. 207 నను చేరినకోలెను (హరి. పూ. IX. 55): గోగ్రహణంబునఁగోలె (భార. ఉ. III. 92); విన్నకోలె (భాస్క. యు. 156); కనినప్పటఁగోలెను (భాస్క. అర. I. 149); (నిర్వ, IX. 53).

'కంటె' వర్ణకమును 'కు+అంటె' అని విడఁదీయుదురు. దీనికిఁ గన్నడ మున సరిపోవు ప్రత్యయము 'అకి (క్కి)ంత' అనునది. ఇది 'అకె+ఇంత' అను వాని సంధివలన నేర్పడినది. 'అకె' లోని తొలి 'అ'కారము షష్ఠీబోధక ప్రత్యయము; దానిపైఁ జతుర్థ్యర్థక 'కె' ప్రత్యయముచేరినది. ఇట్లేర్పడిన

'అకె' వై 'ఇంత'=ఇంక (ను) అనునవ్యయము చేరి 'అకిన్త' అను రూప మేర్పడినది. వైయాకరణులు చేయు ప్రకృతి ప్రత్యయవిభాగమువలన భాషా తత్త్వవిషయమున నెట్లు తప్పుదారిఁ బడుదుమో యీ 'అకిన్త' అను ప్రత్యయ చరిత్రమువలనఁ దేటపడఁగలదు.

తెనుఁగు: దానికంటెను = కన్నడము: అదక్కిన్త = దానికింకను (నిదియెక్కువ).

కంటె వర్ణకము (i) అన్యార్థాదియోగజమగు పంచమికిని (ii) నిర్ధారణ పంచమికిని నగును. అన్యము, ఇతరము, పూర్వము, పరము, ఉత్తరము, దక్షిణము, సమీపము, దూరము, దగ్గఱ, ఎక్కువ, తక్కువ, మేలు; మొదలయిన వన్యాదులు. రామునికంటె నన్యుఁడు ధానుష్కుఁడులేఁడు; లోభము కంటె నితరము దోషములేదు; దానికంటె నిదిపూర్వము; దీనికంటె నది పరము; దానికంటె నిది యుత్తరము; దీనికంటె నది దక్షిణము; దానికంటె నిది సమీపము; దీనికంటె నదిదూరము; దానికంటె నిది దగ్గఱ; దీనికంటె నదియెక్కువ (తక్కువ, మేలు); మొద. ఇట్టియెడల 'కంటె' వర్ణకమునకు మాఱుగ 'కు' వర్ణకమును వాడవచ్చును. రామున కన్యుండు ధానుష్కుండు లేఁడు; మొద.

నిర్ధారణమందు: జానపదులకంటె నాగరులు వివేకులు; మానహాని కంటె మరణముమేలు. ఇందు 'జానుపదులకు నాగరులుమేలు' మానహానికి మరణముమేలు, అని 'కంటె' కు 'కు' వర్ణకమాదేశముకాదు.

i. కంటెవర్ణకము ప్రథమైకవచన రూపముపైఁ జేరవచ్చును = చేయుటకంటె (భార. ఆర. VII. 18); తండ్రికంటె నెక్కుడు (భాస్క. యు. 325); సడికంటెఁజావుమేలు (భార. ఆర. VII. 293); జంబూద్వీపంబుకంటె (భార. భీ. I. 27); బలికంటెఁ బూర్వజుండు (హరి. పూ. VI. 66).

ii. 'కంటె' షష్ఠీరూపములమీఁదను జేరును; బహువచనమున షష్ఠీ రూపములమీఁద మాత్రము చేరును; ఎల్ల జనులకంటెను ఘనుఁడు (భార. ఆర. IV. 206); కుంతీతనయుఁడు మీకంటె వృద్ధతముఁడగు పురుషుండు (భార. అర. IV. 360); ఒక్కఁ డొక్కనికంటె= ఒకనికంటె నొకఁడు (భార. ఆర. V. 291); ఆకసంబు దానికంటెఁ బెద్ద (భార. శాం. IV. 196); తొంటి కంటెను (భాస్క. యు. 628); ఇంతటికంటెన్ (హరి. ఉ. VII. 105); ఇంద్రియములకంటె మనము, అహంకారతత్త్వ మంతకంటె; దానికంటె బుద్ధి; బుద్ధికంటెఁ బ్రకృతియెక్కుఁడు (భార. అను. IV. 219); మునులకంటె మీఁదై యొప్పును (హరి. పూ. I. 59); మొద.

iii. ఒకప్పుడు 'కంటె' చేరునప్పుడు ప్రథమా రూపముపై 'న' వర్ణముచేరును: ఇంద్రలోకమునకంటె మీఁద (భార. ఆర. VI. 132).

'కంటె'ననురూపము పదముల పైరూపములమీఁదనే కాక క్రియావిశేషణముల మీఁదను మొదటినుండియుఁ జేరుచున్నది.—

కాంచుకంటె (భార. ఆర. V. 349); రవియుదయించుకంటెమును (నిర్వ. VII. 139); ప్రకటించుకంటె (నిర్వ. VIII. 20); చనుదెంచుకంటె (భాస్క. యు. 1290); చెడుకంటెన్ (హరి. పూ. V. 219); ఒనర్చుకంటెన్ (హరి. పూ. VIII. 67). మనుపకుండినకంటెఁ గల్మషముగలదె (విక్ర. III. 93); అందినకంటె సంతసమునందె లతాంగి (విక్ర. V. 27); ఏలినకంటెను (విక్ర. VII. 22); కోసినకంటె (శకుం. పరి. II. పు. 39); మేల్కనుకంటె (వరాహ. VIII. 7), మీర లిద్దఱువచ్చినకంటెన్ వరమింక నొండు గలదె (వరాహ. VIII. 39) మొద.

'కంటె' వర్ణక మవ్యయములమీఁదను జేరును: మునుకంటె (కవిక. II. 99); చెప్పినంతకంటెను (భార. ఉ. III. 68); అంతకంటెను బలవంతులు (భార. ఉ. II. 199); ఇంతకంటెను (భార. ఆర. IV. 379); హరి. పూ. VI. 72; IV. 164; [విభక్తిప్రతిరూప కావ్యయములు విభక్త్యంతరూపములపైఁ జేరుచుండుట సాధారణముగఁ గాన్పించుచున్నది. చేయుటంజేసి, వనమునయందు, నాఁటంగోలె, హిమగిరివలననుండి మొద. ఇట్లే 'కంటె' వర్ణకమును నితర విభక్తి ప్రత్యయములపై వ్యవహారమున నుపయోగింపఁబడుచున్నది. నేటి గ్రంథకర్తలనేకు లిట్టి ప్రయోగములను దమ గ్రంథములందు చేయుచున్నారు: ఉదా. ద్వితీయావిభక్తిమీఁద; ధనమునుకంటె ధర్మమును ప్రేమించుటమేలు; తృతీయావిభక్తి: ఈ పనిని వానిచేతకంటె వీనిచేతచేయించిన బాగుగఁజేయును; నోటితోకంటె చేతితోలేదని చెప్పుట మంచిది; ఉద్యోగము కోసముకంటె వ్యాపారముకోసము ప్రయత్నించుట లాభకరము; పుస్తకములనుంచికంటె లోకమునుంచి యెక్కువజ్ఞానమును సంపాదింపవచ్చును; తండ్రివల్లకంటె తల్లివల్ల మనమెక్కువ యుపకారమును బొందుదుము; ఆమందుబట్టికంటె దీనిఁబట్టి యెక్కువ నయమైనది; ధనమునింటికికంటె పొలములకు పెట్టుటమంచిది; చెంబులోకంటె బిందెలో నెక్కువ నీళ్లు పట్టును. ఇట్టివ్యవహారమపరిహార్యము. ఈ నుడికారమును బూర్వాంధ్రములోనికి మార్చుట చాలఁగష్టము; మార్చిన నసహజమగును. ఇట్లే యితర విభక్తి ప్రత్యయములను వ్యవహారమునఁ గుదురుకొన్నవి: దానిలోనుంచి, మొదలయినవి.]

'కంటె' వర్ణకమునకుమాఱుగ 'కన్న'వర్ణకమును గ్రంథములందును వ్యవహారమునందునుజేరినది: ప్రాణములు నిలుపుకన్న ధర్మంబుగలదె (పాండు. IV. 160); నా, కన్న దురాత్ముఁడున్ ...నీ, కన్న మహాత్ముఁడున్ (దాశ. శత. 59. ప్రాస).

రాకమున్ను, పోకమున్ను-మొదలగువానిలో వ్యతిరేకక్రియార్థక రూపములు పంచమ్యర్థమును గలిగియున్నవి. పంచమ్యర్థమున 'వెంట, చేసి, కతన, కతనఁజేసి, మొదలగు పదములునుఁ బ్రయోగింపఁబడును : జూదంబువెంట మోసపోయి (భాస్క. ఉ. I. 22); పనివెంటను (భార. విరా. I. 65); కార్యంబులచేతఁజేసి (భార. శాం. IV. 283); ననుం గొనియాటఁజేసి (భార. ద్రో. I. 73); భూషణజాలంబు కతన (భార. భీ. I. 83); మీదయ పెంపుకతనఁజేసి (భార. స్వర్గా. I. 84).

షష్ఠీవిభక్తి.

"లోపల, కి, కు, యొక్కాన్యా" అని యాంధ్రశబ్ద చింతానుణి సూత్రము. చిన్నయసూరి 'కు, యొక్క, లోపల' లనుమాత్రము షష్ఠీ ప్రత్యయములుగఁ బేర్కొన్నాఁడు. 'కి' వర్ణకమును 'కు' నుండి మఱియొక సూత్రముచే నాతఁడు సాధించినాఁడు. అట్లే 'లో' అనువర్ణకమును 'చే, తో' లతో సాధించుకొన్నాఁడు. ఈ ప్రత్యయములలో 'లో, లోపల' లు వాస్తవముగ 'అందు' అనునర్థమును గలిగి సప్తమీవిభక్తి ప్రత్యయములుగఁ బరిగణింపఁబడవలెను. 'కి, కు' లు తక్కిన ద్రావిడభాషలలోని 'కు, కె, గె, ంగె' అనువానితో సంబంధించినవై చతుర్థ్యర్థమును గలిగి యుండుటచే వానిని చతుర్థీవిభక్తి ప్రత్యయములుగనే పరిగణింపవలెను. కావున, స్వస్వామి సంబంధసూచకమగు శేషషష్ఠి యొక్కటిమాత్రమే షష్ఠీవిభక్తిగ మిగులుచున్నది. 'యొక్క' అనునది శేషషష్ఠీ ప్రత్యయము; కాని, దానిని సాధారణముగ నెవ్వరును వ్యవహారమున వాడుటలేదు. కావ్యములందు దానినెవ్వరును వాడియుండలేదు.

ద్రావిడభాషలయందు శేషషష్ఠ్యర్థమును 'అ' అను ప్రత్యయము తెలియఁజేయుచుండును. ఉదా. కన్నడము: ప్ర. ఏ. రామను; ష. ఏ. రామన; ప్ర. ఏ. హరి, ష. ఏ. హరియ; ఒకప్పుడీ 'అ' వర్ణము చేరుటకుఁ బూర్వము కొన్ని యాగమాదేశములు ప్రకృతిపైఁ జేరుచుండును. ఉదా. కన్న. మాతిన =మాటయొక్క; మరద = చెల్లియొక్క; అదఱి = దాని యొక్క; తమి. రామనుడైయ = రామునియొక్క; మొద. తేనుఁగునను నీ 'అ' వర్ణమే శేషషష్ఠియందు ప్రకృతులపైఁ జేరుచుండును. కాని, కొన్ని

యెడల నేకవచనమున నది సాధారణముగ లోపించును; ఒకప్పుడది 'ఇ' వర్ణకముగ మాఱును: రాముని, శంభుని, మొదలగు వానికి కన్నడరూపములు 'రామన' 'శంభువిన' అనునవి. 'ఊరి, ఇంటి, జాతి, ఓటి' మొదలగు వాని యందు 'ఇ' వర్ణకమే సంబంధార్థమును దెలుపుచున్నది. తెనుఁగున 'అ, ఇ' లంతమందు గలశబ్దములపై నెట్టిప్రత్యయమును జేరకయే సంబంధార్థ మేర్పడును. సీతమాట, హరినేర్పు, మాటతీరు, కోతిచేష్ట, మొద. ఉకారాంత పదములపైఁ గూడ నెట్టి ప్రత్యయమును జేరదు. ఉదా. వనముతోఁట, చెట్టు కొమ్మ, మొద. కాని, వానిపై నజంతపదము చేరునపు డా రెంటిమధ్యను నగాగమము గలుగును; రాజునాజ్ఞ, మోమునందము, మొద. ఒకప్పు డర్వాచీన కృతులలో నీ నగాగమముకాని ప్రయోగములును గానవచ్చుచున్నవి : ఉదా. ఏనుందము మందయాన ముఖమందము మీఱు నవారవిందమున్ (విజవి.)—ఏకవచనమున నిట్లున్నను పదముల బహువచనమున 'అ' వర్ణకమే షష్ఠియందు తెనుఁగున సంబంధార్థమును దెలియఁజేయుచున్నది. ఉదా. రాముల, మాటల, చెట్టుల, హరుల, వనముల, మొద.

కు (కి)

1. తుల్యార్థము తెలుపనలసినపుడు 'తోడ' వర్ణకమునకు మాఱుగ 'కు' వర్ణకమును వాడవచ్చును: మైత్రుండు చైత్రునితోడఁ దుల్యుండు; మైత్రుండు చైత్రునికిఁ దుల్యుండు.

2. వచ్యర్థా ముఖ్యకర్మమునకు ద్వితీయా ప్రత్యయమును, తోడ వర్ణకమునే కాక 'కు' వర్ణకమును జేర్పవచ్చును: వాఁడు నన్నిట్లనియె, నాతోడ నిట్లనియె, నా కిట్లనియె.

3. చతుర్థీ ప్రత్యయములగు కై, కొఱకు లకు మాఱుగఁ దఱచుగఁ గువర్ణకమే యుపయోగింపఁ బడును; జనకుఁడు రామునకుఁ గన్యనిచ్చెను; పురుషార్థంబునకు యత్నింపవలయును.

4. కొన్నియెడలఁ గంఠ్య వర్ణకము స్థానమునఁ గువర్ణకము వచ్చును: రామున కన్యుండు థానుష్కుండు లేఁడు.

5. ఈ క్రింది ధాతువులతో సంబంధించిన విశేష్యాదులపై సాధారణముగఁ బూర్వ కావ్యములందును గొన్నియెడల నేఁడును గువర్ణకము చేరుచుండును:—

(1) అగపడు: ఇంచువిల్తుని యలరమ్ముల బారికి నగపడ్డ భామలు (నిర్వ. I. 32); మనబారి కగపడు (భార. విరా. V. 16); అనిలతనయు బారి కగపడు (భార. భీ. III. 80); బంధుల కగపడ్డ (భార. విరా. II. 70).

(2) అగు: తన తేరువ్రాయెడు తెరువునకై నంతసేన (భార. ద్రో. III. 141); ఉరవడికిం గాక (భార. ద్రో. I. 387), వేఱొక్క పనికింగాను (భార. విరా. I. 286).

(3) అను: అమ్మునిం కనియె న ద్దనుజవిభుఁడు (నిర్వ. V. 43;—ముని ననియె, మునితో ననియె, అనియు ననవచ్చును).

(4) అలుగు: విప్రున కలుగంగాఁ దగదు (భార. ఉ. IV. 312.)

(5) ఇచ్చు: నాకు భండన మిమ్ము (భాస్క. కిష్కిం. 159.)

(6) ఉరులు: మధుపకులము లబ్జవనముల కురులంజొచ్చె (భార. విరా. II. 237).

(7) ఉఱుకు: వాజుల కుఱుకు (భాగ. VI. 270); ధర్మసూతి యున్న తిట్ట కుఱికి (భార. భీ. III. 219); గుఱ్ఱంబుల కుఱికి (భార. భీ. II. 71); లేళ్ళ కుఱుకు తెఱంగున (భార. ఉ. II. 139); మీ తండ్రి కుఱికి (భార. కర్ణ. II. 329); అతనిక యుఱికెద (భార. విరా. VI. 246);-ఇట్టి యెడల నేఁటి వ్యవహారమున 'పై, పైకి' అని 'కు' వర్ణమునకు మాఱుగ నుపయోగింపఁ బడును).

(8) ఊఱడిల్లు: ఇట్టి పనికి నూఱడిల్లి (భార. విరా. II. 30).

(9) ఎక్కు: నీ భక్తి మగనికెక్కు (భార. ఆర. VII. 235); ఒక్కఁడు పెక్కండ్ర కెక్కిన (భార. విరా. III. 164); నీ దృష్టికి నెక్కున్ (భార. విరా. I. 279); గభీరత రాశికెక్కు (భార. ద్రో. I. 82); కీర్తికి నెక్కు (భాస్క. యు. 2084); వాసికెక్కు (భార. కర్ణ. I. 215); వాసికి నెక్కు (భాగ. II. 124; IV. 595); కెలసం బెవ్వరి కెక్కెడున్ (భార. సౌ. I. 24); లెక్కకు నెక్కుఁడు (భార. VI. 174).

(10) ఎత్తు: ఆజికెత్తుట (భార. ఉ. IV. 165); రణంబునకు నెత్తి (భార. స్త్రీ. II. 29).

(11) ఒల్లు: నిష్ఠురతకుఁ జాల నొల్లన్ (భార. భీ. I. 181).

(12) ఓర్చు: ఆ చాలుట కోర్వవలయు (భార. విరా. III. 110); వివిధమైన నాపదల కోర్చెద (భార. విరా. II. 328); కయ్యాన కోర్తురు(భార. ఉ. IV. 166); మీ రీతక్కువ కోర్చితిరి (భార. ద్రో. II. 266); కోల్తల కోర్వక (భాగ. VI. 276).

(13) ఓహాటించు: కవ్వడికి నోహాటింపక (భార. ద్రో. III. 45).

(14) కలియు: నీకునేఁ గలిసితిన్ (భాస్క. అర. I. 138).

(15) కలుగు: నాకు నేర్పుగలదు (భార. విరా. I. 81; నన్నయ: నేను నేర్పుగలను); నాకు బొంకుగల్గినయేనిన్ (నిర్వ. V. 66); (సైన్యము) ఒక

యక్షౌహిణికిం గలిగి యొప్పె (భార. ఉ. I. 221, 228); కార్యమునకు ఖడ్గ మునకుఁ గలవాఁడై (భార. ఉ. 1. 281); శాంతనవుండు సర్వకురుసంతతికిం గలవాఁడుగాఁడె (భార. ఉ. II. 164); పెయ్య కర్మిలి గలదు (భార. అను. II. 427); వారి కగ్గలము గలరు (భా. దో. II. 342.)

(16) కవియు: భీష్మునికిఁ గవిసె (భార. విరా. V. 293); మహా పార్శ్వుండు ... గవిసెఁ గపినాథునకున్ (భాస్క. యు. 1013); కపిసేనకుం గవిసి (భాస్క. యు. 1324); కపిసేనయెల్లఁ గోటకుఁ గవిసెన్ (భార. అర. VII. 69).

(17) కాల్దివ్వు: కయ్యమునకుఁ గాల్దివ్వు (భార. శాం. III. 15.)

(18) కూర్చు: పనికిఁ జాలఁ గూర్తు నేను (భార. విరా. I. 101); అహింసకుఁ గూర్మి గడుంగలఁ డతండు (భార. ఉ. II. 7); నీకు విభుండు గూర్చు (భాస్క. అయో. 11); ఇతనికిఁ గూర్తురేని ధనమిత్తురు (భార. ఉ.II).

(19) కైకొను: ఒక చీరికిం గైకొనక (భాగ. IV. 326); కానికిఁ గైకొనక (హరి. ఉ. VII. 37).

(20) కొను: చీరికిం గొనక (భార. భీ. II. 258); ఒక చేరికిం గొనఁడు (భా. విరా. V. 11); చీరికిం గొనఁడు (భా. దో. III. 298); కులంబునకు గుద్దలి గొని (భార. శల్య. II. 328).

(21) కొలుపు: క్రియలకుం దార్కొల్పి (భాగ. III. 928).

(22) చను: ఏమి పల్కఁ తేని నీకుం జనియెఁ బొమ్మి (భార. దో. V. 109).

(23) చాలు: నిష్ఠురతకుఁ జాల నొల్లన్ (భార. భీ. I. 181); కీలారితన మునకునేఁ జాలుదు (భార. విరా. I. 100); పరిచారికా ధర్మములకు నెల్లఁ జాలి వర్తించితి (భార. విరా. I. 316); నీచములగు పనులకు నేఁజాలకునికి (భార. విరా. II. 96); అనికిఁ జాల నేను (భార. విరా. IV. 59); వారు ధర్మంబు సెడుటకుం జాలరు (భార. ఉ. I. 288); అచ్చోటి కతనింజాలించి (భార. దో. IV. 46); మీ నిదుర సెడుటకుం జాలక (భార. శాం. I. 22); నీచము లయ్యెడు పనులకు నా చాలమి యెఱింగి (భార. విరా. I. 318); నొప్పించుటకుం జాల (భార. భీ. I. 194); నీచములగు పనులకేను సాలకునికి (భార. విరా. II. 96); భారంబునకుఁజాలి (భార. ఆర. IV. 242); వుర్వీ హితులుయజ్ఞప్ర యోగ విశేషంబులకుఁ జాలియుండునది (భార. ఆర. VI 71.)

(24) చొచ్చు: తీరునకుం జొచ్చియున్నవారు (భార. దో. IV. 156); చూపునకుఁ జొరవయీకున్నన్ (భార. దో. V. 86); దొడ్డకుఁ జొచ్చినన్ (భార. మౌ. I. 185); తఱికిఁజొరుము (భార. ఉ. IV. 191); ఏను దీనికిఁ జొర

నేల (భార. భీ. I. 186); చెనంటి తెఱంగునకుఁ జొచ్చి చెడిపోవుదుఁదిక్ (భార. ఆర. VI. 19); తఱికిఁజొచ్చి (భార. భీ. II. 183).

(25) డాయు: కొలనికి డాసెన్ (భార. ఆర. VII. 397).

(26) తప్పు: ఈ వనభూమి ... వసతికిఁదప్పె (హరి. పూ. VI. 15); యీ ధర్మ్మానకు దప్పినా (S. I. I. IV. 280).

(27) తలకడచు: తోడంబుట్టువునకుం దలకడచి (భార.దో్. I. 198).

(28) తిగుచు: నీరికిందిగిచి (భార. దో్. III. 305).

(29) తెగు: పోరికిఁదెగిరి (భార. ఉ. IV. 167).

(30) తెచ్చు: నాలుకకుఁ దెచ్చినమాట (భార. కర్ణ. II. 11).

(31) తొలఁగు: అనికిఁ దొలఁగి చను (భార. దో్. I. 229); సకలదురితములకుఁ దొలఁగింతు నిన్ను (భార. భీ. I. 224); రథంబు ... సమరప్రదేశంబునకుఁ దొలంగఁ బఱచె (భార. ఆర. VI. 8).

(32) త్రుంచు: శల్యుచాపంబు ముష్టికిం ద్రుంచినన్ (భార. దో్. III. 223).

(33) దాఁటు: ఉర్వికి దాఁటిపోయె (భార. దో్. IV. 150).

(34) నవ్వు: దీనికి నవ్వుదురు (భార. విరా. IV. 189).

(35) నేర్చు: ఇంతకు నేర్చు నీకు (భార. విరా. I. 2); మీరలాపనికి నేర్తురే (భార. అశ్వ. I. 148); నేర్తురాయుధములకెల్ల (భార. ఉ. IV. 266); పరలోకసౌఖ్యముల్ గనుటకు నేరరు (భార. ఆర. IV. 176); భీముఁడు గదకు నేర్చు (భార. ఉ. II. 217).

(36)పట్టు: నాకెట్టు మనంబు వట్టు (భార. విరా. II. 192).

(37) పుచ్చు: మద్రనాథుని చనియెడు మార్గమునకుఁ బుచ్చి (భార. ఉ. I. 92).

(38) పెట్టు: ధృతికిఁ బట్టుపెట్టు (భార. విరా. II. 299).

(39) పొందు: అతనికి నెట్టియెడల దురిత మేలపొందు (భార. ఆర. VI. 332.)

(40) మార్కొను: సేనకు మార్కొనన్ (భార. విరా. V. 279); దీనికి మార్కొనఁజాలెడు దానికి (భార. విరా. II. 9).

(41) మీఱు: వృత్రు బాహుబలం బలవికి మీఱెను (భార.ఉ. I. 126) ఇట్లే, మిగులు.

(42) మెచ్చు: నీకు మెచ్చుగన్ (భార. ఆర. IV. 397); ఇట్లే, నీకు మెచ్చితిని; మొద.

(43) మేకొను: కీడుపాటునకు మేకొనఁ జాలదు (భార. విరా. I. 103).

(44) రోయు: అతని యభిప్రాయంబునకు రోసి (భార. ద్రో. I. 112).

(45) వచ్చు: భవదుదారవాగ్భంగికి మెచ్చువచ్చె (భార. ఆర. VII. 224); నేను నరుని చిత్తమునకు వచ్చువాఁడ (భార. విరా. I. 285); నను ముట్ట నెవ్వరికి వచ్చు (భార. విరా. II. 104); నేను మహీవరుని చిత్తమునకు వచ్చువాఁడ (భార. విరా. I. 285); ఇట్టి కష్టమునకు వచ్చితిని (భార. ఆర. VI. 20); సారసానకు వచ్చిన చందమునను (భార. భీ. I. 142); ఏటు పోటు తలకు వచ్చి (భార. కర్ణ. III. 197.)

(46) వేడ్కసేయు: పాండుతనయు లని నేతకు వేడ్కసేయుట (భార. విరా. III. 197).

(47) వ్యసనపడు: పేర్మికి వ్యసనపడక (భార. శాం. V. 324).

(48) సంతసమందు: నకుల సహదేవులు దానికి సంతసమంది (భార. ఉ. III. 144).

(49) సైఁచు: ఈ దుర్భాషితములు మాకు సైఁపవు (భార. ఆర. IV. 345); మనుజుగా నిన్నుఁ గను తప్పు మాకు సైఁపుము (హరి. పూ. VII. 237)—ఇట్లే, సహించు, సైరించు, కోపించు, కరుణించు, మొదలగు ననేక ధాతువులతో 'కు' షష్ఠీకారకము ప్రాచీనకృతులందు గానవచ్చుచున్నది.

అర్వాచీనకృతులం దిట్టి షష్ఠీకారకమున మార్పు గలిగినది: ఇతనిపై నలుగవలదు (భాస్క. యు. 1739; పూర్వకృతులు: ఇతని కలుగవలదు); నా బాల్యంబుఁ గరుణసైఁపవలయు (భార. ఆర. VII. 334; నన్నయ: నా బాల్యంబునకుఁ గరుణసైఁపవలయు); ఘోరదుఃఖవేదనములు సైఁచె (భార. ఆర. V. 334; నన్నయ: వేదనములకు); దానిపయికిన్ లంఘించినన్ (భార. ద్రో. IV. 235; పూర్వకృతులు: దానికి లంఘించినన్).

కు-వర్ణకము నుపయోగమును డెలుపు కొన్నిప్రయోగము లీ క్రింద పొందుపఱుపఁ బడుచున్నవి:—

(i) మదలోభిత్వములు లేవు మందునకయినన్ (భార. ఆశ్ర. I. 104); పెండ్లికిఁ బిలిచిన యట్లు వికచహృదయుఁడై (భార. విరా. II. 323); చెవికిం జేదగు నీవాక్యము (భార. ఉ. II. 94); పగకు మేలిమి లేదు ధ్రువంబు (భార. ఉ. III. 21); కంటికిన్ తెప్పయుఁబోలె (భార. ఉ. IV. 114); అనికి రక్కసుఁడు (భార. ఉ. IV. 222; చూ. తిండికి తిమ్మక్క; పనికిబొమ్మక్క); మీరులేక వేఁగునె మాకున్ (హరి. పూ. V. 231); అందుకుఁ దోడు (భోజరా. VI.142);

అందు = అది; అందుకు = దానికి); నడపుకవచ్చేటందుకు (S. I. I. IV. 280; వచ్చుకొఱకు); మెట్టునకుఁ జన్నె తరములు వెట్టిచూడ (హరి. పూ. VIII. 70); దానికేను సంవాదము సేయువాఁడ (భార. అను. I. 188); వలసిన కడ కేఁగెద (భార. విరా. I. 224); తమతల్లితండ్రికి = తల్లికిని దండ్రికిని = తల్లిదండ్రులకు (S. I. I. IV. 919); తమతల్లిందండ్రికి = తల్లికినిదండ్రికిని= తల్లిదండ్రులకు (S. I. I. IV. 751); ఇట్టిపనికి నూఱిల్లి = ఇట్టిపనిచేయుటకు సనూఢానపడి (భార. విరా. II. 30); ఒక్కడుగు నేఁగెడుదానికి నోర్వ = ఏఁగుటకు (భార. విరా. 148); ఎల్లవెంటకును గొఱంతలేక = దేనికిని (భార. ఉ. II. 77); దండుపుత్త్రులమాత్రకు భయము నాకు నెక్కుడిది (భార. ఉ. IV. 216); కాలముగాదు దానికిన్ (భార. భీ. I. 159); వరవునకు నల్లినట్టులు సరకుగొనక (భార. విరా. III. 185); క్రొత్తముట్టున కియ్యకొలుపు వెరవు (భార. విరా. I. 95); ఇట్టిమహిమ కలిమికిఁ గతమెయ్యది (భార. ఆర. IV. 189); సమ్మదప్రారమునకు గఱువతనమను బలితంపుఁ గట్టవెట్టి (భార. విరా. III. 55); చూడ్కికిఁ జుబ్బనఁజూఱు (భార. విరా. II. 86); పెట్టనికోట నీకు మారి (భార. ఉ. I. 297); అతఁ డతిరథులకెల్లఁ దల (భార. ఉ. IV. 268); దానికేమి = అదియటుండనిమ్ము (భార. విరా. II. 228); ఇందులకు నెయి = దీనికి (S. I. I. V. 1180); నీ వతనికిఁ గాన్పము = కనఁబడుము (భార. ఉ. I. 270); మీ రమ్మికొనుఁడు సేయువెలలకు (భార. అను. II. 265); ఇందుకు = దీనికి (S. I. I. IV. 280).

(ii) ధర్మానకు (S. I. I. IV. 280); బియ్యానకు (S. I. I. VI. 1059); దశబందానకుంగా (S. I. I. 923, శక. 1300); నెఱదీపానకు (S.I. I. VI. 928); చుట్టాలకు (భార. I. 233); కయ్యానకు (భార. ఉ. IV. 266); బుక్కపట్నానకు (S. I. I. V. 874); నాయంకరానకు (S. I. I. IV. 801).

(iii) ఎట్టకేనియు (భార. ఆర. V. 414); ఎట్టకేలకు (భార. ఆర. V. 371); ఎట్ట, ఏల లవై ఁ గువర్ణకము; ఆఱునాళ్లకున (భార. ఆర. V. 228; 'కున' వై నవధారణాకారము).

(iv) 'ఱు' చేరి యవ్యయమగుట: నిజంబునకు = నిజముగా (భార. స్త్రీ. II. 12); నిక్కమునకేమును డస్సితిమి (భార. విరా. I. 154).

(v) వీప్సార్థమున: మాన్పని మాన్పనికి నరిగి యరిగి యడుగు (భార. ఆర. II); ఇండ్లిండ్లకు (కళా. III); ఇంటింటికిన్ (భార. IV. 860); మాటమాటకు (భార. I. 48).

(vi) కాలార్థమున: కొండొకసేపునకుఁ దెలిసి (హరి. ఉ. I); నెట్టన వర్షావధికిం బెట్టంగల యప్పనములు వెట్టియు (వి. పు. VII.), పార్థునిశిర మాఱునెలల కుర్వీంద్రుల్లఁ శపియించి (జై. IV), మొద.

అంతకు, ఇంతకు, ఎంతకు

అంతకుఁ దెలివొంది = ఆకాలమునకు లోఁగానే (భార. ద్రో. V. 173); అంతకేమియుననక = అంతకంఁటె (భార. కర్ణ. I. 14); అంతకు = అంత వఱకు (భార. శల్య. II. 64; కర్ణ. III. 351; విరా. III. 67; అను. II. 301; S. I. I. IV. 737); దశాననుండు నీచెప్పినయంతకుఁ గలఁడు = చెప్పినంతసామర్థ్యము గలవాఁడు (భాస్క. యు. 2263); ప్రొద్దుగ్రుంకునంతకుఁ గరిపురిసొచ్చి = క్రుంకువేళకు (భార. ఉ. II. 2); అంతకంతకున్ = ఒకదాని కంఁటె నొకటిగా (భార. భీ. I. 26); ఇంతకు = ఇంతటిపనికి (హరి. పూ. IX. 77); భాస్క. అర. II. 248); ఇంతకు నేర్చు నీకు=ఇంతచేయుటకు (భార. విరా. I. 21); వారు నచ్చినచోటఁ బూరియున్ మొలవఁదె యింతకు = ఈ పాటికి (భార. విరా. III. 95); ఇంతకు వత్తురు = కొలఁదికాలములోనే; వచ్చువేళ యైనది (భార. ఆర. VI. 158); ఇంతిం గాము డిటతేఁడె యింతకని = ఇంత లోనే, చాల శీఘ్రముగా (భార. విరా. II. 330); ఇంతక = ఇంతలోనే (కాలము) (భార. ఉ. III. 400); ఇంతకున్=దీనికంతటికిని (భార. భీ. I. 27); ఎంతకైనఁ జాలుదు = ఎంతటి పనిచేయుటకైనను (భాస్క. అర. I. 189); —ఇంకను అంతకు, ఇంతకు, ఎంతకు, అనున వనేకార్థములందు వాడఁబడును. వాని నన్నిటి నిట వివరింపఁ దావులేదు.

(vii) శేషషష్ఠ్యర్థమునఁ గువర్ణము: దానికిఁబేరు సుదర్శన = దానిపేరు (భార. అను. I. 46); అందెకున్ మొగపు మాణిక్యము (వరాహ. VIII. 35); గొంతికిఁ బ్రాణము ప్రాణము (భార. విరా. V. 328).

(viii) 'నఃకా' (ఆంధ్ర శబ్ద చింతామణి) - అనఁగా 'కు. విభక్తి ప్రత్యయము పరమగునప్పుడు నగాగమము వచ్చును.' అథర్వణుఁడు దీనిని 'తఱుచుగ ఋకారాంత శబ్దములపైఁ గూడ వచ్చు' నని సవరించినాఁడు. ఈ వాక్యముల నాధారముగఁ జేసికొని యహోబలుఁడు భాస్కరరామాయణ మందలి 'రామాయణముగ రచించి ప్రాచేతనుకున్' అను ప్రయోగమును 'ప్రాచేతనుకై' అనియు, పారిజాతాపహరణమందలి' వంతుకువచ్చు సత్యగరు వంబు' అనుదానిని 'వంతున కెక్కు సత్య గరువంబు' అనియు సవరించుకొన వలెనన్నాఁడు. చిన్నయసూరి ఋకారాంతముల కనుగ్రహించిన ప్రయత్న్వ మును గణింపక యచటను నగాగమము నిత్యమన్నాఁడు. చిన్నయసూరి

సూత్రమును సవరించు నుద్దేశముతోఁ బ్రౌఢవ్యాకరణకారుఁడు "కు వర్ణకంబు పరంబగునపుడు కవిత్రయంబు వారి ప్రయోగంబులం దక్కఁ దక్కిన మహాకవి ప్రయోగంబులందునుం గొన్నియెడల నగాగమంబు చూపట్టదు" అని చెప్పి 'ప్రాచేతనుకున్, బచ్చుకున్' అను నుదాహరణముల నిచ్చియున్నాఁడు. నేఁటి కొందఱు పండితులు ప్రౌఢవ్యాకరణమును బ్రమాణముగ నంగీకరింపక నగాగమము నిత్యముగఁ బాటింపవలెనందురు. ఈ 'నఁగి కా' సూత్రము నేటి గ్రంథకర్తల ప్రయోగములం దెన్నడును గని విని యెఱుఁగని వింత కృతక రూపములకు హేతువైనది. అందు, ఇందు, ఎందు, ముందు, మొదలగుశబ్దములపైఁ గూడ నేఁడుగొందఱు నగాగమమునుచేసి, అందునకు; ఇందునకు, ఎందునకు, ముందునకు, అని ప్రయోగించుచున్నారు. ఇవియన్నియు కృతకములే. అందులకు, ఇందులకు, ఎందులకు, ముందటికి, అనునవి వీని ప్రాచీనరూపములు. అందుకు, ఇందుకు, ఎందుకు, ముందుకు, మొదలయినవి కవిసమ్మతములయిన యర్వాచీన రూపములు; ఈ నగాగమములేనిరూపములు పదునాల్గవశతాబ్దమునుండియు భాషయం దున్నవి. కవులు వానిని యథేచ్ఛముగ వాడినారు.

ఉదాహరణములు:—మోమునకు (అని. I. 81); పెండ్లికొడుకునకు (అని. I. 98); వాఁగునకు (అప్ప); కసవునకు (ఆంధ్ర. నానా.); పేరునకు (ఆం. భా. I. 19); పైరునకు (ఆం. భా. III. 32); లోఁతునకు (ఇందు. ప. III. 60); దిక్కునకు (ఉ. హరి. II. 40); ఉత్సవమునకు (ఉ. హ. VI. 140); తూపునకు (కవిక. III. 119); పచ్చనాకునకు (కవిక. IV. 95); గురువునకు (కవిరాజ. 111); కఱివునకు (కువ. I. 101), మంతునకు; (కిరాతా. I. 210); పొట్టిజునకు (కిరాతా. IV. 100); కీడునకు (కిరాతా. IV. 199); మందునకు (కేయూర. III. 171); కానునకు (నన్నె. కుమా. VIII. 16); నభమునకు (నన్నె. కుమా. XI. 734); పనిపాటునకు (గంధ.); నృపాలునకు; అప్పారావునకు; నీలాద్రిరాజునకు (చంద్ర. వి.); పట్టునకు (చంద్రభా.); వాదునకు (చమ. I. 109); రాజునకు (జైమిని. VIII. 57); చూలునకు, రాజునకు, అంతవట్టునకు (నిర్వ. వి. రా.); బచ్చునకు (నైష. VI. 115); చెఱువునకు (పంచత. I. 70); పోతునకు (పంచత. I. 246); చేటునకు (పంచత); భవునకు (పట్టాభిరా. III. 98); తనువునకు (పట్టాభిరా. V. 145); మనసునకు (పట్టాభిరా. V.); పురమునకు (పద్మ. ఉ. ఖ. I. 116); నగమునకు (పద్మ. ఉ. ఖ. I. 148); వికుండలునకు (పద్మ. ఉ. ఖ. III. 46) ఒరునకు (పద్మ. ఉ. ఖ. II. 222); చేటునకు (పద్మ. ఉ. ఖ. VII. 97); లోకమునకు (పద్మ. ఉ. ఖ. IX. 380); నూడునకు (పాండు. II. 175); చెట్టునకు (పద్మ. ఉ. ఖ. III. 54); ధేనునకు (పద్మ. ఉ. ఖ. IV. 77); మరాళమునకు (పద్మ. ఉ. ఖ. V. 24); విషమునకు (పద్మ. ఉ. ఖ. V. 77); చిచ్చునకు (పాలపర్తి సోమేశ్వరుఁడు; నన్నె.

కుమా. టీక I. 160); వంతుకు (హరి. సర్వ. సా. నం. లో నుదాహృతము I. 82); వాదుకు (ప్రభా. II. 92); రాజుకు (ప్రభా. I. 104); వృత్తుకు (ప్రబో.); బసవుకు (బసవ. పిడు); దేవదేవుకు (బసవ. పిడు); తెరువుకు (బసవ. పిడు); ఆతపరాజుకు (బవస. పిడు): ఎఱుకుకు (భాగ.); వ్రాతముకు (భాగ. II. 85, 201); మనువుకు (భాగ. II. 142); వనముకు (భాగ. IV. 358); రాజుకు (భాగ. IV. 442); ఎదురుకు (భీమ. IV. 12); ధేనువుకు (భోజ. II. 48); కసవుకు (భోజ. IV. 62); కాయముకు (భోజ. III. 107); బింబముకు (భోజ. VII. 45); పడుచుకు (భోజ. V. 299); కొడుకుకు (భోజ. I. 327); రాజ్యముకు (భోజ. VI. 366); ఆయాసముకు (భోజ. VI. 380) పొద్దుకు (భోజ. V. 336); గృహంబుకు, తడవుకు (భోజ. VI. 13); పురంబుకు (భోజ. VI. 84) వాదుకు (భోజ. VI. 142); శ్వాసముకు (భోజ. VI. 354); కానుకు (భోజ. VI. 341); రాజుకు, వాదుకు, పోరుకు, విందుకు (రాధికా.); వానవుకు (రామ స్త.); చెట్టుకు, ఏనుఁగుకు, నుతుకు (రుక్మాం గ.); తడవుకు (వరాహ.); నూఱుకు (వరాహ. II. 51); గట్టుకు (వరాహ. X. 144); వంశజుకు (వాసి. రా.); కాలుకు (వాసి. రా.); వనరుహనాభుకు (విక్ర. I. 36); పొత్తుకు (విక్ర. VI. 59); సిగ్గుకు (విజయ. II. 30); శ్రీమంతుకు (విజయ. II. 37); వాదుకు (విజయ.); పనిపాటుకు (వైజ. II. 126); మంతుకు (శశాంక. I. 16, 54); పోగుకు (శశాంక. II. 20); మంచుకు (శశాంక. I. 80); పొద్దుకు (శశాంక. I. 109); పద్దుకు (శశి.); రాజుకు, ధనువుకు, కొడుకుకు (శశి.) హితంబుకు, హితవుకు (శివ.); మొగముకు (శైవపు.); సొంపుకు (శ్రీరంగ. భైరవ I. 252); మనసుకు, కాలముకు (శ్రీరంగ. V. 1207); రాజ్యపదముకు (శ్రీరంగ. V. 1277); శ్లేష్ముకు (శ్రీరంగ. I. 29); మఱువుకు (శ్రీరంగ. I. 138); పొందుకు (శ్రీరంగ. I. 167); బ్రహ్మంబుకు (శ్రీరంగ. II. 429); ప్రదేశముకు (శ్రీరంగ. III. 721); యోగంబుకు (శ్రీరంగ. IV. 879); నెలవుకు (శ్రీరంగ. IV. 989); కైవల్యముకు (శ్రీరంగ. V. 1228); ఏనుఁగుకు (శృం. శా. II. 196); పొడవుకు (సమా. V. 17); ఖగరాజుకు (సమా. VI. 138); మఱువుకు, అనుభవముకు, ముందుకు, పొద్దుకు, కానుకు (సానం.); గొట్టుకు (నానా. 86); చెఱువుకు, తంతువుకు (స్థావర. 88); చెట్టుకు (నానా. 90); తిట్టుకు (నానా. 94); పులుఁగుకు (నానా.); విందుకు (సారం.); ద్విజరాజుకు (సునందా పరి.); వాదుకు (హంస. I. 233); అంచుకు (హంస. I. 236); అఖలముకు (ఉ. హరి. VIII. 199); వసుదేవుకు (VIII. 226,322) సూడుకు (పాండు. II. 175); ఎఱుకుకు (భాగ. XII. 723); వడుగుకు (భాగ. VII. 422); మడుగుకుఁ జని (కృ. శత. 17); తోఁబుట్టుకున్ (ఒం.

రఘు. శత. 68); బిడువుకు, ఘట్టుకు (S. I. I. IV); ధరాధిపుకు (భాగ.III.II.) మనువుకు (భాగ. II. 144); కడుఁబొడవుకెగసి (భాస్క. నుం. 383), మొద.

అందుకు.

కువ. III. 122; కృష్ణ. III.199; చంద్రికా. IV. 102; చిత్రభా. VI. 78; చంపూరా. V. 92; నిర్వ. వి.రా; పట్టాభి. IV. 1141. రాజశే. II. 55; రామా. V. 288; హంస. I. 84; 123, మొద.

ఇందుకు.

కృష్ణ. II. 97; చంద్రభా. I. 144, చంపూరా. IV. 79; III. 73; V. 72; VI. 18; నిర్వ. వి. రా.; రామస్త. రామా. V. 242; రుక్మాం. వరాహ. IX. 8, 44, 85; వసు. III. 144.

ఎందుకు.

దశ. VIII. 235; నరసింహ. హరిభట్టు. I. 124; నిర్వ. విరా. పట్టాభి (II. 117); రాజశే. I. 114; రాధా. III. 62; రామస్త. హంస. V. 171.

అందఱికి, ఇందఱికి, ఎందఱికి, ఇద్దఱికి, ఆర్వురికి- మొదలగు రూపములు బాలవ్యాకరణముఁ బట్టి సాధింప వీలులేకుండుటచే నవి గ్రామ్యములని కొందఱు తలంతురు. కాని, యట్టివానికిఁ బ్రౌఢవ్యాకరణకారుఁడు సాధుత్వమును గల్పించినాఁడు. వ్యవహారమునందు ఇత్వముతోఁ గూడిన రేఫమే యిట్టి శబ్దములందు వినఁబడుచున్నది. గ్రంథములందును నిట్టి ప్రయోగములు లేకపోలేదు. యతిస్థానముననుండి యొక్క యుదాహరణము:

క. దనుజుఁ బరిమార్చి యందఱి,కిని దానవబాధఁదీర్చి నే కృతకృత్యుండై
మునిజనములు హర్షింపఁగ,జననాయకమౌళి విజయ నే శంఖం బూ త్తెన్.

(శకుంతలా పరిణయము)

చాకుండమున్న (భార. విరా. III. 118.); తిరుగుచుండఁగఁ గారణమేమి (సర్వ. మా. II. 50.) మొదలగు రీతులఁ గు వర్ణకము చేరునప్పుడు గలుగు నర్థము వ్యక్తమగును.

శేషషష్ఠి.

సంబంధార్థమున వచ్చు షష్ఠికి శేషషష్ఠి అనిపేరు. ఇదియే తెనుఁగున సరియైన షష్ఠి. కు, కి, వర్ణకములు వాస్తవముగ చతుర్థీప్రత్యయములు; అల్లో లో, లోవల, లు సప్తమీప్రత్యయములనవలెను. శేషషష్ఠియందు 'యొక్క' వర్ణకమును వైయాకరణులు విధింతురు. కాని, యీ ప్రత్యయము వ్యాఖ్యానావసరమున వచ్చునుగాని, ప్రయోగములందు కానరాదు.

(1) సాధారణముగ నదంతపదముల ప్రథమైకవచన రూపమే షష్ఠ్యేక వచనమునను శేషషష్ఠియందు నిలుచును: దూతమాట, తాత దగ్గు, అవ్వ సాణిఁగు, మొద. ఆచ్చికపదములం దన్ని యచ్చులతో నంతమందు పదములును శేషషష్ఠియందట్లే నిలుచును: కోఁతిచేష్ట, ఆవుపాలు, గేదెకొమ్ము, మొద.

(2) డుమంతశబ్దములందు శేషషష్ఠ్యేకవచనమునఁ బ్రథమేతర విభక్తుల ప్రాతిపదికములపై 'ని' వర్ణము వైకల్పికముగఁ జేరును: రాము మాట, రామునిమాట; శంభుకన్ను, శంభునికన్ను; విధాతృచెయ్యి, విధాతృనిచెయ్యి; మొద. మగాదులపై 'ని' వర్ణము నిత్యముగా వచ్చును: మగనిమాట, రాయనిపలుకు, మొద.

(3) 'ని' వర్ణమందలి నకార మాగమాక్షరము; 'ఇ'త్తు మాత్రము సంబంధమును దెలియఁజేయు వర్ణము. ఈ యివర్ణమే యీపవిభక్తిక పదములపై శేషషష్ఠియందుచేరును. ఇంటి, ఏటి, నేతి, మొద.

(4) బహువచనమునఁ దెనుఁగున శేషషష్ఠియందు 'అ' కారము చేరును: రాముల, బాలుర, ఆండ్ర, మొసళ్ల, మొద. కన్నడమున నేక బహువచనముల రెంటను శేషషష్ఠియం దకారముచేరును: రామన, రామర; అవన, అవర, మొద.

(5) ఈ క్రింది సందర్భములందు కర్తృపదప్రథమకు తఱుచుగ శేషషష్ఠి కావ్యప్రయోగములందును, నొకప్పుడు వ్యవహారమునందును కానఁబడుచున్నది:

(i) ధాతుజ విశేషణ పూర్వవ్యవహిత కర్తృపదప్రథమకు: బాహుకు రథంబు గడపు నేర్పున కచ్చెరువడి (భార. ఆర. II) తన మును వడ్డ బన్ము లు (భార. ఉ. III); తన మున్ను గన్నటులు గామికి (హరి. ఉ. IX); నాయెనర్పంబూనిన కళాపూర్ణోదయంబు (కళా. I).

(ii) ధాతుజ విశేషణ పూర్వావ్యవహిత కర్తృపదప్రథమకు: అన్నల భూపాలకు పోయిన వలను (భార. ఆర. II); వాని పన్నిన వృషభగోమయ భక్షణంబు (భార. ఆది. I); హింసచేసిన వారల యేఁగుగతికి (భార.ఆది.VII); నా చూడనిరాజు లెవ్వరును లేరు. (భార. ఆర. II); మా పడియెడు నీ యవస్థ (భార. ఆది. II); నీ చేయువేదన నన్నుదాఁక నోఁపదు. (భార. ఆది II); తనవినినంతకంటెను (భార. ఆర. II).

(iii) భావార్థ పూర్వ వ్యవహిత కర్తృపదప్రథమకు: మనపుట్టిబుద్ధి యెఱుఁగుట మొదలు (హరి. పూ. V).

(iv) భావార్థక పూర్వావ్యవహిత కర్తృపదప్రథనము: పరీక్షీజ్జన పాలుచనుట (భార. ఆది. II).

శేషషష్ఠికిఁ గొన్ని ప్రయోగములు.

I. (అ) ఉకారాంత జడవాచకపదములు: నీరువట్టు (భార. ఆర. VI. 131); కుక్కతోల్తిత్తి (భార. ఆర. VI. 201); మననుపొందు (భార. ఆర. V. 3); ఎనుకట్టున (కాశీ. VI. 262); పలుకుతియ్యము (భార. ఆర. VI. 184).

(ఆ) ఉదంతపదములు: ఔపవిధక్తికములు: పొత్తినూలిపువ్వు (భార. శాం. VI. 227).

(ఇ) మువర్ణాంత పదములు: గొంతికి బ్రాణము ప్రాణ మితఁడు (భార. విరా. V. 328); జూదము నప్పుడు (భార. స్త్రీ. II. 31); తపంబు ఫలంబు (నిర్వ. VI. 88); జవ్వనంబు చొరవ (భార. ఉ. IV. 373); యుద్ధంబుసేఁత (భార. శాం. III. 182); యశముపెల్లు (భార. భీ. I. 183); మననగరంబు తూర్పుకడ (కళా. VII. 7); మహీతలము నుగ్గులులు (భార. ఆర. VI. 101); నెయ్యము తియ్యము కల్మి (భార. విరా. II. 98); దినము తెగుదల (భార. ఆర. V. 340); పశ్చిమంబువాసు (నిర్వ. II. 4) మొద.

(ఈ) ఇకారాంతపదములు: రాత్రి తెగుదల (భార. ఆర. V. 340.); చెనఁటితెఱంగు (భార. ఆర. VI. 19.); నడికిరేయి (భార. ఆర. VII. 323.); పసిపాఁడి (భార. ఆర. IV. 292.); లాఁతియిల్లు (భార. విరా. II. 99.); పరదేశి దొరలు (భార. విరా. III. 74.); ఆఱడి విప్పులు (భార. ఆర. IV. 349); చెనఁటిరజ్జులు (భార. ద్రో. V. 101); మొద.

II. సర్వనామముల శేషషష్ఠీరూపములపై దువర్ణము చేరిన రూపములు: నీదుపైన్ (భాగ. X. i. 1482.); మీపైకరుణ (భా. ఆర V. 185.); మొద.

III. దుబ్వర్ణకముచేరు పదములు: ఉక్కినిమనంబు (భార. విరా. III. 7); తేరకాని విధమున (భాస్క. యు. 1393); సోమయాజిగానిది (వరాహ. V. 116); దున్నసీను వ్రేళ్లు ఉ. (భార. III. 116); పాఱువానికి (భార. ఆర. IV. 340); విధాతృచెయ్యి (భార. శాం. IV. 399); ద్రోణుజంటకు (భార. ద్రో. III. 49); మోఱకు చందంబున (భార. విరా. I. 221); మొద.

IV. బహువచన రూపములు: ఈఱితాఱుల నడలు (భాస్క. ఆర. II. 123); వారలచేటు (భార. ఉ. III. 273); గొఱియల పాఁడి (భార. ఆర. IV. 295); చిచ్చుఱి పిడుగు (భార. విరా. IV. 83), చిచ్చఱి పిడుగు (భార. విరా. V. 143); చిచ్చుఱికోల (భాగ. I. 232); చిచ్చుఱికన్ను (భార. భీ. III. 299); పుంగడ్లకొమ్మన (S. I. I. VI. 250); బాసలవారు (భార. విరా. III. 166); మగలరాజు (భార. దోణ. II. 239); లేళ్ళుపిండు (భార. దోణ. II. 25); కాళ్లయొప్పిదము (భార. విరా. I. 228.); వేళ్ళుల పుటంబులు (భార. విరా. I. 148); మొగిళ్ళుగమి (భార. దోణ. II. 44) శేఁగుఁబువ్వుల రసంబు (భార. ఆర. V. 338); ఇర్ల (?) వారము (భార. శల్య. II. 88); నిజాలచుట్టముల్ (భాగ. VI. 200); మొగడ్లచెఱువు (S. I. I. VI. 628); నొంచెడ్లపురము (S. I. I. IV. 748); కొరవుల ప్రాఁతలము (భార. విరా. I. 285); వేయిగన్నులవాఁడు (భాగ. VIII. 49); చూపఱిపిండు(భార. దోణ. II. 127); ఆరాధ్యులవార్కి, సోమయాజులవార్కి, పండితులవార్కి (S. I. I. IV. 699); గొఱియలపాఁడి (భార. ఆర. IV. 295); అనుజులదెనకు (భార. విరా. I. 182); ముత్యాలచేఱు (S. I. I. VI. 903); ప్రజల ప్రజల తరమున (S. I. I. VI. 98); భూసురు లిండులు (వృషా. శత. 91); వాల్మీకుల శాపాక్షరములు (భాస్క. బాల. 10); మొద.

V. ము వర్ణాంతపదములపై 'న' వర్ణము చేరిన రూపములు: ద్రోణ పర్వంబున కడపట (హరి. ఉ. X. 318); దీపమునమాటి (S. I. I. V. 1088, 1089); అధికాత్సుక్యంబున కలిమికి (భార. విరా. I. 45) అత్తెఱంగున రేఖ (భార. విరా. II. 67) జంబువునఫలంబు (భార. అను. III. 194) ఏవిధమున వాఁడు (భార. ఆర. VI. 203) స్తంభంబున మఱువున (హరి. పూ. III. 16) భోగానవేళ (S. I. I. VI. 1040); ఆశ్రమంబున సమీపమున (నిర్వ. IX. 6); మొద.

నిర్ధారణషష్ఠి.

1. "నిర్ధారణషష్ఠికి లోపల వర్ణకంబగు. జాతి, గుణ, క్రియా సంజ్ఞలచేత సముదాయంబునుండి యేక దేశంబునకుం బృథక్కరణంబు నిర్ధారణమనంబడు. ఎద్దానివలన నిర్ధారణంబగు నచ్చటి షష్ఠికి 'లోపల' వర్ణకంబగు ననియర్థము. మనుష్యులలోపల క్షత్త్రియుండు శూరుండు; గోవులలోపలఁ గపిల బహుక్షీర; అధ్వగులలోపలఁ బాఱువాఁడు శీఘ్ర గామి; ఛాత్రులలోపల మైత్రుండు సమర్థుండు— ఇచట సప్తమియుం గలదు. మనుష్యులయందు క్షత్త్రియుండు సమర్థుండు, ఇత్యాదు లెఱుంగు

నది." బాలవ్యాకరణము. 'లోపల' లోని యాద్యక్షరముమాత్రము శేషించి 'లో' అనియుఁ బ్రయోగింపఁబడును.

2. సంస్కృతమున నిర్ధారణార్థమున సప్తమీ బహువచన రూపముల వలె షష్ఠీబహువచనరూపములను వాడుటగలదు గావున నా సంప్రదాయముచొప్పున తెనుఁగునందలి 'లోపలి, లో' లను నిర్ధారణ షష్ఠీ ప్రత్యయములుగా నాంధ్రవైయాకరణులు పేర్కొనిరి. కాని, వానిని 'అందు, న' లనువలె సప్తమీ ప్రత్యయములుగఁ బరిగణించుటయే సరి. 'అందు, న' లధికరణ నిర్ధారణార్థముల రెంటను బ్రయోగింపఁబడునట్లే 'లోపల, లో' లుగూడఁ బ్రయోగింపఁ బడుచున్నవి. నిర్ధారణార్థమున నివి యన్నియు బహువచన రూపములమీఁదనే చేరును. మొత్తమునుండి యొకభాగమును వేఱుచేయునప్పు డేకవచనముండును. అధికరణార్థమున నేక బహువచన రూపములు రెంటిమీఁదను జేరును.

కొన్ని ప్రయోగములు.

i. నిర్ధారణార్థమున: మొదవులలో నెల్లఁ గపిలమొదవ వరిష్ఠంబు (భార. III. అను. III. 19.) ఆయువులోనను నర్ధంబరిగె (భాగ. IV. 804); మీలోపల నొకగోవు (భార. అను. III. 8).

(ii) అధికరణార్థమున: కలిమిలో = కలిగినదానిలో (భార. ఆర. VII. 295); పెన్నీటిలోన్ = వఱిదలో (సర్వే. శత. 94); స్తంభములోఁ జూపర చూతాము (ఒం. రఘు. శత. 104); ప్రత్యయములలో (S. I. I. V. 874); ఆస్థానములో నొక్కరుఁడైన (భార. విరా. II. 141); కనుఁగనలో మ్రింగితినుచు (భార. విరా. II. 79); విష్ణులోన్ (భాగ. VI. 483); మంట లో నుఱికిన మిడుతవ్రాలె (భార. భీ. II. 62); నీరిలోన్ (భార. ఉ. III. 866); పాలలోఁ బడిన బల్లివిధంబున (భార. ఉ. III. 135); వగపు వలదు చిత్తంబులో నీకు (భార. ఆర. V. 823); చుట్టాలలోన్ (హరి. పూ. V. 236); వీటిలోనుంబోలె (భార. సౌ. II. 10); వార్ధిలోఁ జొచ్చుట సాలఁ గార్యము (నిర్వ. VI. 109); బందలోపలను (S. I. I. V).

(1) 'లోన్' అనునది 'లోను' అను ప్రథమైకవచన రూపమునకు సప్తమియందు నచ్చు 'లోనన్' అనుదాని సంక్షేపరూపమై యుండును. 'లోన్' ప్రత్యయమును వాడునట్లే 'లోనన్' అనుదానిని గూడ వాడుటగలదు: ఆయువులోనను నర్ధంబరిగె (భాగ. IV. 804); నీళ్లలోనన్

(భార. శాం. IV. 78); వారిలోనన్ (హరి. పూ. II. 109); రణకేళి లోన లీలంజనుచున్ (నిర్వ. III. 4).

(2) కాలవాచకములపై 'లోన్, లోనన్, లోపలన్' అనునవి చేరి 'ముగియక పూర్వము' అను నర్థమునిచ్చును: మాత్రలోన్ (భార. ఆర. VII. 66); గడియలో (భాగ. VII. 267); సంవత్సరంబులోపల (వరాహ XI. 135); మధ్యాహ్నములో నరిగిరి (ఉ. రా. పు. 115).

(3) అవి 'ఆ, ఈ' లపైఁజేరి దిక్కాలసూచకము లగును: ఈ లోననే = ఈ కాలము ముగియకమునుపే (హరి. పూ. VIII. 97); ఆలోనఁదెలిసి (కాలము— భార. విరా. III. 169); ఆలోనన (భార. భీ. III. 236; దోగ్ధ. I. 197; III. 259, కాలము); ఆలోన్ = నాలుగు దిక్కుల మధ్యను (భార. ఆర. VII. 397; దోగ్ధ. I. 190; భాస్క. సుం. 24); ఈలోన్ (భార. దోగ్ధ. III. 184; కాలము).

(4) అందు, ఇందు, ఎందు, లపై నవిచేరి వానికి సర్వనామముల యర్థములను గలుగఁజేయును: అందులో = వారిలో (హరి. పూ. II. 105, 162, 184); ఇందులోనన్ = వీరిలో (భాస్క. అయో. 56); ఇందులోను = వీటిలో (S. I. I. IV. 282) అందులో = దానిలో (ఉ. హరి. III. 155) ఇట్లు, అందులో, ఇందులో = వాటిలో, వీటిలో, మొద.

(5) 'లోను' అనునది ప్రత్యేకముగఁ బ్రయోగింపఁ బడినప్పు డొక దానికంటె నెక్కువ విశేష్యములపైఁ జేరి 'ఆదిగా' అనునర్థము నిచ్చును:

పరశురాముండు భృగుఁడును బలియు లోనుగాఁగ (భార. అను. I. 140) పాయసములు నపూపములు మోదకములు లోనుగాఁగఁ గల వంటకములు (భార. దోగ్ధ. II. 206); మృగములుఁ బక్షులు లోనుగ(భార. అశ్వ. IV. 227); ఈనెలఁత గన్న మన్మథుఁడైనఁ జిగురు గొడుగుఁ బువ్వుటమ్ముల పొదులున్ లోనుగ సెజ్జలు సేయం దా నియమింపఁడె (భార. విరా. II. 28) పొడవుగా మీఁది కెగసి చనుట, యచ్చటనుండి చక్కనేలకుఁ జోడువట్టి డిగ్గుట, దూర పాతభంగి, సంగతి, పరువడి, చాలులీలాగతి, వక్రయానము, వలయక్రమంబు లోనుగాఁగ గతులు నూటొక్కటిగలవు (భార. కర్ణ. II. 61); కోసలపతియగు బృహద్బలుండును ... నీలుండును ... సుశర్మయు ... అలంబసహాలాయుధులును, సాల్వసౌవీర శూరసేనాభీర యవనవసుధాధిపులును లోనుగా (భార. భీ. I. 95); ఆకర్ణంబు నడపిన దొరలును జిత్రసేనాది భవత్కుమారులును గర్ణుకొడుకు సత్యసేనుండును లోనైన యాప్తజనంబులు (భార. శల్య. I.74) మొద.

కాని, 'ఇది దగునే దశానన మహేంద్రుఁడు లోనగు దేవతాతిఁగద నములో జయించు' (భార. ఆర. VII. 140) ఉత్తర లోనుగాఁగల పయోజ ముఖుల్ వగలెల్లఁ బ్రీతితో నృత్తముఁ జేసిపోవ (భార. విరా. II. 265); అను ప్రయోగములందు 'లోను' కుఁ బూర్వమం దొక్కవిశేష్యమాత్రము ముద్రిత ప్రతులయందు గానవచ్చుచున్నది. ఇందు 'మహేంద్రుఁడు నాదిగ; ఉత్తరయాదిగా' అని యుండవలెనని తోఁచుచున్నది-మొదలగు, మొదలుగా ఆదిగా, అనువానిని జేర్చునప్పు డొక్కటే విశేష్యమును, 'లోను' పదమును జేర్చునప్పు డొకటికంటె నెక్కువయు నాడుట కవిత్రయమువారి సంప్రదాయము.

సప్తమీ విభక్తి.

'అంద్విందునాస్తు సప్తమీ' అని యాంధ్ర శబ్ద చింతామణియందు 'అందు, ఇందు, న' అనునవి సప్తమీవిభక్తి ప్రత్యయములుగఁ దెలుపఁబడినవి. చిన్నయసూరి వీనినుండి 'ఇందు' ను దొలఁగించి 'అందు, న' లను మాత్రము పేర్కొనెను. వాస్తవముగ 'ఇందు' అనునది 'అందు' వలెస్థల వాచక పదమే యయినను దానిని ప్రత్యయస్థానమున 'అందు' ను వలెఁ జేర్చ వీలులేదు. 'వనమునందు' అను నట్లు 'వనమునిందు' అనియనము. కాని, 'అందు' తో సాజాత్యము గలిగి 'అలి' 'ఉల' మొదలగు నాగమములను బొందుటచేఁ గావలయు 'ఇందు' కూడ 'అందు' తోఁబాటు పరిగణనము నొందినది. అయినచో 'ఎందు' ను గూడ నీ గణమునఁజేర్చి అంద్విందెందు నాస్తు సప్తమీ' అని యనవలసి యుండెను. అందు, ఇందు, ఎందులు పూర్వాంధ్రమునఁ గలవు: ఇందు ప్రత్యక్షమై (యుద్ధమల్లుని బెజవాడశాసనము). తరువాతి కాలమున వానిని గవులు దృష్టాంతములుగ వాడినారు.

అధికరణార్థమున సప్తమీ విభక్తి వచ్చును. కాని, అందు, న, లధికరణమందేకాక నిర్ధారణార్థమందును వాడఁబడును; కావున వానిని నిర్ధారార్థమందు వచ్చు లో, లోపల, లవలె షష్ఠీ ప్రత్యయములుగఁ గూడఁ బరిగణింపవచ్చును.

అందు, న, లనే సప్తమీవిభక్తి ప్రత్యయములుగ వైయాకరణులు నిరూపించిరను 'క్, అక్' అందులక్, లు కూడ సప్తమ్యంతములుగఁ గాన వచ్చుచున్నవి. ఔప విభక్తికములు ద్వితీయైకవచనమునందును, అన్ని శబ్దముల బహువచనమునందును సప్తమియందేకాక తృతీయా, పంచములందుఁ గూడ 'క్, అక్' లు ప్రయోగింపఁబడును. ఆయా ప్రత్యయములను జూపు ప్రయోగము లీ క్రింద పొందుపఱుపఁబడినవి.

(1) అన్, న్.

(i) అదంతపదములపై: కడు రేపకడయ మేల్కొని ('కడన' అనియుండ వలెను - (భార. ఆర. VII. 204) చెంతన్ (భార. విరా. V. 20) పొంతన్ (భార. విరా. II. 203; V. 20; శాం. V. 132); ఆవెంటన్ (భార. విరా. I.43); చేరువన్ (భార. ఆర. IV. 153; అను. I. 181; III. 228; శాం. VI. 853; స్త్రీ. II. 67); ఉన్నెడన్ (భార. ద్రో. III. 151); అవ్వలన్ (భాగ. V. II. 65); ఎడ్డన్ (భార. శాం. VI. 335); అత్తలన్ (భార. శాం. III. 165); ఈ బయలు నీతలనె కట్టికొనుము (భార. శల్య. II. 72); ఏవెంటనయిన (భాస్క. యు. 1614); నాలవు వెంటన్ (భాస్క. యు. 773); తగిన వెంటం జొరవు (భార. ఉ. II. 280); తనయులగెడనైనన్ (భార. ఆర. V. 320); వెడవాడన్ (భార. ఆర. VI. 298); దండపాటి కల్లాను = ఎల్లన్ (S. I. I. VI. 80); పుటి కెల్లాను = ఎల్లన్ (S. I. I. VI. 126); రేవెల్లను గన్నుమూయుటలేక వగచు చుండె (భార. ఆర. VI. 95); ఎలుంగుగుత్తుకం దగులన్ (భార. ద్రో. III. 278); కటకటంబడు (భార. ద్రో. I. 389); మొద.

(ii) ఇదంతములపై: బారిన్ (ఆంధ్రనా. శత. 24); వీటిఁబోవు (భార. సౌ. II. 15); ఆశ్రితమానము వీటిఁబుత్తురే (భార. భీ III. 268); సరసిన్ (భార. అను. I. 288); మేమెయి న్నిలుచుటయొప్పు (భార. శల్య. I. 394); ఏచక్కటిఁ బడియున్నాఁడో (భార. ద్రో. II. 251); చక్కటిన్ (భార. భీ. III. 190); మనమీచక్కటి నిలుతము (భార. విరా. I. 156); వఱ్ఱోడిఁ బడిన పేరడవి చందంబున (భార. ద్రో. II. 62); (దివ్యాస్త్రము) అరిఁ బోసి (భార. భీ. III. 385; కర్ణ. III. 287); నా పుత్త్రులు వితిగియడవింగలిసి రొకో (భార. భీ. I. 58); వాలమ్ముల బారింబడి (భార. ఉ. IV. 193); ఒక్క వెంబడిన్ (ప్రభా. I. 117); వ్రేల్మిడిన (భార. విరా. I. 56); వైరమున్ మదిఁబెట్టికోలు (భార. శాం. III. 22); ఎల్లిన్ = గొడుగుమీఁద (భాస్క. యు. 1017); తొలితొలిన్ (భార. ఆర. VII.306— అవ్యయము); మొద.

(iii) (అ) ఉదంతములపై 'అన్': ఇచ్చటన్ (భార. విరా. V. 28); మ్రోలన్ (భార. అను. IV. 77; భాగ. VI. 17); ఆలోనఁదెలిసి (భార. విరా. III. 169); ఏంటాను = ఏఁటేఁటన్ (S. I. I. IV. 661); ఏంటా = ఏఁటేఁటన్ (S. I. I. IV. 974); నీ మీఁదఁ బట్టమేను గలిగియుండుదు (హరి. పూ. I. 38).

(ఆ) ఉదంతములపై నగాగమము మీఁద 'అన్': అక్కునఁజేర్చి (భార. అశ్వ. III. 17); కొలఁతునన్ (భాగ. VIII. 267); ముప్పునన్

(భాగ. VI. 200); పొత్తుననారగించు (భాగ. I. 369); వింతసూరలు గుదుపున వేడ్కసేయు భంగి (భార. శల్య. II. 93): ఆ సందున (భార. ద్రో. IV. 215); ఆ తడవునన్ (భార. ద్రో. III. 166); జనములు నీ పొరువునఁబో వెఱుతురు (భార. విరా. III. 60); తూప్పు ముట్ట = ముట్టున (S. I. I. V. 149); వెడఁగు వడిన యుల్లంబు వట్టునఁబఱుపం దనకు వశముగాకున్న (భార. విరా. II. 292); తెప్పల మాటునన్ (భార. ద్రో. I. 14); గీటునఁ బుచ్చుచు (భార. విరా. I. 68); అంకమునన్ (భార. అను. V. 289); మునుమునన్ (భార. భీ. I. 79); సీసానం బట్టియు= శీర్షమున (భార. విరా. II. 15); చందానన్ (భార. ఆశ్ర. I. 103); బవరానన్ (భార. అశ్వ. IV. 165); కయ్యానఁ జచ్చుట (భార. ఉ. IV. 184) డెందానన్ (భార. ఉ. III. 19); ధృతరాష్ట్రుఁడు వ్రాణానం గలుగంగ (భార. ఉ. III. 345); మొద.

(iv) ఉదంతములపై 'న్': పండితుం డందుఁ బొందండు (భార. శాం. VI. 320); చుట్టుఁ గవిసియుండ (భార. స్త్రీ. II. 69).

(v) ఏదంతములపై 'న్': చే నిరతముగాదు గాండివము (భార. భీ. I. 181); నామేఁ బ్రాణముల్ నిల్పె (భార. శల్య. II. 21); రేన్ = రాత్రి యందు (విరా. II. 296; శాం. VI. 821; అను. I. 22).

(vi) ఓదంతములపై 'న్': అచ్చోన్ (భార. ఆర. VII. 26; విరా. II. 36; శాం. II. 233); ఇచ్చో (భార. విరా. II. 143); ఎచ్చోన్ (భార. విరా. I. 107, 116; శాం. II. 233); చోన్ (నిర్వ. II. 48); అగపడ్డచో (నిర్వ. VII. 45); అట్టిచోన్ (భార. ఉ. IV. 88); వెనంగుచోన్ (భార. కర్ణ. I. 36); ఆర్జించుచోన్ (భార. ద్రో. II. 200); ఒక్కొకచో (భార. విరా. I. 53); ఉన్నచో (భార. విరా. I. 58); మొద.

(vii) బహువచనరూపములపై 'అన్': ముక్కాఁకలంటీటి (మారుతీ శత. 87); కెడలన్ (భార. ఉ. IV. 125); పెడచెవులంబెట్టి (భార. కర్ణ. III. 93; (ప్రభా. III. 96); చెవులంజిలికించి (వరాహ. IV. 7); చెవులనుగడియలు వడ (పాండు. III. 103); ఇరువక్కియలన్ (దాశ. శత. 45); పసిండి క్రాఁగులన్ (వృపా. శత. 92); అలువులన్ (భార. అశ్వ. III. 196); ఇమ్ములన్ (భార. ఆర. V. 120); నూరెలన్ (భార. ఉ. III. 183; ద్రో. II. 295; ద్రో. III. 179; స్త్రీ. II. 19); దాదవ్వులన్ (భార. భీ. II. 183); పగ్గంబుల నొగలముడిచి (భార. విరా. IV. 73); వాని దవ్వులన పరిత్యజించి (భార. ఆర. V. 43); వాకిళ్లందూఱె (భార. ఆర. VII. 107); మొద.

(2) అందు.

(i) అందు (ఆగమములేక యడాగమముతో): తేరందు (భార. శాం. I. 349); చీరయందు (భార. ఉ. I. 295); నాదిండ్లఅందు (S. I. I. IV. 672); ఉత్తరాయణ సంక్రాంత్తియందు (S. I. I. IV. 667); నగరియందు (S. I. I. V. 1172); సరసియందు (భార. అను. I. 289); సంక్రాంత్తియందు (S. I. I. V. 1308); ఇరుసందియలయందు; ధమ్మ్ఞులయందు (S. I. I. V. 192); కులములందెల్ల నీ రాచకులము సాలబెట్టిదంబు(భార. భీ. I. 61); ఏ జన్మమందునో (భాగ. VI. 463); భండారమంద్దు (S. I. I. V. 1172); స్థళమంద్దు (S. I. I. IV. 686); ఈ దినమందు (S. I. I. VI. 935); ఘటికాచలమందు, నగరమందు (S. I. I. V. 874); ప్రతిసంవత్సరమందున్ను (S. I. I. V. 1184); విజయనగరమంద్దును (S. I. I. IV. 280); ప్రాణినియందు (భార. అను. V. 260).

ii. నగాగమముతో 'అందు': లేతప్రాయంబునందు (కాశీ. VI. 3); ఆతనిదాల్పునాభిదలితాబ్జమునం దుదయించె (S. I. I. VI. 628); మద్గృహంబునం దునికికి సమ్మతించితి (భార. విరా. III. 67); బండరమునంద్దు (S. I. I. V. 1151); మనమునందు (భాస్క. యు. 2429); అపానునందు (భార. అను. V. 260); రామునందును గార్తవీర్యక్షితీశునందు నరునందు భీష్మునియందుఁ దక్కఁ గలుగునే యొందు నీ యస్త్రబలము (భార. ద్రో. III. 134); అర్పితము ... ఈశ్వరునందుఁ జేత (భార. శాం. I. 149); మొద.

(iii) నగాగమము + అందు = నయందు: ఆహవంబునయందు (భార. స్త్రీ. II. 33); రాజవంశమునయందు (హరి. పూ. VIII. 85); రవి వ(-వా?)రమునయందు (S. I. I. V. 1172); అధ్వరమునయందు (భార. ఆర. VI. 67); నాయకత్వమునయం దభిషిక్తుఁడవై (భార. ఆర. V. 226); సమయంబునయందు (హరి. పూ. II. 147); బుజ్జవంబునయందు (హరి. పూ. II. 224); చిత్తమునయందు (హరి. పూ. II. 228); మొద.

(iv) విశేషణములపైఁ గాక యితరపదములపై: దొరకొనినందు = దొరకొనినవానియందు (భార. అను. IV. 244); ఎల్లయందు (హరి. పూ. V. 161; భార. అశ్వ. II. 215); ఇట్టియందు (భార. ఉ. I. 287); మొద.

(v) మాసంబులోనియంద యెక్కుడు దినములు (భార. అను. IV. 151) = లోనివే చాలదినములలో.

(vi) అందులన్: పుణ్యకాలమందులను, విజయనగరమందులను (S. I. I. IV. 279); మొద.

అందు, లో, లోపల, లు స్థలవాచకావ్యయములు; అల్లే క్రిందన్, మీఁదన్, నెలుపలన్, బయటన్, దగ్గఱన్, ప్రక్కన్, పైన్, ఒద్దన్, మొద లగు స్థలవాచకపదములును విశేష్యసర్వనామములపైఁ జేరునప్పుడు వానిని గూడ నధికరణమునవచ్చు సప్తమీప్రత్యయము లని యనవచ్చునేమో. ఉదా. పగఱపైన్ (భార. భీ. I. 154); మేపయిన్ (హరి. ఉ. V. 178); ప్రాణంబుపయివచ్చునంతటి పోరామి (హరి. పూ. III. 207); ఇంద్రజితుపై (భాస్క. యు. 534)—మొద.

'ఒద్ద' యనుపదము వ్యుత్పత్తి యేమో తెలియదు. అది 'వద్ద' యను రూపమున వ్యవహారమునందును గ్రంథములయందును మధ్యయుగమునాఁట నుండియు నున్నది:

గీ. చేరి భుజియించి దూర్వాస - శేఖరుండు
వామదేవ వసిష్ఠుల - వద్దనిలిచి.

(పట్టాభిరామాయణము II. 60.)

ఉ. ముద్దుల గుమ్మకెంతయును - మోడికనంబడు నేను బ్రేమచే
వద్దకుఁ చేరరాఁగఁ దలవంచుట గన్గొని మోడియాడునా.

(పార్వతీ పరిణయము II. 79.)

గీ. వచ్చియా నరనాయకు - వద్ద నిలిచె

(చిత్ర భారతము V. 168.)

క. ముద్దిచ్చును గోపాలుఁడు
వద్దను నడయాడుచున్న నీ వార్తలు విన్నన్
గద్దించును లేఁ డన్నను
బద్దించును జూడకున్నఁ నీ బరితాపించున్.

(రాధామాధవ సంవాదము పుట. 5.)

గీ. వారిజానన వీనుల నీ వద్దఁ జేరి
బుద్ధిగా నిట్టులను రాధ నీ బుజ్జగించి.

(రాధికాసాంత్వనము II. 107.)

ఉ. పంచనుబొంచి యర్చకులు నీ వద్దఁ దొలంగిన సందుఁజూచి...

(వైజయంతీ విలాసము IV. 109.)

అధివసించు, అధ్యాసించు, అధిరోహించు, అను క్రియలు సప్తమీకారకమున నిలిచి యుండును: మూఁడవ దిక్కున శేషుని నధివసించు (వరాహ. X. III); సైకతమున నధివసించి (ఉ. రా. పు. 50); మింటనధివసించిరి (ఉ. రా. V. పు. 88); ఇచ్చోట నధివసింతున్ (సర్వ. మా. III. 61);

అమ్మహానందుఁ డిచ్చోట నధివసించు (పాండు. II. 213); ఏనధివసింతుభక్తుని యందు (పాండు. IV. 101); మండపమధ్యంబున నధ్యాసించి (పాండు. V. 192); అందంబుగా నిందు నధిరోహణంబు (ప్రభులిం. పు. 165); మొద. ఇచ్లే, ఉండు, నిలుచు, మొదలగు నాచ్చిక క్రియలకును దెలియవలెను.

సంబోధనము.

సంబోధనమును దెలియఁజేయు విభక్తిని సంబోధన ప్రథమావిభక్తి యందురు. సంబోధనమునవచ్చు రూపమునకు విభక్తిత్వమును సంస్కృత వైయాకరణులు కొందఱంగీకరింపక యది యొకరీతి యవ్యయమని చెప్పిరి.

తెనుఁగున నామంత్రణమున 'ఓ' యనున దొకప్పుడు చేరును. ఇది పదమునకుఁ బూర్వమందు సాధారణముగఁ జేరుచుండును. వ్యవహారమునను గొన్ని యెడల గ్రంథములందును నది పదమునకుఁ బరమందును జేరుట గలదు. ఇది సాధారణముగ దూరాహ్వానమందే యుపయోగింపఁబడును. 'ఓ' యనునది పదమువైఁ జేరునప్పుడే విభక్తి ప్రత్యయ లక్షణమును గలిగి యుండునని చెప్పవలెను. 'ఓ' అనునది 'హోయ్' అనురూపమునఁ బ్రాకృతమునఁ గానవచ్చుచున్నది. 'హోయ్' అనునది తెనుఁగున 'ఓయి' అని నిలిచి మహాద్వాచక సంబోధనార్థమున నెలకొనియున్నది. మహత్సంబోధనమున 'ఓరి' యనునది గూడఁజేరును. సంస్కృతమందలి 'అరే, రే' అనుదానికిని తెనుఁగు నందలి 'ఓరి, ఒరే' లకును సంబంధము గలదు. 'ఓరి' అనునది గ్రంథములందును వ్యవహారమునందును గూడఁ గలదు; వ్యవహారమున 'ఓరి' క్వాచిత్కముగ మాత్రమున్నది. 'ఒరే' అనునదియే సర్వసాధారణము. ఓరి, ఒరే,లు మిత్రులను, నీచులను సంబోధించు నపుడును గర్హార్థమందును నుపయోగింతురు. 'ఓయి' అనునది మిత్రులను, భావమఱిదులను, అల్లుండ్రను, పిలుచునపు డుపయోగింతురు. అనంతపురమున భావమఱిదులు మాత్రము 'ఓయి' అని సంబోధించుకొందురు. 'ఓ' ను ఏకబహువచనముల రెంటను జేర్పవచ్చును, ఓయి, ఓరి, అనుదాని నేకవచనమునందు మాత్ర ముపయోగింతురు. ఒకప్పుడు 'ఓరి' బహువచనశబ్దములతోఁ గూడియుఁ బ్రయుక్తమగుట గలదు. సంస్కృతమందలి 'హే' అనునది 'హేయ్' అయి, తెనుఁగున 'ఏయ్' అనియు నాహ్వానమున వినఁబడుచున్నది. ఓయి, ఓరి, అనువాని తుది యిత్వమునకు దీర్ఘముకలిగి 'ఓయీ, ఓరీ' అనురూపములును గలుగును. ఓ, ఓయి, ఓరి, అనునవి నామపదములతోడనేకాక క్రియాపదములతోడను నవ్యయములతోడను గూడఁ బ్రయోగింపఁబడును. ఓయి, ఓరి, అనునవి మహాద్వాచకముల సంబోధనమున మాత్ర ముపయోగింపఁబడును. మహతీవాచకపదములతో 'ఓసి, ఓసీ' లుపయోగింపఁబడును. ఇవి గ్రంథములందు మాత్రము కాన్పిం

చుచున్నవి. వ్యవహారమున వీని యుపయోగము క్వాచిత్కము. వ్యవహారమున మహదాద్వాచకములతో 'ఒరే' ఉపయోగింపబడునట్లు మహతీవాచక పదములతో సంబోధనమున మిత్రత్వనీచత్వ సంబోధకములగు 'ఒసే, ఏమే' లుపయోగింపబడును. వీని తుది యేత్వముపై 'య' 'వ' శ్రుతులు కలుగుటయుఁ గలదు. 'ఒసేవ్, ఏమేవ్, ఒరేవ్, ఒసేయ్. ఎమేయ్, ఒరేయ్' 'ఏమో !' అని స్త్రీలలో దగ్గఱి మైత్రికలవారు పరస్పరముఁ బిలిచికొందురు.

ఓ.

ఉదాహరణములు:—i. పదములకుఁ బూర్వమందు: (అ) ఏక వచనమున: ఓ కర్ణ (భార.ఆర. VII. 284); ఓ యన్న (భార. ఆర. VII. 391; శాం. III. 315); ఓ యమ్మ (భార. స్త్రీ. II. 178); ఓ రాజ (భార. స్త్రీ. II. 127); ఓ యభిమన్యుఁడా (భార. ద్రో. II. 242).

(ఆ) బహువచనమున: ఓ జనసంఘములార ! (భార. ఆర. IV. 358.)

(ఇ) అవ్యయమునకుఁ బూర్వమందు: ఓ చెల్ల (భార. ఆర. V. 327);

ii. పదములకుఁ బరమందు: వ్యవహారమున సాధారణముగ దూరాహ్వానమునందును, సత్వరాత్యం తోపైచ్చరాహ్వానములందును 'ఓ' అనునది పదములకుఁ బరమందుచేరును: అయ్యో ! అమ్మో ! రాముఁడో ! మొదలయినవి. పదములపై 'ఓ' చేరికొన్ని యవ్యయము లేర్పడుచున్నవి: మొఱ్ఱోయనుచు (ఆంధ్రనా. శత. 71); మొఱయో (భార. ఆర. V. 17).

iii. వ్యవధానముతో: ఓ వినువీథినున్న ఖచరోత్తములార (వీర.II.); ఓ తోయజనేత్రుఁ గాంచిన వధూమణి (విజ. III).

ఓయి.

i. పదములకుఁ బూర్వమందు: ఓయి సత్యకాత్మజ (హరి. ఉ. VI.153).

ii తుదిదీర్ఘముతో: ఓయీ విప్రకులావతంస.

iii. ప్రత్యేకప్రయోగము: సంగతియ యోయి యినుమంత తింగణావు; ఓయీ ననుఁ జెనకరాకు.

iv. అవ్యయములపై: ఏమోయి, ఎందుకోయి, అందుకేనోయి.

v. క్రియలపై: సాధారణముగ నన్నిక్రియలమీఁదను 'ఓయి'ని చేర్చవచ్చును. ప్రార్థనార్థక క్రియల మధ్యమ పురుషైకవచనమున వాని వ్యతిరేకార్థక రూపములపై 'ఓయి' చేరును: రావోయి, పోవోయి, చెప్పవోయి, చూడవోయి; రమ్మోయి, పొమ్మోయి, చెప్పుమోయి, మొదలగు రూపములును గలవు. వ్యవహారమున 'రావోయి, పోవోయి' మొదలగు రూపములే కలవు.

ఓరి.

i. పదములకుఁ బూర్వమందు: ఓరి ధాత్రీసురాధమ (భార. సౌ. II. 59); ఓరి దుర్మద (భాగ. V. 144); ఓరి మహోగ్రపాతకుఁడ యోరి నిషాదుఁడ (భాస్క. బాల. 9).

ii. ప్రత్యేకప్రయోగము: ఓరి వినుము (భార. ఆర VI. 82.)

iii. ద్విర్వచనము: ఓరోరి దీనిదాటునఁ బొడిమైపడితివి (భాస్క. యు. 698); ఓరోరి వెడంగువానర (భాస్క. నుం. 43).

iv. 'రా' పై 'ఓరి': వినరోరి జీవన్మృత (భాగ. V. 144); వినరా యోరి (భాగ. III. 656); పోరోరి దురాత్మ (భాస్క. బాల. 9).

ర, రా.

i. అది, అద్ది, అను సర్వనామములపైఁ జేరి యవ్యయముల నేర్పఱుచుటకు; అది(ద్ది) ర (రా).

ii. ఏమి, ఏ, ఏల,లపైఁజేరి ప్రశ్నార్థద్యోతకమగుటకు: ఏమిరా వాఁడేవ్వఁడ (హరి. ఉ. VI. 236); రక్షోనాయకుఁడల్లెనేని వశమేరా! (భాస్క. అర. I. 164); ఏరా దక్షు (వీర. విజ.) గోపాలుఁడవు పూజఁగొందువేరా (ఆంధ్రనా. శత. 34); పనేమిరా (ఒం. రఘు. శత. 20); ఏలరా = ఎందుకురా (ఒం. రఘు. శత. II.)

iii. ప్రార్థనార్థక క్రియలపై: పొమ్మురా (భాస్క. యు. 117); ముద్దులయ్యగా! రార (మాతృశత. 39); రార (రామతా. శత. 54); నుమ్మర (భార. శాం. I. 39); కానీరా, ఉండురా, చెప్పరా, మొద. అను, విను, కొను, కను, చను, మను, లపై 'ర, రా'లు చేరునప్పుడు వాని యుత్వమున కత్వమును వచ్చును: వినరా సుమతీ, కనరా, కొనరా, మొద. ఏలరా= ఏలుమురా (ఒం. రఘు. శత. 11).

iv. 'అఁట' పై: ఏ మున్న వెఱ్ఱినఁటరా (భాస్క. బాల. 199).

v. ఇతరక్రియలపై: ఔనురా! (మహతి: ఔనే!); కొల్చెదవురా, ఎంతురా (ఒం. రఘు. శత. 20.) వ్యవహారమున పడతావురా, వస్తానురా, పోతానురా, మొద. రావద్దురా (ఒం. రఘు. శత. 66); వ్యవహారమునందు మాత్రము 'అర్రా' అనునది బహువచనమునఁ జేరును: రార్రా, పోర్రా, వస్తానుండర్రా, ఉండండర్రా, ఏమర్రా, పట్టుకోర్రా, పట్టుకోండర్రా, మొద.

vi. అగు, బళి, మొదలగువానిపైఁ జేరి: అగురా, అవురా, ఔరా, బళిరా, మొద.

vii. ప్రత్యేకముగ : నీమంత్రంబె మంత్రంబురా (ఒం.రఘు. శత. 7).

viii. ఏది, ఏఁడి, ఏరి, ఎట్లు, ఎక్కడ, ఎప్పుడు, మొదలగువాని మీఁదను 'రా' చేరును : ఏఁడిరా (రాజగో. శత. 14); ఎట్టెటా (భాగ. X. I. 1261).

రో.

i. స్త్రీవాచక పదమునకుఁ బరముగ : కమలదళాక్షిరో, రమణిరో, హావల్లభరో (భాస్క. కిస్కిం. 55), మొద. ఇట్టిరూపములు వ్యవహారమున లేవు.

ii. మహద్వాచకపదములపై : బసవయ్యరో ! (బస. పు.)

iii. తిర్యగ్జడవాచక పదములమీఁదను నామంత్రణమున 'రో' చేరునని కొందఱందురు. కాని, సరియగు గ్రాంథిక ప్రయోగములు కానరాలేదు.

iv. మహదర్థమునఁ బ్రార్థనార్థక క్రియలపై నేకవచనమున : రారో, పోరో, మొద.

v. ఇతరపదములపై : ఏమిరో, ఎప్పుడువచ్చినావురో, మొద.

vi. బహువచనార్థమున అత్యంత సంబోధనమునఁ గ్రియలపై వ్యవహారమున 'అర్రో' చేరును; రార్రో, చంపుతున్నాడర్రో, రక్షించండర్రో, మొద.

రే.

ఇది చేరునప్పు డాశ్చర్యార్థకావ్యయములు చేరును : భళిరే, అరరే, చెల్లరె ! (హరి. ఉ. VII. 237); అయ్యరె ! అయ్యారె !—కాని, అమ్మరె; అప్పరె, అక్కరె, మొదలగు నవ్యయములు నాకు వినరాలేదు.

ఏ.

'ఏ' అనునది సంస్కృతమందలి 'హే' అనుదాని వికారమైయుండును. వ్యవహారమున నిది పదములకుఁ బూర్వమందు విడిగాఁ జేరునప్పుడు యశ్రుతితో వినఁబడుచుండును. గ్రంథములయందును వ్యవహారమునందును నత్యంతప్రార్థనమున నమహద్బోధక మధ్యమ పురుషక్రియలమీఁదను గొన్ని యవ్యయములమీఁదను ఏ చేరుచుండును : ఉదా. ఏమే యెక్కడనున్నదాన విటురావే యుల్లమల్లాడెడిన్ (భాస్క. అర. 260); జానకి యెక్కడనున్న దానవే (భాస్క. అర. II. 262.) మహద్వాచక పదములమీఁదను నిది చేరుటగలదు : రావే యీశ్వర కావవే వరద సంరక్షింపు భద్రాత్మకా (భాగ. VI.) నేటి వ్యవహారమున స్త్రీలను సంబోధించునప్పుడే

'ఏ' చేరును. ప్రార్థనార్థకమధ్యమ పురుషక్రియలపై! నది చేరునప్పు డేకవచన మున 'వు, అవు'లును, బహువచనమున 'రు, అరు'లును నాక్రియల కంతా దేశము లగును: రావే, చెప్పవే; రారే, చెప్పరే. ఇతర ద్రావిడభాషలందు 'ఏ' అనునదే సంబోధనమునఁ బదములపైఁ జేరుచుండును; తమి. మళ. కన్న. రామనే, మొద.

తుది యచ్చునకు వైకల్పిక దీర్ఘము.

(i) తెనుఁగున సాధారణముగ నదిదంతపదముల ప్రథమైకవచన రూపమే సంబోధన ప్రథమైకవచన రూపముగ నిలుచును. దీనికి దీర్ఘమును గలుగును: దూత, దూతా; మామ, మామా, సీత, సీతా; అత్త, అత్తా; మేఁక, మేఁకా; శాఖ, శాఖా; కొమ్మ, కొమ్మా; హరి, హరీ; మఱఁది, మఱఁదీ; దమయంతి, దమయంతీ; చెల్లి, చెల్లీ; మయూరి, మయూరీ; పంది, పందీ; నది, నదీ; మొద. ఎదంతపదములమీఁదను సంబోధనమున నిట్లే కలుగును: వదినె, వదినే; గేఁదె, గేఁదే; పెట్టె, పెట్టే; మొద. ఎదంతాచ్చిక పదములకు గ్రంథములందు గలుగు సంబుద్ధిరూపముల నిర్ణయించుట కష్టము. కొన్ని ప్రయోగములు: మామా! (భార. శల్య. I. 395; భాస్క. కి. 579); బేలా! (భార. శాం. III. 391); స్వామీ! కోపం బుపసంహరింపుము (భా. శాం. V. 441); పూఁబోఁడీ (భాగ. IV. 791); పైదలీ! (భాగ. VIII. 466); లేమ! (భాగ. VIII. 467).

(ii) ఉదంతపదముల తుది యుత్తుపై సంబోధనమున అ, ఆ, లు చేరును: రాముఁడ, రాముఁడా; వృక్షమ, వృక్షమా; శంభువ, శంభువా; కొడుక, కొడుకా; కోడలు, కోడలా; పాపజాతురాల (భార. ఆర. VI. 307).

వ్యవహారమున నుదంతశబ్దములపై సంబోధనమున నత్వముచేరి కొన్ని మండలములందు మాత్రము వినఁబడుచున్నది. మైసూరిలోని బెంగుళూరు, కోలారు జిల్లాలలోను, హైదరాబాదు సంస్థానమందలి గద్వాలు, అమరచింతల లోను 'రాముఁడా' అను సంబోధనము వినఁబడును. తూర్పుతీరపు తెనుఁగు జిల్లాలలోఁగాని దత్తమండలములలోఁ గాని నా కట్టి పలుకుబడి వినఁబడలేదు. అచట అ, ఇ, ఎ, లకువలె నుత్తునకును దీర్ఘమే కలుగును: రాముడూ! తమ్ముడూ! చెల్లెలూ! ఆవూ! మొదలయినవి. ఇట్లుత్తునకు సంబుద్ధియందు దీర్ఘము (ప్లుతము) సంస్కృ తోదంతనామముల మీఁదనే కలుగుచుండుట గ్రాంథిక భాషా సంప్రదాయము. ఉదా. విష్ణూ, శంభూ, మొద. కాని వ్యవహారమున నీ కార్య ముదంతాచ్చికపదముల మీఁదను గలుగునని గ్రహింప వలెను. ఆచ్చికోదంత నామములమీఁద చేరు డుబ్బునకు సంబుద్ధిని లోపము గలుగదు: తమ్ముఁడా (భా. ఆర. VII. 387).

'కృతోత్కంబగు సంస్కృతనామంబు సంబుద్ధి డుజ్జునకు లోపంబు విభాషనగు'నని చిన్నయసూరి చెప్పెను. -డుజ్జు లోపించుటచేఁ దత్పూర్వపు ఉత్వముగూడ లోపించునని యాతని యభిప్రాయము: 'కర్ణ! కయ్యపు బలు పాడిదు' (భార. కర్ణ. II. 25); రామ, రామా; కృష్ణ, కృష్ణా; మొన. వ్యవహార మున ముద్దుగఁ బిలుచునపుడు 'రామూ, భీమూ,' అని కూడఁబిలుచుటగలదు.

ము విభక్త్యంత పదములకు వ్యవహారమున సంబుద్ధి యందు మువర్ణము మీఁది యుత్వము లోపించును; లేదా, అట్టి యుత్వము లేని రూపమే ప్రథమైకవచన రూప మనియు, నదియే సంబోధనయం దుపయోగపడు ననియుఁ గూడఁ జెప్పవచ్చును. 'గుజ్జీం! గుజ్జీం! ఎందుకు మేసినావు కావే?' గ్రంథముల యందు 'గుజ్జీ(మ)మా!' అని యుండును. 'మాయ దైవము! యేనేమి సేయువాఁడ' (భార. విరా. II. 62); పసరము; (భార. కర్ణ. III. 221); మహాద్వివచనయం దమహాద్యాచక పదములకును సంబోధనమున మహద్రూపములే కలుగును: 'సహకార! మత్ప్రియ సహకారుఁ, బున్నాఁగ! పున్నాగుఁ, దిలక! భూభువన తిలకుఁ, జందన! బుధ హరి చందనుఁ, బుష్పితాశోక! సుహృజ్జన శోకదమను, వకుళ! కులైక దీపకు, విభీతక! భయభీతార్తి హరు, నలుఁ బ్రీతితోడ' (భార. ఆర. II. 221); యేనేమి సేయువాఁడ (భార. విరా. II. 62); పసరము! (భార. కర్ణ. III.

బలరామా ఘనబాహ (భాగ. X. II. 502) లో 'బాహు' శబ్దముపై సంబోధనమున అత్వము చేరినది. 'బాహు' పదమునకు 'బాహా' అను రూపాంతర ముస్నది గావున దానికి 'బాహ' అని హ్రస్వము గలిగి, దానిపై, నుత్వ డుజ్జులు కలిగిన వనియు, నపుడుదానికి రామశబ్దమునకువలె సంబోధనమునఁ గార్యము కలిగినదనియు సమర్థింపవచ్చును.

'మహారాజా! వినుము' (భార. ఉ. III. 276) అను ప్రయోగమున 'రాజన్' శబ్దము తత్పురుషమయి బహువ్రీహి సమాసమున నుత్తర పదముగ లేనప్పుడు 'రాజు' అను రూపమేర్పడును గావున, దానిపై 'అ, ఆ'లు చేరి 'రాజ, రాజా' అను సంబోధన రూపము లేర్పడునని చెప్పనలెను.

'మాలవిధియా! యని దైవము దూఱు' (భార. విరా. II. 104) అను ప్రయోగమున నిదంత 'విధి' శబ్దము సంబోధనమున నిత్తునకు దీర్ఘము కలుగక 'ఆ' చేరినది.

'అయ్య, అన్న' లను పదములకు సంబోధనమున ఆత్వము చేరునప్పుడు వాని య్య; న్న,ల ద్విత్వము వైకల్పికముగ లోపించును: అనా! (భార. శాం. III. 315; అను. IV. 335); వేవేగ విల్లీవనా! (భార. మౌ. I. 123); కావింపు మనా (భాస్క. అర. I. 113); రావనా (భాస్క. యు. 227); ఇట్లే;

రావయా, పోవయా, మొదలయినవి. అయ్య, అన్న, లు క్రియలకుఁ బరముగఁ జేరునప్పుడే య్య, న్న, లకు ద్విత్వ లోపము కలుగును; అవి ప్రత్యేకముగఁ బ్రయుక్తము లగునప్పుడు కలుగదు. అయ్య, అన్నలకు వలె అమ్మ, అక్క, అప్పలకు సంబోధనమున ద్విత్వలోపము కలుగునో కలుగదో తెలియదు.

'ముద్దులయ్యగా! రార' (మాత్మ. శత. 39) అను ప్రయోగమున 'అయ్యగాఁడు' అను పదమునందు సంబోధనమున డుజ్జునకు లోపము గలిగినది. 'అయ్యగా!' లోని తుదియచ్చునకు హ్రస్వము కలిగి 'అయ్యగ!' అని యగునేమో తెలియదు. సంజ్ఞా పదములగు 'రామిగాఁడు, భీమిగాఁడు' మొదలగు వానికిని సంబోధనమున నిట్లే డుజ్జు లోపించును. కాని, 'కాఁడు' చేరిన యన్నిపదములకును సంబోధనమున డుజ్జు లోపింపదు. విలుకాఁడు, విట కాఁడు, నేర్పుకాఁడు, మొదలగు వానికి 'విలుకా! విటకా! నేర్పుకా!' యను నిట్టి సంబోధనరూపములు గలుగవు. '-ఈఁడు, ఏఁడు' అంతమందు గల మహదాద్యాచకపదముల డుజ్జును సంబోధనమున లోపింపదు: బాపినీఁడు, కన్నమనేఁడు మొదలగు వానికి 'బాపినీ!, కన్నమనే!' మొదలగు సంబోధన రూపములు గలుగవు.

బల్లిదాదులు సంస్కృత తుల్యము లయినను వాని గ్రాంథిక సంబోధన రూపములను సంస్కృత శబ్దములకు వలె నసందిగ్ధముగఁ జెప్ప వీలులేదు. 'రామా!' అనునట్లు బల్లిధా, అక్కజా, కావలా, బెట్టిదా. బెడిదా, మిసిమింతా, మొక్కలా, మొదలగు సంబోధనరూపములు కావ్యభాషయందు గానరావు: వ్యవహారమున లేవు.

మగాదులలోఁ జేరిన 'రాయ' శబ్దమునకు 'రాయఁడా, రాయా' అను సంబోధన రూపములు గలుగును; కాని, మగా, మనుమా, మొదలగునవి కలుగవు. వ్రేఁడు, జేఁడుల తుది డుజ్జు సంబోధనమున లోపింపదు. ఈ, కా, ప్రత్యయాంతములకు నిట్లే. కైరాదులలోని జన్న, నీల, లకు జన్నా, నీలా, అను సంబోధన రూపములు కలుగవచ్చునేమో కాని, కయిరా, కత్తళా, అను రూపములు గలుగవనియే తోచుచున్నది. ఇట్లే, పగతాదు లందలి తుది డుజ్జు సంబోధనమున లోపింపదు. పగతా, అల్లూ, నెయ్యా, బలియా, మార్తా, మొదలగు సంబోధన రూపములు లేవు.

బహువచనమున సంబోధనము.

సంబోధనమున బహువచనమున కారగాగమ మగును. ఉదా. అకల్మషులారా (భార. సౌ. II. 67); అన్నలారా (భార. ఆర. V. 177); అయ్యలార (భార. ఆర. VI. 20); ఓ జనసంఘంబులార (భార. ఆర. IV. 358); తపోధనులార (భార. అశ్వ. II. 263); దుర్మదులార (భార. ఉ. III. 403): ధార్మికు

లారా (భార. అశ్వ. II. 216); నిర్మలాత్మకులార (భార. అశ్వ. II. 214); మునీంద్రులార (భార. సౌ. II. 67); వేదమూలార (భార. అశ్వ. IV. 82); సంయమీంద్రులారా (భార. స్వర్గా. I. 89).

సంబోధ్యవాచకములును వానికి సంబంధించిన క్రియలును బహువచనమున నున్నను క్రియలపైఁ జేరు 'అమ్మ' మొదలగునవి యేకవచనమందే యుండును: మన యశోద సిన్ని మగవానిఁ గనెనఁట, చూచివత్తమమ్మ నుదతులార (భాగ. X. i.)

మధ్యమపురుషక్రియలతో నన్వయించుసపుడు పదముల బహువచనమున సంబోధనమునం దారగాగమము కలుగకుండుటయుఁ గలదు. 'వీని వధించిరండు దనుజుల్' (భాగ. VII. 187); తప్పొప్పనకుఁ డొప్పు తప్పని చెప్పకుఁ డీ కవు లుపాస్తి సేసెద మిమ్మున్ (ఆంధ్రభా. భూ.) జనక తనూజ నాకుఁ బరిచర్యలు సేయుతఱిన్ దపస్వినీజనపరిచర్య లేమఱెనొ, సంభ్రమ కారణమేమి సంయముల్ (భాస్క. అర. 1); అప్పలు! (ఉ. హరి. IV. 302).

'దేశ్యంబులం గొన్నియెడల స్త్రీ వాచక స్త్రీ సమంబులగు సంబోధ్య వాచక శబ్దముల మీఁద నేకవచనంబునఁ గాన శబ్దం బొండును, 'అల' యను నవ్యయంబొండును గానంబడియెడి. 'అల దీర్ఘాంతంబు నగు'* అని ప్రౌఢ వ్యాకరణము, శబ్ద. 15-వ సూత్రము. ఉదా. భన్యరతి దేవతాచార పరమ పుణ్య ధర్మమేమఱకుండు మీ తెల్లి కాన (నైష. VII.); మా సామికాన (సా. I.); మొద. 'కాన' అనునది 'కృష్ణ' శబ్ద భవము. కృష్ణ = ప్రాకృతము: కణ్హా; తె కన్న. ఇది ప్రేమ సూచకపదముగ సనుబంధముగ సంబోధన మునఁ జేరుచుండును. 'కాన' శబ్దము వ్యుత్పత్తి మఱుఁగుపడుటచేతను, సంబోధనమున మాత్రము లఘుచుగ నా శబ్దము చేరుచుండుట చేతను, ప్రేమ సూచకముగనే కాక యది తిట్లయందును జేరుచు వచ్చినది: ఉదా. లంజకాన! మొద. ఈ యర్థభేదము ననుసరించియే సానందోపాఖ్యానకర్త 'పాపజాతి కాన!' అని ప్రయోగించినాఁడు. 'కాన' అనునది తొలుత శబ్దమే యయినను, 'అల' మాత్రము ప్రౌఢవ్యాకరణకర్త యనిన ట్లవ్యయముకాదు. సంబోధనమున 'అ, ఆ' లేకవచనముసరూపములమీఁదనే కాక బహువచన 'లు' వర్ణకము మీఁదను గొన్నియెడల జేరుచుండునని చెప్పనలసియుండును: అయ్యలు, అక్కలు, అమ్మలు, అన్నలు, అనువానిపై 'అ,ఆ' లు సంబోధననునఁ జేరుటచే అయ్యల (-లా), అక్కల (-లా), అమ్మల (-లా), అన్నల (-లా) అనురూపము లేర్పడినవి. ఇవియన్నియు నాశ్చర్య సంతాపార్థములం దవ్యయములుగ నిలిచి బహువచనస్వీకములు కాకుండుటచే వాని నేకవచనార్థము

నందును కవులు వాడుచువచ్చిరి: అక్కలకన్యకాత్వమిటు లాఱడివ్రోవ నకార ణంబ నీకెక్కడిచూలు వచ్చె (నిర్వ. II.); తొడిఁబడనమ్మలక్కలని తూలుచు (ఆము. II.); సెలవులలాలలు దొఱఁగంగ నన్నలా యని యొఱలున్ (ఉ. హరి. IV.);—వ్యవహారమున నిట్టిపదముల బహువచన రూపములవై సంబోధ నమున 'ఓ' కూడఁజేరును; అపుడు లకారమునకు ద్విత్వమును గలుగును: అమ్మల్లో! అక్కల్లో! మొద.

బహువచనమున లుపర్ణము చేరునపుడు దానివై 'ఆర' అనునదిచేరి '-లార!' అనియగునుగాని 'రు, ఱు, ండ్రు' అనునవి బహువచనమున వచ్చు నప్పుడు వాని సంబోధనరూపము లెట్లుండునో నిర్ణయించుట కష్టము. బహువ చన రువర్ణమునకు సంబోధనమున 'ల'వర్ణమే నచ్చునని చెప్పవలెనేమో. బాలురు, బాలులార!('బాలురార!' అని యనఁగూడదేమో) ఇట్లే, నృపాలు లార, దయాళులార, మొద.

మగఁడు. బ. మగలు, సం. బ. 'మగలార' యనవచ్చునా? ప్రయో గము? మహత్తు; పాపఁడు; మహతి: పాప; రెంటికిని బహువచనము: పాపలు; సం. బ. పాపలార! ఱేఁడు. బ. ఱేండ్లు, సం. బ. 'ఱేండ్లార' అనికాదు; 'ఱేఁడులార' అనవచ్చునా? వ్రేఁడు. బ. వ్రేలు, సం. వ్రేలార! అనికాదు; బ. వ్రేండ్లు? సం. వ్రేండ్లార అనికాదు; 'వ్రేండులార!' అనవచ్చునా?- పగతురు. సం. పగతులార! అనవచ్చునేమో; 'పగతురార!' అనఁగూడదు.- అల్లురు, సం. 'అల్లులార!' అనవచ్చునా? 'అల్లురార!' అని యనరు. అల్లుం డ్రు. సం. అల్లుండ్రార!' అనఁగూడదు. నెయ్యురు, సం. నెయ్యులార! బలి యురు. సం. బలియులార! మార్తురు-మార్తులార? ప్రయోగము?- గండండ్రు. సం. 'గండండ్రార, గండండురార!' అనఁగూడదు; 'వ్రేఁడులార' అనునట్లు 'గండఁడులార!' అనియు ననఁగూడదు; 'గండలార!' అనవచ్చునా? ప్రయోగము?-మిండండ్రు. సం. మిండలార! మిండండ్రార, మిండండురార, మొదలగు సంబోధనరూపములు గలుగవు.- విలుకాండ్రు, విలుకాఱు, వేఁట కాండ్రు, వేఁటకాఱు, వేఁడుకకాండ్రు, వేఁడుకకాఱు; మన్నీలు(-ండ్రు?), నుంకరీండ్రు, దుండగీండ్లు, ఆండ్రు, చెలియండ్రు, చెల్లెండ్రు, కోడండ్రు, మఱఁదండ్రు- వీరినందఱను బహువచనమున గ్రాంథికభాషచొప్పున నేమని పిలువవలెనో తెలియదు.—కూఁతురు, బ. కూఁతులు, సం. కూఁతులార! అని సంబోధింపవచ్చునా? ప్రయోగములు? 'కూఁతురులు, కూఁతుల్లు' అనునవి యర్వాచీన బహువచనరూపములు. వీనికి సంబోధనమున గ్రంథములందు 'కూఁతురులార, కూఁతుల్లార, అనురూపములు గలుగునా? వ్యవహారమున 'కూతుల్లారా' అని పిలుతురు. గుండ్లు, గిండ్లు, కాల్లు, మొసల్లు, గొంట్లు,

తుంట్లు, గోర్లు, గోళ్లు, సీవిగ్లు, త్రాళ్లు, గుమ్మళ్లు, మొగిళ్లు, పిడికిళ్లు, ఊళ్లు, పందిళ్లు, తాళ్లు, విళ్లు, సిళ్లు, అన్నట్లు, పనంట్లు, గోంట్లు, తేంట్లు, ఏండ్లు, కాండ్లు, కొడవండ్లు (-ళ్లు), మొదలగునాని నొకవేళ పిలుచు వలసినచ్చినయెడల (పిలుచుట తప్పకాదు- గిరులార, తరులార, మొదలగు ప్రయోగములు కలవు; వ్యవహారమందును చరాచరప్రపంచమునఁగల జంతువస్తుజాలమును బిలుచుటగలదు) వానియంతమందలి సంయుక్త బహువచనరూపములపై నారగాగమము గలదు. గుండులార, గిండులార, కాళ్లులార, మొసళ్లులార, అనఁటులార,-ఈ రీతిగ నసంయుక్తబహువచనలువర్ణముమీఁదనే యీ యాగమము గలుగును. వ్యవహారమున బహువచన లవర్ణమునకు సంబోధనమున ద్విత్వము వైకల్పికముగఁ గలుగును: తల్లుల్లారా! పిల్లల్లారా ! పిల్లుల్లారా ! పశుల్లారా! మొద.

వ్యవహారమునందు నీవా ! రా, నీవా ! రా, అని వేఱవేఱ పిలిచినాఁడు; మీరా ! కాపాడండి, మీరా ! కాపాడండి, అని దేవతల దేవతలకు మ్రొక్కినాడు; ఓ వారా ! రండి, ఓవీరా ! రండి, అని కేకలువేసినాఁడు;' అనునట్టి సంబోధనములు కొన్ని సర్వనామములమీఁదను విసఁబడుచున్నవి. ఇట్టివి గ్రంథములకెక్కలేదు.

గ్రాంథికభాషయం దనేకములగు నాచ్చికపదములకు సంబోధనమున రూపము లెట్లుండునో నిర్ణయించుటకుఁదగిన ప్రమాణములుగానరావు. వ్యవహారమున నాయారూపములను వాడుకనుబట్టి యుపయోగించుకొనవలెను.

తెనుఁగువ్యాకరణములందు సంస్కృతమార్గము ననుసరించి తెనుఁగు విభక్తుల నేడుగా విభాగించినారు. వీనిలో నొకవిభక్తిలోఁజేరవలసిన ప్రత్యయములు మఱియొక విభక్తిలోఁజేరినవి. న్యాయ్యముగ నాయా ప్రత్యయములిట్లుండవలెను.

ప్రథమ: ఁడు, ము, వు, లు;-ద్వితీయ: ని, ను, ల;-తృతీయ, అన్; చతుర్థి: కు (కి); పంచమి; అన్; -షష్ఠి: ఏకవచనమున ప్రాతిపదికరూపము, బహువచనమున 'అ';- సప్తమి: అన్.

కూర్చి, గుఱించి, గుఱించి; చేతన్, చేన్, తోడన్, తోన్; కై, కొఱకు, పొంకొన్; వలనన్, పట్టి, కంటెన్; కోలెన్, ఉండి; లో, లోపల; అందు, -ఇవి అవ్యయములు; విభక్త్యర్థములందు వాడఁబడునవి.

వీనిలో గుఱించి, చేన్, తోడన్, కై, పొంకొన్, కోలెన్, అందు, అనునవి పూర్వమునందువలె నేఁడు వ్యవహారమున లేవు.

తెనుఁగునవిభక్తులే డేయున్నవని చెప్పఁగూడదనియు, నెన్ని సంబంధములను దెలుపు నెన్ని ప్రత్యయములుండిన నన్ని విభక్తులున్నవని చెప్పవలెననియు

కాల్డువెల్లు నభిప్రాయము. ఇందు సత్యము లేకపోలేదు. కాని, విభక్త్యర్థము లందుపచ్చు పదములకును విభక్తిప్రత్యయములకును భేదమును గమనింప వలెను. 'డు, ము, వు,' అనునవి మహదనుహదర్థములంను వచ్చు ప్రత్యయములును, ప్రథమావిభక్త్యేకవచన ప్రత్యయములు గూడనై యున్నవి. అట్లే. 'లు, ల' అనునవి బహువచన బోధకము లయియున్నవి. ఇక నాయావికారములను విడిచినయెడలఁ దెనుఁగునఁ బ్రత్యయసంజ్ఞనుబొందఁ గలవి నకారమును, కువర్ణకమును మాత్రమునిగులును. కావున నే యర్థవిశేములను దెలుపుటకు వేర్వేఱుపదముల సాహాయ్య మావశ్యకమగుచున్నది.

ఇది యిట్లుండఁగా వైయాకరణులు వివరించిన ప్రత్యయములు వారు విధించిన విభక్తులయందేకాక యితర విభక్తుల యర్థమునందును వచ్చుచుండుట సంభవించినది. ఈ విషయమునే యాంధ్రశబ్ద చింతామణికారుఁడు 'అన్యస్యాఽక్వచిద్భవే చ్చాన్యా' 'ఒకప్పు డొక విభక్తికి మఱియొకవిభక్తియు రావచ్చును' అని చెప్పవలసినవాఁడయ్యెను. ఒకవిభక్తికి మఱియొకవిభక్తి వచ్చుట కీక్రింద నుదాహరణములు పొందుపఱుపఁబడుచున్నవి:—

ప్రథమకు ద్వితీయ.

భూవినుత ! ని న్నశుచివని యెట్లు వలుకనగును (భార. ఆది. I. 96);

ప్రథమకుఁ దృతీయ.

మహిమచేత మెఱసి (భాగ. VI. 287); నన్నయ: నుహిమ మెఱసి.

ప్రథమకు షష్ఠి.

తనయిచ్చిన దివియ (S. I. I. IV. 1008); భీమనాథుని పెట్టినదీపము (S. I. I. V. 1056); చిన్నమనాయకుని పెట్టిన దీపము (S. I. I. V. 1054) తమకట్టించిన శనివారమండపము (S. I. I. V. 138); నాకుం బోక గర్జంబు (భార. ద్రో. IV. 138); కర్ణున కెఱుంగ నెంతదవ్వు (భార. ఉ. IV. 425); నాకు నిన్ దెలుప నేల (భార. ఆర. VI. 184); పుణ్యున కొనరింపవలయు కార్యము (భార. ఆర. V. 108); పెక్కులు వల్కఁగాదు నీకు (భార. ఆర. VI. 156); అతనికిఁబడవలసె నకట (భార. భీ. I. 59): పార్వతి దేవుల యిచ్చిన యినుపయెడ్లు (S. I. I. VI. 228); నీచెప్పెడుమెయి (భార. కర్ణ. II. 359); నీకుఁ బోలేదు (భార. అను. V. 287); నింగికి నేలకుం జాలి (భార. ద్రో. V. 144); నీకు నిట్లు భయమందఁగ నేటికి వచ్చె (భాస్క. యు. 889) తగు నీకేమని పల్కినన్ (నిర్వ. VII. 91); నాకుఁగల తెఱంగు సెప్పవలయు=

నేను నీకు (నిర్వ. VII. 98); రాజులకెల్లను నెక్కుడు (భార. అను. V. 353); మీకు సాధింపరాని కార్యంబు (నైష. III. 64).

ద్వితీయకుఁ బ్రథను.

i. విశేషణముల ద్వితీయకుఁ బ్రథను: అహీనబహుబలసారఘనుల్ మధుకైటభాది దైత్యపతులనెల్ల (నిర్వ. V).

ii. జడము ద్వితీయకుఁ బ్రథను: ఋణమొగికొను (ఎరాహా. II. 76); ఉత్తరము ముట్టినట్టి తూర్పున (భార. శల్య. II. 5); నెఱను నోనాడునవియు (భార. విరా. III. 162); నీవిక్కడ యేతెంచుట వింటి = యేతెంచుటఁగూర్చి (భార. కర్ణ. III. 46); చిచ్చొడింగట్టినయట్లు (భార. ఉ. III. 118); దురితంబు లెన్నండుఁ బొరయక (భార. ఆర. VI. 307); కుశలం బడిగితి (భాస్క. సుం. 330); నీ తొడుగు పాదుక లానతియిమ్ము (భాస్క. అయో. 269); చాతుర్యము మెఱసి (భార. విరా. I. 70); మేను దొఱఁగుచుండి (నిర్వ. V. 19); యోగముఁ దొడఁగుట (భార. అను. IV. 208); శర మరినమర్చి (భార. ద్రో. II. 373), శర మరిఁ బోయు (భార. ద్రో. I. 169.)

iii. అజడము ద్వితీయకుఁ బ్రథము: అనిలజసంబునం బఱచు నమ్మద నాగ మెదిర్చి క్రమ్మతించిన పరికాడు వ్రాలె (భార. ఆది. IV.); తనవార ణేంద్ర మక్కుఱుకుల వీరుమీఁద నెనకొల్పిన (భార. ఆర. VI); తత్క్రతుహా యోత్తమ మొక్కెడఁ గట్టఁ బంపుచుఁ (జై. భార. V).

ద్వితీయకుఁ దృతీయ.

మనకు లవణ మెంతేని నడుగు యూనవులచేత (ఉ. హరి. IV. 152); నొగ నొగతోఁ దాఁకఁ (భార. కర్ణ. II. 248); మైత్రుండు చైత్రునితోడ నిట్లనియె.

ద్వితీయకుఁ జతుర్థి.

అతఁడొకనాఁడు వేఁటకొఱకై తను నేలినవారు వేడ్కతోఁ బూతముఁగ బైనమాటఁగని (భల్లా. VII.) అడవికి వేఁటకై యరిగి (సాంబు. V).

ద్వితీయకు షష్ఠి.

పాండవులు గౌరవులతోడి పగకు నొల్లరు (భార. ఉ. I. 233); ఆజ్ఞకుఁ దప్పఁడు (భాస్క. కి. 485); అతనియాజ్ఞకు మిగులకు (పద్మపు. V. 25); తన కెదిరి (భార. భీ. I. 48); మాబోఁటి వారలు (భాగ. V. 150); నీ బోఁటికిఁ (భాగ. VII. 43); నాబోఁటికిఁ (భాగ. I. 522); నాకుఁబోలె (నిర్వ. V. 10); అతనికి మెచ్చి (హరి. పూ. IV. 19); వలతు నేభక్తకోటికి భక్త

కోటియు వలచు నాకు (హర. వి. II. 13); విభుని యాజ్ఞకు మీఱవెఱచి (పద్మపు. VII. 100); శీలంబునకు మెచ్చి (పద్మపు. VII. 211); కష్టదశకు నోర్వఁ జాలను (పద్మపు. VI. 166); దుష్కీర్తి గవియన్ (పాండు. V. 14); ఎంతటి కీనోపదు (పాండు. III. 42); ఎవ్వనికి వలచె నొకొ (పాండు. III. 66); పాపకే నాకు నీ యింతిబాధ (శకుం. పరి. II. పు. 31); దానికెదిరించి (ప్రభా. I. 73); దండకంబునకు మెచ్చుచు (కళా. I. 184); చిఱుముగ బ్రహ్మకుం దపము సేసి (భార. ఆది. II.); విరహంబున కోర్వఁగ లేక (కళా. III. 6), పురీనివాసమునకుం బెడఁబాసె (వరాహ. II. 37); మైత్రుండు చైత్రున కిట్లనియె.

ద్వితీయకు సప్తమి.

ప్రేమాతిశయంబునం బొంది (పద్మపు. X. 42); అంతర్ధానంబునం బొందె (వరాహ. I. 101; పద్మపు. VII. 157); కాని 'అంతర్ధానమునొందు' (కళా. II. 95); అది ప్రకృతియందుఁ బొందును (పద్మపు. VI. 13); అ ఉ ఉమ్ మూఁడును నేకవర్ణత్వమునఁ బొంది (వరాహ. II, 158); వైలక్ష్యం బునం బొంది (వరాహ. V. 80); కీడ్పాటునం బొంది (హరి. ఉ. IV. 85); పెంపునఁ గల మానికంబు (హరి. పూ. VII. 41); పుణ్యమునం బొందిడిది = బొందెడిది (S. I. I. V. 193); కడు ననురాగచిత్తమునఁ గల్గి (S. I. I. IV. 672); బ్రుంగుడుఁ బాటునఁ బొందు (భార. విరా. II. 192); పరిభవంబునఁ బొందక (భార. విరా. II. 140); కొంచలమునఁ బొందకుండ (భార. ద్రో. II. 247); మోదంబునఁ బొందుచు (నిర్వ. II. 90); ఉల్ల మచ్చెరువున నూనన్ (భార. అశ్వ. I. 69), మూత్రమునఁ బురీషమున నూనుచును (భార. శాం. IV. 292); సంతసంబునఁ బొందితిమి (భాస్క. కి. 750); మోదంబునొందున్ (భాస్క. యు. 2211); ఆతంకంబునఁ బొంది (హరి. పూ. I. 189); సిగ్గునఁ జెందనేటికిన్ (భాగ. IV. 755); మీ రివ్వీరునం దధికయత్నంబు సేయునది గార్యంబు (భాస్క. యు. 1020.)

తృతీయకుఁ బ్రథమ.

విగతరోషుఁడవై సుఖముండు మికి (భార. ఆది. VII); మా తండ్రి పరాశరుచేతం బడసితి ననుజ్ఞ (భార. ఆశ్ర. I.); తల్లి ద్రౌపదితోడన్ (జై. భార. 1.); చక్కఁ జలము పెనఁగఁ జనదు = చలనుతో (భార. ద్రో. IV. 312.)

తృతీయకు ద్వితీయ.

ధేను నివహంబుఁ ద్రొక్కించి = నివహముచేత (భార. అను. III. 48); జగదంబ నిన్ను నేమని చెప్పెన్ = నీతో (హరి. ఉ. VII. 112); రామునిఁ

బల్కెన్ (సమీ. IV. 90); చదివించ వచ్చిన శాస్త్రులనెల్లఁ జదివించఁగాఁ జూచి సతియును బతియు (ప్రభులిం. II. పు. 50); త్రైలోక్యంబును నుష్ణిం బొందె (వరాహ. II. 163); రాముఁడు వాలి నొక్కఁగోలం గూలనేసె; అర్జునుఁడు శత్రుసేనలను బాణంబులను రూపుమాపె. అతని దోర్మధ్యనరసి నోలాడుచున్న ఘనతర స్తనచక్రవాకముల నలరు నంబను.

తృతీయకుఁ బంచమి.

చుట్టమ్మగ శిక్షణంబువలన (శకుం. పరి. I. పు. 16).

తృతీయకు షష్ఠి.

లోకోత్తర చరితుండగు నా కావ్యతనూజ నీకు నారాధ్యను (భార. ఆది. III); అతివ యీ గర్భమెవ్వరికైతి (కాశీ. IV. 226); తోఁపువడుటకుఁ గోపమొంది (హరి. పూ. VII. పు. 169); అనురులకును బూజనీయులు (హరి. పూ. II.); అరిమదభేది నీకు విషమాజిముఖంబుల మాఱొనంగ నోపరు నరు లెవ్వరున్ హరి కిభంబులు మాఱొను నయ్య (భార. ఆర. IV); అంగపతి కెదిరించెన్ (కళా. VIII); భూపున నాశ్వినేయుల సరి (భార. ఆర. VII. 181); నాకుఁ బల్కుము (భాగ. V. i. 28); శత్రులోకమునకు నీవు వధ్యుఁడవుగావు (భార. ఆర. VII. 286); ఎందుఁగలుగునె యర్జును నీడువాఁడు (భార. విరా. II. 204); నేలకుఁ గోలకుఁదెచ్చు (భార. దోణ. III. 107; V. 219, 333; హరి. పూ. V. 210); ఏమిసేట్లకుం జెడుటకు నొక్కొ (భార. దోణ. III. 199); మారుత పుత్రునెన (భార. ఉ. IV. 266.)

తృతీయకు సప్తమి.

అనివారణన్ (భార. భీ. I. 255); నీయాన గాండివంబునాన దివ్యశరంబులాన (భార. దోణ. II. 311; ఎగువన్ = ఉద్ధతితో (భాస్క. యు. 123); ఏడ్డిఱిన్ (భార. భీ. I. 256, 284; దోణ. I. 14); ఒయ్యనన్ (నిర్వ. IV.3); కింకన్ (భాస్క. కిష్కి. 155); ములుకోలం బొడుచుచు (భార. అను. V. 371); భూవిభున్ గదవ్రేయంగ (నిర్వ. VII. 55); చెచ్చెరన్ (భార. ఆర. V. 77, 379); తివుటన్ (భాగ. IV. 12); మచ్చికన్ (భాగ. VIII. 39); రమణన్ (భార. శాం. III. 62); వరుసన్ (భార. ఆర. V. 102): వర్తనన్ (భాగ. I. 62); వరుసన్ (భార. ఆర. V. 102); వర్తనన్ (భార. I. 62); శంకంగూరు (భాగ. III. 520); ఆసంగూరిరి (భార. శల్య. I. 110);— అర్మిలిన్ (భార. అను. V. 416); అతిచుటిన్ (భార. దోణ. I. 89; భీ. II. 71,88; వృషా. శత. 97); అలంతింబోదు (భార. ఉ. IV. 26); ఉరవడిన్ (భార. దోణ I. 156); ఒక్కయుమ్మడిన్ (హరి. పూ. VI. 87); కడిమిన్ (భార. భీ. II. 372); కను

కనిఁ (భార. ఆర V. 24), కరణిఁ, కైవడిఁ (భాస్క. నుం. 558), చిడిముడిఁ (రాజగో. శత. 14); చెయిదిఁ (భాస్క. యు. 1732); తరవారిఁ (హరి. ఉ. X. 107); నెమ్మిఁ (భార. ఆర. IV. 250); నెఱిఁ (భార. ఉ. IV. 114); పగిదిఁ (భాస్క. నుం. 558); పరిపాటిఁ (హరి. పూ. I. 196); పృథువడిఁ (భాస్క. యు. 678); (దాని) బడిఁ (హరి. పూ. VI. 78); (గోవుల) బడిఁ (హరి. పూ. VIII. 80); మాబడిఁ (హరి. ఉ. I. 25); బడిబడిఁ (హరి. పూ. IX. 92); బలువిడిఁ (భార. ఆర. VI. 219); (వింటి) బలిమిఁ (భార. దో్. III. 206); బల్విడిఁ (భార. ఆర. V. 391, 393; నిర్వ. I. 41. 42; II. 85; III. 21); రాయిడిఁ (హరి. పూ. VI. 5); (శక్తి) లేమిడిఁ (మాతృశ. 95); విచ్చలవిడిఁ (నిర్వ. I. 62); విన్కిఁ (భార. విరా. V.393) సంగడిఁ (భార. నిరా. III. 166.)— అదటునఁ (భాస్క. యు. 1131); అన్నునఁ (భార. ఆర. V. 434); ఉక్కునఁ (భార. ఆర. IV. 303); ఉదరిపాటునఁ (భాస్క. అర. II. 51.) పేరుబ్బునఁ (భార. దో్. I. 138), ఎత్తునఁగొందుఁ గొరవులనెల్లను (భార. విరా. IV. 19); ఏనుఁగునఁ నేనుఁగువైచుచు (భాస్క. యు.) ఏపునఁ (భాగ. IV. 328) ఒడికమునఁ (భార. ఆర. V. 306); క్రమమునఁ (భాస్క. నుం. 383); పొట్టక్రొవ్వునఁ (భాగ. VI. 281); గరువంబునఁ (భార. ఆర. V. 271); చాడ్పునఁ (భాగ. III. 822). మిడుతలతఱిచునఁ (భాస్క. కిష్కి. 612); కులిశంబుతాఁకునఁ (భార. దో్. III. 62); తెలివునఁ (హరి. ఉ. VI. 165), తోడంటునఁ (సర్వే. శత. 44); భూమిదానమునఁబోవు నక్కోడ్ (భార. శాం. I. 307); సిరిపట్టునఁ (భాగ. VI. 281); పరునునఁ (భార. ఆర. VII. 311); పుయిలోటమునఁ మోముపుల్లగిలఁగ (భార. విరా. II. 70); పురుడునఁ (భార. ఆర. VI. 272); భీ. II. 130); బరవసమునఁ (భార. విరా. IV. 62); బిఱుసునఁ (భాస్క. అర. I. 15), మెలపునఁ (భార.భీ. I. 93; దో్. I. 95); మెల్పునఁ (నిర్వ. VI. 58 VIII. 26. 38); వడువునఁ (భాస్క. నుం. 383), వినయంబునఁ గేలు మొగిచి (భార. శాం. I. 385); సాకతమునఁ నేలుదురు (భార. విరా. I. 298); సావరమునఁ (పాశాం. సావనమునఁ) భాస్క. యు. 202;— సాత్యకి యలఁతులఁ బోయెడివాఁడె (భార. ఉ. I. 268); అలంతులం బోయెడివాఁడుగాఁడు (భార. దో్. II. 104); అలంతులంబోవక (భార. విరా. II. 228); ఆసాసల (భార. ఆర. VI. 327; భాస్క. యు. 521); ఆశాపాశంబులఁ గట్టువడినారు (నైష. IV. 79); ఏ కొలఁదుల (హరి. పూ. I. 21); కఱదులమాటల (హరి. ఉ. X. 252); కాళుల (భార. విరా. I. 78); తెవ్వళ్ల (భార. అను. V. 429) బిరుదుతనంబుల (భార. విరా. I. 95), విండుల (భార. ఆర. VI. 233);

అఱచట్లమోచి (హరి. ఉ. IX. 63); కురుపతి ప్రాణంబులం గలఁడే (భార. శల్య. II. 16).

బిడియమునఁ = బిడేనఁ (యయా. పు. 17); శీర్ష మునఁ=సీనమునఁ; సీసానఁబట్టి (భార.విరా. II. 15); కళ్యములఁ=కళ్యాలఁ (భార.విరా. I. 95.)

చతుర్థికిఁ బ్రథను.

నీరాకవార్చి = రాకకై (భార. శాం. VI. 582); నారాకవార్చి (భార. శాం. VI. 593);- ఇట్లే, సంధ్యవార్చు = సంధ్యాకాలముకొఱకు వేచియుండు; రాను రానర్థభేదము గలిగినది. నరపతి కార్యమేఁగెద = కార్యమునకై (భాస్క. సుం. 50.); కాలంబువేచెదము (భార. ఉ. I. 175).

చతుర్థికి ద్వితీయ.

వలసినపనిఁబంపుము = పనికై (భాస్క. బాల. 416); కాలంబు వేచెదము (భార. ఉ. I. 175.)

చతుర్థికి షష్ఠి

వానికిఁ బూనివచ్చు (హరి. పూ. IX. 67); మాకుంగా దీనిని విసువ వలయు (భార. ఆర. V. 433) ఎవ్వరి దెసకుఁ (భార. భీ. I. 197); తమ్ముఁడు నాకెత్తిపోయి (భార. భీ. I. 43); నీకుఁగా నని సేయుట (భార. భీ. I. 157); ఆఁగుటకు = ఆఁగుటకొఱకు (భార. మౌ. I. 50); ఏమి గార్యమునకు (భాస్క. యు. 1813); ఖగేంద్రుఁడు హితుఁడయ్యె నాకుఁబూని (భాస్క. అర. II. 369); ఎవ్వరికాచరితంబు = ఎవ్వరికొఱకు (నిర్వ. I. 82); పెండ్లి కని పిల్వఁబంచినఁ (భార. ఉ. I. 42); ఇయ్యెడ కేఁగుదేవలయు లేపనిఁ బూని (భార. విరా. II. 40; నీవర్జునునిపాలి కరుగుము నాకుఁ = నాకొఱకు (భార. దో్ర. III. 296).

చతుర్థికి సప్తమి.

ఉపజీవితఁ = ఉపజీవించుట కొఱకు (భార. శాం. I. 110).

పంచమికిఁ బ్రథను.

తేరుడిగ్గి (నిర్వ. IX. 69).

పంచమికి ద్వితీయ.

ఎక్కడఁ వచ్చియో (కళా. II. 70); సాధనుఁడిగ్గి (కళా. VI. 135); విచ్చేయు మదితిగర్భముఁ జెచ్చెర వెలువఁ మహాత్మ (భాగ. VIII); అహింస ధర్మవితతి కెల్లను మేటి (భార. ఆర. V. 48); రాజుల కెల్లను నెక్కుడు (భార. అను. V. 353); మముఁ జింతం బాపరాదో (భార. ఉ. III. 72) సరసిక్ వెడలెక్ (భా. అను. I. 288); ఇట్టిదాని నిన్నేలపాపుదు (భార.అను. IV. 77).

పంచమికిఁ దృతీయ.

సవనాత్మజచేత వినఁబడ్డ (భార. భీ. II) ; మహాజనాలు అందరిచేత నున్ను క్రయంగొని (S.I.I. IV. 280); పడసెను ... పాన్వ్ఈతివల్లభుచేత ... జనపాలకుచేత (S. I. I. VI. 117); ఒదయభట్టోపాద్యలచేత బెట్టి కొన్న ... చేను (S. I. I. V. 136); మీ చేత నెఱుంగవలయు (నిర్వ. II. 51). నాచేత నిన్ను వినిన యపుడె పుత్తెంచె (భార. ఉ. IV. 280); చిన్నా దేవమ్మంగారిచేత సమర్ప్ఈంచిన (S. I. I. VI. 695); (భీష్మునకు) తనయందు గలిగె భంగంబు శిఖండిచేత (భార. భీ. I); కాంతేయులు నాచేనడఁగ రెట్లు (భార. ద్రో. I. 71) మహిమచేత మెఱసి (భాగ. VI. 287 ; -నన్నయ: మహిమ మెఱసి); ఎవ్వరిచేత న్నగుబాటుదేక (ఉ. హరి. II.97) ఆ వనితయొప్పు లోకులచేత వినుట్ఈ (దశ. కు. VI. 181) ద్రుమముతోఁ బాసిన తీఁగఁబోలి (భాస్క. యు. 1930); కదుపుతోబాసిన కొదమజింకయుఁ బోలె (భాస్క. యు. 2283); దాకొయణితోఁ బాసి (కాశీ. IV. 243).

పంచమికి షష్ఠి.

సకల దురితంబులకుఁ దొలఁగింతు నిన్ను (భార. భీ. I. 224); మము నాపదలకుఁబాపితి (హరి. ఉ. X. 255); ఆహవమహికిం దొలఁగెను (హరి. ఉ. VIII. 130); కొలఁదికి నెక్కుడై (హరి. ఉ. III. 107); కొంకుగొలఁదికి మీఱె (భార. విరా. II. 106); ఆపదలకువిడుమడఁగాంచి (భార. విరా. I. 49); నీ వాహారంబు గొనక నిలువం దొడంగిన నాఁటికి నేఁ డాఱవ దినంబయ్యె (భార. శాం. VI. 568); రుద్రునకు నీవేమిటఁ దక్కువ (భార. ద్రో. III. 25); (ఇది) బాంధవమునకు నీతికి బాహిరంబు (భార. ఉ. III. 216); నీ వలుగులఁబడుటకు దుఃఖావేశము (భార. విరా. III. 50); పుణ్యలోకములకుఁ బాసి (భార. ఆర. V. 242); అహింస ధర్మ్మితతికెల్లను మేటి (భార. ఆర.V.48) (మననును) అహంకారంబు పజ్జకుం బాపి (భార.ఆర.V. 3); సమరప్రదేశంబున కుఁదొలంగి (భార. ఆర. VI. 8); రణభూమికిం దొలంగి చనియె (భార. ఆర. V. 401); ఆవ్విహంగంబు నాకుఁబెద్ద (భార. ఆర. IV. 364); రాజులకెల్లను నెక్కుడు (భార. అను. V. 353); భోజనంబు వెట్టు టెల్లపుణ్యములకుఁ బెద్ద (భార. అను. V. 33); అంతకు నీవలఁ (నిర్వ. VIII. 10); దానము లన్నిటికిని భూదానం బెక్కుడు (భార. అను. II. 350), జాతికిం బెడఁబాపి (భార. అను. I. 130); అహింస ధర్మ్మితతికెల్లను మేటి (భార. ఆర. V. 48); రాజుల కెల్లను నెక్కుడు (భార. అను. V. 353); చెఱుకుఁబాపరా ? (భార. ఉ. II. 204); అంతకుముందఱ (నిర్వ. VI. 124); కుబేరుని వీటికిఁ బెద్ద (నిర్వ. I. 45); ఆజికిం

దొలంగందోలె (భార. దో. IV. 31); పసులు వులికిం బాఱు (భార. దో. IV. 156); తుంగముపునఁ జొచ్చిన మాతంగంబునకు మిగిలి (భార. దో. III. 101); విష్ణుండు వాసెం బోరికిఁ (భాస్క. యు. 1752); మము నీ యాపదకుఁ బాపి (భాస్క. యు. 629); ననరాశికి మిగిలెనేని (భాస్క. యు. 278); విలువిద్యనొరులు నీకగ్గలముగ లేకుండ (భార. ఆది. V.); దుష్కృతము నీకుఁ దొలంగు (వరాహ. XII. 9); అసగుము భక్తజనాళిలో వెడలి (బస. పు. 236, పం. 28); నూతిలో వెలువడఁ గోమలిం దిగిచె (భార. ఆది. III).

పంచమికి సప్తమి.

వీతెంచె నొకవాక్య మాకసమునఁ (భాస్క. అయో. 307); నేఁడాచిగ దీనఁ బాయఁబడెనో మనకుఁ (కాశీ. V. 43); (రక్తంబు) నదనగహ్వారమున వఱిదవాఱి (భాగ. X). ఉడుపథంబున జాఱు నుడుపప్రతిభాతి మెడహార ముల పెన పుడమిఁదాఁక (పాండు. V). నలుఁ దొల్లి యాక్రమించిన కలి గరోఁటకవిషంబుఁ గ్రక్కుచు నొడల న్వెలువడి (భార. ఆర. III); సొచ్చిన సంభ్రమంబున ననేకులు బ్రద్దలవారలెక్కడఁ నచ్చియొ మోది రాలొలువు వారి (కళా. II); వేఱొక చోటిగొని వచ్చితినే (భార. శాం. IV. 440).

షష్ఠికిఁ బ్రథను.

నీవిక్కడ యే తెంచుట వింటి (భార. క. III. 46); నా ప్రతికూల దుర్లలితవాక్యంబుల్ సహింపంబగునే (భార. ఆర. VII. 202); నా బాల్యంబు గరుణాసైఁపనలయు (భార. ఆర. VII. 333); వేదనములు సైచె (భార. ఆర. V. 334); వేఁటరారె? (వరాహ. II. 51); వేఁటసని (భార. ఆర. IV. 335). వేఁట వ్రాయినారు (భార. ఆర. VI. 163); ప్రాణమాసవడక (భార. ఉ. IV. 257); పరమదుర్లభపదమాసపడి (భార. అను. I. 96); ఈ విధమేను నచ్చి (హరి. పూ. IV. 181); కీడు తెరువు ననరు (భార. స్త్రీ. II. 170), నే నీతెరువేలవత్తు (భార. క. III. 57); వీఁ డెల్ల బోఁటిబాలుండు గాఁడు (హరి. పూ. V. 149); ఇక్కడనచ్చి (హరి. ఉ. VII. 101); నీ విక్కడ యే తెంచుట వింటి (భా. క. III. 46); భూరిశ్రవుండు నచ్చుట సైరింపక (భార. దో. IV. 279); ఉద్ధతిసైఁపక (భార. విరా. V. 105); మనను వచ్చినన్ని దినములు సలుపుఁ డిచ్చోట (భార. విరా. I. 206); ఆజ్ఞమిగిలినచోట (భార. విరా. I. 124); వేఱొగడ్డ లాసపడక (నిర్వ. I. 38); లంక యాసపడుట (నిర్వ. III. 94); క్రయముగాం గొంన (S. I. I. V. 155); కలుపు లియ్యకొనుట (భార. విరా. I. 268); కృష్ణుఁడురాక (భార. ఉ. IV. 165); జూదపుసిరి యాసపడంగాదు (భార. ఉ. I. 316); యమలోకం బేగి (భాస్క. కిష్కి. 425); నాపని గాలి వ్రోవదె (భాస్క. సుం. 71); వీడునికి పర్ణాశాతటోగ్రాటవుల్

(భాస్క. యు. 335). ఇందురాకకు (భార. శాం. VI. 564); గొంతి కూర్చు మనుమఁడు (భార. ద్రో. II. 236); నేఁడు పదినాళ్లులు (భార. భీ. III. 363); పోయిరి క్రమ్మఱ నెక్కడేని (భార. ఉ. IV. 339); భవన్మందిరవాస మియ్యకొనినం గడతేఱు మదీయ వాంఛ (భార. విరా. III. 62); అక్కడ వాసి చనియె (భార. ఆర. VI. 64); అటయేఁగి (భార. ఆర. V. 27); అది గర్భమై = దానికి (కాశీ. VI. 107); ఒడలినుఖము లాసపడఁగరాదు (విష్ణుపు. VII. 372); నేఁ డేనాళ్లనుండి = నేఁటికి (పాండు IV. 153); ఇటవచ్చి (పాండు. IV. 61); కీడువలనుబాచి = వలనికి (పాండు. I. 147); వేఁటవచ్చి (శకుం. పరి. పు. 32); వేఁట యే నేల వచ్చితి (శకుం. పరి. II. 26); చెట్టొ కఁడుగాఁగ (మను. IV. 103); నేఁడు మూనాళ్లనుండి (మను. IV. 73); మీ రెక్కడవ్రాయెదరు (వరాహ. X. 81); తీర్థయాత్రవ్రాయి (వరాహ. IX. 4); జయము రక్షకుండు శౌరికి (కవిలో. చిం.); పరిపంథి మదోన్మథనుఁడు రామున కెనయే పృథివిం జిఱుదొరలు (సర్వ. సా. సం.); యుద్ధంబయ్యె రిపుభయద భుజుఁడు భీమున కపరిమితబలుండు గౌరవాధీశునకున్ (భార. భీ. II); విద్యా రాజీవభవుండు మారయకు 'బుణ్యాచార భీమాంబకుం బుత్త్రుండు; ఖడ్గ వ్యాఘ్రు మిమ్మంచుఁ గొండకు రావచ్చునె (మను. II); భుజాటోపభయంకరుఁ డర్జును కోపానలము (భార. ఉ. I); పార్థివప్రాగ్రసరుండు ధర్మజునిపన్పు (భార. ఆర. VI).

షష్ఠికి ద్వితీయ.

అప్పరిపాటి నిన్ను మును వినుపించితి (భార. అను. IV. 186); నాకు నిఁదెలుపనేల (భార. ఆర. VI. 184); ఎక్కడం దిరిగి (హరి. పూ. II. 44); ఎక్కడఁబోయెదు (భాస్క. సుం. 43); నీవెక్కడఁబోయెదు (భాస్క. కి. 362); కట్టుము పట్టమతనిఁ (భార. ద్రో. I. 62); అవిభుం గట్టెదఁబట్టము (భార. విరా. I. 27); ఆ వంకఁబోఁడు (భాగ. VII. 117); నా చనసోము నెఱిఁగి (భాగ. VI. 11); దీనిసైరింపఁదగు (హరి. పూ. VII. 201; 'దీనికి' అని నన్నయ); మిమ్ము నేల సహింతుఁ (హరి. పూ. VI. 162; 'మీకు' అని నన్నయ); దక్షిణదిక్కుఁ బోవఁగా (హరి. ఉ. I. 25); చన్నకడం జను (భార. ఉ. IV. 178); అడవిఁబోయి (భార. ఆర. IV. 382); అయ్యుధిష్ఠిరు రాజ సూయంబు చిదురపాలిం బోల దీమఖంబు (భార. ఆర. VI. 90); సహించునె నఁ మరుఁడు (భార. విరా. II. 296; 'నాకు' అని నన్నయ); వారియం దొకరి లోని చిదురపాలును బోలండు (భార. ఉ. II. 160); మమ్ముఁ గినియకుము (భార. అను. I. 76); 'మాకు' అని నన్నయ); నన్ను సైఁచునె=నాకు (హరి. పూ. V. 224); దానిసైఁపక (హరి. పూ. IV. 177); మనమునందు నతనిఁ

గినియవలదు = అతనికి (భాస్క. యు. 2429); క్రూరంపుఁ జరితంబులను మిగిలి వర్తింతురు వారు నా మెచ్చుగారు=చరితంబులకు, నాకు (భార. శాం. V. 11); వెనుంబడఁ (భార. విరా. II. 303), సహించునె నఁ (భార. విరా. II. 104, 296); భూతమయుఁ మ్రొక్కెద (భాగ. I. 55); నిన్నేమి సెప్పుదు=నీకు (నిర్వ. V. 123); నాకు నిఁ దెలుపనేల = నన్ను నీకు (భార. ఆర. VI. 184); ఎక్కడం దిరిగి (హరి. పూ. II. 44); నిద్రంబెడఁబాసి (ఉ. హరి. II. 97); లక్ష్మణకుమారుండు మిమునెల్ల మిగులు (భార. ఉ. IV. 224); ఇతఁడు మిము మెచ్చింపంగఁజాలుఁ (భార. విరా. II. 10); ఎక్కడనేనియుం జను వాఁడు (కాశీ. IV. 107); జగదంబ నిన్ను నేమనిచెప్పెఁ = నీకు (హరి. ఉ. VI. 175); నిన్వినుపించువేళ (ప్రభా. III. 94); అతని బలుకుఁ (పాండు. V. 6); అతనిఁగరుణించి (పద్మపు. VII. 220); నిన్ను నోర్వఁగవచ్చుటఁ (పద్మపు. VII. 81.)

షష్ఠీ దృతీయ.

విధితో నెవ్వాఁడు నేర్చుంగటా = 'విధికి' అని నన్నయ (భాస్క. అయో. 113); నేలతో వ్వేసి = నేలకుఁ బడునట్లు (భార. భీ. II.); నా తెఱఁగు నాబలంబును నీతో నెఱుఁగింతు (భాస్క. అర. II. 93); యక్షునిచే నగపడ్డ వీరిప్రాణంబులు (భార. విరా. I. 183); నాచే నగపడియె శుష్కనగఖండము (దశకు. X. 56); పురందరుతో నరకుం డెదిర్చె = 'పురందరునకు' అని నన్నయ (ఉ. హరి. I. 44); వైరిచే నగపడనీక (ఉ. రా. V. పు. 84).

షష్ఠీ పంచమి.

వీరి మాటలవలన సంశయము మానుము (శకుం. పరి. II. పు. 31).

షష్ఠీ సప్తమి.

కదారణము వచ్చెం బెద్దగాలంబునకుఁ (భార. ఉ. II. 218); నామీఁదం గృపగలవు = 'నాకు' అని నన్నయ (హరి. పూ. VII; 39); చేడియమీఁద నధిక్షేపించి = చేడియకు (హరి. పూ. V. 229); (భీష్మునకు) తనయందు గలిగె భంగంబు శిఖండిచేత (భార. భీ. I); చిరకాలమున నుపార్జింపఁబడ్డ (నైష. III. 68); పార్థుని శిర మాఱునెలల కుర్వీంద్రుల్లశపియించి (జై. IV).

సప్తమీ బహుళము.

గోకులమిల్లులు (హరి. పూ. V. 202); పొయ్యిడుదు (భార. విరా. I. 78); ఇట్టి యవగాఢపుఁ బొత్తు మనంగవచ్చునే (భార. విరా. III. 32); నిష్ఠమడుఁగు (భార. అను. III. 291); పొత్తు మనఁగవలయు (భార. శాం. III. 527); శరములు నెఱుకులాడి (భార. ఆర. I); విహీనశౌచులు దీర్ఘము

లాడనోపరు (భార. ఆర. II); మోము బాష్పజలపూరము గ్రమ్మఁగ (భార. శల్య I);ఎండి యవియుటయును నావమిడినఁ బగిలిపోవుటయును (భార. స్త్రీ. I.); భావంబుల్ భయముజ్జగించి చొరుఁడీ భవ్యాద్రిచా టందఱున్ (హరి. పూ. VII.) కనుఁగొంటిం బరమేష్ఠిఁదొట్టి నురసంఘం బేకతం బుండఁగన్ (హరి. పూ. V.); అదియున్ నేనుచ్చి (భాస్క. అర. II.); జనయిత్రి చిచ్చుటికిన దాదు లాబాలకునిఁ గొంతలంబునకుఁ గొనివచ్చి (జై. భార. VIII.); వంకము గొరిజ దిగఁబడి పఱవలేవు మన్ను లివ్వేళ రేగటిమన్నులందు (మను. IV.); ఆద్యుఁడు హిరణ్యగర్భనం దంతకంఁటె (ఆము. III).

సప్తమికి ద్వితీయ.

వెన్నడింబోయి (భాస్క. కిష్కి. 730);ఎవ్వరు నెక్కాలము నిట్టుసేసిరె (భార. విరా. V. 247); ఎందునుండి వచ్చితివి (విష్ణుపు. II. 27); లంకం గలకలంబువుట్టె; మీనంబులు జలంబుల నుండు; బలిమిఁగొనిన ధనముఁ బదివేల యొంటెలఁబెట్టికి (భార. సభా. I.); శబ్దముల మంత్రమును మనుజుల విప్రుండు సమధికత్వ భాజనములండ్రు (భార. ఆది. III).

సప్తమికిఁ దృతీయ.

కాముచేఁ జిక్కిన నెమ్మనంబు (భార. విరా. II. 23).

సప్తమికిఁ బంచమి.

విభునివలన నేరము లెన్నుదురు (శకుం. పరి. I. పు. 14); నీవలన నాకుఁ బ్రేమ గలదు (శకుం. పరి. I. పు. 4); ఆ గుణంబులు వీనివలనఁ గాన రావు (వరాహ. IX. 22).

సప్తమికి షష్ఠి.

ఆదిత్యులు వన్నిద్దఱకుఁ బెద్దవాఁడు = పన్నిద్దఱయందు (వరాహ. V. 89); నట్టేటికి నెదుగీదినగతి (వరాహ. II. 53); అవనికి డిగ్గిరి (కళా. III. 5); ధరణికి దిగివచ్చు (కళా. III. 7); ఇలకుడింప నుద్యోగించి (కళా. VI. 130); కోమలి నీ కనురక్త (భార. ఆర. II.); ఈ పాండిత్యము నీకుఁదక్క మఱి యొందేఁ గంటిమే (మను. II.); చిత్రమున రూపుంబోలె (భార. ఆర. VII. 407); తోటకలివైరమునవారు (S. I. I. V. 1116); తూపుకాన పొలాన (S. I. I. V. 132); అందుల తామ్రశాసనాలు (S. I. I. IV. 279); ఇందుల సంకీర్తనశాన (S. I. I. IV. 280); మొద.

సర్వనామ ప్రకరణము.

ద్రావిడభాషలలోని సర్వనామములను (1) యుష్మ దస్మదర్థక సర్వనామములు (2) నిర్దేశార్థక సర్వనామములు (3) ఆత్మార్థక సర్వనామములు (4) సంబంధార్థక సర్వనామములు (5) ప్రశ్నార్థక సర్వనామములు (6) సంఖ్యావాచకములు అని యీఱువర్గములుగా విభజింపవచ్చును. తెనుఁగునందలి యీ యీ సర్వనామముల కితరద్రావిడభాషలలోనివానితోడి సంబంధమును, ద్రావిడభాషలలోని సర్వనామములకు ఇండో - ఆర్యభాషలలోనివానితోడి సంబంధమును ఈ క్రింద సంగ్రహముగా చూపఁబడినది:—

i. నిర్దేశార్థక సర్వనామములు.

కాల్డ్‌వెల్లు వీనినిగూర్చి యెక్కుఁడగఁ జర్చించి యున్నాఁడుగావున వానివిషయమై ముందుగఁ జర్చించుట యుక్తము. వివిధద్రావిడభాషలలోని వాని రూపము లీక్రిందిపట్టికలో నీయఁబడినవి.

		మ. ఏ.	మహతి. ఏ	ఉభయ బ.	అమ. ఏ.	అమ. బ.
తమిళము	దూర	అవ్ - అన్	అవ్ - అళ్	అవ్ - అర్	అద్ - ఉ	అవ్ - అవ్ - ఐ.
	అంతిక	ఇవ్ - అన్	ఇవ్ - అళ్	ఇవ్ - అర్	ఇద్ - ఉ	ఇవ్ - ఇవ్ - ఐ.
		ఉవ్ - అన్.	ఉవ్ - అళ్	ఉవ్ - అర్	ఉద్ - ఉ	ఉవ్ - ఉవ్ - ఐ.
మళయాళము	దూర	అవ్ - అళ్, ఓక్	అవ్ - అళ్, ఓళ్	అవ్ - అన్, ఓర్	అద్ - ఉ	అవ్ - అ.
	అంతిక	ఇవ్ - అన్	ఇవ్ - అళ్	ఇవ్ - అర్	ఇద్ - ఉ	ఇవ్ - అ.
కన్నడము	దూర	అవ్ - అను	అవ్ - అళు	అవ్ - అరు	అద్ - ఉ	అవ్ - ఉ.
	అంతిక	ఇవ్ - అను	ఇవ్ - అళు	ఇవ్ - అరు	ఇద్ - ఉ	ఇవ్ - ఉ.
		ఉవ్ - అను	ఉవ్ - అళు	ఉవ్ - అరు	ఉద్ - ఉ	ఉవ్ - ఉ.

తెలుగు { యూరో అంతిక	నాడు	చిరి	నాడు = (*అనగా) నీరు (* ఇనుడు - ఆ)	చదువ - ఇ.	ఎన్ను - లలు.
	(*అనగా) నీరు	ఇరి	నీరు	ఇవ్వ - ఇ.	
	(*ఇనుడు)		(* ఇనుడు - ఆ)	ఇవ్వ - ఇ.	
కూతు { యూరో అంతిక	నా అణ్ణు	ఏది	ఏలుడ్ - ఆ	ఏగ - ఇ.	
	ఇ అణ్ణు	ఇది	ఇలుడ్ - ఆ	ఇవ్వ - ఇ.	
నోంది { యూరో అంతిక	ఒం	చదువ	ఒం - ఇ	చదువ - ఇ.	
	ఏం	చదువ	ఏం - ఇ	చదువ - ఇ.	
నోంది రాజధాని { యూరో అంతిక	ఒట్టి - ఆ	చదువ	ఒం - ఇ	చదువ - ఇ.	
	వీట్టి - ఆ	చదువ	వీం - ఇ	చదువ - ఇ.	
తోపు { యూరో అంతిక	ఇమ్ము - ఇమ్మ్ము	...	ఇమ్ము - ఏం (*ఇమ్ము - ఎం)	...	...
	ఇమ్ము - ఒమ్ము	...	ఇమ్ము - ఏం (*ఇమ్ము - ఎం)	...	...
	ఇమ్ము - ఏం	...	ఇమ్ము - ఏం (*ఇమ్ము - ఎం)	...	...

పైఁ జూపిన రూపములలో నసేకముల యంతమున ఉకార మున్నది. అది ధాతుగతము కాదు; ఉచ్చారణ సౌకర్యమునకుఁ జేరినది.

ఇవిగాక (1) అ, ఇ, ఉ, అను నిర్దేశార్థక చిహ్నములు: ఉదా. తమిఱము: అక్కుడిరెయ్ (ఆ గుఱ్ఱము); ఇమ్మనెయ్ (ఈ యిల్లు); ఉవ్వణి, మొద. (2) ఆ, ఈ, ఊ, ఏ, ఓ, అను నిర్దేశార్థక విశేషణములు: ఉదా. తెలుఁగు: ఆ గుఱ్ఱము; తుళు: ఈ జన; కురుఖ్: ఊ ములుక్; కూఈ: ఏ దేశ; ఓ కోగఞ్జ =ఆ పిల్లవాఁడు, మొద. అనువానిఁ గూర్చికూడ నీ సందర్భమున విచారింపవలెను.

దూరార్థమును దెలియఁజేయు నీ సర్వనామములందలి అవ్, అవ అను నవే మళయాళము, కూఈ, గోండీ, చెన్న రాజధాని గోండీ భాషలందు కొన్ని రూపములలో 'ఓ' గాను, తుళు భాషలో 'ఆ' గాను మాఱియున్నది. తుళు భాషయందలి ఈ 'అ' కారము ప్రథమేతర విభక్తులలోను, బహువచన మందును 'ఎయ్' గా మాఱుచున్నది. ఉదా. ఎయ్క్ = దానికి; ఎయ్కులు =వారు. కొన్ని తెలుఁగు రూపములలో (వాఁడు, వీఁడు, వారు, వీరు) అ, ఇ లు పదముల లోని తమ ప్రథమస్థానమును పోఁగొట్టుకొన్నని. ఇట్లే తుళులోని (మోళ్, మేర్, మాకుళు) పదాది అ, కార ఉకారములును దమ ప్రథమస్థానమును పోఁగొట్టుకొన్నవి. తెలుఁగులోను, మద్రాసు గోండీలోను ప్రథమావిభక్తి యందు (అది, అవి, ఇది, ఇవి, మొద.) పదాదిని అకార ఇకారములు నిలిచి నను, ప్రథమేతర విభక్తులు దా యచ్చులు తమ స్థానమును గోల్పోయినవి (దాని, దీని, వాని, నీని, మొద). తుళు భాషలో సర్వనామములందు కాన్పించు మకారము ధాతుగతమేకాని కాల్డువెల్లు తలంచిన ట్లుచ్చారణ సౌకర్యమునకు వచ్చిన వకారమునకు మాఱురూపము గాదు.

అ, ఇ, ఉ, అను మూఁడు నిర్దేశార్థక వర్ణములలో 'అ' దూరపు వస్తువును, 'ఇ' దగ్గఱ వస్తువును దెలుపును. 'ఉ' అనునది రెండిటికి మధ్యనున్న వస్తువును దెలుపునని కిట్టెల్ మున్నగువా రూహించిరి. కాని, యీయా భాషల వ్యాకరణములను వ్రాసిన ప్రాచీనులు దాని కట్టి యర్థమును నిరూపించి యుండలేదు. ప్రాచీన తమిళమునందుగాని హళగన్నడమునందుగాని ప్రయోగములందు దానికట్టి యర్థము లేదు. అది దూరపువస్తువునే తెలుపుచుండెను. తమిళమున 'ఉకుబర్' అనఁగా 'దూరపు ప్రక్క'; 'ఉట్లు' అనఁగా 'ఎత్తైన', 'మీఁది' అని యర్థము; 'ఉప్పక్కమ్' అనఁగా 'వెనుక ప్రక్క' 'దూరముగా నున్నప్రక్క' అని యర్థము; 'ఉప్పాల్' అనఁగా 'దూరపుదిక్కు' అని యర్థము. తెనుఁగున 'ఉల్ల' అనునది దూరపు వస్తువును నిరూపించుట యందే ప్రాచీన వాఙ్మయమున క్వాచిత్కముగ వాడఁబడినది. నేఁడు తుళు

భాషయందు తప్ప మఱి దేనియందును ఈ 'ఉ' కారము నిర్దేశార్థమున వాడుకయందు లేదు. అందైనను 'ఇందు', 'ఉందు' అనునవి 'ఇది' అను నర్థముననే వాడఁబడుచున్నది. 'ఇందు', 'ఉందు' లు తుళు భాషయం దేకార్థ ముగ వాడుటను బట్టి 'ఉ' అనునది మధ్య ప్రదేశ సూచకము కాదనియే తెలియుచున్నది. దూరార్థ బోధకమయిన 'అవ' అనునది ఇండో-ఐరేనియను భాషలలోనిదనియు, అదియే పెర్షియనుభాషలో 'ఊ' గాను, ఉత్తర హిందూస్థాన భాషలలో ఓ, ఊలుగాను మాఱినదనియు, ద్రావిడ భాషల లోని హ్రస్వ 'ఉ'కారమునకును నట్లే యుత్పత్తిని చెప్పుకొనవలె ననియు తోఁచుచున్నది.

తమిఱి వ్యాకరణమైన 'నన్నూలు' 13-వ శతాబ్దారంభమున పుట్టినది. అందు "అ, ఇ, ఉ, ఎ"ల తర్వాత 'య, వ'లు వచ్చినయెడల 'వ' కార మాగమముగా నచ్చుననియు, నితర హల్లులు పరమైనయెడల నా హల్లులకు ద్విత్వము కలుగుననియుఁ జెప్పఁబడియున్నది. ఉదా:

అ + అణి = అన్వణి; ఆ + వళై = అవ్వళై; ఆ + యాని = అయ్యాని ఆ + కుదిరై = అక్కుదిరై; ఆ + మనై = అమ్మనై, మొద.

ఈ సూత్రము ననుసరించి అవన్, ఇవన్, ఉవన్, ఎవన్, అను సర్వ నామములను అ + వ్ + అన్; ఇ + వ్ + అన్; ఉ + వ్ + అన్; ఎ + వ్ + అన్, అని విభజించుట యాచారమైనది. కాల్డ్వెలు ఈ విభాగమునే యనుస రించినాఁడు. కాని, నన్నూలునందే మఱియొకచోట అవ్, ఇవ్, ఉవ్, ఎవ్, లు ప్రాతిపదికములుగ చెప్పఁబడినవి. దీని ననుసరించి ఆ + యాని = అవ్యాని; ఇ + యాని = ఇవ్యాని; ఉ + యాని = ఉవ్యాని, అగును. ఇట్లే అ, ఇ, ఉ, లకు పరుషాక్షరములు పరమైన యెడల 'ం' ఆద్యము ఆగ మముగా వచ్చునని చెప్పఁబడియున్నది. దీనినిబట్టి అ + కుదిరై = అంకుదిరై అగును. ఇట్లే అందు = అవ్ + తు; ఇందు = ఇవ్ + తు; ఉందు = ఉవ్ + తు యగును. కాఁబట్టి ఆద్యముతోఁ గూడిన రూపములే ప్రాచీనము లనియు, అంకమ్, అంకేనమ్, ఎంకు అను ప్రాచీనరూపములు అక్కమ్, అక్కేనా, ఎక్కు,లుగా మాఱినట్లే "అంకుదిరై" మొదలగు రూపములనుండి "అక్కు దిరై" మొదలగు రూపములు పుట్టినవనియు, వ-కార మాగమాక్షరము కాదనియు, అది ధాతుగతమే యనియు, అవ్, ఇవ్, ఉవ్, ఎవ్, లే నిర్దేశ వాచకములు గాని, అ, ఇ, ఉ, ఎ, లు కావనియు, అ, ఇ, ఉ, ఎ, లా సంపూర్ణ రూపములందలి ప్రథమాక్షరములు మాత్ర మనియు, కావున అవన్, ఇవన్, ఉవన్, ఎవన్, లను అవ్ + అన్, ఇవ్ + అన్, ఉవ్ + అన్, ఎవ్ + అన్, అని విభజింపవలెననియు తేలుచున్నది. ఇట్లే, 'అదు, ఇదు, ఉదు, ఎదు'లలో

అద్, ఇద్, ఉద్, ఎద్,లు ధాతుగతములు, కావున వానిని అద్ + ఉ, ఇద్ + ఉ, ఉద్ + ఉ, ఎద్ + ఉ, అని విభజింపవలెను గాని అ + ద్ + ఉ, ఇ + ద్ + ఉ, ఉ + ద్ + ఉ, ఎ + ద్ + ఉ లు గ కాల్డువెల్లుచేసినట్లు విభజింపఁగూడదు.

సంస్కృతమున నిర్దేశార్థక సర్వనామములు.

సంస్కృతమున 'తద్, త్యద్' లు ప్రథమపురుషసర్వనామములుగను, నిర్దేశార్థక సర్వనామములుగను గూడ వాడఁబడును. ఇవిగాక అదస్, ఇదమ్, ఏతద్, అను అ, ఇ, ఏ, లు ఆదియందుగల నిర్దేశార్థక సర్వనామములును సంస్కృతమునఁ గలవు. 'అయమ్ (పుంలింగము)' ఇయమ్ (స్త్రీలింగము), ఇదమ్ (నపుంసకలింగము) అనునవి యంతికార్థమును గలిగినవి. వీని ప్రథమేతర విభక్తులందు అన,-ఇమ అనునవి ప్రాతిపదికములుగఁ గొన్నియెడలఁ గాన్పించుచుండును (అనేన, అనయా, అనయోఃఇమా, ఇమే, ఇమాఃఇమాని.) 'అసౌ (పుం. స్త్రీ), అదస్' లు దూరార్థకములు. వీని ప్రథమేతర విభక్తులందు 'అమ్' ప్రాతిపదికముగాఁగల 'అము, అమూ, అమీ,' అను రూపములు కానవచ్చును. 'అవ' అనునది గూడ నతిప్రాచీనకాలమున దూరార్థక సర్వనామముగ ఋగ్వేదమున రెండు, మూఁడు సార్లు షష్ఠీద్వివచనమునఁ గానవచ్చినది. 'అవ'కు రూపాంతరమగు 'అమ' అనునది అథర్వవేదమున 'అమోహమస్మి' అను ప్రయోగమున నొకసారి కానవచ్చినది.

ఐరేనియనుభాషలో

నిర్దేశార్థక సర్వనామములు.

ఐరేనియను భాషలో (i) పుం. అఎత; స్త్రీ. అఎతా; నపుం. అఎద్; (ii) పుం. ఇమ; అ; స్త్రీ. ఇమా, అ; నపుం. ఇమద్. ఇద్. (iii) పుం. అవ; స్త్రీ. అవా; నపుం. అ ఒమ్, అవద్. వీనిలో i-వ వర్గములోనివి సంస్కృతములోని'ఏతద్' వలెనే యున్నవి. ii-వ వర్గము ప్రథమేతరవిభక్తులలో "అద్, ఇద్, అ, ఇ, ఇమ" అను ప్రాతిపదికములు కానవచ్చుచున్నవి. ఇవిగాక ప్రథమా, ద్వితీయా విభక్త్యేకవచనములలో నపుంసకలింగమున "అద్, ఇద్, ఈద్"లును, నపుంసకలింగ ప్రథమా బహువచనమున 'ఈ, ఇమా' పుంలింగమున 'ఇమే,' స్త్రీలింగమున 'ఇమాఏ' అను రూపములును గాన్పించుచున్నవి. iii-వ వర్గము ప్రథమేతరవిభక్తి రూపములన్నియు 'అవ్' అను ప్రాతిపదికమునుండియే కలుగుచున్నవి. ప్రథమా బహువచనమున వీనికి 'అవే' అనురూపము కలుగును. 'అమ్' అను ప్రాతిపదికమునుండి యేర్పడిన అరూపములు తప్ప, తక్కిన యన్నిరూపములును కొన్ని వికారములతో ఐరేని

యను భాషయందును గాన్పించుచున్నవి. ఈ రూపము లన్నిటిలోను 'అ, ఇ, అవ్, అన్, ఇద్' అనునవి సంస్కృత, ఐరేనియను భాషలయందుండుటయే కాక, ఇండో-జెర్మానికుయుగమునుండియు నున్నట్లు బ్రుగ్‌మన్ వ్రాసిన ఇండో-జెర్మానిక్ భాషల చరిత్రమువలనఁ దెలిసికొనవచ్చును. లాటిను భాషలోని 'ఇద్', ఇంగ్లీషులోని 'ఇట్' అనునవికూడ ద్యావిడభాషలలోని 'ఇద్' తో సంబంధించిన వనుట స్పష్టము.

ఆధునిక పెర్షియనుభాష.

ప్రథమ పురుషైకవచనమున ఆధునిక పెర్షియను భాషలో 'అవ్' అనునది నిర్దేశార్థక సర్వనామము. దీనిని 'ఊ' గా ఉచ్చరింతురు. దీనికి ప్రాచీనరూపము 'ఔఎ' = వాఁడు, ఆమె, అది. ఇది అవెస్తాభాషలోని 'అవ'కు వికారము. ఆధునిక పెర్షియను 'ఊ; (ఓ)' = పజేందుభాష 'ఓ' = ప్రాచీన పెర్షియను 'అవ.' ఆధునికపెర్షియను 'ఈ' = పజేందుభాష 'ఓయ్' = ప్రాచీన పెర్షియను 'అవ+హ్యా.' 'వై' అనునది 'అవ' 'ఓయ్' ల సమ్మేళనమువలన గలిగియుండవచ్చును. దీనికి బహువచనరూపము : "ఈ-షాన్. = వారు."

ప్రాచీన పెర్షియనులో 'ఇమ్' అను మఱియొక నిర్దేశార్థక సర్వనామ మున్నది. ఇది సంస్కృతములోని 'ఇమ' తో సంబంధించినది. 'రోజ్=వినుట' షప్ = రాత్రి; సాల్ = సంవత్సరము; కొన్నియెడల 'బార్ = కాలము' అను శబ్దములకు పూర్వమందు వచ్చు 'ఈన్' అను పదమునకు బదులుగ 'ఇమ్' వచ్చుచుండును.

ఇవిగాక 'ఈ' (ప్రాచీనరూపము 'ఏ') అనునొక నిర్దేశార్థక విశేషణ ముగూడ నాధునికపెర్షియనునం దున్నది. దీనిని విశేష్యములకుఁ బూర్వ మందు ఏకవచనమందును, బహువచనమందునుగూడఁ జేర్పవచ్చును. ఇది ప్రాచీనపెర్షియనులోని 'అఎత' అనుదానినుండి కలిగినది.

అధునిక ఇండో-ఆర్యభాషలలో నిర్దేశార్థక సర్వనామములు.


	దూర	అంతిక
	ప్ర. ఏ.	ప్ర. ఏ.
హిందీ	ఉ, ఓ, వహ్	ఇ, ఇహ్, ఏ, ఏహ్, యహ్.
పంజాబీ	ఉహ్	ఇహ్, ఏహ్.
సింధీ	ఊ, వూ, హో	ఈ, హీ, హే.
గుజరాతీ	ఆ	ఏ
బంగాళీ	ఓ	ఏ

అవెస్తాభాషలోని 'అన' అను రూపము భారతీయార్యభాషలలో లేకుండినను, దాని వికారములైన 'ఓ; ఊ, ఉ'లు హిందూదేశార్యభాషలయందెల్లఁ గలవు. ఇవి యీ భాషలయందెల్ల దూరార్థనిర్దేశక సర్వనామములుగానున్నవి.

వైదికభాషలలోని ఏ, ఇ, ఏ, లను నిర్దేశార్థకములలో 'అ' అను నవ్యక్తమే స్వతంత్రప్రయోగము గలదైనను, ఆమాఁటికిని భారతీయార్యభాషలందు స్వతంత్రప్రయోగముగలదు.

ద్రావిడభాషలయందును నార్యభాషలందును
నిర్దేశార్థక సర్వనామములకుఁ గల సంబంధము.

ఈక్రిందిపట్టికవలన ద్రావిడభాషలందును నార్యభాషలందును నిర్దేశార్థక సర్వనామములకుఁ గల సంబంధము స్పష్టపడఁగలదు.



ఐరేనియను అవెస్తాభాష.	ఇండో-ఆర్యభాషలు వైదికభాష	ద్రావిడభాషలు.
దూర అంతిక	దూర అంతిక	దూర అంతిక
1. అద్ ఇద్	అద్-అస్ ఇద్-అమ్	అద్ ఇద్ (గోండి)
		అద్-ఇ ఇద్-ఇ (తెలుఁగు,
		అద్-ఉ ఇద్-ఉ (తమిటి. మళ. కన్నడ.)
2. అవ్ ఇమ్	అవ్ } ఇమ్	అవ్ ఇవ్, తమి. గోండి.)
	అమ్ }	
		అవ్-ఐ ఇవ్-ఐ } (తమి)
		అన్ద్-అ ఇన్ట్-అ }
		అవ్-ఆ ఇవ్-అ (మళ.)
		అవ్-ఊ ఇవ్-ఊ (కన్న.)
		అన్-ఉ ఇన్ద్-ఉ, ఉన్ద్-ఉ
		ఇమ్బ్-ఎ, ఇమ్బ్-ఎర్
		ఇమ్బ్-అళ్, ఇమ్బ్-ఆళ్,
		ఇమ్బ్-ఓళు, మేర్. (తుళు)
		అవ్-ఇ ఇవ్-ఇ } తెలుఁగు
		అన్ద్-ఉ ఇన్ద్-ఉ }
3. అన్	అన్	అన్ (క్రియాప్రత్యయము. తమి.)
4. అ ఇ	అ ఇ	అ ఉ ఇ (తమి, తుళు, కన్నడ.)
5. ఓ (ఏ. పహ్లావీ భాష)	ఆ, ఊ, ఓ. ఈ	(1) సమాసములలో (ఆధునిక గోండి; కూఇ, మద్రాసుగోండి; మళ)
ఊ ఈ (ఆధునిక పెర్షియను)	ఊ ఈ (ఆధునికార్యభాషలు)	

ఐరేనియను అవెస్తాభాష.	ఇండో-ఆర్యభాషలు వైదికభాష	ద్రావిడభాషలు.
		(2) స్వతంత్రనిర్దేశార్థక వి . షణములు.
		ఆ, ఈ (కన్న. తుళు, మళ కురుఖ్, తెలుఁగు.)
		ఊ, ఏ, ఓ (కూఇ)
		ఉ (కురుఖ్)
		ఏ ఓ (బ్రాహూఈ.)

వై దానినిబట్టి ద్రావిడభాషలలోని నిర్దేశార్థక సర్వనామములు అవెస్తా, వైదిక, సంస్కృత, ఆధునికార్యభాషలలోని నిర్దేశార్థక సర్వనామములతో సంబంధము గలవని సూక్ష్మదృష్టికి గోచరింపఁగలదు. దీనిని బట్టి మూఁడు విధములైన నిర్దేశార్థకపదములు తేలుచున్నవి.

(i) అద్, ఇద్; అవ్, ఇవ్:

అవెస్తాభాషలో అద్, ఇద్, లును, సంస్కృతమున 'అద్-అస్,' 'ఇద్-అమ్, లును నపుంసకలిం గై కవచన రూపములు. అట్లే ద్రావిడభాషలలో అద్, ఇద్; అద్-ఉ, ఇద్-ఉ; అద్ - ఇ; ఇద్ - ఇ - అనునవి కూడ నపుంసకలింగైకవచనరూపములే.

నపుంసకలింగ బహువచనమున అవెస్తాభాషలో 'అవే, ఇమా, ఇమ, ఈ, లును, సంస్కృతమున 'అమూని, ఇమూని, ఇమా' లును, ప్రాచీన పెర్షియనుభాషలో 'అవై, ఇమై' లును వచ్చును. నపుంసకలింగబహువచనమునకే ద్రావిడభాషలలో 'అవ్, ఇవ్' అను ప్రతిపదికములనుండి అవ్, ఇవ్; అవ్-ఐ, ఇవ్-ఐ; అవ్-ఇ, ఇవ్-ఇ; అవ్-ఉ, ఇవ్-ఉ—అనునవి గలవు.

నపుంసకలింగైకవచనమున 'ద' కారము అజ్మధ్యగత సకారమునకు వికారముగాదు; అది ధాతుగతమే. కావునకే తెలుఁగున సర్వపదాదిని జేరినను 'ద' కారముగనే నిలిచినది: అది, దాని; ఇది, దీని, మొ. ఇట్లే నపుంసకలింగ బహువచనమున 'వ' కారము ధాతుగతమేకాని కాల్డ్వెల్లు చెప్పినట్లు ఆగమవర్ణముకాదు.

అవెస్తాభాషలో అవ్, ఇమ్,లకు పుంస్త్రీ నపుంసకలింగ ప్రత్యయములను జేర్చుటవలన నాయా సర్వనామము లేర్పడును: పుం. అవ; స్త్రీ. అవా; నపుం.అవద్, అబమ్; పుం. ఇమ; స్త్రీ. ఇమా; నపుం. ఇమద్. ఇండో-ఆర్య-

గ్రాంథికభాషలలో వైదికకాలమున 'ఇమ్' అనుదాని పోలికను 'అమ్' అను నొక ప్రాతిపదికము చేరినది. 'అవ్' అనునది లోపించినది. లేదా, 'అవ్' లోని 'వ'కారము 'మ'కారముగా మారినదనియైనను జెప్పవచ్చును. ఇట్లే. తమిటము మొదలగు ద్రావిడభాషలలో అవ్, ఇవ్,లు సర్వనామముల ప్రాతిపదికములైనవి. ఉదా: అవ్-అన్; ఇవ్-అన్; అవ్-అళ్, ఇవ్-అళ్; అందు, ఇందు, మొద.

ఇండో-ఆర్యభాషలకును ద్రావిడభాషలకును నీరీతిగా నిర్దేశక సర్వనామముల విషయమున సంపూర్ణ సంబంధ మేర్పడినది. 'మ'కారమునకు మాఱుగ 'వ'కారము కనఁబడుట యొక భేద మనవచ్చునుగాని, ఆ 'మ'కారము తుళు భాషయందు కానవచ్చుచునేయున్నది.

(ii) అ, ఇ, ఉ, ఎ, ఆ, ఈ, ఊ, ఏ, ఓ:

అవెస్తా భాషలోని 'అవ' 'ఓ'గాను, 'ఇవ' 'ఈ'గాను ప్రాచీన పెర్షియను భాషయందే మాఱినవి. ఆధునికార్యభాషలందును నివి కాన్పించుచున్నవి. గోండీలో 'ఓర్', మద్రాసుగోండీలో 'ఓణ్డు';కూఈలో'ఓఅఞ్చు'అనునవి 'వాఁడు' అను నర్థమునఁ గానవచ్చుచున్నవి. ఈ 'ఓ,యే' 'ఒ,ఊ, ఉ'లుగ మాఱినది. అ, ఆ, ఇ, ఈలు సర్వసాధారణముగ నన్నిద్రావిడభాషలయందును గాన్పించుచునే యున్నవి. 'ఏ' అనునది అవెస్తాలో 'ఎయ్‌త' గను ప్రాకృత మున 'ఏ' గను, కొన్ని యాధునికార్యభాషలలో 'ఏ'= గా కాన్పించుచున్నది.

(iii) అన్:—గ్రాంథికమగు తమిటభాషలో క్రియాప్రత్యయము లందు 'అనన్, అనళ్, అన్ట్రు, అనర్, అన' అనునవి 'ఇరున్దవన్, ఇరున్దవళ్, మొదలగు రూపములందువలెనే ఏర్పడుచున్నవి. అవన్, అవళ్ లకు, 'అవ్' ప్రాతిపదికమైనట్లే, వీనికి 'అన్' అనునది ప్రాతిపదికము.

(iv) త:—తెలుఁగు: అతఁడు, ఆతఁడు, అతను, ఆతను; ఇతఁడు, ఈతఁడు, ఇతను, ఈతను; కన్నడము: ఆతమ్, ఈతమ్, ఊతమ్; తుద: అతమ్, ఇతమ్—ఈ రూపములలోని 'త' వర్ణము సంస్కృత ప్రాతిపదికము 'ఏత', అవెస్తా ప్రాతిపదికము 'ఎయ్త' అనువానిలోని 'త' వర్ణము ననుసరించి యున్నది.

ద్రావిడభాషలలో ప్రశ్నార్థకసర్వనామము.

ముఖ్యములయిన ద్రావిడభాషలలోని ప్రశ్నార్థకసర్వనామము లీక్రింది పట్టికలో చూపఁబడినవి.

ము. ఏ.	మహా. ఏ.	ఉభ. బ.	అము. ఏ.	అము. బ.
ప్రాచీనతమిళము- యావ్ - అన్	యావ్ - ఆళ్	యావ్ - ఆర్ యార్	యా-దు	యా; యావ్

(లింగరహితమగు రూపము యార్; ఎనక్, ఎన్న.)

ఆధునికతమిళము- ఎవ్ - అన్	ఎవ్ - ఆళ్	ఎవ్ - ఆర్	ఎ - దు / ఏ - దు	ఎవ్ - వి.
మళయాళము- యావ్ - అన్	యావ్ - అళ్	యావ్ - అర్ యార్	యా - దు	
ఏవ్ - అన్	ఏవ్ - ఆళ్	ఏవ్ - ఆర్ / ఆర్	ఏన్దు / ఏ - దు	ఏవ్ - అ.
కన్నడము-ఆవ్ - అమ్	అవ్ - ఆళ్	ఆ - ర్	ఆవ్ - ఉరు	ఆవ్ - ఉవు.
హొసగన్నడము- యావ్ - అను	యావ్ - అళు	యావ్ - అరు యా - రు ఆ - రు	యావ్ - అరు	యావ్ అవు.
దావ్ - అను	యావ్ - ఆళు	దా- రు	దావ్ - అదు	దావ్ - అవు.
తెలుగు-ఎవ్ - అఁడు	ఎది, ఏ - ది	ఎవ్ - అరు	ఎ - ది / ఏ - ది	ఎ - వి. / ఏ - వి.

(అవ్యయము: ఏమి)

వైరూపములలో కొన్ని 'యా' తోను, కొన్ని 'ఆ' తోను, కొన్ని 'ఎ,ఏ'లతోను, కొన్ని 'దా'తోను ఆరంభించుచున్నవి. వీనిలో 'యా'తో నారంభించు రూపములు ప్రాచీనములు. తమిఱమున 'తొల్కాప్పియ' మందు 'ఎ' తో నారంభించు రూపములు లేవు. ఆంధ్రశబ్దచింతామణి ప్రకారము తెనుఁగున పదాదిని 'య'కార ముండవచ్చు ననుట ప్రాచీనసంప్రదాయమును స్మరింపఁజేయుచున్నది. కాఁబట్టి 'యా'తోడి రూపములు ప్రాచీనము లనియు 'అ, ఆ, ఎ, ఏ'లతోడి రూపము లర్వాచీనము లనియుఁ దెలిసికొనవలెను.

'దా' తోడి రూపములు యా = జా = దా అనురీతిగ మాఱుటవలన నేర్పడినవి. ప్రాకృతములలో యకారము జకారముగ మాఱును. ఉదా. యష్టి = జట్ఠి; యశస్ = జసో; యక్ష = జక్ఖ, మొద; 'ఇట్లీ యానత్' 'జావ' గా మాఱును. సంస్కృత 'య'కారము అర్ధమాగధీ, సింహళీభాషలలో దకార ముగా మాఱును. ఉదా. జుగుప్సా = దుగుంఛా; జ్యోత్స్నా = దోసినా; రాజన్ = రాద; తేజస్ = తేదు; నుజ్జా = మిదుల్, మొద. కొన్ని ఉత్తర హిందూస్థానభాషలలో 'జామాతా' = దామాదా, మొద.

ఉత్తర హిందూస్థాన భాషలనుండియు, భారతీయేతర భాషల నుండియుఁ జేరిన పదములలోని జకారముగూడ ద్రావిడభాషలలో దకార

ముగా మాఱును. ఉదా. జినును = దినును; జవన = దవన (ఒక ఓషధి), మొద. కన్నడమునలేకాక తుళుభాషలో 'జానే (ఏమి) = దానే, అను రెండు రూపములును, దా, దాయే, అను రూపములునుగలవు. ఈ బ్రావూ ఈభాషలో 'దేర్' = ఎవరు అను రూపము గలదు. ఈ యుదాహరణము లన్నిటినిబట్టి, 'యా' ఆదియందుగల రూపములు ప్రాచీనము లనియుఁ దక్కిన యన్నిరూపములు నర్వాచీనములనియు, ఈ ప్రశ్నార్థక సర్వనామ ప్రాతిపదికము సంస్కృతము, అవెస్తా, ఉత్తర హిందూస్థానభాషలు, ద్రావిడభాషలు— అన్నిటికిని సామాన్యమనియుఁ దేలుచున్నది.

'యా' అను సర్వనామ ప్రాతిపదికమునకు వ్యుత్పత్తిని దెలుపుచు సంబంధార్థక యచ్ఛబ్దమునుండి యది గలిగియుండవచ్చు నని తెలిపియుంటిమి. తెనుఁగున 'ఏమి' మొదలగు ప్రశ్నార్థకశబ్దములను వైయాకరణులు 'యతి మర్థకము' లని తెలిపియున్నారు గదా. ఇట్లే, సంస్కృతాద్యార్యభాషల యందును యచ్ఛబ్దమునకు కిమర్థముకూడ కొన్నియెడల సంక్రమించినది. కాఁబట్టి 'యా' అనునది యచ్ఛబ్దభవ మనుట యసంగతము కానేరదు.

లేదా, 'యా' అనుదానికి వేఱు విధముగఁ గూడ సంస్కృతమందలి కిమ్ శబ్దమునుండియే వ్యుత్పత్తి నేర్పఱుపవచ్చును. కిమ్, కియత్, కీవత్ (వేదము) మొదలగువానియందు కకారముతో తాలవ్యాచ్చు చేరియున్నది. కావుననే హిందూస్థాని మొదలగు భాషలందు 'క్యా' మొదలగు రూపము లేర్పడినవి. తాలవ్యాచ్చుల్సంయోగమున కకారము తాలవ్యహల్లుగా మాఱుట సహజమే. ఇట్టి మార్పు గుజరాతీ భాషయందు గలిగినది. ఆ భాషలో పుంలింగమున 'శో,' స్త్రీలింగమున 'శీ,' నపుంసకలింగమున 'శుమ్' అనునవి ప్రశ్నార్థక సర్వనామములుగ నున్నవి. సింధీభాషలో 'ఛా' అనునది నపుంసలింగ ప్రశ్నార్థక సర్వనామము. కావున కకారము చ, శ, లుగా మాఱి, తుదకు యకారముగ మాఱియుండును. ఇట్లు ప్రశ్నార్థక కిమ్ శబ్దభవమగు యకారమును, యచ్ఛబ్దభవమగు యకారమునుగూడ ద్రావిడభాషలందుచేరి, రాను రాను వాని వ్యుత్పత్తి మఱుఁగుపడి, యారెండును నొక్కటే యను భ్రాంతిని గలిగించి యుండవచ్చును.

సంబంధార్థక క్రియాజన్య విశేషణములు.

వీనికిఁ దమిఱమున 'వెయరెచ్చమ్' అందురు. భూత, వర్తమాన, తద్ధర్మ కాలబోధకములగు మూఁడు విధములగు నిట్టి విశేషణములు గలవు.

	తమిఱము	కన్నడము	తెనుఁగు
భూత.	శెయ్ద కట్టిన	గెయ్ద	చేసిన
వర్తమాన.	శెయ్దిఱు		చేయుచున్న, చేస్తున్న
తద్ధర్మ	శెయ్యుమ్	గెయ్యువ	చేయు

క్రియలకు సర్వనామప్రత్యయములు చేరని రూపములకు సాధారణముగ 'అ' అనుదానిని చేర్చుటవలన నిట్టి యనేక విశేషణము లేర్పడును. సర్వనామప్రత్యయములు చేరని క్రియారూపములపై (తమి: శెయ్యుమ్; తెనుఁగు: చేయు ఈ'-అ'కారము చేరదు. ఈ'-అ' కారమునకు మూల మేది యని కాల్డ్వెల్లు పెద్ద చర్చచేసి తుదకది షష్ఠీవిభక్తియైన '-అ'వర్ణకముగా నిర్ణయించినాఁడు. గుండర్టు ఈ '-అ'వర్ణము సంబంధార్థక సర్వనామ ప్రాతిపదికమగు 'అ-' అని నిర్ణయించినాఁడు.

సర్వనామముల లింగ - వచన బోధక ప్రత్యయములు.

సంబంధార్థక సర్వనామములకును, ప్రశ్నార్థక సర్వనామములకును లింగ - వచనబోధక ప్రత్యయములు సమానములని యిదివఱకు చెప్పఁబడినది.

i. మహద్వాచకము - ఏకవచనము: '-క్' అనునది ఈ యర్థమున తమిఱ-మళయాళములందు వచ్చును. ఆంధ్ర - గోండీ భాషావర్గములలో నీ 'క్' అనునది ప్రథమేతరవిభక్తులలో మాత్రము కానవచ్చుచున్నది. ఆ భాషలలో ప్రథమైకవచనమున -ండ్, 'డ్, ర్, ఞ్' అనునవి చేరును.

ii. మహతీవాచకము - ఏకవచనము: '-ళ్' అనునది తమిఱ-మళయాళములోనీయర్థమున వచ్చును. ఆంధ్ర-గోండీ భాషావర్గములలో నీ ప్రత్యయము లోపించినది. అందు మహత్యేత రామహత్ప్రత్యయమే మహత్యమహత్తులకు సమానముగ నుపయోగింపఁబడుచున్నది.

iii. మహన్మహతీ బహువచనము: సాధారణముగ 'ర్' అనునది యీ యర్థమున వచ్చును. గోండీభాషయందు 'ర్క' అను రెండు బహువచన ప్రత్యయములు చేరును.

iv. మహతీత రానుహత్ప్రత్యయము:—ఏకవచన బహువచనములలో నీ యర్థములందు ప్రాతిపదికములు వేఱుగ నుండుటచే బ్రత్యేక ప్రత్యయముల యావశ్యకత లేదు.

యుష్మ దస్మ దాత్మార్థక సర్వనామములందు మహదమహద్వివక్ష లేకపోవుటచే నవి యేక, బహువచన భేదములను మాత్రము గలిగి

యున్నవి. వీని కేకవచనమున న-వర్ణకమును, బహువచనమున '-మ' వర్ణకము గాని, కొన్నియెడల '-ర' వర్ణకము గాని వచ్చును.

వీని వివరించిన ప్రత్యయములకు మూలములను గూర్చి విచారింపక పూర్వము ద్రావిడభాషలలోఁగల కొన్ని నామవాచకములను గూర్చి తెలుపవలసియున్నది. వీని తుదను నిర్దేశార్థక సర్వనామములు ప్రత్యయములుగాఁ జేరును. ఇవి సంస్కృతరూపములను దగ్గఱగఁ బోలియుండుటచే కాల్డువెల్లు ప్రభృతు లీ విషయమున సంస్కృతము ద్రావిడభాష ననుకరించుచున్నదని తెలిపియున్నారు.

ఇండో - ఆర్యభాషలు ద్రావిడభాషల ననుకరించిన కొన్ని విషయములను నిరూపించుచు స్టైక్కోనోగ రొకపట్టిక నిచ్చియున్నారు. ఈరూపములు ప్రాచీన వేదభాషయందు గానరావు గాని, సంస్కృతమునందు సర్వసాధారణముగఁ గానవచ్చుచున్నవి. అవి యేవనఁ—i. సంబంధార్థక భూతకాల క్రియాజన్య విశేషణమునకు మతుప్ప్రత్యయము చేరినది. ఉదా. కృతవాన్, మొద. ii. ఉ. పు. కర్తాస్మి, కర్తాస్వః, కర్తాస్మః; మ. పు. కర్తాసి, కర్తాస్థః, కర్తాస్థ; ప్ర. పు. కర్తా, కర్తారౌ, కర్తారః, ఇట్టి భవిష్యదర్థక రూపములవంటి (1) తెనుఁగు: (నేను) రాజను; (మేము) రాజులము; రాజవు, రాజులరు; రాజు, రాజులు (2) తమిటము: శెయ్దనన్ మొద. (3) గోండీ: కీ ఆతోనా, కీఆతోనీ, కీఆతోర్, మొద.

సంస్కృత మీ విషయమున ద్రావిడభాషల ననుకరించుచున్నదనుట సరికాదు. ఇట్టి రూపములే అవెస్తా భాషయందును గలవు. చూడుఁడు—

i. ధాతువు	క్రి. జ. వి.	క్రియారూపము.
వ్ అర అజ్=పనిచేయు	వర్ స్త	వర్ స్తవత్
షా=మంగళకరమగు	షాన	షానవత్. మొద.

(కాంగా : అవెస్తా వ్యాకరణము, పు. 563)

ii. పా = రక్షించును; పాత = వాఁడు రక్షించును; పాతారో = వారు రక్షింతురు; పాతాహ్మి = నేను రక్షింతును; పాతమహి=మేము రక్షింతుము; పాతస్తో = మీరు రక్షింతురు; మొద.(కాంగా : అవెస్తా వ్యాకరణము పు.471.) వీనివలన నొక రూపము సంస్కృతమునందును ద్రావిడభాషలయందును నుండి, వేదభాషలో లేనంతమాత్రమున ద్రావిడమునుండి సంస్కృతమెరవు తెచ్చుకొన్న దనుట పొరపాటని తెలియఁగలదు. సంస్కృత మీరూపములను ద్రావిడభాషలతోఁబాటు వైదికేతర ఇండో - ఆర్య భాషలనుండి గ్రహించినదని చెప్పవలెను.

ద్రావిడభాషలనుండి యిండో - ఆర్యభాష లెరవు తెచ్చుకొన్నవని స్టైన్‌కోనో ప్రభృతులు తెలుపు ప్రత్యయములను గూర్చి విచారించినచో నా ప్రత్యయము లిండో - ఆర్యభాషలయందు మొదటనుండియు నున్నవే కాని, ద్రావిడభాషలనుండి యెరవు తెచ్చుకొన్నవి కావని స్పష్టము కాఁగలదు. ఈ క్రింద ప్రథమైకవచన మహత్ప్రత్యయములు చూపఁబడినవి:—

ద్రావిడ భాషలు.	ద్రావిడ ప్రత్యయములు	ఆర్య రూపములు	ద్రావిడప్రథమేతర విభక్తి ఆర్యభాషలు.	ప్రాతిపదికములు
తమిళము మళయాళము కన్నడము	అవన్ అవను	భరన్	వేదము	అవనై
హళగన్నడము బడగ	అవమ్	భరమ్	అర్ధమాగధి	అవనమ్
తెలుఁగు	వాఁడు	భరన్తో	పాలి	వాని
మద్రాసుగోండీ గోండీ	వాడ్డు ఓడ్డు ఒర్	భరన్తు	అపభ్రంశము	ఓన్ ఒన్
కూఱ్ఱ	ఏ అజ్జు ఓ అజ్జ	బరస్ =బరన్న	అవెస్తా	ఏ అన్
తుళు	ఆయె	ద్రా వ =ద్రు	అవెస్తా	

పై రూపములను బరిశీలించినచో హళగన్నడమందలి 'అవమ్' అనునది మాగధీ, అర్ధమాగధీ ప్రాకృతములలోని 'భరమ్' ను బోలియున్నదనియు, జైన, బౌద్ధమతముల ప్రోద్బలముచే నట్టిరూపము వెలసెననియు, తమిళ మందలి 'అవన్' అనునది వైదికరూపమగు 'భరన్న్'లోని 'న్న' లోపింపఁగా మిగిలిన 'భరన్' అను రూపమును బోలియున్నదనియు, బ్రాహ్మణమత ప్రోద్బల మీప్రత్యయవిషయమునఁ గానవచ్చుచున్నదనియు తెలియనగును. అచ్చటి, తెలుఁగు, మద్రాసుగోండీ భాషలలోని మహత్ప్రత్యయము పాలి, అపభ్రంశ భాషలయందలి 'అన్తో,' 'అన్తు'ల నుండి యేర్పడినది. కూఱ్ఱ-భాషలోను 'ఇజ్జు' రూపము 'ణ్డు' నకు తాలవ్యరూపమనియైనను, లేదా, అవెస్తా భాషలోని 'బరస్' వంటి రూపముగలిగిన యొక నష్టప్రాకృతమునుండి

వచ్చినదనియైనను జెప్పవలెను. '-అన్న' రూపము సంస్కృతములోని 'విద్వాంస్' మొదలగునానియందు గానవచ్చుచునే యున్నది.

తుళుభాషలోని ప్రథమైకవచన ప్రత్యయమగు 'ఆయె' అనునదియు నొక నష్టప్రాకృతమునుండి వచ్చినదనియైనను, లేదా, ఇందలి తుది 'ఏ' కారము మాగధిభాషనుండి కలిగిన దనియైనను చెప్పవలెను. మాగధీ ప్రాకృతమున ప్రథమైకవచన ప్రత్యయముగ 'ఏ' వచ్చును. ఈ క్రింది శ్వేతాంబరజైనుల వాక్యమును జూడుఁడు.

శే	భగవం	మహావీరే	మహామాహనే
సం.	స భగవాన్	మహావీరో	మహాబ్రాహ్మణః
తెనుఁగు:	ఆ భగవంతుఁడు	మహావీరుఁడు	మహాబ్రాహ్మణుఁడు

ప్రథమైకవచనమున 'ఏ' ప్రత్యయము తుళుభాషయందును, కన్నడమునకు మాండలీకభాషయగు కోతభాషయందును విస్తారముగఁ గాన్పించుచున్నది. ఈ 'ఏ' ప్రత్యయమును, హళగన్నడ, బడగభాషలలో ప్రథమైకవచన మహత్ప్రత్యయములందలి 'మ్' అనునదియు మాగధీ ప్రాకృతమునుండి కలిగిన వనుటకు సందేహము లేదు.

గోండీభాషలో ప్రథమైకవచనమున 'ఓఱ్' కానవచ్చుచున్నది. ఇందలి రేఫము బహువచనబోధకమనియు, నాయూపమే యేకవచనమున వాడుకలోనికి వచ్చెననియు స్టైక్‌కోనో పండితుని యభిప్రాయము. ఇది సరియైనట్లు తోఁచదు. ఈ రేఫము ప్రథమైకవచనమున మాత్రము కానవచ్చుచున్నది. తక్కిన విభక్తుల యేకవచనములందు 'ఓక్' అనుఁది ప్రాతిపదికమగుచున్నది. ఇట్లే, నిర్దేశార్థక సర్వనామమగు 'ఏర్,' ప్రశ్నార్థక సర్వనామమగు 'బోర్' అను గోండీరూపములందు ప్రథమైకవచనమున రేఫమును, ప్రథమేతర విభక్తులందు వానికి 'ఏక్,' 'బోక్' అనునవి ప్రాతిపదికము లగుచున్నవి. ఇట్లే, గోండీ 'తమ్మోర్' = తమ్మోఁడు అనుదానికి ప్రథమేతర విభక్త్యేకవచనమున 'తమ్మోక్' అను రూపము గలుగుచున్నది. దీనినిబట్టి పై రూపములందలి రేఫము బహువచన బోధకము కాదని చెప్పవచ్చును. అది తెనుఁగునందలి 'ఁడ్'='ఱ్'='ర్' అని నిర్వచింపవచ్చును.

తెలుఁగు: 'ణ్డు' ప్రత్యయము ఇండో - ఆర్యభాషలోని 'న్త' యొక్క వికారము.

పైని వివరించిన మహత్ప్రత్యయములలో తెనుఁగునఁగల 'ణ్డు', 'ఁడు' ప్రత్యయములు సంస్కృతమునందలి 'న్త' ప్రత్యయముతో సరిపోవుచున్నది' తమిఱికన్నడములలోని దంత్య త, ద, లు తెనుఁగున మూర్ధన్య ట, డ, లుగఁ గానవచ్చును. చూడుఁడు—

గ్రాంథిక తమిళము	కన్నడము	తెలుఁగు.
కున్రు		కొండ
ఒన్రు	ఒందు	ఒండు
ఎన్రు		ఎండ
నాళ్		నాఁడు = దినము
ఎన్రెన్ఱు	ఎందెను	అంటిని
తిన్రెన్ఱు	తిందెను	తింటిని
పుట్రు	హుట్టు	పుట్ట
శుట్రు	నుట్టు	చుట్టు

ఈ క్రిందివానిలో తెనుఁగునఁగల-'ండ' సంస్కృతమందలి 'న్త' కు సరిపోవుచున్నది:

i. మధ్యమపురుష క్రియలలోని అండు, - ఉండు: రండు, వినుండు. - చూ. సం. ఆగచ్ఛ - అన్తు, శృణ్వ - అంతు.

ii. మానార్థక '-ఎడు' ప్రత్యయము:— ఉదా. మూఁతెడు, మానెడు-చూ. వైదిక ప్రత్యయము '-యత్': ఇ-యత్, కి-యత్, మొద.

iii. -వంటి = పోలిన = మావంటి, అటువంటి. -చూ. నైదికరూపములు: 'మావంత్' = నావంటి; 'త్వావంత్' = నీవంటి, మొద.

iv. అండ = సమీపము; సం. అంత; అంతిక; అంతేవాసిక, మొద

v. పెరడు; సం. పర్యంత; ప్రా. పేరంత.

ద్రావిడభాషలలో మహత్ప్రత్యయము.

ద్రావిడభాషలలో మహత్ప్రత్యయము ప్రథమైకవచనమున నొకొక్కదానిలో నొకొక్కరీతిగ నున్నట్లు కాన్పించుచున్నను, ప్రథమేతర విభక్తులందు 'న'కార మన్నిభాషలయందును దప్పక కనఁబడుచున్నది. చూ. తమిటము: అవనై; హళగన్నడము: అవనమ్; తెలుఁగు: వాని; గోండీ: ఓక్; కుఇ: ఒఅక్. వీని యన్నిటికిని సరిపోవు నిండో-ఆర్య చిహ్నములు గలవు. ఈ యాగ్యరూపములందు 'న్త' అను సంయుక్తహల్లు కనఁబడుచున్నవి. ఇది ఇండో - జెర్మానికుభాషావస్థలోనిది; కాలక్రమమున దానికి వివిధరూపభేదములు గలిగినవి. ఈ 'న్త' గల రూపములు ఇండో- ఆర్యభాషలలో (1) నర్తమాన, తద్ధర్మ, భవిష్యదర్థకములగు 'అన్త్' 'స్యన్త్' అనున వంతమందు గల క్రియాజన్య విశేషణములందును (2) భూతార్థమున 'వన్త్' అంతమందుగల క్రియాజన్య విశేషణములు (3) మతుప్ప్రత్యయాంత శబ్దములు—వీనిలో గాననగును. ఈ శబ్దము లన్నియు బలవదుపాధము లనియు, బలహీన రూపము

లనియు రెండువిధములుగ నుండును. బలవద్రూపములు 'న' కార సహితము లుగను (బలవాన్, బలవన్తౌ, బలవన్తః; బలవన్తమ్, బలవన్తౌ); బలహీనరూపములు 'న' కార రహితములుగను (బలవత్, బలవతీ, బలవంతి) నుండును. అందు పుంలింగరూపములు ప్రథమావిభక్తి మూఁడు వచనములందును, ద్వితీయావిభక్త్యేక, ద్వివచనములందును బలవంతముగ నుండును; తక్కిన విభక్తులు బలహీనములు. నపుంసక లింగమున 'న' కారము ప్రథమ, సంబోధన ప్రథమ, ద్వితీయల బహువచన రూపములందు మాత్రము బలవద్రూపములు కాననగును. ఇతర విభక్తులయందును, వచనములందును నవి బలహీనము లగును. దీని స్త్రీలింగ ప్రథమైకవచన రూపములు నపుంసకలింగ ప్రథమైకవచన రూపములకు 'ఈ' చేర్చుటవలన నేర్పడును. అప్పుడవి ఈ-కారాంత స్త్రీ లింగ శబ్దములవలె విభక్తి ప్రత్యయములను పొందును.

సంస్కృతమున పుంలింగప్రథమైకవచనమున న-కారాంతములయిన రూపములు—ద్యుతిమాన్, బలవాన్; విద్వాన్; బలీయాన్; భరన్; వృధన్; భరిష్యన్— అను రీతిగనుండును. ద్రావిడభాషలయందలి ప్రథమైకవచన న-కార మీ ఇండో-ఆర్య రూపముల పోలికను చాల్చినవని చెప్పనచ్చును.

ఈ యూహ కొక యాక్షేపణము రావచ్చును. "సంస్కృతములోని లింగము వస్తువుల జాతినిబట్టి కాక, శబ్దముల యంతముఁబట్టి యుండును; సింహ, వృక్ష, మనుష్య, దారాః, అనున వన్నియు సంస్కృతమున పుంలింగములే. కాని, యవి ద్రావిడభాషలలో కొన్ని మహద్వాచకములును గొన్ని యమహద్వాచకములు నగును. 'న్' అనునది ద్రావిడభాషలలో నిండో-ఆర్య భాషలయందు న-కారము చేరు సందర్భములం దెల్ల చేరదు. కావున, సంస్కృతములోని 'అన్' ప్రత్యయమునకును ద్రావిడభాషలలోని దానికిని నెట్టి సంబంధమును లేదు" అని యెవరైన ననవచ్చును. కాని, దీనికి సమాధానము లేకపోలేదు. తమిఱమున నిప్పుడు అన్నంతశబ్దములు మహద్వాచకములుగఁ గాన్పించుచున్నవి గాని, మొదటినుండియు నవి యట్లు లేవనుటకు నిదర్శనములు గలవు. తొల్కాప్పియము (శొల్లదిగారమ్: పిఱప్పు 49)లో తొమ్మిది యహమచ్ఛబ్దములందు మాత్రము తుది న-కారము మకారముగ మాఱునదని చెప్పఁబడియున్నది. నన్నూలు (121 సూత్రము) నందు తమిఱభాషలోని యమహద్వాచకముల తుది మకారమునకు బదులుగ న-కారమును జేర్పవచ్చు కొన్ని శబ్దములు గలవని చెప్పఁబడినది. ఈ రెంటిని జేర్చి సమాలోచించినచో దమిఱమునఁ బ్రాచీనకాలమున న-కారాంతామహచ్ఛబ్దము లనేకము లుండెడివనియు, నవి యిప్పుడు మ-కారాంతములుగ మాఱె

నియు నూహింపవచ్చును. ప్రాచీన తమిళగ్రంథములందు న-కారాంతము లుగనుండి నేఁడు మ-కారాంతములుగ నున్న కొన్ని యమహచ్ఛబ్దములు—

పులమ్, పులక్; వళమ్, వళక్; తిఱమ్, తిఱక్; మరమ్, మరక్, అఱమ్, అఱక్; నిలమ్, నిలక్; ఇడమ్, ఇడక్; మొద.

మహతీవాచకపదములుకూడ నొకప్పుడు 'అక్'-అంతములుగ నుండెడివి. ఉదా. (1) పదుమక్ - దేవి = పద్మాదేవి (2) పెణ్మగక్ = మగళ్ (కి) అక్కక్ = అక్కా, అక్కాళ్; (4) అమ్మక్ = అమ్మై, అమ్మాళ్. గంజాము, విశాఖపట్టణము జిల్లాలలో 'అమ్మన్న, కామన్న' మొదలగునవి యాఁడువారి పేళ్లుగా వినఁబడుచున్నవి. ఇందలి 'అన్న' అనుదానికి సోదరుఁడను నర్థము కాదు. 'అక్' అంతమువై అకారముచేరుటవలన నిట్టిరూపము లేర్పడును.

కావున, తొలుత నన్నిశబ్దములును మహదమహద్వినఁ లేక న-కారాంతములుగ నుండెననియు, రానురాను సంస్కృతనపుంసకలింగశబ్దముల, ననుసరించి మహత్ప్రేతరామహద్వాచకపదములు మకారాంతములుగను, మహద్వాచకపదములు అక్ అంతములుగను విడిపోయెననియు చెప్పనలసియున్నది.

ద్రావిడములోని యుష్మద్విభక్తియగు త-కారము.

తమిళమున మహద్వాచకముల ప్రథమైకవచన ప్రాతిపదికమును ప్రథమేతర విభక్త్యేకవచన ప్రాతిపదికమును నొక్కటే; కాని, అమహద్వాచకములందు ప్రథమైకవచనమునఁగల 'మ-' కారమునకు బదులుగ ప్రథమేతర విభక్త్యేకవచన ప్రాతిపదికమున 'త-' కారము చేరును. ఉదా:—

మహత్.	ప్ర. ఏ.	ప్రథమేతరఏక.	ద్వి. ఏక
	మగన్	మగన్	మగనై
అమహత్	ప్రా. నపుం. అఱ	అఱత్	అఱనై
	నవీనము అరమ్	అరత్	అరనై
	ప్రాచీనము ఇడమ్	ఇడత్	ఇడనై
	నవీనము ఇడిమ్	ఇడిత్	ఇడినై

ఇంతలి తకారము సంస్కృతమందలి నపుంసకలిం గైకవచనరూపములగు 'భవత్,' 'భరత్' మొదలగువాని ననుసరించుచున్నది.

ద్రావిడభాషలందు సూచించిన్నగు 'ళ'- కారము

తమిళ, మళయాళ, కన్నడములలో స్త్రీవాచక ప్రత్యయముగ 'అళ్' అనునది కాన్పించుచున్నది. క్రియారూపములందును నీప్రత్యయ మా భాష

లయందున్నది. కాని, తెనుఁగునఁ గ్రియలలో నది లోపించినది. తెనుఁగున నేకవచనమున క్రియలలో 'అది,' 'ది' అనునవియు బహువచనమున మహత్తు లకువలె 'వారు,' 'రు' అనునవియుఁ జేరుచుండును. తెనుఁగునఁ గొన్ని విశేష్య ములందు మాత్రము 'అలు,' 'ఆలు,' 'లు' అనునవి స్త్రీవాచక ప్రత్యయము లుగ నున్నవి. ఆలు, కోడలు, చెలియలు, చెల్లెలు, మఱఁదలు, మొదలగున విట్టివి కొలఁదిగ నున్నవి. 'ఆలు' శబ్దవికారమగు 'ఆఁడు' అనునది స్త్రీవాచక విశేషణముగఁ గూడ నున్నది. కుఇ భాషలో 'కు ఆలి' అనఁగా కుఇ - స్త్రీ; కురుఖు భాషలో 'ఆలీ' అనఁగా స్త్రీ.

తెనుఁగున ఆలు, కోడలు, చెలియలు, చెల్లెలు, మఱఁదలు అనుపద ములకు వరుసగా ఆండ్రు, కోడండ్రు, చెలియండ్రు, చెల్లెండ్రు, మఱఁ దండ్రు, అనునవి బహువచనరూపములు. వీనిలో 'ండ్రు' అనున దెట్లు కలిగి నది. 'రు' అనునది బహువచనప్రత్యయ మగుట స్పష్టము. ఇఁక 'ండ్' అను దాని వ్యుత్పత్తియేమి? ఇది ఉపవిభక్తికాదు. కావున, దీనికిని మహాద్వాచక ప్రత్యయమగు 'ండు' నకును సంబంధ ముండవలెననియు, ఇదియును సంస్కృత మందలి 'న్త్' నుండియే పుట్టియుండవలెననియు, ద్రావిడభాషలయం దొకా నొకప్పుడు మహన్మహతీరూపములకు భేదము లేకుండెననియు, కానుకా నిట్టి భేదము కలుగఁగా, మహన్మహతీరూపములు వేఱయ్యెననియు స్వామినాథయ్య రుగారు చెప్పినారు. ఇది నిజమైనను గావచ్చును. లేదా, 'ఱు' అను బహువచన ప్రత్యయము 'ఆల్, అల్, ల్' లపైఁ జేరఁగా 'ల-'కారము 'న' కారముగా మాఱి 'న్ఱ' అను సంయుక్తాక్షరమేర్పడి ద్రావిడభాషా సంప్రదాయానుసార ముగ 'ండ్రు' అను నుచ్చారణము కలిగిన దనియైనను జెప్పవచ్చును. అప్పుడు 'ల్' అనునది సంస్కృతమందలి స్త్రీశబ్దభవమగు 'ఇత్థి,' 'తి' లకు వికారములగు 'లి' 'ల్' ల నుండియే వీర్పడి స్త్రీవాచకమయి యుండును.

ద్రావిడస్త్రీవాచక ప్రత్యయము లగు 'ది,' 'త్తి,' మొదలయినవి.

కాల్డువెల్లు ఈ ప్రత్యయములు 'అది' అను నిర్దేశార్థక సర్వనామము నుండి కలిగిన వని చెప్పినాఁడు. కాని, యిది స్త్రీశబ్దభవమగు ప్రాకృత మందలి 'ఇత్థి' నుండి కలిగిన దనుట స్పష్టము. పాలిభాషయందు, చతురిత్థీ= నలుగురుస్త్రీలు; మనుస్సిత్థీ = మనుష్యస్త్రీ ; నాటకిత్థీ=నటకురాండ్రు; తరు ణిత్థీ = తరుణస్త్రీ—మున్నగు రూపము లెన్నియో కలవు. సంస్కృతమునందలి కృతవతీ, బుద్ధిమతీ, బలవతీ, మున్నగు రూపముల ననుసరించి యైనను ద్రావిడ భాషలోని 'తి, త్తి,' అనునవి కలిగియుండవచ్చునుగాని యిది యసంభవము.

'ది'వర్ణమిట్టి 'తీ' వర్ణకాంత సంస్కృతశబ్దములనుండియైనను, ప్రకృతము లోని 'ఇత్థి' యందలి 'త' కారమునకు సరళాదేశము కలిగియైనను నేర్పడి యుండవచ్చును. చూ. సం - భవతీ; ప్రా. భోది.

యుష్మదస్మదాత్మార్థక సర్వనామములు.

యుష్మదస్మదాత్మార్థక సర్వనామములకు మహదమహద్విషయము లేదు. వాని కేక బహువచనరూపములు మాత్రము గలవు. ఈ క్రింది పట్టికలు కాల్డు వెల్లు వ్యాకరణమునుండి యుద్ధృతము లయినను, అందు నవీన పరిశోధనముల వలనఁ దేలిన కొన్ని మార్పులు చేయఁబడినవి. ఈ పట్టికలలో ఉత్తమపురుష బహువచనమున అస్మదర్థకరూపము మీఁదిపంక్తిలోను, యుష్మదస్మదర్థక రూపము క్రిందిపంక్తిలోను చూపఁబడినవి. ఒకభాషలో నొకదానికి రెండు రూపములు చూపఁబడినప్పుడు మీఁదిపంక్తిలోనిది కేవల గ్రాంథికమయి, వ్యవహారభ్రష్ట మయినదో, అగుచున్నదో అని తెలియనలెను.

ఈ పట్టికలలోని యీ క్రింది విషయములను గూర్చి పరిశోధక పండితు లందఱు నేకాభిప్రాయులై యున్నారు:—

(1) క్రియాపదములలోని సర్వనామబోధక ప్రత్యయము లతిప్రాచీన ములు. నేఁటి సర్వనామరూపములు ప్రాచీనరూపములనుండి చాల మార్పు చెందియున్నవి.

(2) ఉత్తమపురుష సర్వనామమునకు 'ఆన్, ఏన్, యాన్,' అను నవియు, మధ్యమపురుషసర్వనామమునకు 'ఈన్, ఈ, నీ' అనునవియుఁ బ్రాచీనరూపములు. 'ఆన్, ఏన్, యాన్, ఈన్, తాన్' అనువానిలోని తుది న-కారము ప్రత్యయము. ఈ న-కారము తొలుత నిర్దిష్టార్థక సర్వనామము లోని న-కారమే యని స్టైన్‌కోనోపండితుఁడు తెలుపుచున్నాఁడు.

(3) సాధారణముగా 'నీ' సర్వనామములందు మ-కారము బహువచన ప్రత్యయము. మధ్యమపురుష, ఆత్మార్థకసర్వనామములం దీ మ-కారమునకు మాఱుగ రేఫము బహువచనబోధకముగ వచ్చును.

(4) యుష్మదస్మదర్థకసాధారణ బహువచనరూప మాదిద్రావిడమందు లేదనియు కోలుభాషలసంపర్కమువలన నది ద్రావిడభాషలయందు చేరిన దనియు స్టైన్‌కోనోపండితుని యభిప్రాయము.

ఈ పట్టికలం దీ క్రింది విషయములను గూడ గమనింపవచ్చును:—

(1) యుష్మదస్మదర్థక సామాన్య బహువచనములు గల ద్రావిడభాష లేదు గలవు. వీనిలో నైదు 'న'-కారముతో నారంభ మగుచున్నవి. ఈ యైదిటిలో మళయాళము, తుళు, కురుఖు, మాల్తో, అను నాలుగు భాషల యందును ఈ సామాన్యరూపములు మాత్రమే న-కారాదిగ నున్నవి. ఈ బహువచనరూపములు తరువాతికాలమున నాయా భాషలయందు చేరియుండ వచ్చును. వీనిలో న-కారమే యుత్తమపురుషములోని యితర రూపములకును వ్యాపించియుండుటయు నసంభవముకాదు.

(2) వ్యావహారిక తమిటభాషలో 'ఎనక్కు', 'ఉనక్కు', అనురూప ములు 'నేక్కు', 'నోక్కు' అనురూపములఁ బొందినవి. ఈ నకార మాదిగఁగల రూపములు తుళు, తెలుఁగు వర్గముల భాషలలో గ్రాంథికముగ వ్యవహా రమునందును రూఢములైనవి. 'ఆన్, ఏన్, ఆమ్, ఏమ్, ఈమ్' అను రూప ములే వైరీతిగ 'నా, నే, నీ, మా, మే, మీ' లుగ మాఱియుండవచ్చును. వీనిపై మరల నాయా విభక్తిప్రత్యయములు చేరినవి.

(3) ఈ సర్వనామములందలి యాదిమ న-కార మంతకు పూర్వమం దుండిన య-కారమునుండి కలిగియుండవచ్చును. చూ. సం. యమ, తమి.నమన్ సం. యుగ, తమి. నుగమ్. మొద. యకారము మళయాళమునందువలె తొలు త 'ఞ' కారముగను, ఆ ఞ-కారము న-కారముగను మాఱియుండవచ్చును.

(4) ద్రావిడభాషలయందలి నిర్దేశార్థక సర్వనామములకును, ఆత్మార్థక సర్వనామమునకును ఇండో - ఆర్యా భాషలయందును, ఐరేనియను భాషయం దును నెన్నియో సంబంధములు కానవచ్చుచున్నవి. అట్లే, యుష్మదస్మదర్థకసర్వ నామములు ద్రావిడభాషల యతిప్రాచీనావస్థయందు 'యా, 'యీ,' లుగా నుండెనని యూహించుట కవకాశమున్నది.

(5) తమిటమునందలి 'నుమ్, ఉమ్, ఉంగళ్' అనువానిలో ఉ-కారము సాధారణము. ఈ రూపములు సంస్కృతమందలి 'యుష్మ' అను రూపమునుండి కలిగియుండవచ్చును. అట్లే, గౌడభాషలలోని 'ఆమి, హామి' మొదలగు రూప ములఁ బోలిన ద్రావిడరూపములగు 'ఆము, అమ్మా, అమ్' మొదలగునవి ప్రాకృతమందలి 'అమ్హ, ఆమ్హి, అమ్హే' మొదలగు రూపములద్వారా, సంస్కృత మందలి అస్మచ్ఛబ్దముతో సంబంధము గలిగియున్నవి.

అస్మదర్థక సర్వనామము.

భాష	ఏకవచనము			బహువచనము		
	ప్రథమా విభక్తి	ప్రథమేతరవిభక్తి ప్రాతిపదికము	క్రియాపదముల సర్వనామప్రత్యయ	ప్రథమా విభక్తి	ప్రథమేతరవిభక్తి ప్రాతిపదికము	క్రియాపదముల సర్వనామప్రత్యయ
తమిళము	యాన్ నాన్	ఏన్, నే (వ్యవహార) చూ. నేక్కు=ఎనక్కు	ఎన్, ఏన్, అన్	i. యామ్, నామ్‌గళ్ ii. నామ్, నామ్‌బళ్ (వ్యవహార)	i. ఎమ్, ఎమ్‌గళ్ ii. నమ్, నమ్‌బళ్ (వ్యవహార)	i. ఎమ్, ఏమ్, ఓమ్ ii. ఆమ్, అమ్
మళయాళము	ఞాన్	ఎన్, ఇన్	... ...	i. నజ్ఞళ్, ఎజ్ఞళ్ ii. నామ్, నోమ్, నన్మళ్, నుమ్మళ్	i. నజ్ఞళ్, ఎజ్ఞళ్ ii. నమ్.	... ...
కన్నడము	ఆను, యాను నాను, నా	ఎన్, నన్	ఏ, ఎ, ఏను, ఏనె, ఎ	ఆమ్, ఆవు, నావు	ఎమ్, నమ్	ఎవు, ఏవు, ఎవె
తెలుఁగు	ఏను, ఏ, నేను, నే, నాను	నా, నన్	'ను, ని' *	i. ఏము, నేము ii. మేము, మాము (వ్యవహారము)	i. మా, మమ్	(ము, ము) *

* మళయాళమునఁ గ్రియాపదములందు సర్వనామ చిహ్నములు లేవు. తెనుఁగునఁ గ్రియాపదముల సర్వనామ చిహ్నము లా భాషయందలి సర్వనామముల తుది యక్షరములై యున్నవి.

				iii. మనము	iii. మన, మనల	
తుళు	యాన్	యెజ్, యెన	ఎ	i. యెంకుళు, ఎంకుళు	i. యెంకుళె	అ
				ii. నను	ii. నమ్, నమ	
గోండీ	అన్నా, నన్నా	నా	ఆన్, న	అన్మాట్, మమ్మాట్	మా	ఆమ్, అమ్, ఒ,
కుఇ	ఆను	నా, నన్	ఇన్, ఇజ్, ఎ	i. ఆము	i. మా	అము
				ii. ఆజు	ii. అమ్మా	
కురుఖ్	ఏన్	ఎన్, ఎంగ్	...	i. ఏమ్	i. ఎవ్	...
				ii. నామ్	ii. నవ్	
మల్తో	ఏన్	ఎంగ్	...	i. ఏమ్	i. ఎవ్	
				ii. నామ్	ii. నవ్	

యుష్మదర్థక సర్వనామము.

తమిఱము	నీ, నీయ్	నిన్, నున్, ఉన్ (వ్యవహార), ఓన్, నో (చూ నోక్కు =ఒన క్కు=ఉనక్కు)	ఈ, ఇ, ఐ, ఆయ్, ఓయ్	నిమ్, నీవిర్, నీయిర్, నీర్	నుమ్, ఉమ్, ఉంగళ్	ఇన్, ఇనిర్, ఇర్ ఈర్
మళయాళము	యీ, నీ	నిన్	...	నిజ్ఞళ్, నీజ్ఞళ్	నిమ్, నిజ్ఞళ్	...

భాష	ఏకవచనము			బహువచనము		
	ప్రథమా విభక్తి	ప్రథమేతర విభక్తి ప్రాతి	క్రియాపదముల ప్రత్యయము	ప్రథమా విభక్తి	ప్రథమేతర విభక్తి ప్రాతి	క్రియాపదముల ప్రత్యయములు
తెలుఁగు	ఈవు, నీవు, నీ	నీ, నిన్	(వు, వి)	ఈరు, మీరు	మా, మిమ్	(రు, రి)
కన్నడము	నీన్, నీ, నీను	నిన్	ఈ, ఇ, ఈయె,	నీమ్, నీవు	నిమ్	ఇర్, ఇరి, ఈరి
తుళు	ఈ	నిన, ని	అయ్, ఎ	నీకుళు, ఈక్	నికుళె, ఈరె	అరి
			అ	(గౌరవ.)		అర్
గోండి	ఇమ్మా	ని	ని, ఇ	ఇమ్మాట్	మా	ఈట్
కుఇ	ఈను	నీ, నిన్	ఇ	ఈరు	మా, మిన్	ఏరు, ఆరు
కురుఖ్	నీన్	నిఙ్, నింగ్	...	నీమ్	నిమ్	...
మల్తో	నీన్	నింగ్	...	నీమ్	నిమ్	...

ఆత్మార్థక సర్వనామము

అన్నిద్రావిడ భాషలయందును	తాన్	తన్, తన	...	తాన్ (తాంగళ్)	తమ్, తమ, (తంగళ్)	...

యుష్మదర్థమున గౌరవమును దెలుపుటకు—తమి. తాంగళ్ ; మళ. తాన్, తజ్జళ్ ; కన్న. తావు; తెలుఁగు. తాము తమరు.

బహువచనచిహ్నమగు 'మ'-కారమునకు మూలము.

యుష్మదస్మదాత్మార్థక సర్వనామముల బహువచనరూపములందు 'మ్, కళ్, ర్, ట్' అనునవి బహువచనచిహ్నములుగఁ గాన్పించుచున్నవి. వీనిలోని మ-కారము నుత్పత్తినిగూర్చి చర్చించుచు కాల్డువెల్లు అది ద్రావిడ భాషలయందలి సముచ్చయచిహ్నమగు 'ఉమ్' నుండి పుట్టినదని నిర్ధారించెను. ఇది సంభవమే కాని, యీ 'ఉమ్' అను సముచ్చయ మెట్లు కలిగినది?

ఈ క్రింది ద్వంద్వములను గమనింపవగును—

	తమిళము	తెనుఁగు	సంస్కృతము
1.	తాయుమ్-తగప్పనుమ్	తల్లియున్ దండ్రియున్	మాతరపితరౌ మాతాపితరౌ
2.	విణ్ణుమ్-మణ్ణుమ్	విన్నున్ మన్నున్	ద్యావాపృథివ్యౌ
3.	అల్లుమ్-బగలుమ్	రేయున్ బగలున్	నక్తందివాసౌ
4.	ఞాయిరుమ్-తింగళుమ్	సూర్యుఁడున్ జంద్రుఁడున్	సూర్యాచంద్రమసౌ

పై వానిలో సముచ్చయచిహ్నము జంటలలోని రెండవయవయవములకును జేరుచున్నది. ప్రథమేతర విభక్తులందును సముచ్చయచిహ్నము రెండవయవములకును జేరవలెను.

5.	ఎన్నైయుమ్	ఎన్-మగనైయుమ్	అళైత్తాన్
	నన్నును	నాకొడుకును	పిలిచెను
6.	ఇదు ఉనక్కుమ్	ఉన్-తంబిక్కున్	పొదు
	ఇది నీకును	నీ-తమ్మునకును	సమానము.

ఇది ద్రావిడభాషలలోని మాటతీరు. సముచ్చయచిహ్నము రెండు సార్లు రాకుండఁగూడ పై వానిని చెప్పవచ్చును. 'నాన్, ఎన్-మగన్—ఇరువరైయుమ్ అళైత్తాన్,' 'నేను, నాకొడుకు, ఇద్దరిని పిలిచెను'—అని యనవచ్చునుగాని, ఇది తమిళ, తెనుఁగుభాషల నుడికారము కాదు.

ద్వంద్వసమాసములలో రెండవయవములకును సముచ్చయచిహ్నమును జేర్చుట ఐరేనియనుభాషలో ప్రాచీన అవెస్తా భాషలో నున్నది. "అవెస్తా వ్యాకరణము"న జాక్సన్ పండితుఁడు అవెస్తాభాషయందు ద్వంద్వసమాసములందలి రెండవయవములును బ్రత్యేకముగ ద్వివచనరూపమున నుండునని చెప్పుచున్నాఁడు. ఉదా. పసు-వీర = పశువులు, మనుష్యులు; పసుబ్య-వీరబ్య= పశువులచేతను, మనుష్యులచేతను (§ 879).

ఋగ్వేదమునందును ద్వంద్వసమాసములలోని రెండవయవములును ద్వివచనమున నుండుటయే సర్వసాధారణముగఁ గాన్పించుచున్నది. రెండవ

యవయములు మాత్రము ద్వివచనమునం దున్నరూపములు ఋగ్వేదము మూఁడు మాత్రము గలవు.

సంస్కృతభాషయందు 'ఔ' అనునది ప్రథమా - ద్వితీయా ద్వివచన ప్రత్యయము, కాని, ప్రాచీనవేదభాషయం దది 'ఆ' గాని 'ఔ' గాని యై యుండెను. 'ఆ' తోడి రూపములే తఱచని చెప్పవచ్చును. తరువాతికాలము 'ఔ' సర్వసాధారణ ద్వివచన చిహ్నముగ నేర్పడిన తరువాత కూడ 'ఆ' అను నది సమాసము మొదటి యవయవమునకుఁ జేరుచుండెను: ఉదా. మిత్రావరుణౌ; సూర్యాచంద్రమసౌ, మొద.

ద్వివచన చిహ్నమగు 'ఔ' = 'ఆ-ఉ' లోని 'ఉ' వర్ణము ఇండో-జెర్మానిక్ భాషావస్థయందలి దనియు, అది స్వతంత్రప్రత్యయమనియు, దాని యర్థము 'రెండు' అయియుండునని యు ప్రసిద్ధ ఇండో-జెర్మానిక్ పండితుఁడగు బ్రుగ్మన్ చెప్పుచున్నాఁడు. (చూ. బ్రుగ్మన్: ఇండో-జెర్మానిక్ భాషాచరిత్రము సం. III. § 284, 289.) 'మిత్రా-వరుణౌ' అనునది 'మిత్రా-వరుణో' అను దానినుండియే కలిగియుండవచ్చును. 'మిత్రశ్చ, వరుణశ్చ' అనునప్పటి 'చ' అను సముచ్చయ చిహ్నమువంటిదే 'ఔ' కూడనై యుండవచ్చును. నేటి యిండో- ఆర్యభాషలలో ఈ 'ఔ' కు సరిపోవు సముచ్చయ చిహ్నములు గలవు: హిందీ: అఉ; ఒఱియా: ఆఉ, ఓ; బంగాళీ: ఓ; సింధీ: ఝ. ఈ రూపములు సంస్కృతమందలి అపి, అపి చ, అనువానినుండి ప్రాకృతము 'అవి' ద్వారా వచ్చియుండునని హోయర్నెల్ పండితుని యభిప్రాయము. ఈ 'ఉ' అను నదియే అనునాసికత్వమును బొంది ఉఁ, ఉమ్‌లుగా మాఱి యుండవచ్చు ననియు, ఆ 'ఉమ్' ద్రావిడభాషలయందు సముచ్చయ చిహ్నమైన దనియు, ఈ సముచ్చయ చిహ్నమునుండియే బహువచన ప్రత్యయమగు 'మ-' కార ము పుట్టియుండునని యు స్వామినాథ అయ్యరుగారు రభిప్రాయపడినారు.

యుష్మదస్మ దుభయార్థక సర్వనామము.

తెనుఁగులోని 'మేము' 'మనము' అను రూపములకు సరిపోవు రూపము లాయా ద్రావిడభాషలలోనున్న వీక్రింద చూపఁబడినవి.

"మేము" ప్రథమేతర వి.	ప్రా.
తెనుఁగు: ఏము, నేము, మేము, నూ	
తమిళము: యామ్, నాఙ్గళ్ ఎమ్,	ఎఙ్గళ్.
మళయాళము: ఞఙ్గళ్, ఎఙ్గళ్,	ఎఙ్గళ్, ఎఙ్గళ్.

"మనము" ప్రథమేతర వి.	ప్రా.
మనము, మన, మనల.	
నామ్, నాంబళ్, నమ్, నంబళ్.	
నామ్, నోమ్, నమ్మళ్, నుమ్మళ్	} నమ్.

తుళు:	యెంకుళు, ఎంకుళు	యెంకుళె	నమ	నమ్,నమ.
కుఇ:	ఆము	మా	ఆజు	అమ్మా
కురుఖు:	ఏమ్	ఎమ్	నామ్	నమ్
మల్తో:	ఏమ్	ఎమ్	నామ్	నమ్

ఈ క్రింది ద్రావిడభాషలలో యుష్మదస్మదుభయార్థక సర్వనామములు లేవు.

"మేము"

కన్నడము:	ఆమ్, ఆవు, నావు	ఎమ్, నమ్	...	...
గోండీ:	అమ్మాట్,మమ్మాట్	మా.	...	...

పై పట్టికలనుబట్టి తేలువిషయములు: (1) గళ్,కళ్,కుళ్, అంతమందు గల రూపము లుభయార్థకములుకావు (2) తెనుఁగున 'నేము', కన్నడమున 'నావు' అనునవి తప్ప న-కారాది రూపము లన్నియు నుభయార్థకములు. (3) కుఇ భాషలోని 'అజు' అనునదియు, తెనుఁగున 'మన, మనల', అనున వియుఁ దప్పఁ దక్కిన యుభయార్థక రూపము లన్నియు 'న'-కారముతో నారంభ మగుచున్నవి. వీనిలో తెనుఁగునందలి 'మన' అను రూపము 'నమ'=నమ్మ, అను కన్నడరూపములోని యక్షరములు స్థానములను మార్చుకొనుట వలన నేర్పడిన ననుకొన్నచో, నదియుఁ దొలుత న-కారాదియే యని చెప్పవల యును. ఈ విషయముల నన్నిటి నాలోచించినచో 'నమ్, నామ్' అను రూప ములే యుభయార్థక సర్వనామములుగ నున్నవని చెప్పవచ్చును. కాని, యీ యుభయార్థక సర్వనామములు తొలుతనుండియు ద్రావిడభాషలయం దుండి నవి కావనియుఁ దరువాతికాలమున నేర్పడినవనియు స్టైక్‌కోనో పండితుఁడు చెప్పుచున్నాఁడు. ఇది సత్యము కావచ్చును. కొన్ని ద్రావిడభాషలలో నీ రూప ములు లేకుండుటకుఁ గారణ మదియే యై యుండవచ్చును.

మఱియొక విశేషము. ద్రావిడభాషలలో యుష్మదస్మ దర్థకసర్వనామ ములందు య-కారాది రూపము లతిప్రాచీనములు. మళయాళమునందలి ఇ-కారాది రూపములు వానినుండియే పుట్టినవి. ఆ, ఏ, ఈ, లను నచ్చులతో నారంభించు రూపములు తొలుత య-కారాదులై యుండి పిమ్మట అ-కారాదు లయ్యె ననుటకంటెఁ దొలుత అ-కారాదులై యుండి తరువాత య-కారాదు లయ్యె ననుట యుక్తము. నకారాదు లర్వాచీనములు. ఏను, ఏము, ఈవు, ఈరు, ఈరలు, అనునవి నేను, మేము, నీవు, మీరు, మీరలు అను రూపముల కంటెఁ బ్రాచీనములు. ఇట్లే తక్కిన ద్రావిడభాషలయందును.

అయిన న-కారాదులగు నుభయార్థముగల యుష్మదస్మదర్థక సర్వ నామము లెట్లాయా భాషలయందు చేరినవి? సంస్కృతమునం దస్మచ్ఛబ్దము నకు ప్రథమా ద్వివచనమున 'ఆవామ్, నౌ' అను రెండు రూపము లున్నవి.

ఈ రెండిటిలో 'నౌ' అనునది యుష్మదస్మదుభయార్థకముగ వేదమునందు సాధారణముగఁ గాన్పించుచున్నది. చూడుఁడు—

i సహ నౌ యశః సహ నౌ బ్రహ్మవర్చసమ్ (తై. ఆర. 5. 3).

కలసి మనమిద్దఱమును యశస్సు, కలసి మననిద్దఱమును బ్రహ్మవర్చస్సును (పొందుదుము గాక !).

ii. సహ నావ్ అవతు సహ నౌ భునక్తు

కలసి మనలనిద్దఱను (ఈశ్వరుఁడు) రక్షించునుగాక, కలసి మనలనిద్దఱను (ఈశ్వరుఁడు) (వరముల) ననుభవింపఁ జేయునుగాక !

తేజస్వి నావ్ - అధీతమ్- అస్తు

తేజస్వి మనయిద్దఱకు చదివినది అగుఁగాక !

iii. సం నౌ మనాసి ఆకరమ్ (ఏకాగ్నికాండ. 1. 3.)

మన యిద్దఱ మనస్సులను కలిపెదను.

iv. సం ఉ దేష్ట్రీ దిదేష్టు నౌ (ఏకాగ్నికాండ. 1. 11.)

ఉపదేష్ట్రి మనయిద్దఱకు నుపదేశించునుగాక !

v. సమ్- అజ్ఞన్తు విశ్వేదేవా హృదయాని నౌ (ఏకాగ్నికాండ).

విశ్వేదేవతలు మన యిద్దఱ హృదయములను పరస్పరస్నేహయుక్తములుగఁ జేయుదురుగాక !

vi. తాని భద్రాణి బీజానివృషభా జనయన్తునౌ (ఏకాగ్నికాండ. 1.14.)

వీర్యవంతులగు దేవతలు మనయిద్దఱ బీజములును ఫలవంతములగునట్లు చేయుదురుగాక !

vii. అహమ్ నావ్ - ఉభయోస్ - నుష్మా రోహ్యామి (తైత్తిరీయ సంహిత 1. 7. 9. 1.) నేను మనయిద్దఱకు స్వర్గము లేవఁ జేసెదను.

ఇట్టి యుదాహరణముల నింక ననేకముల నీయవచ్చును. ఋగ్వేదమున 'నౌ' అను ద్వివచన మాఱుసార్లు కనబడుచున్నది. అది యన్నిచోట్ల నుభయార్థబోధకముగనే యున్నది.

'నౌ' అనున దుభయార్థకముగ వేదకాలపు న్యనహారభాషయందు ప్రసిద్ధముగ నుండి యుండనలెను. ఔత్వము దీర్ఘము గావున 'నౌ' = 'నాఉ'గా నుండి; 'నావ్' గా మారియుండును. ద్రావిడభాషలయం దది పరంపరా న్యాయమున సంక్రమించి 'నామ్'గా పరిణమించిన దని చెప్పవచ్చును.

వేదసంహితలయం దస్మదర్థక సర్వనామ ప్రథమా ద్వివచనమున 'ఆవామ్' అనురూపము లేదు, 'వామ్' అని మాత్రమున్నది. శతపథ తైత్తిరీయ బ్రాహ్మణములందు 'ఆవామ్' అనురూపము కానవచ్చుచున్నది. ద్వితీయా

ద్వివచనమున 'ఆవామ్' అనురూపము సంహితలయందేకాక బ్రాహ్మణము లందును లేదు. 'నౌ' అనునదిమాత్రము గలదు. చతుర్థీ, షష్ఠీ ద్వివచనము లందు సంహితలలో ఈ 'నౌ' అనురూపమే యున్నదిగాని, 'ఆవాభ్యామ్,' 'ఆవయోః' అనురూపములు లేవు. ఐతరేయ బ్రాహ్మణమున 'ఆవాభ్యామ్' అనురూపమును, శతపథ బ్రాహ్మణమున 'ఆవయోః' అను రూపమును దొలుతఁ గానవచ్చుచున్నవి.

వేదములందు యుష్మదర్థక ద్వితీయా, చతుర్థీ, షష్ఠీ, ద్వివచనములందు అస్మదర్థక ప్రథమా ద్వినచనరూపమగు 'వామ్' అనునదియే యున్నది. ఇట్లు యుష్మదస్మదర్థక సర్వనామములు ద్వివచనమున నేకరూపముఁ దాల్చి యుండుటచే నది యుభయార్థబోధకముగ వైదిక వ్యవహారభాషలయందును, అందుండి పరిణామమునొందిన ప్రాకృతములందును నేర్పడియుండును.

ఆత్మార్థక సర్వనామము.

అన్నిద్రావిడ భాషలయందును 'తాన్' ఏకవచనమునందును 'తామ్' బహువచనమునందును నాత్మార్థక సర్వనామములుగా నున్నవి. ఈ సర్వ నామము నుపయోగము వివిధముగను విచిత్రముగ నుండును. తమిళమునం దలి యీ ప్రయోగములను గమనింప నగును.

(అ) i. వళ్లి తన్ మగనుడన్ వన్దాయ్ = వళ్లి తన కొడుకుతో వచ్చెను.

ii. అవన్ తన్ మగనుడన్ వన్దాన్ = అతఁడు తనకొడుకుతో వచ్చెను.

iii. నీ ఉన్ మగనుడన్ వన్దాయ్ = నీవు నీకొడుకుతో వచ్చితివి.

iv. నాన్ ఎన్ మగనుడన్ వన్దేన్ = నేను నాకొడుకుతో వచ్చితిని.

(iii), (iv), లలో 'ఉన్,' 'ఎన్'లకు మాఱుగ 'తన్' అని వాడరాదు.

(ఆ) i. నాళైక్కు తాఙ్గళే వరుగిఱదాగచ్-చొన్నార్ = తాము (వారు) ఱేపు వత్తుమన్నారు.

ii. నాళైక్కు నీ వరుగిఱదాగచ్-చొన్నాయ్ = నీవు ఱేపు వత్తు నన్నావు.

iii. నాళైక్కు నాన్ వరుగిఱదాగచ్-చొన్నేన్ = నేను ఱేపు వత్తు నంటిని. (ii), (iii) లలో 'నీ,' 'నాన్' లకు మాఱుగ 'తాన్' అనివాడఁగూడదు. (i) లో నాత్మార్థమభిహితము కాలేదు.

iv. నాళైక్కు తానే వరుగిఱదాగచ్-చొన్నాన్ = ఱేపు తానే వత్తు నన్నాఁడు.

v. నాళైక్కు నీయే వరుగిఱాయా? = ఱేపు నీవే వత్తువా?

vi. నాళైక్కు నానే వరుగిఱేన్ = ఱేపు నేనే వత్తును.

పై మూఁడు వాక్యములందును నాత్మార్థమున్నది గాని, యీ యర్థము 'ఏ'అను ప్రత్యయమువలనఁ గలుగుచున్నది. యుష్మదస్మదర్థక సర్వనామములకు మాఱుగ 'తాన్' అని వాడఁగూడదు.

(ఇ) i. అవన్ తనై్న వెఱుత్తుకొ్కండ్డాన్ = అతఁడు తన్ను ద్వేషించుకొనెను.

ii. నీ ఉనై్నయే వెఱుత్తుకొ్కళ్లవేండ్డుమ్ = నీవు నిన్నే ద్వేషించుకొనవలెను.

iii. నాన్ ఎనై్న వెఱుత్తుకొ్కండ్డేన్ = నేను నన్ను ద్వేషించుకొంటిని.

పై వానిలో నాత్మార్థము 'ఏ' అను ప్రత్యయమువలనను, 'కొళ్' అను ధాతువువలనను ద్యోతక మగుచున్నది.

(ఈ) పైని (అ), (ఆ), (ఇ) ల లోని యుదాహరణములందు 'తాన్' అను దానికి బహువచనమును గల్పింపవచ్చును. ఈ క్రిందివానిలో 'తాన్' అను నది కర్తృపదవచనమును బట్టి మాఱదు. దాని నన్నిపురుషములందును వాడవచ్చును.

i. అవ్వళవు తాన్ = అంత తాను = అంతే, ఎక్కువలేదు.

ii. పత్తుపేర్ తాన్ = పదిమందితాను = పదిమందిమాత్రమే.

iii. అదై అవర్కళ్ తాన్ శెయ్యవేండ్డుమ్ = దానిని వారేతాను చేయవలెను.

iv. ఆదై నాఙ్గళ్ తాన్ శెయ్యవేండ్డుమ్ = దానిని మేమే తాను చేయవలెను.

(ఉ) ఈ క్రింది సమాసములలో 'తన్ (తర్)' అనునది స్పష్టముగ నాత్మార్థమును గలిగియున్నది.

i. తఱ్కొలై = ఆత్మహత్య ii. తఱ్పుగట్చ్చి = ఆత్మస్తుతి.

iii. తన్నరసునాడు = స్వపరిపాలనముగల దేశము; iv. తఱ్కాత్తల్ = ఆత్మరక్ష.

(ఊ) ఈ క్రిందివానిలో 'తాన్' అను పదమున కాత్మార్థము గలదు. దానిని మూఁడు పురుషములందును వాడనగును:—

i. అవన్ తానాగ వన్దానా? = అతఁడు తానై వచ్చెనా?

ii. నీ తానాగ వన్దాయా? = నీవు తానై వచ్చితివా?

iii. నాన్ తానాగ వరవిల్లై = నేను తానై రాలేదు.

పై యుదాహరణములలో 'తాన్' కు పూర్వమున విశేష్యముగాని సర్వనామమును గాని ప్రయోగింపకయే దానిని వాడవచ్చును:—

తానాగ వరుదల్; తానే వరుదల్ = తానే వచ్చుట.

తన్నై మఱత్తల్ = తన్నే మఱచుట; తన్నై అఱిదల్ = తన్నే తెలిసి కొనుట.

(ఱు) ఈ క్రింది యుదాహరణములలో ప్రథమేతరవిభక్తి ప్రతిపదికమగు 'తన్' అనునది మూడు పురుషములందలి సర్వనామముల ప్రథమేతరవిభక్తి ప్రతిపదికములతోడను వాడఁబడినది. అట్లే దానిని విశేష్యములతోడను జేర్పవచ్చును. ఇట్లు 'తన్' తోఁ జేరిన రూపములే యీయా సర్వనామము లయు విశేష్యములయుఁ బ్రథమేతరవిభక్తి ప్రతిపదికము లగును. వానిపై విభక్తి ప్రత్యయములను జేర్పవచ్చును.

i. ఎన్ తన్ మగనే ! = నా తన కొడుకా ! = నాకొడుకా !

ii. ఉన్ తన్నై మఱవేన్ = నీ తన్ను మఱువను = నిన్ను మఱువను.

iii. అవన్ తనక్కు = వాని తనకు = వానికి.

iv. మరమ్ తన్నై వెట్టు = చెట్టును తన్ను కొట్టుము = చెట్టు కొట్టుము.

(ళ) కాల్డువెల్లుగారు 'తమ్' పూర్వపదముగాఁగల బంధుత్వ బోధకము లగు కొన్ని సమాసములవలెఁ గానంబడు పదముల నుదాహరించి, వానిలోని 'తమ్' అనునది గౌరవార్థ సూచకమని వ్రాసియున్నారు. (1) తమ్బిరాన్ = ప్రభువు (2) తమప్పన్ = తండ్రి; (3) తన్దై = తండ్రి; (4) తమైయన్ = అన్న; (5) తమక్కై = అక్క; (6) తమ్బి = తమ్ముఁడు; (7) తఙ్గై = చెల్లెలు- ఈ సమస్త పదములుగఁ గానంబడునవి వానిలోని రెండవపదముల యర్థమునే కలిగి యున్నవి.

(ఎ) తాన్, తామ్, లు మధ్యమపురుష సర్వనామములకు మాఱుగ గౌరవార్థమున నన్నిద్రావిడ భాషలయందును వాడఁబడుచున్నవి.

తమి: తాఙ్గళ్; మళ. సింహ: తాన్; బహువచనము: తాఙ్గళ్, తఙ్గళ్; కన్న, తావు; తెనుఁగు: తమరు, తాము.

వైదానిని బట్టిచూడ 'తాన్' అనునది తొలుతఁ బ్రథమపురుష సర్వనామముగానుండి, వాడుకవలనఁ గొన్నియెడల నాత్మార్థమును బొందుట చేత, ప్రథమపురుష సర్వనామములు ప్రత్యేకముగనుండుటచే దీనికాత్మార్థము స్థిరపడెననియు, కొన్నియెడల నీ సర్వనామమున కాత్మార్థము లేకున్నను వైయాకరణులు దాని నాత్మార్థక సర్వనామముగనే పేర్కొనుచున్నారనియును జెప్పవలసియున్నది.

ఇండో - ఆర్యభాషలలో ఆత్మార్థక సర్వనామములు

వేదములో 'స్వ' అను విశేషణమును, సాధారణముగఁ బ్రథమావిభక్తిలోనే వాడఁబడుచుండు 'స్వయమ్' అనునవియు నాత్మార్థమును దెలియఁ

జేయును. ప్రథమా విభక్తియందుగాక యితరస్థలములలో 'తను' అను పదముమూలమున నాత్మార్థము తెలుపఁబడును. ఉదాహరణములు—

i. స్వయం గాతుం తన్వ ఇచ్ఛమానమ్ (ఋగ్వేదము IV. 18. 10.)

ii. యజస్వ తన్వమ్. (ఋ. X. 7. 6.)

iii. మా హాస్మహి ప్రజయా మా తనూభిః (ఋ. IX. 128. 5.)

iv. అగ్నే యజస్వ తన్వం తవ స్వామ్ (ఋ. VI. 11. 2.)

ఋగ్వేదమున 'ఆత్మన్' శబ్దము స్వయమర్థమున క్వాచిత్కముగ వాడఁబడినది.

ఉదా: 'బలం దధాన ఆత్మని' (ఋ. IX. 113); 'యత్ క్షుం సర్వస్మాద్ ఆత్మనః ... విన్మహామి' (X. 163.) 'ఆత్మానమ్' అను ద్వితీయారూపము స్వయమర్థమున ఋగ్వేదమునఁ బ్రయోగింపఁబడకున్నను దరువాతి సంహితలందున్నది.

'ఆత్మన్' శబ్దమునకు మూఁఱుగ 'తన్' అను రూపము ఋగ్వేదమునఁ గానవచ్చుచున్నది.

'త్మానమ్, తన్వా, తన్వే, తన్వి, తన్వ్' అను విభక్తిరూపములు వాడఁబడినవి.

ఋగ్వేదమున నిట్లు స్వయమర్థమునఁ దలచూపుచుండిన 'ఆత్మన్' శబ్దము తరువాతిభాషావస్థలో సాధారణముగ వాడుకలోనికి వచ్చినది. సంస్కృతమున నిది మూఁడు పురుషములందును వాడఁబడుచుండెను: 'తను' అను రూపమంతరించెను. 'తన్' అను రూపమును బ్రచారమున నుండెను. ఉదా. ఆత్మభగినీ, ఆత్మహత్యా, ఆత్మనుతిః, ఆత్మగృహమ్; * తన్ - నుతా, * తన్-పితా, * తన్ - భర్తా, మొద.

పాలిభాషలో 'ఆత్మన్,' 'తన్' శబ్దముల వికృతులగు 'అత్త, అతుమ, తుమ' అనునవి స్వయమర్థమున నున్నని. సమాసమునందివి 'అత్త, అతుమ, తుమ' అని యున్నవి. అశోకుని శాసనములలో 'అత్తపాషండ' = తన మతము అనురూపమున్నది. నేటి గౌడభాష లన్నిటిలోను 'ఆత్మన్' శబ్దభవమగు 'ఆప్' అను రూపము స్వయమర్థములోను మధ్యమపురుష సర్వనామమునకు మూఁఱుగ గౌరవార్థమందును వాడుకలో నున్నది.

కాల్డువెల్లుపండితుఁడును ఆత్మార్థక సర్వనామము విషయమునఁ ద్రావిడ భాషలకును ఇండో-యూరోపియను భాషలకును గల సంబంధము నొప్పుకొనుచు నీక్రింది సదృశరూపముల నిచ్చియున్నాఁడు:-డోరికు, 'తేనేన్;' ఇయోలియన్, 'కేనోస్', గీకు, 'ఎ-కెయోస్,' ప్రాచీనపెర్షియను, 'తక్న = తనయే'

'తనము' అను ప్రత్యయమునకును సంస్కృతములోని 'త త్త్వమ్' నకును గల సంబంధమును గూడ నాతఁడు నిరూపించెను. కాని, 'తనము' వేదభాషలోని 'త్వనమ్' నుండి ప్రాకృతరూపమగు 'త్తణమ్' ద్వారా ద్రావిడభాషలలోఁ జేరినదని మఱియొకచోట నిరూపించియున్నాము.

కాల్డువెల్లు చెప్పిన 'తంబిరాన్, తమప్పన్, తమక్కన్' మొదలగు వానిలో నాదియందున్న 'తమ్, తన్, త, మొదలగునవి గౌరవార్థకములు గావనియు, నవి 'ఆత్మన్' శబ్దభవములనియుఁ జెప్పవలెను. ఇవి 'ఆత్మన్' శబ్దరూపాంతరమగు 'త్మన్' కు పాలిభాషారూపమగు 'తుమ' ద్వారా కలిగినవి. 'తంబి, తంగై' అను తమిఱిరూపములందు గౌరవార్థము పొసగదు.

సంస్కృత సర్వనామములు : తెనుఁగునఁజేరినవి.

సంస్కృతమున 'సర్వ' శబ్ద మాదియందు గల గణమునఁ జేరిన పదములకు సర్వనామములని పేరు. తెనుఁగున సంస్కృత సర్వనామములు కొన్ని మాత్రమే ప్రచారములోనికి వచ్చినవి. వానికైనను గొన్ని తత్సమ రూపములు మాత్రమే కొన్ని యర్థములందు కలిగినవి.

సర్వ—దీనినుండి యమహద్వాచకమగు 'సర్వము' మాత్రము కలిగినది; దీనికి సంస్కృతమున 'సర్వే' అను బహువచన రూపమున్నట్లు 'సర్వములు' అను రూపము తెనుఁగున లేదు. సర్వ అను స్త్రీలింగ మహతీవాచక రూపముగాని, 'సర్వుఁడు' అను మహద్వాచక రూపముగాని కలుగలేదు. 'సర్వులు' అను మహన్మహతీ సామాన్యబహువచన రూపము వ్యవహారమున నున్నది.

విశ్వ—దీనినుండి 'విశ్వము' అను రూపము కలిగినదికాని, యది 'ప్రపంచము, లోకము,' మొదలగు నర్థములందే వాడఁబడుచున్నది. దానికి 'సమస్తము' అను నర్థమున వ్యస్తప్రయోగము లేదు. 'విశ్వ' అను స్త్రీలింగ మహతీరూపము లేదు. 'విశ్వుఁడు' అను మహదూర్ధ్వపము గలదు గాని, అది 'ఒక గణదేవత' అను నర్థమున సంజ్ఞావాచకపదముగ మాత్రమున్నది.

ఉభయ—దీనినుండి 'ఉభయము' అను రూపము గలిగినది. 'ఉభయములు' అను బహువచనరూపముగాని, 'ఉభయ' అను మహతీరూపముగాని

లేవు. 'ఉభయులు' అను మహన్మహతీ సామాన్య బహువచనరూపము వ్యవహారమునఁ గలదు. గ్రంథములందును నున్నదేమో నాకు కనఁబడలేదు.

అన్య—అన్యము, అన్యములు, అను రెండురూపములును గలవు; 'అన్య' అను స్త్రీలింగరూపమునకు 'పరకీయ, ఇతరుని భార్య' అను నర్థము మాత్రము గలదు. (శ. ర. లో లేదు.) 'అన్యుఁడు, అన్యులు' అను రెండు రూపములును గలవు. (శ. ర. లో లేవు.)

అన్యతర—అన్యతరము; అన్యతరుఁడు (శ. ర. లో లేదు) అను రూపములు గ్రంథములందు గలవు. 'అన్యతర' అను రూపమున్నదేమో తెలియదు.

ఇతర—ఇతరము (శ. ర. లో లేదు), ఇతరుఁడు, అను రూపములు గలవు; 'ఇతరులు' అనునది మహన్మహతీ సాధారణము. ఇతర, ఇతరలు, అను రూపములు నాకుఁ గానరాలేదు.

సమ—సమము, సముఁడు (రెండును శ. ర. లో లేవు); 'సమ' అను రూపము 'సంవత్సర'మను నర్థమున మాత్రము తెనుఁగున వ్యస్తముగ గ్రంథములందు ప్రయుక్తమయినది.

పూర్వ—పూర్వము, పూర్వుఁడు, అను తత్సమరూపములు గలవు. 'పూర్వ' అను స్త్రీసమ రూపము లేదు. శ. ర. లో పూర్వ = తూర్పు, తొలి దిక్కు అను నర్థ మీఁబడినది. వ్యస్తముగా నా పదమునకుఁ బ్రయోగము గానరాలేదు. 'అది దీనికంటె పూర్వము; వాఁడు నాకంటె పూర్వుఁడు; ఆమె నాకంటె పూర్వ (?), పూర్వురాలు (?).'

పర—పరము, పరుఁడు, అను రూపములు గలవు; 'పర' అను స్త్రీసమ రూపమునకు వ్యస్తప్రయోగము లేదు. కాని, అతనికి తన; పర, అనే భేదము లేదు' అను వ్యవహారము గలదు. ఇందు 'తన, పర' అనునవి విశేష్యములా, విశేషణములా ?

దక్షిణ, ఉత్తర—ఇవి దిగర్థకములుగ 'దక్షిణము, ఉత్తరము' అను రూపముల నున్నవి. వీనికి 'కుడి, మీఁదు' అను నర్థములందు వ్యస్తప్రయోగము లేదు.

అపర—'అపరము' అను రూపము వ్యవహారమున నున్నది గాని, దానికి 'ప్రేతసంస్కారాద్యంత్యసంస్కారము, అను నర్థము గలిగినది.

అవర—'అవరము, అవర, అవరుఁడు' అనువానికి గ్రంథములందు మాత్రము ప్రయోగములు గలవు.

స్వమ్—దీనికి 'స్వము=తాను' అను నర్థము శ. ర. లో నున్నదిగాని, వ్యక్తముగ ప్రయోగములు కానరావు. 'స్వమ్న'నకుఁ దద్భవరూపమగు 'సొమ్న' అనురూపము 'ధనము' అను నర్థమున నున్నది.

అంతర—'అంతరము' అను తత్సమరూపము మాత్రము గలదు.

ఏక—'ఏకము' అను తత్సమ రూపము గలదు; 'ఏక' అను స్త్రీలింగ స్త్రీ సమరూపముగాని, 'ఏకుఁడు' అను మహదూహ్యపము గాని, తెనుఁగునఁ గానరాలేదు. 'అనేక' శబ్ద మమహద్వాచక మగునప్పుడు 'అనేకము' అను రూపము నొందును. దీనికి 'అనేకములు' అను బహువచనరూపమును గలదు. 'అనేకులు' మహన్మహతీరూపము. గుణవాచకపదము నేకవచనముతోఁ గూడ 'అనేకము' అని వాడవచ్చును; ఈతని పౌరుష మనేకము (భార. ఆర. VI. 210); అనేకభంగులన్ (భార. అశ్వ. III. 206); అనేకభంగిన్ (భార. విరా. III. 164).

ద్వి—దీనినుండి పుట్టిన ద్వయము, ద్వికము, అను రూపములు మాత్రము తెనుఁగున నున్నవి.

సంస్కృత సర్వనామములగు ఉభ, డతర, డతమ, త్వత్, త్వ, నేమ, సిమ, అధర, స్వమ్, త్యద్, తద్, యద్, ఏతద్, ఇదమ్, అదస్, యుష్మద్, అస్మద్, భవత్, కిమ్, అనునవి తెనుఁగునఁ దత్సమరూపములను బొందలేదు. వీనిలో డతర, డతమ, నేమ, సిమ, అనువానికి సంస్కృతమందే ప్రచారము విరళము. సంస్కృతమునుండి తెనుఁగునఁ దత్సమములయిన సర్వనామ పదము లన్నియుఁ దక్కిన శబ్దములవలెనే యాయా విభక్తి ప్రత్యయములను బొందును. సంస్కృత సంఖ్యావాచక పదములలో ఏక, ద్వి, అనునవి మాత్రము సర్వాదులలోఁ జేర్పఁబడినవి. తక్కిన సంఖ్యావాచక పదము లేల చేరలేదో తెలియదు. 'ద్వి' నుండి పుట్టిన 'ద్వయము, ద్వికము'లు తెనుఁగునఁ జేరినట్లే, 'త్రి' నుండి పుట్టిన 'త్రయము, త్రికము, లు గూడ చేరినది. చతుర్, పంచ, షష్, సప్త, అష్ట, నవ, దశ, లనుండి 'క'వర్ణకముతోఁ గూడిన తత్సమరూప ములు గలవుగాని చతుష్కము, పంచకము, షష్కము, సప్తకము, అష్టకము, నవకము, దశకము, అనువానికి సమాసములందే ప్రయోగము గలదు; వానికి సంఖ్యార్థమున వ్యస్త ప్రయోగము లేదు. ఇట్లే, యే సంస్కృత సంఖ్యావాచక

పదముఖీఁద నైనను కవర్ణకమును జేర్చి తత్సమముల నేర్పఱుపవచ్చును, అట్టివాని కన్నిటికిని గ్రంథములందు ప్రయోగములు దొరకవు. ఇట్లున్నను నాయా సంఖ్యావాచక పదముల పూరణార్థక రూపములను మాత్రము తెనుఁగునఁ దత్సమములఁ జేసికొనవచ్చును: ప్రథమము, ప్రథమ, ప్రథముఁడు, ద్వితీయను, ద్వితీయ, ద్వితీయుఁడు; మొద. వింశతి, చతుర్వింశతి, షష్టి, సప్తతి, అసీతి, నవతి, శతము, శతకము, సహస్రము, లక్ష, కోటి, అనునవి తెనుఁగునఁ దత్సమములయి వ్యస్తప్రయోగము గలవగుచున్నవి. త్రింశత్తు, పంచాశత్తు, అను రూపములు తెనుఁగునఁ బ్రయోగములందు గానరావు. సమాసములందు పూర్వావయవములుగనో యుత్తరావయవములుగనో యన్ని సంస్కృత సంఖ్యావాచక పదములను వాడుకొనవచ్చును.

ప్రాకృత సర్వనామములు.

అస్మచ్ఛబ్దమునుండి పుట్టిన 'అహఅం, అమ్హె, మహ' మొదలయిన విభక్తిప్రత్యయములు గల రూపములనుండి 'ఏను, నేను, ఏము, మేము, మన, మనము, మా,' మొదలయిన తెనుఁగు సర్వనామరూపములు పుట్టియుండును. కాని, యిట్టి సర్వనామముల చరిత్రమును ప్రాకృతావస్థకంటె నింకను బూర్వకాలమునకు, అనఁగా ఇండో-ఐరేనియను భాషల కాలమునకు దీసికొని పోవలయుననియుఁ జూలవఱకు వానితో సంబంధించిన రూపములకొఱకు ప్రాచీన ఇండో - యూరోపియను భాషల నన్వేషింపవలె ననియు నింతకుముందు సూచింపఁబడినది.

ఇట్లే సంఖ్యావాచకము లగు సర్వనామముల చరిత్రముకొఱకుఁగూడ నిండో - ఐరేనియను భాషల చరిత్రము నన్వేషింపవలసియున్నది. కాని, ప్రాకృతభాషలనుండి యర్వాచీనకాలమునఁ దెనుఁగున జేరిన కొన్ని సంఖ్యావాచకపదములు గలవు. వీనిలోఁ గొన్ని నేటి వ్యవహారమునఁగూడ నున్నవి; కొన్ని గ్రంథములందు మాత్రము నిలిచినవి; వానిలోఁ గొన్ని సమస్తపదములం దవయవములై తద్భావావస్థయందు గుఱుతింప వీలులేకయున్నవి.

(1) ఒకటి: ఎక్కటి: కనలు బింకపుఁ గింకఁగలుగు వేఁడిమియెల్ల నెక్కటియై యొడలెత్తి నటఁగ (లక్ష్మీ. II.) =ఒకటిగాఁ గలిసి; ''భీముఁడానెక్కటిఁ దాఁకె దిక్కరి సహింపక సింహముఁ దాఁకునట్లులు'' (భార.ఆర. IV.)=ఒక్కఁడే, అసహాయుఁడై; ''ఎక్కటికయ్యము. ఎక్కటిపోరు, మొద. — ఎక్కటీఁడు = అసహాయుఁడు, ''ఇగురుకైబీతపు నెక్కటీలకు గుజ్జపఱపు మామిడికట్టుబడిగఁ

జేసి (చంద్ర.):— ఎగ్గతము = ఏకాంతము, ఏకాంతస్థలము, "ఎగ్గతం బునఁ దాను గారగ్గిఁ గాలెనఁట. (భార. ఆశ్ర. II.); అయ్యవ్వ యతఁ డొగ్గ తంపుఁజోట నరయది క్కెవ్వరును లేనియట్టి తెగుట నొందఁగలవాఁడుగాఁ బల్క (భార. మౌ. I.);- ఏకతము = ఒంటరి, ఏకాంతము;—ఇవి యన్నియు కేవల గ్రాంథికములు.

ఏకలీఁడు = 'ఒంటరి'అను అడవిపంది; ఈ పదము గ్రంథములందును వ్యవహారమునందునుగలదు; ఎక్కము: అంకెల స్థానము నెంచునప్పుడు'ఎక్కం, దహం' అని యనుట గలదు. 'ఎక్కము' లనఁగా గుణకారమును దెలుపు సంకె ల వరుసలు; వీని కనంతపురమున 'ఒంట్లు' అనియు నందురు. ఏకాండము=ఏక ఖండము, అతుకులులేనిది, "మలిచి యేకాండముగనొక్కమానికమున,వేడ్క నెద్దాని నిర్మించె విశ్వకర్మ, యట్టి దేవేంద్రదత్త మహోర్ఘ్రినూత్న వీటికాపేటి మామ భూవిభున కొసగె (నైష. VI.); ఏకాండపుఁ దెరచీరలు (కవిక. III.); ఏకోను = సమష్టి, అంతయును గలిసినది; ఇది కేవల వ్యావహారికరూపము. దీనిని 'ఏక+ఊను' అని విభజింపవలెను; 'ఊను' అనునది 'ఊన' శబ్దభవము; 'ఊన' అనఁగా 'ఒకటి'; ఇంగ్లీషు 'one' (వన్); 'unit' (యూనిట్), 'unite' (యునైట్), 'union' (యూనియన్), మొదలగువానితో సంబంధిం చినది. 'ఏకోను' అనఁగా 'అంతయును ఒక్కటిగా' అని యర్థము.

వంచే, వంచేము, వంచి, అను మూఁడు పదములును ద్యూతమునందు ఒకటికిఁ బర్యాయవాచకములుగ గ్రంథములందు గాన్పించుచున్నవి. ఇవి 'ఊన' శబ్దభవములై యుండును. ఉకారమునకు సంప్రసారణము గలిగినది; 'చ' వర్ణము సమూహార్థకమగు ప్రత్యయము; చూ. రెంచ = రెంటి సమూహము. సోగటాలాటయందు రెండు పాచిక లుండును. ఒక్కొకపాచికకు నాలుగు ప్ర క్కలు, ఒకొక్క పాచిక ప్రక్కలపై వరుసగ ఆఱు, నాలుగు, మూఁడు, ఒకటి, గ చుక్కలుండును. రెండు పాచికలను తాళించి వేసినయెడల 6 + 6 = 12; 6 + 4 = 10; 6 + 3 = 9; 4 + 4 = 8; 6 + 1 = 7; 4 + 3 = 7; 3 + 3 = 6; 4 + 1 = 5; 3 + 1 = 4; 1 + 1 = 2; అను తొమ్మిది విధములైన పందె ములు పడును. ఒకటి, మూఁడు, పదకొండు, పడవు. 'ఒకటి' అను నర్థముగల ప్రాకృత రూపమగు 'వంచ'ను తీ, చౌ, మొదలగువానితోఁ గలిపిన వాని కొకటి చేర్చవలెనని యర్థమగును; తీ= 3 + వంచ = 1 = 4; చౌ=4 + వంచ= 1 = 5; మొద. ఈ పందెముల వివర మీ క్రింది పద్యమున నున్నట్లు, శ. ర. కారుఁ డుదాహరించి యున్నాఁడు. అత్తీవం, చిత్తిగ, దుగ, సత్తా, దచ్చాక, వంచ, చౌవం-, చీరై, దిత్తిగ యద్దుగ, బద్రలు, చిత్తం

బునఁ దలఁచినట్లు చేతికిఁ దెచ్చుకొ" (ఉ. హరి. III.); ఇందు, తీవంచ = 3 + 1 = 4; ఇత్తిగ = 3 + 3 = 6; దుగ = 1 + 1 = 2; సత్తా = 6 + 1; 4 + 3; దచ్చొక = 4 + 4 = 8; చొవంచ = 4 + 1 = 5; ఇంతవఱకును సరిపోయినది గాని, వంచ = 1; తిగ = 3; అను పండెములు పడుటకు వీలులేదు; 'అద్దుగ' యనఁగా నేయో యర్థము తెలియదు. అ + దుగ అని పదచ్ఛేదము చేసిన యెడల 'దుగ' కుఁ బునరుక్తి గలుగును. పై పద్యము సరియైన పాఠము కాదేమో. 'అద్దుగ' కు మాఱుగ 'ఇత్తిగ' అనియు 'వంచ చొవంచ'యనుటకు 'వంచ తీవంచ' యనియు నుండవలయునేమో. అట్లయినచో తీవంచ = 3 + 1; ఇత్తిగ = 3 + 3; దుగ = 1 + 1; సత్తా = 6 + 1; 4 + 3; దచ్చొక = 4 + 4; వంచ తీవంచ = 1 + 4; ఈరైదు = 6 + 4; తిగయిత్తిగ = 3 + 6 = 9; బద్ర = 6 + 6 = 12; అను లెక్క సరిపోవును.

'పగడ, పగడము' అను పదములు సొగటాలాటయందు సారెవానుండు నొంటి చుక్కకుఁ బేరు. ఇది దేశ్యపదమని శ. ర. కారుఁడు వ్రాసినాఁడు కాని, యవి 'ప్రవాళ' శబ్ద భవములై యుండును. మణులతో చేయఁబడినపాచికలపై నెఱ్ఱని చుక్కలుగఁ గాన్పించుటకు రాజులు ప్రవాళములను పొదిగించుట యాచారముగ నుండెను. పగడ, పగడములు, తొలుత సంఖ్యావాచక పదములు గాకున్నను సొగటాలాటయందలి పరిభాషనుబట్టి వానికి 'ఒకటి' యను నర్థము గలిగినది.

(2) రెండు: 'దుగ, దువ' అనునవి 'ద్విక' శబ్ద భవములు. ఇందలి 'దు'వర్ణమే దుప్పటి, దుగులము, దుగ్గాని, అను పదములందును గాన్పించుచున్నది. జత, జంట, జంటి, జంటీ, జట్టి, జోత, జోత (తా)ము, అను పదములకు 'యుక్త' అనునది మూలము. జమిలె, జమిలి, అమడలు, అను పదములకు 'యమళ' శబ్దము మూలము. 'దోయి'కి 'ద్వయీ' ప్రకృతి; దొందము, దొందు'లకు, ద్వంద్వ శబ్దము ప్రకృతి. 'ద్వి' శబ్దము 'బే' గా మాఱి బేడ = బే అణా = 2 అణాలు; బెత్త, బెత్తిలి, బేఁటు, అనునవి 'ద్విధా' శబ్ద భవములై యుండును. బేడిగ (= భాగధేయము, పన్ను) పదమునకు రెండవ భాగము, సంగోరు, అని యర్థము గావున నిందలి 'బే'కిఁ గూడ 'ద్వి' యనునది మూలమై రెండను నర్థమును గలిగించుచున్నది. బొంకిత = ద్విఃకృత = దుగ; దుబాసి = ద్విభాషి; దుశ్శాలువ, దుప్పటి, మొదలగు పదములందును 'దు = ద్వా, ద్వి' కనఁబడుచున్నది.

(3) మూఁడు: తిగ, తివ, తీ,లు 'త్రిక' శబ్ద భవములు; తికమక, తిక్కట మక్కట మొదలగు పదములలో 'త్రి' మఱుఁగుపడి యున్నది. తికమక = త్రికర్మక = ప్రా. తికమ్మక- 'ఉవిదపిండు తోడ, నవ విమానము తోడఁ, దనదు విద్యతోడఁ ధరణి డ్రెల్లి, తిరిగి లేవలేక తికమక గుడువంగ (భాగ. VI.); ఒక మొగము గాక దివిజులు తికమక గొని వైరులెల్ల దీకొని తమ్మిన్, బకపక నగ వకవక లై లుకలుకఁ బరువెత్తి రోడి లోఁగొను భీతిన్ (భాగవ. VI.)

(4) నాలుగు: ఇద్దుగ = ఇరు × దుగ = రెండు రెళ్లు; తీవంచ = తీ+వంచ మూఁడునొక్కటి; తిగ+వంచ = మూఁడునొక్కటి;-సం. చతుర్ = ప్రా. చఉ= తెనుఁగు: చవు, చౌ; దీనినుండి 'చౌకట్టులు చౌకము, చౌకళించు (-ంత), చౌకాడిగుడియ (కాలిపీఁట, - గంటి, - డోలు,-పదము,- పుటము,- సాల), మొదలగు సమస్తపదములు గలిగినవి. 'చౌదరి' = సం. చతుర్థహారిక=ప్రా. చౌత్థహారిఅ=* చౌత్థహారిఅ=*చౌద్ధారిఅ=తెనుఁగు: చౌధరి, చౌదరి;పన్నులలో నాల్గవభాగమును గొని యేలికపనుగా నొక ప్రదేశమునఁ బ్రభుత్వమును సాగించువాఁడు; చావడి = ప్రా. చతుష్పథి; చౌషష్టి = సం. చతుష్షష్టి = 64; చౌసీతి = సం. చతురశీతి = 84; మొద. చవలము, చివుక, ముచ్చివుక, ముచ్చౌక, అను నాణెముల పేళ్లలో చతుశ్శబ్దభవమగు 'చౌ' అనునది నిలిచి యున్నది. చివుక = నాల్గవభాగము, రూపాయలోఁగాని, అన్నిటి కంటె పెద్ద నాణెములోగాని నాల్గవభాగము; మూఁడుచివుకలు 'ముచ్చివుక, ముచ్చౌక' యగును. చచ్చౌకము = సం. చతుశ్చతుష్కమ్ = ప్రా. చఉచ్చఉక్కమ్;— అట్టా చెమ్మా = అట్టచెన్న, అను గవ్వలాటలో 'చెమ్మ' అనఁగా నాలుగు; ఇదియు చతుశ్శబ్దముతో సంబంధించినదే.—'పుంజి' అనఁగా నాలుగని గంజాము, విశాఖపట్టణము జిల్లాలలో నర్థమున్నది: నాలుగు పుంజీల వంకాయలు, పిడకలు, రూపాయలు, మొద. పుంజీ = సం. పుంజికా = ప్రా. పుంజిఅ; 'రాశి, పోగు' అని యర్థము. రెండు రెండుగా, నెంచినవి జతలు; నాలుగు నాలుగుగా నెంచినవి పుంజీలు; అయి దయిదుగా నెంచినవి చేతులు; పది పదిగా నెంచినవి పదులు; ఇరువదియో దిరువదియోదుగా నెంచినవి పాతికలు; ఎనుబది యెనుబదిగా నెంచినవి పణములు; నూఱు నూఱుగా నెంచినవి నూర్లు, వందలు. 'పుంజి' సమూహవాచకము; 'నాలుగు' కు రూఢిగ నిలిచినది.—ఉడ్డ =సం. ఊర్ధ్వ = ప్రా. ఉడ్డ; ఇదియు రాశివాచకమే; పుంజీవంటిది; నాలుగను నర్థమును బొందినది; ఉడ్డకేలువేలుపు = చతుర్భుజుఁడు, విష్ణువు; ఉడ్డమోమువేలుపు = చతుర్ముఖుఁడు, బ్రహ్మ; ఉడ్డపల్లంచి = నాలుగు గవ్వల

తో నాడెడు నొక బాలికాక్రీడ; 'ఉడ్డ' కు 'ఉడ్డా, అని రూపాంతరము. ఈ పదము లిప్పు డొక్కడనైన వ్యవహారమున నున్నవేమో తెలియదు.

(5) అయిదు: చొవంచ, చవ్వంచ, చొవంచి = చొ+వంచ = వంచి =నాలుగున్నొకటి,ఐదు; అంజి=గవ్వలతోనాడు నొక బాలికాక్రీడ;తమిళము, మలయాళము: అంజు, సం. పంచన్.

(6) ఆఱు: ఇత్తిగ = ఇన్+తిగ = రెండుమూళ్లు; తిగ = సం. త్రిక;-బెత్తి = ద్వి+త్రి = రెండుమూళ్లు = ఇత్తిగ.

(7) ఏడు: సత్తా, సత,=సం. సప్తన్; 'చక్కా'-ఇది 'సప్తక' శబ్దభవము కావచ్చును. ద్యూతమునందు 'ఏడు' కు 'పగడ' అనికూడ వ్యవహారముగలదు.

(8) ఎనిమిది: దచ్చొక = సం. ద్వా X చతుష్క; దచ్చి = సం. ద్వా + చతుష్కా; -అట్ట (చెమ్మ) = అష్ట-; అట్టము = సం. అష్టకము = వేదభాగము.

(9) తొమ్మిది: ముత్తిగ = మూ(డు) + తిగ = మూడు మూళ్లు.

(10) పది: దహం, దాహం = సం. దశత్; సంఖ్యాస్థానముల నెంచునప్పుడు 'ఎక్కం, దహం, (దాహం), అని యందురు; -బంతి = సం. పంక్తి.

(12) పండ్రెండు : బదగ, బార, బారా: ఈ మూడును 'ద్వాదశ' శబ్దభవములు; బారసి, బారాసి' అనునవి.'ద్వాదశీ' శబ్దభవములు;-నల్తిగ=నల్ + తిగ= నాలుగు మూళ్లు; పదింబేడు = పది + బేడు; బేడు=సం. ద్వితయ; చూ. బేడ = బేలణా; ముచ్చొకము = మూ(డు) + చొకము = మూడు నాలుగులు.

(13) పదుమూడు: తేరసి = సం. త్రయోదశికా = ప్రా. తేరసి ఆ.

(32) ముప్పదిరెండు: బత్తీసు = సం. ద్వాత్రింశత్ (పండితా. పు. 410).

(37) ముప్పదియేడు: సత్తీసు=సం. సప్తత్రింశత్ (పండితా. పు.142).

(56) ఏఁబదియాఱు: ఛప్పన్న = సం. షట్పంచాశత్; ఛప్పన్నదేశములు.

(64) అఱువదినాలుగు: చౌషష్టి = సం. చతుష్షష్టి.

(72) డెబ్బదిరెండు: బాహత్తర, (-రి) = సం. ద్విసప్తతి.

(84) ఎనుబదినాలుగు: చౌసీతి = సం. చతురశీతి.

ప్రాకృతమునుండి వచ్చిన యాయా సంఖ్యావాచకపదములకుఁ గొన్ని ప్రయోగములు.

'వనితమెచ్చవు వంచివై చిన నను చు, ననఘుఁ డచ్చవువంచి యను దాయ మాడు; నాకు నాతీ వంచనయె గెలుపంచు, నాకాంక్షఁ దీవంచ యను దాయ మాడు; ఒడలుసత్తా శివయోగులకంచుఁ దడయకయాడు సత్తా యని పడిన; వలవ ద చ్చౌకమాటలు నీకు ననుచు నలఘుఁడు దచ్చౌకమను దాయమాడు (పండితా. పురా. పు. 125); అత్తీవంచ తిగదుగయు, సత్తాదచ్చౌకవంచ చౌవంచీరైఁ దిత్తిగ యిద్దుగ బద్రలు చిత్తంబునఁ దలఁచినట్లు చేతికిఁ దెచ్చున్ (ఉ. హరి. III. 121-ఈ పాఠముకూడ తప్పే; చూ. వై ని. (1) వంచ-జత బారా పది దచ్చి యిత్తిగముగా చౌవంచ తీవంచ బొంకిత (-ద్విఃకృత = దుగ) నర్తకి (నత్తిగ?) యంచు నాడెను భయాంగీకారమేపారఁగన్ (నిరం. III. 120); ఉన్నవాఁడీతఁడే తిగకన్నులేని శంభుఁ డవుచును శంభుఁ డీ సమయ మునను (చంద్రాలో. 15); వామాఙ్గి యొకతె తీవంచ వేయుమటన్న నది శిల్పి రాక యెట్లగు నటంచు (చమత్కా. I. 43); పొడవైన మువ్వంచఁ బొలుచునట్లుగ నేనుఁగులకు గుజ్జములకుఁ గొట్టములును (భార. ఉద్యో. I. 93); కంకణంబులు మోయఁగా దుగ బెత్తి చౌవం చంచుఁ బండెముల్ వైచువారు (చమత్కా. I. 136); దచ్చౌక చౌవంచి యిత్తిగ బారా దుగ యంచుఁ జిల్కరొద లుద్దీపింపఁ దా దవ్వులన్ (కళా.III. 131);వడి దచ్చి యేనుఁ గుల్ కడభూమిఁజేరుట మాఛాక కటు నిల్వనోడికాదె (సారం. I. 37); మంపు దులకించు ముత్తిగ మానికముల మొలకనిద్దా కడాని సొమ్ములమొఱుంగులు (రసిక. III. 47); హోరాహోరిం బోరిరి బారాసి దినంబు లవనిప్రజలు దలంకన్ (అము. III. 14); చేడియకోపము పాడిదప్పె నా బారామాటకు (చమత్కా. I. 39); మొద.

ప్రాకృత సంఖ్యావాచకరూపములు కొన్ని నానామములు, కొలతలు, మొదలగువానిఁదెలియఁజేయుపదములందు కానవచ్చుచున్నవి; పావ (వు) లా= సం. పాదికా = రూపాయలో నాల్గవభాగము; చివుక, చవలము, ముచ్చివు (-చ్చౌ)క (-సం. చతుష్కక); బేడ = బే (ద్వి) అణా; అణా = ప్రా.

అద్ధా = సం. అర్ధ = సగము (ఎందులో?); దుగ్గాని, దుగులము (దు = ద్వా ద్వి); పాతిక = సం. పాదిక = నాలుగవభాగము (సాధారణముగా నూటిలో; ఇతర సంఖ్యలయందును గావచ్చును; పాతికభాగము = నాలుగవభాగము); వీసె = సం. వింశతికా = ప్రా. వీసాఇయా = ఇరువదియవ భాగము (ఎందులోని; ఒకానొకప్పుడు 20 వీసెల బరువేమో. కంట్లమా ?) వీసము = సం. వింశతికమ్ = ప్రా. వీసఇయం = దేనిలోనైనను ఇరువదియవ భాగము; మానము మానికి మఱియొక యర్థమున రూఢియైనది; ఇప్పుడు పదునాఱవ భాగము; పదలము = పది పలములు; ఏబదలము, ఏబలము, ఏబులము = ఏబది పలములు; అడ్డ = సం. అర్ధ = ప్రా. అద్ధ, అడ్డ=కుంచములో సగముభాగము (రాజమహేంద్రవర వ్యవహారము; గంజాము విశాఖపట్టణములలో కుంచమునకు నాలుగడ్డలు); సోల = సం. షోడశ = ప్రా. సోళ అ = హిం. సోళా = పదునాఱు, పదునాఱవ భాగము (ఎందులో ? కుంచములో అయిఉండును; అప్పుడు కుంచమునకు నాలుగడ్డలు, అడ్డకు నాలుగు సోలలు నగును.)

ప్రాకృతమున 'ఆ' అను నిర్దేశార్థక విశేషణము లేదు. కాని 'ఏతత్, ఇదమ్' అనువాని వికారమగు = ఈఅ = ఈ, అనునదియు, 'ఊ' = ఆ (ప్రాచీన దాక్షిణాత్యము: ఊ) అనునదియు, 'ఏఅ' = సం. ఏతద్ = దాక్షిణాత్యము: 'ఏ' అనునదియుఁ గలవు. 'ఆ' 'ఊ' లేకార్థకములు; వానిలో 'ఊ' ప్రాచీనము.

ఆధునిక దాక్షిణాత్యేతర ఆర్యభాషలలో దాక్షిణాత్య సర్వనామములను బోలు రూపము లీ క్రిందివి కాన్పించుచున్నవి:

ఏను

కిఉంథాలీ, సిమ్లాసిరాజీ : ఆఁ; హాండూకీ: హాఁఊ; శోరాఛాలి: ఆఁ ఊఁ; మండి ఆలీ: హాఁఓ హాఁఉ.

పిశాచ భాషలు : దర్ద్ : ఆ, య, మ; ఖోవార్ : అవ, కలాషా: ఆ;షీనా : మ; వైగల్ : యే; గవర్-బతీ ; ఆ — వీనితో దాక్షిణాత్యభాషలలోని 'ఆఁమ్, ఆఁక్, ఏఏ, యేను, (మా, మాము, మేము), మొదలగు రూపములను బోల్పవచ్చును. 'మేము' లోని తొలి మకారము తొలుత నేక వచనమునకే సంబంధించినదై యుండవచ్చును.— తెనుఁగు: నా, మా; ఖోహిస్తానీ : మా; ఖోవార్ : మ; పషాయీ ; మే-నా.

ఏము

కిఉంథాలీ : హమే; సిమ్లాసిరాజీ: అఁఇ, ఏఁ,ఐమూ, ఎఁఊ; శోరాఛాలి : హమే, ఆమే; మండిఆలీ-పహాడీ : హమేహ.

పిశాచ భాషలు : బాష్గలీ : ఇమా; కోహిస్థానీ : మా; వై-అల: యెమ, యుమ; గవర్ బతీ : అమా; పషాయీ : హమా; - వీనితో తెనుఁగు నందలి ఏ (యే, మే) ము, నా, మా, లను బోల్పవచ్చును;—బాష్గలీ: ఇమా; కలాషా: హోమ; కోహిస్థానీ : మో, ముక్; వై అల : యుమ; గవర్ బతి : అమోని; వీనితో ద్రావిడభాషలలోని 'నా, మా; ఉక్' మొదలగు వానిని బోల్పవచ్చును.

నీవు.

పిశాచభాషలు : కాఫిర్ (వెరోక్): ఈయూ; చూ. తెనుఁగు. ఈ వు:- కాఫిర్ (వెరోక్): ఈ, ఈ ఊరీ; చూ. తెనుఁగు: నీ;

మీరు.

పిశాచ భాషలు : కాఫిర్ (వెరోక్): మిఊ; చూ. తెనుఁగు : మీరు; కాఫిర్ (కలాషా): మీ-మి; వై అల : విమ-బ; చూ. తెనుఁగు : మీ.

వాఁడు.

పిశాచభాషలు : షినా: అనో, ఓ; కోహిస్థానీ : ఓ; చూ. ద్రావిడము: ఆక్, అవక్, మొద :— షినా : అనై ; చూ. ద్రావిడము : అవన, వాని, మొద.— పషాయీ భాషలో ప్రథమపురుష సర్వనామమునకు మూలమగు 'ఉ' మాఁదనే తక్కినవిభక్తి ప్రత్యయములు చేరును. 'ఉ' అనునది ప్రథమ పురుషమున ద్రావిడభాషలయందును గలదు.

పిశాచీభాషలలోను వాని సంపర్కముగల కొన్ని యితరభాషలలోను మాత్రము ద్రావిడభాషలలోని యుత్తమ, మధ్యమపురుష సర్వనామములకు పోలికలు కాన్పించుటను గమనింపఁదగును.

తెనుఁగున సర్వనామములు.

తెనుఁగున 'అన్ని ప్రభృతులు సర్వనామములని చిన్నయసూరి చెప్పి వానిని 'అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని, పెక్కు, పలు, ఆ, ఈ, ఏ, నీ, నా,మన, తా, సంఖ్యా వాచకములు' గ వివరించినాఁడు. ఇందు 'అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని, పెక్కు, పలు' లు గూడ నొక విధముగ సంఖ్యావాచకములే, 'పలు' సర్వనామమయినప్పుడు 'పెల్లు, ఎల్ల,లు గూడఁ గావలసియుండును.

ఈ క్రింద నాయా సర్వనామముల వివిధ విభక్తిరూపములు వివరింపఁ బడుచున్నవి. అం దసాధారణరూపము లున్నయెడలఁ బ్రయోగములు సాధ్య మయినంతవఱకుఁ జూపఁబడును:

అవ్యయానుద్వాచకములు.

1. సర్వతావదర్థకము: అన్ని: ఔపవిభక్తికము, నిత్యైకవచన రూపమును నిత్య బహువచనార్థమునుగలది: ప్ర. ఏ. అన్ని: దుఃఖావళులవన్ని తొలఁగిపోవు; ద్వి. బ. అన్నిటిని (రామతా. శత. 41); తృ. బ. అన్నిటన్, అన్నిటిచేత (చే, తోడ, తో); చ. బ. అన్నిటికై (కొఱకు); పం. బ. అన్నిటన్+అన్నిటివలన (బట్టి, కంటె) ష. బ. అన్నిటి (కి, లో, లోపల); దానము లన్నిటికిని భూదానం బెక్కుడు (భార. అను. II. 350); స. బ. అన్నిటన్ (అన్నిటియందు) ప్రయోగములు: అన్నింటిన్ (భార. భీ. I. 266; ద్రో. IV. 112); అన్నిటిన్ (భార. భీ. II. 211); అన్నింటిపనులు=అన్ని యుపకరణముల పనులు (నిర్వ. I. 63); లోకములకన్నిటికిన్ (భార. అను. V. 317); అన్నిటి యందు (ప్రభా. IV. 155).

విశేషణముగ: అన్నాళ్లు (భార. ద్రో. I. 130) మనను వచ్చినన్నిదినములు (భార. విరా. I. 206) కొన్నిదినములకున్ (నిర్వ. VII. 63); పాండురంగ మహాత్మ్యమున (IV.) 'కొన్ని'లని యున్నది. 'వాని కెక్' తలలు (శ.ర.)

2. ఇయ దర్థకము: ఇన్ని: ఔపవిభక్తికము; నిత్యైకవచనరూపమును నిత్య బహువచనార్థమును గలది: ప్ర. బ. ఇన్ని; ద్వి. బ. ఇన్నిటిని; తృ. బ. ఇన్నిటన్, ఇన్నిటిచేత (చే, తోడ, తో); చ. బ. ఇన్నిటికై (కొఱకు); పం. బ. ఇన్నిటన్ = ఇన్నిటివలన (బట్టి, కంటె); ష. బ. ఇన్నిటి(-కి,లో,లోపల); స. బ. ఇన్నిటన్, ఇన్నిటియందు, విశేషణముగ: ఇన్నాళ్లు (భార. కర్ణ. I.53; శాం. III. 66; భీ. I. 64; హరి. పూ. III. 187); ఇన్నేల = ఇన్ని+ఏల (భాగ. X. II. 730).

3. కియ ద్యావ దర్థకము: ఎన్ని: ఔపవిభక్తికము; నిత్యైకవచనరూపమును నిత్య బహువచనార్థమును గలది. ప్ర. బ. ఎన్ని; ఎన్నాళ్లు (భార. ఆశ్ర. II. 15); ద్వి. బ. ఎన్నిటిని; తృ. బ. ఎన్నిటన్, ఎన్నిటిచేత (చే, తోడ, తో); చ. బ. ఎన్నిటికై (కొఱకు); పం. బ. ఎన్నిటన్, ఎన్నిటివలన (బట్టి, కంటె); ష. బ. ఎన్నిటి (కి, లో, లోపల); స. బ. ఎన్నిటన్, ఎన్నిటియందు.-'వానికెన్ తలలు గలవు' అని శ. ర. కారుఁడు వ్రాసెను, కాని యది గ్రంథస్థప్రయోగమగునో కాదో తెలియదు - ఎన్నియెన్ని = ఎన్నో, చాలా (ప్రభా. III. 12).

4. కతిపయార్థకము: కొన్ని: ఔపవిభక్తికము, నిత్యైకవచన రూపమును నిత్యబహువచనార్థమును గలది. ప్ర. బ. కొన్ని; ద్వి. బ. కొన్నిటిన్ (యయా II); కొన్నిటినిన్; కొన్నిన్ (కొన్ననడిగితి-భాగ. II. 261); తృ. బ. కొన్నిటన్, కొన్నిటిచేత (చే, తోడ, తో); చ. బ. కొన్నిటికై (కొఱకు);

బ. కొన్నిటన్; కొన్నిటివలన (-బట్టి, కంటె); ష. బ. కొన్నిటి (-కి -లో, -లోపల); స. బ. కొన్నిటన్, కొన్నిటియందు.

ప్రయోగములు: కొన్నిటి (భార. భీ. II. 211). 'అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని' అనువానికి 'అని, ఇని, ఎని, కొని' అనునవి రూపాంతరములని కొంద ఱందుఱు. కాని యట్టిరూపములు కృతకములు; 'పురాణంబు, లనియును నొక విద్య' అని భార. శాం. III. 119 లోని ప్రయోగమును శ. ర. కారుఁ డిచ్చెను గాని 'పురాణంబులన్నియు నొకవిద్య' యన్నను సరిపోవును.

5. బహ్వర్థకములు: i. పెక్కు: ఔపవిభక్తికము, నిత్యైకవచనరూపమును నిత్య బహువచనార్థమును గలది. దీనికి బహువచనమున లు వర్ణము గూడఁ జేరును; కాని, యట్లుచేరిన రూపములపై విభక్తిప్రత్యయములు చేరవు; ప్ర. బ. పెక్కు, పెక్కులు; ద్వి. బ. పెక్కిటినిన్; తృ.బ. పెక్కిటన్, పెక్కిటిచేత (చే, తోడ, తో); చ. బ. పెక్కిటికై (కొఱకు); పం. బ. పెక్కిటన్, పెక్కిటివలన (-బట్టి, కంటె); ష. బ. పెక్కిటి (కి, లో, లోపల); స. బ. పెక్కిటన్, పెక్కిటియందు; - పెక్కులను, పెక్కులతో, మొదలగు రూపములులేవు.

ప్రయోగములు: మాటలు పెక్కాడితివి (భార. విరా. V. 89); రూపములు పెక్కు (భార. సౌ. I. 104); నారాచంబులు పెక్కులు (భార. క. I. 165); పెక్కులెడలు (భార. భీ. III. 177); పెక్కులు వలఁగాదు (భార. ఆర. VI. 156) పెక్కుఁగాలము (విష్ణు పు. III. 14); పెక్కు భంగి విలపించె (భాస్క. యు. 1386).

ii. పలు: దీనికి విశేషణముగ మాత్రము వాడుక గలదు; అప్పు డది విశేష్యమునకుఁ బూర్వమందే ప్రయోగింపఁబడును: పలుపోకలఁబోవుచు (భార. విరా. II. 150); పలుగడలన్ (భార. శల్య. II. 29); పలుపువ్వులు (భార. విరా. I. 320).

iii. పెల్లు: దీనికి బహువచనరూపములేదు. దీనిని విశేషణముగ విశేష్యమునకుఁ బూర్వము ప్రయోగింపరు. పేదవారికిఁ బ్రజపెల్లువెడము; దుర్దశలపెల్లు (భార. విరా. I. 51); పెల్లుగ భోగింపక (భార. విరా. I. 140); గడ్డికవణములును పెల్లుగా నొడఁగూర్చి (భార. ఉ. I. 93); జననాథులపైఁ బెల్లైసిన (భార. భీ. III. 13); అస్త్రవృష్టి పెల్లుగురిసె (భార. ద్రో. I. 165); తాఁకుపెల్లు (భార. ద్రో. III. 152); పెల్లైసినన్ = శరములపెల్లు (ఇట్లే తిక్కన సాధారణముగా 'పెల్లు' నుపయోగించును (భార. ద్రో. V. 129, 150); పెల్లువుట్టుదురు వ్రజలు (భార. శాం. I. 216);-'పెల్లు' నవ్యయముగఁ గూడ నుపయోగింపవచ్చును: రెండుసైన్యములు నాహవకేళికి నుత్సహించి

పెల్లొప్పె (భార. భీ. I. 146) - 'పెల్లు'కు మహన్మహతీవాచకరూపములు లేవు. మహన్మహతీబహువచనరూపముగ 'పెల్లు' నే యుపయోగింపవచ్చును: మనుష్యులపెల్లు, స్త్రీలపెల్లు, ప్రజలుపెల్లు, మొదలయినవి.

iv. ఎల్ల: ఇది ద్రుతాంతమగు నవ్యయమని కొందఱందురుగాని యట్లుకాదని తోచుచున్నది. 'ఎల్లన్' అనునప్పుడు 'న్' అనునది సముచ్చయ చిహ్నముగాని కేవలద్రుతముకాదు. 'ఎల్లయుఁ గలయంగని (నిర్వ. IV. 23)' అనుప్రయోగమువలన నీ విషయము బోధపడఁగలదు. తక్కిన సర్వనామములవలె దీనినిగూడ విశేష్యములకుఁ బూర్వమందు వాడవచ్చును; దీని నేకబహువచనములందున్న విశేష్యనులకెంటికిని బూర్వమున నుపయోగింపవచ్చును: దీనిపై వచ్చు పరుషములకు గ స డ ద వా దేశముఁ జేయకుండఁ దిక్కున ప్రయోగించినాఁడు. ఇది యట్టియెడల విశేషణమగును గావున గ న డ ద వా దేశము రాకుండుటయే సరి. ఎల్లపనియు (నిర్వ. IX. 45,-'ల్ల' యతిస్థానము, 'ప' ప్రాసస్థానము); ఎల్లకృత్యము (నిర్వ. IX. 48); ఎల్లచోటు నరసి (భార. అను. III. 101); ఎల్లభంగిన్ (భార. విరా. III. 120; అశ్వ. III. 181; శాంతి. V. 279); ఎల్లవెంటకును గొఱంతలేక (భార. ఉ. II. 77); ఎల్లవెంటలన్ (భార. ఆర. V. 307); ఎల్లకలుషము (కళా. I. 129);-'ఎల్లన్ శిష్యులఁ గొంచు వత్తునో' అని శ్రీనాథుఁడు 'ఎల్ల' విశేష్యమునకుఁ బూర్వమందున్నపుడును ద్రుతాంతముగఁ బ్రయోగించినాఁడు; కన్నడమున నిట్లే 'ఎల్లవరు, ఎల్లాయవరు' అని ప్రయోగింపవచ్చును.

విశేష్యమునకుఁ బరమందు 'ఎల్ల' ను బ్రయోగించినప్పుడు ద్రుత చిహ్నమగు 'న్, ఱన్' లను జేర్చియే యుపయోగింతురు: రాజ్యమెల్లను దారై = రాజ్యమందంతటను (ఇచట 'ఎల్లన్' అనునది సప్తమీరూపమువలెఁ గాన్పించుచున్నది); చోటికినెల్లను (శకుం. పరి. II. పు. 31); నీపలుకెల్ల (కళా. III. 96); నవ్వె సభయెల్లన్ (కళా. III. 133); భవద్బలంబు పయినెల్లను (భార. క. III. 144); రక్కసులకెల్లఁ జూపెవినఁగ (భార. ఉ. III. 101); ఆపదలకెల్లను నోర్చెద (భార. విరా. II. 228).

'సకల' శబ్దముతోఁ గూడియున్న విశేష్యమువై మరల 'ఎల్లను' కవులుపయోగించిరి. సకలజీవులకెల్ల (భాగవ. V. I. 19).—

వ్యవహారమునందును శాసనములందును 'ఎల్ల' కు ద్రుతాంతమగు 'అల్లా' అనునది కాన్పించుచున్నది: వేంచేశేటప్పు డల్లాను (S. I. I. IV. 280).

'ఎల్ల' పై విభక్తిప్రత్యయములు చేరవలసివచ్చినప్పుడు దానికిఁ దచ్ఛబ్దార్థక సర్వనామముల విభక్తిరూపము లనుప్రయుక్తములగును. ఎల్లదానను

జెడితిమి = అన్నిటికిని (హరి. పూ. V. 221); ఎల్లదానను బొగడ్తవడి=అన్నిటియందును (భార. భీ. I. 27); ఎల్లది (భార. అను. I. 68); ఎల్లవియున్ (భార. ఆర. V. 298); తీర్థము లెల్లవియు (భార. అను. IV. 241); ఎల్లవాఁడుం దన వారిఁదోడ్కొని=ప్రతియొక్కడున్ను (భార. విరా. III. 126); ఎల్లవాఁడున్=ప్రతివాడున్ను (భార. సౌ. I. 45); వెరవిట్టి తెఱఁగని వెంగలితనమని యెల్లవాఁడును దనయెఱిఁగినట్టి తెఱఁగున నిజకార్యదృష్టిఁ గనుంగొనును; ఎల్లవారి కధికులు = అందఱికంటె (భార. అను. V. 317);—'ఎల్ల యందు' అనిఎల్ల' పై అందు' అను సప్తమీవిభక్తి ప్రత్యయమును జేరును.

'ఎల్ల'ను మహన్మహతీ సామన్య వాచకపదముగ వాడవచ్చును: కృపుఁడు రాజసుతుఁ దన తేరిపై నిడి తొలంగఁ దెచ్చె నెల్లఁజూడ (భార. భీ. II. 322); ఎల్లఁజూడ సిడము విల్లు నశ్వంబుల సూతుఁ దునిమి నన్ను నాతఁ డలవు నెఱయ గెలిచె (భార. కర్ణ. III. 110); మున్ను పలికినాఁడ ... ఉద్యోగవేళయందు నెల్ల వినుచునుండ = అందఱును (భార. శల్య. I. 96): వీఁ డెల్ల బోఁటిబాలుఁడు గాఁడు (హరి. పూ. V. 149); ఇట్లే, ఎల్లవినఁగ = ఎల్లరువినఁగ ; మొద.—అన్నిటికంటె నధికమను 'తమ' అను నర్థమున నెల్లను వాడుదురు. మొదవు లలోనెల్లఁ గపిలమొదవు వరిష్ఠంబు (భార. అను. III. 19).

మహన్మహతీ సామాన్యరూపములు.

బహువచనము.

1. సర్వతావ దర్థకము: అందఱు, అందఱున్, అందఱచే (చేత, తోడ, తో), అందఱకై (కొఱకు), అందఱవలన (ఁబట్టి, కంటె), అందఱ (కు, లో; లోపల), అందఱయందు; అర్వాచీన రూపములు: అందఱిన్, అందఱిచే, అందఱితోకొఱకు, అందఱివలన, అందఱికి, అందఱియందు, మొద. అందఱంగల యంగనుంగొని (కాశీ. VI. 233).

అందొఱు: భీమునకునం, దొఱుఁ గీడ్వడఁ దొడఁగి రుద్ధతులు రాజసుతుల్. (భార. ఆది. V. 164); 'అందొఱు' అను రూపము యతి నిమిత్తము కవికల్పించినదై యుండును. ఇందొఱు, ఎందొఱు, కొందొఱు, అను రూపములకుఁ బ్రయోగములు కానరావు.

2. ఇయదర్థకము: ఇందఱు, ఇందఱున్; ఇందఱుకు; మొద. ఇందఱిన్, ఇందఱికి, మొదలగున వర్వాచీన రూపములు. మాయిందఱిరాక (భార. నిర్వ. II. 5).

3. కియద్వ్యావ దర్థకము: ఎందఱు, ఎందఱున్, ఎందఱుకు; మొద. ఎందఱిన్, ఎందఱికి, మొదలగున వర్వాచీనములు. ఎందఱో = ఎందఱనో (హరి. పూ. IX. 88).

4. కతిపయార్థకము: కొందఱు (యయా. II.); కొందఱిక్, కొందఱకు, మొద. కొందఱికి, కొందఱికి, మొదలగున వర్వాచీనరూపములు. 'కొందఱికి, కొందఱిక్ (భాగ. I. 233; పరిష్కర్తలు దీనిని సవరింపలేదు; I. 20 లో సవరించినారు).

5. బహ్వర్థకములు: వెక్కండ్రు, వెక్కండ్రక్, వెక్కండ్రకు, మొద. వెక్కండ్రు (భార. విరా. III. 164; భీ. III. 47; ద్రో. II. 41; ద్రో. III. 225; శాం. VI. 200; అను. V. 107) వెక్కండ్రతోడ (భార. కర్ణ. III. 171); వెక్కండ్రయందు (మను. VI. 69).

'వెక్కండ్రురు' అను రూపము ముద్రిత ప్రతులయం దున్నది. తొలుత నది 'వెక్కండురు' అనియే యుండియుండును: (భార. ద్రో. II. 206; కర్ణ. I. 37; ఆది. VIII. 25).

'వెక్కురు' అనురూపము నవీనము: నీలాసుం. II.

ii. 'పలువురు, పల్వురు' ప్రాచీనరూపములు; 'పలుగురు' అర్వాచీన రూపము; పలువుండ్రు; పలుగుండ్రు, అనురూపములు శ. ర. లో నున్నవి గాని ప్రయోగములు గానరావు. 'పలుమంది' అని ఉ. రా పు. 34 లో నున్నది.

iii. 'ఎల్ల' అనుదానిని మహన్మహత్యర్థకముగ వాడవచ్చును. మే మెల్ల, మీరెల్ల, వారెల్ల, మొద. 'ఎల్లరు' అనురూపమును గలదు. 'ఎల్ల వారు' అనునది 'ఎల్లవాఁడు' కు బహువచన రూపముకాని రెంటికి నర్థభేదము గలదు. 'ఎల్లవాఁడు' = అందఱిలో ప్రతియొక్కఁడు; ఎల్లవారు = అందఱు.

అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని, అనువానినలెనే అంత, ఇంత, ఎంత, కొంత, అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు మొదలగువానినిగూడ సర్వనామములుగఁ బరిగణింప వలసియుండును. దానిపై విభక్తిప్రత్యయములు చేరునుగదా. కాని, వాని యర్థముగల సంస్కృతపదములను సంస్కృత వైయాకరణు లవ్యయములుగఁ బరిగణించి యుండుటచేత, దెనుఁగు వైయాకరణులను వాని నవ్యయములుగఁ బరిగణించిరి. వీనినిగూర్చి యవ్యయ ప్రకరణమున ముచ్చటింపఁబడును.

ప్రథమపురుష సర్వనామములు.

ఆ, ఈ, అను నిర్దేశార్థక విశేషణములును 'ఏ' అను కిమర్థక విశేషణమును ద్రావిడ భాషలయందు ప్రథమపురుష సర్వనామములకు మూలములని వైయాకరణులు చెప్పుదురు. కాని, యింతకుముందు తెలిపినరీతిగా అద్ ఇద్, ఎద్, అవ్, ఇవ్, ఎవ్, అనునవే వానికిమూలము లని యనుకొనవలెను. వానినుండి యాయాసర్వనామము లెట్లేర్పడినదియు నింతకు ముందు తెలుపఁబడియున్నది. ఈ క్రింద వాని వివిధరూపములును, విశేష రూపమాలకు ప్రయోగములును జూపఁబడుచున్నవి.

మహద్వాచకములు - ప్రథమైకవచనము.

1. తదర్థకము: (అ) వాఁడు. ఇది క్రియాపదములందు 'ఆఁడు' గా మాఱినది. చెప్పినాఁడు, చేసినాఁడు; మొద. పామరజన వ్యవహారమున 'ఆఁడు' అనియే 'వాఁడు' కు మాఱుగ వినఁబడుచున్నవి. ఇట్లే, రజ్జులాఁడు (భార. ఆర. VI. 63); ముద్దులాఁడు (భార. ద్రో. II. 239) మొదలగు వాని యందును 'ఆఁడు' ఉన్నది. వీని సామ్యమును బట్టి మంగలాడు, చాకలాడు, మొదలగు నవియు సాధువు లగుచున్నవి.

(ఆ) ఆతఁడు, అతఁడు: ఇది నేఁడు కొంచెము గౌరవము తెలుపునప్పుడు వాడఁబడుచున్నది. 'వాఁడు' నీచత్వ మిత్రత్వములందు వాడఁబడుచున్నది. పూర్వకాలములం దిట్టి భేదము గాన్పింపదు. 'ఆతఁడు' ను 'ఆ+తాన్+వాఁడు' అనువాని కూడికకు సంక్షేపరూపమని చెప్పవచ్చును. 'ఆతఁడు' లోని తొలి 'ఆ' త్వమునకు హ్రస్వముకలిగి 'అతఁడు' ఏర్పడినవి. అతఁడు ... అతిరథులకెల్లఁ దల (భార. ఉ. IV. 268); కట్టుము పట్టుమతనిన్ (భార. ద్రో. I. 62); అచ్చోటి కతనిం జాలించి (భా. ద్రో. IV. 46); ఆతనిదాల్పు నాభిదలితాబ్జ మునం దుదియించె (S. I. I. VI. 626); అతనికి నెట్టియెడల దురిత మేల పొందు (భార. ఆర. VI. 332); నీవతనికిఁ గాన్పును (భార. ఉ. I. 270); ఆత నికిఁ బడవలసెనకట (భార. భీ. I. 59); అతనికి మెచ్చి (హరి. పూ. IV. 19).

(ఇ) 'ఆతగాఁడు' అనియు రూపము గలదు. దీనితొలి యాత్వము హ్రస్వమయి 'అతగాఁడు' అగును. ఇంచుమించుగ 'ఆయన' అను నర్థమందే యీ రూపములను వాడుదురు.

(ఈ) ఆయన = ఆ+అన (భాగ. X. ii. 1005); ఆ, యన యఱుత (హరి. ఉ. I. 68- 'య' యతిస్థానము, 'న' ప్రాసస్థానము); ఆ, యన (యతి ప్రాసస్థానములు)—(భా. ఆర. IV. 334; ఉ. III. 48; భీ. II. 261; శల్య. II. II. 357; హరి. పూ. V. 75); ఆయనన్ (భార. ఆర. V. 10); ఆయనకు (హరి. పూ. VII. 191).

ii. మహన్మహత్తీవాచకము:—ప్రథమా బహువచనము: (అ) వారు: నేటి వ్యవహారమున 'వారు' కేవల గౌరవార్థమందే వాడఁబడుచున్నది. దీని నేకవచనమునను గౌరవార్థమున వాడవచ్చును. పూర్వకావ్యములం దిట్టి భేదములేదు. నేఁడు కేవల బహువచనమున 'వాండ్లు, వాళ్లు' అనునవి వాడఁ బడుచున్నవి. పామరజన వ్యవహారమున 'ఆళ్లు' అనియుఁ గలదు. జాతివాచక పదములపైఁ జేరునప్పు డది పామరజన వ్యవహారమున 'ఓళ్లు' కూడ నగును: నాగరకవ్యవహారము: కోమటివాండ్లు, (-వాళ్లు); కోమటాళ్లు; పామరజనవ్యవ

హారమున: కోమటోళ్లు. సామరజనులు 'వారు' కు 'ఆరు' అనియు నందురు. క్రియాపదములందు 'వారు' గ్రంథములందును 'ఆరు' అయినది: చెప్పినారు, చేసినారు, మొద.

(ఆ) వారలు: ఇది కేవలము గ్రాంథికరూపము. మగవారలు (భార. I. 160); వారలెవ్వరో వినుటకు (భార. అశ్వ. II. 221); ఏను వారలఁ దీర్తున్ (భార. ద్రో. V. 121); చెప్పెద మనవారల వారివారి మానములు (భార. ఉ. IV. 219); వారలందఱు ...తనతన తెఱఁగుమెఱయ (భార. భీ. I. 100);

(ఇ) వాండ్రు: ఇదియుఁ గేవల గ్రాంథికరూపమే. కవిత్రయము వారు దీనిని వాడలేదు; ఇది మాండలికరూపమై యుండును. (భాగ. X. i. 1526); వాండు + రు = వాండ్రు; 'వాండ్రు' పై మరల బహువచన 'రు' వర్ణము చేరునందురు; వెలివాండ్రుర పల్లియ (భార. శాం. III. 284); 'వాండురో' యగునేమో. వాఁడు, వారు, లితర పదములకుఁ బరములయి సాధారణముగ మధ్యమపదలోపి సమాసము లగును: విపులభద్రమూర్తి వాఁడు = కలవాఁడు (భాగ. I. 16); ఎగుభుజంబులవాఁడు (విజయ.) = ఎగుభుజములు కలవాఁడు, నుతువాఁడు = నుతుఁడుగాఁ గలవాఁడు (భా. ఉ. III. 25); వంటవాఁడు = వంటచేయువాఁడు.

(ఈ) వాండ్లు: ఇది నేఁటి రాయలసీమయందును, మైసూరులోని బెంగుళూరు, కోలారు జిల్లాలయందును సర్వసాధారణముగ నున్నది; గ్రంథములలోనికిఁగూడ నెక్కినది: 'వాండ్లున్ వీండ్లు ననుఁ బడంతి యనుచున్ వాక్కువ్వఁగా వించుఁ దా విండ్లంబుల్ శిశుపాలుఁ డందుకొని' (రాధామా. III. పు. 49); అర్థివాండ్లు (నరసిం. శత. పు. 4) మొద.

'వాండ్లు' అను బహువచనరూపమునకుఁ బూర్వవ్యాకరణములం దనుశాసన మున్నది. 'నిత్య జ శ్శసో ర్లులో తస్మాత్' (ఆంధ్రకౌముది. సూ. 285); 'వాండ్లుర్ బహువచనేఽపి వా స్త్రియాం చ' ఆడవాండ్లు, విధవ వాండ్లు; 'పుం వాచకపదానా మపి బహువచనే వాండ్లుర్ నిత్యం స్యాత్; మగవాండ్లు (ఆంధ్రకౌ. సూ. 286). ఇల్లే కాండ్లు (మత్తుగాండ్లు), మొద లగుహానికిని నర్వాచీనగ్రంథములందు ప్రయోగములు గలవు.

వాండు + లు = వాండ్లు; లేదా, వాండు + రు = వాండ్రు (ర=ల)= వాండ్లు. అర్వాచీనభాషలో డుమంతములగు నాచ్చిక మహాద్వాచకపదముల తుది డుబ్బునకు బహువచన రు, లు, వర్ణములు పరములగునపు డొకచో లోపము రాకుండెను. ఉదా. గండండ్రు, మిండండ్రు, విలుకాండ్రు, వేఁట కాండ్రు, వేషకకాండ్రు, జోండ్లు, మొద. ఇందు దువర్ణకమునకుఁ బూర్వ

ముందలి యర్ధానుస్వారమునకు బహువచనమునఁ బూర్ణానుస్వారము కలుగు చుండెను. వాండ్లు, కాండ్లు, కూడ నిట్టి బహువచనరూపములే.

(ఊ) **వాళ్లు**: ఇది 'వాఁడు' అనుపదము నిరనుస్వారమయినతరువాత వాడు + లు = వాడ్లు; డ = ళ; వాళ్లు, అనురీతి నేర్పడియుండును. లేదా, వాండ్లు (డ = ళ) = వాండ్లు (అనుస్వారలోపము) = వాళ్లు, అని యైనను గావచ్చును—లేదా, వారలు = వార్లు = వాళ్లు; లోకములో 'వాళ్లు' అను రూపము సర్వత్ర వినఁబడుచున్నది. పూర్వకాలపు గద్యవాఙ్మయమం దీరూప మున్నది. నేటి పద్యగద్యరచయితలలో వ్యవహారమున 'వారు,' 'వాళ్లు' అను వానికి స్పష్టమగు నర్థభేదముకలదు; కావున, రెండును నపరిత్యాజ్యములు: మంగలవాళ్లు, చాకలవాళ్లు, బండ్లవాళ్లు, అనవలెనుగాని, హేళనచేయునప్పుడు తప్ప 'మంగలవారు, చాకలవారు, బండ్లవారు' అని యనరు—'గొల్ల వారు' (భాగ. VIII. 206) అని పోతన గౌరవార్థమందే వాడినాఁడు. గ్రాంథిక వాదులుకూడ దానిని వాడియున్నారు. లంబాడీవాళ్లు (విజ్ఞానసర్వస్వము. కే. వి. లక్ష్మణరావు); మొవాళ్లు, ఆడవాళ్లు (వీరేశలింగము: సత్యవతీచరిత్ర; వాళ్లతల్లి (చిలకమర్తి లక్ష్మీనరసింహము: సుధాశరచ్చంద్రము); మొద.

పై వాని కితరవిభక్తులందు రూపములు.

(1) పిన్నవాఁడు = పిన్నవయస్సు గలవాఁడు (భార. ద్రో. II. 11; అశ్వ. III. 190); పిన్నవారు (భార. అను. IV. 135); గూనివాఁడు = గూని యైన వీపు గలవాఁడు (భార. అను. V. 104); పనులవాఁడు = పనులను కాఁచువాఁడు (భార. శాం. V. 279); కలవాఁడు = ధనముగలవాఁడు (భార. శాం. V. 278); తోఁటవాఁడు = తోఁటను పెంచువాఁడు (భార. శాం. II. 300); కానివాఁడు = అడ్డగింప శక్యముకానివాఁడు; (భార. ద్రో. III. 168); చాలువాఁడు = పనిచేయఁజాలువాఁడు (భార. ఉ. IV. 143); వంటలమేర వాఁడు = వంటలుమేరగా (పనిగా) గలవాఁడు (భార. విరా. I. 226); నడి సన్నవాఁడు = లోకమున పేరెక్కినవాఁడు (భార. విరా. III. 152); సార్వ భౌమపదవికిఁ దగియెడు భంగివాఁడు (భార. విరా. I. 186); పౌరుషము వాఁడు = పౌరుషము కలవాఁడు (రామాభ్యు. I. 63); అల్లువానికి = ప్రియుఁ డయినవానికి (రామాభ్యు. IV. 14); ఏలినవానిన్ = తన్ను, ప్రజలను, భూమిని, ఏలినవానిని (భార. విరా. III. 184); అర్జునునకు సరివింటివానిన్ = అర్జునునివింటికిఁదగు విల్లుగలవానిని (భార. ఉ. II. 166); మెత్తనిమేనివానిన్ = మేనుగలవానిని (భార. ద్రో. II. 3); మూలవానిన్ = మూలకులమునకుఁ జెందినవానిని (భార. అను. IV. 46); పాటువానికి = పాటు (బ్రాహ్మణ)

కులమునకుఁ జెందినవానికి (నీచార్థమున—భార. ఆర. IV. 340); ఏచందంబు వాఁడు = ఏచందముగలవాఁడు = నన్నయ; ఏచందంబునవాఁడు (భాగ. II. 77); సానివారు = సానికులమువారు (S. I. I. IV. 702; 'వారు' అనుట వలన నా కాలమున సానికులము నీచముగఁ జూడఁ బడలేదని తెలిసికొనవచ్చును); కూంత్తువారు = (పెండ్లి) కూఁతురి ప్రక్కవారు (S. I. I. IV. కోమటిపెండ్లిని కూంత్తువారు రూక అచ్చువారు; ఆ కాలమున పెండ్లినుంకములను దీసికొనుచుండెడివారు); అంతవట్టువారిని = అంత సంఖ్యగల జనులను (భార. పౌ. II. 3); ఇంతవారగుటకు=ఇంతటి బలము గలవారగుటకు (భార. భీ. II. 258); పయివారు = శత్రువులు (భార. భీ. I. 141); ఇంత వెట్టివారును గలరే = వెట్టిపట్టినవారు (భార. ఉ. IV. 377); ఎరవగువారు = వింతవారు (భార. విరా. I. 138); తోలువారు (రథమును దోలువారు) (భార. భీ. III. 235); కానివారు=అసమర్థులు, చేతకానివారు (భార. ద్రో. V. 105); చూ. అయినవారి కాకులలోను, కానివారికి కంచాలలోను (అయినవారు=బంధువులయినవారు; కానివారు బంధువులు కానివారు); ఎఱుకపడ్డవారు = లోకమునకు బాగుగఁ దెలిసినవారు (భార. స్త్రీ. II. 167). లోకమువారు = లోకములోని ప్రజలు (భార. ఉ. III. 102); కొలువువారు = కొలువునందున్నవారు (భా. ఉ. III. 255); మగవారు = మగతనముగలవారు; శూరులు (భార. ఉ. I. 247); వేగులవారు=వేగువృత్తిగలవారు (భార. ద్రో. II. 304); ధర్మజుఁ డెమ్మెయి వాఁడొక్క (భార. ద్రో. IV. 130).

వార్ దోడై వచ్చిరి; (భార. నుహాపా. I. 50; గణముకోస ముత్వ లోపము); అట్టి, ఇట్టి, ఎట్టి, అనువానిపై వాఁడు, వారు,లు చేరునపుడు పూర్వకావ్యములందు వాని 'వ' లోపించును: అట్టిఁడు, ఇట్టిడుఁ, ఎట్టిఁడు; అట్టిరు, ఇట్టిరు (భార. ఆర. IV. 157); ఎట్టిరు.

ఇదమర్థకము.

i. మహద్వాచకము: ప్రథమైకవచనము: (అ) వీఁడు (గ్రంథములు, వ్యవహారము); పామరజన వ్యవహారమున 'ఈఁడు' అనియుఁ గలదు. ఇవి మిత్రత్వ నీచత్వములందు నేఁడుపయోగింపఁ బడుచున్నది. పూర్వ గ్రంథములం దిట్టి యర్థనియమము లేదు.

(ఆ) ఇతఁడు, ఈతఁడు: ఇది నేఁడు కొంచెము గౌరవమును దెలుపునప్పుడు వాడుదురు. పూర్వగ్రంథములందు వాఁడు, ఇ (ఈ) తఁడు లకర్థభేదము లేదు. ఈతఁడు = 'ఈ + తాన్ + వాఁడు' అనువాని కూడికకు సంక్షేప రూపము. ఇతఁడు 'ఈతఁడు' లోని తొలి యీత్వమునకు హ్రస్వము కలుగుటవలన నేర్పడినది. ఇతనిఁ గావలయుఁ బిమి (భార. భీ. I. 77); ఈతఁడే

టిపతి (భార. శాం. I. 361); గొంతికిఁ బ్రాణము ప్రాణమితఁడు (భార. విరా. V. 328); ఇతనిపై నలుగవలదు (భాస్క. యు. 1739).

(ఇ) ఇ (ఈ) తగాఁడు: దీని నించుమించుగ 'ఈయన' అను నర్థమందే వాడుదురు.

(ఈ) ఈయన = ఈ + అన; ఈ, యన (హరి. ఉ. X. 237; 'య'యతి స్థానమున; 'న' ప్రాసస్థానమున; (భార. భీ. II. 252; కర్ణ. I. 315); ఇయ్యన లక్ష్మి (భార. ఆశ్ర. I. 159).

ii. మహన్మహతీసామాన్య వాచకము:—ప్రథమాబహువచనము: వీరు (గ్రాంథికము; వ్యావహారికము); వీరలు (కేవల గ్రాంథికము); వీండ్రు (కేవల గ్రాంథికము); వీండ్లు (గ్రాంథికము, వ్యావహారికము) (రాధామా. III. పు. 49; వీళ్లు (వ్యావహారికము); ఈళ్లు (పామరజన వ్యవహారమున); వ్యవహారమున 'వీరు గౌరవార్థకము; 'వీళ్లు' నీచత్వమిత్రత్వ బోధకను. వీండ్లు = వీంళ్లు = వీళ్లు; లేదా, వీఁడు + లు = వీడ్లు = వీళ్లు; లేదా, వీరలు = వీర్లు = వీళ్లు.

యత్కిమర్థకము.

i. మహద్వాచకము:—ప్రథమైకవచనము: ఎవఁడు,ఎవ్వఁడు,ఏవాఁడు. ఎవ్వాఁడు (విధితో నెవ్వాఁడు నేర్చుంగటా - భాస్క. అయో. 113); వేఁడు, ఏఁడు; ఇవి యన్నియు గ్రాంథికములు; వీనిలో ఎవఁడు, ఎవ్వఁడు, వేఁడు, ఏఁడులు వ్యవహారమునందును గలవు; తక్కిన ఏవాఁడు, ఎవ్వాఁడు, లు కేవల గ్రాంథికములు.

వేఁడు: వీరిలో ముఖ్యులెవ్వారు వేఁడు రాముఁ డతని యనుజమ్ముఁడెట్టి వాఁడు (రామాభ్యు. VII); ఓడితిమె యేము రణమునఁ గ్రీడికిఁ గ్రేడించిరాక గెలుపే, యతఁడున్ వేఁడీ జాగెనొకో, మాతోడి బవరమిట్లు దాను దొలఁగం జనునే (భా. దో. I.)

'ఏఁడు' ప్రథమైకవచనమునఁ బ్రయుక్తమై యున్నదేమో విచార్యము. 'ఏఁడీ' అను ప్రయోగము మాత్ర మున్నది: ఏఁడీ నా బలుమానికంబుల కొఁటారు? (అచ్చ. రా. అర.); వాఁడేఁడు? 'అను రీతి ప్రయోగము గ్రంథములం దున్నట్లు కాన్పింపదు.

ii. మహన్మహతీ వాచకము:—ప్రథమా బహువచనము: ఎవరు, ఎవ్వరు, ఏవారు, ఎవ్వారు, ఎవ్వారలు, వేరు, ఏరు; ఇవియన్నియు గ్రాంథికములు. వీనిలో ఎవరు, ఎవ్వరు, మాత్రము వ్యవహారమునఁ గలవు. ఎవ్వరు నెక్కాలము నిట్లు సేసిరె (భార. విరా. V. 247). ఎవ్వరున్ ధర్మజు పాటిగారు. (భార. విరా. I. 51); అంతవారెందు నెవ్వరులేరు. (భార. ఉ. IV. 258);

ఎవ్వరికాచరితంబు (నిర్వ. I. 32); ఎవ్వరిదెనకున్ (భార. భీ. I. 197); నము ముట్ట నెవ్వరికి వచ్చు (భార. విరా. II. 104); ఈ మేర యెవ్వరు అతిక్రమించినాను (S. I. I. IV. 276). గ్రామరజన వ్యవహారమున మాత్రము 'యారు' అను రూపము గలదు; కన్నడమున 'యారు' గ్రాంథికము; అగ్రజాతులవారి వ్యవహారమునను గలదు. చిన్నయసూరి 'ఎవ్వండ్రు, ఎవ్వాండ్రు, అను రూపములను గూడ నిచ్చినాడు. ఇవి గ్రంథములందు గానరావు; వ్యవహారమున లేవు.

వేరు: వేరీ .. వీరుల్ (హరవి. III. 145); ఈ క్ష్మోణి న్నినుఁబోలు సత్కవులు వేరీ నేటికాలంబునన్ (కాశీ. I).

ఎవ్వరు: (శాసనములు) ఎవ్వరు చెల్ల నీకుంన్నను (S. I. I. VI. 149); ఈమేర యెవ్వరు అతిక్రమించినాను (S. I. I. IV. 276); ఎవ్వరు తప్పినాను (S. I. I. IV. 710); ఎవ్వరడ్డపడ్డాను (S. I. I. IV. 935); కాకుండా నెవ్వరు (S. I. I. V. 192); దీని నెవ్వరేని విలంబ్బము సేసినవారు గోబ్రాహ్మణవధ సేసినవారు (S. I. I. V. 162): ఎవ్వరికై నఁజేరఁ జొర నెన్నడురాని (హరి. పూ. VII. 89).

వ్యవహారమునందు యవ్వరు అను రూపమును గలదు. ఇది శాసనములందును నున్నది. యవ్వరు తప్పించుకొన్నాను (S. I. I. IV. 803); యవ్వరు తప్పినాను (S. I. I. IV. 981).

గ్రామరజన వ్యవహారమున 'ఓరు' అనునది 'ఎవరు' కుఁ బర్యాయపదముగ నున్నది. దీనిని పోతన వాడినాఁడు: ఓరేడ్వకుఁడు = ఒకఁడును, ఎవ్వరును (భాగవ. VI. 523).

'ఎవరు' అనునది యేకవచన బోధకముగ గౌరవార్థకము గాకున్నను బ్రయోగింపఁబడును.

ఈమె యెవరు? వాఁడెవరు? నే నెవరు? నీ వెవరు?- 'నీ వెవ్వ రేమిపనికై యేవలనికిఁ బోవుచునికి యిది నావుడు (భార. విరా. I. 297); నీ వెవ్వరు= ఎవ్వ రెవు (భార. విరా. I. 287); నీవెవ్వరవు (భార. ఉ. I. 171).

'ఎవ్వఁడు' యదర్థక మనుటకుఁ కలలోనవచ్చి యెవ్వండు నిన్నుఁ గలసె నతండు నీకుం బతియయ్యెడం బొమ్ము (హరి. ఉ. VII. 77)—'ఎవఁడు' వై సముచ్చయార్థకమగు 'ఉన్' చేరి 'ఒక్కడున్ను' అను నర్థము నిచ్చును; విల్లెత్త లేఁడెవ్వఁడున్ (భార. భీ. III. 401).

ఈ క్రింద వై వానికి ద్వితీయాది విభక్తులందు గలుగు రూపములును నం దసాధారణ రూపములకుఁ బ్రయోగములను బొందుపఱుపఁ బడినవి. విభ

ప్రత్యయములలో తృతీయయందు చే, తోడ; సప్తమియందు 'అందు' అను నవి కేవల గ్రాంథికములు; తక్కినవి వ్యవహారమునందును వచ్చును.

ద్వితీయావిభక్తి.

వాఁడు: ఏక. వానిని (వాడిని, వాణ్ణి - వ్య.); బహు. వారిని, వారలను (గ్ర.); వాండ్రను (గ్ర.); వాండ్లను, వాళ్లను (వ్య.), ఆళ్లని (పామర జనవ్య.) అ (ఆ) తనిని (అతడిని, అతణ్ణి - వ్య.); అతగానిని, (ణ్ణి); ఆయనను.

వీఁడు: ఏక. వీనిని (వీడిని, వీణ్ణి - వ్య.); బహు. వీరిని; వీరలను (గ్ర.); వీండ్రను (గ్ర.); వీండ్లను (గ్ర. వ్య.); వీళ్లను,-ని (వ్య.); ఈళ్లని (పామర జన వ్య.); ఇ (ఈ) తనిని, ఇ (ఈ) తడిని, ఇ (ఈ) తణ్ణి-వ్య.); ఇతగానిని(ణ్ణి); ఈయనను.

ఎవఁడు: ఏక. ఎవనిని (ఎవడిని, ఎవణ్ణి, వ్య.); ఎవ్వనిని (ఎవ్వడిని, ఎవ్వణ్ణి,వ్య.); ఏవానిని (గ్ర.); ఎవ్వానిని (గ్ర.); వేనిని (గ్ర.); ఏనిని (గ్ర.); బహు. ఎవరిని, ఎవ్వరిని; ఏవారిని (గ్ర.); ఏవారలను (గ్ర.); ఎవ్వారిని (గ్ర.); ఎవ్వారలను (గ్ర.); వేరిని (గ్ర.); ఏరిని (గ్ర.); ఓరిని (పామరజన వ్య.);-ఎ (ఏ) తనిని (ఎతణ్ణి - వ్య.); ఏయనను.

తృతీయా విభక్తి.

వాఁడు: ఏక. వాని (అతని, అతగాని, ఆయన); చేత, మొద. (వాడి చేత-వ్య.); బహు. వారిచేత, మొద; వారలచేత, (గ్ర.); వాండ్రచేత (గ్ర.) వాండ్లచేత; వాళ్లచేత, మొద.

వీఁడు: ఏక. వీనిచేత, మొద. బహు. వీరిచేత, మొద.

ఎవఁడు: ఏక. ఎవనిచేత, మొద. బహు. ఎవరిచేత మొద. ఇట్లే తక్కిన విభక్తులందును నాయా రూపములను దెలిసికొనవలెను.

అనుహద్వాచకము - ప్రథమావిభక్తి.

i. తదర్థకము: ఏక. అది, అద్ది, ఆయది, అయ్యది; బహు. అవ్వి, అవి, ఆయవి, అయ్యవి.- వీనిలో అది, అవి, మాత్రము వ్యావహారికములు గూడ నగును; తక్కినవి కేవల గ్రాంథికములు.

ii. ఇదమదర్థకము: ఏక. ఇది, ఇద్ది, ఈయది, ఇయ్యది; బహు. ఇవి, ఇవ్వి, ఈయవి, ఇయ్యవి. - వీనిలో ఇది, ఇవి, మాత్రము వ్యవహారమునఁ గూడ నున్నవి; తక్కినవి కేవల గ్రాంథికములు.

iii. యత్కిమర్థకము: ఏక. ఎది, ఏది, ఎద్ది, ఏయది, ఎయ్యది; ఇట్టి మహిమకుఁ గతమెయ్యది (భార. ఆర. IV. 189);- బహు. ఎవి, ఏవి, ఎవ్వి,

ఏయవి, ఎయ్యవి;- వీనిలో 'ఏది, ఏవి' మాత్రము వ్యవహారమునందును గలవు; తక్కినవి కేవల గ్రాంథికములు.

ద్వితీయాది విభక్తులు.

తదర్థకము: ఏక. దాని, ఆదాని, అద్దాని (గ్ర.);- బహు. వాని (గ్ర.); ఆవాని (?), అవ్వాని (?); వాటి (గ్ర. వ్య.)- 'వాఁటి' అని సబిందుకముగా వ్రాత ప్రతులలోఁ గాన్పించుచున్నది; 'వాని' వై 'టి' వర్ణముచేరి 'వానిటి= వాన్‌టి = వాఁటి' అని యేర్పడినందున 'వాఁటి' సబిందుకమని నిర్ణయింప వచ్చును. కాని, తమిళమున ప్ర. అవెయ్. ద్వి. అవట్రై, (ఉచ్చారణము: అవ్‌ట్రై) నుండి నిర్బిందుకమగు 'వాటి' కూడ నేర్పడియుండును. అనంతపురమున 'అవిటి= వాటి' అనురూపము సర్వసాధారణముగ నున్నది. 'వాఁటి' అనుటకు బ్రయోగములు: 'నల, గగ, భ, జ, స, గణంబు లేనునెకాని, కందంబునకు నొండు గణము సారదు, వీఁటిలోపల నొక మూఁటిచే వడిలేని హీనపాదము ముందు గానఁబడును' (అప్పక. IV. 270); 'క్షితి మహారాష్ట్రభాషచేఁ జెప్పఁబడెడు భీకరోక్తులు బిరుదులై వెక్కుడనరు, వాఁటి బిరుదావళి యొనర్పవలయునండ్రు బుధులు సంబుద్ధి పదములు పొసఁగఁ గూర్చి (అప్పక. IV. 359) ;వాటి (ప్రభు లిం. పు. 156); వాటిచే (చెన్న. బ. పు. 29, 153); వాటికి (దశావ. పు. 21); వాటిన్ (దశావ. పు. 267); గ్రంథముద్రణమునందు పరిష్కర్తలు 'వాటి, వీటి, వేటి, అనువానిని 'వాని, వీని, వేని' అని దిద్దివేయుటచేతను, అట్లు దిద్ద సాధ్యము కానప్పు డా పదములకు మాఱుగ వేఱుపదములనే చేర్చికి కావునను నేఁ డా రూపములు ముద్రితప్రతులం దెక్కువగఁ గానరావు; కాని, వ్రాత ప్రతులలో నవి చాల నెక్కువగనే కాన్పించును. మహదాచక వచనములగు 'వాని, వీని, వేని' అనువానికిని, మహతీత రామహదాచక బహువచనములగు 'వాని, వీని, వేని' అనువానికిని భేదము గల్పించుటకు 'వాటి, వీటి, వేటి' అను నవి భాషయం దత్యంతావశ్యకములు.

తక్కిన ప్రథమేతర విభక్తులందు వై షష్ఠీ రూపములపై నాయావిభక్తి ప్రత్యయములు చేరును.

ii. ఇదమర్థకము: ష. ఏక. దీని, ఈదాని (గ్ర.); ఇద్దాని (గ్ర.) ;- బహు. వీని (గ్రా.);ఈవాని (?); ఇవ్వాని (?); వీఁటి, వీటి (గ్ర. వ్య.)- వీఁటి సాటినిమేటి యీఁబోఁటి బోఁటి (ఉషా. క. III. 52).

iii. యత్కిమర్థకము: ష. ఏక. దేని; ఏదాని (గ్రా.); ఎద్దాని (గ్రా.); బహు. వేని (గ్రా.); ఏవాని (గ్రా.); ఎవ్వాని (గ్రా.);- వేఁటి (వ్య. గ్రా?).

తృతీయా, పంచమీ స ప్తములయందు గ్రంథములలో ఏక. దానన్, దీనన్, దేనన్; ఆదానన్ (?), అద్దానన్;- ఈదానన్ (?), ఇద్దానన్; ఏదానన్ (?), ఎద్దానన్; బహు. వానన్, వీనన్, వేనన్; ఆవానన్ (?), అవ్వానన్; ఈవానన్ (?), ఇవ్వానన్ (?); ఏవానన్, ఎవ్వానన్-అను రూపములు గాన్పించు చున్నవి. వానన్ (భార. శాం. I. 71. V. 232; అను. II. 395; IV. 135; V. 217); వీనరెంటనున్ (భార. ఆ. VI. 123); వీనను (భార. శాం. II. 234); మొద. దాన విచిత్రాతనురాగ ప్రాఢివచ్చి తనుఁ బ్రైకొనఁగన్ (రాఘు. పాం; II.); ఆతపంబు దూఱదు దీనన్ (భార. ఆర. II.); కాననము గిరులు నదు లును నానాతీర్థములు భూజనంబులకెల్లన్ భూనుత సాధారణములు వానను ధర్మ ములు సేయవచ్చునిజేచ్ఛన్ (భార. అను. II.); కలవు ...ఘనమాయ లధిప నాకు, వానఁ దగులకపోరాదు వనజభవునకైన (లక్ష్మీ. IV.); ధ్యానం బింద్రి య వృత్తులుమానించు టహింస గురుసమర్చనవిధి నిత్యానుష్ఠానము దపమును, వీనం బరసేవ్యమెద్ది (భార. అను. IV.); త్రిగుణంబులును బ్రవర్తించు వీన జని తంబులగుఁ బ్రీతిసంలాపమోహాదులు (భార. అను. V.); దీనసంశయంబువలదు (భార. అను. V. 156); దీన నీవు గన్నది గలదే (భార. ఉ. IV. 237); వీనన్ (భార. ఆర. VI. 123; అను III. 263; IV. 277); ఎల్లదానను జెడితిమి (హరి. పూ. V. 221).

'అది, ఇది, ఏది' అనువానియర్థమున 'అందు, ఇందు, ఎందు' లు ప్రథ మేతర విభక్తులందు గ్రంథములలోను వ్యవహారములోను గాన్పించుచున్నవి: అందుమీఁద = దానిమీఁద (కళా. V. 167); అందుననొచ్చి (ఉ. రా. పు. 40); అందులో (హరి. పూ. VIII. పు. 105. 189); అందులో = వారిలో (హరి. పూ. II. పు. 162). అందుకు (రామరా. పు. 163); అందుకుఁదోడు (భోజరా. VI. 148); ఇందులోనన్ = వీరిలో (భాస్క. అయో. 56); ఇందు లోను = వీటిలో (S. I. I. IV. 282); ఇందులకు నెయి (S. I. I. IV. 1180); ఇందుకు = దీనికి (S. I. I. IV. 280.) ఇట్లే, అందుచేత, అందుతో, అందుకొఱకు, అందువలన, అందులోపల మొద.

తమిళ మలయాళ కన్నడములందలి 'అదు' కు 'అందు' ఈ యర్థమున రూపాంతరము గావచ్చును.

"సర్వశబ్దంబులు సంబంధంబునందుఁ దచ్చబ్దంబుతోడ సమసించు" (బాలవ్యాకరణము). ఉదా. నావాఁడు, నాయది, నాయవి; ఇంటివాఁడు. ఇంటియది, ఇంటియవి; రామునివాఁడు, రామునియది, రామునియవి; మొద. అద్ది, అవ్వి, అనున వీ సందర్భమున జేరవు. "అది, యవి" శబ్దంబుల యత్తునకు వృత్తిని లోపంబు బహుళంబుగనగు: నా + అది (అవి) = నాయది

(యవి); నాది (వి); ఇంటి + అది (అవి) = ఇంటియది (యవి), ఇంటిది (వి); అరుగునట్టివి (భార. అను. V. 182); అఱచేతలోనివి (హరి. ఉ. VIII. 320); ఉన్నదియే (భార. ఆర. VI. 147); పిన్నది (భార. ఆర. VII. 319); ఇంక నవు దానికి (భార. ఉ. IV. 394); ఈప్సింతపై నది వేఁడుము (భార. ఆర. VI. 255); కానిది = తగనిది (భార. విరా. I. 179); సతీజనమిట్టిదె యెజ్జగంబులకు (భార. విరా. I. 295); దుర్యోధనునిదైన తులువతనము (భార. ఆర. V. 335); ఏనిచటనైనవి యేఁటిది (భార. విరా. III. 205); నినుఁజుట్టినదిబలె (భాగ. X. I. 99); హితమిబ్బంగిది (భార. ఉ. III. 80); పొగడ్త మొగులు ముట్టినట్టిది (భార. ఉ. III. 195); ఎల్లది (భార. అను. I. 68); కానిది = సమకూరనిది (భార. అను. V. 266); మంచిది (భాగ. V. ii. 26); వినఁగలది (భార. భీ. III. 314); ఉదంతములగు తద్ధర్మ విశేషంబులకు మీఁద లోపంబు లేదనియు, నివంతంబులగు తద్ధర్మ విశేషంబుల మీఁద నిత్యంబనియు బహుళ గ్రహణముచే నెఱుంగునది: వచ్చినది (-వి); వచ్చెడిది (-వి); (బాలవ్యాకరణము.)- కాని, తద్ధర్మ విశేషణములపై లోపము నిత్యమనుట తగదు; చెప్పెడియది, వచ్చెడియది, మొదలగు రూపములును నుండవచ్చును.

'ఆ, అది, అవి,' అనున వైకల్పిక ద్యోతకపదములుగఁ బ్రయోగింపఁబడును: 'తత్పురవప్రము పాద పీఠికా శిరముల కొప్ప నర్చనలుచేసిన పువ్వుల యవ్విధంబునన్ (భార. ఆది. VIII.); దుర్యోధనునిదైన దుర్నయంబు (భార. ఆర. V. 335); బావుఁబు నూఱిటికంటె నొక్క సత్కృతువదిమేలు (భార. ఆది. IV.); దుఃఖావళు లవన్ని దొలఁగి పోవు (రామతా. శత. 41); ఒండ్లవిసాన్పులు (భార. ఆర. IV. 347).

భావార్థక టసర్ణమునకు మాఱుగ నొకప్పుడు 'అది' అనునది ప్రయోగింపఁబడును. ఘోరతపంబు చేయుచున్న దానికి భయపడి (భార. ఉ. I. 117); ఒడఁబాటునకుం జొరనిదానికిఁ గినిసి (భార. ఉ. II. 283); తనకవశంబు సేసికొను దానికి నేర్చు (భార. ఉ. II. 199); నాశమొనరించు దానికై యుద్భవించె (భార. ఉ. IV. 101); మారొక్కనఁ జూచెడు దానికి (భార. విరా. II. 9); ఒంటితిరుగు దానికోర్వదు (భార. విరా. I. 103); కులక్షయ మయ్యెడు దానికోర్చి (భార. భీ. I. 186): ఒక్కడగు నేఁగెడు దానికినోర్వ నెమ్మెయిన్ (భార. విరా. I. 148); ధర్మకర్మము సేయుదానికి (భోజరా. VI. 327); వినుఁ గన్నదిమొదలుగ (భార. విరా. II. 99); ఐచ్చినదానికిం గలం బెయ్యది (భార. విరా. I. 90); ఇట్లే వ్యవహారమున చెప్పేదానికి లేదు; మొద. వ్యవహారమున నిట్టి సందర్భములందు 'అందుకు' అనియునందురు. చెప్పే అందుకు (చెప్పేటందుకు) తదిదమర్థక సర్వనామములపై 'ఎ, ఏ, ఒ, ఓ, ఆ' అనునది

చేరి వస్తునిర్దేశమును జేయును: వాఁడు నురానురులెల్ల కడ్డమై వచ్చినన్నై నరాతిసవివాహాముసం గొనిపోవు నిన్ను (భాగ. X.); వీఁడె (భార. విరా. I. 11; స్వర్గా I. 62); వీఁడె వచ్చుచున్నవాఁడు పార్థుఁడు (భార. విరా. V. 181); అదె యిదె (భార. ఆశ్వ. II. 31); ఇదెపోయెద (భార. ఉ. III. 69); ఇదొ (రాధికా. II. 110); ఇదో (పండితా. పు. 403); వీఁడుగో (శకుం. పరి. II. పు. 33); అదె (భార.ఉ. III. 296); ఇల్లే, వారె; వీరె; (వీరె వచ్చిరి-భార. శల్య. II. 44); అవె,ఇవె; వాఁడుగో, వారుగో, వీరుగో; అదిగో, ఇదిగో, అవిగో, ఇవిగో; మొద.-ఇట్టి సందర్భములందు 'వాఁడొ, వారొ, వీఁడొ, వీరొ, ఆమెగో, ఈమెగో, మొదలగు రూపములు కలుగవు. వాఁడుగో, వీఁడుగో, వారుగో, వీరుగో, లు నేఁడును నెల్లూరు ప్రాంతమున వ్యవహారమున నున్నవి. కొన్ని ప్రదేశములలో నివి అడుగో, ఇడుగో, అరుగో, ఇరుగో, అను రూపములను పొందును. 'ఇదిగో, ఇవిగో' లకు వ్యవహారమున 'ఇదుగో, ఇవుగో' లనియు రూపములు గలవు.

ఏఁడు, ఏరు, లవై 'ఇ, ఈ,' లు చేరి ప్రశ్నార్థకము లగును. ప్రశ్న యందు ఏది, ఏవి, అనువాని తుది యిత్తునకు దీర్ఘమును గలుగును.

అతఁడేఁడీ (భార. ద్రో. I. 374); లక్ష్మణుఁడేఁడనుచున్ (భాస్క. యు. 1587); ఏఁడీ నా బలుమానికంబుల కొటారు (అచ్చ. రా. అ.); వారేరీ సిరి మూటగట్టికొని పోవంజాలిరే (భాగ. VIII.); ఏది యేదీ యిదిసాలఁ గొత్త (కళా. I.); ఏదీ (భాగ. VI. 310);- 'ఏఁడీ' కి 'వేఁడి' యనియు రూపము గలదు: 'పోఁడిగ నెందునుంగలఁడు పొమ్మను దానుని జిహ్వానుండియో వేఁడిర మా విభుండనెడి వేటికిడైత్యుని దృష్టి నుండియో' (భోజరా. I.); పార్థుఁడువేఁడీ (భార. ద్రో. III. 46); అయ్యవేఁడి (భార. ఆశ్వ. II. 31); వేరీ ... వీరుల్ (యతి - హరవి. III. 145); వేరి ? (భార. విరా, V. 322.)

ద్రావిడభాషల ప్రాచీనావస్థయందు 'అదు, ఇదు, ఉదు; అవు, ఇవు, ఉవు' అను రూపములుండెను; వీనిలో 'ఉదు, ఉవు' లన్ని ద్రావిడభాష లయందును వ్యాప్తముగఁ బ్రయోగింపఁబడలేదు. తెనుఁగున 'నాదు, మాదు, నీదు, మీదు, తనదు, తమదు; చేయదు' మొదలగు నిట్టి రూపములందు 'అదు' అనునదియు, 'చేయవు' మొదలగువానియందు 'అవు' అనునదియు నున్నవి. అదు, అవులు కన్నడమున నేఁడును గలవు. ఉదు, ఉవులు కన్నడమున నేఁడు కొన్ని క్రియాపదములందు మాత్రమున్నవి. తెనుఁగున 'అల్ల, ఇల్ల, ఉల్ల' లు గూడఁగలవు; 'అల్ల' ప్రసిద్ధిని దెలుపునని శ. ర. కారుఁడనెనుగాని 'అల్ల'యు, 'ఉల్ల' యు దూరమునందుండు వస్తువును నిర్దేశించు విశేషణములు; 'ఆ' అను నర్థముగలవి. 'ఉదు, ఉవు' లు దూరమునుగాక దగ్గఱయుగాక మధ్యమం

దుండు వస్తువని కాల్దువెల్లర్థము చెప్పెను. కాని, 'అదు' వలె 'ఉదు' కూడ దూరవస్తువును దెలియఁజేయునదే. కాల్దువెల్లు ననుసరించి నేటికొందఱు తెనుఁగులోని 'ఉల్ల' కు 'దూరముననుగాక దగ్గఱను గాక మధ్యమున నున్న' యని యర్థము చెప్పుదురు. కాని, యట్లుచెప్పుట సరికాదు. 'ఉల్ల' దూరపు వస్తువు నే నిర్దేశించునట్టి విశేషణము. శ. ర. కారుఁడు 'ఇల్ల, ఉల్ల' లను తన నిఘంటువునఁ జేర్చలేదు; 'అల్లను' నన్నయ వాడినాఁడు (ఆది. IV. 20; VI. 211, 264; అర. I. 115; III. 86.); 'ఇల్ల' ఉల్ల లను వాడలేదు. ఎఱ్ఱాప్రెగ్గడ 'ఉల్ల' ను వాడినాఁడు: ఉల్లకాంచనరథము (అర. VI. 153, 185), ఉల్లపద్మాకరముపొంత (అర. VI. 154); ఉల్లమహాగజంబు (అర. VI. 183); ఉల్ల (అర. VI. 152, 209; 213); నన్నయ 'ఇల్ల' యర్థమున 'ఈ' యనివాడియే సాధించినాఁడు; ఈ యున్న పొష్యపోలికి (ఆది. IV.)— నేటివ్యవహారమున 'ఉల్ల' లేదు. అల్ల, అల్లా (అల్ల+ఆ), అల్లక్కడ (అల్ల+అక్కడ); ఇల్లీ(ఇల్ల+ఈ) 'ఇల్లిక్కడ (ఇల్ల+ఇక్కడ), అని వ్యవహారమున నెల్లయెడలను నున్నది. అల్ల, క్కడ, ఇల్లిక్కడ, ఎల్లెక్కడ, అనునవి 'అల్లి+అక్కడ; ఇల్లి+ఇక్కడ; ఎల్లి+ఎక్కడ' అనియైనను విభజించి, 'అల్లి, ఇల్లి, ఎల్లి' అనునవి ఒకప్పుడు కన్నడము నందువలె తెనుఁగునను నుండెననియుఁ జెప్పికొనవచ్చును.

ఆ, ఈ, ఏ, లు.

ఆ, ఈ, లు నిర్దేశార్థక విశేషణములు; 'ఏ' యత్యర్థక విశేషణము. ఈ మూఁడిటిపై నితరపదములు చేరునపుడు గలుగుమార్పులు సంధిప్రకరణమునఁ దెలుపఁబడినవి. అ (ఇ; ఎ) చ్చ (చ, చ్చి, చొ) ట (టు); అ (ఇ, ఎ) వ్వ (వ, వు) ల; అ (ఇ, ఎ) చ్చొ (చొ) టు; మొదలగువాని మొదట ఆ, ఈ, ఏ, లు చేరియున్నవి; వాని నా సమస్త పదమునుండి వేఱుచేయవీలు లేదు.

ఆలోన్, ఈలోన్, అనునవి కాలార్థమునను దిగర్థమునను వాడఁబడినవి. కాలార్థమున: ఆలోన్ (భార. ద్రో. I 190, 197; III. 259; భీ. III. 236; విరా. III. 169); ఈలోనే (హరివ్రా. VIII. 97; భార. ద్రో. III.184); దిగర్థమున: ఆలోన్ (భార. ఆర. VII 397; భాస్క. సు. 24);- ఆచాలుట కోర్వవలయు (భార. విరా. III. 110 = దానికి, దానిని చేయుటకు); ఎఱుఁగనియట్లు లుండుటిది యే పురుషార్థము (భార. ద్రో. I. 223 = ఎట్టి); ఇదియే నాఁటి చందము (భార. ఆర. IV. 350 = ఎన్నడయినఁ గలదా); ఈ యా దేశంబనలేల (మను. I. 71— ఈ దేశము, ఆ దేశము, అనలేల).

సమీపవాచకములు.

సమీపవాచక సర్వనామ పదముల యేకవచనమునఁ దొలుత సమీప తత్సామీపవాచక సర్వనామములగు 'అది, ఇది, ఏది' అనునవియే వాడఁ

బడుచుండెను. నన్నయ వీనినే వాడియున్నాడు. ఇవి నేటివ్యవహారమునందును మహతీవాచకములుగనే యున్నవి గాని వానిని మిత్రత్వ నీచత్వములను దెలుపు నప్పుడే వాడుదురు. నన్నయ నీని నిట్టి యర్థభేదమున నుపయోగింపలేదు. ద్రౌపది, కుంతి, గాంధారి, అందఱకును నీ సర్వనామముల నాతఁడుపయోగించినాఁడు. అతని ననుసరించి కావ్యకర్తలందఱును వానినట్లే ప్రయోగించుచు వచ్చిరి. కాని, నన్నయకుఁ దరువాతికవులు మహత్యర్థమున వ్యవహారమందలి యితరపదములఁ గూడ వాడుచువచ్చిరి. ఏకవచనమునం దిట్లు స్త్రీలను గూర్చి 'అది, ఇది, ఏది' అనివాడుచుండినను బహువచనమున మాత్రము మహద్వాచకములతోఁబాటు 'వారు, వాండ్రు, వాండ్లు; వీరు, వీండ్రు; వీండ్లు; ఎవరు, ఎవ్వరు' అనుపదములే కలవు. మహతీవాచకపదములు గ్రంథములందును వ్యవహారమునందును మహద్వాచక పదము బహువచనములనే కలిగియున్నవి. ఏకవచనమునఁ బ్రథమేతరవిభక్తులందును మహతీతరామహద్వాచక పదములకు వలె వీనికిని రూపము లుండును; కాని, తృతీయా, పంచమీ, సప్తమ్యేకవచనములందు వీనికి 'దానన్, దీనన్, దేనన్' అనురూపములులేవు.

ఆ, ఈ, ఏ, లవై అమ్మ, అప్ప, అక్క, అనుపదములు చేరి స్త్రీలను నిర్దేశించును: ఆ యమ్మ, ఆ యప్ప, ఆ యక్క-ఇందు 'ఆ యమ్మ' 'ఈ యమ్మ' 'ఏ యమ్మ' అను నిండురూపములు నేఁడనంతపురము జిల్లాయందు వాడుకయందున్నవి. పామరస్త్రీలనయినను 'ఆ యమ్మ, ఈ యమ్మ, ఏయమ్మ' అనియే చెప్పవలెను. 'అది, ఇది, ఏది' అని నిర్దేశించినయెడల వారు తప్పుపట్టుకొందురు. 'అప్ప' అనునది స్త్రీవాచకముగ రాయలసీమయందు వాడఁబడదు; అది యచట కన్నడమునందువలె 'తండ్రి' యను నర్థముగలది; 'అప్ప=అక్క' అను వ్యవహారము తూర్పుజిల్లాలది. తూర్పుజిల్లాలయం దయినను 'రామప్ప, సోమప్ప' అను నపుడు 'అప్ప' పురుషునే బోధించును. 'అప్ప'ను 'అక్క' అనునర్థమున తిక్కన వాడినాఁడు (భార. విరా. II. 36, 39, 59; అను.I. 207; IV. 188; ఆశ్వ. II. 22;) అప్పాచెల్లెండ్రు (నిర్వ. III. 92); బెంగుళూరు ప్రాంతములలో 'అక్క' యని స్త్రీజన సామాన్యవాచకములుగ నుపయోగింపఁబడును. అక్కడ స్త్రీలను 'అక్కా' యని పిలుతురు; రామక్క, భీమక్క, మొదలగు వానియం దది స్త్రీమాత్రపరము. 'అక్క' కు సహోదర్యర్థమున నన్నయకాలమునుండియు ప్రయోగములు గలవు. అక్కసెలియండ్రు (భాగ. VIII. 183); అక్కాచెల్లెండ్రు (భాగ. VIII. 473); స్త్రీమాత్రపరముగ: సానెక్క (S. I. I. IV. 987.) అమ్మ, తుది ద్వితీయాల్లులలో నొకటిలోపింపఁగా మిగిలిన 'అమ' యనునది ఆ, ఈ, ఏ, లవైఁజేరి 'ఆయమ, ఈయమ, ఏయమ' అనియై 'ఆమె, ఈమె, ఏమె,' లుగా మార్పునొందినది: ఆయమ (భార. శాం. I.

7; ఆర. V. 304); ఇయ్యమ (భార. ఆశ్ర. I. 148) 'ఆపె, ఈపె, ఏపె, ఆకె, ఈకె, ఏకె,' అను సర్వనామరూపములు 'ఆ, ఈ, ఏ'లపై 'అప్ప = అవ; అక్క = అక' అనునవిచేరి యేర్పడినవని కొందఱనుతము. ఈ మతము సరియైనదో కాదో నిర్ణయింపలేము. ఆకె, ఈకె, ఏకె,లు కన్నడమున గలవు; దక్షిణ మహారాష్ట్రమందలి కన్నడమున నివి గౌరవార్థమునసే వాడఁబడుచున్నవి; 'అవళు, ఇవళు, యావళు' అనునవి గౌరవముచూపనలసిన వారియెడల నచట వాడరు. మైసూరు ప్రాంతమందలి కన్నడమున నిట్టి యర్థభేదములేదు. నాకంటె, నకట యుత్తమ యాకె యగుట చెప్పవలయునా? (పంభా. V.); తక్కినవానికిఁ బ్రయోగములు మృగ్యములు; ఈ రూపములన్నియు నర్వాచీనములు; శ్రీనాథుని కాలము వఱకునుగల గ్రంథములలో నివి కానరాలేదు.

'ఆ బిడ, ఈ బిడ, ఏ బిడ; ఆ విడ, ఈవిడ, ఏ విడ' అనునవియు మహాతీవాచక సర్వనామములుగ వ్యవహారమునఁ గలవు. వీనిలో మొదటిమూఁడును రాయలసీమలోని కొన్ని ప్రాంతములలో మాత్రము వినఁబడును; తక్కిన మూఁడును తూర్పు తీరపు తెనుఁగు జిల్లాలయందెల్ల వాడుకలోనున్నవి.

యత్కినుర్థక మహాతీవాచక సర్వనామముగు 'ఎవఁతె' అను దానికి వైయాకరణులు వివిధరూపాంతరములను జూపియున్నారు. ఆ రూపములు: 'ఎవ-' ఎవ్వ-, ఎవర్-, ఎవ్వర్- ఎవరి-, ఎవ్వరి,- అనువానిపై స్త్రీ శబ్దమునుండి పుట్టిన ప్రాకృతమందలి 'ఇత్థి' అనుదాని వికారములగు '-త, -తి, -తె,-తుక' అనువానిని జేర్చుటవలన నేర్పడుచున్నవి: ఎవత, ఎవ్వత, ఎవర్త, ఎవ్వర్త, ఎవరిత, ఎవ్వరిత; ఎవతి, ఎవ్వతి, ఎవర్తి, ఎవ్వర్తి, ఎవరితి, ఎవ్వరితి; ఎవతె, ఎవ్వతె, ఎవర్తె, ఎవ్వర్తె, ఎవరితె, ఎవ్వరితె; ఎవతుక, ఎవ్వతుక, ఎవర్తుక, ఎవ్వర్తుక; - 'ఎవరి-, ఎవ్వరి' అనువానిపై 'తుక' చేరదు.

ఇవియన్నియు వేర్వేఱు మండలములందలి రూపములుగాని, యేకమండలమందలి వివిధ సంఘములవారి వాడుకయందున్న రూపములు గానియైయుండును. '-తుక' తోడి పదములు వ్యవహారమున నాకు వినఁబడలేదు. తక్కిన వన్నియు నేఁడు సజీవములై యున్నవి. సన్నయ వీనిలో నొక్కదానిని గూడ వాడలేదు. తిక్కన 'ఎవ్వత' అనుదానిని రెండుసార్లుమాత్రము భారతమున వాడినాఁడు: 'ఎవ్వతనేని ధాత సృజియించెదగ్ మగవానిఁగాఁగ నా కొవ్వమిఁజేసి యట్టి నిను నుగ్మలి నేయగ నొల్ల (భార. భీ. III. 321); ఏనెవ్వతనైతినేమి (భార. అను. III. 222); శ్రీనాథుఁడీ రూపములను వాడినట్లగపడదు; ఎవ్వతెవీవు భీతహరిణేక్షణ యొంటిఁజరించె దోటలే కివ్వనభూమి' నని పెద్దన్న (మను. II) ప్రయోగించెను. తక్కిన రూపములకుఁ జాలనర్వాచీన కావ్యములనే వెదుకవలసియుండును.

వృత్తియందు పదములపై 'అది' చేరి మహతీబోధకమును నగును : ఆఁటదివో లె(భార. ద్రో. III. 201);అంటరానిదానిన్ (భార.శల్య. II.283); ఈ పిన్నది నాకూఁతురు (భార. ఆర. VII. 319); బూచిదానిన్ (మాతృ.శత. 40.) మొద.

ఏమి.

'ఏమి'ని సాధారణముగ నవ్యయముగఁ బరిగణింతురు. కాని, 'ఏది'వలె నదియు సర్వనామమే. 'ఏది, ఏమి' రెండును బ్రశ్నార్థకములు; రెండును బూర్వోక్త వస్తువును సూచించును: రెంటిమీఁదను విభక్తి ప్రత్యయములు చేరును. కాని, 'ఏమి'కి బహువచనరూపములేదు. 'ఏది' కున్నవి. ఉదా. ఏమి (భార. ఆది. I. 117; III. 211. VI. 240; VIII. 116); ఏమినీఁగ రాదయ్యె డినో(భార. భీ. I. 48); ఏమిటనైనన్ (భార. అశ్వ. II. 185); అద్దేవునియస్తమించుటేమిటన్ (భార. ఆర. VII. 423); ఎప్పుడెయ్యెడ నేమిట నెట్టులరయవలసె నమ్మెయి నారయుము (భార. విరా. II. 214); ఏమిటన్=ఎందువలన (భార. ద్రో. IV. 134); ఏమిటికితల్ (కళా. V. 51); ఇవి యేఁటిమాటలు (భార. ఆర. IV. 350; ఉ. IV. 37); ఏమిటివాఁడు (భార. భీ. I. 48); ఏమిటికి నలందురన్ (భార. ద్రో. II, 257); ఏమిటికి (భార. ద్రో. IV. 88; V. 105); ఏఁటికి (భార. ఆర. V. 385; కర్ణ. II. 72); కలుగనేఁటికిఁ దల్లులకడుపుఁజేటు (భాగ. I. 14); ఏమిటియందు (భాగ. IV, 720);— ఏమి గార్యమునకు (భాస్క. యు. 1813); అనుదానిలో 'ఏమి' 'ఏ' యను నర్థముగలిగి విశేషణ మగుచున్నది.— తక్కిన పదముల మీఁదవలె 'అది' యనునది 'ఏమిటి, ఏఁటి' అనువానిపైఁజేరి సనూనసు గావచ్చును : ఏఁటిది (భార. విరా. III. 225;)

అస్మదర్థక సర్వనామము.

ప్రథమైకవచనము: (i) ఏను (భారతకవులు 'ఏను' అనియే వాడిరి. 'నేను' ను వాడలేదు)- ఏనేలనడతు ధర్మేతరంబు (భార. ఆర. VII. 338); మాయుద్దైవము యేనేమి సేయుదాన (భార. విరా. II. 62); అనికిఁ జాలనేను (భార. విరా. IV. 59); ఏనుగట్టువాలుదానను (భార. విరా. I. 298); ఏను విదపటనడిగియెద (భార. శల్య. II. 333); ఏనులోనుగా (భార. శాం. VI. 18); ఏనట యొక్కెడ నొక్కరుఁ గానఁగ బోదునఁట (భార. శాం. VI. 581); ఈ విధమేను నచ్చి (హరి. పూ. IV. 181); ఏను నతఁడు నయినన్ (హరి. పూ. IV. 122); ఇప్పుడేను రాకుండ నొకండు వచ్చి మతియొండునె (మను. II.48); హల్లుపరమయినపుడు 'ఏను' లోని తుది 'ను' వర్ణము వైకల్పికముగ లోపించును. ఏమున్న వెఱతునటరా (భాస్క. బా. 199).

(ii) నేను (ఇది యర్వాచీనరూపము); నేనై చేయఁగవలసిన (ఉ. రా. పు. 33); నేను (పాండు. IV. 158); ఇపుడు వ్యవహారమున 'ఏను' లేదు. పామరజనులు 'నాను' అనియు నందురు. 'నాను' అనునది తర ద్రావిడభాషలయందు సర్వసామాన్యము.

ప్రథమా బహువచనము: (i) ఏము: కావ్యములం దీ రూపమే చాల తఱచుగఁ గాన్పించుచున్నది. నిక్కమున కేమును డస్సితిమి (భార. విరా. I. 154); ఏమయి = మేముస్వయముగా (ప్రభా. III. 71)

(ii) మము: నేను కౌరవుల ప్రాఁతలము (భార. విరా. I. 285); మేము గోటివచ్చెదము (వరాహ. X. 69); పామరజనులు 'మాము' అనియు నందురు. నేటి వ్యవహారమున 'ఏము' లేదు.

(iii) నేము: (S. I. I. IV. 280; 802; భార. ఆర. V. 199, 200;)- ఇతర ద్రావిడభాషలయందు 'నామ్, నావు' మొద.

(iv) అస్మద్యుష్మ దర్థకము : మనము: మనమందఱు నోడుఁబోఁగి, (భార. ద్రో. V. 102); ఇప్పుడు మనమంత గాలుద్రవ్వవలవదు (భార. విరా. V. 10).

ద్వితీయైకవచనము: (i) నన్ను (క): నన్నుఁగూర్చి (పాండు. IV. 191); నన్ను సైఁచునె (హరి. పూ. V. 224.).

(ii) నను (క): నను మిగిలి జగతిఁ గల్పించినవాఁ డెవఁడు (వరాహ. V. 224);

(iii) నక: నక బతిచెక (భార. విరా. II. 176); సహించునె నక్ మరుఁడు (భార. విరా. II, 296); నక = నన్ను (పాండు. II. 207);- నేటి వ్యవహారమున 'నన్ను' మాత్రమున్నది.

ద్వితీయా బహువచనము: (i) మమ్ము(క): నుమ్ముఁ గినియకుము (భార. అను. I. 76).

(ii) మము (క); మమునాపదలకుఁ బాపితి (హరి. ఉ. IX. 255). మముఁజింతం బాపరాదోక దే(భా. ఉ. III. 72); మము న్నవ్యాకులచిత్తులక్ (భాగ. VI. 28); మముఁబోంట్లు (భార. భీ. I. 12); మముఁ బోఁటులు (భార. ఉ. II. 97; IV. 248);- 'మమ్ములక' అనికవులు వాడినట్లు గానరాదు. -'మమ్ము' అనిమాత్రము నేటి వ్యవహారముననున్నది- 'మమ్ములను' అనునది. 'మమ్మల్ని' అనినేఁడు వినఁబడుచున్నది.

(iii) అస్మద్యుష్మ దర్థకము: మనలక; ఇది నేటి వ్యవహారమునను గలదు.

తృతీయైక వచనము: నాచేత (చే, తోడ, తో); నాచేత నిన్ను విని యపుడ పుత్తెంచె (భార. ఉ. IV. 280); బహు. మాచేత (చే, తోడ, తో); మనచేత (చే, తోడ, తో):—మనలచేత (చే, తోడ, తో) అనురూపములను గవులు వాడినట్లు కాన్పింపదు. ఆ రూపములువ్యవహారమున లేవు. 'మనలచేతను' అని బాలవ్యాకరణ కారుఁ డుదాహరించుట ప్రమాదజనితము.

చతుర్థ్యేకవచనము: నాకై, నాకొఱకు; బహు. మాకై, మాకొఱకు; మనకై, మనకొఱకు;- మనలకై, మనలకొఱకు, అని కవులు వాడిన ట్లగపడదు. అవి వ్యవహారమున లేవు.

పంచమ్యేకవచనము: నా వలన (కంటె); బహు. మావలన (కంటె); మనవలన (కంటె)—మనల వలన (కంటె) అను రూపములు కావ్యములందు గానరా లేదు. వ్యవహారమున లేవు.

షష్ఠ్యేకవచనము (i) నా; బహు. మా, మన; 'మనల కొలఁదులు' అని రామాభ్యు. VI. 72 లో నున్నది. పూర్వకవులు దీనిని వాడలేదు; వ్యవ హారమున నిది లేదు.

(ii) నాదు: నాదుకొఱకు (భాస్క. కి. 329); నాదుమీఁదనా (కళా. V. 39); బహు. మాదగు (విష్ణుపు. V. 86); మనదగు; - 'మనలదగు' అని కనఁబడలేదు; పై రూపము లెవ్వియు లోకమున వినఁబడవు.

(iii) నాకు (లో, లోపల); బహు. మాకు (లో, లోపల); మనకు (లో, లోపల); - 'మనలకు (లో, లోపల)' అని కావ్యములఁ గనఁబడ లేదు. లోకమునను వినఁబడవు.

సప్తమ్యేకవచనము: నాయందు; బహు. మాయందు, మనయందు; - 'మనలయందు' అని కావ్యములందుగాని వ్యవహారమునఁగాని లేదు.

యుష్మదర్థక సర్వనామము.

ప్రథమైకవచనము: ఈవు, నీవు; బహు. ఈరు; మీరు; ఈరలు, మీరలు; - ఇందు 'ఈవు, ఈరు, ఈరలు' ప్రాచీనములు; నేటివ్యవహారమున లేవు; 'మీరలు' కూడ నేటి వ్యవహారమున లేదు: నీవెక్కడ బుద్ధి తెరువు లెక్కడ (భార. ఆర. VII. 297); శత్రులోకమునకు నీవు వధ్యుఁడవుగావు (భార. ఆర. VII. 286); - ఈరు (భార. ద్రో. V. 38; విరా. V. 123); - 'మీరు' 'మీర్' కూడ నగును: (భార. ఆర. V. 383); - మీరలు (భార. శాం. II. 2; ఉ. IV. 140); మొద. ద్వితీయైకవచనము: నిన్ను, నిను, నిన్; బహు: మిమ్ము, మిమ్ములన్; - నేఁడు 'నిను, నిన్, మిము', అనునవి వ్యవహార మున లేవు—నిను: ఏ పుణ్యరాలొకో యిప్పుడు నినుఁ బుత్రుగాఁ గాంచుటకు

మేలికలనుగాంచు (భార. ఆర. VII. 344); నినుగఱే (భార. భీ. III. 250); నిన్: పాపంబు నిన్ దెల్కొనున్ (భార. ఆర. VI. 192); మిముఁబోటులకున్ (భార. ఆర. VI. 366); మిముఁజూడఁబడయఁగంటి (భాస్క. ఆర. I. 106); మిముఁబోఁటి (భాగ. I. 449); మిముఁబోంట్లు (భార. శాం. III. 294; శల్య. I. 42); మిమ్ములన్ (భార. ఉ. I. 26) - వ్యవహారమున 'మిమ్మల్ని' అని నేఁడు వినఁబడుచున్నది. తృతీయైకవచనము: నీచేత (చే, తోడ, తో); బహు. మీచేత (చే, తోడ, తో); - మీ (ఈ) రల చేత, మిమ్ముల చేత, మొద లగురూపములు కావ్యములందును వ్యవహారమునందును గానరావు. చతుర్థ్యేక వచనము: నీకై (కొఱకు); బహు. మీకై (కొఱకు); - మీ (ఈ) రలకై, మిమ్ములకై, లేవు—పంచమ్యేకవచనము: నీవలన (కంటె); బహు. మీవలన (కంటె); మీ (ఈ) రలవలన (కంటె) లేవు. షష్ఠ్యేకవచనము: నీ, నీదు; నీకు (లో, లోపల) బహు. మీ, మీదు; మీకు (లో, లోపల); - మీలోపల నొకగోవు (భార. అను. III. 83); మీలో నభిమన్యుఁడు లేఁడేమో (భార. ద్రో. II. 233); మీలోమీ రెరవుపడందగునే (భార. ద్రో. V. 371); నీదైన (భార. ఆర. V. 346); నీదు మహత్త్వ మెంతయుం బిట్టలుగాదె (భార. ఆర. V. 223); నీదు నైపుణములకెల్లఁ దలకట్టు (హరి. ఉ. VII. 161); నీదువైన (భాగ. X. i. 1482); నీదగు రాజ్యలక్ష్మి (భాస్క. అయో.); మాదగు (విష్ణుపు. V. 86); మీదైన కరుణ (భార. ఆర. V. 185); - (ఈ) మీరల (కు, లో, లోపల), అనురూపములుగాని, మిమ్ముల (కు, లో, లోపల) అనురూపములుగాని లేవు. సప్తమ్యేకవచనము: నీయందు; బహు. మీయందు; - మీరలందు, మిమ్ములందు, అనురూపములు లేవు.

ఆత్మార్థక సర్వనామము.

ప్రథమైకవచనము: తాను, తాన్, తా; బహు. తాము, తారు, తమరు. ఇందు 'తారు' కావ్యములందు మాత్రమున్నది; నేఁడు వ్యవహార మునలేదు; నన్నయ 'తారు'ను వాడినాఁడు; 'తాము'నువాఁడలేదు. 'తమరు'కు పదునాఱవశతాబ్దమునకుఁ బూర్వమందు ప్రయోగములు కాన్పించవనితోఁచు చున్నది. 'తాము'ను నేఁడాత్మార్థమందే కాక యుష్మదర్థమందును వాడు దురు; 'తమరు' కేవలము యుష్మదర్థమందే వాడఁబడుచున్నది.

ద్వి. ఏ. తన్ను, తను, తన్; ద్వి. బ. తమ్ము, తము ('తమ్ములన్' లేదు); తృ. ఏ, తనచేత (చే, తోడ, తో); తృ. బ. తమచేత (చే, తోడ, తో); చ. ఏ. తనకై (కొఱకు). చ. బ. తమకై (కొఱకు); పం. ఏ. తనవలన (కంటె), పం. బ. తమవలన (కంటె); ష. ఏ. తన (కు, లో, లోపల). ష. బ. తమ (కు, లో, లోపల); స. ఏ. తనయందు, స. బ. తమయందు.

అత్యంతదయాంతరంగుఁడు గృతాహితభంగుఁడు దానుఁ దమ్ముఁడున్ (భార. ఆర. VII. 154); కర్మశమము తానై కలుగున్ (భార. భీ. I. 202); ఏమీ పౌండ్రుఁడు దానుఁ జుట్టములునై యేతెంచెనే (హరి. ఉ. VI. 203); అతనికిం దాం బుట్టిరి (S. I. I. VI. 628; ఇందు 'తాము = తాం'); నోము ల్‌వేయును నొంచి తా అంకాడంగఁ దొడంగినట్లు (ఒం. రఘు. శత. 6); తారు (అర. V. 58, 307, 373, 409; అను. V. 247; సౌ. I. 27); తార = తారే (విరా. II. 35; భీ. I. 204); తన్నుమఱచి (మను. VI. 34); తన్నుఁ గాన రాక పగిది వీచినన్ (నిర్వ. VIII. 24); తనుఁగొల్వఁగన్ (భార. ఆర. VII. 37); తనుమెఱసి (భార. విరా. I. 140), తనున్ = తన్ను (భార. ఆర. VII. 37; ద్రో. I. 22; 24; శాం. VI. 394); తనుఁ జుట్టిరా (ఉ. హరి. II. 84); తనునగరె (నిర్వ. V. 90); తననున్ (హరి. పూ. IV. 88; ఇది యపూర్వ రూపము; గణముకొఱకై యుండును); తన్ = తన్ను (కాశీ. II. 80); తన విల్లునిల్పి (భార. భీ. III. 401); తప్పతనదెన లేదు (భార. ఉ. IV. 5); తన యిచ్చినదివియ (S. I. I. IV. 1008); తమ తల్లిందండ్రికి (S. I. I. IV. 751); తమతల్లితండ్రికి (S. I. I. IV. 919: గౌరవార్థమున నేకవచనమునకు బహువచనము); తమకట్టించిన శనివారమండపము (S. I. I. V. 138- గౌర వార్థమున ఏక. వ. కు బహువ.) తమతల్లి దండ్రిం గారికిన్ని (S. I. I. IV. 789- గౌరవార్థమున ఏకవ. నకు బహువ.)-తనదులోనన్ (పాండు. IV. 78, గణముకొఱకు కర్కార్తి); తనకెదిరి (భార. భీ. I. 48); భీష్మునకుఁదనయందు గలిగె భంగంబు శిఖండిచేత (భార. భీ. I.); హంసి తానయై ధరణికిడిగ్గి (ప్రభా. III. 8).

'తారు' నుండియేర్పడిన ప్రథమేతర విభక్తి రూపములులేవు. 'తమరు' నుండి 'తమరిని, తమరిచేత, తమరితో, తమరికొఱకు, తమరివల్ల (కంటె), తమ రిని (లో, లోపల), అనురూపములు వ్యవహారమునందుగలవు. కావ్యములందు లేనట్లే తోచుచున్నది.

'తాను' పదమును దాని యితరవిభక్తి రూపములును నాత్మార్థమునఁ బ్రథమపురుష సర్వనామము లగుటయేకాక యితరార్థములందును నుపయో గింపఁబడినవి.

దానవి తనకున్ (= నాకు) మగడవగుమనిన (భాస్క. అర. I. 145); తన్‌గొల్వ నేఁబోయెదన్ (భాస్క. కి. 515 = అతనిని); ముల్లోకముల కెల్ల ముత్తవన్నాకుఁ దల్లివిగాన నాతల్లి ! నీయట్టి తల్లివి గలుగంగఁదనకు (=నాకు) రోగంబు నెల్లెడ బొందంగ నెట్లుండవచ్చు (బసవపు. పు. 70); వెనిమిటితన్నుఁ

(= నన్ను) జంపినఁ జంపనిమ్ము అనుచుఁ దూపొడువ కే నరిగితినపుడు (బసవపు. పు. 66); ద్విజులము దార (= మనము) యంత్యజులముగాక ద్విజులమే యని చాఁగిపెండియు మ్రొక్కి (పండితా. పు. 159); కునుమాస్త్రహతికిఁదా (= నేను) గుఱియైతి (పండితా. పు. 333); దొడ్డవ్రోతనకు (= నాకు) నీతోడి కూటంబు (పండితాపు. 339); తన కిండు పోయిన ననసేల (= నాకు; పండితా. పు. 482); తా రామభద్రుండన్ (=నేను) (భాగ. I. 17); తా (=అతఁడు) వచ్చె సుదర్శనాయుధుఁడు (భాగ. X.); ఏమఱకుండని తాను వ్రబోధించె (= అతఁడు) (భార. ఆది. VI); నీవు సెప్ప నొడికంబుగఁ బూనిన యీ ప్రబంధముం దనకిపు డంకితంబు ప్రమదంబుగఁ జేయుము (=నాకు) (రుక్మాం. I.); మొద.

"కర్తృబహుత్వంబునఁ దనతనకుఁ దమతమయుననగు" (ప్రౌఢ. పు. 37); తమతమపుత్త్రుఁడుగాఁ జిత్తములం జేకొని దయను బృథగ్భావములేక ముదంబునఁ బెంచిరి (భార. ఆర. III.) తమతమయొద్దిబలంబులు (భార. విరా. V. 65); - కాని, అందఱు తనతనమది నున్న తెఱఁగుఁ దథ్యమఁ జెపుఁడా (భార. విరా. I. 65); తీర్చికొనుఁడు తనతన వాహనములు (భార. విరా. IV. 89); మొద.

తనుదాన్, తనుదాన (నె), తనంతనె అనువాని కితర సహాయములేక యని యర్థము: తనుదా (భార. విరా. I. 103); తనుదానదాచికోలు (భార. ఉ. I. 348); తనుదానె కాఁగిలించెను (సిం. నార. శత. 30); తనంతనె (భాగ. IV. 699); తనుదాన లొఁగిన పచ్చకప్పురపుర జము (మను. II); ఇట్లే, వానికి వాఁడె, వీనికి వీఁడె, నాకు నేనే; మొద.

'తమకతమకతనియు' (భార. ఆర. VII. 76; దో. II. 71; భీ. II. 342) = 'ఎవనిమట్టుకువాఁడు తనియు' అని యర్థమగునేమో.

'షష్ఠ్యంత త దేత ద్యుష్మ దస్మ దాత్మ శబ్ద పూర్వకం బంతట శబ్దంబు పృథగర్థకంబగు: వానియంతట వాఁడున్నాఁడు. మొద.' (ప్రౌఢ. పు. 43).

సంఖ్యావాచకములు.

ఇంతకుఁ బూర్వము ఏకవచనము బహువచనము అను వానిని గూర్చి ముచ్చటించి యుంటిమి; కాని, ఏక, బహువచన పరిజ్ఞానమున మాత్రమే వ్యవహారము సాగదు. ఒకటి కంటె నెక్కువయగు వస్తువు లెన్నియో సరిగ నిర్ణయింపవలసి యుండును. అప్పుడు సంఖ్యలను బ్రత్యేకముగఁ దెలియఁ జేయు శబ్దములు కావలసి యుండును. కాని, అనంతమయిన సంఖ్యాసముదాయ మంతటిలోను నొకొక్కదాని కొకొక్క పదము నేర్పఱుచు కొనుటకు సాధ్య ముకాదు. కావునసే యాయా భాషావర్గము లందలి భాషలను మాట్లాడువారు

సంఖ్యల పేళ్ల విషయమున నొక మితి నేర్పఱుచుకొని అంతకు పై సంఖ్యలను జెప్పవలసి నప్పు డన్ని మితులును బై ఁగా మిగిలిన విడివస్తువుల సంఖ్యను దెలుపుకొనఁ జొచ్చిరి. ఒక్క భాషలోనే యనేక విధములగు సంఖ్యామితి వాచక పదము లుండవచ్చును. తెనుఁగున నన్నిటి కంటె తక్కువ వర్గము 'జత'; ఇందు రెండేసి వస్తువు లొక మితిగ నేర్పడును; దేహావయవములలో కన్నులు, చెవులు, ముక్కుఁ జెరమలు, చేతులు, కాళ్లు, అన్నియు జతలుగా నున్నవి. తల్లి, తండ్రి; అలు, మగఁడు; పుంజు, కోడి; ఉపాధ్యాయుఁడు, శిష్యుఁడు; అని యీ రీతిగ రెండు రెండ్లుగ జతలు కనఁబడుచున్నారు. కావున జతలుగ లెక్కించుట స్వాభావికమే. రెండు రెండుగఁ గానవచ్చు వస్తువుల సంఖ్యకు వేర్వేఱు పేళ్లును నుండవచ్చును; అందొకపే రొకవిధమగు వస్తువుల కును నితరము లితరములగు వస్తువులకును మాత్ర ముపయోగింపఁబడును; కొన్నివస్తువుల విషయమున రెండు, మూఁడు పదములను గూడ నుపయోగింప వచ్చును; ఉదాహరణమునకుఁ దెనుఁగున 'కవ, జంట, జత, దోయి' మొదలగు పదముల నుపయోగింపవలసి వచ్చినప్పుడు 'అడుగుదోయి' అందురుగాని అడుగుఁగవ, అడుగు జంట (జత), అని యనరు. 'క (చ) ను దోయి', క (చ) నుఁగవ' అందురుగాని 'క (చ) ను జత, క (చ) ను జత' అని యనరు; 'చెప్పుల జత' అందురుగాని చెప్పుల కవ (జంట, దోయి) అని యనరు. 'తమ్ముఁదోయి' (భార. అశ్వ IV. 143) అను ప్రయోగము గలదు. ఇట్లే యింకను నీ విషయ మున నెంతయో వైచిత్రి గలదు. వస్తువుల నెంచునప్పుడు రెండు (మూఁడు, నాలుగు, మొద.) జతలుమ బై నొకటియు నేర్పడును; కాని, యీ సంఖ్యా పద్ధతివలన ఒకటి, రెండు, మూఁడు, మొదలగు సంఖ్యావాచక పదముల ప్రయోజనము లేకుండఁబోదు. వస్తువులను మూఁడు మూఁడులుగా నెంచు నంప్రదాయము తెనుఁగున లేదు; నాలుగులుగా నెంచుట గంజాము జిల్లా యందున్నది; నాలుగు వస్తువుల సమూహమున కచట 'పుంజీ' యందురు' వస్తువుల నెంచునప్పుడు రెండు పుంజీల ఒకటి, మూఁడు పుంజీల మూఁడు, పది పుంజీల రెండు, అని యీ రీతిగఁ జెప్పుదురు. కాని, యిందువలనను సాధారణ సంఖ్యల యావశ్యకత తొలఁగిపోదు. 'పుంజీ' అను పదము గంజాము జిల్లాకు దగ్గఱగ నివసించు సవరల భాషలో 'ఉంజీ' అని కాన్పించుచున్నది. తెనుఁగు వారా పదమును సవరలనుండి గ్రహించిరో సవరలే తెనుఁగువారి నుండి గ్రహించిరో చెప్పలేము. పండ్లు, కాయలు, పిడుకలు, మొదలయిన కొన్ని విధ ములైన వస్తువులను మాత్ర మే పుంజీలుగ లెక్కింతురు. పుంజీల లెక్క మఱి కొన్ని తెలుగు జిల్లాల యందును నుండిన నుండవచ్చును; కాని, యిది సర్వ సామాన్యము కాదు. ఐ దైదులుగఁ గూడఁ దెనుఁగున లెక్కించుట

గలదు; ఐదు వస్తువుల సముదాయమునకుఁ 'చేయి' అని పేరు. చేతివై నైదు వ్రేళ్లున్నవి గనుక వానిని బట్టి లెక్కించుట లోకమందంతట నాచారముగ నున్నది. పుఁజీలుగ లెక్కించు నస్తువులనే చేతులుగ లెక్కింతురు. ఆఱు, ఏడు, ఎనిమిది, తొమ్మిదేసి వస్తువుల సమూహములకుఁ దెనుఁగునఁ బ్రత్యేకముగఁ బేళ్లులేవు. 'పదేసి' గ లెక్కించుట సర్వసామాన్యము. ఈ పద్ధతి యిండో-యూరోపియను భాషలయం దెల్లఁగలదు. పదులుగ లెక్కించు దశాంక పద్ధతిని, నున్న నుపయోగించు పద్ధతిని హిందూ ఆర్యులు కనుఁగొనిరని చెప్పుదురు. పూర్వకాలపు రోమనులు పండ్రండులుగ లెక్కించుచుండిరి. అట్టి పద్ధతి కింగ్లీషున 'డూఓ-డెసిమల్ (Duo-decimal) పద్ధతి' యని పేరు. నేఁ డింగ్లీషు నెలల పేళ్లలో నా సంఖ్యాపద్ధతి కొంత నిలిచియున్నది. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, డిసెంబరు, నెల లింగ్లీషున నేఁడు తొమ్మిది, పది, పదకొండు, పండ్రండవ నెలలుగనున్నవి; కాని, వాని వ్యుత్పత్యర్థమునుబట్టి చూచిన యెడల నవి ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదియవ నెలలు కావలసినది. ఇరువదులుగ నెంచుటయుఁ దెనుఁగునఁ గొన్ని మండలములందు గలదు. నేటి వైశాచీభాషలయందెల్ల సంఖ్యామాన మీపద్ధతి ననుసరించియే యున్నది; ముండాభాషలయందు దశాంక పద్ధతియు వింశత్యంక పద్ధతియుఁగూడఁ గలవు. అందు 'ఏఁబది' అనుటకు 'రెండిరువదులపది' అను నర్థమునిచ్చు పదముల నుపయోగింతురు. 'ఇరువదియైదు' కు 'పాతిక' అని తెనుఁగున వ్యవహారము గలదు; ఇది 'పాదికా' (=నాల్గవభాగము) శబ్దభవము; నూటిలో నాల్గవభాగమని యర్థము; ఒకటిలో నాల్గవభాగమునకును 'పాతిక' యనియే యందురు: 'మూఁడు ముప్పాతిక,' మొద. రాజమహేంద్రవరమున 'ఎనుబదు' లుగ లెక్కించి అట్టి వర్గములకు 'పణము' లందురు. 'నూఱు, వేయి, లక్ష, కోటి' మొదలగు వ్యవహారము దశాంకపద్ధతి ననుసరించిన సంఖ్యావాచక పదముల క్రమము.

భరతవర్షమందలి యార్యభాష లన్నిటియందును దశాంకపద్ధతియే యున్నది. సంస్కృత మందును నట్లే కలదు. వింశతి=రెండుపదులు; త్రింశత్=మూఁడుపదులు; చత్వారింశత్ = నాలుగుపదులు; పంచాశత్ = అయిదుపదులు; షష్టిః = ఆఱుపదులు; సప్తతిః = ఏడుపదులు; అశీతిః = ఎనిమిదిపదులు; నవతిః = తొమ్మిదిపదులు; మొద. వింశతి, షష్టి, సప్తతి, అశీతి, నవతి, శబ్దములలోని తుది 'తి' వర్ణము 'పది' యను నర్థముగలది; అది కేవలము స్త్రీ ప్రత్యయముకాదు. అది ప్రాకృతమున 'ది, యి, ఇ,' లుగ మాఱును; తెనుఁగున పది, ఇరువది, ఇరువయి, మొదలగు వాని తుదివర్ణముల నీ సందర్భమున స్మరింపవచ్చును. 'పది' కి పూర్వమందు రెండు, మూఁడు, మొదలగు

పదములనుజేర్చి ఇరువది, ముప్పది, మొదలగు నర్థమిచ్చు సంప్రదాయమున సంస్కృత ద్రావిడభాషలకు సామ్యముగలదు. సంస్కృతమునఁ దొలుత 'తొమ్మిది' ని దెలుపుపదము ప్రత్యేకముగ లేకుండి యుండవలెను; కావుననే 'క్రొత్త' అను నర్థముగల 'నవ' అను పదము సంస్కృతాంకములందు చేరినది. పందొమ్మిది, ఇరువది తొమ్మిది, మొదలగు వానిని దెలుపుటకును సంస్కృతమున పదములు లేకుండెను; వానిని దెలుపుటకు వానిపై యంకెలగు 'వింశతి, త్రింశత్, చత్వారింశత్' మొదలగు పదములకుఁ బూర్వమందు 'ఊన' అను అనుపదమును సంస్కృతమున మాట్లాడువారు చేర్చుకొనుచుండిరి. 'ఊన' అను పదమునకు 'ఒకటి' అని మొదటి యర్థము. ఇదియే లాటిను: ఊనుస్; గ్రీకు: ఓయ్‌నోస్; ఇంగ్లీషు: వన్, యూనిట్, యూనియన్, మొదలగు పదములందు గానవచ్చుచున్నది. అది చేరునప్పుడు మధ్యమపదలోపి సమాసమేర్పడి ఊనవింశతిః అనఁగా 'ఒకటి (తక్కువ) ఇరువది, ఊనత్రింశత్ = ఒకటి (తక్కువ) ముప్పది' అనునర్థములు గలిగినవి; దీనిని బట్టి సంస్కృతమున 'ఊన' పదమునకు 'తక్కువ' అనునర్థము గలిగినది; పాదోన = పాతిక తక్కువ; మొద. ద్రావిడభాషలయందును దొలుత 'తొమ్మిది' కిఁ బ్రత్యేకముగ మాటలేకుండనుండవలెను. కాని, సంస్కృతమునుండి ద్రావిడులు 'నవ' అనుపదమును గ్రహింపక 'ఊనవింశ'తీత్యాది సంప్రదాయము ననుసరించి 'పది'కిఁ బూర్వమందు దామును 'ఊన' పదమును జేర్చికొని యుందురు. ద్రావిడభాషలయందును 'ఊన' పదము 'ఒం, ఒణ్-డు, ఒణ్-ణు; ఒన్-దు' మొదలగు పదములయందు గాన్పించుచునే యున్నది. 'పది'కిఁ బూర్వమం దిట్లు 'ఊన' పదమును జేర్చుకొన్నను ద్రావిడులు పందొమ్మిది, ఇరువదితొమ్మిది, మొదలగు చోట్ల 'ఊన'ను జేర్చుట మానుకొనిరి; 'ఏక'నుండి 'అష్ట'వఱకును క్రిందిపదికి జేర్చి, 'తొమ్మిది'కిఁ బ్రత్యేకముగ నేర్పడిన పదమునుగూడ నట్లే చేర్చుట వారికి స్వాభావికముగనే కాన్పించెను. 'నవ'ను క్రింది 'దశత్తు'కుఁ జేర్చుట సంస్కృతమునను లేకపోలేదు: చూ. 'నవనవతిః' మొద. కొన్ని 'దశత్తు'లకుఁ బూర్వమందు 'నవ' చేరకుండుట సంస్కృత భాషా సంప్రదాయమున నిలిచినది. కాని, సంస్కృతమునకు సంబంధించిన యన్ని యాధునిక భాషలందును 'నవ'తో సంబంధించిన పదము క్రిందిదశత్తుకు చేరుచున్నది.

సంస్కృత సంప్రదాయమునకును ద్రావిడ సంప్రదాయమునకు పదులకుఁ బైయంకెల పరిగణనమున భేదముగలదు. సంస్కృతమున నాయా దశత్తులకుఁ బైనున్న విడి యంకెలను దెలుపు పదముల నా దశత్తులను దెలుపు పదములకుఁ బూర్వమందు చేర్తురు; ద్రావిడ భాషలలో వానికిఁ బరమందు చేర్తురు. ఏకాదశ, ద్వావింశతిః, త్రయస్త్రింశత్, చతుశ్చత్వారింశత్ = ఒక

టింబది, రెండునిరువది, మూఁడున్నొప్పది, నాలుగున్నలువది మొదలయినవి. ద్రావిడము : పదునొకండు, ఇరువది(యు)రెండు, ముప్పది(యు)మూఁడు, నలువది(యు)నాలుగు; మొద. సంస్కృతమునం దిట్లున్నను దానికి సంబంధించిన కొన్ని ప్రాచీనాథుని కార్యభాషలయందును ద్రావిడభాషల యందువలెనే యెక్కువగనున్న యంకెలను దశత్తులకుఁ బరమంచుచేర్చు సంప్రదాయము లేకపోలేదు. ఇంగ్లీషున పదకొండు నుండి పందొమ్మిది వఱకును సంస్కృత సంప్రదాయమున్నది. ఇరువదికిఁ బై సంఖ్యలయందు ద్రావిడమునందలి సంప్రదాయము వంటిదే యున్నది. థర్‌టీన్ (Thirteen) = మూఁడుంబది; ఫోర్‌టీన్ (Fourteen) = నాలుగుంబది; నైన్-టీన్ (Nineteen) = తొమ్మిదింబది; మొద. కాని, ట్వెంటి-వన్ (Twenty-one) = ఇరువదియొకటి; థర్టీ-టూ (Thirty-two) = ముప్పదియు రెండు; మొద. జర్మను మొదలగు భాష లిప్పటికిని నీ విషయమున సంస్కృత సంప్రదాయమునే యనుసరించుచున్నవి. ప్రాచీన ప్రాకృతములలో సంస్కృత సంప్రదాయమే యున్నను నేటి వైశాచీభాషలలో ననేకములందెక్కువయగు నంకెలను క్రింది పదులకుఁ జేర్చుటయే సంప్రదాయముగ నున్నది. ఇండియాలోని నేటి కొన్ని యార్యభాషలు సంస్కృత సంప్రదాయమును, కొన్నివైశాచీ సంప్రదాయము ననుసరించుచున్నవి. వైశాచి ననుసరించిన వానిలో ద్రావిడభాషలు చేరినవి.

ద్రావిడభాషలకు ప్రాకృతభాషలయందు గాని నేటి ద్రావిడేతరార్యభాషలందుగాని సంఖ్యావాచకపదముల విషయమున నెక్కువపోలికలు కనఁబడవు. యూరోపియనుభాషలందును ఐరేనియను భాషలందునుగూడ వీనికెక్కువ సామ్యము గాన్పింపకున్నది. సంఖ్యావాచకపదములు ద్రావిడభాషలయందు ప్రత్యేకముగఁ బుట్టినవొ, లేక నేఁడు ప్రచారమునుండి తొలఁగిపోయే వైశాచ్యాది భాషలనుండి యైన వానియందు చేరినవొ నిర్ణయించుట కష్టము. ఐరేనియనుభాషలయందలి స్వరపరిణామ సంప్రదాయమును బట్టియు, నేటి కొన్ని వైశాచీ భాషలయందలి కొన్నిరూపములను బట్టియు నాలోచించి పరిశోధన చేసినయెడల ద్రావిడ సంఖ్యావాచకపదముల స్వరూప నిర్ణయమున కొక సూత్రము చిక్కునేమో వెదుకవలసియున్నది. అట్టి ప్రయత్నము చేయుటకు ద్రావిడభాషలయందలి ఒకటినుండి పదివఱకుఁ గల సంఖ్యలఁ దెలుపు పదముల నొకచోటఁ జేర్చి యితరభాషలయందు వానిని బోలినపదము లున్నచో వానిని జూపి, లేనియెడల వ్యుత్పత్తి నూహింపవలసియున్నది.

[త. = తమిళ్; కొర్. = కొర్వి (బెల్గాము); కై. = కైకాడి (షోలాపూరు); మ. = మలయాళము; క. = కన్నడము (బెల్గాము); కు. = కురుఖ

(పలమన్); మల్ = మల్తో; కూ = కూఇ (ఖోండ్ మలలు); గో = గోండీ (మండ్ల); తె = తెలుఁగు; బ్రా = బ్రాహూఇ (కలత్.)]

ఒకటి

త. ఒన్ఱు, ఒరు, ఓక్; కోర్: ఒణ్డ్; కై: వణ్ణ; మ. ఒరు: క. ఒన్దు; కు. ఒట్టా; మల్, ఒర్త్, ఓణ్డ్-ఒన్స్; కూ. రొ(ణ్డి), ఏక; గో. ఉణ్డీ; తె. ఒకణ్ణు, ఒణ్ణు; బ్రా. అసిట్. వీనిలో ననేకరూపములకు 'ఒక్' అనునది మూలము; కొన్నిటిలో ననునాసికత్వము నేఁడు పోయినది; కాని, తొలుత నన్నిభాషలయందును నుండియుండవలెను. 'రొణ్డి' యనునప్పుడు తొలి ఒకార మునకు స్థానవ్యత్యయము కలిగినది; బ్రాహూఇ లోని 'అసిత్' కు ద్రావిడ మూలము లేదు.

ద్రావిడేతరార్యభాషలలో 'ఊన' శబ్దము మూలముగాఁ గల పదములు చాల భాషలలో నేకార్థవాచకములుగ నున్నవి.

తెనుఁగునందలి 'ఒక(టి, ఁడు, రుఁడు)' అనునది సంస్కృతమందలి 'ఏక' శబ్దమునుండి కలిగినదని యాంధ్రపండితుల యభిప్రాయము. ఈ వ్యుత్పత్తి యసంభవము కాదని కాల్డువెల్లు ఒప్పుకొనుచున్నాఁడు. కాని, యా రెండు పదములకుఁ గల సంబంధము చాల దూరమనియు, నేకార్థవాచకము లగు బంగాళీ: ఒక్, పెర్షియను 'యక్' అనువానికిని ఏకశబ్దమునకును గల దగ్గఱ సంబంధమును 'ఒక, ఏక'లకుఁ జెప్ప వీలులేదనియు నాతని యభిప్రాయము. అయినను నాతఁడు 'ఒక' యనునది 'కలుపు, చేర్చు, అను నర్థముగల 'ఒ' అను ద్రావిడధాతువుతో సంబంధించినదని చెప్పుట యుక్తమని చెప్పి యున్నాఁడు. కాని, 'ఒ' యను ధాతువునుండి 'ఒక్క' అను పద మెట్లు కలు గునో సరిగ నిర్వచింపలేదు. ఇట్లు ద్రావిడ ప్రాణాయామముగ వ్యుత్పత్తి నేర్ప ఱుపఁ బాటుపడుటకంటె, బంగాళీ, పెర్షియను భాషలయందువలె తెనుఁగు లోని 'ఒక' కూడ నతి ప్రాచీనకాలమునఁ నేకశబ్దమునుండి యేర్పడినదని చెప్పుటయే బాగుండును.

రెండు

త. ఈరణ్డు, ఇరు, ఇర్; కోర్. రణ్డ్; కై. రణ్ణ; మ. రణ్డు; క. ఎరడు; కు. ఎణ్డ్; మల్. ఈవ్, ఏణ్డిస్; కూ. రిణ్డి, దుఇ; గో. రణ్డ్; తె. రెణ్డు; (వ్యవహారమున: రొణ్డు), బ్రా. ఈరట్.

ఈ రూపములను బోలిన ద్రావిడేతరార్యభాషారూపములు గాన రావు. కాని తెనుఁగునందలి వ్యవహారమున 'రొండు' అను రూపమునుబట్టి దీని

వ్యుత్పత్తిని నిర్ణయింప వచ్చునేమో. తెనుఁగున పసిపిల్లలు 'రెండు' ను 'దొండు' అని యందురు. ఈ యుచ్చారణము రానురాను 'రొండు' గ మాఱును. పెద్దవారుకూడ సర్వత్ర 'రొండు' అని వాడుట గలదు. 'దొండు' లోని తొలి 'ద' కారము తెనుఁగునందే రేఫముగ మాఱినదని యనుకొన వలెను. 'దొండు' అను రూపము శబ్దరత్నాకరమునఁ జేరినది. దొండడి, దొండ డించు, దొందము, అను రూపములను 'దొండు' తో సంబంధించినవే. ఇవి యన్నియుఁ గావ్యముల కెక్కినవి. ఇద్దఱున్ దుర్జయ శత్రుసైన్యముల దొండడి నేమయిరొక్కొ (భార. ద్రో. IV. 129); తెగి రాలు హారమా క్తికములు నశ్రు బిందువులు నేర్పఱుప రాక దొండడింప (హరి. పూ. IX.); మొద. సంస్కృత ద్వంద్వశబ్ద మపభ్రంశ ప్రాకృతమున 'దొందు' అగును. దకారము ప్రాకృతమున రేఫముగ మాఱును: త్రయోదశ = తేరస = తేరహ = హిం. తేరా; ద్వాదశ = బారస = బారహ = హిం. బారా; మొద. పదమధ్య మందలి 'ద' కారమే కాక పదాది దకారమును రేఫముగ మాఱవచ్చును. చూ: దిమ్మ (పట్టు) = రిమ్మ (పట్టు); దొమ్మ = పశువుల యొమ్మిడుపు రోగము రొంప = మనుష్యుల యొమ్మునకు సంబంధించిన రోగము; దమ్మి = రొంపి; మొద. తెనుఁగుననే పిల్లలును బెద్దవారునుగూడ 'రమ్మి' అనుటకు 'దా' అని యనుట కలదు. పెద్దవారి భాషలో నొకప్పు డది 'రా' గ మాఱును. ఇట్లే సంస్కృతమందలి తఙ్ = ప్రా. రంప; సం. తఙ్ణ = ప్రా. రంప (-ఫ) ణ; సం. దౌవారిక = ప్రా. రవ్వారి ఆ; అను వానిని బట్టి పదాదినుండు 'త, ద' లు రేఫముగ మాఱుట గాననగును. పదాది 'ద' కారము రేఫముగఁ గాకున్నను లకారముగ మాఱుట యనేకాధునిక పైశాచీభాషలయందు గలదు: పష్టో భాషలయందెల్ల 'దశత్ = 10' అనునది 'లస్' గ మాఱుచున్నవి. ఘుల్చ - భాషలలో 'దశత్' = 'లోస్' గ మాఱుచున్నది; పైశాచీ భాష యగు కాఫిర్ - వెరోన్ భాషలో సం. ద్వా = * దో = లూ, అయినది, అట్లందే దశత్ = లెజ్, అయినది. లకారము రేఫముగ మాఱుట మఱియొక్క మెట్టు మాత్రము. పై దానినిబట్టి సంస్కృతపదములు ప్రాకృతమున మాఱిన విధమును పట్టియు, ప్రాకృతమునందలి యుదాహరణములను బట్టియు, ఆధునిక పైశాచ్యాది భాషలయందలి మార్పు ననుసరించు తెనుఁగుననే కలుగుచుండు మార్పును బట్టియు పదాది 'ద' కారము రేఫముగ మాఱుట వింత గాదనియు, సంస్కృత 'ద్వంద్వ' శబ్దమునుండి యేర్పడిన 'దొందు' ప్రాకృతావస్థ ద్వారా తెనుఁగున నిలిచి యంత కంతకును 'రొండు' గను 'రెండు' గను మాఱినదనియు చెప్పుటయందు దోషము లేదని తోచుచున్నది. ద్రావిడభాషలయందు పదాదిని రేఫము నుచ్చరించుటకు

వీలులేక 'రెండు' 'ఇరండు' గ మాఱియుండునేమో. ఈ వ్యుత్పత్తిని గూర్చి తజ్ఞులు నిష్పక్షపాతముగ నాలోచింతురు గాక.

మూఁడు.

త. మూన్ఱు, మూ, ము; కొర్. మూడ్; కై. మూణ్ణ; మ. మూన్ను; క. మూఁఉ; కు. మూణ్ణ్; మల్. తీన్; కూ. మూన్జి, తిని; గో. మూణ్ణ్; తె. మూఁడు; బ్రా ముసిట్.

పై వానిలో మల్తో లోని 'తీన్', కూయిలోని 'తిని' అనునవి హిందీ మొదలగు భాషలనుండి యాభాషలలోఁ గొత్తగఁ జేరియుండును. తక్కిన రూపముల కన్నిటికి 'మూన్' అనునది మూలమగును. ద్రావిడేతరభాషలలో దేనియందును దీనిని బోలిన త్ర్యర్థవాచకపదము కానరాలేదు.

నాలుగు.

త. నాఙ్గు, నాలు, నాల్; కొర్. నాల్; కై. నాల్; మ. నాలు; క. నాల్కు; కు. నాఖ్; మల్. చార్; కూ. నాల్గి, సారి; గో. నాలూంగ్; తె. నాలుగు; బ్రా. చార్.

వీనిలో మల్తో లోని 'చార్', కూయిలోని 'సారి', బ్రాహుఇ లోని 'చార్' అనునవి హిందీ మొదలగు భాషలనుండి కొత్తగా నాభాషలయందు చేరియుండును. తక్కిన రూపముల కన్నిటికిని 'నాల్' అనునది మూలరూపము. దీనిని బోలిన రూపము ద్రావిడేతరభాషలయందు కానరాలేదు; కాని, యుత్తర హిందూస్థాన భాషలలోఁ గొన్నియెడల 'చతుర్ శ్వః' = నాలుగు దినముల పిమ్మట అనుటకు 'నర్ సొ' అని యున్నట్లు లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియాయందు తెలుపఁబడినది. ఇందలి 'నర్' యొక్క వ్యుత్పత్తిని దెలిసికొనినచో ద్రావిడమందలి 'నాల్' కుఁ గూడ వ్యుత్పత్తి తేలును. కాని, యట్లు కనుగొనుట కాధారము లెవ్వియుఁ జిక్కలేదు.

అయిదు.

త. ఎయ్న్దు, ఎయ్న్; కొర్. అఞ్ఞ; కై. ఆఞ్ఞ్; మ. అఞ్ఞు; క. ఏను, ఐదు; కు. పంఛే; మల్. పఞ్; కూ. సిఞ్జి, పాను; గో. సైయూంగ్; తె. అయిదు; ఐఁదు; ఏను; బ్రా. పఞ్.

వీనిలో మల్తో : పఞ్; కూయి : పాను; బ్రాహూఇ : పఞ్, అనునవి 'పంచన్' శబ్దభవములై హిందూస్థాన భాషలలోని రూపములను బోలియున్నవి. అవి తరువాతికాలమున నా భాషలలోనికిఁ జేరియుండును. కూయిలోని

'సిజ్గి,' గోండీలోని 'సైయూంగ్' అనువానిలోఁ దొలుత 'స' కారము చేరినది; ఏల చేరినదో తెలియదు. పయి రూపముల కన్నిటికిని 'పంచన్' అను సంస్కృతరూపమే మూలమైయుండును. తొలి పకారము హకారముగను, హకారము అకారముగను, చకారము జకారముగను, తద్ద్వారా దకారముగను మాఱి యీ యీ రూపము లేర్పడియుండును. పదిహేను, పదహైదు (అనంతపురము) అను వ్యావహారిక రూపములలో నింకను హకారము మిగిలియున్నది.

ఆఱు

త. ఆఱు, అఱు; కొర్. ఆర; కై. ఆర; మ. ఆఱు; క. ఆఱు; కు. ఛన్ సాయే; మల్. చో; కూ. సజ్గి; స; గో. సారూజ్; తె. ఆఱు; బ్రా. షష్.

పై వానిలో మల్తోలోని 'ఛో', కూయిలోని 'సజ్గి, స,' బ్రాహూఇలో 'షష్' అనునవి సంస్కృతములో 'షష్' కు సంబంధించినవి. ఛో, ఛఃమొదలగు రూపము లుత్తర హిందూస్థానభాషలయందెల్ల నున్నవి; వానినుండి యీ భాషలలోని కవి తరువాతి కాలమునఁ జేరియుండును. తక్కిన రూపములకును 'షన్' అనునదియే మూలమై యుండును. ఐరేనియను భాషలో పదాది సకారము హకారముగ మాఱును: సప్త = హప్త; సింధు = హిందు; సోమ = హోమ; మొదలయినవి. ద్వాదశ = హిం. బారా; త్రయోదశ = హిం. తేరా, మొదలగు వానిలో శ = స = ర, అనురీతి మార్పు కాన్పించుచున్నది. ప్రాకృతమున శ్రు = హణ; శ్రుత = హణి అ; అనువానియందలి శవర్ణము నకు హకార మాదేశమయినది. తెనుఁగునను నిట్టి మార్పులు లేక పోలేదు: సోయగము, చూ. హొయలు; సార్థ. చూ. హత్తు: మొద. పై యుదాహరణముల సామ్యమున సంస్కృతనుండలి 'షన్' ప్రాచీన ప్రాకృతములందే హార్, హోర్, లుగ మాఱి యైరేనియను భాషలకు సంబంధించిన పై శాఖీభాషల ద్వారా ద్రావిడభాషలందు మొదటినుండియు నెలకొని యున్నవని చెప్పవచ్చును. 'ఆఱు' తొలుత హకారాదియై యుండెననుటకు వ్యవహారమునఁగల 'పదహారు' లోని హకారము సూచించుచున్న దనవచ్చును.

ఏడు.

త. ఏటు, ఎటు; కొర్. అగ; కై. అగ; మ. యేటు; క. ఏటు, ఏళు; కు. సత్తే; మల్. సాత్; కూ. ఒద్ది. సాతు; గో. యేరూజ్; తె. ఏడు; బ్రా. హప్త్.

పై వానిలో మల్తో 'సాత్; కూయి: సాతు; బ్రాహూఇ: హప్త్, అనునవి సంస్కృత 'సప్త' అనుదానినుండి కలిగినవి; వానిలో 'సాత్, సాతు'

అనునవి ఉత్తరహిందూస్థాన భాషలయందెల్ల నున్నవి. 'హఫ్త్' అనుదానిలో స=హ, అను మార్పు ఐరేనియనుభాషా సంప్రదాయము ననుసరించినది. తక్కిన రూపములుకూడ 'సప్త' నుండి కలిగినవే. అవి ఐరేనియను భాషలకు సంబంధించిన పిశాచభాషలయందు సప్త=హత్థ=హేత్థ=* హేడ్, అను రీతిని కలిగియుండును. అది హకారము తెనుఁగు వ్యవహారమున 'పదిహేడు' లోఁ గాన్పించుచున్నది. 'ఏడు'కుఁ దక్కిన ద్రావిడభాషా రూపములన్నియు సీవిధముగనే కలిగియుండును; వానిలో డ=ట=ళ, అను మార్పు కూడఁ గలిగినది.

ఎనిమిది.

త. ఎట్టు, ఎణ్; కొర. అట్ట; కై. అట్ట; మ. యెట్టు; క. ఎణ్టు; కు. ఆట్; మల్. అట్; కూ. ఆటు; గో. ఆఁ; తె. ఎనిమిది; బ్రా. హఫ్త్.

పై వానిలో కొర్వి, కైకాడి, కురుఖు, మల్తో, కూయి, గోండీ, బ్రాహూఇ భాషలలోని రూపములు సంస్కృతమందలి 'అష్ట'కు సంబంధించిన వనుటకు సందేహములేదు. ఆ రూపములే యార్యభాష లని పిలువఁబడు భారతవర్షీయ భాషలయం దెల్లఁ గాన వచ్చుచున్నవి. తమిళము, మళయాళము, కన్నడము, తెనుఁగుభాషలలో 'అష్ట=ప్రా. లట్ఠ' అయి దాని తొలి అకార మెకారముగ మాఱినది. ద్రావిడభాషలయందీ మార్పు సర్వసాధారణము: యమ=తమి. యెమకు; కన్న. ఆనె=తె. ఏనుఁగు. తెనుఁగున: క(=కె)రడు, గ(గె)డ. గ(గె)డ్డ; న(నె)మ్మి; మ(మె)యి; ర(రె)డ్డి; ర(రె)ొక్కను; మొద.

తెనుఁగులోని 'ఎనిమిది' అను రూపము మాత్రము కొంతవింతఁగఁ గాన్పించుచున్నది. ఇందలి 'ఎని' అనునది తక్కిన ద్రావిడభాషలయందలి యుష్టశబ్దార్థకరూపమే. 'మిది' అనునది దాని వెంటనే వచ్చు సంకేయగు 'తొమ్మిది' యను పదము పోల్చబలముచే 'ఎన్' పైఁ జేరియుండును. కాని, 'ఎన్' అనునది 'ఇరు(ను)' శబ్దవికారమనియు, తొమ్మిది యనఁగా 'పది'కి తొల్లింటియంకె యను నర్థము చెప్పికొనవలసినట్లే 'ఎనిమిది'కిఁ గూడ పదిలో రెండుతక్కువయగు సంకేయని యర్థము చెప్పికొనవలెననియుఁ గాల్డువెల్లు తెలిపియున్నాఁడు. కాని, యన్ని ద్రావిడభాషలలోను 'ఎనిమిది' లోని మొద టిభాగమగు 'ఎన్' అను నంగము కనఁబడుచుండఁగా నొక్క యీ యంకెవిష యమునమాత్రము దాకి 'రెండు' అను నర్థము నెల కొప్పికొనవలెనో తెలి యదు. కాల్డువెల్లువాదము నంగీకరించినయెడలఁ దెనుఁగునఁ దొలుత నెనిమిదికిఁ గూడఁ బ్రత్యేకమగు సంఖ్యావాచక పదము లేకుండినని చెప్పవలసివచ్చును. అట్లు చెప్పుటకంటె 'ఎనిమిది' లోని 'మిది' 'తొమ్మిది' లోని 'మిది' సంపర్క-

'సిజ్గి,' గోండీలోని 'సైయూంగ్' అనువానిలోఁ దొలుత 'స' కారము చేరినది; ఏల చేరినదో తెలియదు. పయి రూపముల కన్నిటికిని 'పంచన్' అను సంస్కృతరూపమే మూలమైయుండును. తొలి పకారము హకారముగను, హకారము అకారముగను, చకారము జకారముగను, తద్ద్వారా దకారముగను మాఱి యీ యీ రూపము లేర్పడియుండును. పదిహేను, పదహైదు (అనంతపురము) అను వ్యావహారిక రూపములలో నింకను హకారము మిగిలియున్నది.

ఆఱు

త. ఆఱు, అఱు; కొర్. ఆర; కై. ఆర; మ. ఆఱు; క. ఆఱు; కు. ఛన్ సాయే; మల్. చో; కూ. సజ్గి; స; గో. సారూజ్; తె. ఆఱు; బ్రా. షష్.

పై వానిలో మల్తోలోని 'ఛో', కూయిలోని 'సజ్గి, స,' బ్రాహూఇలో 'షష్' అనునవి సంస్కృతములో 'షష్' కు సంబంధించినవి. ఛో, ఛఃమొదలగు రూపము లుత్తర హిందూస్థానభాషలయందెల్ల నున్నవి; వానినుండి యీ భాషలలోని కవి తరువాతి కాలమునఁ జేరియుండును. తక్కిన రూపములకును 'షస్' అనునదియే మూలమై యుండును. ఐరేనియను భాషలో పదాది సకారము హకారముగ మాఱును: సప్త = హప్త; సింధు = హిందు; సోమ = హోమ; మొదలయినవి. ద్వాదశ = హిం. బారా; త్రయోదశ = హిం. తేరా, మొదలగు వానిలో శ = స = ర, అనురీతి మార్పు కాన్పించుచున్నది. ప్రాకృతమున శ్రు = హణ; శ్రుత = హణి అ; అనువానియందలి శవర్ణము నకు హకార మాదేశమయినది. తెనుఁగునను నిట్టి మార్పులు లేక పోలేదు: సోయగము, చూ. హొయలు; సార్థ. చూ. హత్తు: మొద. పై యుదాహరణముల సామ్యమున సంస్కృతనుండలి 'షస్' ప్రాచీన ప్రాకృతములందే హార్, హోర్, లుగ మాఱి యైరేనియను భాషలకు సంబంధించిన పై శాచీభాషల ద్వారా ద్రావిడభాషలందు మొదటినుండియు నెలకొని యున్నవని చెప్పవచ్చును. 'ఆఱు' తొలుత హకారాదియై యుండెననుటకు వ్యవహారమునఁగల 'పదహారు' లోని హకారము సూచించుచున్న దనవచ్చును.

ఏడు.

త. ఏటు, ఎటు; కొర్. అగ; కై. అగ; మ. యేటు; క. ఏటు, ఏళు; కు. సత్తే; మల్. సాత్; కూ. ఒద్ది. సాతు; గో. యేరూజ్; తె. ఏడు; బ్రా. హప్త్.

పై వానిలో మల్తో 'సాత్; కూయి: సాతు; బ్రాహూఇ: హప్త్, అనునవి సంస్కృత 'సప్త' అనుదానినుండి కలిగినవి; వానిలో 'సాత్, సాతు'

అనునవి ఉత్తరహిందూస్థాన భాషలయందెల్ల నున్నవి. 'హఫ్త్' అనుదానిలో స = హ, అను మార్పు ఐరేనియనుభాషా సంప్రదాయము ననుసరించినది. తక్కిన రూపములుకూడ 'సప్త' నుండి కలిగినవే. అవి ఐరేనియను భాషలకు సంబంధించిన పిశాచభాషలయందు సప్త = హత్థ = హేత్థ = * హేడ్, అను రీతిని కలిగియుండును. ఆది హకారము తెనుఁగు వ్యవహారమున 'పదిహేడు' లోఁ గాన్పించుచున్నది. 'ఏడు'కుఁ దక్కిన ద్రావిడభాషా రూపములన్నియు నీ విధముగనే కలిగియుండును; వానిలో డ = ట = ళ, అను మార్పు కూడఁ గలిగినది.

ఎనిమిది.

త. ఎట్టు, ఎణ్; కొర్. అట్ట; కై. అట్ట; మ. యెట్టు; క. ఎణ్టు; కు. ఆట్; మల్. అట్; కూ. ఆటు; గో. ఆఁ; తె. ఎనిమిది; బ్రా. హఫ్త్.

పై వానిలో కొర్వి, కైకాడి, కురుఖు, మల్తో, కూయి, గోండీ, బ్రాహూఇ భాషలలోని రూపములు సంస్కృతమందలి 'అష్టన్'కు సంబంధించిన వనుటకు సందేహములేదు. ఆ రూపములే యార్యభాష లని పిలువఁబడు భారతవర్షీయ భాషలయం దెల్లఁ గాన వచ్చుచున్నవి. తమిళము, మళయాళము, కన్నడము, తెనుఁగుభాషలలో 'అష్ట=ప్రా. అట్ఠ' అయి దాని తొలి అకార మెకారముగ మాఱినది. ద్రావిడభాషలయం దీ మార్పు సర్వసాధారణము: యమ =తమి. యెమన్; కన్న. ఆనె = తె. ఏనుఁగు. తెనుఁగున: క(=కె)రడు, గ(గె)డ. గ(గె)డ్డ; న(నె)మ్మి; మ(మె)యి; ర(రె)డ్డి; ర(రె)కొ్కను; మొద.

తెనుఁగులోని 'ఎనిమిది' అను రూపము మాత్రము కొంతవింతఁగఁ గాన్పించుచున్నది. ఇందలి 'ఎని' అనునది తక్కిన ద్రావిడభాషలయందలి యష్టశబ్దార్థకరూపమే. 'మిది' అనునది దాని వెంటనే వచ్చు నంకెయగు 'తొమ్మిది' యను పదము హ్రస్వములుచే 'ఎన్' పైఁ జేరియుండును. కాని, 'ఎన్' అనునది 'ఇరు(ను)' శబ్దవికారమనియు, తొమ్మిది యనఁగా 'పది'కి తొల్లింటియంకె యను నర్థము చెప్పికొనవలసినట్లే 'ఎనిమిది'కిఁ గూడ పదిలో రెండుతక్కువయగు నంకెయని యర్థము చెప్పికొనవలెననియుఁ గాల్డువెల్లు తెలిపియున్నాఁడు. కాని, యన్ని ద్రావిడభాషలలోను 'ఎనిమిది' లోని మొద టిభాగమగు 'ఎన్' అను నంగము కనఁబడుచుండఁగా నొక్క యీ యంకెవిషయమునమాత్రము దాకి 'రెండు' అను నర్థము నేల చెప్పికొనవలెనో తెలియదు. కాల్డువెల్లువాదము నంగీకరించినయెడలఁ దెనుఁగునఁ దొలుత నెనిమిదికిఁ గూడఁ బ్రత్యేకమగు సంఖ్యావాచక పదము లేకుండెనని చెప్పవలసివచ్చును. అట్లు చెప్పుటకంటె 'ఎనిమిది' లోని 'మిది' 'తొమ్మిది' లోని 'మిది' సంపర్క-

'సిజ్గి,' గోండీలోని 'సైయూంగ్' అనువానిలోఁ దొలుత 'స' కారము చేరినది; ఏల చేరినదో తెలియదు. పయి రూపముల కన్నిటికిని 'పంచన్' అను సంస్కృతరూపమే మూలమైయుండును. తొలి పకారము హకారముగను, హకారము అకారముగను, చకారము జకారముగను, తద్ద్వారా దకారముగను మాఱి యీ యీ రూపము లేర్పడియుండును. పదిహేను, పదహైదు (అనంతపురము) అను వ్యావహారిక రూపములలో నింకను హకారము మిగిలియున్నది.

ఆఱు

త. ఆఱు, అఱు; కొర్. ఆర; కై. ఆర; మ. ఆఱు; క. ఆఱు; కు. ఛన్ సాయే; మల్. చో; కూ. సజ్గి; స; గో. సారూజ్; తె. ఆఱు; బ్రా. షష్.

పై వానిలో మల్తోలోని 'ఛో', కూయిలోని 'సజ్గి, స,' బ్రాహూ ఇలో 'షష్' అనునవి సంస్కృతములో 'షష్' కు సంబంధించినవి. ఛో, ఛఃమొదలగు రూపము లుత్తర హిందూస్థానభాషలయందెల్ల నున్నవి; వానినుండి యీ భాషలలోని కవి తరువాతి కాలమునఁ జేరియుండును. తక్కిన రూపములకును 'షన్' అనునదియే మూలమై యుండును. ఐరేనియను భాషలో పదాది సకారము హకారముగ మాఱును: స ప్త = హ ప్త; సింధు = హిందు; సోమ = హోమ; మొదలయినవి. ద్వాదశ = హిం. బారా; త్రయోదశ=హిం. తేరా, మొదలగు వానిలో శ = స = ర, అనురీతి మార్పు కాన్పించుచున్నది. ప్రాకృతమున శ్రు = హణ; శ్రుత = హణి అ; అనువానియందలి శవర్ణము నకు హకార మాదేశమయినది. తెనుఁగునను నిట్టి మార్పులు లేక పోలేదు: సోయగము, చూ. హొయలు; సార్థ. చూ. హత్తు: మొద. పై యుదాహరణముల సామ్యమున సంస్కృతనుండలి 'షన్' ప్రాచీన ప్రాకృతములందే హార్, హోర్, లుగ మాఱి యైరేనియను భాషలకు సంబంధించిన పై శాఖీభాషల ద్వారా ద్రావిడభాషలందు మొదటినుండియు నెలకొని యున్నవని చెప్పవచ్చును. 'ఆఱు' తొలుత హకారాదియై యుండెననుటకు వ్యవహారమునఁగల 'పదహారు' లోని హకారము సూచించుచున్న దనవచ్చును.

ఏడు.

త. ఏటు, ఎటు; కొర్. అగ; కై. అగ; మ. యేటు; క. ఏటు, ఏళు; కు. సత్తే; మల్. సాత్; కూ. ఒద్ది. సాతు; గో. యేహూజ్; తె. ఏడు; బ్రా. హప్త్.

పై వానిలో మల్తో 'సాత్; కూయి: సాతు; బ్రాహూఇ: హప్త్, అనునవి సంస్కృత 'సప్త' అనుదానినుండి కలిగినవి; వానిలో 'సాత్, సాతు'

అనునవి ఉత్తరహిందూస్థాన భాషలయందెల్ల నున్నవి. 'హఫ్త్' అనుదానిలో స=హ, అను మార్పు ఐరేనియనుభాషా సంప్రదాయము ననుసరించినది. తక్కిన రూపములుకూడ 'సప్త' నుండి కలిగినవే. అవి ఐరేనియను భాషలకు సంబంధించిన పిశాచభాషలయందు సప్త=హత్థ=హేత్థ=* హేడ్, అను రీతిని కలిగియుండును. ఆది హకారము తెనుఁగు వ్యవహారమున 'పదిహేడు' లోఁ గాన్పించుచున్నది. 'ఏడు'కుఁ దక్కిన ద్రావిడభాషా రూపములన్నియు నీ విధముగనే కలిగియుండును; వానిలో డ=ఱ=ళ, అను మార్పు కూడఁ గలిగినది.

ఎనిమిది.

త. ఎట్టు, ఎణ్; కొర్. అట్ట; కై. అట్ట; మ. యెట్టు; క. ఎణ్టు; కు. ఆట్; మల్. అట్; కూ. ఆటు; గో. ఆఁ; తె. ఎనిమిది; బ్రా. హఫ్త్.

పై వానిలో కొర్వి, కైకాడి, కురుఖు, మల్తో, కూయి, గోండీ, బ్రాహూఇ భాషలలోని రూపములు సంస్కృతమందలి 'అష్టన్'కు సంబంధించిన పనుటకు సందేహములేదు. ఆ రూపములే యార్యభాష లని పిలువఁబడు భారతవర్షీయ భాషలయం దెల్లఁ గాన వచ్చుచున్నవి. తమిళము, మళయాళము, కన్నడము, తెనుఁగుభాషలలో 'అష్ట=ప్రా. అట్ఠ' అయి దాని తొలి అకార మెకారముగ మాఱినది. ద్రావిడభాషలయందీ మార్పు సర్వసాధారణము: యమ=తమి. యెమన్; కన్న. ఆనె=తె. ఏనుఁగు. తెనుఁగున: క(=కె)రడు, గ(గె)డ. గ(గె)డ్డ; న(నె)మ్మి; మ(మె)యి; ర(రె)డ్డి; ర(రె)ొక్కను; మొద.

తెనుఁగులోని 'ఎనిమిది' అను రూపము మాత్రము కొంతవింతఁగఁ గాన్పించుచున్నది. ఇందలి 'ఎని' అనునది తక్కిన ద్రావిడభాషలయందలి యుష్టశబ్దార్థకరూపమే. 'మిది' అనునది దాని వెంటనే వచ్చు నంకెయగు 'తొమ్మిది' యను పదము పోద్బలముచే 'ఎన్' పైఁ జేరియుండును. కాని, 'ఎన్' అనునది 'ఇరు(ను)' శబ్దవికారమనియు, తొమ్మిది యనఁగా 'పది'కి తొల్లింటియంకె యను నర్థము చెప్పికొనవలసినచ్లే 'ఎనిమిది'కిఁ గూడ పదిలో రెండుతక్కువయగు నంకెయని యర్థము చెప్పికొనవలెననియుఁ గాల్డువెల్లు తెలిపియున్నాఁడు. కాని, యన్ని ద్రావిడభాషలలోను 'ఎనిమిది' లోని మొదటిభాగమగు 'ఎన్' అను నంగము కనఁబడుచుండఁగా నొక్క యీ యంకెవిషయమునమాత్రము దాకి 'రెండు' అను నర్థము నేల చెప్పికొనవలెనో తెలియదు. కాల్డువెల్లువాదము నంగీకరించినయెడలఁ దెనుఁగునఁ దొలుత నెనిమిదికిఁ గూడఁ బ్రత్యేకమగు సంఖ్యావాచక పదము లేకుండెనని చెప్పవలసివచ్చును. అట్లు చెప్పుటకంటె 'ఎనిమిది' లోని 'మిది' 'తొమ్మిది' లోని 'మిది' సంపర్క

మువలనఁ గలిగినదనియు, 'ఎని' అను భాగమునకు మాత్రము 'అట్లన్' అను నర్థము గలదనియుఁ జెప్పుట యుక్తము.

తొమ్మిది

త. ఒమ్బదు, కొర్. ఒమ్బిది; కై; వమ్ది: మ. ఒన్బదు; క. ఒమ్బత్తు; కు. నౌ; మల్. నో; కూ. న; గో. నౌ, ఉన్మక్; తె. తొమ్మిది; బ్రా. నొహ్.

కురుఖు, మల్తో, కూయి, గోండీ, బ్రాహూ ఇ, భాషలలోని పదములు సంస్కృత 'నవ' శబ్దమునకు సంబంధించినవి. తక్కినవన్నియు సమస్తపదములు. వానిలో మొదటి యంగము 'ఒన్' 'ఉన్' అనునదియు, రెండవది 'పది, పదు, మిది' అనునదియునై యున్నవి. 'మిది' అనునది వికారముగఁ గాన్పించును. తెనుఁగున 'ఒన్'కు మాఱుగ 'తొన్' అనునదియు, కై కాడిలో 'వన్' అనునదియు నున్నవి. ఒత్వమునకు వత్వము సాధారణముగఁ గలుగుచుండును గాని, తెనుఁగులోని 'తొన్' అనుదానినిగూర్చి విచారింపవలసియున్నది. తక్కిన ద్రావిడభాషలలోని 'ఒన్' పూర్వరూపమయి, తెనుఁగున దాని మొదల 'త'కార మాగమముగనైన వచ్చియుండవలెను; లేదా 'తొన్' అనునది 'తొల్' (=పూర్వము) అనుదాని వికారరూపమైన కావలెను. 'ఒన్' పూర్వరూప మనుకొన్నయెడల నది 'సం. ఊన(=ఒకటి)' అను పదమునుండి కలిగియుండును. 'తొన్' పూర్వరూపమయిన యెడల, దాని తొలి తకారము లోపించియుండవలెను. పదమధ్యగత తకారము 'అ'కారమై తుదకు లోపించుట గలదు గాని, పదాది తకార మట్లులోపింపదు. కావున, ఒన్, తొన్, లు వేర్వేఱు పదమ్మలై యుండును. తెనుఁగున 'తోడ' ప్రత్యయమునకును తక్కిన ద్రావిడభాషలయందు 'ఓడు, ఒడం' మొదలగు ప్రత్యయములును నిట్టి సంబంధము గలవే. కొర్వి భాషలోని 'పిది' తెనుఁగునందలి 'మిది' అనునవి. రెండును 'పది' శబ్దమునకు మాఱురూపములు. కాని, వానియందలి యత్వమిత్వముగ నెట్లు మాఱినదో నిర్ణయించుట మాత్రము కష్టము.

పది

త. పత్తు; కొర్. పత్; కై. పత్త; మ. పత్తు; క. హత్తు; కు. దస్నె; మల్, దస్; కూ. దశు; గో. దస్; పద్; తె. పది; బ్రా. దహ్.

కురుఖు, మల్తో, కూయి, గోండి, బ్రాహూఇ భాషలలోని పదములు సంస్కృత 'దశ' శబ్ద భవములు. తెనుఁగున 'పది' సంస్కృత 'పంక్తి' శబ్ద భవమని యాంధ్ర వైయాకరణుల యభిప్రాయము. 'పంక్తి' తెనుఁగున 'పంతి, బంతి' యను రూపములను బొందినది. అనునాసికముమీఁది తకారము దకారమగుట ప్రాకృతభాషలతోఁ బాటు ద్రావిడభాషలయందును గలదు. 'పది' యందు నేఁడనునాసికధ్వని వినఁబడకున్నను 'పన్నిద్దఱు,

పండ్రెండు, పందొమ్మిది, పందుము' మొదలగువానియందు 'న' కార మింకను వినిపించుచునే యున్నది గావున దొలుత నది 'పది' యందుండవలెనని యూహింపవచ్చును. ఇంతకంటె మంచి వ్యుత్పత్తి లభించువఱకును 'పది' 'పంక్తి' శబ్ద భవమనియు, 'పది' యను పదము తక్కిన ద్రావిడభాషలయందు వివిధరూపములను దాల్చినదనియు ననుకొనవచ్చును.

ఇరువది, ముప్పది, నలువది, ఏఁబది, అఱువది, డెబ్బది, ఎనుబది, తొంబది అను పదములును వానికి సరిపోవు నితర ద్రావిడభాషా పదములును రెండుపదులు, మూఁడుపదులు, మొదలగు నర్థములు గలవి. ఒక పదికిని మఱియొక పదికిని మధ్యనుండు సంఖ్యలను దెలుపుటకు వాని క్రింది పది కాయా సంఖ్యలను జేర్చి చెప్పవలెను: పదుమూఁడు, ఇరువదినాలుగు, మొద. తొమ్మిది పదులు 'తొంబది' యగుచున్నది. ఇది యితర ద్రావిడభాషల యందును 'తొం' తోడనే యారంభించుచున్నది; కావున, 'తొమ్మిది' లోని 'తొమ్' అను నదియే పూర్వరూపనియు నదియే 'తొంభత్తు, తొంబది' మొదలగు రూపములలోఁ గానవచ్చుచున్నదనియుఁ జెప్పుట కవకాశమున్నది. 'తొంబది' అనునది 'తొల్ + పది' = (నూటికి) ముందటి పది, అను రీతినైనను నేర్పడియుండును. 'తొమ్మిది' అను పదమునకు 'పది' కి పూర్వపు (అంకె) అనియు, 'తొంబది' కి '(నూటికిఁ) బూర్వపు (పది)' యనియు నర్థము చెప్పుకొనవచ్చును.

నూఱు

త-నూఱు; కొర్. నూర్; కై. నూర్; మ. నూఱు; కు. ఒణ్డ్రె సై; మల్. పఛ్‌కోటి; కూ. పాను కడి; గో. సైక్రా; నూర్; తె. నూఱు; వంద; బ్రా. షద్.

కురుఖులోని ఒణ్డ్రె సై = ఒక శతము; 'సై' అనునది 'శత' శబ్దభవము; ఇళ్లే, గోండీలోని 'సై,' బ్రాహూఇలోని 'షద్'లు కూడ 'శత' శబ్దభవములే. మల్తోలోని పఛ్‌కోటి, కూయిలోని పానుకడి, అనువానికి 'అయిదు ఇరువదులు' అని యర్థము; ఆ భాషలలో నిరువదులతో లెక్కించుట యాచారము; తక్కిన భాషలలోని 'నూఱు'కు వ్యుత్పత్తిని కనుఁగొనుట కష్టము. దానినిబోలురూపము లా యర్థముగలవి మఱియేభాషలలోను నున్నట్లు గాన్పించదు.- 'నూఱు' అనఁగా 'పొడి' అని యర్థమును గల్పించి పొడిలోనుండు రేణువులెన్నో యుండును గనుక ద్రావిడులకు శతసంఖ్య మిక్కిలి యధిక మగుటచేత నా సంఖ్యకు 'నూఱు' అను పేరిడిరని కాల్డ్‌వెల్లు తెలిపియున్నాఁడు.

మఱియొక వ్యుత్పత్తి తోచనప్పుడేదో యొక సమాధానము చెప్పుకోవలెను గదా. కాని, కాల్డువెల్లు తెనుఁగులోని 'వంద'కు వ్యుత్పత్తి నాలోచింపలేదు. 'వంద'ను తెనుఁగు భారతకవులు వాడలేదు. తరువాతికవులలో నెవ్వరైనవాడిరేమో తెలియదు; వాడినట్లు కనఁబడదు. ఇది మఱి యేదాద్యావిడభాషయందును గాన్పింపదు. ఇది సమూహార్థమున 'వృంద' శబ్దభవముగఁ బ్రాకృతమున నున్నది. ఈ యర్థమున నది 'పఉమచరి అ. I. 1,' 'ఔపపాదిక సూత్ర' అను జైన గ్రంథములందు ప్రయోగింపఁబడినది; ప్రాకృతప్రకాశికయందుదాహరింపఁబడినది. 'వంద' యను సమూహార్థక ప్రాకృతపదమే తెనుఁగున నూఅను నర్థమున నెలకొనియుండును.

వేయి.

త. మ. ఆయిరమ్; క. సావిర; తె. వే, వేయి.

సావిర, ఆయిర, శబ్దములు సంస్కృత 'సహస్ర' శబ్దభవము లని కాల్డువెల్లాప్పుకొని యున్నాఁడు గాని, తెనుఁగులోని 'వేయి' కేవలద్యావిడపదమనియు నది వేడియగు, చుఱుకగు, అనుసర్థములుగల 'వే' యనుద్యావిడధాతువునుండి కలిగినదని చెప్పియున్నాఁడు. ఇట్టి వ్యుత్పత్తిని జెప్పుటయందాతని యభిప్రాయము మేమో తెలియదు. వేడిగానున్నది 'వేయి' యెట్లగునో యగమ్య గోచరముగా నున్నది. ఇట్టి నిరాధారమగు వ్యుత్పత్తిని జెప్పుటకంటె నదియు సావిర, ఆయిర, శబ్దములవలె 'సహస్ర' శబ్దభవమే యనుట యొక పక్షముగ నుండియుండును. సహస్ర = వాళికన్న. సానిర; = * సాఇర = హొసగన్నడము = సావిర; తమి. ఆయిర = ప్రా. * ఆవిఅ = తెనుఁగు: వేయి; అనురీతిగనాయా వ్యుత్పత్తులను జెప్పికొనవచ్చును.

సంస్కృతములోని 'లక్ష' శబ్దము తెనుఁగున సామరజనవ్యవహారమున 'లచ్చ,' 'నచ్చ'లుగ మాఱినది; ఇందు 'లచ్చ' యచ్చతెనుఁగు కావ్యములకెక్కినది. కాని, 'కోటి' శబ్దము మాత్రమింకను వ్యవహారమునఁ గూడఁదెనుగున నెట్టి మార్పును బొందలేదు.

తెనుఁగున సంఖ్యావాచకపదములు.

1. ఒక టి.

(అ) విశేషణము: (i) ఒక, ఒక్క.

ఒక, ఒక్క, లు విశేషణములు. వీని యుపయోగము చాలఁ జిత్రముగ నుండును.

i. కేవల సంఖ్యావాచక విశేషణములు: ఒక్కనూటిన్ (ద్రా. త్రింశ I. 96); అనిన నగుచు నొకకేల నతనిఁ గౌఁగిటఁజేర్చి (భార. అశ్వ. I. 154);

ii. ఒకపరి (భార. ద్రో. III. 255; భాగ. VIII. 74); ఒకమరి (భార. విరా. V. 55; ఉ. IV, 196; శాం. III. 151; అను. I. 38; అను. I1; అను. III. 289); ఒకమాటు (భార. ఉ. III. 20; భాగ. VII 62); ఒక్క మాటు (భాగ, VII. 415); ఇందు సంఖ్యార్థమున్నను సంఖ్యయే ప్రధానము గాదు.

iii. ఒక్క దనుజాధముఁడు ... నన్నుఁ జెఱఁగొనిపోయెడు (భార. ఆర. V. 177); ఒకొక్కక మఱి = ఒకానొకప్పుడు (భార. విరా. I. 71; ద్రో. III. 228; హరి. పూ. VIII. 152); ఒకొక్కచో = ఒకానొకచోట (భార. విరా. I. 53); ఒకొక్కమాటు (భార. ఆర. V. 409); ఒకమాత్ర (నిర్వ. V. 29); ఒకనాఁడు = ఒకానొకనాఁడు (చంద్రభా. III. 14); అనఁగా అనఁగాఒకరాజు.

iv. 'ఒకనూఱు, ఒకకొన్ని, ఒకకొందఱు' మొదలగువానియందు 'ఒక' ఊఁతపదము.

v. ఒక, ఒక్క, లేకార్థవాచకము లయినను వానిని బహువచనమునందున్న పదములతోఁ జేర్పవచ్చును. పడతులాత్మ నొండొక్క పడతులఁ గలసిన (భార. ఆర. V. 300); మనమొకయేపుర మిం యంగనయున్ (భార. విరా. I. 159); ఒకమూఁడు మువూర్తములు (ఉ. హరి. V. 190); అవియు నొక్క బ్రతుకులే (కళా. III. 30), ఒకముప్పది గోటులు మూఁడుగోటులున్ (పాండు. I. 159); ఒకకొన్ని (పాండు. I. 181; IV. 184); ఒక్క యిద్దఱు తలోదరులన్ (పాండు. V. 201); ఒకకొందఱున్ (సమీ. III. 40; V. 107. 111); ఒక మున్నూఱు గదల్చి తెచ్చిన లలాటో గ్రాతుచాపంబు (భాగ. IX. 162); ఇఱ్ఱి, ఇరువదియొక్క రూపాయలు; మొద.

vi. ఒకండొక = కొండొక, అనునది 'కొంత' నను నర్థమున వాడఁబడును; కొండొకవడి విచారవ న్మానసుఁడై (భార. అశ్వ. I. 153); కొండొక సేపునకు (భార. భీ. I. 50).

vii. 'ఒకానొక' అనునది యనిశ్చితమగు విశేషణమును దెలుపును: ఒకానొక యర్చన (పాండు. IV. 191); ఒకానొకనాఁడు (భాగ. IV. 742); 'ఒకానొక' అని భారతకవులు వాడినట్లు కాన్పింపదు; నన్నయ వాడలేదు.

viii. 'ఒక, ఒక్క' లపై 'ఇంచుక, అంత, ఇంత, కొంత,'లు చేరి 'కొంచెము' అను నర్థము నిచ్చును.

ఒక్కించుక సేపు (భార.విరా. II. 47); ఒక్కించుకంత సేపునకు (కళా. IV. 148); అంబురానులు నేడున్ ... ఒక్కింతసేయన్ (భాస్క. యు. 1992); ఒకయింత (పాండు. I. 154); ఒకయింతటిలోన = కొంచెములో (భార. విరా.

I. 21); దుప్పటొకింత జారఁగా (రాధికా. II. 107); అందుల కొక్కయింత దరహాసము (సమీ. VI. 203); ఒక్కింతసేపున కెల్ల (కళా. III. 92); ఒక్కింతసేపునకు (భార. అశ్వ. II. 89), ఒక్కంతలు=కొంచెము ముఖ్యములు (భార. అను. II. 411); ఒక్కవంత (భార. విరా. II. 161.) ఇంకొక కొంతసేపునకు (ఆము. V. 59).

ix. 'ఒక, ఒక్క' యనునవి చేరునప్పుడు వాని విశేష్యములమీఁది సముచ్చయ చిహ్నము 'ఒక, ఒక్క' ల సంఖ్యార్థము నూఁదిచెప్పును: ఒక యమ్మ నమ్మృగము సెందద చేరదయద్భుతంబుగన్ (భార. ఆర. VII.380); ఒక్కడుగు నేఁగెడుదానికి నోర్వ నెమ్మెయిన్ (భార. విరా. I. 148); ఒక్కత్రుప్పుడు రాలదు (భార. విరా. V. 239).

x. 'కలసియొకసిక్కముగా' నను నర్థమున నీక్రిందివానియందు 'ఒక్క' నేకాని 'ఒక' ను వాడఁగూడదు; ఒక్కపెట్ట (భార. భీ. III. 13; వాసిష్ఠ రా. IV. 86); ఒక్కవడితోన్ (భాస్క. అయో. 209); ఒక్కమొగమై కడంగినన్ (భార. ఉ. IV. 229); ఒక్కమైన్ (భార. ద్రో. II. 105; భాస్క. యు. 1831). ఒక్కయుమ్మడిన్ (భార. భీ. II. 131; ద్రో. III. 24. హరి. పూ. VI. 87); ఒక్కుమ్మడిన్ (భాగ. VIII. 55. భార. భీ. I. 214).

xi. ఒక్కసరిన్ = ఒకటేరీతిగా (భాస్క. అయో. 298); ఒక్క వెంబడి = ఎక్కిట్లో, ఏదోయొక విధమున (ప్రభా. I. 117); వారెల్లను నొకతల యమ్మారుతియొకతల (భార. ఉ. II. 184); ఇదియెల్ల నొకతల ... చెనకుట యొకతల (భార. ఆర. VI. 61); ఇదియెల్లనునొకతల ... అది యొకతల (భార. ఉ. III. 193); ఒక్కతరవాయిదొరకొని = ఒకరితరువాతనొకరు (హరి. పూ. VII. 81); అదియొక (= ఇంచుమించు) యక్షౌహిణికిం గలిగియొప్పె (భార. ఉ. I. 221. 233); ఒకచీరికింగైకొనక (భాగ. IV. 326); ఒకచోన్ (నైష. VII. 148, 149); ఒకపుడు (కళా. V. 188); ఒకకాలము నట్టివి సూడుము = ఏకాలమందును (భార. ద్రో. III. 117); మనసొక లాగైనన్ = అదియొక రీతి (కళా. I. 150); ఒకమైన్ = ఒకరీతిగా (భాస్క. యు. 566); ఒక వెంటన్ = ఒకరీతిగా (హరి. ఉ. III 73); ఒకదినున్న పద్యములో = అది యొకరీతి (ప్రస. రా. శత. 4); ఒకమొగిన్ = కలసి (భార. ఉ. IV. 317); (పువ్వులు) ముడి కొక్కభంగిగా నెత్తులువట్టియిత్తు = ఒకవిశేషముగ నున్నట్లు (భార. విరా. I. 107); అయ్యిరువురఁజూచుచు మేనులు గరుపాఱఁగ్రుచ్చి యొక్క కాఁగిటఁ జేర్చెన్ = ఒకటే (భార. ద్రో. V. 16).

xii. 'ఒక్క' కు 'ఒక్కొ' అని 'ఒ, కొ్కనిమేషంబున ... ...కూడన్ (భార. ఉ. IV. 424) అను ప్రయోగమున నున్నది; యతికొఅక్కై యుండును.

xiii. 'ఏసి' ప్రత్యయము 'ఒక, ఒక్క' లపైఁ జేరదు గావున దాని యర్థమును దెలుపుటకు 'చెఱు, చెఱి' అను పదములు వానికిఁ బూర్వమందు చేరును: చెఱొకపోటు (భార. విరా. III. 163).

xiv. 'ఒక' కు 'ఓ' అనియు రూపాంతరము గలదు: ఓరాత్రింగను తెప్పవేయక (కాశీ. V. 189).

xv. 'ఒక, ఒక్క'లు సర్వనామములకుఁ బూర్వమందును జేరును: ఒక(-క్క) నన్నే పిలిచినారు; ఒకకొందఱు; ఒకకొన్ని; మొద.

xvi 'ఒక' కు 'వ్వొక', 'వ్వొగ' అనురూపములు వ్యవహారమునఁ బూల కాలము నుండియు నున్నవి: వ్వొగనివేశనం (S. I. I., I. 874).

xvii. ఈక్రింది ప్రయోగములందు 'ఒక, ఒక్క' లు వివిధార్థము లందు వాడఁబడినవి:— నూతులు నూఱిటికంటె సూనృతవ్రత యొకబావి మేలు (భార. ఆది. III. 93); నరుఁ డొకరథికుని యనుమతిఁ జొరఁ దలఁచునె (భార. ద్రో. IV. 147); అతఁ డొకచందమైన నేమిగతిఁబోదు=మఱియొకరీతి (భార. భీ. II. 365); ఒకలాగునఁ గానిపించుచున్నదానవు (కళా. VII. 218); వారకులాచారవాసనాబాల్యంబు లొకవ్రూట కొకప్రూట కుడిగిపోవ (కాళ. IV. 23); ఒక్కబియ్యము, ఒక్కనీరు, ఒక్కనిప్పు, మొదలగువానియందు 'ఒక, ఒక్క' లు కేవలార్థకములు.

(అ) విశేషణము: (ii) ఒండు.

i. 'ఒకొండు' అనుపదమునందుమాత్రము 'ఒండు' కు 'ఒకటి' యను నర్థము గలదు. కాని, యిందది విశేషణముకాక సర్వనామమే యగుచున్నది. 'వేఱొండు, మఱొండు, ఇంకొండు' మొదలగు ప్రయోగములందు 'ఒండు' కు 'ఒక' అనునర్థ మున్నది. ఇట్లే మనమున కొండురెండు మఱు మంత్రముల స్మరిపోవఁ జెప్పినన్ (ఆము. IV. 265); సంద్రములు నేఁ డొండ్డినవేళన్ (దశావ. I. 227); 'చను మింకొండుదలంపు మానుమని యూశ్వాసించి' (భార. ఆర. 49) అను ప్రయోగమున 'ఇంకఁ జనుము. ఒండు దలంపు మానుము' అనియర్థము చేసికొనవలయు నని తోచుచున్నవి. ఒండొంటిన్, ఒండొంటన్, ఒండొండ, మొదలగువానియందు మొదటి యవయవము మాత్రము 'ఒకటి'యను నర్థమును గలిగియున్నది. 'ఒండొకరుండు (భార.విరా. IV.76)= ఒకానొక పేరులేనివాఁడు అని యర్థము. ఒండొండపొంగి కలయఁబాఱుఁ బయోధులు = ఒకటికంటె వేఱొకటి యెక్కువగా (భార. ఆర. IV. 223,224; 303; ఉ. IV. 319. భీ. I. 294; కుమా. భా. II. 248, 683, 783; భాస్క. అర. II. 110; మను. III. 28); మొద. కాని, ఒండొండ = ఒక్కరొక్కరే, అని భాగ. III.3 లో ప్రయోగమున్నది.

సాధారణముగా విశేషణ మగునపుడు 'ఒండు' కు 'వేఱు, వేఱొక' యనియేయర్థము: త్రిణయన నతుఁడొండు సోటుమెచ్చక (యుద్ధ. బెజ. శాస.); ఒండుగుఱ్ఱంబులం బూన్పము (భా. ఆర. II. 166); ఒండొకనిఁ = వేఱొకని (భార. విరా. IV. 28); ఒండుపనులకు సెలవ్రలేకునికిఁ జేసి (భార. విరా. I. 240); ఒండువిల్లు = (లు-ండ్లు) వేఱు (భార. భీ. I. 254; ద్రో. III. 83; V. 135); ఒండువెంట బ్రదికియుండఁ దీరదు (భార. ఆర. VII. 61); ఒండొక విలు (భార. ద్రో. III. 242); ఒండొకచాపము (భార. ద్రో. IV. 31); మొద.

'ఒంటి' అనునది 'ఒండు' నుండిపుట్టిన విశేషణము; దీనికి 'ఒక' అనియే యర్థము. ఒంటికంటిగాము, ఒంటిరొమ్ము నేలుఫు, ఒంటిపాటు, ఒంటిపోఁగు, ఒంటి యడుగుఁ గత్తెర. మొద. ఒంటికాలు (భార. I. 401):- 'ఒంటి'కళయై యవ్యయ ముగఁ బ్రయోగింపఁబడును. దీనిపైఁ బరుషములకు గసడదవ లాదేశములగును. ఆశ్రమంబునఁ గృష్ణ నునిచి వచ్చినార మొంటియకట (భార. ఆర. VI. 194); ఒంటి దిరుగుదాని కోర్వదు (భార. విరా. I. 103, ప్రాస.); ఒం,టిసనుటయేడ (భార. విరా. V. 234. ప్రాస); ఒంటివచ్చునే (భార. విరా. IV. 76); ఒంటి గుంపులు వడిపోవ (భార. ద్రో. I. 274); ఒంటిపొమ్మంటిక్ (భాస్క. అర. II. 65); మొద. అర్వాచీనకాలమునఁ గవులు 'ఒంటి' ని ద్రుత ప్రకృతిక ముగ నుపయోగించిరి: 'ఒంటిక్' (ఉ. రా. I. పు. 13- శార్దూలవిక్రీడితవృత్త మున కాదిని);— 'ఒంటి' పై మరల 'మై, మెయి' లనుజేర్చి యదేయర్థమున వాడుటయుఁ గలదు. ఒంటిమెయిక్ (భార. విరా. II. 265. కర్ణ. II. 85. అను. I. 223); ఒంటిమైక్ (భార. భీ. II. 84; ఉ. IV. 273; భాస్క. కి. 355) మొద.— 'ఒంటివడి' (భాస్క. అయో. 245) లో 'ఒంటి' విశేష్యముగ వాడఁబడినది.

ఒంటరి, ఒంటరికాఁడు, ఒంటరిపాటు, ఒంటరీఁడు, ఒంటింపు, ఒంటి కాఁడు, అనుపదములు 'ఒక' అను నర్థముగల 'ఒండు' నుండి కలిగినవి, కాని, ఒంటరము (= శత్రుత్వము. విరోధము) అనుపదము 'వేఱు' అనునర్థముగల 'ఒండు' నుండి కలిగినది. 'ఒంటమిలేనివి యొంటరమింటరములు వలుకు టుచి తమే' (భార. ఉ. IV. 237).

'ఒండెన్' అనునది ద్రుతాంతనుగు నవ్యయము. దీనికి 'కాని; వికల్ప మున' నని యర్థము. ఒండు + ఏన్ = ఒండేన్ = ఒండెన్, అని దీనికి వ్యుత్ప త్తిని జెప్పుదురు; ఇట్టి యర్థమునఁ దొలుత శ్రీనాథుఁడు 'ఒండేనిన్' అని వాడి నాఁడు: అను పంగంబున నొండె, నొండెను విహారాపేక్ష, నొండేని ఘర్మ నిరాసంబున, నొండఁ దీవ్రభయ సంత్రాసార్థ, మొండేని యన్య నియోగం బున నెవ్వఁడే మునుఁగు గంగాంభఃప్రవాహంబునన్ జనుఁ డాతండును బుండ

రీక నయనా శాసించుఁ బాపౌఘముల్ (కాశీ. VII)—'ఒండొక్' అనునది వికల్పముగఁ జెప్పఁబడిన యన్ని పదముల మీఁదను సాధారణముగఁ జేరును: సమకట్టి సైన్యంబు సైన్యంబుతో నొండుఁ దొడరి మీ మువ్వురతోడ నొండె, నిద్దఱితో నొండ నెక్కటి యొక్కనితో నొండుఁ బొడిచెద దోర్బలమున(భార. సభా. 197); నేర్పొండెను మల్లుల పూనిక యొండె (హరి. పూ. IV. 68). సిద్ధులొండె విద్యాధరు లొండెం గావలయు (హరి. పూ. IV. 22).- 'ఒండె'ను బ్రత్యేకముగఁ గూడఁ బ్రయోగింప వచ్చును: అష్టమీ వాసరంబున యందు నొండె, నొండనేని చతుర్దశి, నిండుభక్తిఁ బూజఁ గావించి (భీమ. VI. 72). ఇట్టి ప్రయోగమును భారతకవులు చేయలేదు.

'ఒండె'ను వికల్పముగఁ జెప్పఁబడు నన్ని పదములతోడను గాక యొక్క దానిమీఁద మాత్రము వాడుట నన్నయ తిక్కన గ్రంథములందు గానరాదు. ఎట్టాత్రెగడ "భూరి తపోధనుల్ మనంబునఁ గలుషించి రేనియుఁ దపోమహిమన్ మిము నిద్దహింతు రొండె నతులి తాస్త్రశక్తిని వడిఁ దును మాడుదు రాజనందఱున్" (భార. ఆర. V. 363) అని ప్రయోగించినట్లు ముద్రిత ప్రతియందున్నది. 'తునుమాడుదు రొండె నాజిలోన్' అని పాఠాంతరము గలదు. ఇట్లే తిక్కన 'జిష్ణునోర్తు నొండుఁ గృష్ణునోర్తు' (భా. కర్ణ. II. 45)లో 'ఒండె' నొక్క పదముతోడనే వాడినట్లు ముద్రిత పాఠము గలదు. దీనికిని 'జిష్ణునోర్తు నొండుఁ గృష్ణునొండె' అను పాఠాంతరము గలదు. కాని, తరువాతి కవులలోఁ గొందఱు 'ఒండె' నొక్క పదముమీఁద మాత్రము కూడ వాడఁజొచ్చినారు: పటుమార్గణ సంపద సొంపు నూపెదం, దునిసెద నొండె నవ్విభునిఁ దూపుల (భాస్క. అర. 227). పోరు మొండె ... విష్ణు పదంబు నొందుము (భాస్క. యు. 1620). చంపుదు నొండె ... నిహతి నొందువాఁడ (భాస్క. యు. 1889). కూల్చెదనొండుఁ జచ్చెదన్ (భాస్క. యు. 1920). మొద.

'ఒండు'కు బహువచనము 'ఒండ్లు': తెరువు లొండ్లు దలఁపంగలనే (భార. శాం. VI. 163. హరి. ఉ. VII. 81).

(అ) విశేషణము: (iii) ఒరు.

'ఒరు, ఓర్' అనునవి తక్కిన ద్రావిడ భాషలయందు 'ఒక' యను నర్థమున నున్నవి. తెనుఁగున 'ఓర్తి, ఓర్తు' మొదలగు రూపములందును 'ఓర్,' అనున దొకయను నర్థము గలదియే. ఇపుడు 'ఒరు, ఓర్' అనునవి విశేషణములుగఁ దెనుఁగున లేవు. ఒకొ (-కొక)రుఁడు, ఒకొ (-కొక)రు (-రి)ది (-తె), అను వానియందు 'ఒరుఁడు' అను దానికి మహా ద్యోతక

మగు 'ఒకఁడు' అను దానియర్థము గలదు. కాని, ప్రత్యేకముగ నున్న పుడు 'ఒరుఁడు' అనఁగా 'అన్యుఁ' డనియే యర్థము.

'ఒరు' అనునది మూలమనియు, దానినుండి 'ఒన్ఱు, ఒణ్ణు, ఒన్దు, ఒన్' మొదలగు రూపములు కలిగినవనియు సిద్ధాంతము చేయుటకుఁ గాల్డువెల్లు ప్రయత్నించినాఁడు. కాని, యాతని వాదమును తమిళనిఘంటుకారుఁడగు విన్స్లో అంగీకరింపక 'ఒన్ఱు' అను మూలమునుండియే 'ఒరు' కలిగిన దని చెప్పి యున్నాఁడు. మద్రాసు విశ్వవిద్యాలయము వారు ప్రకటించిన తమిళనిఘంటువు నందును 'ఒరు'కు 'ఒన్ఱు' మూలమని చెప్పఁబడి యున్నది. 'ఒన్ఱు' లోని 'ఱు'వర్ణము మహాతీత రామహద్వాచక ప్రత్యయమని కాల్డువెల్లుకూడ నొప్పు కొని యున్నాఁడు. కావున 'ఒన్' అనునదియే మూలమనియు ఇండో-యూరోపియను భాషలలోని లాటిను 'ఊనుస్, ఓయ్నోస్,' గ్రీకు 'హేస్,' గాథికు 'ఐన్స్' మొదలగునవన్నియుఁ బరస్పర సంబంధము గలవనియుఁ జెప్పవలసియుండును. పదముల తుదిరేఫములకుఁ బూర్వమం దనునాసికము చేరునని 'ఒరు, ఒన్ఱు,' 'మూఱు, మూన్ఱు,' 'కిఱు, కిన్ఱు,' 'కరు, కన్ఱు' మొదలగు నుదాహరణములను కాల్డువెల్లిచ్చియున్నాఁడు గాని 'ఒన్ఱు, మూన్ఱు, కిన్ఱు, కన్ఱు' అనునవియే తొల్లింటి రూపములనియు 'ఒరు, మూఱు, కిఱు, కరు' అనున వర్వాచీనరూపము లనియు తమిళ భాషా చరిత్రమును బట్టి నిర్ణయింప వచ్చును.

(ఆ) మహాతీత రామహద్వాచక రూపములు: (i) ఏకవచనము.

తెనుఁగున మహాతీతరామహద్వాచకముగ 'ఒక (క్క) ఁడు'అను రూపము తొలుతనుండెను. నన్నయ ప్రథమైకవచనమున 'ఒకఁడు' అనియే వాడినాఁడు. దీని ప్రథమేతరవిభక్త్యేకవచన రూపములు, క్రమముగ ఒకటిని, ఒకటన్, ఒకటికై, ఒకటన్, ఒకటి, ఒకటన్, అనునవి, నన్నయ కాలమున నేకార్థమున మహద్వాచక రూపము 'ఒ(క్క, కొ)రుఁడు' అనునది, దీనికిఁ బ్రథమేతర విభక్త్యేకవచన రూపములు 'ఒకరునిన్, ఒకరునిచే, ఒకరునికై, ఒకరునివలన, ఒకరుని, ఒకరునందు' అనునవి కాని, కొలఁది కాలమునకు 'ఒకఁడు' అను నమహద్వాచక రూపములోని డుజ్ ప్రత్యయము మహద్బోధకమను భ్రమను గలిగించుటచేత 'ఒకకుఁడు' అను రూపము నానాఁటికిని వ్యవహారమునుండి జారిపోయి, దాని స్థానమున నమహద్వాచకమగు 'ఒకఁడు' అనునది నెలకొనెను. అప్పు డమహద్వాచకముగ నొక పదము కావలసి వచ్చుటచే 'ఒకఁడు' కుఁ బ్రథమేతర విభక్తి ప్రాతిపదిక రూపమగు 'ఒకటి' నే జనులు వాడుకొనఁ జొచ్చిరి. కొందఱు కవులు 'ఒకఁడు' నింకను

నమహద్వాచక పదముగ వాడుచు వచ్చినను వ్యవహారము బలీయమగుటచేఁ బాలమంది 'ఒకటి'నే ప్రథమైక వచనమున విరివిగ వాడుకొనఁ జొచ్చిరి.

(పదు) నొకండు (నిర్వ. IV. 61). (మూసములు పద్) నొకం డీ క్రమమున నడపి (వరాహ. IV. 54). పదొక్కండు (వరాహ. IV. 84). పదునొకండవది (వరాహ. I. 84). పదునొకండవు చక్రపాణి (భోజరా. VI. 244). తావక బహు వైకఁడ యవని భరించెఁ (ఆము. I. 45).

ప్రథమైక వచనము: ఒకటి (భార. ఆర. VII. 295. విరా.I. 103. ఉ. III. 158; భీ. I. 27. కళా. I, 195, II. 102. III. 189.) (తొండమాఁ పు. 313. మిత్రవిం. IV. పు. 55). నాలుగు వర్ణములందును నోలిని విప్రునకుఁ బుట్టియున్న తనూజుల్, నాలుగు మూఁడును రెండును బోలఁగ నొక్క టియు నంశములు గొనవలయుఁ (విజ్ఞా. వ్యవ. 131); ఒకటి రెండు వీడియ ములె (దశావ. IV. 58). రత్నాంగి యొకటి నీవొక్కటియే (సారం. II.109). ఒక్కటి (భార. VI. I. 272. ద్రో. III. 234. శాం. III. 102. VI. 326.)

ఒక్కొటి (భార. విరా.II. 241)—ఒకటి రెండు పూటలు మాయింట నిలిచి (కళా. III. 42) అను ప్రయోగమున 'ఒకటి' విశేషణముగ వాడఁ బడినది.

ప్రథమేతర విభక్తులు: ద్వితీయ: ఒకటిని; ఒకటిఁ (భా.అను. III. 30) ఒకటిం దనుదా నవరించు చొ వ్వెఱుంగదు (భార. విరా. I. 103); వనొక్కటిన (ప్రభా. III. 142); ఒకటి నిచ్చెఁ (కళా. VI. 6).

తృతీయ: చెఱొక్కటి (భా. విరా. 150); ఒక్కటఁ (భా. విరా. V. 160. దోగ్ధ. IV. 33. II. 206); ఒకంటఁ (భార. దోగ్ధ. IV. 158. హరి. ఉ. II. 46); ఒక్కంటఁ (భార. దోగ్ధ. V, 397); ఒకటిచేఁ (కళా. V. 27); వేఱొకటిచేతఁ (సర్వేశ్వరశత. 68); - చతుర్థి:ఒకటికై, ఒకటికొఱకు; పంచమి: ఒకటివలన ఒకటి కొకటికంటె నుబ్బుచు = ఒకటి కంటె నొకటియుబ్బుచు (భార. కర్ణ. I. 70); షష్ఠి: ఒక్కటి కెన్క దేసియై (కళా. I. 110). పదునొ-కొంటికి (భార. ఉ. IV. 140-'కొ' యతి)— 'ఒక్కండిమాఱు' అని (S. I. I. V. 1066, 1067); మొదలగునవి శాసనము లందు గాన్పించుచున్నది.

'ఒండు' అనునదియు నేకవచనమున నమహద్వాచకపదముగఁగూడ నుండెను. ఒంట రెంటఁ జిక్కినవారిఁ ... బోషింప (భాస్క. యు. 161); ఒండొంటిఁ గదియంగఁ (భార. దోగ్ధ. I. 136); -కాని సాధారణముగ 'ఒండు'కు 'మఱియొకటి, వేఱొకటి'యను నర్థమేగలదు: ఒంటఁ = వేఱొక

దానిచేత (భాస్క. యు. 302; భార. అశ్వ. I. 123; అను. II. 364. ఉ. IV. 242). మొద. 'ఒంటికి'= మఱియొకదానికి (భార. విరా. III, 110) మొద.

'ఎక్కటిపోరు, ఎక్కటికయ్యము, ఎక్కటివీరుఁడు' మొదలగువానిలో, 'ఎక్కటి' విశేషణముగవాడఁబడినది; దానినవ్యయముగఁగూడ వాడవచ్చును. ఎక్కఁటొక్కటిపోరెదరు (భార. ద్రో. IV. 266); ఎక్కఁటొక్కటి వెనఁగినన్ (భార. ద్రో. I. 178), ఎక్కఁటొక్కటి దలపడు (భార. ఉ. IV. 41). మొద.

అనంతపుర ప్రాంతమున 'ఒట్టు'అనురూపము 'మొత్తము' అనునర్థమున వాడఁబడుచున్నది. ఇది 'ఒండు' కు రూపాంతరము.

(ఆ) మహతీతరామహద్వాచకములు: (ii) బహువచనము.

'ఒకఁడు' కు బహువచనమేమో తెలియదు. 'ఒకఁడులు, ఒకండ్లు,' అను రూపములకుఁ బ్రయోగములు కానరావు. 'ఒకళ్లు' అనురూప మున్నదిగాని యది మహన్మహతీవాచకము. 'ఒండు' అనుదానికి 'వేఱొకటి' యనునర్థమునఁ 'ఒండులు, ఒండ్లు' అనురూపము లున్నవి. ఆ రూపములే మహన్మహతీవాచక బహువచనరూపములుగను ప్రయోగింపఁబడినవి. 'ఒకటి' ప్రథమైకవచన రూపమయిన తరువాత దానికి 'ఒకట్లు' అనుబహువచనరూపమును గలిగినది: నాలుగొకట్ల నాలుగు, మొద. అనంతపుర ప్రాంతమున ఒకట్లకు ఒంట్లు అనియు నందురు.

(ఇ) మహద్వాచకములు: (i) ఏకవచనము.

'ఒక (క్క,కొ,కొ్క) రుఁడు' అనునది తొల్లింటి మహద్వాచకరూపము. నన్నయ యీరూపములనే వాడినాఁడు. 'ఒక (క్క)రుఁడు' అనురూపముకంటె 'ఒకొ (కొ్క)రుఁడు' అను రూపమే ప్రాచీనమగును. 'ఒక(క్క)+ఒరుఁడు' అని దానిపదచ్ఛేదము. కాని యది సమస్తపదమును జ్ఞానము నన్నయ కాలమునాఁటికే యంతరించినది. అందుండి 'ఒక(క్క)రుఁడు' అనురూపము కలిగినది. ఒకొ్కరుఁడు (భార. ఆర. V. 19. 24- 'కొ్క' యతిస్థానము); ఒక్కరుఁడు (భార. విరా. II. 141), వారొకొ్కక్కరుండు గెలువఁగానియట్టి జెట్టిజోదులు (భార. ద్రో. II. 304); తక్కినరూపముల కొఱకుఁ 'బదునొకండవ శతాబ్దమునాఁటి తెనుఁగుభాష' యనుప్రకరణమును జూడవలెను.

ఒకఁడు: (భా. ఆర. V. 127. VII. 49. విరా. II. 140. ఉ. I. 188 భీ. I. 181. ద్రో. III. 32. V. 97. హరి. పూ. I. 75. భాస్క. యు. 1458).

ఒక్కండు: (భార. ఆర. VII. 413; విరా. I. 135; III. 164. IV. 212; ద్రో. II. 189, 279, 353 ఒకడొక్కడ = ఒకనితరువాత నొకడు (భార. విరా. IV. 212).

ఇవిగాక ఒకొ(కొక్)డు అను రూపములును గలవు.

ప్రథమేతర విభక్తులు: ద్వితీయ. ఒకనిన్ (భార. విరా. I. 77); ఒకని నొకనిన్=ఒకనితరువాతనొకనిని (భార. భీ. III. 200); ఒక్కనిన్ (భార.శాం. III. 78;కర్ణ. I.37); ఒకొక్కనిన్ (భార. ద్రో. IV. 42);తృతీయ: ఒక(క్క)నిచే; చతుర్థి: ఒక(క్క)నికై; పంచమి: ఒక(క్క)నివలన; షష్ఠి: ఒకనొకని= ఒకని+ఒకని (భాగ.VIII.417); వేఱొక నిసామ్నులు (విజ్ఞా. ప్ర.26); ఒక్కని (భార. ద్రో. IV. 80), ఒకనికిన్ (భార. ఆర.II. 21); ఒక్కనికి (భా. విరా. II. 192; ద్రో. II. 336); సప్తమి: ఒక(క్క)నియందు.

ఒకానొకడు = ఎవడోయొక పురుషుడు (హరి. పూ. III. 19);

వైరూపములుగాక ఒక(క్క,కొ,కొక్) రువుడు అను రూపములు నున్నట్లు శబ్దరత్నాకరాది నిఘంటువులందును బాలవ్యాకరణాది వ్యాకరణము లందును గానవచ్చునుగాని యాయా రూపములకుఁ దగిన ప్రయోగములు కానరావు. 'ఒరుఁడు' అనుదానికి వ్యుత్పత్తి ననుసరించి 'ఒకఁడు' అనునర్థ ముండవలెను గాని దానికి మొదటినుండియు 'అన్యుఁడు' అనునర్థమే కుదురు కొన్నది. 'ఒండొరువులన్' అనురూపమును జూచికావలయు శబ్దరత్నాకర కారుఁడు 'ఒరువ్రుఁడు (=ఒకరుఁడు)' అనుపదమును నిఘంటువున, జేర్చినాఁడు; కాని, 'ఒరువ్రుఁడు' అనుదానికి వ్యస్తముగఁ బ్రయోగములేదు.

'జగనొబ్బ గండఁడు' (హరి. పూ. I. 11) అను ప్రయోగముతప్పు; అది 'జగదొబ్బ గండఁడు' 'అనియుండవలెను. కన్నడమున 'జగద' అనురూప ముండునుగాని 'జగన' అనియుండదు. అందలి 'ఒబ్బ' అనురూపము కన్నడ మున నేకార్థకమగు మహద్వాచకపదము.

ఒరుఁడు=*ఒర్డు=ఒడ్డు, బహువచనము: ఒడ్డులు, ఒడ్లు. 'ఒడ్డు' అను నేక వచనరూపము కానరాదు. ఒడ్డులు, ఒడ్లు=ఇతరులు అనునర్థమున నున్నది: చుల్కనివృత్తి దుర్జనుం డొక్కనిఁజొచ్చి క్రిందువడు నొడ్లకుఁ గీడొనరింపఁగల్గి నఁ (మను. III. 50); ఒడ్డులకుందగదట్లుసేయఁగఁ (భార. విరా. I. 123); ఒడ్లను బంపుము గల్లుదేర (భా. విరా. II. 93).

(ఇ) మహత్వవాచక పదములు: ఏకవచనము.

ఒక, ఒకొ,ఒక్క, ఒకొక్క, ఒకర్, ఒకొర్, ఒక్కర్, ఒకొక్కర్, ఓర్,- అనువానిపై త, తి, తు, తుక, తె, ఇత, ఇతి, ఇతె, అను ప్రత్యయములు

చేరుటవలన 'ఒక' శబ్దము మహతీవాచకము లేర్పడును. వీనిలో 'ఇతి,' 'ఇతె' 'తు' అనునవి ఒకర్, ఒకొర్, ఒక్కర్, ఒకొక్కర్, అను ప్రాతిపదికముల మీఁద మాత్రము చేరును. 'త,' 'తి,' మొదలగు ప్రత్యయములు 'స్త్రీ' శబ్ద ప్రాకృతరూపమగు 'ఇత్థి' కి వికారరూపములు.

ఒక: ఒకత, ఒకతి, ఒకతుక, ఒకతె

ఒకొ: ఒకొత, ఒకొతి, ఒకొతుక, ఒకొతె

ఒక్క: ఒక్కత, ఒక్కతి, ఒక్కతుక, ఒకొక్కతె,

ఒకర్: ఒకర్త, ఒకర్తి, ఒకర్తు, ఒకర్తుక, ఒకర్తె, ఒకరిత, ఒకరితి,

ఒక్కర్: ఒకరితె, ఒక్కర్త, ఒక్కర్తి, ఒక్కర్తు, ఒక్కర్తుక, ఒక్కర్తె, ఒక్కరిత, ఒక్కరిత, ఒక్కరితె

ఒకొర్: ఒకొర్త, ఒకొర్తి; ఒకొర్తు, ఒకొర్తుక, ఒకొర్తె, ఒకొరిత, ఒకొరితి, ఒకొరితె.

ఓర్: ఓర్త, ఓర్తి, ఓర్తు, ఓర్తుక, ఓర్తె.

'తుక' ప్రత్యయములోని 'క' వ్యవహారమునం దెన్నఁడైన నుండెనో, కవికల్పితమో తెలియదు. కావ్యములం దయినను 'తుక' తోడి రూపములు మృగ్యములు. తక్కిన వన్నియు మాండలిక రూపములు. నేటికి నవి యాయా మండలములందును వివిధవర్ణములవారియందును నచ్చటచ్చట వ్యవహారమున వినఁబడుచున్నవి.

నన్నయ ఒక్కత, ఒక్కతి, ఒక్కతె, ఒక్కర్తు, అను రూపములును మాత్రము వాడినాఁడు. తిక్కన 'ఒకత (భార. విరా. II. 256); ఒకత (భార. అను. III. 244); ఒక్కతి (భార. సౌ. I. 193); ఓర్తు (భార. అను. III. 219; V. 105); 'తమతలంపులగతి నోర్తోర్తునకుం దెలియ విలాపములుసేయు తెఱఁగు' (నిర్వ. V. 101) అనుపాఠము తప్పు. 'ఓర్తోర్తులకుఁ' అని యుండ వలెను. అనురూపములను మాత్ర ముపయోగించెను. పోతన 'ఒక్కర్తు' (భాగ. I. 262) అనురూపమును వాడెను. 'ఓర్త, ఓర్తి, ఓర్తు' అను రూపములు భాస్క. యు. 2220 లోఁ గాన్పించుచున్నవి. 'ఒకతె' (చమత్కా. I. 43); ఒకర్తె, ఓర్తు (కాశీ. V.316); తక్కిన యేకార్థక మహతీవాచకపదములకుఁ బ్రయోగములు మృగ్యములు.

(ఇ) మహన్మహతీ వాచకపదములు: (iii) బహువచనము.

ఏకార్థక మహన్మహతీవాచకపదములకు సామాన్యముగ 'ఒకళ్ళు, ఒకళ్లు, ఒకడ్లు' అనురూపములు కావ్యములందు గాన్పించుచున్నవి. 'ఒక(క్క, కొ, కొక్క) రు (వు) లు' అనురూపములు మృగ్యములు. ఒక(క్క, కొ, కొక్క)

(ఠి) త (తి, తె, తుక) లకు లు-వర్ణము చేరిన బహువచనరూపములు కానరావు. వ్యవహారమునందును నిష్లేయున్నది: ఒకళు లొకళుల హయముల నుర్వీఁగూల్చి (భార. కర్ణ. I. 92); ఒకళులన్ (భార. ఉ. II. 215); ఒకళ్లు (భార. విరా. V. 55; భాస్క. అయో. 80); ఒకళ్లు పసరము నడఁచిన నొకళులు పెయ్యనడువ వలయునే (భార. ఉ. III. 91); ఒకళ్లను (భార. మహా. I. 21); ఒకళ్లొకళ్ల మాటలంబోయెడివారుగారు (భార. ఉ. I. 282); ఒకళ్లొకళ్లంబెట్టిపోక (భార. ఉ. IV. 223); ఒకళ్లొకళ్ల వెలిమావులు (భార. భీ. II. 42); ఒకళ్లొకళ్ల కంఠంబులు లక్ష్యంబులుగా (భార. ద్రో. III. 268); ఒకళ్లొకళ్ల మార్గణంబులు (భార. ద్రో. IV. 262); ఒకళ్లొకళ్లం జుట్టికొని (భార. కర్ణ. I. 77); ఒకళ్లొకళ్లకుఁ బ్రాపగుచు (భార. శల్య. I. 101); ఒకళ్లొకళ్లు (రామాభ్యు. VII. 167); ఒకొ్కకడ్లు (S. I. I. IV. 667).—

*. వారియం దొకరిలోని చిదురపాలును బోలండు (భార. ఉ. II. 160); ఒక్కరిన్ (భార. ఉ. I. 109); అను ముద్రితపాఠములు తప్పులు. ఒకరులోని, ఒక్కరున్, అని యుండవలెను.

పోతనకాలమునాఁటికి 'ఒకరు' అనునది మహన్మహతీ బహువచనరూపముగ నేర్పడినది. పదియొకరు (భాగ. IV. 749); ఒకరుపోయినదెసకు నింకొకరు వ్రోక;—మొద.

ఒరుఁడు = (ఇతరుఁడు) అనుదానికి 'ఒరులు' అనునది బహువచనరూపము. తకొ్కరులు (భాగ. VI. 179); ఒరువ్రుఁడు అను నేకవచనరూపమునకుఁ బ్రయోగములు గానరావు. కాని, దాని బహువచనరూపమగు 'ఒరువులు' అను పదమును తిక్కన వాడినాఁడు (భార. అను. V. 89).

'ఒండు' అను పదమున కేకవచనమున మహదర్థము లేదు. అమహదర్థమున దానికి బహువచన రూపమగు 'ఒండులు, ఒండ్లు' అనువానికిఁ బ్రయోగములు మృగ్యములు. 'ఒండ్లు, ఒండులు,' అనువానికి 'ఇతరులు' అను నర్థము మాత్ర మున్నది. ఒండ్లు (భార. సౌ. II. 72); ఒండ్లవిసొమ్ములు (భార. ఆర. IV. 347); ఒండులన్ (భార. విరా. I. 103); 'ఒండులు, ఒండ్లు' అనువానికి ఒడ్డులు, ఒడ్లు' అనియు రూపాంతరములు గలవు. ఒడ్డులు (భార. విరా. I. 123); ఒడ్లు (భార. ఉ. IV. 385; అను. III. 297).

ఒండొకరుండు (భార. భీ. II. 47) అనఁగా మఱియొకఁడని యర్థము.

ఒండొరు లోటువడక (భాస్క. అర. II. 136); పువ్వుల నొండొరుల్ రువ్వుకొనుచు (రాజగో. శత. 45); అను ప్రయోగము లున్నవిగాని భారత కవులు 'ఒండొరులు' అని వాడలేదు. ఇందలి 'ఒరులు' అనునది భారతమునఁ

బ్రథమేతర విభక్తియందే కానవచ్చుచున్నది. ఒండొరులన్ (భార. ద్రో. IV. 216); ఒండొరులకు మార్మలయుచు (భార. ద్రో. IV. 191);—'ఒండొరువుల' విషయమునఁ గూడ నిట్లే తెలియవలెను. ఒండొరువులమెచ్చక (భార. ఆర. IV. 300); ఒండొరువుల నొల్లరై రి (భార. ఆర. IV. 306); ఒండొరువులఁ గానరై రి (భార. విరా. III. 190); ఒండొరువులఁ దలపడుటసూచి (భార. విరా. V. 83); ఒండొరువులన్ (భాస్క. నుం. 159); ఒండొరువులతో (భార. ద్రో. I. 135); ఒండొరువులకై (భార. అను. III. 141); ఒండొరువులకంటె (భార. భీ. I. 138).

రెండు.

(అ) విశేషణము: (i) ఇరు.

'ఇరు' కేవల విశేషణము; దీనికి సర్వనామ పదముగ నుపయోగము లేదు. దీని తరువాత వచ్చు విశేష్యము తొల్లిటి కావ్యములందు సాధారణముగ నేకవచనమునందు వాడఁబడుచుండెను. దీనిపై విశేష్యముల బహువచనము చేరుటయుఁ గలదుగాని, యట్టిప్రయోగములు క్వాచిత్కముగ నున్నవి. దీనిపై వచ్చు పరుషములకుఁ గ్రమముగ గ, స, డ, ద, వ,లాదేశము లగును. ఒక, ఒక్క, లపైఁ బరుషములకు గసడద వాదేశములురాదు; కాని, తక్కిన సంఖ్యార్థక విశేషణములమీఁద నీ యాదేశము వచ్చును.

(1) ఇరుగేలన్ (భార. ఆర. V. 277; స్త్రీ. I. 130, హరి. ఉ. VII. 255); ఇరు సేతన్ (భార. అను. IV. 102); ఇరుచేయు నెత్తి (భార. మౌ. I. 151); ఇరు దెఱంగు (భార. ఉ. IV. 168; మౌ. I. 54, 58; అశ్వ. II. 111. అను. V. 146; 181; హరి. ఉ. IX); ఇరు వక్కయలన్ (దాశ. శత. 45); ఇరు వటియగాఁగ (భార. కర్ణ. I. 49; సౌ. I. 194); ఇరువీనుఁగు (భార. భీ. II. 209); ఇరు వ్రెద్దు (భార. శాం. IV. 368; అను. V. 8; అశ్వ. II. 168); ఇరు మెయి = రెండు దేహములు (భార. విరా. III. 161); ఇరుమేను=రెండు దేహములు(భార. విరా. V. 402; భీ. I. 251); ఇరు సంద్దియలయందు (S. I. I. V. 192); ఇరుసంధ్య దీపము (S. I. I. V. 171); ఇరువాగు (భార. విరా. III. 170; భీ. II. 42, 290, 395; III. 208, 315; ద్రో. I. 271; V. 278; కర్ణ. I. 69; నిర్వ. V. 73; హరి. పూ. IV. 141; హరి. ఉ. X. 150); ఇట్లు, 'ఇరువాయికట్టు', మొద.

(2) సంఖ్యావాచక పదములతో: ఇరుమూఁడు దూపులు (భార. భీ. I. 273); ఇన్నూఱు పద్యములు (ప్రస. రా. శత. 4); ఇన్నూటపదిట (ఉ. హరి. IV. 276); ఇన్నూఱు (భార. శాం. III. 375); ఇన్నూఱేసి హయంబు లిచ్చి

(భార. ఉ. III. 217); ఇరాఱు డెఱంగులు (రుక్మిణీ. I. 49); ఇరాఱు మేనులన్ (రుక్మిణీ. I); ఇరువది, ఇరువై. మొద.

(3) ఇరుసెవి యెఱుఁగకుండ (కాశీ. II. ఉ. హరి. V. 197) అను ప్రయోగమున 'ఇరు'కు 'రెండవ చెవి' యని యర్థము. -'ఇరు మూడునెలల శిశువై' (హరి. ఉ. IV. 251); అనఁగా రెండునెలల, లేక మూఁడునెలల శిశువై అని యర్థము. (ఇరుమడి = రెండుసార్లు S. I. I. VI. 628).

(4) ఇరువంకలన్ (భార. ఉ. III. 253); ఇరుడెఱఁగుల సైనికులకు -నేఁ డ్తఱి (భార. ద్రో. I. 135); ఇరుగెలంకులన్ (భార. ద్రో. V. 142) అను ప్రయోగములందు 'ఇరు'వై విశేష్యముల బహువచనరూపములు గాన వచ్చుచున్నవి. కాని, యవి ఇరువంకన్, ఇరుడెఱఁగున సైన్యములకు, ఇరుగెలనన్, అని యుండవలెనని తోచుచున్నది. అయినను 'ఇరువా, గులు' అని బహువచన లు వర్ణము ప్రాసస్థానమున భార. విరా. III. 198 లో నున్నది. ఇట్లే, భార. ఆర. VI. 229 లో 'ఇరు గొమ్మ్నులతోన్, అని యున్నది. దీనికి 'నిడు గొమ్మ్నులతో' నని పాఠాంతర మున్నది. భార. శల్య. I. 53 లో 'ఇరు గెలఁకులందు' అనుదానికిఁ బాఠాంతరము లేదు.

(5) ఇరుఁదల పాము, ఇరుఁదల పులుఁగు, ఇరుఁవుట్టువు,అను పదములలో శ. ర. కారుఁ 'డిరు'వై నరసున్నను జేర్చుట తగదు. 'ఇరుస' అనఁగా రెండు కుంచములు. ఇందు 'ఉస' యను రూపమేమో తెలియదు. ఇఱుకు, ఇఱు కటము, ఇఱుకుపాటు, మొదలగు పదములు 'ఇరు' నుండియే కలిగినవేమో వీనికి రెండిటి మధ్యఁ బడుటచేఁ గలిగిన నిర్బంధము అని యర్థము. 'ఇరు' అను దానికి 'ఇఱు' రూపాంతరమేమో. ఇక్కట్టు, ఇక్కము, ఇక్కుపాటు, అను పద ములలో 'ఇరు' మఱుఁగువడియున్నది, 'ఇరువు(గు)' అనఁగా రెండవది. 'ఇరు గిల్లు' అనఁగా 'రెండవ యిల్లు'.

(6) 'ఇడుగడ, ఇడుమ' అనుపదములలో 'ఇరు' లోని రేఫమునకు డకార మాదేశముగ వచ్చినది. 'ఇడియు' అను ధాతువు 'ఇడు=రెండు 'అను పదమునుండి కలిగియుండవచ్చును.

(7) 'ఇరు'వై సంఖ్యావాచకపదము చేరునప్పుడు 'ఇరు' కు 'ఈరు' వైకల్పికముగ నాదేశ మగును. ఈరేడుజగంబులు (భార. ఆర. IV. 271) ఈరేడుజగంబులు (ఉ. హరి. V. 505); ఈరేడ్వురు (భాగ. II. 31); ఇరాఱుమేనులన్ (రుక్మి. I. I. ఇట్లే, ఈరాఱు, ఈరేను, ఈరైదు);-ఇరు రెండు, ఇరునాలుగు, ఈరెనిమిది, ఇరుదొమ్మిది, అనువానికిఁ బ్రయోగములు కానరాలేదు.

(అ) విశేషణము: (ii) ఇను.

ఇరు, ఇను, అనువానిలో 'ఇను' ప్రాచీనరూపమైనట్లు తోచును ఆఱు, ఏడు, లందు తప్పఁ ద్రావిడభాషలందలి యొకటినుండి పదివఱకుఁగల సంఖ్యలలో నకారము గాన్పించుచున్నది: ఒన్ (డు); ఇను, రెన్(డు) మూన్ (డు); తమి. నాన్ (గు); ఏను, కన్న. ఎన్‌టు, తెనుఁగు: ఎని(మిది) తొన్‌పది, తొ్క(మిది) తమి. పన్న (ఇరండు); తెనుఁగు: ప‌క్-డ్ రెండు, పన్‌దొమ్మిది, ప‌క్‌దుము; మొద. ఇంట్యిము ఇంటరము, ఇండె, ఇండెవాయు, మొదలగు పదములలో 'ఇన్' అనునది చేరియున్నదని చెప్పవచ్చును. తెనుఁగున 'ఇను, ఇరు' ల యుపయోగమునఁ జాల భేదమున్నది. 'ఇరు' వాడవలసిన చోట 'ఇను' నుగాని, 'ఇను' వాడుచోట 'ఇరు' నుగాని వాడుటకు వీలులేదు. ఇనువాగు, ఇనుదెఱఁగు, ఇనుగడ, మొదలగు రూపములు లేవు. అల్లే, ఇరుమడించు, ఇరుమాఱు, మొదలగు రూపములును లేవు.

ఇనుమడి (భార. విరా. II. 45;భీ. I. 27; కర్ణ. I. 92; అను IV. 419; హరి. ఉ. X. 302; వరాహ. X. III.); ఇనుమాఱు (భార. కర్ణ. III. 317); ఇనుమాటు (భాగ. II. 227); దృక్కరము లినుమిక్కిలై (సత్య. కృ. సం. II. పు. 29); ఇనుమూఁడు = 6 (భాస్క. యు. 1269); -ఇనుమడి = ఇన్మడి = ఇమ్మడి = ఇబ్బడి; -'ఇను పాదములు' అని S. I. I. VI. 628 లో నున్నది. ఈ ప్రయోగము వింతయైనదే.

(అ) విశేషణము: (iii) రెండు.

'ఇరు', 'ఇను'లవలెఁ గాక 'రెండు'ను విశేషణముగను సర్వనామ పదముగను గూడ నుపయోగింప వచ్చును. 'ఇరు'వైఁ జేరు విశేష్య మేకవచనమునందు సాధారణముగ నుండును. కాని, 'రెండు' వైఁజేరు విశేష్య మెల్లపుడును బహువచనమునందే యుండును.

రెండంతలు (భార. భీ. I. 27). ఎజ్జేశ్వర భట్టోపాధ్యలకు పెట్టిన రెండు మాడలు (S. I. I. V. 156); రెండువీల్లు (భార. ఉ. IV); రెండు దెఱఁగులు (భార. ద్రో. V. 286. అను. V. 198. హరి. ఉ. II. 67); ఒకటి రెండు పూటలు మాయింట నిలిచి (కళా. III. 42); రెండు దొమ్మిదులు (కాశీ. III. 181); రెండు వాక్లకున్న (S. I. I. IV. 970); పండ్రెండు వేలేండ్లు (భార. శాం. V. 46); డెబ్బది రెండువేలు (భార. శాం. V. 61); పదిరెండు వర్షముల్ (అధ్యా. రా. బాల. V. 5); పదియు రెండేఁడుల ప్రాయంబు దానై (రుక్మాం. IV. 98); పండ్రెండేఁడులు (ఉ. హరి. II. 167).

(ఆ) సర్వనామము: (i) మహతీత రామహద్వాచకము:

(1) వాని విల్ వెండియు రెండు సేసి (భార. భీ. II. 55); పండ్రెండు పటు మార్గణంబులు (భార. ద్రో. I. 205). రెండు, పండ్రెండు (భార.ద్రో. II. 30); (ప్రతి వింధ్యుఁడు) రెండై పడఁగన్ (భార. సౌ. I. 181); ఒకటి రెండ గుచు నట్లుండి పదైదయి (తొండమాన్. పు. 313).

(2) 'రెండు'కుఁ బ్రథమేతర విభక్తిరూపములు: ద్వి. రెంటిఁ (భార. ఆర. IV. 349; V. 42); తృ. రెంటఁ (భార. ఆర. VI. 123; విరా. V. 150; III. 19); ఒంట, రెంటఁ జిక్కినవారిఁ బోషింప (భాస్క. యు. 161); పండ్రెంటఁ (భాస్క. యు. 1266); రెంట రెంటఁ (భార. ద్రో. I. 241); రెంటి చేత (ఉ. హరి. II. 12); చ. రెంటికై; పం. రెంటఁ, రెంటివలన; ష. రెంటికి, రెంటిలోనఁ (భాగ. IV. 240); స. రెంటియందు.

(3) రెండు+నెలలు = రెన్నెలలు, రెన్నెల్లు; లేదా, ఇరు+నెలలు = ఇరు నెలలు, ఇరెన్నెలలు, రెన్నెలలు, రెన్నెలలు.— రెన్నెల్లదాఁక (భాస్క. నుం. 202); రెన్నెల్లలోన (భాస్క. నుం. 204); రెన్నెల్లమీఁద (భాస్క. నుం. 281); రెన్నెలలు (భాగ. VIII. 497): రెన్నెల్లను (జైమి. VIII. 100); మొద.

(4) 'రెండు' కు 'రొండు' అనియు వ్యవహారమునందును శాసనము లందును రూపము గలదు: రొండు (S. I. I. V. 847); రొండుగ్రామాలు (S. I. I. V. 874); రొండ్లో (S. I. I. IV. 711).

(5) 'రెండు' అనఁగా 'భేదము' అనునర్థమునఁ బ్రయోగములుగలవు: పతియెడ రెండు లేక కులభామలు దారతఁ డెట్టిఁడైన సన్మతిఁజరియించు టొప్పు (భాస్క. అర.); మూదమునందు 'రెండు' కు 'రెంచ' యను రూపము గలదు. 'రెండు'నుండి 'రెంట'యనుభావార్థకపద మేర్పడినది. 'రెంటఁద్రాగుడుమెకము; అనఁగా తొండముతోను, నోటితోను రెంటను నీరు త్రాగు ఏనుఁగు; రెంట త్రాగుచు తిండి' అట్టి ఏనుఁగు ఆహారముగాఁగల సింహము; 'రెంచెము' జంట నేత నస్త్రము; రెంబ, రెమ్మ, రెబ్బ=రెండుగా విడిన చిన్న వృక్షశాఖ; 'రెట్టి' = రెండింతలు (భార. విరా. I. 209);— రె (ఱె) క్క, రెకొక్కను, రెచ్చు, రేఁగు, రే (ఱే) పు, అను పదములకును 'ఇను' తో సంబంధ ముండియుండును.

(6) 'రెండు' అనునది సముదాయవాచకమై యేకవచనరూపమున నున్నది. కాని, దానితోఁ జేరుక్రియ బహువచనమునందే యుండవలెను. 'రెండు' కు బహువచనరూపములు 'రెండ్లు, రెళ్లు' అనునవి: రెండు రెండ్లు, (-ళ్లు) నాలుగు.

(7) జంట, దంట, దుగ, దువ, జత, జమిలి, దోయి, అమడ (లు), అనునవి తద్భవపదములు, 'రెండు' అను నర్థముగలవి. 'కవ' అను పదము 'ద్వయి' యను నర్థమున దేశ్యపద మయినట్లు శబ్దరత్నాకరమున నున్నది-'కాఁగిలి, కాఁగిలించు' అను పదములు వైకృతములని యానిఘంటువే తెలుపుచున్నది. 'కాఁ' కును 'కవ' కును సంబంధ మున్నయెడల 'కవ' యు వైకృతమే కావలసి యుండును. కవదొనలు (భార. విరా. V. 45; దోస్తి. II. 282); కవలు = నకులసహదేవులు (భార. భీ. I. 109; శాం. I. 349); జమిలిమద్దులు (హరి. పూ. V. 241).

(ఆ) మహన్మహతీవాచకము: (i). ఇరువురు, ఇర్వురు.

తక్కిన ద్రావిడభాషలయందు 'ఇరువురు' కు 'ఇరువర్' అని యున్నది. 'ఇరువరు' అని తెనుఁగున నేర్పడి 'వ' కారమున కిరుప్రక్కలనున్న యుత్వము వలన 'వ' కూడ 'వు' గా మాఱియుండును, 'ఇరువురు' కు 'ఇర్వురు' రూపాంతరము. ఇరువురు (భార. స్వర్గా. I. 65; ఆము. III. 14); ఇరువురము (భార. అను. I. 172); పన్నిరువురు (భార. భీ. III. 134; అను. II. 255; నిర్వ. I. 28); మొద.

ఇరువుర్ (హరి. పూ. III. 70); ఇర్వురు (రామాభ్యు. III. 115).

(ii) ఇద్దఱు.

'ఇద్దఱు' అను రూప మెట్లుకలిగినదో చెప్పలేము. ఇతరద్రావిడ భాషలయందు దీనిని బోలిన రూపములు లేవు. 'ఇర్+తారు' అని దాని వ్యుత్పత్తియగునేమో. అయిన నందలి శకటరేఫమెట్లు కలిగియుండును? తక్కిన మహన్మహతీవాచక సంఖ్యావాచక పదములలో శకటరేఫము కానరాదు. అందఱు, ఇందఱు, ఎందఱు, అనువానిలోని శకటరేఫమునకును గారణము కానరాదు.

ఇద్దఱు (భార. అను. V. 287); మహాబలవంతులుగాఁగ నిద్దఱన్ విని (హరి. ఉ. I. 29); ఇద్దఱిద్దఱన్ (హరి. పూ. I. 79); ఇద్దఱందున్ (భార. శల్య. II. 269); ఒక్కయిద్దఱు తలోదరులన్ (పాండు. V. 201); పన్నిద్దఱు (భార. ఆర. VI. 155, 233; భీ. II. 378; III. 120; భాగ. IV. 6; కాశీ. VI. 94; వాసిష్ఠరా. IV. 86).

మూఁడు.

(అ) విశేషణము; (i) మూన్, మున్.

'ఒకటి' కి 'ఒ-', 'రెండు' కు 'ఇ-' అనునవి మూలములైనట్లే 'మూఁడు' కు 'మూ-' మూలము. 'ఒ-' విశేషణము కాదుగాని 'ఇన్' విశేషణము; అట్లే 'మూ-, ము-' లు గూడ విశేషణములే. 'మూ-' పై నజ్ఝల్లులు చేరునపుడు నకారమునకు లోపమును 'మూ' దీర్ఘమునకు హ్రస్వమును గలుగును.

అచ్చు పరమగునప్పుడు యడాగమమగును. 'ము' మీఁది యన్ని హల్లులకును ద్విత్వము కలుగును:

ముయ్యేడుమాఱుల్ (భార. II. 155); ముప్పది (భార. ద్రో. I. 284; V. 135; శాం. V. 51; మౌ. I. 3; ఆము. IV. 12; పాండు. I. 159; ఉ: రా. పు. 109; మొద); మున్నూఱు (భార. విరా. III. 214; కర్ణ. III. 182; శాం. V. 46; భీమ. II. 126; విజ్ఞా. ప్రా. 127; భాగ. IX. 262); సాని మున్నూఱ్వురు (S. I. I. V. 160); ముమ్మూఁడుశరంబులు (జై మి. V. 19); మువ్వంటల దినములు (హరి. పూ. VIII. 58); మువ్వంటలనాఁడు (హరి. ఉ. IV. 250); ముక్కాఁకలు దేఱినాఁడు (భాస్క. యు. 815); ముక్కాఁకలం దీఱి (మారుతీశత. 87); ముల్లోకములఁ (భాస్క. బాల. 479); మువ్వేళలఁ (దేవకినం. శత. 24); మొద.

'మూఁ' పై నాళ్లు, నెలలు' పరమగునపుడు పై కార్యములు గలుగవు. మూనాళ్లు (మను. IV. 73); చెఱఁగుమాసిన మూన్నాళ్లు (కాశీ. II. 72); మూన్నెల్లకు (జై మి. VIII. 209).

'ఇరు', 'ఇను' లపై జేరు విశేష్యములవలె 'మూఁ' పై జేరినవియు సాధారణముగ నేకవచనమున నేయుండును: ముచ్చుట్టుముడిచిన ముంజి (హరి. ఉ. X. 243); ముక్కారు (కాశీ. VII. 26); ముత్తునియ (భార. భీ. II. 53, 79; ద్రో. IV. 23. 27); మువ్వంచ (భార. ఉ. I. 93); ముప్పిరి (మూఁడు విషయముల కలయికను దెలుపునపుడే 'ముప్పిరి' అనుపదమును తిక్కన యుపయోగించెను):— భక్తివినీతి సంభ్రమములు ముప్పిరి గొనఁగ (భార. శాం. VI. 265); అచ్చెరువును సంతోషంబును శాపభయంబును ముప్పిరిగొనఁగ (భార. అను. I. 106);— 'పుత్రశోకానలంబును గ్రోధవహ్నియు మనమున ముప్పిరిగొనఁగ' (ద్రో. III. 24) అను ముద్రితపాఠము తప్పుగావలయును. ముమ్మడి (భాగ. V. 133); ముమ్మాఱు (భార. అను. III. 284; భాగ. IV. 516); ముమ్మాటి జలపానము (భార. అను. III. 285); ముమ్మాటు (భాగ. II. 35; IV. 216; పద్మ. IV. 172); నురాధిపు ముమ్మొట్టియుఁ గొన్న (భాస్క. యు. 200); ఇట్లే ముక్కన్ను, ముక్కాని, ముక్కాలు, ముప్రొద్దు, మొద. 'ముచ్చెమట (లు) పోసినవి' అని వ్యవహారమున 'మూ' పై విశేష్య మేక బహువచనముల రెంటను నున్నది. 'ముప్పు తిప్పలు పెట్టి మూఁడు చెఱువులనీళ్లు త్రాగించినాఁడు 'అనుచో' 'ముప్పు' 'మూఁడు' కుఁ బర్యాయవాచకమా? 'వంచ =1 రెంచ = 2' అయినట్లే 'ముచ్చ = 3'; ముచ్చముమ్మాఱు; ముచ్చముడిఁగి (హరి. ఉ. V. 71. 88).

(అ) విశేషణము: (ii) మూఁడు.

మూండుగాలాలాను (S. I. I. V. 155); మూఁడువేలు, మూఁడు గోట్లు (భార. శల్య. I. 113); ఒకమూఁడు ముహూర్తములు (ఉ. హరి. V. 190); పదుమూఁడు దినంబులమాత్రకుఁ (భార. విరా. III. 62); మూఁడు మూఁడు మెఱుఁగువాఁడితూపులు (భార. ద్రో. VI. 294. 297); ఇరుమూఁడు దూపులు (భార. భీ. I. 273); మూఁడుమార్గణములు (భార. శల్య. I. 194).

(ఆ) సర్వనామపదము : మహతీతరామహద్వాచకము.

మూఁడు (భార. ద్రో. II. 30); పదుమూఁడు (భార. కర్ణ. III. 33); మూఁటఁ (భార. భీ. III. 245; ద్రో. III. 95, 224, 226, 227); డెబ్బది మూఁటను (భార. శల్య. I. 194); మొద.

బహువచనము: మూళ్లు (మూఁడు మూళ్లు తొమ్మిది) 'మూండ్లు' అను రూపము వినఁబడదు.

(ఆ) సర్వనామపదము: మహన్మహతీవాచకము.

ముప్పురు (భార. అను. V. 287; విజ్ఞా. వ్య. III.); పదుముప్పురు (భాగ. IV. 28); ముప్పురను (భార. ద్రో. IV. 142); పదుముప్పురగండండు (S. I. I. VI. 628); ముప్పురమోఁద (జైమి. IV. 138); ముప్పుర కడఁకల కొలఁదులు (భార. విరా. III. 152); ముప్పురకుం జాలి (భార. ద్రో. IV. 168); మొద. 'మూవురు' అనియుఁ గలదు (ఉ. హరి. IV. 10); 'ముపురు' అని యున్నదేమో తెలియదు.

'ముగ్గురు' అర్వాచీనరూపము (ఉ. రా. పు. 78); 'ముగురు' గూడఁ గలదు (భాగ. V. 20); ముగురు ... పొగరు ... మిగిలిన (ప్రాస. జైమి. II. 43; ఇందు 'ముపురు, పొవరు, మివిలిన' అని యుండనచ్చును).

నాలుగు.

(అ) విశేషణము; (i) నలు, నల్; నాలు.

దీనిమోఁదఁజేరు విశేష్యము సాధారణముగ నేకవచనము నందుండును: నలుగడ (భార. ద్రో. III. 62: కర్ణ. I. 5: III. 9; శాం.V. 440; అను. I. 287); నలుగాలివానఁ (భార. శాం. I. 71); నలుగారివానిఁ (భార. అశ్వ. IV. 181); నన్నాఁటి (భార. శాం. V. 50: కాశీ. V. 192); నలువది, నల్వది: నలుమడి (భార. ద్రో II. 213); నలులక్షకపులతో (భాస్క.యు. 19); మొద. కాని, 'నలు' పైఁ జేరిన విశేష్యము బహువచనమునను ప్రయోగింపఁబడినది: నలుదెసలం గాకుల్క్రియఁ జెదరి (భార. ఆర. VII. 107); నలుదిక్కులన్

(భార. ద్రో. II. 79); నలుదిక్కుల మన్నీలు (భార. శల్య. I. 9);-వీనియందు 'నలుదెసఁ, నలు దిక్కునఁ' అనియుండవలెనేమో.—'నాళ్లు, నెలలు, 'నాలుగులు' అను పదములు చేరునపుడు 'నలు' 'నాల్' గా మాఱును: నాల్నాళ్లు, నాల్నెలలు, నాల్నాలుగులు పదహారు; మొద.

(అ) విశేషణము: (ii) నాలుగు, నాల్గు.

నాలుగుదెఱఁగులసేనలు (భార. ఉ. IV. 226); ఇరువై నాలుగుమూళ్ల మేర (కాశీ. I. 55); ఇరువదినాలుగువేలు మున్నూటయిరువండ్రు (భార. స్త్రీ. II. 167); ఎనిమిదిలక్షలు నఱువదినాలుగువేలు (భార. శాం. V. 46);లక్షయు నలువదినాలుగువేలు (భార. శాం. V. 51); పదునాలుగుజగములు (హరి.పూ. V. 5); నాలుగు వర్ణములందును (విజ్ఞా. వ్యవ. 131); నాలుగు సదువులు (పద్మ. IV. 172); నాలుగుమొగములు (కవిజన. I. 9); పదాల్గేండ్లు(మొల్ల రా. అయో. 29).

(ఆ) సర్వనామపదము; బహుతీత రామహద్వాచకము.

పదునాలుగు (భార. ద్రో III. 95), పద్నాలుగు (S. I. I. V. 834); పదునాల్గు (భార. కర్ణ. III. 149; శల్య. II. 118); నాల్గు (ఉ. హరి. IV. 53; భార. ద్రో. IV. 6); నాలిగింటిమీఁదను (భార. శాం. II. 177); నాలుగింటఁ (భార. అను. భీ. II. 49; IV. 301); నాలుగిట (భార. విరా. V. 103.); మొద.

'నాలుగు' కు 'నాలున్ను' అనియు రూపముగలదు: నాలువు మాడలకు (S. I. I. VI. 982);—నాలుగేను = నాలుగుగాని అయిదుగాని (హరి. పూ. V. 223); ఇఱ్ఱి, ఒకటి రెండు మాటలు; రెండుమూఁడు దినములు; మూఁడు నాలుగు పూటలు; నాలుగైదు; పది పండ్రెండు; పది పదునేను; నూఱు నూటయేఁబది; మొద.

'నాలుగు' కు బహువచనము 'నాలుగులు': అయి నాలుగులు ఇరవై.

(అ) సర్వనామ పదము: మహన్మహతీ వాచకము.

(పదు) నలువురు (భార. భీ. II. 236);—'నలుగురు' అర్వాచీన రూపము: ఇరువై నలుగురు (S. I. I. V. 874);—'నలువదిగురు' అని దశావతార చరిత్ర, 163-వ పుటలో గానఁబడుచున్నది.

అయిదు.

(అ) విశేషణము (i) ఏను.

(1) ఇరువదే నమ్మల్ (భార. భీ. II. 34); నాలుగే నలుకులు దొంతి దించి (హరి. పూ. V. 223); ఇరువదేను వాఁడి తూపుల (భార. శల్య. I. 94); ముప్పదే నమ్మల్ (భార. ద్రో. V. 185); ఏనింద్రియములు (భార.

ఆర. V. 94); పదియేను దినంబులకున్ (నైష. VIII. 200); పదియు నేను నిశిత బాణంబులు (భార. ద్రో. IV. 297).

(2) 'ఏను' పై ఁ బరుషములు పరమగునపుడు సరళాదేశము వచ్చునా, గసడదవాదేశము వచ్చునా, ఎట్టి యాదేశమును రాదా?—ఈ విషయమును నిర్ణయించుటకుఁ దగిన ప్రయోగములు గానరావు. ఏనుకో (గో?) నులు (భీమే. II. 88); పదియేన్ క (గ?) ళలు (నైష. VIII. 200); పదేను (బ? వ?) పర్వములు (భీమ. I. 9); ఇవి ముద్రిత ప్రతులందలి పాఠములు. 'ఏను' పై ఁ 'బది' చేరునప్పుడు 'ను' వర్ణమునకు ద్రుతత్వము గలిగి 'ఏఁబది' అని సరళాదేశమును 'ను' వర్ణమునకు బిందువును గలుగును. ఏఁబది (భార. ద్రో. IV. 36); ఏఁబండ్రు (భాస్క. బాల. 203); దీని సామ్యమును బట్టి యన్ని యెడలను 'ఏను' పై ఁ బరుషములకు సరళాదేశమును జెప్పఁగూడదేమో. 'ఏను' పై 'పది' చేరునప్పుడు వ్యవహారమునను శాసనములందును 'ప' కు 'భ' ఆదేశము కానవచ్చుచున్నది. ఏంభయి (S. I. I. V. 1154-5; 150; IV. 1063); ఏంభై (S. I. I. VI. 974, 1065); యేంభై (S. I. I. VI. 138); ఏంభడేను (S. I. I. VI. 644); 'ఏంభయి' 'ఎంభయి' యను రూపమునను శాసనములఁ గాన్పించుచున్నది. (S. I. I. VI. 950); యెంభయిగండ మాడలు (S. I. I. V. 1154-5); 'ఏను' పై 'తూము' చేరునపుడు సరళాదేశమును 'తూ' దీర్ఘమునకు హ్రస్వమును గలిగి 'ఏందుము, ఏదుము' అగుచున్నది: పదేందుము (S. I. I. IV. 974; V. 159); వ్యవహారమున; పదునేదుము.

(3) 'ఏను' పై 'నాళ్లు, నూఱు' లు పరమగుచో 'ఏను' లోని నువర్ణము వైకల్పికముగ లోపించును: ఏనాళ్లు (S. I. I. VI. 1128; భార. ఉ. IV. 416); ఏనూఱు (భార. భీ. III. 55; ద్రో. III. 33; అను. I. 167, 175); విజ్ఞా. పా. 127.

(అ) విశేషణము: (ii) అయిదు, ఐదు.

తెనుఁగున 'ఏను' అను రూపమును బట్టియు, ఐన్దు, అంజు, మొదలగు నితర ద్రావిడభాషల యందలి రూపమును బట్టియు, 'ఐఁదు' సబిందుకమని నిర్ణయింపవలసి యున్నది. నన్నయ 'అయిదు, ఐఁదు' లను వాడలేదు. తిక్కన చేసిన యీ క్రింది ప్రయోగములవలన 'ఐదు' లో బిందువున్నదో లేదో నిర్ణయింప వీలులేదు: ఐదు శరంబులు (భార. ద్రో. III. 223; వచనము, ఏను; ఐఁదు అని యుండవచ్చును); నూతు పదింటను నైదిట (భార. విరా. V. 77; కందము ప్రథమపాదము; 'ఐఁదిట, ఏనిట' అని యుండవచ్చును); ఒకని నొకని నైనైదు మహోగ్ర భానుఁ, రాస్త్రములనేసి (భార. భీ. III. 200. గీత

పాదము; (ఏనేను, ఐదైదు) అని యుండవచ్చును; ఐదు నెన్మిదియును నాఱు శల్యుఁడు (భార. దోగ్ధ. II. 30; సీసపాదము, 'ఐదు' అని యుండవచ్చును); హిడిం, బానుతు నైదైదు బాణములను (భార. దోగ్ధ. III. 267); సీసపాదము; 'ఏనేను, ఐదైదు' అని యుండవచ్చును; ఆతఁ డట్టి నూఱు - లైదడరించె (భార. దోగ్ధ. IV. 299; సీసపాదము; 'ఐదు' అని యుండవచ్చును; అమ్మా, లైదింట నేసి మ-హారజతధ్వజం, బిలఁగూల్చి (భార. దోగ్ధ. V. 135; సీసపాదము; 'ఐదింట' అని యుండవచ్చును); అ, ల్లాడఁగఁజోరుచో శరము-లాఱయిదుల్ (భార. కర్ణ. I. 111; ఉత్పలమాలాపాదము; 'అయిదుల్, అని యుండవచ్చును); అయిదింటన్ (భార. శాం. IV. 87; వచనము, 'అయిదింటన్' అని యుండవచ్చును); వీనినైదింట నచలావధానవృత్తి (భార. శాం. V. 115; గీతపాదము; 'ఏనింట, ఐదింట అని యుండవచ్చును); ఈ యూఱును మంచి తెరువు, లై యుండు; నహింసయున్న-యైదిటికిఁబవి, త్యాగయతనము (భార. అను. IV. 279; కందము; 'ఐదిటికి' అని యుండవచ్చును); అది యాదిగాఁగ ముప్పదియునైదు (భార. మౌ. I. 3; సీసపాదము; 'ముప్పదియునైదు' అని యుండవచ్చును).

కాని, 'ఐదు యోజనముల నతఁడొక్కపురము, భూదేవిచరణ నూపురము నిర్మించి' అని రంగనాథ రామాయణము, అయోధ్యాకాండమున నున్నది. ఈ గ్రంథము కాలమునకు సబిందు నిర్బిందు పాఠిసమును గవులు వాడి యుండుటచేత నీప్రయోగము 'ఐదు' సబిందుకత్వ నిర్బిందుకత్వ నిర్ణయ విషయమునఁ బ్రమాణము కానేరదు.

(ఆ) సర్వనామపదము: మహాతీత రామహాద్యాచకము: i. ఏను. పదేను (S. I. I. VI. 1059; భార. విరా. V. 32; కవిక. I. 74); ఇరువదేను (భార. భీ. II. 37; శల్య. I. 194; విజ్ఞా. పా. 127); పదియేను (భార. దోగ్ధ. III. 95); పదియు నేను (భార. దోగ్ధ. IV. 294); ఇరువడేను (S I. I. VI. 995); ముప్పడేను (S. I. I. VI. 123); ఇరువయేను (S. I. I. IV. 1187); ఏనింటన్ (భార. శల్య I. 194; దోగ్ధ. III 224); ఇరువదేనింటన్ (భార. దోగ్ధ. II. 68; III. 227); పదియేనింటన్ (భార. దోగ్ధ. II. 68); ఏనింటిలోనన్ (భార. భీ. I. 18); మొద.

(ii) అయిదు, ఐదు.

నూఱులైదు (భార. దోగ్ధ. IV. 299); ఐదు (భార. దోగ్ధ. II. 30, 87); ఐదైదు (భార. భీ. III. 200); ముప్పదియునైదు (భార. మౌ. I. 3); ఐదిటికి (భార. అను. IV. 279); ఐదింటన్ (భార. దోగ్ధ. V. 135; శాం. V.

115); అయిఁదింటన్ (భార. శాం. IV. 87); ఐదిటన్ (భార. విరా. V. 77); మొద.

'ఏను' కు 'ఏనులు' అను బహువచనరూపము లేదు. 'ఐఁదు'కు బహువచనము 'ఐఁదులు.' 'అ,ల్లాడఁగఁ బోరుచో శరము లాఱయిఁదుల్' (భార. కర్ణ. I. 111).

(ఇ) సర్వనామపదము : మహన్మహతీ వాచకము.

(1) ఏవురు (S. I. I. IV. 661); మనమొక యేవుర మాయంగయున్ (భార. విరా. I. 59); ఏవురు ... తురం, గావలి (ప్రాస. భార. భీ. II. 404); కేకయులేవురు వేవుర పెట్టు (భార. ద్రో. I. 96); ఇరువదియేవురు (భార. ద్రో. III. 277); పఁదేవురు దొరలు (వరాహ. V. 21); ఆ విప్రులేడ్వురైనను నేవురు మువ్వురునునైన (విజ్ఞా. వ్యవ. 111).

(2) 'ఏవురు'కు 'ఏగురు' అనియు రూపాంతరము గలదు. 'గురువచన స్థితి మనకే, గురకును నిదిపత్నిగాఁద - గుంగావున (భార. ఆది. VII. 213); 'గు' యతిస్థానము; ఈ పాఠము చింత్యము; 'ఏ, వురకును నిదిపత్నిగాఁద - వుం గావున' అని నన్నయ ప్రయోగించియుండును. 'గు' తోడి సంఖ్యావాచక మహన్మహతీ రూపములను నన్నయ మఱి యొచ్చటను వాడలేదు. 'ఏగురుకు' (S. I. I. VI. 1112).

(3) 'ఏగురు' అనుటకు 'ఐగురు' అని శాసనములందు గలదు : ఐగురకు) S. I. I. VI. 1117); తక్కిన ద్రావిడ భాషలలో 'ఐవర్.'

ఆఱు

i. మహతీత రామహద్వాచక సర్వనామపదము : ఆఱు

ఐఁదు నెన్మిదియును నాఱు శల్యుఁడు (భార. ద్రో. II. 30); ఆఱింటిన్ (భార. శాం. V. 181); ఆఱిటన్ (భార. విరా. V. 103); నూటయాఱింటన్ (భార. ద్రో. III. 223); ఆఱింటన్ (భార. ద్రో. IV. 6; శాం. III. 422).

ii. మహతీతరామహద్వాచక విశేషణము : ఆఱు.

ఇరాఱు దెఱంగులు (రుక్మిణీ. I. 49); ఇరాఱు మేనులన్ (రుక్మిణీ. I.); వెయ్యాఱమ్ముల కమ్మవింటిదొరకున్ (పాంచా. II. 39); ఆఱయిదుల్ (భార. కర్ణ. I. III.); ఆఱమ్ములు (భార. ఆర. I. ట. 270); ఆఱునాళ్లకున (భార. ఆర. V. 223); ఎడ్ల నాఱునూఱును (భార. కర్ణ. II. 91), ఆఱువేలు (భార. శల్య. I. 113); పదియాఱు వీణములు (విజ్ఞా. ప్ర. 26); ముప్పదియాఱువేలు (భార. శాం. V. 51); పదాఱు (S. I. I. VI. 1028; భార. ద్రో. V. 135; శల్య. I. 291; శాం. V. 603); పదాఱేండ్లు (భార. ఆశ్ర. II. 90); పదాఱు

వన్నె (దశావ. పు. 157); పదాఱువేలు (భార. భీ. I. 22; భాగ. V. II. 598); పదాఱువ్రక్కలు (రుక్మిణీ. I. 49);

'ఆఱు' కు బహువచనము 'అర్లు'; వేయునూటపదార్లు (వైజ. I. 92.)

'ఆఱు' వై 'పది' సమాస మగునపుడు 'ఆఱు' తొలి 'ఆ'కారమునకు హ్రస్వమును 'పది, తొలి 'ప' కారమునకు 'వ' ఆదేశమును గలుగును: అఱువది. 'అఱువది' 'అఱువై' గూడ నగును: అఱువది (భార. భీ. II. 37; దోగ్ధ. III. 224; IV. 116); మున్నూట యఱువదింట (భార. శాం. V. 46); అఱువదింటికిని (విజ్ఞా. వ్యవ. 116); అఱువది యఱువది యమ్ములన్ (భార. దోగ్ధ. IV. 298); అఱువదినాలుగు (భార. భీ. III. 51); చిత్తజాతకళ లర్వదినాలుగు (కళా. I. 110); అఱువది బాణములను (భార. భీ. II. 34); అఱువై యోజన ముల్ వెడల్పును శతాయామంబునుం గల్గి (వరాహ. I. 137); అఱువై తొమ్మిది (S. I. I. VI. 991).

iii. మహన్మహతీవాచక సర్వనామపదము: ఆర్వురు.

అవ్వుఁరు బోల పసమున (S. I. I. IV. 1008); ఆర్వురు (భార. భీ. III. 98); ఆద్యులై పేరుగలుగు పదార్వురు (భార. అశ్వ. IV. 179); మొద.—ఆఱుగురు, ఆఱుమంది, అర్వాచీనరూపములు.

ఏడు

మహతీతరామహద్వాచకము: (అ) సర్వనామపదము: ఏడు.

పదియేడు (భార. దోగ్ధ. II. 30); ఏడు (భార. దోగ్ధ. III). 95; IV. 6); ఈరేడు (భార. ఆర. IV. 271); ఏడింటన్ (భార. విరా. V. 66; దోగ్ధ. I. 169, 205 II. 68; ఉ. హరి. IV. 276); ఏడింటనేడింటన్ (భార. భీ. III. 245).

(ఆ) విశేషణము.

ఈరేడు జగంబులు (భార. ఆర. IV. 271); ఏడు సముద్రంబుల జలము (భార. ఆర. IV. 271); పదియేడులక్షలు (భార. శాం. V. 46); ఏడునెనిమిది నాళ్లు (భార. శాం. VI. 580); ఏడిరువులు (భార. శాం. III. 59, 190); ముయ్యేడుమాఱుల్ (భాగ. III. 155); ఏడు దినంబులలో నీరేడు జగంబులను వ్రాసియిత్తు బటము (ఉ. హరి. V. 505); ఏడుదినంబు లన్నమున కెడ్డము వుట్టిన యంతమాత్రలో (భీమ. II. 116).

(ఇ) సమాసములలో:

i. 'ఏడు' వై 'తూము' చేరునపుడు 'ఏ' కు హ్రస్వమును 'డు' లోని యుత్వమునకు లోపమును, 'తూ' లోని ఊత్వమునకు హ్రస్వమును, తకార మునకు దకారాదేశమును గలుగును: ఏద్దుము.—'ఏద్దుము'కు 'ఎద్దుము' అని యు శాసనములందు గలదు: S. I. I. VI. 1094.

ii. 'ఏడు' పై 'నూఱు' చేరునపుడు 'డు'లో యుత్తునకు లోపమును 'డ'కారమునకు పర్యాయమున 'ణ' కార 'ళ' కారములును వైకల్పికముగఁ గలుగును: ఏడునూఱు రథంబులన్ (భార. విరా. III. 214); ఏళ్నూరు (కాశీ. V. 286); ఏణ్నూరుముఖముల నేఁగె జలధి (కాశీ. V. 286).

iii. 'ఏడు' పై 'పది' చేరునపుడు ఏత్వమునకు హ్రస్వము కలిగి యది 'డు' పైఁ జేరి 'డి' యని యేర్పడును. అప్పుడు 'పది'లోని తొలి 'ప' కారమునకు 'బ' కారాదేశమును 'బ' కు ద్విత్వమును గలుగును: డెబ్బది (భార. భీ. II. 34; దోగ్ధ్రి. I. 165; II. 53; III. 65, 77, 85, 267; IV. 213; V. 52; కర్ణ. I. 127; శల్య. I. 194; శాం. V. 51; స్త్రీ. II. 167; హంస. I. 52).

'డెబ్బది' కి 'డెబ్బఱ, డెబ్బయి, డెబ్బై, డెబ్బది' అనియు శాసనములందు రూపాంతరములు గాన్పించుచున్నవి: డెబ్బఱ నాలిగింటికి (S. I. I. IV. 981); డెబ్బై బయేను (S. I. I. VI. 218); డెబ్బడేను (S. I. I. VI. 1143).

మహన్మహతీవాచకము.

ఏడ్వురు (భార. దోగ్ధ్రి. IV. 6; విజ్ఞా. వ్యవ.); ఈరేడ్వురు (భాగ. II. 31).—'ఏండ్లుగురు' అని (S. I. I. V. 85 లోఁ గలదు.—'ఏడుగురు, ఏడు మంది' అనునవి వ్యవహారమునఁ గలవు.

ఎనిమిది.

మహతీతరామహద్వాచకము: (అ) సర్వనామపదము: ఎనిమిది, ఎన్మిది.

ఎనిమిది (భార. దోగ్ధ్రి. IV. 6, 189); ఎనిమిదింటన్ (భార. విరా. II. 66; భీ. I. 177; దోగ్ధ్రి. II. 227; అను. II. 262); ఎనిమిదిటన్ (భార. విరా. V. 103); ఎన్మిది (భార. దోగ్ధ్రి. II. 30); ఎన్మిదిటికిన్ (కళా. I. 110).

(ఆ) విశేషణము.

(i) ఎనుబది యెనిమిదివేవురు (భార. సభా. II. 121); ఎన్మిదిదిక్కులన్ (భార. ఆర. IV. 37); ఎనిమిదివేలు (భార. ఆర. V. 306; శాం. V. 46); ఎనిమిదినియలు (భార. దోగ్ధ్రి. IV. 189); ఏడెనిమిదినాళ్లు (భార. శాం. VI. 580); నూటిరువై యెనిమిది భేదములను (నరస భూ. II. 50); పద్నెనిమిది మాఱులు (చిత్ర భార. VI. 67).

(ii) 'ఎనిమిది' పై 'పది' చేరునపుడు 'మిది' లోపించి 'ని' వర్ణము నిత్తున కుత్తు ఆదేశమగును; 'పది' పకారమునకు బకారమాదేశమగును: ఎనుబది (విజ్ఞా. ప్ర. 127); ఎనుబదిటికి (విజ్ఞా. వ్యవ. 116):—శాసనములందు 'ఎనుంభది' అనియుఁ గాన్పించుచున్నది. వ్యవహారమున 'ఎనభై' అను రూపము మాత్రము కలదు. కొందఱు 'ఎనుభై' అనియు నందురు.

(iii) 'ఎనిమిది' పై 'నూఱు' చేరునపుడు 'ఎనిమిది' కి 'ఎనుమ' ఆదేశమగును; ఎనుమనూఱుతొమ్మిది పైఁ డిట్టికల (జైమి. భార. VIII. 176);—శాసనములందు 'ఎనుంబనూఱు, అనియుఁ గాన్పించుచున్నది (S. I. I. IV. 1087); వ్యవహారమునను గ్రంథములందును 'ఎనమనూ (న్నూ)ఱు' అను రూపము గలదు: ఎనమనూఱు (శివధ. VII. 15).

(ఇ) మహాన్నహతీవాచకము : ఎనమండ్రు.

ఎనమండ్రు (కాశీ. VI. 247; ఉ. రా. పు. 109; కళా. I. 125; జై. భార. I. 97); పదునెనమండ్రు (ఆము. I. 35); ఎనమండ్రున్ (భార. మౌ. I. 188);—ఎనమండ్రురు (భార. ద్రో. III. 216); అని ముద్రితప్రతియందున్నదిగాని, యది 'ఎనమండురు' అయియుండును;—'ఎనమంఱు' అని S. I. I. VI. 1052 లో నున్నది. వ్యవహారమున 'ఎనమండుగురు, ఎనిమిదిమంది' అను రూపములున్నవి.

తొమ్మిది.

మహతీతరామహద్వాచకము : (అ) సర్వనామపదము : తొమ్మిది.

(భార. భీ. II. 37; ద్రో. II. 30; III. 224, 227; IV. 189); తొంబది తొమ్మిది (నిర్వ. VIII. 84); తునియలు దొమ్మిదియఁట (ఆము. I. 35).

(ఆ) విశేషణము.

తొమ్మిది నునిశితాస్త్రమ్ములన్ (భార. భీ. II. 34); తొమ్మిదిశరముల్ (భార. ద్రో. IV. 189); ఎనమనూట తొమ్మిది పైఁడిట్టికల (జై. VIII. 176).

(ఇ) సమాసములందు :

(1) 'తొమ్మిది' పై 'పది' చేరి 'తొంబది' యగును; లేదా, తొల్ (=న్) + పది = నూటికి పూర్వపు పది యనియుఁ జెప్పవచ్చును. 'తొంబది' 'తొంభై' కూడ నగును.

తొంబది (భార. భీ. III. 44); తొంబదివేలు పద్మములు (హరి. పూ. III. 7); తొంబదియేడు (రంగ. రా. కిష్కి.);- తొంభై (S. I. I. VI. 961).

(2) 'తొమ్మిద' పై 'నూఱు' చేరినప్పుడు 'తొమ్మిది' 'తొమ్మ,' 'తొంబ'లుగ మాఱును. తొమ్మనూటి మీఁదఁ దొంబది తొమ్మిది (నిర్వ. VIII. 84) 'తొమ్మనూఱు' అనియు నగును.

'తొమ్మిది' కి బహువచనరూపము 'తొమ్మిదులు' అని యొక ప్రయోగము గలదు. తొ,మ్మిదులు (కాశీ. III. 181—యతిస్థానము); లోకములో 'తొమ్మిదులు' అనియే వినఁబడుచున్నది.

మహన్మహతీవాచకము :

(1) తొమ్మండ్రు : తొమ్మండ్రు గొడుకులఁ దొలి వేలుపులఁ జేయ (ఉ. హరి. II. 144); తొమ్మండ్రు (కాశీ. IV. 178; VI. 247).

(2) తొమ్మండుగురు : దశావ. పు. 20, 91.

పది.

మహతీతరానుహద్వాచకము: సర్వనామపదము.

పది (భార. ద్రో. IV. 6); పదియింటిని (భార. అశ్వ. II. 153); పది యును నూఱును వేయును ... ఒకటిం బదియింటి నూటినిచ్చిన (భార. అను III. 30); పదిటన్ (నిర్వ. V. 86; విరా. V. 103: భీ. II. 187; ఉ. హరి IV. 276); పదింటన్ (భార. విరా. V. 66, 77); పదియింటన్ (భార. భీ. II. 226); పదియింటఁ బదియింట (ఉ. హరి. III. 74); మొద.

ii. విశేషణము.

పదినాళ్లు (భార. ద్రో. I. 59); పదినాళులు (భార. భీ. III. 363); పది రువ్వంబులు (హరి. ఉ. X. 298); పదివేలు (భార. విరా. శా. VI. 320; శల్య. I. 400; ఆర. V. 306); పదివేలు నేడునూఱు (భార. శల్య. I. 113); పదివేల్ వర్షాలు (చంద్రభా. III. 14); పదివేలును బదినూఱులు (హరి. పూ. IV. 69).

iii. మహన్మహతీ వాచకము.

(1) నన్నయ 'పదుండ్రు' అని మాత్రము వాడినాఁడు. తిక్కన 'పదుండ్రు' (భార. భీ. III. 357; ద్రో. V. 127; కర్ణ. III. 180; అను. I. 119; III. 210); అను రూపమునే కాక 'పదురు' (భార. ఉ. III. 140); అనియు, 'పదువురు' (భార. కర్ణ. I. 264); అనియుఁ గూడ వాడెను. 'పదుగురు' అనునది 'పదువురుకు' అర్వాచీనరూపము. 'పదుగుండ్రు' అని శ. ర. లో నున్నదిగాని, కావ్యములందు గనఁబడలేదు. 'పదిమంది' అనునది యర్వాచీన రూపము (శుకచ. పు. 19)—కొన్ని ప్రయోగములు: పదుండ్రు (భాస్క. యు. 1458; భాగ. IV. 944); పదురు (వాసిష్ఠ. II. 162); పదుగురు (భాగ. VI. 60); మొద.

'పది' కిని 'ఇరువదికిని మధ్యగల సంఖ్యావాచకములు-'పది' వై నొకటి నుండి తొమ్మిదివఱకుఁ గల సంఖ్యలను దెలుపు పదములఁ జేర్చుటవలన నేర్పడును. అట్లు చేరునపుడు 'పది' కిఁ గొన్ని వికారములు గలుగును. (i) సాధారణముగ 'పది' కిఁ దక్కిన ద్రావిడభాషలయందువలె తుది యిత్వమున

కుత్వము గలుగును; అట్లాదేశమగునపుడు దానిపై సముచ్చయ చిహ్నమగు 'ఉన్' చేరును.

11. పదు + ఉన్ + ఒకండు = పదునొకండు (భార. శల్య. V. 113); పదునొకండవది (వరాహ. I. 84); నన్నయభారత భాగమున వ్రాఁతప్రతులందెల్ల 'పదనకొండు' అను రూపము కాన్పించుచున్నది. ఇందు 'పది' యిత్వమున కత్వమును 'ఒకొండు' తొలి యొత్వమున కత్వమును గలిగినది. నేటి వ్యవహారమందలి 'పదకొండు' అను రూపమున కిది మూలమై యుండును. 'పది' అను రూపము ప్రథమావయవముగ నిలుచునపుడు 'పది+ఉన్+ఒకండు = 'పదియునొకండు' అని యగును. 'పదియొకండు' అను రూపము కావ్యములందు గాన్పింపదు. ఇట్లే 'పదియొకటి' మొదలగు రూపములును గాన్పింపవు. 'పదునొకండు' అను రూపము 'పద్నొకండు' అనియు నగును (వరాహ. IX. 54, 84); 'పదియు నొకండు' అనునట్లే 'పదియురెండు, పదియుమూఁడు, పదియునాలుగు, పదియునైదు (పదియునేను అని యుండదేమో), పదియునాఱు, పదియునేడు, పదియునెనిమిది, పదియుఁదొమ్మిది, అను రూపములును గావ్యములందు గాన్పించును.

12. 'పది' పై 'రెండు' చేరునపుడు 'పది+ఉన్+రెండు' = పదియు(న్) రెండు అని యగును. 'పదియురెండేఁడుల ప్రాయంబుదానన్నై' (రుక్మాం. IV. 98); 'పదిరెండు' అనియుఁ గవులు ప్రయోగించిరి (అధ్యా. రా. బాల. పు. 5); 'పదురెండు' అను రూపములేదు. కాని, సాధారణముగఁ గావ్యములందును వ్యవహారమునందును 'పది'కి 'పన్' ఆదేశముకాఁగా, నకారముపై రేఫము చేరి ద్రావిడ సంప్రదాయానుసారముగ 'ండ్ర' అను నుచ్చారణము గలిగి 'పండ్రెండు' అను రూప మేర్పడుచున్నది, పండ్రెండు (భార. ద్రో. II. 80; శాం. V. 46; ఉ. హరి. II. 167); పండ్రెంటన్ (భార. విరా. V. 66; భీ. III. 246; ద్రో. III. 226; భాస్క. యు. 1266).

'పదిట రెంటన్' అని ఉ. హరి. III. 74 లో ప్రయోగమున్నది.

13. పది+మూఁడు = పదు+మూఁడు = పదుమూఁడు (భార. విరా. III. 62; కర్ణ. III. 38); వ్యవహారమున ననంతపురమున 'పదుమూఁడు' అని కలదు. తూర్పు జిల్లాలలో 'పదమూఁడు' ఈ రెండు రూపములకును దేశమందెల్ల 'పద్మూడు' అను రూపాంతరము వ్యవహారమునఁ గలదు. 'పధ్నాలుగు, పద్ధెనిమిది' అనునట్లే అనంతపురమున 'పధ్నూడు' అనియు నందురు.

14. పది+నాలుగు = పదు+ఉన్+నాలుగు = పదున్ నాలుగు (ద్రుతలోపము); = పదునాలుగు (భార. ద్రో. III. 95; హరి. పూ. V. 5);— పదునాల్గు (భార. కర్ణ. III. 149); పద్నాలుగు (S. I. I. V. 834); తన

యుంబట్టము గట్టి రాఘవునిఁ బ-డ్నాల్గేండ్లు (మొల్ల. రా. అయో. 29); వ్యవహారమున 'పధ్నాలుగు;—'పదినాలువు' అని S. I. I. VI. 1173 లో నున్నది.

'పదునాలుగు'కు కవులు 'ఈ రేడు' అనియు నందురు (భార. ఆర. IV. 271; ఉ. హరి. V. 505).

15. పది+ఉన్+ఏను = పదియునేను (భార. దో్. IV. 294, 297); 'ఉన్' చేర్చక 'పదియేను' అనియు కవులువాడిరి (భార. దో్. III. 95); పదియేను దినంబులకుం బదియేన్గళ లెక్కి (నైష. VIII. 200); పదియేనింటన్ (భార. దో్. II. 68; విరా. V. 66);—పది+ఏను = పదేను (భార. విరా. V. 82; భీమ. I. 9; కవికం. I. 74; S. I. I. VI. 1060); పదు + ఉన్ + ఏను = 'పదునేను' అనియు నగును కాని, యది తొల్లిటికవుల గ్రంథములందు కానరాలేదు;—పదియేను+తూము = పదియేందుము; పదేను + తూము = పదేందుము (S. I. I. IV. 974; V. 159).

వ్యవహారమున తూర్పు జిల్లాలలో 'పదిహేను'; అనంతపుర ప్రాంతమున 'పదహైదు.' పది+ఐఁదు = పదు+ఉన్+ఐఁదు = 'పదున్నైఁదు' అను రూపము తొల్లిటి కవుల గ్రంథములందు కానరాలేదు. 'పదేను' అనునట్లు 'పదైఁదు' అని యనవచ్చునేమో తెలియదు.

16. పది+ఆఱు = పదియాఱు; పదు + ఆఱు = పదాఱు, అను రెండు రూపములను నన్నయ వాడెను. తిక్కన 'పదాఱు' అనియే వాడెను (భార. భీ. I. 22; దో్. V. 135; శల్య. I. 291; శాం. V. 603; ఆశ్ర. II. 90); ఇట్లే భాగ. V. ii. 598; రుక్మిణీ. I. 49; దశావ. పు. 158; S. I. I. VI. 1028; మొద. 'పదాఱు' కు 'పదార్లు' అను బహువచన రూపము గలదు: (దీనారముల్) వేయునూట పదార్లు (వైజ. I. 90);—'పదియాఱు' అను రూపము నర్వాచీన కవులును వాడిరి: పదియాఱు వణములు (విజ్ఞా. ప్ర. 26);—వ్యవహారమున 'పదహారు' అని కలదు. 'పదునాఱు' అను రూపమును పూర్వకవులు వాడలేదు; అర్వాచీన కవులు వాడిరేమో తెలియదు.

17. పది+ఏడు = పదియేడు; నన్నయ యీ రూపమునే వాడినాఁడు; తిక్కనయు నట్లే (భార. దో్. II. 30; శాం. V. 46); వ్యవహారమున 'పదిహేడు' అని మాత్రమున్నది. 'పదేను' వలె 'పదేడు' అను రూపమున్నదేమో తెలియదు. 'పదునేడు' అను రూపము పూర్వకావ్యములందు లేదు; అర్వాచీన గ్రంథములందున్నదేమో మృగ్యము.

18. పది+ఎనిమిది = పదు+ఉన్+ఎనిమిది = పదునెనిమిది; ఈ రూపమునే నన్నయ వాడినాఁడు; కాని, నన్నయ కాలపు శాసనములందు 'పదియెన్మిది, పది

ఎన్మిది' అను రూపములు గానవచ్చుచున్నవి. తిక్కన 'పదునెనిమిది' యనియే వాడెను (భార. ద్రో. IV. 6); అర్వాచీన కావ్యములందు 'పద్నెనిమిది' యనియుఁ గలదు: 'బంధురభటు జరాసంధుఁ బద్నెనిమిది మాఱులు రణభూమిఁ బాఱఁ ద్రోలె' (చిత్ర. భార. VI. 67);—వ్యవహారమున తూర్పు జిల్లాలలో 'పద్ధెనిమిది' అనియు, అనంతపుర ప్రాంతమున 'పజ్జెనిమిది' అనియుఁ గలదు.

19. పది+తొమ్మిది = పన్+తొమ్మిది = పందొమ్మిది. నేటి వ్యవహారమున నిట్లే యున్నది. అనంతపుర ప్రాంతమున సరళాదేశము చేయక 'పంతొమ్మిది' అని యందురు. 'పందొమ్మిది' కి భారతమునఁ బ్రయోగములు చిక్కలేదు.

ఈ క్రింద నిరువదినుండి నూఱువఱకును గల సంఖ్యావాచకపదములకుఁ గల కావ్యప్రయోగములు పొందుపఱుపఁ బడినవి. ఇందు ప్రయోగములు చూపఁబడని సంఖ్యావాచకపదములకుఁ బూర్వకాలమున రూపము లెట్లుండెనో యూహించుకొనవలసినదే కాని, మఱియొకమార్గము లేదు. ఆయా పదములను వాడుటకుఁ గవులకు సందర్భపడలేదనిమాత్రము చెప్పవలయును.

20. ఇరువది (భార. ద్రో. II. 68; ద్రో. III. 228); ఇరువదింటిన్ (భార. కర్ణ. III. 149); ఇరువయివుట్లు (S. I. I. IV. 661); ఇరువఱ (S. I. I. VI. 1080); ఇరువై (S. I. I. IV. 797; V. 1059; కాశీ); ఇరువై పంబ శరంబులేసె (వరాహ. IX. 106); వ్యవహారమున 'ఇరవై'. 21. ఇరువదియొక్క మాఱు (భార. ద్రో. II. 212; రంగ. రా. కిష్కి. పు. 234); ఇరువదొక్క మాటు (హరి. పూ. IV. పు. 83); ఇరువై యొక్కండ్రు (S. I. I. IV. 1378); ముయ్యేఁడు (భాగ. II. 155);—22. ఇరువది (-వై) రెండు; 23. ఇరువది మూఁడు (భార. సభా. II. 316)(-వై);—24. ఇరువదినాలుగు (వేలు) (భార. స్త్రీ. II. 167); ఇరువై నాలుగు మూళ్లమేర (కాశీ. I. 55);—25. ఇరువది యేనింటికి (S. I. I. V. 21); ఇరువదేను (భార. భీ. II. 34,37; శల్య. I. 194); నూటయిరువదేను (విజ్ఞా. ప్ర. 127); ఇరువదేనింటన్ (భార. ద్రో. II. 68; III. 227);-ఇరువడేను (S. I. I. VI. 995, 1181, 1183); ఇరువయేను (S. I. I. IV. 1187). 26. ఇరువది (-వై) యాఱు; ఇర్వయాఱు (S. I. I. V. 1188). 27. ఇరువది (-వై) యేడు. 28. ఇరువదియెనిమిది (భార. శాం. V. 46); ఆయతగతి నిల నూటిరువై యెనిమిది భేదములను (నరస భూ. II. 50); ఇరువడెన్మిది (S. I. I. V. 71). 29. ఇరువది (-వై) తొమ్మిది; ఇరువై తొమ్మిదవు ద్వాపరంబున (కాశీ. III. 51).

30. కావ్యములందు సాధారణముగ 'ముప్పది', ముప్పదింటన్ (భార. ద్రో. I. 284); (నాలుగులక్షలు) ముప్పది రెండు (వేలు) (భార. శాం. V.

46); వ్యవహారమున 'ముపై్ప.' 31. ముప్పదియొకండు (ముప్పదియొకటి, ముయొకటి). 32. ముప్పదిరెండు (ముపై్పరెండు);—ముప్పదిరెంటను (భా దో్ర. III. 224). 33. ముప్పదిమూఁడు (వ్యవ - ముపై్పమూఁడు); ముప్పయును మూఁడుగోట్లు (ఆము. IV. 12). 34. ముప్పది (-పై్ప) (నాలుగు 35. ముప్పదియేను, ముప్పదియైదు;—వ్యవ. ముపై్ప అయిదు, ముప్పడే (S. I. I. IV. 1098; IV. 123); ముప్పదియు నైదు (భార. మూ. I. 3); ముప్పదేను (భార. దో్ర. V. 135). 36. ముప్పదియాఱు (వేలు) (భార. శాం V. 51); వ్యవ. ముపై్పయారు. 37. ముప్పది (పై్ప) యేడు; ముప్పడేడు (S. I. I. V. 76). 38. ముప్పది (-పై్ప) యెనిమిది. 39. ముప్పదితొమ్మి (S. I. I. V. 76); వ్యవ. ముపై్పతొమ్మిది. నూంటముప్పయి (S. I. I. IV). 32. ముపయిరెండు (S. I. I. V.); ముపై్ప (S. I. I. VI. 218; VI. 1067).

40. నలువదింటికిని (విజ్ఞా. వ్యవ. 116); నల్వది (శివధర్మో. VII. 5); నలుభయి (S. I. I. VI. 1184); వ్యవహారము. నలభై;—నల్వయిరెండు (S. I. I. V. 1118); మొద.

50. ఏఁబది (భార. భీ. II. 37; దో్ర. IV. 36); ఏంభయి (S. I. I. V. 150; VI. 1063; V. 1154-5); ఏంబై (S. I. I. VI. 974; VI. 1065); యేంబై (S. I. I. VI. 139); ఎంభయి (S. I. I. VI. 950);—55. ఏంభడేను (S. I. I. VI. 644); ఏంబైటికి (S. I. I. VI. 1179); మొద.

60. అఱువది (భార. భీ. II. 34, 37; దో్ర. III. 224; IV. 36, 116); అఱువది యఱువది యమ్ములన్ (భార. దో్ర. IV. 298); అఱువదింట (భార. విరా. V. 66; శల్య. I. 194; శాం. V. 46); అఱువదింటికిని (విజ్ఞా. వ్యవ. 116); 64. చిత్తజాతకళ లర్వదినాలుగు (కళా. I. 110); అఱువదినాలుగు (భార. భీ. II. 51; శాం. V. 46); అఱువదినాలుగింటన్ (భార. దో్ర. V. 52); అఱువది నాల్గింట (భార. భీ. II. 34); అఱువై యోజనముల్ వెడల్పును శతాయామంబునుం గల్గి (వరాహ. V. 137); అఱువై తొమ్మిది (S. I. I. VI. 991); మొద.

70. డెబ్బది (భార. దో్ర. I. 165); డెబ్బదింటన్ (భార. దో్ర. III. 77. V. 52); డెబ్బదింటి (S. I. I. VI. 1189); డెబ్బదిరెండు పాళెములు (హంసవిం. I. 52); డెబ్బదిమూఁడు (భార. దో్ర. II. 53; కర్ణ. I. 127); డెబ్బదిమూఁటన్ (భార. దో్ర. III. 65,267; శల్య. I. 194); డెబ్బయినాలిగింటికి (S. I. I. IV. 981); డెబ్బదేను (భార. దో్ర. III. 85 IV. 213); డెబై్బయేను (S. I. I. VI. 218); డెబ్బడేను (S. I. I. VI. 1148).

డెబ్బదియాఱు (గోట్లు) (భార. స్త్రీ. II. 167). డెబ్బదియేఁడు (భార. ద్రో. I. 165); డెబ్బదేఁడు (భార. భీ. II. 34); వ్యవహారము: డ (డె)బ్భై.

80. ఎనుబది (విజ్ఞా. పా. 127); ఎనుబదిటికి (విజ్ఞా. వ్యవ. 116); ఎనుబది యెనిమిది వేవురు (భార. సభా. II. 121);- వ్యవహారము: ఎనభై.

90. తొంబది (భార. భీ. III. 44); (పండ్రెండు లక్షలుఁ) దొంబది యాఱు (వేలు) (భార. శాం. V. 46); తొంబదియేఁడు (రంగ. రా. కిష్కిం.); (తొమ్మనూటి మీఁదఁ దొంబది తొమ్మిది (నిర్వ. VIII. 84); తొంబదివేలు (హరి. పూ. III. 7); —తొంభై (S. I. I. VI. 961);—వ్యవహారమున 'తొంభై.'

100. నూఱు (భార. ద్రో. III. 228; శాం. V. 50); పదియును నూఱును వేయును (భార. అను. III. 30); నూఱుగతులన్ (భార. కర్ణ. II. 63); నూఱుమాడలకు (విజ్ఞా. వ్యవ. 116); నూటిన్ (భార. అను. III. 30; ద్వాత్రింశ. I. 96); నూటయొక్కండు తోర్పవలు (కాశీ. VII. 164); నూట యేను (భార. ద్రో. IV. 213); నూటయాఱింటన్ (భార. ద్రో. III. 223); (వేయు) నూటపదార్లు (వైజ. I. 92); నూంటమువ్వయి (S. I. I. IV. 276).

ఇన్నూఱు (భార. శాం. III. 375; V. 50); ఇన్నూఱేసి హయంబుల నిచ్చి (భార. ఉ. III. 317); ఇన్నూఱు పద్యములు (ప్రస. రా. శత. 4); ఇన్నూట పదిట (ఉ. హరి. IV. 276);— మున్నూఱు (భార. శాం. III. 375; V. 50; విజ్ఞా. పా. 127); ఒకమున్నూఱు గదల్చి తెచ్చిన లలాటో గ్గాక్షుచాపంబు (భోగ. IX. 262); వేయు మున్నూఱు (భార. కర్ణ. III. 182); మున్నూఱు శిష్యులును (భీమ. II. 126); మున్నూటి నామమడఁచె (భార. విరా. III. 214);— నన్నూఱు విండ్లమానము (కాశీ. V. 192); నన్నూఱు (భార. శాం. X. 50);— ఏనూఱు (భార. భీ. III. 55; అను. I. 167; విజ్ఞా. పా. 127); వేయునేనూఱు (భార. ద్రో. III. 33); ఏనూఱేం డ్లకుఁ బుట్టు నా యనుజుఁడు (భార. అను. I. 175); నూఱులై ఁదు (భార. ద్రో. IV. 299);—వేయిన్నూఱునూఱు (కాశీ. V. 244); ఎడ్లనాఱునూఱును (భూ. కర్ణ. II. 91); ఏడునూఱు రథంబులన్ (భార. విరా. III. 214); ఏఱున్నూఱు (కాశీ. V. 286); ఏణ్నూఱు ముఖముల నేఁగె జలధి (కాశీ. V. 286);— ఎనమనూఱు (శివధ. VII. 15); ఎనమనూట తొమ్మిది వైఁడిట్టి కలు (జైమి. భార. VIII. 176); ఎనుంభనూఱు (S. I. I. IV. 1087); తొమ్మనూటి మీఁదఁ దొంబది తొమ్మిది (నిర్వ. VIII. 84); పదినూఱులు (హరి. పూ. IV. 69); పదినూఱు శిరముల ఘాఁపఱేని (నర. భూ. II. 92.)

ఇరు (ఇన్), మూ (మున్), నల్ (నన్), ఏను (-న్), ఏడ్ (ణ్, ళ్), ఎనమ (న్), తొమ్మ (న్) అను పదములపై 'నూఱు' చేరి యేకవచనము నిలుచును; ఇన్నూఱు, మున్నూఱు, ననూఱు, ఏనూఱు, ఏళ్నూ (-ణ్నూ)ఱు, ఎనమనూ (-న్నూ) ఱు, తొమ్మనూ (-న్నూ) ఱు;—కాని, రెండు, మూఁడు, నాలుగు, ఐదు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది, అను పదములతోఁ జేరి బహువచనమున నుండును: రెండునూర్లు, మూఁడునూర్లు, నాలుగునూర్లు, ఐదునూర్లు, ఏడునూర్లు, ఎనిమిదినూర్లు, తొమ్మిదినూర్లు;—నూర్లు రెండు (మూఁడు, నాలుగు, ఐదు, ఆఱు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది) అనియు ననవచ్చును. 'ఆఱు' పై 'నూఱు' చేరి, యేకవచనమం దయినను బహువచనమం దయినను నుండవచ్చును.

'నూఱు' పై నితర సంఖ్యావాచక పదములు చేరునప్పుడు 'నూఱు' మీఁద సముచ్చయార్థకచిహ్నమగు 'ఉన్' చేరును: నూఱు నొక్కటి, నూఱును రెండు, నూఱుం దొంబది, మొద. కాని, వ్యవహారమునను గావ్యములను గూడ నిట్టియెడల 'నూఱు' 'నూట' గ మాఱును. ఇందు 'నూట' యను రూపము ద్రుతాంతమగు -తృతీయా -పంచమీ -సప్తమీ రూపము కాదు. అది కళ: నూటయొక్కఁడు (-టి), నూటరెండు; నూటపది, నూటయిరువది, నూట తొంబది, మొద. వ్యవహారమున 'నూట' 'నూటా' యనియు నగును: నూటా ఒకటి, నూటాపది, నూటా తొంభై; మొద. 'నూఱ్లు' పై 'అ' చేర్చియుఁ బై సంఖ్యలను వ్యవహారమునఁ దెలుపుట గలదు: ఏడు నూర్ల ముప్పైఅయిదు; మొద. 1000. వేయి (భార. అను. I. 175); వేయి గన్నుల వాఁడు (భాగ. VIII. 49); రావణ కుంభకర్ణ ద్విపేంద్రములకు సింగంపు వేయి మా రంగశాయి (పాంచా. I. 28); వేయర్కులు (భాగ. VIII. 160); 'వేయి'కి 'వే' అనునది మూలము: వే వత్సరములు (భార. అను. III. 73); వే (భార. అను. II. 43); మొగములు వేగల శేషుండు (కవిజన. I. 9); ఆవులు వేయును (భార. కర్ణ. II. 91).

'వే' పూర్వ పదముగాఁ గలిగిన సంఖ్యావాచక పదములందు 'వే'పై సముచ్చయార్థకమగు 'ఉన్' చేరును: వేయు నిన్నూఱు (భార. శాం. III. 375); వేయు మున్నూఱు (భార. కర్ణ. III. 182); వేయు నేనూఱు (భార. ద్రో. III. 33); వేయినూట పదార్లు (వైజ. I. 92); -ఒకప్పుడు 'వే' పై సముచ్చయార్థక 'ఉ'వర్ణ మనావశ్యకముగఁ జేరుచుండును: వేయు మాడలు (భార. అను. II. 268); -'వేయున్' అనుటను 'వేయిన్' అనియుఁ గావ్యములం దున్నది. వేయిన్నూఱు నూఱు (కాశీ. V. 244); -వ్యవహారమున 'వేయిన్ని' 'వెయ్యిన్ని' అని యగును; వీని ఉచ్చారణమునఁ దుది యిత్తునకు దీర్ఘమును

గలుగును: వెయిన్ని (-న్నీ) ముప్పైళ్ళు; -ఒకప్పుడు 'వెయ్యా-' అగును: వెయ్యా ముప్పైనాలుగు; మొద. వేయిలక్షలమణుల్ (భాస్క. బాల. 540).

'వెయ్యాఱు' అనునది 'అనేక' అను నర్థమున నుపయోగింపఁబడును: వెయ్యాఱమ్మల కమ్మవింటిదొరకున్ (పాంచా. II. 39); అతనికి వెయ్యాఱు విధాల బోధ చేస్తిని; మొద.

'వేయి' సంఖ్యావాచకపదమున నుత్తరపద 'మగునపుడు రెండు, మూఁడు, నాలుగు, అయిదు, ఆఱు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, మొదలగు రూపముల మీఁదనే చేరునుగాని ఇరు (ఇను), మూ (మున్), నల్ (-న్), ఏను (-న్), ఏళ్ (-ణ్), ఎనమ (న్), తొమ్మ(న్), లపైఁ జేరదు. 'నూఱు' వలె నాయూసంఖ్యావాచక పదములపైఁ జేరి యది బహువచనమునందే యుండును. మూఁడువేలు, ఆఱువేలు (భార. శల్య. I. 113); ఎనిమిదివేలు (భార. ఆర. V. 306); పదివేలు (భార. ఆర. V. 306; శల్య. I. 113, 400; శాం. VI. 320); పదివేల్వరాలు (చంద్రభా. III. 14) పదివేలును బదినూఱులు=11,000 (హరి.పూ. IV. 69); పదునొకండు వేలు (భార. శల్య. I. 113); పదాఱువేలు (భార.భీ. I. 22; భాగ. X. ii. 598); పండ్రెండు వేలేండ్లు (భార. శాం. V.46); ఇరునదివేలు (భార. స్త్రీ. II. 167); పరిచారకులు నూఱువేలు(భార. ఆర.V. 306); - వేయువే లరదములు=పదిలక్షలు (భార. శాం. I. 233); వేయివేలు= అనేకము (హరి. పూ. పు. 169); వేనవేలు (భార. ఆర. IIV. 344); వేనవేల విధులఁ బ్రీతులఁ జేఁత (భార. ఆర. I. 376) -'వేవేల, వేవే' విధములు=అనేకవిధములు.)

'వేలు' అను బహువచనరూపముపై సంఖ్యావాచకపదము చేరు సప్పుడు 'ఉ' అను సముచ్చయచిహ్నము 'వేలు' కంతాగమముగ వచ్చును: నాలుగువేలుం దొమ్మినూఱుమొద. అట్టి యెడలను, 'వేలు'పై నితర పదములు చేరునప్పుడును 'అ' వర్ణము చేరుటయుఁ గలదు. మూఁడువేల ననూఱు; పదాఱువేల యోజనములు (భార. భీ. I. 22); వేనవేల విధులు (భార. శాం. II. 376); వేనవేల భంగులన్ (భార. ఆర. VII. 344); వేయువేల విధములు (భాగ. X. ii. 945).

లక్ష, కోటి, అను పదములు దత్సమములు: లక్షలు (భాస్క. యు. 1458); నలులక్ష కపులతో (భాస్క. యు. 19); వ్యవహారమున 'నాలుగు లక్షల'; 'నలులక్ష' అను రీతిని 'ఇరులక్ష, ముల్లక్ష, ఎనమలక్ష' మొదలగు రూపములు లేవు. -వెలుంగుల లక్ష (భాగ. VIII. 217); వేయిలక్షల మణుల్ (భాస్క. బాల. 540).

'కోటి'కి బహువచనము 'కోట్లు' (భాస్క. యు. 1468); డెబ్బదియాఱు గోట్లు (భార. స్త్రీ. II. 167); మొద.

'అసంఖ్యము' అని తెలుపుటకు 'నూర్లకు నూర్లు, వేలకువేలు, వేఁవేలు, వేయివేలు, వేవేలు, లక్షోపలక్షలు, కోటానం గోట్లు, (భాస్క. యు. 264; రాధికా. III 128), మొదలగు పదము లుపయోగింపఁ బడును. త్రివ్వి తండములు, కుప్పలు, తిప్పలు రామునిదాడి అను సంఖ్యావాచకములు కాని పదములును నసంఖ్యమను నర్థమున వాడఁబడును.

'రెండింతలు' అనుటకు 'ఇనుమడి (హరి. ఉ. X.302; భార. విరా. II. 45; కర్ణ. I. 92; అను. IV. 419) అనియు 'ఇను మడింతలు' (వరాహ. X. 111) అనియు, 'ఇను మిక్కిలి (సత్య. కృ. సం. II. పు. 29) అనియుఁ బ్రయోగములు గలవు. ఇట్లే 'ముమ్మడి, ముమ్మడింతలు (?), ముమ్మిక్కిలి; నలుమడి, నలుమడింతలు (?), నలుమిక్కిలి (?), మొద.

ఒకటి రెండు సార్లు, రెండు మూఁడు సార్లు మొదలగు వానియందు సంఖ్యావాచక పదములకు 'ఇంచుమించుగ' అను నర్థముండును.

వీప్సార్థమున ఒకఁడొకఁడు (ఒకటొకటి), రెండు రెండు, మూఁడు మూఁడు, మొదలగు రీతి నాయా సంఖ్యావాచకపదములు ద్విరుక్తములగును. ఒకని నొకని నైఁదైఁదు మహోగ్ర భానురాస్త్రముల నేసె (భార. భీ. III. 200); అఱువదియఱువది యమ్మలన్ (భార. దో్. IV. 298); ప్రదరంబులు పదియింటం బదియింటం బదిట రెంటఁ బరువడి నేసెన్ (ఉ. హరి. III. 74); పండ్రెంటఁ బండ్రెంటన్, మూఁట మూఁట, ఏడింట నేడింట (భార. V. III. 245); రెంట రెంటన్ (భార. దో్. I. 241); పండ్రెండు పండ్రెండు పటుమార్గణమ్ములు (భార. దో్. I. 205); మూఁడు మూఁడు మెఱుఁగు వాఁడితూపులు (భార. దో్. IV. 294); ఐఁదైఁదు (భార. దో్. IV. 27); మూఁడు మూఁడు (భార. దో్. IV. 297); అఱునది యఱువది (భార. దో్.IV. 298), పదిపది తూపులన్ (భార. దో్. II. 68); తొమ్మిది తొమ్మిది వాలికయమ్ములన్ (భార. దో్. III. 207); (ఆశ్వా IV. దో్. IV. 211), మొద.-మహన్మహతీవాచక సంఖ్యాపదములను నిట్లే ద్విరుక్తిగ వాడవచ్చును: ఇద్దఱిద్దఱన్ (హరి. పూ. I. 79.) -ఇట్టి యెడల నన్నయ కాలమున సంఖ్యా వాచక పదము ద్విరుక్తము కాకయు దానిపై 'చేసి' అను క్త్వార్థక రూపము చేరుచుండెడిది: మూఁడుసేసి, పదిసేసి, మొద. నాలుపుసేసి పుట్లు (S. I. I. IV. 663). రాను రాను నిట్టి సందర్భము లందు 'చేసి' 'ఏసి'గా మాఱినది: తొమ్మిదేసి (భార. భీ. II. 85); రెండ్డేసి అడ్డలు (S. I. I. V. 1157); మూడేసి (భార. V. II. 19; దో్. II. 80; శాం. V. 41); ఎన్మిదేసి (కళా. I. 110);

పదేసి (భార. దో్. III. 82);వేయేసిపాటి (భార.దో్. II. 202;శా. I. 234); వేయేసి (భార. శాం. I. 234); మొద. ద్యోతక్తమగు పదము మీఁదను 'ఏసి' చేరుటగలదు: నూఱు నూఱేసి (భార. దో్. II. 202); మొద.-ఇట్లే, మహాన్న హతీబోధక సంఖ్యావాచకపదము మీఁదను 'ఏసి' చేరవచ్చును: నూర్వురేసి (భార. IV. 807); మొద.

పూరణార్థమున నమహద్బోధక సంఖ్యావాచక పదములపై 'అవు' అనుధాతువు తోలుతఁజేరుచుండెను. 'అవు' కు రూపాంతరమగు 'అగు' ధాతువును దరువాతి కవు లీ సందర్భమున వాడుచుండిరి. 'అవు' వ్యవహారమున 'ఓ' గా మాఱి గ్రంథములందు చేరినది. వైయాకరణులు 'అవ' అనునది పూరణార్థమునఁ జేరు నందురు. 'అవ' తోడిరూపములుముద్రిత ప్రతులయందుగానవచ్చుచున్నవి, కాని, 'అవ' లోని 'వ' యతి స్థానమున నెచ్చటను గానరాదు. వ్యవహారమున 'అన' తోడిరూపములులేవు. కావున, 'అవ' రూపములు కృతకము లయినట్లు తోచుచున్నది.

రెండవు నడపు (S. I. I. VI. 1118); రెండవునన్ను (భార. విరా. V. 336); రెండవుకాండము (మను. IV. 46); రెండవుమాఱు (భాగ. I. 63); రెండవుకైలాసము (కాశీ. III. 200); ఆయంబునందు నాలవుభాగమొండె మూఁడవుభాగముండె నం దర్ధమొండె (భార. సభా. I. 46); మూఁడవునీయండము (కాశీ. VI. 23); మూఁడవుకంట (కవిసం. I. 44); నాలవుదినంబు పతివ్రతికాలంబు (భార. ఆర. IV. 199); నాలవుపాలు (S. I. I. IV. 1029); నాలవువెంటన్ (భాస్క. యు. 773); ఆఱవు(పాలిసమానము) (భార. అను. V. 34); ఎనిమిదవుసారి వినినన్ (హరి. ఉ. X. 304); పదునొకండవది (వరాహ. I. 84); పదునొకండవు చక్రపాణి, పండ్రెండవుశూలి, పదూఁడవు సూర్యుఁడనఁగ (భోజరా. V. 244); కిట్టక పదాఱల్లవునేఁట (చంద్రభా. III. 14); పదాఱవుపాలు (భార. ఆర. VI. 63); పదునెనిమిదియాదినము (కాశీ. VI. 68); ముప్పదియాఱవునేఁడు (భార. వ్యా. I. 22); మొద.

రెండోమేళం (S. I. I. IV. 702); రెండ్లో, రొండ్లో, మూండో, నాలుగో (S. I. I. IV. 711); రెండో, మూండో (S. I. I. IV. 810); నాలుగోభాగం (S. I. I. IV. 710); నాల్గోభాగము (S. I. I. IV. 699); క. చెలువకు రెండో, కలయికయందును (కామకళానిధి II.); క. రాఁడోయని తలపోయఁగ, మూఁడోజామయ్యె (నిరం. II. 102); సీ. అంటంగఁ గడలెల్ల నాఱు రేఖలుగీసి క్రిందిపందొమ్మిదో ఛందమునను (అప్పక. IV. చక్రబం

ధము); గీ. తప్ప కిరువదియెనిమిదో ద్వాపరాంత, మందు (వేం. శ్వ. మా. 102); మొద.

'ఇరుసెవి యెఱుఁగకుండ = రెండోచెవి' (కాశీ. ఉ. హరి. V. 167) అనుప్రయోగమున 'రెండవు' అనుటకు 'ఇరు' అనివాడఁబడినది.

పదికిపైఁబడిన సంఖ్యావాచకపదముల మహన్మహతీ రూపములు.

II. పదియొకరు (భాగ. IV. 749); పదునొక్కరు, పదునొక్కండ్రు, పదకొండుగురు, పదకొండుమంది;- 12. (ఇను లొక్కపెట్ట పన్నిద్దఱు వెడమ (వాసిష్ఠరా. IV. 86); పన్నిద్దఱు ప్రమోదభాజులైరి (కాశీ. VI. 84); పన్నిద్దఱు (భార. ఆర. VI. 155, 233; భీ. III. 378; III. 120; భాగ. IV. 6); పన్నిరువురు (భార. భీ. III. 134; అను. II. 255; నిర్వ. I. 28); పండ్రెండుగురు, పండ్రె (-న్నె)ండుమంది;-13; పదుమువ్వుర గండండను ధార నిలివె (S. I. I. VI. 628); పదుమువ్వురు (భాగ.IV.28; నిర్వ.I.28);-14; పదునలువురు (భార. భీ. II. 236); పదునలుగురు,పధ్నాలుగుమంది;-ఈరేడ్వురు (భాగ. II. 31);-15; పదేవురుదొరలు (వరాహ. V. 21); పదియేవు(-గు)రు; పదునేవు(గు)రు, పదిహేనుగురు, పదహైదుగురు, పదిహేనుమంది, పదహైదుమంది; 16. పదార్వురు (భార. అశ్వ. IV. 179); పదునార్వురు, పదహారుగురు,పదహారుమంది;-17. పదునేర్వురు, పదియేడ్వురు, పదేడ్వురు, పదియే(హే)డుమంది;- 18. పదునెనమండ్రఁట మోచువారలు (ఆము. V. 35), పదునెనమండుగురు, పదియెనమండ్రి (-ండుగురు); పద్ధె (=జ్ఞె)నిమిదిమంది;- 19. పందొమ్మండ్రి; పందొమ్మండుగురు. పందొమ్మిదిమంది;-20. ఇరువండ్రి; ఇరువదినాలుగువేలు మున్నూటయిరువండ్రి (భార. స్త్రీ. II. 167); ఇరువదిగురు (?), ఇరవైమంది; 12. ఇరువ (-ర్వది)యొక్కరు (-ండ్రి?); ఇరవైయొక్కమంది-- 22. ఇరువదియిద్దఱు (-యిరువురు?); ఇరవైయిద్దఱు;- 23. ఇరువదిమువ్వు(-గ్గు)రు; ఇరవైముగ్గురు;- 24. ఇరువదినలువురు; ఇరువైనలుగురు (S. I. I. V. 874); ఇరవైనలుగురు;- ఇరవైనాలుగుమంది 25. ఇరువది యేవురు (భార. ద్రో. III. 277); ఇరవైయైదుగురు, ఇరవైయైదుమంది;- 30. ముప్పండ్రిదానులన్ (భార. సభా. II. 121);- 32.ముప్పదిద్దఱు (ఉ. రా. పు. 109);- 40. నలువండ్రి; నలునదిగురు (దశావ. పు. 163);- 50. ఏబండ్రు (భాస్క. బాల. 203);- 60. అఱువండ్రి; 70. డెబ్బండ్రి 80. ఎనుబండ్రు; 90. తొంబండ్రు (భాగ. V. I. 64);- 100. నూర్వురు (భార. కర్ణ. III. 149; భాస్క. యు. 1458); సానిమున్నూఱ్వురు (S. I. I. V. 160); పాటలగంధులు పదినూఱు వురును (నవనాథోపాఖ్యా. IV, 112); 1000 వేవురు (భాస్క. యు. 1458;

భార. దో్. I. 96); పదివేవురందొకఁడు (భార. ఆర.V. 127); ఇరువదివేవురు (భార. దో్. II. 209); తెలికివేగురు (S. I. I. VI. 774); మొద.

మహన్మహత్యర్థక సంఖ్యావాచకపదములలో i. ఇరువురు, ముప్పురు, నలువురు, మొదలగు 'వు'తోడిరూపములు ప్రాచీనములు; ఇరుగురు, ముగ్గురు, నలుగురు, మొదలగు 'గు'తోడి రూపము లర్వాచీనములు; ii. ఎనమండ్రు. తొమ్మండ్రు, ప్రాచీనములు; ఎనమండుగురు, తొమ్మండుగురు, అర్వాచీనములు; iii. ఇరువండ్రు, ముప్పండ్రు, మొదలగు 'ండ్రు' తోడిరూపములు ప్రాచీనములు; ఇరువదిగురు, మొదలగున వర్వాచీనములు. iv. పదికిఁబైఁబడిన సమస్తపదములగు సంఖ్యావాచకపదముల మహన్మహతీ రూపములలోఁ దుదినున్న దానికి మాత్రము మహన్మహతీ రూపము కలుగును; తత్పూర్వ సంఖ్యావాచక పదములన్నియు మహతీతరా మహద్వాచక రూపములతోడనే యుండును: ఉదా. పదుమువ్వురు, పదియేనువురు, ఇరువదినల్వురు, ముప్పదియిద్దఱు, తొంబదితొమ్మండ్రు; మున్నూర్వురు; నూటయిరువది యేవురు; ఎనమన్నూట ముప్పదియారువ్వురు; పదివేలుం దొమ్మన్నూట తొంబది తొమ్మండ్రు; మొద. v. 'మంది' అను జనసమూహవాచకపద ముత్తరపద మైనప్పుడు తత్పూర్వ సంఖ్యావాచకపదము మహతీత రామహద్వాచక రూపమునఁనే యుండును: ఎనిమిదిమంది; నూఱుమంది, వేయిమంది; మొద.- vi. ఒకప్పుడు సంఖ్యావాచకపదము మహన్మహత్యర్థక విశేష్యములకు విశేషణమగునప్పుడు మహతీత రామహద్వాచక రూపమునఁనేయుండును: అతిపుణ్యులెనిమిదివేలు, యతులుపదివేలు, పరిచారకులు నూఱువేలు (భార. ఆర. V. 306); వేయర్కులు (భాగ. VIII. 160); మున్నూఱుశిష్యులు (భీమ. II. 126); లక్షలు (రాక్షసులు) (భాస్క. యు. 1458); మేముగోటివచ్చెదము, అనురు లఱువదివేలు (భార.ఆర. IV); అబ్జనాభులు నూఱునైఁదుపదులు (కాశీ. VI). మూఁడర్బుదములు /... విజయధౌరేయులు వీరభటులు (జైమి. భా. V.)

"సర్వనామ సంఖ్యాభిధాన తద్విశేష్యంబులయం దెయ్యది ముందు ప్రయోగింపంబడు దాని ద్వితీయాదులకుం బ్రథమ బహుళంబుగానగు: అన్నిగుఱ్ఱములకు, అన్నింటికి గుఱ్ఱములకు, గుఱ్ఱములన్నిటికి; గుఱ్ఱములకన్నింటికి; సాహిణులు మువ్వురు; రెండుగుఱ్ఱములకు, రెండిటికిగుఱ్ఱములకు, గుఱ్ఱములు రెండింటికి, గుఱ్ఱములకు రెండింటికి, సాహిణులు నలువురు; లక్షగుఱ్ఱములకు, లక్షకు గుఱ్ఱములకు, గుఱ్ఱములు లక్షకు, గుఱ్ఱములకు లక్షకు, రవుతులు లక్ష." చిన్నయసూరి. "సంఖ్యాప్రయుక్తవిశేషణము i.ఏకాంతంబయి యమహద్విశేష్యకమయ్యు, ii. తదంశాంతంబయి మహదమహద్విశేష్యకమయ్యు,

(అ) సమస్తంబు (ఆ) వ్యస్తంబు నగుచో విశేష్యంబు క్రమంబుగ నుత్తర పదంబునేకవచనాంతంబును, పూర్వపదంబు బహువచనాంతంబు నగు. -తదవయవము=ఆయొకటియొక్క భాగము, అనఁగాఁ బ్రాతికలోనగునది;—ఉ. డొబ్బదియొక్కరథము; రథములు డొబ్బదియొక్కటి; రెండున్నరమానిసి; మానుసులు రెండున్నర; రెండున్నరరూపాయ, రూపాయలు రెండున్నర; మొద." (ప్రౌఢ వ్యాకరణము.)

"అయ్యది యేకాంతంబు మహద్విశేష్యకంబు సమస్తంబుకాదు. వ్యస్తంబగుచో బహువచనాంతంబ యగు. పదునొక్కండ్రు రుద్రులు." (ప్రౌఢవ్యాకరణము).

ప్రౌఢవ్యాకరణకారుఁ డిట్లు సూత్రించినను 'డొబ్బదియొక్కరథములు' వంటిప్రయోగములును గలవు. వాని సామ్యమునను వ్యవహారము ననుసరించియు 'రెండున్నర రూపాయలు' అనియు ననవచ్చును.

ఎనిమిదవ ప్రకరణము.

విశేషణములు

విశేషముల యర్థవ్యాప్తి కవధిని గల్పించునట్టియు, వ్యక్తివాచకపద్యముల గుణాదులను వర్ణించునట్టియు, జాతివాచకపదములు తెలుపు వస్తువుల ధర్మమును నిరూపించునట్టియు పదములు విశేషణము లనఁబడును. పెద్దకొండ, నల్లగుఱ్ఱము, జాలిగుండె, బరువుఱాయి, మొదటిమంత్రి, నాయిల్లు, మొదలయిన వానిలో పెద్ద, నల్ల, జాలి, బరువు, మొదటి, నా, అనుపదములు వానితోఁజేరిన కొండ, గుఱ్ఱము, గుండె, ఱాయి, మంత్రి, ఇల్లు, అను జాతివాచకపదములచేఁ దెలుపఁబడు వ్యక్తులెన్నో యుండఁగా వానిలోనికొన్నిటిని మాత్రము దెలుపుచు విశేషణత్వమును బొందుచున్నవి. రావణవైరి రాముఁడు మమ్ము రక్షించును', 'పతివ్రతసీత భర్తతో నడవులకుఁబోయెను' అను నప్పుడు 'రావణవైరి, పతివ్రత' అనుపదములు 'రాముఁడు, సీత' అను వ్యక్తుల గుణాదికము వర్ణించుచు విశేషణము లగుచున్నవి. మూఁగపశువులు, నల్లకాకి, చల్లని మంచు, మొదలగువానియందు మూఁగ, నల్ల, చల్లని, అను పదములు తత్తజ్జాతుల ప్రధాన లక్షణములను దెలుపుచు విశేషణము లగుచున్నవి.

విశేష్యముల యర్థవ్యాప్తి నేవిధముగనైన సంకుచితముచేయు నేపదమయినను విశేషణమే యగును. కావున, పదములకు సంబంధషష్ఠియందుగలుగురూపములును (రామునిబాణము, తాతమాట, ఏటినీరు, నూమనవి) 'నిర్దేశార్థక సర్వనామ విశేషణములును (ఆ, ఈ, ఏ), సంఖ్యావాచకవిశేషణములును (రెండుపుస్తకములు, రెండున్నర రూపాయలు, అర్ధసంవత్సరము, మొదటియేఁడు) విశేషణములే యగును. ఇట్లే చేయుచున్నపని, చెప్పినమాట, వ్రాయునాతఁడు, మొదలగు ధాతుజరూపములును విశేషణము లగును. కాని, వీనిని గూర్చి విభక్తి, సర్వనామ, సంఖ్యావాచక, క్రియాప్రకరణములందు తెలుపఁబడియుండుటచేత నిచట గుణవాచకవిశేషణములనుగూర్చి మాత్రము తెలుపఁబడును. గుణవాచకవిశేషణములు కాల, స్థాన, ఆకార, వర్ణ, దశా, గుణాదిభేదములచే వివిధములుగా నుండును; ఉదా. కాలము; కొత్త, ప్రాత, మొద; స్థానము: ఎత్తు, లోఁతు, దాపలి, వలపలి, మొద; ఆకారము: గుండ్రని, చౌకపు, వంకర, మొద.; వర్ణము: తెల్ల, నల్ల, ఎఱ్ఱ, మొద; దశ: పేద, గొప్ప, మోటు, మొద.; గుణము: మంచి, చెడ్డ, మొద.

విశేషణములను (i) విశేష్యములకుఁ బూర్వమందు గాని (ii) క్రియాస్థానమున వానికిఁ బరమందుగాని చేర్పనచ్చును. విశేష్యములకుఁ బూర్వ

మందు చేరునపు డవి విశేష్య విశేషణము లనఁబడును: మంచినీరు, ఎఱ్ఱబట్ట, కమ్మతెమ్మెర; మొద. వానికిఁ బరమందు చేరునపుడు విధేయవిశేషణము లనఁబడును: రాముఁడు నుగుణాభిరాముఁడు; సత్యము సర్వశ్రేయము; అతని పుత్త్రులలో నితఁడు పెద్ద; ఈ చీర తెల్ల; మొద. విధేయ విశేషణములకు 'అయియున్నాఁడు (-రు,-వు,- ను,- ము), ఉన్నది (-వి)' మొదలగు క్రియారూపములను జేర్చి యర్థమును సంపూర్ణము చేసికొనవలెను.

సంస్కృతమునందలి విశేషణములకును ద్రావిడభాషయందలి విశేషణములకును నొక ముఖ్యభేదమున్నది. సంస్కృతమున విశేష్యములలింగ,విభక్తి, వచనముల ననుసరించి విశేషణముల లింగ, విభక్తి, వచనములును మాఱుచుండును; అనఁగా విశేష్యము లే లింగ, విభక్తి, వచనములం దుండునో వాని విశేషణములును నాలింగ, విభక్తి, వచనములం దుండవలెను. ఉదా.మధురఃఇక్షుఃమధురం పయఃమధురా వాక్; మధురేణ ఇక్షునా, మధురేణపయసా, మధురయా వాచా;మధురైఃఇక్షుభిఃమధురైఃపయోభిఃమధురాభిఃవాగ్భిఃమొద. ద్రావిడభాషలయం దీరీతిగా విశేష్యముల ననుసరించి విశేషణముల రూపములు మాఱ నక్కఱలేదు. తీయని చెఱుకు (-ను, తో, -లను, -లకు), తీయని పాలు (-లను, -లతో); తీయనిమాట (లు, -తో,-లతో); మొన. ఈ భేదమునుబట్టి కాల్డువెల్లు ద్రావిడభాషలకును సంస్కృతభాషకును సంబంధము లేదని తెలిపియున్నాఁడు. సంస్కృతమునందు విశేషణములు విశేష్యముల ననుసరించి మాఱుట విధియైనను సంస్కృతమునకు సంబంధించిన యనేకార్య భాషలయందు ద్రావిడభాషలయందువలెనే యున్నది. తత్సమవిశేషణములను దెనుఁగున వాడునప్పుడు వాని విశేష్యముల మహదమహద్భేదము ననుసరించి యా విశేషణములును లింగమున మాఱుచుండును. విశేష్యము మహద్వాచక మగునపుడు దానితోఁబాటు విశేషణమునకును విశేషణముల యంతాక్షరముల ననుసరించి మహద్బోధక విభక్తిప్రత్యయములు చేరుచుండును. నుగుణాభిరాముఁడు రాముఁడు; ఒకప్పుడు విశేష్యము విభక్తి ననుసరించి విశేషణము విభక్తియు మాఱుచుండుట కలదు: నుగుణాభిరామునకు రామునకు నమస్కారము; మొద. కాని, విశేష్యను విభక్తి మాఱినను సాధారణముగ విశేషణము ప్రథమయం దుండుటయే తెనుఁగు సంప్రదాయము: నుగుణాభిరాముఁడు రామునకు నమస్కారము; మొద. విశేష్యము మహతీవాచక మగునప్పుడు దాని తత్సమ విశేషణము దాని స్త్రీలింగ రూపమునకుఁ దత్సమముగనే యుండును: భక్తవత్సల సీత కాపాడుఁగాత; ఋకారాంత పదములకు స్త్రీలింగరూపములు సాధారణ వ్యవహారమునఁ దెలియకుండుటచేత వాని పుంలింగ తత్సమరూపములనే తెనుఁగువారు మహత్యర్థమునందును వాడుకొను

చున్నారు. ఇట్టి ప్రయోగములు నేటి కవుల గ్రంథములందును గానవచ్చు చున్నవి: ఆమె నిరతాన్న ప్రదాత (-'ప్రదాత్రి' అనుటకు). మహతీతరా మహదాద్యాచక పదముల విశేషణములు సాధారణముగ క్లీబతుల్యములుగనే యుండును. ఈ శాఖ దీర్ఘము ('దీర్ఘ' అని యనరు). ఈ నది జలపూర్ణము (సంస్కృతము ననుసరించి 'జలపూర్ణ' యనియు ననవచ్చును). ఇట్టి ప్రయోగముల సాధుత్వాసాధుత్వములను వ్యవహారము ననుసరించియే తెలిసికొన వలెను. సంస్కృత సంప్రదాయము నెల్లయెడల ననుసంధించుట కొన్నియెడల హాస్యాస్పదమగును. తత్సమ విశేషణములు వచనవిషయమున విశేష్యముల వచనమునే కలిగియుండును: ఈ నదులు జలపూర్ణములు; ఆశాఖలు దీర్ఘములు; దేవతలు దయాపూర్ణులు; మొద. ఈ విషయమున బాల ప్రౌఢ వ్యాకరణము లందుగల సూత్రము లీక్రింద చూపఁబడినవి: స్త్రీ సమంబులగు విశేషణంబులయు, ముపర్ణకాంత విశేషణంబులయు బహువచనంబున కేకవచనంబు బహుళంబుగానగు' నని చిన్నయసూరి చెప్పెను: ఉదా. మాటలు పెక్కేల, మాటలు పెక్కులేల; కులీశధారల్ గుంఠితంబయ్యెఁ; ఇష్టమగు పదార్థములు; ఇష్టములగు పదార్థములు, 'ఒకానొకచో విశేషణంబుల షష్ఠికిం బ్రథమ విభాషనగు'—చిన్నయసూరి. 'కొన్నియెడల విశేషణంబుల ద్వితీయాదులకును బ్రథమచూపట్టెఁ' — ప్రౌఢ వ్యాకరణము. ఒక్కచో ద్వితీయాంత విధేయ విశేషణంబునకుం బ్రథమయునగు: ఉదా. ఎవనిన్ ... బురోహితుండుగాఁ జేకొనువారము (భార. ఆది. VII.); ఎవ్వఁడు కంఠబిలముక్రిందికిఁ జనకగ్నియ పోలె నేర్చుచుండును. భయరహితా వానిపెఱుఁగు బ్రాహ్మణకులుఁగాన్ (భార. ఆది. II.); మొద.—ప్రౌఢ వ్యాకరణము. "ఒక్కచో సమాసాంత ర్గత విశేష్యంబులకగు విశేషణంబుల షష్ఠికిని బ్రథమ చూపట్టెఁడి;—ఉదా. పార్థివప్రగ్రసనుండు ధర్మసుతు పన్పిది (భార. ఆర. VI.); మొద.—ప్రౌఢవ్యాకరణము. "కొన్నియెడల విధేయ విశేషణ మొండ బహువచనాంతంబయి విశేష్యంబులు పెక్కిటి కన్వయ యోగ్యంబగు: ఇది దక్షిణాపథం బున కిదియు విదర్భాపురమున కిది కోసల కిందిది యుజ్జయినికిఁ దెరువులు ..." ప్రౌఢవ్యాకరణము. "భవత్యర్థవ్యవహితంబులగు విశేషణంబులకుం బ్రథమ యగు; 'అగు' మొదలగునవి భవత్యర్థకములు: విద్యాశాలియగు పురుషుని సకలజనులు సమ్మానింతురు; భూతదయాళుకగు మహాత్ములకు శ్రేయంబు గలు గును; అతిమానుష మత్యద్భుత మతిదుష్కరమయిన కేశవార్జునకృతి." "భవత్యర్థకంబు సన్నిహిత విశేషణంబునకును దాని ముందు విశేషణంబుల కయి పదంబును బహుళంబుగా ననుప్రయుక్తంబగు: అతులుఁడయి యప్రమే యుఁడౌ హరినిగొలుతు." "అయి పదానుప్రయోగంబులేనిచోఁ దుదివిశేషణం

బునకేని, విశేషణంబు లన్నింటికేని మీఁద సముచ్చయార్థంబు విభాషం బ్రయోగింపంబడు; ఆద్యుఁడప్రమేయుఁడు నగు హరినిగొలుతు; ఆద్యుఁడు నమేయగుణుఁడునౌ హరినిగొలుతు; ఆద్యుఁడప్రమేయుండగుహరినిగొలుతు" "ధాతుజ విశేషణ వ్యవధానంబున విశేషణంబు లన్నింటి కయి పదం బను ప్రయుక్తంబగు; ఆద్యుఁడయి యప్రమేయుఁడై యఖిలసేవ్యుఁడై యెసంగెడు దేవుని నభినుతింతు."— చిన్నయసూరి.

ఆచ్చిక విశేషణములు.

తక్కిన ద్రావిడభాషలయందు వలెనే తెనుఁగునఁ గూడ సాధారణముగ విశేష్యములకును విశేషణములకును రూపమున నెట్టి భేదమునుండదు. విశేష్యములనే విశేషణములుగ నుపయోగింపవచ్చును: ఉదా. మంచిమాట (విశేషణము), మంచి చెడ్డలు (విశేష్యము); నల్లచీర; దీని వాలంబునందు నల్ల యెక్కడిది (భార. ఆది. IV.); వెల్లగొడుగు, ఇంటికి వెల్లవేసినారు; మొద. కాని, యొకప్పుడు విశేష్యరూపములపై 'ఇ' త్తును జేర్చుటవలనఁ గొన్ని విశేషణము లేర్పడును. ఈ క్రిందఁగొన్ని విశేషణ రూపములకుఁ బ్రయోగములు చూపఁబడుచున్నవి.

i. అకారాంతములు.

కలంత గాలము (భార. అను. V. 192); అరగయ్యము (ఉ. హరి. I. 21); ఆపడ్డలు (మను. II. 7); ఇల్లడ సొమ్ములు (భార. ఆర. IV. 294); ఈదుర్యోధనుఁ డింతగర్వియగునే (భార. ఉ. III. 378); ఎంతాయువు (భార. అను. II. 352); ఎంతెంత మేలుసేసిన నంతంతియ కులము నెక్కుడై నమకూరున్ (భార. అను. V. 82); ఎఱనింగి (భార. ద్రో. II. 127); ఎఱమంటలు (భార. భీ. III. 117); మేనుల యెఱ్ఱచెలువు (భార. శల్య. II. 266); ఎఱ్ఱంజెఱువు (S. I. I. IV. 106); ఎఱ్ఱసెరలు (భార. ఉ. II. 132, III. 178); ఎలకట్టిగుజ్జువేల్పు (హరి. ఉ. X. 243); ఎలదీవలు (భార. శాంతి. III. 332); ఎలనవ్వు (భార. భీ. III. 129; అను. II. 19); ఎలమ్రాఁకులు (భార. శాంతి. III. 6); ఎలపచ్చికలు (హరి. పూ. IX. 72); ఎలమామిఁడి (భార. కర్ణ. II. 250); కడనాల్క (భాగ. VI. 320); కనలుగదిరిన కటికనవ్వు (భార. ద్రో. II. 276); కలపనగంప (హరి. పూ. V. 93); కలువపూవన్నియ చెలువు (రాజ గో. శత. 18); కొత్తతావి (భార. విరా. II. 236); కొత్త (భార. మౌ. I. 100); కొన్నెల (భాగ. VIII. 267); కీసవెలితి (శకుం. పరి. II. పు. 45); కొఱనెల = నెలవంక (హరి. పూ. V. 143); గండశిలలు (భాగ. VI. 199); చెంతయడవి (భార. ఉ. IV. 383); చేరువ తీర్థము (భార. అను. V. 186); తియ్య తెలినీరు (భార. ఉ. I. 93); తియ్యపండు (భార. ద్రో. V. 248); దట్ట

కెంపు (భార. ద్రో. V. 334; కర్ణ. II. 255; శల్య. I. 164); దొడ్డ (భార. ద్రో. I. 358); దొడ్డ నారసము (భార. భీ. III. 19, 126; ద్రో III. 63); దొడ్డమహిమ (భాగ. I. 240), నడగొండ (భాగ. VI. 361); నడదీవ (హర వి. III. 69); నిగన్నిగప్రభలు (రాజగో. శత. 18); నున్నకొంగు (భాస్క. అర. II. 87); నెఱిగిన్క (భార. ఉ. I. 247); నెఱిసంగడము (భార. భీ. III. 349); నెఱిసందురుడు (భార. అను. I. 50); నెత్తమ్మి (భార. విరా. II. 236); నెత్తావి (భార. విరా. II. 238); పఱమొయిల్ (భార. విరా. I. 294); పఱిమొయిళులు (భార. విరా. IV. 86); పలుచ (భార. భీ. III. 162); పల్లవెండ్రుకల్ (భాస్క. యు. 2029); పిన్నకొడుకు (భాగ. VI. 62); పిన్న తమ్ముండు (భార. ద్రో. IV. 284); పిన్ననవ్వు (భార. ఉ. III. 52); పిన్న తమ్ములు (భార. శాం. II. 130); పిన్ననగవు (భార. ద్రో. II. 249); పిన్న నాడు (భార. కర్ణ. III. 75); పిన్నపాపనిన్ (భార. ద్రో. II. 147).

అతనింబెడకేలు గట్టి (భార. ఆర. VI. 251; విరా. III. 12); పెడ చెవులను బెట్టి (భార. కర్ణ. III. 93); పెదబారివిల్లు (హరి. ఉ. V. 37); ఇది యొక పెద్ద గట్టిమొన (భార. విరా. IV. 245); పెద్దబ్రదుకు (భార. భీ. I. 193); పెద్దగాలము (భార. ద్రో. III. 188); పెద్దతల్లి (భార. ఆశ్ర. II. 54); పెఱయవి (భార. అశ్వ. II. 29); పెఱవనిత (భార. అను. V. 287); పెఱమొత్తము (భార. ద్రో. III. 277); పెఱరధికులు (భార. ద్రో. II. 309); పేదమనను (భార. శాం. I. 91, 117); పేదమాట (భార. అశ్వ. I. 83); పొల్లయొడలు (భార. ఆర. IIV. 291); బోద నవకంపుఁ దీవలు (భార. VII. 267); మక్కువ యిల్లాలు (భాగ. VI. 136); మిట్ట గుడ్లులు (భాస్క. యు. 2029), అంప మూడమంచు (భార.విరా. V. 169); మెత్త (భాగ. VI. 373); రాచకొమాళ్లు (రాధామా. III 38); లేట మొగము (భార. విరా. IV. 243); లేత పచ్చిక (భాగ. VIII. 39); వలకేలు (భార. అను. IV. 113); వలచెవి (భార. అను. IV. 116), వలుఁద గడుపులు (భాగ. VIII. 45); వాలిక తూపులు (భార. విరా. II. 83); వాలిక దొడ్డనారసము (భార. ద్రో. I. 358); వాలిక నారసము (భార. ద్రో. IV. 120); వెడగూడు (భార. విరా. II. 192); బల్వెడఁదయమ్మ (భార. కర్ణ. II. 228); వెల్లేనుఁగు (భార. భీ. III. 375); మొద.

ii. ఇకారాంతములు.

అలఁతి యెలుఁగు (భార. అను. I. 50); ఆలరి బ్రాహ్మణుఁడు (భాగ. VI. 64); ఇతకరిమాటలు (భార. అను. I. 297); కట్టిడి బ్రహ్మ (భాగ. VI. 61); కట్టిడి దేహము (భాగ. VI. 43); కడిందివడి (భార. ద్రో. IV. 308).

కడింది పన్నిదము (భార. అను. I. 190); కడిందివిచారము (భార. విరా. I. 92); కడింది మగలు (భార. ఉ. IV. 265); కోటికోటులు (విక్ర. చ. V. 130); గిరిదీపము (భార. అను. IV. 121); చలిచీమలు (భార. III. 269); జగజెట్టి వైద్యులు (వరాహ. II. 65); తరితీపు తలఁపులు (భాగ. VI. 519); తెలిగన్నులు (కాశీ. V. 144); పచ్చిగోడలు (భార. ఉ. IV. 116); పై చీర (భార. అను. II. 379); పై కలఁక (భాస్క. యు. 1645); పొడిచీకటి (భార. శల్య. II. 326); ప్రాచి చల్లలు (హరి. పూ. V. 208); ప్రేముడిపలుకులు (భార. అను. I. 76); ప్రేలరిమాటలు (భార. దోగ్ధ. 370); పోది రాయంచ (భార. విరా. IV. 26); మంచిమగండు (భార. విరా. III. 152); మంచి బంటవు (భార. IV. 248); మంచి మనసు (భార. అను. IV. 5); మంచిది (భాగ. V. II. 26); మానిసిదిండి (మను. V. 4); ఎమ్మెయి పనివెంటను (భార. విరా. I. 65); అమ్మెయి కలికితనము (భార. విరా. II. 67); ఎమ్మెయి చరితము (భార. అను. III. 268); రవిరేక (కాశీ. III. 210); లాఁతివారికి (భార. విరా. II. 177); లాఁతియిల్లె (భార. విరా. II. 99); వావిరిమాటలు (భార. శాం. III. 81); వీఱిడి ప్రాణులు (భాగ. IV. 172); కళాపూర్ణ నుద్ది కతలు (కళా. I. 190); లేనగవు సెలవి మొలక (వరాహ. IX. 153).

iii. ఉకారాంతములు.

అనుఁగుఁదాత (భార. ఉ. IV. 413); అన్ను (భార. అను. I. 181); అసదుఁ గాఁదీగ (భార. విరా. IV. 26); అసదుఁజోటు (భార. శాం. II. 413); ఆర్పుచెలుగు (భార. భీ. I. 47); ఇవురు జొంపములు (భాగ. VIII. 39); ఈలాగర్భకున్ (భాగ. V. I. 271); ఉరుఁద్రాళ్లు (హరి. పూ. V. 143); ఎక్కుడుమదము (భార. దోగ్ధ. III. 250); ఎక్కుడు వేడ్క (భార. అను. II. 177); కడగొట్టుకొడుకు (ఉ. రా. పు. 128); కటుకు మీసములు (భాగ. VI. 318); కారుమొగిలు (భార. భీ. III. 263); క్రాలు గన్నులు (కాశీ. VI. 209); కుఱుదప్పు టడుగులు (భాగ. VIII. 184); కెంగేలు (భాగ. VIII. 274); కెందమ్మి (భాగ. VIII. 267); కొడుకుఁ జూలు (భార. కర్ణ. III. 66); క్రించుపని (భార. స్త్రీ. II. 76); గండుఁ గోయిల (భార. అను. I. 181); చాలుమానుసులు (భార. భీ. I. 174; శల్య. II. 26); చిఱుదొడలు (భార. అశ్వ. IV. 154); చిఱుగాలి (భార. అను. I. I. 181); చిఱునగ్గు (భార. విరా. V. 35); చిఱునగవు (భార. విరా. V. 143), చిఱునగ్గుసేయు (భార. దోగ్ధ. I. 358), చూఁడుఁ గొడుపులు (హరి. పూ. V. 143); చెందొవ (భార. దోగ్ధ. V. 275); కలువపూవన్నియ చెలువు చల్లడము (రాజగో. శత. 18); లక్ష కొల్వునఁ గలయట్టి సర్వజనులున్

(భార. ఉ. I. 290); తమ్ముఁ గుఱ్ఱలు (భార. ద్రో. IV. 135; శల్య. I. 28); తీపు (భార. విరా. IV. 55); తరితీపు తలఁపులు (భాగ. VI. 519); తొలుపుట్టు (భార. అను. V. 89); తొలుబాము (భార. అను. V. 86); తొలుప్రాఁకు (భార. శాం. IV. 293); తొలుచూలు (భార. స్త్రీ. II. 180); తొలుతాఁకు (భార. కర్ణ. IV. 278); తొలుముద్ద గొందుము రయంబున నాతనిన్ (భార. ఉ. IV. 208); తొలుమేనన్ (పాండు. IV. భాస్క. యు. 390); నడుగలను (భార. భీ. II. 116; ద్రో. III. 168); నడువాన గాలంబు (భార. ద్రో. I. 231); నిండుగొలువు (భాగ. VI. 490); నిండుపున్న(వు?)ము (భాగ. VI. 260); నునుమోఁతఁ (భార. అను. I. 181); నునుఁదీవ (భార. అను. I. 50); నునుగాడ్పు (భార. విరా. II. 303); నునుఁగాంతి (భార. విరా. I. 294); నునుసెలగోల (భార. విరా. I. 276); పులుగడుగంగఁబడ్డ నునుముత్యము (పాండు. III. 9); నునుగెంపు (భాగ. I. 285); నునుఁబోద నెయ్యంబు (భాగ. VIII. 267); నెవ్వీఁగుఁజన్నుఁగవ (భార. విరా. I. 291); పరనువారు (కాశీ. IV. 64): పాడిల్లు (భార. ద్రో. II. 337); పేరాఁకలి (భాగ. IV. 910; శాం. III. 233); పేరడలు (భార. స్త్రీ. II. 45; మౌ. I. 100); పేరడవి (భార. ద్రో. II. 62; V. 321; శల్య. II. 6); పేరుక్కు (భార. కర్ణ. I. 37; ద్రో. IV. 57; V. 74); పేరురము (భార. కర్ణ. I. 9; అశ్వ. IV. 12); పేరెలుఁగు (భార. ద్రో. IV. 175); పేరెల్లి రథప్రతానము (భార. శల్య. I. 342); పేరెలమి (భార. అను. I. 158); పెనుమిట్టు (భార. విరా. II. 321); పెనుఁగుదుటన్ (భార. విరా. V. 401); పెనుఁబాములు (భార. ఉ. VI. 366); పెనుగ్రద్దలు (భార. ద్రో. I. 132); పెనుఁజోఱ (భార. ద్రో. IV. 110); పెనురొంపి (భార. శల్య. I. 153); పెనువ్రేఁగు (భార. అను. I. 237); పెనుమంచు (భార. సౌ. II. 27); పెనుమంది (భాస్క. యు. 81); పెనునెత్తురులు (భాగ. VI. 373); పొనుఁగు ప్రజ (భార. ఆర. VI. 239); పోటుమగలు (భార. విరా. V. 89; ద్రో. III. 170); బడుగు (భార. అను. II. 402); బలుగాయలు గాచె (భార. విరా. II. 221); బలుడేగలు (భార. ద్రో. IV. 181); బలుతీర్పు (భార. ఉ. IV. 143); బలుదాఁటన్ (భార. విరా. I. 275); బలునారసంబు (భార. ద్రో. II. 94); బలుపుండులు (భార. అను. V. 103); బలువిలు (భార. ద్రో. IV. 29, 189); బలువిడిన్ (భార. ద్రో. IV, 54); బీతెఱఁడ (భార. ఉ. IV. 116); మఱుమాటలు (భార. స్త్రీ. II. 76; శాం. I. 107); మాఱుమానిసి (భార. శల్య. II. 11); ముఱుఁబోఁగవు (భార. విరా. IV. 253); మెఱుఁగు వాలారుఁదూపు (భార. సౌ. I. 195); మేలుచేయి (భార. కర్ణ. II. 107); వాలంపకాలువలు (భార. భీ. III. 234); వాలంపగ

ములు (భార. భీ. I. 251); వాలురమ్మ (భార. భీ. III. 378; హరి. పూ. IX. 37); శిరనుపాగ (హరవి. IV. 19).

iv. ఏకారోకారాంతములు.

లేనగవు సెలవి మొలకన్ (వరాహ. IV. 153); లోగుట్టు (భార. ఆశ్వ. I. 71); లోపగ (భార. అశ్వ. I. 118); మొద.

v. అకారాంతపదముల తుది యచ్చు లోపించిన రూపములు.

వెల్లొడుగు (భార. భీ. I. 86.)

vi. ఉకారాంతపదముల తుది యచ్చు లోపించిన రూపములు.

క్రాల్గనులు (కాశీ. III. 240); తొల్బాము (భార. అను. V. 97); తొల్మెనన్ (భార. అను. V. 99); పల్తునియలు (భార. ద్రో. IV. 108); పెన్నురము (భాగ. II. i. 235); పెన్గండలు (భార. కర్ణ. III. 161); పెంగుప్పలు (భార. విరా. II. 98; శాం. II. 438); పెంధూళి (భార. ద్రో. I. 346; V. 142); సౌఖ్యరసము పెన్నిట్ట (భార. విరా. V. 402); పెన్నీరు (భాగ. VII. 221); పెన్నురువు (భార. అను. I. 183); పెన్నెత్తురు (భార. అను. I. 247); పెంబండెలు (భాగ. VI. 107); పెన్మూకులన్ (భార. ఆర. VII. 99); అంపపెన్వెల్లి (భార. కర్ణ. II. 120); బల్కయ్యము (భార. ద్రో. III. 237); బల్నరములు (భార. శల్య. I. 180); బల్పగఱు (భార. ద్రో. II. 144); బల్పిడుగు (భార. ద్రో. IV. 150); బల్పులుగులు (భార. ఆశ్ర. II. 151); బల్వెడఁదయమ్మ (భార. కర్ణ. II. 228); మూర్గతి (భార. విరా. V. 402); మూర్పలుకు (భార. ఉ. IV. 418); మేల్సరి (భార. భీ. I. 46); మొద.

vii. అదంతపదములపై నిత్తుచేరిన రూపములు.

అల్లనినవ్వు (భార. ఆర. IV. 260); అల్లని నగవు (భార. ద్రో. I. 361); ఎఱ్ఱనికన్నులు (భార. శాం. II. 206); చక్కని చిక్కనిమేనులు (భార. విరా. I. 156); చిక్కనిమేనులు (భార. విరా. III. 168); చిక్కని చక్కని చన్నుల మక్కువ యిల్లాలు (భాగ. III. 136); చిక్కనివల్లులు (భార. విరా. II. 20); చిక్కని మేనులు (భార. విరా. III. 168); చిక్కని పోటు మానిసివి (భార. ఉ. I. 253); చిక్కని మనునులు (భార. ఆర. V. 333); చిక్కనిఱాలు (కుమా. భార. II. 169); చులుకని కార్యము (భార. ఉ. I. 294); తళతళని (మను. V. 100); తిన్నని యెలుంగు (భార. విరా. II. 67); తియ్యని నీటిసముద్రము (వరాహ. V. 178); తెల్లని యెల్లి (భార. శల్య. I. 133); అచ్చపు నల్లని మేఁకపోఁతు (భాస్క. యు. 1067); నల్లని

పట్టు దుప్పటి (రాజగో. శత. 18); పచ్చని (భాగ. I. 285); పరుసనివీగులు (భార. ఉ. IV. 221); పరుసనివాను (భార. ఉ. IV. 260); పరుసనివాన (హరి. పూ. VII. పు. 171); పలుచని (భార. విరా. II. 134); పలపలని మాఁక (భార. శల్య. I. 401); పలుచనిచెక్కు (భాస్క. యు. 1852); ప్రన్నని (భాస్క. యు. 1205); ప్రన్నని తలము (భార. అను. V. 409); మెత్తని సంభ్రమంబు (భార. ఆర. VII. 215); మెత్తని పలుకులన్ (భార. విరా. IV. 13); విన్నని వదనములు (భార. ద్రో. I. 29); వ్రేఁకని భల్లము (భార. ద్రో. I. 201); వ్రేఁకని నారసంబు (భార. విరా. V. 193).

డాపలికొమ్ము (భార. భీ. II. 98); తెలిగన్నులు (భాగ. VIII. 257); తెలిసీరు (భార. ఉ. I. 93; శాం. III. 197); తెలిసీటన్ (భార. శాం. IV. 332); దాపలిచేయి (భార. విరా. I. 211); నెటినెటి (భార. భీ. II. 355); నెటి మీసంబుల్ (భాగ. VI. 94); నెటినెటికోలెమ్ము (మను. IV. 58); నెవ్వలిసన్ను (కుమా. భార. II. 12, 169, 179); బుడిబుడిమాటలు (భార. ఉ. III. 393); మొద.

viii. ఉదంతపదములపై నిత్తుచేరిన రూపములు.

ఉక్కెక్కినట్టి మేటిమగలు (భార. విరా. III. 168; అట్టు+ఇ); కలట్టి (భార. అను. II. 200); కొన్నట్టివాఁడు (భార. అను. IV. 267); నీ యడిగిన యట్టి దానికి (భార. అను. IV. 895); అట్టిచోఁ (భార. ఉ. IV. 88); పొగ్గ మొగిలు ముట్టినట్టిది (భార. ఉ. III. 195); ఇట్టి కష్టమునకు వచ్చితి నయ్య (ఇట్టు+ఇ; భార. ఆర. IV. 20); ఇట్టి పనికి నూఱడిల్లి (భార. విరా. II. 30); ఇట్టి యవగాఢపుఁ బొత్తు (భార. విరా. III. 32); ఇట్టి యందు (భార. ఉ. I. 287); ఎట్టిలా వెట్టి పరాక్రమస్ఫురణ యెట్టి రయంబు (భార. భీ. I. 260); ఎట్టిపాటి (పాటు+ఇ) ఫలము (ఎట్టు+ఇ; భార. శాం. III. 304); ఎట్టిపాటి శీలము (భార. శాం. V. 18); ఇటీ (ఇటు+ఇ) కాఁగిటన్ (నిర్వ. V. 132); ఏలి (ఏలు+ఇ) మాటలు (భార. ఉ. III. 9; శల్య. II. 129); గట్టి (గట్టు+ఇ) మొత్తంబులు (భార. భీ. III. 84); చికిచికి వెండ్రుకలు (=చిక్కు=చికు+ఇ; హరి. పూ. V. 143); తొలి (తొలు+ఇ) తాఁకు (భార. శల్య. II. 255); దండిమగలు (భార. ద్రో. III. 218); నులిగాలువలు (భార. IV. 63); పచ్చి (* పను) గోడలు (భార. ఉ. IV. 116); పసి (పను+ఇ) బిడ్డ (భార. ఆర. VII. 115); ఇంత బంటి (పట్టు+ఇ=*పంటు+ఇ=*బంటు+ఇ; ఉ. హరి. V. 26); కుత్తుకబంటి (భార. IV. 648; భాస్క. యు. 933); నా పాటిగొల్లలు (పాటు+ఇ; భార. విరా. I. 279); మునిగాళ్లు (మును+ఇ; భార. విరా. II. 250; అను. I. 232); ముతీముతి చీకటి (భార. విరా. III 195); లోని

పొత్తు (లోను+ఇ; భార. ఉ. III. 260); మానంబులోని యంద (భార. అను. VI. 151); వెలిచవులు (భార. శాం. IV. 304); వెలి (వెలు+ఇ) మాత్ర (భార. ఉ. IV. 125); వెలిమెచ్చు (భార. కర్ణ. III. 271); వెలివెలి వస్త్రవులు (భార. శాం. I. 85); వెలివృత్తము (భార. ఉ. II. 260); మొద.

ix. ముపర్ణాంత పదముల తుది ముపర్ణమునకుఁ బుంపులు కలిగిన రూపములు.

కొంచెపువారు (భార. ఉ. I. 14); కొంచెపునగవు (భార. శాం. II. 11); అవగాఢపుఁబొత్తు (భార. విరా. III. 32); చొక్కపు రక్కసి కులము (భాగ. VII. 254); చొక్కపుఁ గొడుకు (హరి. పూ. V. 230); తిరిసెంపుఁబువ్వులు (భాస్క. యు. 1666); దెప్పరపుఁ జోటు (భార. భీ. I. 190); నవకంపుఁ దీవలు (భార. VIII. 267); నిద్దంపుఁ గెంజాయ మేను (భాస్క. యు. 796); పరుసంపు నడవడి (భార. ఉ. IV. 350); పొచ్చెపుమాటలు (హరి. పూ. II. 216); బలితంపు (భార. విరా. III. 55); బింకపు వానరులు (భాస్క. యు. 332); అడిబీరపుఁ దులువ (భార. ద్రో. IV. 184); బెట్టిదంపు విలు (భార. ద్రో. IV. 36); బెడిదంపు మాటలు (భార. భీ. I. 133); మవ్వంపుఁదనులత (భార. విరా. II. 37); మాయపుఁ జీకటి (భార. ద్రో. IV. 324); వెక్కసపు మద్యపానపు ... (భాగ. VI. 136); నన్నపుఁగ్రయ్య (భార. సౌ. II. 17);-'గారాము' నకు 'గారాబు' విశేషణమగును: గారాబుపట్టి (భార. ద్రో. II. 239); గారాబు కొడుకు (హరి. పూ. V. 211); ఒకప్పుడు మువర్ణమునకు పుంపులు గలుగవు: అవ్విధంబు గఱువచందంబు (భార. విరా. II. 67); కావరమైన కీచకుఁడు (భార. విరా. II. 228); ప్రాయంబునాఁడు (భార. అను. V. 91); విన్నాణంబు తగులు (భార. ద్రో. IV. 262).

x. ఉదంతపదములకుఁ గలుగు వికారములు గల రూపములు.

కట్టలుక (భాగ. VII. 59); కట్టాయితంబు (భార. ద్రో. III. 166); కట్టెదురు (భార. ద్రో. III. 179); కట్టెజ్జ (భార. ఆశ్ర. II. 42); నిట్టరోమములు (భాగ. VI. 470); నిట్టూర్పు (భాగ. IV. 77); మొద.

xi. హలంతపదములపై నిత్తుచేరి యేర్పడిన రూపములు.

తుఱుఁగలి (-ల్+ఇ) మెఱుఁగులు (భార. విరా. I. 294); కొల్వాఁడి (-వాల్ = * -వాన్ = * వాణ్డ్+ఇ) దొడ్డనారసంబు (భార. భీ. III. 126); పిన్నటి (* = పిన్నల్ = * పిన్నట్+ఇ) నవ్వు (భార. ద్రో. IV. 72); చెన్నటి (= * చెన్నల్ = * చెన్నట్+ఇ) పల్కులు (భార. కర్ణ. I. 125); వాఁడి (భాగ. VI. 324); మేటిమగలు (= మేల్ = * మేట్+ఇ, భార. విరా. III.

168); మేటిపుణ్యము (సర్వ. మా. I. 39); మేటి విలుకానిన్ (భార. ద్రో. III. 78); నీ బోఁటి (పోల్ = * పోన్ = పోట్ట్+ఇ) యీ శునక శ్రేణి (భాగ. II. 656); ననుబోఁటి బాలస్వభావునకు (భార. విరా. I. 19); రాధేయు బోఁటి తులువలు (భార. ఉ. I. 36); అటువంటి (ప్రకృతము. వల్ = *వన్ = *వట్ట్ + ఇ; ఒం. రఘు. శత. 5); నావంటి విమూఢ మానసులు (భాగ. IV. 301); ఇటువంటి (భాగ. VII. 383); నీవంటి (భార. శాం. II. 323).

xii. అందు, ఇందు, ఎందు, లపై 'ఉల' చేరినరూపములు.

అందుల తామ్రశాసనాలు (S. I. I. IV. 279); ఇందుల సంకీర్తన శాస (S. I. I. IV. 280); ఇందులస్థానపతులు (S. I. I. IV. 722); ఇందుల మానులు (S. I. I. 994); ఇందుల పహిండిగంట (S. I. I. IV. 1019); అందుల యిందుల విలుకాండ్రు (భార. ఉ. IV. 229); అందుల పరాకు (పాండు. IV. 49); మొద.

xiii. ఆ, ఏ, లపై నిత్తు చేరుట.

అయ్యయి (హరి. పూ. V. 209);—ఇట్లే, ఆయాయి, అయ్యో, ఆయై; ఎయ్యోయి, ఎయ్యో; మొద.

xiv. ధాతువుపై నిత్తు చేరుట.

తని (* తను+ఇ) పండ్లు (భార. అను. I. 181); మిక్కిలినోము (భార. ద్రో. V. 332); మిక్కిలి తీర్థములు (భాగ. I. 301); లెక్కకు మిక్కిలి చుక్కలు (భాగ. VIII. 209); చిన్నారి పొన్నారి చెమట (వరాహ. VI. 52); వట్టి (వట్టు+ఇ) యడవి (భార. ద్రో. V. 60); మొద.

viv. పరిమాణార్థకమగు 'ఎడు' వర్ణకము చేరిన రూపములు.

తూమెడువడ్లు (భార. ఆర. VI. 115); కుంచెడు (భార. అను. V. 211); మొద.

'వేఱు' పై 'ఏ' చేరి 'వేఱే' అని యగును (ఉ. హరి. I. 165);—ఈ 'ఏ' కారము క్రియాజన్య విశేషములందు కాన్పించు 'ఏ' కారమే (చెప్పే, చేసే, మొద.) యై యుండును.

'ఏమ్' అను ప్రశ్నార్థ కావ్యయముపై నిత్తుచేరి 'ఏమి' యను సర్వనామమును విశేషణమును గలుగును: ఏమి వాహనంబు నెక్కక (భార. మా. I. 31); ఏమి సేట్లకుం జెడుటకు నొకొ (భార. ద్రో. III. 199); మొద.

అత్తెఱంగున రేఖ (భార. విరా. V. 67); విశాఖవట్టనమున కోమటి (S. I. I. IV.) మొదలగు వానియందు 'న' వర్ణముచేరి యాయా పదములకు

విశేషణత్వమును గల్పించుచున్నది. ఇట్టివానియందలి 'న' వర్ణమున నత్వ విశేషణమును గల్పించునదని చెప్పవలెను. ఈ యత్వమే సంబంధార్థక షష్ఠి యందు తెనుఁగున బహువచనమునందును (రాముల, మొద.) కన్నడమున నేక బహువచనము లందును గానవచ్చుచున్నది. పైఁ జూపిన ప్రయోగము లలో విశేషణములందు గానవచ్చు నిత్వమును సంబంధార్థక షష్ఠియందు తెనుఁగున నేకవచనమునఁ జేరునదే (రాముని, ఊరి, నీటి, మొద.) ఈ యకారేకారములే ధాతుజ విశేషణములందును గానవచ్చుచున్నవి: తెనుఁగు: చేయు చున్న, వేసిన; కన్నడము: మాడిద, మాడల్పట్ట; తెనుఁగు: చేయని; కన్నడము: మాడద; మొద.

తెనుఁగున విశేషణముల తర, తమ భావము.

సంస్కృతమున ఒకదానికంటె మఱియొకటి యెక్కువ, అన్నిటి కంటె నొకటి యెక్కువ, అను భావములు విశేషణపదములపై (i) తర; ఈయస్; (ii) తమ; ఇష, అను ప్రత్యయములను జేర్చుటవలనఁ గలుగును. ఈ ప్రత్యయములను తెనుఁగు విశేషణములపైఁ జేర్చుట లేదుగాని, వీనిలోని - తర ప్రత్యయము సంస్కృతము పోద్బలమువలనఁ గొన్ని యాచ్చిక విశేషణములపైఁ గానవచ్చుచున్నది: చొక్కతరమైన వేగురుఁజుక్క పొడిచె (చంద్రభా); బాలముద్దుం దెలిచూపు లంగజుని తూపులలోపల మేల్తరంబులు (విజ. I.); మొద. 'తరము' అను ప్రత్యయము తెనుఁగునఁ బ్రత్యేకపదముగఁ గూడ వ్యవహరింపఁబడుచున్నది: నీయందు వారియందుం, జేయంగల మానుసుల విశేషంబులఁ జిత్తాయత్తంబుగఁ జెప్పము, నీ యెఱుఁగనియవియు లేవు నిక్కపుఁ దరముల్ (భార. ఉద్యో. IV. 218) = ఎక్కువ తక్కువలు; నరపుంగవులు గాని, నరపుంగవులుగారు తరమెన్న వరధర్మ ధర్మభృతుల (వను. I.) = ఎక్కువ తక్కువలు విచారింపఁగా; అత్తెర వేఁటకాండ్రు యమునాంబు తరంగ పరంపరాకృతిన్, ముత్తరమైన సూకరసముత్కరముం గని (మను. IV.) = పెద్దవి, అంతకంటెఁ బెద్దవి, అన్నిటికంటెఁ బెద్దవియగు మూఁడు తెఱఁగుల పందులను;—మీరు మద్భుజశక్తికిం దరము గారు (ఉ. హరి. IV.)= ఎక్కువకారు; తరము సౌదామనీదామ ధామమునకుఁ గరము పొలుపొందు దీని యంగముల కాంతి (నైష. III.); దీనికిఁ బూర్వమందున్న 'సాటి, పాటి' అను పదములను బట్టి శ. ర. కారుఁడు 'తరము' నకు 'సమానము' అని యర్థము చెప్పెను. కాని, యిందును 'ఎక్కువ' యనియే యర్థము చెప్పికొన వచ్చును. ఇట్లే, వ్యవహారమున 'ఇది పనితరముగా ఉన్నది' = ఎక్కువ నేర్పు చూపినపని, మొదలగు వాడుక లున్నవి. 'తరము' నకు 'శక్తము, శక్యము' అను నర్థములును దెనుఁగునఁ గలిగినవి: 'నా తరమా భవసాగర మీఁదఁగ

నలినదళేక్షణ రామా!' (రామదాను కీర్తన); ఇట్లు చేయుట నీ యబ్బతరము కాదు; పెట్టెలు చేయుట కీకట్టె తరముకాదు. 'తరము' నకు తద్భవరూపము 'తలము': తలమే బ్రహ్మకునైన నిన్నగమహత్త్వం బెన్న (మను. II).

ప్రాకృతమున - తర ప్రత్యయమునందలి 'త' వర్ణము పదమధ్యమునఁ బడి 'అ', 'య' లుగా మాఱును: ఉదా. తీక్ష్ణతర = మహా. తిక్ఖ అర; దృఢతర = జై. మహా. దఢయర; భూయస్ (తర) = భుజ్జయరో (ఆయారంగ సుత్త 2, 3, 1, 13); మొద. కొన్ని యాచ్చిక విశేషణములందలి '-అరము, -అలము,-ఆరము, - ఆలము' అను ప్రత్యయములు సంస్కృత '-తర' ప్రత్యయమునుండి పుట్టియుండవచ్చును గాని, వాని '-త'రార్థము తెనుఁగున విస్మృతమై యున్నది: ఉదా. ఇంటరము = ఎక్కువ యిఱుకు; ఎచ్చరము=మిక్కిలి హెచ్చు; ఎత్తరము = మిక్కిలి యెత్తు; తీంట్ర (-ండ్ర) ము = తీక్ష్ణతరము; వేండ్రము = మిక్కిల వేఁడి; పెడసరము = మిక్కిలి పెడసు;—ఉమ్మల (-ర) ము = ఉష్ణతరము; నిట్టలము = మిక్కిలి నిడుపు; ఓయారము = ఓజస్తరము; మిటారము = మిష్టతరము; మొదలయినవి.

'-తమ' ప్రత్యయము జాడ తెనుఁగునఁ గానరాకున్నది.

సంస్కృతమందలి '-ఈయస్,' '-ఇష్ఠ' ప్రత్యయము లంతమందుగల పదములనుండి పుట్టిన శబ్దములలో నేఁటి వ్యవహారమున 'కనీసము' అను పదము 'కనిష్ఠము' అను నర్థమున వాడఁబడుచున్నది. దీనిని కవులు వాడలేదు. ఇట్లే 'కనిష్ఠ' శబ్దము తెనుఁగు బ్రాహ్మణ స్త్రీల నోట 'కనికిష్టము' గా వినఁబడుచున్నది. 'జ్యేష్ఠుఁడు, కనిష్ఠుఁడు,' అను రూపములు 'అందఱికంటెఁ బెద్ద కొడుకు; అందఱికంటెఁ జిన్నకొడుకు' అను నర్థమున నున్నవి కాని, నలుగు రన్న దమ్ములున్నపుడు మూఁడవ్వు వానికంటె రెండవ్వువాఁడు జ్యేష్ఠుఁడు, రెండవ్వు వానికంటె మూఁడవ్వువాఁడు కనిష్ఠుఁడు నని వ్యవహారమునఁ జెప్పుకొందురు. పెద్దకూఁతురిని 'జ్యేష్ఠ' యనుట లేదు. 'జ్యేష్ఠ' 'జెట్ట, దెట్ట' లుగ వ్యవహారమున మాఱినది; 'దరిద్రురాలు' అని యర్థము; మగవారిని గూడ 'జెట్టవెధవ, దెట్ట వెధవ' అని తిట్టుట గలదు. 'వాఁడు బలిష్ఠుఁడు, అది బలిష్ఠము' అని వ్యవహారమునఁ గలదుగాని దానికి '-తమ' అను నర్థము లేదు. 'బలముగలవాఁడు, బలముగలది' అనియే యర్థము. 'పాపిష్ఠ' అను పదమున కిత్తుచేర్చి 'పాపిష్ఠి' అను పదమును 'పాపాత్మక' అను నర్థమున వాడుచున్నారు. 'గరిష్ఠ సామాన్య భాజకము. కనిష్ఠ సామాన్య భాజ్యము' అను పదములు నేఁటి బడులలో G. C. M., L. C. M., అను వానికి వాడుచున్నారు గాని, వాని యర్థము బాలురకు సరిగ తెలిసి యుపయోగించునట్లు కాన్పింపదు. - ఈయస్, - ఇష్ఠ

ప్రత్యయములు చేరిన సంస్కృతపదములు **మఱెవ్వియుఁ** దెనుఁగునఁ బ్రచారములోనికి వచ్చినట్లు కాన్పింపదు.

-తర భావమును దెలుపుటకుఁ దెనుఁగున 'తక్కువ' యను నర్థము గల విశేషణమునై 'కంటె' అను పంచమీ ప్రత్యయమును జేర్చుట వాడుక: రాముని కంటె లక్ష్మణుఁడు చిన్నవాఁడు; లక్ష్మణుని కంటె రాముఁడు పెద్ద వాఁడు:—ఈ సందర్భమున 'కంటె' కు మాఱుగ 'కు' ప్రత్యయమును జేర వచ్చును: రామునికి లక్ష్మణుఁడు చిన్న; లక్ష్మణునికి రాముఁడు పెద్ద;—తక్కువ, అంతకుఁ దక్కువ, అంతకంటెఁ దక్కువ;—తక్కువ, ఎక్కువ, పదములను జేర్చియు - 'తర'భావమును దెలుపవచ్చును: వీఁడు వానికంటె తక్కువ (ఎక్కువ) వయస్సు గలవాఁడు.

-'తమ' భావమును దెలుపుటకు 'లో, అందు' అను ప్రత్యయములు జాతివాచకపదము బహువచన రూపమునై జేరును : జంతువులలో (-లందు) నేనుఁగు పెద్దది; జనులలో (-లందు) బండితుఁడు పూజ్యుఁడు; ఆవులలోఁ గట్టియావు మేలు; మొద. 'అన్నిటి (అందఱి)కంటె' అను దానిని జాతివాచకపదము బహువచనరూపమునకుఁ జేర్చియుఁ '-దము' భావమును దెలుపవచ్చును : జంతువు లన్నిటికంటె నేనుఁగు పెద్దది; జను లందఱికంటెఁ బండితుఁడు పూజ్యుఁడు; ఆవు లన్నిటికంటెఁ గట్టియావు మేలు; మొద. '-తమ' భావమును చాలాచాలా పెద్దది; ఎంతో పెద్దది; అంతకంటె పెద్దది మఱి లేదు; పేద్దది - అను రీతులుగా వ్యవహారమునఁ దెలుపుచుండుటయుఁ గలదు.

-తర, -తమ భావము నిట్లు సంస్కృతసంప్రదాయమునకు భిన్నముగఁ దెలుపుట ప్రాకృతభాషలయందే పొడసూపినది: శౌరసేని : తత్తో వి పిఅ త్తి = తతోఽపి ప్రియ ఇతి (శాకుంతలము, 9, 10); పడుమదంసణాదో వి సవిసేసం పిఅదంసణో = ప్రథమ దర్శనాదపి సవిశేషం ప్రియదర్శనః (విక్రమోర్వశి. 24, 1);- వీనిలో 'ప్రియతరఇతి,' 'ప్రియతరదర్శనః' అని సంస్కృత సంప్రదాయము ననుసరించి యుండవలెను. కావున -తర, -తమ భావప్రకటనము విషయమునఁ దెనుఁగున సంస్కృత సంప్రదాయము లేదన్న మాత్రముచేత తెనుఁగునకును సంస్కృతమునకును సంబంధము లేదని చెప్పఁ గూడదు; ఆ రెంటికిని ప్రాకృతములద్వారా సంబంధము కలదు.

మొదవు ప్రకరణము

క్రియా ప్రకరణము.

ప్రాకృత భాషలయందు సంస్కృతమందలి రూపము లన్నియు నెట్లు మాఱినవో, ననేకార్థములం దుపయోగింపఁబడుచుండిన రూపము లెట్లేక రూపమును బొందుటచే మరల నా యా యర్థములను దెలుపుట కాధునికార్య భాషలయందు క్రొత్తప్రాతిపదికము లేర్పడి, సహాయక క్రియల మూలమున నా యా యర్థముల నెట్లు తెలుపుకొనవలసి వచ్చినదో యింతకుముందు సూచింపఁబడెను. ద్రావిడభాషలయందును నట్లే సంభవించినది. సంస్కృత మందలి ధాతువుల యాత్మనేపద పరస్మైపదభేదమును దశవిధవికరణ భేదము లును, కర్మణ్యర్థమును దెలుపు విధానమును, చాలమట్టుకు 'ల' కారములును ప్రాకృతభాషల యవస్థనుండి నేటిద్రావిడభాషలతోఁ గూడిన యార్యభాషల యవస్థవఱకును నెన్నో లోపములు గలిగినవి. వాని నన్నిటి నిట వివరించి వ్రాయుటకుఁ దావులేదు. క్రియల నిర్మాణ విషయమున నాధునికార్యభాష లని చెప్పఁబడువానికిని ద్రావిడభాషలకును నెంతో సామ్యము గలదు. ద్రా విడభాషలు సంస్కృతభాషతో సంబంధించినవి కావని వాదించువా రిట్టి మ్యమును గుర్తింపరు; గుర్తించినను నాచాయల నార్యభాషలు ద్రావిడ షలనుండి యెరవు దెచ్చుకొన్న వందురు; లేదా, యా పోలికలు యాదృచ్ఛి ములందురు; ద్రావిడభాషలయం దార్యభాషలతోఁ బోలికలుగల రూపములు వేఱువిధముగఁ గలిగినవని చెప్ప యత్నింతురు. వా రీ రెండు వర్గములకును గల భేదములనుగూర్చియే యెక్కువగ నూఁది చెప్పుదురు. సరళదృష్టి కీ వాద మార్గము సమంజసముగ నున్నట్లు కానరాదు. ద్రావిడభాషలకును నార్య భాషలకును గొన్ని భేదము లున్నవనుమాట సత్యము; కాని, యా భేదము లొక యార్యభాషకును మఱియొక యార్యభాషకును గల భేదమువంటివే కాని, వేఱు గాదు. అట్టిభేదములకు హేతువులను నిరూపింపవచ్చును. ఈ విషయమున నిచట నింతకంటె నిరూపింపఁ బనిలేదు.

తెనుఁగునందలి యాచ్చిక ధాతువుల స్వరూపమునుగూర్చి ద్వితీయ ప్రకరణమున వివరింపఁబడియున్నది. తత్సమధాతువుల స్వరూపమునుగూర్చి పదునొకండవ ప్రకరణమునకు మూఁడవ ననుబంధముగఁ జేర్చిన 'యాంధ్రశబ్ద చింతామణి వ్యాదయము' అను నధ్యాయమునఁ దెలుపఁబడినది.

సకర్మకాకర్మక ధాతువులు

ద్రావిడభాషలయందు సకర్మకాకర్మక ధాతువులకు రూపమునందు భేదము కానరాదు; ధాతువుల సకర్మకత్వాకర్మకత్వములను వాని యర్థమున బట్టియే తెలిసికొనవలెను. తమిళమునందు సరళాక్షరములతో నంతమగు ధాతువులు సాధారణముగ నకర్మకములై యుండును; వానితుది సరళములకు బరుషత్వమును ద్విత్వమును గల్పించి, వానిని సకర్మకములుగఁ జేయవచ్చును; ఆ సరళాక్షరములకుఁ బూర్వమం దనునాసికమున్న యెడలనదియు లోపించును. ఈ విధానము తెనుఁగునఁ గొంతవఱకుమాత్ర మున్నది.

ప్రేరణార్థక ధాతువులు

ప్రేరణార్థకధాతువులును నొకరీతి సకర్మకధాతువులే. ఇవి యేర్పడు విధానమునుగూర్చి చిన్నయసూరి చెప్పినదానికంటె నెక్కువవ్యాయ వీలు లేదు; కావున, నాతఁ డీ విషయమున రచించిన బాలవ్యాకరణ సూత్రముల నిచటఁబొందుపఱిచి యీయీ రూపములఁగూర్చి వలసినయెడల లఘువ్యాఖ్యను మాత్ర మిచట వ్రాయుచున్నాను:

(1) క్రియా. 70. స్వరంబునకుం బ్రేరణంబునం దించుక్కగు; 87. ప్రేణించుక్కు పరంబగునపుడు పకారంబు చకారంబునకగు: పంచు, పంపించు; వండు, వండించు; ఆవులించు. ఆవులింపించు; మొద.

(2) క్రియా. 71. రంజాదుల యించుక్ప్రకారంబునకు సబిందుకంబునకప్రేరణంబున ద్విరుక్తలకారంబగు (రంజిల్లు) మొద. 'ఇల్లు' అంతమందుగల ధాతువులు యాత్మనేపదార్థకములై యకర్మకములై యుండును. వీనిపై 'ఇంచు'క్కు చేరదు. 72. ఇంచుక్కు పరంబగునపుడు రంజాదుల యించుక్కునకు లోపంబగు: రంజించు రంజింపించు, మొదలగు రూపములు కలుగవని యీ సూత్రము భావము. రంజాదులకు స్వార్థమున 'ఇల్లు' ను ప్రేరణార్థమున 'ఇంచు' ను జేరునని యీ సూత్రముల పిండితార్థము.

(3) క్రియా. 73. చుగాగమం బాచ్చికంబున కసంయుక్త న, ల, డ, రాంతంబునకుం బ్రేరణంబున బహుళంబుగానగు: (చుగాగమము రానప్పుడు ఇంచుగాగమము వచ్చును.) పూను, పూనుచు, పూనించు; తేలు, తేలుచు, తేలించు; మగుడు, మగుడుచు, మగుడించు; కుదురు, కుదురుచు, కుదిరించు; విను, వినుచు, వినిపించు. బాహుళకంబుచేఁ గొన్నింటికిఁ జుగాగమంబులేదు: అను, అనిపించు; తిను, తినిపించు, కను, కనుపించు, కానిపించు. (వీనిలో 'ఇంచుక్కు' తోడిరూపము లర్వాచీనము లయినట్లు కాన్పించును; అనిపించు, తినిపించు, కనిపించు, మొదలగు రూపములకు దొలుత 'అనుచు, తినుచు,

కనుచు' మొదలగురూపము లుండియుండవలెను; అట్టిరూపములు భాషనుండి లోపించినవి. కన్నడమున 'అనిను, తినిను, కాణిను' మొదలగు రూపములు ప్రేరణమునఁ గలవు.)

(4) క్రియా. 74. అట్లు పుగాగమంబు మాన్వాదులకగు. ('అట్లు' అనఁగా బహుళముగా నని యర్థము) మాను, మానుపు, మానుచు; మను, మనుపు, మనుచు; ('మానిపించు' అనియు రూపము గలదు; 'మనిపించు' అని యాధునికులు వాడుచున్నారు.)

(5) క్రియా. 75. చుక్వువర్ణంబులు పరంబగునపు డిత్వంబున కుత్వం బగు: బిగియు, బిగుచు; వడియు, వడుచు; మెలియు, మెలుచు; బిగియు, బిగుపు; తెలియు, తెలుపు; కలియు, కలుపు; ('వడియు' మొదలగునవి యువర్ణాంత ధాతువు లనుటకంటె ఇకారాంత ధాతువు లనుట యొప్పును. ఇతర ద్రావిడభాషలయందిట్టి యికారాంతధాతువులు గలవు; అందలి యకార మాగమాత్మకము. 'విడి+చు' అని యుండఁగా 'చు'వర్ణకము నుత్వము మూలమునఁ దత్పూర్వమందున్న యిత్వమున కుత్వము కలిగినది. చువర్ణాంత ధాతువులే లోలుతఁ బ్రేరణార్థకములై యుండెడివి. అవి సకర్మకార్థమున స్థిరపడఁగా 'ఇంచు'క్కుతోడి ప్రేరణార్థక రూపములు మఱల నేర్పడినవి. వడియు, వడుచు, వడియించు; బిగియు, బిగుచు, బిగియించు, వ్యవహారము: బిగిపించు; బిగింపించు, మొద.

(6) క్రియా. 76. అట్లు చుక్పుగాగమంబు లడంగ్వాది మాయ్వాదుల కగు, నగుచో వాని కడవ్రాలు లోపించు: అడఁగు, అడఁచు, అడఁగించు; మాయు, మాపు, మాయించు; అడఁగు, కరఁగు, కలఁగు, నలఁగు, ఇత్యాదు లడంగ్వాదులు; మాయు, ఉడుగు, కడఁచు, కుడుఁచు, బిగియు, ఇత్యాదులు మాయ్వాదులు;- 'అగు' ప్రభృతు లుభయగణంబులు.- బాహుళకంబునం జేసి కొన్నింటి కించుక్, చుక్, పుగాగమంబులు మూఁడును గొన్నింటికందు యథాసంభవంబుగా రెండును, గొన్నింటికొక్కటియు, నగు నని యెఱుంగునది: ఆఁగు, ఆఁచు, ఆఁపు, ఆఁగించు; రేఁగు, రేఁచు, రేఁపు, రేఁగించు; పాయు, పాచు, పాపు; విఱుగు, విఱుచు; చూచు, చూపు; నేరుచు, నేరుపు; మేయు, మేపు; వేచు, వేపు; కలియు, కలుపు; తడియు, తడుపు; తెలియు, తెలుపు; ఇత్యాదు లెఱుంగునది.

(వై వానిలో పుగాగమము గలుగుటకు స్వార్థమం దా ధాతువులు చువర్ణాంతములై యుండవలెను. ఇప్పు డట్టి చువర్ణాంత రూపములు గల ధాతువులు కొన్ని లోపించినవి. ఉదా. 'మాయు' ధాతువునకు '*మాచు' అను రూపము లేకుండియుండిన 'మాపు' అను ప్రేరణ రూపము కలుగుట

కవకాశ ముండదని గ్రహింపవలెను. 'త్రాఁగు' ధాతువునకు 'త్రాఁగించు' అనునది ప్రేరణరూపము; కొన్ని ప్రాంతములందు 'తా(త్రా)పు' అను రూపమును గలదు. 'తాపించు' అను రూపము ప్రేరణమున వినఁబడుచున్నది. 'త్రాఁగు' నకు 'త్రాఁచు' అను రూపాంతరముండి యుండవలెను. లేకున్న 'తాపు, తాపించు' అను రూపములు కలుగవు.)

(7) క్రియా. 77. ఇంచుక్, చుక్, పుగాగమంబులు పరంబు లగునప్పుడాగమాదేశలోపంబులు వెక్కు- దెఱంగులం గానంబడియెడి.

అగు, కావించు; వచ్చు, రావించు, రప్పించు; (అగు, తుమున్నర్థక రూపము 'కా' + ఇంచు (వగాగమము) = కావించు; వచ్చు = *వర్, తుమున్నర్థక రూపము 'రా' + ఇంచు (వగాగమము) = రావించు; 'రప్పించు' అను రూపము కలుగుటకు '*రచ్చు' అను స్వార్థరూప ముండియుండవలెను.) నొచ్చు, నొంచు, నొప్పించు;—'నొంచు' అను రూపము 'నొచ్చు' నకుఁ దుమున్నర్థక రూపమగు 'నోన్' పై 'ంచు' చేరుట వలన నేర్పడి యుండును.—ఉండు, ఉనుచు, ఉంచు;-*ఉను ధాతువుపై చువర్ణముచేరి 'ఉనుచు' ఉంచు' లేర్పడిన వని చెప్పవచ్చును: చూ. ఉన్నె, మొద.—డిగు, డించు, డిగించు;—పెరుగు, పెనుచు, పెంచు (వ్యవ- పెరిగించు); రేఫమునకు నకారాదేశము;—తునుగు, త్రుంచు; నకారమునకు రేఫాదేశము, ఆద్యచ్చునకు లోపము; మునుగు, మునుచు, ముంచు; మొగుడు, మొగుడుచు, మొగుడ్చు, మొగుచు, మోడుచు, మొగిడించు; చొచ్చు, చొనుపు, చొప్పించు; *ధాతువుకు 'చొరు', రేఫమునకు నకారాదేశము; ... చినుఁగు, చించు, చింపు;—'చింపు' అను రూపము 'చించు' అను రూపము స్వార్థము నొందఁగా మరలఁ బ్రేరణ ప్రత్యయము చేరిన రూపము: త్రెగు, త్రెంచు, త్రెంపు, 'త్రెంచు' స్వార్థకము కాఁగా మరల 'త్రెంపు' అను ప్రేరణరూపము కలిగినది. తిరుగు, త్రిప్ప; *తిరుచు, అను రూపముండినఁ గాని 'తిరుపు, త్రిప్ప' అను రూపములు గలుగవు; చచ్చు, చంపు; 'చను' ధాతువుపై 'చు'వర్ణముచేరి యనునాసికలోపమును చకారమునకు ద్విత్వమును గలుగఁగా 'చచ్చు' అను రూపమేర్పడినది. 'చంపు' సకర్మక క్రియ యగును గాని, ప్రేరణ క్రియ కాఁజాలదు, కావునచే ప్రేరణమున 'చంపించు' అను రూప మేర్పడినది. నిలుచు, నిలుపు, నిలువరించు;'*నిలువడు' అను రూపముండినఁ గాని'నిలువరించు' అనురూప మేర్పడదు; ఇట్లే 'పలవరించు' నకు స్వార్థమున 'పలవడు' అని యుండవలెను. కొను, కొలుపు; 'కొనుకు' ద్రావిడరూపము 'కొళ్'; 'కొలుపు'లోని లకారము పూర్వద్రావిడ ధాతువునుండి కలిగినది; పోవు, పుచ్చు; ద్రావిడధాతువు 'పోగు'; దీనికి కన్నడమునఁ బ్రేరణ రూపము, 'పోగిను'; ఇది తెనుఁగున

*పుగుచు' అయి, 'పుచ్చు'గ మాఱి యుండును; పనుచు, పంచు, పనుపు, పంపు, అను రూపములకు మూల ధాతువు *పను అను నందుండియుండవలెను. అనుచు, అంచు, అనుపు, అంపు, అనునవి '*అను' అనుధాతువునుండి కలిగి యుండును; *పను, *అను, ధాతువులకు 'ప్ర (ఆ)జ్ఞా' అనునది సంస్కృత మూలమై యుండును. వీనికి 'పోవు' ధాతువుతో సంబంధములేదు; ... అను ప్రయుక్తమగు పోవునకుం బుచ్చుమాత్రంబగు: మోసపోవు, మోసపుచ్చు, మొద.

(8) క్రియా. 78. అన్వాదుల కించుక్కు పరంబగునపుడు పుగాగమం బగు; మానునకు విభాషనగు: అను, అనిపించు; కను, కనిపించు; తిను, తినిపించు; విను, వినిపించు; (వీనికి 'అనుచు, కనుచు, తినుచు, వినుచు' అను రూపములు తొలుతఁ బ్రేరణార్థకములై, పిమ్మట స్వార్థమునందు నిలువఁగా, వానికిఁ బై ప్రేరణరూపములు కలిగిన పిమ్మట 'చు' వర్ణాంత స్వార్థరూపములు భాషనుండి లోపించియుండును.)

(9) క్రియా. 79. అడ్డాదుల కించుక్కు పరంబగునపుడు గుగాగమం బగు; అప్పాదులకు విభాషనగు: అడ్డము, అడ్డగించు; - అడ్డము, ఓర, చిత్తము, పంతము, పెల్ల, బోర, మట్టము, మేళము, ఇత్యాదు లడ్డాదులు; - అప్ప, అప్పగించు, అప్పించు; ('అప్ప' అనుటకంటె 'అప్పన' అని చెప్పుట మేలు; తుది నవర్ణమునకు లోపము.) అప్ప (న?), ఒప్ప (న?) పల్లము, కోపము, ఇవి యప్పాదులు.

(10) క్రియా. 80. ఆడు, ఓడు, కూడు, ల డకారంబునకుఁ జుక్కుపరం బగునపుడు రేఫంబగు: ఆడు, ఆరుచు, ఆడించు; ఓడు, ఓరుచు, ఓడించు; కూడు, కూరుచు, కూడించు; - వీనియందలి రేఫము పూర్వ మా ధాతువునందుండినదే; ఆరు, * ఓరు, కూరు అనునవి ఆడు, ఓడు, కూడులకుఁ బూర్వరూపములు.

(11) క్రియా. 81. చెడునకుం జుక్కుగాగమంబులును డా కలఘురేఫంబు నగు: చెఱచు, చెఱపు.

(12) క్రియా. 82. పడునకుం జుక్కును డా కలఘురేఫంబు నగు: పఱచు; — 'పాఱు' నకు 'పఱచు' అను నకార మధ్యమరూపము కలుగును.

(13) క్రియా. 83. శబ్దపల్లవంబగు 'పడు' నకించుక్కు విభాషనగు, నగుచో డాకు లఘురేఫంబగు: వెలునడు, వెలుగరించు, వెలునఱచు; చొప్పడు చొప్పరించు, చొప్పఱచు; (నామములపై 'ఇంచు'క్కుచేరి కొన్ని నామ ధాతువు లేర్పడును: తత్సమములు: కరుణించు, అనునూనించు, మొద.

మోఁకారించు, కేకరించు, వ్రక్కలించు, మొదలగువానిలో ' ధాతువునుండి కలిగిన 'కరించు, కలించు' అనునవి యుపధాతువులుగ నేరనవి:—'ఆలకించు, ఆలించు' అను రూపములకు * 'ఆలు' అను రూప ముండవలెను. 'కించు' అనునది 'కరించు' నకు సంక్షేపరూపము; ఆలకించు, ఆలించు, లకర్మకములు; ప్రేరణరూపములు గావు.

(14) ప్రేరణంబునం దించుక్కుమోఁద నించుక్కు లేదు.— ఇట్లనుటం జేసి ప్రేరణార్థం బయిన యితరాగమంబు మీఁదం బ్రేరణార్థంచుగాగమ బగునని యెఱుంగునది: నొచ్చు, నొంచు, నొంపించు; చచ్చు, చంపు, చంపించు. (ఇందు 'నొచ్చు, చచ్చు' లకర్మకము లనియు, నొంచు, చంపులు వాని సకర్మక రూపము లనియు, నొంపించు (నొప్పించు), చంపించు, లు ప్రేరణ రూపము లనియుఁ జెప్పవలెను.)

(15) నామముమీఁదఁగాని ధాతువుమీఁదఁగాని యించుక్కు చేరునప్పుడు తత్పూర్వాచ్చులు సాధారణముగఁ నిత్తులుగ మాఱవు=కరుణ+ఇంచు=కరుణించు; ఇచ్లో, కానుపించు, మొద.—అర్వాచీనాంధ్రమునందలి కలిగించు; మొదలగు రూపములకుఁ బూర్వాంధ్రమున 'కలుగించు' మొదలగు రూపము లుండెడివి.

కర్మణ్యర్థము.

సంస్కృతమున ధాతువులపై కర్మణ్యర్థ బోధకమగు 'య'వర్ణమును, దానిపై నాత్మనేపద ప్రత్యయములును చేరుటవలనఁ గర్మణ్యర్థము తెలుపఁబడును. ప్రాకృతమునం దీ కర్మణ్యర్థక క్రియలు తక్కిన క్రియుల వలెనే మార్పు నొందుటచేతను, ఆత్మనేపద ప్రత్యయములు చేరు విధానము లోపించుటచేతను కర్తరి, కర్మణి ప్రయోగములందు భేద మంతరించెను. కావున, కర్మణ్యర్థమును దెలుపుటకు వేఱు ధాతువులు చేరవలసి వచ్చెను. ఈ విధాన మాధుని కావ్యభాషలయందు వ్యాపించినది. ఇట్టి విధానమే ద్రావిడ భాషలయందును నున్నది.

తెనుఁగున సాధారణముగ ధాతువుల తుమున్నర్థ కాన్నంత రూపములపై 'పడు' ధాతువు చేరుటవలన కర్మణ్యర్థము తెలుపఁబడును: సత్యంబ పల్కంబడున్ (భార. ఆర. IV. 191); వాని రెంటి జయించినవాఁడు గాని యెందుఁ బరమ ధార్మికుఁడని యెన్నఁబడఁడు: (భార. ఆర. V. 42); ఇట్టికర్మణి ప్రయోగము కావ్యములందు గ్వాచిత్కముగ మాత్రమున్నది. పడు ధాతు వెల్ల యెడలను కర్మణ్యర్థమును బోధించుట కుపయోగపడదు: ఈడిగిలంబడున్ (నిర్వ. VI. 56); మరలంబడునే (భార. ఉ. I. 317), మొదలగు వానియందు కర్మణ్యర్థము లేదు.

దెబ్బలుతిను, దెబ్బలుపడు, ముగిసిపోవు, చల్లనగు, మొదలగు పలుకు బడులవలనను కర్మణిప్రయోగమువలన కలుగు నర్థము సిద్ధించును. అది నాచేత పగిలినది, అను రీతిగఁగూడ నిట్టి యర్థమును దెలుపవచ్చును. సర్వ సాధారణముగ ధాతుజ విశేషణముల మూలమునసే కర్మణ్యర్థము తెనుఁగునఁ దెలుపఁబడుచున్నది: నేను చేయుచున్న పని = నాచే చేయఁబడుచున్న పని: నేను చెప్పినమాట = నాచేఁ జెప్పఁబడిన మాట; అతఁడు చేయు కార్యము=అతనిచే జేయఁబడు కార్యము; మొద.

ఆత్మార్థకము.

ఒక కార్య మాత్మార్థము కలుగుచున్నదని తెలుపుటకు ధాతువులపై కొను ధాతు వనుప్రయుక్తమగును: చెప్పుకొను, కాఁచుకొను, మొద. ధాతువుల క్త్వార్థక రూపముల మీఁదను కొను ధాతువును జేర్చవచ్చును: చెప్పికొను, కాచికొను, మొద.

యుకారాంత ధాతువులు క్త్వార్థక రూపముల మీఁదనే యాత్మార్థమును దెలుపు 'కొను' ధాతువు చేరును: చేసికొను, తీసికొను;—వ్యవహారమున 'యు' వర్ణమునకు 'ను' అనునది యాదేశమగును: చేనుకొను, తీనుకొను, మొద.

ఇంతవఱకును నాయా యర్థములందు ధాతువుల రూపము లెట్లేర్పడునో తెలుపఁబడినది. ఇఁక నాయా ధాతువుల యసమాపక క్రియారూపములును, సమాపక క్రియారూపములును గలుగు విధానమునుగూర్చి ముచ్చటింపఁబడును.

అసంపూర్ణ క్రియారూపములు.

I. ధాతుజ విశేషణములు.

(1) ధాతువుపై 'చున్న' అనుదానిని జేర్చుటవలన వర్తమానార్థక విశేషణము లేర్పడును: చేయుచున్న, కొట్టుచున్న, మొద. 'చున్న' అనుదానిలో శత్రర్థమును దెలుపు 'చు' వర్ణమే వర్తమానార్థమును దెలుపుచున్నది. 'ఉన్న' యనునది కేవల మనుబంధము. అది '*, ఉను+ఇ+న *=ఉనిన=ఉన్న' అను రీతి నేర్పడుటచే లిడర్థబోధక మగునుగాని లడర్థబోధకము కాదు: ఇల్లడయున్న (భాస్క. యు. 213); ఉంచియున్న (భార. ద్రో. V. 229); కొలువున్న (భార. ఆర. VII. 59); ఉన్నట్లు (భార. శాం. IV. 34); ఉన్నయండము (భార. అను. I. 175); ఉన్నెడ (భార. ఆర. VI. 336; VII, 20;విరా. II. 174; I. 51, 58; ద్రో. III. 151); మొఱకుచేనున్న తియ్యపండు వెసనాఁచికొనిన నేర్పరియుఁబోలె (భార. ద్రో. V. 243); నిల్చున్నవేళ

(భాగ. IV. 272); కొన్నియెడల నిట్టి లిడర్థకరూపములను వర్తమాన, తర్కార్థములందును వాడుటగలదు: ఈయున్నజనుల్ (భార. ద్రో. IV. 130 సూరెలనున్న వీరలోకము (భార. ద్రో. III. 179); పురవరముఁ జుట్టియున శరధివ్రాలె (నిర్వ. I. 50): కోకనూలున్న భంగి (భాగ. VI. 169); మొద.

-'చున్న' చేరునప్పుడు ధాతువున కెట్టి వికారమును గలుగదు. వ్యవహారమున 'తున్న, తూఁడు (-వు)న్న' అనునవి చేరి వర్తమానార్థక విశేషణములగును: చెప్పుతున్న, చెప్పుతూఁడు (-వు)న్న; మొద. ఇవి చేరునప్పుడు 'చు, యు'వర్ణాంతధాతువుల చు,యువర్ణములకు సకారమాదేశమగును: కొలుస్తున్న, తెస్తున్న, వస్తున్న; చేస్తున్న, తీస్తున్న, మొద. కొలుస్తూఁడు (-వు)న్న, మొదలగు రూపములును గలవు. 'పోవు' ధాతువుపై 'తున్న' చేరునప్పుడు, దాని తుదివర్ణము నిత్యముగ లోపించును: పోతున్న, పోతూఁడు (-వు)న్న.

(2) i. ధాతువుపై '-ఇన' చేర్చుటవలన భూతార్థక ధాతుజ విశేషణము లేర్పడును: అడిగినమాత్రన్ (భార. అను. II. 372); పిడుగడిచిన క్రియన్ (భార. ఆర. VI. 303); గుజ్జులమరిన బండి (భార. అను. II, 379); మొద.

ii. అగు, పోవు, ధాతువులపై 'ఇన' చేరునప్పుడు వాని తుదివర్ణములులోపించును: అయిన, పోయిన; తెల్లనైనంత (భార. ఆర. IV. 201); ఇట్టలమైన తేజము (భార. ఆర. V. 228); మిాదైనకరుణ (భార. ఆర. V. 185); అగ్గమైనతతి (భార. విరా. I. 54); కుఱుమట్టమైన తోఁక (వరాహ. XII. 32;) మొద. ఆ నహుషు పోయినపోకలు (భార. ఉ. I. 173); ఓరవ్రాయిన (భార. భీ. II. 71); పతివ్రాయినకొంపు (భార. అను. I. 74); వట్టిపోయిన కానలు (భాస్క. యు. 760); దండువ్రాయినపని (హరి. పూ. III. 132); మొద.

iii. యువర్ణాంత ధాతువులపై 'ఇన' చేరినపు డా యువర్ణమునకు సకారమాదేశమగును: ఎనసిన (భాగ. IV. 713); ఎలసిన (భార. ఆర. V. 81); ఏసిన (భార. విరా. III. 169); ఒలసిన (భార. ఆశ్ర. I. 64) కమిసిన (హరి. పూ. VI. 83; భీమ. II. 29); చేసిన (భార. ఉ. I. 331; S. I. I. IV. 815; భార. విరా. II. 239); పాసిన (భాస్క. ను. 303); పూసిన (భార. ద్రో. III. 108); భ్రమసిన (రామతా. శత. 46); మురిసిన (భాస్క. యు. 1430); వలసిన (భార. అను. I. 105); వేసిన (చిత్రభా. శత. 69); మొద.

iv. 'య్యు' అంతమందుగల ధాతువులతుది ద్విత్వ యకారమునకు ద్విత్వ సకార మాదేశమగును. కిస్సిన నడుముల్ (భాగ. VIII. 264); ఇచ్చే, వస్సిన, డస్సిన, మొద.

v. లఘుపూర్వకములగు ను, డు వర్ణము లందుగల ధాతువులపై 'ఇన' చేరునపుడు -'నిన,' -'డిన' లున్న, డ్డ, లుగ మాఱును: అన్న (భార. ఉ. II. 174); కన్న (భార. ఆర. V. 364); కొన్న (భార. శాం. I. 333); విన్న (భాగ. I. 19); చన్న (భార. విరా. III. 167); తిన్న (హరి. పూ. V. 196); ఇడ్డ (పాండు. II. 172); పడ్డ (భార. విరా. I. 183); ఇట్లే, చెడ్డ, విడ్డ.-'తొడు ధాతువునకు 'తొడిన' అని యగునుగాని యది 'తొడ్డ' యని మాఱదు.

vi. 'పుట్నిల్లు' (భాగ. VIII. 634) అను సమస్తపదమునందు 'పుట్టిన' 'పుట్న' అని మాఱినది.

vii. భూతార్థక ధాతుజ విశేషణములపై 'కంటె' వర్ణకము చేర వచ్చును: చేసినకంటెన్, చెప్పినకంటెన్, మొద.

(3). (అ) i. ధాతురూపమే తద్ధర్మార్థక ధాతుజ విశేషణముకూడ నగును. దానిపై నచ్చు పరమగునపుడు నగాగమము గలుగును: ఎరవగువారు (భార. విరా. I. 138); అంతవునంతకు (భార. విరా. III. 67); నెఱను నోనాడునవియు (భార. విరా. III. 162); నిప్పులురలు చూపులు (భార. ద్రో. I. 156); క్రొవ్వెలయు పూఁగొమ్మలు (భాగ. VIII. 39); ఏర్చుబవరము (భార. ఉ. IV. 227); ఇగునొత్తు చిత్తంబులు (భార. విరా. II. 238); కాయపండు తిను వన్యమృగంబులు (భాస్క. కి. 309); ఇంతకు నేర్చు నీకు (భార. విరా. I. 21); మండువేసవి (భాగ. IV. 648); మొగ్గిన నేనుఁగులు (భార. అశ్వ. I. 3).

ii. కర్మధారయ సమాసమునఁ దద్ధర్మార్థక ధాతుజవిశేషణములపైఁ బరుషములు పరమగునపుడు నుమాగమ మగును: వాలాయం జూపులు (భాగ. VIII. 400); చెడుండెరువు (భార. ఉ. III. 344), మొద.

iii. తద్ధర్మార్థక ధాతుజవిశేషణములపై 'కొఱకు, పొంచు, కంటెఁ అను ప్రత్యయములు చేరుటయుఁ గలదు: జనగనీకుండుకొఱకు (భాగ. IV. 31); చేయుకొఱకు (భాగ. I. 233; IV. 531); పేరడఁగించు పొంచెన్ (హరి. ఉ. I. 40); హిత మొనర్చు పొంచెన్ (హరి. పూ. VI. 64); జడివట్టు పొంచెన్ (హరి. పూ. VII. 160); ఋణమునీగుపొంచెన్ (హరి. ఉ. I. 94); త్రోపాడుకంచెన్; ఒనర్చుకంచెన్ (హరి. పూ. VIII. 67); కాంచుకంచెన్ (భార.ఆర. V. 349); చనుదెంచుకంచెన్ (భాస్క. యు. 1290); చెఱుకంచెన్ (హరి. పూ. V. 219); మొద.

(ఆ) ధాతువుపై 'ఎడు, ఎడి' వర్ణకములు చేరియుఁ దద్ధర్మార్థక ధాతుజ విశేషణము లేర్పడును; రుచినమరెడునది పంక్తికంఠనగరు (భాస్క. యు. 468);

నాకడుపు చల్లనయ్యెడు నాకారముతో (హరి. ఉ. X. 216); పులుగుఁ బట్టి యలయించి యాడెడు బాలునట్లపోలె (భార. ద్రో. III. 273); గొఱి నెత్తెడు పులి (భార. శాం. VI. 229); ఒప్పెడుమేను (భార. విరా. I. 92); ఒగెడివి (భార. భీ. II. 213); కావఁగఁజాలెడివారిన్ (భాస్క. యు. 258).

(ఇ) ధాతువుపై 'ఏ', 'ఏటి' అనునవి చేరియుఁ దద్ధర్మార్థక ధాతుజవిశేషణములుగ వ్యవహారమునందును, నర్వాచీన కావ్యములందును, ప్రాచీనశాసనములందును గానవచ్చుచున్నవి: అడిగే యాసక్తి (ఒం. రఘు. శత. 54); అడిగే విద్యకు (ఒం. రఘు. శత. 18); భవచ్చరణం బనే మరుత్తరువున (దాశ. శత. 50); శ్రీరామా యనే మాట (ఒం. రఘు. శత. 47); కొలిచేదిన్ వగలేకనే (దేవకీనం. శత. 42); చేసేగతిన్ (ఒం. రఘు. శత. 11); తమచేసేవెల్ల (ఒం. రఘు. శత. 77); కీర్తనచేసే మతిలేదు (ఒం. రఘు. శత. 34); నాపాలి పాపాలిఁ బాఱందోలే నరసింహు (ఒం. రఘు. శత. 29); లోకదూరుఁడని పట్టే డెట్లు (ఒం. రఘు. శత. 35); ఇలంబుట్టేది నేమెచ్చ (ఒం. రఘు. శత. 78); మందబోయఁ డిది వచ్చేపొద్దు (ఒం. రఘు.శత. 66); నండనేర్పులఁ బెక్కురీతుల రుచుల్ వర్ణిల్లవే (దేవకీనం. శత. 13); కోసివేసేతతిన్ (ఒం. రఘు. శత. 48); విహరించేతతిన్ (దేవకీనం. శత. 39).

ఆరగించే అట్లు (S. I. I. IV. 282); ఆరగించ్చే అమృతపడి (S. I. I. IV. 282); చేసుకుండే (S. I. I. V. 874); నడచే (S. I. I. VI. 695); వేంచేశివుండే (S. I. I. V. 874); చెల్లే (S. I. I. VI. 695); చెల్లివచ్చే (S. I. I. IV. 279); నడపుక వచ్చేయట్లు; ఆరగింపం జేసేపట్లు; వేంచేశేటప్పుడల్లాను(S. I. I. IV. 280); చెల్లివచ్చేమడి (S. I. I. V. 874); అనే (టి) (S. I. I. VI. 79); అనే టటుషువంటి, ఉద్భవించి నషువంటి; కలషువంటి (S. I. I. VI. 79); వుండేటటుగాను (S. I. I. IV. 280); చెల్లేటి, అనేటి (S. I. I. IV. 802); చెల్లేటి (S. I. I. IV. 803); వేంచేశేటందుకు, విన్నపం చేశే, పంచుకొనే టట్లు (S. I. I. V. 874); నడపుక వచ్చేటందుకు (S. I. I. IV. 280), మొద.

పట్టిటి = పట్టేటి (S. I. I. VI. 752); గుగ్గిలము వెట్టి కొఱకై (S. I. I. V. 529) వాయించిటి (S. I. I. VI. 1053); పెట్టెటి (S. I. I. V. 1025);—ఇవి వ్రాయస కాని తప్పులై యుండును.

(4) ధాతువు తుమున్నర్థక రూపమగు అన్నంత క్రియపై 'కల' అను దానిని చేర్చుట వలన నొకప్పుడు భవిష్యదర్థక ధాతుజ విశేషణ మేర్పడును: చేయంగల (భార. ఉ. IV.2 18); మొద. నేడు బాబుల వక్కణములో 'అనేక నమస్కారములు చేసి చేయంగల విన్నపములు' అను నప్పుడు 'కల' భవిష్య

దర్థమున వాడఁబడుచున్నది. 'కల' అను రూపమెట్లు సిద్ధించినదో చెప్పుట కష్టము; అది '*' 'కలు' ధాతువుపై సంబంధార్థమునఁ జేరు 'అ' కారము చేరుటవలన నేర్పడి యుండునేమో. 'కల' అనుదానికి వివిధార్థములు గలవు.

(i.) కలిగిన: పేరుగల యట్టిమగఁడు (భార. విరా. V. 13); ఉత్తమాంగము గలందులకు ఫలంబు (సర్వ. మా. III. 88); పెంపుగల యుల్లము (భార. విరా. I. 92); పెంపునఁగల మానికంబు (హరి. పూ. VII. 41); మీటుగల రాజ రథికులు (భార. ఉ. IV. 407); మొద. (ii.) ఉన్న: కలట్లు (భార. శాం. IV. 23); ఆయువు గలంతకాలము (భార. ఉ. IV. 395); దండిమగల కలనిజంబు (భార. ఉ. IV. 253); మొద. (iii) వ్యాపించిన: మిన్ను గలయంతయు (భార. ద్రో. III. 152); మొద. (IV) పడసిన, పొందిన: పేర్గల యూళ్లు (భార. శాం. II. 356); పేర్కొల సంయమీంద్రతతి (హరి. పూ. I. 114); (v.) ధనముగల: కలవాఁడు =ధనముగలవాఁడు (భార. శాం. V. 278); మొద. ఇట్లే సందర్భమునుబట్టి యర్థమును గ్రహింపవలెను.

(5) వ్యతిరేకార్థక ధాతుజ విశేషణములనుగూర్చి వ్యతిరేకార్థమును శీర్షికక్రింద ముచ్చటింపఁ బడినది.

II. క్త్వార్థకములు.

సంస్కృతమున ధాతువులపై 'త్వా' అను ప్రత్యయమును జేర్చుటవలన భూతకాలి కాసమాపక క్రియారూపము లేర్పడును. ఈ ప్రత్యయము ధాతువు నంతమునఁగల హల్లుతోఁ గలిసినప్పుడు వివిధములగు మార్పులు గలుగుచుండును: ఉదా. ను - నుత్వా; గమ్ - గత్వా; వస్ - వసిత్వా; బన్ధ్ - బద్ధ్వా; దృశ్ - దృష్ట్వా; మొదలయినవి. కొన్ని ధాతువులతుది చకార జకారములతోఁ గలిసి 'త్వా' 'క్త్వా' గా మాఱును: ముక్త్వా, త్యక్త్వా, భుక్త్వా, మొద. ఇట్టి రూపములను బట్టియే తెనుఁగున భూతకాలి కాసమాపక క్రియలకు క్త్వార్థకము లని వైయాకరణులు పేరిడిరి. ధాతువునకుఁ బూర్వము విసర్గము చేరునపుడు 'త్వా' స్థానమున 'య' చేరును: విభజ్య, సంత్యజ్య, అనుభూయ, మొద. వేదమునందు 'త్వీ, త్వానమ్' మొదలగు ప్రత్యయములును నీ యర్థమందే చేరును.

ప్రాకృతములం దీ ప్రత్యయములు వివిధ వికారములను బొందినవి. 'త్వా' = త్తా; త్వానమ్ = త్తాణం, తుఆణం, తుఆణ, తూణ, దూణ, ఊణ; త్వీ = త్తీ, ప్పి; య = ఇఅ, ఇ; త్య = చ్చ;-వీనిలో ద్రావిడభాషలకు సంబంధించిన క్త్వార్థక ప్రత్యయములు 'దు, ఇ' అను రెండు గలవు. వీనిలో'దు' అనునది 'త్తా' నుండికాని, 'దూణ' నుండికాని కలిగియుండవచ్చును. తెనుఁగులోని 'కావున, కాన' అనువానియందుమాత్రము 'ఊణ' అను ప్రాకృత

ప్రత్యయమింకను వినవచ్చుచున్నది. ఈ రూపములు సం. కృత్వా = కాఊణ, అను రూపమునుండి కలిగినవి. 'దు' అను ప్రత్యయము తెను నందు తప్ప దక్కిన ద్రావిడభాషలయం దున్నది. అది యుత్తరార్యభా యందును గలదు. 'ఇ' ప్రత్యయము ప్రాకృతమునందేకాక (పరిహరి = హరించి; పసరి = ప్రసరించి, చలి = చలించి; కోపిరి = కోపించి; మారి = చ సంచారి = సంచరించి; విచారి = విచారించి; కరి = చేసి; ముత్తి = విడిచి; మొద.) యనేకములగు నుత్తరార్య భాషలయందును ద్రావిడభాష లన్నిటి యందును గూడఁగలదు. తెనుఁగున క్త్వార్థమందు 'దు' 'చ్చ' వర్ణములులేవు; అవి కొన్ని ధాతువులయందు లీనముకాఁగా, నట్టి క్రొత్తరూపములే మఱిల ధాతువులుగ నిలిచినట్లుకాన్పించును. ఆ క్రొత్తరూపములపై క్త్వార్థమున తెనుఁగున 'ఇ' వర్ణముచేరి క్త్వార్థమును దెలుపుచున్నది. చు, చ్చు, ంచు; జు, జ్జు; ంజు; టు, ట్టు, ంటు, డు, డ్డు, ండు; తు, త్తు, ంతు, దు, ద్దు, ందు లతో నంతమగు తెనుఁగు ధాతువులలోఁ గొన్ని యిట్లే యేర్పడియుండును: పోల్+దు = తమి. పోన్దు, పొన్దు; తెలుఁగు: పోలు, పొందు;—ఇట్లే యితరరూపము లకు నూహించుకొనవచ్చును.

i. తెనుఁగున క్త్వార్థమున 'ఇ' యను ప్రత్యయముచేరును: చిక్కడఁచి (భార. ద్రో. II. 38); అడిగి (హరి. పూ. VIII. 143); అతకరించి (హరి. పూ. IV. 26); అంది (భార. ఉ. III. 144); అధిక్షేపించి (హరి. పూ. V. 229); మొద.

ii. తెనుఁగున 'ము' కారాంతధాతువులకు సంస్కృత మూలము లందు సకార ముండెను. వానిపై 'ఇ, ఎ' వర్ణములుచేరునపు డా 'స'కారము మఱిలఁ దలచూపుట సంభవించెను: అరసి (భార. విరా. I. 306); క్రిక్కఱిసి (భాగ. VI. 174); ఎగసి (భాస్క. నుం. 383); ఎలసి (భార. విరా. I. 25); ఏసి (భార. భీ. I. 273); ఒడిసి (భార. ఆర. VI. 247); ఒలసి (భార. అను. V. 353); కవిసి (హరి. పూ. IX. 72); కాసి (కవిక. IV. 12); కురిసి (భార. ఉ. IV. 335); క్రుస్సి (హరి. పూ. VI. 23); క్రొస్సి (భార. ఆర. IV.368) గీసి (కవిక. III. 21); చెనసి (భార. ఆర. V. 367); చేసి (భార. విరా. II. 27); తోసి (భాగ. IV. 134); తెలిసి (భార. విరా. III. 169); తనిసి (భార. భీ. II. 342); నవసి (భార. ఆర. VI. 111); పొవసి (భార. ఆర. VI 111); నెగసి (భాస్క. నుం. 554); నోసి (భార. ఆర. V. 363); పడసి(భార ఉ. III. 254); పాసి (ఉ. హరి. II. 97); వేసి (భార. శకుం. పరి. III. పు. 48); పోసి (భార. కర్ణ. III. 287); బలసి (భార. భీ. III. 274); పెరసి (భార. ఉ. I. 282); మెఱసి (భార. విరా. I. 70); రాసి (భార. భీ. I. 28); రే

(భాస్క. యు. 73); రోసి (భార. ఆర. IV. 332); విడిసి (భార. ఉ. III. 146); విరిసి (భార. విరా. II. 359;) మొద.

iii. అవు, పోవు, ధాతువులు రెండును సంస్కృత 'భూ' ధాతువునుండి యే కలిగియుండును. అపభ్రంశము: అఉ; మహారాష్ట్రి: భో; వైశాచీద్రావిడము: పో; అఉ+ఇ = అఇ = అయి; పో+ఇ = *పోఇ, పోయి.

iv. కొన్ని ధాతువులు క్త్వార్థక రూపములతో మాత్రము నిలిచి కేవలావ్యయము లయినవి: ఒత్తిలి = ఎక్కువగా (భాగ. VI. 166); ఓహరి సాహరి = అపహృత్య సంహృత్య (భార. విరా. III. 164); కనుకని (భాస్క. బాల. 144); మటి (భాగ. I. 68); మిక్కిలి గడు లెస్స (భాస్క. యు. 1682); మొద. ఓర్చిన మటికాక (భార. ఆర. VI. 72); అనుదానిలో 'మటి' అను క్త్వార్థకరూపము విశేష్యత్వమును బొందినట్లు గానవచ్చును.

v. 'మిక్కిలి' అనునది 'మిక్కిలు' అను ధాతువునకు క్త్వార్థకరూపము. దానిని విశేషణముగను మిక్కిలి కన్ను. [ఇట్లే, పూలిచెఱువు డిగ్గిలి పుట్టెండు నేల(S. I. I. V.1058); చిన్నారి పొన్నారి నురభూజమా (రామతా.శత.54); చిన్నారిపొన్నారి చిఱుత కూకటినాఁడు (కాశీ. I. 14); మొద.;] విశేష్యముగను (మిక్కిలియై - భాగ. విరా. V. 84); అవ్యయముగను (మిక్కిలి యే కాంతపుఁ బని (కళా. IV. 150); వాడఁబడును. 'మిక్కిలి' దృష్టాంతముగను వాడఁబడినది (భాగ. V. i. 142).

vi. 'తొడుగు' ధాతువుపై క్త్వార్థక 'ఇ'వర్ణము చేరునపుడు దానితుది 'గు' వర్ణము వైకల్పికముగ లోపించును; లేదా, 'తొడు' అనునదియే ధాతువనుకొనవచ్చును. తొడి (భార. విరా. III. 188; IV. 34; V. 317). మొద.

vii. 'వెలువడి' అనుటకు 'వెలుడి' అని రూపాంతరము గలదు (శాంతి. VI. 232); వెలుడిన్, వెలుడున్, వెలుడక, వెలుడుచున్, మొదలగు రూపములు లేవు.

viii. కొన్ని ధాతువుల క్త్వార్థకరూపములకు సందర్భమును బట్టి యర్థవిశేషములు గలుగుచుండును:—

అను: పెండ్లికని పిల్వఁబంచినన్ (భార. భార. ఉ. I. 42); తనకనిపెట్టిన పీఠము (భార. ఉ. III. 250); ఏమనికర్ణునిఁ గావఁబనిచె (భార. ద్రో. IV. 207); తన కని యేమియు ననుపక (భార. ద్రో. II. 205); తొడుపడుటకని (భార. నిర్వ. VI. 124); కావుకావురని (హరి. పూ. V.); మీపుణ్యం బేమని కొనియాడవచ్చు (భాగ. III. 843); హాహాయని చలివేళ (భాగ. IV. 648).

అయి: గంధమాదనంబునకయి చనుచున్నన్ (భార. ఆర. V. 41 చేయుటకునై (భార. ఆర. VI. 82); ఉదరపోషణకై (భార. విరా. II. 2 వెల్లె = అధికముగా (భార. భీ. I. 28); నాకై కసింగొని (నిర్వ. III. ఐ=కలిగి (భార. నిర్వ. V. 4); చనువాఁడై =పోవుట కుద్యుక్తుఁడై (కాశీ. 51); పొచ్చెపు బాలుఁడవై =బాలుఁడవుగానుండి (హరి. ఉ. I. 122); మన =మనయంతట మనమే (మను. III. 34); ఏ మయి=స్వయముగా (ప్రభా III. 71); నేనై చేయఁగ వలసిన (ఉ. రా. పు. 33).

ix. *. కుఱుచు+ ఇ=కుఱిచి; కూర్చు+ఇ = కూర్చి; పట్టు+ఇ = ప చేయు+ఇ=చేసి అనునవి విభక్తి ప్రతిరూప కావ్యయములుగఁ గూడ వాడబడును: మానెండుసేసి, రెండుసేసి, మొదలగు వానిలో 'చేసి' అను క్త్వార్థక రూపము 'ఏసి' యను ప్రత్యయముగ మాఱినది.

x. క్త్వార్థకేకారము చేరునపుడు ధాతువు తుది యుత్వము పూర్వాంధ్రమున నిత్వముగ మాఱుకుండెడిది: సీ. కుంభపీఠంబు ప-గుల్చి; మొద.

xi. యుకారాంత ధాతువులపై నాత్మార్థమున 'కొను' అనున దుపధాతువుగఁ జేరునప్పు డా తొలిధాతువు క్త్వార్థకరూపములే పూర్వ కావ్యములందు కాన్పించుచున్నవి. ఇతరధాతువుల కట్టియెడఁ గ్త్వార్థక రూపము వైకల్పికము: చేసికొను, పోసికొను, మోసికొను; కాని, పట్టు (-ట్టి) కొను, మొద. వ్యవహారమునను శాసనము లందును 'చేనుకొను, పోనుకొను, మోనుకొను' మొదలగు రూపములును నున్నవి: చేనుకొని (S. I. I. IV. 709).

xii. 'కొను' అనున దుపధాతువై యున్నపుడు దాని క్త్వార్థకరూపమునకు 'క', 'కొ' అనునవి యాదేశముగ నర్వాచీనగ్రంథములందు కాన్పించుచున్నది. ఎత్తుక పోవఁగా (భాస్క. ఆర. I. 30); ఎత్తుక పోవన్ (భాగ. X. II. 560); ఎత్తుక (భాస్క. అర. II. 102); తఱుముక (భాగ. V. I. 129); నాటుక (భాగ. V. II. 145); పంచుక పోవువారు (భాగ. VI. 355); పట్టుక (భాగ. VI 324); పెట్టుక (భార. భీ. I. 181; భాగ. II. 231; XI. 20); మాంసంబు మద్యంబుతో పండుకొ తిన్న మాలఁడయినన్ (ఒం. రఘు. శత. 56).

III. అన్నం శాసమాపక క్రియలు.

'-అన్' అను ప్రత్యయము ధాతువులపైఁ జేరి యీ క్రింది యర్థముల నిచ్చుచుండును:—

(1) విధమున: కుతూహాల మడరన్ (భార. విరా. I. 311); చెంగన్ = దూరముగఁ బోవునట్లు (భాగ. VI. 167); పొందుగన్ = కప్పునట్లు (భాస్క. యు. 2064); రథంబు సమరప్రదేశంబునకుఁ దొలంగఁబఱచె = తొలఁగునట్లు

(భార. ఆర. VI. 8); నీ దృష్టికినెక్కన్ = ఎక్కినట్లు (భార. విరా. I. 279); చూపఱయెంతయు వెక్కసపడన్ = వెక్కసపడునట్లు (భార. విరా. I. 82); మొద.

(2) ధాతువు సూచించుకార్యము జరుగుచుండఁగా : మెఱుమన్ (భార. దో్. I. 294); కోల్తలసేయన్ (భార. దో్. I. 42); మేనులు దూలాడన్ (భార. విరా. V. 184); మొగంబులఁ గోపంబుముడివడన్ (భాస్క.ను. 212, 432); కిన్నరాంగనయూడిగెములుసేయన్ (ప్రభా. IV. 89); మొద.

ఇట్టి యర్థమున శత్రర్థకరూపములపై 'ఉండన్' అనునది చేరుటయుఁ గలదు: కోర్కులు సిఱ్ఱుముఱ్ఱాడుచుండన్ (భార. విరా. II. 85); కరుణయు ఖేదంబును బిరిగొనుచుండన్ (భార. విరా. I. 150); మన మురియాడుచుండన్ (భార. విరా. II. 102); సల్లాపంబులు సెల్లుచుండన్ (భార. ఉ. IV. 102); పెంపుమీఱంగ ధాత్రిఁ బాలింపుచుండన్ (మను. I. 34); మొద.

(3) భావార్థమున: ఈ యూదేశం బన నేల (మను. I. 71); సిద్ధులొండె విద్యాధరులొండెఁ గావలయు (హరి. పూ. IX. 22); కర్మమామాకు గజ మెక్కి కంతదూరన్ = దూరుట (సిం. నార. శత. 66); వాఁడుగాన్పనుగడిం ది = కాంచుట (భార. విరా. III. 99); ఇయ్యెడ కేఁగుదేవలయు జేపనిఁ బూని (భార. విరా. II. 40); ఏలచెల్ల నేగ్చు (భార. ఉ. II. 25); తఱిచగు కందంబుఁ జూడఁదగునా హరికిన్ (భాగ. VIII. 257); తగు నీకేమనిపల్కనన్ (నిర్వ. VII. 91); దీని సైరింపఁదగు (హరి. పూ. VII. 201); నా ప్రతికూల దుర్లలితవాక్యంబుల్ సహింపందగున్ (భార. ఆర. VII. 202); ఇడుమ గుడువ వలసె (భార. విరా. II. 225); అతనికిఁ బడవలసె (భార. భీ. I. 59); చావ లసె (మూ. I. 109); ఏండ్లగనన బుద్ధిదిగనన (సింహా. నార. శత. 14)—ఇందు ఎగననన్, దిగననన్, అనురూపములు భావార్థక విశేష్యత్వమును బొందుచున్నవి.

(4) 'తుము' న్నర్థమున: తిరుగుచుండఁగఁ గారణమేమి (సర్వ. మా. II. 50); నినుఁబొగడ నెంతవారము (భాగ. VIII. 229); దాని వెనుసనన్ (భార. అశ్వ. II. 14); తప్పిపోవరామి (భార. శాం. III. 204); చాతను (S. I. I. VI. 1093); ఎవ్వరిక్కైనఁ జేరఁజొర నెన్నఁడురాని (హరి. పూ. VII. 89); మొద.

(5) క్త్వార్థమున: ఓటారన్ = ఓటారి (భార. భీ. II. 407); క్రందారన్ = క్రందారి (భార .సౌ. I. 201); మీఁపదంబులానన్ (భాగ. VII. 176); కలగొనన్ = కలగొని (భార. సౌ. II. 6); అప్పలుకు ద్రోపువడన్ = త్రోసిపుచ్చి (భార. అను. II. 270); మొద.

(6) వ్యతిరేక క్త్వార్థక రూపమువై నూతపదముగ: చాకుండన్ చావక (భార. విరా. III. 118); తొఱఁగుపోకుండన్ = పోక (భార. వి I. 279); నిరూపింపంగ రాకుండ=రాక (భార. విరా. III. 173). పోవకుం పోక (భార. శాం. II. 335; సౌ. II. 125); కొందలమునఁ బొందకుండ పొందక (భార. ద్రో. II. 247); మొద.

(7) ఆమ్రేడితమై నైరంతర్యార్థమున: చూడంజూడన్ (హర వి. V 25); చెప్పఁజెప్పన్ (కుమా. భా. I. 554); చనఁజనన్ (భార. ఆర. VII. 21); మొద.

(8) శత్రర్థమున: తొడింబడన్ = తొట్రుపడుచు (భాస్క. అయో. 89)

(9) పంచమ్యర్థమున: చాకుండమున్న (భార.విరా. III. 118); మొద.

(10) భూతార్థక 'ఇనన్' ప్రత్యయమునకు మాఱుగ: ఎట్టనన్ = ఎట్లనినన్ (హరి. పూ. VIII. పు. 193); మానునే గొల్ల పాల్ ద్రావ మందబుద్ధి (సిం. నార. శత. 34).

(11) కొన్ని యన్నంతక్రియలు కేవలావ్యయములుగ నుపయోగింపఁబడును; వానితుది నకారమునకు లోపమును దత్పూర్వ 'అ' కారమునకు దీర్ఘమును గలిగి కేవలావ్యయము లేర్పడినవి: ఎగదిగన్ (రామాభ్యు. VII. 69); ఎగాదిగ; ఒక్కొ నిమేషంబున ... కూడన్ (భార. ఉ. IV. 424); కూడా (S. I. I. V. 874); పెలుచన (భార. ఆర. V. 425; VI. 303); చాలపెట్టి దంబు (భార. భీ. I. 61); చాలా నినునమ్మినాను (కృ. శత. 94); చాలా (S. I. I. IV. 711); అందాఁకన్ (భార. ఆర. VI. 82; శల్య. II. 100; భాగ. VII. 54; X. i. 36; వరాహ. II. 169); ఇందాఁక (భార. శల్య. II. 66; హరి. పూ. IX. పు. 209; భాగ. X. ii. 33; కళా. III. 272; V. 40. 77); ఎందాఁక (భాగ. VII. 54; XII. 36); జన్మించు నందాఁక (కళా. V. 218); తుట్టందుదదాఁక (భాస్క. యు. 265); నదిదాఁకన్ (శకుం. పరి. II. పు. 24); రెండువేలయోజనంబులదాఁక (భాగ. V. ii. 19; షష్ఠీబహువచన రూపమువై 'దాఁక' అని సరళాదియగు నవ్యయము); సంవత్సరముదాఁక (కళా. II. 34); రజతాచలముదాఁక (పాండు. I. 172);— కృష్ణదనుకా నొనరించి (రామరా. పు. 302); కొండదాంకాను (S. I. I. IV. 276); తూరవగచి (భార. విరా. I. 182; ఉ. II. 80; శాం. I. 42; II. 445. *తూరు); మొద.

(12) తుమున్నర్థకరూపముల తొలియక్షరము నూఁది పలుకుటచేత నత్యంతార్థము గలుగును. చిక్కన్ మెడఁదొక్కిక్కి (భార. ఆర. VI. 247); కాఁగిటననుఁజిక్కఁగదియించి (భార. ఆర. VII. 262); చిక్కఁబెనఁగి (భార. విరా. II. 283); మెడచిక్కందొక్కిక్కి (భార. కర్ణ. III. 210); మొద.

(13) చక్కనగము (భార. ఉ. I. 251; III. 361); జిట్టాదిరిగి(భాస్క. యు. 1194); మొదలగువానిలోఁ దుది 'అనన్' అను సహాయకక్రియ తుది నకారముఁలోపించినది.

(14) బెగ్గిలన్ (భార. విరా. V. 57); కన్నారన్ (భార. విరా. V. 89); బలియన్ (హరి. పూ. VI. 22); మొదలంటన్ (పాండు. V. 238); కలగొనన్ (భార. మౌ. I. 21); మునుముట్టన్ (భాస్క. అయో. 91); మొదలుముట్టన్ (భాగ. VI. 53); మొదలగు నన్నంతరూపములును కేవలావ్యయములుగఁ బ్రయోగింపఁబడినవి.

(15) ధాతువుపై 'అన్' ప్రత్యయము చేరునపుడు సాధారణముగ నెట్టి వికారములును గలుగవు. కాని—

i. కొన్ని చువర్ణాంతధాతువుల చకారమునకు పకారమాదేశమగును: ఒనర్పన్ (భార. ఉ. II. 112); కాల్పన్ (భార. ద్రో. II. 164); ఒప్పరికింపన్ (భార. భీ. II. 280); తుఱఁగలింపన్ (భార. భీ. II. 43); మొద.

ఆర్వాచీనకావ్యములం దీ యాదేశము రాకుండఁగను ప్రయోగములు గలవు: తుదిం, జనుఁ జండాల కులంబులోన నుదయించంగోరి (ఒం. రఘు. శత. 42).

ii. కొన్ని చువర్ణాంతధాతువుల చకారమునకు వకారమాదేశమగును: తిగువన్ (భాస్క. అయో. 315); దీనికి 'తివ్వన్' అనియు రూపాంతరము గలదు. (భాస్క. అయో. 316, 318; వరాహ. IV. 3); 'తివన్' అనియుఁ గలదు (భాగ. X. i. 403), నడువన్ (భార. భీ. I. 112); నిల్వన్ (భార. ద్రో. II. 295; స్వర్గా. I. 65); మొలవన్ (విక్ర. I. 191); వెలువన్ (భార. విరా. I. 101); త్రోవన్ (వరాహ. II. 4); కావనుబోవను (శకుం. పరి. II. పు. 31); మోవఁదరంబుగాని (పాండు. III. 51); తలకడవన్ (భాగ. I. 370); విడ్వన్ (భార. మహా. I. 56); మిడువన్ (హరి. పూ. V. 221); తఱువన్ (హరి. పూ. V. 205); గెలువన్ (భార. ద్రో. V. 124); మోవన్ (వరాహ. V. 73), మొద.

iii. 'చ్చు' అంతమందుగల ధాతువులపై 'అన్' ప్రత్యయము చేరునపుడు రూపములు వివిధములుగఁ గలుగుచుండును: చచ్చు—చావన్; చాన్; చావేఁడి (భార. ఉ. I. 321); తెచ్చు-తేరన్, తేన్; 'తెచ్చు' సహాయకక్రియయగునపుడు దానికి గలుగు రూపాంతరమగు 'తెంచు' నకును తేరన్, తేన్, అనునవియే తుమున్నంత రూపములు: కండక్రొవ్వు తేరన్ (భార. విరా. I. 101); తేరలేక (భాస్క. బాల. 460); తేరన్ = తేఁగా (పాండు. I. 14); తేరఁజేసి (పాండు. I. 190); అరుగు దేరఁగాఁ (భార. విరా. I. 59); ఏతే

రన్ (భార. భీ. I. 112); కవియుదేరన్ (భార. భీ. III. 418); ఒత్తుదేర (కుమా. భా. II. 342); చెప్పిపుత్తేరన్ (శకుం. పరి. II. పు. 41); చొరన్ (భాస్క. అయో. 227); 'తెకతేర' అనునది యవ్యయము (వేం. పంపు. 102); ఈ ధనమునాకు తేరగా రాలేదు = ఊరక (వ్యవహారము); చదేన్ (నిర్వ. IV. 3); నడతేనఱుముఁడను (భాస్క. కిష్కి. 701); పాతేఁగని (భాస్క. బాల. 257); -నొచ్చు; నొవ్వన్; నొవ్వనేయన్ (భార. భీ III. 40); నోనాటన్ (భార. ఉ. IV. 317); నోనాడు (భార. విరా. III 162); నోన్ (నిర్వ. IX. 12; కర్ణ. II. 245); ప్రుచ్చు - ప్రువ్వన్; ప్రువ్వఁగఁదిట్టు (భార. ఉ. II. 10); వచ్చు—రాన్; తోరాన్ (భార. అను. III. 70; V. 450); తనుఁజుట్టిరాన్ (భార. భీ. I. 112; శాం. II. 389; ఉ. హరి. II. 84; పాండు. I. 37; V. 67; ఇది వ్యవహారమున 'చుటూరా' అనియైనది); కొలిచిరాన్ (భార. నిర్వ. III. 88); వెంటరాన్ (వరాహ. II. 48); కొల్చి రాన్ (కళా. II. 8); ఇచ్లే, ఇచ్చు - ఇవ్వన్, ఈన్; గిచ్చు, గివ్వన్; క్రుచ్చు-క్రువ్వన్, క్రుచ్చన్: క్రొచ్చు - క్రొవ్వన్; చొచ్చు - చొరన్; త్రచ్చు- త్రవ్వన్; నచ్చు-నచ్చన్; మెచ్చు-మెచ్చన్; విచ్చు-విచ్చన్, విచ్చన్; మొద.

iv. కొన్ని గు- వర్ణాంతధాతువులు తొలుత వు వర్ణాంతములైయుండెను. వానిపై 'అన్' చేరునపుడు - 'వన్' తోడిరూపములు గలుగును; ఇట్టి రూపములు కొన్నిమాత్రము మిగిలినవి.

అగు- కాన్; కాన్ అనునది— (అ) విశేష్యముల ప్రథమారూపములమీఁదను: ఉత్తరలోనుగాఁగల పయోజముఖుల్ (భార. విరా. II.265); ఒకళ్లొకళ్ల కంఠంబులు లక్ష్యంబులుగాన్ (భార. ద్రో. III.268); ధర్మ్ముఁవుగా (S. I. I. IV. 751); మొద.— (ఆ) షష్ఠీ రూపముల మీఁదను: నీకుఁగా నని సేయుట (భార. భీ. I. 157); తెల్లటిగాన్ (భాస్క. యు. 383); త్రావుటకుం గాన్ (భార. అను. I. 227); దైన్యమునకుం గా నొచ్చియు (భార. ఉ. IV. 261); నాకుఁగాన్ (నిర్వ. VII. 68); నుపర్వులకుఁ గాన్ (ఉ. రా. I. పు. 23); మొద. (ఇ) ధాతువుల తుమున్నంత రూపములమీఁదను: చొత్తేరఁగాన్ (భాస్క. అర. I. 3); వీతేరఁగాన్ (భాస్క. అర. I. 65); వెట్టిఁజేయఁగాన్ (భార. విరా. II. 309); మొద. చేస్తున్నుండఁగాను (S. I. I. IV. 802); మొద.—చేరును.

'కాన్' అనునది 'కన్' అనియు నగును. ఇదియు 'కాన్' వలెనే యుపయోగింపఁబడును: (అ) లోనుగన్ (భార. విరా. II. 28); ఒడికముగన్ (భార. ఆర. V. 306); పన్నుగన్ (భార. అను. IV. 35); మొద. (ఆ) కాఁగ

(భార. శాం. II. 89; దునఁగన్ (భార. ఆర. V. 57); పొడ్మఁగన్ (భార. ఆర. IV. 410); మొద. కాని, 'కాఁగన్' అనునట్లు 'పోఁగన్, తేఁగన్' అను రూపములు కాన్పింపవు.

చెప్పంగానే, చేయంగానే, మొదలగు పూర్ణానుస్వారముతోడి పలుకు బడులు కొన్నియెడల వినిపించుచున్నవి; కొన్ని ప్రాంతములందు వినఁబడవు. ఇట్లే, తెల్లఁగన్ (భార. ఆర. VII. 320);చిక్కఁగన్ (భాస్క. ఆర. I. 117) లలో తెల్లన, చిక్కన, అనువానిపై 'కాన్' రూపాంతరమగు 'కన్' చేరునపుడు 'న' కారముమీఁది యచ్చు లోపించినది. ఇట్లే, కొన్ని ప్రాంతములందు వ్యవహారమున 'చల్లంగా, మెల్లంగా, నల్లంగా' మొదలయిన పలుకు బడులు వ్యవహారమున వినబడుచున్నవి.- చాలన్ = చాలా = శానా = 'సేన' అను నవ్యయముపై 'కన్' చేరి 'సేనఁగ' అయినది (సర్వ. మా. II. 30); 'కాలేదు' అనుటకు'అవలేదు' అనియు వ్యవహారమునఁగలదు. త్రెగు-త్రెవ్వన్ (శకుం. పరి. II. పు. 24); త్రాఁగు -త్రావన్, త్రాఁగన్; నగు- నవ్వన్ (నగన్?)

v. 'అను' ధాతువు తుమున్నంతరూపము 'అనన్': దిగ్గనంగ (నిర్వ. III. 30); మొద. ధ్వన్యను కరణశబ్దములపై 'అనన్' చేరునపుడు దానితుది ద్రుతము లోపింపఁగా మిగిలిన రూపము కళయగు నవ్యయమగును; క్రన్నన (భార. ఆర. V. 434); గ్రద్దన (భార. భీ. III. 43; భాగ. VII. 283); గ్రమ్మన (భార. ఆర. VI. 125; ఉ. III. 114; ద్రో. V. 118); ఘల్లన (కాశీ. VII. 160); చట్టన (భార. ఆర. V. 228); జడ్డన (భాగ. I. 260); ఝల్లన (కాశీ. III. 14); దిగ్గన (కాశీ. IV. 54; V. 158); మెత్తన (భార. అను. V, 342); మెల్లన (నిర్వ. V. 22); మొద. ఇట్టి రూపము లర్వాచీన కృతులం దుకారమధ్యములు నయ్యెను: భగ్గన, బగ (కాశీ. VII. 75); బగ్గన (కాశీ. VII. 87); గుండె బగ్గునఁ బగులన్ (నరాహా. II. 50); భోరన (ఉ. రా. పు. 75); భోరున (యతి: ఉ. రా. పు. 54);— ధ్వన్యను కరణ పదములపై 'అను' ధాతువు చేరునపుడు 'క్, మ్' లాగమములు ప్రధాన ధాతువుపైఁ జేరును: దిగ్గురనన్, భగ్గుమని, మొద.); - ఒకప్పుడు 'అనన్' లోని ద్రుతమేకాక నకారము మీఁది యకారమును లోపించును: చిక్కఁ దునియు (భాగ. III. 638); దొప్పఁదోచు (హరి. ఉ. II. 50); వెచ్చఁ గంద (భాగ. IV. 77); మిలమిల మెదలక (భార. ద్రో. I. 386);- చరాల్న (రంగారా. I. 62); ఇట్లే, ఢడాల్న, తటీల్న, మొదలగు వానియందు లవర్ణము నత్వము లోపించినది.

vi. అను -అనన్ (దశావ. పు. 130); నాన్ (ఉ. III. 105); పోవు-పోవన్; పోన్ (భార. శాం. III. 337).

vii. నిన్నేమనన్ (భాస్క. అయో. 210); అతని మహిమ నే చెప్పన్ (భాగ. V. i. 65); ఏమిసెప్ప (భాగ. VI. 281; హరి. ఉ. 192) ఇట్టి ప్రయోగములందు తుమున్నంత రూపములపై 'కలదు' మొదలగు క్రియల నధ్యాహారముచేసికొనవలయును.

viii. వలరాయా, నీతలరాయా; నీయమ్మ కడు కాల; నీతలపడా, మొదలగువానియందు తుమున్నర్థక 'అన్' ప్రత్యయము 'న'కారము లోపించి యత్వమునకు దీర్ఘముకలిగి శాపార్థమును గలిగించు చున్నది. కావ్యములందు 'నీతలరాయ' మొదలగు హ్రస్వాకారము తోడి రూపములు గానవచ్చుచున్నవిగాని, యవి పద్యగణముల కొఱకు కవులు చేసినవి. ఒకప్పటి రూపము లవ్యయములైనవి: నేఁజెల్ల != అయ్యో (హరి. పూ. V. 155), మొద.

ix. 'కాకుండా నెవ్వరు' (S. I. I. V. 192); చెప్పకుండా పోయినాఁడు మొదలగు వ్యావహారిక రూపములందు ద్రుతలోపమును పూర్వస్వర దీర్ఘమును గలిగినది. కేవల తుమున్నర్థమున నిట్టి మార్పు 'ఉండు' ధాతువు మీఁదనే కలుగునట్లు తోచుచున్నది.

x. తుమున్నర్థక రూపములపై 'పట్టి' వర్ణకము చేరి నామ విభక్త్యర్థమును బోధించును: కల్గంబట్టి, చేయంబట్టి, మొద.

IV. ఇన న్నం తానమాపకక్రియలు.

(1) ధాతువులపై 'ఇనన్' ప్రత్యయముచేరి 'అపి' అనునర్థము నిచ్చును' కొంతయినన్ = కతిచిదపి (భార. ద్రో. III. 269); ఏపాటనైనన్ = కథంచిదపి (భార. విరా. I. 79); కొంచెమయినను=కించిదపి (భీ. I. 127); ఆ స్థానములలో నొక్కరుఁడైనన్ = కశ్చిదపి (భార. విరా. II. 141); మొద.

(2) ఒకప్పుడు 'ఇనన్' అంతమందుగల యసమాపకక్రియకు 'యది: అను నర్థము గలుగును: ఏను నతఁడు నయినన్ (హరి. పూ. IV. 122); బాహిరములయినన్ (భార. విరా. I. 137), మొద.

(3) ఒకప్పుడు 'వా, అథవా,' అను నర్థములు గలుగును: ఆ విప్ర్ లేడ్వురైనను నేవురు ముప్పురునైన (విజ్ఞా. వ్యవ. III.), మొద.

(4) ఒకప్పు డానంతర్యార్థము గలుగును: తునిమితూఁటాడినన్ (హరి. ఉ. X. 109); రెండయి పాయయిచ్చినన్ (భార. విరా. III. 166), మొద.

(5) ఇడు, చెడు, పడు, విడు, అను, * ఉను, కను, కొను, చను, తిను, మను, వినుధాతువులపై 'ఇన' ప్రత్యయము చేరునపుడు - 'డిన,' - 'నిన' అనునవి వరుసగ 'డ్డ,' 'న్న'లుగ మాఱును: ప్రియపడ్డన్ (హరి. పూ. V.

228); తలపడ్డన్ (భార. ఆర. VI. 231); వినఁబడ్డన్ (నైష. I. 76); అగపడ్డన్ (భార. విరా. II. 70); తిరుగఁబడ్డన్ (భార. ఆర. V. 279).

(6) 'ఇనన్' లోని ద్రుతమునకు లోపమును దత్పూర్వాచ్చునకు దీర్ఘమును వ్యవహారమునఁ గలుగును. అపుడు దానికి 'యది, యద్యపి' అను నర్థములు మాత్రము గలుగును. వ్యవహారమునను గొన్ని యర్వాచీన కావ్యములందును నిట్టి రూపములు గలవు. శాసనములలో నిట్టి దీర్ఘము కలిగిన రూపములు ద్రుతాంతములుగను గానవచ్చుచున్నవి:

ఈ మేర యెవ్వరు అతిక్రమించినాను (S. I. I. IV. 276); ఎవ్వరు గనక అపహరించినాను (S. I. I. IV. 659); ఏమినర కమ్మినాను (S. I. I. V. 212); ఎంతనై వేద్యము ఆరగించ్చినాను (S. I. I. IV. 710); ఎవ్వరు విఘ్నము సేసినాను (S. I. I. V. 136); ఎవ్వరు గనక తప్పినాను (S. I. I. IV. 280); యీ ధర్మ్మానకు ... తప్పినా (S. I. I. IV. 280); ఇందుకుం గనక యెవ్వరు తప్పినాను (S. I. I. IV. 710); యవ్వరు తప్పినాను (S. I. I. IV. 981); యవ్వరు తప్పించ్చుకొన్నాను (S. I. I. IV. 803); ఎవ్వరడ్డపడ్డాను (S. I. I. IV. 935), మొద.

(7) 'ఇనన్' అంతమందు గల రూపములకు వ్యతిరేకార్థమున నా ధాతువుల వ్యతిరేకార్థకరూపములపై 'ఉన్నన్,' 'తక్కినన్,' 'పోయినన్' మొదలగు సహాయక క్రియల 'ఇనన్' అంతరూపములు చేరును: వశము కాకున్నన్ (భార. విరా. II. 292); మార్కొనక తక్కినన్ (భార. భీ. III. 393); ఇంతలు సేయకున్నన్ (భార. ద్రో. IV. 293); కొనిపోక తక్కినన్ (భార. శల్య. II. 169); ఎద్దుక తక్కినన్ (భార. విరా. III. 140); చూడఁబడయ కున్నన్ (భార. ద్రో. II. 249); చాకున్నన్ (భార. భీ. III. 434); చూపునకుఁ జొరవ యీ కున్నన్ (భార. ద్రో. V. 86); అదలుప కున్నన్ (భోజరా. V. 299); ఓ యనుట లేకున్నన్ (భార. అను. I. 76); ఎవ్వరు చెల్లనీకున్నను (S. I. I. V. 149).

(8) యద్యర్థమున: అడిగితే (దేవకీనం. శత. 42); ఐతే (దేవకీనం. శత. 85); కొట్టితే (S. I. I. V. 1312); మొదలగు రూపములందు 'ఇనన్' కు మాఱుగ 'ఇతే' తో వ్యవహారమునను నర్వాచీన గ్రంథము లందును గానించుచున్నవి.

V. శత్యర్థకములు.

(1) ధాతువుపై -'చున్' అను ప్రత్యయమును జేర్చుటవలన శత్రర్థకాసమాపక క్రియ లేర్పడును: ఒల్లఁబోవుచున్ (భార. విరా. II. 112); మ్రింగి కొనుచున్ (భార. విరా. II. 79); ఊనుచున్ (శాంతి. IV. 292); మొద.

(2) పోవు ధాతువు నన్నియసమాపక క్రియారూపములందును వర్ణము లోపించినను శత్రర్థక చువర్ణము చేరునపుడుమాత్రము లోపింపక పోవుచున్.

(3) లఘుపూర్వక 'ను' అంతమందుగల ధాతువులపై శత్రర్థక చువర్ణము చేరునపుడు ధాతువు తుది యుత్వము వైకల్పికముగ లోపించును; అట్లేర్పడిన 'న్చు' ను 'ంచు' గ వ్రాయుటయుఁ గలదు; 'న్చు' అని వ్రాసినను, 'ంచు' అని వ్రాసినను దాని యుచ్చారణము 'ఞ్చు' అనునదియే. జుంజుమ్మటించు (భాగ. VIII. 30); కడిఁగడి నందుకొంచు (వృపా. శత. 95); వించునుండగాన్ (భార. ఉ. III. 368); ఒరసికొంచు (భార. ఉ. II. 147); వించుఁడు (భార.ఉ. II. 63); అంచుండుదును (భార.ఉ. I. 336); వించునుండిన్ (భార. శల్య. II. 370); కొంచున్ (భార. ఆర. IV. 221); ఇట్లే కంచున్, తించున్, మంచున్—'చనుచున్' అనునది 'చంచున్' అని కాదు.

(4) ధాతువుపైఁ దచ్ఛబ్దార్థక సర్వనామముచేరియుఁ బూర్వకావ్యములందు శత్రర్థము కాన్పించుచున్నది: చూ. పదునొకండవ శతాబ్దపు ఆంధ్రభాషా లక్షణము.

(5) 'పోవుచున్' అనునది యెట్టి కాలమును బోధింపకున్నను, దానిపైఁ 'ఉండి' అను క్త్వార్థకరూపము చేరి భూతార్థమును దెలియఁజేయును: పోవుచుండి, కొట్టుచుండి, మొద.

(6) వ్యవహారమున నాంధ్యమునఁ దొలుతనుండియు శత్రర్థమున 'తు, తూ', 'తా' లు కానవచ్చుచున్నవి.

ఇవి కన్నడమునఁ బూర్వకావ్యములందును గానవచ్చుచున్నవి. తెనుఁగున సంపూర్ణక్రియలయందు వర్తమానార్థమున 'తు' వచ్చును: కొట్టుతున్నాఁడు, చెప్పుతున్నాఁడు; మొద. శత్రర్థకాసమాపక క్రియలయందు 'తూ' అని దీర్ఘముగనే యుండును; కొట్టుతూ, చెప్పుతూ; మొద. పామరజన వ్యవహారమున 'తా' వచ్చును: చేస్తావున్నాడు, కొడతా వున్నాడు, మొద. శాసనములందు 'తు' ద్రుతసహితముగను గాన్పించుచున్నది: చేస్తున్నువుండేటట్లుగాను (S. I. I. IV. 280); చేస్తున్ను (S. I. I. IV. 801); చేస్తున్నుండగాను (S. I. I. IV. 802); మొద. యుకారాంత ధాతువులపై 'తు' చేరునప్పుడు 'య' కారమునకు 'స' కార మాదేశమగును.

VI. యద్యర్థకములు.

(1) 'ఏనిన్' అనునది సంపూర్ణ క్రియారూపములపైఁ జేరి యద్యర్థమును గలిగించును: దానజపాగ్నిహోత్ర పరతంత్రుఁడనేని (మను. I.

ఇది యేమిటికంటేని (మను. III. 104); ఎట్లంటేని (భార. శాం. VI. 178); చనితేనిన్ (భార. భీ. II. 161).

భూతార్థ కోత్తమ మధ్యమ పురుషైకవచనమునఁ జేరు -తిని, -తివి, అనువాని తుది 'ని, వి' అనువానికి లోపము కలుగఁగా, రెండును 'తి' అను నేకరూపమును బొందినవి. వానిపై 'ఏనిన్' చేరి '-తేనిన్'; '-తేఁ,' -'తే' అను రూపమును దాల్చినవి. ఇట్లుత్తమ మధ్యమ పురుషముల మాత్రము చేరవలసిన -'తే' అను వర్ణకము తక్కిన పురుషములందును క్త్వార్థకరూపములపైఁ జేరుచు వచ్చెను. వ్యవహారమున నన్నిపురుషములందును వచనములందును నిట్టి రూపములే నిలిచినవి: నేను (మేము, నీవు, మీరు, వాఁడు, ఆమె, అది, వారు, అవి), వస్తే, మొద.

(2) 'ఇనఁ' అం తాసమాపకక్రియలకును నొకప్పుడు యద్యర్థము కలుగును: వాఁడు వచ్చిన నే నిచ్చెదను, నీవు చెప్పిన వాఁడు వినును, మొద.

VII. ఆనంతర్యార్థకములు.

(1) అన్నం తాసమాపకక్రియల కొకప్పుడానంతర్యార్థము కలుగును: సూర్యుఁడస్తమింపఁ జుక్కలు కానఁబడును, మొద.

(2) ఇనన్నంతాసమాపకక్రియలకును నిట్లే యానంతర్యార్థము కలుగును: యదునందనుఁడర్మిలిమొక్కి, మొక్కినఁ ...లతాంగి, లతాంతాయుధు కన్నతండ్రి శిరముఁ వామపాదంబునం దొలఁగందోచె (పారిజా. II).

(3) క్త్వార్థకరూపములకును నొకప్పుడానంతర్యార్థము కలుగును: ఈ పనిచేసి యింటికిఁ బొమ్ము.

(4) ధాతువుపై -'డుఁ' అను ప్రత్యయమును జేర్చుటవలనను నానంతర్యార్థము కలుగును: అనుఁడుఁ, పోవుడుఁ, చెప్పుడుఁ, మొద.

సంపూర్ణ క్రియలు.

I. వర్తమానకాలము.

వర్తమానార్థక ధాతుజవిశేషణములపై నాయా సర్వనామ రూపములను, వాని పరిణామరూపములను జేర్చుటవలన వర్తమానార్థక క్రియ లేర్పడును:

ఉత్తమ పురుషము.

ఏకవచనము: -చున్నవాఁడను, -చున్నాఁడను, -చున్నాను (వ్యవహారము:—తున్నా(ను).

బహువచనము: -చున్నవారము, -చున్నారము, -చున్నాము (వ్యవహారము:— తున్నాము).

వచ్చుచున్నవాఁడను (నన్నయ); చెప్పుచున్నాఁడ (భార. శాం. IV. 442); (వ్యవహారము: చెప్పుతున్నా(ను), చేస్తున్నా(ను), పోతున్నా(ను), తెస్తున్నా(ను), తలస్తున్నా(ను), మొద.)

ఎదుళ్లు సూచుచున్నవారము (భార. ఉ. III. 228); చూచుచున్నారము, చూచుచున్నాము (వ్యవహారము: చెప్పుతున్నాము, చేస్తున్నాము, పోతున్నాము, తెస్తున్నాము, తలస్తున్నాము, మొద.)

మధ్యమ పురుషము.

ఏకవచనము: -చున్నవాఁడవు, -చున్నాఁడవు, చున్నావు (వ్యవహారము: తున్నావు).

బహువచనము: -చున్నవారరు, -చున్నవారలరు; -చున్నారరు, -చున్నారలరు; -చున్నారు? (వ్యవహారము: -తున్నారు).

చిటిలి పడుచున్నవాఁడవు (భాస్క. యు. 129); చెప్పుచున్నాఁడవు, చెప్పుచున్నావు. (వ్యవహారము: చెప్పుతున్నావు, చేస్తున్నావు, పోతున్నావు, తెస్తున్నావు, తలస్తున్నావు, మొద).

పోవుచున్నవారరు, పోవుచున్నవారలరు, పోవుచున్నారరు, పోవుచున్నారలరు, పోవుచున్నారు? (వ్యవహారము: చెప్పుతున్నారు, చేస్తున్నారు, పోతున్నారు, తెస్తున్నారు, తలస్తున్నారు, మొద).

ప్రథమ పురుషము.

మహద్వాచకము: ఏకవచనము: -చున్నవాఁడు, -చున్నాఁడు (వ్యవహారము: -తున్నాడు.)— తిమురుచున్నవాఁడు (భాస్క. యు. 349); విజయం చేయుచున్నవాఁడు (భార. విరా. I. 11); ఉత్సహించుచున్నాఁడు (భార. ఉ. III. 389); ఏయుచున్నాఁడు (భాస్క. బాల. 641); ఏతెంచుచున్నాఁడు (భార. ఆర. V. 383); భోగించుచున్నాఁడు (భాస్క. కి. 138), మొద.

మహన్మహతీవాచకము: బహువచనము: -చున్నవారు, -చున్నారు (వ్యవహారము: తున్నారు); ఒనర్చుచున్నవారు (నన్నయ); ఒనర్చుచున్నారు (భార. కర్ణ. I. 273); వచ్చుచున్నారు (భార. అశ్వ. IV. 147); విలపించుచున్నారు (భాస్క. కి. 338); గ్రుద్దుచున్నారు (భాస్క. యు. 204), మొద. (వ్యవహారము: చెప్పుతున్నారు, చేస్తున్నారు, పోతున్నారు, తెస్తున్నారు, తలస్తున్నారు, మొద).

అమహద్వాచకము: ఏకవచనము: -చున్నయది, -చున్నది (వ్యవహారము; -తున్నది, -తున్నాది); పోవుచున్నయది (నన్నయ); అలరుచున్నది

(భార. ఆర. VII. 242); ఏర్పడుచున్నది (భార. విరా. I. 303); పొందుచున్నది (భార. విరా. I. 295); చేర్చుచున్నది (భార. స్త్రీ. II. 74); మొద. (వ్యవహారము: చెప్పుతున్న (-న్నా)ది), చేస్తున్న (-న్నా)ది, పోతున్న (-న్నా)ది, తెస్తున్న (-న్నా)ది, తలస్తున్న (-న్నా)ది, మొద.

మహతీతరానుహాద్యాచకము : బహువచనము : -చున్నయవి, -చున్నవి (వ్యవహారము: -తున్నవి, -తున్నావి (పామరజన వ్యవహారము), -తున్నాయి (అగ్రవర్ణములవారి వ్యవహారము); వ్రేలుచున్నయవి (నన్నయ); వ్రేలుచున్నవి (భార. శాం. IV. 40); శోభిల్లుచున్నవి (భార. ఆర. V. 345); మొద. -(వ్యవహారము: చెప్పుతున్న(-న్నా) వి (-యి), చేస్తున్న(న్నా)వి. (యి), పోతున్న(-న్నా)వి (-యి), తెస్తున్న (-న్నా)వి (-యి), తలస్తున్న (-న్నా)వి (-యి), మొద.

పై రూపములలో 'చున్' అనునదియే వర్తమానార్థ బోధకమని పోవుచున్నారు (భార. విరా. III. 137); చేయుచు నున్నాఁడు (హరి. పూ. I. 19) మొదలగు ప్రయోగములవలనఁ దెలిసికొనవచ్చును. 'ఉన్నాఁడు' అనునది నిర్మాణమువలన భూతార్థక మయినను నది యొకరీతి తద్ధర్మార్థక క్రియగ భాషయుందు నిలిచినది.

* 'కలు' ధాతువుపై సంబంధార్థమున విశేష్యముల మీఁదఁ జేరు 'అ' వర్ణము చేరి యేర్పడిన 'కల' అనునదియు 'ఉన్న' వలెనే యొకరీతి తద్ధర్మార్థమును దెలియఁజేయును. ఒకప్పుడు దానికి 'ఉన్న' యను నర్థమే యుండును.

ఉత్తమ: ఏక. కలను (భార. శాం. VI. 241); నేరుపు గలను = కల దానను (హరి. పూ. V. 247), మొద.

బహు. ఉన్నతిఁ బొందఁ గలవారమై యునికి గృష్ణా నేఁడు గా వచ్చెనే (భార. ఉ. III. 80); కలము = కలవారము (భార. శాం. VI. 615).

మధ్యమ: ఏక. కరుణగలవు = కలవాఁడవు (భార. శాం. III. 300); నామీఁదం గృపగలవు (హరి. పూ. VII. 39).

బహు. కలరు = కలవారలరు.

ప్రథమ: ఏక. మహత్తు: కలఁడు = కలవాఁడు (భార. అను. IV. 250); కలఁడు= ఉండెడివాఁడు (భార. శాం. II. 68); కురుపతి ప్రాణంబులం గలఁడే= ప్రాణములతో నున్నాఁడా (భార. శల్య. II. 16); లావును దాల్మియుఁ గలఁడు (భార. ఉ. IV. 260); బలము వీఁకయుఁ గలఁడు (భార. ఉ. IV. 262); అతఁడు రోషము గలఁడు (భార. ఉ. IV. 231); అతఁడు ముదము గలఁడు (భార. ఉ. IV. 224); వెన్నుఁడు తోడు గలఁడు (భార. ఉ. IV. 178); కర్ణుఁడిందు గలఁడు (భార. ఉ. II. 212); అహింసకుఁ గూర్మి గడుం గలం డతండు

(భార. ఉ. II. 7); మగఁటిమి గలఁడు (భార. ఉ. I. 315); దశాననుఁడు చెప్పిన యంతకుం గలఁడు (భాస్క. యు. 2263); పని నీఁగఁ గ (భాస్క. యు. 1062).

కార్యమునకు ఖడ్గమునకుఁ గలవాఁడై (భార. ఉ. I. 281); శాంతఁ వుండు సర్వకురుసతతికిం గలవాఁడు గాఁడె (భార. ఉ. II. 164);—చేయ గలాఁడు (ఆశ్వ. I. 120), మొద.

బహు. మహన్మహతులు: తెంపు నలవుఁ గలరు (భార. ఉ. IV. 264); సంతోష మూరఁ గలరు (భార.అను. V. 425); కలరు=ఉన్నారు (భార. శాం. I. 159; అను. V. 287); మీ రెఱుక గలరు (భార. శాం. V. 328); ఇంత వెఱ్ఱివారును గలరు (భార. ఉ. IV. 377); పాడియు సత్యముం గలరు (భార. భీ. II. 260); వారు గో ల్తల గలరు (భార. ఉ. IV. 257); ప్రకట బలురు గలరు (భార. ఉ. IV. 227).

ఏక. అమహత్తు: కలయది; కలదు (భార. ఆర. V. 38; విరా. I. 81, 88; IV. 231) మొద.

బహు. మహతీతరామహత్తు: కలయవి (భార. ఆర. IV. 312); కలవు (భార. ద్రో. III. 228; భార. శల్య. II. 342), మొద.

*'కలదు'కు 'కల్దు' (భాగ. X. i. 1338; ఒం. రఘు. శత. 39) అనియు, 'కద్దు' అనియు రూపాంతరములు గలవు (చూ. ఉత్త రాంధ్రము).

కలను, కలము, కలవు, కలఁడు, కలరు, అనువాని లకారముమీఁది యత్తునకు దీర్ఘమును గలుగును: పొందఁగలానఁ (భాస్క. అయో. 230); కలారు (భార. అను. III. 70; భీ. II. 11), మొద.

ధాతువుల తుమున్నర్థ కాన్నంత క్రియలపై 'కల'అనునది చేరి భవిష్య దర్థమును దెలుపును:

అనంగలవాఁడ (భార. విరా. I. 73); ఎవ్వరికాలానాన్ను తప్పంగల వారము కాము (S. I. I. IV. 710); పోవంగలవారము (భార. ఆర. VI. 30); ఉన్నతిఁ బొందంగలవారమై యునికి (భార. ఉ. III. 80); అపహరింపం గలవాఁడు (భార. ఆర. VI. 46); అనం గలవాఁడు (భార. విరా. I. 73); నటింపం గలవాండు (S. I. I. V.1083);చాతంగ్గలాండు (S. I. I. VI. 1186); నడపంగలవారు (S. I. I. IV. 282); చేయఁగలరు (భార. ఆర. IV. 288, 293); విడువఁగలరు, కాఁగలరు (భార. ఆర. IV. 289); వారియింపంగలవారు (భార. ఆర. IV. 299); వర్తింపంగలయవి (భార. ఆర. IV. 312).

వర్తమానార్థమునఁ బ్రథమపురుష మహాద్వాచకైకవచన క్రియలందును, మహాతీత రామహాద్వాచక బహువచనక్రియలందును ధాతువుపై 'ఎడుఁ' అను ప్రత్యయము కానవచ్చుచున్నది:

ఒక్క దనుజాధముండు మొఱయో! కడంగి నన్నుఁ జెఱిగొనిపోయెడు (భార. ఆర. V. 177); భండనంబు సేయువాఁడుగాఁ దలంచి చనియెడుఁ (భార. భీ. I. 155); పెనఁగెడుఁ = పెనఁగుచున్నాఁడు (హరి. పూ. V. 246); చెప్పక చూప కీతని విశేషముఁ దెల్పెడుఁ (భార. విరా. I. 92); కొడుకిటువ్రాకకుఁ మనము గుందెడుఁ (భార. విరా. II. 213); చెవులు సీములు గట్టెడుఁ (భార. ఉ. II. 10), మొద.

'దు' వర్ణకము చేరునపుడు ధాతువు తుది ద్విత్వాక్షరములలో నొకటి లోపించుటయుఁ గలదు. ఈ లోపము సార్వత్రికము కాదు: ఎనుదుఁ సజ్జనుల్ (హరి. ఉ. VII. 108); చెపుదురు (అను. II. 227);—'ఎమి తిని చెపితివి కపితము' అను చాటుధారలో 'చెపితివి' అను నిట్టి రూపముల కాక్షేపము గర్భితమై యున్నది. వ్యవహారమున నిట్టి ద్విత్వలోపము గలిగిన కొన్ని రూపములు గలవు.

II. భూతకాలము.

ఉత్తమ పురుషము.

i. ధాతువుల క్వార్థక రూపములపై ఏకవచనమున 'తిని', బహువచనమున 'తిమి' చేర్చుటవలన:

ఏకవచనము: కొన్ని నడిగితి (భాగ. II. 261); కుశలం బడిగితిని (భాస్క. సుం. 330); నీవలనఁ బ్రీతుఁడనైతి (భార. ఆర. VI. 125); కోడలైతి (భార. ఉ. III. 108); ఏ నెవ్వతనైతి నేమి (భార. భీ. III. 324; భార. అను. III. 222); ఏను బేలైతి (భార. కర్ణ. III. 61); ఇల్లాలైతిఁగా (హరవి. III. 125);తగిలి ప్రియముసేయఁ దగితిఁగాని (భార.ఆర. V. 309); తపస్సిద్ధుఁడైతి (భాస్క. బాల. 330); శరముక్తుఁడనైతి (భాస్క. సుం. 438); నిందకునైతిన్ (భాస్క. యు. 967); నిన్నుఁ దడవ నిచటి కరుగుదెంచితి (భార. ఆర.VII. 29); ఒకటి యాడఁగ వచ్చి మఱొక్కటాడితిన్ (మిత్రవిం. IV. పు. 55); కన్నుల మాటైయుండితి, ఓహటించితిఁ (భార. విరా. V. 337); యమకింకరాళికిం గట్టితి బొమ్మ (దాశ. శత.102); నీకు నేఁ గలసితిఁ (భాస్క. అర. I. 138); జననిఁగూర్చితి శోకములోఁతువాటముఁ (హరి. ఉ. VII. 104); చనితిని (భాగ. VII. 473); చిక్కితిఁగదా (భార. ఆర. VI. 61); చిక్కితిఁ (భాస్క..అయో. 14); కాలు దొడరితిఁ (భార. అను. II. 210); ఒక మూర్ఖునిచేఁ బడితిఁ (భార. విరా. II. 226); అక్కడఁ బుచ్చితిఁ (భార. దో.

IV. 129); మాఁడించితిని (హరి. పూ. II. 180); ఇట్టి కష్టమునకు వచ్చి (భార. ఆర. VI. 20); అప్పరిపాటి నిన్ను మున్ను వినిపించితి (భార. అ IV. 186); నీవలన సంతసిల్లితి (హరి. ఉ. X. 274).

బహువచనము; ఇంతటి పనులకుఁ జాలితిమి (భార.భీ. III. 437); నిక్కమున కేమును డస్సితిమి (భార. విరా. I. 154), సంతసంబునఁ బొంది తిమి (భాస్క. కి. 750); నీకై పొరలితిమి (భార. ఉ. IV. 26); ఎల్ల దానను జెడితిమి (హరి. పూ. V. 221); ఒల్లఁబోయితిమి (హరి. పూ. V. 221); తఱిమి నడిచితిమి (భార. విరా. I. 151); కొనియాడితిమి (భార. విరా. I. 179); మొగదప్పితిమి (భార. సౌ. II. 27); విసితిమి (నిర్వ. VII. 95; -ఇది కకూ-ర్తిరూపమై యుండును), మొద.

ను వర్ణాంతధాతువులపై 'తిని', 'తిమి' చేరునపుడు వాని క్త్వార్థకరూపము 'ని' లోని యిత్తునకు లోపమును, తకారమునకు టకారాదేశమును గలుగును; ఒంటి బొమ్మంటిక (భాస్క. అర. II. 65); ఋణము నీఁగఁగఁ గంటి వడ్డితో (భార. కర్ణ. III. 195); మిముఁ జూడఁ బడయఁగంటి (భాస్క. అర. I. 106); బొఁగా దనకియ్యకొంటి (భార. ద్రో. I. 73); దొరంకొంటిక (భాగ. 1. 7); పని వింటిక (పరాహా. XI. 466); నీ వెక్కడ యేఁ తెంచుట వింటి (భార. కర్ణ. III. 46); ఇట్లు, ఉను - ఉంటిని; తిను-తింటిని; మను- మంటిని, అంటిమి, కంటిమి, మొద.—చను ధాతువునకై నీకార్యము గలుగదు: చనితిని, చనితిమి.

చు, చ్చు, లంతమందు గల ధాతువులపై 'తిని', 'తిమి', చేరునపుడు వ్యవహారమునందును గొన్ని యర్వాచీన కావ్యములందును ప్రాచీనకావ్యము లందును చు, చ్చు లకు సకారాదేశము కలుగుచున్నది. యుకారాంత ధాతు వుల క్త్వార్థక రూపమందలి 'సి' లోని యిత్తునకు లోపము కలుగును; ఇ స్తిమి (S. I. I. IV. 799, 800, 802; VI. 588, 959, 980, 1054); ఇప్పి స్తిమి (S. I. I. IV. 698); చే స్తిమి (S. I. I. IV. 280, 686; VI. 126); చేయిం స్తిమి (S. I. I. IV. 709); రా స్తిమి (S. I. I. IV. 711); విడి స్తిమి (S. I. I. IV. 803); వేయిం స్తిమి (S. I. I. IV. 815); సమప్పిం స్తిమి (S. I. I. IV. 847, 874, 981,997); సమప్పి స్తిమి (S. I. I. VI. 1212); సమా ప్తిఇ స్తిమి (S. I. I. VI. 1010); దానము లెన్ని తలంచి యి స్తినో, యాగము లెన్ని చే స్తినో (పట్టాభి. పు. 41); తనువి స్తిని మనసి స్తిని ధనమి స్తి నటంచు (ప్రభు. పు. 54); తోచినది మనవి చే స్తిమి (పట్టాభి. పు. 75); చూ స్తిమి, రో స్తిమి (శ్రీనా. చాటు).

ii. ధాతువుల భూతార్థక ధాతుజ విశేషణ రూపమునై 'వాఁడను', 'వారము' అనువానిని జేర్చుటవలనను భూతార్థకో త్తమపురుష క్రియారూపము

లేర్పడును; నన్నయ యిట్టి రూపములనే వాడినాఁడు. చూ. పండ్రెండవ ప్రకరణము. తరువాతికాలమున నిట్టి రూపములను గవులు వాడుచుండినను, వానిలో తచ్ఛబ్ద వకారమునకు లోపమును దత్పూర్వాచ్చునకు దీర్ఘమున గలిగిన రూపములు కావ్యముల కెక్కినవి. ఉదా.

ఏకవచనము: ఇచ్చినాఁడ (భార.అశ్వ. IV. 190; మహా. I. 11); ఉన్నాఁడ (భార. అను. II. 17; అశ్వ. I. 55; స్త్రీ. II. 127); ఊఱడియున్నాఁడను (ఒం.రఘు.శత.17); ఎఱిఁగినాఁడ (భార.అశ్వ.II. 53); కల్పించినాఁడ (భార. ద్రో. II. 170); చంపినాఁడను (భార. దో్. V. 422); చనినాఁడను (భార. కర్ణ. III. 138); చెందినాఁడ (భార. శాం. IV. 52); చేసినాఁడను (భార. శాం. V. 228); తప్పినాఁడ (భాస్క. యు. 188); తెలిసినాఁడను (భాగ. V. ii. 112); పలికినాఁడ (భార. శల్య. I. 96); వచ్చినాఁడ (భార. ఉ. II. 3; శాం. I. 365; V. 281).

బహువచనము: దీక్షితు లైనారము (భాస్క.బాల. 401); ఉన్నారము (భార. ఉ. I. 276; II.6; భాగ. I. 250); కన్నారము (భాగ. I. 250; VIII. 891); పలికికొన్నారము (భార. శల్య. II. 213); చనుదెంచినారము (భార. అర. V. 201); చేసినారము (భాస్క. I. 102); మన్నారము (భాగ. I. 250) చ్చినారము (భార. VI. 283, 349); విన్నారము (భాగ. I. 251; VIII. 891), మొద.

నాఁడను, -నారము, ల లోని డ, ర, లు లోపించిన రూపములు నేఁడు వ్యవహారమున నున్నవి; వానిని కవులును వాడినారు: ఒనరించినాను (కాళ. మా. III. 218); తలంచినాను (సానం. పు. 37); వెళ్లినాను (సానం. పు. 84); నేర్చినాను (మొల్లరా. I. 12); చూపించినాను (షట్చ. III. 127); పలికినాను (నమి. విజ. III. 104); వచ్చినాను (ఉ.రా.పు. 120); పట్టఁదగిన కొమ్మఁ బట్టినాను (రామతా. శత. 73):— ఒనరించినాము (ఘటి. మా. II. 158); చదువుకొన్నాము (కువల. II. 79); నడచినాము (రంగారా. II. 171).

మధ్యమపురుషము.

I. ధాతువుల క్త్వార్థకరూపములపై 'తివి', 'తిరి', అనువానికిని జేర్చుట వలన భూతకాలిక మధ్యమపురుష క్రియల యేక బహువచనములు వరుసగ నేర్పడును; 'తివి' లోని తుది 'వి' వర్ణము లోపించుటయుఁ గలదు:—

ఏకవచనము: అలసితివి (భాగ. V. I. 142); తెగటాఁవైతి (మను. III. 40); బేలైతిగదే (భార.ఉ. III. 159); నవ్వులకాఁడితో (భార. అను. I. 186); గోవుల నెట్టు లాఁగితివి (భార. విరా. V. 283); చెప్పితివి (భాస్క. అయో.

209); పూనితివా? (భార. విరా. II. 117); వెనవెట్టితివి (భార. ఆర. V. ముట్టితివి (భాగ. I. 91); మెట్టితివి (భాగ. I. 91); ఏమిటివాఁడవై యి వుడమి (భార. శల్య. II. 74); లక్కయింటఁ జిచ్చొట్టితి (భార.శల్య. II. 13 కుడిచితి, కట్టితి, వెట్టితి (భార. ద్రో. V. 277); చనితేనిఁ (భార. భీ. II 161); నీ వొక్కండ చనుదెంచితి (భార. ఆర. VII. 413); చూచితే (భార ఆర. VI. 61; VII. 3); గాసిచేసితి (భార. ఉ. IV. 376); తోడుపడఁగాదఁ నిల్పితో (భార. భీ. III. 77); పనుపడితి (భార. ఆర. V. 152); ఒల్లవై తి (భార. ఆర. V. 18); మెకమెక పడితి (భార. శాంతి. III. 392); మము నాపదలకుఁ బాపితి (హరి.ఉ.IV. 255); ఇమ్ముల న్వెడలితి (భార. ఆర.V. 120).

బహువచనము: ఏమిటికి వచ్చితిరి (వరాహ. II. 96); విజయం చేసితి (భార.ఉ. II. 106); చెప్పరైతిరే (భార.భీ.II. 119); మీరీ తక్కువ కోర్చితిరి (భార. ద్రో. II. 266); పోకులఁ బోయితిరి (భార. శాం. VI. 301); మొద.

తెగితిరే శినివీరుఁడ (భార. కర్ణ. III. 188)—ఇందు బహువచనరూప మచ్చు తప్పేమో. మిడిసిపడితివి (హరి. పూ. V. 247); అనునది 'మిడిసిపడు చున్నావు' అను వర్తమానార్థమున వాడఁబడినది. ద్విత్వరహిత లఘుపూర్వక ను వర్ణాంత ధాతువులవై 'తివి, తిరి' చేరునపుడు 'ను' ఉత్వమునకు లోపమును తకారమునకు టకారాదేశమును గలుగును: అంటివి (వరాహ. VII. 51); తెచ్చికొంటివి (భార. భీ. I. 67); ఎట్లంటేని (భార. శాం. VI. 178); కంటే కదా (భాస్క. యు. 79); ఇది యేమి సేయంగ నెత్తికొంటి (భార. ఆశ్వ. I. 157); వించె (భార. ఆర. VI. 331); (భాగ. IV. వించే 59); ఇట్లే తింటివి, మంటివి; అంటిరి,కొంటిరి, కంటిరి, మొద.— 'చను' ధాతువున కిట్టి రూపములు గలుగవు: చనితివి, చనితిరి.

చు, చ్చు, వర్ణము లంతమందుగల ధాతువులవై 'తివి, తిరి' చేరునప్పుడు 'చ' కారమునకునకారమాదేశమగును. యుచర్ణాంత ధాతువుల క్త్వార్థక రూపముల తుది 'సి' లోని యిత్వమునకు లోపము కలుగును: ఇస్తివి (కృ. శత. 6, 19, 24, 25, 37); ఏ శకునాన వస్తివో (ప్రభు. పు. 14); మొద.

(2) భూతార్థక ధాతుజ విశేషణములవై 'వాఁడను' అని ఏకవచనమును, 'వారు, వారలు, వారలరు' అనువానిని బహువచనమునను జేర్చుటవలనను భూతకాలిక మధ్యమపురుష క్రియ లేర్పడును. నన్నయ యిట్టి రూపములనే వాడెను. కాని, తరువాతి కవు లా రూపములందలి తచ్ఛబ్ద 'వ' కారము లోపించి తత్పూర్వాచ్చు దీర్ఘము కాఁగా నేర్పడిన 'నాఁడవు, నారు, నారలు, నారరు, నారలరు' అనున వంతమందుగల రూపములను వాడఁజొచ్చిరి.

ఏకవచనము: ఇచ్చినాఁడవు (భార. ఉ. IV. 306; ద్రో. III. 107) పరకుగాఁ గొనకున్నాఁడవు (భార. శాం. IV. 425); ఉన్నాఁడవు (భాగ. I. 48); కన్నాఁడవు (భాగ. I. 43) కఱపినాఁడవు (భాగ. VII. 172); జనియించినాఁడవు (భార. ఆర. VI. 169); జన్మించినాఁడవు (భార. ఉ. IV. 59); మన్నాఁడవు(భాగ.I. 43); వచ్చినాఁడవు (భాస్క. యు. 1106); వేదవడ్డాఁడవు (భార. శాం. IV. 412); విన్నాఁడవు (భాగ. I. 43); మొద.

బహువచనము: (మీరు) ఉన్నారలు (భార. ద్రో. II. 268); ఉన్నారరు (భార. ద్రో. V. 111); జననము నొందినారరు (భార. ఆర. IV. 186); మొద.

-నాఁడవు, -నారరు, అనున వర్వాచీన కాలమున 'నావు, నారు' గఁ గూడ మాఱి గ్రంథముల కెక్కినవి: కలిమిచ్చినావు (అప్పక. IV. 411); నొందినావు (ఉ. రా. పు. 317); చేసినావు (నిరం. IV. 44); పోయినావె (పట్టాభిరా.) I. 15); పాసినావు (పట్టాభిరా. I. V. 174);- ఏఁగుదెంచినారు (వరాహ. I. 133); విచ్చేసినారు (కాళ. మా. III. 218); చూచినారు, మెట్టినారు (మను. I. 68); చనుదెంచినారు (హరి. పూ. V. పు. 101); వెరిగినారు (హరి. పూ. IV. పు. 205); మొద.

ప్రథమపురుషము.

(1) మహదమహదర్థముల రెంటను భూతకాలిక ప్రథమపురుషైక వచనమున ధాతువుపై 'ఎను' అను వర్ణకము చేరును. ఇందు 'ఎ' అనునది మాత్రమే భూతకాలార్థమును సూచించునది. 'ను' వర్ణకము కేవల ద్రుతము, పురుషబోధకము కాదు. యువర్ణాంత ధాతువులపై 'ఎను' చేరునపుడు యకార మునకు సకార మాదేశమగును:

అడిచెన్ (భార. అను. I. 89); అనియెన్ (నిర్వ. V. 43); అయ్యెన్ (భార. ఆర. VI. 268); ఏసెన్ (భాస్క. కి. 228); మొద.

మహాతీత రామహద్వాచకముల ప్రథమపురుష బహువచన క్రియలకును భూతకాలార్థమున నిట్టి రూపములే కలుగును: నెవ్వలువగలసీనె (భార. విరా. II. 106); కులశైలంబులు గ్రక్కదంగదలె (భార. ఆర. V. 208); మధుపకులము లబ్బవనముల కురులంబొచ్చె (భార. విరా. II. 237); శోణితములు మడువులై తొట్టెన్ (భార. ఆర. V. 421); మొద.

i. 'అగు' ధాతువునకు భూతార్థమునఁ బై సందర్భములందు 'అయ్యెన్' అను రూపము కలుగును; దీనికి 'ఆయెన్' అనియు రూపాంతరము గలదు.

ii. 'పోవు' ధాతువు తుది 'వు' వర్ణము లోపించును: పోయెన్ (భార. రా. III. 7; V. 32); మొద.

iii. 'ఉండెన్' అనుటకు 'ఉండనిమ్మ' అనియు నొకప్పు డర్థము గ నును; అది యట్లుండెన్ (భార. విరా. III. 110; ద్రో. III. 114; శాం. I 409; హరి. పూ. I. 131); మొద.

iv. 'చెల్లంఱో' అను సంతాపార్థ కావ్యయమున 'చెల్లెన్' అనుట 'చెల్లన్' అను రూపము గలిగినది. 'అయ్యో నీ నుతు గ్రద్ద యెత్తుకొ పోయన్' (కేయూర. II.) అను ప్రయోగమున 'పోయెన్' అనుట 'పోయన్' అని యతిస్థానమున నున్నది. ఇది వ్యవహారానుసారముగ నున్నది.

v. రెండు లఘువర్ణములు గల ధాతువులపై 'ఎను' చేరునపుడు తొలుత వాని క్త్వార్థక రూపములమీఁదనే 'ఎను' చేరుచుండెడిది. కాని, రానురాను తక్కిన ధాతువులకువలెనే యిట్టి ధాతురూపములమీఁదను 'ఎను' చేరసాగెను:

డిగియెన్, అనియెన్, కనియెన్, కొనియెన్, చనియెన్, తినియెన్, మనియెన్, వినియెన్, ఇడియెన్, పడియెన్, మొదలగునవి నన్నయ భారత మందలి రూపములు. డగ్గఱెన్ (భార. I. 243); చనెన్ (భార.అను. V. 287); కైకొనెన్ (భార. I. 247); ఇచ్చెన్, డిగెన్, అనెన్, కనెన్, తినెన్, మనెన్, వినెన్, ఇడెన్, పడెన్, మొదలయినవి నన్నయకాలమునకుఁ దరువాతఁ గాన వచ్చుచున్న రూపములు.

బహువచనమున భూతకాలిక ప్రథమపురుష మహన్మహతీవాచక క్రియలు ధాతువుల క్త్వార్థక రూపములపై 'రి' అనునది చేరుటవలన నేర్ప డును:

అనురాగించుచుండిరి (భార. భీ. I. 170); కావరైరి (భార. విరా. III. 190); మ్రుగ్గులిడిరి (భార. విరా. V. 382); మొద.

(2) మహదర్థమున భూతార్థక ప్రథమ పురుషైకవచనమున 'వాఁడు' అను సర్వనామమును, బహువచనమున 'వారు' అను సర్వనామమును భూతార్థక ధాతుజ విశేషణములపైఁ జేరియు క్రియారూపము లేర్పడును. ఈ రూపములు విధేయ విశేషణములనియు నందురు:

ఏకవచనము: ఈలగఱచుకొని యున్నవాఁడు (భార. ద్రో. II. 104); కోలుమసంగినవాఁడు (భార. భీ. II. 138); బీఱువాఱినవాఁడు (భార. ఉ. IV. 234); అడవింగలసినవాఁడు (భార. సౌ. II. 36); మొద.

బహువచనము: జెట్టాన జెట్లున్నవారు (భార. ఉ. IV. 425); మొద.

ఇట్టి క్రియారూపములందు 'వాఁడు, వారు' ల వకారమునకు లోపమును దత్పూర్వాచ్చునకు దీర్ఘమును గలిగిన రూపములు నన్నయకుఁ దరువాతికాలమునఁ గానవచ్చుచున్నవి:

ఏకవచనము: అన్నాఁడు (భాగ. X. 318); అప్పగించినాఁడు (భార. స్వర్గా. I. 16); ఐనాఁడు(భాగ. IV. 120); అరిగినాఁడు (భార. మూ. I. 69); అర్థించినాఁడు (భాగ. VII. 77); ఉన్నాఁడు(భార. ఉ. IV. 312);చదివినాఁడు, చేసినాఁడు, జరపినాఁడు, తరపినాఁడు, నెరపినాఁడు, పడసినాఁడు, పుట్టినాఁడు, మఱపినాఁడు (భాగ. VI. 89); చెప్పినాఁడు (భార. మూ. I. 124); చేసినాఁడు (భార. శాం. III. 519); తలఁచినాఁడు (భార. ఆర. V. 385); అడుగఁ బు త్తెం చినాఁడు (హరవి. IV. 63); పెంచినాఁడు (భార. శల్య. II. 347); పెరిగినాఁడు (భార. ఉ. III. 234); వచ్చినాఁడు (భాస్క. కి. 204); వరియించినాఁడు (భార. అశ్వ. I. 40); వసించినాఁడు (భార. స్వర్గా. I. 63); 'పెట్టినాఁడు' అనుటకు S. I. I. V. 196 లో 'పె [ట్టా] ం [డు] అను రూపముగలదు. పెట్టాడు, కొ ట్టాడు, మొదలయిన రూపములు వ్యవహారమునఁ గలవు; వీనిలోని పదమధ్య 'అ'కారము తాలవ్యోచ్చారణము గలది. నైజాము రాజ్యమున 'కొట్యాడు' 'పెట్యాడు' మొదలగు నుచ్చారణము గలదు. కొన్ని ప్రాంతములలో కొట్టిండు, పోయిండు, మొదలగు పలుకుబడి గలదు. ద్రావిడమున 'ఇ' పై 'అ' చేరు నపుడు యడాగమము గాని, నగాగమము గాని కలుగవచ్చును: కట్టి + అ = కట్టియ; కట్టిన;- వీనిలో మొదటిదానినుండి ' కొట్యాడు, కొట్టాడు (తాల వ్యాచ్చు)' అను రూపములును, రెండవదానినుండి ' కొట్టినాడు, కొట్టిండు' అను రూపములును గలిగినవి.

బహువచనము: ఉన్నారు (భార. ఉ. III. 204); కన్నారా, మన్నారా, విన్నారా (భాగ. I. 304); గఱి కెక్కినారు (భాస్క. యు. 43); పలికినారు (భార. అను. V. 93); కలిగినారు (భార. అను. V. 97); పేర్చినారు (భార. అను. V. 98), చంపినారు (భార. అను. V. 103); పొందినారు (భార. అను. V. 104); కావించినారు (భార. అను. V. 105); చనినారు (భాగ. VI. 167); చనుదెంచినారు (భార. ఉ. III. 252); పైఁబడ్డారు (భాగ. I. 313); తోఁవఁ బడ్డారు (భాస్క. అయో. 80); చెప్పినారు (భార. అశ్వ. I. 45).

అసమాపకక్రియా ప్రథమపురుష భూతకాలికైకవచనమున భూతార్థక ధాతుజ విశేషణముపై 'అది' అను సర్వనామము చేరును: పదుమూఁడు వత్స రంబులేని వేచినయది (భార. శల్య. II. 305); మొద. తనికినయది (భార. స్వర్గా. I. 3).

'అది' లోని తొలి అకారము లోపించి 'ది' మాత్రము చేరియు నిట్టి రూపములు గలుగును: ఉన్నది (భార. శల్య. I. 383); ఐనది (భార. విరా. III. 225); అతిశయిల్లినది (భార. ఆర. V. 370); నేర్పులవడ్డది (భార. విరా. I. 197); వినినది (భార. మూ. I. 130).

మహాతీత రామహాద్యాచకము లగునప్పుడు వైక్రియారూపముల రూప'ది'వర్ణకమునకు 'వి' వర్ణకమగును: ఉన్నవి (భార. శల్య. II. 77);విన (భార. శల్య. I. 16); వచ్చినవి (భార. ఆర. VI. 164); తిన్నవి (భార. సీ II. 121); ఎండినవి (భార. అను. V. 28); మొద.

అగ్ని చల్లన యయ్యెనేనిన్ (భార. ఆర. VI. 215) = అగునేని (తద్ధర్మార్థమున భూతకాలక్రియ); కల్గినయేని (భార. భీ. I. 127) = కల్గెనయేని (సంపూర్ణ భూతకాలక్రియా స్థానమున భూతకాలార్థక ధాతుజ విశేషణము); ఇట్లే, నాకు బొంకు గల్గినయేనిన్ (నిర్వ. V. 66).

IV. తద్ధర్మకాలము.

ఉత్తమ పురుషము.

i. ధాతువుపై నేకవచనమున 'దును', బహువచనమున 'దుము' చేరుట వలన: అగుదున్ (భార. ఉ. IV. 400); ఆఁగుదున్ (భార. ద్రో. III. 82); ప్రాయ్యెడుదున్ (భార. విరా. I. 78); ఉండుదున్ (నిర్వ. V. 8); కడఁగుదునో (భార. భీ. I. 179); చంపుదున్ (భాస్క. యు. 1889); మొద.

ii. 'పోవు' ధాతువుపై 'పోవుదును, పోదును' అను రెండు రూపములు నగును: పోదును (భార. విరా. IV. 68; భీ. II. 365); మొద.

iii. ద్విలఘువర్ణక నువర్ణాంత ధాతువులపై 'దును' 'దుము' లు చేరునప్పుడు 'ను' వర్ణము నుత్తు లోపించును: ఎత్తునఁగొందుఁ గారవులనెల్లను (భార. విరా. IV. 9); ఇట్లే అందును, ఉందును, కందును, తిందును, మందును, విందును;—'చను' ధాతువుపై నీ కార్యము కలుగదు; 'చను' ధాతువుపై 'దును' 'దుము' లు చేరునో చేరవో తెలియదు. ఇట్టి రూపములందు 'దు' వర్ణమునకు 'డు' వర్ణమును గలుగును: ఆకొండున్ (భార. విరా. I. 135); మాకొండున్ (భార. ఉ. I. 237); విండున్ (భార. నిర్వ. IV. 4, 7); 'ండు' తోడి రూపములు ప్రాసముకొఱకు పుట్టినవేమో. అండును, కండును, ఉండును (ఉత్తమ), తిండును, మండును, కొండును (ప్రధానక్రియగా), అను వానికిఁ గాని, వాని 'ండు'తోడి బహువచన రూపములకుఁగాని ప్రయోగములు కానరావు.

ప్రాకుదుమా (భాస్క. యు. 279); పడయుదుము (భార. విరా. I. 49); పోదుమె (భార. విరా. IV. 198); అందుమే (భార. అను. II. 314); మొద.

ii. ధాతువుపై నేకవచనమున 'ఎదను' బహువచనమున 'ఎదము' చేరుటవలన: అచ్చెదన్ (హరి. పూ. V. 232); వేటాడెద (భార. ఉ. IV. 407); ఆర్చెదన్ (భార. కర్ణ. III. 49); మొద. చాలెదము (భార. ఉ. IV. 248); చూచెదము (హరి. పూ. I. 105); జుట్టెదము (దాశ. శత. 30); తలంచెదము (భార. ఆర. VII. 262); ముట్టెదము (భార. ఆర. IV. 240); వేడెదము (భార. ఉ. III. 22).

(అ) 'అగు' ధాతువుపై 'ఎదను', 'ఎదము' లు చేరి 'అయ్యెదను, అయ్యెదము' అను రూపము లేర్పడును. నీ మృత్యువై యుద్భవమయ్యెద (నిర్వ. V. 19).

(ఆ) యువర్ణాంత ధాతువులపై 'ఎదను, ఎదము' లు చేరునప్పుడు యకారమునకు సకార మాదేశమగును: చేసెదన్ (భార. విరా. I. 328); మొద.

(ఇ) 'పోవు' ధాతువుపై నావర్ణకములు చేరునప్పుడు 'వు' వర్ణము లోపించి యెదాగమము గలుగును: పోయెదన్ (భాస్క. కి. 515); మొద.

(ఈ) ద్విలఘువర్ణక నువర్ణాంత ధాతువులపై 'ఎదను' 'ఎదము' లు చేరునపుడు ధాతువుపై 'ఇ' త్తు వేసను. ఈ యిత్తు క్త్వార్థక సంబంధి కాదు: కొనియెదను(కళా. III. 47); డిగియెద (భార. శల్య. II. 333); తినియెద (భార. భీ. II. 8); పనివినియెదన్ (భాస్క. యు. 159); మొద. ఇట్టి ధాతువులమీదనే 'ఎదను, ఎదము'లు చేరిన రూపములు పూర్వకావ్యములందు కానరాలేదు. అనగా, అనెదము, కొనెదను, వినెదము, మొదలగు రూపములు లేవేమో.

(ఉ) 'తునిసెదను' (భాస్క. అర. I. 227) తునియఁజేసెదను; కన్నడము: 'తునిసు' అను ప్రేరణధాతువుపై 'ఎదను' చేరినది.

(ఊ) 'ఎదను' అనునది 'ఏను' గను, 'ఎదము' అనునది 'ఏము' గను వ్యవహారమున మాఱినది: నమ్మినెట్లు నీ వుట్టువు (ఉ. రఘు శత. 44); వారి పాదాలు మాశిరస్సున ధరించేము (S. I. I. VI. 248); మ్రొక్కేము నీ కాళ్లకున్ (పార్వ. పు. 67); చచ్చేమని పల్కినారు (రంగారా. II. 245); మొద.

iii. చు, ంచు, చ్చు, లంతమందుగల ధాతువులపై 'దు' వర్ణకము చేరునప్పుడు పూర్వకావ్యములందు 'చుదు' 'తు' గను, 'ంచుదు' 'ంతు' గను, 'చ్చుదు' 'త్తు' గను మాఱుచుండెను:

చక్కడతున్ (భాగ. VII. 272); తాకులాడితునె, కావింతునె, వాయింతునె, మ్రింగివుత్తునె (భాస్క. యు. 1339); ఇత్తున్ (భార. విరా.

I. 107); ఎఱిఁగింతు (భాస్క. అర. II. 93); ఓర్తున్ (భార. కర్ణ. I. 45 కూర్తున్ (భార. విరా. I. 101); చూతుఁ (భార. అను. II. 203); తీర్తు (భార. ద్రో. V. 121); తొలఁగింతున్ (భార. భీ. I. 224); నమస్కరిం (భాగ. VIII. 155); పగుల్తున్ (భార. కర్ణ. I. 250); వత్తును (భార. అశ I. 148); పనుతును (భార. ద్రో. IV. 131); విఱుతున్ (భార. వి I. 223); మొద—ఏ తెంతుమో (భార. శల్య. II. 44); వెఱికి పేఱిడి వైపి తుము (భాస్క. యు. 207).

(అ) 'ఏర్తున్, నేర్తున్' అనువానికి 'ఏతున్ (భార. విరా. II. 281), నేతున్ (భార. విరా. I. 196)' అను రూపములు కానవచ్చుచున్నవిగాని, యవియు ప్రాసముకొఱ కేర్పడిన కృతకరూపములై యుండును.

(ఆ) అర్వాచీన కావ్యములందు చు, ంచు, చ్చు అను ధాత్వంతవర్ణము లవై 'దు' వర్ణకము చేరి 'చుదు' కు 'తు' కలుగని రూపములును గానఁగ వచ్చుచున్నవి. అట్టియెడ తత్సమ ధాతువుల తుది 'ంచు' నకు 'ంపు' వై కల్పిక ముగ నాదేశమగును: ఆకర్ణించుదురు, ఆకర్ణింపుదురు (భాగ. X. i); మొద.

(ఇ) యువర్ణాంత ధాతువులపై 'దు' వర్ణకము చేరునప్పు డర్వాచీన కావ్యములందు 'యుదు' అనుదానికి 'తు' ఆదేశమగుట కాన్పించుచున్నది. ఈ వ్యవహారమునను నిట్టి రూపములు గలవు: చూ. ఉత్తరాంధ్రము: చేతును, చేతుము; కోతును, కోతుము; మొద.

iv. ధాతువుపై నేకవచనమున 'వాఁడను', బహువచనమున 'వారము' చేరుటవలనను తద్ధ్వార కోత్తమపురుషక్రియ లేర్పడును.

చంపుదు నొండె ... నిహతినొందువాఁడ (భాస్క. యు. 1889); చనువాఁడను (భార. నిర్వ. V. 42; ఆర. VI. 151); చేయువాఁడ (భార. హరి. ఉ. III. 75); పేర్కొనువాఁడను (భార. విరా. I. 8); వచ్చువాఁడ (భార. విరా. I. 285); మొద.

మధ్యమపురుషము.

i. ధాతువుపై నేకవచనమున 'దువు', బహువచనమున 'దురు' చేరుటవలనఁ దద్ధ్వారక మధ్యమపురుషక్రియ లేర్పడును. 'దువు' లోని 'వు' వర్ణము లోపించుటయుఁ గలదు:

రథంబు గడుప నీవగుదు (భార. ఉ. I. 111); శాంతుంగావింప నోపుదేని (భార. ఉ. III. 385); శౌర్యమునన్ నెగడుదు (భాస్క. కి. 144); నీవు తున్నెవ్రోదు (భార. శాం. IV. 899); ఏ పనిమెయి వర్తిల్లుదు (భార. విరా. I. 108); తెలివి మాన్పుదువు (ఆంధ్రనా. శత. 51).

ii. చు, -ంచు, చ్చు, అంతమందుగల ధాతువులపై :

జీవింతువు (భార. IV. 596), కబళమన నోరుదెఱుతువు (సిం. నార. శత. 38); కన్నారఁ జూతుగాని (భార. భీ. III. 279); చూతు (భార. ఉ. III. 206); పరిగ్రహింతుగా (ప్రభా. V. 18); పోయినత్తు గాక = పోయి రమ్మ (భార. ఉ. I. 364); ఎంతు (ఒం. రఘు. శత. 20); సనుతె (భార. అశ్వ. IV. 27);—మీర లాపనికి నేర్తురే (భార. ఆశ్ర. I. 148).

iii. ధాతువులపై 'ఎదవు, ఎదరు'లకు చేరి:

ఎక్కుడు మాటలాడెదవు (భార. ఉ. I. 253); ఏఁగెదవు (భార. విరా. I. 312); కొల్చెదవు (ఒం. రఘు. శత. 20); చూచెదవు (భార. విరా. III. 60); చెప్పెదవు (భార. ఉ. IV 206); దునుమెదవు (భార. శల్య II. 215); పలికెదవు (భార. కర్ణ. II. 9); మఱిపెదవు (భాస్క. సుం. 194); విచ్చేసెదవు (వరాహ. II. 5); విజ్ఞప్తిఁగెదవు (భాస్క. యు. 2082); ఆడించెదవు (ఆంధ్రనా. శత. 51).

-'ఎదవు' నకు 'ఎము' అనియు రూపము గలదు: కర్ణ, కయ్యపు బలు పాడెము (భార. కర్ణ. II. 25); కొండయెక్కెదు బ్రతిమాలుకొన్న కొలఁది (సిం. నార. శత. 2); ఏతెంచెదుగాక (భార. భీ. I. 160); కనుకట్టు గట్టెదు గారడీఁడును బోలె (ఆంధ్రనా. శత. 51); చూచెదుగాక (భార. ద్రో. IV. 9); ఒదిగిచూచెదు కలిఁబోయ నుట్లదిక్కు (సిం. నార. శత. 39); ధిక్కరించెదు (భార. ఆర. VI. 174); ఉరిసినపుండుల నుప్పువెట్టెదు (భార. ద్రో. V. 35); నీ వెక్కడఁబోయెదు (భాస్క. కి. 362), నోరఱువంగఁ బ్రేలెదు (భార. ఆర. IV. 195).

మీరేల కారించెదరు (భార. ఆర. VI. 39); మీరిదియేఁటి కాగడంబుసేసెదరు (భార. అను. V. 312); మొద.

'-ఎదవు, -ఎదరు'లు '-ఏవు, -ఏరు'లుగ వ్యవహారమున మాతి గ్రంథములకు నెక్కినవి. ఆఱిడిఁ బెట్టేవు (ఒం. రఘు. శత. 8); నెరపేవు (రంగారా. II. 169); చూచేవు (రాధామా. I. పు. 3); అడిగేవు (రాధామా. I. పు. 5); మఱచేవు (రాధామా. III. పు. 55); కృశియించేవు (షట్చ. III. 140); మొద.

ప్రథమ పురుషము.

i. (1) మహదనుమహద్వాచక తద్ధర్మార్థక ప్రథమపురుషైకవచనమందును, మహతీతరామహద్వాచక తద్ధర్మార్థక ప్రథమపురుష బహువచనమునను, ధాతువుపై ద్రుతము మాత్రము చేరును:

ఏమనునో యెటుసూచు నొక్కొ, ఏతలఁపు వచ్చునో (భార. విరా. 129); అలందురున్ (భార. విరా. II. 293); ఇంతలు పాపము లాచరించు (భార. ఉ. III. 83); నవతి కొడుకయేలు నవనియెల్ల (భార. ఆర. VI. 295 పలికినవేమి యన్నియును బల్కనగున్ (భార. ఉ. IV. 418);— ధర్మపుఁ గల్గునే (భార. ఆర. IV. 382); ఆశ్రునుంబులు ...కలియుగంబున గత్తెక గలిసిపోవు.

పయిసందర్భములందు ధాతువుపై ఎడున్, ఎడిన్, వర్ణకములు చేరియు గ్రియారూపము లేర్పడును:

ఇక్కడ ననునికి మనకింక నెంత లెస్సయయ్యెడున్ (హరి. పూ. V. 251). అఱచెడున్ (భార. స్త్రీ. II. 69); కెలసం బెవ్వరికెక్కెడున్ (భార. సౌ. 24). ఎద్ది దెఱఁగయ్యెడినో (భార. విరా. I. 59); ఏమినీఁగ రాదయ్యెడినో (భార. ద్రో. II. 250); నాకల నిక్కల యయ్యెడు శోకింపకు మమ్మ (భార. ఆర. VI. 401); మొద.

(2) ధాతువుపై తచ్ఛబ్దార్థకమగు 'వాఁడు' పదము చేరి మహాద్వాచక తద్ధర్మార్థక ప్రథమపురుషైకవచనరూపమును, 'వారు' చేరి బహువచన రూపమును నేర్పడును:

అశ్వత్థామ గాండీవితోఁ బురుడింపందగువాఁడు (భార. ఉ. IV. 228); కొల్చువాఁడు (భార. విరా. I. 85);— ధాతువుపై 'ఎడు, ఎడి' చేరిన రూపముల మీఁదను 'వాఁడు' 'వారు'లు చేరవచ్చును. రిత్తలు రజ్జెడువాఁడే (భార. ఉ. IV. 204); సాత్యకి యలఁతులఁ బోయెడువాఁడె (భార. ఉ. I. 268).

(3) ధాతువుపై 'దురు' చేరుటవలన మహన్మహతీవాచక తద్ధర్మార్థక ప్రథమపురుష బహువచనక్రియ లేర్పడును: ఉండుదురు (భార. ద్రో. III. 29); ప్రాకుదురు, దాఁటుదురు, చిమ్ముదురు, పెనంగుదురు (భాస్క. యు. 25); ఎక్కుదురు (భాస్క. యు. 26); ఏలుదురు (భార. విరా. I. 298); మొద.

ii. నువర్ణాంతములగు ద్విలఘు ధాతువులపై 'దురు' చేరునపుడు నువర్ణము నుత్వమును, ఒకప్పుడు 'దు' వర్ణము నుత్వము కూడను లోపించును; 'దు' వర్ణము దకారమునకు డకారమాదేశముగఁ గూడ రావచ్చును.

పట్టుకొందురు (సిం. నార. శత. 55); పొడగందురు (భాగ. I. 58); అందురు (భార. అను. IV. 136); కొనకొండ్రు (భార. శాం. VI. 242); తిండ్రు (భార. విరా. IV. 217; నిర్వ. V. 106); విండురు (భార. నిర్వ. IV. 7); మొద.

iii. చు, ంచు, చ్చు, లంతమందుగల ధాతువులపై 'దురు' చేరునప్పుడు చుదు, ంచుదు, చ్చుదు, లకు క్రమముగ -తు, -ంతు, -త్తు లగును:

ఇచ్చయింతురు (భాగ. X. ii. 50); ఇత్తురు (భాగ. VIII. 527); భయ మొనర్తురు (భార. ఆర. IV. 293); తాఁకోర్తురు (భార. ఉ. IV. 257); మొన.

ఈ కార్య మర్వాచీనకాలముఁ గలుగక చువర్ణమునకు 'పు' వర్ణ మాదేశము కాఁగా దానిపై 'దురు' చేరుచు వచ్చెను: కదలుపుదురు (భాగ. X. i. 289); ఆకర్ణింపుదురు (భాగ. VIII. 21); చరియింపుదురు (భాగ. III. 887); నిర్ణయింపుదురు (భాగ. V. ii. 84); మొద.—'చుదురు' తోడి రూపములును నర్వాచీనక కావ్యములందు గలవు. చూ. ఉత్తరాంధ్రము.

iv. యువర్ణాంత ధాతువులపై 'దురు' చేరునపు డేర్పడిన 'యుదురు' అనుదానికి 'తురు' అనియు నర్వాచీనకావ్యములందు కానవచ్చుచున్నది. చేతురు, కోతురు, మొద. చూ. ఉత్తరాంధ్రము.

v. ధాతువుపై 'ఎదరు' చేరియు మహన్మహత్యర్థక తద్ధర్మ ప్రథమ పురుష బహువచనరూపము లేర్పడును: ఎవరెట్లయ్యెదరో (భార. భీ. I. 128); ఎఱుఁగఁజాలరయ్యెదరు (భార. II. 23); ఫలములా నెవరు (భార. ఆర. VII. 9); పట్టిపాలార్చెదరు (భార. భీ. II. 280); కలఁచెదరు (భార. ద్రో. IV. 163); మీరేమిగాచెదరు (భార. ద్రో. III. 172); కారించెదరు (భార. ఆర. VI. 39); చరించెదరు (భార. ఆర. IV. 291); నశించెదరు (భాగ. III. 645); పరిగ్రహించెదరు (భార. ఆర. IV. 298); పొడిచెదరే (భార. ఉ. IV. 244); పోరెదరు. (భార. ద్రో. IV. 266); వగచెదరు (భార. హరి. ఉ. VIII. 12); వచ్చెదరు (భాస్క. కి. 496).

'—ఎదరు' కు '—ఏరు' అనియు వ్యవహారమునను నర్వాచీన కావ్యములందును ప్రాచీన శాసనములందును రూపాంతరము గలదు: నవ్వే రెవరైన విన్న (దశావ. పు. 218); మొద.

(4) ధాతువుపై 'వాఁడు, వారు' లు చేరి వరుసగ నేక బహువచనములందు తద్ధర్మార్థక ప్రథమపురుషక్రియ లేర్పడును. ప్రందువారు (భార. విరా. II. 146); తప్పింపం జాలువారు (భార. ద్రో. II. 305).

IV. భవిష్యత్కాలము.

సాధారణముగఁ దద్ధర్మబోధక క్రియారూపములే భవిష్యదర్థమునందును వచ్చును. తుమున్నర్థక మన్నంత రూపములపై 'కల' అనుబంధముగాఁ జేరిన రూపములు కొన్ని ప్రాచీనకాలమున భవిష్యదర్థక క్రియారూప

ములుగా నుండెడివి. కాని, యిట్టి రూపములు నేఁడు జాబుల వక్కణము లోను దస్తావేజులలోను మాత్రము కానవచ్చుచున్నవి. సాధారణముగ వ్యవహారమున సంపూర్ణక్రియలయందు 'కల' కు 'శక్తిగల' అనియే యర్థము గలదు.

'ఎద' గాగమముగల రూపములును 'దు' గాగమ రూపములును భవిష్యదర్థమును దెలుపునవియే. 'ఎద' గాగమముగల రూపములు నేఁడు వ్యవహారమున లేవు; 'ఎద' కు 'ఏ' అను పరిణామము గలిగినది. వ్యవహారమున నీ రూపములన్నియుఁ గలవు; కాని, వానికి సూక్ష్మములగు నర్థభేదములు గలిగినవి. ఈక్రింది యుదాహరణములవలన నీ భేదములను గ్రహింపవచ్చును: నీవు చెప్పి ఉంటే పోదును, ఇప్పుడు చెప్పినావు గనుక పోతాను; ఈ మాట మరెవ్వరితోనయినా చెప్పేవు సుమీ, చెప్పితే కష్టము వస్తుంది; నేను వేళకే వస్తును, కాని, రైలు ఆలస్యమయింది; మొద. వస్తాను, వెళ్లుతాను, మొదలగువానిలోని 'తా' అను దానివలనను కేవల భవిష్యదర్థము వ్యవహారమునఁ గలుగుచున్నది.

చేయనుండెను, చేయనున్నాఁడు, చేయనుండును, అనువానిలో ఉండెను, ఉన్నాఁడు, ఉండును అనునవి వేర్వేఱు కాలములను దెలుపుచున్నను 'చేయన్' అను నన్నంత క్రియారూపమువలనఁ దత్తత్కాలములందు భవిష్యదర్థము స్ఫురించుచున్నది. ఇట్లే, చేసియుండెను, చేసియున్నాఁడు, చేసియుండును, అనువానిలోఁగూడ ఉండెను, ఉన్నాఁడు, ఉండును, అనునవి వేర్వేఱు కాలములను దెలిపినను 'చేసి' అను క్త్వార్థకరూపమువలన భూతార్థమే ద్యోతకమగును. ఇట్టి సూక్ష్మార్థభేదములను వ్యావహారికభాషలోఁ గనిపెట్టఁ గలిగినట్లు గ్రాంథికభాషలోఁ దెలిసికొనుట శ్రమైకసాధ్యము - చూ. ఉత్తరాంధ్రము.

V. తెనుఁగునఁ బ్రార్థనార్థక క్రియారూపములు.

ధాతువుపై ము-వర్ణమును జేర్చుటవలనఁ బ్రార్థనార్థక క్రియల యేక వచన మేర్పడును. కావ్యములందు హలంతసాధనములు పరములగునపుడీ మువర్ణము లోపించుటయుఁ గలదు. వ్యవహారమున నీ మువర్ణ మచ్చుపరమగునపుడే కాన్పించును; హలంతసాధనములు పరములగునపుడు మువర్ణము కనఁబడదు. కొన్ని ప్రయోగములు:

i. అచ్చుపరమగునపుడును, నవసానము పరమగునపుడును మువర్ణము లోపించునందుకు: దానవి తనకున్ మగఁడ వగుమనినన్ (భాస్క. అర. I. 145); రాజ్యలక్ష్మిఁ దగు చందమునం గొనియాడు మున్నతిన్ (భార. విరా. III. 95); ఎయిదు మెయిదుము (భార. విరా. III. 203); కట్టుము పట్ట మతనిన్

(భార. ద్రో. I. 62); కూరుకు మోపాపఁడ! (భాగ. X. i. 237); చెప్పు మటన్నన్ (వరాహ. II. 5); పోరు మొండె...విష్ణుపదంబు నొందుము (భాస్క. యు. 1620); పెట్టివాఁడ యోడముంచకు మనురీతి (సిం. నార. శత. 44); వామాక్షి యొకతె తీసంచవేయునటన్న (చమత్కా. I. 43.); ఏమని యెదనుము (భార. కర్ణ. III. 206); ఎట్టు లరయవలసె నమ్మెయి నారయుము (భార. విరా. II. 214); మాబన్న మీఁగుము (భాగ. VI. 341); ఏయకుండుము (భార. కర్ణ. III. 351); ఊఁదుము (భార. శాం. VI. 167); సత్పదముఁ జెందుట కెక్కుము (భార. శాం. VI. 227); ఎద్దుము (భార. ద్రో. II. 247); మునులకంటె మీఁదై యొప్పుము (హరి. పూ. I. 59); ఈ బయలు నీ తలనె కట్టికొనుము (భార. శల్య. II. 72); కనికొనుము (భార. అశ్వ. II. 37); నీవు చాలుము (నిర్వ. VI. 84); పొడసూపుము (భార. ఉ. IV. 385); పాండు రాజునకు జనించితేని తెగి చూపుము (భార. ద్రో. III. 195); డగ్గుము (భార. ద్రో. V. 128); వ్యథలు తల్లుము (భార. ఆర. VI. 364); ఋణంబు నీఁగుము (హరి. ఉ. X. 238); చిత్తవృత్తిఁ జిక్కఁబట్టుము (భార. విరా. IV. 69); నాకుఁ బలుక్కుము (భాగ. V. i. 28); వాకిలిఁ బుచ్చుము (భార. ద్రో. II. 270); నీ తనూజుని ... కాశికున కిచ్చి పుచ్చుము (భాస్క. బాల. 206); నీ పనులఁగావఁ బెట్టుము భూపాలక నన్ను (భార. విరా. I. 278); నీ కాంతలు నీవుఁ గామిత సుఖంబులఁ బొందుము (భాస్క. కి. 159); విష్ణుపదంబు నొందుము (భాస్క. యు. 1620); సత్రాణుండై నుమము (భాస్క. సుం. 195); ఇంకొండు తలంపు మానుము (భార. ఆర. VI. 49); ఓరి వినుము (భార. ఆర. VI. 82); మహారాజా వినుము (భార. ఉ. III. 276); చెవియును మదియుఁ గూడఁ జేర్చి వినుము (భార. శాం. II. 205); వెలలుము (హరి. ఉ. IV. 17); ఈప్సితం బైనది వేఁడుము (భార. ఆర. VI. 255).

ii. ఆర్వాచీన కావ్యములందు మువర్ణమున కచ్చుపరమగునపుడును మువర్ణమునకు లోపము కలుగుట కాన్పించును: ఆడిదె నీదు పండెము (కళా. VI.); భవచ్చిత్తేప్సితం బెద్ది చెప్పనినన్ (మార్క. II.), మొద.

iii. హల్లు పరమగునపుడు మువర్ణము లోపింపనందుకు: అనిచి పుచ్చుము నన్నున్ (భార. అను. II. 24); నీ వర్జునునిపాలి కరుగుము నాకున్ (భార. ద్రో. III. 296).

iv. హలసహితములు పరము లగునపుడు మువర్ణము లోపించుటకు: అఱుము (ము) (భార. ఉ. III. 97); నాపలు కూఁదు (భార. శాం. I. 221); ఎఱుఁగఁ జెప్పు (నిర్వ. VII. 4); అనిచిపుచ్చు (భార. ఆర. II. 172); పెఱుకు

(భాస్క. అయో. 190); మర్మ మెఱిఁగినవారితోఁ నూను వాదు (సిం. నార. శత. 43), మొద.

v. ఆమ్రేడితము పరమగునపు డజ్జుల్లులలో నేది పరమయినను మున్న తఱిచుగ లోపించును: ఆగాగుము, ఆగునూగుము; ఆడాడుము, ఆడాడుము; చెప్పఁ చెప్పను; చెప్పుము చెప్పుము; మొద. తఱిచుగ ననుటచే లఘ్వాదులగు ద్వివర్ణకాజ్ఞాది ధాతువుల కామ్రేడితము పరమగునపుడు మువర్ణము లోపింపదు: అగగుము, అననుము, ఇడిడుము, మొదలగు రూపములు కలుగవు:—కమ్మ, కొమ్మ, తెమ్మ, పొమ్మ, రమ్మ, ల కామ్రేడితము పరమగునపుడు మ్మునకు లోపము వైకల్పికముగ నగును. అగుచోఁ బూర్వాచ్చునకు దీర్ఘము గలుగును: కాకమ్ము; కోకొమ్ము (భార. భీ. III. 318); తేతెమ్ము; పోపొమ్ము (భార. ఉ. IV. 282); రారమ్మ; మొద. కమ్ము కమ్ము, కొమ్మ కొమ్మ, మొదలగు రూపములును గలవు. 'ఇమ్మ' న కామ్రేడితము పరమగునపుడు 'ఈ యిమ్మ' అని యగునేమో తెలియదు: 'చాచావుము, మామానుము' అనవచ్చును; 'కాకావుము' అనవచ్చునేమో తెలియదు. ఆఆనుము. ఈఈనుము, మొదలగు రూపములు కలుగవు. 'మానుము మానుము' అనుటకు 'మామా' అని పోతన ప్రయోగించినాఁడు: మామా నాపయిఁ గోపము మామా (భాగ. IX. 548); వ్యవహారమున 'మా' = మానుము అను రూపము లేదు; సంస్కృతమందలి 'మా' = వలదు అను నవ్యయమును పోతన మనసునం దుంచుకొని 'మామా' అని ప్రయోగించి యుండును; లేదా, అనుప్రాసము కొఱకైనను నట్లు చేసియుండవచ్చును. 'మ్మ' తో ప్రార్థనార్థమును బొందు క్రియల కామ్రేడితమున రెంటను 'మ్ము' లోపించును: పోపో పిఱికి (భార. ద్రో. I. 174); ఇట్లే, లేలే, తేతే, కోకో, రారా, మొద.

vi. 'కొను' ధాతువుపై మువర్ణము చేరునపుడు నువర్ణము నత్వమునకు లోపమును నకారమునకు మకారాదేశమును గలుగును: డప్పి యార్చి కొమ్మ (భార. కర్ణ. III. 179); నీ సిగ్గు నిలుపుకొమ్మ (సిం. నార. శత. 44); మొద. 'కొన్మ' అని నిలుచునేమో తెలియదు. 'కనుము' 'కన్మ' అగును (భార. ఆర. V. 97); అగు ధాతువు ప్రార్థనార్థక క్రియయగు 'కమ్మ' నకును దీనికిని భేదముఁ జూపుట కిమార్పు 'కన్మ' తో నిలిచియుండును. అను, చను, తిను, దును, ధాతువులపై నిట్టి కార్యములు కలుగనట్లే తోచుచున్నది.—(కొనుము, 'కో' కూడనగును; చెప్పకో, అనుకో, మొద. ఊరకుండు అను, శబ్దపల్లవ ధాతువున కర్వాచీనకాలమున 'ఊరకొను' అను రూపము గలుగగాఁ బ్రార్థనార్థమున 'ఊరకో' అను రూపము గలిగినది: ఊరకో

నాయన్న యూరకో తండ్రి (నా. సో. బసవ. పు. 84); నేటి వ్యవహారమున నిట్లే వినబడుచున్నది. 'ఊరకో' అనియుఁ గలదు.

vii. చువర్ణాంత ధాతువులపైఁ బ్రార్థనార్థక ము వర్ణకము పరమగు నపుడు కొన్నియెడల గొన్ని విశేషకార్యములు గలుగుచున్నవి.

(అ) ఇంచుక్కు చేరిన తత్సమక్రియలపై మువర్ణము చేరునపుడు చకారమునకు పకార మాదేశమగును. విసర్జింపుము (భార. శాం. I. 51); స్వామిద్రోహం బుపసంహరింపుము (భార. శాం. V. 441); మొద.

ఉత్తరాంధ్రమునఁ దత్సమ ప్రార్థనార్థక క్రియలయందును చకారమునకు పకారాదేశము వైకల్పికముగఁ గాన్పించుచున్నది: కరుణించుము, కరుణింపుము. ప్రయోగములకు పండ్రెండవ ప్రకరణమును జూడవలెను.

(ఆ) ఇంచుక్కుంతనుండుగల యాచ్చికధాతువులందలి చకారమునకును దొలుత ప్రార్థనార్థమున పకార మాదేశమగుచుండెను: ఆమతింపు (ము) (భార. ఆర. VI. 70); పిలిపింపుకోమలికిన్ (భార. విరా. II. 76); మానిపింపు (పాండు. I. 209); బండ్లమెట్టింపు (హరి. పూ. IV. 22); వినిపింపుము (భార. అశ్వ. II. 88; భాగ. III. 745); సైరింపుము (భాగ. V. 146); మొద.— పకారాదేశము రాని రూపములకు చూ. పండ్రెండవ ప్రకరణము.

(ఇ) (1) ఁచు, చు, ంచు, అంతమందు గల ధాతువులపై ప్రార్థనార్థక మువర్ణము చేరునపుడు సాధారణముగ చకారమునకు పకార మాదేశమగును: మనుజుగా నిన్నుఁగను తప్పు మాకు సైఁపుము (హరి. పూ. VII. 237); వలసినపనిఁ బంపుము మమ్ము (భాస్క. బాల. 416); ఇట్లే, ఏఁచు (ఏఁపుము); చాఁచు (చాఁపుము), మెలఁచు (మెలఁపుము), వేఁచు (వేఁపుము), అడఁచు (అడఁపును), ఆఁచు (ఆఁపుము), డా (దా) ఁచు (డాఁదా) ఁపుము), తాఁచు (తాఁపును), మడఁచు (నుడఁపుము), మలఁచు (మలఁపును), తోఁచు (తోఁపుము), తొలఁచు (తొలఁపుము), ఆంచు (అంపును), ఉంచు (ఉంపుము), అడరుచు (అడరుపుము), ఏచు (ఏపుము), కాలుచు (కాలుపుము), కుదుచు (కుదుపును), అలవఱుచు (-పుము), ఉలుచు (-పుము), ఏమఱుచు (-పుము); ఇట్లే, ఎలరుచు, ఉనుచు, అదరు (-లు) చు, కదలుచు, కెరలుచు, చిమురుచు, చీలుచు, డు (దు) లుచు, మొద.— వీనిలోఁ గొన్నిటికిఁ బ్రాచీనకావ్యములందే పకారాదేశము వైకల్పికముగఁ గాన్పించుచున్నది. అర్వాచీనకావ్యములం దా యాదేశము వైకల్పికమే.

(2) అఱచు, ఆర్చు, ఏడుచు, ఓరుచు, కడచు, కఱచు, కాచు, కొలుచు, తఱచు, తెఱచు, పిడుచు, పొడుచు, ప్రోచు, తొలుచు, నిలుచు, వెఱచు, డుచు, మొదలగు ధాతువులపైఁ బ్రార్థనార్థక మువర్ణము పరమగునపుడు

చకారమునకు వకార మాదేశమగును: కాముతూపులఁ దొడింబడకుండఁగఁ గావుము (భార. విరా. II. 121); విడ్వుము (భార. ఆర. VI. 346); మొద.

(3) ఏమఱచు, ఒలుచు, కొలుచు, గెలుచు, నిలుచు, పిలుచు, మఱచు, విడుచు, వెఱచు, మొదలగు ధాతువులవైఁ బ్రార్థనార్థక ప్రత్యయములు చేరునప్పుడు, వాని తుది చువర్ణమునకు లోపము గలుగును; గెలుము (భార. ఆర. VII. 114; విరా. IV. 43); నిలుము (భార. ఆర. V. 430; ఉ. IV; ద్రో. I. 376; శాం. VI. 325); నిలునిలుము (భార. ద్రో. I. 163; III); నిలునిలు (భార. ద్రో. II. 59); నిలుఁడు (భార. ద్రో. I; అచ్చరా. యు.); మఱుము (భాస్క. యు. 383), పోవిడుము (భార. విరా. II.); మొద.— మఱచు, ఏమఱచు, వెఱచు, ధాతువుల మధ్య శకటరేఫ మదంతము; దాని మీఁది చువర్ణము తొలఁగఁగా 'ము' వర్ణముకాక తమిళమునందువలె 'ఉమ్' అను ప్రార్థనార్థక ప్రత్యయము చేరినది. 'తివుచు' ధాతువు ప్రార్థనార్థకైక వచనము: తివుము, తివ్వును; బహు. తివుఁడు, తివ్వుఁడు, వెఱకుము (కాశీ.)

(4) 'లేచు' ధాతువు ప్రార్థనార్థమున చువర్ణము లోపించి 'లే' అని నిలుచును; తుది పనికివచ్చెలే నీకు తురకగుద్దు (సిం. శత. 30); 'లే' వై ముపర్ణము వైకల్పికముగఁ జేరును; చేరుచో 'లే' లోని యచ్చునకు హ్రస్వమును ముపర్ణము మకారమునకు ద్విత్వమును గలుగును: దండివై లెమ్మి (భార. భీ. I. 192); లేలెమ్మి (భార. శల్య. II. 79);— అనంతపురమున 'లే' అనుటకు 'లెయ్' అందురు. శూద్రవ్యవహారమున 'లెగు, నెగు' అని వినఁబడును.

(5) క్రాఁచు, నాఁచు, లాఁచు, వాఁచు, లోఁచు, కుంచు, ధాతువులవై ప్రార్థనార్థక డుజ్జులు చేరునపు డొట్టి రూపములు గలుగునో తెలియదు.

(6) 'నోఁచు' ధాతువువై మధ్యమ ముడుజ్జులు చేరునపుడు 'నోచు' కు 'నోము' ఆదేశమగును; నోమును, నోమువాఁడు.

(7) 'చూచు' ధాతువువై మధ్యమ ముపర్ణము చేరునపుడు 'చు' కు 'డు' ఆదేశమై 'చూడుము' అని యగును; ఒకప్పుడు 'చూచు' తుది చువర్ణమునకు లోపమును, మొదటి దీర్ఘమునకు హ్రస్వమును. మధ్యమ ముపర్ణము మకారమునకు ద్విత్వమును గలుగును: చుమ్మన్న (భార. ఆర. VII. 264, 458); చుమ్మయ్య (భార. శాం. IV. 246); మొద. నన్నయ 'చుమ్మ' అనుటకు 'చూవె, చువ్వె' అని యగును; 'చుమ్ము' అని యతఁ డొకసారి వాడెను గాని యీ పాఠము సరియై యుండదు.

(8) 'వలచు' 'ఒల్లు' ఆదేశముకాఁగా 'ఒల్లుము, ఒల్లుఁడు' అను రూపమును గలుగునేమో.

(ఈ) 'చ్చు' అంతమందుగల ధాతువులు :—

(1) అచ్చు, ఉచ్చు, ఎచ్చు, కచ్చు, క్రొచ్చు, నచ్చు, పుచ్చు, మెచ్చు ధాతువులపై మధ్యమ ముడుఙ్ఞులు చేరునపుడు వాని తుది 'చ్చు' నకు మార్పు కలుగదు: వాకిలిఁ బుచ్చును (భార. ద్రో. II. 270); నీ తనూజుని గొనికొన కిచ్చి పుచ్చుము (భాస్క. బాల. 206); అనిచి పుచ్చును నన్నున్ (భార. అను. II. 24; భాస్క. అర. II. 172); మొద.

(2) గిచ్చు, క్రుచ్చు, ప్రుచ్చు, లకుఁ బ్రార్థనార్థక ముడుఙ్ఞులు పరము లగునపుడు తొలుత 'చ్చు' కు 'వ్వు' ఆదేశమగుచుండును. అట్టి యాదేశము లేకుండఁ గూడ నర్వాచీన ప్రయోగము లున్నవి: గివ్వును, గిచ్చుము; క్రువ్వుము, క్రుచ్చుము; ప్రువ్వును, ప్రుచ్చుము.

(3) 'త్రచ్చు' నకుఁ బ్రార్థనార్థమున 'త్రచ్చుము (-ఁడు)' అనియే రూపము లుండును. రానురాను 'త్రవ్వును (ఁడు)' అను రూపములును గలిగినవి.

(4) 'నొచ్చు' 'చ్చు' నకుఁ బ్రార్థనార్థమున 'వ్వు' ఆదేశము నిత్యము; నొవ్వుము.

(5) 'ఇచ్చు' ధాతువుపై 'ము' వర్ణము చేరునపుడు 'చ్చు' లోపించి, 'ము' లోని మకారమునకు ద్విత్వము కలుగును: కీర్తియటుండ నిమ్ము (భార. అర. VII. 299); చాపము నాకందిమ్ము (భార. విరా. IV. 112); ఇంకది యట్లులుండనిమ్ము (భార. భీ. III. 395); ఆసతియిమ్ము (భాస్క. అయో. 269; వరాహ. VIII. 97); నాకు భండన మిమ్ము (భాస్క. కి. 159); అప్పను లటు లుండనిమ్ము (భాస్క. యు. 127); మొద.

తుమున్నర్థక రూపములపై 'ఇమ్ము' సహాయక క్రియఁగాఁ జేరునపుడు 'ఇమ్ము' లోని 'మ్ము' లోపించి 'ఇ' కి దీర్ఘము కలుగుట దక్కనకుఁ దరువాతి గ్రంథములందు కానవచ్చుచున్నది: ఓర్వమై నుప్పిండి యుపవాస ముండనీ మగనాలి సరిపోల్పఁ దగదు విధవ (కాశీ. IV.);—'ఇవ్వుము' అను రూపమును గలదు గాని, యది యర్వాచీన కృతులందు మాత్రము కానవచ్చుచున్నది. వ్యవహారమున కృష్ణా, గుంటూరు మండలములందు 'ఇవ్వు' అను రూపము నేఁడును వినఁబడుచున్నది. వాని కుత్తరమున నున్న జిల్లాలందును మఱికొన్ని ప్రాంతములందును 'ఇయ్యి' అని వినఁబడుచున్నది. ఇది 'ఈ' యను రూపమునుండి కలిగిన రూపము. 'చెప్పనీ, కొట్టనీ' మొదలయిన 'ఈ'

తోడి రూపము లన్ని ప్రాంతములందును వాడుకయం దున్నవి. **మాతగానీ**. భార్యగానీ (భాగ. IV. 778); జననిగానీ దయితగానీ (**భాగ. IV. 781**); తపనీ (భాస్క. కి 515); పగేకానీ (సర్వే. శత. 1324); 'ఈ' యని వ్యక్త ప్రయోగము లేదు. 'ఉండనిమ్ము' అనుటకు భూతార్థక క్రియారూపమగు 'ఉండె' ను పూర్వకవులు వాడిరి: అట్లుండెన్ (భార. విరా. I. 193); అది **యట్లుండెన్** (భార. విరా. III. 110, 114; హరి. పూ. I. 131); అది యట్లులుండె (భార. శాం. IV. 409).

'ఇచ్చు' ధాతువునకు 'ఇమ్ము, ఈ' లను ప్రార్థనార్థక రూపములు గలిగినట్లే, 'తెచ్చు' నకు 'తెమ్ము, తే' అను రూపములు కలిగినవి. **'ఇమ్ము, తెమ్ము'** లు వ్యవహారమున వానిపై నచ్చు చేరునపుడు వినఁబడును. **'ఈ'** సహాయక క్రియగమాత్ర ముపయోగింపఁ బడును; **'తే'** ను స్వతంత్ర క్రియగఁ గూడ ప్రయోగింపనచ్చును.

'తెచ్చు' అనునది సహాయకక్రియ యగునపుడు **'తెంచు'** గ మాఱును: పఱతెంచు, అగుదెంచు, మొద. **'తెంచు'** పై ప్రార్థనార్థక ముపవర్ణము చేరునప్పుడు **'తెమ్ము' 'తే'** అనియే యగును. ఉదా: తనూభవుఁ బుత్తెమ్ము (భాస్క. బాల 179): పఱతెంచుము, పఱతే అను రూపములు గలుగవు. నేటి కవులు కొంద ఱీయా గ్రాంథిక రూపములు గ్రాంథికము లనుభ్రమచే వాడుచున్నారు.

(6) **'చొచ్చు'** ధాతువు పై మధ్యను ము డుజ్జులు పరమగునపుడు **'చ్చు'** కు **'రు'** ఆదేశమగును: ఆతనిఁ జొరు మనరు గదా (భార. దో. II. 234); తఱికిఁ జొరుము (భార. ఉ. IV. 191); మొద. నేటి కవులు **'చొచ్చుము'** అని వాడుట గ్రాంథిక వ్యవహారము తెలియకయే. 'చొరుము, చొరుఁడు' అను రూపములు నేఁడు వ్యవహారమున లేవు.

(7) **'అగు'** ధాతువునకు **మధ్యమ ముపవర్ణము**చేరి **'అగుము'** అని **యగును. ఈ రూపమున** నూఁత తొలియచ్చుపై నున్నది. కాని, ఆయూఁత రెండవయచ్చు పైకిఁ జేరఁగా మొదటి యకారము లోపించుటయు, ద్రావిడ సంప్రదాయాను సారముగఁ బదాదిని సరళమునకుఁ బరుషాదేశము కలుగుటయు, అది హ్రస్వాక్షరముపైఁ జేరిన 'ము' వర్ణ మందలి మకారమునకు ద్విత్వము కలుగుటయు సంభవించి 'కమ్ము' అను రూప మేర్పడినది. చక్కఁ గమ్ము (భార. ఆర. VI. 378); శాంతుఁడవు కమ్ము (భార. కర్ణ. I. 34); నన్నయ 'అగుము' అని ప్రయోగించెను; 'కమ్ము' అని వాడలేదు. 'కమ్ము' నకా మ్రేడితము పరమగునపుడు కావ్యములందు మొదటి 'కమ్ము' నకు 'కా' యాదేశమయి **'కాకమ్ము'** అని యగును. 'కా' అని వ్యక్తముగఁ గొంద ఱర్వాచీన కవు లుప

యోగించిరి. 'కాకా యని యఱచు' అని శ్లేషలొఱ కట్లు వా రుపయోగించి యుందురు. వ్యవహారమున 'అగుము, కమ్ము'లు లేవు; 'కా' అనియే యున్నది: దీర్ఘాయుష్మంతుడవు కా! మొద. 'అవుము, అవుఁడు' లకు 'ఔము, ఔఁడు' లగునని చిన్నయసూరి చెప్పెనుగాని వానికిఁ బ్రయోగములు మృగ్యములు.

'వచ్చు' ధాతు వగు ధాతువు చరిత్రమును గొంతవఱ కనుసరించుచున్నది. 'వచ్చు' నకు తమిళమున 'వర్' అనునది మూలము. ఈ రూపమున నూత మొదటి 'వ' వైనున్నది. ఈ యూత రెండవ వర్ణమువైకి మాఱఁగా 'వ' లోపించి హ్రస్వమగు 'ర' మిగాది 'మ' వర్ణము మకారమునకు ద్విత్వము కలిగి 'రమ్మ' అను రూప మేర్పడినది. 'రమ్మ' అనునది కేవల గ్రాంథిక రూపము: వాఁడు, వోకు, రమ్మ (భాగ. VIII. 243); దీనిలోని 'మ్మ'కు లోపమును దాని పూర్వాచ్చునకు దీర్ఘమును గలిగి యేర్పడిన 'రా' అను రూపము తొలుతనుండియు నామ్రేడితము పరమగునపుడు వాడఁబడుచున్నది. నేటి వ్యవహారమున 'రా' ను వ్యస్తముగను నుపయోగింపవచ్చును.

(8) 'చచ్చు' ధాతువునకు మధ్యమ మువర్ణము పరమగునపుడు 'చావు' ఆదేశమగును: చావుము; దీనికి 'చా' అనియు నర్వాచీన గ్రంథములందు రూపము గలదు. 'చా' అనునది ప్రార్థనార్థక బహువచనమునను పాల్కురికి సోమన వాడినాఁడు: చా కుక్కలార!—వ్యవహారమున నేకవచనమున 'చావు!' అని మాత్ర మున్నది; 'చచ్చు' క్త్వార్థక రూపమువై 'పో!' అను దానిని చేర్చి 'చచ్చిపో!' అనియు నందురు.

(9) 'విచ్చు' ధాతువువై మధ్యమ మువర్ణము చేరునపుడు 'చ' కారమునకు 'ప' కారము వైకల్పికముగ నాదేశమగును: విచ్చుము, విప్పుము;—లేదా, 'విచ్చు' నకు 'విప్ప' రూపాంతరమనియైనఁ జెప్పవచ్చును.

(10) 'రెచ్చు,' 'వెచ్చు' లకుఁ బ్రార్థనార్థక రూపము లేమో తెలియదు.

(ఊ) 'పోవు' ధాతువువై మధ్యమ మువర్ణము చేరి 'పోవుము' అనియగును. ఇందలి ధాతుగత వువర్ణ లోపమును నాది దీర్ఘమునకు హ్రస్వమును, మువర్ణము మకారమునకు ద్విత్వమును గలిగి 'పొమ్ము' అనియు నగును: కొంచుఁ బొమ్ము (భార. ఆర. IV. 221); కంటిఁబొమ్ము (భార. ఆర. V. 30); నీకుం జూడంబోలిన గతిం బొమ్ము (భార. ఉ. IV. 360); ఏమని పలికితేని నీకుం జనియెఁ బొమ్ము (భార. ద్రో. V. 109); పోకాలి పొమ్మ (వరాహ. V. 15);-'పోవు' తుది 'వు' లోపింపఁగా మిగిలిన 'పో' అను రూపమే ప్రార్థనార్థమున నుండవచ్చును. వ్యవహారమున నీరూపమే యున్నది. 'పో' అనుటకు 'కదా' అనియు నర్థము గలదు: మాఱొక్కందురింతేపో (భార. ఉ. I. 321);

ఇట్లే, చెల్లెఁబో (ఁబొమ్మ), మొద. తప్ప మనయందే పో విచారించినన్ (భాస్క. యు. 74); వారలు లేరఁటె పో (భార. విరా. III. 111); మారొక్కందు రింతేపో (భార. ఉ. I. 321); తగుననుఁ బో (భార. ఉ. III. 168); అతఁడ పో కురుసేనకు మేటి (భార. ద్రో. II. 65); 'పో' చేరి, కొన్ని యాశ్చర్యార్థకావ్యయము లేర్పడును: చెల్లంబో (భార. స్త్రీ. II. 104; ఇది 'చెల్లెంబో' కు రూపాంతరమై యుండును); నల్ల వ్రో (భార. విరా. V. 136 = మంచిదిపో); నల్ల వ్రె (భార. విరా. III. 99).

(ఊ) చెప్పము అను రూపమునందలి 'ప్ప' లోని యొక పకారమునకు లోపము వైకల్పికముగ నగును: మొదలొక్కని చెపుము (కళా. III. 276)- ఒప్పు, కప్పు, తప్పు, మప్పు, రొప్పు, లవై 'ము' వర్ణము చేరునపు డా ద్విత్వ లోపము కలుగదు. 'విప్పము' అనునది 'విపుము' అని యగునేమో తెలియదు.

(ఋ) 'ఇందము' (భార. విరా. V. 301); అనఁగా 'నే నిచ్చెదను. నీవు తీసికొనుము' అని యర్థము. ఈ రూపమునకు ధాతువేమో తెలియదు. వ్యవహారమున నేఁటికిని 'ఇంద' అని యున్నది. 'ఇదు' అను ద్రావిడ సర్వనామమునకు 'ఇందు' అను రూపాంతరము గలిగి దానిపై ప్రార్థనార్థమున వచ్చు అకారము చేరి 'ఇంద' అని యేర్పడియుండును. తక్కిన మువర్ణాంత ప్రార్థనార్థక క్రియల పోలిక నీ రూపముమీఁదను ము-వర్ణము చేరియుండును.

(ౠ) నేఁటి వ్యవహారమున 'పంతులుగారు చెప్పమన్నారు, వినమన్నారు, తినమని చెప్పినారు; మొదలగు రీతిగ వ్యతిరేకార్థ కోత్తమపురుష బహువచన క్రియలను ప్రార్థనార్థమున వాడుచున్నారు. ఇట్టి పలుకుబడి 'చెప్పవే, వినవే, తినరే' మొదలగు రూపముల సాదృశ్యమునఁ గలిగియుండును. వ్యవహారమున నీ రూపము లపరిహార్యములు.

(ౡ) 'ఏమి చెప్పమా, వాడింకా రాలేదు' అనునపుడు వక్త తన్నే, లేదా తన్నుఁగూడ, సంబోధించుకొనును.

(ఎ) దీర్ఘపూర్వ యువర్ణాంత ధాతువులపై గ్రంథములందు ప్రార్థనార్థమున నేకవచనమున 'ము' చేరును; కాని, వ్యవహారమున నేకవచనమున ధాతువుమీఁదనే ఇత్తు చేరును. చేరుచో పూర్వాచ్చునకు హ్రస్వమును యకారమునకు ద్విత్వమును గలుగును: 'యి' మీఁది యిత్తు లోపించుటయుఁ గలదు: ఏయు (ఎయ్, ఎయ్యి; వానికొక్క ఱెయ్యి): చేయు (చెయ్, చెయ్యి); తోయు (తొయ్, తొయ్యి); పోయు (పొయ్, పొయ్యి); మోయు (మొయ్, మొయ్యి).

'ఇచ్చు' ధాతువునకు వ్యవహారమున 'ఇయ్, ఇయ్యి' అని ప్రార్థనార్థక రూపములు గలవు.

వ్యతిరేక ప్రార్థనము.

(1) వ్యతిరేక ప్రార్థనార్థమున నేకవచనమున 'అకు (ము)' అని ధాతువు పైఁ జేరును: ఓడకుము (హరి. ఉ. III. 100); కినియకుము (భార. అను. I. 76); దురపిల్లకుము (భార. శల్య. II. 3 5); తెగంబొఱకు (భార. ఉ. III. 25); విప్పకుము (భాగ. VII. 159). ఇట్టిట్టని సొలవకు (భాస్క. అయో. 88). మొద.

(2) కమ్ము, తెమ్ము, పొమ్ము, రమ్ము లకు వరుసగ వ్యతిరేకార్థమున కాకుము, తేకుము, పోకుము, రాకుము, అని యగును. 'పోకుము' అనుటకు 'పోవకుము' అనియు రూపము గలదు. కాకుము (భార. శాం. VI. 227, 229). తేకుము (భార. భీ. III. 169). పోకుము. (భార. ద్రో. IV. 66. భాగ. III. 243). మొద.

(3) వెఱచు ధాతువునకు వ్యతిరేక ప్రార్థనమున 'వెఱవకుము' అనియే కాక 'వెఱకుము' అనియు నగును: (భాస్క. అర. II. 149).

(4) 'మఱచు' ధాతువునకు 'మఱవకుము' అని యగును. అందలి 'వ' లోపించి తత్పూర్వాచ్చు దీర్ఘమై 'మఱాకుము' (భార. ఉ. IV. 70; భాస్క. యు. 1767) అనురూపమును గలుగును. దీని సామ్యమున 'పంచాకు మయ్య, తోపించాకుమయ్య' మొదలగు గ్రామ్యములని కేతన వెక్కిరించిన రూపములును నొకవిధముగ సాధువు లగుచున్నవి.

(5) వ్యవహారమున 'చెప్పక!' 'చేయక!' మొదలగు రూపములు వ్యతిరేక ప్రార్థనార్థ కైకవచనమున వినఁబడుచున్నవి.

ఉభయప్రార్థనార్థకము.

(1) సాధారణముగ ధాతువుపై 'దము' అనుదానిని జేర్చుటవలన నుభయప్రార్థనార్థక క్రియ లేర్పడును: ఆడుదము, పాడుదము, వీడుదము, కూడుదము (భాగ. VII. 248). తాఁకుదము (భార. శల్య. II. 44). మొద. వ్యవహారమున 'ఆడుదాము, పాడుదాము' అని 'ద' మీఁది యుత్తునకు దీర్ఘము కలుగును: చూ. ఉత్తరాంధ్రము.

(2) (i) చు వర్ణాంతధాతువుల కుభయప్రార్థనమునఁ బ్రాచీనకావ్యములందు చువర్ణలోపముకాఁగా, లుప్తశేషముపై 'తము' అనునది చేరుచుండెను: కడతము (భార. ఆర. VII. 44). చూతము (భార. విరా. II. 89). నిలుతము (భార. విరా. I. 156); నడతము (భార. అశ్వ. I. 152); పనుతము (భార. ద్రో. V. 198); మొద.

(ii) -ంచు, -ఇంచు, లంతమందుగల ధాతువులకు నుభయప్రార్థన మున చువర్ణముమాత్రము లోపించును. అనుస్వారము నిలుచును. దానిపై 'తము' చేరును: ఈసడింతము, ఉంకింతము, అలవరింతము, ఉంతము, దంతము, త్రుంతము, త్రెంతము, ముంతము, వంతము, నింతము, నొంతము, మొద.

కొన్ని -'ంచు' అంతమందుగల ధాతువులపై నీకార్యము కలుగునో కలుగదో తెలియదు: అంచు, ఇంచు, ఎంచు, కుంచు, కొంచు, నంచు, అను వానిపై 'దము' చేరును.

(iii) 'చ్చు' అంతమందుగల ధాతువుల కుభయప్రార్థనమున 'చ్చు' లోపించి, 'త్తము' అనునది చేరును: విత్తము, వ్రత్తము, ఇత్తము, చూత్తము (భాగ. VII. 249). చూత్తుముగాక (భార. విరా. V. 7).—ఇచ్చే, ఉచ్చు, క్రొచ్చు, చచ్చు, తెచ్చు, వచ్చు, విచ్చు, అను ధాతువులకును గలుగును.—ఎచ్చు, హెచ్చు, త్రచ్చు, ల కీకార్యము గలుగదు. వానిపై 'దము' చేరును. *. (i), (ii), లలోని యన్నిధాతువులమీఁదను నర్వాచీనకాలమున 'దము' చేరిన యుభయప్రార్థనార్థకరూపములు కాన్పించుచున్నవి.

(3) ను వర్ణాంతధాతువులగు అను, * ఉను, కను, కొను, తిను, విను, లపై నుభయప్రార్థనమున 'దము' చేసినపుడు 'ను' లోని యచ్చు లోపించును : అందము, ఉందము, కందము, కొందము, తిందము, విందము, అందము (భార. అను. V. 347); మొద.—చను, మను, లపై నీకార్యము గలుగదు.

(4) యు-వర్ణాంత ధాతువులపైఁ దొలుత 'దము' చేరుచుండెను. కాని, యర్వాచీనకావ్యములందు యు-వర్ణము లోపింపఁగా లుప్తశేషముపై 'తము' చేరుచుండుటయుఁ గాన్పించుచున్నది.

(5) ఉభయప్రార్థనార్థమున 'పోవు' ధాతువు వువర్ణము వైకల్పికముగ లోపింపఁగా లుప్తశేషముపై 'దము' చేరును. నన్నయ పోవుదము, పోదము, అను రెండు రూపములను వాడినాఁడు. తిక్కన 'పోవుదము' అను రూపమును వాడినట్లు కానరాదు. పోదము (భార. విరా. III. 123; IV. 69, 247; V. 220. ఉ. III. 209; ద్రో. I. 248; అశ్వ. I. 152; మా. I. 126).

పదము, పొదము, పద, పొద, అను రూపములును గాన్పించుచున్నవి. వీనికిని పోవుదము, పోదము లకును నర్థభేదము గలదు. ఇవి యేకవచనరూపములు; కేవల మధ్యమపురుష యోగమున వచ్చునవి. పోవుదము, పోదము లు బహువచనరూపములు. నీవును, నేనును గలిసి పోవుదమని యర్థము గలవి. పదము, పొదము, పద, పొదలకు, నీవు ముందఱపో, నేను (మేము) నీ (మీ) వెంట వచ్చెదను (ము), అని యర్థము. పదమా ...గోదావరీ. (భీమ.

III). ముల్లుదీసి కొట్టడఁచిన చందమాయెఁ బదమా యెలదోఁటఁ జరింప కింటి కిన్. (మను. III.) పొదము (భార. విరా. IV. 30). పొదమా పరికింత మలరు పొదమాటునకున్ (అచ్చ. రా. అర.), పొదమీ స్యందనముఁగొనుచుఁ బురమునకధిపా (భాగ. X. II; పదము, పొదము, లతుది మువర్ణమేకవచనమును దెలుపుటచేతనే 'వినుము, వినుఁ' అనునట్లు పద, పొద, రూపములును గలిగినవి. వీనిలో 'పొద' ప్రాచీనరూపము. పొదపొదము (భార. కర్ణ. II. 313) నేఁడు వ్యవహారమున నున్నదో లేదో తెలియదు. 'పద' నేఁడు సర్వత్ర వ్యవహారమున నున్నది. మువర్ణముతోడి రూపములు వ్యవహారమున లేవు. మువర్ణ మేకవచన బోధకము గావున, దానికి డుజ్వర్ణముతోడి బహువచన రూపములును గలిగినవి: పదండు (భాస్క. కిష్కి. 641); పొదండు (పా. సో. బస.); ఒండొరుమీఱి పొదఁడు పొదఁడు (అచ్చ. రా. యు.)

ఉభయ ప్రార్థనార్థకమైన బహువచన 'ము' వర్ణకముగల రూపముల కును మఱల డుజ్వర్ణకముతోడి రూపాంతరములు ప్రాచీనకవుల గ్రంథము లందు, ముఖ్యముగ శివకవుల గ్రంథములందు కాన్పించుచున్నవి: వెదకుదండు (భాస్క. కి. 641); చెప్పుదండు (పా. సో. బస. పు. 149); చెఱుపుదండు (పా. సో. బస. పు. 174); పోదండు (పా. సో. బస. పు. 179); చూతండు (పా. సో. బస. పు. 215); ఇట్లే, పాల్కురికి సోమన తన పండితారాధ్యచరిత్రమున 'పడుదండు, ఉండుదండు, తీర్తండు' మొదలగు రూపములును బ్రయోగించెను. 'పదండు' అనుటకు 'పొదరు' అనియు నాతఁడు ప్రయోగించెను. 'ప్రత వడ్డనూటలఁ దమ నేర్పుసూపుట' కర్వాచీనకవులును నిట్టి ప్రయోగములను జేసిరి.

(6) పదము, పొదము లు నేఁటి వ్యవహారమున లేవు; 'ఇందము' వ్యవ హారమున 'ఇంద' అయినది; తక్కిన యుభయప్రార్థనార్థక రూపముల త, ద, వర్ణకముల యత్తునకు వ్యవహారమున దీర్ఘము కలుగును; స్తంభంబులోఁజూప రా చూతాము (ఒం. రఘు. శత. 104); ఇట్లే, చేదాము, పోదాము; వ్యవ హారమున 'తెత్తాను, తెద్దాను; చేద్దాను, మొదలగు రూపవిశేషములును గలవు.

ప్రార్థనార్థకము: బహువచనము.

(1) ప్రార్థనార్థమున నేకవచనమునఁ బైని వివరించిన రూపముల తుది ము, మ్ము, వర్ణకముల స్థానమున డుజ్జును జేర్చుటవలన ప్రార్థనార్థక బహు వచన రూపము లేర్పడును: ఉదా.

ఎట్టులైన నగుఁ డందాఁకఁ (భార. శల్య. II. 100); ఆఁగుఁడు (భార. ద్రో. V. 145); మాకుం గుడుమిం డిదె మీరు వ్రక్కఁగొనుఁడు (భార. ఉ.

I. 312); తాల్మినెడలకుండుఁడు (భార. మౌ. I. 137); సంతనకట్టుఁడు (భార. ఆర. VI. 200); మీరమ్మికొనుఁడు సేయువెలలకు (భార. అను. II. 265); కైకొనుఁడు (భార. భీ. III. 237); తీర్చికొనుఁడు తన తన వాహనములు (భార. విరా. V. 89); మననువచ్చినన్ని దినములు నలుపుఁ డిచ్చోట (భార. విరా. I. 207); నాకుఁ జెప్పుఁడు (వరాహ. IV. 132). చెప్పుఁడటన్నఁ (సమీ. IV.4). తఱుముఁడు (భార. భీ. II. 150). నుయోధను చెఱ తలుఁగుండు (భార. ఆర. V. 409). పొదువుఁడు (భార. భీ. II. 372). విడ్వుఁడు (భార. ఆర. VI. 416). వీని వధించి రండు (భాగ. VII. 187);-పదఁడు (నిర్వ. VI. 92). పోదఁడు (భాగ. V. i. 983).- వేసరకుఁడు (హరి. పూ. V. 232); మొద.

(2) ప్రార్థనార్థక డుజ్వ్యర్థకము ము-వర్ణకమువలె సాధారణముగ లోపింపదు. ఆమ్రేడితము పరమగునపుడు మొదటి క్రియయందలి డుజ్జు వైకల్పికముగ లోపించును: విడు విడుఁడు (భాగ. VIII. 200). పద పదఁడు (నిర్వ. VII); మొద.

(3) 'తలఁగు' ధాతువు ప్రార్థనార్థక బహువచన రూపమగు 'తలఁడు అనియు నుండును: తలఁడు తలఁడు (భాగ. V. i. 1371); దీని కేకవచనమున 'తలము' అని యుండునేమో తెలియదు. 'తల ! తల ! ' అని యొక కవి యేకవచనమునఁ బ్రయోగించెను.

(4) వ్యవహారమున ప్రార్థనార్థక బహువచనమున ధాతువువై 'అండి' అనునది చేరును: చెప్పండి, చేయండి ర (రా) ండి, పో (పో) ండి, మొద. వ్యతిరేక ప్రార్థనమున వ్యతిరేక ప్రార్థనార్థకైకవచనమున వచ్చు 'ము' వర్ణక స్థానమున 'అండి' ని చేర్చుటవలన వ్యవహారమున వ్యతిరేక ప్రార్థనార్థక క్రియ లేర్పడును: మఱువకండి, వదలకండి (రామతా. శత. 4).

సంప్రార్థనము: అత్యంతప్రార్థనము.

(1) సంప్రార్థననునఁ జేరు ము, డుజ్జులవై నీ క్రింది వర్ణములు చేరుట వలన సంప్రార్థన రూపము లేర్పడును:

i. అ: చెపుమ (భార. ఆర. V. 115. VI. 293. విరా. I. 67. భీ. III. 214); చెప్పుమ (భార. ఆర. VI. 4); రమ్మ (భార. ఆర. V. 29); చెపుఁడ (భార. ద్రో. II. 254); మొద.

ii. ఆ: ఆరయుమా (భార. ఉ. III. 267); ఊహింపుమా (భార. ఆర. V. 57); ఎన్నుమా (భార. ఉ. III. 264); చూడుమా (భాస్క. యు. 198); చెపుమా (భార. ఆర. V. 325; భార. విరా. I. 205; విరా. II. 233); చెప్పుమా (భార. ఆర. VI. 406. విరా. I. 44); తలఁపుమా (భార.

శాం. VI. 581). నిలువుమా (భార. సౌ. II. 92); నిశ్చయింపుమా (భార. ఆర. VII. 44. ఉ. III. 284); పొమ్మా (భార. విరా. V. 91); రమ్మా (భార. విరా. II. 89. ద్రో. V. 370); ఎఱింగియుండుఁడా (భాస్క. యు. 2861); ఊహింపుఁడా (భార. విరా. I. 231; భాగ. I. 291); చూడుఁడా (భాగ. VI. 112; హరి. పూ. IV. 33); చెపుఁడా (భార. విరా. I. 65; ఉ. IV. 271; భార. ద్రో. II. 237); చెప్పుఁడా (భార. ఉ. I. 154; భార. దో్. II. 260; భాస్క. యు. 2411); చేయుఁడా (భార. ఉ. IV. 90); విచారింపుఁడా (హరి. పూ. VIII. 63); మొద.

iii. ఇ: కొల్లగొనుఁడి, నమ్ముకొనుఁడి, నయమునుండి (రామతా. శత. 4); మొద.

iv. ఈ: అనుమీ (భార. ఆశ్ర. I. 123); ఉల్లంబుచ్చిపో నాడుమీ (భార ఉ. III. 97); ఎక్కుఁంపుమీ (హరి. పూ. VI. 22); కనుగొనుమీ (భార. విరా. V. 182); కనుమీ (భార. ఆర. IV. 280); కాన్పుమీ (భార. ఉ. I. 365); కొనుమీ (భార. ఆర. V. 311); చాకుమీ (భాస్క. యు. 1752); చెపుమీ (భార. విరా. II. 72);- 'చుమ్ము' కు 'చుము' అనురూపము వ్యక్తముగఁ గలుగదు; 'ఈ' చేరునపుడు 'మ్ము' ద్విత్వము వైకల్పికముగ లోపించును: చుమీ (భార. ఆర. V. 90; VI. 175. VII. 292; భార. విరా. I. 110, II. 287; భాస్క. యు. 2294;) చుమ్మీ (భార. ఆర. VI. 65; VII. 31; భార. విరా. I. 250; ఉ. II. 197); కలఁకఁ దక్కుమీ (భార. ఉ. III. 203); నిలుమీ (భార. ఉ. III. 24); పొందకుమీ (భార. ఆర. V. 434); మోసపోకుమీ (భార, ఆర. VII. 286); రక్షింపుమీ (భాస్క. కి. 321); విన్నవింపుమీ (భార. ఆశ్ర. I. 121);—అలుగకుఁడీ (భార. విరా. V. 123), ఇండీ (భార. దో్. II. 346); కనుఁడీ (భార. ఆర. IV. 355); 'చుండు' కు 'చుఁడు' అని వ్యస్తప్రయోగము లేదు; 'ఈ' చేరునప్పుడు 'చుఁడు' అని యగును: చుఁడీ (భార. విరా. I. 176); చుండీ (భార. భీ. I. 79; భార. ద్రో. I. 378; భార. శాం. VI. 330); చూడుఁడీ (భార. ఉ. I. 121); తెండీ (భార, విరా. IV. 47); దీవింపుఁడీ (భాగ. VII. 101); నోవకుఁడీ (భార. ఉ. I. 208); సందడిఁ బడకుఁడీ (భాగ. VII. 101); వినుఁడీ (భార. ఆర. IV. 355; భార. ద్రో. II. 277).

v. ఎ: (అ) 'ఎ' సాధారణముగ మధ్యమపురుష వ్యతిరేకార్థ కైకవచన క్రియారూపమువైఁ జేరును; కరుణింపవె (భార. ఆర. VI. 282); తీర్పవె (భార. ఆర. VI. 29); వినవె (భార. ఆర IV. 274. 302); కావరె (భార. ఆర. VI. 343); మొద.

(ఆ) 'చూడుము, చుమ్ము' అనుటకు 'చూ' అనియు రూపము గలదు (భార. ఆర. VII. 292; విరా. II. 312; ఉ. II. 76; భార. కర్ణ. III. 102; భార. భీ. III. 324); ఈ రూపముపై 'ఏ' చేరునప్పుడు 'వ' కార మాగమముగ వచ్చును; దానిపై 'ఏ' చేరును; చూవె; దీనికి 'చువ్వె' అనియు రూపము గలుగును (భార. ఆర. V. 5); మొద. 'చూవె' కు బహువచనరూపము 'చూరె' (భార. అశ్వ. II. 137, 148).

vi. ఏ: (అ) వ్యతిరేకార్థక మధ్యమపురు షైకవచనరూపములపై ఈవే (భార. ఆర. VI. 280); ఊఁబడింపవే (భార. విరా. I. 183); ఒనరింపవే (భార. ఆర. VII. 113); ఒసగవే (భార. శాం. III. 139); కావవే (భార. V. ఆర. 402; భాగ. VIII. 90); కైకొనవే (భార. ఆర. V. 150) చెప్పవే (భార. ఆర. IV. 262; భార. భీ. I. 214); చేయవే (భార. విరా. I. 21, 203); ఇచ్చిపుచ్చవే (భాస్క. యు. 302; భార. అశ్వ. III. 3); పోవే (భార. ఉ. IV. 24); మెలుపవే (చెన్నమల్లు శత. 7); రావే (భాగ. VIII. 90; భాస్క. ఆర. II. 260), వినవే (భార. ఆర. V. 91; VI. 171); కృపసేయరే (భార. శాం. II. 70); తివరే (భాగ. I. 476); *తివు; వరింపరే (భార. అను. II. 16); విడిపింపరే (భార. ఆర. V. 17).

(ఆ) ఏక. చూడుము = చూ+వ్+ఏ = చూవే. బహు. చూరే (భార. అశ్వ. II. 132); 'చూవే' కు రూపాంతరము 'చువ్వే' (భార. శాం. IV. 68).

(ఇ) 'అగు' ధాతువు వ్యతిరేకాభిహిత్పిశ్చమపురు షైకవచనరూపము 'కాదు'+ ఆ (ఏ) = 'కాదా (-దే); ఇవి ప్రశ్నార్థకరూపములు. వీనికి రూపాంతరము 'కదా (-దే); వీని తుదిదీర్ఘము హ్రస్వమయి 'కద' (దే) అనియగును: తండ్రీ నాకు ననుగ్రహింపఁగదె వైద్యంబు (మను. V.) ఈ రూపమున నున్న ప్రశ్నములు 'అవును' అను ప్రత్యుత్తరము నపేక్షించును. 'కదే' అనురూపమున్నంతక్రియలపైఁజేరి ప్రార్థనార్థకమగును. దయసేయఁ గదే (భాగ. X.) ప్రార్థనార్థమున'కదే' కు 'కదవే' యనియు రూపాంతరముగలదు. పురంబుఁజేరనింకెవ్విధిఁగాంతుఁ దెల్పఁగదవే (మను. II).

(ఈ) వ్యతిరేక ప్రార్థనార్థమునవచ్చు 'అకుము' పై 'ఏ' చేరునపుడు ము వర్ణము మకారమునకు వకారాదేశమగును. అడ్డపడకువే (భార. శాం. III. 297); విడుముసేయవే, నను విడనాడకువే (క్షేత్రయపద).

vii. ఆ: వ్యతిరేక మధ్యమ పురుష క్రియపై: చెఱకుఁబాపరా (భార. ఉ. II. 204).

viii. ఓ: వ్యతిరేక మధ్యమపురుష క్రియపై: ఓ యమునానది రావో, తేవో, తోయములు (హరి. ఉ. II. 89).

ix. (అ) మధ్యమపురు షైకవచన వ్యతిరేక క్రియారూపములపై అన్న, అమ్మ, అయ్య' మొదలగు పదములుచేరి యత్యంత ప్రార్థనమును దెలుపును; అన్న, అమ్మ, అయ్య, ల తుది ద్విత్వమునకు లోపమును గలుగును:

విల్లీవనా (భాస్క. అర.); చెల్లింపవనా (భార. మూ. I. 123); పోవనా (భార. అను. I. 218); రావనా (భాస్క. యు. 2277; భార. మహా. I. 51); పోవన్న (భార. ఉ. III. 348); ఎఱిగింప వమ్మ (భాస్క. యు. 115); చేయవమ్మ (భార. అశ్వ. V. 67); మానకువమ్మ (భాగ. I. 7); పట్టరమ్మ (హరి. పూ. V. 202); -ఆర్పరయ్య (భార. ఆర. V. 121); ఆశ్రయింప వయ్య (భార. ఉ. II. 321); కానవయ్య (భార. దో్. III. 110); తలఁగ వయ్య (భార. అశ్వ, III. 170); పఱుపకుమయ్య (భార. ఆర. V. 134); పలుకవయ్య (భాగ. II. 41); పుట్టవయ్య (భార. భీ. II. 267); పో్నుమయ్య (వృషా. శత. 89); బ్రదుకవయ్య (భార. ఉ. III. 341); మనవయ్య (భార. ఆర. VI. 64); రావయ్య (భార. భీ. III. 268); ఈ వలదయ్య (భార. అను. II. 270); వినవయ్య (భార. విరా. II. 73); భాగ. IV. 741); అనువరయ్య (భార. ఆశ్ర. I. 94); కావరయ్య (భాస్క. ఆర. 115); చనరయ్య (భార. ఆర. VI. 201); చేయరయ్య (భార. అను. I. 193); విడిపింపరయ్య (భాస్క. అర. 115); మొద. ప్రాచీనకావ్యములం దిట్లు వ్యతిరేకార్థక రూపములే ప్రార్థనార్థమునఁ గానవచ్చుచున్నవి. అర్వాచీనకావ్యములందు ప్రార్థనార్థక ముడుబ్బులమీఁద నాయా పదములు చేరియు రూపములు గాన్పించుచున్నవి.

(ఆ) వినఁగదయ్య (భార. ఆర. VI. 64); నీవకదయ్య (భార. ఆర. VI. 290); ఒంటిమైఁ జిక్కఁగదయ్య (భాస్క. కి. 355).

(ఇ) సాధారణ ప్రార్థనార్థక క్రియలపై: కావింపుమనా (భాస్క. అర. I. 115); పో్నుమయ్య (వృషా. శత. 89.)

x. ర, రా: (అ) వ్యతిరేక క్రియలపై: వినరా (భాగ. III. 656; సుమతి శతకమకుటము); వినరవేమ (వేమనశతకమకుటము); మొద.

(ఆ) 'ర'పై 'అన్న' మొదలగునవి చేరును: వలదురన్న (భార. దో్. V. 73); మొద.

(ఇ) తప్పనుమ్మర (భార. దో్. V. 324); చుమ్మర (భార. శాం. I. 89). మధ్యమపురుష తద్ధర్మార్థక క్రియలపై 'కాక, కాని' అను వానిని జేర్చియు సంప్రార్థనార్థమును దెలుపుటగలదు: అవధరింతురు గాక (భాస్క. యు. 175); పోదురుగాక (భార. దో్. II. 298); వత్తురుగాక (భాస్క. యు. 287); సత్కారంబుఁ గైకొనిపోవుదురుగాని (భార. ఆర. VI. 159).

VI. వ్యతిరేకార్థము.

'-అ' అనునది తెనుఁగున వ్యతిరేకార్థబోధకముగ నున్నది. దీనికిని సంస్కృతమందలి 'న' స్థానమున నఞ్-సమాసములందు పూర్వావయముగఁ జేరు 'అ'కారమునకును నర్థసామ్య మున్నను నా రెండిటికిని సంబంధములేదని కాల్డువెల్ల భిప్రాయ పడినాఁడు. సంస్కృతమున క్రియల నఞర్థముఁ దెలుపుటకు 'న' అను నవ్యయమును బ్రత్యేకముగఁ గ్రియలతోఁ జేర్చి చెప్పుదురు. ఈ 'న' వర్ణము వ్యస్తముగ నిలిచియుండును; దానిని గ్రియకు దగ్గఱగ నుంచ వలె ననుు నియమము లేదు. తెనుఁగున వ్యతిరేకార్థ బోధకమగు 'అ' వర్ణము క్రియారూపములందు ధాతువులమీఁదఁ జేరఁగా దానిపై సర్వనామబోధక ప్రత్యయములు చేరి, యట్లేర్పడిన క్రియారూప మఖండముగ నిలుచును. సంస్కృతమునందలి వ్యతిరేకార్థబోధక రూపములకును ద్రావిడభాషలయందలి రూపములకును నిట్టి భేద మున్నను సంస్కృతముతో సంబంధించిన కొన్ని యార్యనికార్య భాషలయందు ద్రావిడభాషలయందువలెనే నఞర్థకచిహ్నము లగు 'అ', 'న' అనునవి క్రియారూపములందుచేరి, వానినుండి వేఱుచేయరాక యున్నవి. సింధీభాషయందును, నేపాలదేశభాషయగు ఖాస్-కురాభాష యందును నిట్లున్నదని లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియాలో తెలుపఁబడినది. ఈ రెండు భాషలును పైశాచీభాషా లక్షణములను గలిగియున్నవి. ప్రాకృత లాక్షణికు లీ భాషలు మాట్లాడఁబడు ప్రదేశములు పిశాచజనాక్రాంతములని తెలిపియున్నారు.

ఈ క్రింద తెనుఁగునందలి వివిధములగు వ్యతిరేకార్థక రూపములు వివరింపఁ బడుచున్నవి:—

(1) వ్యతిరేక భావార్థకము.

i. వ్యతిరేక క్త్వార్థకరూపములపై భావార్థక క్రియాజన్యవిశేష్యములఁ జేర్చుట:—చేయకుండుట, చెప్పకుండుట, మొద.

ii. ధాతువుపై వ్యతిరేకార్థక 'అ' వర్ణమును, దానిపై 'ఇమనిచ్' ప్రత్యయముతో సంబంధించిన భావార్థబోధక 'మి' వర్ణమును జేర్చుట: ఏమిని జేయనీమి (భార. ఉ. II. 13); వినమిభావించి (భార. విరా. II. 44); వినీవినమిన్ (జైమి. భా. IV. 116); మొద.

(2) వ్యతిరేక క్త్వార్థకము.

i. ధాతువుపై వ్యతిరేకార్థబోధకవర్ణమును దానిపై "క" వర్ణమును జేర్చుటవలన వ్యతిరేక క్త్వార్థకరూపము లేర్పడును:—అదరక (నిర్వ. VI. 6). అనక (భార. విరా. I. 254); మొద.

ii. 'చు', 'ఇంచు' వర్ణము లంతమందుగల కొన్ని ధాతువులపై 'వ్యతిరేకార్థక 'అ'వర్ణము చేరునపుడు చకారమునకు వకార మాదేశమగును. అనువానింపక (భార. ఉ. IV. 247); ఉనుపక (భార. ద్రో. II. 105); ఓవాటింపక (భార. ద్రో. III. 45); కారింపక (భార. ఉ. I. 314); డింపక (భార. విరా. I. 95, 104); తొడరుపక (భార. విరా. I. 127); సైపక (భార. విరా. V. 105); సైరింపక (భార. ద్రో. IV. 279); మొద.

iii. కొన్ని చువర్ణాంతధాతువులపై వ్యతిరేకార్థ కావర్ణము చేరునపుడు చకారమునకు వకార మాదేశమగును. ఓర్వక (భాగ. VI. 276); వెఱచఱవక (భార. ద్రో. I. 266);— చొలవక (భార. సౌ. II. 69), ఇది 'చొలయు' ధాతువునకుఁగాక 'చొలచు' అను నష్టధాతువునకు వ్యతిరేకక్త్వార్థక రూపము. నేర్చు, నేర్వక; మొద.

iv. 'చ్చు' అంతమందుగల ధాతువుల వ్యతిరేక క్త్వార్థకరూపములు వివిధములుగ నుండును:

(1) ఇచ్చు—ఇవ్వక, ఈయక, ఈక. (భా. విరా. I. 132; ఉ. IV. 878; ద్రో. V. 275; అశ్వ. I. 173; భాస్క. యు. 270, 2245); మొద. నేటివ్యవహారమున 'ఈక' పామరజన వ్యవహారమునఁగలదు. 'ఇవ్వక' అనునది యుత్తమజనవ్యవహారమునఁ గలదు.

'ఇయ్యక' అనియు వ్యవహారమునఁ గలదు; ఇది గ్రంథములందు కానరాలేదు.

(2) గు (క్రు?)చ్చు- గుర్వ్వక (ప్రాచీనము), గు (గు)చ్చక (ఆధునికము); (3) కొచ్చు- వ్యతిరేక క్త్వార్థక రూపము? (4) చచ్చు- చావక (భార. శాం. I. 213); చాక (భాస్క. అర. II. 138); (5) చొచ్చు- చొరక; చొచ్చు ధాతువునుండి పుట్టిన కొన్ని రూపములు నేటి వ్యవహారమున నున్నను 'చొరక' అనునది నిత్యవ్యవహారమునుండి లోపించినది. 'నీరు చొరక లోతు తెలియదు, మొదలగు సామెతల మూలమున మాత్ర మది యింకను వ్యవహారమునఁ గొలఁదిగ నిలిచియున్నది. (6) త్రచ్చు - త్రవ్వక; ఈ రూపము 'త్రవ్వు' నుండి పుట్టినదని యైనను జెప్పవచ్చును. (7) తెచ్చు- తేక (చనుదేక తక్కినఁ - భార. భీ. I. 157); (8) నచ్చు - నచ్చక (9) నొచ్చు- నొవ్వక, నోవక, నోక (10) ప్రుచ్చు—ప్రువ్వక (ప్రాచీనము); పుచ్చు=ప్రుచ్చు—పుచ్చక (ఆధునికము); పుచ్చు = పంపు—పుచ్చక; (11) మెచ్చు—మెచ్చక (12) వచ్చు—రాక (నిర్వ. VIII. 24; భాగ. VII. 72); మొద. 'వర్' ద్రావిడ ధాతువు. * 'వరాక' పూర్వద్రావిడ వ్య. క్త్వా.

రూపము; ఊత మొదటి యచ్చుమీఁదనుండి రెండవ యచ్చుమీఁదికి మార్పు; ఆద్యక్షర లోపము. (13) వ్రచ్చు—వ్రచ్చక, (14) విచ్చు—విచ్చక, (వివ్వక?).

v. కొన్ని ధాతువుల వ్య. క్త్వా. రూపములు:—

(1) అగు—కాక (భార. ఆర. VI. 72; VII. 9; విరా. I. 197); మొద. 'అగు'కు ద్రావిడ వ్య. క్త్వా. రూపము *అగాక; ఊత మొదటి యచ్చుమీఁదనుండి రెండవ యచ్చుమీఁదికి మార్పు; ఆద్యక్షర లోపము—'కాక'కు వివిధార్థములు: ఓర్చిన మఱికాక = ఓర్వకున్న యెడల (భార. ఆర. VI. 72); కాక = వికల్పమున (భార. ఆర. VII. 9); కాక = కాని (భార. విరా. I. 215); ఉరవడికిం గాక = తాళలేక, నిలువలేక (భార. ద్రో. I. 387); అదియునుం గాక (మఱి యొకటి కూడ, భార. ద్రో. IV. 38); కడవం గాక = కడవఁజాలక (భార. కర్ణ. II. 68); మందుగాక = మందువుగాని (భార. శల్య. II. 52); కాక = కానీ (నిర్వ. VI. 85);—ఇట్లు సందర్భమును బట్టి 'కాక' కర్థములు మాఱుచుండును.

(2) *ఇల్, *ఇలు—నష్టధాతువు; ద్రావిడ వ్య. క్త్వా. రూపము. *ఇలాక * ఊత మొదటి యచ్చుమీఁదనుండి రెండవ యచ్చు మీఁదికి మార్పు; ఆద్యచ్చునకు వ్యత్యయము. ఆ + ఇ = ఏ; లేక (భార. ఆర. IV. 337; VI. 95; విరా. II. 128);—'లేక' వికల్పార్థకమును నగును: వాఁడు పోనైనను పోవును, లేక యుండనైనను నుండును; మొద. ఇట్టి యర్థ విశేషములను వ్యవహారము వలనఁ దెలిసికొనవలెను. '-*ఇల్, *ఇలు' అను ధాతువు వ్యతిరేకార్థము గలదని యందురు; కాని, యట్లనుట పొరబాటు; దానికి 'ఉండు, కలుగు' అనియే యర్థము. తక్కిన ధాతువుల మీఁదవలె దీనిమీఁదను వ్యతిరేకార్థమున 'అ' వర్ణము చేరును. కన్నడమున 'ఇల్ల'=లేదు. లేఁడు, లేవు, లేరు, లేను, లేము—అను రూపమునందును తుది 'అ'కారమే వ్యతిరేకార్థమును దెలుపునది. 'ఇల్లు' = గృహము అను పదము 'ఇల్' = ఉండు అను ధాతువు నుండియే కలిగినది. దానికి 'ఉనికి (పట్టు)' అని యర్థము.

(3) కొను—కొనక (భాస్క. యు. 1794); కోక (భాస్క. యు. 7767); 'న' వర్ణ లోపము పూర్వాచ్చునకు దీర్ఘము.

(4) అను—అనక. ఊత మొదటి యచ్చుమీఁద నుండి రెండవ యచ్చుమీఁదికి మార్పు. మొదటి యచ్చునకు వర్ణ వ్యత్యయము. అ + అ = ఆ; నాక (భార. విరా. I. 135. II. 210); మొద.

(5) కను—కనక. ప్రథమాచ్చునకు దీర్ఘము; 'కానక' (భార. ఆర. VII. 397. హరి. పూ. I. 15); మొద.

(6) దున్ను, రూ. దును—దునక (భార. శాం. II. 290). కాని, ఎన్ను—ఎనక. తన్ను— తనక, అను రూపములు లేవు.

(7) పోవు—పోవక (భార. విరా. II. 228.), పోక (భార. విరా. IV. 64. ఉ. III. 60, 107. IV. 223.) నేర్చు—నేర్వక, నేరక; మొద;

(8) కడచు—కడవక; 'వ' లోపము, పూర్వాచ్చునకు దీర్ఘము 'కడాక' (భాస్క. యు. 52, 136.); 'కడక' అని గ్రామ్యజనవ్యవహారము మొద. ఇట్లే, గెలక, పిలక, నిలక, మొద.

ఇట్లే, 'మఱాక' మొద. మఱాక, *వెఱాక, *ఏమఱాక, మొదలగు రూపముల దీర్ఘము హ్రస్వమగును: వెఱక (నమో. III. 118); మొద.

(9) వారక, ఊరక, మిన్నక మొదలగు నవ్యయములు *వారు, *ఊరు, *మిన్ను మొదలగు నష్టధాతువులనుండి పుట్టి యుండవలెను.

(10) ఒకప్పుడు వ్య.క్త్వా. రూపములను విశేష్యవిభక్తులకు మాఱుగను (వేగకనుందరవేగుటకు ముందర, భాగ. x. i. 955), విశేషణములుగను (కానరాక పగిది, నిర్వ. VIII. 24); రాజ్యము పాలులేక తీఱు=లేకుండు (ఉ. III. 102), వాడవచ్చును.

(11) వ్యతిరేక క్త్వార్థకరూపము లొకప్పుడు ద్రుతాంతములు కూడ నగును. ఆధారములేకను (భార. ఆది. IV. ఊఱడక్ దిగిచి, ఏమఱక్ సర్వకాలము (భద్రా. రామ శత. 8);—వ్యవహారమున ఊరకే, ఊరకనే; లేక్, లేకనే, మొద.

(3) వ్యతిరేకార్థక ధాతుజ విశేషణములు.

(1) ధాతువునై వ్యతిరేకార్థక చిహ్నమగు 'అ'వర్ణమును, దానిపై విశేషణత్వబోధక 'ఇ'వర్ణమును జేర్చుటవలన దెనుఁగున వ్యతిరేకార్థక ధాతుజ విశేషణము లేర్పడును. ఇవర్ణముచేరునపుడు వ్యతిరేకార్థ కావర్ణముపై 'క్' ఆగమముగా వచ్చును. ఆ పోవని (భాగ. X. II. 485); ఎఱుఁగని (భార. ఆశ్ర. I. 143); పెట్టనికోట, కట్టనియిల్లు (మానసబో. శత. 14.) మొద.

(2) కొన్ని 'చు' వర్ణాంతధాతువులపై వ్యతిరేకార్థ కావర్ణము చేరునపుడు చకారమునకు వైకల్పికముగ పకారాదేశమగును. అడఁచ(ప)ని, తాఁచ(ప)ని, దాఁచ(ప)ని, మలఁచ(ప)ని, తోచ(ప)ని, ఈసడించ (ంప)ని, చిగుర్చ(ర్ప)ని, మొద.

(3) కొన్ని చువర్ణాంత ధాతువులకు వ్యతిరేకార్థ కావర్ణము చేరునపుడు చకారమునకు బహుళముగ వకారమగును. పూవనికావని తరువులు (భాస్క. ఆ. 726, ఆధునికరూపము 'పూయని కాయని'). వార్వని (కాశీ. V. 214);

(ఆధు; వార్చని), వేల్వని (ఆధు; వేల్చని); తోఁకని (ప్రాచీ); తోఁకయని (ఆధు); అఱవని, కఱవని, కడవని, తోఁకవి, తిగువని, తివ్వని; ఏమఱచు, వెఱచు, మొదలగుధాతువుల చువర్ణము లోపించును. ఏమఱని, వెఱని (సమీ. II. 183); నేర్చు—నేరని (విక్ర. II. 179), గెలని.

(4) 'చ్చు' అంతమందు గల ధాతువుల వ్యతిరేకార్థక ధాతుజ విశేషణములు: అచ్చని,

ఇచ్చు—ఈయని, ఈని (ప్రాచీ.) ఇవ్వని (అర్వా.); ఇయ్యని (ఆధు); కుఱ్చు—కుఱ్వని (ప్రాచీ.), కుఱ్చని (అర్వా).

కొచ్చు—కొవ్వని (ప్రా). కొచ్చని (అర్వా.), చచ్చు— చావని (భాగ. VII. 214); చాని (ప్రాచీ.); చొచ్చు— చొరని (ప్రాచీ.) నేఁడిది వ్యవహారమున లేదు (భార. ఉ. II. 283); తెచ్చు—తేరని (ప్రాచీ. భార. విరా. I. 245), తేని; త్రచ్చు— త్రవ్వని; లేక, త్రవ్వు-త్రవ్వని; నచ్చు-నచ్చని; నొచ్చు-నొవ్వని, నోని; ప్రుచ్చు-ప్రువ్వని; పుచ్చు=ప్రుచ్చు-పుచ్చని; పుచ్చు=పంపు—పుచ్చని; మెచ్చు— మెచ్చని;నచ్చు(*వర్ ; ద్రావిడము:వరాని; ఊఁత మొదటి యచ్చుమీఁదనుండి రెండవయచ్చుమీఁదికి మార్పు, ఆద్యక్షర లోపము. రాని;—'రాని'కి సందర్భమునుబట్టి యర్థవిశేషములు గలుగుచుండును. చనరాని తటము = పోవుటకుఁగష్టమైన (భార.ఉ. II. 277); ప్రవేశింపరాని బంధురవ్యూహంబు=వీలులేని (భార.ద్రో.II. 296); వారొక్కొక్కరుండు గెలువరాని యట్టి జెట్టిశోదులు= సాధ్యముకాని (భార. ద్రో. II. 304.) చేయక పోవరానిది=తప్పనిది (భార. శాం. I. 154); ఎన్నరాని బన్నంబులు= శక్యముకాని (దశకు. VII. 111); గాలికిం దూరరాని యీరంబు=ఎడములేని (నైష. VII. 141); విడువరాని= విడునమననుపుట్టని (భాగ. I. 79); భటులకు రారాని లంక=చేరసాధ్యముగాని (భాస్క. యు. 201); పోరానిచుట్టము= విడువరాని, మిక్కిలి ప్రియమైన, దగ్గఱచుట్టము (హరి. పూ. VI. 124; ఉ. IV. 112); ఇట్లే యితర ప్రయోగములను బట్టియు వ్యవహారమును బట్టియుఁ దెలియవలెను.— వచ్చు—వచ్చని (వచ్వని ?); మొద.

(5) * ఒవ్వు-ఒవ్వనివారలు (భార. ఆర. VI. 16; భీ. II. 11); కను= *కాను—కానని (భార. విరా. II. 118); * వారు-వారని (భార. శాం. VI. 242); అగు—ద్రావిడము= అగాని; ఊఁత మొదటి యచ్చుమీఁదనుండి రెండవ యచ్చుమీఁదికి మార్పు, ఆద్యక్షరలోపము; పదాదిని సరళమునకుఁ బరుషాదేశము.—కాని— (i) దీనికి సందర్భమునుబట్టి యర్థభేదములు గలుగుచుండును. ఇట్టి చెడ్డపనులు నాకుఁ గానిపేరివి=నాపేరికిఁ దగనివి (భార. ఆర.V. 302); పదిలంబుకాని గుట్టంబులు = లొంగని (భార. విరా. IV. 95); కా

తెరువు=తగని (భార. విరా.II. 73); కానితెఱఁగు=ధర్మముకాని (భార.ఉ. II. 158); వినఁజవికాని పలుకులు=కూర్పని (భార. ఉ. III. 325. భీ. II. 282); చవికానియిందులకు (మను. III. 94); కానివాఁడు= అడ్డగింప శక్యముకాని వాఁడు (భార. ద్రో. III. 168); నేఁడు 'కానివాఁడు'= సమర్థుఁడు, దుష్టుఁడు; కానివారు= అసమర్థులు (భార. ద్రో. V. 105); కాని చనవు=కూడని, తగని (భార.కర్ణ. II. 271); పడఁగాని యిడుమ=అనుభవింప సాధ్యముకాని (భార. శల్య.II. 366); పడరానియిడుమ యనియు ననవచ్చును; కానికాలము=చెడ్డ, సరిగ జీవింప వీలులేనికాలము (భార. శాం. I. 185); వినఁగాని మాటలు=విని సహింపరాని (భాస్క. సుం. 222); కాని తలఁపు= ధర్మముకాని (భాస్క. యు. 1737); పలుకఁగానిపలుకులు=కూడని (హరి. పూ. VIII. 152); కానుకు గవ్వకైనఁ గొఱగాని=పనికిరాని, విలువచేయని (రామరాఘవ శత. 48); ii. 'కాని' అను రూపము 'తప్ప' అను నర్థమున నవ్యయమగును. పనులఁగాచి కానిబ్రదుక (భార. విరా. I. 285), పొద్దు గ్రుంకినమఱికాని పోవఁడొక్కొ క్కీడి; బలమునెల్లను దెగటాఁబఱపికాని తక్కఁడు (భార. విరా. V. 63); నిల్చినం గాని (భార. ఉ. II. 137); ఇట్లే (భార. ఉ. I. 169. శల్య. II. 281; శాంతి. II. 348. V. 626. VI. 29. అను. I. 113. III. 292). మొద.— (iii) 'కాని' వికల్పార్థకమగును. చెప్పెఁగాని (భార. అశ్వ. III. 130); (iv)'కాని' అవధారణార్థమున; వారలచేటగుఁగాని (భార. ఉ. III. 273);- (vi). 'కాని' పూర్వకథితార్థమునకు వ్యతిరేకార్థమును దెలుపును. చూడఁ జిన్నవాఁడు గాని యలంతులం బోయెడువాఁడుగాఁడు (భా. ద్రో. II. 104); ధీరులై పరగిరకాని (భార. ద్రో. II. 152); (vii) క్త్వార్థకమునై జేరి 'కాని' వ్యతిరేకక్త్వార్థబోధకమగును. ఆచరించికాని కుడువను (భార. శాం. I. 326);—ఇట్లే యాయాయర్థములను ప్రయోగములను బట్టియు వ్యవహారమును బట్టియుఁ దెలిసికొనవలెను.—

పోవు—పోవని, పోని (భార. భీ. II. 56. శల్య. II. 386. భాగ. III. 681.) మొద.

* ఇల్, * ఇలు—*ఇలని=లేని. మగఁడులేని మగువమాడ్కి (భార భీ. I. 62); పొనుగులేని శిఖ (భార. శాం. V. 95); ఒచ్చెములేని మచ్చిక (వృషా. శత. 105). లేఁగలేనిలేఁగటికుట్టి (భాగ. I. 395).

వ్యతిరేకార్థక క్రియలు.

I. వ్యతిరేకార్థక క్రియలకుఁ గాలభేదములేదు. అవి తద్ధర్మకాల సూచకములనియే చెప్పవలెను. ఇవి ధాతువునై వ్యతిరేకార్థక 'అ' వర్ణమును దానినైఁ దత్తత్పురుషవచనబోధక ప్రత్యయములును జేరుటవలన నేర్పడును:

(1) ఉత్తమ పురుషము : ఏకవచనము : ఇడను (భార. విరా. II. 154); ఊడ్పను (భార. ద్రో. II. 130); ఎఱుఁగను (భార. శాం. IV. 396); ఏలను (భార. విరా. I. 67); ఓపను (భార. శల్య. II. 74); ఓర్వను (భార. విరా. I. 148); కొనను (భార. భీ. III. 170); గెల్వను (భార. విరా. V. 284); చంపను (భార. ఉ. IV. 270); చాలను (భార. విరా. IV. 59); చేయను (భార. ఉ. III. 305); తేను (భాస్క. యు. 126); నేరను (భార. ఆర. IV. 364); పడను (భార. శల్య. II. 13); పుచ్చను (భార. ద్రో. II. 255); పోను (భార. ఆర. V. 13); పోవను (హరి. పూ. III. 44); మొద.

బహువచనము : చూడము (భార. ద్రో. III. 117); పడయము (భార. ఉ. III. 117); ఓపము (భార. భీ. II. 282); కానము (భార. ఆర. VII. 18); పడము (భార. ఆర. VI. 29).

(2) మధ్యమ పురుషము : ఏకవచనము : ఏమిర పనులని యూర్వవు (భార. కర్ణ. III. 221); ఎఱుఁగవు (భార. శాం. IV. 397); చేయవు (భార. ఆర. VII. 421); వినవు (భార. ఆర. VII. 296); (మెయి) కానవు (హరి. పూ. I. 131;) లేవు (భాగ. VII. 152); తలఁపవు (భార. విరా. II. 49); పడవు (భార. విరా. I. 278); చొరవు (భార. ఉ. II. 280); (చను) దేవు (భార. విరా. I. 186); తెప్పిలవు (భార. ద్రో. III. 160); ఏదవు (నిర్వ. I. 43); వాడవు, ఎండవు (భాస్క. ఆర. II. 418).

వ్యతిరేకార్థక మధ్యమపురుష క్రియారూపములు మహన్మహతీవాచక ప్రథమపురుష బహువచన రూపములవలెనే యుండును.

(3) ప్రథమపురుషము : మహద్వాచకము : ఏకవచనము : ఈఁడు' కాఁడు, రాఁడు, లేఁడు (భాగ. I. 283); ఓడఁడు (భార. విరా. V. 338); కందఁడు (భాగ. VIII. 245); వినఁడు, కానఁడు (భార. ఉ. II. 14); కాయఁడు (భాస్క. నుం. 217); కావఁడు (భార. అను. III. 338); కొనఁడు (భార. ద్రో. III. 298); క్రుంకఁడు (భార. విరా. II. 312); చాలఁడు (భార. విరా. I. 152); చిక్కఁడు (భాగ. I. 101); చేయఁడు (భార. ఉ. IV. 242); డాయఁడు = డయ్యఁడు (భాగ. VII. 153); తప్పఁడు (భాస్క. కి. 485); తివియఁడు (భార. ఉ. IV. 226); తేఁడు (భార. విరా. II. 330); పన్నిం పఁడు (భాగ. VIII. 96); పఱుపఁడు (హరి. పూ. V. 177); పొందఁడు (భార. శాం. VI. 320); పోవఁడు (భార. విరా. V. 63); పోఁడు (భార. విరా. II. 54); పోలఁడు (భార. ఉ. II. 160); శపింపఁడు (భార. ఆర. V. 19); మొద.

మహన్మహతీ వాచకము : బహువచనము : చాలరు (భార. ఉ. III. 335); పట్టరు (భార. విరా. I. 186); మొద.

అమహద్వాచకము : ఏకవచనము : ఆడదు, కూడదు, పాడదు, వీడదు (రామప్ర్భో శత. 89); ఒలయదు (భార. కర్ణ. III. 89); ఒసగదు (సిం. నార. శత. 74); ఓర్వదు (భార. విరా. I. 103); కలుగదు (భార. ఆర. VI. 82); కానదు (భార. ద్రో. IV. 50); కుడువదు (భార. విరా. II. 234); కొల్వదు (భార. విరా. I. 197); చొరదు (భార. విరా. I. 160); తడవదు (భాగ. I. 25); తేదు (భార. శాం. VI. 182); పోవదు (భార. ఆర. IV. 266); పోదు (భార. ఉ. III. 123); రాదు, లేదు (భార. ఉ. III. 378); ప్రువ్వదు (భాగ. VII. 12); మొలవదు (భార. విరా. III. 95).

మహతీత రానుహద్వాచకము : బహువచనము :ఆడవు, కూడవు, వీడవు, మొద.కాదు, రాదు, లేదు, అనువానికి సందర్భమునుబట్టి యర్థవిశేషములు కలుగుచుండును: పెక్కులు వల్కఁగాదు నీకు = నీవు పల్కఁగూడదు (భార. ఆర. VI. 156); సాధుల దూఱంగఁ గాదు = కూడదు (భార. విరా. II. 148); కాదు కూడ దనఁగల్గెనె = తగవుకాదు (భార. విరా. II. 257; V. 276); ఈడుగాదు = యుక్తముకాదు, తగదు .(భార. ఉ. I. 154); జూదపుసిరి యాసపడం గాదు = కూడదు (భార. ఉ. I. 316); కాదు వధింప నెట్టి శత్రునిన్ = వధింపరాదు (భార. భీ. I. 148); కాలముగాను దానికిన్ = కాలముకాలేదు (భార. భీ. I. 159); చే నిరతముగాదు గాండివము = ఉండదు (భార. భీ. I. 181); త్రెక్కొనఁగాదు = తెగఁజూడరాదు (భార. భీ. III. 306); కాదేనిన్ = కాకుండినన్ (భార. ద్రో. I. 35); వారల నమ్మంగఁగాదు చేత గుండెకాయ నిజిన = వీలులేదు (భార. శల్య. II. 379); కుడువక పోవఁ గాదు = శక్యము కాదు (భార. అశ్వ. I. 186); సంబంధముకాదు = పొందు వడదు (భాస్క. అయో. 14); ఇచ్చోటనేకాదు = మఱియొకచోటఁ గూడను (భార. విరా. I. 218); మొద. 'కాదు' అనుటకు 'అవదు' అను రూప ముత్తర సర్కారులలో వాడుకయుం దున్నది.

రాదు = శక్యముకాదు (భార. అను. III. 198); రెంటిబారికిం దప్పి పోవరాదు = శక్యముకాదు (భార. శాం. III. 204); ఎదురు చనరాదయ్యె = వీలులేకుండెను (భార. భీ. II. 57); పోనొల్ల ననంగరాదు అచటికూరకపోవను రాదు = కూడదు (భార. విరా. II. 91); చెంతఁజేరరా దీ శమీవృక్షంబు = శక్యముకాదు (భార. విరా. I. 164); ముద్దముట్టలేదు = అన్నము సహింపదు (మార్క. శత. 66); ఎవ్వరికిం గడవంగరాదు = సాధ్యముకాదు (నిర్వ.

IX. 74); మును శిశువు నేడిపింపక ముద్దుకాదు = కలుగదు (సింహా. నార. శత. 31); మొద.

పూసద్రాడు దుయ్యనులేదు = అభావము (హరి. పూ. V. 221), నీకుఁబోలేదు = పోవఁగాలము రాలేదు (భార. అను. V. 287); నీతోఁ బదరం బనిలేదు నాకు = కాదు (భార. శాం. IV. 409); నీవు సంపవలయునని లేదు= చంపువాఁడవు కావు (భార. భీ. I. 215); తప్పఁ గ్రుంకలేదు = కాలములేదు (భార. ఉ. IV. 191), నీ విటవచ్చు సెలవులేదు = ఇవ్వఁబడలేదు (భార. ఆర. VII. 235); కన్నది లేదు = చూడలేదు (నిర్వ. VI. 127).

II. వ్యతిరేక క్రియా రూపములెట్టి కాలమును సూచింపవు; ప్రత్యేకముగఁ గాలమును పురుషమును సూచింపఁబడినపుడు వ్యతిరేక క్రియారూపములపై 'అగు' ధాతువు క్రియారూపములఁ జేర్చుట గలదు: చేయనైతిని చేయమైతిమి; చేయవైతివి, చేయరైతిరి; చేయఁడయ్యెన్, చేయరైరి; చేయదయ్యెన్, చేయవయ్యెన్; వృష్టిలేదయ్యెన్, వృష్టిలేదవున్; ఎదురు చన రాదయ్యె (భార. భీ. II.517); కాని, చూడఁగాననైతి (భార. ఆర. VI. 361); ఎఱుఁగంగఁ జాలనయ్యెద (భార. విరా. IV. 363); ఏర్పఱుపనేరనయ్యెద (భార. విరా. V. 206); కానసయ్యెద (భార. నిర్వ. VI. 130); ఎఱుఁగలేనైతిన్ (భాగ. I. 123); నమ్మనయ్యెదన్ (భాస్క. యు. 2547); కానఁబడయమైతిమేని (భార. ఉ. III. 117); చెప్పరైతిరే (భార. భీ. II. 119); ఎఱుఁగఁ జాలరయ్యెదరు (భార. స్త్రీ. II. 23); కాని, లేఁడ (ర) గుచున్నవాఁడు (-రు), మొదలగు రీతి రూపములు కానరాకున్నవి.

(ఆ) సంపూర్ణక్రియారూపములపై 'అగు' ధాతువు వ్యతిరేకార్థక రూపములుజేరియు వ్యతిరేకార్థము కలుగును: ఎవ్వరికాలానాన్ను తప్పంగల వారము కాము (S. I. I. IV. 710); మొద.

(ఇ) వ్యతిరేకక్రియార్థక రూపములపై ఉండు, పోవు, మొదలగు ధాతువుల క్రియారూపములఁ జేర్చుటవలనను కాలమును పురుషమును సూచించుట గలదు: చేయకున్నాను, చేయనైతిని, చేయకుందును; చేయకపోతిని, చేయకపోదును; మొద.

పొరయకయున్నేనిన్ (భార. శాం. V. 154); మననుకందకయున్నే (భార. ద్రో. IV. 206); దినము తెగుదలరాత్రియే తేరకున్నె (భార. ఆర. V. 340); చూడకున్నాఁడను (భార. స్త్రీ. II. 127); ఆయువు మాల్పకుండున్ (భార. అను. IV. 96); మననువెట్టక యున్నది (భార. అను. V. 230): చూపకున్నది (భార. విరా. I. 176); కోల్కొన కున్నది బుద్ధి (భార. ఉ. IV. 90); మొద.

III. (అ) భావార్థక తద్ధర్మార్థక క్రియలపై ప్రశ్నార్థక చిహ్నములగు 'ఏ, ఏ, అ, ఆ' లు చేరి వ్యతిరేకార్థక ప్రత్యుత్తరము నపేక్షించును: ఇది పలుకగునే (భార. విరా. I. 299); ఎరవు సతమగునే (భార. ఆర. IV. 347); నరునందు భీష్మునియందుఁదక్కఁ గలుగునే యెందు నీయస్త్రబలము (భార. ద్రో. III. 134); ఇనుఁడఱచేత మాటువడు లెన్నడుఁగల్గునె (భార. ఆర. VII. 347); మెట్టునకుఁ జన్నె తరములువెట్టి చూడ (హరి. పూ. VIII. 70); నడుకందగునే (భార. భీ. II. 237); ఇట్టట్టనవచ్చునే (భార. ఉ. I. 297); వార్చునె మృత్యువు జనుల పనులు (భార. శాం. VI. 234); నన్నుసైఁచునె (హరి. పూ. V. 224); సహించునె నన్ మరుఁడు (భార. విరా. II. 296); మీరులేక వేగునె మాకున్ (హరి. పూ. V. 232).

(ఆ) వ్యతిరేకార్థక క్రియలపై ప్రశ్నార్థకచిహ్నములును, అయ్య, అమ్మ, అన్న, మొదలగు పదములును చేరియు భావార్థమును దెలియఁజేయును: ఇత్తలోదరిం జెందఁగఁ గాన్పుగాదె ఫలసిద్ధి (భార. విరా. II. 26); వారు సచ్చినచోటఁ బూరియున్ మొలవదె యింతకు (భార. విరా. III. 95); జనకాత్మజ రావణుచే గృహీతనై పోవదె = పోయెను (భార. ఆర. VI. 266); పైకొయిడనే = ఇడుదును (భార. విరా. II. 154), మే మధిక దుఃఖవహ్ని పాల్పడమయ్య = పాల్పడుదుము (భార. ఆర. VI. 29); అడిగిన యప్పుడ చెచ్చెరఁ గడిపిన పోనవ్వ (భార. ఆర. V. 13); పారణ యొనర్పఁదగదే (భార. ఆర. VII. 205); చాలదా (భాగ. IV. 94); ఇంతిం గాముం డిట తేఁడ యింతకు (భార. విరా. II. 330); ఇడుములఁ గుడువదె (భార. విరా. II. 234); నిన్నెఱుఁగనా (భార. శాం. IV. 396); నారె (భార. ద్రో. IV. 130); ఆఁగు వాఁడనె (భార. ద్రో. III. 113); పోవఁగవలదే (భార. ద్రో. III. 285); వేఁటరారె (వరాహ. II. 51); ఎఱుంగమి వెట్టరె (భార. ఉ. III. 102); నిను నగరే (భార. భీ. III. 250).

'కాదా' అనుటకు 'కదా', 'కద' యనియు, 'కాదే' అనుటకు 'కాదె, కదె' యనియు, 'కద' పై 'ఏ, ఏ' మొదలగువానిచేరి వగాగమము గలిగి 'కదవె, కదవే' అనియు రూపములు గలుగును; ఈ ప్రశ్నార్థక రూపములు 'అవును' అను ప్రత్యుత్తరము నపేక్షించును:

మానిమాటలు గదా సభలఁజెల్లు (భాగ. ఆర. IV. 201); మోదము నొందునే కదా (భాగ. III. 62); కన్నులులేని మా కన్నులుఁ గాళ్లు నీవ కదన్న (భార. ఆర. VII. 262); కలిమికి భోగములకదా ఫలము (భార. విరా. I. 140); మొద—'కదా' అనుటకు 'కా' అనియు రూపాంతరము గలదు: చావుమేలకా (భాస్క. యు. 2259); మీరిట మున్నగన్గొనని భూములెల్లవుగా

(విజ. వి. III.); కనిపించుకోవుగా, జాలిరాదాయెఁగా, అలుక రాదాయెఁగా (సిం. నార. శత. 34); మొద.

మ్రగ్గఁడు గదా = మ్రగ్గలేదు గదా (భార. ద్రో. II. 235); కురు సేనగదా = అందువా (భార. ఉ. II. 197); భూమితనూజఁగానము = కానలే మైతిమి (భార. ఆర. VII. 18); నేను గెల్వను = గెల్వలేదు (భార. విరా. V. 284); ముద్దటవమ్మా = ముద్దుకాదు.

క్రియారూపముల మీఁదనే కాక విశేష్యములమీఁదను ప్రశ్నార్థక చిహ్నములు చేరి వ్యతిరేకార్థమును బోధించును: తగవా (భార.అను. II. 200); ఇంత గఱవా (భార. విరా. IV. 20); నీ హాడెడునంత తక్కువనె (భార. శాం. III. 391); ఇతఁడు గేవల నరుఁడే (భార. విరా.I. 215); ఇట్టిదే (భార. ఆర. IV. 157).

(ఇ) వ్యతిరేకార్థక క్రియలతో 'ఏమి, ఎట్లు, ఏల, ఎక్కడ, ఎవ్వఁడు, ఏ', మొదలగు ప్రశ్నార్థకపదములుచేరి భావార్థమును బోధించును: ఈ పాతకం బేమిసేయదు (భార. ఆర. VI. 307); వారలయేపు నోపఁగానమెట్లు (భార.భీ. II. 282); నవ్వరెట్లు (భార. విరా. IV. 62); జయింపరెట్లు (భార. విరా. I. 52); శపింపఁడెట్లు (భార. ఆర. V. 19); మాట వుట్టదెట్లు (భార. ఉ. I. 79); శాప మీనెట్లు నీకు (భార. అను. II. 212).

ఏమి, ఎట్లు, ఏల, ఎక్కడ, ఎవ్వఁడు, మొదలగునవి భావార్థక క్రియల తోడను, విశేష్యములతోడను జేరియు వ్యతిరేకార్థమును దెలుపును: ఈ తిప్ప బోర్లఁబడిన నేమితినియెదవు (సిం. నార. శత. 29); మాకేమిటఁ గడమ (భార. ఆర. V. 115); చొరఁగానెట్లువచ్చు (భార. ద్రో. IV. 146); విధితో నెవ్వాఁడునేర్చు (భాస్క. అయో. 113); ఇంతకంటె వలయు వరంబెయ్యది (భార. ఆర. IV. 379); ఎఱుఁగనియట్లు లుండుటిదియే పురుషార్థము (భార. ద్రో. I. 223); అవియు నొక్క బ్రతుకులే (కళా. III. 30); చొత్తేర యుక్తంబిలో (శివర. IV. 75); శంకింపం బట్టాలొ (భార. ఉ. III. 103); పరశురామునిఁ గానఁబడయుట యెక్కడఁ గలుగు (భార. ఉ. IV. 290); నీ వెక్కడ బుద్ధి తెరువులెక్కడ (భార. ఆర. VII. 297); మొద.

(ఈ) రెండు వ్యతిరేకార్థక పదములుచేరి యత్యంత భావార్థబోధకము లగును: చూపకతక్కరు (భార. శాం. II. 360); కఱపక తక్కరు (భార. విరా. I. 116); మొద.

(ఉ) వ్యతిరేకార్థక క్రియారూపములపై ఎ, ఏ, అ, ఆ, అయ్య, అమ్మ, అన్న మొదలగునవి చేరి సంప్రార్థనమును దెలియఁజేయును: చూ. ప్రార్థనార్థక క్రియలు.

(ఊ) 'వలచు' ధాతువు వ్యతిరేకార్థకరూపము లేర్పడునపుడు దానికి 'ఒల్లు' సర్వాదేశమగును: ఒల్లమి, ఒల్లని, ఒల్లక; ఒల్లను (భార. భీ. I. 181; భాగ. II. 9); ఒల్లము; ఒల్లవు (భార. ఉ. III. 334); ఒల్లరు, ఒల్లఁడు; పాండవులు గౌరవులతోడి పగకు నొల్లరు (భార. ఉ. I. 233); ఒల్లదు, ఒల్లవు.

VII. నిషేధార్థక క్రియలు.

i. 'వలచు' ధాతువు వ్యతిరేకార్థక రూపమగు 'వలవదు' అనురూపము తుమున్నర్థకాన్నంత క్రియలపైఁజేరి నిషేధమును దెలుపును; 'వలవదు' కు వలాదు, వలదు, వల్దు, వద్దు, అనియు పరిణామ రూపములు గలవు: —

మసలవలవదు (భార. విరా. V. 80); ఎప్డు సెప్పవలదు (భార. ఆర. V. 318); చేయవలదు (భార. ఆర. VII. 4); చన్నుగుడుపన్ వల్దమ్మ (భాగ. X. i. 223); చూ. ఉత్తరాంధ్రము.

ii. వ్యతిరేక ప్రార్థనమందును బైరూపములు వచ్చును: వగవవలదు = వగవకుము (భార. ఆర. VII. 202); ఇతనిపై నలుగవలదు (భాస్క. యు. 1739); మనమునందు నితనిఁ గినియవలదు (భాస్క. యు. 2429), మొద.

iii. 'తగదు, ధర్మముకాదు' అను నర్థమునను బైరూపములు వాడఁబడును.

ఇప్పుడు మనమంత గాలు ద్రవ్వవలవదు (భార. విరా. V. 10); వగపు వలదు చిత్తంబులో నీకు (భార. ఆర. V. 323); ఇంతటి కెలసంబుఁ దీర్చ నేనియు వలదే (భార. ఆర. VI. 30); సైఁపవలదె (భార. ఆర. VI. 245); వగవవలదు (భార. ఆర VII. 202); ఈఁగవలదా (భార. ఉ. III. 201); వల దింత రజ్జులు (భార. కర్ణ. II. 23); అనఁగా వలదు (భార. శాం. V. 278); దీన సంశయము వలదు (భార. అను. V. 156); భుజింపఁగా వలదటోయి (శకుం. పరి. I. పు. 4); మొద.

iv. 'కాదు, కూడదు, చనదు' అనునవి తుమున్నర్థకాన్నంత క్రియల పైఁ జేరియు నిషేధార్థమును దెలుపును: చేయంగాదు, చేయఁగూడదు, చేయఁజనదు; మొద.

v. వ్యతిరేక క్త్వార్థక రూపము పై 'ఉండునది' అని చేరి నిషేధార్థమును బోధించును: చేయకుండునది, చెప్పకుండునది; మొద.

VIII. విధ్యర్థక క్రియలు.

i. ధాతువుల తుమున్నర్థకాన్నంత రూపములపై 'వలయున్' అనునది చేరి విధ్యర్థమును దెలుపును; 'వలయున్' అనుటకు 'వలెన్' అర్వాచీనరూపము: పీర్వవలయున్ (భార. విరా. III. 110); అఱుమవలయున్ (భార. విరా. V.

338); పోరనవలయున్ (భార. భీ. III. 216); ఇతనికి నోసరించి పోవవలయు (భార. ద్రో. IV. 12); పొత్తునఁగవలయు (భార. శాం. III. 527); మానస మూన్పంగ వలయు మహనీయధృతిన్ (భార. శాం. IV. 289); పోవ వలయున్ (నిర్వ. III. 42); మొద.

ii. ఒకప్పుడు 'వలయు' ప్రార్థనార్థక మగును: మాకుంగా వీనిని విడువ వలయు = విడువుఁడు (భార. ఆర. V. 433); నా బాల్యంబుఁ గరుణ సైఁప వలయు (భార. ఆర. VII. 334); ఆ చాలుట కోర్వవలయు = ఓర్వుఁడు (భార. విరా. III. 110); మొద.

iii. ఒకప్పుడు 'వలయు' కేవల తద్ధర్మార్థబోధక మగును: కోరెంగా వలయు (నిర్వ. IV. 8); నాకుఁ గల తెఱంగు సెప్పవలయున్ = నేను కల తెఱంగు చెప్పవలసి యున్నది (నిర్వ. VII. 98); కర్మము లెల్లం దార పెడఁ బాయవలయు (భార. భీ. I. 204); మొద.

iv. తద్ధర్మార్థక విశేషణముపైఁ దచ్ఛబ్దార్థక సర్వనామరూపములుచేరి విధ్యర్థబోధకము లగును: మీరు చాలియుండునది (భార. ఆర. VI. 71); మొద—'*' ఉను + న్ + అది = '*' ఉనునది = ఉన్నది = ఉండునది (భార. శాం. III. 239); చేనువాఁడు = చేయువాఁడు = వాఁడు చేయవలెను (S. I. I. V. 1152); అనుభవించి బ్రతుకువారు (S. I. I. IV. 698);—ధాతువుపై 'ఎడిది, ఏది' అనునవి చేరియు విధ్యర్థబోధకము లగును: చేయించ్చి (—ంచ్చె?) డిది; పుణ్యమునం బొందిద్ది (—ంద్దె?) డిది (S. I. I. V. 193); సుఖాన అనుభవించి (—ంచే?) ది (S. I. I. V. 166); చేరేద్ది (—ది?) (S. I. I. VI. 950); నూంకేఁది (S. I. I. VI. 1202); చేశి (—సే?) ది (S. I. I. IV. 659); మొద. చూ. ఉత్తరాంధ్రము.

ఆంధ్రభాషా చరిత్రము.

మూడవ భాగము.

ఆంధ్రభాషా చరిత్రము.

పదునొకండవ ప్రకరణము.

నన్నయకుఁ బూర్వకాలపు భాష.

నన్నయకుఁ బూర్వ మేడనశతాబ్దమువఱకు నాంధ్రభాషాస్వరూప మెట్లుండెనో తెలిసికొనుట కాధారములు గానరావు. ద్రావిడ భాషలకే కాక భారతీయభాషల కన్నిటికి నది యజ్ఞాతయుగ మనియే చెప్పవచ్చును. ఆ కాలమున వ్యావహారిక ప్రాకృతభాషలుమాత్రము ప్రచారమున నుండె నని మాత్రము చెప్పుట కవకాశ మున్నది.

ఏడవశతాబ్దము నుండియు శాసనములలోఁ గొన్ని గ్రామముల పేళ్లు కానవచ్చు చున్నవి. తక్కిన శాసనభాష యంతయు సంస్కృతముగనే యుండెను. కాని, రాను రాను తెనుఁగుభాగ మెక్కువగాఁ గల శాసనములును వెలువడఁ జొచ్చినవి. వానియందలి భాష నన్నయకాలపు భాషకుఁ గొంత విలక్షణముగ నుండును. ఆయా శాసనముల కాలమున వ్యవహారమందలి భాష యట్లే యుండి యుండవచ్చును. అట్టి శాసనములు నేఁటివఱకు బయల్పడిన వీ క్రింద కొంత వివరణముతోఁ బొందుపఱుపఁబడినవి.

జయసింహవల్లభుని శాసనము.

(క్రీ. శ. 633.)

జయసింహవల్లభుఁడు కుబ్జవిష్ణువర్ధనుని పుత్త్రుఁడు. తెలుఁగున నున్న శాసనములలో నెల్ల నిదియే ప్రాచీనతమ మైనదని యెన్నఁబడుచున్నది.

౧. స్వస్తి శ్రీమత్ సకలలోకాశ్రయ జయసింహు
౨. వల్లభ మహారాజులాకున్ ప్రవర్ధమానవిజయరా
3. జ్య సంవత్సరంబుల్ ఎణుంబొది అన్నేట్టి అమ్మఁపూర్ణ
౪. మ నాడ్డుం మ్లావిండిరాజులమట్లు కలివిముడిరాజుల్
౫. మ్లావిండి సముద్రరకై నాకుబణి సేసిన కల్చివీ
౬. టిరుల్లి మద్దికదు మూటికి విత్పత్తి ఉత్తరంబున పులో
౭. ంబున చెఱువు పడుమాఱికోటన్ ఎణుంబొదిపు(వు?)ట్టు ఆ
౮. ట్లిపట్టు సేను[*] తూర్పున కోటి తా (టు)తోంటళాయు పడువా
౯. రంబు ఇచ్చిరి పాఱపడువారంబు మ్లావి (ం) డీశ్వరంబున కళా

౧౦. కణ్డుగు మిచ్చి కుడుచువారు యిట్లకాను ఏవెఱుగు

౧౧. రు విత్పత్తి గాణంబు [న్దొ] ల్గొట్టు [నం] గాణంబు చువ్వు టూరు గాణంబు.

... ... వ్రచ్చినవారు బారణాసి వేవ్రు
... . లీడిన స (ము) ద్రంబును లా
... ... డిసెనవదికి
... ... రమఱ్ఛ

దీని తాత్పర్యమును వ్రాయుచు నొకరు "ఇది జయసింహవల్లభుఁడు తనకు 'బణిసేసిన' ఏ యుద్ధముననో సహాయము చేసిన మ్లావిండి రాజులకు 'విత్పత్తి' గ్రామము నిచ్చినట్లుగాఁ దెలుపుచున్నది" అని వ్రాసినారు. ఈ యర్థము సరియైనట్లు తోపఁదు. ఈ శాసనములోని తెనుఁగుమాటల యర్థమును ముందు నిర్ణయించి, తరువాత తాత్పర్యమును తెలిసికొనవచ్చును.

3. ఎణుంబొది = 80; అన్నేట్టి = అగు నేటి, అమ్మఁపూర్ణ మనాండు= అంబా పూర్ణిమ = గౌరీపూర్ణిమనాఁడు;

౪. మ్లావిండిరాజుల ముట్టు = మ్లావిండి గ్రామపురాజుయొక్క ప్రధానోద్యోగి; కలిముడిరాజుల్ = కలిముడిరాజు అను పేరు గలవారు.

౫. మ్లావిండి = మ్లావిండి గ్రామముయొక్క; సముద్రరకై = సముద్ధరణమునకు, బాగుచేయుటకు; నాకు బణిసేసిన = నాకొఱకు పనిచేసిన.

౫-౬. కల్చివీటి, రుల్లి, మద్దికదు, మూటికి = కల్చివీడు, రుల్లి, మద్దికదు అను మూడు గ్రామములకు, అనఁగా ఆ మూఁడు గ్రామములవారికిని; విత్పత్తి ఉత్తరంబున పులొ 2. ంబున చెఱువు పడుమాటి కోటన్ = విత్పత్తి అను గ్రామమున కుత్తరముగా నున్న భూమిలోని చెఱువు పడమటిప్రక్కను; ఎణుంబొదిపు(వు?)ట్లు ఆఁ. బ్లపట్టుసేను=80 పుట్లు ఆళ్లుపట్టుగల చేను;తూప్పు నకోటి = (ఆ చెఱువుకు) తూర్పుప్రక్క; తా (ఱు) తోంటళాయు పడువా ఁ. రంబు ఇచ్చిరి = తాటితోఁటల కల్లు గీచుకొను హక్కును ఇచ్చిరి; పాఱి పడువారంబు = తాటిఆకులమీఁది హక్కును; మ్లావి [ండీ] శ్వరంబున = మ్లావిండీశ్వర గ్రామమున, లేక మ్లావిండీశ్వరుని యాలయమున; ౧౦. కళా కణ్డుగు మిచ్చి = కళాకణ్డుగ మను పన్ను చెల్లించి; కుడుచువారు = అనుభవింప వలెను. (తక్కినభాగము ఎక్కువగా చెడిపోవుటచేత నర్థము స్పష్టముగా లేదు. విత్పత్తిగాణము, తొల్గొట్టుగాణము, చువ్వుటూరుగాణము, అను మూడు వాడల పేర్లున్నవి. 'వ్రచ్చినవార్లు బారణాసి వేవ్రు' అనుభాగము శాపవాక్యములోనిది.)

పై దానినిబట్టి యీ శాసనము జయసింహవల్లభునిది కా దనియు, అతని రాజ్యకాలమున వ్రాయఁబడిన దనియు, దానము చేసినవాఁడు మ్లావిండిరాజు యొక్క ఉద్యోగి యైన కలిముడిరాజు అనియు, దానము చేయఁబడినది విత్పత్తి కుత్తరమున నుండు చెఱువు ప్రక్కనున్న భూమియుఁ దాటితోఁటయు ననియుఁ దెలిసికొనవచ్చును.

మంగి దొగరాజుకాలపు లక్ష్మీపుర శాసనము.

(సుమారు క్రీ. శ. 675.)

౧. స్వస్తిశ్రీ మగిదొగరజుల ముడ్లు
౨. విట్రజుల ప్రతమరా
3. జ్యంబున కడువం [డ్లు]
౪. ల ఇచ్చిన రెండువటి
౫. మిరియమ్ము బోళ
౬. జకు తెంగరి పె
౭. డశిన రెండువట్టి
౮. పదేన్దుంబు ఆడ్లుప
౯. ట్టు ద్రుగ్గాదేవి నేలయు
౧౦. ఉఱువుటురి బోళ
౧౧. రెండుట్టియు తూఱ్పు
౧౨. ఈ రెండుట్టి ఱిచువరు
౧3. కళరేని బారనాసి
౧౪. వేగవిళాలు వేడ్లు
౧౫. ము వేశెఱువుళు
౧౬. వేవురు పతాను
౧౭. చమ్పిన చన్నంగు
... ...

అర్థము.

మగి దొగరజుల = మంగి దొగరాజుల = రెండవ మంగిరాజు, లేక మంగి యువరాజయొక్క; ముడ్లు = రాజోద్యోగి, మండలేశ్వరుఁగు (చూ. ముట్లు - జయసింహ వల్లభునిశాసనము; అహాదనకర శాసనము - 'ముడ్లు') అయిన; విట్రజుల = విట్రా జను పేరు గలవాని; ప్రతమ రాజ్యంబున = రాజ్యము ప్రథమ సంవత్సరమున; కడవండ్లుల ఇచ్చిన = కడవండ్లు అను గ్రామమున ఇచ్చిన; రెండువటి మిరియమ్ముబోళ = రెండుపుట్లు విత్తనములు పట్టు మిరియమ్ముబోళ అను పేరు గల పొలమును; జకుతెంగరి = జకుతెంగరి

అను పేరు గలవాఁడు; పెడశిన = పడసిన; రెండువట్టి పదేన్దుంబు ఆడ్లుపట్టు = రెండుపుట్ల పదునేఁదుము ఆళ్లు విత్తుటకు తగిన; ద్రుగ్గాదేవి నేలయు = ద్రుగ్గాదేవి నేల అను సంజ్ఞగల పొలమును; (దీనికి) తూఁర్పు = తూర్పునఁ గల; ఉఱువుటురిబోళ = ఉఱువుటురిబోళ అను పేరు గల; రెన్డుట్టియు = రెండు పుట్ల విత్తనములు చల్లుటకు యోగ్యమైన పొలమును. ఈ రెన్డుట్టి = ఈ రెండుపుట్ల నేలను; అచువరు = చెఱచువారు; కళరేని = ఉన్నయెడల; బారనాసి = కాశియందు; వే గవిళలు = వేయి కపిలగోవులను; వేడ్లము = వేయి యెడ్లను; వే శెఱువుళ్ళు = వేయి చెఱువులను; వేవురు పతాను = వేయిమంది బ్రాహ్మణులను; చమ్పిన చన్నం గు(డుచువారు) = చంపినతోవను (అనుభవింపఁ గలరు.)

పై శాసనముల పిదప ముఖ్యమైనది విష్ణువర్ధనుని 'అహదనకర' శాసనము. ఈ విష్ణువర్ధనుఁడు చాళుక్య విష్ణువర్ధనులలో మూఁడవవాఁడని (714-751) కొందఱును, నైఁదవ విష్ణువర్ధనుఁడని (847) కొందఱును దలంచుచున్నారు. ఇం దేది నిజమైనను నాశాసనము భాషావిషయమునఁ జాల ముఖ్యమయిన దని చెప్పక తీరదు. కాని, యీ శాసనభాష చాల దురవగాహముగా నున్నది. ఇందలి కొన్నియక్షరముల స్వరూపములనుగూర్చి భేదాభిప్రాములు గలవు. దాని యర్థనిర్ణయమునకుఁ గొందఱు ప్రయత్నించిరిగాసఫలమనోరథులు గా లేదు. ఈ శాసనమును జదివినవారిలో గడపటివా శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు. వారు చదివిన పాఠ మిక్కింద నుహరింపఁబడినది.

17. స్వస్త ప్రిథివి వల్ల వపట్టనబున ఊరి

18. వారు కరిగళ్ల వడవరికి ఊరిస్వాముళ్ ఇచ్చిన స్థితి రెండువాడల పట్టనావురకు

19. అరియు డగు తెఱెయు సిద్ధాయంబు దణ్డు దసపరాధబును సర్వ్వ బాదప


20. రియారువు ఊరు దాయసెసి ఇచ్చి దినికి వక్రంబు శెదు వచ్చిన వారు గళరెని ఊరి స్థితి


21. దప్పినవారు దినికి వక్రంబు వచ్చిన గచ్చురు రెండువడల ఎలెవు వరు లెముల ల


22. సినదియు చన్ను విరిపయి నాడువరు గల్గిన ఎళెముళ చెసిన సెయుడు సను

23. మహనబియుళ్ నరాళొక మహసత్థవుళ్ విరావవ మహనబి గజబం [సె]

అహదనకర శాసనము.







24. ల్లి నడుపుళ్ శమస్త భువనశ్రియ కనడిరజు బద్రపెరెయ ఊరిసనిన వ్రసివర

25. వయ్యోడి మాహానభిళ్ వయ్యోటి మహభిళ్ పనికొళు చెనెరక పళ్చిన వ్రసి

26. వయ్యోటి మహానభియుళ్ సకల కొన్తుకళ్ సవ్వలొక శ్రయ మహా సత్థవళ్

27. పెద్దళ్ నెరవద్య మహాసత్థవళ్ పసిడ్డిముద్లు వెటన్దల చరు వయ్య విష్ణువర్ధన మ

28. హసత్థవళ్ పనుఁజెవుల కొన్తుకళ్ అచ్చకుట్టివనియు కొన్తుకళ్ గజంబు సెద్లల

29. నడుపుళ్ ప్రిథిమి మహాసత్థవళ్ వెటన్దళ్ పొనికన్తి అము కొళ నడుపు విష్ణువర్ధన

30. మహాసత్థవల కొన్తుకలు నిరవద్యప్రిథివి కనడిరజుళ్ గునవన మహా నవియుళ్

31. ముద్దకళ్చికొళ్ రమిస్వరా ప్రిథివి మహాసత్థవళ అపయజనువ కాల కొణ్డుకళ్ కొరిన్దికొళ్

32. కరిగల ప్రిథివి మహాసత్థవల కొన్తుకళ్ నన్దిమహానవిల నడుపు శ్రీమహా

33. సత్థవళ సకలొక శ్రయ్య ప్రిథివి మహాసత్థవల టివకరయ్య పళ్చి

34. కొళ్ శ్రీజష్టి పెన్దటజి గన్తాన్తు.

శ్రీ శర్మగారు తాము చదివిన పాఠమునకుఁ దగిన కారణముల నిచ్చి యున్నారు. ఇవి సమంజసములుగ నుండుటచేత వారి పాఠమునే స్వీకరించి యీ శాసనము నర్థమును నాకుఁ దోఁచినట్లు తెలుపుటకుఁ బ్రయత్నించుచు నా యీ పదములకు లఘుటీక వ్రాయుచున్నాను.

పంక్తి. 17. స్వస్త = స్వస్తి; ప్రిథివి పలవపట్టనబున = పృథివీ పల్లవ పట్టనంబున; 'పృథివీ' శబ్దము 'శ్రీ' కారమువలెఁ బూర్వశాసనములలో ననేకస్థలములఁ గానవచ్చుచున్నది; పల్లవపట్టనము శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రులుగారు గుంటూరుజిల్లా రేపల్లెతాలూకాలోని 'పల్లపట్ల' గ్రామ ముగు నని యభిప్రాయపడినారు. 'పట్టనబున' ఇచట 'బు' వెనుక నున్నను లేఖకుఁడు వదలి యుండవచ్చును; లేదా, దాని నాకాలమున ననునాసి కోచ్చారణముతోఁ జదువుచుండి రని యైన ననవచ్చును. సంస్కృతమందలి తుది 'మ' కారమును తెనుఁగువారు బుగను, కన్నడులు 'వు' గను మార్చి

కొనిరి. కావునసే తెనుఁగున 'పట్టనంబు' మొదలగు రూపములును, కన్నడమున 'పట్టనవు' మొదలగు రూపములును గలిగినవి. తెనుఁగునఁ గూడ 'ము' వర్ణము 'వు' గ మాఱుట గలదు; చూ. పంక్తి 20, పరియారువు. ఈ పంక్తిలో 'పట్టనబు', పంక్తి 23, 'గజ్జబు' పంక్తి 19, దసపరాధబును, అనుపదములయందలి 'బు' వై చుక్క లేదు; కాని, 19. పంక్తి 'సిద్ధాయంబు' పంక్తి 21, 'వక్రంబు' పంక్తి 28, 'గజంబు' అను వానిలో 'బు' వైఁ జుక్క యున్నది. 'పట్టనబు', 'గజ్జబు' లలోఁ జుక్క లేకుండుట లేఖకప్రమాదము కావచ్చును. ఈ చుక్కయక్షరము తలవైఁ గుడివైపున నుండుటచే నా వర్ణము ననునాసికోచ్చారణముతోఁ జదువవలె నను నూహ కవకాశ మిచ్చు చున్నది.— 'పట్టనబున ఱూరివారు' = పట్టణమునందలి జనులు, ఇచ్చట 'సప్తమీ విభక్తి' యుండుట యాకాలపు భాషాసంప్రదాయము; నన్నయకాలమునను నిట్లే యున్నది. చూ. విశాఖవట్టనమున కోమటి; ఇట్టి స్థలములందు విభక్తిరూపము విశేషణరూపమున నుండుటచే సరళాదేశము రాదు.

పంక్తి 18. కరిగళ్ల వడవరికి = కరిగళ్ల వాడవారికి. ఈ శాసనమునందును మఱి కొన్ని శాసనములందును నక్కడక్కడ దీర్ఘచిహ్నములను వదలుట గలదు. కావున హ్రస్వ దీర్ఘరూపములలో నేది సరియైనదో తెలిసికొనుట కవకాశము లేదు. 'పల్లవర్, విణ్ణవర్, విల్లవర్' మొదలగు రూపములలో నజువమున నున్న 'అవర్' అను పదము తెనుఁగున 'వారు'గా కాన్పించుచున్నది. తెనుఁగునను 'వారు' ప్రత్యయముగా వాడఁబడినప్పుడు 'వా' హ్రస్వ మగుటయే కాక 'వు' గ కూడ మాఱును. చూ. ఆర్వురు, పలువురు, మొద. ఇచట 'వాడవరికి' అని చదివినను ద్రావిడసంప్రదాయమునకు భంగము రాదు. 'వడవరికి' అను పదమునకు 'ఒడయ' శబ్దముతో సంబంధముఁ గల్పించి శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రులుగారు 'దేవునికి' అని యర్థము చెప్పినారు. ఇది సరికాదు. ఆ కాలమునకు పదముల తొలి 'ఓ'త్వములు 'వ' కారములుగ మాఱలేదు. ఈ శాసనవిషయము దేవుని కొక గ్రామమును సమర్పించుట కా దనియు, రెండు గ్రామములవారు భూముల పంపకము విషయమునఁ జేసికొన్న యొడంబడిక యనియు నాయభిప్రాయము.— ఱూరి స్వాములళ్ = ఱూరిపెద్దలు; 'ళ్' అనునది బహువచనప్రత్యయమో, లేక లేఖకుఁడు లకారమునకు ళకారమును జెక్కెనో తెలియరాదు. ద్రావిడభాషలలో 'గళ్' ప్రత్యయమున 'ళ' కారమే యున్నది. ఆ కాలమున బహువచనప్రత్యయముగ 'ళ' కార ముండె నన్నను వింతగాదు.—'ఇచ్చిన స్థితి' = చేసిన తీర్పుస్థితి='Settled rule,' 'Sure or fixed decision,' 'Ordinance,' 'Decree,' 'Axiom,' 'Maxim,' (కిట్టెలు నిఘంటువు); రెండు వాడల పట్టనా

వురకు = రెండు వాడల ప్రజలకు; అఱవము. పట్టనవర్; కన్న. పట్టనదవర్; శ్రీ ప్రభాకరశాస్త్రులుగారు 'పట్టనావురకు,' అనుదానిని 'పట్టనవూరకు' అని మార్చి, 'వూర' అనునది 'ఊరు' అనుదానికి రూపాంతర మని చెప్పినారు. 'పట్టన'ను 'పట్టున'గా నేల మార్పవలెనో తెలియదు. 'వూర' అనుదానిలో 'వూ' తో పద మారంభించుటకుఁ దగిన యాకాలపు ఆధారములు లేవు. 'వూర' అని యీ పద మకారాంతముగా నుండుటకు 'తలవర, ఊర, చెరువ' మొదలగు రూపముల నుదాహరించినారు. ఇట్టి వానిలోని తుది అకార మేవార్థకము కాని ప్రథమైకవచన బోధకము కాదు.)

పంక్తి 19. తెఱె = తఱుగు; రాజునకు చెల్లింపవలసిన పన్నును తీసి కొని పోవుటకై మధ్యవర్తి కిచ్చునట్టి ధనము. ఈ పద మిప్పుడును కన్నడము నందు నానెమురూపముగా చెల్లించు నొక పన్నుకు పేరుగా నున్నది;—అరి = ధాన్యరూపమునఁ జెల్లించు పన్ను; ఈ పదము 'అరిగాఁపులు' అను శబ్దములో నున్నది;—డగు = తగ్గు = తఱుగు, గ్రామమువారు చెల్లింప వలసిన మొత్తము పన్నులో లోటు వచ్చినప్పుడు దానిని పూర్తి చేయుటకై విధింపఁబడిన పన్ను;—సిద్ధాయంబు (దీనిని 'సిద్ధాయబు' అని చదువనలె నేమో) = పంటలు పోయినను జెల్లింపవలసిన పన్ను;—దండు = రాజ సైన్యము గ్రామసమీపమునఁ గాని గ్రామములోఁ గాని విడిసినప్పుడు గ్రామమువారు చెల్లింపవలసిన పన్ను;—'దసపరాధబును', ఇచ్చట 'బు' పై చుక్కను లేఖకుఁడు వదలినాఁడు) = ఇది 'దశాపరాధము' అగునేమో. శ్రీ ప్రభాకర శాస్త్రిగారు 'దేశాపరాధ' మన్నారు. 'దేశాపరాధ' మనఁగా గ్రామముమొత్తముపై దండనగా విధింపఁబడిన పన్ను అని వారి యభి ప్రాయము; ఇది 'దశాపరాధ' మైనచో దశాపరాధము లేవో తెలియదు. ఇది నేటి 'దశబంధ'ముతో సంబంధించిన దేమో;—సర్వ్వ బాధ పరి యారువు = సర్వ బాధాపరిహారము = ప్రాకృతము: సర్వ బాధా పరి యారో;—

పంక్తి 20. ఊరు దాయసేసి: ఇచట 'దాయసేసి' అను దానిని 'దయసేసి,' అని దిద్దఁగూడదు. 'దాయ' = పంపకము;—ఇచ్చి = ఇచ్చిరి; ఇచట 'రి' వర్ణమును లేఖకుఁడు చెక్క మఱచె నని యైన ననవచ్చును; లేదా 'ఇచ్చి' యనునదియే సంపూర్ణక్రియ యని యైనను జెప్పవచ్చును. ఈ క్త్వార్థక రూపమే లింగ, వచన, పురుష వివక్ష లేక నేఁడును మళయాళమున భూత కాలక్రియగా వాడుకలో నున్నది. తెనుఁగుపిల్లల బాలభాషితములో నిట్లే వాడుక యున్నది;—దినికి = దీనికి;—'వక్రంబు' దీనిని 'వక్రబు' అని చదువవలె నేమో.) = అడ్డు, ఎదురు;—లేదు = లేదు ('ల' కు 'ళ' ఈ

శాసనమునఁ దఱుచుగ నున్నది.)—వచ్చినవారు = వక్రంబు లేక, ఆడ్డ వచ్చినవారు;—గళరెని = గలరేని = ఉన్నయెడల,—ఊరిస్థితి = ఊరి కట్టడి.

పంక్తి 21. దప్పినవరు = తప్పినవారు. 'ద' ఆదేశముగా వచ్చినది. 'అవరు' అని యుండినను దప్పులేదేమో.—దినికి వక్రంబు వచ్చిన = దీని కడ్డు వచ్చినయెడల;—గచ్చురు = నశింతురు (శ్రీ ప్రభాకర శాస్త్రులుగారు 'గచ్చురు = ఊరి రక్షకులు' అని యూహించి, యర్థము కుదురక 'గచ్చురకు' అని దిద్దుకొను మనిరి. ఇది సరి కాదు. తెనుఁగున 'క్రయ్యు, క్రాయు = నశించు' అను ధాతువు గలదు. పూర్వకాలమున నీ ధాతువు 'క్రచ్చు, కచ్చు' అని యుండవచ్చును. పూర్వము 'చు' కాంతము లయిన ధాతువులు తరువాతి కాలమున 'యు' కారాంతము లయినవి; చూ. మెఱచు; మెఱయు.)—రెండు వడల = రెండు వాడల;—ఎలెవునరు (శ్రీ ప్రభాకర శాస్త్రులుగారు దీనిని 'ఎలెమువరు' అని చదివి, దానిని 'ఏలే + మువరు' = ఏలునట్టి ముగ్గురు అధికారులు అని యర్థము చెప్పినారు. 'ఏలే' అను రూపము తెలుఁగునఁ బదునాల్గవ శతాబ్దమువఱకు నవతరించ లేదు. 'మువర'గు నా ముగ్గు రధికారులు నెవ్వరో తెలియరాదు. కావున నాయర్థము సరికాదు.) ఎలెవు = ఏలెము. దీనికి రూపాంతరములు 'ఏలేము, ఏలిదము, ఎల్లిదము.' ఎలెవునరు = ఎల్లిదము చేసినవారు, అతిక్రమించినవారు;—లెనులలసినదియు = లేములు + అలసి నదియు + లేములచే నలయుట, అనఁగా దుఃఖము ననుభవించుట;—

పంక్తి 22. చన్ను = చనును = కలుగును. 'చన్ను' అను క్రియలో ద్విత్వము విచార్యము. చన్, విన్, కొన్, ఉన్ మొదలగు ధాతువులవై ప్రశ్నార్థక మగు 'ఎ' వర్ణము చేరునప్పుడు నకారమునకు ద్విత్వము కలుగుట పూర్వాంధ్రభాషా సంప్రదాయము : చన్నె, విన్నె, కొన్నె, ఉన్నె—మొద. కాని 'ఉ' త్వము చేరునప్పుడును ద్విత్వము కలుగునా ?—(శ్రీ ప్రభాకర శాస్త్రిగారు తా మూహించిన యర్థముకొఱకు 'లేముల'లోని 'లే'ను విడిచి పెట్టవలసిన దని వ్రాసి, ముల = ఒక అధికారి అని చెప్పవలె నన్నారు. ఇది సరి కాదు.) విరిపయి నాడువరు = వీరిపయి నాడువారు = ఈ గ్రామములవారి నాజ్ఞాపించువారు; లేదా, విరి = పూవు, పూవువై నాడునట్టివారు, మృదు వగు నీకట్టడి నుల్లంఘించువారు, అని యైన నర్థము చెప్పవచ్చును. శాసనాం తమునందు సాధారణముగ నిట్టి మాటలే యుండును. చూ. "పాలనీయోభ వద్భిఃభావినఃపార్థివేంద్రాన్, భూయోభూయోయాచతే రామ చంద్రః";—గల్గిన = కలిగిన = ఉండిన;—ఎళెములచెసిన = ఎల్లిదములు చేసిన;—సేయుడు = చేయుట;—చను = ఒప్పును.

(ఇచ్చటనుండి యర్థము క్లిష్టముగానున్నది. పై వివరించినరీతిగా నర్థమును జెప్ప సాహసింప వీలు లేదు. అయినను ప్రయత్నించుట తప్పుగాదు.)

పంక్తి 23. మహనబియుళ్ (చూ; ఇదే పంక్తి. మహనబియుళ్ పంక్తి 25. మాహనభిళ్, మహబిళ్; పంక్తి 26. మహనభియుళ్; పంక్తి 30. మహనవియుళ్; పంక్తి 32. మహనవిల, ఇది షష్ఠీరూపము;—ఇవి యన్నియు నేకపదమునకు రూపాంతరములు. మహానభిజ్ఞుల్ ?, అభియుక్తుల్ ?, మహానాభుల్ ? = గొప్పవారు, అధికారులు, తెలిసినవారు, మొదలగు నర్థములలో నొకటి పొందవలెను;—నరాళోక = నరలోక; —మహా సత్థవుళ్ (చూ. పంక్తి 26. మహా సత్థనళ్; పంక్తి 27. మహా సత్థవళ్;—పంక్తి 28. మహసత్థవళ్; పంక్తి 29. మహసత్థవళ్; పంక్తి 30. మహసత్థవల (షష్ఠీరూపము); పంక్తి 31. మహసత్థవళ (షష్ఠీరూపము); పంక్తి 33. మహసత్థవళ (షష్ఠీరూపము); మహసత్థవల (షష్ఠీరూపము); ఇవి యన్నియు నేకపదమునకు రూపాంతరములు. వీనికి మూలము 'మహా సత్త్వుల్' అని కాని, 'మహా సార్థవాహుల్' అని కాని యుండవచ్చును. రెండవదే మూల మని నా యభిప్రాయము. 'మహా సత్త్వుల్' అయినయెడల 'మహా సత్థువుల్' అని యుండవలెను. పై రూపములలోఁ గొన్నిటిలో 'త్థ' అను వర్ణము కలదు; ఒక్కదానిలోను 'త్థు' అను వర్ణము లేదు. ఇది గాక 'సెల్లు; సెల్లల = కోమట్లు అను పదము లున్నవి.—విరాపవ ఇది యొక పురుషసంజ్ఞావాచకము కావచ్చును;—సెల్లికడువుళ్ (చూ. పంక్తి 28. సెల్లల నడువుళ్) సెట్లపెద్ద, కోమట్లపై నధికారి;—గజ్జబు ('బు' అనియుండు నేమో. లేఖకుఁడు చుక్కను విడిచి యుండును.) = గంజాము, పల్లిపట్లకు సమీపమున నున్నది; గజ్జబు (సె)ల్లి నడువుళ్ = గంజాము సెట్ల కులపెద్ద;—.

పంక్తి 24. శమస్త భువనశ్రియ కనడిరజు=సమస్త భువనాశ్రయ కన్నడరాజు;—బద్రపెరెయ = బద్రప + ఎరెయ = బద్రపరాజు;—ఊరి పనిన = ఊరికి పన్నిన = ఊరికి పంచిన= పంపఁబడఁగా; 'పనిన' కు రూపాంతరము 'పఱ్ఱిన' చూ. పంక్తి 25;—వ్రసిపర = కష్టపడినవారి;—

పంక్తి 25. వయ్యెడి = వయ్యేటి; 'వయ్యేఱు' కు ఔపవిభక్తిక రూపము; 'వయ్యేఱు' నేటి 'పల్లిపట్లు' కు సమీపముననున్న 'వుయ్యూరు' కావచ్చును;—పనికొళు = పనులు,—'కొళు' బహువచనప్రత్యయము. చూ. అఱవము, కన్నడము, మళయాళము,—'కళు';—చెనెరక = చేయనేరక = చేయ లేక; పఱ్ఱిన = పంపఁగా; వ్రసి = కష్టపడి ?—

పంక్తి 26. సకల కొన్తుకళ్ = సమస్తమును జయించినవారు, ('వ్రణకొళ్' ధాతువు, తెనుఁగు, కొను.) కొన్తుకళ్ = కొడుకులు, అని చెప్ప

వచ్చునుగాని యర్థము కుదురదు;—సవ్వలొకశ్రయ = సర్వలోకాశ్రయ, చాళుక్యరాజుల బిరుదము;

పంక్తి 27. పెద్దళ్ = పెద్దలు (పేర్, వెర్ = పెద్ద);—నెరవద్య = నిరవద్య = అనింద్య మయిన; చూ. పంక్తి 30. నిరవద్య; పసిద్ధిముద్లు = ధనాగారాధ్యక్షులు;—వెటన్దల చరువయ్య = ఇది యొకపురుష సంజ్ఞా వాచకము కావచ్చును; అయ్య = ఆర్య;—

పంక్తి 28. పసుఱేవుల కొన్తుకళ్ = పశువుల మేతబీళ్లను పట్టుకొన్న వారు; అచ్చకుట్టవనియు కొన్తుకళ్ = అచ్చకుట్టు అను స్థలమును పట్టుకొన్న వారు;—గజంబు సెట్ల నడుపుళ్ =గంజాము నందలి సెట్లి కులపెద్ద; సెట్ల= రెండు బహువచనప్రత్యయములు చేరి యున్నవి.

పంక్తి 29. ప్రిథిమి = పృథివి, చూ. తెనుఁగు, పుడమి;—వెటన్దళ్, పొనికన్టి అము, ఈ రెండును గ్రామనామములు కావచ్చును;—కొళ = గళ, బహువచనప్రత్యయము, షష్ఠీవిభక్తి;

పంక్తి 30. కొన్తుకలు, దీనికి కొడుకు లని యర్థము చెప్పవలెను;—గునవన = గుణావన, ఒకపేరు;—

పంక్తి 31. ముద్దకఞ్చికొళ్ = ముద్దకఞ్చి యను పేరు గలవారు; రమి స్వరా = రామేశ్వర;—అపయజనువకాల కొన్తుకళ్ = అపయజనువకాల అను స్థలమును పట్టుకొన్నవారు; కొరిన్ధికొళ్ = కొరిన్ధి యను స్థలమును పట్టు కొన్నవారు;

పంక్తి 32. కరిగల ప్రిథివి మహాసత్థవల కొన్తుకళ్ = కరి గల గ్రామ మహాసార్థవాహులను చేకొన్నవారు;—నన్ది, ఇది యొక పురుషుని నామము;—నడుపు = అధికృతుఁడు;—

పంక్తి 33. సకలొకశ్రయ్య = సకల లోకాశ్రయ;—టివకరయ్య పఞ్చికొళ్ = ఇదియొక పురుషనామము కావచ్చును;—

పంక్తి 34. శ్రీజట్టి వెన్దటట్టి గన్తాను = శ్రీయష్టి వెన్కటేశ్వర గండండు = వేత్రధరు లగు గొప్ప రాష్ట్రికూటుల నాయకుఁడు.

శాసనమందలి 23 నుండి తుదివఱకుఁ గల పంక్తులలో పల్లవపట్టణం బున ఊరివారికిని కరిగళ్లవాడవారికిని జరిగిన భూముల విభాగమును గూర్చిన కట్టడికి సాక్షులుగా నుండినవారి పేళ్లు వారివారి బిరుదాదులతోఁ దెలుపఁబడి యున్న దని నా యభిప్రాయము.

II. యుద్ధమల్లుని బెజవాడ శాసనము.

అహదనకర శాసనము తరువాత నాంధ్రభాషా చరిత్రవిషయమునఁ బ్రాచీనమని ప్రసిద్ధిఁ గన్నది యుద్ధమల్లుని బెజవాడ శాసనము. ఇది నన్నయకుఁ బూర్వమందలిదా యను విషయమున వాదోపవాదములు బహుకాలము నడచినవి. తుద కది నన్నయకు పూర్వపుదే యని స్థిరపడినది. నన్నయకుఁ బూర్వమున నుండిన అక్కఱలను తెనుఁగుపద్యములరూపమున నీ శాసనమున్నది. దానినీక్రింద పొందుపఱుచుచున్నాను.

మొదటి ప్రక్క.

1. స్వస్తి నృపాబ్ధి-శాత్యస్తవత్స
2. లసత్త్రిణేత్ర విస్తర శ్రీయుద్ధ
3. మల్లు ణ్డనవద్య విఖ్యాతకీర్తి
4. ప్రస్తుత రాజాశ్రయుణ్డు ద్రిభు
5. వనాభరనుణ్డు సకల వస్తుస
6. మేతుణ్డు రాజసల్కి భూల్లభు
7. ణ్డర్తిన్ పరగఁగ బెజవాడం గొమ
8. రస్వామికి భక్తుణ్డై గుడియు ని
9. రుపమమతి నృపధాముణ్డైత్తిచ్చె
10. నెగిదీచ్చెఁ మఠంబు గొరగల్గాకొరు
11. లిన్దు విడిసి బృన్దంబు గొనియు
12. ణ్డువారు (?) రి గాక యబ్బార
13. నాసి వ్రచ్చిన వాపంబు గొ
14. ణ్డు వెలయంగ నియ్యొట్టు టిస్సి
15. మలినురై విడిసినం బ్రో
16. లఁగల తాసపతులును రా
17. జు పట్టంబు గట్టిన పతి

రెండవ ప్రక్క.

18. యు నలియం బయ్యారల
19. వెల్వఱించిన నశ్వమేధంబు
20. ఫలం బుపేక్షించి నాలింగ బ
21. టిసిన పాపంబు దమకు జ
22. (న) మత చేబ్రోలనుండి బెజ

23. వాడ జాత్రకు వచ్చి త్రిణ
24. యను నుతు ణ్డొంణు సోటు మె
25. చ్చక తివిటి యిన్నిలవ యనఘు
26. ణ్డు సేకొని యిన్దు వ్రత్యక్ష
27. బయన్న నిచ్చ గని మల్ల డ్డై
28. త్తించె గుడియు మఠంబు
29. నుం గా త్రికేయునకు దీనిం జేం బ్రో
30. లు యేలెడు రతిరబేలు
31. రొండుసోటు గోరగ
32. ను బెట్టి వేరుగను జ
33. యి స్థితి సేకొణి కాచు
34. ర దీని న్దారు నిల్పినవారు
35. తి దప్పి యటిపుట వా
36. బు గా

మూఁడవ ప్రక్క.

37. రమనతో బెజవాడ కెల్ల
38. బెడంగును రక్షయుం గాను
39. న్ద మతాత మల్లపరాజు వే
40. రడు దానుం గట్టించెం గ్రమ
41. బున దానిక కలశబిడ్డ
42. ట్లు గాగ మొగమాడు వమ
43. రంగ శ్రీయుద్ధ మల్లు డ్డైత్తి
44. ంచె నమిత తేజుణ్డు తన
45. ధమ్మ్మ వెడంబడి కాచు నృపు
46. లకున్ద

ఇందలి భాషావిశేషములు.

1. తెనుఁగున 'ఐ' కార ముండుట : ఐస్సి, అటికి, అటిపుట. అహాదన కర శాసనమందును (వయ్యేటి) నీ యక్షరము గలదు.

2. రా ఒత్తుకు బదులుగఁ గొన్నిచోట్ల శకటరేఫ ముండుట: కొణ్డ్రు, చేబ్ట్రోలు.

3. నున్నకు బదులుగ ననునాసికాక్షరములను వ్రాయుట: భక్తుణ్డై, బ్ఱున్దంబు, ఉణ్డి.

4. శకటరేఫములు సక్రమముగ వాడుట: తివిటి.

5. సరళాదేశము యథాక్రమముగ నుండుట: బెజవాడం గొమర స్వామికి.

6. గసడదవాదేశము: ఒణ్డుసోటు, ఇన్దు ప్రత్యక్షమై.

లఘు వ్యాఖ్య.

నెగిదీర్చె-ఇది 'ఒగి, మొగి' మొదలగువానివంటి యవ్యయము. జయంతి రామయ్య పంతులుగారు 'నెగయందీర్చె' నని యర్థము చెప్పినారు; పరగఁగ-శాసనమున 'పరగు'లో అరసున్న లేదు, రామయ్యపంతులుగా రుండవలె నని యభిప్రాయపడినారు;-'పరగు' లో నరసున్న యున్నదనుటకుఁ దగిన ప్రయోగములు కానరావు;-కొమరస్వామి, ఇందు 'స్వా' ను తేల్చి పలుకవలెను, 'ర' గుఱుపు కాదు; చూ. గొరగల్లాక;-రామయ్యపంతులుగారు 'స్వామి'లోని 'వా' ఒత్తును తీసివేసినారు, కొమరస్వామి అనునది దుష్టసమాస మని కాఁబోలు.—బృందంబుగొను=సంఘముగాఁ జేరి యుండు;- [స]రి గాక, అని యక్షరలోపమును బూరింపవలె నేమో;-బారనాసి, దీనిని 'వారణాసి' యని రామయ్యపంతులుగా రేల దిద్దిరో?-వ్రచ్చిన = వధించిన;-ఒట్టుబిస్సి = శాపమును బోద్రోసి, గణింపక;- మలినురు, దీర్ఘపూర్వలోపథ మగు మహాద్వాచకములకు మాత్రమే 'రు' వర్ణము బహువచనమున రాదు;- విడిసిన = గొరగలు విడిసినన్; మలినురై పై వారల వెల్వరించినన్, అని యన్వయము;-పయ్వారల=పై వారల, ఐ=అయ్; 'పాపంబు'-ఈ పదమునకు 'అశ్వమేధంబు ఫల ము పేక్షించిన, లింగ మతిసిన' అను రెండు విశేషణములతోడను నన్వయము;-తివిటి, దీనిలో శకట రేఫ ముండఁగూడ దని రామయ్యపంతులుగారి యభిప్రాయము;ఉండవలె ననియే తోఁచుచున్నది; నిలవ,—'నెలవ' అని రామయ్యపంతులుగారు; 'ని' శాసన మున స్పష్టముగాఁ గనఁబడుచున్నది; కన్నడమున 'నిలవు'; - ప్రత్యక్షము, 'వకారము తప్ప' అని రామయ్యపంతులుగారు. ఇట్లనుట పొరబాటు. అందు, ఇందు, ఎందు, అట, ఇట, ఎట, అట్లు, ఇట్లు, ఎట్లు, అంత, ఇంత, ఎంత, మొదలగు నవ్యయములపై గసడద వాదేశము వచ్చును.-పంక్తి 29 లో 'దీనిం జేంబ్రో' నుండి రెండవప్రక్క- తుదివఱకు నస్పష్ట మని రామయ్య పంతులుగా రర్థము విడదీయ మానినారు. ఇంతవఱకు నిది యేపద్యమో, యేమని యర్థము చెప్పవలెనో యెవ్వరును నాలోచింపలేదు. ఈ పాదములు కర్ణాటక ద్విపద పాదము లేమో యని నాకుఁ దోఁచుచున్నది. వాని నిట్లు వ్రాయుచున్నాను.

దీనిఁ జేఁబ్రోలు యే-లెడు రతిరబేలు
[వే]రొండ్రు సోటి గో-రగఁ జ[ను]బెట్ట
వేరుగను, జ[ని]యిస్థితి - నేరొని కాచు

[వా]ర దీనిం దారు - నిల్పినవారు
[మ]తి దప్పి యటిపుట - వాపంబుగాగ.

పై పాదములలో 'లెడురతిర', 'జనియి స్తితి' అనునవి 'నలల'ములు, కర్ణాటక విష్ణుగణములు; 'జనియి స్తితి'లో 'స్తి'ని తేల్చి పలుకవలెను; 'యి' గురువు కాదు, చూ. కొమరస్వామి, గొరగల్లాక; 'వేరుగను'-ఇది భలఘువు, కర్ణాటక విష్ణుగణము; తెనుఁగున నింద్రగణములు తెనుఁగు ద్విపద కెట్లు చెల్లునో, కర్ణాటక విష్ణుగణములు కర్ణాటక ద్విపద కిట్లు చెల్లును. కర్ణాటక ద్విపదయందు తెనుఁగుయతి లేదు.

వేరడు, ('ఈ శబ్దము సందేహాస్పదముగా నున్నది' జ. రా.) ఇచ్చట వకార మాదేశవకారము. 'వేరడు' అనునది శబ్దము. ప్రథమమై 'ప' కు వాదేశము. వేరడు=వెరడు=చుట్టుగోడ, ప్రహరీగోడ. చూ. కోరడు.

III. గుణగ విజయాదిత్యుని శాసనము.

(నెల్లూరు శాసనసంపుటము II-పుట 544.)

మొదటి ప్రక్క.

1. శ్రీ నిరవద్యుండు
2. సి త్త ... సముండు శివ
3. పదవరా ... సేవితుండ
4. భలుండ నృతరిపుబ
5. లు ణ్డాహవరావరావరణ్డ
6. యోధ్య సింహసనుండ
7. గణిత దానమాన్యుండు గజ

రెండన ప్రక్క.

8. లయుండ ... హసండ
9. న పణ్డురంగు వ్వి ... చ్చణియుగాన్ధి
10. కొల లేని కొట్టం బల్వొడిచి
11. గొణకె నల్లాతని పక్షపాతి
12. సలలిత ... ... పదగ
13. ... ... న

మూఁడవ ప్రక్క.

14. శాకాన్న విభవ గారవెన్ద్ర.

ఇది సీసపద్యఖండ మని కీ. శే. కె. వి. లక్ష్మణ రావుగారు తెలిపి యిట్లు సవరించి వ్రాసిరి. (చూ. శ్రీ ఆంధ్రపరిశోధక మహామండలి పంచమ వార్షికోత్సవసంచిక.)

సీ. శ్రీ నిరవద్యుండు - సి త్త[జాత]సముండు
శివపదవ[ర]రాజ్య - సేవితు ణ్డ-
ఖలుడు [న]నృతరిపు - బలుఁడు నాహవరావ-
ర ణ్డయోధ్యసిఘాస - ను ణ్డగణిత
దానమాన్యుండు [దయాని] లయుండు[ను]
[భణ్డన] సణ్డన - పణ్డురుంగు
... ...కొలడి లేని
కొట్టము లొ్బడిచి - గొణక నల్ల
గీ. తని పక్షపాతి ... ...
... ...
... ...
... ...విభవ - గౌరవేంద్ర

పై పద్యము సీసపద్యఖండ మనుటకు సందేహము లేదు; కాని, శ్రీ లక్ష్మణరావుగారు చేసిన సవరణలను గూర్చి విచారింపవలసి యున్నది. 7-వ పంక్తిలో 'గజ' అని యుండఁగా దానిని 'దయాని' అనియు, 8-వ పంక్తిలో 'హ' అని యుండఁగా 'భండన' అనియు సవరించినారు. ఇట్లు సవరింపక తెలియదని విడిచిన భాగుండొడిది. తక్కిన సవరణ లాక్షేపణీయములు కావు. పంక్తి 5. 'ఆహవరావరణ్డు' పంక్తి 8. '[భండన] సండన' అనిన వర్థ మేమో తెలియదు. పంక్తి 9. "వ్వి ... చ్చణియు గాన్ఫి", పంక్తి 12. 'పదగ', పంక్తి 13. 'న', పంక్తి 14. 'తాశాన్న' అనున వే శబ్దములలోని ముక్కలో తెలియదు.

ఈ పద్యము సీసపద్య మగుటయు నిందు గొణకెనల్ల, పండురంగ శబ్దములు కనఁబడుటయునే విశేషము. 'ణ్డ''న్ద్ర' మొదలగు చోట్ల వర్ణక్రమమును, "శ్రీ నిరవద్యుండు - సి త్త", "కొట్టంబు ల్వొడిచి" అనువానియందలి 'స, వ' ల యాదేశమును, 'సింహాసన' శబ్దమునకుఁ బ్రాకృతరూప మగు 'సిఘాసన' అను పదమును నిందుగ గమనింపఁ దగిన విషయములు.

పండురంగుని శాసనము.

(నెల్లూరు శాసన సంపుటములు II. పుట 896.)
పై శాసనమున నీ పండురంగుని ప్రస్తావనగలదు.

శా స న ము

1. ... ...భూపాలకుండు
2. పట్టంబు గట్టిన ప్రథమంబు నెండు బలావ్వ్ఞంబొ
3. ప్పగ బై లెచి శేన పట్టంబు గట్టి ఈ ప్రభు

4. బణ్డారగ బణ్డాన సమ ... ఎ పదువళో బోయ
5. కొట్టంబు ల్పడ్డ్రెండ్లు ... వేంగినాడ్డి గొండల్దము
6. త్రిభువనాంకుశ [బాణ] నిల్వ కట్టెపు దుగ్గంబు క(డు)
7. బయల్సేసి కణ్డు కబ్బజవహా మిళ్చి వచ్చి
8. పాణ్డురంగు పరమమహా హేశ్వరణ్డు ఆదిత్యభటారని
9. కి ఇచ్చిన ఎనుబది పుల్లె ఆట్లు పట్టు నేల ద
10. మ్మపురంబున దమ్మవులు [విని] రక్షిళ్చి వారికి అశ్వ
11. మెదంబున పలంబు అగు.

ఇందు తరువోజ పద్య మున్నది. శాసనమునఁ జిన్నసవరణములు చేసి శ్రీ లక్ష్మణరావుగా రిట్లు పద్యమును వ్రాసి యున్నారు.

పట్టంబు గట్టిన - ప్రథమంబు నేఁడు
బలరవం బొప్పంగఁ - బై లేచి సేన
పట్టంబు గట్టించి - ప్రభుఁ బండురంగు
భండన సమయు క్తుఁ - బనుపంగఁ బోయి
కొట్టముల్ పండ్రెండు - (గొని) వేఁగినాఁటి
కొండలం ద్రిభువనాం-కుశ (బాణ) నిల్పి
కట్టెపుదుర్గంబు - కడు బయ ల్సేసి
కండు కబ్బజవహా ... ... మించి వచ్చె.

పై దానిలో తరువోజలక్షణము కనఁబడు చున్నది గాని, భాషా విషయమునను, ఆదేశాదుల విషయమునను ననేక సందేహములు మిగిలియే యున్నవి. శాసనాంతమున నున్న గద్యలో 1. 'భటారనికి' అను పదమునకుఁ బ్రథమైకవచనరూపము ' భటారఁడు. ' ఆ కాలమున నన్ని యకారాంత పుల్లింగము లైన మహాద్వాచకములకు డుజ్జునకుఁ బూర్వము ఉత్తు చేరు చుండుట లేదు; 2. 'అశ్వమేధంబున ఫలంబు' ఇట్టి షష్ఠీసమాసములు తఱచుగ నుండెను, అను వ్యాకరణ విషయములు తెలియవచ్చుచున్నవి.

గుణగ విజయాదిత్యుని ధర్మవరపు శాసనము.

విజయాదిత్య పాదపద్మ భ్రమరాయమాన శ్రీమ త్కడెయరాజు గుణ గణాభరణుణ్డు దనకెని ఈస్వరున(కుం) గాత్రికేయుణ్డుంబోలె చౌషష్టికల విసారదు (ణ్డు) య్న (అ) య్య పయ్యయు సకలశాస్త్రార్థపారగులయ్న పె (ద)పణ్డరంగులు అయ్లమ పగ్గెడలుం గర(వ)మ్మున పణ్డరంగును ఈ ధమ్మని [వ్యవహా] నోద్యోగమ్మున(కు) బృహస్పతిసమాను లయ్న పెగ్గెడకా (డెయ) గారి కొడుకు (బె) జెయరాజు సమ (త్థు) ణ్డని ఆత్మాన్న తంబునం

బంచిన ప్రసా (దం) బని సమ స్త రా (జ్యభ) ర నిరూపిత మహా మన్త్రాధిపతి (మహే) శ్వర పశుపాతి దేవబ్రాహ్మణ గురుభ క్తిపరుణ్డు సక్తిత్రయ సంప న్నుణ్డును యబెజయరాజు బెజవేశ్వరంబు గలస నివ్వ (హ) నంబు సేసి దస గుడ్లుం బ్రాకారంబు మటంబును నేమియించి ... బున్వా ... వ్రచ్చినవారు దంబు సల్పినవారు ... ది (ం) జగద్యంబులవలన (శా) స్వతంబు ... యను ఇ భూమిలోన ....

ఈ క్రింద నింతకుఁ బూర్వము ప్రకటితములు కాని నన్నయకుఁ బూర్వకాలపు కొన్ని శాసనములు వ్రాయఁబడుచున్నవి.—

(1) కడపజిల్లానుండి వచ్చిన శాసనప్రతి. దీని ఛాయి మద్రాసు మ్యూజియములో I గా నున్నది.—

1. స్వస్తిశ్రీ చోటిమ
2. [హా] రాజాధిరాజ రాజప
3. రమేశ్వర విక్రమాది
4. త్య శక్తికొమర వి
5. క్రమాది[త్య] ల కొడు[కు]
6. [ళ్] కాశ్యప[గో] త్ర
7. [స్త్ర] శత్యదితుస్త్ర శిద్ధి
8. [వెయు] రేనాణ్డు ఏఱు [వె]
9. [ల] ఏళుచున్ని కొ [మ]
10. [ఱి] పాఱ రేవ శ
11. [మ్మ] కాశ్యపగో
12. త్రినికి ఇచ్చిన
13. ... చిఱుంబూరి ఉత్త
14. ... శ తుపూన దిశ
15. ... [డు] జుగ్గి పొలగ [రు]
16. ను ద [క్షి] ణ [దిశ]
17. ... పాఱ [మ]
18. ఏను మఱుత్ర గా
19. ను తాగిరి [॥] దేని
20. సల్పినవానికి
21. వేగు [ళ్] ళువు వేసె
22. ఱువుళు వేవాన్త్ర
23. ఱ్ఱు నిల్పినం పుణ్యం

24. బు [I] దీనికి వక్రంబు
25. వచ్చువచ్చు పుత్రవ
26. ద్య స్త్రీ వద్య [గోవ]
27. ద్య పశ్చిమ [హ]
28. [పా] తకఱ్ఱిసి [న]
29. వాని లోక [o] [బు]
30. [ను] న్తు వాన్తు

(2) గుత్తితాలూకా, దిమ్మగుడి గ్రామమున కోశాన్యముగ నున్న యొక పొలములోని యొక జాతివిూఁదిది. (ఎపిగ్రాఫి డిపార్టుమెంటువారి 1920 సం. రపు 864 సంఖ్య గల శాసనము.)

1. స్వస్తి శ్రీ విక్రమాదిత్య సత్యా
2. శ్రయ పృథివీవల్లభ మ
3. హారాజాధిరాజ పరమే
4. శ్వర భట్టారళకున్ విజయరా
5. జ్య సంవత్సరంబుళ్ ఇరుభది ఎ
6. ణ్ణు అగునెటి కజుళుళోణిన్
7. బణ్ణి స్నీలమ ... ...
8. [రా]జుల న్విణ ... సికుళతురి
9. ఇర [శ]న్మాఁరికిన్ మర[డి] ...
10. ... ణ్ణి ముత్తళూరిన్ రూఛివ ...
11. రుభది మఱుతుథునేల [ఆ]రి ...
12. (మున్) ఇచ్చిరి దేని అచ్చువాన్తు పాతకు ...

ఏ శాసనమందలి రాజు పశ్చిమచాళుక్యుఁడగు విక్రమాదిత్య సత్యాశ్రయ పృథివీవల్లభుఁడు; అతని 27-వ సం॥ర రాజ్యకాలమున నీ శాసనము చెక్కింపఁబడినది. డాక్టరు ఫ్లీటుగారి ప్రకార మీరాజు క్రీ. శ॥ 655-680 సం. రముల మధ్యమున రాజ్య మేలె ననియు, క్రీ. శ. 686 సం. రమువఱకు రాజ్య మేలి యుండు ననియుఁ దెలియ చున్నది. ఈతఁడే ప్రథమ విక్రమాదిత్యుఁడు.

(3) గుత్తితాలూకా, కొండుపల్లి గ్రామమున కోశాన్యమున నున్న యొక పొలములోని జాతిపై నున్నది. ఎపిగ్రాఫీ డిపార్టుమెంటువారు 1920 సం. రమున సంపాదించిన శాసనములలో 359 సంఖ్య గలది.

1. స్వస్తి శ్రీ విజయాదిత్య సత్యాశ్రయ శ్రీ పృథివీవల్లభ మహా రాజాధిరా

2. జ పరమేశ్వర భట్టారళకు విజయరాజ్య సంవత్సరంబు లిరుబది (మూ)ఱు ప్రవ

3. త్తిల్ల బలికలు తిలక నరసింహ బాణాధిరాజ ప్రియతర సుత విక్రమా

4. దిత్య బలిఇంద్ర బాణరాజుల తురమర విషయంబు యేళేవారి మామారుం

5. వెమ్మోబడిచి శాత్రవు ... ... పుళూ
6. రిమిన్దు మిచ్చది ... ... సి(ం)హవమావులగి చెఱువు యేళు
7. వారా ... న్తనట్టం బేళు బాదిశమ్మారికి
8. పులగి చెఱువున చీకట్పుల(ం) బన రాచమానం బన
9. లచ్చలుక్కాళూబోళు అన న్తళోభళు తూవలకాము
10. ల్ళు ... ... యుళూ ఆడ్ళు గుడి ... ...
11. బు యేవ(ది) మఱుతుళ్లు ఇచ్చిరి స్వదత్తా(ం) పర (దత్తాంవా)
12. యో హ రేత వసున్ధరాం షష్టి ... ...

పై శాసనమున నుదాహరింపఁబడిన రాజు శ్రీ విజయాదిత్య సత్యాశ్రయ శ్రీ పృథివీవల్లభుఁడు. ఇతఁడు వినయాదిత్యుని పుత్రుఁడు. ప్రథమ విక్రమాదిత్యుని పౌత్రుఁడు. ఫ్లీటుదొరగారిప్రకార మీతఁడు క్రీ. శ. 696-733 సంవత్సరములందు రాజ్య మేలెను. ఇతఁడు పశ్చిమ చాళుక్యవంశమువాఁడు.

(4) అమ్మరాజ విజయాదిత్యుని శాసనము. (క్రీ. శ. 945-970.)

స రి హ ద్దు లు.

పూర్వ్వతః—అమునిగరులుఁ గొల్ల తెంకి శ్చ
దక్షిణతః—కోటికట్టు
పశ్చిమతః—మడికాట్టు
ఉత్తరతః—చెఱుకుమడి మేరువుమడ్ల శ్చ
పూర్వ్వతః—గోరగమడ్లు
దక్షిణతః—మడికాదుఁ
పశ్చిమతః—గరుగుఁ
ఉత్తరతః—కాట్టినిక్షేత్రం

(5) శక్తివర్మ ప్రభు బట్టు శాసనము.

సరిహద్దులు.

పూర్వతః—చోడకిలోల గుట్ట
దక్షిణతః—కాకిమట్టి
పశ్చిమతః—పి (చి?) లుక రవిగుట్ట
ఉత్తరతః—ప్రోలిసాని చెఱువు పెద్ద అలంపక్షేత్ర స్యోత్తరస్యా(ం)దిశి పెనుకొండాడ కేనైవ వింశతి వ్రీహిఖండికాబీజవాప ప్రమాణ త్రోవిణివ క్షేత్ర అస్యా పధయః
పూర్వతః—చిగోజుపన్నస
దక్షిణతః—పవి తెరువు
పశ్చిమతః—పొలమేరకోడు
ఉత్తరతః—నైకఅలకోడు 'నణ్ణాయ పడక తలదాకబఱు' చూడుపుట్టి యినుమట్టి[*గ] నియ బన్నియ మొదలుగా మన్నియసామిత్వ మెల్ల రట్టొడ్డ + ద్ధాయమ్మ (మ్మ?) నుం గాద్దేలు బుచ్చి ఊరాబుట్టబడ్డది రట్టొడ్లకు.

(6) కడపమండల శాసనములు. —8-వ శతాబ్దినాఁటివి.

(అ) శ్రీబణ్ణయ
పళపృద
ంబు వెణ్ణి
కొంణింపు
ఱ్ఱి నూ
ఱ్ఱి
కూవియ
ర్ఱెడ్డ
పట్టిమా
రమ్మ చ
ళ్కి రటి
గుడి నిల్పె

(ఆ) స్వస్తి శ్రీ
బణ్ణ యా
రుదెన్నిల్పి
రి ఇపలు
అసి
రాజగొ
ణిన ఇన్దు
ఱునకమ్ము
నకు నయో
ఱ్ఱి అని
గంగరట్ట
గుడ్డు కుఱ్ఱి
మ్మ వల్లవర
ట్ట గుడి ప
ట్టంబుగట్టి
నిల్పె

(7) అమ్మరాజ విజయాదిత్యుని శాసనము.

పెద్దకలుచువు బటితి శాసనంబు
సీసిన భట్టదేవని కరహానంది భ
టారులు గుంసిమియ రెట్టెడ్లు గాం
పులు నుడ్డిపను ... ...డ్డ తూము
న నె ...వుట్లు విత్తుపట్లు వ్రసా
ద ఇచ్చేసిరి.

ఇట్టి కొన్ని గ్రామనామములు, వాని సీమలు, చిన్న గద్యములు, రెండో మూఁడో పద్యములు గల శాసనములు తప్ప నన్నయకుఁ బూర్వ కాలపు తెనుఁగుభాష స్వరూపమును దెలియఁజేయు నాధారములు గానరా కున్నవి. పదునొకండవ శతాబ్దా రంభమున మహాభారత మాంధ్రీకరింపఁబడి నది. అప్పటినుండియు శాసనములును నెక్కుడుగ లభ్యములగుచుఁ బరిశోధన మున కవకాశముఁ గలిగించు చున్నవి. కావున, పదునొకండవ శతాబ్దము నాఁటి యాంధ్రభాషా చరిత్రమును గూర్చి తెలిసికొనుటకుఁ బ్రయత్నింతము.

శ్రీ

పదనకొండవ శతాబ్దమునాఁటి

తెనుఁగుభాష.

I. వర్ణములు.

1. పదనకొండవ శతాబ్దమున తెలుఁగుభాషయందు కనఁబడుచున్న వర్ణములు:—

అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ, ం.

క, ఖ, గ, ఘ, ఙ; చ, ఛ, జ, ఝ, ఞ; ట, ఠ, డ, ఢ, ణ; త, థ, ద, ధ, న; ప, ఫ, బ, భ, మ; య, ర, ఱ, ల, ళ, వ; శ, ష, స, హ; ఱు.

2. గుణింతములో ఈ క్రింది సంజ్ఞలు కానవచ్చుచున్నవి:—

ా, ి, ీ, ు, ూ, ృ, ౄ, ె, ే, ై, ొ, ో, ౌ,

క్, ఖ్, గ్, ఘ్, ఙ్, చ్, ఛ్, జ్, ఝ్, ఞ్, ట్, ఠ్, డ్, ఢ్, ణ్, త్, థ్, ద్, ధ్, న్, ప్, ఫ్, బ్, భ్, మ్, య్, ర్, ఱ్, ల్, ళ్, వ్, శ్, ష్, స్, హ్, ఱు.

3. ఋూ, ఌ, ౠ, ం, ఱు, ఞ, ణ, ళ—ఈ అక్షరములు శబ్దముల మొదట లేవు.

4. గుణింతములో ౄ, ౠ, అనుసంజ్ఞలు లేవు.

5. ఙ్, ఞ్, ఱ్, ళ్, అనునవి తప్ప పొల్లు లితరములు లేవు:—పాలుర్ (ఆది 11-89), అసురుల్ (ఆది 11-96.)

6. సంస్కృత శబ్దములందు అనుస్వారమునకు బదులుగ ననునాసికాక్షరములే సాధారణముగ కానవచ్చును. తెనుఁగుపదములయందును నీ నియమము కానవచ్చుచున్నది.

ఉదా:—డజ్కలపూండ్లి, జరిపిఞ్చువారు, మండ్లికుండ్లు, నన్దగిరి, సమ్పన్నుఁడు.

7. నకార మకార ద్విత్వములకు పూర్వమందు బిందువు కానవచ్చుచున్నది.

ఉదా:—ఉంన్న, ముంన్న, పొంమ్మ, ఇంమ్మ.

8. రేఫముతో సంయుక్తమయిన యక్షరములను తొలుత వ్రాసి వాని తరువాత వెలుపల గిలుకరించెడివారు.

అప్పుడు క, గ, చ, జ, ణ, త, ద, న, ప, బ, మ, య, ల, వ లకు ద్విత్వమును, ఘ, ఛ, ఢ, ధ, భ, ల పైని వాని సాధుఅక్షరములను వ్రాయుచుండిరివారు. ఢకారముపైని తవర్ణమును చేర్చెడివారు.

9. 'ఱ' అను అక్షరము వ్రాఁతలో నున్నను దానికి అరవ కన్నడము లందున్న ఉచ్చారణ ముండెనో, యది 'డ' క్రారముగా ఉచ్చరింపఁబడు చుండెనో నిర్ణయించుట కష్టము. అంతకుఁ బూర్వకాలమున నాయక్షరమున కాయుచ్చారణ ముండి తీరవలెను. వేర్వేఱు ఉచ్చారణము లుండఁబట్టియే వేర్వేఱు వర్ణములు వ్రాఁతలయందు చేరియున్నవి.

ఈ క్రింది పదములలో ఆయా పదములయందు 'ఱ'కారము 11-వశతాబ్దపు శాసనములలోను అంతకు పూర్వపు శాసనములలోను కనవచ్చుచున్నది.

ఆఱ్వనికి (S. I. I. V. 66) విన్నగరాఱువారికి (S. I. I. V. 81) చోఱాణ్ణి (S. I. I. V. 1039) నఱిపంగలవాణ్ణు (S. I. I. V. 1083) పఱిమ నాయకుఱాలు (S. I. I. V. 1281) మేఱియ (S. I. I. V. 1106) విఱ్ఱర యణ్ణైన (S. I. I. V. 1023) జీవితమాఱి (S. I. I. IV. 1015) నఱిపంగ్గల వారు (S. I. I. IV. 1015) ఱిస్సి, అఱిపుట (యుద్ధమల్లుని బెజవాడ శాసనము) ఱిచ్చువాన్ల (Ep. coll. 364 of 1920) తాఱుగుమ్మసీమ (E. I. V. p. 31) పఱుమటికట్ట, ఱుల్లసీమ (E. I. VI. p. 34) కఱిపత్తి, తాంకఱి పొలము (E. I. VI. p. 347) చోఱిమహారాజు, ఏఱువేల (E. I.I.X. p. 345) కొఱ్చుంకొన్ల (E. I. IX. p. 98)

ఇట్లే మఱికొన్ని పదములలోఁగూడనీ 'ఱ' కారము కనఁబడుచున్నట్లు 'దక్షిణ హిందూదేశ శాసనావళి' (South Indan Inscriptions) VI సంపుటము 333 పుట అడుగున 'In this and a few other cases 'ड' is written without the talakattu" ఈ శాసనమునందును ఇంక మఱికొన్ని స్థలములందును 'డ' కు తలకట్టు లేకుండ వ్రాయఁబడినది" అని సంపాదకులు వ్రాసియున్నారు. ఈ విషయమై ఆ శాసనములను చదివినవారంత శ్రద్ధ తీసికొని యుండలేదనుట స్పష్టము.

II. వర్ణముల ఉచ్చారణము.

1. (i) 'అ' 'ఆ' ఇ, ఈ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ అను నచ్చులకు అచ్చులు పరమయినప్పుడు యశ్శ్రుతి వినఁబడుచుండును. అందుచేతనే సంధియందు యడాగమము నచ్చుచుండును.

(ii) మధ్యమ పురుషక్రియల తుది ఇకారము తరువాత యశ్శ్రుతి లేకుండెను. కావుననే దానిపై యడాగమము రాకుండెను. ప్రథమోత్తమ పురుషక్రియల తుది ఇకారము కొన్నియెడల యశ్శ్రుతితోను కొన్నియెడల లేకుండఁగను ఉచ్చరింపఁబడుచుండెను.

2. (i) పదముతుది ఉత్వము లేలికగా ఉచ్చరింపఁబడు చుండెను. అందుచేత అది సంధియందు లోపించి దానిస్థానమున దానికి పరమందుండిన అచ్చు చేరుచుండెడిది.

(ii) షష్ఠీసమాసమందు ఉ, ఱు, ఌ ల తరువాత 'క' అను అనునాసికోచ్చారణము వినఁబడుచుండెను.

3. క, ఖ, గ, ఘ, ఙ; చ, ఛ, జ, ఝ, ఞ; ట, ఠ, డ, ఢ, ణ; త, థ, ద, ధ, న; ప, ఫ, బ, భ, మ; య, ర, ఱ, ల, ళ, వ; శ, ష, స, హ— అను వర్ణములకు నేఁడును నాఁడును ఒక్కటే ఉచ్చారణమయి యుండును.

4. డ, ఱ, ట, ళ—అను వర్ణముల ఉచ్చారణము ఒక్కటే కాకున్నను కొంచె మెక్కువ తక్కువగ దగ్గఱగా నుండెను. కావుననే ఆకాలపు వ్యాఁత లలో డ, ఱ, (టిచ్చువాన్డు అని వ్యాయుటకు 'టిచ్చువాన్డు'); డ, ట, ('చోటి' అని వ్యాయుటకు 'చోడి'); ట, ళ ('చోటి' అనుటకు 'చోళి') అను వర్ణముల యందు తబ్బిబ్బులు కాన్పించుచున్నవి.

5. రేఫమునకును శకటరేఫమునకును ఉచ్చారణమునందు స్పష్టమగు భేద ముండెను. కావుననే శకటరేఫము లసందిగ్ధముగ వ్రాయుచుండిరి.

6. శకటరేఫము ద్విత్వమును పొందినప్పుడు ద్రావిడ సంప్రదాయాను సారముగ 'ట్రు' అని ఉచ్చరింపఁ బడుచుండెను. 'ఱు' అను సరళధ్వనికి 'ఱ్ఱు' అనునది పరుషధ్వని యని చెప్పవచ్చును.

ఉదా:— ముయ్యలికుట్రు (నందంపూడిశాసనము) అట్టి ఉచ్చారణ ముండుటచేతనే 'పట్రు, పట్టు' 'మిట్రు, మిట్ట' 'కుట్రు, కుట్ట (గుట్ట)' మొదలగు రూపాంతరము లేర్పడినవి. ఇట్లే ద్రావిడ సంప్రదాయము ప్రకారము శకట రేఫాంతము లగు విశేషణములు విశేష్యములతోఁ జేరునప్పుడు ద్విత్వముఁ బొంది 'ట్రు' అను నుచ్చారణమును, రానురాను ద్విరుక్త టకారోచ్చారణ మును పొందినవి.

ఉదా:—కుఱు + ఉనురు = కుఱ్ఱు (ట్రు) కుట్టు + ఉనురు = కుట్టు నురు; చిఱు, చిఱ్ఱు, చిట్రు లేక చిట్టు+ఎలుక=చిట్టెలుక—మొద.

ప్రథమేతరవిభక్తులందు 'ఱు' పై నిత్వము చేరినప్పుడు టివర్ణముగా మాఱుటయు నిందుచేతనే. ఏఱు, ఏటి మొద.

7. ద్రావిడ సంప్రదాయము ప్రకారముగనే 'న' కారము శకటరేఫముతో సంయుక్త మయినపుడు 'న్ర్' అను నుచ్చారణమును, తరువాత 'ణ్ర్' అను నుచ్చారణమును పొందెను. 'అచ్చువాన్ట్ర' అని నన్నయకు పూర్వపు శాసనములలో వ్రాయఁబడినదే తరువాత వాణ్ట్ర్, వాండ్రులుగా మాఱినది. వాండ్ర్ అనునది మాండలికపదము. నన్నయలో 'వారు' అనియే యున్నది.

8. 'జ్ఞ' అను సంయుక్తాక్షరము నన్నయభారతములో 'జ్ఞ' అనియే యథాసంజ్ఞికముగ ఉచ్చరింపఁబడుచుండెను. నేటి 'గ్ఞ,' 'గ్న' అను నుచ్చారణమును నన్నయ అనుసరింపలేదు. అందుచేతనే అతఁడొప్పుడును 'జ్ఞ' కును చ, ఛ, జ, ఝ, శ, ష, స లకును మైత్రిని కల్పించినాఁడు. అట్టి యతిస్థానములు నన్నయభారతములోనివి ఈ క్రింద ఎత్తి చూపఁబడినవి.

ఆది. I. 157. జ్ఞానము సర్వభూతహిత-సంహిత బుద్ధియు

ఆది. II. 222. అమ్మనుజేంద్రుఁ డైన నలు-యజ్ఞము ధర్మజు
రాజసూయ య

జ్ఞమ్మునఁ బ్రయాగఁజేసిన ప్ర-జాపతియజ్ఞము, బాశపాణియు
జ్ఞమ్మునుఁ గృష్ణయజ్ఞము, ని-శాకరుయజ్ఞము, నీమనోజ్ఞయ
జ్ఞమ్మును నొక్కరూప విల-సన్మహిమం గురువంశవర్ధనా.

ఆది. VIII. 35. కావించు నజ్ఞలు భూనాథుల కాప్తులుఁ సఖులునై - శోషింతు రత్యంతముఁ.

సభా. II. 100. ధృతరాష్ట్ర నను,జ్ఞానముఁ బడయుడును మనకు - సమకూరు ...

ఆర. III. 128. జామదగ్న్యుండు నిర్మల - జ్ఞానదృష్టి ...

9. 'క్ష' అను సంయుక్తాక్షరమునందు 'క' కారోచ్చారణమునకే ప్రాధాన్యముండెను. కాని షకారమునకు లేదు. కావుననే నన్నయ యెల్ల యెడలను 'క్ష' కారమునకును క, ఖ, గ, ఘ లకును మాత్రమే మైత్రిని కల్పించినాఁడు. ఇట్టి మైత్రి కలిగినతావులు ఈ క్రింద చూపఁబడినవి.

ఆది. I. 107. క్షేత్రమునం బ్రకామగతి - ఖేలననొప్పి ...

ఆది. II.168. క్షమాదమసమన్వితుం గనియెఁ - గాననాంతంబునఁ.

,, 118. అవిచలితరక్షొ,క్షముఁడైర క్షించికొని సు-క్షితినుండెఁ

,, 173. క్షత్రియ పంక్త్యులై ధరణిఁ- గావగఁబుట్టిన ...
క్షత్రియ వైశ్య శూద్రులనఁ - గాఁ దగు ...

,, త, క్షుకకోటుల్ వని సేయఁగా ఘనతరై-క స్తంభ ... త,
క్షుకభీతిఁ రచియింపఁ బంచి దృఢర-క్షుఁ ...

ఆది. II. 224. సా, క్రొద్విష్ణుండవు నీవు భూపతులలోఁ - గౌరవ్యవంశో
త్తమా

ఆది. III. 92. శ్రీతిభృత్కాం బగుదాని భూరిభుజశక్తింజేసి ...
సభా. I. 103. క్షేమంబున నడపుచున్న - కృష్ణునియోగంబు ...
సభా. II. 25. క్షత్త్రియుండు పూజ్యుండు వి-క్రమసమృద్ధి ...
,, 155. క్షేమవృద్ధి యనువాని న-కృత్రిమసాహసా ...
ఆర. II. 247. క్షత్త్రియధర్మములె సుగతి - కారణముల్ ...
,, 253. విక్రమ, క్షణదానం బొనరింపు మీక్షణమ వి-ఖ్యాతంబుగా ...
,, 262. క్షత్త్రినధనైన పాపంబుఁ - గాగవలయు.
,, III. 136. క్షత్త్రియుఁ డుద్భవిల్లియు న-ఘక్షయకారణుఁడుగా.

ఈ క్రింది రెండు పాదములలో పైవానికి విరుద్ధముగ అచ్చుప్రతులలో కాన్పించు చున్నది. కాని, అచ్చుపాఠములు ప్రమాదజనితములు. వ్రాఁతప్రతులలో సరియైన పాఠము లున్నవి.

ఆర. I. 217. క్షమయతాల్చియుండఁ-జనదెల్లపొద్దు ... అచ్చుపాఠము.
క్షమయతాల్చియుండఁ-గాదెల్లపొద్దు ... వ్రాఁతప్రతులు.
ఆర. III. 136. క్షత్త్రచరిత్రుఁడై పరగు-సత్త్వమునఁ ... అచ్చుపాఠము.
క్షత్త్రచరిత్రుఁడై పరగు - గర్భమునఁ (గర్వమునఁ) ... వ్రాఁతప్రతులు.

10. క, ఖ, గ, ఘ లకును 'హ' కారమునకును కంఠ్యోచ్చారణమువలన మైత్రి కలుగవలసి యున్నను, లాక్షణికు లట్టి మైత్రిని నిరూపించి యుండలేదు. కాని కంఠ్యోచ్చారణము గల జిహ్వామూలీయముతోఁ గూడిన కంఠ్యవర్ణ మగు 'ఖ' కారమునకును 'హ' కారమునకును సన్నయ మైత్రిని కుదిర్చినాఁడు.

ఆర. IV. 128. దుఃఖంబునై నెఱ వివేకమును బొంద ... కావున 'ఃఖ' అనునది నేఁటివలె నాఁడును 'హ్ఖ' అనియే ఉచ్చరింపఁబడుచుండవలెను.

II. శిథిలాక్షరములు:—శేషయుక్తములగు కొన్ని సంయుక్తాక్షరములకుఁ బూర్వమం దుండునక్షరములు గురువులు గాకుండును.

క॥ తలరఁగ రేణుకక్రథన, ప్రలిహ ప్రరుజాశ్వ కుంత పదనఖులను క,క్షులు—

విద్రిచి (ఆది. VII. 223); అద్రిన్ (ఆది. V. 224, ఆర. I. 162); ఆర. III. 312; న, క్షత్త్రయుతుండుగా శశిప్రకాశ జయోన్నతమైన యష్ట మిఁ (ఆది. V. 94); సం, శ్రీతవ్రతులును విప్రవరులు సేసిరి (ఆది. V. 96); అవనిజమువలన నమ్మునిప్రవరు పృథూత్సంగతములపై వడిఁబడియెఁ (సభా. I. 142).

అక్షరస్వరూపము

1. నన్నయకు పూర్వకాలమందున్న లిపి నిఁబున్నగను చతురస్రముగను ఉండెఁడిది. అది 11-వ శతాబ్దము నాఁటికి గుండ్రకత్తుగా మాఱుచు వచ్చినది. 12-వ శతాబ్దమునాఁటి కదియు మఱింత పరిణామముఁ బొందినది. 11-వ శతాబ్దమున నన్నయరచించిన సందంపూడిశాసనపు రెండు రేకుల ప్రతిబింబము లిపిప్రకరణమునఁ జూపఁబడినది.

2. నన్నయ తన భారతమును తాటియాకులపై నెట్లు వ్రాసియుండునో 11-వ శతాబ్ద శాసనములందలి లిపిననుసరించి, నన్నయ భారతములోని మొదటి యయిదుపద్యములను ఇట్లు వ్రాయఁబడి యుండవలయునని యూహించి ఈ ప్రక్కపటమునఁ జూపియున్నాను.

III. సంధిప్రకరణము

ఉత్వసంధి

1. ఉత్తును కచ్చుపరంబగునపుడు సంధియగును. ఉకారము అచ్చుల యందెల్ల మిక్కిలి చులుకనైనది. గనుక, అది తనపై వచ్చు నచ్చునకు తావిచ్చుచుండును.

ఆది. I. 3. చంద్రికారాజిత సర్వలోకుఁడు + అపరాజిత = చంద్రికా రాజితసర్వలోకుఁడపరాజిత.

ఆది. I. 7. అగ్రహారంబులు + ఇచ్చుచు = అగ్రహారంబులిచ్చుచు.

ఆది. I. 8. భూషణంబు + ఐన = భూషణంబైన.

ఆది. I. 27. మునినికాయము + ఎల్లన్ = మునినికాయమెల్లన్.

ఆది. I. 30. దత్తావధానులరు + అయి = దత్తావధానులరయి.

ఆది. I. 47. మేలు + అనఁగాన్ = మేలనఁగాన్.

ఆది. I. 76. త్రానుదురు + అట్టి = త్రానుదురట్టి.

2. నా, నీ, తన శబ్దముల ద్వితీయావిభక్తియందలి ఉకారమునకును, షష్ఠీ, సప్తమీ విభక్తులలోని ఉకారమునకును సంధి వైకల్పికము.

నన్ను, నిన్ను, మమ్ము, మిమ్ము, తన్ను, తమ్ము, అనువానియందు ద్వీత్వ లోపము కలిగిన యెడల సంధికాదు.

ద్వితీయ:—ఆది. III. 143, నన్ను + ఉద్ధరించి = నన్నుద్ధరించి.

ఆది. V. 206, నన్నున్ + ఎఱుంగుదే = నన్ను నెఱుంగుదే.

ఆది. VII. 217, మమ్ము + ఎవ్వరు = మమ్మెవ్వరు.

ఆది. VII. 231, మమ్ము + ఎఱుఁగెడున్ = మమ్ము నెఱుంగెడున్.

ఆది. I. 132, నిన్ను + ఎట్లు = నిన్నెట్లు.

ఆది. I. 153, నిన్నున్ + ఇప్పుడ = నిన్ను నిప్పుడ.

ఆది. II. 144, మిమ్ము + ఇట్లు = మమ్మిట్లు.

ఆది. VII. 57, మిమ్మున్ + ఎఱుంగియు = మిమ్ము నెఱుంగియు.

ఆది. II. 156, తన్నున్ + అన్యులు = తన్ను నన్యులు.

ఆది. I. 42, తన్ను + ఎన్నినన్ = తన్నెన్నినన్.

షష్ఠి:—ఆది. I. 73, కథకునకు + ఇట్లు = కథకునకిట్లు.

ఆది. I. 101, నీకున్ + అల్పకాలంబునన్ = నీకు నల్పకాలంబునన్

సప్తమి:—ఆది. I. 140, అగ్నిహోత్రములందున్ + ఔపాసన. అగ్నిహోత్రములందు నౌపాసన.

ఆది. I. 143, శుచులయందు + ఎల్లన్ = శుచులయం దెల్లన్.

శత్రర్థక చువర్ణము.

ఆది. I. 7, చేయుచున్ + ఇట్లు = చేయుచిట్లు.

ఆది. I. 71, వినుచున్ + ఉండు = వినుచునుండు.

ఆది. I. 136, ఆడుచున్ + ఉన్నచానిన్ = ఆడుచు నున్నచానిన్.

3. కర్మధారయంబులం దుత్తున కచ్చుపరంబగునపుడు టుగాగమం బగును.

ఆర. II. 90, కఱకుఁటెఱుకు = కఱకు + ఎఱుకు.

ఆర. I. 294, ఏపుటడవి = ఏపు + అడవి.

ఊఱ్ఱు + పల్లి = ఊఱ్ఱుటుంబల్లి. S. I. I)

వీనిలోని 'టు' అనునది యాగమవర్ణముకాక 'డు' వర్ణ వికారము. కఱకుఁడు + ఎఱుక; ఏపుడు + అడవి; ఊఱ్ఱుడు + పల్లి.

4. కర్మధారయంబునందు పేర్వాది శబ్దముల కచ్చు పరంబగునపుడు టుగాగమము రాదు. పేరు + ఉరము = పేరురము ('పేరుటురము' కాదు.)

5. ఉదంత తద్ధర్మార్థవిశేషణమున కచ్చు పరంబగునపుడు నుగాగమం బగును. ఇచట సంధియం చాగమముగాఁ జేరు 'న్' అనునది తొలుత ద్రావిడమున విశేషణముతోఁ జేరియుండినదే.

ఆర. I. 127, పదియగు + అడుగు = పదియగునడుగు.

ఆది. VI. 157, నమ్మ + అట్లుగాన్ = నమ్మనట్లుగాన్.

ఆది. II. 12, త్రచ్చు + ఎడన్ = త్రచ్చునెడన్.

సభా. II. 60, నిండు + అంతకున్ = నిండునంతకున్.

విడ్చు + అట్టు = విడ్చునట్టు (S. I. I. IV, 1132)

నడచు + అట్టుగా = నడచునట్టుగా (S. I. I. IV, 1186, 1168)

6. షష్ఠీసమాసనుం దుకార ఋకారముల కచ్చు పరంబగునపుడు యుగాగమంబగును.

ఆర. II. 127, పదియగునడుగు + అప్పుడు=పదియగునడుగు నప్పుడు.

S. I. I.. IV. 1323, మంత్రబోనము + అప్పటికి = మంత్రబోనము నప్పటికి.

S. I. I. 77, బోయు + అల్లుణ్డు = బోయునల్లుణ్డు.

7. (అ) ధాతువుల ఉపోత్తమ ఇత్వ, ఉత్వములకు లోపము వికల్పముగా నగును. ఆ ధాతువుల అన్ని క్రియారూపములయందును ఆ లోపము వికల్పముగా కాన్పించును. నన్నయభారతమునుండి ఉదాహరణములు.

అలుగు:—అలిగెన్, అల్గెన్, అలిగి, అల్గి, అలుగుమరు, అలిగించెదు, అల్గితిని, అలిగితిన్, అలిగించి, అలుగక, అలిగిన, అలిగెడునో, అల్గునో, అలుగుదుయ్యా, అలుగఁ, అల్గఁ, అలుగంగఁ, అలిగినన్.

కలుగు:—కలుగువాఁడు, కలిగెఁ, కల్గెఁ, కలుగును, కలిగింపు(ము), కలుగుము, కలిగి, కల్గి, కలుగు, కలిగిన, కలుగవలయుఁ, కలుగుచె, కల్గునే, కలుగునయ్యా, కలిగినఁ, కలిగినను, కలుగఁ, కలుగఁగన్, కలుగంగన్, కల్గినన్, కల్గన్, కల్గఁగన్, కలిగెనేని, కలిగిరేనిన్.

కుడుచు:—S. I. I. IV. 1248, కుడ్వంగల.

చెడుచు:—S. I. I. IV. 675, చెడ్పిరేనిఁ.

తనుపు:—తనిపె, తనుపుఁ, తనుపుము, తన్పుదుఁ, తనుపుచుఁ, తన్పుచుఁ, తనిసినఁ.

తెలుపు:—తెల్పెఁ, తెలుపును, తెల్పుఁ, తెలుపుచుఁ, తెలుపంగఁ, తోడుగు, తోడ్గు. (ఆది. I. 114).

నిలుచు:—నిలిచెఁ, నిల్చిరి, నిలిచిరి, నిలిచినవి, నిలుచుఁ, నిలిచి, నిల్చి, నిలుచు, నిలిచిన, నిలుచుచుఁ ,నిలునఁ, నిల్వఁ, నిలిచినఁ, నిల్చినఁ, నిలుచుటయు, నిలువుము, నిల్వను.

నిలుపు:—నిలిపెఁ, నిల్పెఁ, నిలిపిరి, నిల్పుఁ, నిలుపుము, నిలుపుమవు, నిల్పితిఁ, నిలిపి, నిల్పి, నిలిపికొని, నిల్పరె, నిలుపఁగాఁ, నిల్పఁగఁ, నిల్పునది, నిలుపుటయు, నిలుపుటయ, నిలుపుటఁజేసి.

పలుకు:—పలికెఁ, పల్కెఁ, పలుకకుండెఁ, పలుకకుండిరి, పలుకరయిరి, పలుకరైరి, పలికిరి, పల్కిరి, పలుకుఁ, పలుకునో, పలుకుదు, పల్కుఁ, పలికెదు, పలుకవు, పలుకుదు (వు), పల్కుదే, పల్కెదు, పలికితిఁ, పల్కితిఁ, పలికితిమి, పలుకుదుఁ, పలికెదువారము, పలుకక, పలుకఁబడియ;

పల్క, పలికిన, పలుకు, పలికెడు, పలుకుచున్న, పల్కన, పల్కెడు, పలుకునో పల్కదే, పలుక, పలుకువడఁగ, పలుకఁగ, పలుకంగ, పలుకంగా పలుకునాఁడు, పలక, పలకఁగ, పలకఁగా, పలుకుచున్నచో పల్కను.

పనుచు:—పంచెఁ, పంచెను, పంచెనో, పంచిరి, పన్నుఁడు, పనుపుండు, పనుపుఁడు, పనుపుము, పంపుము, పంచితిఁ, పంచెదఁ, పంచి, పంచియుఁ, పంచినఁ, పంచితయ్య, పంచితిరో, పంపఁగఁ, పంపంగఁ.

పెనుచు:—పెనిచెఁ, పెనిచెను, పెంచిరి, పెంచితి(వి), పెన్పు(ము), పెనిచితిమి, పెంచి; పెంచుచుఁ, పెంపఁ, పెనుచుటంజేసి.

చలుపు:—చలుపుచున్నయవి, చలుపుచుండెఁ, చలిపిరి, చలుపుఁ, చలుపుదయ్య, చలుపుము, చలిపితిమి, చలుపుదుఁ, చలుపుదము, చలుపక, చలిపి, చలిపిన, చలిపెడు, చల్పుచుఁ, చలుపవలయుఁ, చలుపఁ, చల్పఁ, చలుపుటయును, చల్పంగఁ.

పిలుచు:—పిల్చెఁ, పిలిచి, పిల్చి, పిలువంబడి, పిలువంగఁబడి, పిలువంగఁబడక, పిలుచుచుఁ, పిల్చుచుఁ, పిల్వఁ, పిలువఁ.

విడుచు:—విడ్చెఁ, విడిచిరి, విడుచుఁ, విడుచునో, విడుతురు, విడువఁబొలరు, విడునఁడు, విడుపుము, విడున్నము, విడువవు, విడిచితిఁ, విడువఁబడితిని, విడిచితిని, విడిచెదఁ, విడుతుఁ, విడువఁ (I do not), విడువఁబడియెదను, విడుతుము, విడిచి, విడిచియుఁ, విడిచిపుచ్చి, విడువక, విడువని, విడునఁబడి, విడిచిన, విడుచు, విడువంగఁబడిన, విడువవలయు, విడుతునే, విడిచినఁ, విడువఁ, విడువఁగఁ, విడువనినాఁడు, విడువఁబడినఁ, విడుచుట, S.I.I. IV. 1325, విడ్చిన, S.I.I. IV. 1132, విడ్చునట్టుగా, S.I.I. IV. 1255, విడ్చి.

(ఆ) ఈ క్రింది ధాతువులు తొలుత ఉపోత్తమోత్వము గలవి కావు. నన్నయ భారతములో ఉపోత్తమోత్వముగ నివి కానరావు. అదల్చు, అమర్చు, ఆర్చు, ఈడ్చు, ఊర్చు, ఎదుర్చు, ఏడ్చు, ఏర్చు, ఒనర్చు, ఓర్చు, కదల్చు, కాల్చు, కూర్చు, చేర్చు, తలిర్చు, తాల్చు, తీర్చు, నీల్చు; నేర్చు, పేర్చు, వార్చు, విడుచు, వేల్చు. ఈ ధాతువులనుండి తరువాతి కాలమున 'అదలుచు, అమరుచు' మొదలయిన రూపము లేర్పడినవి.

(ఇ) ఉకారాంత ధాతువులకు ణిజర్థక 'చు' వర్ణము చేర్పఁగా నేర్పడిన ధాతువుల ఉపోత్తమోత్వమునకు వికల్పముగా లోపముకలుగును.

వినుఁ, ణిజర్థకము, విన్చు, వినిచెఁ, విన్చెఁ.

(ఈ) కీఱ్ +పఱుచు=కీల్పఱుచు; తోఱ్ +తెచ్చు=తోత్తెచ్చు; చేఱ్ +పడు=చేల్పడు; వీఱ్ +పడు=వీల్పడు-మొదలగునవి రాను రాను కీడ్పఱుచు, తోడ్తెచ్చు, చేడ్పడు, వీడ్పడు నను రూపములను బొంది, అట్టివానిలో కొన్ని రాను రాను కీడుపఱుచు, తోడితెచ్చు, అని శిథిలత్వమును పొందినవి. ఇట్లే వెల్ +పడు=వెల్పడు; కొల్ +పడు=కొల్పడు; ఏఱ్ +పడు=ఏల్పడు; చీఱ్ +పులి=చీఱ్పులి (S. I. I. IV. 675) అనువానిలోఁ గొన్నియు తరువాతికాలమున శిథిలత్వమును పొందినవి. ఇట్లే తనర్చు, ఒనర్చు, తలిర్చు, మొదలగునవి.

(ఉ) కొన్ని ధాతువులలో ఉపోత్తమ అకారము ఉకారముగా మాఱి ఆ ఉత్వము లోపించినది.

తెఱచు:—ఆది. VII. 273, 274, తెర్చి.

తొలుచు:—సభా. II, 176, తొల్చి, తొలిచి.

నడచు, S I. I. V. 1437, నడ్వక.

(ఊ) ఈ ఉపోత్తమ ఉకారలోపము ధాతువులందేకాక యితర పదముల యందును కలిగినది.

అపుడు [అప్డు] (ఆది. IV. 168); అఱుతఱ, [అఱ్తఱ] (S. I. I. IV. 989); [అలుకఱ] అల్కఱ, (ఆది II. 22); [అట్లులు] అట్లు (ఆది. I. 66, మొ).; [ఇట్లులు] ఇట్లు (ఆది. I 7, 67, మొ.); ఇండులఱ (ఆది II. 194), ఇండ్లు (ఆర. II. 150); [ఎట్లులు] ఎట్లు (ఆది I. 96. 136, మొ); [ఏండులు] ఏండ్లు, (ఆది. II. 4); [కొడుకు] కొడ్కు (S. I. I. IV. 688, 1113, 1317, S.II . V. 1048); [కొలువు] కొల్వు (S. I. I. V. 66); [గుడులు] గుడ్లు, (S. I. I. IV 749); [చనుప] చన్ప, (ఆర. II. 110); [చులుకఱ] చుల్కఱ, (సభా. I. 201); చెలువు, చెల్వు, (S. I. I. IV. 945); (పండులు) పండ్లు, (ఆర. I. 94); [పలుకు] పల్కు, (ఆది. I. 100 మొ.); [పొలుపు] పొల్పు, (ఆర. IV. 141), (కోటులు) కోట్లు, (ఆది I. 16, సభా I. 244, ఆర. II 245, 263, 267, 281, ఆర. IV. 55); (దృష్టులు) దృష్ట్లు ఆది. III. 159, ఆది. VIII. 106).

(ఋ) తూర్పు, తనర్పు, నేర్పు, తాల్మి, పేర్మి - మొదలయినవి తొల్లింటి రూపములు నన్నయ భారతములోనివి యిట్లే కానవచ్చును. ఇవి తరువాతి కాలమున శిథిలతఁబొంది తూరుపు, తనరుపు, నేరుపు, తాలిమి పేరిమి అను రూపములఁ బొందినవి.

(బూ) ప్రథమపురుష బహువచన క్రియలయందలి 'తురు' 'త్తు' గామాఱును.

అనుభవింతురు,-అనుభవింత్తు.

(ళ) ఉపోత్తమముగానుండు ఉత్వమునకే కాక యితరాచ్చులకును అం దందు లోపము కనిపించుచున్నది.

ఉనికి, ఉన్కి (ఆది. IV. 171; ఆది. VI. 267; ఆది. VIII. 36).

(శా) శత్రర్థక చు- వర్ణము పరమగునపుడు నుకారాంత ధాతువుల నుకా రము మీఁది ఉత్వమునకు లోపము బహుళముగా నగును.

(అనుచుఁ) అన్చుఁ; (కొనుచుఁ) కొన్చుఁ; (తినుచును) తిన్చును (వినుచుఁ) విన్చుఁ. ఈ నకారమునకు బదులుగా పూర్ణబిందువును వచ్చును; అంచుఁ, కొంచుఁ, తించుఁ, వించుఁ. బహుళగ్రహణమువలన 'చనుచుఁ' అనుదానికి రాలేదు.

(9) (అ) పడు, చేయు అనుధాతువులు పరములైనప్పుడు ప్రథమా విభక్తి ముపర్ణముమీఁది ఉత్వమునకు లోపము వచ్చును. మిగిలిన ముకార మునకు పూర్ణబిందువు బహుళముగా నగును.

భయము + పడి = భయంపడి; భయము + పడక = భయంపడక, ఇట్లే భయంపడియెను, భయంపడఁ. భయపడకుండఁ, భయంపడుదురు. విజయంచేయుము; విజయంచేయుండు. (S. I. I., IV. 1102); విజయంచ్చేసి, శ్రమంపడి. కొన్నియెడల పూర్ణబిందువునకు లోపమును కలుగును. (ఆర. III. 30; ఆది. VII. 156; ఆర. I. 2; అర. IV. 9); ఉత్తరము + మించి = ఉత్తరమించి (ఆర. IV. 3; విజయాదిత్యుని శాసనములు); దక్షిణమించి; సంత సకట్టి (ఆది. II. 21); ఇల్లడయిడి (ఆది. V. 248; సభా. I. 162); ఇట్లే సంతసపడక, తల్లడపడఁగఁ మొదలగునవి.

విజయాదిత్యుని ర్యాలి శాసనము I.-నారనపరంగవుల చీననుండి ఉత్తర మించిపోయిన కోరుమిల్లి పొలగరున సీమా. కోరుమిల్లి పొలములో నుత్తర మించిపోయిన అడ్డపుంద్రోవ దక్షిణముతలయ సీమా

విజయాదిత్యునిర్యాలిశాసనము II-ముయ్యలికుట్రునను౦డి దక్షిణ మించి పాతిన చోదిపల్లియ సీమా. వ్రంతయు దక్షిణమించివచ్చి పొల గరునునుఁ.

(ఆ) ప్రథమావిభక్తియందున్న వుకారాంతశబ్దముల 'వు' కారమునకు పడ్వాదులు పరము లయినప్పుడును వాని 'వు' కారమునకు లోపము గలుగును,

పఱువరిచి (ఆర. III. 215) అచ్చెరువడి (ఆర. II. 97).

(10) తను, అను, మను, చను, ఇలు, మీను, మొదలయిన శబ్దముల కుది ఉకారమున కొకప్పుడు లోపము కలుగును.

తన్వినుచున్నవారల (ఆది. III. 9); తఁబంచినయాతఁణంబ చేయుచు (ఆది. III. 109), జనములుతఁ బొగడఁగ (ఆది. IV. 29); విలసత్కాలఘున వల్లి య న్నిష్టసఖఁ (ఆది. III. 140); పలుకులఁ కడునాడి బాణతతుల (ఆది. III. 206); అపత్యశోకమ న్వననిధిలోన (ఆది. IV. 37); శృంగియ న్వాడు (ఆది. II. 180); ఘృతాచియఁ సదమలాంగి (ఆది. V. 195); దుర్వానుఁడఁ సిద్ధమునియు వచ్చె (ఆది. V. 17); వారణావతమఁ పురంబున (ఆది. VI. 138);సంవరణుఁ డన్వాఁను (ఆది. VII. 86); రిపులఁ కడిఁది విషా వులు (ఆది. VII. 192); గిరివ్రజమఁ పురంబు (సభా. I. 172); అఁ చాపరత్నము (ఆది. VIII. 253); తనువు మీన్వోలవల్చు (ఆది. III. 39); తమ్ము నుత్తముల వ్రెగడఁగ మఁ మహామతులు (ఆది. II. 149); వ్రఁ వ్రానిపాటు (ఆది. VII. 176); విప్రసతికి నూఱువేఁడఁజఁ వరములు (సభా. II. 263); లక్కయిల్ గావించి (ఆది. III. 14); వంటయిల్ కుం డెలుసొచ్చె (ఆది. VI. 186).

అత్వసంధి

(I) అత్తునకు సంధి బహుళము.

(అ) మేన + అత్త = మేనయత్త (మేనత్త కాదు.) ఆది. V. 17. మేన యత్త; సభా. II. 55, మేనయత్త; ఆది. VII. 215, మేనయత్త కొడుకున్.

(ఆ) విప్రుల + అందు = విప్రులయందు (ఆది. I. 100); ఉర్వీశుల + ఒద్ద = ఉర్వీశులొద్ద (ఆది. VII. 221); రాజుల + ఒద్ద = రాజులొద్ద (ఆది. VIII. 65, ఆది. VI. 120); అరిగిన + ఎడక = అరిగినెడక (ఆది. VI. 142); చొచ్చిన + అచ్చోన = చొచ్చి నచ్చోన (S. I. I. IV. 737); అయిన + ఎడలు = అయినెడలు (ఆర. III. 312); ఐన + ఎడ = ఐనెడ (ఆర. IV. 114); ఐన + ఎడల = ఐనయెడల (ఆర. II. 74); అంత + అవమానము = అంతవమానము (సభా. II. 203); ఎంత + ఎఱుక = ఎంతయెఱుక (ఆర. I. 32); ముందఱి + ఉన్న = ముందఱున్న (ఆది. VI. 153); తమ + అయ్యకు = తమయ్యకు (S. I. I. IV. 1325); తమ + అమ్మ = తమయమ్మ (S. I. I. IV. 1228; S. I. I. V. 75); తమమ్మ (S. I. I. V. 1148);

(ఇ) కల + అయ్యెనిమిది = కలయయ్యెనిమిది (ఆది. I. 47).

(8) స్త్రీవాచక తత్సమ సంబోధనావధారణ చిహ్నాంతములకు సంధిలేదు.

స్త్రీవాచకము:—చెలువ + ఇట్టులు = చెలువయిట్టులు (ఆర. II. 165); తత్సము:—భద్ర + అను = భద్రయను (ఆది. V. 84).

సంబోధనాంతము:—భూజనవంద్య + ఏను = భూజనవంద్యయేను (ఆది. I. 121).

అవధారణము:—చోటిక + అరుగుదము = చోటికయరుగుదము (ఆర. I. 5).

(9) వ్యత్తియందు శబ్దముమీఁది అది, అవి, శబ్దముల అకారమునకు లోపము బహుళముగా నగును.

(అ) నా, మా, నీ, మీ, తన, అను షష్ఠీవిభక్తిరూపములపై 'అది' అవి, చేరినప్పుడు యడాగమమే వచ్చునుగాని అది, అవి, అనువానిలోని అకారమునకు లోపమురాదు. నాయది, మాయది, నీయది, మీయది, తనయది, తమయది, నాయవి, మాయవి, నీయవి, మీయవి, తనయవి, తమయవి.

పై సర్వనామముల షష్ఠీవిభక్తియందు 'అదు,' అను ఆగమము వచ్చును. అప్పుడు దాని ఆదిమ అకారమునకు లోపము కలుగును: నాదు, నాదగు, నాదయిన; నీదు, నీదగు, నీదయిన; మీదగు, మీదయిన, తనదు, తనదగు, తనదైన.

(ఆ) వాని, వారి, వీరి, దాని, అనువానిపై, 'అది,' చేరినప్పుడు దాని తొలి అకారమునకు లోపముకలుగును: వానిదైన, వారిదయిన, వీరిది, దానిదైన; అట్టి, ఇట్టి, ఎట్టి అనువానిమీఁదను నామముల షష్ఠియందలి అకారము మీఁదను అది, అవి అనువాని తొలి అకారము వైకల్పికముగా లోపించును:- అట్టిది, ఇట్టిది (ఆది. II. 217), ఎట్టిది (ఆది. I. 26) మీవంశమున నరదేవోత్తములదైవ (సభా. I. 25)

(ఇ) తోడ అనువిభక్తిప్రత్యయముపై ఇ అనువర్ణకము చేరఁగానయిన 'తోడి' మీఁద 'అది' చేరినప్పుడు, దాని తొలి అకారమునకు లోపముకలుగును:— మాతోడిదేమి (ఆర. II. 211); దానితోడిదేమి (ఆది. III. 147).

(ఈ) వర్తమానక్రియలయందు ఉన్నానుబంధముపై వచ్చు 'అది 'అవి' శబ్దముల తొలి అకారమునకు లోపము రాదు. అచట యడాగమము వచ్చును:— ఉన్నయది, ఉన్నయవి, ఎఱుఁగనియది, ఏడ్చుచున్నయది, అగుచున్నయవి, ఏర్చుచున్నయది, ఒప్పుచున్నయది, కలయది, కలయవి మొద.

ఉన్నది అను రూపము ఉండునది అను విధ్యర్థమందు ప్రయోగింపఁబడినది. ఉండకున్నది (ఆది. III. 205) ఉన్నది (ఆది. VI. 267).

(ఎ) 'పెద్ద' మొదలగు అకారాంత విశేషణములపై 'అది' 'అవి', పరమైనప్పుడు వాని తొలి అకారమునకు లోపము రాదు:— ఉదా:- పెద్దయది (ఆది. IV. 210).

(ఏ) భూతార్థక క్రియాజన్య విశేషణములపై అది, అవి పరమైనప్పుడు వాని తొలి అకారమునకు లోపము వైకల్పికముగా నగును. ఉదా:—లోపము రానందుకు-అయినయవి, ఎఱుంగనియది, తగిలినయది, పోయినయది.

లోపము వచ్చినందుకు:— అయినది, అయినవి, చూచినది, తగిలినది.

(10) సమాసమందు తోడ, వలన ల అత్వమున కిత్వ మగును.

రాజులతోడి యుద్ధంబు (ఆది. I. 60); నీతోడి సఖ్యంబు (ఆది. VII. 50) ఇంద్రనందనుతోడి యిష్ట వినోదంబులు (ఆది. VII. 223); పిడుగుల తోడి వృష్టి (సభా. II. 79) గాడ్పుతోడి వాన (ఆర. III. 298), దండ్లుతోడి దివియ (SI.I. IV, 1209, 1210) తఱుకువలని భయంబు (ఆది. II. 176); తమవలని నెయ్యంబు (ఆది. VI. 147) పితృగణంబువలని ఋణంబు (ఆది. VI. 248); జనులవలని తాడనంబులు (ఆది.VII. 101); మావలని మోహంబు (ఆది. VIII. 310); పగఱవలనివారలు (సభా. I. 40); నుతులవలని నెయ్యంబు (ఆర. I. 81) నావలని భయంబు (ఆర. II. 18) శత్రు నివహంబువలని భయంబు (ఆర. II. 127) కపోతంబువలని యాగ్రహంబు (ఆర. III. 233).

ఇత్వసంధి.

I. (అ) క్త్వార్థంబయిన ఇత్తునకు సంధిలేదు.

ఆది. I. 31 అని+అధ్యాత్మవిధులు=యనియధ్యాత్మవిదులు.

S. I. I. V. 62 ప్రసాదించి+ఇచ్చిరి=ప్రసాదించి యిచ్చిరి.

సంధిలేనిచోట స్వరంబుకంటెఁ బరంబయిన స్వరంబునకు యడాగమంబగు.

(ఆ) 'అయి' అను క్త్వార్థక రూపముమీఁద సముచ్చయ 'ఉ' కారము వచ్చినప్పుడు, ఇత్వ లోపమును యకారమునకు ద్విత్వమును వైకల్పికముగ వచ్చును:—ఉదా:—ఆది VII. 35, అయ్యు; ఆది. VIII. 25, ఎన్నఁడయ్యు; ఆది. VIII. 261, చక్రధరుండయ్యు జలరుహనాభుండు గాండీవ ధరుఁడయ్యు; కొండవుండు.

2. ఏమ్యాదులయందు 'కి' షష్ఠి లేదు. ఏమ్యాదుల 'ఇత్తు' నకు సంధి లేదు.

అది:— స్త్రీనపుంసక బోధకముగా 310 సార్లు వచ్చినది. అందు 131 సార్లు మాత్రమే దానితరువాత అచ్చు వచ్చినది. 128 చోట్ల యడాగమము వచ్చినది. ఆది. II. 39 'అదెట్లనిన' ఆర. III. 132 ఉన్నదని, అని రెండుచోట్ల సచనములయందు అచ్చుప్రతులలో సంధి కనఁబడుచున్నను వ్రాత ప్రతులలో సంధిలేకుండఁగనే 'అది యెట్లనిన' 'ఉన్నది యని' అని కనఁబడుచున్నది. ఆది. IV. 259 'అదేల' అని ఆటవెలఁది పద్యములో అచ్చు ప్రతిలో కనఁబడుచున్నను కొన్ని వ్రాతప్రతులలో 'శపుఁడొట యేల-సంధ వించె' అనుపాఠము కాన్పించుచున్నది.

అవి:— ఇది 44 సార్లు వచ్చినది. అందు 13 సార్లు దానితరువాత అచ్చు వచ్చినది. అన్నిచోట్లను యడాగమమే నచ్చినది.

అయ్యది:— ఇది 2 సార్లు వచ్చినది. ఒకమాఱు దాని కచ్చు పరముగా నున్నది. సంధిలేదు.

ఇది:— మొత్తము 263 సార్లు. అచ్చుపరముగా 73 సార్లు. సంధిలేదు.

ఇయ్యది:— 1 సారి. అచ్చుపరమైనది. సంధిలేదు.

ఇవి:— మొత్తము 22 సార్లు. అచ్చుపరముగా 10 సార్లు. సంధిలేదు.

ఇది, ఇవ్వి, ఇయ్యవి, ఎయ్యవి, ఎయవి, వీనికి ప్రయోగములు లేవు.

ఏది:— 2 సార్లు. దీనితరువాత అచ్చురాలేదు.

ఎద్ది:— 37 సార్లు. అచ్చుపరముగా 24 సార్లు. సంధిలేదు.

ఎయ్యది:— 10 సార్లు. అచ్చుపరముగా 2 సార్లు. సంధిలేదు.

ఏయది:— 2 సార్లును అచ్చుపరముగానున్నను సంధిలేదు.

ఎవ్వి:— మొత్తము 2 సార్లును అచ్చుపరముగానున్నను సంధిలేదు.

ఏమి:— మొత్తము 145 సార్లు, అచ్చుపరముగా 28 సార్లు. వీనిలో

ఆది. V. 29, 'ఏమనారు'అని అచ్చుపాఠము.ఏమినారు అనునది వ్రాత ప్రతులపాఠము.

ఆర. I. 238, 'ఏమని తలఁచునొకొ బుద్ధి నిట్టులుఁ దాన్' అచ్చు పాఠము.

' ఏమిదలఁచునొకొ బుద్ధి నిట్టులు దాన్' వ్రాతపాఠము.

ఆర. III. 305, 'ఏమని' ఇది వచనములోనిది. కొన్ని వ్రాఁతప్రతులలో 'ఏమియని' అనియే ఉన్నది.

మఱి:— 133 సార్లు. అచ్చుపరముగా 38 సార్లు. సంధిలేదు.

3. ప్రథమోత్తమపురుష క్రియలయం దిత్తునకు సంధి వైకల్పికము. మధ్యమపురుష క్రియలయం దిత్తునకు సంధినిత్యము.

ఉత్తమపురుషము:—

ఆది. VIII. 91, ఐతిమి + ఇందఱమున్ = ఐతిమి యిందఱమున్. ఆది. VI. 239, ఉండితిమి + ఒరులెఱుంగకుండ = ఉండితిమి యొరు లెఱుంగకుండ.

ఆర. II. 67. అపహరించితిమి + అని = అపహరించితిమని.

ప్రథమపురుషము:—

ఆది. VI. 264, క్రమమువడసి యొక్క సమయంబుసేసిరి. యొనర దాని తెఱఁగు వినుము తల్లి.

ఆర. II. 102, అందు గొంద అధిక హాస్యంబు సేసిరి. యడవి నేమిసేసె దనిరి కొంద,ఱు—

ఆర. II. 54, నిలిచిరంత.

మధ్యమపురుషము:—

ఆది. II. 198, (నీవు) తాల్చితి + అభిషిక్తుఁడవై = తాల్చితభిషిక్తుఁడవై.

ఆది. II. 199 (నీవు) మంచితి + అనేక యాగములన్ = మంచితనేక యాగములన్.

ఆది. IV. 230 [నీవు] వచ్చితి + ఇందులకు = వచ్చితిందులకు.

4. 'ఏని' శబ్దమున కచ్చుపరమగునపుడు ఇత్వమునకు లోపము వికల్పముగా నగును: లోపము కలిగినందు కుదాహరణములు:—

ఆది. V. 149 తరువ్రోజ ... ...నీవు దిరముగా నిష్టంబు దీర్చితే నిందు ధృతిఁ బతియిష్టంబుఁ దీర్పనకాన.

సభా. I. 57. వ. ఎందే నిట్టిసభం జూచి యెఱుంగుదురే ?

సభా. II. 114. ఉ ... ... అత్యధికులైన సపత్నులపేర్మిఁ జూచియేఁ జూవె సహింపనోపక కృశోండ వివర్ణుండనైతి నెంతయున్.

సభా. II. 215 వ. నీ వేకస్త్రవై తేనేమి విగతవస్త్రవై తేనేమి

సభా. II. 244. సీ. గీ. ధన్యులార యేను దాసినే దాసినే నెఱుఁగ జెప్పి పనుపుఁడు ...

ఆర. II. 263, వ. ఎందేనుండి యాత్రాపరులై కురుక్షేత్రంబునకుఁ బోదు రట్టి నై మిశకుంజం బొడి.

ఆర. II. 267, వ. కుమారు సేనాపతింగా నెందే నభిషేకించి రట్టి తేజసంబను తీర్థంబును.

ఆర. III. తే. గీ. నీవు దీని నొక్కరుఁడవు నిర్వహింప, నోపవే నొక్కరుండ న-య్యును గడంగి నడపనోపుదు, ...

లోపము కలుగనందుకు—

ఆది. II. 154, నాకు నీ వెన్నండేని నవమానంబుఁదలంచితి నాఁడ నిన్నుం బాసి పోవుదు.

సభా. I. 4. ఎద్దియేని నొక్క యపూర్వంబయినదాని నిర్మింప ... ...

ఆది. III. 181, ఎందేని నుండియొక్క మహాముని ... ... వచ్చి.

ఆది. VII. 18. ఎయ్యేని నొక్కవేల్పు నారాధించి.

'ఏని' శబ్దము ద్రుతాంతమా కాదా?

ఆది. III. 181, ఎందేనినుండి.

ఆది. IV. 127, ఎయ్యేనియు నొక్క స్త్రీ యందు.

5. కొన్ని ఇకారాంతములగు తెనుఁగు శబ్దములమీఁద నచ్చు పరమగు నప్పుడు సంధి వైకల్పికముగా నగును.

ఓటమి + ఉను = (ఆది. I. 159)

ఓటమి + ఎడఁద = ఓడమెడఁద (ఆర. III. 63).

ఋకారసంధి

1. ఋకారము శబ్దమునకు పరమై యున్నప్పుడు సంధి కలుగదు.

ఋషుల ఋణంబుల; వ్రేలుచున్న ఋషులఁ (ఆది. II. 137).

ద్రుతము

1. ద్రుతముమీఁది పరుషములకు సరళము లగును. అట్టిచోట ద్రుతమునకు స్వత్వమైనను, బిందువై నను కలుగును; లేదా సంశ్లేషమైనను కలుగును.

శరణన్నఁ + కాచుచు = శరణన్నఁ గాచుచు (ఆది. I. 7).

దవ్వుగఁ + చోపి = దవ్వుగఁ జోపి (ఆది. I. 5).

విభూతిక్ + తనరఁజేయుచు = విభూతిఁ దనరఁజేయుచు (ఆది. I. 7.)
ప్రీతిక్ + పెంచుచు = ప్రీతిఁ బెంచుచు (ఆది. I. 7.)
సంపదలును + కావించు = సంపదలును గావించు (ఆది. I. 33.)
వినక్ + పొలుచు = వినంబొలుచు (ఆది. I. 45.)

2. కెమ్, చెమ్, కక్, మొదలగు నకార మకార పొల్లు లంతమందు గల శబ్దములపై పరుషములు వచ్చినప్పుడు ద్రుతముమీఁదవలె సరళాదేశము వచ్చును (కెమ్, చెమ్, అనునవి శోణార్థకములు); కెందమ్మిరేకులవలనక్ (ఆది. IV. 76.)

3. ద్రుత ప్రకృతికములకంటె సరళస్థిరవర్ణములు పరములైనపుడు వాని ద్రుతమునకు వైకల్పికముగా లోపముగాని, స్వత్వముగాని, దానిమీఁది ఉత్వమునకు లోపముగాని కలుగును:—

లోపము:—తత్త్వవిత్త్వమునక్ + దానగుణాభిరతిక్ = తత్త్వవిత్త్వ మున దానగుణాభిరతిక్ (ఆది. I. 6.)

స్వత్వము:—ఎన్నను + సర్వవేద = ఎన్నను సర్వవేద (ఆది. I. 19.)

ద్రుతముమీఁది ఉత్వలోపము:—దానగుణాభిరతిక్ + సమస్త=దాన గుణాభిరతిక్ సమస్త (ఆది. I. 6.)

4. అచ్చు పరమైనప్పుడు ద్రుతమునకు లోపము కలుగదు. కొన్నిచోట్ల సంశ్లేషము కలుగును. ఈ సంశ్లేషము కొన్ని 'ను'కారాంతధాతువులపైఁ గూడ కలుగును.

ఆది. VII. 141, ఎన్నడుక్ + ఏని = ఎన్నడున్నేని; S. I. I. IV. 672, సంఘమున్ + అరుదుగ = సంఘమున్నరుదుగ; ఆర. I. 321; కేతనం బులున్ + అతుల = కేతనంబులున్నతుల.

ఆర. I. 321. ధైర్యశక్తికిన్ + అరుదుగ = ధైర్యశక్తికి న్నరుదుగ.

(ఈ పాఠమును ముద్రాపకులు 'ధైర్యశక్తి కష్టరుదుగ' అని దిద్దినారు. తాళపత్రప్రతులయం దెచ్చటను ఈ పాఠము కాన్పించదు. పూర్వలాక్షణికులు కొందఱు 'శక్తికిన్నరుదుగ' అను పాఠము నుదాహరించి యున్నారు.)

అను + అనుర = అన్నుర (ఆది. II. 3); అను + ఇష్టసఖి = అన్నిష్ట సఖి (ఆది. III. 140.)

అను + ఏటితరంగలన్ = అన్నేటితరంగలన్ (ఆది. VIII. 79.)

ఈ యుదాహరణములలో అను ధాతువులలోని 'ను'కారమున కుత్వ లోపమును నకారమునకు ద్విత్వమును కలిగినది.

6. సమాసములందు ద్రుతమునకు లోపము కలుగును.

వింటన్ + నేర్పు = విల్లునేర్పు (ఆది. V. 206.)

7. ద్రుతముమీఁద 'మ'కారము పరమగునపుడు ద్రుతమునకు వైకల్పికముగా మకారమగును.

ఆది. V. 142. కమ్మని లతాంతములకు మ్రొగ్గనసి

ఆర. III. 143, చేసెమ్మహానదులున్

8. కొన్నియెడల ఉత్తమపురుష క్రియలమీఁది ద్రుతమునకు లోపము వచ్చును.

ఆర. IV. 121 దుఃఖితుఁడన్ + ఐతిన్ = దుఃఖితుఁడైతిన్.

9. ద్రుతాంతములుకాని కొన్ని క్రియాపదములమీఁదను ఒక్కొకచో ద్రుతము కానవచ్చుచున్నది.

ఆది. VII. 2246, అయ్యెదము + అని = అయ్యెదమునని.

10. కొన్నియెడల ద్రుతముమీఁద నకారము కనఁబడును. అదియునుంగాక (ఆది. I. 13.)

ఉద్యానవనంబునుంబోలె; నాటకప్రయోగంబునుంబోలె(ఆది.II.27.)

11. ఇఁకాదులకుతప్ప ద్రుతప్రకృతికములకు సంధిలేదు.

ఇంక + ఏల = ఇంకేల (ఆది. II. 21.)

12. వాక్యావసానమునందు ద్రుతము వైకల్పికముగా లోపించును.

గసడదవాదేశము

ఈక్రింది సందర్భములందు క, చ, ట, త, ప, లకు వరుసగా గ, స, డ, ద, వలు ఆదేశము లగును.

(i) నేను, తాను, శబ్దములుతప్ప తక్కిన ప్రథమావిభక్తియందున్న తెనుఁగు మీఁది తెనుఁగు శబ్దములకేకాక తెనుఁగుమీఁద సంస్కృతము వచ్చినను, సంస్కృతముమీఁద తెనుఁగువచ్చినను, సంస్కృతముమీఁద సంస్కృతము వచ్చినను గూడ ఈ గ, స, డ, ద, వ, ఆదేశము వచ్చును.

(అ) తెనుఁగుమీఁద తెనుఁగు:

ఉప్పు + పొలము = ఉప్పువొలము (S. I. I. IV. 1175)

ఎడ + పొలము = ఎడవొలము (S. I. I. IV. 662)

వెడ్డి + కట్టిన = వెడ్డిగట్టిన (S. I. I. IV. 1302)

తమ్మిణ్డు + పోలణ్డు = తమ్మిణ్డు వోలణ్డు (S. I. I. IV. 1061).

డాక రేమి + పాల్కొలను=డాక రేమివాల్కొలను (S. I. I. IV. 749);
అసము + పెరుగన్ = అసముపెరుగన్ (S. I. I. IV. 1007);
కడువలు + పెట్టు = కడువలుపెట్టు (S. I. I. IV. 1248);
పెరసినవారు + పూంటంగాన్ = పెరసినవారు పూంటంగాన్ (S. I. I. IV. 1302)

మాడలు + పెట్టె = మాడలుపెట్టె (S. I. I. V. 1105);
తూములు + పదిన్ని = తూములువదిన్ని (S. I. I. V. 1052)
(ఆ) తెనుఁగుమీఁద సంస్కృతము:
మండండు విియంబునన్ (S. I. I. IV. 672);
తమ్ముండు+ప్రతాపమున=తమ్ముండు వ్రతాపమున (కొణిదెనశాసనము)
ఆరియ + పట్టనమున = ఆరియవట్టనమున (S. I. I. IV. 1364)
వెన్నమ + ప్రకాశముగాన్ = వెన్నమవ్రకాశముగాన్ (S. I. I. IV. 666);

అందు + ప్రసిద్ధిగన్ = (S I. I. IV. 672);
రట్టడికము వ్రతిగ్రహించి (S. I. I. IV. 1186);
(ఇ) సంస్కృతమీఁద తెనుఁగు:
అమృతాంశుండు వయఃపయోధి (S. I. I. IV. 677)
శ్రీలోలుండు + పడాలుకాటనికి = శ్రీలోలుండు వడాలుకాటనికి (S. I. I. IV. 666);
కాంత్త + తాన్ = కాంత్తచా [నరుదగుచుండ] (S. I. I. IV.)
జగజ్జిగీషుండు + పేమ్మెఁని = జగజ్జిగీషుండు పేమ్మెఁని (S. I. I. IV. 675)
మహీపాలుణ్డు + పుట్టెఁ = మహీపాలుణ్డు పుట్టెఁ (S. I. I. IV. 677)
వీరవ్రతుండు + పడిహారి = వీరవ్రతుండు వడిహారి (S. I. I IV. 915)

మందగమన + తొల్లి = మందగమనదొల్లి (S. I. I. IV. 1007)
గురువు + తల్లియ = గురువుదల్లియ (ఆది. VII. 252)
(ఈ) సంస్కృతముమీఁద సంస్కృతము:
చంద్రుణు గులనిస్తారకుణ్డు (S. I. I. IV. 677); విస్తరణపట్టము (S. I. I. IV. 675);

ముల్లోకవిభుండు + చక్రి = ముల్లోక విభుండు సక్రి.

అమ్రితాంశుండు + పయఃపయోధి = అమ్రితాంశుండు పయఃపయోధి (S. I. I. IV. 677)

పవిత్ర చరిత్రుణ్ణు + పాత్రుణ్ణు = పవిత్రచరిత్రుణు వాత్రుణ్ణు (S. I. I. IV. 1169.)

ధారుణి + పాలింతె = ధారుణివాలింతె (సభా. I. 15)

వదాన్యత + ప్రస్ఫరించె = వదాన్యత వ్రస్ఫరించె (S. I. I. IV. 675)

(ii) అందు, ఇందు, ఎందు, అట, ఇట, ఎట, అటు, ఇటు, ఎటు, అట్లు, ఇట్లు, ఎట్లు, అంత, ఇంత, ఎంత, అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు, ఎన్నడు, ఏమి, పెద్ద, ఒప్ప, తెల్ల, నల్ల, నెఱి, కల, మొదలయిన శబ్దముల మీఁదను గ, స, డ, ద, వాదేశము వచ్చును.

ఆర. VII. 221 అంత + కూడు = అంతగూడు.

ఆర. I. 389. దుర్బుద్ధియని యేమిసెప్ప వలయు.

ఆది. VII. 4. ఏమిగారణంబున నయోనిజయయ్యె.

ఆది. VI. 45. పెద్దగాలంబు.

S. I. I. IV. 672. 929. 930. కలయంత్త + కాలమును=కలయంత్త గాలమును.

ఆది. IV. 167. ఆది. VII. 209, సభా. II. 150. ఒప్పగొనుము.

ఆది. VII. 73. నెఱిగురులు.

ఆది. VII. 254. కలదెఱంగు.

(iii) ద్వంద్వసమాసమందు:

తల్లి + తండ్రి = తల్లిదండ్రులు (ఆది. VI. 45, 233, ఆది. II. 49; S. I. I. IV, 674, 676, 688, 991, మొ.)

(iv) సంఖ్యావాచకములమీఁద:

ఆది. IV. 227, అరుగు మొండుగడకు. ఏనువ్వుట్లు (S. I. I. IV. 1323 S. I. I. V. 1342) రెండుగట్టిన (S. I. I. IV. 1190); పదియేనువ్వుట్లు (S. I. I. IV. 1314); పదివ్వుట్లు S. I. I. IV. 1255); నాలుగువ్రొంకలు (S. I. I. IV. 939); మూండువ్వుట్లు (S. I. I. IV. 1133) S. I. I. V. 1176 ఇరువ్వుట్టి S. I. I. IV. 103 1347; ఎనిమిదివ్వుట్లు (S. I. I. V. 1014)

(v) కొన్ని క్రియాపదములమీఁద:

వరియింత్తురు + కోరి = వరియింత్తురుగోరి (S. I. I. IV. 649)

నమకట్టరు + కా = సముకట్టరుగా (ఆర. I. 97)

ఎక్కడఁబోయిరి + చెప్పము = ఎక్కడఁబోయిరి సెప్పము. (ఆర. III. 245)

(vi) కొన్ని ధాతువులపై ఉపధాతువులు చేరునప్పుడు ఉపధాతువుల ఆది యందుండు పరుషములకు బహుళముగా గసడదవ లగును:

అరుగుదెంచు, ఏఁగుదెంచు, ఒప్పుగొను మొద. పఱతెంచు, నడ తెంచు, వీ తెంచు, తో తెంచు మొదలగువానియందు గసడదవాదేశము రాదు.

ఆది. IV. 167 ఒప్పుగొనుము వీని నుర్వీశయని నుతునిచ్చి గంగసనిన.
ఆది. VII. 209 ఈ భిక్షు నొప్పుగొనుము.
సభా. I. 150 వీనినొప్పుగొనుము.

గసడదవాదేశము రానిచోట్లు.

(i) ఏవార్థక 'అ' కారమువైని (ii) ప్రశ్నార్థకములవైని, (iii) ఆశ్చర్యార్థకములవైని (iv) శేషషష్ఠీరూపములవైని (v) క్త్వార్థములవైని (vi) క్రియాజన్య విశేషములవైని (vii) తోడ్కొని, కోల్పడి, మొదలగు కొన్ని ధాతువులలోను గసడదవాదేశము కలుగదు.

ఆమ్రేడితము.

I. అచ్చున కామ్రేడితంబు పరమగునపుడు సంధియగును 'ఏమి' ఏమ్యాదులలో చేరుటచేతను, 'ఏఁగి' మొదలగునవి క్త్వార్థకము లగుటచేతను ఇట్టిచోట్ల సంధిలేదు.

ఉదా: అహ + అహ = అహహ (ఆది. VI. 89); ఎట్టు + ఎట్టు = ఎట్టెట్టు (ఆర. I. 116)

2. ఆమ్రేడితంబు పరంబగునపుడు విభక్తిలోపంబగు. ఇంచుక, నాఁడు, ఇత్యాదులయందు అంతిమాక్షరలోపము లేదు.

ఇంచుక + ఇంచుక = ఇంచుకించుక.

మానికిన్ + మానికిన్ = మానిమానికిన్ (ఆర. II. 94)
మఱునాఁడు + నాఁటికిన్ = మఱునాఁడు నాఁటికిన్ (ఆది. VIII. 183)
నాఁటికిన్ + నాఁటికిన్ = నాఁటినాఁటికిన్ (ఆది. VIII. 183)
ఏఁటఁ + ఏఁటఁ = ఏఁటేఁటఁ (ఆది. III. 24; సభా. I. 152)

(3) ఆమ్రేడితంబు పరమగునపుడు మధ్యమ ముడుఙ్ఞులకు లోపము విభాషనగును.

ఏయకుము + ఏయకుము = ఏయకేయకుము, ఏయకుమేయకుము.
పోవకుము + పోవకుము = పోవకుపోవకుము (ఆర. IV. 19.)

ద్విరుక్త 'ట' కారము.

(1) తెనుఁగునందుగాని తత్సంబంధములగు ఇతర ద్రావిడపదములందుగాని, అంతమందు శకటరేఫమో, శకటరేఫ ద్విత్వమో ఉన్నప్పుడు, అది మఱియొక విశేష్యమునకు విశేషణముగా నిలిచి సమసించినయెడల, ద్రావిడభాషా సంప్రదాయము ప్రకారము 'ట్ర' గను, 'ట్ట' గను మాఱును. ఇట్లే క, ట, త, ప, అనువర్ణము లంతమందుగల శబ్దములు విశేషణములయి సమసించినప్పుడు ద్విత్వమును పొందుట ద్రావిడభాషా సంప్రదాయము. గ, డ, ద, బ, లు అంతమందుగల ద్రావిడపదములు విశేషణములుగ సమసించి నిలిచినప్పుడు పరుషములయి ద్విత్వమును పొందును. ఈ సంప్రదాయమునుసరించియే ఈ క్రింది సంధిరూపము లేర్పడినవి:—

సభా. II. 97, కట్టెదురన్ = కడు + ఎదురన్.
ఆర. II. 132, నిట్టూర్పులు = నిడు + ఊర్పులు.

ఎట్టయెదుర = ఏఱ్ (తమిళము, కన్నడము, మళయాళము = లేచు, ఎదురుగానిలుచు) ఏట్టి, ఏట్ర, ఏట్ట, ఎట్ట + ఎదుర.

సభా. II. 299, పట్టపగల = (ఏ)

(2) సమసింపనప్పుడు ద్విరుక్త 'ట' కారము రాదు:
సభా, I. 122, కడునధికుతోడఁ దొడరినఁ బొడిచిన నొడిచినను ...
ఆర. II. 108, కడునెండ యెక్కు_నంతకు నుడుగక యచ్చనుప నడచి ...
ఆది. I. 84, కడున్ + అకరుణాన్వితులు = కడు నకరుణాన్వితులు.

(3) కర్మధారయమునందు పేర్వాదిశబ్దముల కచ్చుపరమగునపుడు 'టు' గాగమము వైకల్పికముగా నగును:

పేరు + ఉరము = పేరురము.
ఉఱ్ఱు + పల్లి = ఉఱ్ఱుటుంబల్లి (S. I. I. IV. 672).

ఇతరసంధులు.

(1) పేబాదిశబ్దముల కాలుశబ్దము పరమయినప్పుడు కర్మధారయమునందు రుగాగమమగును. ఈ 'రు' గాగమము ద్రావిడభాషలలోని బహువచన ప్రత్యయమయిన రేఫముకాని, శబ్దము నేకవచనమందుండిన రేఫముగాని అయియుండును:

'పేద' దీనికి కన్నడమునందును ప్రాచీనాంధ్రము నందును 'పేదరు' అనునది బహువచనరూపము. దీనికి షష్ఠియందు 'పేదర' అని యగును. పేదర + ఆలు = పేదరాలు. ఇట్లే ముద్దరాలు = ముగ్ధ + రు = (బహువచన ప్రత్యయము (ముద్ద + రు = ముద్దరు, షష్ఠియందు ముద్దర + ఆలు = ముద్దరాలు; గొడ్రాలు (S. I. I. V. 1059)

(2) కొత్త శబ్దము నాద్యక్షర శేషముమీఁది హల్లునకు ద్విత్వంబగు: కొత్త + ముడులు = కొమ్ముడులు.

(3) సమాసమందు కొన్ని శబ్దముల తొలియచ్చుమీఁది వర్ణములకెల్ల లోపము బహుళముగానగును. లుప్తశేషముమీఁది వర్ణమునకు ద్విత్వమగును. అది దీర్ఘమైనచో హ్రస్వమును కలుగును:

మూఁడు + మడుఁగు = ముమ్మడుఁగు (ఆది. I. 80)
నెఱ + వగ = నెవ్వగ (ఆది. VIII. 59)
నెఱ + వడి = నెవ్వడి (ఆది. VI. 81)
రెండు + నెలలు = రెన్నెలలు (ఆర. III. 56)
రెండు + నాళ్లు = రెన్నాళ్లు (ఆది. I. 68)
మూఁడు + నూఱు = ముమ్మూఱు (ఆది. I, 71)
మూఁడు + అలి + కుట్టు = ముయ్యలికుట్టు (S. I. I. IV. 1217)
నాలుగు + నూఱు = ననూఱు (సభా. II. 113)
తొమ్మిది + పది = తొంబది (ఆర. II. 174)
ఇరు + నూఱు = ఇనూఱు (ఆది. I. 71)
ఎనిమిది + నూట = ఎనమనూట (ఆది. I. 44)
తొమ్మిది + నూట = తొమ్మనూట (ఆది. I. 42)

(ఇర్ + నెలలు=(ఇర్ నెలలు) రెన్నెలలు; ఇర్ +నాళ్లు= రెన్నాళ్లు; నెఱ్ + వగ = నెఱ్వగ (నెవ్వగ); నెఱ్ + వడి = నెఱ్వడి (నెవ్వడి), నల్ + నూఱు = నల్నూఱు (ననూఱు) (Assimilation); మూ + మడుగు = ముమ్మడుగు, మూ + ఏడు = ముయ్యేడు అని శబ్దశాస్త్రప్రకారము చెప్పవలసియుండును.

ఎనిమిది, తొమ్మిది అనువానికి ఎనమ, (తొంబ) తొమ్మ అనునవి ప్రాతిపదికములు. వీనిలో ఆద్యక్షరేతరములకు లోపమురాదు. ఎనమ తొంబ అను నవి ప్రాతిపదికములు కావునసే ఎనమండ్రు, తొంబండ్రు, తొంబది, అను రూపములు సిద్ధించినవి.

(4) కర్మధారయమందు మువర్ణమునకు పుంపులువచ్చును:
ఆది. IV. 221, బలితంపురక్కను.

ఆది. VII. 260 విరుద్ధంపువరము.

ఆర. I. 49, వీనిపుట్టిన పాపంపువేళ.

ఆర. III. 300, పరుసంపురాలవై.

వై యుదాహరణములలో 'బలితంపురక్కను' అనుటకు 'బలియుఁడౌరక్కను' అనియును, 'పాపంపువేళ' అనుటకు 'పాపంబువేళ' అనియును గౌతమీ గ్రంథాలయస్థ తాళపత్రప్రతులలో పాఠములు కాన్పించుచున్నవి. తక్కిన రెంటికిని 'విరుద్ధంబువరము' 'పరుసంబురాలవై' అని పుంపులురాని పాఠములు కాన్పించినచో కర్మధారయమునందే కాక ఏ సమాసమందును మువర్ణమునకు పుంపులురావని చెప్పవలసి వచ్చును.

(5) షష్ఠీసమాసమందు మువర్ణమునకు పుంపులు రావు:

ఆర. I. 34 తపంబు గౌరవంబు.

ఆర. II. 68 పుట్టంబు చెఱంగు.

ఆర. II. 209, తపము బలమునన్.

ఆర. III. 273, ఆశ్రమంబు దెసకు.

(6) తృతీయా సప్తమీ సమాసములందును మువర్ణమునకు పుంపులు రావు:

ఆర. III. 107, అంబురుహంబుసమంబు.

ఆర. I. 362, అమరలోకంబు వేశ్యలము.

(7) పరిమితిని తెలుపు ఎడు, ఎండ్లు, ఎండు అను ప్రత్యయములు పరమై నప్పుడు అన్ని యచ్చులకును సంధియగును:

మాన + ఎడు = మానెడు (S. I. I. IV. 667, S. I. I. V. 15, 16, 17, 18, 21, 22, 23.)

మాన + ఎండ్లు = మానెండ్లు (S. I. I. IV. 1008, 1051, 1128, S. I. I. V. 13, 63;)

మాన + ఎండు = మానెండు (S. I. IV. 945.)

అడ్డ + ఎండు = అడ్డెండు (S. I. I. I. IV. 667, 974.)

అడ్డ + ఎండ్లు = అడ్డెండ్లు (S. I. I. V. 19, 23.)

కుంచ్చ + ఎండ్లు = కుంచ్చెండ్లు (S. I. I. IV. 1323.)

సోల + ఎండ్లు = సోలెండ్లు (S. I. I. V. 66.)

'పఱియండ్లు' (S. I. I. IV. 1323) అనుచోట 'ఇయండ్లు' అనునది పరిమితిని దెలుపుచున్నది.

(8) ఇంతకుముందు తెలిపిన స్థలములయందుతప్ప 'ఉ' కారవ్యతిరిక్తములైన అచ్చుల కచ్చుపరమగునపుడు సంధిరాదు:

ఇ. అలవి + ఎ = అలవియె (ఆది. IV. 106, ఆది. VII. 222, సభా. I. 61) అట్టి + అందు = అట్టియందు (సభా. II. 42)

ఈ. కుడువంబెట్టకుమీ + అని=కుడువంబెట్టకుమీయని (ఆది.V. 231.)

ఎ. కలరె + ఒరులు = కలరెయొరులు (ఆర. II. 3.)

ఏ. క్రాఁగిరే + అనుచున్ = క్రాఁగిరేయనుచున్ (ఆది. VI. 166)

ఐ. ఏకవస్త్రయై + ఓడన్ = ఏకవస్త్రయైయోడన్ (ఆది. III. 36.)

ఒ. కోపాగ్నియొకొ్క + అనుచును = కోపాగ్నియొకొ్క యనుచును (ఆది. I. 112.)

ఓ. కనకాద్రియొకో + ఇది = కనకాద్రియొకోయిది (ఆర. III. 343)

(9) ఆ, ఈ, ఏ, లపై ఇతరవర్ణము పరమైనప్పుడు వానికి హ్రస్వమును, పైహల్లునకు ద్విత్వమును, అచ్చు పరమైనయెడల ఆగమ యకారమునకు ద్విత్వమును వైకల్పికముగా వచ్చును.

ఆ + అయి = అయ్యయి (ఆది. VII. 226); అయ్యయి క్షత్రియకులంబులు (సభా. II. 2)

ఆ + కడక్ = అక్కడన్ (ఆది. V. 133)

ఆ + చోన = అచ్చోన (S. I. 1. IV. 738)

ఈ + మహాభారతంబు = ఇమ్మహాభారతంబు (ఆది. I. 27)

(10) కర్మధారయసమాసమునందు 'తమ్ముఁడు' మొదలగు శబ్దముల లోని విభక్తిప్రత్యయము వికల్పముగా లోపించును:

S. I. I. V. 1341, సీతుంగాలమునకు.

S. I. I. IV. 1061, నాగదేవయ్య తమ్ముంబ్రోలయ.

,, ,, నాగార్జునతమ్ముంబ్రోలఁడు.

,, 704, ఎఱ్ఱంజెఱువు.

,, 939; నానాదేసిం బెక్కండ్రు

,, 1255, ఉఱ్ఱుటుంబల్లి ; ఆర. I. 300, చెంచుఁదలలు; ఆది. V. 26, పుట్టుఁగవచంబు ; ఆది. IV. 232, పుట్టుఁజీకు.

(11) అందు, ఇందు, ఎందు,లకు 'ఉల' అను ఆగమము వచ్చును. ఆ 'ఉల' ఆగమముమీఁదనే షష్ఠియందు కువర్ణముచేరును.

అందుల (ఆది. IV. 63, ఆది. VI. 235, 305 ఆది. VIII. 147)

అందులకు (ఆది. IV. 75, ఆది. VIII. 163)

ఉల అనునది 'లో'యొక్క పూర్వరూపము.

'అందులో' అనురూపము S. I. I. IV. 1102 లో కాన్పించుచున్నది.

ఇందుల (ఆది. VI. 128, 264, 282, S. I. I. IV. 991 - 996; 1017, S. I. I. V. 12, 15 - 19, 21 - 23, 1095, 1280, 1215, 1305, 1328, 1334 మొ.)

ఇందులఁ (ఆర. III. 227)

ఇందులకు (ఆది. II. 76, ఆది. III. 212, IV. 27, 230, ఆది. VI. 128, 186, ఆది. VII. 24, ఆది. VIII. 37, మొ.)

'ఇందుల' అనునది 'ఇక్కడి' అను ప్రదేశార్థకము. దానికి 'ఇహలోకమందలి' అనునర్థమును వచ్చినది. (ఆది. VI. 345)

ఎందుల (ఆది. VII. 2); ఎందులదానవు (ఆది IV. 131. 146, 171, ఆది. VI. 191, ఆది. VII. 268); ఎందులవాఁడు (ఆర. I. 372); ఎందులకు (ఆది. V. 69, 217, ఆది. IV. 230)

అందులకు, ఇందులకు, ఎందులకు—అనువానికి ప్రదేశార్థమేకాని, అందుకొఱకు, ఇందుకొఱకు, ఎందుకొఱకు' అనునర్థముగాని, 'కారణమున' అను నర్థముగాని లేదు.

(12) మధ్యమపురుష మువర్ణముకు హలనసానంబులు పరంబులగునపుడు వైకల్పికముగా లోపముకలుగును. ఇట్లే భూతభవిష్యదర్థములందు వచ్చు ఉత్తమ మధ్యమ పురుషైక వచనములందలి 'ని, వి, ను, వు' అను ప్రత్యయములకును హలవసానములే కాక, అచ్చులు పరములైనప్పుడును వైకల్పికముగా లోపముకలుగును.

భారతమునుండి ఉదాహరణములు:

మధ్యమపురుష మువర్ణము.

ఉండు, ఎఱుంగు, ఒనర్పు, ఓడకు, కలిగింపు, కఱపు, కావింపు, కొను, చూపు, చెడకు, చెప్పకుండు, పెన్పు, వెలుగింపు, పడయు.

మధ్యమపురుష 'వు' వర్ణము.

అగుదు, ఓపుము, నిలుపుదు, నేర్పు, వలతు ...

మధ్యమపురుష 'వి' వర్ణము.

అయితి, అంటి, అడిగితి, ఇచ్చితి, ఎఱుఁగించితి, ఒడిచితి, ఒడ్డితి, ఒసరించితి, ఓటువడితి, ఓర్చితి, కంటి, కడఁగితి, కఱచితి, కఱపితి; క్రొవ్వితి, చంపితి, చలిపితి, చూపితి, చెఱచితి, చేకొంటి, చేసితి, తప్పితి, తాల్చితి, నించితి, పట్టువడితి, పట్టితి, పడితి, పలికితి, పుచ్చితి, పుట్టితి, పెంచితి, పెట్టితి, పోయితి, పోలితి, మంచితి, మఱచితి, మసలితి, వగచితి, వచ్చితి, వారించితి, వింటి, వెఱచితి ...

ఉత్తమపురుష 'ను' వర్ణము.

అగుదు, అడిగెద, ఎఱుఁగుదు, చేయుదు, కాంతు, చేయుచుండుదు, చేసెద, చేసికొందు, నేర్తు, పంచెద ...

ఉత్తమపురుష 'ని' వర్ణము.

అయితి, ఇచ్చితి, కఱపితి, చేసితి, పడితి, పలికితి ...

(13) వ్యతిరేక మధ్యమవర్ణమునకు లోప మెల్లయెడలను వైకల్పికముగా నగును.

ఏయకేయకుము, ఓడకు, చెడకు, పోవకుపోవకుము, పెట్టకుము.

వ్యతిరేక మధ్యమపురుషమునందు పై ఉదాహరణము లలోని 'ఏయకుము, పోవకుము, పెట్టకుము' అనునవిమాత్రము 'కుము' తోఁ గాన్పించుచున్నవి. సాధారణముగా నన్నయ భారతమున వ్యతిరేకమధ్యమక్రియలు వ్యతిరేక క్త్వార్థకములపై 'ఉండుము' అనుక్రియను చేర్చుటవలననుఏర్పడుచుండును.

ఏయకుండుము, ఓడకుండుము, చెప్పకుండుము, చేయకుండుము, పాయకుండుము, పోవకుండుము; పుట్టకుండుము, వగవకుండుము, వెఱవకుండుము, ఇట్టిచోట్ల 'ము' వర్ణలోపము కలుగదు.

భూతార్థక క్రియాజన్య విశేషణముల 'ఇన' ప్రత్యయమందలి ఇకారమునకు లోపమును 'న' కారమునకు బదులు వెనుకవర్ణమునకు ద్విత్వ అకారములును గలుగును.

ఆది. VI. చెడిన-చెడ్డ.

'చెడిన' మొదలగువానికి 'చెడ్డ' మొదలయినవి రూపాంతరము లనుట కంటె నా రూపములు రెండును వేర్వేఱు ప్రక్రియల ననుసరించి యేర్పడిన వనుట సమంజసము. చెడు, చెడిన; * చెట్టు; * చెట్ట, చెడ్డ, పడు, పడిన; * పట్టు, *పట్ట, పడ్డ, విడు, విడిన; *విట్టు, *విట్ట, విడ్డ; తగు, తగిన; తక్కు-, తక్క-, తగ్గ; అను, అనిన * అన్ను, అన్న; * ఉన్ను, ఉన్న; ఉండు, ఉండిన; కొను, కొనిన; * కొణ్ణు; * కొణ్ణ, కొన్న మొదలయినవి.

కొన్ని చోట్ల గకారమునకు వకారమగును.

(ఆది. II. 152,) పవలు, పవళ్ళుల్, (ఆది. IV. 213, 252,) తవిన, (ఆర. II. 230,) తవిలి, (ఆది. VII. 58,) ఉడివింపఁగన్.

"క్వచి ద్గకారో వః" అను నాంధ్రశబ్దచింతామణి సూత్రమునకు 'కొన్నియెడల గకారము వకారమగును' అను నర్థమునుబట్టి వకారమునకు గకారమగుట సర్వసాధారణమనియు, గకారము క్వాచిత్కముగ వకారమగుటయుఁ గలదనియుఁ దెలిసికొనవచ్చును. వకారముతోడి రూపములు సాధారణముగఁ బ్రాచీనములు; గకారముతోడి వర్వాచీనములు. ఇరువురు, మువ్వురు, నలువురు, ఏవురు, ఆర్వురు, ఏడ్వురు; పవలు, పవడము మొదలగునవి తొల్లిటిరూపములు; వీనిలోని 'వ' కారమునకు గ కారము తరువాతి కాలమునఁ గలిగినది.

VI. విభక్తిప్రకరణము.

తత్సమవిభాగము.

ప్రథమావిభక్తి

ఏకవచనము.

ప్రాతిపదికము.

అకారాంత పుంలింగములు.

1. సంస్కృతములోని అకారాంతపుంలింగ మహద్వాచకములకు ఉత్వముకలుగును:

అద్యుఃఆద్యు; విభవఃవిభవు; నివహఃనివహు; రత్నాకరఃరత్నాకరు; నరేంద్రఃనరేంద్రు; దధీచఃదధీచు; మొ.

2. నన్నయకుఁ బూర్వకాలమున తక్కిన ద్రావిడభాషలయిందువలెనే తెనుఁగునందును ఈ ఉత్వము లేకుండఁగనే ప్రాతిపదిక మేర్పడియుండును. నన్నయకాలమున అత్వముతోను ఉత్వముతోనుకూడ ప్రాతిపదికములు కాన్పించుచున్నవి.

గరుడగరుడఁడు; దేవదేవుఁడు (S. I. I. IV. 762, 744, 771, 1258, S. I. I. V. 1015, దేవనిచేతన్ (S. I. I. IV. 1043); దేవని (S. I. I. IV. 1107; S. I. I; V. 1069)

సోమసోమని (S. I. I. IV. 1138); సోమఁడు (S. I. I. IV. 749, 1169).

ఆయ్యఆయ్యఁడు (S. I. I. IV. 1169); మాధవమాధవఁడు (S. I. I. IV. 1169).

ఉపాధ్యాయుల (S. I. I. IV. 1077, 1186); నాథ- నాథని S. I. I. V. 1056).

'బ్రహ్మ' శబ్దముపై ఉత్వముకలుగదు; బ్రహ్మలు, బ్రహ్మలకు (S. I. I. IV. 1248).

(3) కొన్ని అకారాంత పుల్లింగ శబ్దముల అకారము మిగిలి దానిపై మఱి విభక్తిప్రత్యయము చేరదు.

దూత (ఆర. II. 34). అసురశబ్దమునకు రెండు రూపములును గల అసుర (ఆది. I. 132); అసురులు (ఆది. II. 96).

(4) కొన్నిటిమీఁద ఉత్వముపచ్చి దానిపై విభక్తిప్రత్యయము చేరదు. (నన్నయభట్టు ఆది. I. 25).

(5) కొన్నిటిమీఁద ఉత్వముపచ్చి ప్రత్యయము చేరకుండుటయు, కొన్నియెడల చేరుటయుఁ గలదు.

మూర్ఖు (మూర్ఖవు. సభా. II. 204), వృద్ధు (ఆర. III. 248, సభా. II. ఆర. I. 208, 388), రూపు (ఆది. IV. 179, 222, ఆది. V. 236); రూపము (సమాసమందు) ఆది. VII. 235, 126); రూపంబున (సమాసమందు) (ఆది. VII. 270.)

సంస్కృత దీర్ఘాంత శబ్దములు.

(1) (అ) ఏకాక్షర దీర్ఘాంత శబ్దములకు హ్రస్వముకాదు:

శ్రీ (ఆది. VII. 72), శ్రీక (ఆది. VII. 278), పాండవశ్రీ (సభా. II. 145), పాండవేయులశ్రీ (సభా. II. 185), రాజ్యశ్రీ (ఆర. I. 238).

(ఆ) అన్యదేశ్యములగు దీర్ఘాంత శబ్దముల తుది దీర్ఘమునకు హ్రస్వము రాదు:

గాడీలు (ఆది. VIII. 221), దీనికి 'గాడిదలు' 'గాడ్డలు' అని పాఠాంతరములు కాన్పించుచున్నవి.

(2) ఆకారాంత ఈకారాంత శబ్దముల తుది దీర్ఘమునకు హ్రస్వము వచ్చును.

ప్రజ (ఆది. I. 72); భాష (ఆది. I. 17); బాధ (ఆది. I. 105); తుమ (ఆర. I. 217); గీత (ఆది. I. 32); గోష్ఠి (ఆది. I. 8); నది (ఆది. I. 132).

(3) ఊకారాంత శబ్దములు హ్రస్వములయి 'వు' వర్ణమును పొందును చమువు (ఆది. I. 80).

ఇకారాంత శబ్దములు.

(1) ఇకారాంత శబ్దముల తుదిఇకార మట్లేయుండి ప్రథమైక వచన ప్రత్యయములను పొందదు:

సంహతి, విభూతి, బుద్ధి (ఆది. I. 5); అభిరతి (ఆది. I. 6) మొద.

(2) కొన్ని ఇకారాంతశబ్దములు ఇయాంతములుగా కూడ కాన్పిం

తరుణియలు (ఆది. VIII. 175); 'ఇయ' అంతమందుగల శబ్దములు సంస్కృతమందలి 'ఇక' అంతమందు గలవాని వికారములు: లంజియ=ఉంపుడు గత్తె (S. I. I. V. 1083, 1090).

ఈ ఇయాంత శబ్దములు 'ఎ' వర్ణాంతములుకూడ నయినవి:
గద్దె (ఆర. II. 345).
ఇట్లే కొన్ని ఆచ్చికశబ్దములు ఇయాంతములుగా నున్నవి:
లొట్టియల్ (సభా. I. 265) గద్దియల్ (ఆర. II. 344).
(3) 'భక్తి' శబ్దము 'భక్తు' అని కూడ కాన్పించుచున్నది:
భక్తుతోక్, భక్తునక్ (S. I. I. VI. 672).

ఉకారాంతములు.

(1) ఉకారాంత శబ్దముల తుది ఉత్వ మ్లోయుండును. దానిపై ప్రథమైకవచన ప్రత్యయమును చేరును.

అను రూపప్రాంశుక్ (ఆది. III. 3); ప్రభువు (ఆది. I. 2); క్రతువు. హేతువు; జరత్కారువు (ఆది. II. 127); రజ్జువు (ఆది. V. 215); ఋతువు (ఆది. I. 118).

(2) బహువచనమునఁ గొన్నియెడల నీ 'వు' వర్ణము లోపించును:
గురులు, విష్ణులు మొద.

(3) కొన్నియెడల ఉకారాంత శబ్దములపై వు వర్ణము వికల్పముగా చేరును:

రాహు (సభా. II. 299); రాహువు (ఆది. III. 64).
(4) ననుు, మనుు, శబ్దములు ముమంతములుకావు:
ననువు (ఆది. III. 66); మనువునకు (ఆది. III. 60).
(5) పాంసు, పూరు, ప్రాంశు, శంతను, శ్వేతకేతు, స్థాణు, శబ్దములకు మహత్తునందు వువర్ణముగాదు:
స్థాణునకు (ఆది. III. 68); పూరుఁడు (ఆది. III. 199); పూరుక్ (ఆది. III. 194, 195); శంతనుండు (ఆది. IV. 160); శ్వేతకేతుండు (ఆది. V. 89, 90); పాంసులక్ (ఆర. II. 24), ఒక్క కులపాంసనుచేసిన; అను రూపప్రాంశుక్ (ఆది. III. 2).

(6) స్త్రీవాచకమగు జరత్కారు శబ్దమునకు ప్రథమయందు వువర్ణము చేరినను ప్రథమేతర విభక్తులందు మహత్తునందువలె రూపములు వచ్చును:

జరత్కారువు (ఆది. II. 127); జరత్కారుక్ నుదీయానుజన్.

(7) ప్రభు, గురు, శబ్దములపై డుజ్జుగాని, వువర్ణముగాని చేరును:

(ఆది. V. 40) ప్రభుఁడు, (ఆది. VIII. 11); కారవప్రభుఁడు, (ఆది. 1. 2); ప్రభువులు, (ఆర. I. 3), ప్రభులన్; (ఆది. VI. 79.) ప్రభుండు, (ఆది. III. 109,) గురుని, (ఆది. I. 75,); (ఆది. II. 177); గురులు (ఆది. VII.182.) గురువులకు; (ఆది. VII. 252) గురులలోనఁ బరమగురువు దల్లియ.

ఋకారాంతములు.

(1) ఋకారాంతముల సంస్కృత ప్రథమైక వచనమందలి 'ఆ' కారమునకు హ్రస్వమగును; లేదా కొన్నియెడల ఋకార మట్లేయుండి దానిపై డుజ్జు చేరును:

విధాత (ఆది. I. 118), విధాతయు (ఆది. III. 69); విధాతృ చెయ్యునన్ (ఆది. VIII. 159), విధాతృనకు (ఆది. I. 19), మాంధాతృన్ (ఆది. II. 220,) ఆర. III. 265), విధాతృ (ఆర. I. 228), మాంధాతృండు (ఆర. III, 205).

(2) దాతృ, ధాతృ, కర్తృ, భర్తృ, ద్రష్టృ, భ్రాతృ మొదలయిన వానికి ఋకారమునిలువక దాత, ధాత, కర్త, భర్త, ద్రష్ట, భ్రాత అను రూపములే వచ్చును:

ధాత (ఆది. I. 118, ఆది. III. 69), కర్త, కర్తలు (ఆది. I. 14); జగత్కర్త (ఆది. V. 8); భర్త (ఆది. I. 142), ఉపద్రష్ట (ఆది II. 209), భ్రాతలు (ఆర. I. 248).

ఓకారాంతములు.

1. గోశబ్దమందలి ఓకారమునకు వికారములగదు. దానిపై 'వు' ప్రత్యయము చేరును: గోవు.

అకారాంత అమహద్వాచకములు.

(1) అమహద్వాచక అకారాంత శబ్దముల తుది అకారము అట్లే నిలుచును; దానిపై విభక్తిప్రత్యయము చేరును:

ఉదా:—కులము, అనుగ్రహము, విభూషణము, పురాణము, కుశలంబు (ఆది. IV. 25).

(2) వై సందర్భమున చరిత్రాది శబ్దములపై ప్రథమైక వచనమందు ప్రత్యయము చేరుటయు చేరకుండుటయుఁ గలదు.

ఉదా: చరిత్ర (ఆది. I. 14); చరిత (ఆది. III. 202); చరితంబులు (ఆది. I. 30, ఆది. VII. 226); అర్చనలు (ఆది. I. 140, ఆది. VIII. 76.) పూజనలన్ (సభా. I. 151); ఖేలన (ఆది. I. 107); స్మరణ (ఆది. III. 19).

(3) కొన్ని యెడల అమహద్వాచకముల అకారమున కుత్వము వైకల్పిక మగా వచ్చును:

శరణన్నన్ (ఆది. I. 7); శరణము (ఆర. I. 5); శరణంబు (ఆది. I. 44.)

(4) కొన్ని అకారాంత పుంలింగములు అమహద్వాచకము లైనప్పుడు గాని అత్వమున కుత్వమును దానిపై 'వు' వర్ణకమును వైకల్పికముగా వచ్చును:

ఉదా: నృపధర్మ్మవుల్ (ఆది. V. 58); సర్వధరువులు (ఆది. IV. 218); అధర్మ్మవు (ఆది. II. 33); అధర్మము (ఆది. III. 218); ధర్మము (ఆది. IV. 18); భణ్డారువు (S. I. I. 1114); క్షత్రియ ధర్మము (సభా. I. 194); భాణ్డువు (S. I. I. IV. 1224).

(5) మహద్వాచక మిత్ర, పాత్ర, శబ్దముల అత్వమున కుత్వమువచ్చి పుట్టు చేరును. అమహద్వాచకములందువలె వీని అత్వమునుమీఁదనే 'ము' వర్ణము చేరుట నన్నయభారతములోఁ గానరాదు :

పాత్రుల్ (ఆది. I. 9); మిత్రులన్ (ఆది. II. 195); పాత్రునకు (ఆది. III. 23, 203); మిత్రున్ (ఆది. I. 22).

(6) అపత్యశబ్దముపై ము వర్ణమువూత్రము చేరును: ఆపత్యంబు (ఆది. II. 142).

(7) కానన శబ్దమునుమీఁది తుదినకారము లోపించును: కానంగడచి (ఆది. III. 28).

(8) హంసశబ్దముపై విభక్తిప్రత్యయము చేరదు:

హంసన్, హంసల(ఆర. II. 12); హంసపిండు (ఆర. II. 16); కలహంసం (ఆర. II. 18. 26.) కలహంసల్ (ఆర. II. 17.) హంస (ఆర. II. 17, 22);

(9) 'ఉరగ'శబ్దము బహువచనమున ఉరగములు, ఉరగులు అని రెండు రూపములును వచ్చును; ఏకవచనమున 'ఉరగము' అనియే ఉండును.

ఉరగంబులు (ఆది. II. 181); ఉరగములకు (ఆది. II. 35); ఉరగులు (ఆది. II. 43, 45. 51, 62).

ప్రథమేతర విభక్తుల ప్రతిపాదికము.

(1) ప్రథమావిభక్తియందు 'ఉ' కారము ప్రాతిపదికముగావచ్చు శబ్దముల షష్ఠియందు 'ని' వర్ణము వైకల్పికముగ వచ్చును. భీముని, భీము, మొద. ఈ రూపములే ప్రథమేతరవిభక్తి ప్రత్యయములు పరమగునపుడు ప్రాతిపదికములగును. ఉత్వవిశిష్టమయిన ప్రాతిపదికమునకు 'కు' వర్ణము

పరమైనప్పుడు 'న' గాగమమునువచ్చును. ఈ 'న' కారముమీఁది 'అ' కారము మాత్రమే షష్ఠినిబోధించునది. నకారము అంతకు పూర్వ మా శబ్దమున నున్నదే: భీమునికి, భీమునకు.

వాస్తవముగా 'భీమని' అనుదాని పూర్వరూపము 'భీమని' అనునది. ఇందలి ఇత్వము (ఊరు, ఊరి, యందువలెనే) ఉపవిభక్తి. 'భీమన' అనునది కన్నడములో షష్ఠిరూపము. దీని మీఁదనే 'కు' వర్ణము చేరును. భీమణ్ణు, సోమణ్ణు మొదలగు పూర్వరూపములు భీమున్ను, సోమున్ను అని ప్రాతిపదికమునందు తరువాతి కాలమున ఉత్వవిశిష్టము లెట్లయ్యెనో అట్లే భీమన, సోమన మొదలయిన రూపములును భీమున,సోమున, అని మాఱినవి. ఈరూపములమీఁదనే 'కు' వర్ణముచేరినది. దీనిపై ఉపవిభక్తియైన ఇత్వము చేరినప్పుడు 'కు' వర్ణము 'కి'గా మాఱినది. అంతేకాని 'కి' వర్ణముచేరుట వలన 'న' కారమున కిత్వము రాలేదు.

బహువచనమునందుఁగూడ 'ల' మీఁది 'అ' కారము మాత్రము షష్ఠిని బోధించునది.

(2) ఆకారాంతశబ్దములు తత్సమములయి వానికి హ్రస్వము కలిగినప్పుడు ఆ ప్రాతిపదికములే షష్ఠీరూపములగును. వీనిమీఁదనే ప్రథమేతర విభక్తి ప్రత్యయములు చేరును.

(3) ఇకారాంత ఈకారాంత శబ్దముల ప్రథమైకవచనమందలి ప్రాతిపదికమే షష్ఠియందును నిలుచును. వీనిపై ప్రథమేతరవిభక్తి ప్రత్యయములు చేరును. హరికి, నదికి మొద.

(4) ఉకారాంతశబ్దముల ప్రథమయందలి ప్రాతిపదికములమీఁదగాని, ప్రథమైకవచన ప్రత్యయమగు 'వు' వర్ణముమీఁదవచ్చు నగాగమము మీఁదగాని, ప్రథమేతరవిభక్తి ప్రత్యయములుచేరును: ప్రభునకు, ప్రభువునకు.

(5) ఋకారాంతశబ్దముల ఋత్వముపోయి ప్రథమయం దత్వము కలుగునప్పుడు ఆ రూపములమీఁదను, ప్రథమయందలి ప్రాతిపదికము 'ఋ' కారాంతముగనే నిలచినప్పుడు దానిపైవచ్చు 'న' గాగమము మీఁదను, ప్రథమేతర విభక్తులు చేరును: విధాతకు, విధాతృనకు.

6. గోశబ్దము ప్రథమా రూపముమీఁదనే ప్రథమేతర విభక్తులు చేరును,

సంస్కృత హలంతశబ్దములు.

(1) చకారాంత వాక్ శబ్దమునకు ప్రథమైక వచనరూపమగు 'వాక్' అనుదాని 'క్' ద్విత్వమును, ఉత్వమును పొందును. ద్విత్వమునకు లోపమును కలుగును:

(ఆది. III. 129; ఆది. VI. 129); వాకునకు; (ఆది. VIII. 41) వాకులు.

(2) జకారాంతములగు 'ఋత్విక్,' 'భుక్' శబ్దములు 'ఋత్విజ్,' 'భుజ్' అని జకారాంతములుగానేయుండి వానిపై ఉత్వముచేరుటవలన ప్రాతిపదిక మేర్పడును.

(సభా. II. 11) ఋత్విజుండు; (ఆది. II. 266,)ఋత్విజులను; (ఆర. II. 391) భిన్నభుజులు (ఋత్విక్కు, భుక్కు అను రూపములు నన్నయభారతములో లేవు.)

(3) (అ) తకారాంత 'జగత్' శబ్దముయొక్క 'త' కారము లోపించును:

(సభా. I. 50,) జగము; (ఆది. II. 44. 85, 109, 115, 117, 119) త్రిజగంబులు: (జగత్తు అను రూపము నన్నయభారతములో లేదు.)

(ఆ) మహద్వాచక తకారాంతములపై ఉత్వమువచ్చి ప్రాతిపదిక మేర్పడును:

పరీక్షితుండు (అది. II. 167 ఆది. IV. 112)

(4) (అ) దకారాంత 'ముత్' శబ్దములోని ప్రథమైక వచనాంతమగు తకారమునకు బదులు ద్ కారమును, నపుంసకలింగమగుటచేత దానిపై అకారమును వచ్చును:

(ఆది. I. 7, 23, ఆది. V. 104.) ముదంబు.

(ఆ) దకారంత 'సంపద్' శబ్దముపై అకారము మాత్రముచేరును: (ఆది. I. 6) సంపదన్; (ఆది. I. 33) (ఆది. VI. 120) సంపదలు.

(5) (అ) 'అన్' అంతములగు నపుంసక వాచకములగు "జన్మన్, పర్వన్, కర్మన్, దామన్, ప్రేమన్, వర్ష్మన్" అను శబ్దముల తుది 'న్' లోపించి శేషించిన దానిపై 'ము' వర్ణము చేరును:

(ఆది. I. 34, ఆది. V) జన్మంబు; (ఆది. 1. 47) పర్వము; (ఆది. V. 100) కర్మము: (ఆది. III. 119) కర్మములు; (ఆది. III. 155) పుష్ప దామములయు; (ఆది. IV. 53) ప్రేమంబు ('ప్రేమ' అని నన్నయలో కాన రాదు); (ఆది. VIII. 262) వర్ష్మంబు.

(ఆ) 'అన్' అంత పురుషవాచకములగు మహాత్మన్, సుధన్వన్, మఘవన్, శబ్దముల తుది నకారమునకు లోపమును, శేషించిన తుది అకార మునకు ఉత్వమును వచ్చును:

(ఆర. II. 289) మహాత్ముఁడు, (ఆది. I. 95) మహాత్మునకు,(సభా. II. 249) సుధన్వుండు, (ఆర. I. 344) మఘవునాజ్ఞ.

(ఇ) కొన్ని 'అన్' అంత పురుషవాచకముల తుది'న్' మాత్రము లోపించి అట్లు లోపించిన అకారాంతరూపమే ప్రథమైక వచనరూపముగా నిలుచును:

(ఆది. I. 52, ఆది. III. 78) ఆశ్వత్థామ, (ఆది. I. 141, ఆది. III. 69) బ్రహ్మకు, (ఆర. IV. 94) బ్రహ్మ, (ఆది. III. 66) విశ్వకర్మ; (ఆది. III. 79) కృతవర్మ, చిత్రవర్మ, చంద్రవర్మ.

(ఈ) 'శ్వన్' శబ్దముయొక్క సప్తమ్యేకవచన రూపము తెనుఁగున ప్రథమైకవచనరూప మగును. (ఆది. I. 83) శుని.

(ఉ) రాజన్ శబ్దము ప్రథమైక వచనమున 'రాజు' అగును:

(6) (అ) 'ఇన్' ఆంతములగు శబ్దముల 'న్' లోపించి మిగిలిన ఇకారాంతరూపము ప్రథమైకవచన రూపమగును:

(ఆది. I. 3) జయశాలి, (ఆది. I. 137) సాక్షి, (అది. I. 143) శుచి, (ఆది. I. 148) తపస్వి; (ఆది. II. 21) దంతులన్, (ఆది. II. 33) కామచారులు, (ఆది. II. 81) అనిలవేగి, (ఆది. II. 104) దైత్యభేది; (ఆది. III. 79) శిఖండి; (ఆది. IV. 264) పక్షులు; (ఆది. IV. 124) దీర్ఘదర్శి, (ఆర. I. 46) గాండీవి.

(ఆ) 'అశ్విన్' శబ్దముయొక్క ద్వివచన రూపమగు 'అశ్వినౌ' అనునది 'అశ్వినులు' అనియే యగును.

(ఆది. III. 83) అశ్వినులు.

(ఇ) 'సఖిన్' శబ్దము అకారాంతపుంలింగ శబ్దములవలె అత్వ ఉత్వములను పొందును:

(ఆది. I. 118, ఆర. IV. 138) సఖుఁడు.

(7) వకారాంత 'దివ్' శబ్దమునకు దివి, దివ, అను రెండును ప్రాతిపదికము లగును.

(ఆది. VIII. 273) దివిఁ, (ఆది. VII. 235) దివంబుననుండి, (ఆర. IV. 88) దివంబునకు, 'దివమ్=పగలు' అనునది 'దివంబు' అనియే అగును, (ఆది. VI. 156) దివంబులు,

8. (అ) శకారాంత 'దిక్' శబ్దము తుది'క్' కారమునకు ద్విత్వమును, ఉత్వమును అగును.

(ఆది. I. 7, ఆర. IV. 37) దిక్కులన్; (ఆది. II. 13) దిక్కుల్; (ఆర. III. 373) దిక్కునకు.

(ఆ) 'దిశ' అనుశబ్దము స్త్రీలింగ 'దిశా' శబ్దమునకు తత్సమము.

(ఆది. VII. 244) దిశలు, (ఆర. IV. 14) దిశలును.

(9) (అ) సకారాంత పురుషవాచక శబ్దముల తుది సకారముపై ఉత్వముచేరి ప్రాతిపదిక మేర్పడును.

(ఆది. I. 21) ప్రచేతసు పుత్రు; (ఆది. I. 27) ఉగ్రశ్రవసుఁడు, (ఆది. VIII. 198) పృథుశ్రవసుఁడు, (ఆది. I. 87) సోమశ్రవసున్, (ఆది. III. 65) ఆంగిరసుఁడు.

(ఆ) 'దుర్వాసస్, పురూరవస్, శబ్దముల తుది సకారమునకు లోపమును, మిగిలినదాని తుది అకారమునకు ఉత్వమును కలుగును:

(ఆది. V. 17) దుర్వాసుఁడు, (ఆర. II. 285) పురూరవుఁడు.

(ఇ) సకారాంత నపుంసక వాచకముల తుది సకారమునకు లోపముకాఁగా మిగిలిన రూపములు ప్రాతిపదికము లగును. ఆ ప్రాతిపదికముల తుదిని అకారముండిన ము వర్ణమును, ఉకారముండిన వు వర్ణమును ప్రథమైన వచనమునఁ జేరును.

(ఆది. V. 256) శిరంబు, (ఆర. I. 285) నభము, (ఆది. II. 190, ఆర. I. 390) యశంబు, (ఆది. I. 100) మనంబు; (ఆది. II. 17) మనంబునకు. (ఆది. I. 149; ఆది. II. 139) తపము. (ఆది. II. 16) ఉచ్చైశ్శ్రవము. (ఆది. II. 21) దివము. (ఆది. III. 164) తేజము (ఆది. III. 181) తేజంబు. (ఆది. VIII. 77) తమము. (ఆది. VII. 176; ఆర. III. 205) ధనువు; (ఆది. III. 71) ఆయువు; (ఆది. III. 63) అనాయువు.

సమాసమందు 'శేతన్' శబ్దమునకు మహద్వాచక మగునప్పుడు శేతనుఁడు, శేతుఁడు, అని రెండురూపములు నగును. ఊర్ధ్వశేతనులైనన్ (ఆది. III. 59); ఊర్ధ్వశేతుఁడైన కణ్వమహాముని (ఆది. IV. 31).

(ఈ) 'అప్సరస్' శబ్దమునకు ప్రథమైక వచనమున 'అప్సరస' అని యగును.

(ఆది. III. 64) అప్సరసలు.

(ఉ) ఇకార పూర్వకమగు 'స్' అంతమందుగల శబ్దముల 'స్' కారము లోపింపఁగా మిగిలిన ఇకారాంత శబ్దములే ప్రథమైక వచనరూపము లగును:

(ఆది. II. 230) అర్చ్చులు; (ఆది. III. 66) జ్యోతి.

(ఊ) 'ఉచ్చైశ్చ స్' శబ్దములోని 'స్' లోపించి, దాని పూర్వమందున్న ఐత్వమునకు అత్వమువచ్చి ప్రతిపదిక మేర్పడును:

(సభా. II. 198,) అత్యుచ్చము.

(10) ఇమనిజంతముల తుది 'న్' కారము లోపింపఁగా మిగిలిన రూపమే ప్రథమైక వచనరూపముగా నుండును:

(ఆది. I. 6, 49, ఆది. II. 86) మహిమన్;

(ఆది. III. 136) మహిమలు; (ఆది. I. 8) మహిమతో.

(11) (అ) మతుబంత ప్రత్యయములగు మత్, వత్, అనువాని 'త్' నకు పూర్వమందు అనునాసికముచేరి మంత్, వంత్, అని అగును. వీనిపై పురుషవాచకముల ప్రతిపదికములకు ఉత్వమును, నపుంసక వాచకముల ప్రతిపదికములకు అత్వమున వచ్చును:

(ఆది. II. 3) వీర్యవంతులన్; (ఆది. III. 79) వేగవంతుఁడు; (ఆది. III. 88) వివస్వంతుఁడు, వైవస్వంతుఁడు; (ఆది. VIII. 102) పుణ్యవంతుల, (ఆది. VIII. 125) భాగ్యవంతులు.

(ఆది. II. 125) హిమవంతంబులు.

(ఆది. III. 78) కేతుమంతుఁడు; (ఆది. III. 78, ఆర. IV. 20, 21). మణిమంతుఁడు;

(ఆది. IV. 68) బుద్ధిమంతులు; (ఆది. V. 226) మతిమంతుఁడు, (ఆది. VIII. 114) ధృతమంతులు; (ఆర. III. 319) హనుమంతున్; (ఆర. III. 320) హనుమంతుఁడు.

(ఆ) 'హనుమత్' శబ్దములోని 'త్' అను దానికి లోపముగలిగి మిగిలిన 'హనుమ' అను రూపముకూడ ప్రథమైకవచనరూప మగును.

(ఆర. III. 314) హనుమ.

V. ఔపవిభక్తికములు.

1. పదనకొండవ శతాబ్దమున కానవచ్చు శబ్దములలో ఈ క్రిందివి ఔపవిభక్తికములుగా నున్నవి.

-ఇ.

ఆలు (సభా. II. 246,) ఆలిఁ; (ఆది. VIII. 317,) ఆలికిఁ.

ఊరు (S. I. I. IV. 939, 1015, 1016, 1098, 1255, S. I. I. V. 1029, 1277, 1342, ఊరి).

ఎక్కడ (ఆది. II. 30, ఆది. III. 182; ఆది. IV. 33; ఆది. V. 223; ఆది. VII. 225; ఎక్కడి.)

కటిక (ఆది. VI. 78, కటికినేలఁ).

తెలిక (S. I. I. V. 1316, తెలికివేపురు).

కొలను (ఆది. VI. 219; ఆర. III. 366; S. I. I. IV. 762, 1158; కొలని).

కోడలు (ఆది. IV. 250, 256, ఆది. VI. 228; ఆది. VIII. 54; సభా. II. 292; ఆర. III. 262; కోడలిఁ; ఆది. VIII. 4; సభా. II. 264; కోడలి).

క్రింద (ద. ఇం. శా. V. 1113, 1274; క్రింది; ఆది. II. 58; క్రిందికి) క్రిందటికి అను రూపమర్వాచీనము.

చల్లన (ఆది. IV. 22. చల్లని).

ఎఱ్ఱన (ఆర. III. 106. ఎఱ్ఱని).

తెల్లన (ఆది. II. 33. తెల్లని).

నల్లన (ఆది. II. 196. నల్లని).

మెత్తన (ఆది. VII. 98. మెత్తని).

చెలియలు (ఆది. III. 15. ఆది. V. 17, 209, చెలియలిఁ).

చోటు (ఆది. IV. 125; ఆది. VI. 122; ఆది. VII. 279; ఆర. II. 139, S. I. I. IV. 1133; చోటికిఁ).

తుద (ఆది. VI. 156; తుదిదాఁక).

తోడు (ఆది. I. 60; ఆది. VII. 60; ఆది. VIII. 223; సభా. II. 70; ఆర. III. 298; S. I. I. IV. 1209, 1210; తోడి).

నీరు (S. I. I. IV. 685, 687; నీరినేల; ఆది. V. 170, 260, 262; నీరిలోఁ; ఆది. V. 211. నీరిలోనఁ; ఆర. III. 182; నీరిలోనుండి; ఆది. V. 177; నీరిలోననుండి).

(ఆది. III. 200;) నీటిలోఁ, (ఆది. IV. 149); నీటిలోనఁ, అని ముద్రితపాఠములు కనఁబడుచున్నను, 'నీర' అనియే చాల ప్రయోగము లుండుటచేతను, చాల వ్రాఁతప్రతులలో 'నీరి' అని ఉండుటచేతను ఆనాఁటి శాసనములలో 'నీటి' అని ఉండక 'నీరి' అనియే ఉండుటచేతను, 'నీరి' అను నదియే ఆ కాలమున నుండెడిదనియు, 'నీటి' అనునది తరువాతి రూపమనియు అనుకొనవచ్చును.

పోరు (ఆది. VII. 200; ఆది. VIII. 205; సభా. I. 65, పోరిలోఁ; సభా. I. 244; పోరిలోనఁ).

ప్రోలు (ఆది. I. 116; ఆది. VI. 264, 292; ప్రోలికిఁ); కాని (చూ. ఆర, IV. 80) ప్రోలును.

మఱఁదలు (ఆది. VIII. 208; మఱఁదలిఁ).

మీఁదు (S. I. I. IV. 808, 1014, 1133, 1267; మీఁది; ఆది. II. 9; ఆది. III. 13, ఆది. VI. 86; సభా. II. 208 మీఁదికి); 'మీఁదటి' అను రూప మర్వాచీనము.

మ్రానను (సభా. II. 144; ఆర. III. 135; మ్రానిఁ; ఆది. V. 254; మ్రానిని; సభా. II. 144; మ్రాని; ఆర. II. 94; మ్రాని మ్రానికిఁ; ఆది. VII. 276; మ్రన్నినిపాటఁ).

మొదలు (ఆది. III. 119; సభా II. 144; మొదలి).

వలను (ఆది. III. 139; ఆర. III. 106; వలనికిఁ).

వెలు (ఆర. I. 153; ఆర. II. 65; వెలిఁ).

పాలు = భాగము (S. I. I. IV. 97 పాలి).

-టి.

అప్పుడు (ఆర. III. 263; S. I. I. IV. 1323 అప్పటికి).

ఎప్పుడు (ఆది. IV. 253; ఆది. V. 107; ఆది. VI. 228, 292, ఆది. VIII. 64; ఆర. I. 71; ఆర. III. 345 ఎప్పటి).

జేపు (S. I. I. IV. 1176; A. 1323; S. I. I. V. 66 జేపటి).

అప్పుడు, ఎప్పుడు, అనువాని ఔపవిభక్తిక రూపములందు 'ప్ప' మీఁది ఉత్వమున కత్వము వచ్చును.

ఆఁకలి (ఆది. V. 183; ఆది. VI. 291; ఆఁకటి)

ఏఁడు (S. I. I. IV. 1300; ఏట్టి)

ఏఱు (ఆది. IV. 44 ఏటి)

కుఱుంగలి (ఆర. III. 311, 373; ఆది, VII. 156; కుఱుంగటక్)

కూడు (ఆది. VII. 256 కూటిలోనక్)

తక్కు (ఆది. V. 79 తక్కటి)

నాఁడు రోజు, దేశము (ఆది. I. 52; ఆది. VI. 266; ఆర. I. 10; S. I. I. IV. 1015; నాఁటి)

నేఁడు (ఆది. V. 158; ఆది. VII. 24; నేఁటికిఁ; S. I. I. IV. 1011-14; S. I. I. V. 63; నేఁటి)

పాడు = పరిమితి (ఆది. IV. 101; ఆది. VII. 43 పాటి)

పాడు = గ్రామము (S. I. I. V. 21-19, 21-23; పానియం బాటి)

నిన్న (ఆది. VIII. 118. నిన్నటఁగోలె)

మానెండు (S. I. I. V. 66; మానెంటికి)

మొదలు (సభా. II. 202; మొనలిటి)

పిడికిలి (ఆది. VI. 292; ఆర. III. 396; పిడికిటక్)

లేడి (ఆది. VI. 58; లేటికడుపునక్)

తొల్లి (ఆది. II. 14; తొల్లిటికంటెఁ)

-ంటి.

ఇల్లు (ఆది. VIII. 115; ఇంటివలన; ఆది. III. 39, 110; ఇంటికిఁ; ఆది. VI. 159, 277; ఇంటి; ఆది. VII. 254; ఇంటిలోనికి)

తఱుసలి (సభా. II. 228; తఱుసంటి)

తొల్లి (ఆది. III. 114; ఆది. V. 125; తొల్లింటి; ఆది. I. 150, తొల్లింటికంటెఁ; ఆది. II. 118, ఆది. III. 87; ఆది. VI. 127; ఆది. VII. 266; ఆర. IV. 8 తొంటి); -'తొల్లి' అనునదియే 'తొల్'కు ఔపవిభక్తిక రూపమైయుండవచ్చును. ఈ 'తొల్' పై 'టి' చేరఁగా లకారము నకారముగా మాఱినది యనియైనఁ జెప్పవచ్చును.

మొదలు, మొదలింటి (ఆది. V. 86);

విల్లు (ఆది. II. 164 వింటికొప్పు)
కన్ను (ఆది. II. 140 అవురుగంటవ్రేళ్ళు)

-తి.

అట్టు (ఆది. II. 166, ఆది. III. 28; ఆర. II. 164, ఆర. III. 103 అఱుతఁ; S. I. I. IV. 989; అట్టఁ)

కట్టు (S. I. I. V. 1071; S. I. I. IV. 1314; కట్టఁ)
చేయి (ఆది. VI. 295; సభా. II. 175; ఆర. I. 118; చేతి)
నూయి (ఆది. V. 214; నూతిలోఁ)

నేయి (ఆది. VI. 288; S. I. I. IV. 1014, 1015; నేతి; S. I. I. V. 1007, నేతికి; S. I. I. 1051, 1052, 1112, 1151, 1251; (S. I. I. V. 66, నేతిమాన)

ఱాయి (ఆది. VI. 114, ఱాతిమోఁదను)

వాయి (ఆది. VI. 214, 249, 270, వాతఁ; ఆది. V. 181. సభా. I. 20, వాతను)

2. అంగడి, ఎన్నఁడు, ఎల్లి, ఒడలు, కన్ను (నేత్రము), కాలు, కేలు, చను, చన్ను, నెత్తురు, పగలు, పవలు, పండు, ములు, ముల్లు, వ్రేలు, కెలను-ఈ శబ్దములు పదనకొండవ శతాబ్దమం దున్నవి. అవి నేఁడు ఔపవిభక్తికములుగా నున్నవి. ఆ నాఁడును అవి ఔపవిభక్తికములుగా నుండియుండును. కాని, వాని ఔపవిభక్తికరూపములు నన్నయ భారతమందుగాని, ఆనాఁటి శాసనములందుగాని కానరావు.

3. సాధారణముగా 'ఇ' వర్ణమే ఉపవిభక్తికవర్ణము. చాలశబ్దములు 'ఇ'త్వము చేరియే ఔపవిభక్తికము లగును.

4. ఇల్లు, తొల్లి, విల్లు, ముల్లు, మొదలయినవానికి ఇల్, తొల్, విల్, ముల్, అనునవి పూర్వరూపములు. వీని తుది 'ల'కారమునకు టువర్ణము చేరునప్పుడు లకారము 'న' కారమగును. అందుచేత అవి ఇట్, తొట్, విట్, ముట్ మొదలగు రూపములను పొంది వానిపై 'టి' చేరఁగా ఇంటి, తొంటి, వింటి, ముంటి మొదలగు ఔపవిభక్తికరూపము లేర్పడినవి.

5 కట్, చట్ అనునవి కన్ను, చన్నులకు పూర్వరూపములు. వీనిపై 'టి' వర్ణము చేరఁగా కంటి, చంటి అను ఔపవిభక్తికరూపము లేర్పడినవి.

6. పండు అనుదానికి 'పణ్' అనునది పూర్వరూపము. దీనిపై టి వర్ణముచేరఁగా 'పంటి' అని అగును.

7. 'డు' అంతమందుగల శబ్దములకు విశేషణత్వము కల్పింపఁబడినప్పుడు ఆ 'డు' వర్ణమునకు ద్రావిడభాషలలో ద్విత్వ సరుషవర్ణము వచ్చును. (నాఁడు) నాట్టు; ఆ రూపమునకు 'ఇ'త్వము చేరును. నాట్టి, తెలుఁగునందు ఒకపరుషము లోపించును. నాఁటి. ఇట్లే—

8. ర, ఱ లు అంతమందుగల శబ్దములు విశేషణత్వమును బొంది ద్విత్వము లయినప్పుడు వానియంతిమ ర, ఱ లు 'ట్రు' గను, తరువాత 'ట్టు'గను దానిపై ఇత్వము చేరఁగా 'ట్టి'గను దానిలోని ఒక 'ట'కారమునకు తెనుఁగులో లోపము కలుగఁగా 'టి'గను మాఱును.

9. యకారాంతములైన శబ్దములపై ద్విత్వ తకారము వచ్చును. దానిపై ఇత్వము చేరఁగా తెనుఁగులో ఒక తకారము లోసించును.

10. అఱికలి, కుఱుఁగలి, తక్కలి, ఆఁకలి, పిడికిలి, తొల్లి, తఱుసలి మొదలగువానిలో తొలుత ఇత్వము లేకుండ నుండవలెను. అఱికల్, ఆఁకల్, కుఱుఁగల్, తక్కల్, పిడికిల్, తొల్, తఱుసల్ అనునవి పూర్వరూపములు. వీనిపై ఇత్వముచేరఁగా ఏర్పడిన ఔపవిభక్తికరూపములే ప్రథమైక వచన రూపములుగా ఏర్పడినవి. తక్కిన 'ల్' అంతమందుగల 'ఇల్' మొదలయిన వానికివలెనే వీనికిని ఔపవిభక్తికరూపములు వచ్చినవి. అఱికట్ట, (కాని, ఆర. III. 286 లో 'అఱి, కడనిడికొని' అని డకారము ప్రసస్థానమందున్నది); ఆఁకంటి, కుఱుంగట్ట, తక్కటి, పిడికింటి, తొంటి, తఱుసంటి మొద. వీనిలోని అనునాసికము లోపింపఁగా ఆఁకటి, పిడికిటి మొదలయిన రూపములు వచ్చినవి. తొల్లిటి, తొల్లింటి అనునవి తరువాతి రూపములు; తొంటి, వానికంటె పూర్వరూపము. ఇట్లే 'మొదలి' పూర్వరూపము; మొదలింటి, మొదలిటి తరువాతిరూపములు. 'మొదల్' శబ్దమునుండి మొదంటి, మొదటి అనురూపము లేర్పడి యుండనలెను. కాని, మొదలి, మొదలిటి, మొదలింటి, అను రూపములే కాన్పించుచున్నవి. మొదటి, మొదంటి అనునవి పదనకొండవశతాబ్దమున కానరాకున్నవి.

ఏరీతిగనే జాలరి, కఱటి, చెవిటి, తఱటి, పెంటి, ముది, మేడి, మొసలి మొదలయిన ప్రథమైకవచనరూపములు నన్నయలో కాన్పించుచున్నను, అవి ఔపవిభక్తికరూపములే. జాలర, చెప్పుడు, తిఱుకు, పెంకు, ముదు, అని వాని పూర్వరూపము లుండవలెను. ఇట్లే, కుమ్మర, కమ్మర, మంగల మొదలయిన శబ్దములును తరువాతి కాలమున కుమ్మరి, కమ్మరి, మంగలి, అని అయినవి. పెంటి, అనుదానికి కన్నడమున పెణ్ణు (పెణ్) అను రూపములు కలవు. 'ముది' అనుదానికి 'ముదు' పూర్వరూపమనుటకు 'ముదుక, ముదుసలి' మొదలగు రూపములే నిదర్శనము. కుంటులు. (ఆర. I. 301)

11. పదునకొండవశతాబ్దమున కొన్నిశబ్దములు అనౌపవిభక్తికములుగానే యుండి తరువాతికాలమున ఔపవిభక్తికము లయినవి.

ఎదురు (ఆది. V. 215, ఆది. VII. 111, ఆది. VIII. 215, సభా. I. 178, సభా. II. 63, ఆర. IV. 96), ఎదుర్ (ఆది. I. 93, 101, ఆది. IV. 123, ఆది. VI. 63, ఆది. VII. 162, 198, ఆర. I. 107, ఆర. II. 56, ఆర. IV. 111); ఎదురను (ఆర. II. 169) (ఎదుటి అను రూపము 11-వ శతాబ్దమున లేదు).

ప్రొద్దునకు (ఆది. III. 118, ఆర. I. 167, 192) ప్రొద్దుటికి అను రూపము లేదు.

బయలన్ (ఆది. III, 41, ఆది. IV. 42) బయట్, బయటి, అను రూపములు లేవు.

మన్నన్ (ఆది. V. 236), మంట్, మంటి, అను రూపములులేవు. (ఆర. I. 24), నీర్; (సభా. II. 67), మొదల్.

12. 'ముందఱు' అను దానిలోని 'దఱు' అనునది 'దల్, తల్' అను దాని రూపాంతరము. ఎట్లయినను దానిపై ఉపవిభక్తిక ఇకారము చేరి అకారమునకు ద్విత్వముకలిగి ట్టి, ట్రి, ట్టి, టిలుగ మాఱును. భారతమున ముందఱ్, ముందట్ అను రెండురూపములును గలవు.

ముందఱ్ (ఆది. I. 132; ఆది. II. 18, 117, 143, 230; ఆది. III. 45; ఆది. VI. 69, 121, 153, 159, 187, 194, 247, 293; ఆది. VII. 36; 239, 270; ఆది. VIII. 211, 238, 287; సభా. I. 54; సభా. II. 284, ఆర. I. 181, 394; ఆర. II. 58; ఆర. III. 128, 241, 289, 305 మొద.).

ముందట్ (ఆది. IV. 14, 20, 40, 163, 238; ఆది. V. 145; ఆది. VI. 183, 219, 292; ఆది. VII. 271; ఆది. VIII. 10; సభా. II. 97, 194; ఆర. I. 199, 300, 307, 340; ఆర. II. 66, 95; ఆర. III. 101, 217, 310, 313; ఆర. IV. 7, 52, 78, 115 మొద.).

ముందటి (S. I. I. V. 65)

13. 'పాఁడి'—ఇది 'పాలు' యొక్క ఔపవిభక్తికరూపము. 'ర, ల'లు డకారముగా మాఱుటయు కలదు. (ఎంగిలి) ఎంగిడి, ఎంగిడ్లు (మొసలి) మొసడి, మొసడుల్ (ఆది. VIII. 148); (నీరు) నీడు (నీడ్లు S. I. I. IV. 1015); (ఊరు) ఊడు (కోట ఊడ్లలోని Ep. coll 360 of 1915); (ఒరులు) ఒడ్లు (ఆది. VI. 277).

పై రీతిగనే 'పాలు' అనుశబ్దమునకు 'పాఁడు' అనునది రూపాంతరమై ఉండవచ్చును. కోదు భాషలో 'పాడు, పాజు' అనురూపములు గలవు. దీనిపై ఉపవిభక్తిఅయిన ఇత్వము చేరఁగా 'పాఁడి' అని ఏర్పడినది. ఈ ఔపవిభక్తిక రూపమే ప్రథమైక వచనముగను కుదురుకొన్నది.

14. 'ఏమి' అనుదానికి 'ఏమ్' అనునది హళిగన్నడమున పూర్వ రూపము. దానిపై 'టి' చేరఁగా 'ఏంటి' అయినది. అందుచేత ఏఁటి' అనునది పూర్వరూపము, ఏమిటి, అనునది తరువాతిరూపము. ఈ రెండును నన్నయగ్రంథమున నున్నవి.

ఏఁటికి (ఆది. III. 5, ఆది. VIII. 298; సభా. II. 92, 133. 180; ఆర. I. 290, 294)

ఏమిటికి (ఆది. V. III. 34; సభా. II. 67, ఆర. I. 137)

ఇట్లే 'తొంటి' పూర్వరూపము; తొల్లిటికంటె (ఆది. II. 14)

15. బోఁటి—ఇదియు ఔపవిభక్తికరూపమే. 'పోల్' అను దానిపై 'టి' వర్ణము చేరునప్పుడు 'ల్' క గామాఱి పోక + టి = పోంటి అని ఏర్పడినది. ఇచట 'బో' అనునది ఆదేశము గావచ్చిన సరళము. తప్పక త్తిరింపువలన అది మిగిలినది. చూ. (చెలయు) సెలయు; (చుమ్ము) నుమ్ము; (చాఁగు) సాఁగు; (చీరాడు) జీరాడు; (చెన) జెన; (చెముడు) జెముడు; (చొల్లు) జొల్లు మొదలయినవికూడ ఈ తప్పక త్తిరింపువలనఁ గలిగినవే.

16. 'మగంటిమి' లోని 'ంటి' కూడ ఉపవిభక్తియే. ఇది 'మగ' శబ్దముపై 'టి' చేరుటవలన కలిగినది. 'మి' అనునది విశేష్యములకువచ్చు నొక ప్రత్యయము. 'మగంటిమి' అనఁగా మగవానితనము అని అర్థము. (ఆది. VI. 306)

17. సంఖ్యావాచకములన్నియు ఔపవిభక్తికములు.

కంటి, ఒకటి [ఒకండు], రెంటి [రెండు], మూఁటి [మూండు], నాల్గిటి [నాల్గు], ఐదిటి [ఐదు], ఏనిటి [ఏను], ఆఱిటి [ఆఱు], ఏడిటి [ఏడు], ఎనిమిదింటి [ఎనిమిది], తొమ్మిదింటి [తొమ్మిది], పదింటి [పది], నూఱిటి [నూఱు], వేయింటి [వేయి].

VI. విభక్తిప్రత్యయములు

ప్రథమావిభక్తి

1. ప్రథమా విభక్తియందు తత్సమ పదములమీఁద సాధారణముగా డు, ము, వు, లు, రు, ఱు, కులు, అను వర్ణములు వచ్చును. వీనిలో డు, ము, వు, లు ఎచ్చటరాఁవో ఇంతకుపూర్వము చూపఁబడినవి.

2. వీనిలో 'డు' వర్ణము బిందుపూర్వకముగా నుండును. ఇది ప్రథమైకవచన ప్రత్యయము 'అఁ' అనునది ద్రావిడ భాషలలో ప్రథమైకవచన ప్రత్యయము. 'రామ' శబ్దమును తీసికొందము. ఇది తమిళములో 'రామఁ', కన్నడములో 'రామను' అని ప్రథమైకవచనమున నుండును. 'అఁ' అనఁగా మగవాఁడు అని అర్థము. దీనిలోని నకారము ణ కారముగా తమిళములోనే మాఱినది. తెనుఁగులో ణ కారము స్థిరపడి 'రామణ్' అయినది. ఈ ణకారమునకు ద్విత్వమువచ్చి 'రామణ్ణ' అయి క్రింది ణకార స్థానమున 'డ' కారమువచ్చి 'రామండ్డ' అయినది. తెనుఁగు సంప్రదాయము ప్రకారము ఈ శబ్దము తుదిని ఉత్వమువచ్చి 'రామండ్డు' అను రూప మేర్పడినది. నన్నయకు పూర్వమం దిట్టి అకారమధ్యములయిన రూపములే తొలుత ఉండియుండును. కాని, రానురాను అవి ఉకార మధ్యములుగా మాఱినవి. పదనకొండవ శతాబ్దమున 'రామండ్డు, రాముండ్డు' అనునిట్టి రెండు రూపములును కాన్పించుచున్నవి. ఈ బిందుపూర్వక డు వర్ణము కొన్ని మహాద్వాచకములగు తెనుఁగు శబ్దములయందును కాన్పించుచున్నది.

అల్లుఁడు (ఆది. III. 168; ఆర. II. 137; S. I. I. IV. 667; S. I. I. V. 22, 77, 220); తమ్ముండు (ఆది. II. 66, ఆది. VIII. 106; S. I. I. IV. 667, 1061, 1170, 1186, 1190, 1210; S. I. I. V. 1015, 1019); నెయ్యుండు (ఆది. VIII. 317); పాఱుఁడు (ఆది. V. 2, 7, 223); బోయుండ్డు (S. I. I. IV. 1008, 1014, 1161); బోండ్డు (S. I. I. IV. 1008); బంటుండు (S. I. I. IV. 1323); బలియుఁడు (ఆది. VI. 211, 215; సభా. I. 119; ఆర. III. 90; ఆర. IV. 25); మనుమండు (ఆది. VII. 149; ఆర. III. 67; S. I. I. IV. 1035); మామండు (S. I. I. IV. 1039); జెండు (S. I. I. IV. 1150)

అట్టి, ఇట్టి, ఎట్టి, కొండ ('కొనిన' యొక్క పూర్వరూపము. కన్నడములో 'కొండ' అనునది 'కొను' ధాతువుయొక్క భూతార్థ క్రియావిశేషణము) అను వానిపైఁగూడ ప్రథమైకవచనమున బిందుపూర్వక 'డు' వర్ణము వచ్చును.

అట్టిండు (ఆది. II. 216; ఆది. IV. 167; సభా. 286); ఇట్టిండు (ఆది. V. 224)

ఎట్టిండు (ఆది. IV. 251); కొండ్డు (S. I. I. IV. 1334)

3. ము వర్ణము అమహాద్వాచకములపై వచ్చు ప్రథమైకవచన ప్రత్యయము. 'అమ్' అనునది సంస్కృతమందలి అకారాంత నపుంసకలింగ ప్రథమైకవచనమున వచ్చు ప్రత్యయము. అదియే తెనుఁగున నిలువఁగా

తెనుఁగు సంప్రదాయముప్రకారము దాని తుదిని ఉత్వము చేరినది. ఈ మువర్ణమునకు ంబు, మ్ము, అనునవి పూర్వరూపములుగ కాన్పించుచున్నవి. కన్నడమునందు ఈ మువర్ణమునకు బదులుగ 'వు' వర్ణము వచ్చుటయు, కొన్నియెడల ఏదియు చేరకుండుటయు గలదు. ధర్మ, ధర్మవు; 'ధర్మవు' అను రూపములు 11-వ శతాబ్దమునఁ గలదు. (S. I. I. IV. 1158); ఇట్టి రూపములు పుంలింగమందువలెనే ఉకార మధ్యమములుగా మాఱినవి: ధర్ముఁవు (S. I. I. IV. 943, 989, 991, 992, 1098, 1133, 1145, 1228); బంధువు (S. I. I. I.V. 1080, 1098); భండారువు (S. I. I. IV. 1114).

నమ్మువు - ఇది 'నర్మ' శబ్దభవము. ధర్మ శబ్దము ధర్ముఁవు ఎట్లయినదో నర్మ శబ్దము 'నర్ముఁవు' అయి, రేఫమకార సంయోజనము (assimilation) వలన 'నమ్ముఁవు' అయినది (S. I. I. V. 1037).

'మూర్ఖ' శబ్దముపై డుజ్జు చేరకయే దాని ప్రతిపదిక రూపమగు 'మూగ్ఖు' అనునది ప్రథమైకవచనమున వచ్చును.

మూర్ఖవుశిశుపాల! (ఆది. VIII. 192); మూగ్ఖులకు.

'శరణ' 'రూప' శబ్దముల ప్రథమైకవచనమున 'శరణు, రూపు' అనియు వచ్చును. ఒక్కరూప (ఆది. II. 179; 222) (ఆది. IV. 29; కలరూపెఱుంగక).

(ఆది. II. 181); శరణంబునాకగును.

(ఆది. I.) శరణన్నఁ గాచుచు.

రాహు శబ్దమునకు ప్రథమైక వచనమున, 'రాహు' అని కూడ నిలుచును.

సంబోధనమ్, స్ఫురణమ్, ఖేలనమ్ - మొదలగు శబ్దములకు ప్రథమైక వచనమున సంబోధన, స్ఫురణ, ఖేలన అనియున్నవచ్చును. (ఆది. I. 127); సంబోధనఁజేసి; విక్రమ స్ఫురణఁ.

4. వు వర్ణము సాధారణముగా ఉకారాంతములపై ప్రథమైకవచనమున చేరును. ఇది మహాద్యాచకములపై చేరుటయు కలదు.

ఋతు - ఋతువు; ప్రభు - ప్రభుఁడు, ప్రభువు.

+ 5. లు రు, ఱు, అ, లు ప్రథమా బహువచన ప్రత్యయములు. వీనిలో సాధారణముగా లువర్ణమే బహువచనమునఁ గాన్పించును.

6. అదంత మయినట్టియు, దీర్ఘపూర్వకమయిన లకారము ఉపధగాఁ గలట్టియు మహాచ్చారకమునిఁదాది విభక్తి 'లు' వర్ణమునకు 'రు' వర్ణము వచ్చును.

బాలురు (ఆర. II. 249) నృపాలురు, మొద, కాని, 'మల్లురు' (సభా. I. 241).

'దేవఁడు' అనునది లో పధముకాకున్నను కన్నడమునందువలె దీనికి 'దేవరు' అని బహువచనరూపము కలిగినది. (S. I. I. V. 50, 63; S. I. I. IV. 749).

రాయరు (S. I. I. IV. 1325); హుడయరు (S. I. I. IV. 50)

దీర్ఘముపై వచ్చు లోపధముకాని శబ్దములయినను కొన్నిటిలో బహువచనమున రు వర్ణము వచ్చును.

అల్లుడు - అల్లురు (ఆది. VIII. 53); అట్టిఁడు - అట్టిరు (ఆది. IV. 17; సభా. I. 234) ఇట్టిరు (ఆది. IV. 187; ఆది. VII. 73); నెయ్యురు (సభా. I. 16; ఆర. I. 237).

(ఆ) ఇరువురు, మువ్వురు, నలువురు, ఏవురు, ఆఱ్వురు, ఏడ్వురు అనువానియందుఁగూడ 'రు' వర్ణము బహువచన ప్రత్యయముగా నున్నది. ఎవ్వరు, వారు, తారు, మీరు, చేయరు, చేయుదురు మొదలయిన వానియందును 'రు' వర్ణము బహుత్వమందు వచ్చినది.

మార్తురు (సభా. II. 296). దీని కేకవచనము 'మార్తుఁడు' అగునేమో 'మత్తుఁరు' దీని యేకవచనము 'మత్తుఁ'.

'కాల్వురు' అనునది 'కాలవర్' నుండి వచ్చిన సంక్షేప రూపము దీనికి తెనుఁగున ఏక వచనము లేదు.

7. అందఱు, ఇందఱు, ఎందఱు, కొందఱు, చూపఱు, అనువానియందలి 'ఱు' వర్ణము బహువచన ప్రత్యయము. వీనికి ఏకవచన రూపములు కానరావు - 'చెయ్వుఱు' దీని కేకవచనము 'చెయ్వు'. (ఆది. VIII. 21).

కూఁతుఱు - అనుదానిలో తుది 'ఱు' వర్ణము ఏకవచన బోధకము. ప్రథమైక వచనమునఁదప్ప తక్కిన విభక్తులయం దీ 'ఱు' వర్ణము లోపించును.

కూంతుఱు (ఆది. IV. 256; ఆర. II. 137; S. I. I. IV. 1010, 1015, 1053, 1062, 1076, 1120, 1161, 1253, 1357; S. I. I. V. 62, 72, 1933, 1091, 1105).

కూఁతుఁ (అది. III. 168; ఆది. IV. 46, 232; S. I. I. IV. 1067); కూఁతును (ఆది. III. 32, 33); కూఁతునకు (ఆది. III. 186; ఆది. IV. 63); కూఁతులు (ఆది. III. 60); కూఁతులఁ (ఆది. III. 50; ఆది. VII. 86; సభా. I. 134).

కూంతుఱు శబ్దము నిర్బిందుకముగఁగూడ కనఁబడుచున్నది. కూంతుఱు (S. I. I. V. 1039, 1125); కూంత్తుఱు (S. I. I. V. 1026); కూంతు (S. I. I. V. 1022).

కూంతు (S. I. I. V. 1022); ప్రథమైకవచన రూపముగాకూడ నున్నది.

'అంపఱుకు' (ఆది. IV. 201); 'పగఱఁ' (ఆది. V. 60; సభా. I. 40; సభా. II. 144); యొక్క ప్రథమాబహువచన రూపములు 'అంపఱు' 'పగఱు' అని యుండునేమో.

8. 'ము' వర్ణముకూడ కొన్నియెడల బహువచన ప్రత్యయముగా కానవచ్చుచున్నది. మేము, మనము, తాము, తమ, చేయుచున్నవారము, వీనిలోని మకారము బహుత్వమును తెలుపును. మనము, మన, మీరు, మీ, అనువానిలోని, మొదటి మకారము బహువచనబోధకము.

9. 'వు' వర్ణమును బహువచన ప్రత్యయమగును. 'నీవు' లోని వు వర్ణ మట్టిది. కన్నడములో 'నీవు' అనఁగా 'మీరు' అని యర్థము. తెనుఁగున 'నీవు' ఏకవచనమందు స్థిరపడినది. దీనికి బహువచనము 'మీరు.' 'నీవు, మీరు' లకు 'ఈవు, ఈరు' లు పూర్వరూపములు. 'ఆవి చేయవు' మొదలగు నిషేధార్థక క్రియలయందలి 'వు' వర్ణమును బహువచనమందు వచ్చినదే.

-ండ్రు.

10. —ండ్రు అను బహువచన ప్రత్యయము 'ఱ' అను మహత్ప్రత్యయమునై 'ఱు' అను బహువచనము చేరుటవలన ఏర్పడినది. 'న్ఱు' అను నది ద్రావిడములో 'న్ద్రు' అని ఉచ్చరింపఁబడును. దీనిలోని దకారమునకు డకార మాదేశముగా వచ్చినప్పుడు 'న' కారము 'ణ' కారముగా మాఱుట వలన 'ణ్డ్రు' అను ప్రత్యయరూప మేర్పడినది. (అవఱ్) వాఱ్+ఱు = వాన్ఱు, ఉచ్చారణము (వాన్ద్రు) వాణ్డ్రు (ఇప్పటి వ్రాతలో) వాండు; నన్నయకాలమున 'వాణ్డ్రు' అను ప్రథమపురుష సర్వనామరూపము కానరాదు. 'వారు' అను నది మాండలిక రూపము; అది ద్రావిడములోని 'అవర్' నుండి ఏర్పడినది. కాని, కోడండ్రు, పెక్కండ్రు అను రూపములనుబట్టి 'ండ్రు' అనునది

కూడ బహువచన ప్రత్యయముగా నున్నదని చెప్పవచ్చును. పూర్వశాస నములందు—

'అచ్చువాన్లు' (Ep. coll. No. 363; of 1920); గోత్రున్లు (E. I. XI. p. 345); శత్యదితున్లు (Ibid) వేవాన్లు (Ibid) వాన్లు (Ibid); మూన్లు (Ibid); మగన్లు (Ibid); అని 'న్లు' అనియే ప్రాయఁబడియున్నది. నన్నయ గ్రంథమునుండి ఉదాహరణములు:- కోడండ్రు (ఆది. V. 165; సభా. II. 159); పెక్కండ్రు (ఆది. I. 46; ఆది. II. 25; ఆది. IV. 225; ఆది. VI. 275; ఆది. VI. 242; ఆది. VIII. 25; ఆర. II. 145); మఱదండ్రు (ఆది. IV. 216)—

కోడలు, మఱఁదలు లోని తుది 'లు' వర్ణము 'ఆలు' శబ్దమునకు బదులుగా నున్నది. ఆలు శబ్దమునకు ద్రావిడభాషలయందు 'ఆణ్' అనురూపము గలదు. ఈ ణకారముపై 'ఱు' అను బహువచన ప్రత్యయముచేరఁగా 'ణ్ఱు' అని అయినది. ఇట్లే 'పెక్కు' శబ్దముపై మహత్ప్రత్యయమైన 'అఱ్' చేరి, దానిపై 'ఱు' వర్ణము చేరుటవలన 'పెక్కండ్రు' అని అయినది.

11. ఒకప్పుడు 'ళు' వర్ణముకూడ బహువచన ప్రత్యయముగా కానవచ్చు చున్నది.

సంవత్సరంబుళ్ (Ep. coll. No. 364 of 1920); రాజుళ్ (Nell. Ins. II. P. 1152); భటారళు (Ep. coll. Nos. 359, 364, of 1920). స్వాములళ్ (Burgess: Tam. & Skt. Ins. No. 22).

12. ర, ల డ, లతోఁగూడిన బహువచన ప్రత్యయ 'లు' వర్ణము ఆ వర్ణములతో సంయోజనము (assimilation) పొంది 'ళు' గా మాఱినది. ఈ 'ళ్ళు' 'ళులు' గకూడ విడిపోవును.

ఒకళ్ళొకళ్ళకం దొకరునికిచ్చిన (ఆర. II. 344); ఒక్కొక్కళ్ళతురీయార్థము (ఆది. IV. 129); ఒకళ్ళొకళ్లన పంచెన్ (ఆది. V. 248); అంగడి + లు = అంగడులు, (ఆది. VIII. 73); అంగడ్లు, అంగళ్లు, అంగళులు (ఆది. VI. 148); నాఁడు + లు = నాఁడులు, నాడ్లు, నాళ్ళు (ఆది. I. 68; సభా. II. 115); [నీరు] నీడు + లు (= నీడులు) నీడ్లు, (S. I. I. IV. 1015); నీళ్ళు (ఆది. IV. 86, 128; ఆది. V. 18, ఆది. VI. 173, 178, 179, 219; ఆర. I. 6; ఆర. III. 87); నీళులు (ఆది. V. 259); కన్నీరు (ఆది. III. 139) + లు = కన్నీడు + లు = (కన్నీడులు, కన్నీడ్లు), కన్నీళ్ళు, (ఆది. VI. 259; ఆది. VII. 268); కాళ్ళు (ఆది. V. 18, 224; ఆది. VI. 289); పవ

ళ్లు (ఆది. II. 152); పాళ్ళు (ఆది. VII. 221); ముదుసళ్లుల్ (ఆది. VIII. 381); మొదళ్లుల్ (ఆది. V. 170); వరవుళ్ళ్ (సభా. II. 200); వఱళ్లులు (సభా. II. 251); వ్రేళ్లు (మూలము, అంగుళి అను రెండర్థములందును దీనికి ద్రావిడరూపము 'విరల్.' మూలము ఉను అర్థమందు 'వేరు' అనియును, అంగుళి అనునర్థమందు 'వ్రేలు' అనియును దీనికి తెనుఁగున రూపము లేర్పడినవి. కాని, ఈ రెండు శబ్దముల బహువచనములును 'విరల్ + లు' = విరళ్ళు, వ్రేళ్ళు, అని అయినది. ఆది. II. 140; ముదుసళ్లుల్ (ఆది. VIII. 38); 'ఏఱు' (= నది) శబ్దములోని ఱు-వర్ణము బహువచనమున 'లు' వర్ణముతో సంశ్లేషముఁ బొంది 'ఏళ్ళు' గా మాఱదు : (సభా. I. 170;) ఏఱులల్.

13. టుకార, డుకారములపై బహువచన 'లు' వర్ణముండఁగా ఒక ప్పుడు 'టు, డు' ల మీఁది ఉత్వము లోపించును.

ఏండు + లు = ఏండులు, ఏండ్లు, (ఆది. II. 4; సభా. II. 278; ఆర. III. 248; S. I. I. IV. 731); ఒరుఁడు + లు (= ఒడ్డు + లు = ఒడ్డులు), ఒడ్లు (ఆది. VI. 27); తొట్లుపట్లు (ఆర. III. 118); కాహాడ్లు (S. I. I. IV. 675); పండులు = ఫలములు (ఆర. I. 94); పండ్లు (ఆది. V. 170; ఆది. VI. 26); కోమటులు (ఆది. VIII. 73); కోమట్లు (S. I. I. IV. 1014); గుడ్లు, గుడులు (S. I. I. IV. 749); పెగ్గడ్లు (S. I. I. IV. 992); గుడ్లు (ఆర. I. 107); మిడిగుడ్లు (ఆర. I. 300) పుట్లు (S. I. I. IV. 1015, 1029, 1133, 1314, 1323; S. I. I. V. 50, 1005, 1052); పొడ్లలోనఁ (S. I. I. IV. 1082).

14. కన్ను, చన్ను, శబ్దములపై లు వర్ణముచేరఁగా కన్నులు (ఆది. II. 30, ఆది. III. 27; ఆది. IV. 252; ఆది. VIII. 105); చన్నులు (ఆది. II. 167; ఆది. III. 27; ఆది. V. 32; ఆది. VII. 98) అనియైనది. తరువాతి కాలమున 'కల్, ముల్' మొదలగు లకారాంత శబ్దముల బహువచన సాదృశ్యము (analogy) వలన వీనికి కండ్లు, చండ్లు, అను రూపములును వచ్చినవి.

15. ఇల్, కల్, పల్, ముల్, నిల్ శబ్దములపై బహువచన లువర్ణము చేరునప్పుడు వాని లకారమునకు నత్వమును, తరువాత ద్విత్వ ణత్వమును దాని లోని క్రింది ణకారమునకు డత్వమును వచ్చి—

ఇండ్లు (ఆది. IV. 64; ఆది. VII. 28, 132; ఆర. II. 150) విశ్లేషమువలన 'ఇండులు' (ఆది. VI. 194); కండ్లు (ఆది. VI. 160, 178); (పండ్లు) విశ్లేషమువలన 'పండులు' (ఆది. VI. 200); ముండ్లు (ఆది. VI.

160. ఆర. II. 85), విండ్లు (ఆర. I. 300); తడవిండ్లు (ఆర. I. 300) అను రూపము లేర్పడినవి.

16. ద్రావిడములో కళ్, గళ్ అను బహువచన ప్రత్యయములు తెనుఁగులో కులు, గులు అను రూపములనుకూడ పొందును.

కెలను (ఆది. III. 154; ఆది. VI. 6; ఆది. VII. 194) కెలంకులు (ఆర. III. 297); కొలను (ఆది. III. 133; ఆది. V. 67; ఆది. VI. 173, 219, 224, 228; సభా. I. 12, 233; ఆర. III. 174, 186, 227, 313, 366); కొలంకులు (ఆర. III. 270); వలను (ఆది. II. 13, ఆది. III. 139; ఆది. IV. 93; ఆది. VI. 131, 292; ఆది. VIII. 156, 22; ఆర. I. 344; ఆర. II. 26, 37, 160, 189, 193; ఆర. III. 106, 374: ఆర. IV. 22); వలంకులు (ఆర. III. 113 ఆర. IV. 135); మాను (ఆది. V. 254; సభా. II. 144; ఆర. II. 94; ఆర. III. 135; S. I. I. IV. 920); మాంక్కలు (S. I. I. IV. 1016, 1050, 1099, 1114, 1115); మాఁకులు (ఆది. IV. 20; ఆది. V. 170; సభా. II. 41; ఆర. III. 312).

పై శబ్దముల బహువచన రూపములనుండి జనులవాడుకలో తప్పక త్తిరింపువలన కెలఁకు, కొలఁకు, వలఁకు, మాఁకు, అను క్రొత్త ఏకవచన రూపములు తరువాతి కాలమున ఏర్పడినవి. కాని కెలఁకు, వలఁకు, మాఁకు అనువాని కేకవచనమున గ్రంథములలో ప్రయోగములు కానరావు. కొన్ని ఉకారాంత శబ్దములందువలె కొలంకు అనునది కొలంకువ అని కూడ మాఱినట్లు బమ్మెరపోతరాజ కృతభాగవతములోని 'కొలంకువ కలంకంబొందగాఁ జొచ్చి (స్కంధ. VIII. III)' అను ప్రయోగమువలన తెలిసికొనవచ్చును. 'వలంకు' కూడ అట్లే 'వలంకువ' గా మాఱినట్లు శబ్దరత్నాకరమునందుదాహరింపఁబడినది గాని ప్రయోగము ఈయఁబడలేదు.

(17) ఏనుఁగ (ఆది. II. 65); ఏనుంగు (S. I. I. IV. 1190); తెఱంగు (ఆది. I. 10; ఆది. II. 57, 110; ఆది. III. 5; ఆది. VI. 283); తెఱఁగు (ఆది. V. 234; ఆది. VI. 264; ఆర. III. 281); మడుంగు = దీర్ఘిక, (ఆది. I. 79); మడుంగు = పరిమాణము (ఆది. VII. 107; సభా. I. 84; సభా. II. 137); రేకు (ఆది. IV. 76); లావ్రక (ఆది. VIII. 299); వెడఁగు (ఆది. VI. 230; ఆది. VII. 43; సభా. II. 9; ఆర. II. 164) అను శబ్దములలోని 'కు, గు' వర్ణములు జనులు తమ వాడుకలో 'కులు, గులు' తోఁగూడిన బహువచన రూపములను తప్పుగ కత్తిరించి, యేకవచన రూపములను, క్రొత్తగా కల్పించుటవలన నేర్పడినది.

'నెఱకులు' (ఆర. I. 314; ఆది. VI. 201); అనునది 'నెఱను' అనుదాని బహువచనరూపమై యుండవలెను. కాని, 'నెఱను' అనుదానికి 11-వ శతాబ్దమున ప్రయోగములు కానరావు.

'మెఱుఁగులు' (ఆర. III. 179) అనునది 'మెఱుము' అను ఏక వచనమునకు 'కులు' చేర్చుటవలన ఏర్పడిన బహువచనరూపము (చూ. ఱుఱుముచు, మెఱుముచు ఆది. VIII. 270).

'మఱువు' (ఆది. II. 96; ఆది. VI. 187, 201; ఆది. VIII. 289; ఆర. III. 227) అనునది 'మఱుఁగు' అను దానిలోని కత్తిరింపు రూపము లోని గకారమునకు వకారము వచ్చుటనలన ఏర్పడినరూపము.

'కొడుకు' అనునదికూడ వైరీతి కత్తిరింపురూపమే. 'కొడ' అను శబ్దముపై 'కులు' చేరి 'లు' ప్రత్యేకింపఁ బడుటవలన ఏర్పడిన ఏకవచన రూపము. ఈ 'కొడ' శబ్దమే వివిధరూపములతో, కోడె, కోడెగాఁడు, కోడలు మొదలగు శబ్దములందు కాన్పించుచున్నది. అతగులు (ఆది. VI. 68) అను బహువచన రూపముయొక్క ఏకవచనము 11-వ శతాబ్దమునందు కానరాదు. దీని ఏకవచనరూపము 'అతను' అయియుండి, తప్పక త్తిరింపువలన 'అతగు' అ యియుండును. తరువాతి కాలమున దీనిపై బిందుపూర్వక 'డు' వర్ణముకూడ చేరి నది. 'అతివీరుతోఁ గలహము వెట్టుకొన్న యతగునిరీతి' (ప్రభు. V.) ఇట్లే 'ఆరెకులు' (ఆది. VI. 260); దీని ఏకవచన రూపమేమో తెలియదు 'ఆరె కుఁడు' అని శబ్దరత్నాకరములో నున్నదిగాని దాని కేకవచనమున ప్రయో గములు కానరావు. 'ఆరె' అనునదియే ఏకవచనరూపమై యుండును. దానిపై 'కులు' అను బహువచన ప్రత్యయముచేరఁగా 'ఆరెకులు' అను రూప మేర్పడి నది. 'ఆరె' అనునది మహారాష్ట్ర దేశమునకును, 'ఆరెము' అనునది మహా రాష్ట్రభాషకును పేళ్లు. చూ 'అరబి, పారసి, గుజరాతి, యూరె, మచ్చ తెనుఁగు, కన్నెడ, మొదలుగాఁ దెలిసివ్రాయ దారిగన్నట్టివాఁడు' (యయాతి. X.) మహారాష్ట్రులు పూర్వకాలమున తలారులుగా నుండుటచేత 'ఆరెకులు' అను శబ్దమునకు తలారులను అర్థము కుదురుకొని యుండును.

(18) (అ) 'గళ్' అనుదాని రూపాంతరమగు 'గారు' అను బహు వచన ప్రత్యయము గౌరవార్థమం దేకవచనమున బ్రయోగింపఁబడును.

మేడయంగారి కొడుక్క (S. I. I. IV. 1193); జన్నమగారికి (S. I. I. IV. 1228; జియ్యంగారు (S. I. I. IV. 704).

'గారు' అనునది బహువచన ప్రత్యయ మయినందుకు 11-వ శతా బ్దము నాఁటిది కాకపోయినను శక 1468 సం॥ రము నాఁటి (S.I.I. IV. 699)

ఈక్రింది ప్రయోగమువలన తెలియనగును. "సోమాపండితులు లింగాపండితులు, మంలాపండితులుగారు" ఇప్పుడు మనము 'గారు' ఏకవచనమనుకొని, బహువచనమున దానిపై మఱల 'లు'వర్ణమును చేర్చి 'గార్లు' అనియందుము. 'గారు' అనుదానికి 'గాఁడు'నకు పూర్వరూపమయిన 'కాఁడు'ఏకవచనమునందు వచ్చును. నేర్పుకాఁడు (ఆది. VI. 32); సంగడికాఁడు (ఆది. V. 207); లోని 'కాఁడు' అనునదియే యీ 'కాఁడు.' దీనికి కన్నడములో 'కాఅ'అని ఏకవచనమందును. 'కాఅఱు'అని బహువచనమందును రూపములు. 'కాఱు' అనునది బహువచన ప్రత్యయముగా (S. I. I. V. 220) నిబంధకాఱును అను పదమునం దున్నది.

(19) డుజంతశబ్దముల బహువచనమునందు లు, రు వర్ణములు డుజ్జునకు ఆదేశముగావచ్చును. ఇతరశబ్దములయం దవి ఆగమములుగా చేరును. ఱేండుశబ్దముపై లువర్ణ మాగమముగానే వచ్చియుండును.

(20) ఇకారాంతశబ్దములకు బహువచన ప్రత్యయము పరమగునప్పుడు వాని ఇత్వమునకు ఉత్వమువచ్చును.

దాది - దాదులు (సభా. I. 145, 150); ముడి - ముడులు (అది VIII. 175); గుడి - గుడులు, గుడ్లు (S. I. I. IV. 749); మొసడి, మొసడులు (ఆది. VIII. 148); జీండి - జీండులు, జీండ్లు, (S. I. I. IV. 672).

(21) ఔపవిభక్తికశబ్దములయి అసలు ధాతువులోనే యున్న 'య'కారము గలిగిన 'చేయి, నూయి, నేయి, వాయి మొదలగుశబ్దముల బహువచనము వాని ఔపవిభక్తిక రూపములమీఁదనే వచ్చును.

చేయి - ఔప, చేతి + లు = చేతులు (సభా I. 147, సభా II. 57, ఆర. I. 300; ఆర. II. 134, 158, ఆర. III. 329); నూయి - ఔప. నూతి + లు = నూతులు (ఆది. IV. 92); నేతులు, వాతులు అనుటకు 11 - వ శతాబ్దమున ప్రయోగములు కానరావు.

(22) ఔపవిభక్తికములయిన, ధాతువులో లేని 'య' కారముగల శబ్దముల బహువచనమునందు ఉపవిభక్తులు చేరకుండుటయేకాక వాని తుది 'యి' అను నకారముకూడ లోపించును. ఇట్టి శబ్దములు నిజముగ దీర్ఘాంతము లనియును, వానిపై యశ్రుతి వినఁబడుచున్నదనియును గ్రహింపవలెను.

ప్రా (యి)— ప్రాలు (S. I. I. V. 65, 66); తా (యి) (ఆది. VII. 119);—తాలు (ఆది. V. 118. ఆది. VI. 160. 281, సభా. I. 12; ఆర. I. 317; ఆర. III. 300; S. I. I. V. 1052, 1143 గొడిగతాలు (ఆర. III. 299); శే (యి) (ఆది. I. 68, ఆది. II. 88; ఆది. VI. 286; ఆది. VII.

89; ఆది VIII. 18; ఆర. I. 188; ఆర II. 26);—రేలు (ఆది.II. 152); వే (యి) (ఆది. I. 54, 62, 81; ఆది. IV. 94, 102; ఆది. VIII. 2; సభా. II. 113; ఆర. I. 342; ఆర. III. 132); వేలు (ఆది. I. 34, 30. 38, 40, 42, 44, 46, 48, 50, 52, 54, 56, 58, 60, 81; ఆది. II. 11; ఆది. IV. 157: ఆది. V 39; సభా. I. 13, 267; సభా. II. 113, 111: ఆర. I. 2, 217; ఆర. II. 170, 344' 345, 281, 245; ఆర. III. 331, 174, ఆర. IV. 56, 85).

'మే' శబ్దమునకు బహువచనము 'మేలు' అనికాదు. మేనుశబ్దబహువచనమే, దీనికిని వచ్చును.

'ఆవు'శబ్దమునకు 'ఆ'అనునది పూర్వరూపము. దానిపై బహువచన 'లు'ప్రత్యయముచేరి ఆలు (ఆది VI. 168) అని అగును.

(23) కొన్నిబహువచనరూపములపై మఱియు బహువచన ప్రత్యయము చేరుటఁ గలదు.

ఊళ్ళులు (ఆది. VI. 267); నీళ్ళులలోఁ (ఆది. IV. 86); కండ్లులు = కాళ్లు(ఆది. VI. 178); బండ్లులు (ఆర II. 175); కోడండ్రురు (సభా. II. 257); పెక్కండ్రురు (ఆది. VIII. 25); వారలు; వీరలు. మీరలు; ఈరలు; పండితులవారు, పండితులుంగారు (S. I. I. IV. 699).

ఇట్టికొట్ల 'నీళ్లులు, ఊళ్లులు' మొదలగు రూపములే యుండవలె ననియు బహువచనరూపములపై మరల బహువచనప్రత్యయము చేయుననుట తప్పనియుఁ గొంద అందురు; అయినను గావచ్చును.

(24) సంస్కృతమున ఏకవచనముగానున్న 'త్రివిష్టప' శబ్దము నన్నయ గ్రంథములో బహువచనమునఁ బ్రయోగింపఁబడినది (ఆది. II. 111); త్రివిష్టపంబులఁ.

25. (అ) ఇకారాంతములైన తాలవ్య చ జ లుపధలుగాఁగల శబ్దముల బహువచనమునం దా తాలవ్యములు దంత్యములుగా మాఱును.

(ఆ) ఇట్లే శవర్ణ ముపధగాఁగలిగిన ఇకారాంతశబ్దముల బహువచన మునందు శవర్ణము సవర్ణముగా మాఱును. (ఆది. V. 66. ధాన్యరాసులు).

(26) ము విభక్తికశబ్దములపై ప్రథమైకవచనేతరవిభక్తులు కొన్ని చేరునప్పుడు ఆ మువర్ణమునకు లోపమును దాని పూర్వ హ్రస్వమునకు దీర్ఘ మును ఒకప్పుడు కలుగును.

మిరియాలు: (S. I. I. V. 65, 66); గుండానకు (S. I. I. V. 1114); దీపానకు: (S. I. I. IV. 939, 1000; S. I. I. V. 1055); కుంచాలు (S.I.I. IV. 1014, S. I. I. V. 66).

27. డు బంతశబ్దములకు బహువచన ప్రత్యయము చేరక పూర్వము డుజ్జునకు లోపము కలుగును: రాములు, విష్ణులు, బోడు + లు = బోలు.

28. బంధువు, బాహువు, రజ్జువు మొదలగు వు విభక్త్యంత శబ్దముల పై లు వర్ణము చేరునప్పుడు వాని 'వు' వర్ణమునకు లోపము కలుగును:

(ఆర. I. 11) బంధులు; (ఆర. II. 78;) రజ్జులు, బాహులు.

29. (ఆర. II. 80), నలుగడ బరికించి; (ఆర. II. 6), కరంబిడుమండ బడండొ.—ఇచట బహువచనము వాడవలసినచోట ఏకవచనము వాడబడినది. (ఆర. II. 3); మాయ ట్లిడుమలబడిన నృపులుగలరె. ఇట్లే (ఆర. I. 211; ఆర. II. 70); అను చోట్ల 'ఇడుమంబడిన' అను పాఠము సరియైనది.

ప్రథమేతర విభక్తుల ప్రాతిపదికము.

1. ప్రథమేతర విభక్తిప్రత్యయములను చేర్చక పూర్వము సంబంధార్థక షష్ఠ్యంమవచ్చు శబ్దముల రూపములు తత్సమములందు ప్రాతిపదికములుగా నిలుచును. వానిపై ని విభక్తిప్రత్యయములు చేరును.

2. ఆచ్చిక శబ్దముల ప్రథమైకవచన రూపములే ఇతర విభక్తుల ఏకవచనమందు ప్రాతిపదికములుగను బహువచనమునందు బహువచన ప్రత్యయముపై 'సంబంధము' ను తెలియజేయు 'అ' కారముచేర్చగా ఏర్పడిన రూపములు ప్రాతిపదికములుగను అగును.

ద్వితీయా విభక్తి.

1. 'ఁ' అనునది ద్వితీయా విభక్తి ప్రత్యయము. ఇది ఒకప్పుడు లోపించుటయు, కొన్నియెడల దీనిపై 'ఇ, ఉ' లు చేరుటయు కలుగుచుండును.

ఉదాహరణములు.

(ఆది. I. 7) ప్రజన్; ధరణిపతులఁ; కప్పంబులన్; విప్రకులముఁ; (ఆది. I. 9) కులబ్రాహ్మణుఁ (ఆర. I. 140) ఏవురను; (ఆర. I. 145) తనయుని ;నన్ను, మొదలయినవి.

ద్వితీయా విభక్తి ప్రత్యయమగు 'ఁ' పైవచ్చు 'ఇ, ఉ' లపై ద్రుతము కూడ కాన్పించును.

2. ద్వితీయకు బదులుగా కొన్నియెడల ప్రథమయు వచ్చును.

(ఆది. I. 7) చారుతర మహాగ్రహారంబు లిచ్చుచు; (ఆది. I. 129) అగ్నులు విహరింపుము; (ఆది. VII. 36) విల్లుగొని.

ప్రథమకు మాఱుగ ద్వితీయ వచ్చుటయుఁ గలదు: విజితేంద్రియుండనఁగ నిమ్మునిఁ బాయక విందు (ఆది. IV. 30).

3. సంస్కృతమునందు ద్వితీయా విభక్తియందు 'కూర్చి, గుఱించి' అను అర్థములును వచ్చును. అందుచేత తెనుఁగు వైయాకరణులు ఆ రెంటిని తెనుఁగున ద్వితీయావిభక్తి ప్రత్యయములలో చేర్చికొన్నారు. నన్నయ గ్రంథమునందు'గుఱిచి' అని సాధారణముగా కాన్పించుచున్నది గాని 'కూర్చి' అనునది లేదు. 'గుఱిచి' అనునది 'లక్ష్యముంచి' అను నర్థమం దుపయోగింపఁబడును. 'గుఱించి'అనునదికూడ ముద్రిత ప్రతులలో క్వాచిత్కముగా కనఁబడుచున్నను కొన్ని వ్రాత ప్రతులలో ఆ స్థలములందు 'గుఱిచి' అని కనఁబడుచుండుటచేత 'గుఱిచి' అని వాడుటయే నన్నయ మతమని తోఁచుచున్నది. 'గుఱి' అనుదానికి 'కుఱి' అనునది ద్రావిడ రూపము. కన్నడములో ప్రేరణమందు 'ఇసు' అను ప్రత్యయము చేరును. దీనిలోని 'సు' అనునది తెనుఁగులో 'చు' గా మాఱినది. కొంతకాలమున కది 'ఇంచు' గ గూడ మాఱినది. అందుచేత ప్రేరణమందు చు, ంచు లతో రెండు రూపము లున్నప్పుడు, 'చు' రూపములు ప్రాచీనము లనియు, 'ఇంచు' రూపములు తరువాతివనియు నిశ్చయింపవచ్చును.

(ఆది. II. 165) అంబుజసంభవు గుఱిచి భక్తితోడ ఘోరతపము సేయుచున్న ... (ఆది. VII. 23) పాండవులను గుఱిచి ... (ఆది. VII. 67) తపతి ... అత్తపను గుఱిచి భక్తిఁదపము సేసె (ఆర. I. 42) సూర్యుగుఱిచి జపము సేయుచున్న ...

ఈ క్రిందిచోట్ల ముద్రిత ప్రతులలో 'గుఱించి' కనఁబడుచున్నను కొన్ని వ్రాత ప్రతులలో 'గుఱిచి' అనియే ఉన్నది.

(ఆది. VII. 3) పాండవుల గుఱించి బహువిధంబులగు నిమిత్తములు ... (పాండవులను గుఱిచి) ...

(ఆర. III. 81) ఈశ్వరు గుఱించి తపంబు సేసిన
(ఆర. IV. 52) ఈశ్వరు గుఱించి } (గుఱిచి)

తృతీయావిభక్తి.

1. మహన్మహతీ తరములయిన శబ్దములకు తృతీయయందు 'ఁ' అను ప్రత్యయము వచ్చును:

(ఆది. I. 5) ప్రభావమునఁ, విభూతిఁ; (ఆది. I. 6) పోషణంబునఁ; మహిమఁ, అభిరతిఁ; (ఆది. I. 7) ప్రీతిఁ, బలిమిఁ; (ఆది. I. 8) గోష్ఠిఁ, (ఆది. I. 23) వేడుకఁ: (ఆది. I. 34) వృత్తాంతంబులఁ; (ఆది. I. 52) బాణంబునఁ; (ఆది. I. 56) వచనంబులఁ; (ఆది. I. 65) శాఖలఁ; వితతిఁ; (ఆది.

I. 76) అంజలిన్; (ఆది. I. 104) ఫణాలిన్; (ఆది. I. 139) అగుటన్; (ఆది. II. 220) ధర్మచరితన్ మొద.

2. చేతన్, చేన్, తోడన్, తోన్-అను పదములుకూడ తృతీయార్థము లందు వచ్చును:

(ఆది. I. 30) బ్రహ్మచేత ననుజ్ఞాతుండై; (ఆది. I. 50) సహదేవుని చేత నపుత్త్రకుండైన; (ఆది. I. 38) వారిచేత జవ్వనంబు వడయుటయు. (S. I. I. IV. 1190, 1186; S. I. I. V. 65) ఆణ్డారిచేతన్, (S. I. I. V. 65) సెట్టిచేతంగొన్న; (S. I. I. IV. 737) పరమాత్మునిచేన్; (ఆది. I. 9, 33) కరుణతోడన్; (ఆది. I. 27) భక్తితోడన్; (ఆది. I. 92) గుణములతోడ; (ఆది. I. 10) భక్తితోన్; (ఆది. II. 191) రత్నావళితోన చల్లుదు; (ఆది. II. 99) దానితోన దగ్గుండై మఱి దానితోన లబ్ధజీవుఁడై; (ఆది. III. 85) ప్రీతితోన్; (ఆది. IV. 1104) చతుస్సీమములతోఁగూడ; (ఆది. IV. 1108) పంచమితోన్; (S. I. I. IV. 672) 'విగువ్వ్యతోన్' అనుచోట సప్తమి మీఁద తోన్ చేర్పఁబడినది.

(3) (అ) చేతన్, చేన్—అనునవి పంచమ్యర్థమందును వచ్చును:

(S. I. I. IV. 1186, 1190) ఆణ్డారిచేతం బెట్టి పుత్తెంచిన = ద్వారా; (S. I. I. V. 65) సెట్టిచేతంగొన్న = నుండి, వలన; (ఆది. II. 92) తఱుకు చేత ననంతంబైన యర్థంబుగొని; (ఆది. I. 113) తఱుకుచేతఁ గుండలంబులు గొని; (ఆర. I. 44) అహర్పతిచేత వరంబు వేర్మితోఁబడసి.

(ఆ) ,చేత, చేన్' —అనునని కరణార్థమందునువచ్చును.
(ఆర. IV. 18) చెఱిచెన్ ఘనుఁదగ్గదచేత భీముఁడున్.

4. సముచ్చయార్థమందు అనేక శబ్దములతోడను చేరవలసిన 'తోడన్, తోన్' అనునవి ఒక్క తుదిశబ్దము మీఁదనే కానవచ్చును:

(ఆర. III. 319) బాలకులయు నధిక శ్రీదర్పితులయు లుబ్ధులయు లఘుజనంబులయుందోడ; (ఆర. II. 101) అగ్నిహోత్రంబులయు నపారఫలపుష్ప నదీరమ్య తపోవనంబులయుఁదోడ నవృశ్యులై నఁ జూచి; (ఆర. III. 43) రోమశ ధౌమ్యులయుఁ దమ్ములయుఁ దోడ; (ఆది. IV. 215) ఆఖిల బాంధవులయు బ్రాహ్మణులయుఁదోడ; (ఆర. III. 95) బాహుదండంబులయు ... దంష్ట్రలయు ... దశనంబులయు ... నయనంబులయు ... వక్త్రంబును ... శరీరంబునుం దోడ

5. ఆధ్యయనము విషయమయినపుడు గురువులనుబోధించు శబ్దమునకు 'తోడన్, తోన్' అనునవి చేరును:

(ఆది. II. 159) చ్యవనసుతుండై ప్రమతితోఁ జదివె నెల్ల శాస్త్రములు; (ఆది. IV. 167) వేదంబులు వసిష్ఠుతోఁజదివె; (ఆది. V. 194) వేదంబుల్ సదివించె భూసురులతోఁ; (ఆది. VII. 5) ధనుర్వేద మగ్నివేశులతోడ నర్థిఁగఱచి; (ఆది. VIII. 227) ధౌమ్యుతోఁ వేదము సదివెఁ; (ఆర. III. 242) ఇద్దఱు ...నుద్దాలకుతోఁ జదివి.

6. (అ) చేసి అను క్త్వార్థకరూపముకూడ తృతీయార్థమందు తృతీయా విభక్తిప్రత్యయముమీఁద మఱలఁ జేరును:

(ఆది. 1. 30) నుహత్వంబునం జేసి; (ఆది. 1. 20) అనుగ్రహంబునంజేసి; (ఆది. 1. 22) గభస్తిచయంబులఁజేసి; (ఆర. III. 343) పుచ్ఛమునఁజేసి.

ఇట్లే—(ఆది. I. 79) దానఁజేసి; (ఆది. I. 123) భూమకేతనహతిఁ జేసి; (ఆది. I. 124) సంబోధనఁజేసి చేసె; (ఆది. I. 140) తేజరిల్లమిఁజేసి; (ఆది. I. 145) అగుటంజేసి; (ఆది. II. 68) శాపంబులంజేసి; (ఆది. II. 46) నీ కులిశాభిరక్షణ స్ఫురణనజేసి; (ఆది. III. 26) తన పాదంబునంజేసి తలఁగంద్రోచిన; (ఆది. III. 27) ముదితయందు తనదు హృదయంబు నిలుపుటఁజేసి రాగమడర; (ఆది. IV. 64) తన మహాసత్త్వంబునంజేసి తమియించుచున్న; (ఆది. IV. 215) కామరాగాధికాసక్తిఁజేసి శోషించి; (ఆర. II. 156) నలుఁడిప్పుడసమర్థుఁడగుటంజేసి; (ఆర. I. 22) విజ్ఞానంబునంజేసి యుపశమనంబునం బొందును; (ఆర. I. 26) అనలంబునంజేసి దగ్ధంబగు; (ఆర. I. 99) దీవనలీఁగిఁజేసి; (ఆర. III. 339) ద్వాపరంబున రెండు పాదములఁజేసి నడచు ...

(ఆ) పై ఉదాహరణములలో 'చేసి' అను క్త్వార్థకరూపము చేత, తోడ, వలన-అను అర్థములలో ప్రయోగింపఁబడినది.

(7) మెయిఁ, మైఁ—అనునవికూడ తృతీయార్థమందు శబ్దములతోఁ జేరును:

(ఆది. I. 16) ధీయుక్తి మెయిఁ; (ఆది. II. 92; ఆది. IV. 12) కడిమి మెయిఁ; (ఆది. II. 175) అలుక మెయిఁ; (ఆది. III. 44) లీల మెయిఁ; (ఆది. III. 71) భక్తిమెయిఁ; (ఆది. III. 111) నిష్ఠమెయిఁ; (ఆది.III. 141) శక్తిమెయిఁ; (ఆది. IV. 207) ధృతిమెయిఁ; (ఆది. IV. 86) ప్రీతిమెయిఁ; (సభా. I. 161) బలిమిమెయిఁ; (ఆది. IV. 178) అలుక మెయి మున్న పలికితిఁ; (ఆది. I. 69) వీఁకమైఁ; (ఆది. IV. 35) శక్తిమైఁ; (ఆది. IV. 62; సభా. I. 180) బలిమిమైఁ; (ఆది. VI. 118) రాజనీతి మైఁ; (ఆర. III. 321) సుఖనిద్రమైఁ; (ఆర. IV. 68) అలుకమైనేసిన; సభా. II. 2) దివ్యశక్తిమెఁ దాల్చిన.

చతుర్థీవిభక్తి.

(1) ద్రావిడభాషలయందు చతుర్థిలో కె, క్కె, గె, కు, క్కు అను నవి విభక్తి ప్రత్యయములుగా వచ్చును. కాని, తెనుఁగువైయాకరణులు 'కు' ప్రత్యయమును షష్ఠియందు చేర్చిరి. చతుర్థియందు కై, కొఱకు- అను నవి వచ్చునని తెలిపిరి. 'కొఱకు' అనునది 11-వ శతాబ్దమందలి తెనుఁగులో కానరాదు. 'కయి = కై' అనునది అప్పుడప్పుడే ప్రత్యేక ప్రత్యయముగా ఏర్పడుచుండెను. 'కై' అనునది కొంద ఱనుకొనునట్లు 'చేయి' అను నర్థము గల పదముకాదు. 'కు + అయి' అని దాని పదచ్ఛేదమని కొందఱందురు. 'అయి' అనగా కూడి, సహాయపడి అని అర్థమును చెప్పుదురు. ఈ క్రింది ఉదాహరణములందు 'అయి' అనున దట్లువాడఁబడినది:

(ఆర. V. 394) విజయుండు నేనునయి ... ధృతరాష్ట్రబాధముల నెల్లం బంపి; (S. I. I. V. 1074) నాయకుఁడును నాయకుఁతాలును నై పెట్టిన = కూడి, కలసి; (ఆర. II. 216) నుధాంశుండుం గమలహితుండు నేనునయి = కలసి. 'కై, కయి' ఇవి 11-వ శతాబ్దమున క్రొత్తగా విభక్తు లగుచుండుట కుదాహరణము:—(సభా. II. 174) అనఘ మామామ శకుని నాకై కడంగి= సహాయపడి; (సభా. II. 38) చైద్యునికైపూని సన్నద్ధులైయున్న యీ రాజు లిందఱు ... (సభా. II. 175) అన్యులకయి యన్యులు జూదంబాడుట యెంతయు విషమంబు ...

(2) (అ) చతుర్థ్యర్థమందు 'పొంకెఁ' అను నొక ప్రత్యయము కాన వచ్చుచున్నది. దీని వ్యుత్పత్తిమేమో సరిగ తెలియరాకున్నది. కన్నడము లోను, తమిళములోను, 'పూణ్' అను నొక ధాతువున్నది. దీనికి 'ఆరం భించు' అని అర్థము. తెనుఁగులో ఈ ధాతువు 'పూను' అని కనఁబడు చున్నది. ఈ ధాతువే తమిళ మళయాళములలో 'పుణరు' అనియు కన్న డములో 'పొణర్' అనియు, మళయాళములో 'పూణు' 'పునె' అనియుఁగూడ కానవచ్చుచున్నది. రూపభేదమువలన 'కలియు' అని దీని కర్థభేదముకూడఁ గలిగినది. 'పొణర్, పొణ్' అనునవి ప్రాచీనకాలమున తెనుఁగునందును ఉండి యుండును. దీని మధ్యమ పురుషైకవచన భూతకాలరూపము 'పొంటి' అని యగును. దీనికి 'ఏఁ' అని చేర్చినయెడల 'పొంటేఁ' అని యగును. 'పూనితేఁ, పూనెదేఁ' అని యర్థము. దీనికి రూపాంతరము 'పొంకెఁ' అని యగును. ఇది తొలుత మధ్యమ పురుషరూపమే అయినను, రానురాను అన్ని పురుషములయందును వాడఁబడుచు కేవలవిభక్తి ప్రత్యయముగా పరిణ మించినది:

(ఆది. II. 181) అఖలలోక హితంబుపొంఁకు (ఆది. V. 157) కురుకుల వృద్ధి పొంఁకు నేముద్భవిల్లితిమి; (ఆది. V. 157) వంశవివృద్ధి పొంఁకు; (ఆది. VII. 244) తదీయ ధర్మసందేహా నివృత్తిపొంఁకుఁ జనుదెంచె; (ఆది. VIII. 13) ఆత్మోదయ వృద్ధిపొంఁకును దదున్నతి గోరుదును; (ఆది. VIII. 96) సుర హితంబుపొంఁకు నుందోపనుందుల కడకువచ్చె; (సభా. I. 26) విప్రుల మంత్రులుగా నొనరించితె కార్యసంప్రయోగము పొంఁకు.

(ఆ) 'పొంఁకు' అనునది క్రియాజన్య విశేషములపై గూడఁ గాన వచ్చుచున్నది:

(ఆది. IV. 189) వివాహంబు సేయుపొంఁకు; (ఆది. VII. 274) హితమునేయుపొంఁకు; (ఆది. VIII. 164) అఘములు వాయుపొంఁకు; (ఆర. II. 120) అన్వేషించుపొంఁకు; (ఆర. I. 150) వధియించుపొంఁకు.

(ఇ) చతుర్థ్యర్థమున 'తదర్థము' అను పదమును నన్నయ ప్రయోగించినాఁడు:

(ఆది. II. 207) సీతదర్థమకాఁగ దేవ వినిర్మితంబిది. (సభా. I. 258) సీతదర్థంబులై నిఖల వేదంబులు వర్తిల్లు.

పంచమీ విభక్తి.

(1) సాధారణముగా 'కి' అనునదే తృతీయా సప్తమి లందువలె పంచమ్యర్థమునఁగూడ వచ్చును; (ఆది. I. 48) విప్రశాప నిమిత్తంబున.

(2) (అ) 'వలన' అను సహాయక విభక్తి ప్రత్యయముకూడ పంచమ్యర్థమున వచ్చును. 'వలన' అనునది దిగర్థకమగు 'వలను' శబ్దముయొక్క పంచమీ విభక్తిరూపము:

(ఆది. I. 27) అక్కథకువలన; (ఆది. I. 28) నావలన నెక్కథ వినవలతురు; (ఆది. I. 34) అగ్నిభయంబువలన మయభుజంగ మోక్షణంబును; (ఆది. I. 36) నారదువలన లోకపాల కథా శ్రవణంబును; (ఆది. I. 38) యము వలన వరంబులు వడసి; (ఆది. I. 58) గాంగేయువలన నెఱుంగుటయు; (ఆది. I. 64) వనచర భయంబువలన రక్షింపనోపమి; (ఆది. I. 66) వైశంపాయన మహామునివలన విని వచ్చితి; (ఆది. I. 98) వానివలన సురక్షితముగఁ జేసి చనుము; (ఆది. I. 120) నీవలనఁ బరమ సంప్రీత హృదయుండ నయితి; (ఆది. I. 150) ప్రమద్వరను పంచత్వంబువలనం బాపె; (ఆది. II. 53) దాస్యంబు వలన విముక్తుల మగువారము; (ఆది. II. 849) తన చారువలన నంతయు నెఱుంగి; (ఆది. II. 176) తక్షకువలని భయంబు; (ఆది. III. 12) భూసుర వరులవలన ... విద్యలు గఱచుచు; (ఆది. III. 15) అపాయంబులవలనం బాయుచు; (ఆది. III. 17) యమువలన సభాప్రాప్తుఁడై; (ఆది. III. 58) కశ్యపు

వలనఁ జరాచరభూత రాశి యుద్భవిల్లెఁ; (ఆది. III. 118) ఆనురులవలన నైన యపకారంబు; (ఆది. III. 127) శుక్రునలన సంజీవనిఁబడసి; (ఆది. IV. 76) కెందమ్మిరేకులవలనం దొరంగు జలకణంబులుఁబోలె; (ఆది. VII. 127) శాపంబువలనం బాపి; (ఆది. VIII. 8) దేవతాదులవలన భయంబు; (సభా. II. 261) సాయంగవలయు దాస్యమువలనన్, (సభా. II. 312) రాష్ట్రంబు వలనంబాపి; (ఆర. I. 26) మృత్యువువలన భయంబు; అనలంబువలన భయంబు; (ఆర. I. 39) ఆపదలవలనఁ బ్రజల సముద్ధరించిరి; (ఆర. I. 41) దీనిందొల్లి యింద్రువలన నారదుండు వడసె, నారదువలన వసువసురాజు వడసె, నాతనివలన నేను బడసితిని; (ఆర. I. 133) సత్యంబువలన యజ్ఞం బుద్ధరించుటంజేసి; (ఆర. I. 191) సౌంభకంబువలనఁ బడుతెంచు; (ఆర. I. 344) వారిదమార్గంబువలన మహానీల వైజయంతీవిభవంబు వెలయు; (ఆర. II. 66) ఎవరి వలనను సత్కారంబుఁగానక; (ఆర. II. 88) అజగర ముఖంబువలన వెలువడిన యా దమయంతి; అమ్మగువవలన నంతవృత్తాంతంబు నెఱుంగి; (ఆర. II. 177) ఋతువర్ణువలన నతిహృదయంబువడసి; (ఆర. II. 212) పర్ణాదు వలన నిన్నెఱుంగినదాన; (ఆర. II. 271) దురితంబులవలనం దొలంగుదురు; (ఆర. II. 314) ఋషులవలనం బుణ్యకథలు వినుచున్న యవసరంబున; (ఆర. III. 103) వానివదనంబువలన వెలువడు ... భాషితంబులు; (ఆర. IV. 122) శక్రాసనంబువలనంబాసి (ఆర. IV. 133) ఆతనివలన నధ్యాత్మ రహస్యంబు లెఱుంగి.

(ఆ) వలన ప్రత్యయముపై మఱల 'చేసి' అనునదియు చేరును :

(ఆర. II. 312) క్రోధంబువలనంజేసి.

3. (అ) తారతమ్య గ్రహణమునందు పంచమియందు 'కంటెన్' అనునది వచ్చును. 'కంటెన్' అనునది కు + అంటెఁ అనువాని కూడిక వలన నేర్పడినది. 'కు' అనునది చతుర్థ్యర్థకమగు షష్ఠీ ప్రత్యయము. 'అంటెఁ' అనునది కన్నడమందలి, అకిన్త, 'అకిన్తా', 'అక్కిన్త', 'అక్కిన్తా', అను పంచమీవిభక్తి ప్రత్యయముయొక్క వికారము. కన్నడమందు 'అకింత' అనునది, 'కె' యను చతుర్థీవిభక్తి ప్రత్యయముపై 'ఇంత' అనుపదమును చేర్చుట వలన నేర్పడినది. 'కె' అనుదానికి తెనుఁగున 'కు' అను రూపము కలిగినది. ఇన్త అనునది 'ఇన్ను' అనుదానికి రూపాంతరము. దీనికి తెనుఁగున ఇంకను అని రూపము 'శతమఖుకంటెను శతగుణ వీర్యుఁడు' అనఁగా 'శతమఖున కింకను శతగుణవీర్యుఁడు' అని యర్థము.

(ఆది. II. 83) శతమఖుకంటెను శతగుణవీర్యుండై; (ఆది.II. 172) అంత కంటె మిక్కిలి పాతకం బొండెద్ది; (ఆది. II. 189) వాని యిచ్చు ధనంబుకంటె

నాయం దధికధనంబుఁ గొనిపొమ్ము; (ఆది. II. 223) యాజకోత్తముల కంటెం బ్రసిద్ధులు; (ఆది. V. 128) కాతఁ వీర్యుకంటెను వీరుఁడు; (ఆది. VI. 253) పురుషుకంటె మున్ను పరలోకమేఁగిన సతియ నోచినదియు సతులలోన; (ఆది. VI. 259) మీకు నాయందయ్యెడు దౌహిత్ర లాభంబునకంటె మీరిద్దరు జీవించిన ననేక పుత్రపౌత్ర లాభంబగు; (ఆర. II. 280) యాగశతంబులకంటెఁ బ్రయాగనివాసము విశేషను.

(ఆ) 'కంటెన్' అనునది క్రియాజన్యవిశేషణములపై ఁగూడ వచ్చును.

(ఆది. VIII. 307) ఎలుకచేఁ జచ్చుటకంటె నీ జ్వలనశిఖులఁ గ్రాఁగి పుణ్యాలోకంబులఁ గాంతుమేము.

(ఇ) 'కంటెన్' అనుదానిలోని 'కు' ప్రత్యయమే ముఖ్యమైనదని యీ క్రింది యుదాహరణములవలన తెలిసికొనవచ్చును:

(S. I. I. IV. 672) గాన్ధారికి సీతకుఁ శచికిఁదానధికంబు; (ఆది. III. 194) నలువురకుం గొండొకవానిని; (ఆర. I. 81) ఎల్ల నెయ్యమునకుఁ దల్లిదండ్రులయందు నుతులవలని నెయ్య మతిశయంబు; (ఆర. IV. 180) విత్త రక్షకుఁ గడుమేలు వృత్తరక్షి; (ఆర. II. 237) నీవ యెల్లవారికి నత్యున్నతుఁడవు; ఆర. II. 243) తీర్థగమనఫలంబు యజ్ఞంబులకు విశేషంబు; (ఆర. II. 52) (ఆది. ...గోసహస్రదానంబులకు నశ్వమేధ సహస్రంబునకు విశేషంబు.

4. 'వలన' అనుదానికి బదులుగా నన్నయభారతములో కృతమున, మూలమున మొదలగు సంస్కృతశబ్దములును గానవచ్చుచున్నవి:

(ఆర. I. 51) నీకృతమునఁ గౌరవాన్వయ మకిల్బిషకీర్తిఁ బ్రకాశితంబగున్.

5. ఉండి అనుక్త్వార్థకముకూడ పంచమ్యర్థపోషకమై, సప్తమీ విభక్తి ప్రత్యయముపై వచ్చును:

(ఆది. II. 221) తాల్చినయంతనుండి; (ఆది VII. 2) పురంబుననుండి; (ఆది. VII. 40) శృంగంబున నుండి భూమికి వచ్చి; (ఆర. II. 187) అయోధ్యనుండి సరి నిందులకాతని సారథినై వచ్చితి; (ఆర. II. 215) వాయుభట్టారకుఁడు ...ఆకాశంబున నుండి యిట్లనియె; (ఆర. II. 286) కోమళుండు దేవలోకంబుననుండి నీకడకువచ్చు; (ఆర. III. 83) హారుశిరంబందుండి ...ధరణితలంబున కరుగుదెంచు; (ఆర. III. 102) అడవినుండి ...ఫలంబులు గొని వచ్చి; (ఆర. III. 122) నీరిలోనుండి వెలువడి; (ఆర. IV. 40) నాకలోకంబుననుండి వచ్చె; (ఆర. II. 290) ఎందుండి వచ్చితిరి; (ఆర. III.) దేవి! యిద్దేవపథంబునందుండి వసుమతి కొందంగఁ జనుదేరవలయు.

6. (అ) కోలెఁ అను పదము పంచమ్యర్థమున కాలవాచి పదములపై పచ్చును:

(ఆది. II. 119, 20, 151, 134; ఆది. V. 90; ఆర. III. 127, 132; ఆర. IV. 119, మొద.); నాఁటంగోలెఁ; (ఆది. VI. 128) మొదలింటంగోలెఁ; (ఆది. VI. 192) అప్పటంగోలెఁ; (ఆది. VIII. 118) నిన్నటఁగోలెఁ; (ఆది. VIII. 227) ఆదిఁగోలెను; (ఆది. VIII. 149) నూఱేండ్లంగోలె.

కోలెఁ అనునది కొల్, కోల్ అను ద్యోతకవిడధాతువునుండి పుట్టినది. ఈ ధాతువులకు పొడవు = length, విస్తారము = extension, అని యర్థము. దీనినుండియే కొలచు = to measure, అను తెనుఁగుధాతువు పుట్టినది. దీనికి కొల అనునది తెనుఁగున ఇప్పటి విశేష్యరూపము. కన్నడమున దీనికి కొలె అని రూపము. కొలె, కోలె, అను రూపములు ప్రాచీనావస్థలో ననఁగా తెనుఁగు కన్నడము లేకభాషగా నుండినప్పుడు తెనుఁగునందును ఉండి, రానురాను విభక్తిప్రత్యయములుగా మాఱినవి. అకిన్న నుండి కంఱెఁ అను రూపము పుట్టి విభక్తిప్రత్యయమైనప్పు డొట్లు ద్రుతప్రకృతిక మయ్యెనో, యట్లే, కొలె, కోలె యనునవికూడ ద్రుతప్రకృతికము లైనవి. నాఁటంగోలెఁ అనఁగా నాఁటినుండి విస్తరించి నేటివఱకును అని యర్థము.

(ఆ) కోలెఁ అనునది అధ్వవాచిశబ్దములపైఁగూడ కానవచ్చుచున్నది.

(ఆది. II. 40) దాని శరీరసౌగంధ్యంబు యోజనంబునంగోలె జనులకు నేర్పడునట్లుగాఁ బ్రసాదించిన ...

షష్ఠీవిభక్తి.

(1) సంబంధార్థమున షష్ఠియందు 'అ' వర్ణముపచ్చును. కొన్ని డుమంతములకు ఇవర్ణమును వచ్చును'. ఇవర్ణము పరమైనప్పుడు తత్సమశబ్దములందు ఏకవచనమున 'న' గాగమము వచ్చును: ఉదా. (S. I. I. V. 1054) నాయకుని: బహువచనమునం దీ నగాగమముగాదు. అవర్ణము పరమైనప్పుడు కూడ ఏకవచనమున ఈ నగాగమము విభక్తిక శబ్దములపై కొన్నియెడల వచ్చును:

(S. I. I. IV. 1167) మలయమున బంటురాజు; (S. I. I. IV. 1098) మఱమునతపస్సులు; (S. I. I. V. 9) సబ్బపురమున భావనరయణదేవర; (S. I. I. V. 82) నెరుత్యమునపొలమున; (S. I. I. V. 1089) బీఱ్ఱానవారు; (S. I. I. V. 1116) తోంటకలివైరమునవారు; (S. I. I. IV. 1114) అనన్తారామమున తూర్పున తోఁట; (ఆది. I. 7) పరమండలంబులధరణిపతులఁ; (ఆర. III. 149) తపమునపేర్మిఁ; (ఆది. IV. 58) తేజంబునవాఁడు; (S. I. I. V. 12, 13, 15, 16, 17, 18, 19, 22, 23) చతుర్వేదిమంగలమున శ్రీ పురుషోత్త

మమున వీరచోడవిన్నఁగ రాజ్యారికి; (ఆది. II. 139) లోకమున తెరువు; (ఆది. II. 171) కుంభమున తోయములు; (ఆది. III. 27) అలసభావంబున పొలుపును; ఎలజవ్వనంబున విలసనమును; (ఆది. III. 195) యదువంశంబునవారు; తుర్వసు వంశంబునవారు; అను వంశంబునవారు; (ఆది. VI. 58) ఇట్టి దివ్య తేజమునవాఁడధమాన్వయమునఁ బుట్టునె; (ఆది. VII. 132) అతని వంశమునవారు, (ఆది. VIII. 143) కులంబునవారు; వంశంబునవారు; (ఆది. II. 142) వ్రేలెద మధమలోకమున తెరువు సనఁ; (ఆది. VI. 71) కాంపిల్యనగరమున జనులెల్లఁ; (ఆది. VI. 148) వారణావతమునవారు.

ఈ అవర్ణ ఇవర్ణములును నగాగమమును కొన్ని ఆచ్చికశబ్దముల మీఁదకూడ వచ్చును:

(S. I. I. V. 1108) తామరచెఱునవారు; (S. I. I. V. 17, 22) మగధరాయని పెట్టిన.

(2) సంబంధార్థమున సమాసములందు కొన్ని శబ్దములపై ఎట్టి ప్రత్యయమును సాధారణముగా చేరదు:

(ఆది. III. 109) నేర్పుపేర్మి, (ఆది. II. 37) ఉచ్చైశ్రవంబు వాలంబు; (ఆది. V. 65) మృగంబు పలుకులకలిగి; (ఆది. V. 23) మంత్రంబుశక్తి; (ఆది. VIII. 201) పురము వీథులు; (ఆది. IV. 260) అన్నగరంబురాజు; (ఆది. III. 27) లలితాననేందు మండలము రుచి.

(3) ద్వితీయవిభక్తికములపై ఉపవిభక్తులగు ఇ, టి, ంటి, తి వర్ణములు చేరిన రూపములే సంబంధార్థక షష్ఠియందు వచ్చును:

(S. I. I. V. 1346) తాంగొలనివారు; (S. I. I. V. 1277) ఈయూరివారు; (S. I. I. V. 1321) నాయకుశాలిపెట్టిన.

(4) డుమంతశబ్దముల సంబంధార్థకషష్ఠియందు డుజ్వరహితమయిన ఉకారాంత ప్రాతిపదిక రూపముకూడ వచ్చును:

(S. I. I. IV. 737) తపనురశ్మి; (S. I. I. V. 1138) పల్లినాయకు రేవినాయకు బెరసినకాంపులు; (S. I. I. V. 19) బోయివసమున; (S. I. I. V. 78) గుడ్డియబోయు కొన్నయెడ్లు; (ఆది. V. 234) ఏకలవ్య సమీపంబున; (ఆది. II. 77) వినుతానుతుమీఁద; (ఆది. V. 88) శ్వేతకేతుతల్లి.

(5) సంబంధార్థక శబ్దము లనేకము లొకటే శబ్దముతో సంబంధించి యుండినయెడల నవి యన్నియు సంబంధ బోధకరూపములను పొంది యుండును.

త్రిభువనాంకుశమునసేమాన (ద్రాక్షారామ శాసనములు); (S. I. I. IV. 667) నాయకుల యిచ్చిన; (S. I. I. IV. 685, 927) తన కట్టించిన;

(S. I. I. IV. 687) తమ కట్టించిన; (S. I. I. IV. 929) ఆదిత్యచంద్రుల కలయంత్తగాలము; (S. I. I. IV. 1050) బుద్దరాజులపెట్టిన; (S. I. I. IV. 1102) తమ పెట్టించిన సత్రమునకు; (S. I. I. IV. 1114) అనన్తారామమున తూర్పున పోంక్క మ్రాంకులు; (S. I. I. IV. 1248) సింగ్గల భడారలపెట్టిన; (S. I. I. IV. 1339; C. S. I. I. V. 17, 22) మగధరాయనిపెట్టిన; (S. I. I. V.) చోడవలనాంటి ప్రోలునాంటి ఉత్తమల్లి చతుర్వేది మంగ్గలమున శ్రీ పురుషోత్తమమున వీర చోడవిన్నగడాళ్వారికి; (S. I. I. V. 63) కొనణియబోయిని ఎఱ్యనుబోయిని కామియబోయిని నూగియబోయిని బెరసిన నల్వురవసమున; (S. I. I. V. 78) గుండ్రియబోయుకొన్న యెఱ్ఱు; (S. I. I. V. 78, 79) ఆదిత్యచంద్రుల కలయన్నగాలము; (S. I. I. V. 1033) వీరిద్దఱపెట్టిన; (S. I. I. V. 1051) వీరికొన్నమాడలు; (S. I. I. V. 1138) పల్లినాయకు రేవినాయకు బెరసిన కాంపులు; (S. I. I. V. 1054) నాయకునిపెట్టిన, (S. I. I. V. 1321) నాయకుఱాలిపెట్టిన; (ఆది. I. 117) నీ యానతిచ్చినట్లు; (ఆది. I. 118) వారి యనునయించు సితకృష్ణతంతురాజిత యంత్రము; (ఆది. I. 125) ఒక్కకులపాంసను చేసినదానన్; (ఆది. II. 4) వారి కోరినయట్లులు; (ఆది. II. 113) నాకలతెఱంగు సెప్పెద; (ఆది. II. 122) దాని యున్నస్థానంబు; (ఆది. II. 130) జనమేజయుని చేయు సర్పయాగమునకు; (ఆది. II. 144) నాపడియెడు నీ యవస్థ; (ఆది. II. 159) నామేల్కొనునంతకు; (ఆది. II. 160) నీకు నాచేసిన సమయంబు; (ఆది. II. 172) తనచేసిన శాపస్థితి; (ఆది. II. 176) నీ యిచ్చిన శాపంబు; (ఆది. II. 181) తనచేసిన వ్యతిక్రమంబునకు; (ఆది. II. 176) పరీక్షితుఁ గాచినయట్లు; (ఆది. II. 192;) వాని యిచ్ఛాధనంబుకంటె; (ఆది. II. 224) వారి కోరిన కోర్కి; (ఆది. III. 141) తమ విహరించుచున్న యవ్వనంబునకు; (ఆది. IV. 39) నానేర్చు విధంబున; (ఆది. IV. 60) దాని కోరినవరంబు; (ఆది. IV. 73) నీ యిచ్చినవరము; (ఆది. V. 105) అనిలజుపుట్టిన దివసము; (ఆది. VI. 34) అర్జునుచూపిన యస్త్రవిద్యలు; (ఆది. VI. 141) దుర్యోధను కఱపిన రూపున (ఆది. VI. 230) అన్నినివరు కఱపినమార్గము; (ఆది. VI. 277) తమ విడిసిన బ్రాహ్మణునకైన యాపద; (ఆది. VII. 37) గంధర్వుని త్రిమ్మరియెడు ప్రొద్దులు; (ఆది. VII. 145) హింసచేసిన వారల యేఁగు గతికి; (సభా. II. 65) వసుదేవుచేయు నశ్వమేధము; ఆర. I. 5) పొండు నుతుల యరిగినచోటు; (ఆర. II. 344) అగస్త్య చెప్పినంతధనము; (ఆర. III. 31) నామఱలి వచ్చునంతకు.

ఇట్లే నన్నయ రచించిన నందంపూడి శాసనములో—

పూర్వతః ఇయ్యూరియుఁ బిల్లెమపెద్దపూండ్లియుఁ బొలగరునున పల్లమున కొండ్లియగుంటసీమా, ఆగ్నేయతః ఇయ్యూరియుఁ బిల్లెమపెద్దపూండ్లియు నెరపులయుఁ బొలగరునున ముయ్యలికుట్ర సీమా, దక్షిణతః ఇయ్యూరియు నెరపులయుఁ బొలగరునున తాండ్లఱేవ సీమా, నైరిత్యతః ఇయ్యూరియు నెలపులయు ముందరమునయుఁ బొలగరునున ముయ్యలికుట్ర సీమా, పశ్చిమతః ఇయ్యూరియు ముందరమునయు మఱకుఱితియుఁ బొలగరునున ముయ్యలికుట్ర సీమా, వాయవ్యతః ఇయ్యూరియు మడకుఱితియుఁ బిల్లెమపెద్దపూండ్లియుఁ బొలగరునున ముయ్యలికుట్రున గొల్లఱేవ సీమా, ఉత్తరతః ఇయ్యూరియుఁ బిల్లెమపెద్దపూండ్లియుఁ బొలగరునున (యే)ఱువగడ్డయ సీమా, ఐశాన్యతః ఇయ్యూరియు (o) బిల్లెమపెద్దపూండ్లియుఁ బొలగరునున మట్టితోడితాటి యొద్ద చింతయ సీమా.

రాజరాజ కోరుమిల్లిశాసనములో—

దక్షిణతః వానపల్లియు సంపుతటియయు మామండ్లాదియు సీమేవసీమా,

6. షష్ఠియందు 'కు' ప్రత్యయము చేఁతనని తెనుఁగు వైయాకరణులు చెప్పిరిగాని, వాస్తవముగా నది చతుర్థీవిభక్తి ప్రత్యయము. అరవములోనిది 'కు,' 'క్కు' అనియు, కన్నడములో 'కె' 'గె' అనియు ఉండును. ఆ భాషలలో నవి చతుర్థియందే వచ్చును. తెనుఁగునందును అవి సాధారణముగా చతుర్థ్యర్థమునందే వచ్చుచుండును. ఈ 'కు'వర్ణమునకు పూర్వమందు 'ఇ' కారము వచ్చినయెడల 'కి' గా మాఱును:

(ఆది. 1. 7) అగ్రజన్ములకు, (విప్రులకు; (ఆది. I. 21) పద్యవిద్యకు; (ఆది. I. 33) ఆయుర్దులకు; (ఆది. 1. 38) దిక్కు నకు; (ఆది. 1. 40; నగరంబునకు; (ఆది. 1. 21) దేవతాతతికి; (ఆది. 1. 24) పాకశాసనికి; వీనికి, దానికి, వానికి మొద.

7. 'కు' ప్రత్యయము చతుర్థ్యర్థమున వచ్చుట కుదాహరణములు:

(ఆది. II. 125) బ్రహ్మకుం దపముసేసి; (S. I. I. V. 62) ఆచంద్రార్కమునకుఁగా; (ఆది. I. 42) శ్రీకృష్ణునింగని సహాయత్వంబునకుం బ్రార్థించిన.

8. 'కు' ప్రత్యయము పంచమ్యర్థమందు 'కంటె' అనుదానికి బదులుగ వచ్చును:

(ఆది. III. 194) నలువురకుంగొండొకదానిని; (ఆర. 1. 81) ఎల్ల నెయ్యములకుఁ దల్లిదండ్రులయందు నుతులవలని నెయ్య మతిశయంబు; (ఆర. II. 237) నీవ యెల్లవారికి నత్యున్నతుఁడవు; (ఆర. II. 243) తీర్థగమనఫలంబు యజ్ఞంబులకు విశేషంబు; (ఆర. IV. 130) విత్తరకుఁగడుమేలు వృత్తరకు; (S. I. I. IV. 672) గాన్దారికి సీతకున్నచికిం దానధికంబు.

9. 'కు' ప్రత్యయము చేరునప్పుడు సందర్భానుసారముగ అర్థభేదము కలుగుచుండును:

(ఆది. II. 60) కుత్తుకకుడిగక; (ఆది. II. 156) నామేల్కనునంతకుఁ; (సభా. II. 60) నిండునంతఁ=వఱకు; (ఆది. VI.69) చనుదెంచునంతకుముందఱ; (ఆర. III. 270) కొలంకులకుఁజొచ్చిన; (S. I. I. IV. 675) నుతికెక్కెఁ; (S. I. I. IV. 1073) ఆరామంబులకెల్ల నాయకము; (ఆది. II. 127) సర్పకులప్రణయంబునకు వెఱచి; (S. I. I. IV. 1123) ఆచంద్రార్కమునకిచ్చె.

10. అనుగ్రహించు, సహించు, సైఁచు, అలుగు, భీతిలు, వెఱచు, వివాహమగు, వరియించు, కరుణించు, శరణమగు, శోకించు, పాయు, మార్కొను, ఎదురు, సంతసిల్లు, సంతోషించు, ప్రీతులగు, కూర్చు, చనుదెంచు, మెచ్చు, చేయు—మొదలగు ధాతువులును తదర్థకములగు ధాతువులును ప్రయుక్తములయినప్పుడు 'కు' ప్రత్యయముతో షష్ఠీకారక ముపయోగింపఁబడును:

(ఆది. I.) పౌష్యునకు ననుగ్రహించి; (ఆది. V. 31) ఈయపరాధంబు నాకు సహింపవలయు; (ఆది. III. 211) యయాతి గర్వంబునకు సహింపకయింద్రుండలిగి; (సభా. II. 59) మఱఁదికి ... అపరాధ శతంబుసైఁపుము; (ఆది. III. 98) యయాతికినలిగి; (ఆది. III. 39,) దీని కొడంబడనినాఁడునాకలిగియిమ్మని శాపంబిచ్చునోయని వెఱచి; ఆది. III. 187, శుక్రుండు యయాతికి నలిగి; (ఆది. II. 7) వినుతకునలిగి; (ఆది. I. 156) అతండులికిపడి నాకలిగి శాపంబిచ్చె; (ఆది. I. 153) పాములకేలయల్గితివి; (ఆది. I. 151) అపకారము సేసిన పాములకలిగి; (ఆది. IV. 128) కమలయోనికిఁ గరమల్గి; (ఆర. II. 179) నాకు నలుగవలదు; (ఆది. IV. 229) ప్రద్వేషిణి ... దీర్ఘతమునకు నలిగి; (ఆది. IV. 225) వానికి నలిగి బృహస్పతి; (ఆది. IV. 191) ఆక్షేపించుచున్న వానికలిగి చిత్రాంగదుండు ... వచ్చినఁ; (ఆది. V. 55) మృగంబుల పలుకుల కలిగి; (ఆది. II. 229) నాస్తీకున కందఱు భీతులైరి; (ఆది. II. 150) నాకు సనామ్నియైనదాని వివాహంబు గావలయు; (ఆర. III. 59) మీకు వెఱవనేల; (ఆది. II. 127) సర్పకుల ప్రణయంబునకు వెఱచి; (ఆది. I. 130) ఇది నాకుఁదొల్లి వరియింపఁబడిన భార్య; (ఆది. III. 6) జనమేజయునకుం గరుణించి కృష్ణద్వైపాయనుండు; (ఆది. VI. 138) మహా తపోనిధి మీకుం గరుణించు నితనిం బ్రార్థింపుఁడు; (ఆర. I. 86) ఇంద్రుండు దానికిం గరుణించి; (ఆర. IV. 222) నాకుం గరుణించి మునివరుండు; (ఆర. II. 180) నాకుం గరుణింపుము; (ఆది. II. 46) శరణంబు నాకగుము; (ఆది. III.119) అక్కచు

నకే శోకింప కెట్లుఁబడుదుఁ; (ఆది. VIII. 169) పాపములుఁబాసె భృశంబుగ నాకు నచ్యుతా; (ఆది. VIII. 46) వానికి మారొక్కనంగఁ; (ఆర. III. 353) మాకు ... మారొక్కనుసంత వీరులు లేరు; (ఆర. IV. 88) హరి కిభంబులు మారొక్కనునయ్యా; నీకు మారొక్కఁఁంగ నోపరు; (ఆర. II. 329) అమ్మునితకు సంతసిల్లి; (ఆర. IV. 52) నాకు సంతోసిల్లి; (ఆర. II. 164) ఎట్లయేని కూర్మి రింతులు మాకని; (ఆర. II. 165) సాధ్వినాకుఁగూర్చు సంతతిగలయది; (ఆర. III. 377) గురుభుజుండ నాపుఁగూర్తేని, (ఆర. III. 260) దీనికి నెవ్వరుం జను దేర నోడుదురు, (ఆది. II. 226) నా స్థీకునకందఱుఁ బ్రీతులయి; (ఆర. IV. 133, ధర్మనందనున కతిప్రీతుండై, ఎఱుకు విలువిద్యకలిమికి హీనుఁడయ్యె; (ఆది. III. 26) ఉపరిచరునకు మెచ్చి; (ఆర. I. 55) ఇతని నియోగంబు మనకు జేయకునికిఁ మానుషంబె.

11. తరువాతికాలమున షష్ఠీకారకము వచ్చినచోట నన్నయగ్రంథములో ఇతర కారకము కనఁబడుచున్నది:

(ఆది. II. 36) ఇద్ధారుణికి హితంబుగ దుష్టోరగ సంహారమిప్పు డొడం బడ వలసెఁ; (ఆది. IV. 22) చల్లనిగాడ్పానపడి = గాడ్పునకు; (ఆది. IV. 26) వేటవచ్చి = వేటకు; (ఆది. VIII. 251) కార్యంబు గడంగకున్న వార ము = కార్యంబునకు; (ఆర. II. 223) వానిన కడంగుము; (ఆర. II. 16) దమయంతి యంతికంబున వచ్చి విహరించుచుండె.

12. తరువాతి కాలమున ప్రథమలో నుపయోగింపఁబడు శబ్దములు కొన్ని నన్నయగ్రంథములో షష్ఠియందు ప్రయోగింపఁబడినవి:

(ఆది. II. 169) పరీక్షిజ్జనపాలు చనుట.

13. అట, ఇట ఎట, అను నవ్యయములపై తరువాతి కాలమున 'కు' ప్రత్యయము చేరుచోట్ల నన్నయగ్రంథములో నట్లు చేరియుండ లేదు:

(ఆది. II. 210) ఇటయేలవచ్చితి; (ఆర. II. 184) రాజులిట యెవ్వరు వచ్చినవారు లేరు; (ఆర. II. 77) ఎటయేనియుం బోయెద; (ఆర. II. 107) ఇచ్చనుప యెటవ్రోయెడు; (ఆర. III. 72) తానపోయెనో నీ వెటయేని పుచ్చితో.

అక్కడ, ఇక్కడ, ఎక్కడ, అను నవ్యయములమీఁదఁ గూడ నీవిధి కొన్నిచోట్ల నన్నయగ్రంథములో కానఁబడుచున్నది:

(ఆది. II. 167) మృగం బమ్మునితోన వచ్చె నదియొక్కడుం బాఱె; (ఆర. II. 128) ఎక్కడం గదలనేరకున్నవాఁడ; (ఆర. III. 245) ఎక్కడఁ బోయిరి.

14. (అ) విశేష్య మొక విభక్తిలో నున్నప్పుడు దాని విశేషణము ప్రథమలో నుండవచ్చును:

(ఆది. V. 241) ఆచార్యుఁడు ద్రోణునకుఁ శిష్యుఁడ.

(ఆ) విశేష్య మొకలింగములో నున్నప్పుడు విశేషణము మఱియొక లింగములో నుండవచ్చును:

(ఆది. II. 121) బ్రహ్మయుఁ బ్రత్యక్షుండై.

(ఇ) విశేష్య మొక వచనములో నున్నప్పుడు దాని విశేషణము మఱి యొక వచనములో నుండవచ్చును:

(ఆర. I. 81) ధనము లెంతగలిగినను; (సభా. I. 27) వృద్ధులొక లక్షీయున్నను; (ఆది. IV. 65) సతుల కేడుగడయుఁబతుల చూవె (ఆర. III. 245) మాయయ్య యెవ్వరెక్కడఁ బోయిరి.

15. (అ) లో. లోపల అనువానిని షష్ఠీవిభక్తి ప్రత్యయములలో తెనుఁగు వైయాకరణులు చేర్చిరి. 'అందు' అనుదానిని సప్తమిలో చేర్చి వీనిని షష్ఠియందు చేర్చుట యేలనో తెలియరాదు:

అడవిలోఁ (ఆది. II. 177; ఆది. IV. 260, ఆది. VI. 278); అడవులలోఁ (ఆర. II. 70, 132); ఆవిలోఁ (ఆది. VIII. 283); ఎడలోఁ (ఆది. V. 120; ఆర. III. 291); ఎదలోనఁ (ఆది. III. 188, 198; ఆది. IV. 20; ఆది. V. 219); కడుపులోఁ (ఆర. II. 320); నీరిలోఁ (ఆది. III. 200); నూతిలోఁ (ఆది. V. 214); పుట్టలోఁ (ఆది. I. 152; ఆర. III. 179); బూదిలోఁ (ఆది. VI. 165); వేల్పులలోపలఁ (ఆది. V. 96); పాకల అలములోపల (S. I. I. IV. 1314; S. I. I. V. 50, 82); మొద.

(ఆ) నిర్ధారణ షష్ఠియందుఁగాక ఇతర స్థలములయందును 'లో' ప్రత్యయమునచ్చును: (ఆర. I. 56); అని తమలోఁ బలుకుచున్న సమయంబున.

(16) 'లో' అను దానిమీఁద సప్తమీప్రత్యయములగు 'ఁ' 'అందు' అనునవియు చేరును:

ఎడలోనఁ (ఆది. VI. 129); ఎదలోనఁ (ఆది. II. 48); కానల లోనఁ (ఆర. II. 94); చన్నులోనఁ (ఆర. II. 110) నీరిలోనఁ (ఆది. IV. 149; ఆది. V. 179, 211); పొదలలోనఁ (ఆర. II. 81); పోరిలోనఁ (సభా. I. 244).

కం॥ సుందరి మా యిద్దరలో
నం దెవ్వరివలతు సెప్పుమా యనవుడుఁ బూ

ర్ణేందుముఖసూచి మిాలో

నం దెవ్వఁడు వెడిచియెడిచె నతనిన వలఁగ్. (ఆది. VIII. 110)

17. 'అందు' శబ్దముపై మఱల 'లో' 'లోపల'లు చేరుటయుఁ గలదు: అందులో (S. I. I. IV. 1102).

18. 'లోన' అనుదానిపై మఱల పంచమీ ప్రత్యయమగు 'ఉండి' చేరును:

నీరిలోననుండి (ఆర. III. 122).

19. 'లోఁ' అనుటకు బదులు 'అందు' అనికూడ వచ్చును:

(ఆది. I. 143) శుచులయందెల్ల నత్యంత శుచివై పాత్రులయందెల్ల నత్యంతపాత్రుండవై.

సప్తమీ విభక్తి.

1. ద్వితీయా తృతీయా పంచములందు వలెనే సప్తమియందును 'న్' అనునది విభక్తి ప్రత్యయముగా వచ్చును:

అంగడులన్ (ఆది. VIII. 73); అంగళ్లున్ (ఆది. VI. 148); అడవులన్ (ఆర. I. 76.); ఇందులన్ (ఆది. VI. 194); ఇండ్లన్ (ఆది. VII. 28, 132); అందులన్, ఇందులన్, ఎందులన్, ఊళ్లులన్ (ఆది VI. 267); ఎడన్ (ఆది. IV. 18. ఆది. VII. 68, ఆది. VIII. 314. సభా. II. 20); ఎడన్ (ఆది. VII. 37, 159, 128, సభా II. ఆర. I. 318, 341); ఏఁటన్ (ఆది. III. 24, సభా. I. 152); నేలన్ (ఆది. VI. 178); ఎడపునన్ (ఆది. VI. 58 ఆర. III. 240); కతలన్ (ఆది. VII. 260); కాఱడవిన్ (ఆది. IV. 18); కుత్తుకన్ (ఆది. VI. 195); కుఱంగటన్ (ఆది. VII. 156); కొటారువునన్ (S. I. I. IV. 110; S. I. I. IV. 1114), కొఱ్ఱులన్ (ఆది. IV. 269); తులామాసమునన్ (S. I. I. IV. 1012); తెనుఁగునన్ (ఆది. I. 40); మొద.

తావులన్ (ఆది. IV. 19), డెందమునన్ (ఆది. IV. 43, ఆది. V. 146); డెందఁబునన్ (ఆది. IV. 174).

2. ఔపవిభక్తికముల 'ఇ, టి, ంటి, తి' అను షష్ఠీ రూపములపై తృతీయా పంచమీ సప్తముల యందు 'న్' అనునది చేరునప్పుడది ఏకవచనమున 'అన్'గా మాఱును:

అఱుతన్ (ఆది. II. 166; ఆది. III. 28, ఆర. II. 164; ఆర. III. 123); అట్టన్ (S. I. I. IV, 989); అనురవాతన్ (ఆది. VI. 214); ఇంటన్

(ఆది. VI. 157); కొలనన్ (ఆది. VI. 224, సభా. I. 233, ఆర. III. 227); చేతన్ (ఆది. VI. 260); చదలన్ (ఆది. VII. 285; ఆది. VIII. 10; ఆర. I. 161; 180; ఆర. II. 67); చోటన్ (ఆది. III. 37; ఆది. IV. 224; ఆది; V. 192; ఆది. VI. 211; ఆది. VIII. 46); మొద.

(3) సప్తమియందు 'అందు' అను నవ్యయమును వచ్చును :—

(అ) నాదిండ్లఅందు (S. I. I. IV. 672); విశ్వంభరయందు (S. I. I. IV. 1169); చరితలందు (సభా. I. 56); లతలందు, స్రుమములందు, వనములందు (ఆది. V. 143); గ్రామమునన్దు (S. I. I. V. 1342); సన్నిధానమునందు (S. I. I. V. 62); శిఖరమునందు (S. I. I. V. 1081); తరుషండములయందు (ఆది. V. 143); శాకలమునయందు (సభా. I. 265); లోకంబునయందు (ఆది. VII. 41); ముదితయందు (ఆది. III. 28); అనిమిషపతియందు గురుంబోలె (S. I. I. IV. 675); సంక్రాంతియందు (S. I. I. IV. 667 935); సర్వయాగమునందు (ఆది. II. 127); (ఆది. V. 90); పురాణములందు.

(ఆ) ఈ క్రింది ఉదాహరణములలో 'అందు' అనునది వివిధార్థములందు ప్రయోగింపఁబడినది.

(ఆర. I. 317) అవివేకియందు ప్రయుక్తంబులయిన సుభాషితంబులుంబోలె వీనియందు నిష్ఫలంబు లగుచున్నయవి; (ఆర. III. 390) అతిథివై వచ్చి నీవు మాయందుగుడిచి; (ఆది. V. 34) తాల్మియందు బృథివిఁబోని దాని; (ఆర. III. 71) రాజ్యభారం బంశుమంతునందు సమర్పించి; (ఆర. III. 72); దిలీపునందు రాజ్యభారముపూన్చి; (ఆది. II. 192); వాని యిచ్చు ధనంబుకంటె నాయం దధికధనంబు గొనిపొమ్ము.

(ఇ) సాధారణముగా 'అందు' అనునది 11-వ శతాబ్దమున ప్రత్యేకముగ నవ్యయముగానేయుండి, అప్పుడప్పుడే విభక్తిప్రత్యయముగ ఏర్పడుచుండెను. 'అట్టియందు' (సభా. II. 42; ఆర. I. 372) అనుచోట 'అందు' అనునది స్థలార్థమందే యుపయోగింపఁబడినది :—ఇట్లే 'ఎల్లయందు నధికసాత్త్వికుఁడాస్తీకుఁడనఁగ జనులు (ఆది. II. 164) ఆది. II. 159); నుండు అున్నయంద యుండి (ఆది. VI. 153).

(4) కలుగు, పోవు, పొందు, మొదలగు ధాతువులు ప్రయుక్తములయినప్పుడు సప్తమీకారక ముపయోగింపఁ బడును :

(S. I. I. IV. 672) అనురాగచిత్తమునంగల్గి; (S. I. I. V. 1315) పాతకానంబోదురు; (ఆది. VII. 72) అంగమునఁబొందిన విభూషణశ్రీ;

(ఆది. VII. 74) అనిమిషత్వంబునం బొందిన తన నయనంబులు; (ఆది. III. 221) దేవత్వంబునంబొంది విశుద్ధజ్ఞానులయి ముక్తులగుదురు; (ఆది. IV. 190) అతి మనోరాగంబునం బొంద శాంతనవుండు; (ఆది. II. 212) జ్ఞానం బునంజేసి యుపశమనంబునం బొందుము; (పద్మంబు) నీరం బొందనియట్లు.

5. 'అందు' శబ్దమువై 'ఉల' అనునది చేరి షష్ఠీరూప మేర్పడును. దానివై తిరిగి 'న్' చేర్చుటవలన సప్తమీరూప మేర్పడుచున్నది. ఇట్లే 'ఇందు' 'ఎందు' అను శబ్దములకుఁగూడఁ గలుగును:

ఇందులన్ (ఆర. III. 227).

6. (అ) 'న్' చేరునప్పుడు 'ద్వారా' అను నర్థమును వచ్చును:

(ఆది. I. 102) భూవివరమునన్.

(ఆ) 'న్' చేరునప్పుడు 'తరువాత' అను అర్థమును వచ్చును:

(అది. II. 161) కారవాన్వయ పరిపాటియమున నుదయించి ప్రథఁబరీక్షి తుఁడునాఁ బరగువాఁడు.

(ఇ) "ద్రౌపదియందు సమయక్రియ" (ఆది. i. 34);-అనగా ద్రౌప దికి చేసిన ప్రతిజ్ఞ అని యర్థము.

(ఈ) 'అందు' అనుదానికి 'విషయమున' అను నర్థమును వచ్చును:

(ఆది. V. 34) తాల్మియందు పృథివిఁబోనిదాని.

సంబోధన ప్రథమ.

1. హుఁజాంతములయిన శబ్దముల 'డు' వర్ణముమీఁది ఉత్వమునకు బదులు ఏకవచనమున సంబోధనయందు అత్వముగాని ఆత్వముగాని కలుగును:

(ఆది. VII. 60) సత్యభాషణుండ; (సభా. II. 312) ఇందుకులుఁడ!

2. ప్రథమైకవచన ప్రాతిపదికములు అకారాంతము లయినయెడల, అవి సంబోధనమందు అకారాంత ప్రాతిపదికరూపములనే పొందియుండును. ఈ అత్వమునకు దీర్ఘమును కలుగును:

(ఆది. I. 125) ధీయుత! (ఆది. II. 33) దానవసూదన! (ఆది. II. 111) దేవగణేశ! (ఆది. II. 150) ముని శ్రేష్ఠ! (ఆది. III. 128) మహా దేవ కులావతంస! రవితేజ! (ఆది. I. 116) తపోమహిమా! (ఆది. II. 32) పాక శాసనా; (ఆది. II. 58) భయరహితా! (ఆది. II. 220) హరిణీతా! (సభా. I. 126) కారవేశ్వరా!

3. ప్రథమైకవచనమున ఇకారాంత రూపములఁ బొందియున్న శబ్దముల ఇకార, ఉకారము లట్లే సంబోధనమందును నుండును. ఈ ఇత్వోత్వములకు దీర్ఘమును కలుగును:

(ఆది. I. 152) హరిహరి! (ఆది. II. 104) దైత్యభేదీ! (ఆది. III. 130) తరుణీ!

4. సంస్కృతమున ఉకారాంతములయిన శబ్దములపై డుబ్బురాకుండఁ దానిపూర్వమందలి ఉత్వము సంబోధనమం దట్లే నిలుచుటయు, కొన్నియెడల ఆ ఉత్వమునకు దీర్ఘము వచ్చుటయుఁ గలుగును:

(ఆది. II. 150) జగత్కారూ! మునిశ్రేష్ఠ!

5. బహువచన సంబోధనమునందు బహువచనరూపమే నిలుచును:

(ఆది. IV. 185) వినుఁడు ప్రసిద్ధులైన పృథివీపతులందఱు; (ఆది. IV. 314) రక్కసులు! మనుజులఁ దినకుండుఁడు.

6. సంబోధమున బహువచనమున 'ఆర' అను ఆగమము కూడ వచ్చును:

(ఆది. VII. 207) వేల్పులార! భూసురేశులార! (సభా. II. 244) ధన్యులార! యేను దాసినే దాసినే నెఱుఁగఁజెప్పి పనుపుఁ డెల్లదానిన్.

7. 11-వ శతాబ్దపుఁ దెనుఁగు భాషలో సంబోధనమునందు 'ఓ' 'ఓయి' 'ఓరి' 'ఓసి'-అనునవి కానరాలేదు.

VII. సర్వనామ వ్యాకరణము.

ప్రథమభాగము

[ఈ క్రిందిపదముల తరువాత నీయఁబడిన సంఖ్యలు ఆయా పదములు నన్నయ రచించిన భారతభాగమున నెన్నిసార్లు వచ్చినవో తెలుపును. దక్షిణ హిందూదేశశాసనములనుండి తీసికొన్న ఉదాహరణములకు S. I. I. అను గుఱుతు ఉంచఁబడినది.]

ఉత్తమపురుషము.

ఏను.

	ఏక	బహు
ప్రథమ:	ఏను (329)	ఏము(47)(ఏము S. I. I. IV. 1186) మేము (6)
ద్వితీయ:	నన్ (2)ననున్ (3) నన్ను (65) నన్నున్ (89)	మమ్మ (12) మమ్మున్ (12)
తృతీయ:	నాచేత (3) నాచేతన్ (3) నాచేతను (1) నాతో (5) నాతోన్ (8) నాతోడన్ (5)	మాచేత (1) మాచేతన్ (1) మాతో (1) మాతోన్ (2) మాతోడ (1)
చతుర్థి:	నాకై (1)	
పంచమి:	నావలన (1) నావలనన్ (1) నాకంటె (1) నాకంటెన్ (3)	మాకంటెను (1)
షష్ఠి:	నా (230) నా (S. I. I. IV. 1133) నాకు (178) నాకున్ (127) నాదు (3) నాదగు (2) నాదయిన (1)	మా (58) మా (S. I. I. IV. 1123) మాకు (46) మాకున్ (80)
సప్తమి:	నాయందు (11)	మాయందు (7) మాలోనన్ (1) మాలోనందు (1)

నీవు + నేను = మనము; నేను + నీవు కాక నాప్రక్కవారు=మేము

ప్ర. మనము (7); ద్వి. మనలన్ (4); తృ. మనచేత (1); మనతోన్ (1); మన (12); మనతోడి (1); ష. మనకు (16); మనకున్ (110); స. మన యందు (2).

మధ్యమపురుషము.

ఈవు, నీవు.

	ఏక	బహు
ప్ర.	ఈవు (119) నీవు (202)	ఈరు (3) ఈరల్ (1) మీరు (57) మీరలు (15)
ద్వి.	నిన్ (1) నినున్ (3) నిన్ను (48) నిన్నున్ (50)	మిమ్ము (15) మిమున్ (7) మిమ్మును (2)
తృ.	నీచేన్ (1) నీచేత (7) నీచేతన్ (11) నీతోన్ (5) నీతోడ (1) నీతోడన్ (4)	మీచేన్ (1) మీచేత (2) మీతోన్ (1) మీతోడ (3)
పం.	నీకంటెన్ (2) నీవలన (1) నీవలనన్ (4)	మీకంటెన్ (1)
ష.	నీ (346) నీకు (156) నీకున్ (85) నీకును (10) నీదు (8) నీదగు (2) నీదయిన (2) నీదైన (1)	మీ (84) మీకు (47) మీకున్ (22) మీకునున్ (1) మీదగు (2) మీదైన (2)
స.	నీయందు (16)	మీయందు (4) మీలోన (2)

ప్రథమపురుషము.

పుంలింగము: వాఁడు, అతఁడు, అతండు, ఆతఁడు, ఆతండు.

	ఏక	బహు
ప్ర.	వాఁడు (253) వాండు (S. I. I. IV. 989) అతఁడు (25) అతండు (23) ఆతండు (39).	వారు (195) వారలు (56) వాండ్రు (S. I. I. IV. 1015) అతఁడు (11)
ద్వి.	వానిన్ (112) వానిని (6) అతనిన్ (17) అతనిని (1) ఆతనిన్ (32)	వారిన్ (85) వారిని (7) వారలన్ (154) వారలను (1)
తృ.	వానిచేన్ (1) వానిచేత (1) వానిచేతన్ (8) అతనిచే (1) అతనిచేత (3) ఆతనిచేతన్ (1) వానితో (1) వానితోడ (1) వానితోడన్ (2) అతనితో (2) అతనితోడన్ (3) అతనితోడ (1) ఆతనితో (1) ఆతనితోన్ (1)	వారిచేత (1) వారిచేతన్ (2) వారలచే (1) వారలచేన్ (1) వారలచేతన్ (2) వారలతో (4) వారలతోన్ (2) వారితోడ (3) వారితోడన్ (1) వారితో (3) వారితోన్ (2) వారలతోడన్ (1)

	ఏక	బహు
ప్ర.	వానికంటె (1) వానివలన (2) అతనివలన (2) ఆతనివలన (1) ఆతనివలనన్ (2)	వారికంటెన్ (2) వారలకంటె (1) వానివలన (1) వారివలనన్ (1) వారలవలన (5)
ష.	వాని (100) (S. I. I. IV. 1039) అతని (30) ఆతని (34) ఆతని (S. I. I. IV. 1039, 737)	వారి (42) వారి (S. I. I. IV. 1133) వారల (31)
చ.	వానికి (79) వానికిన్ (45) వానికిని (1) అతనికి (23) ఆతనికి (S. I. I. IV. 943, 945), అతనికిన్ (5) అతనికి (23) ఆతనికిన్ (7) (S. I. I. IV. 1073) ఆతనికిని (S. I. I. IV. 1039).	వారికి (55) వారికిన్ (38) వారికిని వారలకు (44)
		వారలకున్ (6)
స.	వానియందు (2) అతనియందు (2)	వారియందు (2) వారలందు (1) వారిలో (1) వారిలోపల (1) వారలలో (2) వారలలోన్ (1) వారలలోనన్ (1) వారియందు (S. I. I. IV. 1029)

వీఁడు, ఇతఁడు, ఇతండు, ఈతఁడు, ఈతండు.

	ఏక	బహు
ప్ర.	వీఁడు (27) ఇతఁడు (8) ఇతండు (7) ఈతఁడు (16) ఈతండు (7)	వీరు (15) వీరలు (15) (S. I. I. IV. 974)
ద్వి.	వీనిన్ (21) ఇతనిన్ (14) ఈతనిన్ (5)	వీరిన్ (11) వీరలన్ (10)
తృ.	వీనిచేతను (2) ఇతనిచేతన్ (1) ఇతనితోడన్ (1)	వీరిచేతన్ (1)
పం.	వీనికంటె (1)	వీరికంటెన్ (1) వీరలవలనన్
ష.	వీని (7) వీని (S. I. I. IV. 1199) ఇతని (5) (S. I. I. V. 1014) ఈతని (6) వీనికి (2) వీనికిన్ (1) ఇతనికి (1) ఈతనికి (1)	వీరి (1) వీరి (S. I. I. IV. 1186 1098) వీరల (7) వీరికి (5) వీరికిన్ (2) వీరిక (S. I. I. V. 66) వీరలకు (S. I. I. V. 1107)

	ఏక	బహు
	ఈతనికిన్ (1)	
స.	... ...	వీరిలోన్

*వీర = వీరే (S. I. I. IV. 1132, 1120, 1224).

అది

మహతీవాచకము.

ఏకవచనము.

ప్ర. అది (72); ద్వి. దానిని (2); దానిన్ (90); తృ. దానితోన్ (1); పం. దానివలన (1); ష. దాని (50); దానికి (53); దానికిన్ (13); స. దానియందు (5).

దీనికి బహువచనము పుంలింగమునకువలెనే. క్రియలయందు 'దానను' 'దానవు' 'అది' అనియగును.

ఇది *

ప్ర. ఇది (25); ద్వి. దీనిన్ (16) దీనిని (1); ష. దీని (7) దీనికి (4) దీనికిన్ (1) స. దీనియందు (1).

* దీని బహువచన రూపములు పుంలింగమునందువలెనే.

మహతీత రామహద్వాచకము.

అది, ఇది.

	ఏక	బహు
ప్ర.	అది (196), అయ్యది (2) ఇది (263) ఇయ్యది (1)	అవి (34) ఇవి (20)
ద్వి.	దానిన్ (217) (S. I. I. IV. 1186) దానిని (2) దీనిన్ (103) దీనిని (2)	వానిన్ (33) వీనిన్ (12) (S. I. I. IV. 993, 945, 992; S. I. I. V. 63);
తృ.	దానిచేతన్ (1) దానితోన్ (2) దీనితోన్ (1)	
పం.	దానన్ (13) దానంజేసి (5) దానఁజేసి (2) దాననచేసి (2) దీనంజేసి (1) దీననచేసి (2) దీన (1) దీనన్ (15) దీనివలన (1) దీనికంటెన్ (1)	వానివలన (1)

	ఏక	బహు
ష.	దాని (29) దానికి (26) దానికిన్ (7) దీని (19) దీనికి (S. I. I. IV. 989, 1156;) దీనికిన్ (9) దీనికిన్ (S. I. I. IV. 1011; S. I. I. V. 1016).	వాని (4) వానికి (3) వీనికి (2)
స.	దానిలోన్ (3) దానిలోపలన్ (1) దీనిలోన్ (1) దీనియందు (1) దీనన్ (1)	
	* దీనిక = దీనికే (S. I. I. IV. 1080).	

తాను.

	ఏక	బహు
ప్ర.	తాన్ (4) తాను (146)	తారు (13)
ద్వి.	తన్ (1) తనున్ (2) తన్ను (3) తన్నున్ (7)	తమ్మ (8) తమ్మన్ (5)
తృ.		తమతోడన్ (1)
పం.	తనవలన (2)	
ష.	తన (304) (S. I. I. IV. 345, 974, 737); తనకు (50) S. I. I. IV. 974); తనకున్ (23) తనకును (1) (S. I. I. V. 1125); తనకుఁ (S. I. I. IV. 1007);	తమ (37) (S. I. I. IV. 687, 1158, 1314, 1228, 1325). (S. I. I. V. 1037); తమకు (1) (S. I. I. IV. 992); తమకుఁ (1) తమలో (7) తమలోన్ (11) తమలోనన్ (4)
స.	తనయందు	

ఎవ్వఁడు.

మహాదర్థకము.

ప్రశ్న, సంబంధార్థములు.

	ఏక	బహు
ప్ర.	ఎవ్వఁడు (18) ఎవ్వండు (6)	ఎవ్వరు (44) ఎవ్వారలు (1) ఎవ్వరిన్ (6)
ద్వి.	ఎవ్వనిన్ (1)	
తృ.	ఎవ్వనితోడన్ (1)	ఎవ్వరిచేతన్ (2) ఎవ్వరిచేన్ (1) ఎవ్వరితోడన్ (2)

పం.	... ...	ఎవ్వరివలనన్ (2) ఎవ్వరివలనను (2) ఎవ్వరికంటె (1) ఎవ్వరికంటెన్ (2)
ష.	ఎవ్వని (7) ఎవ్వనియేని (1) ఎయ్యేని (1)	ఎవ్వరి (6) ఎవ్వరికిన్ (8) ఎవ్వరికి (5) ఎవ్వరికిని (7)

ఏది.

మహత్యమహదర్థకము.

ప్రశ్న, సంబంధార్థకము.

	ఏక	బహు
ప్ర.	ఏది (2) ఏయది (4) ఎద్ది (37) ఎయ్యది (11) ఎయ్యేది (1)	ఎవ్వి (3)
ద్వి.	... ...	ఏవానిన్ (1)
పం.	ఎద్దానివలన (1)	

ద్వితీయభాగము.

(1) ఉత్తమ పురుషైకవచనమందు 'ఏను' అనునదియే కాన్పించుచున్నది. 'నేను' అని కొన్నిముద్రిత ప్రతులయం దున్నను, వ్రాతప్రతులలో 'ఏను' అనియే యున్నది.

అచ్చుపాఠము.

(ఆది. VII. 102) విశ్వామిత్రుఁడు నేను ఋత్వియుండ ...

వ్రాతప్రతులు.

విశ్వామిత్రుం డేనుఋత్వియుండ.

అచ్చుపాఠము.

(ఆది. I. 55) హరిపరాక్రమ నేను గిందముఁడన్మనిన్

వ్రాతప్రతులు.

హరిపరాక్రమ యేను గిందముఁ డన్మనిన్

అచ్చుపాఠము.

(సభా. II. 122) లక్ష్మియెల్లను నీకు - స్నేహపహరించియిత్తు ...

[ఇందు అన్నేటితరఁగలన్ (ఆది. VIII. 79); అన్నిష్టసఖ (ఆది. III. 140); అన్నసుర (ఆది. II. 5); ఎన్నఁడున్నేని (ఆది. VII. 141); మొద

లగు వానియందువలె ద్రుతమువై అచ్చుపరమగునపుడు 'న' కారమునకు ద్విత్వము వచ్చినది. నీకున్ + ఏన్ = నీకున్నేన్ ?

అచ్చుపాఠము.

(సభా. II. 240) మీ వివాదమెటీఁగి తీర్పు గుణశ్రేష్ఠుఁ డితఁడో నేనో.

వ్రాతప్రతులు.

... ...ఇతఁడో యేనో.

అచ్చుపాఠము.

(ఆర. I. 365) వ. దేవతలకు నెట్లునడచిన నెగ్గులేదు నేను గర్భ్భూమిని జనియించి.

వ్రాతప్రతులు

... ... నెగ్గులే దేను గర్భ్భూమిని జనియించి.

2. ఉత్తమపురుష బహువచనరూపముగ 'నేము' అనునది (ఆది. VII. 140) వ. 'నీ రోషంబు విడువుము నేమసమర్థులమై' అని ముద్రితప్రతులయం దున్నను, వ్రాతప్రతులలో 'విడువు మే మసమర్థులమై' అనియే ఉన్నది.

(3) (సభా. II. 174) 'అనఘ మా మామశకుని నా-కై కడంగి' అను చోట 'కై' అనునది చతుర్థీవిభక్తి ప్రత్యయమైనట్లు తోఁచును. కాని, దానిని 'కు+అయి' అని పదచ్ఛేదము చేయవలయును. 'అయి' అనఁగా 'సహాయపడి' అని అర్థము చెప్పుదురు. ఇట్లే,

(సభా. II. 38) చైద్యునకై పూని, అనుచోట. 'చైద్యునకు+అయి' అని పదచ్ఛేదమనియు, 'చైద్యునకు తోడ్పడి' అని అర్థమనియుఁ జెప్పుదురు.

(ఆర. II. 216) 'సుధాంశుఁడుం గమలహితుండు నేనువయి' అను చోట 'ఏనున్+అయి' అని పదచ్ఛేదముచేసి 'ఒండొరులకు తోడ్పడి, కలసి' అని అర్థము చెప్పుదురు.

(4) (అ) నా, మా, నీ, మీ, తన-అను షష్ఠీవిభక్తి రూపములపై 'దు' వర్ణకము చేరుచుండును. కొన్నియెడల ఈ 'దు'వర్ణకముపై మఱిల 'అగు, అయిన, ఐన' అను క్రియా విశేషణములును చేరుటకలదు.

నాదు, నాదగు, నాదయిన; నీదు, నీదగు, నీదయిన; మీదయిన; తనదు, తనదగు, తనదైన—అను రూపములు నన్నయ భారతభాగమున కాన్పించుచున్నవి.

(ఆ) వాని, వారి; వీరి; దాని—అనువానిపై కొన్నియెడల 'ది'వర్ణక మును కొన్నియెడల 'ది'వర్ణకముపై మఱల 'అగు, అయిన, ఐన' అను క్రియా విశేషణములును షష్ఠియందు కాన్పించును.

వానిదయిన; వారిదయిన; వీరిది, దానిపైన; ... ..

(5) (అ) 'అదె! ఇదె!'-అనునవి 'అటుచూడుము, ఇటుచూడుము' అను నర్థములందు వాడఁబడియున్నవి.

(ఆ) 'అదిమొదలు' అనుచోట 'అది' అనఁగా ఆ సమయమని యర్థము.

(ఇ) 'అందుచేత' అనుటకు నన్నయ 'అదిగావున' 'అది గారణంబుగా' అని వాడియున్నాఁడు.

(ఈ) 'ఇదియవసరంబయ్యె' అనుచోట 'ఇది' అనగా 'ఈ కాలము' అని యర్థము.

(ఉ) క్రియలయందు 'చేయుచున్నయది' యని వర్తమానార్థమునం దును, 'చేయునది' అని విధ్యర్థమునందును, 'తిరుగునదిముందఱ' అనునట్టి చోట్ల 'తిరుగుచుండఁగా' అను నర్థమునందును, 'అది' అనుపదము వాడఁబడి యున్నది.

(ఊ) 'ఆదిపర్వం బది వినఁగానొప్పు భారతాద్యంబగుచున్. (ఆది. I. 35) ఇట్టిచోట్ల 'అది' అనునది ఊతపదముగా ఉపయోగింపఁడినది.

(ఆది. V. 6) హస్తిపురంబది రాజధానిగాన్.

(6) (అ) 'వాఁడు' అనుసర్వనామము 'అది' వలెనే క్రియారూప ములందు-

(i) వర్తమానార్థకముగను: చేయుచున్నవాఁడు.

(ii) విధ్యర్థకముగను: చేయువాఁడు=చేయువలెను.

(iii) 'ఆపని చేయుచుండఁగా' అను నర్థమందును: (అరుగువాఁడు ముందఱ=పోవుచుండఁగా).

వాడఁబడియున్నది.

(ఆ) 'వీరు' అనుసర్వనామము ఏకవచనమునకు బదులుగ పూజార్థ మం దుపయోగింపఁబడును:

(ఆది. VII. 237) "వీరు కుంతీ మహాదేవులు"

(ఇ) 'వీరు' అనునది నింద్యార్థమందును నుపయోగింపఁబడినది:

(ఆది. VI. 89) వీ రెవ్వరయ్య ద్రుపదమహారాజులె?

(ఈ) (ఆర. II. 202) అది (దమయంతి) నిజజనని కిట్లనియె-నైషధుండు వాఁడిట వచ్చువాఁడొ? —ఇచట పూజయో, నిందయో తెలియరాకున్నది.

(7) (అ) తనకుఁదాన (ఆది. II. 7; ఆది. IV. 77, 265; సభా. II. 115); 'తమకుఁదామ' అనునవి తనంతటతానే, తమంతటతామే అను నర్థములందు వచ్చును.

(ఆ) తమతమ, తమతమకు-అనునవి తమయం దొక్కొక్కని (కి) అను నర్థమందు వచ్చును.

(ఇ) ప్రథమావిభక్తి యందున్న విశేష్యము ప్రయుక్తమయినను 'తాను' అనునది తిరిగి ప్రయోగింపఁబడును:

(ఆది. I. 27) అమ్మునుల కడకువచ్చి తానుగ్రశ్రవసుం డనుసూతుండు ... ప్రణమిల్లియున్న ...

(8) ఎవ్వఁడు, ఎవ్వరు, ఎద్ది- అను సర్వనామములు అనేకార్థములందు సందర్భానుసారముగా ప్రయోగింపఁబడి యుండును.

(అ) ఎవ్వఁడు, ఎవ్వండు- ప్రశ్నయందు.

(ఆర. I. 372) వ. ఇమ్మనుజుం డెందులవాఁ డెవ్వడనిన ... (సభా. II. 5) అనిన నట్టివాఁడెవ్వఁడు నాకెఱుంగింపుమనిన ... (ఆది. V. 228;) నాదైనయిష్ట, మొగినతీర్పంగ నిండెవ్వఁ డోపుననిన ...

(ఆ) ఎవ్వఁడు, ఎవ్వండు=ఎవఁడయితే, సంబంధార్థక సర్వనామము.

(ఆది. II. 58) గాలము, క్రియ నెవ్వఁడు కంఠబిలము - క్రిందికిఁజన కగ్నియపోలె నేర్చుచుండును, భయరహితా వానినెఱుఁగుబ్రాహ్మణకులుఁగాన; (ఆది. III. 94) తనజవ్వనంబు నా-కొనరంగ నెవ్వఁ డీనోపు నాతండ; (ఆది. VII. 165) ఎవ్వఁ, డేనుశరముల నేయు నశ్రమమున నతఁడ నాతనయకు వరుఁడగు; (ఆది. VII. 171) ఇందు లక్ష్య మెవ్వఁడేసె నాతని వరియింపు; (ఆది. VIII. 140) ఎవ్వఁడు వెడిచి యొడిచె - నతనిన వలతుఁ.

(ఇ) 'ఏని'శబ్దముతోఁగూడి ఎవ్వఁడు, ఎవ్వండు, ఎవ్వరు, మొదలగునవి విశేషార్థమును బొందును:

(ఆది. VII. 94) ఏవ్వఁడేనిఁ గృతాంతకుఁ గడపంగి నొల్లఁడ ... యట్టి వసిష్ఠమునిఁ; (ఆది. VII. 10) ఎవ్వరేని ఫలాపేక్షలగుదు రందుల కేఁగుము; (S. I. I. IV. 930, 929, 662) ఎవరేని (S. I. I. IV. 1133);

(ఈ) 'ఒక్క' అనుపదముతోఁ గలిసి ఆశ్చర్యమును దెలుపును:

(ఆది. VIII. 161) అట్టి మహాబాహుఁ డత్యంతబలుఁ డెవ్వఁడను నొక్కొ.

(ఊ) 'ఓ' అను పదముతోఁగలసి సందేహమును దెలుపును:

(ఆది. V. 248) అల్లేసినవాఁ డెవ్వఁడో యని రోయుచు; (ఆర. II. 185) బాహుకుండనువాఁ డెవ్వండో వానియందు నా హృదయంబు ముదితం బగుచున్నయది.

(ఋ) ఎవ్వరు = ఎవరైనను (S. I. I. IV. 929, 665).

(ఆది. VII. 219) దానిఁ బిహితంబుగ నెవ్వరుఁ జేయనేర్తురే; (ఆర. II. 85) ఎవ్వరువలికిన నప్పుడ యుగ్రానలాకారుండై.

(ఌ) ఎవ్వరు = అందరు.

(ఆర. VI. 47) ఈతఁడు ... అజయ్యవీరుఁ డని నెవ్వరికిన్; (ఆది. VIII. 47) మాద్యేయు లజేయు లెవ్వరికి; (ఆది. VIII. 148) ఇది సారంగససాధ్య మెవ్వరికి; (సభా. I. 171) ఎవ్వరికి దురాసదంబులగు వజ్రమయోన్నత వప్ర చారు గోపురములదాని; (ఆది. VII. 8) తపోమహిమ నెవ్వరికంటెఁ బెద్దయైన వాని నుపయూజు నుపాసించి; (ఆర. II. 338) ధనవంతుఁ డతఁడ యెవ్వరి కంటెన్.

(ౡ) 'ఎవ్వరూను' (S. I. I. IV. 974) - ఇది 'ఎవరును' అను దానికి బదులుగా వాడఁబడినది.

(ౠ) వారు అనుటకు 'అవరు' అనియు, శకటరేఫముతో 'వాఱు' అనియు శాసనములందు కనఁబడుచున్నది:

(S. I. I. V. 1347) నడపినవరికి; (S. I. I. V. 1348) నడపిన వాఱికి.

VIII. నన్నయకాలమున సంఖ్యావాచకములు.

—X—

ఒక(డు.

1. (అ) 'ఒక' అనునది విశేషణము. దీనికి రూపాంతరము 'ఒక్క,' వీనికి (1) 'ఒక' అను సంఖ్యార్థమును, ఒక (S. I. I. IV. 939); ఒక్క (S. I. I. IV. 677) (2) 'ఒకానొక' అను అనిర్ధారితార్థమును, సాధారణముగా నున్నవి. ప్రకరణమునుబట్టి వీనియర్థము భేదించుచుండును.

1. ఇదియు నొక తపం బొకో! (ఆది. II. 141)= తపశ్శబ్దవాచ్యమా?(2) ఒక పాపముచేత (ఆర. IV. 117); ఒక్కమనుజుచేత (అర. IV. 31); ఒక్క పన్నగుచేత (ఆర. IV. 103)=సాధారణమయిన (3); ఒకనాయము వలెఁదు (ఆర. I. 361) = గొప్ప (4); ఒక్కనాఁడును (ఆది. II. 128) = ఒక్కనాఁడు కూడా (5); ఒక్కంతన్ (సభా.II.32)=కొంతమట్టుకు(6); హృదయం బొక్కింత సేసికొని యుండె (ఆర. I. 286); =కుదుటపఱుచుకొనెను (7) ఒక్కింత ప్రొద్దు నకు; (ఆర. I. 167)=కొంచెము సేపటికి (8) ఒక్క సత్యమును = సత్య మొక్క దానిని (9); ఒక్కనాఁడు, మఱియొక్కనాఁడు, మఱియు నొక్కనాఁడు (ఆది. III. 13) (10) ఒక్కనాఁడు (ఆది. V. 196)= మఱియొక్కనాఁడు (11) ఒక్క చోట ... ఒక్కచోట (ఆర. III. 296) = ఒకచోట ... మఱి యొకచోట (12) ఒక్కరూప; (ఆది. V. 12, 161) (ఆది. VIII. 29) (ఆర. I. 87) (ఆర. III. 334) = సమానమయిన (13) ఒక్కపెట్టు; (ఆది. II. 62) (ఆది. V. 165) (ఆది. VI. 169) (ఆది. VIII. 263) ఒక్కమొగి; (ఆది. II. 70, 90, 130 ఆది. VII. 107 ఆది. VIII. 273; ఆర. I. 300; ఆర. III. 61) ఒక్కవడి; (ఆది. VI. 295) 'ఒక్క' అనునది 'ఒక్కసారిగా' అను నర్థము నిచ్చుచున్నది. (14) ఒక్కచినుకునుఁ బడదయ్యెను; (ఆది. VIII. 269)=ఒకటికూడా; (15) ఒక్క రక్కసుఁడకాఁడు = రాక్షసుఁడే కాఁడు, ఇంకను ఇతరు లున్నారు.

(ఆ) 'ఒక్క' అనుదానికి 'ఒక్కొ' అని రూపాంతరము కానవచ్చు చున్నది. 'ఒక్కొకొఱవి' (ఆది. VII. 36) ఇది వచనములోనిదైనను, ఈ ఒక్కచోటనే కాన్పించుచున్నను, 'ఒక్కొండు' (ఆది. VIII. 98) 'ఒక్కొ క్కొళ్లు' (ఆది. IV. 130) 'ఒక్కట' (ఆర. I. 305) 'పదనకొండు' (ఆది. I. 43) 'పదనకొండగు' (ఆది. I. 55) అను ప్రయోగములు కాన్పించుచుండుటచే 'ఒక్కొ' అను రూపమును నన్నయలకాన నుండి యుండవచ్చును. ఇది కృత్రిమరూపము కాదు.

(ఇ) 'ఒక్క'కు ఆమ్రేడితము పరమయినప్పుడు 'ఒకదాని తరువాత మఱియొకటి' 'ఒకనితరువాత మఱియొకఁడు' అను నర్థము వచ్చును.

'ఒక్కొక్కమాఱు' (ఆర. IV. 136); ఒక్కొక్కయమ్మున (ఆది. IV. 208; ఆది. VI. 27; ఆర. I. 127; ఆర. II. 17); ఒక్కొక్కపుత్త్రుండు (ఆది. VIII. 143); ఒక్కొక్కదివసంబున (ఆది. V. 107); ఒక్కొక్కయొడ్డున (సభా. II. 177, 196); ఒక్కొక్కమొగి (ఆది. II. 212); ఒక్కొక్కఁడు (సభా. II. 212); ఒక్కొక్కరుండు (ఆది. V. 107); ఒక్కొక్కరుని (ఆది. VIII. 117); ఒక్కొక్కొళ్ళ (ఆది. IV. 130); ఒకళ్ళొకళ్లన (ఆది. V. 248).

(ఈ) 'ఒక్కొక కన్నును చెవియును' (సభా. I. 144) అనఁగా 'ఒకటే కన్నును ఒకటే చెవియును' అని యర్థము.

(ఉ) ఒకలక్ష (సభా. II. 27), ఒక్కలక్ష (ఆది. VII. 100) వీనిలో 'లక్ష' అనిన చాలీసను 'ఒక' 'ఒక్క' అని చేర్పఁబడినవి.

(ఊ) ఒకకొడుకునుం గూఁతునున్ (ఆది. V. 188); ఇచట 'కూఁతు నున్' అనుదానివెనుక 'ఒక' అనునది విడువఁబడినది.

2. సంఖ్యావాచకములలో 'ఒక' అనుదానికి మాత్రము మహద మహదూర్ధ్వపములు కానవచ్చుచున్నవి.

మహద్వాచకము.

3. (అ)	ఏక.	బహు.
పు.	ఒక్కరుఁడు (ఆది. II. 104, 166, ఆది. VIII. 167; సభా. II. 246; ఆర. II. 6).	
	ఒక్కరుండు (ఆది. I. 93, 46, ఆది. III. 95, 192; ఆది. IV. 141, 25; ఆది. V. 107, 130, 170; ఆది. VI. 139, 269; ఆది. VII. 260; ఆది. VIII. 12, 23, ఆర. I. 190, 285; ఆర. II. 274; ఆర. III. 278, 276).	ఒకళ్లు (ఆది. V. 248).
ద్వి.	ఒక్కొరున్ (ఆర. II. 45, 287, 348); ఒక్కరుని (ఆది. VIII. 115; సభా. I. 196).	ఒకళ్లన్ (ఆది. V. 248).
	ఒకరుని (ఆర. III. 364);	ఒక్కొళ్లన్ (ఆది. IV. (30).

(ఆ) 'ఒకరితరువాతనొకరు'అనునర్థములో ఒకొక్కఁడ్లు, (S. I. I. IV. 667); 'ఒకళ్ళొకళ్ళకు' 'ఒకొక్కొక్కరునకు' (ఆర. II. 344) అని కాన్పించుచున్నది.

(ఇ) 'ఒక్కరుండను' (ఆర. III. 275); —ఉత్తమపురుషక్రియ. 'ఒక్కరుండపు' (ఆర. III. 275); 'ఒక్కరుండన' (ఆది. IV. 219)—మధ్యమపురుషక్రియలు.

(ఈ) ముద్రాపకుల మూలమున మహాద్వినకీయందు 'ఒకరుఁడు' అనుటకు 'ఒకఁడు' అను ప్రయోగములు అచ్చుప్రతులలోనికెక్కినవి. ఇది నన్నయవాడుకకు విరుద్ధము. 'ఒకరుఁడు' అని మహాత్తునందును 'ఒకఁడు' అని అనుహత్తునందును నన్నయ వాడినాఁడు. ముద్రితప్రతులలోని యపపాఠములును తాళపత్రప్రతులలోని సరియైన పాఠములును ఈ క్రింద చూపఁబడినవి.

(సభా. I. 117) చొలవక నిత్యమొకొక్కకని సూనరివ్రాలె వధించి-ముద్రితప్రతి. చొలవక నిత్య మొకొక్కకరు సూనరివ్రాలె—తాళపత్రప్రతి.

(సభా. II. 4) విఖ్యాతుఁ బూజితుఁ జేయు మొక్కనిఁ గౌరవాన్వయ వర్ధనా-ముద్రితప్రతి.

విఖ్యాతుఁ బూజితుఁ జేయు మొక్కరుఁ—తాళపత్రప్రతి.

(సభా. II. 179) ఒక్కని కారణంబునఁ గులంబున కెగ్గు నేని—ము. ప్ర. ఒకొక్కరుని కారణంబున—తా. ప్ర.

(ఆర. II. 344) ఒకొక్కనికి మఱి యొక్కనికిచ్చిన—ము. ప్ర.

ఒక్కళొక్కళ్ళకం దొకరునికిచ్చిన
ఒకొక్కరునకు నం దొకరునికిచ్చిన } —తా. ప్ర.

(ఆర. III. 285) అనఘచరిత్ర నర్జును మహాభుజు నొక్కనిబాసి—ము. ప్ర.

అనఘచరిత్ర నర్జును మహాభుజు నొక్కరుఁ బాసి—తా. ప్ర.

(ఆర. IV. 61) ఉరుశస్త్రవృష్టి నాపైఁ
గురిసినఁ దత్క్షణమె యొకొక్కనిపయి నేనుక్ —ము. ప్ర.
గురిసినఁదత్క్షణమె యొకొక్కరుపయి నేనుక్ —తా. ప్ర.

(ఆర. IV. 104) భీముండొక్కఁడ—ము. ప్ర.

భీముండొక్కరుండ—తా. ప్ర.

4. మహతీవాచకము.

ప్రథమ. ఒక్కత (ఆది. VII. 211, 242); ఒక్కతి (ఆది. VII. 251; ఆది. VIII. 19); ఒక్కతె (ఆది. VIII. 343); ఒక్కర్తు (ఆర. II. 79; ఆర. III. 266).

తృతీ. ఒక్కతితోన్ (సభా I. 97).

5. అమహత్తు.

(అ) ప్రథమ; ఒకఁడు (సభా. II. 14); ఒకణ్డు (S. I. I. IV. 1020; S. I. I. V. 1343); ఒక్కఁడు (ఆది. III. 176); సభా. I. 147; (సభా. II. 41); ఒక్కణ్డు (S. I. I. IV; 1282, 1312, 1339 C; S. I. I. V. 109); ఒక్కండు (ఆది. I. 80) ఆది. VI. 260; ఆది. VII. 254; S. I. I. V. 1113); ఒకొక్కణ్డు (S. I. I. V. 73); ఒకొక్కణ్డు (S. I. I. V. 65); ఒకొక్కండు (ఆది. VIII. 98).

ద్వితీయ. ఒక్కంటిని (S. I. I. V. 1023); ఒకొక్కణ్టిన్ (S. I. I. ఆది. VIII. V. 1027).

షష్ఠి. ఒక్కణ్టి (S. I. I. IV. 1011) (S. I. I. V. 1028); ఒక్కణ్టిన్ (S. I. I. V. 1071); ఒకొక్కణ్టి (S. I. I. V. 1029); ఒక్కట్టి (S. I. I. V. 1063); ఒక్కణ్టికి (S. I. I. IV. 1010, 1015, 1144; (S. I. I. V. 18); ఒకొక్కణ్టికి (S. I. I. V. 75, 1083); ఒకణ్టికి (S. I. I. IV. 1254); ఒక్కంటికి (S I. I. V. 12, 15, 16); ఒకంటికి (S. I. I. V. 17, 12).

(ఆ) 'ఒకఁడువంచెదన్' అనఁగా 'ఒకానొకపనిని నియోగించెదను' అని యర్థము.

(ఇ) 'ఒక్కఁడై' అనఁగా 'కలసి' అని యర్థము. (ఆది. VI. 199, 296; ఆర. I. 251).

(ఈ) 'ఒకొక్కఁడు' (సభా. II. 242); అనఁగా 'ఒకదాని తరువాత ఒకటి' అని యర్థము.

(6) (అ) 'ఒక్కఁడు' అను నమహద్వాచకమునకు బదులుగా 'ఒకటి, ఒక్కటి' అని నన్నయవాడఁడు. అయినను ఆ పదములు ముద్రితప్రతులలోని కెక్కినవి:

(సభా. I. 79) వియ త్తలమను కంబ మొక్కటియతాల్వఁగ—ము. ప్ర. వియ, త్తలమనుకుంభ మొక్కఁడునతాల్వఁగ తా. ప్ర.

(ఆర. I. 219) ఆదినపకార మొక్కటి-యైన నదియు—ము. ప్ర. ఆదినపకార మొక్కఁడ-యైన నల్ప—తా. ప్ర.

(ఆర. I. 251) బలముగలవానిఁ బలువురు-బలవిహీను లొక్కచై కూడి నిర్జింతు-రుత్సహించి—ము. ప్ర.

ఒక్కఁడైకూడి నిర్జింతు-రుత్సహించి —తా. ప్ర.

* ఈక్రిందివానిలో ఒక్కట్టి, ఒక్కంటి, అనునవి ప్రథమైకవచన ములుగా కనఁబడునుగాని అవి షష్ఠీ ఏకవచన రూపములే (S. I. I. IV. 1011).

(ఆ) (S. I. I. IV. 685, 687) లో మాత్రము 'ఒక్కటి' అనునది ప్రథమైకవచనరూపముగా కనిపించుచున్నది. కాని, ఇదిశాసనములను చది వినవారి పొరబాటు. ఆరెండు శాసనములలోను 'ఒక్క' అనిఉండి దానితరు వాతి అక్షరము స్పష్టముగా లేకుండుటచేత, దానిని చదివినవారు 'టి' అను అక్షరమును చేర్చిరి.

(ఇ) శాసనములలో కొన్నిచోట్ల క్రింది టకారమునకు మాఱుగా డకారము కననచ్చుచున్నది. ఇది లేఖకదోషమో, ఆ కాలమున నా మండల ములో నట్టియుచ్చారణ ముండెనో తెలియదు.

ఒక్కట్టి (షష్ఠి) (S. I. I. V. 1038, 1066, 1067, 1069); ఒక్కొక్కడ్డికిన్ (S. I. I. V. 1040).

(ఈ) 'ఒకండు'కు బదులుగా 'ఓకణ్డు' (S. I. I. V. 1014) అని ఒక చోటనున్నది. దీనిషష్ఠీరూపము ఓక్కట్టి (S. I. I. V. 1056) అనికూడ ఉన్నది.

(ఉ) వ్యవహారమునందు 'వ్రొక్కొక్కణ్డు' (S. I. I. V. 1043) అని వకారాదిగా కూడ నున్నది.

7. (అ) ఒకటన్ (ఆర. III. 375); 'ఒక్కటన్' (ఆది. V. 234, 255; ఆది. VI. 19; ఆది. VII. 5, 138, 159, 160; ఆది. VIII. 173, 176; ఆర. II. 58, 75, 191, 216; ఆర. III. 67, 110; ఆర. IV. 74); 'ఒక్కొటన్' పాఠాంతరము 'ఒక్కటన్' (ఆర. I. 305); అనఁగా 'కలసి' అని యర్థము.

(ఆ) 'ఒక్కటన్' (ఆది. VIII. 106; ఆర. I. 176, 372) అను దానికి 'వెంటనే' 'ఆ సమయమునందే' అనియు అర్థము కలదు.

(8) (అ) 'ఒండు' అనఁగా 'ఇతరము' అనియర్థము. ఇది ప్రత్యేకముగా నున్నప్పుడు దీనికి 'ఒకటి' అనునర్థము లేదు. ఇది ఎల్లప్పుడును అమహత్తుగానే ఉపయోగింపఁబడును.

ఏక బహు

ప్రథమ: ఒండు (ఆది. II. 89; ఆది. III. 219; ఆది. IV. 7, 28,

ఏక	బహు
103, 126, 152, 175, 176, 213; ఆది. V. 188; ఆది. VI. 155, 222, 278; ఆది. VII. 3, 211, 212, 254; సభా. I. 134, 183; సభా. II. 269; ఆర. I. 276; ఆర. II. 63, 120, 160, 166, 200, 314, 335; ఆర. III. 16, 46; ఆర. IV. 83).	ఒండులు (ఆది. VIII. 111); ఒండ్లు (ఆది. IV. 84; సభా. II. 265).

ద్వితీయ: (ఒ)ండొంటిఁ (సభా. I. 25).

తృతీయ; (ఒం) డొంటితోఁ (సభా. I. 147); (ఒం) డొంటితోడఁ (ఆది. II. 68).

సప్తమి: ఒంటఁ (ఆది. VIII. 248; ఆర. III. 233).

(ఇ) 'ఒండు' 'ఒరు' అను వానికి 'ఒండు'ను మొదట చేర్చిపలుకు నప్పుడు దానికి 'ఒకటి' అనియే అర్థమువచ్చును. అప్పుడు మొదట 'ఒండు' మాఁది 'ఒండు' 'ఒరు' అనునవి ప్రథమావిభక్తిలో నెన్నఁడును ఉండవు.

1. అమహత్తు.

ద్వితీయ: ఒండొంటిఁ (సభా. I. 25)

తృతీయ: ఒండొంటితోఁ (సభా. I. 147) ఒండొంటితోడఁ (ఆది. II. 68).

ఒండొండ=అంత కంతకును (సభా. II. 104) పాండవుల విభవము ... ఒండొండ పెరిగి దిక్కులు నిండె.

2. మహత్తు.

ఏక	బహు
ద్వి. ఒండొరుఁ (ఆది. II. 15; ఆది. IV. 192, 199; ఆది. VI. 296).	ఒండొరులఁ (ఆది. II. 117; ఆది. III. 188, 145; ఆది. VI. 12, 85; సభా. I. 201, 205; సభా. II.

	ఏక	బహు
		198; ఆర. I. 117; ఆర. II. 17; ఆర. III. 295).
తృ.		ఒండొరులతోఁ (ఆది. VIII. 104); ఒండొరులతోడ (ఆది. II. 207); సభా. II. 131).
ష.		ఒండొరుల (ఆది. V. 214; ఆర. II. 68); ఒండొరులకుఁ (ఆది. II. 32).

* 'ఒండొరులు సమయంబు సేసికొని' (ఆది. IV. 130) అను అచ్చు పాఠముతప్పు. 'ఒండొరులకు' అని తాళపత్రప్రతుల పాఠము.

(9) (అ) 'ఒరుఁడు' అనుదాని వ్యుత్పత్తినిబట్టి 'ఒకఁడు' అను నర్థము రావలసి యున్నను, దానికి 'ఇతరుఁడు' అను నర్థమే రూఢిఅయినది.

(అ)	ఏక	బహు
ప్ర.	ఒరుఁడు (ఆర. I. 312).	ఒరులు (ఆది. V. 211; ఆది. VI. 156, 239; సభా. I. 190).
ష.	ఒరుని (సభా. II. 149).	ఒరులకు (ఆది. VI. 257).
స.		ఒరులయందు (ఆది. IV. 124).

(ఇ) 'ఇంకొరుల మనుష్యులకే' (ఆది. V. 76) అనఁగా 'ఇంకను ఇతరులు' అని యర్థము.

(10) (అ) 'కొండొక' అనునది 'ఒకొండొక' అను పదములో 'ఊత' ప్రథమాక్షరముమీఁదినుండి రెండవ అక్షరముమీఁదికి పోఁగా, రానురాను ప్రథమాక్షరము లోపించుటవలన ఏర్పడినది.

(ఆ) కొండొక = కొంత; కొంకొకకాలంబు (ఆది. VI. 132, 139, 228; ఆది. VII. 24, 259; సభా. I. 78, 155; ఆర. I. 89, 276; ఆర. III. 144; కొండొక నేలయరిగి ఆది. IV. 162; ఆర. II. 77).

(ఇ) కొండొక = ఒకానొక (ఆది. VII. 116).

(ఈ) కొండొక = ఒకానొక, సాధారణమైన (ఆది. VI. 260) బాలుఁడొకరుండు కొండొక - కోలచేతఁబట్టికొని.

(11) 'ఎక్కటి' = ఒక్కఁడే, ఇతరుల సహాయములేక. ఇది యొక అవ్యయము. కళ. దీని తరువాత పురుషములకు గసడదవాదేశ మగును:

(ఆది. IV. 278) హిడింబు, నెడగల్గఁ గొనిపోయి - యొక్కటి సంపిన దండిత శత్రుఁడీతండకాఁడె.

(ఆది. VIII. 10) 'ఎక్కటి గానీను నేపురణంబులో నోడించి జయలీల నున్న యాతం డర్జునుండు.

(ఆర. I. 102) 'జరాసంధు' నెక్కటి యోర్చిన యక్కజుండు.

(ఆర. I. 378) 'భాండవం బెక్కటి - గాల్చియున్న, వీరునకు'—

(ఆర. IV. 12) భీముఁడా; నెక్కటిదాఁకె దిక్కరి స - హింపక సింహాముఁ దాఁకునట్లులు.'

(12) 'మొదలు'అనుపదము 'ము' మీఁద 'తల్'అను విశేష్య ప్రత్యయము చేరుటవలన ఏర్పడిన విశేష్యము. దీనికి ఉదాహరణములు:—

మొదలు (ఆది. IV. 266; ఆది. VI. 262; ఆర. I. 15); మొదలుగన్ (ఆది. III. 110); మొదలుగా ఆది. III 167; ఆది. VI. 168; S. I. I. V. 1341; మొదలుగాఁగఁ (ఆది. III. 17. 151); మొదలుగా=కూడా (ఆర. II. 183); మొదలన్ (సభా. II. 67, 191; ఆర. III. 365); మొదలన (ఆది. VIII. 19; సభా. I. 53); మొదలింటంగోలె (ఆది. VI. 128).

ఈ పదముయొక్క ఔపవిభక్తికరూపమే 'ఒక' అనుదాని సంఖ్యేయవాచకము.

ఉదా:-మొదలిటి (సభా. II. 202); మొదలింటిభర్మంబ (ఆది. V. 86); 'మొదటి' అను రూపము భారతమున లేదు.

రెండు.

అమహత్తు

(13) (అ) 'రెండు' అనుదానికి 'ఇరు'అనునది విశేషణరూప మగు మూలరూపము. 'ఇరు'అనుదానికి 'ఇను' అనునది. రూపాంతరము. అయినను ఈ రెండింటికిని వాడుకలో భేదమున్నది.

(ఆ) 'ఇరు' అనునది కేవల విశేషణముగానుండి 'రెండు' అను నర్థముఁ గలిగి యుండును. దీని తరువాత వచ్చు విశేష్యము బహువచనములోనే ఉండును.

ఇరువక్కియలు (ఆర. I. 306); ఇరుగడలన్ (ఆది. IV. 94); ఇరువుట్టిం పొందుమునేల (S. I. I. V. 1016); ఇరువుట్టి (S. I. I. V. 1016); ఇరువుట్టినేల (S. I. I. V. 1348).

(ఇ) 'ఇను' అనునది కేవల విశేషణముగానుండి పరిమాణార్థక పదములతోడను, 'కృత్వఃి' అనునర్థముగల పదములతోడను, వాడఁబడును.

ఇనుమడుంగగుఁ (ఆర. III. 345); ఇనుమాఱు (ఆర. II. 298). దీనితరువాత వచ్చు విశేష్య మెప్పుడును ఏకవచనమందే యుండును.

(ఈ) 'ఇరు' అని వాడవలసినచోట 'ఇను' అను వాడుక లేదు. 'ఇను' అనివాడవలసినచోట 'ఇరు' అను వాడుక లేదు.

(ఉ) 'రెండు' అనునది సంఖ్యావిశేషణముగఁగూడ వాడఁబడి యున్నది.

ఉదా: రెండు భాగంబులు (ఆది. VI. 238); రెండునాళ్ళు (ఆది. VII. 221); రెండు విధంబులు (ఆది. VII. 274); రెండుగన్నులఁ (ఆది. VIII. 105); రెండు వంశంబులవలనఁ (సభా. I. 108); రెండు గారణంబులఁ (సభా. II. 26); రెండు శాఖలఁ (ఆర. II. 174); రెండు విధంబులు (ఆర. III. 103); రెండుసేతులను (ఆర. III. 329); రెండువాదములఁజేసి (ఆర. III. 338).

(ఊ) తక్కినచోట్ల 'రెండు' ప్రత్యేకముగనే ప్రయోగింపఁబడి యున్నది:

(ఆది. I. 106; ఆది. II. 122. ఆది. V. 205; ఆది. VI. 219; ఆది. VII. 93; సభా. I. 146, 147; సభా. II. 263, 302; ఆర. I. 190, 244; ఆర. III. 179; S. I. I. IV. 37, 667, 991, 689; S. I. I. V. 1052); రెండ్లు (S. I. I. IV. 1014, 1158, 1190, 1058, S. I. I. V. 1125, 1014, 63, 67):

(ఋ) 'రెండగు' (ఆది. VII. 223); రెండవు (ఆది. I. 137; ఆది. II. 784, సభా. II, 260; S. I. I. IV. 1258, 1138, 1160, 1244, 1068, 1041, 1157, 1131, 1151, 1173, 1066, 1067, 165, 1130, 1076. 1112 1046; ఆర. I. 297) అనునవి రెండునుండి పుట్టిన సంఖ్యేయవాచకములు. 'రెండ్లవ' S. I. I. IV. 1194, 1209 లో కాన్పించుచున్నదిగాని, 'రెండవు' అను నదియే యెక్కువ ఉపయోగములో నుండెను.

(ౠ) తృతీయ: రెంటంజేసి (ఆర. II. 78).

షష్ఠి: రెట్టి (S. I. I. IV. 1014); రెట్టికి (S. I. I. IV. 1158; S. I. I. V. 19, 23); రెంటికిని (S. I. I. IV. 974); రెంటికి (S. I. I. V. 63, 66); సప్తమి: రెంటిఁ (ఆర. I. 127); రెంటను (ఆది. II. 5); రెంటిలోనఁ (ఆర. II. 230).

(౫) రెట్టి = రెండింతలు (ఆర. II. 344).

(౬) రెండు+నెలలు=రెన్నెలలు (ఆర. III. 56); రెండు+నాళ్ళు=రెన్నాళ్ళు (ఆది. I. 68).

14. మహత్తు, మహతి.

(అ) ప్రథమ: ఇద్దఱు (ఆది. I. 118; ఆది. II. 4, 9, 32; ఆది. III. 69, 93; ఆది. IV. 112, 191; ఆది. VI. 208; ఆది. VII. 221; ఆది. VIII. 29, 95, 104, 110, 224; సభా. I. 112, 143, 151, 192, 205; సభా. II. 239; ఆర. I. 327; ఆర. II. 24, 25, 68; ఆర. III. 53, 135, 190, 242, 253; S. I. I. V. 65; S. I. I. IV. 667); ఇరువురు (ఆది. II. 10; ఆది. III. 26, 169; ఆది. IV. 145, 192, 212; ఆది. V. 188; ఆది. VI. 295; ఆది. VII. 194, 209; ఆది. VIII. 107. 285; సభా. II. 112; ఆర. II. 329, 336; ఆర. III. 274).

ద్వితీయ: ఇద్దఱన్ (ఆది. I. 3, 106, 117; ఆది. IV. 113; ఆది. VI. 259; ఆది. VIII. 42; ఆర. II. 21; ఆర. III. 394).

ఇరువురన్ (ఆది. III. 110; ఆది. IV. 214).

తృతీయ: ఇద్దఱచేత (ఆర. I. 307); ఇద్దఱతో (సభా. I. 197);

షష్ఠి: ఇద్దఱ (ఆది. VI. 43; ఆది. VII. 8; ఆది. VIII; 39; ఆర. I. 71; ఆర. II. 199; S. I. I. V. 1033); ఇరువుర (ఆది. V. 146, 155); ఇద్దఱకున్ (ఆది. III. 80; ఆది. IV. 45, ఆర. I. 164; S. I. I. IV. 1015 677); ఇరువురకును (ఆది. III. 59; ఆది. IV. 4, 112, 120; ఆది. VIII. 190; ఆర. II. 10, 220).

సప్తమి: ఇరువురయందు (సభా. I. 134).

(ఆ) 'ఇద్దఱము' అనునది ఉత్తమపురుషమును తెలియజేయునప్పుడు వచ్చును.

(15) మూఁడు

అమహత్తు.

(అ) ఈ క్రిందిచోట్ల 'మూఁడు' విశేషణమయి విశేష్యమునకు పూర్వమందు నిలిచియున్నది:

మూఁడుగ్గులు (ఆది. III. 181); మూఁడులోకమ్ములు (ఆది. IV. 37); మూఁడువిధములపేర్మిన్ (ఆది. VI. 46); మూఁడుయోజనములు (ఆది.

VII. 107); మూఁడగ్నులయొద్దను (ఆది. VII. 152); మూఁడు జగములు (సభా. I. 113,; మూఁడగ్నులట్లు (సభా. I. 124); మూఁడహోరాత్రంబులు (ఆర. I. 107; ఆర. II. 65); మూఁడమ్మొలఁ (ఆర. I. 175); మూఁడువర్షముల్ (ఆర. II. 216); మూఁడగ్నికుండంబులు (ఆర. II. 281); మూఁడుదినంబులు (ఆర. II. 301): మూఁడుయోజనంబులు (ఆర. III. 99); మూఁడులోకములు (ఆర. IV. 96); మూఁడుగతులయందును (ఆర. IV. 133), మూండ్లు (S. I. I. IV. 1013); మూండు (S. I. I. IV. 771); మూండ్లు (S. I. I. VI. 1133; S. I. I. V. 1076, 1084).

(ఆ) తక్కినచోట్ల 'మూఁడు' ప్రత్యేకముగానే వాడఁబడియున్నది. (ఆది. I. 80; ఆది. V. 70; సభా II. 263).

(ఇ) ద్వితీయ: మూఁటిని, సప్తమి: మూఁటఁ } మూఁడింటిని, మూఁడింటఁ, అను రూపములు నన్నయభారతములో లేవు.

మూణ్ణ (S. I. I. IV. 1009).

(ఈ) 'మూఁడవు' (సభా. I. 46; సభా. II. 262; ఆర. I. 297; (ఆర. II. 188) అనునది సంఖ్యేయవాచకము. మూణ్ణవు (S. I. I. IV. 1094, 1138, 1090, 1287, 1132, 1242, 1052, 1039, 1147, 1157); మూణ్ణగు (S. I. I. IV. 1013, 1050); మూడగు (S. I. I. V. 12).

'మూణ్ణవు'అనుటకు 'ముణ్ణవు' (S. I. I. IV. 1128, 1186) అని కనిపించుచున్నది. ఇచ్చట హ్రస్వ 'ము'కారము లేఖకప్రమాదమేమో (S. I. I. IV. 1168) లో 'మూఁడవ' అను రూపము కనఁబడుచున్నను అది విరళము:

(ఉ) ము + మడుఁగు = ముమ్మడుఁగు (ఆది. I. 80); ము + ఏడు = ముయ్యేడు (ఆది. I. 78).

వై వానియందు 'ము' అనునది 'మూఁడు' నకు మూలరూపముగా కానవచ్చుచున్నది.

(ఊ) 'మూండేసి' అని శాసనమును చదివినవారు వ్రాసినది తప్పు. మూండుసేసి అనియే ఉన్నది.

16. **ముప్పాత్తు, మహతి.**

(అ) ప్రథమ, ముప్పురు (ఆది. III. 63, 71, 81, 94, 181; ఆది. IV. 48, 110, 113; ఆది. V. 84; సభా. I. 114, 177; ఆర. II. 339, 340; ఆర. III. 186); ద్వితీయ: ముప్పురఁ. ఆది. V. 75; తృతీయ: ముప్పురతోడఁ (సభా. I. 197).

(ఆ) 'మువ్వురము' అనునది ఉత్తమపురుషరూపము.

(ఇ) 'మువ్వురు' అనుదానికి రూపాంతరముగా 'ముగ్గురు' అని నన్నయ భారతములో కానరాదు:

17. నాలుగు.

(అ) ఈ క్రిందిచోట్ల 'నాలుగు' విశేషణమయి విశేష్యమునకు ముందు నిలిచియున్నది:

నాలుగు వత్సరములు (ఆది. IV. 168); నాలుగే బాడికుట్టులు (ఆది. V. 218); నాలుగుదిక్కుల (ఆది. VII. 164); నాలుగు వేదమ్ములు (ఆది. VIII. 311; ఆర. II. 82); నాలుగు సముద్రంబులపై (సభా. I. 223); నాలుగు గుణమ్ములు (ఆర. I. 224); నాలుగు మొగములు (ఆర. III. 58; S. I. I. IV. 939).

(ఆ) ఇతర స్థలములయందు 'నాలుగు' విశేష్యములకు తరువాత నున్నది:

(ఆది. I. 71; ఆది. III. 222; ఆర. IV. 133).

(ఇ) 'నాల్గు' అనునది 'నాలుగు' కు రూపాంతరము:

(ఆది. I. 51; సభా. I. 71; ఆర. III. 338); నాలువు (S. I. I. IV. 1029) (S. I. I. V. 1052); నాల్వ (S. I. I. IV. 1170) (S. I. I. V. 66).

(ఈ) 'దిక్కు' అను నర్థముగల పదములతోఁగూడిన 'నాలుగు' కు 'అన్ని' అను నర్థము వచ్చును:

నాలుగు దిక్కులు (ఆది. VI. 82; ఆది. VIII. 105; ఆర. II. 289); నాలుగు దిశలను (ఆర. II. 126); నాలుగు వలకులు (ఆర. IV. 1135); నలుగడన (ఆది. VIII. 200); (ఆర. II. 80); నల్గడన (ఆది. II. 91; ఆది. IV. 205); నలుగడల (ఆది. VIII. 270).

(ఉ) 'నాలవు' అనునది 'నాలుగు' నుండి పుట్టిన సంఖ్యేయ వాచకము: (ఆది. I. 41, 114; ఆది. VII. 152; సభా. I. 46; ఆర. I. 297; S. I. I. IV. 1029, 1196, 1170, 1148, 1055, 1209, 1146, 1210, 1051); 'నలవు' అని (S. I. I. VI. 1186) లో కాన్పించుచున్నది.

(ఊ) తృతీయ: నాలుగింటితోడన (ఆది. V. 70).

సప్తమి: నాల్గింటన (ఆర. I. 22).

18. మహత్తు, నుహతి.

(అ) ప్రథమ: నలువురు (ఆది. III. 64, 69, 70, 92, 195, 225, ఆది. VI. 92; ఆది. VII. 210, 221, 223, 236, 274; ఆది. VIII. 291, 299, 300; 311, 312, 316; సభా. I. 225; సభా. II. 264, 294; ఆర. II. 52, 53; S. I. I. IV. 1212, 1138, 1068, 1209, 1146, 1130, 1128, 1210, 1132, 1113).

నాలువురు (S. I. I. IV. 1157, 1317).

నల్వురు (ఆది. V. 84; ఆది. VIII. 181, 305, 313; ఆర. I. 65; ఆర. III. 139; S. I. I. IV. 1161, 1263, 1306, 1066, 1071, 1046, 1052, 1053, 1220, 1363, 1017).

నల్గురు (S. I. I. IV. 1067).

ద్వితీయ: నలువురఁ (సభా. II. 196; ఆర. III. 140).

షష్ఠి: నలువురకుఁ (ఆది. VIII. 163); నల్వుర (S. I. I. IV. 1031; S. I. I. V. 63).

(ఆ) నన్నయలో 'నలుగురు' అనురూపము కానరాదు.

(ఇ) 'నల్వురు' (S. I. I. IV. 1139, 1055); నలవరు (S. I. I. IV. 1151, 1159) అను రూపములును శాసనములలో కనఁబడుచున్నవి.

19. అయిదు.

(అ) 'అయిదు' అనుటకు 'ఏఁ; ఏను' అని యున్నది.

'ఏఁ' (ఆది. I. 45).

'ఏను' (ఆది. I. 12, 79; ఆది. V. 49; ఆది. VII. 107, 165, 169, 274; ఆది. VIII. 64; సభా. I. 52, 84, 174; ఆర. IV. 61; S. I. I. IV. 1323, 1098, 996; S. I. I. V. 1051, 1024, 1039).

'ఐదు' (ఆది. I. 68, 54, 44, 56).

అని అచ్చుప్రతులలో నున్నది. కాని వ్రాతప్రతులలో 'ఏను' అనియే యున్నది.

(ఆ) ఏనిట్టికి (S. I. I. V. 1029); ఏనింటికి (S. I. I. V. 1012); ఇవి షష్ఠీవిభక్తిరూపములు; 'ఏనిటఁ' 'ఏనింటియందును' (ఆది. I. 55) ఇవి సప్తమీ విభక్తిరూపములు.

(ఇ) 'ఏనవు' ఇది పూరణార్థకము (ఆది. I. 43). దీనికి 'ఏనగు' రూపాంతరము (S. I. I. IV. 996).

20. మహత్తు, మహతి.

(అ) ప్రథమ: ఏవురు (ఆది. I. 52, 64, 80; ఆది. III. 15, 26, 62, 71, 80; ఆది. IV. 48, 145; ఆది. VI. 159, 165, 167, 269; ఆది. VII. 173, 194, 207, 208, 209, 211, 212, 226, 254, 262, 271, 277, 278, 279, 280; ఆది. VIII. 2, 7, 19, 53; (సభా. I. 89; సభా. II. 46; ఆర. I. 107, 140, 201; S. I. I. IV. 1492, 1314; S. I. I. V. 1342).

ద్వితీయ: ఏవురన్ (ఆది. III. 26; ఆది. V. 136; ఏవురను; ఆది. VIII. 158).

షష్ఠి: ఏవురకు (ఆది. VIII. 92, 93).

(ఆ) 'ఏవురము' (ఆది. VII. 246; ఆది. VIII. 155). ఇది ఉత్తమ పురుషమునందు వచ్చురూపము.

(ఇ) 'ఏగురు' (ఆది. VII. 218) అని ముద్రితప్రతులయందు కనఁబడుచున్నది. కాని, కొన్ని తాళపత్రప్రతులలో ఆచోట 'ఏవురు' అనియే ఉన్నది.

21. ఆఱు.

అమహత్తు.

(అ) ఆఱు (నెలలు) (S. I. IV. 1014, 1080; ఆర. III. 309).

(ఆ) ఆఱింటి. ఇది షష్ఠీవిభక్తిరూపము.

(ఇ) ఆఱగు (ఆది. VII. 167). ఇది సంఖ్యేయవాచకము.

మహత్తు, మహతి.

ప్రథమ: ఆర్వ్వఱు (ఆది. III. 92, 94; ఆది. V. 75; ఆది. VIII. 291) ఆవ్వ్ఱు (S. I. I. IV. 1014, 1008).

ద్వితీయ: ఆర్వ్వర్ (ఆది. I. 106).

షష్ఠి: ఆవ్వ్ఱకు (S. I. I. V. 66).

22. ఏఱు.

(అ) అహమద్వాచకము: ఏఱు (ఆది. I. 46, 69; ఆది. VII. 41; (ఆర. I. 141; ఆర. II. 351).

(ఆ) సంఖ్యేయవాచకము: ఏఱగు (ఆది. I. 47).

(ఇ) మహన్మహతీవాచకము: ఏఱ్వురు (ఆది. III. 68; ఆది. V. 84; ఆది. VII. 251).

23. ఎనిమిది.

(అ) అహమద్వాచకము: ఎనిమిది (ఆది. I. 47; ఆది. IV. 54, 198; ఆది. VIII. 188; సభా. I. 229; S. I. I. V. 1014). దీనికి 'ఎన్మిది' (S. I. I. IV. 1323; ఆర. IV. 37); రూపాంతరము.

(ఆ) సంఖ్యేయవాచకము: ఎనిమిదియగు (ఆది. I. 49; ఆది. III. 77).

(ఇ) మహన్మహతీవాచకము: ఎనమండ్రు (ఆది. III. 63, 68, 80; ఆది. IV. 125, 156).

24. తొమ్మిది.

మహన్మహతీవాచకము: తొమ్మండ్రు.

25. పది.

(అ) అమహత్తు, ప్రథమ: పది (ఆది. I. 18, 67, 68, 80; ఆది. III. 221; ఆర. I. 150; ఆర. II. 127, 248; ఆర. IV. 14, 97; S. I. I. IV. 992, 1255. 993, 1063; S. I. I. V. 1342).

'పది' కి 'పద్ది' (S. I. I. IV. 990; 'పడి' S. I. I. IV. 722) అను రూపాంతరములు కనఁబడుచున్నవి.

ద్వితీయ: పదిన్ఱిక్ (S. I. I. IV. 1052).

(ఆ) మహన్మహతీవాచకము:

ప్రథమ: పదుండ్రు (ఆది. III. 68; ఆది. V. 165; ఆర. II. 348).

ద్వితీయ: పదుండ్రను (ఆది. III. 61); పదుండ్రిక్ (ఆది. V. 12).

షష్ఠి: పదుణ్ణ్రుకుఁ (S. I. I. V. 66).

(ఇ) సంఖ్యేయవాచకము: పదియగు (ఆది. VI. 281; సభా. I. 143; ఆర. II. 127).

(ఈ) పదిసేసి బాణములు (ఆర. IV. 61) పదిసేసివేలు; (ఆది. VIII. 2); 'పదేసి' అని నన్నయగ్రంథములో ఉండదు.

(ఉ) 'పదిన్ని' (S. I. I. V. 1052) పదియుఁ.

26. పదఱొండు.

(అ) 'పదఱొండు' అను వ్యావహారికరూపము నన్నయభాషలోని 'పదనొండు' అనుదానికి వికృతి.

పదనొండు (ఆది. I. 43); పదనొండ్రు (ఆది. IV. 165); పదన కొండఁగు (ఆది. I. 55).

(ఆ) వ్రాఁతప్రతులలో నెల్ల 'పదనొండు' అనియే కాన్పించు చున్నను, ముద్రితప్రతులలో అచ్చటచ్చట 'పదునొక్క' 'పదునొక్కండ్రు' అను రూపములు కానవచ్చుచున్నవి. ఇవి నన్నయకు సమ్మతములు కావు.

27. (అ) ఈ క్రింద నన్నయలో కాన్పించుచున్న ఇతర సంఖ్యారూపములు పొందుపఱుపఁ బడినవి:—

12. పండ్రెండు (ఆది. III. 17; ఆది. VII. 125; ఆది. VIII. 115; సభా II. 278; ఆర. I. 43, 127, 158, 265; ఆర. II. 169; ఆర. III. 158, 242; అర. IV. 98; పదియురెండు, (ఆది. III. 19; ఆది. VII. 88; 126); పండ్రెండవు (ఆది. I. 57; ఆది. VII. 83); పన్నిద్దఱు (S. I. I. IV. 996).

13. పదుమూఁడు (ఆది. VI. 141; ఆర. I. 77, 266, 385, 395, 397); పదుమూఁడవు (ఆర. I. 367); పదునూఁడగు (ఆది. VIII. 140); సభా. II. 278); పదుమువ్వురను (ఆది. III. 61).

14. పదునాలుగు (సభా. I. 13); పదునాలుగవు (సభా. II. 299); పదునాల్గగు (ఆర. I. 385).

15. పదేం (దుము) = 15 కుంచములు (S. I. I. IV. 974); పదియేను (S. I. I. IV. 1314); పదియేవురు (ఆది. V. 165).

16. పదియాఱు (ఆర. II. 220); పదాఱు (S. I. I. IV. 945); పదియాఱగు (ఆది. I. 71); పదియాఱవు (ఆర. II. 293); పదియార్వురు; (ఆది. III. 64).

17. పదియేడగు (ఆది. I. 71); ఆది. V. 158; ఆర. IV. 4).

18. పదియెన్మిది (S. I. I. IV. 1015); పదిఎన్మిది (S. I. I. IV. 1248); పదునెనిమిది (ఆది. I. 35, 71); పదునెనిమిదియగు (ఆది. I. 71) పదునెనిమిదింట (ఆది. I. 81).

20. ఇరువదిజేనకోల (S. I. I. V. 1084); హిరువది (S. I. I. V. 50); ఇరువండ్రకు (S. I. I. IV. 1015); ఇరువఱ్ఱు (S. I. I. IV. 1015); ఇరువదుండ్రు (ఆర. I. 199); ఇరువదుండ్రను (ఆర. III. 10). ఈ రెండును వచనములలోనున్న ముద్రితప్రతుల పాఠములు. కొన్ని వ్రాఁతప్రతులలో 'ఇరువండ్రు' అను రూపమే కాన్పించు చున్నది.

21. ముయ్యేడు (ఆది. I. 78); ఇరువదియొక్కమాఱు (ఆది. III. 51).

22. ఇరువదిరెండు (S. I. I. V. 1114); ఇరువదిరెండు (జేనకోల); (S. I. I. V. 1114).

23. ఇరువదిమూఁడు (సభా. II. 316).

25. ఇరువదియేనిఁటికి (S. I. I. V. 21).

27. ఇరువదియేడ్వురను (ఆది. III. 61).

28. ఇరువడెన్మిది (S. I. I. V. 71).

30. ముప్పది (ఆది. III. 201; S. I. I. IV. 1015, 1248, 1298); ముప్పదింగా (S. I. I. IV. 1098); ముప్పండ్రు (సభా. II. 121); ముప్పండ్రికుఁ (S. I. I. IV. 1248).

35. ముప్పడేను (S. I. I. IV. 1098).

37. ముప్పడేడగు (S. I. I. V. 76).

39. ముప్పదితొమ్మిది (S. I. I. V. 74).

40. నల్వది (S. I. I. V. 50); నలువండ్రు (ఆది. III. 63).

50. ఏఁబది (ఆర. II. 220); ఎంభది (S. I. I. V. 78); ఏంభయి (S. I. I. V. 78, 76); ఏంభది (S. I. I. IV. 1212, 1020; S. I. I. V. 71); ఎంభయి (S. I. I. V. 74); ఏభయుఁ (S. I. I. V. 78).

ఏంభయికిని (S. I. I. IV. 1083).

ఏంపదింటికి (S. I. I. V. 12).

ఏంభయుఁ (S. I. I. V. 78); ఏంభదింటికి (S. I. I. V. 13, 15, 16, 17, 18, 22).

ఏఁబండ్రు (ఆది. III. 61, 89).

60. అఱువది (ఆది. II. 164).

70. డెబ్బది (సభా. I. 74).

75. డెబ్బదియేనగు (ఆది. VII. 124).

100. నూఱు (ఆది. III. 93; ఆది. IV. 91; ఆది. VII. 137; ఆది. VIII. 149, 161; సభా. I. 52, 74; సభా. II. 41, 113, 263; ఆర. IV. 49, 121; S. I. I. V. 220).

నూఱ = ఏ (S. I. I. V. 220); నూఱేఁటికంకె (ఆది. IV. 93); నూఱింటికి (S. I. I. V. 19, 22); నూఱుసేసి (ఆది. VII, 2; ఆర. I. 127); నూర్వురు (ఆది. III. 70; ఆది. IV. 115; ఆది. V. 101, 207; ఆర. II. 9, 348; ఆర. III. 10, 208, 213, 214).

120. నూటయిరువది (ఆది. I. 71); (శాసనములలో 'నూంట, నూణ్ట' అని కానవచ్చుచున్నది)

124. నూటయిరువది నలువురు (ఆది. IV. 111).

150. నూటయేఁబది (సభా. I. 52).

193. నూఱుందొంబది మూఁట (S. I. I. IV. 1009).

197. నూటతొంబదియేడ్వురను (ఆర. III. 10).

200. ఇన్నూఱు (ఆది. I. 71).

300. మున్నూఱు (ఆది. I. 71); మున్నూటి (S. I. I. IV. 1015); మున్నూఱ్వురు (S. I. I. V. 160).

307. మునూటయేడింట (S. I. I. IV. 1015).

400 నన్నూఱు (సభా. II. 113).

464. నన్నూట యఱువదినాలుగు (ఆది. VII. 87).

500. ఏనూఱు (ఆది. II. 4, 7; ఆర. III. 118).

518. ఏంబదింబది యెన్నిది(S. I. I. IV. 1015).

600. ఆఱునూఱు (ఆర. II. 220).

1000. 'వే' అనునది మూలరూపము. దీనివై సముచ్చయార్థకమగు ఉత్వముచేరి 'వేయు' అనురూప మేర్పడినది. ఇట్లే 'శే' 'మే' మొదలగు శబ్దములును ఏకారాంతములుగానే నన్నయగ్రంథములో కాన్పించుచున్నవి.

వే (ఆది. IV. 94, 102; సభా. II. 113; ఆర. I. 342; ఆర. III. 132); వేయి (S. I. I. IV. 929, 989, 1016, 1115); వెయి (S. I. I. IV. 1133, 1050; S. I. I. V. 1316); వేయునేసి (ఆది. VIII. 2); వేలు (S. I. I. IV. 1114); వేవురు (ఆది. II. 4, 248; ఆది. III. 60; సభా. II. 129) (ఆర. II. 350); వేవుర (ఆది. II. 3).

1070. వెయిడెబ్బదవు (S. I. I. V. 1073).

1106. వేయు నూట యూఱు (ఆది. I. 62).

1500. వేయిన్నేనూఱు (S. I. I. IV. 1099).

1775. వేయు నేడునూట డెబ్బదియేను (ఆది. I. 54).

2000. రెండు వేలు, (సభా. II, 113); రెండువేలు, (S. I. I. IV 1114).

2874. రెండువేలు నెనమన్నూట డెబ్బదినాలుగు (ఆది. I. 52).

2095. రెండువేలుం దొంబదియేను, (ఆర. II. 174).

3220. మూఁడువేలు నిన్నూట యిరువది, (ఆది. I. 50).

3500. మూఁడువేలు నేనూఱు, (ఆది. I. 40).

4311. నాలుగువేల మున్నూట పదనొండు (ఆది. 36).

4420. నాల్గువేలు నన్నూట యిరువది (ఆది. I. 60).

4900. నాలుగువేలుం దొమ్మన్నూఱు, (ఆది. I. 88).

5884. ఏనువేలు నెనమన్నూట యెనుబది నాలుగు, (ఆది. I. 44).

6998. ఆఱు వేలుం దొమ్మన్నూట తొంబది యెనిమిది (ఆది. I. 42).

8000. ఎనిమిదివేలు (రాక్షస కింకరులు) (సభా. I. 13).

9984. తొమ్మిదివేలుం దొమ్మన్నూట యెనుబదినాలుగు (ఆది. I. 34).

10000. పదివేలు, (సభా. I. 167; సభా. II. 113; ఆర. I. 127, 217; ఆర. II. 344; ఆర. IV. 56); పదియువేలు (ఆది. IV. 157); పది వేవురు (సభా. I. 14; సభా. II. 121).

10001. పదివేలు నొక్కండు, (ఆర. II. 174).

10919. పదివేలుం దొమ్మన్నూట పందొమ్మిది (ఆది. I. 46).

11000. పదనకొండువేలు (ఆది. II. 11); పదనకొండువేలు (ఆర. III. 331).

12000. పండ్రెండువేలు (ఆది. I. 58).

13664. పదుమూఁడు వేలు నాఱునూట యఱువది నాలుగు (ఆది. I. 38)

14000. పదునాలుగువేలు, సభా. II. 111, 113 (ఆర. I. 2).

14525. పదునాలుగువేలు నేనూట యిరువది యేను (ఆది. I. 56)

20000. ఇరువదివేలు (ఆర. II. 345)

21870. ఇరువదియొక్కవేయు నెనమన్నూట డెబ్బది (ఆర. I. 81).

60000. అఱువదివేలు. (ఆర. IV. 83)

అఱువదివేవురు, (ఆర. III. 51, 55, 61, 67).

60610. అఱువదివేలు నాఱునూటపది, (ఆది. I. 81).

88000. ఎనుబదియెనిమిది వేవురు (సభా. II. 121).

100000. నూఱువేల్ (ఆది. V. 39); లక్ష (ఆది. VII. 100 సభా. II. 27.)

109350. లక్షయుందొమ్మిదివేలున్ మున్నూటయేఁబండ్రు ఆది. I.81.

3000000. మూఁడుగోట్లు (ఆర. II. 263, 267; ఆర. IV. 55).

90000000. తొమ్మిదిగోట్లు (ఆది. I. 46).

600010000. ఆఱువదిగోట్లుం బదివేలు (ఆర. II. 281).

100,00,00000. నూరుగోట్లు (సభా. I. 244).

10000,0000000. పదివేలుగోట్లు (ఆర. II. 245).

(ఆ) 'ఆఱువదివేలు రథంబులు' 'నూఱుగోట్లు సంఖ్యలు' 'అఱువది గోట్లుంబదివేలు' - అని ఉత్త్వవిశిష్టముగనే నన్నయవాడుక. 'అఱువదివేలరథంబులు' 'నూఱుగోట్ల సంఖ్యలు' 'అఱువదిగోట్ల పదివేలు' - అనునది నన్నయకు తరువాతి కాలపువాడుక.

(ఇ) పదుమూఁడు, పదునాలుగు, పదునాఱు, పదునెనిమిది - అను వానిలో ద్రావిడరూపమగు 'పదు' కాన్పించుచున్నది.

28 అన్ని

అమహత్తు

(అ) 'అన్ని' అనునది 'సర్వ' శబ్దపర్యాయపదము (సభా. II. 115) (ఆది. VI 81 S. I. I. IV. 1098); అన్నియున్ (S. I. I. IV. 945).

(ఆ) 'ఆన్ని' అనుదానికి 'అన్నిమఱిన్ని' అనునర్థమును గలదు. (ఆది. I. 81.)

29 మహత్తు, మహతి.

(అ) ప్రథమ: అందఱు (ఆది. I. 148; ఆది. II. 9; II. 34, 130, 200, 229, 231; ఆది. III. 15, 60, 161; ఆది. IV. 185; ఆది. V. 233, 258) (ఆది. VI. 28, 226) (ఆది. VII. 33, 153; ఆది. VIII. 13, 53; సభా. II. 116, 139, 288; ఆర. I. 10, 146; ఆర. II. 58, 149, 336; ఆర. III. 39, 64, 210, 296, 378, 400) (ఆర. IV. 7, 41).

ద్వితీయ: అందఱిన్, (ఆది. IV. 200; ఆది. V. 165, 170; ఆది. VI. 31; ఆది. VII. 97, 245; ఆది. VIII. 92, 190; సభా. II. 78; ఆర. I. 285; ఆర. III. 217, 307; ఆర. IV. 45).

షష్ఠి: అందఱకున్ (ఆది. V. 108, 223; ఆర. III. 379; ఆర. II. 287).

(అ) "అందఱము" (ఆది. II. 130; ఆర. II. 288; ఆర. III. 374; అనునది ఉత్తమ పురుషమునందు వచ్చును.

(ఇ) 'అందుఱు' (ఆది. VII. 251); 'ఆందొఱును' (ఆర. I. 269); 'అందొఱకును' (ఆర. II. 255);-అను రూపములును నన్నయ గ్రంథములో కాన్పించుచున్నవి.

30 ఇన్ని.

అమహత్తు.

(అ) ఇన్ని—(ఆది. I. 116; ఆది. VIII. 18; సభా. I. 120; సభా. II. 92; ఆర. III. 390).

మహత్తు, మహతి.

(ఆ) ప్రథమ: ఇందఱు, (ఆది. IV. 100; సభా. I. 108, 287; (సభా. II. 15, 38, 66, 92, 229; ఆర. III. 17, 290).

షష్ఠి: ఇందఱకుఁ (ఆర. III. 290) ఇంద్దఱకు (S. I. I. V. 66).

(ఇ) 'ఇందఱము' (ఆది. III. 152; ఆది. VIII. 94); అనునది ఉత్తమపురుషమునందు వచ్చును.

30. కొన్ని.

అమహత్తు.

(అ) కొన్ని, (ఆది. III. 113; ఆది. I. 86; ఆది. VI. 32, 149, 233; ఆది. VIII. 127; సభా. I. 343; సభా. II. 86; ఆర. I. 45; ఆర. II. 99, 150, 314; ఆర. IV. 2).

మహత్తు, మహతి.

(అ) ప్రథమ: కొందఱు (ఆది. II. 131; ఆది. VII. 132, 175, 176, 177, 178; ఆర. II. 102, 110; ఆర. III. 42).

ద్వితీయ: కొందఱఁ (ఆది. II. 140; ఆది. IV. 66).

(ఇ) 'కొందఱము' (ఆది. II. 130) అనునది ఉత్తమ పురుషమునందు వచ్చును.

31. పలు.

(అ) 'పలు' అనునది 'అనేక' శబ్దపర్యాయము. ఇదియెప్పుడును విశేష్యమునకు పూర్వమునఁనే ప్రయోగింపఁబడును.

పలుదెఱంగులు (ఆది. II. 215; ఆది. VI. 288); పలుమఱు (ఆది. VI. 111; సభా. II. 31); పలుమాఱు (సభా. II. 188); పల్మఱు (ఆది. VIII. 77).

మహత్తు, మహతి.

(ఆ) ప్రథమ: పలువురు (ఆది. VII. 260; ఆర. I. 251; ఆర. III. 10), పల్వురు (ఆది. II. 213; సభా. I. 197; సభా. II. 8).

ద్వితీయ: పలువురఁ (ఆది. III. 51; ఆది. V. 119; ఆర. II. 274; ఆర. III. 52; ఆర. IV. 25); పల్వురఁ (ఆది. I. 78, 104; ఆర. I. 44).

32. వెక్కఁ.

(ఆ) 'వెక్కఁ' అనునది 'అనేక' శబ్దపర్యాయ పదమే. కాని, 'పలు' వలెఁగాక, విశేష్యమునకు వెనుకను ముందును గూడ ప్రయోగింపఁబడును. దీనికి బహువచనముకూడఁ గలదు.

అమహత్తు.

ఏక

ప్రథమ: పెక్కు (ఆది. III. 129; ఆది. IV. 14; ఆది. VII. 123; ఆది. VIII. 136, 259; సభా. I. 113; సభా. II. 153; ఆర. I. 219; ఆర. III. 334; S. I. I. IV. 749).

బహు

పెక్కుల్ (సభా. I. 263).

పెక్కులు (ఆది. III. 110; ఆది. IV. 187; ఆది. V. 110; ఆది. VI. 200; ఆది. VII. 43; సభా. II. 172, 178, ఆర. III. 248).

(ఆ) పెక్కుసేసి (ఆది. III. 120) 'ఒక్కొక్కరికి పెక్కు' అని అర్థము.

మహత్తు.

(ఇ) ప్రథమ: పెక్కండ్రు (ఆది. I. 46; ఆది. VI. 275; ఆది. VII. 242; ఆది. VIII. 25; (ఆర. II. 145; S. I. I. IV. 939).

ద్వితీయ: పెక్కండ్ర (ఆది. II. 25; ఆది. IV. 225).

పెక్కండ్రురు (ఆది. VIII. 25); (ఇది 'పెక్కండురు' అగునేమో). (పెక్కురు అను రూపము కానరాదు.)

33. (అ) 'ఎల్ల' అనునది ద్రుతప్రకృతికము. సర్వశబ్ద పర్యాయము. దీనిని ప్రథమలోను ద్వితీయలోను గూడ వాడవచ్చును. దీనికి విభక్తి ప్రత్యయములు చేరవు.

(ఆ) ప్రథమ: ఎల్ల (ఆది. I. 9, 125, 140; ఆది. II. 43, 128, 135, 174, 179, 222; ఆది. III. 24, 56, 59; ఆది. IV. 37, 64, 84, 129, 158, 161, 162, 177; ఆది. V. 10, 95, 149, 166, 180, 207, 211, 228; ఆది. VI. 13, 17, 18, 28, 71, 142, 148, 167, 199, 281, 296; ఆది. VII. 26, 31, 60, 109, 133, 135, 138, 139, 140, 165, 182, 188, 196, 244, 246, 268; ఆది. VIII. 13, 63, 64, 105, 176, 189, 196, 267, 268, 272, 284, 291, 310; సభా. I. 21, 47, 81, 107, 112, 149, 257, 262, 265, 271, 280; సభా. II. 24, 31, 35, 69, 96, 106, 119, 131, 159, 224, 229, 248, 293, 299; ఆర. I. 11, 122, 269, 294, 317, 337, 351, 361; ఆర. II. 17, 25, 29, 32, 39, 76, 163, 230, 234, 267, 278, 292, 352; ఆర. III, 4, 6, 9, 18, 26, 33, 60, 132, 169, 208, 235; ఆర. IV. 12, 30, 94).

ద్వితీయ: ఎల్లన్ (ఆది. I. 64; ఆది. II. 42, 48, 88, 101, 114, 137, 143, 150, 186, 222; ఆది. III. 5, 61, 88, 97, 165, 223; ఆది. IV. 194, 198, 202, 210; ఆది. V. 60, 63, 175, 200, 222, 233; ఆది. VI. 32, 34, 63, 122, 219, 294; ఆది. VII. 5, 132, 133, 159, 166, 168, 263; ఆది. VIII. 10, 39, 65, 96, 98, 154, 216, 227, 321; సభా. I. 16, 21, 45, 59, 109, 152, 221, 228, 257, 281; సభా. II. 32, 44, 122, 194; ఆర. I. 9, 50, 163, 184, 242, 255, 280, 394; ఆర. II. 30, 61, 298; ఆర. III. 35, 61, 184, 185, 202, 205, 326, 331; ఆర. IV. 65, 68).

(ఇ) 'ఎల్లయందును' (సభా. II. 236) ఇచట 'అందు' అనునది సప్తమీవిభక్తి ప్రత్యయముకాక, దేశవాచ్యమగు నవ్యయమగునట్లు తోఁచుచున్నది. ఇట్లే 'ఎల్లచోన్' (ఆది. VI. 175; సభా. II. 92, 96; ఆర. II. 157).

(ఈ) 'దిక్కుల' వాచిశబ్దములతోఁగూడి 'ఎల్ల' అవ్యయమగును:

ఎల్లప్రొద్దు (ఆది. I. 64; ఆది. V. 56, 129; ఆది. VI. 109; ఆర. I. 18, 217; ఆర. III. 348).

దినంబులెల్లన్ (ఆది. VI. 156); రాతిరెల్లన్ (ఆది. VI. 160); రాత్రులెల్లన్ (ఆది. VI. 156; ఆర. II. 132; ఆర. III. 9); పగలెల్లన్, రేలెల్లన్ (ఆర. III. 14); రేయెల్లన్ (ఆది. VI. 286); కాలంబెల్లన్ (ఆది. VIII. 93); ఎల్లగాలంబు (సభా. I. 257; సభా. II. 283); ఎల్లచోన్ (ఆది. VI. 175; సభా. II. 92, 96; ఆర. II. 157); ఎల్లదిక్కులన్ (సభా. I. 264); ఎల్లయందును (సభా. II. 236).

(ఉ) 'ఎల్ల' అనునది షష్ఠిలోనున్న పదమునకు విశేషణముగా నున్నప్పుడు విశేష్యమునకు తరువాతనే వచ్చును. దానికి మాత్రము షష్ఠీవిభక్తి ప్రత్యయము చేరదు:

'లోకంబునకెల్ల' మొదలగునవి ఉదాహరణములు. చూ. (ఆది. I. 113, 139; ఆది. II. 88, 198, 218; ఆది. III. 13; ఆది. IV. 110, 185, 186; ఆది. V. 85, 157, 180, 225; ఆది. VI. 37, 1 0, 287, 304; ఆది. VII. 23, 40, 170, 179, 181; ఆది. VIII. 4; సభా. I. 214, 271; సభా. II. 44, 65, 221, 306; ఆర. I. 83, 224, 348; ఆర. III. 5, 37, 178, 250; ఆర. IV. 16). వారిచేతికెల్ల నెత్తిరొన నిచ్చుచున్నంత

(సభా. II. 54), జనులకెల్లను (ఆది. V. 157); పురంబులకెల్ల నుపమానమై (ఆర. I. 348).

(ఊ) ప్రథమపురుష సర్వనామములకును ఇతర విశేష్యములకును పూర్వము 'ఎల్ల' అనునది సమాసములందు నిలచును:

ఎల్లవారికిఁ మొదలగునవి ఉదాహరణములు:

(ఆది. I. 72; ఆది. III. 42; ఆది. IV. 105, 194, 237, 266; ఆది. V. 3, 22, 71, 214, 230; ఆది. VI, 25, 97, 128, 134, 143, 146, 254, 294, 306; ఆది. VII. 3, 63, 108, 122, 171; ఆది. VIII. 16, 49, 53, 170, 174, 256; సభా. I. 31, 81, 86, 114, 201, 204, 228, 278; సభా. II. 38, 39, 41, 194, 227, 228, 232, 234, 239, 244, 271, 283; ఆర. II. 7, 158, 173, 215, 218, 230, 237, 263, 284, 291, 302; ఆర. III. 15, 113, 116, 144, 146, 155, 178, 297, 377; ఆర. IV. 121).

(ఋ) 'సర్వ' శబ్దము ప్రయుక్తమయి యున్నను మఱల 'ఎల్ల' అని ప్రయోగించుటయు నన్నయయందు గలదు.

సర్వజనులకెల్లను; (ఆది. V. 157)

స్త్రీ వా చ క ము లు.

(1) సాధారణముగా మహద్వాచక శబ్దములకును వాని మహతీ వాచకములకును వ్యాకరణ విషయమైన సంబంధము కానరాదు.

అన్న, అక్క; మామ, మామండు - అత్త. (మేనమామ - మేన యత్త); అయ్య - అమ్మ; అల్లుండు - కోడలు; తాత - అవ్వ; (*మగ) = ఆఁడు, ఆణ్డు; (*మగఁడు) - ఆలు; తమ్ముఁడు - చెలియలు; కొడుకు - కూఁతుఱు.

(2) (అ) మహద్వాచక చిహ్నమునకు బదులుగ 'ఆలు' శబ్దము చేర్చుట వలనను స్త్రీవాచక మేర్పడును:

నాయకుఁడు (S. I. I. V. 1039) - నాయఁకుఱాలు (S. I. I. V. 1018, 1049, 1340).

*ఇచ్చట 'ఱా' గమము బహువచన బోధకము. 'నాయఁకుఱాలు' అనఁగా 'నాయకుల ఆలు' అని యర్థము.

(ఆ) 'ఆలు' అనుదాని హ్రస్వరూపమయిన 'అల్' ప్రత్యయము మహద్వాచకముపై చేరుటవలన స్త్రీవాచక మేర్పడును:

కొడు (కు) - కోడలు; మఱఁది - మఱఁదలు.

(ఇ) 'చెలియలు' అను శబ్దములో 'అలు' అనునది మహత్యర్థమున వచ్చినది.

(ఈ) తండ్రి, తల్లి; ఇచట 'తల్లి'లో కూడ 'ఆలు' శబ్దముయొక్క సంక్షేప రూపమున్న దేమో.

(3) మహద్వాచకములోని తుది యచ్చును మార్చుటవలన కూడ మహతీవాచకము లేర్పడును.

(*మగ) - మగు (వ); గొల్ల (S. I. I. V. 63) - గొల్లి (S. I. I. V. 66).

(4) (అ) 'పెణ్డు' శబ్దముపై ఇవర్ణమును చేర్చుటవలన 'పెణ్టి' అను రూపమేర్పడినది. (ఆది. V. 57; ఆది. VIII. 299); ఇది జంతువులకును పక్షులకును మాత్రము సంబంధించినది.

(ఆ) వెనిమిటి (S. I. I. V. 1117); వెన్డెము (S. I. I. IV. 1011); వెణ్డెము (S. I. I. V. 1125); వెండ్లము (S. I. I. IV. 1077, 1096; S. I. I. V. 1022, 1044, 1070, 1091); వెండ్లాము (S. I. I. IV. 1006); వెణ్డ్లెము (S. I. I. V. 1014, 1074, 1102, 1281); వెణ్డ్లాము (S. I. I. IV. 1224; S. I. I. V. 72); వెణ్డ్లెము (S. I. I. V. 77).

(5) అతివ, చెలువ - అను వానిలోని తుది 'వ' కారము 'వాయి' శబ్దమునకు సంక్షేపరూపము లగునేమో.

(6) (అ) ఇంతి, నాతి (నగ్నస్త్రీ), పొలతి, పొల్తి, వెలఁది - అను వానిలోని తుది 'తి, ది' వర్ణములు 'స్త్రీ' శబ్దమునుండి ప్రకృతముద్వారా తెనుఁగున చేరినవి.

(ఆ) ఉవిద, మెలుఁత - అను వానిలో తుది 'త, ద' వర్ణము లెట్లు కలిగినవో తెలియదు. అవికూడ స్త్రీ శబ్దభవము లగునేమో.

(ఇ) 'సవతి' అనునది 'సపత్నీ' శబ్దభవము, ప్రకృతముద్వారా తెనుఁగులోనికి వచ్చినది.

(7) 'దాఁపికాఁడు, నేర్పుకాఁడు, సంగడికాఁడు - వీనికి 11-వ శతాబ్దమున మహతీరూపము లేమయియుండునో తెలియదు. 'కత్తె' అనునది మహతీప్రత్యయముగా ఆ కాలమున కాన్పింపదు.

(8) క్రియలమీఁదను, విశేషణములమీఁదను, 'వాఁడు' అని చేర్చుట వలన మహద్వాచకములును, 'అది' అనిచేర్చుటవలన మహతీవాచకములును ఏర్పడును.

వంటలవాఁడు (ఆర. II. 194); కొండొకవాఁడు (ఆది. VII. 210); కొండొకయది (ఆది. III. 147).

(9) 'కమలనేత్రి' అని S. I. I. IV. 107 లో ఉన్నది. ఈ రూపము పాణినీయవ్యాకరణము ప్రకారము సరియైనది కాకున్నను, తెనుఁగువాడుకలో ఇటువంటి రూపములు కుదురుకొనియున్నవి. ఇట్టి రూపములకు అనుభూతస్వామి వ్యాకరణము, ముగ్ధబోధ మొదలగులక్షణగ్రంథములందు గతికల్పింపఁబడినది. ఈ రూపము లొక్క తెనుఁగుననే కాక భారతీయార్యభాషలయందన్నిటను గానవచ్చుచున్నవి.

తద్ధితప్రకరణము.

(I) సాధారణముగా ధాతువులే విశేష్యములుగాకూడ వాడఁబడును:

అచ్చు, అడలు, ఎదురు, కట్టు, కుంటు, కొల్చు(ధాన్యము), చదువు, చినుకు, చుట్టు, తప్పు, నుడువు, నుఱుము, నోము, పట్టు, పన్ను, పలుకు, పొత్తు, పోరు, బడలు, బొంకు, వదరు, వేఱు.

(2) ధాతువుపై 'అ' వర్ణమును చేర్చుట వలనను తద్ధితము లేర్పడును:

(పుట్టు) పుట్ట; (*కొఱు) కొఱ; (*పగు) పగ; (*వగు) వగ; (నడు) నడ; (జంటు) జంట; (చూఱు) చూఱ; (*కవు) కవ; (ఎండు) ఎండ; (వాను) వాన; (ప్రయ్యు) ప్రయ్య; (ఈ)ఈయ, ఇయ్య; (వ్రయ్యు) వ్రయ్య.

(3) కొన్ని ధాతువులపై 'అవర్ణము' చేరునప్పుడు దాని పూర్వహల్లు నకు ద్విత్వము కలుగును: (కన్) కన్న; (తెల్) తెల్ల.

(4) (అ) సరళాక్షరములు అంతమందుగల ధాతువులపై అవర్ణము చేరునప్పుడు ఆ సరళములు పరుషములగును.

(వీంగు) వీఁక; (అలుగు) అలుక; (ఎఱుఁగు) ఎఱుక; (తూంగు) తోఁక; (కడ) (ఁగు) కడఁక, (వండు) నంట; (విందు) వింత; (వందు) వంత; (వేండు) వేంట; (ఓడు) ఓడ.

(ఆ) ఓడు, నీఁగు అను ధాతువులనుండి ఓటు, వీఁకు అను తద్ధితరూపములును పుట్టినవి.

(5) ధాతువు లోని మొదటి అచ్చు 'ఇ' గాని 'ఉ' గాని అయిన యెడల అవి ఎ, ఒ లుగా మాఱును:

(విల్) వెల; (ముఱ్) మొన.

(6) కొన్ని ధాతువులలో మొదటిస్వరము హ్రస్వమయినయెడల అ వర్ణముగాని ఉ వర్ణముగాని చేరునప్పుడు ఆ హ్రస్వస్వరమునకు దీర్ఘము కలుగును:

(కొల్) కోల; (కొల్) కోలు; చూ. ప్రచ్చికోలు, పొగడికోలు, విల్చికోలు, వేడికోలు; (కుడు) కూడు; (*కఱు) కాఱు; (ఉటు) ఊడు, ఊరు, (విను) వీను; (వెల్, బెల్) బేల; (*వగు, *బగు) బాగు; (*చల్)చాలు; (*చింకు) చీఁకు; (మఱ్) మాను;(మిఱ్)మీను; (పడు)పాడు; (వల్)వాలు; (ఓడు)ఓడు.

(7) ఈ క్రిందివి తద్ధిత ప్రత్యయములు. అవి యేధాతువులపై చేరి యెట్టి రూపములను పొందినదియు ఈ క్రింద తెలుపఁబడినది:

అ —— (అడపు) అడప.

అట—(అలమరు) అలనుట, (ఇచట రేఫము టకారముగ మాఱినది.)

అడ —— (ఇల్లు) ఇల్లడ.

అడము—— (తలు, తల్లు) తల్లడము.

అడు —— (*వెగు) వెగడు.

అదము —— (*ప్రల్లు) ప్రల్లదము.

అన-(వెల్) వెల్లన; (విన్) విన్నన; (ఎఱ్) ఎఱ్ఱన; (ఒయ్) ఒయ్యన; (చులుకు) చులుకన.

అము-(కడు) కడము; (పుట్టు) పుట్టము; (నేరు) నేరను; (చెలు) చెలువము (దీనికి 'చెలువు' అనికూడ రూపాంతరము;) (చుట్టు) చుట్టము; (కప్పు) కప్పము; (తెల్) తెల్లము; (ఉక్కు—) ఉక్కిబము (ఉక్కిబు); (ఓడు) ఓటము (ఓటు, ఓటమి). ఇచట డకారము పరుషమయినది; (నిక్కు—) నిక్కము (నిక్కువము).

అమి-ఇది వ్యతిరేకార్థబోధకము. (ఇల్) (ఇలమి) లేమి; (విను) వినమి; (వెలువడు) వెలువడమి; (ఎఱుంగు) ఎఱుంగమి; (ఉండు) ఉండమి; (ఒల్లు) ఒల్లమి; (ఒప్పు) ఒప్పమి; (ఓపు) ఓపమి; (కడచను) కడచనమి; (కాను) కానమి; (చేయు) చేయమి; తలఁచు (తలఁపమి) (చుకారాంతధాతువులపై 'అ' కారము చేరునప్పుడు కొన్నియెడల చకారమునకు పకారము నచ్చును.) (తేజరిల్లు) తేజరిల్లమి; (నేరు) నేరమి; పోలు (పోలమి); (రక్షించు) రక్షింపమి; (లంఘించు) లంఘింపమి.

అమి-ఇది భావార్థమునందును వచ్చును:— (వేఱు) వేఱమి.

అరము-(దెప్పు) దెప్పరము.

అరి-సూనరి, ఆలరి; ఆసారి; కన్సరి, జాలరి, పూజారి,(ఇది 'కార' అను సంస్కృతశబ్దమునుండి ప్రాకృతముద్వారా తెనుఁగులోనికి వచ్చినది.)

అఱ-(వ్రందు) వందఱ; (అమ్మ) అంపర, చూపఱ.

అల్-(విర్) (విరల్) వ్రేలు; (పగు) పగలు; ఊఁచు, *ఉయ్ (ఉయ్యెల).

అలు-ఇది 'ఆలు' శబ్దమునకు పర్యాయపదము- మఱఁదలు, కోడలు, చెలియలు.

అవి-(అల్) అలవి, (*కొఱ్) కొఱవి.

అవు-(గరు) గరవు; (తగు) తగవు.

ఇ-(అ) (ఈగు) ఈగి; (పను) పని, (నెఱు) నెఱి, (మంచు) మంచి, (పాడు) పాడి=ధర్మము; (వడు) వడి; (మూ(యు)వు) మూవి; మొదలి=Headman; (కుఱు) (కుఱి) గుఱి; (చెవు) చెవి, (పేడు) పేడి; (డప్పు)డప్పి; (ముదు) ముది; నో (నొప్పు) నొప్పి.

(ఆ) ఇవర్ణము చేరునప్పుడు పదముల తుది సరళాక్షరము పరుషమగును. కఱడు, కఱటి; చెవుడు, చెవిటి, పెండు, పెంటి,

(ఇ) ళ్, ల్, న్, ణ్, మ్ అను నక్షరము లంతమందుగల శబ్దములపై ఇవర్ణముచేరునప్పు డవి డవర్ణకముగా మాఱును.

(వెళ్) వెండి, (వాల్) వాండి, (మొసల్) మొసఁడి, (పశుమ్) పసిండి, (పోల్) పోండి.

ఇక—(స్వార్థమందు) మానిక; (కడు) కటిక; (కాను) కానిక.

ఇదము—(ఎల్) ఎల్లిదము, ఏలిదము; (ఒప్పు) ఒప్పిదము.

ఇమి—మగంటిమి; వేఁడిమి; బలిమి; కడిమి; కలిమి; చెలిమి.

ఇలి—(పెణ్) పెండిలి; వాకిలి.

ఇస.—ఉక్కిస.

ఉక—స్వార్థమునందు: పొలఁతుక.

ఉక—నాలుక.

ఉవ—ఉంకువ.

ఉవము—(నిక్క్) నిక్కువము.

క—(పో) పోక; (మూయ్) మూఁక; (వర్) రాక; (వేఱ్, వేడ్) వేడ్క, విశ్లేషమువలన వేఱుక.

కడ—(ఏఱ్) (ఏఱ్పడ) ఏఱుగడ, ఏడుగడ; (అఱు) అఱికడ.

కల్—(కలి) (తెక్కు) తెక్కలి; (తక్కు) తక్కలి; (* చింకు) చీఁకలి (టి); (కుఱు) కుఱంగలి; (ఆమ్) ఆఁకలి; (అఱు) (అఱికల్) అఱికడ.

కాఁడు—సంగడికాఁడు, దాపికాఁడు, నేర్పుకాఁడు, పరికాడు.

కి—(మూఱ్) మూడ్కి, (ఉన్) ఉన్కి, ఉనికి; (కల్) కల్కి, కలికి; (కోఱ్) కోర్కి, కోరికి, (చూఱ్) చూడ్కి, (పూన్) పూన్కి.

కిలి—(పిడి) పిడికిలి.

కు—(ఉగ్) ఉక్కు; (కఱ్) కఱుకు; ఇక్లి, నెఱుకు, వెలుకు-మొదలయినవి. ఇవి 'కళ్' 'కుళ్' అను బహువచన ప్రత్యయములనుండి తప్పు కత్తిరింపువలన ఏర్పడిన క్రొత్త ఏకవచన రూపములయి యుండును.

కుఱు—(మిక్) మిణుంగురు, మిడుంగుఱు.

గు—(* వెడు) వెడంగు; (* మెఱు) (మెఱుంగు); (మఱు) మఱుంగు; (* వెలు, బెలు, బెడు) బెడంగు; (* ఎలు, వేలు, వేళు, హేళు) ఎలుంగు; (*తెఱు) తెఱుంగు; (*చెఱు) చెఱుంగు; (*పిడు) పిడుంగు; (*పుదు) పొదుఁగు.

గ్గు—ఎగ్గు, నుగ్గు. సిగ్గు, ఇవి 'ఎగులు, నుగులు, చిడుగు' అనువానినుండి అక్షరసంయోజనము (assimilation) వలన నేర్పడిన రూపములు. * 'లగ్గు' అనుపదము 'లఘు' శబ్దభవము.

చ—(కుఱు) కుఱుచ-ఇచట 'చ' అనునది చల్, సల్, లోని తుది లకారము లోపించి ఏర్పడిన రూపము.

ట (భావార్థకము)—(అగు) కావుట మొద. (ఈ టకారమునకు 'డు' అనునది పూర్వరూపము. నన్నయ భారతములో 'ట' వర్ణకమును 'డు' వర్ణకమునుగూడ భావార్థమున వచ్చునట్లు తోఁచుచున్నది. 'ట' వర్ణమునకు 'అటము'ను, 'డు' వర్ణమునకు 'అడము'ను కూడవచ్చును.

ఓటము, ఇల్లడము, తల్లడము.

డు—కావు డొఱుంగి (ఆది. I. 138); జలమువేఁకింపుడు—సంభవిల్లి (ఆర. II. 197); వానిహీనుంగాఁ జేయుడు నాకుఁ జతుర్వర్గము వడయుడు (ఆది. VII. 15 ప్రాసము).

డు—(* చెవు) చెవుడు; (* పురు) పురుడు.

త—(చిఱు) చిఱుత; (కొఱ) కొఱఁత; (ఊఱ్) ఊఁత; (ఊఁదు, ఊఁత); (చే) చేఁత.

తనము—భావార్థము: పలుగుందనంబు.

తల్—(మక్) మందల; (ము) (ముదల్), మొదలు.

తఱ్—(ముక్) ముందఱి.

తి—(సం; స్త్రీ; ప్రాకృ, ఇత్థి) నాతి, పొలఁతి.

తు—(లోయ్) లోఁతు, (పాయ్) పాఁతు.

ంద—వలుంద, నిడుంద, వెడంద.

ద—ఉవిద, వేద, (పెర్) (పెర్ద) పెద్ద.

ద—ఇది 'దర్' అంతమందుగల శబ్దముల తుదిశేషము లోపింపఁగా కలిగిన రూపము—పొద.

-ఁది—కడిఁది, కొలఁది.

-ంది—ఇది సంస్కృత స్త్రీ శబ్దభవము:—వెలంది.

-ంది—మఱంది.

ది—చెద్ది (చెయిది).

దు—అరుదు, పిఱుఁదు; (పొటు) (పొటుదు) పొద్దు.

ను—(వల్) వలను.

ప—చెట్టుప (ఇది 'చెట్టుపలు' అనురూపమునుండి 'లు' వర్ణము బహువచన మను భ్రమచే లోపింపఁగా నేర్పడిన కొత్త యేకవచనరూపము), (చను) చనుప.

పడి—పరువడి.

పల—లోపల, నెలుపల, డాపల.

పు—(*అడ) అడపు, (మూయ్) మూఁ (పు), (మెఱ) మెఱపు, (మెల) మెలపు, (వఱ) వఱపు, (ఱుల్) ఱోపు, (నెడల్) వెడల్పు, (వేల్చు) వేల్పు, విఱు, (విఱువు) పు, (పిక్) వీఁపు, (మోయ్) మోఁపు, (ఇక్) ఇంపు, (ఉటు), ఉడుపు, (ఊర్) ఊర్పు, (ఏఱ్) ఏఱ్పు, (ఏఱు) ఏఱు, (ఓర్) ఓర్పు, కడుపు, కంపు, (కఱ) కఱపు, (కన్, కాన్) కాన్పు, (కాంచు) కాంపు, గాడ్పు, చాడ్పు, (చూ) చూపు, (తనర్) తనర్పు, (తూర్) తూర్పు, (తెల్) తెలుపు, (తోయ్) తోఁపు, (నడ) నడపు, (నిడు) నిడుపు, (నెర్) నేర్పు, (పను) పనుపు, (పెను) పెనుపు, (పొలు) పొలుపు, (అడ్, అద్) అదపు, (పెట్టించు) పెట్టింపు (S. I. I. IV. 1098).

బ—(బొగుళ్, బోళ్) బొబ్బ.

బు—(ఉఱు) ఉఱుబు, (ఇక్) ఇంబు.

మి—(నెర్) నెమ్మి, (ముది) ముదిమి, (ఎల) ఎలమి, (కూర్) కూర్మి, (తాల్, తాళ్) తాల్మి, (పేర్) పేర్మి.

ము—మొల్లము, అడ్డము, అద్దము, కుడుము, నడుము, ఇడుము.

ఱు—వగఱు, కొమఱు (వీనిలోని 'ఱు' వర్ణము అసలు శబ్దములోనిదై యుండును).

ఆకము—పేదఆకము.

లు—(తెగు, తెవు) తెవులు, (మిగు) మిగులు.

వ—తోవ, పెక్కువ, ఉంకువ, ఒజివ, అన్నువ, తక్కువ.

వ (వాయ్)—పలువ, మగువ, కడువ, చెలువ.

వు—మడువు, వడువు, వలువు, మఱువు, కుఱువు, కొలువు, గరువు, చెలువు, తెరువు [నురు(ఱు)], నురువు, పుట్టువు, పువ్వు.

పై వానిలో ధాతువులోని తుది ఉకారమును 'ఉవ్' గా ఉచ్చరించుట చేత 'వు' అను నుచ్చారణము కలిగినది కాని అది ప్రత్యేక ప్రత్యయము కాదు.

వు—నవ్వు, పోవు, పొడవు, మొదవు, నగవు, చెలువు, చెయ్వు, చావు, కఱవు (ఇర్, రే), ఇరవు, జేవు, ఉలివు, (అల్) లావు.

సల్—ముదుసల్ (లి).

XI. క్రియా ప్రకరణము.

మొదటి భాగము

తత్సమ క్రియలు.

(1) నన్నయ భారతములోని తత్సమక్రియలను ఆంధ్రశబ్దచింతామణి ననుసరించి ఉపకృతి, పరిణతి, సంవృతి, భేదములుగ మూఁడు తరగతుల క్రింద నిచట నేర్పఱుచుచున్నాను. వీనిలో * అను గుఱుతుగలవి నన్నయ భారత మందును శాసనములందును కూడ కనఁబడుచున్నవి. ధాతువు తరువాత 'S. I. I.' అను గుఱుతుగలవి శాసనము లందు మాత్రము కనఁబడునవి.

(2) సంస్కృత కృదంత రూపములపై తెనుఁగు క్రియాప్రత్యయ ములు చేరిన క్రియలు ఉపకృతిక్రియలు.

అధిక్షేపించు, అనురాగిల్లు, అన్వేషించు, అవరోధించు, అభిషేకించు, అవమానించు, అవకర్ణించు, ఆపాదించు, ఆశ్వాసించు, ఆదేశించు, ఆస్వాదించు, ఆవేదించు, ఉపదేశించు, ఉపార్జించు, ఉద్యోగించు, ఉపయోగించు, ఉద్దేశించు, ఉపభోగించు, ఉపాలంభించు, కటాక్షించు, కరుణించు, కోపించు, గర్వించు, *జన్మించు (S. I. I. IV. 806, 943, 103), దుఃఖించు, నియోగించు, నివేదించు, నిపాతించు, నిర్దేశించు, నిర్వేదించు, నిషేధించు, నిర్ణించు, నిక్షేపించు, ప్రసాదించు, ప్రస్తుతించు, ప్రవేశించు, ప్రకటించు, ప్రాప్తించు, ప్రచ్ఛాదించు, ప్రతిష్ఠించు, ప్రయోగించు, ప్రలాపించు, పరివేష్టించు, ప్రతిష్ఠాపించు, ప్రతిపాదించు, భీతిల్లు, భేదించు, భేదిల్లు, భావించు, బంధించు, భఁగించు, భోగించు, యోజించు, వేష్టించు, వినుతించు, విచారించు, విమోహించు, శయనించు, శోకించు, శోధించు, శోషించు.

(3) సంస్కృత ధాతువుల ఇ, ఉ, ఋ లపై అయ్, అవ్, అర్, అల్, అనునవి కలుగఁగా వానిమీఁద క్రియాప్రత్యయములు చేరు క్రియలు పరిణత క్రియలు.

అతిశయిల్లు, అనుకరించు, అధికరించు. అనుచరించు, * అనునయించు, అనూనయించు; అనువయించు, *అనుభవించు, (S. I. I. IV, 1186; S. I. I. V. 1014), అన్యథాకరించు, అపహరించు, అర్చించు, అర్థించు, అలంకరించు,

అవకరించు, ఆచరించు, ఆదరించు, ఆవిర్భవించు, ఉదయించు, ఉద్భవించు, ఉద్భవిల్లు, * ఉద్ధరించు (S. I. I. IV. 945), ఉపార్జించు, ఉపసంహరించు, కల్పించు, జయించు, దర్పించు, నమస్కరించు, నయించు, నిస్తరించు, ధిక్కరించు, నిర్వర్తించు, నిర్ణయించు, నివర్తించు, నిశ్చయించు, ప్రభవించు, ప్రవర్తిల్లు, ప్రవర్తించు, పరిహరించు, పరివర్తించు, ప్రసవించు, పరిచరించు, పరిభవించు, పురస్కరించుకొను, ప్రహరించు, వర్తిల్లు, వర్ధిల్లు, వర్ధించు, విస్తరించు, విహరించు, వివరించు, వివర్ధించు, విస్తరిల్లు (S. I. I. IV. 672) వ్యభిచరించు, వర్జించు, సంస్కరించు.

(4) సంస్కృత ధాతువుల కెట్టి వికారములును కలుగక తెనుఁగు క్రియా ప్రత్యయములు చేరుటవలనఁ గలిగినవి సంవృతి క్రియలు.

అతిక్రమిల్లు, అతిక్రమించు, అధిగమించు, అనుగమించు, అపేక్షించు, అభినందించు, అర్చించు, అనుగ్రహించు, అభివ్యాపించు, అభిమంత్రించు, అభ్యసించు, అవలంబించు, అవలుంచించి, ఆపాదించు, ఆరాధించు, ఆక్రమించు, ఆక్రోశించు, ఆనందించు, ఆగ్రహించు, ఆచమించు, ఆమంత్రించు, ఉపజీవించు, ఉత్సహించు, ఉపక్రమించు, ఉపశమిల్లు, ఉపలక్షించు, ఉపశమించు, ఉపాలంభించు, ఉపవసించు, ఉపేక్షించు, ఉపార్జించు, ఉన్మూలించు, ఉపాసించు, కీర్తించు, క్రీడించు, కామించు, గర్జిల్లు, గ్రహించు, ఘూర్ణిల్లు, ఘోషించు, చింతించు, చలించు, జనిచ్చు (S. I. I. IV. 1039), జనించ్చు (S. I. I. IV. 866), జీవించు, జృంభించు, దహించు, దండించు, దూషించు, నిర్గమించు, నిర్మించు, నిర్వహించు, నిర్జించు, నిందించు, నిగ్రహించు, నియమించు, నిరీక్షించు, నిరూపించు, పరిగ్రహించు, పశువధించు, పశువఱుచు, ప్రకాశించు, పూజించు, ప్రార్థించు, ప్రణమిల్లు, ప్రతిగ్రహించు (S. I. I. IV. 1186), ప్రతిపాలించు (S. I. I. IV. 1133), ప్రతిష్ఠాపించు, ప్రబోధించు, ప్రస్తుతించు, (S. I. I. IV. 672), ప్రశంసించు, ప్రతీక్షించు, ప్రాపించు, పాలించు, పరిభ్రమించు, ప్రతిపాలించు, పరిచరించు, ప్రచ్ఛాదించు, ప్రతిష్ఠించు, (S. I. I. IV. 927), పరీక్షించు, పీడించు, ప్రతిఘటించు, బోధించు, భంజించు, భక్షించు, బంధించు, బాధించు, మథించు, మన్నించు (S. I. I. V. 1316), మర్దించు, రక్షించు (S. I. I. V. 50), లంఘించు, లజ్జించు, లక్షించు, వర్ణించు, వారించు, విలసిల్లు, వితర్కించు, విశ్రమించు, విశ్వసించు, విడంబించు, విక్రమించు, విగ్రహించు, విజృంభించు, వీక్షించు, సంస్తుతించు (S. I. I. IV. 1039), సాధించు (S. I. I. IV. 1083).

(5) కొన్ని సంస్కృతధాతువులవై ఇత్వముచేరి దానివై 'ఇంచు' మొదలగు ప్రత్యయములు చేరును.

ధరియించు, యజియించు, రచియించు (S. I. I. IV. 672), రుచియించు, వధియించు (S. I. I. IV. 1133), వరియించు (S. I. I. V. 945), వసియించు, గుణియించు, భరియించు, భజియించు, జనియించు, విధియించు, శపియించు.

* వైదానిలో ధాతువువై కేవలము 'ఇంచు' మాత్రముచేరియు తన్మక్రియ లేర్పడియుండుటయు భారత ముద్రితప్రతులయందు క్వాచిత్కముగ కాన్పించుచున్నది. అట్టి యెడల కొన్నిటికి 'ఇయ్' అను ఆగమము వచ్చుట వ్రాతప్రతులయందు కనఁబడుచుండుట చేతను, 'ఇయ్' ఆగమముతో ఆయా స్థలములం దాక్రియలను చదువుకొన్నను బాధలేకుండుటచేతను, నన్నయ కాలమున వై క్రియలు 'ఇయ్' ఆగమముతో మాత్రమే యుండెనివేమో యని సందేహము కలుగుచున్నది.

(ii) ఆచ్చికక్రియలు.

---

1. ఆచ్చికక్రియలను వాని యంతమందువచ్చు వర్ణములనుబట్టి వర్గములుగా ఏర్పాటు చేయవచ్చును. ఈ అంత్యవర్ణములు సాధారణముగా కు, క్కు, ంకు; గు, గ్గు, ంగు; చు, చ్చు, ంచు; జు, జ్జు, ంజు; టు, ట్టు, ంటు; డు, డ్డు, ండు; తు, త్తు, ంతు; దు, ద్దు, ందు; ను, న్ను; పు, ప్పు, ంపు; బు, బ్బు, ంబు; ము, మ్ము; యు, రు, ఱు, లు, వు; అనువర్గములుగా ఏర్పాటు చేయవచ్చును. నన్నయ భారతములో స్వార్థమందువచ్చు ధాతువులను, ప్రేరణమును దెలుపు ధాతువులను ఆయాఅంత్యవర్ణముల ననుసరించి యీ క్రింద చూపుచున్నాను:—

స్వార్థరూపము.	ప్రేరణరూపము.
	-కు.
అలుకు	
ఇఱుకు (ఇఱికికొను)	
ఉలుకు (ఉలికిపడు)	
ఒల్కు-	
కులుకు	
కొఱుకు	
చిలుకు	
చెనకు	
తనుకు	
నాకు	
పలుకు (S. I. I. V. 50.)	
పల్కు-	
పెఱుకు	పెఱికించు
బ్రతుకు	
బ్రదుకు	
తలఁకు	
తాఁకు	తాఁచు
వెదకు	
వడఁకు	

స్వార్థ.	ప్రేర.
	-క్కు-.
ఎక్కు-	ఎక్కించు
క్రక్కు-	క్రక్కించు
తక్కు-	
త్రొక్కు-	
దక్కు-	
	-ంకు.
నడుంకు	
	-గు.
అడుగు	అడుచు
అరుగు	
అలుగు	అలిగించు
అల్గు	
ఆగు	
ఈగు	
ఉడుగు	ఉడిగించు
	ఊడివించు
	ఉడుచు
ఊఁగు	ఊఁచు

స్వార్థరూపము.	ప్రేరణరూపము.
*మ్రొక్కు	మ్రొక్కించు (S. I. I. V. 1302)
వెక్కు	
ంకు.	
ంకు	
క్రుంకు	
బొంకు	
గు.	
*అగు (S. I. I. V. 50; S. I. I. IV. 990, 1052, 1108, 1169).	కావించు
అడఁగు, అడుఁగు	అడఁచు, అడఁగించు
ఎఱఁగు	
ఎఱుఁగు	ఎఱిఁగించు
*ఎసగు (S. I. I. IV. 1061)	
ఏఁగు	ఏఁగించు
ఒదగు	
ఒదుగు	
ఒసగు	
కడఁగు	
కడుఁగు	
కలఁగు	కలఁచు
కలుగు	కలిగించు
కల్గు* (S. I. I. IV. 737)	
క్రాఁగు	క్రాఁచు, చించు
చెలఁగు	
జరుగు	జరుపు

స్వార్థ.	ప్రేర.
డాఁగు	డాఁచు
డిగు	డించు
*తగు (S. I. I. IV. 1114; 1186)	
తఱుగు	
తలుగు	
తిరుగు	
	తూఁచు
తెగు	తెంచు
తొడఁగు	
తొడుగు	
తొరఁగు	
తొలఁగు	
	త్రావించు
	దాచు
	దిగుచు
నగు	
నీల్గు	
	*పంచు (S. I. I. IV. 974)
*పరగు (S. I. I. IV. 675, 945, 1108)	
పఱగు (S. I. I. IV. 915)	
పెనఁగు	
పెరగు	
పెరుగు	
పెఱుగు	
	ప్రేరేచు
	మడచు
మఱగు	
మసఁగు	
	మించు

స్వార్థ.	ప్రేర.
ముడుఁగు	ముడుచు
	ముంచు
మూఁగు	
మెలఁగు	
మొఱుఁగు	
రేఁగు	రేఁచు
లోఁగు	
విఱుగు	విఱుచు
వీఁగు	
* వెలుఁగు (S. I. I. IV. 666, 672, 737, 943)	వెలుంగించు
గ్గు.	
డిగ్గు	డించు
మ్రొగ్గు	
ంగు.	
క్రుంగు	
త్రొంగు	త్రుంచు
మ్రుంగు	
చు	
అద్రుచు	
	అనుచు
అఱచు	
ఈడ్చు	
ఉడుచు	ఉడుపు
ఉనుచు	
ఊర్చు	
ఏడ్చు	
ఏర్చు	
ఒలుచు	
ఓర్చు	
కడచు	కడపు
కఱచు	కఱపు, కఱపించు

స్వార్థ.	ప్రేర.
* కుడుచు (S. I. I. IV. 662, S. I. I. V. 78, 1316)	
కొలుచు	
కొలచు (S. I. I. IV. 1067, 1244, 1339 B. C.)	
గెలుచు	
చఱచు	
చూచు, చూపు	
తనర్చు	
తలఁచు	తలపించు
తఱచు	
తాల్చు	
తుడుచు	
తెర్చు	
తెఱచు	
తోఁచు	
	తాపించు (S. I. I. V. 1114)
తోర్చు	తోర్పించు
దొలుచు	
దొల్చు	
*నడచు (S. I. I. IV. 1114; S. I. I. V. 1055)	నడపు (S. I. I. IV. 754, 945, 1104, 1114, S. I. I. V. 82, 1014, 1032, 1034, 1247).
నిలుచు	* నిలుపు (S. I. .I IV. 906, 1039)
నిల్చు	* నిల్పు (S. I. I. IV. 672, 675, 945, 1061, 1073)

స్వార్థ.	ప్రేర.
కొల్చు (S. I. I. V. 1084)	
నేర్చు	నేర్పు
నోచు	
పనుచు	
	పరిమార్చు
పఱచు	పఱపు
పిలుచు	పిలిపించు
పూచు	
పెనుచు	
పేర్చు	
పొడచు	
* పొడుచు (S. I. I. IV. 989. S. I. I. V. 1316)	
* పొలుచు (S. I. I. IV. 1073)	
* ప్రోచు (S. I. I. IV. 1108)	
పోరచు	
(పోరచి)	
మఱచు	
మోచు	మోపించు
లేచు	
వగచు	
వల్చు	
వలచు	
వాఁచు	
విడ్చు	
* విడుచు (S. I. I. IV. 672, 1098; S. I. I. V. 63, 74)	విడిపించు
విదుర్చు	

స్వార్థ.	ప్రేర.
విలుచు (S. I. I. IV. 939; S. I. I. V. 13, 1114)	
వీఁచు	
వెఱచు	
వేల్చు	
వేచు	
వైచు	
సైఁచు	
చ్చు.	
* అచ్చు = ఇచ్చు (S. I. I. IV. 1052, 1063)	
* ఇచ్చు (S. I. I. IV. 672, 675, 685, 687, 731, 762, 939, 989, 1061, 1098, 1102, 1104, 1108, 1114, 1115, 1133, 1186, 1253, S. I. I. V. 50, 62, 1016, 1123, 1347, 1348)	ఇప్పించు
క్రొచ్చు	* క్రొప్పించు (S. I. I. V. 1342)
చొచ్చు (S. I. I. IV. 737, 1114)	చొనుపు
చొచ్చఁ (S. I. I. IV. 737)	
తెచ్చు	తెప్పించు
త్రచ్చు	
పుచ్చు	

స్వార్థ.	ప్రేర.
ప్రచ్చు	
మెచ్చు (S. I. I. IV. 675)	
వచ్చు (S. I. I. IV. 1083; S. I. I. V. 66)	రావించు
వ్రచ్చు (S. I. I. IV. 662, 989)	
సరియించు (S. I. I. IV)	
ంచు	
ఆరగించ్చు (S. I. I. IV. 1099)	
ఆలించు	
కాంచు = రక్షించు (S. I. I. V. 1137)	
కారించు	
పరికించు	
పుక్కిలించు	
వంచు	
వడ్డించు (S. I. I. IV. 1248)	
విన్నవించు	
సరించు (S. I. I. V. 1012)	
సరియించు (S. I. I. IV. 1220)	
టు.	
చాటు	
దాటు	
నాటు	
ట్టు	
*కట్టు (S. I. I. IV. 1323; S. I. I. V. 1081, 1248)	* కట్టించు (S. I. I. IV. 687, 927)
కిట్టు	
కుట్టు	
చుట్టు	
తిట్టు	
తొట్టు	
పట్టు	
* పుట్టు (S. I. I. IV. 672, 943; 945, 1072).	* పుట్టించు (S. I. I. IV. 989)
* పెట్టు (S. I. I. IV. 749, 992, 1050, 1114, 1190, 1248, 1316; S. I. I. V. 63, 1014, 1044, 1125).	* పెట్టించు (S. I. I. IV. 1102, 1114, 1050, 1120, 1295, 1323).
ముట్టు	
మెట్టు	
పట్టు	
ంటు.	
అంటు	
డు.	
ఆడు	ఆర్చు
ఇడు	
ఈడు (ఈడంబోవక)	
ఊరడు	ఊఱార్చు, ఊఱడించు.
ఓడు	ఒడుచు, ఓడించు
* కూడు (S. I. I. IV. 1323; S. I. I. V. 1081, 1248)	కూర్చు

స్వార్థ.	ప్రేర.
* చెడు (S. I. I. V. 134)	చెఱుచు
తెగడు	
తొడు	
తోడు (తోడితెచ్చు)	
* నెగడు (S. I. I. IV. 1169).	
పడు	పఱుచు
* పాడు (S. I. I. V. 82.)	
పొగడు	
పొఱడు	
బెగడు	
మగుడు	
మొగుడు	మొగుచు
వఱడు (S. I. I. IV. 1190.)	
వాడు	విడుచు
వేఁడు	
డ్డు	
ఒడ్డు	
-ండు	
* ఉండు (S. I. I. IV. 675, 1102, 1104, 1295; S. I. I. V. 50, 1348)	ఉంచు
ఒండు = ఒందు (S. I. I. IV. 1169)	
* నిండు (S. I. I. V. 66.)	నించు
మండు	
* వండు (S. I. I. V. 66, 82)	

స్వార్థ.	ప్రేర.
తు	
పాతు	
త్తు	
*ఎత్తు (S. I. I. IV. 927)	ఎత్తించు (S. I. I. V. 66, 1141.)
ఒత్తు	
దు	
ఊఁదు	
ఏదు	
ందు	
అందు	
ఒందు	ఒందించు
కందు	
కుందు	
చెందు	
పొందు	
మ్రందు	
వందు	
ను	
* అను (S. I. I. IV. 672, 945, 1108.)	
కను	
కానుఁ	కాంచు
* కొను (S. I. I. IV. 992, S. I. I. V. 78)	కొలుపు
చను	
తక్కొను	
తిను	
పూను	పూన్చు
	పెంచు, పెన్చు
మను	మంచు, మనుచు.
మూను	మూన్చు

ప్రా. స్వార్థ. ప్రక్రియ	ప్రేర.
వినుము	వినుచు, వినిపించు.
న్ను	
ఎన్ను	
పన్ను	* పంచు (S. I. I. IV. 737)
పు	
ఓపు	
చలుపు	
చేపు	
ప్ప	
* ఒప్ప (S. I. I. IV. 672, 943, 945, 1061)	ఒప్పించు
కప్ప	
చెప్ప	
తప్ప	
ంపు	
అంపు	
చంపు	
ంబు	
పంబు	
ము	
అదుము	
ఉఱుము	
తునుము	తునిమించు
పొడము	
మెఱుము	
మ్ము	
అమ్ము (S. I. I. IV. 1186)	
క మ్ము	

ప్రా. స్వార్థ. ప్రక్రియ	ప్రేర.
నమ్ము	నమ్మించు
పమ్ము	
యు	
అమయు	
అరయు	
అలయు	
అవియు	అవియించు
* ఆరయు (S. I. I. V. 945)	
ఉలియు	
ఎగయు	ఎగచు, ఏచు
ఎడచు	
ఏయు	
ఒలయు	
ఒలియు	
కడచు	
కదియు	
కలయు	
కలియు	
కవచు	
కదియు	
* పడయు (S. I. I. IV. 737, 943, 1169; S. I. I. V. 1014.)	
కాచు	
కురియు	కురియించు కుఱియించు
చదియు	
చెనయు	
* చేయు (S. I. I. IV. 662, 737, 1133; S. I. I. V. 50, 66, 1347, 1348)	* చేయించు (S. I. I. V. 65.)

స్వార్థ.	ప్రేర.
చొలయు	చొలచు
జడియు	
* డాయు (S. I. I. V. 1034)	
తడయు	
తడియు	తడుపు
తనియు	తనుపు, తన్పు
తఱియు	
	తిగుచు
తునియు	
తెలియు	తెలుపు, తెల్పు
నవయు	
నెగయు	
నెరయు	
నెలయు	
నెఱయు	
నెవయు	
పాయు	పాచు, పాపు
పూయు	
	పెనచు
పొరయు	
పొలియు	
*పోవయు (S. I. I. V. 12, 13, 15, 19, 73, 74, 77)	
బలయు	
* బెరయు (S. I. I. IV. 1098, 1302, 1363; S. I. I. V. 63)	
మాయు	మాయించు
ముదియు	
మురయు	
మూయు	

స్వార్థ.	ప్రేర.
మెఱయు	
మొనయు	
మ్రోయు	మ్రోయించు
రోయు	
వగయు (S. I. I. V. 50.)	
వలయు	
విడియు	విడియించు
విరియు	విరియించు
* విలియు (S. I. I. IV. 1114, 1113)	
వెలయు (S. I. I. IV. 806, 943)	వెలయించు
వ్రేయు	
సమయు	
సుడియు	
	య్యు
గొయ్యు	
డయ్యు	
తెయ్యు	
పొయ్యు (S. I. I. V. 71)	
ప్రయ్యు	
	రు
అడరు	
అమరు	అమర్చు
అలసు	
	ఆర్చు
ఆరు (ఏపారు)	
ఉదరు	
ఎడరు	
ఎదురు	ఎదుర్చు
	ఎలర్చు
ఒదరు	

స్వార్థ.	ప్రేర.
* ఒనరు (S. I. I. IV. 672)	ఒనరించు, (S. I. I. IV. 1108)
	ఒనర్చు
కమరు	
కూరు	
* కోరు (S. I. I. IV. 945)	
క్రిమ్మరు	
చెదరు	
చేరు	చేర్చు
చొరు	
జారు	
* తనరు (S. I. I. IV. 945)	
తలరు	
	తలిర్చు
తివురు	
	తీర్చు
తేరు	
తొడరు	
త్రిమ్మరు	
నేరు	
పదరు	
పోరు	
బెదరు	
వందురు	
వనరు	
	వార్చు
అు	
అఱు (ఊ. క్రి.)	
ఉఱు	
ఏమఱు	
క్రిచ్చఱు	

స్వార్థ.	ప్రేర.
క్రించఱు	
క్రిమ్మఱు	క్రిమ్మఱించు
చీఱు	
చేఱు (S. I. I. V. 66)	
డగ్గఱు	
తీఱు	
తేఱు	
దూఱు	
పాఱు	
లు	
	అగలించు
అదలు	అదల్చు
ఉరలు	
ఉరులు	
ఎడలు	
* ఏలు (S. I. I. IV. 787)	
కదలు	కదల్చు
కాలు	కాల్చు
కూలు	
క్రాలు	
* చాలు (S. I. I. IV. 672)	
తగులు	తగుల్చు
తూలు	
	తెమల్చు
తెరలు	
తేలు	
పెడిలు	
పోలు	పోల్చు
మఱిలు	
మసలు	

స్వార్థ.	ప్రేర.	స్వార్థ.	ప్రేర.
మిగులు		వు	
మెదలు		ఉరువు	
మ్రుచ్చిలు		చదువు	
వదలు		తడవు	
వఱలు		తొఱవు	
వాఱలు		నొడువు	
వ్రేలు		పనువు	
ల్లు		* పర్వు (S. I. I. IV. 1108)	
ఒల్లు		* పోవు (S. I. I. V. 1316)	
చల్లు		వ్వు	
చెల్లు (S. I. I. IV. 1156; S. I. I. V. 1316)		ఒవ్వు	
డొల్లు		కొఱవ్వు	
ళ్లు		నవ్వు	
తెళ్లు			

2. ఈ, కా, చా, చూ, నో-అనునవి ఏకాక్షర ధాతువులు. ఇచ్చు, చచ్చు, చూచు, అనునవి వీనినుండి పుట్టిన వేఱుధాతువులు.

3. (అ) ఉను, ఉఱు, ఇల్, కలు (S. I. I. IV. 672, 929, S. I. I. V. 71) కూఁకు, తడు, తొడు, తలు, తిరు, నోయు, మిన్ను, మఱు, వర్, వారు-అను ధాతువులు నన్నయకు పూర్వకాలమునం దుండియుండవలెను. ఆ ధాతువులు నన్నయకాలమునకు లోపించి, వానినుండి పుట్టిన కొన్నిరూపములు మాత్రము మిగిలినవి. వీనిస్థానమున వీనికి సంబంధించిన, ఉండు, ఎగయు; కలుగు, తడయు, పొడుగు, తలఁగు, తిరుగు, నొచ్చు, వచ్చు అను ధాతువులు భాషలో నిలిచినవి. 'ఇల్, మిన్ను' అను ధాతువులకు వానినుండి యేర్పడిన మఱియొక ధాతువు భాషలో చేరలేదు.

(ఆ) ఈ క్రింది ధాతువులు శబ్దపల్లవములలో మాత్రము కనఁబడుచున్నది:—

అఱు (ఉక్కఱు), ఎగు (ఎగఁదోయఁచు), ఆరు (ఏపారు) కొల్పు (తరి కొల్పు), ఒడు (ఒడంబడు), తోడు (తోడితెచ్చు).

ఉను—ఉన్న, ఉనుచు, ఉనికి; ఉఱు-ఉఱుక, ఉఱుక్, ఉఱఁడు, ఉఱుదె; ఎగు—ఎగందోయచు; ఇల్—లేక, లేను, లేము, లేవు, లేరు, లేఁడు, లేమి; కలు-కల, కలవాఁడను, కలవారము, కలవాఁడవు, కలవారలరు, కలవాఁడు, కలవారు, కలయది, కలయవి, కలిమి; కూఱు-కూఱిమి, కూఱిన; తడు-తడఁబడు; తొడు-తొడి; తలు-తలకొను, తలఁడు; తిరు-దిర్గిరక్; నోయు-నోసి; మఱు-మఱి, మఱియుక్; మిన్న-మిన్నక, వర్-రాక-(వ్య-క్త్వా), రాను, రాము; రావు, రారు, రాఁడు, రారు, రాదు, రావు, రాక (భావ), రాక్ (తుము); వారు-వారక.

4. ఈ క్రింది ధాతువులు కొన్ని క్రియల క్త్వార్థకరూపములతోఁగాని, తుమున్నంత రూపములతోఁ గాని, విశేష్యములతోఁ గాని చేరి ఉప ధాతువులుగ నుపయోగింపఁబడును:—

(అ) క్త్వార్థకరూపములపై:

ఆడు—కొనియాడు; ఉండు—మిన్నకుండు; కొను—అమర్చికొను; ఇడికొను, ఇప్పించికొను, ఇఱికికొను, ఈడ్చికొను, ఉనిచికొను, ఎక్కించికొను, ఎత్తికొను, ఎన్నికొను, ఒడిచికొను, కడిగికొను, కట్టికొను, కప్పికొను, కావించికొను, కూడికొను, కోరికొను, చఱచికొను, చేర్చికొను, తడవికొను, తిగిచికొను, తుడిచికొను, తెచ్చికొను, తోడికొను, తోయచికొను, పట్టికొను, పఱచికొను, పుక్కిలించికొను, పూన్చికొను, పెట్టికొను, పెఱికికొను, పొగడికొను, పొడిచికొను, ముట్టికొను, మూసికొను, మోచికొను, మోపించికొను, విడిపించికొను, విలిచికొను, సమకట్టికొను; తెచ్చు—తోడితెచ్చు, పడు—అదరిపడు, ఉదరిపడు, ఉలికిపడు; పుచ్చు—విడిచిపుచ్చు, ఇచ్చిపుచ్చు; పోవు—కొనిపోవు; వైచు—ఎత్తివైచు.

(ఆ) తుమున్నంత రూపములపై:

కట్టు—అంటఁగట్టు, అంటఁగట్టించు; చెప్పు—ఎఱుఁగఁజెప్పు; తోయచు-ఎగఁదోయచు; నేర్చు—తేనేర్చు, పడయనేర్చు, రానేర్చు; పడు—ఎగవఁబడు, కడవఁబడు, కనఁబడు, కానంబడు, తేరంబడు, నాఁబడు, మెచ్చఁబడు, మొగ్గతిల్లఁబడు; పెట్టు—కూడఁబెట్టు; పోవు—కాఁబోవు; వచ్చు—చుట్టవచ్చు, తటియవచ్చు; వైచు—తగులవైచు, త్రెళ్లవైచు, పాఱవైచు.

(ఇ) విశేష్యములపై:

అగు—అలుకయగు, చక్కనగు, పెండ్లియగు, విన్ననగు; అందు—తల్లడమందు, భయమందు; అను—బల్లను, బోరను; అఱు—ఉక్కఱు;

ఆడు—పోరాడు, నీళ్లాడు, మాటలాడు, వంపఱలాడు, వేఁటలాడు; ఆరు—ఏపారు, పొల్పారు, సొంపారు; ఆర్చు—ఓలలార్చు, పాలార్చు; ఇచ్చు—* 'ఆనతిచ్చు' (S. I. I. IV. 1104) సరియిచ్చు (S. I. I. IV. 1020); ఇడు—ఇల్లడయిడు, బొబ్బిడు; ఉండు—కొలువుండు, మంతనంబుండు; ఉఱు—పెలుకుఱు, పెల్కుఱు; ఊఁదు—చేయూఁదు; ఒనర్చు—దయయొనర్చు; ఓడు—మోమోడు; కట్టు—సమకట్టు, సమకట్టించు; కను—మేలుకను, మేల్కను; కూడు—ఒడఁగూడు, సమకూడు; కూరు—వంతఁగూరు, సమకూరు; కూర్చు—ఒడఁగూర్చు; కొను—ఱిగొను, ఉడిలకొను, ఒప్పగొను, కడకొను, కనుంగొను, కైకొను, కొనకొను, కోఱుకొను, గుఱుకొను, గొనకొను, చూఱగొను, చేకొను, జడగొను, తలకొను, తుడిచికొను, తెక్కలికొను, తెప్పులుగొను, తోకొను, తోడుకొను, తోడ్కొను, దొరకొను, నెలకొను, పనుగొను, మార్కొను, వడిగొను, వీడ్కొను.

కొల్పు—తరికొల్పు; చను—కడచను, పెలుచను, పిఱిసను; చఱచు—నుల్లసఱచు; చల్పు—ఓడసల్పు; చూపు—పొడసూపు; చెడు—దెసచెడు, పొడసెడు; చేయు—అనఁజేయు, కయిసేయు, తనరఁజేయు, దయసేయు (S. I. I. IV. 737), పనిసేయు (S. I. I. V. 82); రాజ్యంబుసేయు (S. I. I. IV. 1104); చొచ్చు—ఎడసొచ్చు, తగులు—వెనుదగులు; తెగు—ఎడదెగు; తెచ్చు—తోడ్తెచ్చు; పట్టు—చేపట్టు.

పడు—అలుగులువడు, ఆసవడు, ఎడఁబడు, ఎడవడు (S. I. I. V. 75, 220); ఎఱుకవడు, ఏటువడు, * ఏర్పడు (S. I. I. V. 667, 945); ఒడంబడు, ఓటువడు, కువలువడు, కోల్పడు, సాల్పడు, చెన్నుడువడు, చేడ్పడు, తడఁబడు, తల్లడపడు, పట్టువడు, పదపడు, పనుపడు, పలుకువడు, పొడవడు, పొరల్పడు, ప్రొద్దువడు, బడలువడు, బయల్పడు, వీడ్పడు, వెగడువడు, వెన్పడు, వెలువడు, వెల్పడు, సిగ్గువడు, స్థితిపడు (S. I. I. V. 66); భయంపడు.

పఱుచు—ఒడంబఱుచు, కీడ్పఱుచు, నవ్వుపఱుచు, పట్టువఱుచు, పఱువఱుచు; పఱించు—ఏర్పఱించు, వెలువఱించు; పెట్టు—మోపెట్టు; పేర్చు—వెలివేర్చు; పొడు—పొడవొడు; పొందు—కన్నపొందు; పోవు—ఎదురుపోవు, నిద్రపోవు; మఱచు—మైమఱచు; మసఁగు—కసిమసఁగు; ముట్టుచుట్టుముట్టు; రేగు—చిందఱరేగు, నలిరేగు; వధియించు—పశువధియించు; వచ్చు—ఎదురువచ్చు, వేఁటవచ్చు.

5. 'తెచ్చు' ధాతువునకు రూపాంతరమయిన 'తెంచు' అనునది ధాతువులపైఁజేరి ఆ ధాతువు తెలుపు కార్యము ఇంచుమించుగ నెరవేఱుటనుగాని, అభిముఖ మగుటను గాని తెలుపును:

అగుడెంచు, అరుగుడెంచు, ఎగయుడెంచు, ఎత్తుడెంచు, ఏగుడెంచు, ఏతెంచు, ఏర్పడుడెంచు, చనుడెంచు, చొత్తెంచు, తలకొనుడెంచు, తాఁకుడెంచు, తోతెంచు, నెగయుడెంచు, పడుడెంచు, పఱతెంచు, *పుత్తెంచు (S. I. I. IV. 1186, 1190), పోపుడెంచు, వీతెంచు,

ధాతువుల స్వరూపము.

6. తత్సమములగు ఉపకృతి, పరిణతి, సంవృతిక్రియలు 'ఇంచు' 'ఇల్లు' లనుజేరి రూపసిద్ధిని పొందును. 'ఇల్లు' అంతమందుగల క్రియలు సాధారణముగా స్వార్థకములును, అకర్మకములునయి యుండును. 'ఇంచు' అంతమందుగలవి అర్థమును బట్టి సకర్మకములుగాని అకర్మకములుగాని యగును.

7. ఆచ్చికధాతువులకు సాధారణముగా 'ఇల్లు, ఇంచు' లు స్వార్థమందుచేరవు. అట్టివి కొలఁదిగమాత్ర మున్నవి. అవి సాధారణముగా ప్రాకృతముద్వారా తెనుఁగునచేరిన తద్భవక్రియలై యుండును.

'ఇంచు'తో 11-వశతాబ్దమున కాన్పించుచున్న ఆచ్చిక క్రియలు:—

ఆరగించు (*హార); ఆలించు (*ఆలప్); కారించు (*కృష్, హింసాయాం), ఏవగించు (*హేయ); ఆవులించు; కౌఁగిలించు; పరికించు (*పరీక్ష్) పల్కరించు; లెక్కించు (*లిఖ్); వక్కాణించు (*వచ్), సంతసించు (*సం+తుష్).

'ఇల్లు'తో 11-వశతాబ్దమున కనఁబడుచున్న ఆచ్చిక క్రియలు:—

ఓసరిలు (*అపసృ); తల్లడిల్లు; బమ్మరిల్లు (*భ్రమ్); మ్రొగ్గతిల్లు సంతోసిల్లు (*సంతుష్).

8. 'ఇంచు' అనునది 'ఇచ్చు' నకు రూపాంతరము. ఇచ్చుతోఁ గూడ కొన్నిధాతువు లేర్పడుచున్నవి:-

సరియిచ్చు (S. I. I. IV. 102); జనిచ్చు (S. I. I. IV. 1039). 'ఇల్లు'నకు బదులుగ 'ఇలు'కూడ నగును: ఓసరిలు.

9. 'ఇంచు' 'ఇల్లు'లు పరమగునపుడు కొన్ని ధాతువులలో 'గ, ర, త,' మొదలగువర్ణము లాగమములుగా వచ్చును: ఆరగించు; ఏవగించు; వక్కాణించు; పల్కరించు; మ్రొగ్గతిల్లు; (ఇచ్చట 'మ్రొగ్గు' ధాతువులోని ఉత్వమున కత్వమాదేశముగా వచ్చినది.)

10. తత్సమధాతువులు సాధారణముగా ప్రేరణమం దల్లీనులిచి యుండును. పరివర్తింపించు, నివర్తింపించి, వధింపించిరి, అను మూఁడురూపములు మాత్రము భారతముద్రితప్రతులలోని కెక్కినవికాని, అవియెంత వఱకు నన్నయకభిమతములో విచారింపవలసియున్నది.

XII. క్రియా ప్రకరణము.

రెండవ భాగము.

అసమాపక క్రియలు-ధాతుజన్యరూపములు.

1. ధాతువు భవిష్యద్ధర్మకవిశేషణముగను, తద్ధర్మార్థకవిశేషణముగను నిలుచును. 'చేయు వండు, కాఁచు' మొదలగువాని తరువాత సచ్చు పరమైన యెడల నగాగమము వచ్చును:- చేయునట్లు. 'ను' కారాంతధాతువుల తుది ఉత్వము లోపించును. అఁ, మఁ, విఁ మొదలగు ధాతువులపై ఎడు, ఎడి వర్ణకములుచేరియు భవిష్యద్ధర్మక విశేషణము లేర్పడును.

ధాతువుపై 'అని' వర్ణకమును చేరుటవలన వ్యతిరేక భవిష్యత్తద్ధర్మార్థకరూపము లేర్పడును:—చేయని.

2. ధాతువులపై 'చుఁ' వర్ణకము చేర్చుటవలన శత్రర్థకరూప మేర్పడును—అనుచుఁ, చెప్పుచుఁ మొదలయినవి.

3. ధాతువులపై 'అఁ' చేర్చుటవలన తుమున్నర్థకరూప మేర్పడును:- చేయఁ, అనఁ మొద. 'చు'కారాంత తత్సమ ధాతువులపై 'అఁ'చేరునప్పుడు చకారమునకు పత్వ మాదేశమగును:—పోషింపఁ.

ఈ రూపములపై మఱల 'అగు'ధాతువు తుమున్నర్థకరూపములగు కఁ, కాఁ లు కూడ చేరుచుండును: చేయఁగఁ, చేయఁగాఁ, అనఁగఁ, అనఁగాఁ. తుమున్నర్థకములపై 'కల' అను విశేషణమును చేర్చుటవలనఁగూడ భవిష్యద్ధర్మక, తద్ధర్మార్థకవిశేషణము లేర్పడును: చేయంగల, కావంగల.

4. ధాతువులపై 'ఇ'కారమును చేర్చినయెడల క్త్వార్థకరూపమును, 'అక' చేర్చుటవలన వ్యతిరేక క్త్వార్థకరూపమును ఏర్పడును. చెప్పి, చెప్పక. ప్రాచీనాంధ్రమున 'అక' చేరుచుండెను. 'యు'కారాంత ధాతువులపై 'ఇ' 'ఏ'లను చేర్చునప్పుడు 'య'కారమునకు 'స'కారమాదేశమగును. చేసి, పోసి, చేసెఁ, పోసెఁ.

5. క్త్వార్థకముపై 'న'కారమును చేర్చుటవలన భూతార్థకక్రియాజన్య విశేషణ మేర్పడును:—చేసిన.

6. శత్రర్థకరూపములపై 'ఉన్న'అను విశేషణమును చేర్చుటవలన వర్తమానార్థక క్రియాజన్యవిశేషణ మేర్పడును:—చేయుచున్న.

7. తుమున్నర్థకరూపములు కొన్ని ఆనంతర్యార్థకములు గూడ నగును భూతార్థక క్రియాజన్యవిశేషణములకు ద్రుతము చేరియు ఆనంతర్యార్థక రూపము లేర్పడును:—పోషించిన్, చేసిన్.

ధాతువులపై 'డున్' వర్ణకము చేర్చుటవలసను ఆనంతర్యార్థకరూపము లేర్పడును:—నచ్చుడున్, ధరియించుడున్.

8. సాధారణముగా క్రియలకు కర్మార్థకచిహ్న ముండదు. కర్త్రర్థ కరూపమునను౦డియు క్రియలు కర్మార్థమును ద్యోతకము చేయుచుండును. కాని, కొన్నియెడల ధాతువుల తుమున్నంతరూపములపై 'పడు' ధాతు వను ప్రయుక్తమయి కర్మార్థక రూపము లేర్పడుచుండును.

ఉదాహరణములు.

(ఆది. I. 71) బ్రహ్మచర్యములను బడయఁబడిన పుణ్యఫలము.

(ఆది. III. 126) పుణ్యకర్మముల్ పరగఁ బెక్కు-సేసి పడయఁబడిన యట్టి యెఱుక.

(ఆది. III. 220) విధులఁగడచి యెందు నాగఁబడినవానిలోఁగక చేయుట యధమగతికి మార్గమనిరి మునులు.

(ఆది. IV. 155) బహుపుణ్యకర్మనుష్ఠితిఁ బ్రభవింపఁగా బడిన దివ్య మునీంద్రుఁడు.

(ఆది. VI. 35) పిలువంగఁబడక సభలకు బలిమింజని.

(ఆది. VI. 215) ఇట్లు, వీవంగఁబడి గతచేష్టు డయిన యసుర.

(ఆది. VI. 272) ఆది ... యొరులచేతఁ జేయంబడుటంజేసి.

(ఆది. VII. 7) ద్రోణుచేత నట్లు విడువఁబడి.

(ఆది. VII. 50) వేల్పులచేత శాసింపంబడక జీవించెదము; నా తపం బునం బడయంబడిన చాక్షుషి యనువిద్య.

(ఆది. VII. 104)హోమధేనువు తాడనంబులఁ బీడింపఁబడి యఱచుచు.

(అర. I. 9) పౌరు లట్లు నివర్తింపఁబడి యఁటిగిరి.

(అర. I. 136) పాపకర్మచేఁ బరిధాన మొలువంగఁబడి.

(అర. III. 90) తన పురోహితాపరాధకృతమున బ్రాహ్మణుల చేత విడువఁబడినఁ దన్మహి కనావృష్టియయ్యె.

(అర. III. 256) దుష్కృతమునఁజేసి పడయఁగాఁబడిన విద్యల్.

(అర. IV. 71) బ్రహ్మచేత నిర్మింపంగఁబడిన భువనసంప్లవంబిది; విని ర్మింపంగఁబడని.

9. (అ) సంపూర్ణక్రియా రూపములపై 'ఏని'వర్ణకమును చేర్చిన యెడల చేదర్థకరూపము లేర్పడును.

(ఆ) భవిష త్తద్ధర్మార్థక విశేషణములపై 'నాఁడు' అను పదమును చేర్చినయెడల చేదర్థకరూపము లేర్పడును.

(ఇ) కేవలానంతర్యార్థకము లయిన 'ఇన' వర్ణకాంతములగు క్రియారూపములును కొన్నియెడల చేదర్థకములగును.

ఈక్రింద 11-వ శతాబ్దమున కానవచ్చు క్రియల ఆద్యా అసమాపక రూపముల నిచ్చుచున్నాను. ఆద్యా ధాతువుల విశేషములను వానియొద్దనే తెలుపుచున్నాను.

(1) క్రియాజన్యవిశేషణములు.

వర్తమానకాలము.

తత్సమక్రియలు

లతిక్రమించుచున్న, అధిక్షేపించుచున్న, అనునయించుచున్న, ఆచరించుచున్న, ఆపాదించుచున్న, ఆస్వాదించుచున్న, గర్జిల్లుచున్న, ఘూర్ణిల్లుచున్న, చింతించుచున్న, జీవించుచున్న, నిరీక్షించుచున్న, పరిభ్రమించుచున్న, పరివర్తిపించుచున్న, ప్రతిపాలించుచున్న, ప్రతీక్షించుచున్న, ప్రవర్తించుచున్న, రక్షించుచున్న, విలాపించుచున్న, విహరించుచున్న.

ఆచ్చికక్రియలు

అగుచున్న, అందుచున్న, అనుచున్న, అరుగుచున్న, అఱచుచున్న, ఆడుచున్న, ఏడ్చుచున్న; ఒనరించుచున్న, ఒప్పుచున్న, కుడుచుచున్న, కోఱుచున్న, క్రమ్మఱుచున్న, చనుచున్న, చూచుచున్న, చెప్పికొనుచున్న, చెప్పుచున్న, చేయుచున్న, తగుచున్న, తనరించుచున్న, తఱియవచ్చుచున్న, తలంచుచున్న, తిరుగుచున్న, తేలుచున్న, నగుచున్న, నడపుచున్న, నడుంకుచున్న, నవయుచున్న, నీళ్ళాడుచున్న, పట్టువఱచుచున్న, పరుగుచున్న, పలుకుచున్న, పఱచుచున్న, పాఱుచున్న, పెరుఁగుచున్న, పోలుచున్న, పోవుచున్న, రోయుచున్న, వచ్చుచున్న, వినుచున్న, వీఁచుచున్న, వెలఁగించుచున్న, వ్రేలుచున్న.

*'అనుభవించివచ్చుచున్నదాని' (S. I. I. IV. 1186) 'అనఁగాచాలకాలమునుండియు అనుభవములోనుండి, ఇప్పుడును అనుభవములోనున్నదాని' అని యర్థము.

భూతకాలము

తత్సమక్రియలు

అపహరించిన, అభివ్యాపించిన, అర్చించిన, అవమానించిన, అక్రమించిన, ఉత్సహించిన, ఉదయించిన, ఉద్భవించిన, ఉపయోగించిన, కీర్తించిన, జనియించిన, జయించిన, దహించిన, దుఃఖించిన, నిద్రపోయిన, నియమించిన, నియోగించిన, నియోగింపఁబడిన, నిర్మించిన, నిర్మింపఁగఁబడిన, నిర్వహించిన, పరిగ్రహింపంగఁబడిన, పూజించిన, ప్రభవింపఁగాఁబడిన, రక్షించిన, రచియించిన, వధియించిన, వరియించిన, వరియింపఁబడిన, వసియించిన, విశ్వసించిన, శయనించిన, శోషించిన.

ఆచ్చికములు

అయిన (S. I. I. IV. 1108, 1052). ('అగు' ధాతువుపై క్త్వార్థక ఇకారము చేరునప్పుడు 'గ'కారమునకు 'య' కార మాదేశముగావచ్చును) అడఁగిన, అడిగిన, అనిచిన, అనిన, అన్న ('ను'కారాంత ధాతువుల భూతార్థక క్రియావిశేషణమునందలి క్త్వార్థక ఇత్వమునకు లోపమువచ్చును.) అరిగిన, అలసిన, అలిగిన, అఱచిన, ఆడిన, *ఆనతిచ్చిన (S. I. I. IV. 1104) *ఇచ్చిన (S. I. I. IV. 685, 1255, 1098, 987; S. I. I. V. 13); ఇడిన, ఇడఁగఁబడిన, ఉన్న (*ఉను) ఉండిన, (*ఉండు), ఉడిగించిన, ఉడిపిన, ఎక్కిన, ఎత్తిన, ఎత్తివైచిన, ఎఱుఁగిన, ఎఱుంగిన, ఎఱుఁగించిన, ఏఁగిన, ఏఁచిన, ఏతెంచిన, ఏమఱిన, ఏలిన, ఏసిన, *ఐన (S. I. I. IV. 990) (అయిన, రూపాంతరము) ఒడఁబడిన, ఒడిచిన, ఒడ్డిన, ఒనరించిన, ఒప్పిన, (S. I. I. IV. 1061) ఓటువడిన, ఓడిన, ఓడించిన, ఓపిన, ఓర్చిన, కట్టిన, కట్టించిన, (S. I.I.IV 687, 927.) కడఁగిన, కడుకొన్న, కనిన, కన్న, కప్పిన, కలిగిన, కఱచిన, కఱపిన (S. I. I. IV. 1190, 1302) కాఁచిన, కావించిన, కూడిన (S. I. I. V. 1081) కుడిచిన, (S. I. I. V. 1316) కొనిన, కొన్న (S. I. I. V. 78) కోఱిన, కోఱికొన్న (S. I. I. IV. 672), క్రమ్మఱిన, చదివిన, చనిన, చన్న, చనుదెంచిన, చంపిన, చలిపిన, చాలిన, చుట్టిన, చూచిన, చెందిన, చెదరిన, చేకొనిన, చేపిన, చేసిన, జడగొన్న, జరిగిన, చొచ్చిన (S. I. I. IV. 737) చొచ్చిన (S. I. I. IV. 762), డస్సిన (S. I. I. V. 1034), డాసిన, తక్కిన, తగిన, తగిలిన, తడిసిన, తనరిన, తనిపిన, తలంచిన, తప్పిన, తఱిగిన, తలంచిన, తలిర్చిన, తాఁకిన, తాల్చిన, తెచ్చిన, తొడిగిన, త్రాపించిన (S. I. I. V. 1114) త్రావిన, త్రెళ్ళిన; దాచిన, నడపిన, (S. I. I. V. 1347) నమ్మిన, నిండిన (S. I. I. V. 66) నిలిచిన, నెగసిన, నేర్చిన, పంచిన, పట్టిన, పండిన,

పడిన, పడయఁ బడిన, పడయంబడిన, *పడసిన (S. I. I. V. 1014), పనిచిన, పనుపఁబడిన, పన్నిన, పంపిన, పంచిన, పమ్మిన, *పరగిన (S. I. I. IV. 945) *పలికిన (S. I. I. V. 50), పల్కిన, పఱచిన, పాచిన, పాపిన, పాఱిన, పుట్టిన (S. I. I. IV 989), పుట్టించిన, *పుత్తెంచిన (S. I. I. IV. 1190, 1186), పూచిన, పూన్చిన, *పెట్టిన (S. I. I. IV. 1190, 1050, 1248, S. I. I. V. 63), పెట్టించిన (S. I. I. IV. 1102, 1295, 1120, 1114), పెనఁగిన, పెరిఁగిన, పొగడిన, పొల్చిన, పొల్పారిన (S. I. I. IV. 672), *పోఁయిన ('పోవు' ధాతువునకు పూర్వరూపము 'పోగు'. 'పోగు' అనునది తెనుఁగులో నష్టమయినది. దాని 'గ'కారమునకు 'వ'కారమువచ్చి 'పోవు' అనుధాతువు నిలిచినది. పాళగన్నడములో 'పోగు'అనియు, హొసగన్నడములో 'హోగు' అనియు దీనిరూపములు. 'అగు' నుండి 'అయి' పుట్టినట్లే 'పోగు'నుండి 'పోయి'పుట్టినది.) పోలిన, *బెరసిన (S. I. I. V. 63, 1363, 1302), మఱిచిన, మాసిన, ముంచిన, ముట్టింబడిన, ముట్టిన, మూగిన, మెచ్చిన, మోపెట్టిన, మ్రింగిన, మ్రొక్కిన (S. I. I. IV. 1302), వగచిన, వగసిన (S. I. I. V. 50), వచ్చిన, వండిన, వఱిడిన (S. I. I. IV. 1190), వలచిన, వలసిన, *విడిచిన (S. I. I. V. 74, 63, 1316), విడువంగఁబడిన, విడిసిన, వినిన, విన్న, వెలసిన (S. I. I. IV. 943) వేఁడిన, వెక్కిన, వేల్వంబడిన, వైచిన, సమకట్టిన.

భవిష్యత్తద్ధర్మార్థక విశేషణములు

తత్సమక్రియలు

(అ) ధాతురూపము

అతిశయిల్లు, అనునయించు, అనుభవించు, అపేక్షించు, ఆక్రోశించు, ఆనందించు, ఉద్భవిల్లు, ఉపజీవించు, ఉపశమిల్లు, గ్రహించు, జయించు, జీవించు, దహించు, నిర్జించు, నిస్తరించు, పరిగ్రహించు, పరిభ్రమించు, ప్రకటించు, ప్రవర్తిల్లు, ప్రవేశించు, ప్రశంసించు, ప్రాప్తించు, ప్రార్థించు, బంధించు, బాధించు, రక్షించు, లంఘించు, వధియించు, వర్తిల్లు, వర్ధిల్లు, విభూతించు, విచారించు, విడంబించు, విధియించు, విలసిల్లు, విశ్వసించు, విహరించు, శయనించు.

(ఆ) 'ఎడు' ప్రత్యయముతో

ఉద్భవిల్లెడు, నిద్రపోయెడు, భయంపడియెడు,

ఆచ్చికములు

(అ) ధాతురూపము

అగు, అవు ('అగు' ధాతువు సంస్కృతములోని 'భూ' ధాతువునుండి పుట్టినయెడల 'అవు' పూర్వరూపమును, 'అగు' తరువాతిరూపమును అగును. 'భూ' ధాతువు ప్రాకృతములో 'హో' అనియగును. కొన్ని ప్రాకృతములలోను తెనుఁగులోను, హకారమున వ్యంజనము లోపించును. అందుచేత నది 'ఓ' అని నిలుచును. 'ఓ' అనునది 'అ ఉ' అని విశ్లేషమును పొంది, 'అవు' అను సంధిరూపమును దాల్చును. వకారమునకు గకారమాదేశమయి 'అగు' అను రూపము సిద్ధించును. కొన్ని ప్రాకృతములలో 'భూ' ధాతువు 'హోయ్' అయి, హోయ్, ఓయ్ రూపములద్వారా 'అయ్' అనురూపమునై, 'అయి, అయిన' మొదలయిన రూపములను పొందును. ద్రావిడభాషలో హకారమునకు తేలికయైన గకారోచ్చారణము గలదు. కాని 'అగు' ధాతువులో గకారోచ్చారణమునకు ఎక్కువ ప్రాధాన్యమున్నది. దాని నుండిపుట్టిన కఁ, కాఁ, కాక, కాని, కాఁడు, కారు, కావు, కాను, కాము, కావించు మొదలగు రూపములు పుట్టుటఁ బట్టియు, వాళగన్నడములో 'అహ' 'ఆద' అను క్రియావిశేషణ రూపములున్నను అగు, అక్కు, అను రూపములలోని గకార కకారములు మాత్రమే అనేక క్రియారూపములలో ప్రధానముగా నుండుటచేతను, 'అగు' పూర్వరూపమును, 'అవు' తరువాతి రూపమును అని చెప్పనచ్చును. ఈ విషయమై యింకను విచారించవలసి యున్నది.)

అచ్చు (S. I. I. IV. 1052, 1063), అఁ, అను, అనఁదగు, అమయు, అరుగు, * అరుగుదెంచు (అది. VII. III), అవయు, అవియు, అడంగు, ఆడు, ఇచ్చు, ఈడ్చు, *ఉండు (S. I. I. V. 50), ఉడుగు, ఉడిగించు, ఉడుచు, ఎక్కు, ఎగయు, * ఎత్తు (S. I. I. V. 66), ఎఱుఁగు, ఎఱుంగు, ఎఱుఁగించు, ఏ, గు, ఏడ్చు, ఏతెంచు, ఏపారు, ఏయు, ఏర్పడు, ఏలు, ఒడఁబడు, ఒడుచు, ఒందు, ఒనరించు, ఒప్పు, (S. I. I. IV. 945, 943), ఒల్కు, ఓడు, ఓపు, ఓర్చు, ఔ ('అవు'కు రూపాంతరము), కట్టు; కడపు, కప్పు, కల.

(ఇది 'కలు' అను ఒకానొక నష్టధాతువునుండి విశేషణ ప్రత్యయమగు 'అ'కారమును చేర్చఁగా వచ్చినరూపము.)

కలుగు =కల్గు (S. I. I. VI. 737), కఱపు, కాఁచు, కాల్చు, కావించు, కుడుచు, కురియు, కూడువెట్టు, కూర్చు, కొను, క్రుమ్మరు, చదువు, చనుదెంచు, చను, చలుపు, చుట్టు, చూచు, చెనయు, చెప్పు, చెల్లు (S. I. I. IV. 1156), చేకొను, * చేయు (S. I. I. V. 66), చొచ్చు, * తగు (S. I.

I. IV. 1114, 1186), తఱుఁగు, తలంచు, తలుగు, తాల్చు, తిరుగు, తివుఱు, తూలు, తెంచు, తెచ్చు, తొడుగు, తొరఁగు, తొరంగు, తొలంగు, తోతెంచు, తోఁచు, త్రచ్చు, త్రవ్వు, త్రిమ్మరు, త్రెళ్లు, దాఁటు, * నడచు (S. I. I. IV. 1114), నమ్ము, నవయు, నిండు, నిలుచు, నెగడు (S. I. I. IV. 1169), నేర్చు, పట్టికొను, పడు, పడుదెంచు, పడయు, పడయంబడు, పనిసేయు (S. I. I. V. 82), పనుచు, *పరగు (S. I. I. IV. 1108), పలుకు, పఱచు పాయు, పాడు (S. I. I. V. 82), పాఱు, పుచ్చికొను, పుట్టు, పూచు, పూన్చు, పెట్టు (S. I. I. V. 1044, 1248, 1316), పెనఁగు, పెనంగు, పెరుఁగు, పేర్చు, పొగడు, పొఱడు, పొలుచు, పొల్చు (S. I. I. IV 1073), పొలుపగు, పోవు, ప్రచ్చు, ప్రంచు, మఱ, మారొక్కాను, ముదియు, మెఱయు, మేల్కొను, మ్రఱ, రావించు, రోయు, లేకుండు, వడ్డించు (S. I. I. IV. 1248), నచ్చు, నలచు, వలయు, వఱలు, వాడు; విడు, విరియు, వెలివేర్చు, వెలివడు, వెల్వడు, వెల్వరించు, వెలుఁగించు, వ్రచ్చు, వణ్డు (S. I. I. V. 66), వెలుంగు (S .I. I. IV. 672), సరియిచ్చు (S. I. I. IV. 1020).

(ఆ) 'ఎడు' ప్రత్యయముతో

అయ్యెడు, అనియెడు, అనెడు, అరిగొనియెడు, అరిగెడు, ఆడెడు, *ఉండెడు (S. I. I. IV. 1295), ఎఱుఁగెడు, ఎఱుంగెడు, ఎఱుక వడియెడు. ఒప్పెడు, ఓపెడు, కట్టెడు (S. I. I. V. 66), కనియెడు, కాలెడు, కుడిచెడు, (S. I. I. V. 78), క్రుమ్మరియెడు, చదివెడు, చంపెడు, చూపెడు, చెప్పెడు, చేసెడు, తగియెడు, తగిలెడు, తనరెడు, తలంపంబడియెడు, తరిగెడు, తీరంబడి యెడు, తొడరెడు, త్రిమ్మరియెడు, నగియెడు, నొడివెడు, పడియెడు, పరగెడు, పలికెడు, పల్కెడు, పాఱెడు, పుట్టెడు, పొగడెడు, పోయెడు, పోలెడు, వండెడు (S. I. I. V. 82), వఱలెడు, వినంబడియెడు, వినియెడు, వెలలెడు, వెలుఁగెడు, వేఁడెడు, సలిపెడు, సల్పెడు.

(ఇ) 'ఎడి' ప్రత్యయముతో

అనియెడి, అనెడి, ఎదిరెడి, క్రుమ్మరియెడి, తగియెడి, తనరెడి.

* 'వచేంట్టి' (S. I. I. V. 66) అను నొకరూపము కాన్పించుచున్నది.

(ఈ) 'కల' ప్రత్యయముతో

కట్టఁగల (S. I. I. V. 1081), కొలవంగల (S. I. I. IV. 1244, 1067, 1276, 1339. B. C).

వ్యతిరేకార్థకవిశేషణములు

ధాతువువై 'అని' ప్రత్యయము చేరుటవలన వ్యతిరేకార్థకవిశేషణము లేర్పడును.

తత్సమములు

అనుగ్రహింపని, పరిహరింపని.

ఆచ్చికములు

ఆడని, ఎఱుఁగని, ఎఱుంగని, ఎఱుంగరాని, ఎఱుంగఁబడని, ఒడఁబడని, ఒల్లని, ఓపని, కడవని, కానని, కాని, కాలని, కావింపని, కూర్వని, చాలని, చూడని, చెప్పని, చేకొనని, చేయని, తగని, తప్పని, తీర్వని, త్రొక్కని, నేరని, పడని, పడయని, పడయరాని, పాయని, పెట్టని, పొరయని, పోలని, పోవని, రాని (*వర్, వరాని, 'వ'మీఁద ఊత(Accent) పోవుటచేత 'వ'లోపించినది); లేని (ఇల్ అనునొక నష్టధాతువునుండి 'ఇలని' అను రూపముపుట్టి వర్ణవ్యత్యయమయి (metathesis) 'లేని' అనురూపము పుట్టినది), వాడని, వాగని, వినని, విడువని.

*రాకుండముందఱ, చొఱకముందఱ, అనువానిలో 'ఉండక' అను తుమున్నంతరూపమును, 'చొఱక' అను వ్యతిరేకక్రియార్థకరూపమును విశేషణత్వమును పొందియున్నవి. 'చొఱకముందఱ' అనుదానికి 'చొఱకుండముందఱ' అనిపాఠాంతరమున్నది. అది సరియయిన పాఠమైనయెడల తుమున్నర్థకరూపమునకే విశేషణత్వమని చెప్పవలెను.

2. శతృర్థకరూపములు

తత్సమములు

అనుకరించుచుఁ, అనుచరించుచుఁ, అనువయించుచుఁ, అనుభవించుచుఁ, అన్వేషించుచుఁ, అపేక్షించుచుఁ, అభినందించుచుఁ, అభ్యసించుచుఁ, ఆచమించుచుఁ, ఆరాధించుచుఁ, ఆశ్వాసించుచుఁ, ఆక్షేపించుచుఁ, ఉపయోగించుచుఁ, ఉన్మూలించుచుఁ, కటాక్షించుచుఁ, కీర్తించుచుఁ, క్రీడించుచుఁ, గుణియించుచుఁ, చింతించుచుఁ, జన్మించుచుఁ, జయించుచుఁ, దమియించుచుఁ, దుఃఖించుచుఁ, నిందించుచుఁ, నిర్వర్తించుచుఁ, పరిచరించుచుఁ, పరిభ్రమించుచుఁ, పరివర్తించుచుఁ, పరివర్తింపించుచుఁ, పశ్చవధించుచుఁ, పాలించుచుఁ, పూజించుచుఁ, ప్రహరించుచుఁ, ప్రతీక్షించుచుఁ, ప్రలాపించుచుఁ, ప్రవర్తిల్లుచుఁ, ప్రసాదించుచుఁ, ప్రహరించుచుఁ, భక్షించుచుఁ, భంజించుచుఁ, భయంపడుచుఁ, భయమొందుచుఁ, జయమొందుచున్, భేదించుచున్, రమియించుచున్,

రక్షించుచున్, వధియించుచున్, వర్తిల్లుచున్, విచారించుచున్, విధియించుచుఁ, విలాపించుచున్, విశ్రమించుచున్, విస్తరించుచున్, విహరించుచున్, వీక్షించుచున్, శిక్షించుచున్.

ఆచ్చికములు

అగుచున్, అంటుచున్, అందుచున్, అనుచున్, అరుగుచున్, అలయుచున్, అడంచుచున్, అడఁగించుచున్, అఱచుచున్, ఆడుచున్, ఆరయుచున్, ఆర్చుచున్, ఇచ్చుచున్, ఈగుచున్, ఈడ్చుచున్, ఉలుకుచున్, ఉలియుచున్, ఉఱుముచున్, ఊఁచుచున్, ఊర్చుచున్, ఎక్కుచున్, ఎగచుచున్ ఎత్తుచున్, ఎదురుచున్, ఎన్నికొనుచున్, ఎసఁగుచున్, ఎఱుఁగుచున్, ఎఱుంగుచున్, ఎఱుంగించుచున్, ఏఁగుచున్, ఏడ్చుచున్, ఏయుచున్, ఏర్చుచున్, ఏలుచున్, ఒడంబఱచుచున్, ఒడ్డుచున్, ఒత్తికొనుచున్, ఒందుచున్, ఒనరించుచున్, ఒనర్చుచున్, ఒప్పుచున్, ఒల్కుచున్, ఓడసల్పుచున్, కట్టుచున్, కడచుచున్, కడపుచున్, కప్పుచున్, కఱచుచున్, కఱపుచున్, కాఁచుచున్, కాఁబోవుచున్, కావించుచున్, కుడుచుచున్, కురియుచున్, కొంచున్, కొనుచున్, కొనియాడుచున్, కొలుచుచున్, కొల్చుచున్, కోరుచున్, క్రక్కుచున్ క్రుమ్మఱుచున్, క్రాలుచున్, చదువుచున్, చనుచున్, చంపుచున్, సలుపుచున్, చల్పుచున్, చల్లుచున్, చఱచుచున్, చూచుచున్, చూపుచున్, చూఱగొనుచున్, చెదరుచున్, చెప్పుచున్, చేకొనుచున్, చేయించుచున్, చేయుచున్, డిందుచున్, తగులుచున్, తడుపుచున్, తడవికొనుచున్, తనరఁజేయుచున్, తనరుచున్, తనుపుచున్, తన్పుచున్, తనుకుచున్, తలఁచుచున్, తించున్, తినుచున్, తిట్టుచున్, తిరుగుచున్, తుడిచికొనుచున్, తుడుచుచున్, తెలుపుచున్, తొడరుచున్, తొలఁగుచున్, తోడికొనుచున్, తోడ్కొనుచున్, త్రావుచున్, త్రిమ్మరుచున్, త్రెళ్ళుచున్, త్రోచుచున్, దూఱుచున్, నగుచున్, నడపుచున్, నవయుచున్, నాకుచున్, నిలచుచున్, నెరియుచున్, పడయుచున్, పరుగుచున్, పట్టుచున్, పట్టువఱచుచున్, పచరుచున్, పరికింపుచున్, పర్వుచున్, పలుకుచున్, పఱగుచున్ (S. I. I. IV. 675), పఱచుచున్, పాడుచున్, పాపుచున్, పాయుచున్, పాఱుచుఁ, పిలుచుచున్, పిల్చుచున్, పుచ్చుచున్, పుట్టుచున్, పెంచుచున్, పెట్టుచున్, పెనఁగుచున్, పెనుపొందుచున్, పెరుగుచున్, పెఱికికొనుచున్, పెఱుకుచున్, పొగడుచున్, పొడుచుచున్, పొవయుచున్, పోలుచున్, పోవుచున్, పోర్చుచున్, మండుచున్, మఱుంగుచున్, మసలుచున్, మాటలాడుచున్, ముంచుచున్, ముట్టుచున్, మెట్టుచున్, మెరయుచున్, మెఱయుచున్, మ్రింగుచున్, మ్రొక్కుచున్, మ్రోయుచున్, రోయుచున్, రేఁచుచున్, వగచుచున్, వచ్చు

చున్, వడంకుచున్, వనరుచున్, వారించుచున్, వించున్, వినుచున్, వీఁ
చుచున్, వెలుఁగించుచున్, వెలుఁగుచున్, వేటలాడుచున్, వేల్చుచున్, వై
చుచున్, వ్రచ్చుచున్, వ్రాయుచున్, వ్రాలుచున్, వ్రేయుచున్, వ్రో
లుచున్, సుడియుచున్.

3. తుమున్నర్థకములు.

తత్సమములు.

(అ) 'అఁ' వర్ణకముతోఁ:—

అతిక్రమింపఁ, అతిశయిల్లఁ, అనుగమింపఁ, అనుభవింపఁ, అన్య
థాకరింపఁ, అన్వేషింపఁ, అపనయింపఁ, అపహరింపఁ, అభినందింపఁ,
అవమానింపఁ, అస్తమింపఁ, ఆచరింపఁ, ఆదరింపఁ, ఆపాదింపఁ, ఆస్వా
దింపఁ, ఉపజీవింపఁ, ఉపయోగింపకుండఁ, ఉపలక్షింపఁ, కీర్తింపఁ,
గణియింపఁ, ఘోషింపఁ, జయింపఁ, జీవింపఁ, దయసేయఁ, దుఃఖింపఁ,
దుఃఖింపకుండఁ, ధిక్కరింపఁ, నిగ్రహింపఁ, నిందింపఁ, నిర్జింపఁ, నిర్ణ
యింపఁ, నిర్మింపఁ, నిర్వహింపఁ, నిర్వర్తింపఁ, నిర్వేదింపఁ, నివర్తింపఁ,
నిశ్చయింపఁ, నిస్తరింపఁ, పరిగ్రహింపఁ, పరిచరింపఁ, పరిభవింపఁ, పూ
జింపఁ, ప్రకాశింపఁ, ప్రార్థింపఁ, ప్రతిగ్రహింపఁ, ప్రతిష్ఠింపఁ,
ప్రయోగింపఁ, ప్రపర్తింపఁ, ప్రవేశింపఁ, ప్రసవింపఁ, ప్రసాదింపఁ,
బాధింపఁ, బాధింపకుండఁ, బోధింపఁ, భక్షింపఁ, భయంపడఁ, భయం
పడకుండఁ, భరియింపఁ, భేదింపఁ, భేదిల్లఁ, భోగింపకుండఁ, రచియిం
పఁ, రమియింపఁ, రక్షింపఁ, వధియింపఁ, వధింపఁ, వరియింపఁ, వర్ణిం
పఁ, వర్తిల్లుచుండఁ, విగ్రహింపఁ, విలసిల్లఁ, విస్తరింపఁ, విహరింపఁ,
శంకింపఁ, శమింపఁ, శోకింపఁ.

(ఆ) కఁ, కాఁ, వర్ణములతోఁ

తత్సమములు.

అనుగమింపఁగఁ, అపనయింపఁగాఁ, అర్థింపఁగాఁ, ఆక్రమింపఁగఁ,
ఉద్ధరింపఁగాఁ, జయింపఁగాఁ, -ఁగఁ, -ఁగఁ, నిందింపంగఁ, నిర్మింపంగఁ,
నిర్వహింపంగఁ, నిశ్చయింపంగఁ, పూజింపంగాఁ, ప్రయోగింపంగఁ,
ప్రవర్తింపఁగఁ, భేదింపంగాఁ, -గఁ, భేదిల్లఁగఁ, రక్షింపఁగఁ, శోకింపఁ
గఁ, శోభిల్లంగాఁ, వధియింపఁగఁ, వధింపఁగాఁ, -ంగఁ, వరియింపఁగఁ,
విక్రమింపఁగఁ, విచారింపంగఁ, -ఁగఁ, విలసిల్లఁగఁ, వివర్ధింపఁగఁ.

ఆచ్చికములు.

(అ) 'అక' వర్ణకముతో.

అంటక, అందక, అద్రువక, (చువర్ణాంత ధాతువులపై 'అక' వర్ణకము చేరునప్పుడు, చత్వమునకు వత్వము వచ్చును). * అనక (S. I. I. IV. 945), అనుపక, అమరక, అమర్పక, అమ్మచుఁడ్డక (S. I. I. IV. 1186), అరక, అరయక, అరుగక, అరుగుదేరక, అలరక, అలుగక అల్లక, అడంగింపక, అడువక, అడరక, అడుగక, అఱక, అఱవక, ఆరక, * ఆరయక (S. I. I. IV. 945), ఆర్పక, ఈక, ఉండక, ఉన్నక, ఉడుగక, ఉరలక, ఉరులక, ఊఁదక, ఊఱడక, ఎక్కక, ఎగయక, ఎడవడకుండ్డక (S. I. I. IV. 75, 220); ఎత్తక, ఎత్తికోనక, ఎదురక, ఎన్నక, ఎలర్పక, ఎసఁగక, ఎఱుఁగక, ఎఱుఁగకుండక, ఎఱుంగకుండక, ఎఱుఁగింపక, ఎఱుంగింపక, ఎఱుకవడకయుండక, ఏఁగక, ఏయక, *ఏర్పడక (S. I. I. IV. 667, 945); ఏర్పడకుండక, ఏర్పడుదెంచినక, ఒడఁబడక, ఒడంబడక, ఒడంబఱుపక, ఒడఁగూడక, ఒందక, *ఒనరక, (S. I. I. IV. 672); ఒనరింపక, ఒప్పక, ఒలయక, ఒలియక, ఒలుకక, ఒల్కక, ఒల్లక, ఓపక, ఓర్వక, ఓయనక, కాక (* అగు), * కట్టక (S. I. I. IV. 675); కడపక, కడవక, కదియక, కదలక, కదల్పక, కనఁబడక, కప్పక, కలయక, కలుగక, కల్లక, కవియక, కఱపక, కఱవక, కాకున్నక, కాకుండక, కానక, కాంపక, (S. I. I. V. 1137); కాల్పక (చువర్ణాంత ధాతువులపై అవర్ణము చేరునపుడు చకారమునకు పకారమగును); కావక, కుడుపక, కురియక, కువలువడక, *కూడక (S. I. I. IV. 1323, S. I. I. V. 1248); కైకొనక, కొనక, కొనియాడక, కొలువక, కొల్వక, క్రంచఱక, క్రచ్చఱక, క్రమ్మఱక క్రుంగక, చదువక, చదివింపక, చనక, చనకుండక, చంపక, చలుపక, చఱవక, చాక, చాటక, చాలక (S. I. I. IV. 672); చాల్పడక, చీఱక, చూడక, చూపక, చెడక, *చెడకుండక (S. I. I. V. 1347, 1348); చెవఱక, చెప్పక, చెలఁగక, చేడ్పడక, చేయక, చేయింపక, చొఱక, డగ్గఱక, డాయక, తగక, తగులక, తడఁబడక, తడియక, * తనరక (S. I. I. IV. 945); తప్పింపక, తరికొల్పక, తఱియక, తలఁపక, తలుఁగక, తలరక, తల్లడిల్లక, తాఁకక, తాఁకకుండక, తాల్పక, తివియక, తివ్వక, తీర్పక, తీఱక, తునియక, తూలక, తెగక, తెఱలక, తెలియక, తేరక, తేలక, తొడుగక, తొడువక, తొఱఁగక, తొఱంగక, తొడితేఱక, తోడ్తేరక, త్రావక, త్రెంపక, త్రెళ్ళక, త్రోవక, దూఱక, నడపక, నడవక, నమ్మక, నవ్వుపఱుపక, * నాక (S. I. I. IV. 945, 1108); నాటక, నిండక, నిం

పఁ, నిలువఁ, నెగడఁ, నెఱయఁ, నేరఁ, పట్టికొనఁ, పట్టకుండఁ, పట్టువఱుపఁ, పట్టువడఁ, పడఁ, పంపఁ (S. I. I. IV. 737); - పఱుపఁ, పఱివఁ, పాపఁ, పాయఁ, పాఱవైవఁ, పిలువఁ, పిల్వఁ, పుచ్చఁ, పుట్టకుండఁ, పూనఁ, పూన్పఁ, పూయఁ, పెట్టఁ, పెంపఁ, పెరుంగన్, పెరుంగకుండఁ, పెలుకుఱిన్, పెలుచనన్, పెల్చనన్, పొగడన్, పొడవడన్, పొడవ్రెడన్, పొడవుసెడన్, పొరల్వడన్, పోన్, పోవన్, బడలువడన్, బడల్వడన్, బల్లనన్, బెదరన్, బొంకన్, బోరనన్, బ్రతుకన్, మగుడన్, మనుపన్, మసలన్, మాయన్, మిగులన్, మిన్నకుండన్, ముట్టన్, మెలంగన్, మెఱియన్, మెఱవన్, మేలుకొనకుండన్, మొగుడకున్నన్, మొనయన్, మోపెట్టన్, మోవన్, మ్రింగన్, మ్రుచ్చిలన్, మ్రొక్కన్, మ్రొగ్గన్, మ్రోయన్, రాన్, రావింపన్, రోయన్, లేకుండన్, లేకున్నన్, వంపన్, వక్కాణింపన్, వగవన్, వడఁకన్, వడువడన్, వనరన్, వఱలన్, వాయన్, వారింపన్, విడిపింపన్, విడువన్, వినఁబడకుండఁ, వినన్, విఱుగన్, విఱువన్, వీడ్వడన్, వెనుకన్, వెలయన్ (S. I. I. IV. 906); వెల్వడన్, వెలుఁగన్, వేఁడన్, వేల్వఁ, వైవన్, సొంపారన్.

(ఆ) కన్, కాన్, వర్ణకములతో

తత్సమములు.

ప్రస్తుతింపంగాను (S. I. I. IV. 672); సంస్తుతింపంగాన్ (S. I. I. IV. 1039).

ఆచ్చికములు.

అందఁగన్, -ఁగాన్, అద్రువఁగన్, ఆనుపంగన్, అంపఁగాన్, అనఁగన్, -ంగన్, -ఁగాన్, -ంగాన్, అనుగమింపఁగన్, అమరఁగన్, -ంగన్, అరుగంగన్ -ంగాన్, అలరఁగాన్, అలుగంగన్, అడరఁగన్, అడుగంగన్, అఱఁగన్ -ంగన్, -ఁగాన్, ఆడఁగన్, -ంగన్, -ఁగాన్, ఆరఁగన్, -ంగన్, ఆర్వఁగన్, -గాన్, ఆర్పఁగన్ -ంగన్, ఆఱఁగన్, ఈఁగన్, ఎసఁగంగన్ (S. I. I. IV. 1061); ఏర్పడఁగన్, -ంగన్, -ఁగాన్, ఏర్పడకుండఁగాన్, ఏర్పఱింపఁగన్, ఒడఁబడంగన్, ఒడఁగూడంగాన్, ఒడ్డఁగాన్, ఒత్తఁగన్, ఒందఁగన్, -ఁగన్, ఒదవఁగన్, ఒనరింపంగన్,-ంగాఁ, ఒనరఁగన్,-ంగఁ-ఁగాన్, ఒనర్పఁగఁ, ఒప్పఁగఁ-*ంగన్ (S. I. I. IV. 672, 642) ఁగాన్, ఒప్పుచుండఁగన్, ఒలువంగన్, ఒల్కఁగాన్, ఒలుకఁగన్, ఓర్వంగన్-ఁగాఁ, కడఁగంగన్, కడపఁగన్, కడవఁగన్,-ంగన్, కడవనేరఁగన్, కదియంగన్,-ఁగాన్, కదలఁగన్, కప్పఁగన్-ఁగాన్, కలయఁగన్-ంగన్, కలుగఁగన్-ంగన్, కల్గఁగన్, కవియ

గఁ, చలుపగఁ, చూచుచుండఁగఁ- ఁగాఁ, చూడఁగఁ-ంగఁ-ఁగాఁ, చూపఁగఁ, చెడకుండఁగఁ-ంగఁ, చెదరఁగాఁ, చెప్పఁగఁ-ఁగాఁ,-ంగఁ, చెప్పికొనఁగఁ, చెవుడువడఁగఁ, చేకొనఁగఁ, ఁగాఁ, చేడ్వడఁగఁ, చేరఁగఁ, -ంగఁ, చేయఁగఁ-ఁగాఁ,-ంగఁ,-ంగాఁ, చేయుచుండఁగఁ,-ంగఁ (S. I. I. IV. 737) చొరఁగఁ,-ంగఁ, డగ్గఱఁగఁ, డొల్లఁగఁ, తగఁగఁ, తనరఁగఁ-ంగఁ, తనియఁగఁ, తనుకఁగఁ, తప్పకుండఁగఁ, తప్పఁజూడఁగఁ, తప్పఁగఁ,-ఁగాఁ,-ంగఁ, తఱుగంగఁ, తఱియంగఁ, తలఁపఁగఁ,-ఁగాఁ,-ంపఁగాఁ, తలపింపఁగఁ, తలుఁగఁగఁ,-ంగఁ, తలరఁగఁ,-ఁగాఁ, తల్లడపడఁగఁ, తాఁకకుండఁ, తాల్పఁగఁ, ఁగాఁ, తిరుగంగఁ, తీర్చికొనఁగఁ, తీర్పంగఁ, ఁగాఁ, తెఱఁగఁ, తుడువఁగఁ, తునియఁగఁ,-ంగఁ,-ఁగాఁ, తునుమఁగాఁ, తూఁపఁగఁ, తూపఁగాఁ, ంగఁ, తెరలఁగఁ, తెలుపంగఁ, తెలియంగఁ, తేరఁగఁ, తొడంగినఁ, తొరఁగఁగఁ,-ంగఁ, తోఁపఁగఁ, త్రెళ్ళఁగఁ, దూ (తూ?) అంగఁ, నగుచుండఁగఁ, నగఁగాఁ,-ంగఁ, నడవఁగఁ,-ంగఁ, నమ్మఁగఁ,-ంగాఁ,-ంగఁగాఁ, నవయంగాఁ, నాఁగఁ, నిండఁగాఁ-ంగఁ, నిలుపంగాఁ, నిల్పఁగఁ, నెగడఁగఁ, నెరయఁగఁ, నెఱియంగఁ, నేరఁగఁ, పఱగంగాను (S. I. I. IV. 915), పవ్వళంగాఁ (S. I. I. IV. 1108), పట్టికొనఁగఁ, పాపంగఁ, పాపికొనంగఁ, పాయఁగఁ-ంగఁ, పాఱఁగఁ, పాలార్పఁగఁ, పుట్టఁగఁ, పుట్టకుండఁగఁ, పెట్టఁగఁ, పొగడఁగఁ, ంగఁ, పొడువఁగఁ-ఁగాఁ, పొలియంగఁ, పోరంగఁ, పోలఁగఁ-ంగఁ, పోల్పఁగఁ, పోవఁగఁ-ఁగాఁ-ంగఁ-ంగాఁ, ప్రొద్దువడఁకుండఁగఁ, బొంకఁగఁ, బ్రదుకఁగఁ-ంగఁ, మగుడింపఁగాఁ, మఱవంగఁ, మాయఁగాఁ, మాఱొకఁనఁగఁ-ంగఁ, మెచ్చఁగఁ, మెలుంగఁ, మెఱయఁగాఁ, మెఱవంగఁ, మోపెట్టఁగఁ, మ్రోయుచుండఁగఁ, మ్రోయఁగాఁ, రాఁగఁ-ఁగాఁ, రాకుండంగఁ, రోయంగఁ, వగవఁగఁ-ంగఁ, వట్టఁగఁ, వడఁకఁగఁ, వఱలఁగఁ, వారింపఁగఁ-ఁగాఁ, విడువఁగఁ, వినఁగఁ-ఁగాఁ-ంగఁ-ంగాఁ, వినుచుండంగఁ, వీఁచుచుండఁగఁ, వెగడువడఁగఁ, వెల్వడఁగఁ, వెలుంగుగాఁ (S. I. I. IV. 666, 943), వెలుఁగింపఁగాఁ, వ్రేయఁగఁ, వ్రేలంగఁ.

*ఆది. IV. 196 'రాకుండముందఱ'—ఇచట 'ఉండఁ' అనునది విశేషణత్వమును బొందినది.

ఆనంతర్యార్థకములు

ఆనంతర్యార్థకములను, అద్యతనానంతరార్థకములనియు, ఆనంతర్యార్థకములనియు, రెండువిధములుగ నేర్పఱుపవచ్చును. ఒక కార్యము జరుగుచుండఁగనే మఱియొక కార్య మారంభమయినయెడల అద్యనానంతర్యార్థక

మగును. ఒక కార్యము ముగిసినతరువాత రెండవది ఆరంభమయినయెడల కేవలానంతర్యార్థకము.

(అ) అద్యతనానంతర్యార్థకము శత్రర్థకములపై 'ఉన్న' అనుదానిని చేర్చుటవలన నేర్పడును.

అభిషేకించుచున్న, ఆక్షేపించుచున్న, రక్షించుచున్న, వర్ణించుచున్న, విలాపించుచున్న, అఱచుచున్న, ఆడుచున్న, ఏడ్చుచున్న, ఏయుచున్న, ఒప్పుచున్న, కుడుచుచున్న, క్రమ్మఱుచున్న, క్రోలుచున్న, చదివించుచున్న, చేయుచున్న, పడయుచున్న, తనరుచున్న, మెదలుచున్న, మెఱయుచున్న, వగచుచున్న, వీఁచుచున్న.

(ఆ) శత్రర్థకముపై 'ఉండ, ఉండఁగ, ఉండి' అనువానిని చేర్చుటవలనను అద్యతనానంతర్యార్థకరూప మేర్పడును.

అలంకరించుచుండ, ఇచ్చుచుండ, ఒప్పుచుండ, కురియుచుండ, కొల్చుచుండఁగ, క్రాలుచుండ, క్రోలుచుండఁగ, గ్రక్కదలుచుండ, చూచుచుండ, చెప్పుచుండ, చేయుచుండ, తల్లడిల్లుచుండ, తూలుచుండ, తొరఁగుచుండ, పొగడుచుండ, మ్రోయుచుండ, మ్రోయుచుండఁగ, వినుచునుండ, వినుచుండ, వెలుఁగుచుండ, వీఁచుచుండఁగ.

(ఇ) అంత, ఎడ, చో, అప్పుడు అనుపదములుచేరియు అద్యతనానంతర్యార్థకరూపము లేర్పడును.

ఉపయోగించుచో, దుఃఖించుచో, ఉన్నచో, కుడుచుచో, చొచ్చుచో, పలుకుచున్నచో, ఉన్నంత, ఉండునంత, చేయుచున్నంత, రోయుచున్నంత, వచ్చుచున్నంత, కావించునపుడ, చనునెడ.

(ఈ) ప్రథమ పురుష సర్వనామములతోఁగాని వానితోఁగూడిన క్రియారూపములతోఁగాని, ధాతువులతోఁ జేరి అద్యనానంతర్యార్థకరూపము లేర్పడును.

(ఆది. I. 101) గురుపత్నికిఁ గుండలంబులీఁగంటి నని మనంబున సంతోషించి చనువాఁడెదుర నొక్కజలాశయంబుఁగని.

(ఆది. I. 117) మిమ్మువీడ్కొని చనువాఁడ నెదుర నొక్క మహోత్సంబు నెక్కి చనుదెంచువాని ...ఁగని.

(ఆది. II. 27) కద్రువయు వినతయు వినోదార్థంబు విహరించువారు ...అశ్వమును గాంచిరి.

(ఆది. II. 140) ఋషుల ఋణంబుల నీఁగుచుఁ బరిభ్రమించువాఁడు వనంబులోనొక్క పల్వలంబుఁ గని.

(ఆది. IV. 124) మర్త్యలోకంబునకు వచ్చునది యెదుర. (ఆది. IV. 141) ఒక్కరుండును వనమ్మ్నులో గ్రుమ్మ్నువాఁడు ... కనియెన్.

(ఆది. IV. 162) గంగాసమీపంబునంజనువారు .. గంగానదిం గని.

(ఆది. IV. 168) వేఁటలాడుచుఁ గ్రుమ్మ్నువాఁ డపూర్వసురభిగంధం బాఘ్రాణించి ... (ఆది. IV. 202) ఏకవీరుండయివచ్చువాఁడు ... సాళ్వుండు సనుదెంచి ... తాఁకెను. (ఆది. V. 234) గోయుచు నిచ్చువారు ముందఱ; (ఆది. VII. 36) పాండునందనులు భయనంబు పోవ్రునా కొక్కనాఁ డర్ధరాత్రంబున; (ఆది. VII. 110) కల్మాషపాదుండు ... వసిష్ఠాశ్రమంబునకుం జనువాఁడు ... వసిష్ఠపుత్రుంగని; (ఆది. VII. 123) వసిష్ఠుండు నిజాశ్రమంబునకు వచ్చువాఁడు ... శక్తిభార్య నెఱుంగి (ఆది. VII. 158.) పాండవులు ..దక్షిణపాంచాలంబున కరుగువారు ముందఱ ... బ్రాహ్మణులంగని; (ఆది. VII. 162) ద్రుపదపురంబున కరుగువా రెదుర ... కృష్ణద్వైపాయనుంగని; (ఆది. VII. 270) ఇట్లక్కన్యకపెఱుందనరుగువాఁడు ముందఱ ... ఆదిదేవుంగని; (ఆర. I. 107)పాండవులు కామ్యకవనంబుఁజొచ్చువారు ... ఒక్క రక్కసుంగని; (ఆర.I. 288) దానికివిస్మయంబంది చనువాఁడు ముందఱ ... నొకవృద్ధబ్రాహ్మణుంగని (ఆర. II. 11) ప్రమదవనంబునఁ గ్రుమ్మ్నువాఁడు ... హంసావళి ... యంతరించినఁగని ... ; (ఆర. II. 168-69) వాగ్దేవీ సహితుండయి యరుగువాఁడు ...కని ... విస్మయంబంది; (ఆర. III. 217) సోమకుండును ... అమరలోకంబున కరుగువాఁడు ముందఱ ఋత్విజుంజూచి; (ఆర. IV. 78) క్రమ్మ్నఁజి వచ్చువాఁడ నాముందఱ నొక్క తపోవనంబుఁ గని.

ఇట్లే, పరిభ్రమించువాఁడు, అరుగుదెంచువారము, అరుగువాఁడు, అరుగువారు, అరుగువారము, ఉండువాఁడను, చనువాఁడు, చనువాఁడను, చూచినవాఁడు, చేయువాఁడు, పోవువారు, తిరుగునది.

కేవలానంతర్యార్థకములు.

(అ) క్త్వార్థకరూపముపై 'న' అను చానిని చేర్చుటవలన కేవలానంతర్యార్థక రూపము లేర్పడును.

తత్సమములు.

అపేక్షించిన, అభిలషించినన్, అర్పించిన, అవగోహించినన్, అస్తమించినన్, ఆక్రోశించినన్, ఆమంత్రించినన్, ఆరాధించినన్, ఆశ్రయించినన్,

ఉదయించినన్, ఉద్భవించినన్, ఉద్భవిల్లినన్, ఉపవసించినన్, ఉపసంహరించినన్, ఉపదేశించినన్, ఉపాసించినన్, కల్పించినన్, కామించినన్, కోపించినన్, జీవించినన్, దయసేసినన్ (S. I. I. IV. 737), నియమించినన్, నియోగించినన్, నిర్దేశించినన్, నిర్ణయించినన్, నివేదించినన్, నిషేధించినన్, పరిగ్రహించినన్, పరిహరించినన్, పూజించినన్, ప్రార్థించినన్, ప్రచ్ఛాదించినన్, ప్రబోధించినన్, ప్రలాపించినన్, ప్రవేశించినన్, ప్రసాదించినన్, భక్షించినన్, భేదిల్లినన్, రక్షించినన్, లంఘించినన్, వధియించినన్, వరియించినన్, వర్ణించినన్, వసియించినన్, వ్యభిచరించినన్, శపియించినన్, శోకించినన్.

ఆచ్చికములు.

అడిగినన్, అనినన్, అయినన్, ఆనతిచ్చినన్, ఆర్చినన్, ఇంకినన్, *ఇచ్చినన్ (S. I. I. IV. 939), ఈడ్చినన్, ఉండినన్, ఎగసినన్, ఎత్తినన్, ఎత్తుదెంచినన్, ఎఱుఁగినన్, ఎఱుఁగించినన్, ఏడ్చినన్, ఏతెంచినన్, ఏర్పడుదెంచినన్, ఏసినన్, ఐనన్, ఒడంబఱిచినన్, ఒడంబడినన్, ఒడిచినన్, ఒడ్డినన్, ఒనరించినన్, ఒప్పించినన్, ఒలికినన్, ఓటువడినన్, కట్టికొనినన్, కడఁగినన్, -ంగినన్, కడచినన్, కనినన్, కప్పినన్, కలసినన్, కలుగినన్, కల్గినన్, కవిసినన్, కఱచినన్, కఱపినన్, కఱపించినన్, కాంచినన్, కాఁచినన్, కావించినన్, కుట్టినన్, కుడిచినన్, కురియించినన్, కురిసినన్, కూడినన్, కొనినన్, కొన్నన్, కొనిపోయినన్, కోఱికినన్, క్రమ్మఱించినన్, క్రాంచినన్, క్రొప్పించినన్, చదివినన్, చనినన్, చనుదెంచినన్, చంపినన్, చల్లినన్, చఱచినన్, చూచినన్, చూపినన్, చెప్పినన్, చేకొనినన్, చేయించినన్, చేసినన్, చొచ్చినన్, డాగినన్, డాసినన్, తనిపినన్, తప్పినన్, తఱిగినన్, తాఁకినన్, తాల్చినన్, తిట్టినన్, తునిమించినన్, తెంచినన్, తెచ్చినన్, తొడరినన్, త్రెళ్ళివైచినన్, త్రోచినన్, నగినన్, నడచినన్, నాకినన్, నిండినన్, నిలిచినన్, నిల్చినన్, పంచినన్, పరగినన్, పలికినన్, పడసినన్, పడినన్, పఱచినన్, పఱపినన్, పఱతెంచినన్, పాపికొనినన్, పాసినన్, పాఱినన్, పుచ్చినన్, పుట్టించినన్, పుట్టినన్, పుత్తెంచినన్, పెంచినన్, పెట్టినన్, పెఱిగినన్, పొక్కినన్, పొడిచినన్, పొందినన్, పొలిసినన్, పోయినన్, పోలినన్, పోవనిచ్చినన్, ప్రాకినన్, మఱచినన్, మఱలినన్, మసలినన్, ముట్టినన్, మ్రింగినన్, మ్రొక్కినన్, మ్రొక్కించినన్, మ్రొగ్గినన్, రావించినన్, వచ్చినన్, వలసినన్, విడిచినన్, విడియించినన్, విడిసినన్, వీతెంచినన్, వెక్కినన్, వెలువరించినన్, వేఁడినన్, వైచినన్, వ్రేసినన్, సమకట్టినన్, సమసినన్.

(ఆ) ధాతువుపై 'డుక్' అను వర్ణకమును చేర్చుటవలనను ఆనం తర్యార్థకరూపము లేర్పడును.

తత్సమములు.

అపేక్షించుడుక్, ఉద్భవిల్లుడుక్, ధరియించుడుక్.

ఆచ్చికములు.

ఏయుడుక్, చూచుడుక్, చేయుడుక్, తొలఁగుడుక్, త్రెళ్ళుడుక్, నాటుడుక్, నావుడుక్ (* 'అను' ధాతువు 'నా' అయి దానిపై 'డును' చేరునప్పుడు 'వ' అగమముగా వచ్చినది); నీల్గుడుక్, నెగయుడుక్, పట్టికొనుడుక్, పట్టుడుక్, పడయుడుక్, పాయుడుక్, పుట్టుడుక్, పెట్టుడుక్, పోవుడుక్, మ్రింగుడుక్, వీఁచుడుక్, వేగుడుక్, ప్రచ్చుడుక్.

తత్సమములు.

క్త్వార్థకములు.

అతిక్రమించి, అధికరించి, అధిగమించి, అనుగ్రహించి, అనునయించి, అనుభవించి (S. I. I. IV. 1186); అన్వేషించి, అపనయించి, అపేక్షించి, అభినందించి, అభిమంత్రించి, అభ్యసించి, అర్చించి, అవకర్ణించి, అనమానించి, అవరోధించి, అవలంబించి, అవలుంచించి, ఆక్రమించి, ఆగ్రహించి, ఆచమించి, ఆదరించి, ఆదేశించి, ఆరాధించి, ఆలోకించి, ఆవిర్భవించి, ఆవేదించి, ఆశ్రయించి, ఆశ్వాసించి, ఆస్వాదించి, ఆక్షేపించి, ఉత్సహించి, ఉదయించి, ఉద్దేశించి, ఉద్భవించి, ఉద్భవిల్లి, ఉద్ధరించి, ఉపభోగించి, ఉపయోగించి, ఉపలక్షించి, ఉపశమించుకొని, ఉపసంహరించి, ఉపక్రమించి, ఉపదేశించి, ఉపార్జించి, ఉపాలంభించి, ఉపాసించి, కరుణించి, కామించి, కీర్తించి, కోపించి, గర్జిల్లి, గ్రహించి, ఘూర్ణిల్లి, చలించి, చింతించి, చిత్తగించి, జనియించి, జన్మించి, జయించి, జయింపఁబడి, జీవించి, జృంభించి, దర్పించి, దహింపఁగాఁబడి, దహించి, దుఃఖించి, దూషించి, ధరియించి, నమస్కరించి, నిగ్రహించి, నిందించి, నిద్రించి, నిద్రదేతి, నియమించి, నియమించికొని, నియోగించి, నిరీక్షించి, నిర్మించి, నిర్మించికొని, నిరూపించి, నిర్జించి, నిర్ణయించి, నిర్వహించి, నిర్వర్తించి, నిర్వేదించి, నివర్తించి, నివర్తింపించి, నివర్తింపంబడి, నివేదించి, నిశ్చయించి, నిక్షేపించి, పరాక్రమించి, పరిగ్రహించి, పరిచరించి, పరిభవింపఁబడి, పరివేష్టించి, పరిహరించి, పరీక్షించి, పశువధించి, పాలించి, పీడింపంబడి - పుచ్చి, పురస్కరించికొని, పూజించి, ప్రకటించి, ప్రార్థించి, ప్రణమిల్లి, * ప్రతిగ్రహించి (S. I. I. IV. 1186), ప్రతిష్ఠించి,

ప్రతిష్ఠాపించి, *ప్రతిష్ఠించి (S. I. I. IV. 927), ప్రతీక్షించి, ప్రబోధించి, ప్రయోగించి, ప్రవర్తించి, ప్రవేశించి, ప్రశంసించి, ప్రసాదించి, బంధించి, బంధించికొని, బాధించి, బోధింపంబడి, భక్షించి, భంగించి, భంజించి, భయంపడి, భావించి, భేదించి, భేదించికొని, భోగించి, మథించి, మర్దించి, మూర్ఛపోయి, మూర్ఛదేరి, యోజించి, రచియించి, రమియించి, రక్షించి, రక్షించికొని, లంఘించి, లజ్జించి, లక్షించి, వంచించి,వధియించి,వధించి(?), వరియించి, వరించి (?),వర్జించి,నర్ణించి, వర్ధిల్లి,వర్ధించి, వసియించి,వసించి(?), విగ్రహించి, విచారించి, విజృంభించి, విధించి(?), విభాగించి, విశ్రమించి, విశ్వసించి, విస్తరించి, *విస్తరిల్లి (S. I. I. IV. 672) శంకించి, శపియించి, శయనించి, శాసించి, శోకించి, శోధించి, శోభిల్లి, శోషించి, శ్రమంపడి, సంస్కరించి, స్థితిపడి (S. I. I. V. 66), సాధించి (S. I. I. IV. 1083).

ఆచ్చికములు.

అగలించి, అగుచుండి, అయి, అంటఁగట్టి, అంటఁగట్టించి, అంటి, అంది, అదరిపడి, అదల్చి, అదిమి, అనిచి, అంపి, అని (S. I. I. IV. 672), అమర్చి, అమర్చికొని, అరసి, అరిఁబోసి, అరిగి, అరుగుచుండి, అరుగుదెంచి, అలసి, అలరి, అలిగి, అలిగించి, అల్లి, అలుగులువడి, అడఁగి - ంగి, అడఁచి - ంచి, అడరి, అడలి, అడిగి, అడిగించి, అతి, అఱచి, ఆడి, అరసి, ఆర్చి, ఆవులించి, ఆసపడి, ఆససేసి, ఇంకి, ఇచ్చి (S. I. I. IV. 1114), ఇచ్చిపుచ్చి, ఇడి, ఇడికొని, ఇటికికొని, ఇల్లడయిడి, ఈడ్చి, ఈడ్చికొని, ఈడ్వఁబడి, ఉక్కఱతి, ఉంచి, ఉండి (S. I. I. IV. 1104, 1102, 1108, 1061), ఉడిగి, ఉడిగించి, ఉడిచి, ఉడిచికొని, ఉడిపి, ఉదరి, ఉదరిపడి, ఉనిచి, - కొని, ఉరివి, ఉలికిపడి, ఉఁది, ఊరార్చి, ఊర్చి, ఊఱడి, ఊఱడించి, ఎక్కి, ఎక్కించి, ఎక్కించికొని, ఎగచి,-కొని, ఎగసి, ఎగఁజ్రోచికొని, ఎడసాచ్చి, ఎడరి, ఎడలి, ఎత్తి, - కొని, ఎత్తించి (S. I. I. IV. 927), ఎదిరి, ఎదుఱుపోయి, ఎదిర్చి, ఎరఁగి, ఎసఁగి, ఏఁగి, ఏఁగుదెంచి, ఏచి, ఎఱుఁగి, -ంగి, ఏటువడి, ఏతెంచి, ఏది, ఏమఱి, ఏయంబడి, ఏర్పడి, ఏర్పఱించి, ఏసి, ఐ (*అగు) ఒడఁబడి, -ంబడి, ఒడంబఱిచి, ఒడిచి, ఒడఁగూర్చి, ఒడఁగూడి, ఒడ్డి, ఒంది, ఒందించి, ఒదిగి, ఒదరి, ఒనరించి, ఒనర్చి, ఒనర్చికొని, ఒప్పి, ఒప్పకుండి, ఒప్పగొని, ఒపించి, ఒలసి, ఒలువంగఁబడి, ఒల్కి, ఓటువడి, ఓడ, ఓడించి, ఓపి, ఓర్చి, ఓసరిలి, కట్టి, కట్టించి, కట్టికొని, కడఁగి, -ంగి, కడచి, కడిగి, కడిగికొని, కడుకొని, కడవఁబడి, కంది, కదలి, కని, కనుంగొని, కప్పి, కప్పంగఁబడి, కప్పికొని, కయిసేసి, కలఁగి, కలసి, కలిగి, కల్గి, కవచి, కపిమసంగి, కఱచి, కఱచికొని, కఱపి, కఱపించికొని, కఱపించి కఱపుచుండి, కాంచి, కాఁచి, కాచికొని, కారించి, కాల్చి, కావించి,

-కొని, కట్టి, కీడ్పఱిచి, కుట్టి, కుడిచి, కురియించి, కురిసి, కూడి, -కొని, కూరి, కూర్చి, కైకొని, కొనకొని, *కొని (S. I. I. IV. 992), కొనిపోయి, కొని యూడి, కొలచి (S. I. I. IV. 1084), కొలిచి, కొల్చి, కొలిపి, కొఱకి, కోరి (S. I. I. IV. 945), కోల్పడి, కాఁగిలించికొని, క్రమ్మి, క్రమ్మఱి, క్రమ్మఱించి, క్రాఁగి, క్రుమ్మఱి, క్రొచ్చి, క్రొప్పించి, గఱుకొని, గెలిచి, చదివి, చదిసి, చని, చనుదెంచి, చంపి, చంపించి, చలిపి, చల్లి, చఱచి, చఱచికొని, చాలి, చాల్పడి, చించి, చిందఱఁగేఁగి, చుట్టవచ్చి, చుట్టుముట్టి, *చూచి (S. I. I. IV. 945, 993, 1186), చూడఁబడి, చూపి, చెంది, చెడి, చెదరి, చెనకి, చెనసి, చెప్పి, చెఱిచి, * చేకొని (S. I. I. V. 63); చేడ్పడి, చేపట్టి, చేఁపి, చేరి, చేఱి (S. I. I. V. 66); చేర్చి, చేర్చికొని, చేయించి, చేయుచుండి (S. I. I. IV. 737); చేయూఁది, చేసి, చేసికొని, *చొచ్చి (S. I. I. IV. 1114, 737); చొత్తెంచి, చొనిపి, చోపి, జఱిపి, జారి, డస్సి, డాఁగి, డాఁచి, డాసి, డిగ్గి, డించి, తక్కి, తగి, తగిలి, తగిల్చి, తగులవైచి, తడఁబడి, తనరి, తనర్చి, తనిపి, తనిసి, తప్పి, తఱికొలిపి, తఱిఁగి, తఱిగి, తఱియవచ్చి, తలఁచి, -ంచి, తలంకి, తలఁగి, తలరి, తల్లడమంది, తల్లడిల్లి, తాఁకి, తాల్చి, తిగిచి, -కొని, తిని, తివిరి, తీర్చి, తుడిచి, తునిమి, తునిపి, తూఁచి, తూలి, తెక్కలిగొని, తెగి, తెంచి, తెచ్చి, -కొని, తెమల్చి, తెప్పించి, తెరలి, తెర్చి, తెలిచి, తెవులుగొని, తెఱచి, తేఱి, తొంగి, తొట్టి, తొడఁగి, -ంగి, తొడరి, తొడి, తొరఁగి, తొలఁగి, తోడుకొని, తోడ్కొని, తోకొని, తోఁచి, త్రచ్చి, త్రావి, త్రావించి, త్రిమ్మఱి, త్రుంచి, త్రెళ్ళి, త్రెస్సి, త్రొక్కి, త్రోచి కొని, త్రోచి, త్రోపించి, దా(తా?)చి, ది(తి?)గిచి, దెసచెడి, దొలిచి, దొల్చి, నగి, నడచి, నడపి (S. I. I. V. 1014); నడపుచుండి, నమ్మి, నమ్మించి, నలి చేఁగి, నవసి, నవ్వి, నించి, నిండి, నిలిచి, నిల్చి, నిలిపి, -కొని, *నిల్పి (S. I. I. IV. 1061) నీర్గి, నెరసి, నెలకొని, నేర్చి, నొడివి, పగగొని, పంచి, పట్టి, పట్టికొని, పట్టువడి, పడవైచి, పడి, పడసి, పదరి, పదపడి, పదంపడి, పనిపూని, పనివి, పనిచి, పనుపడి, పన్ని, పంచి, పరఁగి, పఱతెంచి, పరికించి, పల్కి, పఱిచి, పఱచి, పఱచికొని, పఱతెంచి, పాచి, -కొని, పాడి, పాతికొని, పాపి కొని, పాసి, పాఱి, పాఱవైచి, పిలిచి, పిల్చి, పిలువంగఁబడి, పిలుపఁబడి, పిలి పించి, పుక్కిలించికొని, పుచ్చికొని, పుచ్చి, *పుట్టి (S. I. I. IV. 672); పుట్టించి, పూని, -పూని, పూన్చికొని, పూసి, పూన్చి, పెంచి, *పెట్టి (S. I, I. IV. 1114, 1248), పెట్టికొని, * పెట్టించి (S. I. I. IV. 1114), పెరికి, పెనఁగి -ంగి, పెనచి, పెరిగి, పెల్కిఱి, పెఱికి, -ంచి, పెఱికికొని, పెఱిగి, పొంగి, పొడిచి, -కొని, పొంది, పొలిచి, పోయి, పోరి, పోలి, పోవుచుండి,

పోసి, బమ్మరిల్లి, బయల్వడి, బలసి, బెదరి, బెరసి (S. I. I. IV. 1098), బొబ్బిడి, బ్రదికి, మగుడి, మంచి, మంతనంబుండి, మన్నించి, మలుంగి, మల్ల పఱిచికొని, మఱచి, మసంగి, మాయించి, మాల్కొని, మిగిలి, మించి, ముంచి, ముట్టి, -కొని, ముడిఁగి, ముడిఁచి, మూసికొని, *మెచ్చి (S. I. I IV. 675); మెఱసి, మేలుకని, మేల్కని, మొగిచి, మొనసి, మొఱిఁగి, మోచి, మోచికొని, మోపించికొని, మోపెట్టి, మ్రంది, మ్రింగి, మ్రైమఱచి, మ్రుచ్చిలి; మ్రొక్కి, మ్రొక్కించి, మ్రొగ్గతిల్లఁబడి, మ్రోసి, రేఁగి, రోసి లెక్కించి, లేచి, *వచ్చి (S. I. I. IV. 1083) వండి, వండించి, వంతఁగూరి, వంది, వందురి, వగచి, వచ్చి, వడఁకి, -ంకి, వడిగొని, వలసి, వలచ్చి, వాంచి, వారించి, వార్చి, *విడిచి, (S. I. I. IV. 1098); విడిచిపుచ్చి, విడిచిపెట్టి, (S. I. I. V. 1114), విలిచికొని (S. I. I. V. 1123), విలిచి (S. I. I. IV. 929), విలిసి (S. I. I. V. 1113); విలిసికొని (S. I. I. IV. 1114); విడిపించి విడువఁబడి, విడిసి, విదిల్చి, విని, విరిసి, విఱిగి, వీఁగి, వీఁచి, వీడొక్కని, వెదకి, వెనుదగిలి, వెలువడి, వెన్నడి, వెల్వడి, వెలువఱించి, వెలుఁగించి, వేంచేసి యుండి (S. I. I. IV. 1104); వేచి, వేఁటవచ్చి, వేఁడి, వెల్చి, వైచి, వ్రచ్చి, వ్రాలి, వ్రేలి, వ్రేసి, సమకట్టి, సమకట్టికొని; సమకట్టించి, సిగ్గువడి.

వ్యతిరేకక్త్వార్థకములు.

తత్సమములు.

అతిక్రమింపక, అతిక్రమిల్లక, అనుభవింపక, అపేక్షింపక, ఆదరింపక, ఆస్వాదింపక, ఉపయోగింపక, ఉపేక్షింపక, ఊహింపక, చింతింపక, నియోగింపఁబడక, పరీక్షింపక, పరిగ్రహింపక, బంధింపంగఁబడక, భక్షింపక, భయంపడక, భీతిల్లక, భేధింపక, పరిల్లక, విచారింపక, విశ్వసింపక, శంకింపక, శాసింపఁబడక, శోకింపక.

ఆచ్చికములు.

అందక, అనక, అమర్పక, అలయక, అలుగక, అడలక, అడ్డుగక, ఆడక, ఆరగింపక, ఈక, ఉంచక, ఉండనీక, ఉడుగక, ఊఁక, ఊఁడక, ఎడతెగక, ఎడఁబడక, ఎఱుంగింపక, ఎఱుకపడక, ఏమఱక, ఏయక, ఏర్పడక, ఏవగింపక, ఒడంబడక, ఒనరింపక, ఒసర్పక, ఒప్పక, ఒల్లక, ఓడక, ఓపక, ఓర్వక, కడఁగక, కడవక, కడలనేరక, కదలక, కనువెందక, కాక, (*అగు), కానీక, కానక, కావక, కూడక, కొనక, కోఱక, క్రమ్మఱింపక; చదువక, చనుదేరక, చలుపక, చాలక, చూడక, చూపక, చెడక, చేకొనక, చేయక, చొరక, చొలయక, చొలవక, తగక, తడయక, తనియక, తనుకక, తలఁపక,

ంపక, తప్పక, తఱుగక, తలంకక, తీర్పక, తెగక, తేరక, తొలఁగక, నమ్మక, నవయక, నాక (*అను), నేరక, పడక, పడయక, పంపక, పరికింపక, పలుకక, పాయక, పుచ్చికొనక, పుచ్చక, పూనక, పోక, పోవక, ప్రేరేఁపక, ప్రోవక, బెగడక, బెదరక, మంచక, మడవక, మఱుఁగక, మఱువక, మసలక, మానక, ముట్టక, మెచ్చక, మొనయక, మోమోడక, రాక (*వచ్చు), రోయక, లేక (*ఇల్), లోఁగక, వగవక, వదలక, వారక, విడువక, వినక, వెక్కక, వేఁడక, వేల్వక, సైఁపక.

(అ) వ్యతిరేకక్రియార్థకములపై ద్రుతమును కానంబడుట కలదు:—

(ఆది. II. 142) అనుపమదుష్కృతుల మగుట నాధారములే, కను సంతానచ్ఛేదంబున ప్రేలెదము. (ఆది. V. 12) కాఱడవిఁబఱచు మృగముల నూరడకన్ దిగిచి.

(ఆ) ఆర. (II. 18) చొరకముందర—ఇచ్చట 'చొరక' విశేషణత్వమును బొందియున్నది.

చేదర్థకములు.

(అ) 'ఏని' వర్ణకముతో:—

అగునేనిఁ, అయ్యెనేనిఁ, అంటేనిఁ, ఇచ్చిరేనిఁ, ఇచ్చునేనిఁ, ఉండుదేనిఁ, ఉండినేనిఁ, ఎఱుంగుదురేని, ఎఱిఁగిరయేని, ఒడఁబడవేనిఁ, ఓడుదువేనిఁ, ఓపుదేనిఁ, ఓపుదురేనిఁ, కలదేనిఁ, కలిగిరేనిఁ, కలవయేనిఁ, దయయుఁగలవేనిఁ, కాదేనిఁ, కూర్తేనిఁ, కానియెదేనిఁ, చనిరేనిఁ, చంపితిమేనిఁ, చెప్పెనేనిఁ, చెప్పకుండిరేనిఁ, చేయఁడేనిఁ, చేసితిరయేనిఁ, చొచ్చితిమేనిఁ, తొలంగెనేనిఁ, నమ్మనేనిఁ, నమ్మదేనిఁ, పట్టితేనిఁ, పడసెనేనిఁ, పెఱిగిరేనిఁ, వచ్చెదరేనిఁ, వలతయేనిఁ, వలయునేనిఁ, విడిచితేనిఁ, విడిచిరేనిఁ, ప్రతిపాలించిరేని (S. I. I. IV. 1133).

*'ఏని' వర్ణకములోని తుది ఇత్వమునకు లోపమును కలుగును. ఏతేఁ, ఓపవేఁ, తీర్చితేఁ, వత్తురేఁ, పోయెదవేఁ.

(ఆ) 'నాఁడు' పదముతో:-

అనుగ్రహింపనినాఁడు, ఇచ్చునాఁడు, ఒడఁబడనినాఁడు, కానినాఁడు, కావించునాఁడు, చేయనినాఁడు, తలఁచిననాఁడు, తీర్పనినాఁడు, పోవనినాఁడు; రానినాఁడు, లేనినాఁడు.

XIII. క్రియా ప్రకరణము

మూఁడవభాగము

సమాపక క్రియలు

1. వర్తమానకాలము

ప్రథమపురుషము

• 1. వర్తమానక్రియావిశేషణములపై ఈ క్రింది ప్రథమపురుష సర్వనామములను చేర్చుటవలన ప్రథమపురుష వర్తమానక్రియలేర్పడును.

	ఏక.	బహు.
మహద్వాచకము.	వాఁడు	వారు
మహతీవాచకము.	అది	వారు
మహతీతరామహద్వాచకము.	అది	అవి

ఉదాహరణములు:—

మహద్వాచకము—ఏకవచనము.

రచియించుచున్న వాఁడు, ఇచ్చుచున్న వాఁడు, ఉన్న వాఁడు, చేయుచున్న వాఁడు.

మహన్మహతీవాచకములు—బహువచనము.

అభినందించుచున్న వారు, ప్రకాశించుచున్న వారు, అగుచున్న వారు, కోఱుచున్న వారు, క్రుమ్మఱుచున్న వారు, వగచుచున్న వారు, వెడకుచున్న వారు, పెరుఁగుచున్న వారు.

మహతీతరామహద్వాచకములు—ఏకవచనము.

ఆనుకరించుచున్న యది, ఆచరించుచున్న యది, వర్ధిల్లుచున్న యది, అగుచున్న యది, ఉన్న యది, ఏడ్చుచున్న యది, ఏర్చుచున్న యది, ఒప్పుచున్న యది, క్రుమ్మఱుచున్న యది, తడుపుచున్న యది, పెరుగుచున్న యది, వచ్చుచున్న యది.

మహతీతరా మహద్వాచకములు—బహువచనము.

అగుచున్న యవి, ఉన్న యవి, చలువుచున్న యవి.

* రచించుచున్నాఁడు, రచించుచున్నారు, రచించుచున్నది, రచించుచున్నవి, వంటి కేవల డుఙ్, రు, ది, వి, లు అంతమందు గలిగి పూర్వస్వరము

నకు దీర్ఘమువచ్చినరూపములు 11-వ శతాబ్దమున కానరావు. 'ఉన్నది' అను రూపమున్నదిగాని, అది విధ్యర్థమందు కనఁబడుచున్నది. కేవల వర్తమానార్థమందు లేదు. ముద్రితప్రతులయందు వర్తమానార్థమున (ఆది. V. 75.) ఉన్నది; (ఆది. VII. 72.) ఉన్నది; (ఆది. V. 204.) ఉన్నది; (సభా. I. 50.) వర్తిల్లుచున్నది, అని కనఁబడుచున్న రూపములు విచార్యములు.

వర్తమానకాలము—మధ్యమపురుషము.

2. మధ్యమపురుషమున వర్తమానకాల క్రియావిశేషణములపై ఈ క్రిందివానిని చేర్చుటవలన వర్తమానకాల మధ్యమపురుషక్రియారూప మేర్పడును.

	ఏక.	బహు.	
మహత్తు	వాఁడవు.	వారలరు.	మహదమహత్తు
అమహత్తు	దానవు.	వారలరు.	
	దానవు.	వారలరు.	

మహత్తు— ఏకవచనము.

ఆపాదించుచున్న వాఁడవు, ఉన్న వాఁడవు.

అమహత్తు—ఏకవచనము.

ఉన్న దానవు.

అమహత్తు—బహువచనము.

ఉదాహరణములు లేవు.

*చేయుచున్నావు, చేయుచున్నారు వంటి రూపములు 11-వ శతాబ్దమున లేవు.

వర్తమానకాలము—ఉత్తమపురుషము.

3. ఉత్తమపురుషమున వర్తమానార్థక క్రియావిశేషణములపై ఈ క్రిందివానిని చేర్చుటవలన ఉత్తమపురుష వర్తమానకాల క్రియారూపములు సిద్ధించును.

	ఏక.	బహు.	
మహత్తు	వాఁడను	వారము.	మహదమహత్తు
అమహత్తు	దానను	వారము.	
	దానను	వారము.	

మహత్తు—ఏకవచనము.

వర్తిల్లు చున్న వాఁడన్, ఉన్న వాఁడన్, చేయుచున్న వాఁడన్.

అమహత్తు—ఏకవచనము.

ఉన్నదానన్, ఉన్నదానను.

మహదమహత్తులు—బహువచనము.

ప్రతీక్షించుచున్నవారము, ఉన్నవారము.

* చేయుచున్నాను, చేయుచున్నాము వంటిరూపములు 11-వ శతాబ్దమునఁ గానరావు.

-దు ప్రత్యయము తద్ధర్మార్థకమైనను వర్తమానార్థమునను వాడఁబడినది. 'చలుపుదయ్య ... నేపింతె ... చింతింతె ...' (సభా. I. 26).

II. భూతకాలము—ప్రథమపురుషము.

I. భూతకాల ప్రథమపురుష క్రియారూపములు రెండురీతులుగా ఏర్పడుచున్నవి.—(i) భూతకాలక్రియాజన్య విశేషణములపై ప్రథమపురుష సర్వనామములు చేరుటవలన (ii) మూఁడులింగముల యేకవచనమందును మహతీతరామహద్ బహువచనమునందును ధాతువుపై 'ఎను' వర్ణకము చేరుటవలనను మహన్మహత్తుల బహువచనమునందు ధాతువుపై 'ఇరి' వర్ణకము చేరుటవలనను.

	ఏక.	బహు.	
మహత్తు	వాఁడు, అతండు	వారలు, వారు	మహన్మహతీ
అమహత్తు	అది, అది	వారలు, వారు. అవి.	

ఉదాహరణములు.

మహత్తు.—ఏకవచనము.

ఉత్సహించినవాఁడు, ధరియించినవాఁడు, ఐనవాఁడు, నేర్చినవాఁడు, వచ్చినవాఁడు, కట్టినవాఁడు, ఎఱుంగినవాఁడు, ఎగచినయాతండు.

మహన్మహతీ—బహువచనము.

కందినవారలు, ఉద్భవించినవారు, ప్రభవించినవారు, పుట్టినవారు.

అమహత్తు—ఏకవచనము.

ఆచరించినయది, అయినయది, ఐనయది, చూచినయది, తగిలినయది నోచినయది, పడసినయది, పోయినయది.

మహతీతరామహద్—బహువచనము.

అయినయవి, నిలిచినయవి, పడయంబడినయవి, పడసినయవి, నడిన యవి.

II.	ఏక.	బహు	
మహత్తు	ఎను	ఇరి }	మహన్మహతీ
అమహత్తు	ఎను }	ఇరి }	
	ఎను	ఎను	మహతీతరామహత్తు

ఉదాహరణములు.

మహదమహత్తుల—ఏకవచనము.

మహతీతరామహద్—బహువచనము.

తత్సమములు.

అతిశయిల్లెఁ, అనుకరించెఁ, అనునయించెఁ, అనువిభంచెఁ, అనురాగిల్లెఁ, అపహరించెఁ, అపేక్షించెఁ, అభ్యసించెఁ, ఆచరించెఁ, ఆదరించెఁ, ఆపాదించెఁ, ఆశ్రయించెఁ, ఉచ్చరించెఁ, ఉదయించెఁ, ఉద్భవించెఁ, ఉద్భవిల్లెఁ, ఉద్ధరించెఁ, ఉపదేశించెఁ, ఉపార్జించెఁ, ఉపేక్షించెఁ, కీర్తించెఁ, చింతించుచుండెఁ, జయించెఁ, దయసేసెఁ, దహించెఁ, దీవించెఁ, నిద్రవోయెఁ, నియోగించెఁ, నిర్గమించెఁ, నిర్వహించెఁ, నిశ్చయించెఁ, పరిగ్రహించెఁ, పూజించెఁ, ప్రణమిల్లెఁ, ప్రతిగ్రహించెఁ, ప్రతిష్ఠాపించెఁ, ప్రబోధించెఁ, ప్రభవించెఁ, ప్రవర్తిల్లెఁ, ప్రసాదించెఁ, ప్రస్తుతించెఁ, ప్రార్థించెఁ, భజించెఁ, భీతిల్లెఁ, భేదిల్లెఁ, యజియించెఁ, రచియించెఁ, రక్షించెఁ, లంఘించెఁ, వధియించెఁ, వరియించెఁ, వర్తిల్లెఁ, వర్ధిల్లెఁ, వసియించెఁ, వితర్కించెఁ, విలసిల్లెఁ, విశ్రమించెఁ, విస్తరించెఁ, విస్తరిల్లెఁ, శయనించెఁ.

అయ్యెఁ, అందెఁ, అదలెఁ, అదిమెఁ, అనిచెఁ, అనియెఁ, అనఁగఁబడియెఁ, అరిగెఁ, అరుగుదెంచెఁ, అలిగెఁ, అల్లెఁ, అవియించెఁ, అవిసెఁ, అడఁగెఁ,-ంగెఁ, ంగెను, అడిగెఁ, అఱచెఁ, ఆడెఁ, ఆనతిచ్చెఁ, ఆర్చెఁ,-ను, ఇచ్చెఁ,-ను, ఉంచెఁ, ఉండెఁ,-ను, ఉడిగెఁ, ఉడిగించెఁ, ఉనిచెఁ, ఉలిసెఁ, ఊగెఁ, ఊఁకార్చెఁ, ఎత్తెఁ, ఎగచెఁ, ఎగసెఁ,-ను, ఎత్తికొనియెఁ, ఎత్తెఁ, ఎఱుగించెఁ,-ంగించెఁ, ఎఱుఁగెఁ,-ంగెఁ, ఎఱుంగింపవలసెఁ, ఎఱుఁగఁజెప్పెఁ, ఎసగెఁ, ఎసగుచుండెఁ, ఏఁగుదెంచెఁ, ఏఁగెఁ, ఏడ్చెఁ,-ను, ఏతెంచెఁ, ఏర్పడియెఁ, ఏసెఁ,-ను, ఒడంబడియెఁ, ఒడిచెఁ, ఒడఁగూడెఁ, ఒందెను, ఒనరించెఁ,-ను, ఒనరెఁ, ఒప్పెఁ,-ను

ఓటువడియెఁ, ఓర్చెఁ,-ను, కట్టికొనియెఁ, కడఁగెఁ,-ంగెన్, కడిగెఁ, కందెఁ, కదిసెఁ, కదలెఁ, కనియెఁ,-ను, కనంబడియెఁ, కప్పెఁ, కప్పికొనియెఁ, కమరెఁ, కలఁగెఁ,-ంగెఁ, కలఁచెను, కలిగెఁ, కల్గెఁ, కవిసెఁ, కఱచెఁ, కఱపించెఁ, కఱపెఁ, కాంచెఁ, కాఁచెఁ, కానంబడియెన్, కాల్చెన్, కావించెఁ, -ను, కావించికొనియెఁ, కీడ్పఱచెను, కుడిచెఁ, కుందెఁ, కురియించెన్, కురిసెన్, కూడఁబెట్టెన్, కూడెన్, కూలెన్, కొనియెన్,-ను, కొనిపోయెన్, కొనియాడెన్, కోఁతెన్, కోటికొనియెన్, కోల్పడియెన్, కాఁగిలించికొనియెన్, క్రమ్మఱియెన్, క్రమ్మఱిచెన్,-ంచెన్, క్రాఁగెన్, క్రాచెన్, క్రాలెన్, క్రుంకెన్, చదివెన్, చదివించెన్, చనియెన్,-ను, చనుదెంచెన్, చంపెన్, -ను, చాఁటెన్, చూచెన్, చూపెన్, చెప్పెన్,-ను, చెలఁగెన్,-ను,-ంగెఁ, చెఱుపఁబడియెన్, చెఱిచెన్, చేకొనియెన్, చేసెన్, చేరెన్, చేయించెన్, చేసికొనియెన్, చొచ్చెన్, చొనిపెన్, జడిసెన్, తడిపెన్, తడసెఁ, తనిపెన్, తప్పెన్, తఱిగెన్, తలఁచెఁ తలంచెన్, తలకొనుదెంచెన్, తాఁకెన్, తాకుదెంచెన్, తాఁచెన్, తాల్చెన్, తిగిచెన్, తిరిగెన్, తివిరెన్, తూలెన్, తెంచెన్, తెచ్చెన్, తెల్పెన్, తేఱెన్, తొడఁగెన్,-ంగెఁ, తొఱఁగెన్, తొలంగెన్, త్రావెన్, త్రెళ్లెన్, త్రెస్సెన్, త్రోపించెన్, దొరకొనియెన్, నగియెన్, నించెన్, నిండెన్, నిలిపెన్, నిల్పెన్, నెగసెన్, నెగయుదెంచెన్, నెగడెఁ, నేర్చెన్, పంచెన్,-ను, పట్టికొనియెన్, పట్టువడియెన్, పట్టెన్, పడియెన్, పడయఁగవలసెన్, పడసెన్, పనిచెన్, పర్వెన్, పలికెన్, పల్కెన్, పఱగెన్ పఱచెఁ,-ను, పఱపెన్, పఱతెంచెన్, పాచెన్, పాపెన్, పాసెన్, పాఱెన్, పిల్చెన్, పుచ్చెన్, పుట్టెన్, పుట్టించెఁ, పుత్తెంచెన్, పూనెన్, పెట్టెన్, పెట్టికొనియెన్, పెట్టించెన్, పెండ్లియయ్యెన్, పెనఁగెన్, పెనిచెన్,-ను, పెరిగెన్, పొంగెన్, పొడసూపెన్, పొడిచెన్, పొడమెఁ, పోయెన్, పోలెన్,-ను, పోల్చెన్, పోవుదెంచెన్, బయల్వడియెన్, మఱచెన్, మసలెన్, మాసెన్, మించెన్, మిన్నకుండెన్, మెచ్చెన్, మొనసెన్, మోపెట్టెన్, మ్రొక్కెన్, మ్రోయించెన్, మ్రోసెన్, రావించెఁ, వందఱిలాడెన్, వందెన్, వచ్చెన్, వడఁకెన్, వదలెఁ, వలసెఁ, వారించెఁ, విఱ్చెఁ, విడచెఁ, విడిచిపుచ్చెఁ, విడిపించెఁ, విడిచెఁ, విఱ్చెఁ, వినఁగబడియెన్, వినంబడియెఁ, వినియెఁ, వినిచెన్, విన్చెఁ, విరియించెఁ, వీఁచెఁ, వీడ్వడియెఁ, వీతెంచెఁ, వెలువడెఁ, వెల్వడియెఁ, వెలుఁగెఁ,-ంగెఁ, వెలసెఁ, వేఁడెఁ, వేల్చెఁ, వేల్వఁగాఁబడియెఁ, వైచెఁ, సమకట్టెఁ, సమకూఱెఁ.

లఘువులయిన రెండక్షరములతోఁగూడిన 'డిగు, తగు, తెగు, నగు, ఱడు, చెడు, పడు, అను, కను, కాను, చను, మను, విను' అను ధాతువులపై

భూతార్థక ప్రథమపురుషైక వచనక్రియా ప్రత్యయము చేరునప్పుడు దాని క్త్వార్థకరూపములపైఁ జేరునుగాని, ధాతువులపైఁ జేరదు. అనఁగా ఆ రూపములు డిగియెఁ, తిగియెఁ, నగియెఁ, ఇడియెఁ, చెడియెఁ, అనియెఁ, కనియెఁ, కొనియెఁ, చనియెఁ, మనియెఁ, వినియెఁ-అనియే యుండునుగాని, 'డిగెఁ, తగెఁ, తెగెఁ'-మొదలగు రూపములను పొందవు. 'కనెఁ' అని ముద్రిత భారతములో నొకచోట ప్రయోగముకాన్పించుచున్నది గాని అది సరియైన పాఠముకాదు.

మహన్మహతీ—బహువచనము.

అభినందించిరి, అభిషేకించిరి, అర్పించిరి, ఆదరించిరి, ఆరాధించిరి, ఆశ్వాసించిరి, ఉదయించిరి, ఉద్భవించిరి, ఉపేక్షించిరి, కల్పించిరి, కీర్తించిరి, దీవించిరి, నమస్కరించిరి, నిర్జించిరి, నిర్మించిరి, నిర్వర్తించిరి, పరిగ్రహించిరి, పూజించిరి, ప్రవేశించిరి, ప్రశంసించిరి, వధియించిరి, వధియింపించిరి, వరియించిరి, వర్ణించిరి, విశ్రమించిరి, వేష్టించిరి.

అయిరి, అందిరి, అనిచిరి. అనిరి, అరిగిరి, అరుగుదెంచిరి, అడిచిరి, ఆడిరి, ఆర్చిరి, ఇచ్చిరి, ఉండిరి, ఉడిగిరి, ఊతార్చిరి, ఎక్కిరి, ఎత్తికొనిరి, ఎదురువచ్చిరి, ఎఱుంగిరి, ఏఁగుదెంచిరి, ఏఁగిరి, ఏర్చిరి, ఏతెంచిరి, ఏసిరి, ఐరి, ఒడ్డిరి, ఒనరించిరి, ఒప్పిరి, ఓడిరి, కదలిరి, కనిరి, కప్పిరి, కలంగిరి, కఱపిరి, కాంచిరి, కాలిరి, కొనిరి, కోరిరి, కోల్పడిరి, క్రాఁగిరి, క్రొచ్చిరి, క్రొవ్విరి, చనిరి, చనుదెంచిరి, చలిపిరి, చిలికిరి, చూచిరి, చూపిరి, చొందిరి, చెప్పిరి, చేసిరి, చొచ్చిరి, తనరిరి, తాఁకిరి, తెంచిరి, తొడఁగిరి, తొరగిరి, తోఁచిరి, నగిరి, నడచిరి, నిల్చిరి, నిలిపిరి, పంచిరి, పడసిరి, పడిరి, పఱగిరి, పలికిరి, పల్కిరి, పల్కరించిరి, పఱచిరి, పాఱిరి, పుట్టిరి, పుత్తెంచిరి పూనిరి, పెంచిరి, పెనఁగిరి, పొగడిరి, పొడిచిరి, పోయిరి, పోరిరి, పోరాడిరి, బడికిరి, మగుడిరి, మసలిరి, మిన్నకుండిరి, మెఱసిరి, మొనసిరి, మ్రొక్కిరి, రోసిరి, వందిరి, వగచిరి, వచ్చిరి, వాంచిరి, విడిచిరి, వెలువడిరి.

* ఈ క్రిందివి భూతకాల క్రియారూపము లయినను భూతకాలమందే ఆ కార్యము జరుగుచుండు ననుటను తెలుపును.

ఏకవచనము.

రచియించుచుండెన్, విచారించుచుండెన్, విహరించుచుండెన్, అగుచుండెన్, అనుచుండెన్, అడుగుచుండెన్, ఎసగుచుండెన్, ఒనరించుచుండెన్, ఒప్పుచుండెన్, కుడుచుచుండెన్, చలుపుచుండెన్, చూచుచుండెన్, చేయు

చుండెన్, జరుగుచుండెన్, తిరుగుచుండెన్, తేలుచుండెన్, వెరఁగుచుండెన్, మ్రొగ్గుచుండెన్, వగచుచుండెన్, వనరుచుండెన్, వెఱచుచుండెన్.

బహువచనము.

అగుచుండిరి, అనుచుండిరి, కఱచుచుండిరి, క్రుమ్మఱుచుండిరి, చేయుచుండిరి, ఒత్తుచుండిరి, పొగడుచుండిరి, మ్రొక్కించుచుండిరి.

భూతకాలము—మధ్యమపురుషము

(అ) మహదమహత్తులయందును.

క్త్వార్థకరూపములపై ఏకవచనమున 'తివి' బహువచనమున 'తిరి.' ఏ వచనమున 'తివి' వర్ణములోని 'వి'కి లోపము కలుగుచుండును.

ఉదాహరణములు—ఏకవచనము.

అనుభవించితి, ఆరాధించితి, ఉద్భవిల్లితి, గర్జిల్లితి, జయించితి, బోధించితి, మతిదప్పితి, వధియించితి, వసియించితి.

అయితి, అయితివి, అంటి, అంటివి (నుకారాంత ధాతువులపై తివర్ణకము పరమయినప్పుడు నత్వమునకు ణత్వమును, తకారమునకు టకారమును అవును.) అరిగితివి, అల్లితివి, అడిగితి, ఇచ్చితి, -వి, ఇప్పించితివి, ఎక్కితివి, ఎఱుంగించితి, ఐతివి, ఒడంబడితివి, ఒడిచితి, ఒడ్డితి, ఒనరించితి, ఓటువడితి, ఓర్చితి, కంటి, కడఁగితి, కఱచితి, కఱపితి, కొంటివి, క్రొవ్వితి, చనుదెంచితివి, చంపితి, చలిపితి, చూచితివి, చూపితి, చెప్పితివి, చెఱచితి, చేకొంటి, చేసితి, -వి, చేసికొంటివి, చొచ్చితివి, తప్పితి, తలంచితి, -వి, తలుఁగితివి, తాల్చితి, తొడంగితి, నించితి, పంచితి, పట్టువడితి, పట్టితి, పడితి, -పడితి, పడసితివి, పలికితి, -వి, పల్కితి, పుచ్చితి, పుట్టితి, పెంచితి, పెట్టితి, పొగడితివి, పోయితి, పోలితి, ముంచితి, మఱచితి, మసలితి, వగచితి, వచ్చితి, -వి, వారించితి, వింటి, -వి, వెఱచితి.

బహువచనము.

ఉపేక్షించితిరి, ఐతిరి, ఎఱుఁగితిరి, ఎఱుంగితిరి, చేసితిరి, తాల్చితిరి, పంచితిరి, పడసితిరి, పలికితిరి, వగచితిరి, వచ్చితిరి.

(ఆ) భూతార్థక క్రియాజన్య విశేషణములపై ఈ క్రిందివానిని చేర్చుట వలనను భూతకాల మధ్యమపురుషక్రియ లేర్పడును.

	ఏక	బహు	
	వాఁడవు	వారలరు	మహదమహత్తులు
మహత్	దానవు	వారలరు	
అమహత్తు	దానవు	వారలరు	

మహత్తు—ఏకవచనము.

దండించినవాఁడవు, చేసినవాఁడవు, పెట్టినవాఁడవు.

*తక్కిన రూపములకు 11-వ శతాబ్దమున ఉదాహరణములు కానరావు.

భూతకాలము.

ఉత్తమపురుషము.

(i) క్త్వార్థకరూపముపై మూఁడు లింగములయందును ఏకవచనమున 'తిని' వర్ణకమును బహువచనమున 'తిమి' వర్ణకమును చేర్చుటవలన, ఉత్తమ పురుష భూతకాలక్రియారూపము లేర్పడును. ఏకవచనమున 'తిని' వర్ణకము లోని 'ని' లోపించుచుండును.

ఉదాహరణములు.

మహదనుహత్తుల యందు ఏకవచనము.

అనుకరించితిఁ, అనుగ్రహించితిఁ, ఉపయోగించితిఁ, ఉపేక్షించితిఁ, దుఃఖించితిఁ, పరిభ్రమించితిఁ, నర్థించితిఁ.

అయితిఁ, అంటిఁ, -ని, అలిగితిఁ, ఇచ్చితిఁ, -ని, ఉండితిఁ, -ని, ఎగవఁబడితిఁ, ఎదిరితిఁ, ఎఱుఁగితిఁ, -ంగితిఁ, ఏతెంచితిఁ, ఏసితిఁ, ఐతిఁ, -ని, ఒడంబడితిఁ, ఓటువడితిని, ఓడితిఁ, కంటిఁ, -ని, కడఁగితిఁ, కఱచితిఁ, కఱపించితిఁ, కఱపితిఁ, కాంచితిఁ, కావించితిఁ, కోరితిఁ, కోల్వడితిఁ, చనుదెంచితిని, చదివితిఁ, చూచితిఁ, చూడఁబడితిఁ, చెందితిఁ, చెప్పితిఁ, చేసితిఁ, -ని, తలచితిఁ, తాల్చితిఁ, తెచ్చితిని, నిల్పితిఁ, నేర్చితిఁ, నోచితిని, పంచితిఁ, పడితిఁ, -ని, పడసితిఁ, -ని, పర్వితిని, పలికితిఁ, పల్కితి, పుచ్చితి, పుట్టించితి, పుత్తెంచితిఁ, మంటిఁ, మసలితి, మెచ్చితిఁ, రోసితి, వచ్చితి, -ని, వింటిఁ, విడిచితిఁ, విడువఁబడితిని.

బహువచనము.

అపహరించితిమి, ఉద్భవిల్లితిమి, పూజించితిమి, అయితిమి, అంటిమి, అరిగితిమి, ఆడితిమి, ఇచ్చితిమి, ఉండితిమి, ఎఱుఁగితిమి, -ంగితిమి, ఐతిమి, కంటిమి, కాఁచితిమి, కొంటిమి, చలిపితిమి, చూచితిమి, చొచ్చితిమి, తప్పితిమి, తెచ్చి

తిమి, నేర్చితిమి, పలికితిమి, పాడితిమి, పుట్టితిమి, వెనిచితిమి, వచ్చితిమి, వింటిమి, విడిచితిమి.

(ii) క్త్వార్థక రూపములవై ఈ క్రిందివానిని చేర్చుటవలనను ఉత్తమ పురుష భూతకాల క్రియారూపము లేర్పడును.

	ఏక	బహు	
మహద్వాచకము	వాఁడను	వారము	మహదమహద్వాచకము.
అమహద్వాచకము	దానను	వారము	

ఉదాహరణములు.

మహత్తు—ఏకవచనము.

పుట్టినవాఁడఁ, మరిసినవాఁడఁ, వచ్చినవాఁడఁ.

మూఁడు లింగములయందు బహువచనము.

వధియింపఁబడినవారము, వచ్చినవారము.

అమహత్తు—ఏకవచనము.

ఎఱుంగినదానను.

(iii) భవిష్యత్తద్ధర్మకాలములు.

భవిష్యత్తద్ధర్మకాలములకు వేర్వేఱుగా నియతములైన ప్రత్యయములున్న ట్లగపడదు. చేసెదను, చేసెదము, చేయుదును, చేయుదుము, చేయంగలను, చేయంగలము. చేసెదవు, చేసెదరు, చేయుదువు, చేయుదురు, చేయంగలవు, చేయును, చేయుదురు, చేసెదరు, చేయంగలరు, మొదలయిన వివిధ రూపములలో నొక్కొకటి ప్రత్యేకముగా భవిష్యత్కాలమునకుఁగాని, ప్రత్యేకముగా తద్ధర్మకాలమునకుఁగాని చెందినవి కావు. అవి ఈ రెండింటిలో నేకాలమునైనను బోధించును.

ప్రథమపురుషము.

(1) ధాతువువై ఈక్రిందివానిని చేర్చుటవలన భవిష్యత్తద్ధర్మరూపము లేర్పడును.

	ఏక	బహు	
మహత్తు	ను	దురు	మహన్మహతీ
అమహత్తు	ను	దురు	
	ను	ను	

ఉదాహరణములు.

మహదమహత్తులయందు—ఏకవచనము.

మహతీతరామహత్—బహువచనము.

అనుకరించుచుండుక, అనుగమించుక, అనుభవించుక, ఉదయించుక, ఉద్భవిల్లుక, ఉద్ధరించుక, ఉపశమిల్లుక, కరుణించుక, గుణియించుక, జన్మించుక, జయించుక, దహించుక, దూషించుక, నిగ్రహించుక, నిందించుక, పరిగ్రహించుక, పూజించుక, ప్రతీక్షించుచుండుక, ప్రవర్తించుక,-ల్లుక, భక్షించుక, భరియించుక, భరియింపఁబడుక, రక్షించుక,-ను, వధియించుక, వరియించుక, -ను, వర్తిల్లుక, వర్ధిల్లుక, వసియించుక, విలసిల్లుక, విలాపించుక.

అగుక, -ను, అగుచుండుక, అన్నక, -ను, అనుచుక, అనఁబడుక, అమరుక, -ను; అరుగుదెంచుక, అడుగుక, ఆరయుచుండుక, ఆర్చుక, ఇంకుక, ఇచ్చుక, ఈడ్చుక, ఉండుక, -ను, ఉడుగుక, -ను, ఉడుచుక, ఉనుచుక, ఎఱుఁగుక,-ంగుక, ఏఁగుక, ఏతెంచుక, ఏయుక, ఏర్చుక, ఏర్పడుక, ఒడంబడుక, ఒడుచుక, ఒడఁగూడుక, ఒందించుక, ఒనరించుక, ఒనరించుచుండుక, ఒనరుక, ఒనర్చుక, ఒప్పుక, ఒప్పుచుండుక, ఓడుక, ఓపుక, -ను, ఓర్చుక, ఔక, కడఁగుక, కదలుక, కదల్చుక, కలుగుక, కఱచుక, కాంచుక, కాఁచుక, కాఁచుచుండుక, కానంబడుక, -ంగఁబడుక, కాల్చుక, కావించుక, -ను, కూర్చుక, కొనుక, కొలువుండుక, కొలుచుక, కోరుక, క్రాఁచుక, చనుక, చంపుక, చలుపుక, చాలుక, చూచుక, చూపుక; చెడుక, చెఱుచుక, -ను, చేకొనంగఁబడుక, చేకొనుక, చేయుక, చేరును, చేయును, చేయుచుండుక; చొచ్చుక, తక్కుక, -ను, తగుక, -ను, తగులుక, తనరుక, తనుపుక, తప్పుక, తతికొల్పుక, తాల్చుక, తిరుగుక, తివురుక, తెగును, తెలుపుక, తెల్పుక, తేనేర్చుక, త్రావుక, త్రావుచుండుక, దొరకొనుక, -ను, నడచుక, నాఁబడుక; నించుక, నిండుక, నిలుచుక, నిల్పుక, నెగడుక, నేర్చుక, నేర్పుక, పట్టువడుక, పడుక, పడయుక, పదరుక, పరగుక, పర్వుక, పలుకుక, పల్కుక, పఱచుక, పాచుక, పాపుక, -ను, పాయుక, పుట్టుక, -ను, పుట్టించుక, పుత్తెంచుచుండుక, పెట్టుక, పెరుఁగుక, పెరుఁగుచుండుక, పొందుక, పోలుక, పోవుక, బ్రదుకుక, మాన్కొనుక, మఱచుక, మాయుక, మెచ్చఁబడుక, మెచ్చుక, మోక్షియుక, వగచుక, వచ్చుక, వల్చుక, వలయుక, వారించుక, విడుచుక, వినఁబడుక, -ంబడుక, విరియుక, వెలువరించుక, వెలుంగించుచుండుక, వెలుఁగుక, -ను; వెలయుక, వెలయించుక, వెఱచుక, వ్రచ్చుక, సమకట్టుక, సమకూఱుక, సుడియుక, సైఁచుక.

మహన్మహతులు

బహువచనము

'దురు' ప్రత్యయము చేరునప్పుడు చుకారాంత ధాతువుల తుది చు వర్ణమునకు లోపమును, 'దురు'లోని దకారమునకు తకారమును వచ్చును. 'చ్చు' అంతమందుగల ధాతువులకు 'దురు' చేరునప్పుడు 'చ్చు' లోపించి 'దురు' లోని 'దు'కు బదులుగా 'త్తు' నిలుచును. అనుస్వారముపై వచ్చు తురు, దురు, లు త్రు, ద్రు, లుగా మాఱుటయుఁగలదు. నకారాంత ధాతువులమీఁద నది 'ంద్రు' 'ండ్రు' లుగ కూడ మాఱును.

ఉదాహరణములు.

అనుచరింతురు, అనుభవింతురు, ంత్రు, అపేక్షింతురు, ఆదరింతురు, ఉత్సహింతురు, ఉదయింతురు, ఉద్ధరింతురు, ఉపజీవింతురు, ఉపయోగింతురు, కీర్తింతురు, క్రీడింతురు, జయింతురు, జీవింతురు, నిర్జింతురు, నివేదింతురు, పరిచరింతురు, పరిహరింతురు, ప్రవర్తిల్లుదురు, ప్రసాదింతురు, ప్రాపింతురు, భక్షింతురు, భయంపడుదురు, భేదిల్లుదురు, రక్షింతురు, వధియింతురు, వర్ణింతురు, వర్తిల్లుదురు, వర్తింతురు, వసియింతురు, విచారింతురు, విమోహింతురు, విహరింతురు.

అందుదురు, అందురు, అంద్రు, అల్లుదురు, అడంగుదురు, ఇత్తురు, ఈఁగుదురు, ఉండుదురు, ఏఁగుదురు, ఒడంబడుదురు, ఒందుదురు, ఒనరింతురు, ఓడుదురు,ఓపుదురు, కాంతురు, కూర్తురు, కొందురు, కొలుతురు, కోరుచుండుదురు, కోరుదురు, క్రుమ్మరుచుండుదురు, చత్తురు, చదివింద్రు, చనుదెంతురు, చలుపుచుండుదురు, చూతురు, చూపుదురు, చెప్పుదురు, చెఱుతురు, చేయుదురు, చేయుచుండుదురు, తగుదురు, తొలంగుదురు, త్రాపుదురు, త్రోతురు, నడతురు, నమ్మదురు, నేర్తురు, పడుదురు, పడయుదురు, పలుకుదురు, పాతురు, పాయుదురు, పుట్టుదురు, పెట్టుదురు, పొందుదురు, పోదురు ('దురు' చేరునప్పుడు 'పోవు' ధాతువులోని 'వు'అనుదానికి లోపము కలుగును.), పోలుదురు, మంద్రు, మంతురు, మన్నింతురు, మెత్తురు, రోయుదురు, రోయుచుండుదురు, వత్తురు, వలతురు, విడిపింతురు, విడుతురు, వెఱతురు, సైఁతురు.

(ii) ప్రథమపురుష మహన్మహతీ బహువచనమునందు 'దురు' కు బదులుగ ఎదరు అనుదానిని చేర్చుటవలసను, భవిష్యత్తద్ధర్మరూపము లేర్పడును:—కడఁగెదరు, పలికెదరు, పోయెదరు, పచ్చెదరు.

(iii) మహదమహత్తుల ఏకవచనమందును మహతీతరామహద్ బహువచనమందును, 'ఎడును', 'ఎడిని' వర్ణకములు చేరి భవిష్యత్తద్ధర్మార్థక క్రియారూపము లేర్పడును.

అయ్యెడున్, అరిగెడున్, ఎఱుఁగెడున్, ఒప్పెడున్, కానంబడియెడున్, కొనియెడున్, పడియెడున్, పుట్టెడున్, పోయెడున్; ఆడెడిన్, చూపెడిన్, చేసెడిన్, పోయెడిన్, మఱుఁగెడిన్.

(-డిన్ రూపములు సందేహాస్పదములు-డిన్ రూపములకును, డున్ రూపములకును గొంచమర్థభేదము గలదేమో.)

iv. తద్ధర్మార్థక క్రియావిశేషణములపై ప్రథమపురుష సర్వనామములు చేరియు భవిష్యత్తద్ధర్మరూపము లేర్పడును.

రక్షించువాఁడు, ఉండువాఁడు, చేకొనువాఁడు, చేయువాఁడు, తగువాఁడు, పుట్టెడువాఁడు, వచ్చువాఁడు, వేఁడువాఁడు; ఉండువారు; చేయువారు, తగువారు, వర్తిల్లువారు, వచ్చువారు; ఉండెడునది; ఉండునవి, చేయునవి.

భవిష్యత్తద్ధర్మకాలములు.

మధ్యమపురుషము.

(i) మధ్యమపురుష ఏకవచనమందు మూఁడు లింగములందును ధాతువులపై 'దు'వర్ణకమును చేర్చుటవలన భవిష్యత్తద్ధర్మార్థక క్రియ లేర్పడును. బహువచనమున ప్రథమ పురుషమునందువలెనే 'దురు'ను చేరును. 'దు'పై 'పు' చేరుటయుఁ గలదు. 'దు' రూపములు ప్రాచీనములై యుండును. తక్కిన నియమములు ప్రథమపురుషమునందువలెనే యుండును.

కీర్తింతువు, జయింతు, నించింతువు, రక్షింతు, వధియింతు.

అగుదు, అగుదువు, ఓపుదువు, ఓపుదు, కాంతు, తలంతువు, నిలుపుదు, నేర్తు, పడయుదువు, పరికింతు, పలుకుదు, పల్కుదు, ప్రోతు, వలఁతు, సలుపుదు.

(ii) ధాతువులపై 'ఎదు' వర్ణకమును చేర్చుటవలనను భవిష్యత్తద్ధర్మార్థక మధ్యమపురుష ఏకవచన రూపము లేర్పడును. 'ఎదు'పై 'అవు' కూడఁజేయుచుండును. 'ఎదు' రూపములు ప్రాచీనములు. వీని బహువచన రూపములు ప్రథమపురుషమునందువలెనే 'ఎదరు' చేర్చుటవలన కలుగును.

ప్రసాదించెదు, ఉండెదు, ఏఁగెదు, ఏఁజ్చెదవు, ఒనరించెదు, కుడిచెదు, చేసెదు, పలికెదు, పొగడెదు, పోయెదు, పోయెదవు, రోసెదు, వైచెదు.

-దు, ఎద, ప్రత్యయములు వర్తమాన, భూత, తాచ్ఛీల్య, సాతత్యాద్యర్థములందు వచ్చుచుండును: "ఏను జరయను రాక్షసి నిష్పరమున చదుకమును బాయకుండుదు సంతతంబు; నీకు నిష్టంబు సేయంగ నెమ్మితోడఁ గోరుచుండుదు నది సమకూరె నేఁడు (సభా. I. 150).

భవిష్యత్తద్ధర్మకాలములు.

ఉత్తమపురుషము.

తద్ధర్మార్థక విశేషణములపై 'దును' చేరుటవలన ఏకవచన రూపమును, 'దుము' చేరుటవలన బహువచనరూపమును కలిగి భవిష్యత్తద్ధర్మకాలమును బోధించును. 'దును'లోని 'ను' లోపించుటయుఁ గలదు.

ఏకవచనము.

ఆరాధింతున్, ఆస్వాదింతున్, జయింతున్, నయింతున్, నిగ్రహింతున్, పరిగ్రహింతున్, భక్షణసేయుదున్, భయమందుచుండుదున్, భరియింతున్, రక్షింతున్, వధియింతున్, వధింతున్, వరియింపఁ బడుదున్, వర్తిల్లుదున్, విచారింతున్, విస్తరింతున్, విహరించుచుండుదున్, హరింతున్, అగుదున్, -ను, ఇత్తున్, ఉండుదున్, ఉడిగింతున్, ఒడంబడుదున్, ఒడుతున్, ఒనర్తున్, ఓడుదున్, కఱపుదున్, కాంతున్, -ను, కావింతున్, -ను, కొందున్, -ను, క్రమ్మఱింతున్, చనుదెంతున్, చలుపుదున్, చూచుచుండుదున్, చూడవలతున్, చూడనోపుదున్, చూతున్, చూపుదున్, చెప్పుదున్, చెఱుతును, చేయుదున్, -ను, చేయుచుండుదున్, చేసికొందున్, తన్పుదున్, తప్పుదున్, తలఁతున్, -ంతున్, తాల్తును, తునుముదున్, తెత్తున్, తొలఁగుదును, త్రిమ్మరుదున్, త్రోతున్; నెగడుదున్, నేర్తున్, పడుదున్, పడయుదున్, -ను, పడయనేర్తున్, పలుకుదున్, పఱతున్, పాతున్, పాపికొందున్, పాయుదున్, పుత్తున్, పోదున్, -ను, పోపుదున్, ప్రోతున్, మెఱయుదున్, మ్రొక్కుదున్, రానేర్తున్, వగతును, వత్తున్, వలతున్, విందున్, విడుతున్, వినవలతున్, వినుపింతున్, వెఱతున్.

బహువచనము.

జయింతుము, దూషింతుము, నిపాతింతును, నిగ్రహింతుము, నిర్జింతుము, నిర్వహింతుము.

అగుదుము, అరుగుదెంతుము, ఓడుదుము, కాంతుము, చలుపుదుము, చూపుదుము, చేకొందుము, నేర్తుము, పరిమాఱుతుము, విందుము, విడుతుము, వెఱతుము, వెఱపింతుము.

(ఆర. II. 255) "ఏమేము మున్ను పూజింపుదుము రుద్రు నిందని వేడ్క" అను పాఠము నన్నయకాలపుభాష కాదు. 'పుదుము, పుదురు, పుదును' మొదలగు రూపములు నందిమల్లయ్య ఘంటసింగయ్యల వరాహపురాణమునాఁటివఱకును భాషలోనికి చేరినట్లగపడదు. పై పద్యపాదమునకు వ్రాత ప్రతులలో—

"ఏమేమ మున్ను పూజింతుము రుద్రుని-నిందనివేడ్క"
"ఏమేము మున్ను పూజింతుము రుద్రు-నిందనుచువేడ్క"
అను పాఠములు కాన్పించుచున్నవి, ఈ రెండింటిలో నేదియో యొకటి నన్నయవ్రాసిన పాఠమైయుండును.

(ii) ధాతువుపై ఏకవచనమున 'ఎదను,' బహువచనమున 'ఎదము' అనువానిని చేర్చుటవలనఁగూడ భవిష్యత్తద్ధర్మార్థక ఉత్తమపురుష క్రియారూపము లేర్పడును.

ఏకవచనము.

జన్మించెదఁ, దుఃఖించెదను, ధరియించెదఁ, నిర్మించెదఁ, పరిగ్రహించెదఁ, పరిభ్రమించెదఁ, భక్షించెదఁ, రచియించెదను, వరియించెదఁ, వివరించెదన్.

అయ్యెదఁ, అరిగెదఁ, అడిగెదఁ, ఆడెదను, ఇచ్చెదఁ, ఇడియెదఁ, ఉండెదఁ, ఉడిగించెదఁ, ఉడిపెదఁ, ఎఱుఁగించెదఁ, -ంగించెదఁ, ఏఁగించెదఁ, ఒనరించెదఁ, ఒనర్చెదఁ, ఓర్చెదఁ, కడఁగెదఁ, కప్పెదఁ, కావించెదఁ, క్రక్కించెదఁ, చనియెదఁ, చెప్పెదఁ, చేయించెదఁ, చేసెదఁ, తీర్చెదఁ, తెచ్చెదఁ, తొడఁగెదఁ, పంచెదఁ, పడియెదను, పుత్తెంచెదఁ, పుట్టెదఁ, పొడిచెదఁ, వగచెదఁ, వచ్చెదఁ, విడిచెదఁ, వేఁడెదన్.

బహువచనము.

జీవించెదము, వసియించెదము.

అయ్యెదము, ఉండెదము, కొనిపోయెదము, చూచెదము, చేసెదము, తెచ్చెదము, పుట్టెదము, పెట్టెదము, పోయెదము, వచ్చెదము, వ్రేలెదము.

(iii) తద్ధర్మార్థక విశేషణములపై ఈ క్రిందివానిని చేర్చుటనలనను భవిష్యత్తద్ధర్మార్థక ఉత్తమపురుషరూపము లేర్పడును.

	ఏక.	బహు.	
మహత్తు	వాఁడను	వారము	
అమహత్తు	దానను	వారము	మహదమహత్తులు
	దానను	వారము	

పుంలింగము—ఏకవచనము.

చేయువాఁడఁ, వచ్చువాఁడఁ, ఈఁగలవాఁడఁ.

మహదమహత్తులు—బహువచనము.

అగువారము, ఉడుగువారము, చేకొనువారము, చేయువారము, త్రచ్చువారము, పలికెడువారము, కావంగలవారము, చేయంగలవారము.

అనహత్తులు—ఏకవచనము.

చేయుదానన్, -ను.

నామక్రియలు.

విశేష్యములపై కొన్ని ప్రత్యయములు చేరి క్రియలుగా నేర్పడుచుండును. ఇవి సాధారణముగా మూఁడు కాలములకును జెందియుండును. వీనిని తద్ధర్మక్రియలనియుఁ జెప్పవచ్చును. ప్రథమపురుషమునందు క్రియలుగా నుపయోగపడునప్పుడు విశేష్యముల కెట్టిమార్పును కలుగదు. అప్పుడు వానిని విశేషణములనియు ననవచ్చును, కాని, ఉత్తమ మధ్యమ పురుషములందు నామముల అంత్యాక్షరమునుబట్టి ఈ క్రింది ప్రత్యయములను జేర్చినయెడల నామక్రియ లేర్పడును.

	ఉత్తమపురుషము.		మధ్యమపురుషము.	
	ఏక	బహు	ఏక	బహు
అకారాంతములు	ను	అము	వు	అరు
ఇకారాంతములు	ని	అము	వి	అరు
ఉకారాంతములు	అను	అము	అవు	అరు

ఉదాహరణములు.

అకారాంతములు.

ఉత్తమపురుష ఏకవచనము.

ఆరాధ్యను, ఇతరను, కృశన్, చరణను, చిత్తను, తనూజన్, -ను, దూతన్, -ను, దేవదూతన్, ధర్మేతరన్, పూర్వదత్తన్, భర్తను, (ఏక) వస్త్రను, విశ్వకర్మను, విహీనను.

మధ్యమపురుష ఏకవచనము.

అన్వితవు, అభివంద్యవు, అభ్యర్చితవు, అవినీతవు, అసురపు, తనూజవు, దేవతవు, ప్రసూతవు, బాలవు, పుణ్యదేవతవు, పెద్దవు, బేలవు, భర్తవు, భామవు, భార్యవు, మనోహీనవు, లోచనవు, వస్త్రవు, వివశవు.

ఇకారాంతములు.

ఉత్తమపురుష ఏకవచనము

అశుచిని, కామచారిణిని, కార్యార్థిని, కీర్తిని, -చారిణిని, దాసిని, ధర్మపత్నిని, పతిన్, పత్నిన్, పుత్రార్థిని, పుత్రిణిని, -మతిని.

మధ్యమపురుష ఏకవచనము.

అభిశంకివి, అర్థివి, -అశివి, అశుచివి, అహీవి, కార్యార్థినివి, గతివి, ఘాతినివి, తపస్వివి, దాసివి, దేవివి, దుర్మతివి, దేవర్షివి, ధర్మబుద్ధివి, -నిధివి, పక్షివి, పతివి, పత్నివి, -బుద్ధివి, బ్రహ్మచారివి, భక్షివి, భావినివి, -మతివి, -మూర్తివి, రాజర్షివి, రాక్షసివి, -శీలివి, శుచివి.

ఉకారాంతములు.

ఉత్తమపురుష ఏకవచనము.

అంధుడఁ, -ను, అధికుండఁ, అనుజుండన్, -అశుండఁ, ఆహూతుండను, ఇంద్రుఁడఁ, -ండఁ, -ఁడను, ఇష్టుండఁ, కుశలుఁడన్, -కృత్యుఁడఁ, కృతార్థుండఁ, -ను, గృశుండఁ, కృష్ణుఁడన్, -గతుండను, తనయుండన్, నియుక్తుండను, తక్షకుఁడన్, -తేజుఁడన్, దర్శనుండను, దక్షుండఁ, దాసుండఁ, దుఃఖితుండను, - దేహుండన్, ద్రోణుండన్, ధన్యుఁడన్, నందనుఁడన్, -ను, నియుక్తుండను, నిరతుండన్, నిశ్చింతుఁడను, నిష్ఠురుండను, పరాజితుండన్, పరుండను, పుత్రుండఁ, పూరుఁడను, పూర్వజుండఁ, -ప్రయత్నుండన్, ప్రసిద్ధుండఁ, -బలుఁడన్, -ండఁ, బలాఢ్యుఁడఁ, భక్తుండఁ, -ఁడను, భక్షితుండఁ, భరద్వాజుండఁ, భీతుఁడఁ, భీముండన్, భీష్మండఁ, ముఖ్యుండఁ, మూర్ఛితుండన్, -యుతుఁడను, -ండను, యుధిష్ఠిరుండన్, -రథుండన్, రాజను, రాజనుతుఁడను, రురుండన్, -లలాటుండను, -విదుండఁ, విప్రుఁడఁ, విమనస్కుండను, విముక్తుఁడఁ, -ండ, -వివశుఁడన్, విస్మితుండన్, -ను, విహీనుండను, వీరుండఁ, వేదవిదుండఁ, వైదర్భుండఁ, శిష్యుండఁ.

అనుంగన్, కూఁతుఱఁ, కొడుకఁ, చెలియలఁ, పామను, వెడఁగఁ.

మధ్యమపురుష ఏకవచనము.

-అదుఁడవు, అంధుఁడవు, అనుగతుండవు, అనుజుండవు, అనుమతుండవు, అభిషిక్తుఁడవు, -ండవు, అర్హుఁడవు, -ండవు,అవలంబనుండవు, అవహితుండవు, అవినీతుఁడవు, - అశనుండవు, ఉరగమవు, కారణమవు, కుశలుఁడవు, -కృత్యుఁడవు, కృశుఁడవు, కోవిదుఁడవు, క్రూరుఁడవు, -ండవు, క్రోధుండవు, గతుండవు, గుణుండవు, తేజుఁడవు, -దయుండవు, దయాళుండవు, దక్షుండవు, దివ్యుండవు, దివ్యపురుషుండవు, దేవముఖుండవు, ధరుండవు, ధర్మవిదుండవు, ధర్మశీలుండవు, ధర్మజుండవు, ధ్యేయుండవు, ధ్వజమవు, నరుఁడవు, నిత్యుండవు, నిధానంబవు, నిపుణుఁడవు, నియతుఁడవు, నిరతుండవు, నిర్దయుండవు, నిర్మత్సరుండవు, నిరతుండవు, నిష్ఠితుండవు, పరమేశ్వరుండవు, పరిగ్రహుండవు, పరుఁడవు, -ండవు, పాత్రుండవు, పుత్త్రుండవు, పురాణపురుషుండవు, పురుషుండవు,

పూజ్యుఁడవు, -ండవు, ప్రగల్భుఁడవు, ప్రణయుండవు, ప్రతికూలుండవు, ప్రతిజ్ఞుండవు, ప్రభుండవు, ప్రవృత్తుండవు, ప్రసన్నుఁడవు, -ండవు, ప్రసిద్ధుండవు, ప్రియుఁడవు, -ండవు, బలుఁడవు, -ండవు, బలాఢ్యుఁడవు, బలవంతుఁడవు, బాలుఁడవు, బుద్ధిమంతుఁడవు, భక్తుఁడవు, భక్తుకుండవు, భీతుండవు, భూతుఁడవు, భూషణుఁడవు,- బ్రహ్మచర్యస్థుండవు, బ్రాహ్మణుండవు, భోజనుఁడవు, మనస్కుండవు, మనుష్యుండవు, మనుష్యాదుఁడవు, మయుండవు, మహాత్ముఁడవు, మహాధ్వజమవు, మహానుభావుఁడవు, మహాపురుషుండవు, ముఖుండవు, మూర్ఖవు, యజ్ఞపురుషుండవు, యుతుడవు, రక్షకుండవు, రక్షోపరుఁడవు, రాక్షసుండవు,రోషుఁడవు, వర్జితుండవు, వామనుండవు, వాహనంబవు, వాహుండవు, -విదుఁడవు,- ండవు, విధేయుఁడవు, వినీతుఁడవు, విప్రుఁడవు, విభక్తుఁడవు, విముక్తుఁడవు, వివర్ధనుండవు,-విషయుండవు, విష్ణుండవు, వీర్యుండవు, వృద్ధుఁడవు, శాంతుఁడవు, శీలుఁడవు, -ండవు.

ఒక్కరుండవు, కూఁతుఱవు, పాఱుండవు, వేల్పవు, నెయ్యుండవు, నేర్పుకాఁడవు.

అకారాంత, ఇకారాంత, ఉకారాంతములు.

ఉత్తమపురుష బహువచనము.

అసమర్థులము, ఆదిమునులము, కృతార్థులము, గతులము, త్రాణులము, త్రాతలము, ధారులము, ధన్యులము, ధారుణీసురులము, పత్నులము, -పాతులము, పితరులము, పితామహులము, పుత్త్రులము, పురుషులము, బలులము, మంత్రులము, యుతులము, లుబ్ధులము, విముక్తులము, విశేషితులము, వేశ్యలము, శక్తియుతులము.

మధ్యమపురుష బహువచనము.

అర్థులరు, అవధానులరు, అస్త్రవిదులరు, ఆరాధ్యులరు, తాపత్యులరు, -ధరులరు, ధర్మమూర్తులరు, ధర్మవిదులరు, నిత్యులరు, పూజ్యులరు, ప్రశస్తులరు, ప్రియులరు, బాహులరు, బుద్ధులరు, మహాసత్త్వులరు, -మార్గులరు, -యుతులరు, రమ్యులరు, రహితులరు, రక్షితులరు, వర్ధులరు, వినీతులరు, విప్రులరు, విముక్తులరు, వీర్యవంతులరు, వృత్తులరు.

ప్రార్థనార్థకము.

(అ) ప్రార్థనార్థక క్రియలు మధ్యమపురుషమునందే యుండును. ఏకవచనమున 'ము' వర్ణకమును, బహువచనమున 'ఁడు' 'ండు' లను ధాతువు మీఁద చేర్చుటవలన ప్రార్థనార్థక క్రియారూపము లేర్పడును. ఏకవచనమున

మువర్ణకమునకు లోపమును గలుగును. ప్రత్యయములు చేరునప్పుడు చుకారాంత ధాతువుల చకారమునకు పకారము వచ్చును.

ఏకవచనము.

అనుగ్రహింపుము, అనుభవింపుము, అపసయింపుము, అపహరింపుము, ఆచరింపుము, ఆచరింపు, ఆరాధింపుము, ఉద్యోగింపుము, ఉపయోగింపుము, ఉపసంహరింపుము, ఉపక్రమింపుము, ఉపదేశింపుము, కరుణింపుము, చిత్తగింపుము, జన్మింపుము, జయింపుము, దయయొనర్పుము, దయసేయుము, దయసేయు, నియోగింపుము, నిర్మింపు, -ము, నిర్వహింపు, పరిగ్రహింపు, -ము, పాలింపుము, ప్రకాశింపుము, పూజింపుము, ప్రార్థింపుము, ప్రబోధింపుము, ప్రసాదింపు, -ము, భక్షింపు, భజియింపుము,భరియింపుము,రచియింపు, -ము, రక్షింపుము, రక్షించికొనుము, వధియింపుము, వరియింపు, -ము, విస్తరింపు, విహరింపుము.

అగుము, అవ్వుము, అందుము, అనుము, అమర్పుము, అరుగుము, అడుగుము, ఆడుము, ఆనతిమ్ము (‘చ్చు’ అంతమందుగల ధాతువుల ‘చ్చు’ నకు ప్రార్థనార్థమున ఏకవచనమున ‘మ్ము’ బహుళముగా ఆదేశమగును), ఆర్పుము, ఇమ్ము, ఇప్పించికొమ్ము (కొనుము, కొన్ము, కొమ్ము), ఉండుము, ఉండనిమ్ము, ఉండు, ఉండఁజేయుము, ఉడివింపుము, ఉడుగుము, ఎక్కుము, ఎఱుఁగింపుము, -ంగింపుము, ఎఱుంగు; ఎఱుఁగు, -ము, ఏఁగుము, ఏయుము, ఏలుము, ఒడఁబడుము, -ంబడుము, ఒడిచికొమ్ము, ఒనరింపుము, ఒనర్పు, -ము, ఒప్పగొనుము, ఒసగును, కమ్ము (*అగు), కడఁగుము, -ంగుము, కడిగికొనుము, కనుము, కలుగింపు, కలుగుము, కఱపు, కావింపు, -ము, కావుము (చుకారాంత ధాతువులపై ప్రార్థనార్థక ప్రత్యయములు చేరునప్పుడు వాని తుది చకారమునకు వకారమగును), కొను, -ము, కోరికొనుము, కౌఁగిలింపుము, క్రమ్మఱుము, క్రమ్మఱింపుము, చనుదెమ్ము, చనుము, చలుపుము, చఱుపుము (*చఱు), చుమ్ము, చువ్వో, చూవె, చూ (ధాతువు ‘చూ’ అయి ఉండవలెను. దానిపై ‘ము’ చేరఁగా ‘చూము’ అయి, ఆద్యక్షరము హ్రస్వముకాఁగా, ముపర్ణమునకు ద్విత్వము కలిగినది. అట్లే ‘ఎ’ అను ప్రశ్నార్థక ప్రత్యయము ప్రార్థనార్థకముగ నిలచి, చూ+ఎ అని కాఁగా, వకారాగమము కలిగి ‘చూవె’ అను రూపమును, ఆద్యక్షరమునకు హ్రస్వమును, అందుచేఁ వకారమునకు ద్విత్వమును కలిగి ‘చువ్వో’ అను రూపమును ఏర్పడినవి. ‘చూ’ అను ధాతురూపమే ప్రార్థనార్థకముగను ఉపయోగపడినది), చూచుమండుము, చూడు, -ము, చూపు, -ము, చెడకు, చెప్పికొనుము, చెపుము, చెప్పు, -ము, చేకొనుము, చేయుము, చేయింపుము, చేసికొమ్ము, తనుపుము, తనరుము, తలఁపుము,

-ంపుము,తలుంగుము, తీర్పు, తొడఁగుము, తొలంగుము, నమ్ముము, నిలువుము, నిలుము (*నిలు), నిల్పుము, నిలుపుము, పడయుము, -ము, పనుపు -ము, పంపు, -ము, పరగుము, పఱపుము, పాయుము, పుచ్చుము (బహుళమనుటచే ఇచట 'చ్చు' నకు 'మ్ము' రాలేదు), పుట్టుము, పూన్పుము, పెట్టు, -ము, పెన్పు, మనుము, మఱపుము, మార్పుము, రమ్ము (*వర్), రావింపుము, లెమ్ము (*ఎళ్ = లే + ము), వగవుము, వారింపుము, విడిపించికొమ్ము, విడువుము' విను, -ము, విన్పు, వెల్పడుము, వెలుగింపు, వేఁడుము, సమకట్టుము, సైఁపుము.

బహువచనము.

ఉత్సహింపుఁడు, ఉపయోగింపుఁడు,-ండు, ఉపదేశింపుఁడు, కరుణింపుఁడు, పురస్కరింపుఁడు, ప్రార్థింపుఁడు, -ండు, ప్రసాదింపుండు, రక్షింపుఁడు, వధియింపుఁడు, వర్తిల్లుచుండుఁడు, విచారింపుఁడు, విజయంచేయుండు.

అగుఁడు, అనుఁడు, అరుగుఁడు, -ండు, ఆనతిండు, (*ఈ), ఇండు, ఉండుఁడు, -ండు, ఉడుగుఁడు, -ండు, ఎక్కుఁడు, ఎఱుఁగింపుఁడు, -ంగింపుఁడు, కడఁగుండు, కాంచియుండుఁడు, కావింపుఁడు, -ండు, కావుండు, కొనుఁడు, కోరికొండు (నుకారాంత ధాతువులపై డుప్రత్యయము చేరునప్పుడు ధాతువు తుది ఉత్వమునకు లోపమును, నత్వమునకు ణత్వమును, బహుళముగా అగును), క్రమ్మఱుఁడు, చనుఁడు, చూచుచుండుఁడు, చూడుఁడు, -ండు, చెపుఁడు, చెప్పుఁడు, చేకొనుఁడు, చేకొండు, చేయుఁడు, -ండు, తలఁపుండు, పనుపుఁడు, -ండు, పన్పుడు, పుచ్చుడు, -ండు, పుట్టుఁడు, -ండు, పొగడుండు, పొండు (పో ధాతువుపై 'ండు' చేరఁగా 'పోండు' అయి ఆదిస్వరమునకు హ్రస్వము కలిగినది), పోయుండు, రండు (*వర్), విడిపింపుఁడు, వినుఁడు, -ండు, వేఁడుఁడు.

(ఆ) అత్యంత ప్రార్థనమునందు 'ము, ఁడు, ండు' లపై 'అ' కారము చేరును.

రక్షింపుమ, విజయంచేయుమ, అగుమ, ఇమ్మ, ఉండుమ, ఏఁగుమ, క్రమ్మఱుచుండుమ, చెపుమ, చెప్పుమ, చేయుమ, నిలువుండ, పాపుమ, విడువుమ, వేఁడుమ, చెపుఁడ.

ఎఱుంగింపుమా, చెపుమా, చెప్పుమా, నిశ్చయింపుమా—అని ఆత్వముతోగూడ రూపములు కలవు.

(ఇ) 'అన్న సాధకుం బిలిచి ... ... పార్థునకు ... కుడువం బెట్టకుమీ యని' —ఇచ్చట 'సంప్రార్థనార్థకాదీత్' అను ఆంధ్రశబ్ద చింతామణి సూత్రమున కుదాహరణము ముద్రిత ప్రతులయందు కానవచ్చుచున్నది. కాని, పెక్కు వ్రాఁత ప్రతులయందు 'పెట్టకుమని' అనియే యున్నది. సంప్రార్థన, మున 'ఈత్' 11-వ శతాబ్దపు తెనుఁగులో వచ్చునో రాదో విచార్యము.

(ఈ) క్రియల మధ్యమపురుష వ్యతిరేక తద్ధర్మరూపములమీఁద అయ్య, అమ్మ, ఏ, అనువానిని జేర్చుటవలనను ప్రార్థనార్థక రూపము లేర్పడును. ఉదా. చెప్పవయ్య, వినవయ్య, వినవమ్మ, ఒనర్పవే.

(ఉ) ప్రార్థనార్థక ప్రత్యయములగు 'ముడుజ్జు'లపై 'అయ్య' మొద లగునవికూడఁ జేరును. ఉదా. చెప్పుమయ్య, చెప్పుఁడయ్య.

(ఊ) 'ఉండెఁ' అనునది 'ఉండనిమ్మ' అను నర్థములో నన్నయ వాడినాఁడు. (అర. II. 210) అదియట్లుండె.

ఉభయప్రార్థనార్థకములు.

ధాతువులపై 'దము' వర్ణకము చేరుటవలన ఉభయప్రార్థనార్థక క్రియ లేర్పడును. 'చు, ంచు', అంతమందుగల ధాతువులపై 'దము' చేరు నప్పుడు 'చు'వర్ణమునకు లోపమును, 'దము'లోని దకారమునకు తకారాదేశ మును అగును. 'చ్చు' అంతమందుగల ధాతువులపై 'దము' చేరునప్పుడు, 'చ్చు'కు లోపమును, 'దము'లోని దకారమునకు ద్విత్వ తకారమును అగును.

ఉదాహరణములు.

ఉపయోగింతము, పూజింతము, అడుగుదము, అరుగుదము, ఆడు దము, ఉండుదము, ఉడిగింతము, ఏఁగుదము, ఒనరింతము, -ము, కావింతము, చూతము, -ము, చేయుదము, చేయింతము, తెత్తము, పుట్టింతము, పుత్తము, పోదము, పోవుదము.

ఆశీశ్శాపాద్యర్థకములు.

ఆశీశ్శాపార్థములందు ధాతువుపై 'ఎడఁ', 'ఎడము', 'కాక', 'తము', 'కావుతము' అనునవి చేరును.

ఎడఁ.

ఇచ్చుచుండెడఁ, ఉండెడఁ, కాచుచుండెడఁ.

ఎడము.

అరిగెడము, ఉండెడము, ఒండెడము, కాకుండెడము (ఆది. III. 181); చనియెడము, లేకుండెడము.

తము.

కావుతము.

కాక.

పాయుఁగాక, పనిసేయుంగాక (ఆది. III. 131).

విధినిషేధార్థకములు.

(అ) (i) తద్ధర్మవిశేషణములపై 'అది, వాఁడు, వారు', అను సర్వనామములను జేర్చుటవలనను;

(ii) తుమున్నంత రూపములపై వలయుఁ, అనుదానిని చేర్చుటవలనను విధ్యర్థక క్రియ లేర్పడును.

(ఆ) (i) తుమున్నంత రూపములపై 'వలవదు, రాదు, కాదు, చనదు' అనువానిని;

(ii) వ్యతిరేకక్త్వార్థములపై 'ఉండుదురు' అనుదానిని చేర్చుటవలన నిషేధార్థక క్రియ లేర్పడును.

ఉదాహరణములు.

విధ్యర్థకములు.

అది—అనుష్ఠించునది, ఉద్ధరించునది, కల్పించునది, దూషించునది, పరిహరించునది, ప్రయోగించునది, రక్షించునది, నర్తిల్లునది, వసియించునది, శాసించునది, అగునది, అందునది, అరుగునది, ఇచ్చునది, ఉండునది, ఎఱుంగునది, ఎఱుంగించునది, చెఱుచునది, చేకొనకుండునది, చేయునది, తలంచునది, నమ్మునది, నిల్పునది, నెగడునది, పల్కునది, పుచ్చునది, పుత్తెంచునది, ప్రవర్తిల్లునది, మఱచునది, వచ్చునది.

వాఁడు—చేయువాఁడు, అనుభవింపంగలవాఁడు (S. I. I. V. 1014).

వారు—చేయువారు.

వలయుఁ—అరయవలయుఁ, ఉండవలయుఁ, ఎఱుంగవలయుఁ, -ంగవలయుఁ, -ంగింపవలయుఁ, ఒడంబడవలయుఁ, కలుగవలయుఁ, కానవలయుఁ, క్రాఁగవలయుఁ, చలుపవలయుఁ, చెప్పవలయుఁ, చేయవలయుఁ, పాపవలయుఁ, పాయంగవలయుఁ, పాయవలయుఁ, పోవలయుఁ, పోవవలయుఁ, రావింపవలయుఁ; విడువవలయుఁ, తలఁపవలయుఁ, తొల్పవలయుఁ, తీర్పవలయుఁ, తేరవలయుఁ, పడయంగవలయుఁ, పలుకవలయుఁ, అనుగ్రహింపవలయుఁ, అనుభవింపఁగవలయుఁ, అపహరింపవలయుఁ, ఉదయింపవలయుఁ, ఉపదేశింపవలయుఁ, నిర్వహింపవలయుఁ, పరిహరింపవలయును, ప్రతిపాదింపంగవలయుఁ, ప్రసాదింపవలయుఁ, రక్షింపవలయుఁ, వర్జింపవలయుఁ, విచారింపవలయుఁ, శోధింపవలయుఁ.

నిషేధార్థకములు.

వలవదు—అరుగవలవదు, ఉండవలవదు, ఒడంబడవలవదు, తలంపవలవదు, నవయంగవలవదు, నెగడనలవదు, మసలవలవదు, రావలవదు, వగవ

వలవదు, వారింపవలవదు, చేయవలవదు, చొరవలవదు, అవమానింపవలవదు, గర్వింపవలవదు, లజ్జింపవలవదు, శోకింపవలవదు.

రాదు—అవమానింపరాదు, తీర్పరాదు.

కాదు—అవమానింపంగాదు, చేయఁగాదు, తప్పఁగాదు.

చనదు—తప్పంజనదు.

ఉండుదురు—అనకుండుదురు.

'ఉన్నది' అను క్రియ విధ్యర్థమం దుపయోగింపఁబడినది. అది 'ఉను' ధాతువుపై 'అది' చేరుటవలన నయిన 'ఉనునది' యొక్క సంక్షేపరూపము.

(ఆది. III. 205) దుర్జనయోధవరులకడ నుండకున్నది=ఉండకుండునది; (అది. VI. 267) భూపాలకురక్షమున్నడసి ... యూళ్ళలనున్నది ... కాని నాఁడు వనంబుల నున్క కష్టమే.

సందేహార్థకములు.

(అ) ఒ, ఓ, లు సందేహార్థమును దెలుపును.

అగునో, అయ్యెడునో, అయ్యెనో, -నో, అరుగునో, అలిగెడునో, అల్లునో, ఇచ్చునో, ఉన్నవారో, ఉండుదునో, ఉపక్రమించునో, ఏగుదాననో, ఐరో, ఒందెనో, ఓటువడియెనో, కాంచెనో, కాంతునో, కావించితినో, చేతురో, చంపితిరో, చేయునో, చేసిరో, తలంచిరో; దుఃఖించిరో, పంచిరో, పంచెనో, పడయుదునో, పడయునో, పడియెనో, పదరునో, పలుకునో, మందురో, మఱచెనో, పోయెనో, పొయిరో, మసలెనో, మసలిరో, వచ్చునో, వచ్చువాఁడో, వారింపరో, విడుచునో, సమకూఱునో.

(ఆ) క్రియలమీఁదనేకాక నామములమీఁదను సర్వనామములమీఁదను ఒ, ఓ, లు సందేహార్థమున వచ్చును.

ఇదియో, ఎట్టిదో, ఎయ్యెదియొ, ఎవ్వరో, వాఁడో, దినమొ, దివ్యులో, దేవతవో, -వో, -యో, నలుఁడో, నిక్కువంబో, భానుఁడో, భామినివో, మేఘుమొ, రథమో (ఆది. VII. 183), సురేశ్వరుఁడో, హరుఁడో, భానుఁడో, గుహుఁడో (ఆది. VII. 220) ఎవ్వఁడో యేనంశంబునవాఁడో, వానిచరితం బెట్టిదో (ఆది. VII. 235.) మీరు క్షత్రియులరో, బ్రాహ్మణులరో, మంత్రసిద్ధులరో, దివ్యులరో (సభా. I. 201) క్షోభమో, శక్తియో.

(ఇ) ఒకొ, ఒకొక్కలు చేరియు సందేహార్థమునిచ్చును. తలచునొకొ, తలంతురొకొక్క, వచ్చునొకొ, ఎఱుఁగునొకొ, ఏమఱునొకొ.

ఆశ్చర్యార్థకములు.

(అ) ఒ, ఒకొ, ఒకొక్క, అనునవి క్రియలతోఁగూడి ఆశ్చర్యమును దెలుపును.—

ఉండునొకో, ఎఱుఁగునొకో, ఏమఱునొకో, చేయునొకొ, మఱచునొకో, పాసెనోకో, వినరొకో, పుణ్యోదయమో, బలియుఁడొ.

(ఆ) 'ఏ' చేరియు ఆశ్చర్యమును దెలుపును. ఇట్లు గ్రమ్మరించునెయితఁడంచు.

ప్రశ్నార్థకములు.

ఎ, ఏ లు ప్రశ్నార్థకములయి యుండును.

అతిక్రమింతురే, అధీరులె, అన్యులె, అన్వీతులే, అరులె, అర్హుండే, అవధరించితె, అశ్రమంబె, అసంబద్ధంబులె, ఆపాదింతురె, ఉత్సహింతె, ఉద్భవిల్లఁడె, ఉపశమింపదే, కార్యమె, -ంబె,-కులుండవే, కుశలయే,-ంబె, చింతింతె, దాసినే, దూరమె, ధర్మంబే, ధర్మువె, ధర్మేతరయే, నియమించితే, నియోగించితే, పరిహరింతె, పాలింతె, పూజించితే, పూజ్యుండే, పూజార్హుఁడే, బుద్ధియె, మర్త్యుఁడే, మానుషంబె, యుక్తమె, యోగ్యుఁడె, రథంబె,రక్షింతె, రాజులె, రాజులే, రాక్షసిన, శక్తియే, శక్యమె, -ంబె, శయనింతురె, -రే, శీతమే, వర్తిల్లుచున్నె, వశమే, -ంబే, విషయమే, -ములే, వీక్షింతె, అగునె, అగునే, అగుదే, అగుదురె, -రే, అయ్యెదమె, -అయ్యెనే. అనరె, అనఁబడునే, అలవియె, అలుకకాఁడె, అడ్డమె, ఇత్తురె, ఇత్తె, ఇచ్చితిరే, ఇట్టిఁడే, -రె, -వే, ఈఁడె, ఉన్నవారె, ఉండునే, ఉండుదునే, ఉండుదె, ఉన్నె, ఉండునె, -నే, ఉండెడివారె, ఉన్నదానవే, ఉండరాదె, ఉఱదె, ఎనయె, -యే, ఎఱుంగవే,ఎఱుఁగరె, -ంగరె, ఎఱుంగుదురె, -రే, ఎఱుఁగవె, ఎఱుంగనివాఁడవే, ఎఱుఁగకున్నవారె, ఎఱుఁగనియదియె, ఎఱుంగుదె, ఐనయదియె, ఐరె, ఒడంబడుదురె, ఒనరింతె, ఒప్పునె, ఒప్పచున్నె, ఓటువడఁడె, ఓడఁడె, -రే, ఓపునె, ఓపుదురె, -రే, ఓపుదే, ఓర్వఁగలరె, కంటె, కలదె, -దే, -ఁడె, -ఁడే, -రె, -వె, -నే, -మె, కలుగునె, కల్గునే, కాకున్నె, కాఁచిరె, కాఁచిరే, కాంతురె, కాదె,-దే, కానరె, -రె, కామె, -నె, -వె, -వే,- రె, -రే, కొడుకే, కూడునే, కొలువుండుదె, కొలందియె, కొఱయే, క్రాఁగిరె, -రే, చనెదె,-దే, చన్నె, -న్నే,-నునే, -నునె, చాలరె, చిఱుతనె, చుట్టములె, చూచితె, -తే, చూచితిరే, చూడవె, చూపుదునే, చేయుదె, చేయుచుండుదె, చేయకుండునె, చేసితె, చొఱరె, తక్కనిత్తురె, తగునె, -నే, తెగడరే, తెత్తె, తొలఁగునె, త్రొక్కనె, దొరకొన్నె, నగరె, నిల్పరె, నీయదియే, నేరమియె, నేర్చునే, నేర్తునే, -రె, -రే; పడదె, -ఁడె, పడునే, పడుదునె, పడసెనె, పరికింతె, పల్కదే, పాడియె, పాయునే, పాపఁగలమే, పాఱఁడే, పుట్టదయ్యెనే, పుట్టునె, పొగడుచుండరాదె, పోరయునె, పోలునె, -నే, పోలుదురె, ప్రోతె, మఱచితే, మఱవరె, మెచ్చఁబడునే, మెత్తురె, మొనయంగలఁడే, రాదె, లగ్గే, లావె, -వే, లేదే, వచ్చిరె, వచ్చెనే,

వచ్చునే, వత్తురె, వలవదె, వలయునె, వలసెనె, -వాఁడవె, వింతయె, -యే, విడుతునే, వినవె, -వే, -రె, వెఱచితె, సమకూఱునె.

(ఆ) క్రియారూపములపై 'అయ్య' అనునది చేరియు ప్రశ్నమును తెలుపును.

పరిహరింతురయ్య, విహరింతురయ్య, వర్తింతురయ్య, అగునయ్య, అరిగెదయ్య, అలవియయ్య, అలుగుదురయ్య, కలదయ్య, కలుగునయ్య, కాదయ్య, తగునయ్య, పంచితయ్య, పోలునయ్య, మారొకొనునయ్య, సమకూఱునయ్య.

(ఇ) ఒకొ్క, ఒకొ లు చేరియు ప్రశ్నను తెలుపును.

భరియింతునొకొ్క, ఎఱుఁగనొకొ్క, వినరొకొ.

(ఈ) ప్రశ్నవాచక సర్వనామములతోడను, అవ్యయములతోడను క్రియాప్రత్యయములును క్రియలును చేరి ప్రశ్నార్థక క్రియారూపములగును.

ఎక్కడిది, ఎక్కడియది, ఎక్కడిదానవు, ఎటపోయెదు, ఎట్టిది, ఎందులదానవు, ఎవ్వడవు, ఎవ్వఁడన్, ఎవ్వరిదానవు, ఎవ్వరివాఁడవు.

(ఉ) 'కా' అనునది 'కదా' అను నర్థమున ప్రశ్నవాచకమయి 'అగు'ను ప్రత్యుత్తరము నపేక్షించును.

సమకట్టరుగా (ఆర. I. 97); రక్షింపరుగా.

(ఊ) ఏమి, ఏల అను నవ్యయములతో క్రియలు చేరి ప్రశ్నార్థకములగును.

ఏమి:—(ఆది. I. 117; ఆది. III. 211; ఆది. VI. 240; ఆది. VIII. 116).

ఏల:—(ఆది. I. 116, 156; ఆది. II. 21; ఆది. IV. 75; ఆది. VI. 142; సభా. II. 94).

'ఏమి' అనుదానికి ప్రాచీనద్రావిడరూపమగు 'ఏమ్' అనునది మూలము. హళగన్నడములోని 'ఏమ్' హొసగన్నడములో 'ఏన్, ఏను'లుగాను, అరవములో 'ఎన్న'గాను మాఱినది. 'ఏమి' ఔపవిభక్తికము కాఁగా దాని నుండి షష్ఠీవిభక్తి 'కి' వర్ణముతోఁగూడిన ఏఁటికి, ఏమిటికి, అనునవి ఏర్పడి, అవికూడ క్రియలతో కలిసి, వానిని ప్రశ్నార్థకములుగ మార్చినవి:—

ఏఁటికి—(ఆది. 5; ఆది. VIII. 298; సభా. II. 92, 133, 180; ఆర. I. 290, 294).

ఏమిటికి—(ఆది. V. 34; సభా. II. 67; ఆర. I. 137).

'ఏల' అనునదికూడ 'ఏమ్' నుండి పుట్టినదే. ఏమ్-ఏఁ-ఏల్-ఏల-అని దాని పరిణామమయి యుండును. 'ఎలొ, ఎలె' అను కర్ణాటక సంబోధనార్థక పదములు 'ఏల'తో సంబంధించినవే.

(ఆర. I. 389) దుర్బుద్ధియని యేమి సెప్పవలయు—అనుదానికి 'చెప్పవలయునా?'-అని యర్థము.

వ్యతిరేక క్రియలు.

అకారము వ్యతిరేకత్వ బోధకమై క్రియలయందు చేరును. వ్యతిరేక క్రియలు సాధారణముగా తద్ధర్మ కాల బోధకములై యుండును. ధాతువుపై ఈ క్రింది ప్రత్యయములు చేరుటచేత ఆయా పురుషములందు వ్యతిరేక క్రియ లేర్పడును.

(అ) ప్రథమపురుషము.

	ఏక.	బహు.
మహత్తు	అఁడు	అరు } మహన్మహతి
అమహత్తు	అదు }	అరు }
	అదు }	ఆవు మహతీతరామహత్తు

మధ్యమపురుషము.

అవు	అరు

ఉత్తమపురుషము.

అను	అము

ఈ ప్రత్యయములు చేరునప్పుడు 'ంచు' అంతమందుగల ధాతువుల తుది 'చు'లోని చకారమునకు పకారమగును. చుకారాంతధాతువుల అంత్య చువర్ణమందలి చకారమునకు వకారమగును.

ఉదాహరణములు.

ప్రథమపురుషము—ఏకవచనము.

మహత్తు.

అతిక్రమింపఁడు, పరిగ్రహింపఁడు, ఎఱుఁగఁడు, -ండు, -ంగఁడు, -ంగండు, ఒల్లండు, ఓపండు, కాఁడు (*ఆగు+అ+ఁడు=*అగండు, కాఁడు), కానఁడు, చూడఁడు, చేకొనఁడు, చేయఁడు, తగఁడు, పరికింపండు, నేరఁడు, -ండు, పడఁడె, పొరయండు, పోలఁడు, మెచ్చఁడు, వినఁడు, -ండు.

బహువచనము.

మహన్మహతులు.

ఉపెక్షింపరు, విమోహింపరు, ఆలింపర, ఎఱుంగరు, ఓపర,-రు, ఒల్లరు, కారు (*అగు),-ర, కానరు, చేయరు, తగరు, చాలరు, నారు, నేరరు, పడయ నేరరు, పోలరు.

అమహత్తులు.

ఏకవచనము.

జీవింపనేరదు, వరియింపదు, ఎఱుఁగరాదు (* వర్), ఒప్పదు, ఒల్లదు, ఓపదు, కాకుండనేరదు, కాదు (* అగు), చేయదు, తప్పదు, తీఱదు, నేరదు, పడదు, పడదె, పలుకదు, పాయనేరదు, పొరయదె, పోలదు, మూయదు, వినం బడదు, వినొల్లదు, సమకూఱదు.

మహతీతరామహత్తు.

బహువచనము.

ఎఱుఁగవు, ఓపవ, కావు, కావ (* అగు), తక్కవు, తగవు, చూడఁ బడవు, చేయవు, నడవవు, నాటవు, పోలవు.

మధ్యమపురుషము.

ఏకవచనమందు ప్రథమపురుష నపుంసకలింగైక వచనమునందువలె 'అవు' అనునది ధాతువుమీఁద చేరును. బహువచనమందు ప్రథమపురుష ముఁబోవలెనే 'అరు' చేరును.

ఉత్తమపురుషము.

ఏకవచనము.

అపేక్షింప, ఎఱుంగను,-ంగ, ఓప, కాను (* అగు), చేయను.

బహువచనము.

విశ్వసింపము, ఉండనోపము, ఎఱుఁగము,-ంగము, ఒడంబడము, ఒల్లము, ఓపము, కాము (* అగు).

(ఆ) వ్యతిరేక తద్ధర్మార్థక క్రియావిశేషణములపై ఈ క్రిందివానిని చేర్చుటవలనను వ్యతిరేక క్రియ లేర్పడును.

		ఏక.	బహు.	
ప్రథమపురుషము:	మహత్	వాఁడు	వారు	మహన్మహతీ
	అమహత్	అది	వారు	
		అది	అవి	మహతీతరామహత్తు

మధ్యమపురుషము:	మ.	వాఁడవు	వారలరు	మ. అమ.
	అమ.	దానవు	వారలరు	
		దానవు	వారలరు	
ఉత్తమపురుషము:	మ.	వాఁడను	వారము	మ. అమ.
	అమ.	దానను	వారము	
		దానను	వారము	

ఉదాహరణములు.

ప్రథమపురుషము.

ఒల్లకున్నవాఁడు, ఎఱుఁగనియది,-ంగనియది, నిద్రపోవనియది, లేనియది.

మధ్యమపురుషము.

తప్పనివాఁడవు.

ఉత్తమపురుషము.

ఓపనివాఁడను, కడఁగకున్నవారము.

(ఇ) తద్ధర్మార్థక సంపూర్ణ వ్యతిరేక క్రియారూపములపై 'అగు' ధాతువు నుండి యేర్పడిన క్రియారూపములు చేరియు వ్యతిరేకక్రియ లేర్పడును.

వర్తమానకాలము.

ప్రథమపురుషము—ఏకవచనము.

ఒప్పదయ్యెడుఁ.

ఉత్తమపురుషము—ఏకవచనము.

నమ్మనేరనయ్యెదను.

భూతకాలము.

ప్రథమపురుషము.

ఏకవచనము.

ఏవగింపదయ్యెఁ, కడవదయ్యెఁ, కాకున్నదయ్యె, కానఁడయ్యెఁ, పడదయ్యెఁ, పుట్టదయ్యనే, మెచ్చఁడయ్యెఁ, వినండయ్యెఁ.

బహువచనము.

చేయరైరి, పలుకరయిరి,-రైరి, వారింపరైరి.

ఉత్తమపురుషము—ఏకవచనము.

ఎఱుంగనయితిఁ, చేయనయితిఁ.

భవిష్యత్తద్ధర్మకాలములు.

ప్రథమపురుషము.

(వృష్టి) లేదవు (ఆది. IV. 248).

(ఈ) వ్యతిరేక క్త్వార్థకములపై 'ఉండు' ధాతువు క్రియారూపములు చేరియు వ్యతిరేకక్రియ లేర్పడును.

వర్తమానకాలము.

కాకున్నయది.

భూతకాలము.

పలుకకుండిన్, మిన్నకుండిన్, పలుకకుండిరి, మిన్నకుండిరి.

భవిష్యత్తద్ధర్మకాలములు.

కాకుండనేరదు.

వ్యతిరేక ప్రార్థనార్థకములు.

ఏయకేయకుము, ఓడకు, చెడకు, పోవకు, పోవకుము, పెట్టకుము, విచారింపకుము, శోకింపకను.

ఏవార్థకము.

'ఆకుమ్' అనునది ద్రావిడమున వ్యతిరేక ప్రార్థనార్థక ప్రత్యయము. కొన్ని ప్రాంతములలో 'పంచాకుము,' 'తోపించాకుము' అను రూపముల ప్రచారము కేతన కిష్టములేక యట్టి వానిని నిషేధించినాఁడు.

(1) అకారము ఏవార్థకచిహ్నము:—పర్వంబ, అట్టిఁడ, అట్టిర—మొద. ఒకప్పుడు 'ఉన్' కూడ నేవార్థక మగును: తొల్లియు వింటిని = మునుపే.

(2) ఉకారేతరాంత శబ్దములపై ఏవార్థకాకారము చేరునప్పుడు సంధి కలుగదు, యడాగమము వచ్చును:—అఱయ.

(3) ఉకారాంతశబ్దముల మీఁదను, ద్రుతాంతముల మీఁదను. ఏవార్థకాకారము చేరునప్పుడు సంధియగును:—తోడన, మొదలన, పర్వంబమొద.

(4) సముచ్చయార్థక 'ఉన్' ప్రత్యయముపైఁగూడ ఏవార్థకాకారము చేరును:—ఒక్కఁడున.

(5) క్రియారూపముల మీఁదను ఏవార్థకాకారము చేరును:—చేసియ, చేయకయ.

(6) సంపూర్ణక్రియలపై ఏవార్థకాకారముచేరి 'తప్పక, బొత్తిగా' అను నర్థముల నిచ్చును:—

అగునకాదె, చేయునకాదె, మెచ్చఁడ, వినఁడ, ఆలింపర, ఓపర, ఓపవ, కార, కావ మొద—(ఆది. II. 128) తలంపఁడ యొక్కనాఁడు ... భావి భయప్రవిఘాత కృత్యములో; (ఆది. IV. 95) సత్యంబుతో సరియుఁగావ; (ఆది. V. 176) తనువుపై తోలును నోపవ భేదింపంగ; (ఆది. V. 90) పురాణములందు సెప్ప విందుమ యపత్యమేలని; (ఆది. VI. 257) ఏను మీదానఁగాన, యొరులధనమ.

సముచ్చయార్థకము.

(1) 'ఉఁ' అనునది సముచ్చయ చిహ్నము:—తన కిష్టుఁడుఁ సహాధ్యాయుఁడుఁ.

(2) 'ఉఁ' అనునది ఆనంతర్యార్థమునుగూడ బోధించును:— చేయుటయుఁ, చెప్పుటయుఁ-మొద.

(3) ప్రస్తుతము మనము వాడనిచోట సముచ్చయార్థకమైన 'ఉఁ' కాన్పించును. కన్నడమునఁగూడ ఇట్టి సంప్రదాయము కనఁబడుచున్నది.

(ఆది. III. 95) విషయోపభోగాభిలక్షణ మింకను బెరుగుచున్నదియుఁగాన నందనులార! (ఆది. II. 109) మీతోడఁ జెలిమిసేయుంగ నాకభీష్టమైనయదియు; (ఆది. III. 156) అనిలుఁడను దూతవ్రాయు తోడొనియుఁదెచ్చె, (ఆది. IV. 53, 54) ఎడయుఁజేయఁగానేల, (ఆది. IV. 149) దయయులేక.

(ఆది. IV. 65) సతులకేడుగడయు పతులచూవె; (ఆది. IV. 149) తనయులనిట్లుల దయయులేక గంగలో వైచెదు; చెలువ దన్నుబాసి పోవు ననియుఁ బలుకక; (ఆది. IV. 226) పతియుభరియించుఁగావున భర్తయయ్యె; (ఆది. IV. 65) ఎడయుఁజేయ; (ఆది. VIII. 251) ఎడయుఁజేసి; (ఆర. I. 30) వృథయపుచ్చఁజనునె; (ఆర. I. 261) కార్యమెడయుఁ జేయనగునె; (ఆర. II. 76) నిద్రతగిలినదియు; (ఆర. II. 262) నాకును సద్గతిగలుగవలయు; (ఆర. IV. 127) ఇట్లనియుఁజెప్పె.

(4) సముచ్చయము 'మిక్కిలి' అనునర్థము నిచ్చును.

(ఆది. IV. 160) ప్రభాసుండు పెద్దయు నపరాధంబునేసె; ఇట్లే 'తద్దయు'.

(5) 'అయి' అను క్త్వార్థకముపై 'ఉఁ'చేరి 'అయ్యుఁ' అని యగును. ఈ రూపమున కిప్పుడు 'అయినప్పటికిఁ' అను నర్థము వచ్చినది. నన్నయ గ్రంథములో ఆ యర్థము లేదు.

(ఆది. VII. 35) వానికి శిష్యుఁడు ప్రత్యక్షమయ్యు వేడుము వరమన్న.

(6) భావార్థక 'ట'కారముపై 'ఉఁ'చేరి ఒకప్పుడు ఆనంతర్యార్థక మగును.

(ఆది. II. 154) ఆగుటయుఁ = కాఁగా; (ఆది. I. 133) చెప్పుటయుఁ = చెప్పఁగా.

(7) 'న్ని' అనునదికూడ సముచ్చయముగ వాడఁబడినది:—(S. I. I. V. 1052) తూములువదిన్ని.

XIV. క్రియలనుగూర్చిన కొన్ని విశేషములు.

(1) పూను, విడుచు, ఒడుచు, మెఱయు, ఉడుచు, కుఱియు, వినుచు, ఇటికికొను, ఎదురు—మొదలగు ధాతువులు కర్మణ్యర్థమును గలిగియుండెను. ఆ యర్థములో తరువాతి కాలమున పూన్చు, విడిపించు, ఓడించు, మెఱయించు, ఉడుపు, కుఱియించు, వినుపించు, ఇటికించికొను, ఎదుర్చు (ఎదిరించు), మున్నగు రూపములు కలిగినవి.

ఉదాహరణములు.

(ఆది. IV. 10) వడిగలవాహంబులు పూనినరథంబెక్కి; (ఆర. II. 164) హయంబులు పూనిన రథంబెక్కి; (ఆది. II. 69) ఖగేంద్రుండిటికికొని గగనవీథింబఱచె; (ఆది. II. 185) సంజీవితుఁజేసి నా విద్యాబలంబు మెఱయుదు; (ఆది. VI. 11) తమవిద్యలుమెఱసి రెల్లజనులుమెచ్చి పొగడ; (ఆది. VI. 12) భీమదుర్యోధనులు తమ ...గదాకౌశలంబులు మెఱయునెడ; (ఆది. VI. 15) భోరనమ్రోయుచున్న వాదిత్ర శబ్దంబులుడిచి, (ఆది. VI. 27) కర్ణుండు నిజవిద్యాకౌశలంబు మెఱయ సమకట్టి; (ఆది. VI. 96) అన్నలకు వినయము మెఱయుచుండిరి; (ఆది. VI. 174) ఉరు కరనికరంబు లుడిచికొని ... హరిదశ్వుండు విశ్రమించె; (ఆది. VI. 160) సత్త్వంబు మెఱసి; (ఆది. VI. 189) దేవఋషిగణంబులు ... అతనిపయింబుష్పవృష్టిఁగురిసి; (ఆది. VI. 282) బ్రాహ్మణుల బాధయుడుచుట; (ఆది. VII. 44) కలిమిమెఱసి; (ఆది. VII. 122) అప్పాశనులవిడిచి; (ఆది. VIII. 110) మీలోనందెవ్వఁడు వెడిచి యెడిచె నతనినవలతుఁ; (సభా. II. 231) దుశ్శాసనుండు నెట్టన ద్రౌపది గట్టిన పుట్టంబువిడ్చె; (ఆర. I. 42) విషయంబులం దింద్రియంబుల నమల వ్రతానుభావమున నుడిచి; (ఆర. I. 287) మహామధురధ్వని వించెవానికిఁ; (ఆది. IV. 91; ఆది. IV. 103) దివ్యవాణి వినిచెధరాధినాథునకు; (ఆర. I. 79) రణప్రారంభమయిన నెదిరెడి వారు పరాక్రాంతులై; (ఆర. II. 241) బాహుబలంబు మెఱసి; (ఆర. II. 156) బెదరకెదిరె.

(2) నన్నయకాలమున యుకారాంతములయిన కొన్ని ధాతువులు తరువాతి కాలమున వాడుకలో చుకారాంతము లయినవి.

కుఱియు, మరియు, మెఱయు.

(3) నన్నయకాలమున చుకారాంతములయిన కొన్నిధాతువులు తరువాతికాలమున యుకారాంతము లయినవి.

మిన్నమిడుఁగులై రెండు మెఱచుచున్న మెఱుఁగులు, గ్రుడ్లు మెఱవ (ఆర. II. 107); తృష్ణఁబాతురు (ఆర. II. 25); తోఁపించియు (ఆర. II. 110); మెఱచుచున్నను (ఆర. III. 177).

(4) నన్నయ గ్రంథములో కొన్ని ధాతువులకర్మ ణ్యర్థమునందు, ఇంచు, లు రెండును వచ్చును.

క్రమ్మఱుచు, క్రమ్మఱించు.

(5) నన్నయ గ్రంథములో కర్మణ్యర్థమునందు 'పడు' ధాతువు తఱచుగా ప్రయోగింపఁబడియున్నది. తరువాతి కాలమున నిట్టి ప్రయోగము లంతగఁ గానరావు.

(ఆది. I. 71. ఆది. III. 120, ఆది. VII. 50) పడయఁబడిన, (ఆది. III. 220) ఆగఁబడిన; (ఆది. IV. 155) ప్రభవింపఁగాఁబడిన; (ఆది. VI. 35) పిలువంగఁబడక; (ఆది. VI. 215) వీవంగఁబడి; (ఆది. VI. 272) చేయం బడుటంజేసి; (ఆది. VII. 7) విడువఁబడి; (ఆది. VII. 50) శాసింపంబడక; (ఆది. VII. 104) పీడింపఁబడి; (సభా. II. 24) పరిభవింపఁబడి; (ఆర. I. 9) నివర్తింపఁబడి; (ఆర. I. 136) ఒలువంగఁబడి; (ఆర. III. 90) విడువఁబడి నన్; (ఆర. III. 256) పడయఁగాఁబడిన; (ఆర. IV. 71) నిర్మింపంగఁబడిన, వినిర్మింపంగఁబడని.

(6) 'ఆదిగా' 'మొదలుగా' అను నర్థములో 'తొట్టు'అను నొక నష్ట ధాతువుయొక్క క్ష్వార్థకరూపమైన 'తొట్టి' అనునది వాడుకయం దుండెను.

(ఆది. I. 14) హిమకరుఁదొట్టి పూరుభరతేశ కురుప్రభుపాండు భూప తుల్; (ఆది. III. 95) యదువుఁదొట్టి నుతులు ముదిమికినోపక తలలు వాంచి యున్న; (ఆది. III. 154) శర్మిష్ఠఁదొట్టి సఖులెల్ల; (ఆది. III. 161) ఈ లతాంగిఁదొట్టి యీ కన్యకలందఱు; (ఆది. IV. 37) నిన్నుదొట్టి యీ యని మిషులెల్ల; (ఆది. VI. 40) దుర్యోధనుఁదొట్టి ధృతరాష్ట్ర తనయులందరు; (ఆది. VI. 149) గాంధారిందొట్టి దేవీజనులు; (సభా. I. 284) భీష్మాదొట్టి సద్బంధుజనుల్; (ఆర. I. 337) అమరనాథుఁదొట్టి యమరులెల్ల; (ఆర. II. 292) ఈశుఁదొట్టి సురలెల్ల; (ఆర. III. 3) అమరపతిఁదొట్టి వేల్పుల నారా ధించుచున్న.

(7) ఏయు, పూయు, కట్టు, తొడు, తొడుగు, కుడుచు, చఱచు-అను ధాతువులయందే వాని కర్మము లంతర్భూతములై యుండెను. ఇప్పుడు వీని కర్మములను బ్రత్యేకముగా తెలుపవలెను.

(ఆది. V. 234) ఏకతంబ యేయుచున్న యేకలవ్య సమీపంబున; (ఆది. VI. 85) ఒండొరులమార్కొని యేయునప్పుడు; (ఆది. VIII. 174) పూసికట్టి తొడి, (సభా. II. 120) కుడువను గట్టను నొడువఁ బూయ; (ఆది. II. 15) ఉడుగక యొండొరుంజఱచి (బాహువులుచఱచి).

(8) 'అఁట,' 'అంట'—అని నేఁడు వాడుచుండుచోట్ల నన్నయలో 'అఱె,' 'అఱ్ఱె,' అని కాననచ్చుచున్నది.

(ఆది. II. 182) పరీక్షితుఁడు తక్షకదష్టుండగు నేఁడు నప్తమదివ సంబఱె.

(ఆది. II. 185) తక్షకుఁడను పన్నఁగుఁడు పరీక్షితుఁ గఱచునఱె నేఁడు.

(ఆది. VII. 160) ధనంబును బ్రాహ్మణులకు వా రిత్తురఱ్ఱె; (ఆది. IV. 157) దీనిపాలుద్రావి మానవుల్ జీవింతురఱె; (ఆది. V. 9) ఆ కన్యక వరము వడసెనఱె హరుచేతన్; (ఆది. V. 246) ఆతఁడు మీకుం బ్రియశిష్యుఁడఱె యమిథ్యావచనా; (ఆది. VI. 306) బకానుఁ నే డని జంపెనఱ్ఱె; (ఆది. VIII. 264) తిలోత్తమకంఱె రూపవతియఱ్ఱె గుణాన్వితయఱ్ఱె; (సభా. II. 269) అపత్యంబుఁ గర్ణంబు విద్యయు ననుఁ నివి తేజంబులఱ్ఱె; (ఆర. I. 16) అన్యులనైన విడువఁజాలరఱ్ఱె; (ఆర. II. 52) నళినదళనేత్ర పరియింపదఱ్ఱె; (ఆర. III. 172) దనుజులనోర్చెనఱ్ఱె.

(9) ఆశ్చర్యార్థమును దెలుపునప్పుడు కొన్నియెడల భూతకాలమునకు బదులు తద్ధర్మ ముపయోగింపఁబడుచుండును.

(ఆది. IV. 205) ఇట్లు క్రమ్మఱించునె యితఁడంచును చూపఱు ... పొగడుచుండిరి=క్రమ్మఱించెనే? (సభా. II. 208) ఇట్లు సేయునొక్కొ యింద్రకులుఁడు=చేసెనే. (ఆర. I. 55) ఇది పనిగాఁగవచ్చునొక్కొ!=ఇంతపనియైనదే?

(10) 'కాక, కాకేమి' అను రూపములు 'కదా' అను నర్థమున వాడఁబడినవి.

(ఆది. III. 116) ఆతఁడు నుగతికిఁజనుఁగాక యేలశోకింపంగఁ; (ఆది. I. 97) అశుచిభావంబునంగాకేమి యప్పరమపతివ్రత మదీయదృష్టిగోచరగాకున్నదయ్యె; (ఆది. VI. 276) అక్కట దుఃఖాతిశయంబున మతిభ్రమణంబయ్యెంగాకేమి; (ఆర. II. 68) ఈ యుష్ణప్రకోపంబునంగాకేమి నాకిట్టిదయ్యె; (ఆర. III. 322) సేవ సేయవుగాకేమి.

(11) ప్రణమిల్లు, పల్కు, కఱపు, తొడఁగు, కడంగు, తలఁగు, ప్రకాశించు, విహరించు-అనుక్రియలు నన్నయ గ్రంథములో సకర్మకములు. తరువాతి కాలమున నవి అకర్మకములైనవి.

(ఆది. I. 76) పరాశరనుతుం బ్రణమిల్లి; (ఆది. I. 152) మహాహి భయంపడి పల్కు- భార్గవుఁ; (ఆది. IV. 171) నృపతిఁగన్నియ ఇట్లనిపల్కె-; (ఆది. V. 245) విలువిద్య నొరులు నీ కగ్గలముగలేకుండ నిన్నుఁగఅపుదు; ఆది. II. 158) ఈ తపంబేఁ దొడఁగెద; (ఆది. I. 158) ఇది యేమిదొడం గితి; (ఆర. II. 223) దానిన కడంగుము; (ఆర. III. 19) సీవకావె తలఁగితి దానిఁ; (ఆర. III. 68) దానిం దలఁగుము; (సభా. I. 92) సామ్రాజ్యంబుం బ్రకాశింపుము; (ఆది. I. 129) అగ్నిహోత్రమునకు నగ్నులు విహరింపుము.

(12) పూన్చు, పంచు, విను, కొను, చెప్పు, ఒడఁబడు, చేయు, ఉనుచు, మున్నగు ధాతువులు నన్నయగ్రంథములో ద్వికర్మకములుగ కనఁబడుచున్నవి.

(ఆర. III. 189) విదితముగ నిన్నుఁజేయించెదఁ గ్రతువు; (ఆది. II. 47) కద్రువ గర్వంబున నుఱక గరుడని వినుతనుం బనులు గొనుచున్నంత; (ఆది. IV. 108) తన రాజ్యభారం బంతయు భరతుంబూన్చి; (ఆది. IV. 240) చనుఁబనిఁబంపంగనిన్ను జననుతనాకుఁ; (ఆది. IV. 36) ఇప్పని నన్ను బంపఁగఁ; (ఆది. VI. 68) భవత్సఖుఁడనంగ వినరొకో వానిఁ; (ఆర. II. 46) హంస చేత నలు విని; (ఆర. III. 228) నిన్ను సత్యనిత్య నిర్మలుఁగా విందు; (ఆది. II. 133) దుష్టోరగ సంహార మిప్పుడొడఁబడ నలసెఁ; (ఆది. V. 124) ఈతండ నిఖిలావనీశులనోర్చి రాజసూయము ధర్మరాజునుచు; (ఆది. VI. 125) నన్ననుభరతకులశ్రేష్ఠుఁ డనిచె బహుయజ్ఞములఁ; (ఆర. I. 378) అగ్రజు రాజసూయాధ్వర మునిచిన; (ఆర. III. 189) నిన్ను గ్రతువుఁ జేయించెద.

(13) (అ) సహించు, కరుణించు, సైఁచు, కూర్చు, వెలిచు, డిగు, అలుగు, ఎదురు-మొదలగు ధాతువులు షష్ఠీకారకమున నున్నవి. (చూ. పుట 103)

(ఆ) 'పొందు' మొదలగుధాతువు లనుప్రయుక్తము లయినపుడు ఇప్పటి ద్వితీయకు మాఱుగ సప్తమి ప్రయోగింపఁబడును. (చూ. పుట 109)

(14) 'చను' ధాతువు విశేష్యములతోఁ గూడి క్రియగా వాడఁబడినది.

(ఆది. II. 36) పాములు పంచత్వము సనియెడమని ... శాపంబిచ్చె.

(15) భవిష్యత్తద్ధరార్థములందు భూతకాలక్రియలు నన్నయగ్రంథములో కానవచ్చును.

(ఆది. VI. 223) తండ్రికిం బ్రియం బనఘుఁడు సేయుచుండి (=చేయువాఁడై) బ్రహ్మచర్యముఁదాల్చె; (ఆది. IV. 152) పుట్టుచుండి(=పుట్టువాఁడై); (ఆది. V. 70) పురుషుండు పుట్టుచుండి (=పుట్టువాఁడై); (ఆది. VII. 171) ఇందులక్ష్యమెవ్వఁడేసె (=ఏయునో) నాతనివరియింపు నెమ్మితోడ; (ఆది. VIII. 110) మీలోనం దెవ్వఁడు వెడిచి యెడిచె (ఓడించునో) నతనిన వలతుఁ.

(16) ఎవ్వఁడు, ఎవ్వరు, ఏది, ఏవి మొదలగు సర్వనామములతోఁగలిసి క్రియలు సంబంధార్థద్యోతకమగు 'ఓ' అను నర్థమిచ్చును.

ఎవ్వఁడడుగు నతండు = అడుగునో; చెడుఁ = చెడునో; ఒడిచెఁ = ఒడిచెనో, మొద.

(17) -ట్టు,-ంటు,-డ్డు,-ండు,-త్తు,-తు,-దు,-ందు—ఇవి అంత మందు గల ధాతువులు సాధారణముగా పూర్వమందుండిన ద్రావిడ ధాతువుల క్త్వార్థకరూపములై తెనుఁగున ప్రత్యేక ధాతువులుగా నేర్పడినవి. వీని తత్త్వ మిట్టిదని తెలుపుటకు ఆ ధాతువుల రూపాంతరములే ప్రమాణము. దు, త్తు అనునవి ద్రావిడభాషలలో క్త్వార్థక చిహ్నములై యుండుట నీ ధాతువుల స్వరూపము తెలుపుచున్నది.

కట్టు (కలి, కడి); కిట్టు (చూ. కెడ (యు), పూర్వరూపము 'కిడు' (కన్నడము, కిడు); కుట్టు (కన్నడములో కుడు = కొట్టు); చుట్టు, ను (చు) డి (యు); తిట్టు (తెగడు, హ. క. తెగట్); తొట్టు [తొడ (ఁగు)], పట్టు (క. పడు); పుట్టు (పొడము); పెట్టు (ఇడు, క్త్వా. ఇట్టు, ఎట్టు, పెట్టు (holophrasis); ముట్టు (క. ముడ, ముడి); మెట్టు (క. త. మిది; మళ. మెది, మెడి, క్త్వా. మెట్టు).

ఆంటు (క. అట్టు *అడ, *అడు); ఒడ్డు (ఉఱు, క్త్వా. ఉట్టు, ఒట్టు, ఒడ్డు); ఉండు (క. ఉళ్, తె. ఉను); నిండు, తె. నిను (చు); మండు [మఱి (ఁగు)]; వండు (?ఉణ్. క్త్వా. ఉణ్ణు (ఒణ్ణు) వండు); పాతు (?పాయ్); ఎత్తు (క. ఏఱ్, ఏళ్); ఒత్తు (?ఉఱు, తె. ఒదగు, ఒదవు); ఊఁదు (తె. ఊను); ఏదు (క. ఏయ్, తె. ఏయు); అందు (?అఱ్); ఒందు (తె. ఒనరు); కందు (?కఱ్, కనల్); కుందు (కుఱు); చెందు (తె. చెనయు); పొందు (తె. పొనరు); మ్రందు (* మ్రఱ్, చూ. మ్రన్నాన్నినిపాటు); వందు (తె. వనరు).

(18) నన్నయవాడిన ఈ క్రింది ధాతువుల యర్థమునకును నేఁడు వాని కున్న యర్థమునకును భేదమున్నది.

అగు (ఆర. IV. 108) శక్తి యెట్టులయ్యె = కలిగెను; (ఆర. I. 53) ఇట్టులన నీకగునే = కూడునా; (ఆర. I. 394) విజయుండు నేనునయి = కలసి; (ఆర. II. 216) కమలహితుండు నేనునయి కాఁచితిమి = కలసి; (ఆర. II. 14) అపాయంబు సేయుంగావగచి = అని; (ఆర. I. 285) పూనఁగాని = సాధ్యము కాని; (ఆది. I. 96) అద్దేవి ... అశుచులకుఁ గానఁగాదు = శక్యముకాదు.

(ఆర. IV. 83) ఓర్వఁగాదు = ఓర్వరాదు.
(ఆది. III. 118) చూచికాని కుడువనొల్ల.
(ఆర. I. 60) విరక్తియకాని ప్రీతిపుట్టింపదు.
} ఇచట 'కాని' అనునది ఇప్పటి యర్థమందే యున్నది. (ఇది నన్నయ మతమా?)

అమయు (ఆర. II. 196) వంటలమయునంతకు ('అమయు' ఇప్పుడు వాడుకలో లేదు. దానికి బదులు 'అమరు' ఉన్నది).

అలుగు (ఆది. I. 130) నన్నయగ్రంథమున దీనికి 'కోపించు' అని అర్థము.

ఇచ్చు (ఆర. II. 176) ఉపదేశమిచ్చెఁ (ఉపదేశముచేసెను. 'ఇచ్చు' ధాతువే 'ఇంచు' ప్రత్యయమైనది. ఉపదేశించెఁ).

అలుకు (ఆది. IV. 178) అలుకమెయి మున్నపలికితి నలుకని నా పలుకు తీక్ష్ణమై యింతకు; (ఆది. I. 95) మద్వచనంబున వాని నిప్పించికొమ్ము= పుచ్చుకొనుము, తీసికొనుము; (ఆది. II. 81) ఈఁగంబూని = ఇవ్వఁదలఁచి. (ఇచట 'ఈఁగు' అనగా ఓడు అని అర్థముకాదు. 'కఁ' అనునది 'అగు' ధాతువు తుమున్నంత రూపము).

ఈడు (ఆది. I. 69) ఈడంబోవక (ఈ ధాతు విప్పుడు లేదు).

ఉరువు (ఆర. II. 42, 207; ఆర. III. 162); ఉరివి (ఈ ధాతు విప్పుడు లేదు).

ఎత్తు (ఆది. III. 12) దుర్యోధనుండు దుష్కార్యమెత్తి = పూని.

ఎత్తించు (S. I. I. IV. 927) గుడియెత్తించి = కట్టించి.

ఒడుచు (ఆర. III. 260) గర్వంబు నొడిచియున్నవాఁడ యుత్త ముండు. (ఉడుచు రూపాంతరము 'ఒడుచు' ఇప్పుడు లేదు. ఒడచు = ఓడించు అని కూడ నన్నయవాడినాఁడు (ఎవ్వఁడు వైడిచియొడిచె నతనిన వలతుఁ). ఈ యర్థమునఁగూడ ఒడుచు ధాతు విప్పుడు లోపించినది.

ఓడు (ఆర. II. 208) ఓడకుండుము = భయపడకుము.

ఓపు = చాలు (ఆది. I. 99, 190) అనపత్యుండఁగానోపఁ; (ఆది. I. 137) ఈ నోపనివాఁడను; (ఆర. II. 126) చానోపఁ; (ఆర. III. 132) ఈ నోపుదేని; (ఆర. I. 7) ఉండనోపము; (ఆర. I. 26) పడయనోపండు; (ఆర. I. 37) విడువనోపము; (ఆర. I. 62) నిర్వహింపనోపక, మొద.

కట్టు (S. I. I. IV. 1190) నవరత్నములుఁ మాణిక్యములుగట్టిన = పొదిగిన.

కలుగు (ఆర. III. 313) కలుగవలయు = ఉండవలయును.

కాను (ఆర. II. 183) స్వయంవరంబను శబ్దంబు మొదలుగా వినం గానక = తనకు వినఁబడకుండ నుండఁగా.

కొను (ఆర. I. 162) అనలాస్త్రమట్లు వఱుముఁగొనినఁ (నాఁటఁగా, కొట్టఁగా).

చలుపు (ఆర. I. 266) పదుమూఁడు మాసములు సలిపితిమి; (ఆర. III. 167) సమయాబ్దంబులు సలిపి = కడపి.

చాలు (ఆది. I. 51) వినంగఁజాలి = తగి.

చెల్లు (S. I. I. V. 1316) అఖండదీపము సెల్లుటకు = నడచు చుండుటకు.

చేయు (ఆర. III. 203) మాంధాతృండను నామంబుఁ జేసిరి = ఉంచిరి, పెట్టిరి; (ఆర. I. 286) ద్రౌపది తన హృదయం బెట్టకేనియు నొక్కింత సేసికొనియుండె.

తక్కొను (ఆది. IV. 78) నరుఁడు దక్కొనఁనేర్చునె తన్ను మ్రుచ్చిలఁ = ?

తగులు పుత్త్రవరులఁ దగిలి కాంచునట్టితల్లి = మిక్కిలి జాగ్రత్తతో.

తఱుఁగు (ఆర. II. 157) దాని (దమయంతి) వస్త్రార్థంబుదఱిగి = చించి, కోసి.

తెచ్చు: దీనికి 'తెంచు' రూపాంతరము. ఇది ఉపక్రియఁగా వాడఁ బడును. తెచ్చు, తెంచు, లకు అకారాది ప్రత్యయములు పరమగునపుడు 'తేరు' అనునది ఆదేశముగా నచ్చును. 'తే' అను నాదేశము నన్నయగ్రంథ ములో లేదు. (ఆది. V. 141) ఏర్పడుదెంచినఁ; (ఆది. I. 93) తేరంబూని, తొడరు; (ఆర. III. 298) అతివిషమశిలా సంకటపథంబున నడవనేరక ద్రౌపది తొడరిపడి మూర్ఛితయైనఁ = ?

త్రచ్చు: దీని నిజార్థమందు 'తాపించు' అని వచ్చినది. (S. I. I. V. 1114) తాపించిన.

నిల్పు (S. I. I. IV. 672) విగుర్వనతో గుడినిల్పె భక్తుఁ = ప్రతి ష్ఠించెను.

పెట్టు (ఆర. II. 223) దమయంతి నంద పెట్టి = ఉంచి, ఇప్పుడు జడ పదార్థములనే పెట్టెదము.

(S. I. I. IV. 992) పెట్టిన = సమర్పించిన.

పొడుచు (ఆది. VIII. 104) ఒండొరులతోఁ బొడిచి = డీకొని.

పోలు (ఆది. I. 71) పడయఁబోలుఁ; (ఆది. I. 129) శాపభఁగము తీర్చికొనఁగఁబోలుఁ = వచ్చును.

(ఆది. IV. 173) పుట్టినప్పుడ కన్యకఁబోలునట్టి వరునకిచ్చుట యిది లోకవర్తనంబు.

మలుఁగు (ఆర. II. 172) మలుంగి=వెనుకకు మఱలి.

మిగులు (ఆర. I. 8) గుణములు మీ యనురాగమునఁజేసి మిగులి వెలుంగెఁ = ఎక్కువగా.

మొగుచు 'మొగుడ్చు'కు రూపాంతరము. (ఆర. I. 292) మొగిచి.

మ్రుచ్చిలు (ఆది. IV. 78) నరుఁడు దక్కొనఁనేర్చునె తన్ను మ్రుచ్చిలఁ = దాచికొనుటకు. ఇప్పుడు 'దొంగిలించు' అని అర్థము.

వట్టు (ఆర. IV. 67) వట్టుగఁ=వట్టిపోవునట్లు, నీరు శుష్కించినట్లు; ఇప్పు డీధాతువు 'పోవు' అను ఉపక్రియతో కలసియే వాడఁబడుచున్నది. (ఆర. III. 202) నీరువట్టి=దాహముపోసి, 'నీరువట్టు' అనునది దాహ మనునర్థమున విశేష్యముగా నన్నయకు తరువాతికాలమున వాడుకయున్నదిగాని, క్రియగా వాడుక లేదు.

వలచు (ఆది. II. 111) నీవగులకు నీ యమృతం బీవలవదు; (ఆది. IV. 182) ఈవలవదు; (ఆది. VI. 32) నీవ కడునేర్పుకాఁడవు కావలవదు; (ఆర. III. 380) మీ రిందు మసలవలవదు.

'వలవదు' అనునది తరువాతకాలమున 'వలాదు, వలదు, వల్దు, వద్దు, ఒద్దు'లుగా క్రమముగ మాఱినది.

విగుర్వించు. 'గుర్వ్' అను సంస్కృత ధాతువునకు 'ప్రయత్నించు, ఎత్తు' అను నర్థములున్నవి. 'గుర్వీ ఉద్యమనే' అని ధాతుపాఠమున నుండుటచేత దీనినుండి విగూర్వించు, విగూర్వణము అని రూపము లేర్పడును. విగుర్వ్, విగుర్వించు అనునవి తద్భవరూపములు. (ఆది. VII. 273) ఈ పర్వతవివరము దెర్చి విగుర్వింపుము చూతము; (S. I. I. IV. 672) విగుర్వునతో గుడినిల్పి భక్తునఁ.

వించు. (ఆర. II. 217) వించెఁ సురదుందుభినాదంబులు=వినిపించెను.

వెన్వాడు (ఆది. II. 9) వెన్వాడియున్నన్ = వెనుకతీయగా.

వేఁచు (ఆర. I. 269) ప్రస్తవంబున నాజి వేఁచి; (ఆది. II. 46) నభశ్చరముఖ్యులెల్ల నీ కరుణయ వేఁచిమండ్రు.

సమయు (ఆర. I. 119) ఆసన్నమహీరుహంబులు సమసిన నయ్యిద్దఱు శిలాయుద్ధంబునకుఁ దొడఁగి. (ఇచట 'సమసిన' అనఁగా 'చచ్చిన' అని అర్థము కాదు, 'అయిపోఁగా' అని యర్థము.)

(20) ఇప్పు డుపక్రియలుగా వాడఁబడునవి కొన్ని నన్నయకాలమున ప్రధానక్రియలుగా నున్నవి.

(ఆర. I. 30) సాధురక్షవలయుఁజేయ; (ఆర. 308 చనునె) ముదము వలుక; (ఆర. II. 297) పోలునె పడయఁగ; (ఆర. II. 47) రావింపఁగా నిప్డు వలసె; (ఆర. IV. 75) ఉండంగ నేల వలసె.

(21) 'కలు' ధాతువునుండి 'కలఁడు, కలరు, కలదు, కలవు,' మున్నగు క్రియారూపము లేర్పడినవి.

(ఆర. I. 101, ఆర. III. 391) నీవు బుద్ధిగలవేని; (ఆర. III. 333) దయయుఁగలవేని; (ఆర. III. 377) ఎఱుకగలవు; (ఆది. I. 114) ఇది వడిగ లదు మనసుకంచె గాడ్పుకంచె.

XV. అవ్యయములు.

---

(1) ము వర్ణాంత తత్సమశబ్దములపై తగువాతికాలమున 'కన్, కాన్' అనునవిచేరి అవ్యయత్వమును బోధించుచోట్ల నన్నయభారతములో వాని సప్తమ్యేకవచనరూపములే తఱచుగ అవ్యయములుగ నుపయోగింపఁబడినవి.

(ఆది. VI. 186) నిర్భయమునన్; (ఆది. VIII. 2) అగ్నిసాక్షికంబునన్; (ఆది. VIII. 200) ఆకరమునన్; (ఆది. VIII. 239) అనాకులంబునన్; (ఆది. VIII. 317) నిర్విఘ్నంబునన్; (సభా. I. 243) ప్రియపూర్వకంబునన్; (సభా. II. 39) రూక్షమ్మునన్; (ఆర. III. 313) ఆసన్నంబునన్; (ఆర. IV. 117) అసామర్థ్యమునన్; (S. I. I. IV. 1008)

తత్సమేతరము లందును ఇట్లే కాననగును.

(ఆది. II. 52) సంతసంబునన్; (సభా. II. 130) ఉక్కివమునన్; (ఆర. I. 55) ఉక్కివంబునన్; (ఆర. IV. 23) కతమునన్. నిమిత్తమునన్.

(2) ఏకాంత, ప్రత్యేక, మొదలగు శబ్దములపై అవధారణార్థక 'అ' వర్ణముచేరి అవ్యయములగును.

(ఆర. III. 220) ఏకాంతమ, (ఆది. VII. 259) ప్రత్యేకంబ, 'ఏకాంతంబ' అనుదాని తద్భవరూపమగు 'ఏకతమ' అనునదియు అవ్యయమగును. (ఆది. II. 26, ఆది. III. 111, ఆది. VII. 254, ఆర. I. 76) ఏకతమ. ఆది. V. 148 ఏనేకత మెట్టులుండదు.

(3) 'సుఖము' అనునది అట్లే అవ్యయరూపమగును.

(ఆది. VI. 267) సుఖమేగి, (ఆది. IV. 157) అమరభావమున సుఖంబు జీవింతురకొ.

(4) క్రియా, మాత్ర శబ్దముల సప్తమ్యేకవచనరూపము లవ్యయములుగా వాడఁబడినవి.

(ఆది. II. 9) ఏక్రియన్, (ఆర. III. 204) ధ్యానమాత్రన. (ఆర. IV. 96) మాత్రన్=ఋణమున.

'మాత్ర'శబ్దముపై షష్ఠీ 'కు' వర్ణముచేరియు అవ్యయ మగును.

(ఆది. V. 222) వీనిమాత్రకు.

(5) 'ప్రతి'అను ఉపసర్గము ద్రుతప్రకృతికమై తెనుఁగున నవ్యయమగును.

(ఆది. IV. 28) ప్రతిక్.

(6) కొన్ని సంస్కృతావ్యయములు తెనుఁగున విశేష్యములుగఁ బ్రయోగింపఁబడి యున్నవి.

చెడు నిహాముంబరంబు.

(7) కొన్ని సంస్కృతావ్యములు తెనుఁగునను అవ్యయములుగ వాడఁబడినవి.

చిరముగ బ్రహ్మకుం దపము; అవశ్యము, అనిశము, స్వస్తియొనర్పగ నవసరము, నాయథాశక్తి.

(8) ఉపమానవాచకమగు 'కరణి' అనునదియు తెనుఁగున నవ్యయమగును.

(ఆర. II. 115) లచ్చికరణిక్-ఇట్లు, రీతిక్, విధమునక్, మొద.

(9) (అ) ఉపమాన వాచకమగు 'పోలెఁ' అనునదియు అవ్యయమగును. ఇది సాధారణముగా ప్రథమ మీఁది సముచ్చయ చిహ్నముపైఁ గానవచ్చును. కేవల ప్రథమా రూపములపై నన్నయ దీనిని వాడియుండ లేదు.

(ఆది. IV. 204) సమవర్తియుంబోలె నతికౌద్రాకారుండయి; (ఆర. I. 358) క్రొమ్మెఱుంగుఁ దీగయుఁబోలె.

అవధారణ సంజ్ఞపైఁగూడ నిదివచ్చును.

(ఆది. II. 144) నీవు మా చుట్టమవపోలె నెమ్మితోడ.

'అట్లు' అను దానిపై మఱల 'పోలె' కానిపించుచున్నది.

(ఆది. III. 126) అట్లపోలె.

(ఆ) ఉపమానవాచకమగు 'మాడ్కి' కూడ నవ్యయమగును. (ఆది. VI. 78) మాడ్కిఁ; (S. I. I. IV. 737) మాడ్కిన.

(ఇ) సరిఁ——అనునదికూడ నవ్యయమే.——(ఆర. II. 187.)

(10) సాధారణముగా శబ్దములపై 'కఁ, కాఁ' అనునవి చేరుటవలన నవ్యయము లేర్పడుచుండును.

(ఆది. V. 242, 243; సభా. II. 197; S. I. I. IV. 1108) అగ్గల ముగఁ; (ఆది. VIII. 303) కడవనేరఁగ లావే; (ఆది. III. 14; ఆది. VI. 160, 203, 264) అక్కజముగఁ; (ఆది. V. 238) అక్కజంబుగాఁ; (ఆది. III. 203) అచ్చుగఁ; (సభా. II. 128) అడలుగఁ; (ఆది. II. 10) అరుదుగఁ; (సభా. I. 34) అరఁగఁ; (ఆది. II. 81) ఆరంగఁ; (ఆది. IV. 3) ఇమ్ముగఁ; (ఆది. II. 4) ఇమ్ముగాఁ; (ఆది. I. 76) ఇంబుగఁ; (ఆర. III. 235) కడిందిగఁ; (ఆది. V. 60) క్రంచఱంగఁ; (ఆది. VI. 18) చల్లగాఁ; (ఆర. II. 17) చెలువముగఁ; (ఆది. VI. 214) డగ్గఱఁగఁ; (ఆది. VIII. 67) తిరమ్ముగఁ; (సభా. I. 84) తిరంబుగాఁ; (S. I. I. V. 66) తిరుగా; (ఆది. V. 253) తెల్లముగఁ; (ఆది. VI. 219) తెల్లంబుగాఁ; (ఆది. I. 5.) దవ్వుగఁ; (ఆది. III. 128) పన్నుగఁ; (ఆది. III. 139) పన్నుగాఁ; (ఆది. VII. 3) పొలుపుగఁ; (ఆది. II. 15) పొల్పుగఁ; (ఆది. III. 111) పోఁడిగఁ; (సభా. II. 174) పోఁడిగాఁ; (ఆది. VI. 267) పోలంగఁ; (ఆర. III. 268) బెడఁగుగఁ; (సభా. I. 16) మంచిగఁ; (ఆది. III. 107) మూనుగఁ; (ఆది. III. 65) మూనుగాఁ; (ఆది. IV. 95) మిక్కిలిగాఁ; (ఆది. IV. 52) మేలుగఁ; (ఆది. VI. 267) మేలుగాఁ - ఇట్లే మొదలుగఁ, మొదలుగాఁ, మొదలుగాఁగఁ, రూఢిగఁ, లోఁపుగాఁ.

అట్టు, ఇట్టు, ఎట్టు, అట్లు, ఇట్లు, ఎట్లు, అనువానిపై మఱల 'కఁ, కాఁ'లు చేరును.

(S. I. I. IV. 1114, 1168) అట్టుగాఁ; (ఆది. I. 110 అట్టులుగఁ.

(11) నామముల సప్తమీ రూపములు కొన్నియెడల నవ్యయార్థములను పొందియుండును.

(ఆది. II. 85) అల్లఁ; (ఆది. VI. 64) ఇల్వారుసఁ; (ఆది. VI. 265) ఇలువరుసఁ; (ఆది. I. 93, 101) ఎదురఁ; (ఆది. IV. 56) ఇచ్చుచోఁ; (ఆది. VIII. 118) జంటఁ; (ఆది. IV. 201; ఆది. VI. 154; ఆర. I. 356) నెఱిఁ; (ఆది. I. 62; ఆది. VI. 66; ఆది, VII. 269; ఆది. VIII. 119) పిఱుందఁ; (ఆది. VIII. 65) రమణఁ; (ఆది. I. 69) రూఢిఁ; (ఆది. VIII. 222) వేర్వేఱఁ; (ఆర. II. 187; ఆర. III. 334) సరిఁ; (ఆది. VII. 156; ఆర. III. 311, 373) కుఱుంగటఁ; (ఆర. I. 153; ఆర. II. 65) వెలిఁ; (ఆది. III. 220) క్రిందఁ; (ఆది. II. 127) మీఁదఁ; (ఆది. I. 52; ఆది. II. 45, 152) పయిఁ; (ఆర. II. 218) పైఁ-ఇట్లే అక్కడఁ, ఇక్కడఁ మొద.

(12) ఈ క్రిందివికూడ తొలుత ప్రత్యేకవిశేష్యముల సప్తమ్యంత రూపములై కేవలావ్యయములుగ మాఱియుండును.

(ఆది. IV. 143) ఆదటన్; (ఆది. II. 26) ఇచ్చన్; (ఆది. II. 180; ఆర. II. 132) ఒద్దన్; (ఆది. I. 129; ఆది. VII. 202) ఒయ్యన్; (ఆది. IV. 248; ఆర. III. 339, 350; ఆర. IV. 135) ఓలిన్; (ఆది. III. 167; ఆది. VII. 274; సభా. II. 209, 268) క్రన్నన్; (సభా. I. 146) చక్కన్; (ఆర. II. 63; ఆర. III. 204) చట్టన్; (ఆర. III. 388) చిక్కన్; (ఆది. VI. 254, 260; ఆది. VII. 230; సభా. II. 214) చుఱుకన్; (సభా. I. 201) చుల్కన్; (ఆది. II. 15, 99, 125) చెచ్చెఱన్; (ఆర. III. 295) డగ్గఱన్; (ఆది. VII. 230) నెట్టన్; (ఆది. III. 139; ఆది. VI. 14, 70, 127; S. I. I. IV. 1007) పరువడిన్; (ఆది. I. 81; ఆది. II. 22, 208) పెలుచన్; (ఆర. I. 148) పొరిని; (ఆది. III. 110; ఆది. VI. 240) మలుమలన్; (ఆది. IV. 14, 20, 40, 163, 238) ముందఱన్; (ఆది. IV. 203, 221) మెయిన్; (ఆది. I. 27, 85; ఆది. II. 24, 68) మొగిన్; (ఆది. III. 181; ఆది. VIII. 280) మోలన్; (S. I. I. IV. 685, 704) వెనుకన్; (S. I. I. IV. 687) వెనుకన్, (ఆర. II. 158) వెలువెలన్;

(13) న, లేక, అన అను ప్రత్యయముచేరి కొన్ని గుణవాచక విశేష్యము లేర్పడును. వాని సప్తమ్యేకవచన రూపములు అవ్యయములుగా ఏర్పడినవి.

(ఆది. IV. 39, 149) అల్లన (ఆది. VIII. 304) ఒయ్యన, (ఆది. I. 133) ఓయన, (ఆది. VI. 222) క్రన్నన, (ఆది. II. 19, 192; ఆది. V. 177, ఆది. VI. 162) గ్రక్క (క్కు)న, (ఆర. III. 284) చట్టన, (ఆది. VI. 203, చిక్కన, (ఆది. VI. 291; సభా. II. 70) పెలుచన, (ఆది. V. 53) పెల్చన (ఆది. II. 38; ఆది. IV. 102, 190) భోరన, (ఆది. II. 70; ఆది. VI. 215) భల్లన, (ఆది. III. 179) మిన్న, (ఆది. IV. 266) మెత్తన, (ఆర. III. 320) మెల్లమెల్లన, (సభా. I. 180) చులుకన, (ఆది. VI. 129) చుల్కన, (ఆది. V. 62; ఆది. VI. 202; సభా. II. 231, 253) నెట్టన.

అన లేక, నతోఁగూడి గుణవాచక విశేష్యములగుట కుదాహరణములు:—(అర. III. 299, 369) ఎట్టన; (ఆది. II. 211; ఆది. IV. 252) నల్లన; (సభా. II. 310) విన్నన; (ఆది. IV. 76, 253) వెల్లన, మొద. అందు చేత, అన, లేక, నతో అంతమగు అవ్యయముల తుది అన అనునది 'అను' ధాతువునుండి పుట్టిన తుమున్నంతరూపమగు 'అనన్' అనునది కాదని చెప్ప

వచ్చును. అది 'అను' ధాతువునుండియే పుట్టియుండినయెడల మెత్తన, చిక్కన, చక్కన, మెల్లన మొదలగు నవ్యయముల కర్థముండదు. కన్నడములో ఇట్టి యవ్యయములు 'అనె' అను ప్రత్యయమును గలిగియుండును. ఉదా. కమ్మనె, ఇమ్మనె, నెట్టనె, ఉసికనె మొద. కిట్టెలు దొర ఈ 'అనె' అను ప్రత్యయము (తెనుఁగుపండితులు 'అనఁ' అను తుమున్నంతరూపనుని చెప్పినట్లు) తెనుగులోని అనె=whenit is said to wit? ; తమిళము, ఆన, కన్నడము, ఆద అనువానితో కలిపినాఁడు. మొదట తెనుఁగులో 'అని' అనఁగా when it is said, to wit, అను నర్థము లేదు. ఈ అర్థమునకును తమిళములోని 'ఆన' కన్నడములోని 'అద'ల ఆర్థమునకును సంబంధము లేదు. ఇదిగాక తెనుఁగునందువలెనే కన్నడనుండును 'అన' అనునది గుణవాచక విశేష్య ప్రత్యయముగా నున్నది:—ఉదా. బెళ్ళన = being white, ఉద్దన = being high, నెట్టన = being straight.

(14) (అ) (ఆది. I. 71, ఆది. VI. 181, 234; ఆది. VIII. 214) ఇమ్మెల్; (ఆర. III. 227) ఇందుల; (ఆది. II. 29; ఆది. VI. 183, 185, 292; ఆర. II. 169) దవ్వుల—అను అవ్యయములలోని తుది 'ల' కారము బహువచన ప్రత్యయమా లేక 'ఉల' అను సప్తమీప్రత్యయమా? పై యుదాహరణములలో బహువచనార్థము స్ఫురింపకుండుటచేతను 'ఉల=లో' అను నర్థము కనఁబడుచుండుటచేతను, ఈ 'ల' కారము బహువచన ప్రత్యయము కాదనవచ్చును.

(ఆ) (ఆది. V. 79; ఆది. VII. 93) నిచ్చలు—అనునది 'నిత్య' శబ్దమునకు ప్రాకృతరూపమగు 'నిచ్చల' అనుదానినుండి యేర్పడినది.

(15) (ఆది. I. 57, 84, 116, 127) కడు; (సభా. I. 173; ఆర. I. 151) చుట్టు; (ఆది. VIII. 77) పల్మఱు—అను నవ్యయములు కడు, చుట్టు, పల్మఱు, అను వానిపై ద్రుతము చేరుటవలన నేర్పడినవి.

(16) పెద్ద, తద్ద అను విశేషణములు అవ్యయములుగఁగూడ ప్రయోగింపఁబడును. అవ్యయము లగునప్పుడు వీనిపై సముచ్చయ చిహ్నమగు 'ఉ' అనునది చేరుటయుఁగలదు.

(ఆది. V. 234, ఆది. VI. 287, 290, ఆది. VII. 7, 257) పెద్ద; (ఆది. II. 68, ఆది. III. 118, ఆది. IV. 76, ఆది. VII. 99, ఆర. I. 37, ఆర. II. 108, ఆర. III. 304, పెద్దయు; (ఆది. III. 69, ఆది. VI. 64, 173, ఆర. I. 122, 264) తద్ద; (ఆది. I. 91, 115, ఆది. II. 9, 49,

దిఆ. III. 142, ఆది. IV 29, ఆది. V. 148), ఆర. II. 287. ఆర III. 310) తద్దయున్.

(17) (అ) (ఆది. I. 119) కరము; (ఆది. I. 12, 76, 99, ఆది. III. 131) కరంబు—అను శబ్దము 'మిక్కిలి' అను నర్థముగల యవ్యయము.

(ఆ) 'తరతరంబ' (ఆది. II. 4, 140; సభా. II. 144)—అను నవ్యయము సంస్కృతములోని 'తర' అను అధికార్థక ప్రత్యయమునుండి పుట్టియుండవచ్చును. ఇది యెప్పుడును అవధారణార్థక చిహ్నమగు అకారముతోఁ గూడియే అవ్యయమగును.

(18) (అ) కొన్ని క్రియల క్త్వార్థకరూపములు అవ్యయములుగ స్థిరపడినవి.

(ఆది. II. 211, 218, ఆది. VI. 118) కడుకొని; (ఆది. II. 200) కను కని (న్); (ఆది. VI. 78, ఆది. IV. 72, 103) కొనకొని; (ఆది. VI. 102, ఆది. VIII. 270, 314) గుఱుకొని; (ఆది. III. 95, 153, 160, ఆది. IV. 36) తొట్టి (*తొట్టు = ఆరంభించు); (ఆది. I. 68; ఆది. III. 109) పదపడి; (ఆది. I. 130; ఆది. III. 60) పదంపడి; (సభా. II. 130, 75, ఆర. I. 8) మిగిలి.

(ఆ) మటి, పదపడి, వెండి—అనునవి కూడ *మఱు, పదపడు, *వెండు—అను ధాతువుల క్త్వార్థకరూపములై అవ్యయత్వమును దాల్చియుండును. ఆ ధాతువు లిప్పుడు వాడుకనుండి తొలఁగిపోయినవి. ఈ యవ్యయములపై 'ఉఁ' అను సముచ్చయ చిహ్నముకూడ చేరును.

(ఆది. I. 13, 79, 138) మటి; (ఆది. I. 118; S. I. I. IV. 677; S. I. I. V. 1041) మటియుఁ; (ఆది. III. 136; ఆర. IV. 68) వెండి; (ఆది. I. 156; ఆది. IV. 30; ఆర. I. 72) వెండియుఁ.

(19) కొన్ని క్రియల తుమున్నంత రూపములును అవ్యయములయినవి.

(ఆది. V. 170) క్రంచఱఁ; (ఆది. IV. 26; ఆది. VI. 199) క్రచ్చఱఁ; (ఆది. VIII. 150) గక్కదలఁ; (సభా. II. 70) దిర్దిరఁ; (*తిరు) (సభా. I. 117) వెలుకుఱఁ; (ఆది. II. 98) అయ్యనలంబు నాఱంజల్లి.

(20) 'తోడ్తోన' (ఆది. IV. 149) అనునది 'తోఁ' అనుదానిపై అవధారణార్థక చిహ్నము చేరుటవలన ఏర్పడిన అవ్యయము. ఇచట 'తోఁ'

అనునది తృతీయావిభక్తి ప్రత్యయముకాదు. ఇట్లే, తోడ (ఆర. I. 11), తోడన (ఆది. I. 157) అనునవికూడ అవ్యయత్వమును బొందినవి.

(21) (అ) అందు, ఇందు, ఎందు, అట, ఇట, ఎట,—అను స్థలనిర్దేశకములును; అట్లు, ఇట్లు ఎట్లు, అట్టులు, ఇట్టులు, ఎట్టులు—అను ప్రకారార్థకములును; అంత, ఇంత, ఎంత—అను పరిమాణార్థకములును; అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు, ఎన్నడు,—అను కాలవాచకములును; ఏమి, ఏల—అను ప్రశ్నవాచకములును; ముఁ, మున్ను, వెఁ—మొదలగు దిక్కాలార్థకములును, అవ్యయములుగ కనఁబడుచున్నవి.

(ఆ) అంత, ఇంత, ఎంత, -అను నవ్యయములు బహువచన రూపములఁ బొంది సర్వనామములుగఁగూడ ప్రయోగింపఁబడును.— (ఆర. II. 73) భార్యాసమేతుఁడై యున్నవాని కెంతలయ్యును నాపద లెఱుకవడవు. 'అంతలు, ఇంతలు, ఎంతలు' అను పదములు కన్నడమున నేకవచనములు, 'లు'వర్ణము బహువచనబోధకమను భ్రాంతిచేఁ దెనుఁగువారందుండి 'అంత, ఇంత, ఎంత' అను నేకవచనరూపముల నేర్పఱుచుకొనిరి.

(ఇ) అట, ఇట, ఎట లపై షష్ఠీవిభక్తిక 'కు' ప్రత్యయము చేరదు. 'ఇట' అనగా 'ఈ ప్రదేశమును' అనికూడ అర్థమువచ్చును:—(ఆర. I. 66) వారలిట దలంతురొకొ?.

(ఈ) 'ఇట్లు' అను డానిపై 'అని' అను క్త్వార్థకమును చేరును. (ఆది. I. 103) ఇట్లని స్తుతియించె.

(22) (అ) 'అపి' శబ్దార్థకమగు 'ఏని' అను ప్రత్యయము చేరుటవలన కొన్ని పదములకు అవ్యయత్వము కలుగును. 'అపి' అనునది సంస్కృతములో ఈ క్రింది యర్థములందు వచ్చును.

"అపి సంభావనా ప్రశ్న శంకా గర్హా సమచ్చయే
తథాయుక్తపదార్థేషు కామచారక్రియానుచ"—విశ్వము.

"అపిః పదార్థసంభావనాన్వవసర్గగర్హా సముచ్చయేషు"—అష్టాధ్యాయి I. 4996. "ఆశిక్, మృతి, భూసా"ర్థములయందు అని గణరత్నమహోదధి.

సంస్కృతమందలి అపి శబ్దార్థములలోని కొన్ని తెనుఁగులోని ఏని శబ్దమునకు కలిగినవి—

(1) తథాఽపి.

(ఆది. II. 192) ఇది సంజీవితంబయ్యె నేనియుఁ బరీక్షితుండు సంజీవితుండుగానోపండు.

(2) అపినామ.

(ఆది. V. 56) పగఱగని సైఁతురేనియు మృగకులంబుఁగని సహింపరు రాజులు.

(3) యత్రాఽపి, యదపి, యస్యాఽపి, యోఽపి, యమపి, కదాఽపి, యదాఽపి, కంచిదపి మొద.

(ఆది. III. 86) ఇద్ధయశోర్థ లెందేనిఁ బుట్టి రట్టి కారవాన్వయంబు.

(సభా. I. 9) ఎందేని సర్వభూతేశుండు జగము నెల్ల సృజియించె, ఎందేనిఁ గృతవానుఁడయ్యె భగీరథుండు ... గీర్వాణముఖ్యులెందేనిఁ గ్రతువులు ... చేసిరి ... అట్టి బిందుసరంబు.

(ఆది. III. 24) ఎద్దానినేనిఁ దాల్చిన నాయుధంబులు దాఁకనోడు నట్టి ఆ కమలమాలిక.

(ఆది. II. 182) ఎవ్వనియేని వీర్యంబున నిక్కన్య యుద్భవిల్లె నట్టి యుపరిచరుండు.

(ఆది. V. 18 నీవెయ్యేని నొక్కవేల్పు నారాధించి తవ్వేల్పు నీకోరిన పుత్రకుల నిచ్చు.

(ఆది. I. 76) ఎవ్వనియేని ముఖామృతాంశుబింబమ్మున నుద్భనం బయినభారత వాగమృతంబు ... త్రావుదు రట్టి పరాశరసుతుం బ్రణమిల్లి.

(ఆది. IV. 148) నీవెప్పుడేని నన్ను నప్రియంబులువలుకు దప్పుడ నిన్ను బాసిపోవుదు.

(ఆది. II. 154) నాకు నీవెన్నండేని నవమానంబుఁ దలంచితి నాఁడ నిన్నుంబాసిపోవుదు.

(ఆది. VII. 50) ఎవ్వండేని మూఁడులోకంబులఁ జూడ నిచ్చగించు నాతండు.

(ఆది. V. 188) ఎయ్యేనియు నొక్క ధనుర్వేదవిదుండు.

(ఆది. IV. 127) ఎయ్యేనియు నొక్కస్త్రీయందు జన్మింపఁబోయెదము.

(ఆది. VIII. 18) ఎయ్యేని నొక్కవేల్పు నారాధించి.

(సభా. I. 4) ఎద్దియేని నొక్కయపూర్వంబయినదాని నిర్మింప.

(ఆది. VII. 92) ఎవ్వనినేనిన్.

(ఆది. III. 181) ఎందేనినుండి యొక్క మహాముని ... వచ్చి.

(ఆది. IV. 229) ఎటయేనియుం గొనిపొండు.

(ఆది. VIII. 317) ఎటయేనియుం బఱచు.

(ఆది. III. 150) ఎటయేనియుం బోదు.

(4) శంక.

(ఆది. IV. 29) ఇది మునికన్యయేని మఱియేలొకో యీ లలితాంగి యందు నాహృదయము దద్దయుం దగిలె.

(5) అయితే.

(ఆది. III. 192) జరయు రుజయు దైవవశంబున నయ్యెనేని వాని ననుభవింత్రుగాక ....

(6) కూడా.

(ఆది. III. 112) కచుండునేనియుఁ బోఁడు; (ఆది. V. 48) ఒక్కటినేవియు నేయంజాలక; (ఆది. VI. 141) మదీయభాషితంబు ... యెన్నఁడున్నేని మోఘముకాదు; (ఆది. IV. 196) అన్యుల న్మనమునఁనేనియుం దలఁప.

(7) అవధారణము.

(ఆది. IV. 262) తాన చోరులకును దాపికాఁడై ... మిన్నకేనిఁ దపము సేయుచున్నయట్లు వలుకకున్నవాఁడు.

(8) కాలము.

(ఆది. V. 56) ఎట్టకేనియు ధృతప్రాణయయ్యె.

(9) యది.

(ఆది. VII. 269) నన్ను నెఱుంగవలతయేని.

(ఆది. IV. 128) ఉపకారంబు సేయనోపుదేని.

(ఆ) 'ఏని' అను నవ్యయముపై సముచ్చయార్థక 'ఉఁ' ప్రత్యయమును చేరును.

(ఆది. III. 112) కచుండునేనియుఁ బోఁడు.

(ఆది. V. 156) ఎట్టకేనియు ధృతప్రాణయయ్యె.

(ఇ) 'ఏని' అనుదానిలోని ఇత్వమునకు కొన్నియెడల లోపమగుచుండును.

(ఆది. V. 222) నాలుగేఁ బాడికుఱ్ఱుల నీఁడె.

(ఈ) 'ఒండెఁ' అనునది 'ఒండే' అనుదాని రూపాంతరమయి అవ్యయముగ నుపయోగింపఁబడును. ఇది పాఠీకార్థమున వచ్చును. ఇది ఎప్పుడును వాక్యమందు కేవల మొక్కసారియే యుపయోగింపఁబడదు.

(ఆది. VI. 122) ఆహవాంతరంబున మృతిఁబొందియొండె ... గిరులం దప మొప్పఁగఁ జేసియొండెఁగా కనిమిషలోకభోగసుఖ మందఁగఁబోలునె.

(ఆది. VII. 203) పరశురాముఁడొండె హరుఁడొండె నరుఁడొండెఁ గాక యొరులుగలరె కర్ణునోర్వ.

(ఆది. VIII. 22) ద్రుపసుండు పాండవుల విడుచునట్లుగా భేదింత మొండె ... కాంతేయ మాద్యేయులను దమలో విరక్తు లగునట్లుగాఁ జేయింత మొండె ... ద్రౌపదివలన విరక్తిఁబుట్టింత మొండె ... ద్రోవదిఁ బాండవులయందు విగత స్నేహఁ గావింత మొండె.

(ఆర. II. 191) భీమనందనయొండెఁ నలుఁడొండె నెఱుఁగుఁగా క న్నలు నొరులకు నెఱుఁగఁ గారణము గలదె?

(23) (ఆది. I. 14, ఆది. VII. 243, ఆర. II. 163, 212, ఆర. III. 128) ఎల్లి; (ఆర. II. 163) ఎల్లుండి; (ఆది. VIII. 118) నిన్న—ఇవియును నవ్యయములే.

(24) 'మఱి' అనునది 'మఱు'ధాతువు క్త్వార్థకరూపము. ఇది అవ్యయముగా నేర్పడినది. ఇది విశేషణముగాను విశేష్యముగానుకూడ వాఁడఁబడినది.

(ఆది. III. 13) ఒకనాఁడు ... మఱియొకనాఁడు ... మఱియునొకనాఁడు.

(ఆది. III. 190) నీవు విషయోపభోగతృప్తుండవైన మఱి నీముదిమి నీవ తాల్చి.

(ఆది. VII.) ఏను వివాహంబయినపదంపడి భీమసేనుండు వివాహం బయిన మఱి యర్జునుండు వివాహంబగుఁగాక.

XVI. ప్రకీర్ణకము.

1. ఈ క్రిందివి 11-వ శతాబ్దపు వాడుకలు:—

ఇచ్చిపుచ్చు (ఆది. IV. 212, ఆది. V. 67; ఆది. VIII. 37); విడిచిపుచ్చు (సభా. II. 272, ఆర. II. 227).

బిడ్డ బిడ్డతరమున (S. I. I. IV. 920; ఆది. I. 116); ఈయున్న పోష్యప్రోలికి (ఆది. II. 177); కార్చిచ్చునట్టి శాపంబు (ఆది. II. 160; ఇది యేమి నిమిత్తంబు = దీనికి కారణమేమి? (ఆది. VI. 213) పట్టిలార్చగనేల; (ఆది. VI. 286 కన్ను వ్రయ్యకున్నఁ, (ఆర. I. 270) కన్ను మూయుకొనాకుఁ; (ఆర. II. 75) కన్ను మొగుడిపోన్నఁ; (సభా. II. 269 ఒలుకగాండ్రపురుషుఁడు; (ఆర. I. 75) వారిగాఁ దవ్వులఁగని. (ఆది I. 73) వీలవచ్చువారగుదురు; (ఆర. I. 171) దుర్యోధనుండు దుర్బుద్ధియని యేమి సెప్పవలయు? = చెప్పవలయునా యేమి? (ఆది. I. 362) ఏనాఁటి తల్లివి? (ఆర. II. 157) పలుకువడఁగఁ = మాటపడఁగఁ.

2. 11-వ శతాబ్దమున ఈ క్రిందిరీతి సమాసములు కాన్పించుచున్నవి :—

(ఆది. VII. 86) కూఁతులఁగన్న ఫలము సద్ధర్మచరితుల కీఁగాన్పఁ కాదె; (ఆది. VIII. 36) ఒనరింపకయున్కి; (ఆర. I. 214) విడిచియునికి; (ఆర. I. 263) తాల్చియునికి; (ఆర. I. 276) ఒక్కచోటన పెద్దకాలంబునికి; (ఆర. IV. 132) ప్రియంబుచేత; (ఆది. I. 114) అతిక్రమిల్ల కుండఁగపోక; (S. I. I. V. 21) దివియ (ఆర; సభా. I. 134) బలిమివాఁడు; (S. I. I. IV. 944) బిరుదుగద్యలు; కవిలగడ్డము; (S. I. I. IV.) దీపారదివియ.

3. ఈక్రిందిరీతి మిశ్రమసమాసములు కనఁబడుచున్నవి :—

కఱకంఠా (ఆర. II.); (S. I. I. IV. 12, 13, 15-19, 21-23) అఖండవర్తిదివియ; (S. I. I. IV. 737) అన్వయకాంపులు; (S. I. I. IV. 65) ఉపరిపాల; (S. I. I. V. 1038 [illegible]పెట్టె; (S. I. I. V. 63) నిత్యమాకాణ్డు; (S. I. I. IV.) [illegible]; (S. I. I. V. 66 [illegible] అముదినకు. (S. I. I. V. 65 [illegible]; (ఆర. III. 138 [illegible] రువలి; జీవిత మాటి; (S. I. I. IV. 1015).

4. ఈ క్రిందివానిలోని శబ్దము లుత్వవిశిష్టములు :—

(ఆది. II. 255) వాలుపయి నడచున ట్లబ్బాలిక నడునడనడుంగి భయమున.

(ఆది. V. 21) నడునడనడుంగ్రుచున్నదాని; (ఆది. III. 111) మలు మలమలుంగుచు; (ఆది. IV. 43) వలువెడల్; (ఆది. IV. 122) అయ్యివి దవలువుదొలఁగె; (ఆది. IV. 77) వెలువెల్లనై; ఇట్లే-ఎఱుంగి, వెలుంగి మొద. (ఆది. VII. 50) మీకేవుఱకుం జెఱనూఱుసేసి యిచ్చెద; (సభా. I. 14) చెఱువేయి; (ఆది. VIII.) గాడ్పుచూలు (చూలి తరువాతి రూపము) (ఆర. II. 174); ఉరులందోర్కొచి (ఉరలందోర్కొచి).

5. 'పోని' అనునది 'తక్కువకాని' అను నర్థమునఁ బ్రయోగింపఁబడినది.

(అ) ఇది సాధారణముగా సముచ్చయ చిహ్నముపై వాడఁబడినది.

(ఆది. I. 151) కృతాంతకరదండంబునుంబోని తన దండంబు; (ఆది. II. 62) పాతాళ వివరంబునుంబోని తనకంఠబిలంబున; (ఆది. IV. 28) మనోజ రాజ్యలక్ష్మియుంబోనిదాని; (ఆది. IV. 47) తరుణ శశిరేఖయుంబోనిదాని; (ఆది. VI. 300) కనకశైలనికుంజమునుంబోని వాని వక్షము; (ఆది. VIII. 80) వర్ణచతుష్టయంబునుంబోని యనుజవర్గంబు.

(ఆ) అవధారణార్థక చిహ్నముపైఁగూడ నిది కాన్పించును:—

(ఆది. IV. 26) జయంతుండపోని దుష్యంతునెఱుంగి; (ఆది. III. 140) వరుణేంద్ర దేవియ పోనిదాని; (ఆది. IV. 232) తన్నుపోనిదాని.

(ఇ) ఈ క్రిందిపాఠములు ముద్రిత ప్రతులలోనివి. కుండల చిహ్నములఁ జూపిన ట్లూపాఠము లుండవలెను:—

(ఆది. IV. 238) సువర్ణవల్లరీజాలముపై (బో) ని పింగళవిశాలజటా చయము; (ఆది. V. 47) శ్రీసతిపై (బో)ని కుంతి; (ఆది. V. 34) పృథివి బోని (బోని) దానిఁ బృథయనుకన్యక;

6. ఈ క్రింది నానుడులు నన్నయ భారతములో నున్నవి:—

(ఆది. VI. 58) శూరులజన్మంబు సురలజన్మంబును నేఱులజన్మంబు నెఱుఁగనగునె.

(ఆది. VI. 58) లేటికడుపునఁ బులివుట్టునె;

" " 62 ఱొమ్మునఁజేయిడి నిద్రపోయె.

" " 18 కుంతికడుపు సల్లగాఁ బుట్టిన ఘనభుజుండు.

" " 90 ప్రళయములకయుఁ దృణహుతాశనంబు దీర్ఘమగునె.

" " 186 వంటయిల్ గుండెలుసొచ్చె.

(సభా. II. 48) బూతువెగడినట్లు వెగడదు.

(ఆది. V. 224) రోయుతీఁగ గాళ్లం బెనఁగెఁ.

7. 'అలవియె' అనుటకు నన్నయ 'లావే' అనును:—

(ఆది. IV. 247) ధారుణీప్రజ కొకనిమిషంబునైనఁ బ్రకృతినుండఁగ లావే; (ఆది. V. 247) కర్మవిపాకంబుఁ గడవంగలావె; (ఆది. VII. 303) విధికృతముఁ గడవనేరఁగ లావే; (ఆది. VII. 161) విధికృతంబుఁ గ్రన్నఁతింప లావె; (సభా. II. 273) వారల్ లావె ..రణంబులో నోర్వఁగఁ.

(అ) 11-వ శతాబ్దపు శాసనములలో శకటరేఫముతో కనఁబడుచున్న శబ్దములు.

అంకకాఅ (చాలుక్యనంకకాఅ) (S. I. I. IV. 749); అఅ = సగము (S. I. I. IV. 754, 996), అఅగియ (మణవాల ఆబ్బనికి) (S. I. I. V. 66); ఉయకొ్కండాఅువారికి (S. I. I. V. 66); ఎట్టంజెఅువు (S. I. I. IV. 704); ఎట్టమండండు (S. I. I. IV. 677); కట్ట (అట్ట?) (S. I. I. IV. 1314); కఅుత (అఅుత?) (S. I. I. V. 1071); కట్టపనివానికి (S. I. I. IV. 1015); కుఅుమఅజముణ్డు (S. I. I. IV, 737, 739); కూంత్తుఅు (S. I. I. IV. 1161, 1253, 1053, 1062, 1076; S. I. I. V. 1033, 1055, 1091, 1105); కూన్తుఅు (S. I. I. IV. 1120); కూంతుఅు (S. I. I. IV. 1010, 1015, 1357; S. I. I. V. 62, 72); కూతుఅు (S. I. I. V. 1039, 1125); కూత్తురు (S. I. I. V. 1026); కొఅడియ (S. I. I. IV, 1114); గొతియలు (S. I. I. IV. 1014; S. I. I. V. 72, 1115, 1117, 1118); మొద. గొతి యెలు (S. I. I. V. 1126); గొఅ్యలు (S. I. I. V. 63) చెఅుబలి 66; చెఅ్వి (S. I. I. IV. 749, 762) తఅులానవారు (S. I. I. V. 1349; తెఅ (ఇలి) యైయిన (S. I. I. IV. 1098, 1049, 1319, 1340) నెఅగద్యాన ములు (S. I. I. IV. 1224) పరుమఅ; పఅియు (S. I. I. IV. 1190, 1323) పఅఅు (పట్టు) (S. I. I. IV. 1248); పట్టు (S. I. I. V. 1098) పల్లక్కకుల (S. I. I. V. 73); పెంజెఅువు (S. I. I. IV. 927); పాంబత్తి (S. I. I. IV. 674); జేండు (S. I. I. IV. 1150); జేని (S. I. I. IV. 1080); జేపటి (S. I. I. IV. 1176, 1323; S. I. I. V. 66); వఅడిన.

(ఆ) (1) కోఅు=ఇచ్చించు; కుఅియు; వదఅు; ఈ మూడింటిలోను శకట రేఫ మున్నదని వాని యితర ద్రావిడ రూపములవలన తెలిసికొనవచ్చును. కన్నడము: కోఅు, కోటికె; మళయాళము: కోఅుగ; కన్నడము: పదఅు, మళయాళము: పదఅుగ; మళయాళము: ఉఅక్క; తెనుఁగు: ఉరియు, కుఅియు;

కాని, (ఆది. II. 79) పద్యములో సాధురేఫ ప్రాసములో 'కురిసె' అని కనఁబడుచున్నది.

(2) వీంపు, వీంచు అని అనేకములయిన వ్యాఁత ప్రతులలో ఉండుట చేత అవి సబిందుకములనియే నిర్ణయించుటయైనది.

(3) చేడ్వాడు, వీడ్వాడు, కీడ్వాడు అనువానిలో చాల వ్యాఁత ప్రతుల యందు పకారమునకు వకారాదేశము కనఁబడుచున్నది, కాని, తోడొకఁను, వీడొకఁను, మొదలగువానిలో గ, స, డ, ద వాదేశము రాదు, ఒక్క పకారమునకు వకారాదేశమువచ్చి ఇతర పరుషాక్షరములకు రాకుండ నున్నదేమో (ఉ. హరి. IV. 199 లో 'కీడ్పడు' అని 'డ్ప' ప్రసక్తానమం దున్నది).

అనుబంధము I.

శ్రీ

— గరుడోపాఖ్యానము —

గరుడోపాఖ్యాన సాధనిర్ణయమునకు ఈ క్రింది వ్రాతప్రతులాధారములయినవి. ఈ క్రింది పట్టికలో (1) పుస్తకసంఖ్య, (2) ఎచ్చటనున్నది, దాని కేటలాగు నంబరు (3) ఎవరు సంపాదించినది, (4) ఏమండలమునది చూపఁబడినది.

పుస్తక సంఖ్య	కేటలాగు నంబరు	ఎవరు సంపాదించినది	ఏమండలమునది
(1)		పర్లాకిమిడి, గంజాం జిల్లా. రా. సా. గిడుగు వెంకట రామమూర్తి పంతులుగారు	గంజాముజిల్లా
(2)		,,	,,
(3)		,,	,,
		శాతమిగ్రంథాలయము,	రాజమహేంద్రవరము.
(4)	గా. గ్ర. నం. 50,	నాళము కృష్ణరావుగారు,	గోదావరిజిల్లా
(5)	,, 51,	చిలుకూరి నారాయణరావు	గంజాముజిల్లా
(6)	,, 53	,,	,,
(7)	పరిషత్తు నం. 1	నుదురుపాటి రామస్వామి అయ్యగారు	నెల్లూరుజిల్లా
(8)	,, 4		,,
(9)	,, 11		,,
(10)	,, 22/2	వెంకటకృష్ణయ్యగారు	నెల్లూరు
(11)	,, 30		,,
(12)	,, 36		,,
(13)	,, 85	ముత్తరనల్లూరు వెంకట రామయ్యగారు [గారు	దక్షిణదేశము
(14)	,, 226	కొడంగై సీతారామయ్య	,,

పుస్తక సంఖ్య	కేటలాగు నంబరు	ఎవరు సంపాదించినది	ఏమండలమునది
(15)	పరిషత్తు న. 227	చోళవందాన్ మూర్తి విశ్వనాథయ్యగారు	దక్షిణదేశము
(16)	,, 100		,,
(17)	,, 295	ఎళయరశవేంగన్ వెంకట కృష్ణప్పనాయుడుగారు	,,
(18)	,, 309	నత్తము సుబ్రహ్మణ్యంగారు	,,
(19)	,, 316	ఎట్టియాపురం గురునాథశాస్త్రి	,,
(20)	,, 339	ఎళయరశవేందర్ ఆలగుంట్ల రామయ్యగారు	,, ,,
(21)	,, 346	నత్త వెంకటేశయ్యగారు	
(22)	,, 361	పిళ్ళపాళయం సుబ్రహ్మణ్య అయ్యరుగారు	,, ,,
(23)	,, 436		నెల్లూరుజిల్లా
(24)	,, 479	సాధు అయ్యవారు గారు,	,,
(25)	,, 639	మదనగోపాలపురం; తాళ్ళపాక చెంచన్నగారి నిమిత్తం పూటుకూరులోని వుమ్మడిసెట్టి వెంకట రామన్న వ్రాసినది.	,,
(26)	,, 664	రామానాయుడుగారు, అడుపూరు.	,,
(27)	,, 682	చెంగమ నాయుడుగారు, చిన్నంపల్లి	,,
(28)	,, 699	పిచ్చెయ్యగారు, పోడూరు, (నందననామ సంవత్సర కార్తీక శుద్ధ ౧౦ ల నాడు దొడ్డిపల్లి సుబ్బరాజు వ్రాసినది.	,,
(29)	,, 704	సుబ్బయ్యగారు, తుమ్మల అగ్రహారం.	,,
(30)	,, 750	కామిశెట్టి నాగయ్యగారు, బిలపలి.	,,

పుస్తక సంఖ్య	కేటలాగు నంబరు	ఎవరు సంపాదించినది	ఏమండలమునది
(31)	పరిషత్తున 810	చిన్నారెడ్డిగారు, కొండూపల్లి.	నెల్లూరు జిల్లా
(32)	,, 914	...	,,
(33)	,, 979	కొప్పర్తి రామచంద్రరావు గారు, సీతారాంపురం, ప్రస్తుతం నర్సాపురం, సౌమ్య సంవత్సరం పుష్య బహుళ సోమవారమునాటికి కొప్పర్తి వెంకన్న వ్రాసినది.	కృష్ణ జిల్లా
(34)	,, 1014	మొగలి తుఱ్ఱురాజుగారు	గోదావరి జిల్లా
(35)	,, 1205/2	కంభంమెట్టు	కర్నూలు జిల్లా
(36)	,, 1323		
(37)	,, 1328		
(38)	,, 1329	రంగనాథరావుగారు	,,
(39)	,, 1333	రంగవరం సీతారామయ్య, పెద్ద తిప్పసముద్రం ఆదిరాజయ్య	చిత్తూరు జిల్లా
(40)	,, 1335	,,	,,
(41)	,, 1359	మల్లి వీరరాఘవులు	,,
(42)	,, 1473		
(43)	,, 1514		
(44)	,, 1522	రంగనాథరావుగారు	,,
(45)	,, 1663	జయ సంవత్సర శ్రావణ శు ౧౦ లకు వ్రాసినది, ఘూలితేటి తిమ్మప్పగారి ప్రతికి నకలు	,,
(46)	,, 1656		
(47)	,, 1707		
(48)	,, 1708		
(49)	,, 1710		
(50)	,, 1799	పిఠాపురములోని దేవగుప్తాభరద్వాజముగారు	
(51)	,, 1864		

పుస్తక సంఖ్య	కేటలాగు నంబరు	ఎవరు సంపాదించినది	ఏమండలమునది
(52)	పరిషత్తున 2006	శార్వరి సం॥ర వైశాఖ శు ౩ శనివారంనాటికి వ్రాసినది.	చిత్తూరు జిల్లా
(53)	,, 2026	కోటగిరి అచ్యుతరాయణింగారు ఇచ్చినది. మంత్రిప్రగడ వెంకటరమణయ్యగారు, చామర్లకోట, సంపాదించినది.	,,
(54)	,, 2181	నల సం॥ భాద్రపద ౧ శుక్రవారం అయితాయీరయ్యకు కృష్ణంముసిరి కుమారుడు చిన సంజీవి వ్రాసియిచ్చెను.	,,
(55)	,, 2310	తూటుపల్లి నుబ్బయ్యగారు పోతకమూరు, దర్శితా॥ (విళంబినామ, సం॥రము కృష్ణదాను వ్రాసినది).	నెల్లూరు జిల్లా
(56)	,, 2313		
(57)	,, 2487	రంగనాథరావుగారు.	,,
(58)	,, 2462		
(59)	,, 2532		
(60)	,, 2545		
(61)	,, 2566	రంగనాథరావుగారు.	,,
(62)	,, 2606		
(63)	,, 2620		
(64)	,, 2630		
(65)	,, 2639		
(66)	,, 2643	రంగనాథరావుగారు.	,,
(67)	,, 2644	బొమ్మలు వ్రాయ బడిఉన్నవి.	,,
(68)	,, 2646	రంగనాథరావుగారు.	,,
(69)	,, 2726	కొమిర, నందిగామతాలూకా	,,
(70)	,, 2733	జొన్నలగడ్డ, నందిగామ తాలూకా.	కృష్ణా జిల్లా

పుస్తక సంఖ్య	కేటలాగు నంబరు	ఎవరు సంపాదించినది	ఏమండలమునది
(71)	పరిశత్తున 2014	వినుకొండ, ప్రాచీనప్రతివలె కాన్పించుచున్నది.	కృష్ణా జిల్లా
(72)	,, 3602		
(73)	,, 3625		
(74)	,, 3631		
(75)	,, 3698	ప్రాతప్రతివలె కాన్పించుచున్నది.	,,
(76)	,, 3820	కాజ, గుంటూరు తాలూకా	గుంటూరు జిల్లా
(77)	,, 3915	బహుధాన్య సం॥ర పుష్య బ॥ ౮ ఆదివారంనాటికి పొత్తూరి పాపన్నకు గొల్ల పూడి త్రివిక్రమయ్య వ్రాసియిచ్చినది.	,,
(78)	,, 4056	చియ్యేడు, అనంతపురం తా॥	అనంతపురం జిల్లా
(79)	,, 4091	రామయ్యపంతులుగారు	,,
(80)	,, 4414	కాండూరు అప్పలాచార్యులు వైయ్యాకరణ రామానుజాచార్యులుగారిచే సంస్కరింపబడి, కోడూరు రాఘవాచార్యులుగారు అచ్చుగూర్చిన ప్రతినున్న ప్రకారం ప్రమాదీచనామ సం॥ర ఆషాఢ శు॥ ౧౨ భానువారము నాటికి వ్రాసినది.	,,
(81)	,, 4128	తం॥ తె॥ పెరుమాళ్లయ్యగారు; పరాకు నాగప్ప, ఎఱ్ఱిప్పగార్లు వ్రాసినది. సిద్ధార్థి సం॥ర కార్తిక బ॥ ౧౨ పగలు 11 గం॥కు వ్రాత ముగిసెను.	,,

పుస్తక సంఖ్య	కేటలాగు నంబరు	ఎవరు సంపాదించినది	ఏమండలమునది
(82)	పరిషత్తున 4162	తం॥ తె॥ పెరుమాళ్లయ్యగారు, కాళయుక్తినామ సం॥ర భాద్రపద శు॥ 2 మి నాటికి శృంగిమళ్ళ నుబ్బన్న కుమారుడు నరసప్ప వ్రాసినది.	అనంతపురం జిల్లా
(83)	,, 4225		
(84)	,, 4281	నెల్లూరుజిల్లా దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు సంపాదించినది. అడ్డాడ సిద్ధేశ్వరశర్మగారిచ్చినది.	నెల్లూరు జిల్లా
(85)	,, 4269		,,
(86)	,, 4281		,,
(87)	,, 4319		,,
(88)	,, 4342	జయ సం॥ర నిజభాద్రపద శు॥ ౫ మి స్థిరవారమువరకు బుఁడమగుండ నరును వ్రాసుకొన్నది. (అత్యంత శిథిలము).	,,
(89)	,, 4346	సర్వజిత్ సం॥ర భాద్రపద బ॥ బుధవారము నాటికి ములుగు మల్లంరాజు వ్రాసినది.	,,
(90)	,, 4370	పింగళ శ్రావణ శు॥ ౧౪ నాటికి వ్రాసినది.	,,
(91)	,, 4393		,,
(92)	,, 4412		,,

పుస్తక సంఖ్య	కేటలాగు నంబరు	ఎవరు సంపాదించినది	ఏమండలమునది.
(93)		వైయాకరణ రామానుజాచార్యులవారును పరవస్తు చిన్న యసూరిగారును పరిష్కరించిన గ్రంథములోని పాఠములు; శాలివాహన శకము 1769 ప్లవంగ అధిక జ్యేష్ఠ శు॥ 3 సోమవారమునందు అచ్చు వేయఁబడినది.	
(94)		మ-రా-రా-శ్రీ రావుసాహేబు గిడుగు రామమూర్తిపంతులుగారు తమ వావిళ్లవారి ప్రతిలో వ్రాసిపెట్టిన పాఠములు. 93,94 శ్రీ గిడుగు రామమూర్తిపంతులుగారు నాకు పంపినారు.	

శ్రీ

గరుడోపాఖ్యానము

(ఆదిపర్వము - ద్వితీయాశ్వాసము—1 - 120 పద్యములు.)

క॥ శ్రీవనితావల్లభ వేం గీవిషయూధీశ కాన్య[1] శ్రీగీతప్రియ నా
నావనినాథకిరీటతటీ విలసద్రత్నసంఘ శ్రీటితపదకమలా. ౧

వ. అక్కథ[1]కుణ్డు శౌనకాది మహామునులకుంజెప్పె [2]నాదియుగంబ్బునం గశ్యప
ప్రజాపతి[3] భార్యలైన [4]కద్రువయు వినుతయు ననువారలు[5] పుత్రార్థినులై[6]
యనేక సహస్రవర్షంబులు గశ్యపునారాధించ్చినం [7]గశ్యపుణ్డును బ్రసం
న్నుండ్డై మీ [8]కోఱిన వరంబ్బు లిచ్చెద వేం [9]డుణ్డనిన. ౨

తరలము. అనలతేజులు దీర్ఘదేహులు శ్రీనైనయట్టి తనూజులక్[1]
వినుతసత్త్వులం గోరెం గద్రువ[2] శ్రీవేవురంగ్గడు [3]వేడ్కతో
వినుత[4] గోరె సుపుత్త్రులన్ భుజ శ్రీవీర్యవంత్తుల వారికం
బైను బలాధికులైనవారిం గ శ్రీడిన్దివీరుల నిద్దఱన్[5]. ౩

న. కశ్యపప్రజాపతి దొల్లి వెద్ద [1]గాలంబ్బు [2]దపంబ్బుసేసి పుత్త్రకామేష్టిం
[3]జేసెంగావునం గద్రువకు[4] వేవురం [5]గొడుకులను వినుతకు [6]నిద్దఱిం

---

౧. (1) 9 కార్య.

౨. (1) 4. కథికుండు, (2) 4. 6, 7, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 33, 34, 38, 39, 40, 42, 43, 45, 46, 47, 48, 49, 50, 51, 53, 54, 67, 71, 83. తెప్పిన ట్లాడియుగంబున, (3) 4. ప్రజాపతికి, (4) 93, కద్రువు, (5) 4. నను వారలిద్దఱు, (6) 4. పుత్రార్థితులై, (7) 4. ప్రసన్నుండై కశ్యపుండు. (8) 4. మీరుగోరిన 5. ప్రసన్నుండై వరంబులిచ్చెద, 9. మీగోరిన, (9) 83 వరంబు వేండుమనిన.

౩. (1) 4. తనూజులన్, (2) 1, 93, 94 కద్రువు, (3) 9, 12, 83, వేట్కతో; (4) 4. వినత, (5) 4, 83, ఇద్దరిన్.

౪. (1) 4 పెద్దగాలంబు 6 బెద్దగాలంబు 36 యనేక కాలంబు (2) 4 దపంబు 6 పుత్రకామేష్టితపంబు చేసినవాండు 7 తపంబు నేయుచుండుం గావున, (3) 5. పుత్రకామేష్టి జేసినవాండు గావున 83 తపంబు చేసినవాడు గావున పుత్రకామేష్టి చేసి కద్రువకు (4) 1 కద్రువునకు, (5) 4, 93, 94, వేవురుగొడుకులను, (6) 4 వినతకున్నిద్దరు కొడుకులను.

గొడుకులను [7]వారికోరినయట్ల యిచ్చి గర్భంబు [8]లింమ్ముగా రక్షింప్పం [9]బనిచిన నయ్యిద్దఱును [10]సంత్తసిల్లియుండ్నంత గర్భంబులు గొండ్లొక [11]గాలంబ్బునకు నండ్డంబ్బులై న [12]నయ్యండ్డంబులు [13]ఘృతకుండ్డంబ్బులం బెట్టి రక్షించ్చుచున్నంత్త [14]నేనూఱేండ్లకుం [15]గద్రూ [16]గర్భాణ్డంబులు దరతరంబ యవిసిన [17]నంద్దు [18]శేషవాసు కైర్యరావతి తక్షక కర్కోటక ధనంజ్జయ కాళిమ మణినా గాపూరణ పింజ్జర కైలాపుత్త్ర వామన నీలా నీల కల్మాష శబలార్య కోగ్రక కలశపోతక నురాముఖ దధిముఖ విమల పిణ్డ కాప్త కరోటక శంఖ వాలిశిఖ నిష్టానక హేమగుహ నహుష పింగ్గళ బాహ్యకర్ణ హస్తిపద ముద్గరపిండ్డక కంబ లాశ్వతర కాళీయక వృత్త సంవర్తక పద్మ శంఖముఖ కూష్మాణక ఋషీమక పిణ్డారక కరవీర పుష్పదంష్ట్ర బిల్వక బిల్వపాణ్డర మూషకాద శంఖశిరః పూర్ణభద్ర హరిద్ర కాప రాజిత జ్యోతిక శ్రీవహ కౌరవ్య ధృతరాష్ట్ర శంఖపిణ్డ వీర్యవ ద్విరజ న్సుబాహు శాలిపిణ్డ హస్తిపిణ్డ పిఠరక సుముఖ కౌణపాశన కుఠర కుండ్జర ప్రభాకర కుముద కుముదాక్ష తిత్తిరి హలీక కర్దమ బహుమూలక కర్క రాకర్కర కుణ్డోదర మహోదరు లాదిగాంగల వేవురు నాగముఖ్యులు వుట్టిన.

---

(7) 5. వారికోరిన వరంబులిచ్చి 83 వారువారుకోరిన. (9) 4. 7, 25, 27, 28, 29, 30, 33, 34, 35, 36, 38, 39, 40, 43, 45, 46, 47, 48, 49, 51, 63, 67, 75, 75, 90. రక్షింప్పం బంచ్చిన 23 నియోగించ్చిన, (10) 6. దద్దయు సంత్తసిల్లి 7, 8, 39, 31, 34, 46, 51 సంతోషించ్చి యుండ్నంత (11) 4 గాలంబునకు, (12) 83 యండ్డం బ్బులై యూడిపడిన (13) 7, 8, 18, 25, 28, 21, 36, 67 య్యండ్డంబులు కుండ్డంబులబెట్టి (14) 4, చున్న నేనూ 7, 8, 12, 23, 26, 30, 33, 36, 38, 40, 41, 43, 45, 46, 48, 49, 51,53, 54, 67, 71, 75, 90, రక్షింపుచున్నంత 14 రక్షింప్పచుండ్నయం త్త, (15) 4 నేనూ రేండ్లకు, (16) 4. 7, 23, 25, 26, 28, 29, 30, 31, 33, 34, 35, 41, 43, 45, 46, 48, 49, 51, 53, 54, 67, 71, 83 90, కద్రువగర్భాండ్డంబులు, (17) యవిసినం నంద్దు; 93, 94,-ం బవిసిన, (18) ఈ పేర్లవిషయమున నేరెండు లిఖితగ్రంథములను నొక్కరీతిగా లేదు. 4, 5, 6 ల నుండి మాత్రము పాఠాంతరముల నిచట నిచ్చుచున్నాము.

4. మణినా గాపూరణాన పంజ రైలాపుత్ర వాసవ నీల విల్వానిల కల్మాష నబల ఆయాక పుండ్రక శలపోతక ఆర్ద్రిక హోలక కపోతముఖ దుర్ముఖ సుమన విమన విమల సుమహిత పిండక ఆపక కర్కోటయ్య కోటనము శంఖ్కపాల శంఖ్కనిష్టక హేమక సుహ్యక కువార కపోతవణ నహుష పింగ్గళ బాహ్యక హవ్యకణ హస్తికణ వామముఖ ముద్దర మంద్దర శంఖుల కపిలాశ్వ కారిక కోత్రి సంపతిక పిండక వృత్తిక శంఖనఖ

క. తనగర్భాణ్ణంబుల రెం ట్టను బ్రియనందనులు వెలువ[1]డమి[1]నతిలజ్జా
వనతయయి వినుత పుత్రార్థిని యొకయణ్ణంబ్బు విగత[2]ధృతి నవియించె[2].

క. దాన నపరార్థకాయ వి హీనుండు పూర్వార్థతను[1]స[2]హితుం డరుణుండనం
గ్లా నుదయించ్చె నుతుణ్ణు మహానీతియతుండు దల్లి[3]క ప్రియ[3]మెసగన్.

తేమక కంబలాశ్వ కాచాపి కాలాయక పృత్తిక ఖరముఖ పీడర కరవీర ఘటదంష్ట్ర) పుష్ప దంష్ట్ర) బాలక బిల్వక మూషకాద శంఖ తిమిర పద్మ శంఖణ వ్రజ కోపన తేమక పిండారక పుణ్యగంధిక వారిద్రక ఆపానమిత్ర శ్రీవహ పాండురక పరాజిత పతంగ్రీవ కారవ్య ధ్రిత రాష్ట్ర) పుష్కర శల్య కురగ్రీవ పీతర కుండర విరజి సుబాహు కలపిండ సూ క్తిభద్ర ముఖర పిండారకనక శంఖశిర పూర్ణదంష్ట్ర) యపరాజిత వీర్యవంత కోణనాశిక కుంజర కురర ప్రతారక తిత్తిర హరిత అకక్కర కులాటి కుధర కాలేయపుత్ర పారాశర కాశల ప్రభాకర కుముద కుముదోద వావిల కదమ బహుమాల కక్కర యకక్కర కుముదాక్ష కక్కోట చరకుండ్లోదర మహోదరు లాదిగా.....

5. కాళిక మణినాగ పురాణక పుంజర ఏలాపుత్ర వామన నీల కల్మాష శబల అయ్యక పుండ్రక కలపోతిక.....శంఖ నిష్ఠురక...వ్యాకరణ *omit* వా క్తిపద; పుష్ప నంత బలక పాండు రక్తపద అజిత పతంగ్రీవ కారవ్య మారవ్య పసాగ్రీవ పుష్కరమిగ్గలి, *omit till* ప్రభాకర, ప్రకారక కుముద కుముదాక్ష.....

6. శేష వాసుకి ఐరావత తక్షక ధనంజయ కాళిక మణినాగ పురాణ పంజర ఏలా పుత్ర వామన బిల్వ అనిల కల్మాష నచలాయ్యక పుండ్రక శతపోతిక సుమన విమల విమన సుహిత పిండకర కక్కోటక కొంతక శంఖనఖ శంఖపాల శిఖి నిష్ఠురక హిమగుహ నహుష పింగళ వ్యాకరణ హవిముఖి ముద్గర మందర కపిశాశ్వకాళియ్య సంవ్యత్తక వ్రిత్త శంఖ నఖర పిండకర తేమకర కముకపితక కరవీర ఘటనంష్ట్ర) పుష్పదంష్ట్ర) బలాక బిల్వక పాండూ రక పరాజిత పతంగ్రీవ కారవ్య ధ్రితరాష్ట్ర) పుష్కరశల్య కురగ్రీవ పిండక కుండర కరాది కుధుర ప్రభాకర కుముద కుముదర కుముదాక్ష కక్కోటధర కుండోధర మహోదరులాదిగా...

×. (1) 23, 24, 26, 28, 29, 30, 34, 35, 38, 42 వెల్వడమి 25, బడయజాలక లజ్జా 29. సతిలజ్జా, (2) నవియిచ్చెక 5,6 నవయించెక.

ఒ. (1) 4 సహితుడసూరుండనగ నవయించ్చె సుతుడు (ఇందు ఛందోభంగము కలుగుచున్నది.) 5 సహితుం డసూరుండనంగ్లా 6. 50 డనురుండనం గా 7. 8, 25, 27, సహి తుండు ననూరుండనంగా నుదయించ్చెను సుతుడు మహానీతిపరుడు. 8. సహేతుండు ననంగా 16 నహితుడనురుడనంగ్లాసుతు, (2) 8 నీతిపరుండ్డు. (3) 4. మొనరంక 5, 6, 12, మొనరక 11, 14 మొదవక,

వ. ఇట్లు వికలాంగుండై పుట్టిన యనూరుణ్ణు వినుతకునలిగి[1] నన్ను సంపూర్ణ
శరీరుం గ్గానీక [2] యణ్డం బ్బవియించ్చిన యవినీతవు [3]గావున నీవు [4]నీ సవతికి
దాసివై [5] యేనూఱేం డ్లుండ్డుమని శాపంబ్బిచ్చి యింక్క నీ రెండ్డవు [6] నణ్డం
బ్బు దనకుందాన యవియు [7] నం త్తకు నుండ్డనిం [8] మ్మంద్రువుట్టెడు [9] పుత్తు
ణ్డు మహాబలపరాక్రమ సంప్పంన్నుణ్డు నీ దాసీత్వంబు [10] వాంపు ననిచెప్పి
సూర్యరథసూతుణ్డయి యరిగె వినుతయు నయ్యణ్డం బ్బతిప్రయత్నం
బ్బున రక్షించుకొనియుండ్డి [11] నం త్త. ౭

క. అమరానురవీరులు ముం[1]న్నమలపయోరాశిం ద్రచ్చి [2] రి యమృతమువడ
యన్ [3]
సమకట్టి నురేన్ద్రపుంగములై హరిహరహిరణ్యగర్భులతోడన్. [4] ౮

ఉ. మేరుమహామహీధరము మీందికి [1]నంద్దఱు [2]వ్రాయి యేక్రియన్
వారిధిం ద్రచ్చు [3]వారము ధ్రువం బ్బుగ దానికిం గవ్వ మెద్ది యా
ధారము దానికెద్ది యని తద్దయు వె[4]న్వడి యుండ్డ నచ్యుతాం
బోరుహగర్భుడ్డ లిద్దఱును బూనిరి సర్వము నివ్వటిల్లంగన్. ౯

చ. అరుదుగ సర్వశైలములయంత [1]దనప్పుడ్డను నాజ్ఞపంబ్బు సు
స్థిరతయు నౌషధీరస [2]విశేషతయుం గ్గల దుత్తమంబు మం
ద్రకుధరంబ్బుగవ్వమగుటం దానిది[3]యంచ్చును నిశ్చయించ్చి య
య్యిరువుర[4]నుపంగాం బెటికియెత్తె ననంత్తుండు దద్గిరీన్ద్రమున్. ౧౦

---

౭. (6) వినుతకర్ణి, 9. వినుతకలిగి, (2) 4. గానీక యీయాయండం బవియించ్చిన 12. గానీక వేగిరించి యండ్డం 22 గానీ: యల్పకాలంబున నవియించ్చిన 83 యవియించిన దానవు. (3) 4 వుగావున, (4) 4 సవతికి దాశీత్వంబున నోపినట్టి పనులు నేయుచునేనూ 5 దాసివై యోసిపనులు శేయుచు 7 నీ సవతికి నేనూఱేండ్లు దాసివై యుండుమని, (5) 19, 21 దాసివై యోసిపనులు నేయుచునేనూ 30, 33 గానివై నోసిపనులు 26, 45, 48, దాసివై యోపినపనులు, (6) 7 రెండగు నండ్డంబ్బు, (7) 83 యవయునం త్తకు, (8) 7 నుండనిమ్మొ యించువుట్టెడు, (9) 4 పుట్టిన పుత్రుండ్డు, (10) 4 నీ దాసీత్వంబు వానివలనం బాయునని చెప్పి యనూరుండు 5, 13, 18, 22, నీదాసీత్వంబు బాచునని చెప్పి, (11) 4 యుండ్డునం త్త 16 రక్షింపుచుండెనం త్త.

౮. (1) 4. (2) 4. 5, 8, 13, దచి 6 వరచి, (3) 4. వడయంక, (4) 4. తోడంక.

౯. (1) 83 యందరుబోయి, (2) 4. యేక్రియంన్వారధి, (3) 4, 5, 16 దచుక వారము 6 దంచువారము 14 దెచ్చువారము, (4) 4. బెన్వడి 5 బెంపరియున్న 6 బెన్బడు చున్న 8, 30, 33, 35 53 వెన్వడి 16 జేడ్వడి 39, 40, 49 చేడ్వడి.

౧౦. (1) 4. 11, 47, యందు దనపుడ్డను నున్నలంబు, (2) 17. లతవిశేష, (3) 7. 23, 25, 33, 49, 51 దానిదె 16 దానది 21. దానికి (4) 7. బనింప్పగా.

వ. ఇట్లు[1] నదనొకండువేలు యోజనంబుల[2] తనప్పా[3]ను నంత్తియ పాంతునుం గ్గల మంద్దరనగం బ్బనంత్తుం డ్డనంత్తశ క్తిం[4] బ్బెఱికి[5] యెత్తిన నంద్దఱును నప్పర్వతంబుండెచ్చి[6] సముద్రంబులోవైచి దాని[7] క్కింద్ద నాధారంబ్బు గాం గూర్మరాజు నియమించ్చి[8] యోక్తంబ్బుగా వాసుకి[9] నమచ్చిక్.[10]

శా. క్ష్మోణీచక్రభరంబ్బు[1] గ్రక్కదల దిక్కుల్ మ్రోయంగా నాచ్చిక యక్ష్మీనాథాహ సమేతులై రయమునం గ్గీర్వాణులుం బూర్వగీ ర్వాణ వ్రాతము నబ్ధిద్రచ్చు[2] నెడం ద గ్ద్వ్యాకృష్ట[3]నాగానన శ్రేణీప్రోత్థ[4] విషాగ్ని ధూమవితతుల్ [5] గ్ సేసెం బ్బయోదావలిక్. ౧౨

క. ఉరగపతి తలలవల నుతరజవమున నసుర[2]లూంది గ్ తత్పుచ్ఛము ని ర్జరవరులూంది మహామత్సరమున వడిం ద్రచ్చితచ్చి[3]గ్జవమతి యుంన్నక్. ౧౩

క. నారాయణుండ్డు వారి కవారిత జవసత్త్వములు ధ్వగ్వంబ్బుగ నిచ్చెక్ వారును[1] దొల్లిటికంట్టె న[2] పారప్రారంభులై ర గ్ పరిమితశ క్తిక్. ౧౪

---

౧౧. (1) 4. పదినొకండు 5, 19, 20. పదనొకండు, 7. పదనకొండ్డు యోజనంబ్బుల 14. పదనకుండు 22. పనకొకొండు, (2) 4 పాడవుకు యేనూరుయోజనంబుల తనప్పాను 6. యోజనంబులు దనప్పాను, (3) 6, 7, 17, 18, I9, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 33, 34, 35, 36, 38, 39, 40, 41, 45, 46, 47, 49, 49, 50, 51, 53, 54, 67, 85, 89, 90, 93, 94 లోంతునుం, (4) 4. డనంతశ క్తినెత్తిన, (5) 6, 7, బెరికిన నందరునప్పన్వక్, (6) 16. దెచ్చి పాలసముద్రంబులో, (7) 4. దానికింక్రిందన్ద, (8) 6, 7, 8, 9, 11, 12, 17, 18, 19, 21, 22, 24, 25, 25, 26, 27, 28, 29, 30, 33, 36, 40, 41, 42, 43, 45, 46, 48, 50, 51, 53, 54, 67, 83, 90, వ్రేతంబుగా 16. సూత్రంబుగా 15. యోత్రంబుగా, 20 యూత్రంబ్బు, 47. వ్రేతంబు 31, 33, 49, 91, సూత్రంబు, : (9) 16. వాసుగి, (10) 4. నిమిక్చ్చి. 6. నియమించి.

౧౨. (1) 4 తలంబు, (2) 4, 5, 8, 13, దమక్ 6. దరిచిరయమందకృష్ణనాగానన 14 ద్రెచ్చు, (3) 4. దద్వ్యాకృష్ణ, (4) 16. శ్రేణీజాత, (5) 16. జేశంబయోరాశిక్.

౧౩. (1) 4, 5, 11, తలలదెస 8, 9, తలలగలనను నుతర జవనమునను నసురులుక్ పుచ్ఛము 12, 17 దలలదెస, (2) 9. జవనమునను నసురలను పుచ్ఛము 16. జవమునను నసురులుం ఱుచ్ఛము 34. నసురలోగి, (3) 4. 5, 7, 8, 16, 23, 24, 34, 35 దచిక్తచిక్ 6. దరచితరిచి (4) 4. యుంన్నంక్.

౧౪. (1) 5. వారలుదొల్లిటి, (2) 6, 93, 94 నవారిత ప్రారంభు.

చ. ఉడుగక యొండొరుం [1]జజుచి శ్రీ యొక్కబలంబున దేవదానవుల్
వడిగొని[2]వార్ధి నిట్లు దఱు శ్రీ వంద్ర అువక విష ముద్భవిల్లి [3]న
ల్లడలను విస్ఫులింగ్గములు శ్రీ గప్పంగం బవ్వి[4]న దానిం జెచ్చెఱ
మృడుండు గడంగి[4]పట్టుకొని శ్రీ మ్రింగి[5]గళంబున నిల్పెం బొల్పుగ. ౧౫

వ. మఱియు నమృతంబును[1] శ్రీయును[2] నుచ్చైశ్శ్రవంబును గౌస్తుభం
బును ధన్వంతరియు[3] నాదిగా[4] ననేకంబు[5]లుద్భవిల్లిన నందు ద్రిభు
వనవంద్యయయిన శ్రీ[6] దేవియు నిజప్రభాపటల[7]పర్యవస్త ప్రభార్క
గభ[8]స్తి[8] విస్తరంబయిన కౌ[9]స్తుభంబును నారా[10]యణు[10] సకుస్థలంబు
న[11] విలసిల్లె నుచ్చైశ్శ్రవంబును యుగ్యంబు[12] సురరాజగమ్యోగ్యం
బయ్యె నంత నయ్యమృతంబు నసురలు[13] నేకొనిన. ౧౬

క. నారాయణుండు గృత్రిను నారీరూపమునం దన్న శ్రీ
నంబుల[1]కతిమో హారంభకారుండై యమ రారులచేం గ్రమ్మఱింగ్గ నమృతముగొనియెన్[2].

వ. ఇట్లుపాయంబున న[1]సురల నంచ్చించ్చి యమృతంబుగొని విష్ణుదేవుండు
దేవతలకిచ్చిన[2] నయ్యమృతంబు దేవత లుపయోగించ్చుచో దేవరూపం
బు[3] దాల్చి రాహువు[4] పేల్పున[5] బంక్తి నయ్యమృతం బు[6]పయో
గింపంబోయిసం దత్సమీపంబుననుండ్న చద్రార్కులిట్యలు[7] వాని నెఱుంగ్గి

---

౧౫. (1) 4. బొదివి, (2) 6. యిట్లువారిధిన్, (3) 4. శ్రీ, 12, ముద్భవించి, (4) 7. పట్టికొని, (5) 13. మ్రింగగళంబుననిల్పి.

౧౬. (1) 4. నమృతంబును చంద్రుండును శ్రీదేవియును ధన్వంతరియు నైరావతంబు నుద్భవిల్లి 6. నమృతంబును శ్రీదేవియు, (2) *omit* శ్రీయును, (3) 6. ధన్వంతరియును నుద్భవిల్లిన; (4) 5. నాదిగా ననేక పదార్థంబులుద్భవిల్లినంద్ర 7. మరియు ననేక పదార్థంబులుద్భ, (5) 23, 25, నాదిగాపదార్థంబు, (6) 4, 34, శ్రీమహాదేవియును నిజప్రభా పటలపర్యవస్త; 25, 26, 27, 36 ప్రభాపటలగభస్తి; 23, 24, 30, 33, 38, 40, 47, 48, 49, 50, 54, 67, 71, 75, పర్యవస్త; (7) 5. పరిక్షీప్తగభస్తి 6. పటలగభస్తి విస్తారంబైన 7. పర్యవస్త (8) 1. విస్తారంబయిన, (9) 4, 5, కౌస్తుభరత్నంబును; (10) 4. నారాయణ (11) 6, 7, 8, 18, 24, 27, 30, 31, 33, 34, 46, 47, 83, 90 విస్తరిల్లి (12) 4. యుగ్యంబును నైరావణంబునుగజంబును సురరాజ 6. నుగ్యంబు, (13) 5. అసురలుచేకొని.

౧౭. (1) 7, 33 మనంబునతి 26. మనంబులనతి, (2) 18. పడశెన్.

౧౯. (1) 4. అసురుల, (2) 7. 24, 25, 28, 29 కిచ్చినదేవల లుపయోగించుచో; 26, లుపయోగించ్చుచోట (3) 5. దేవరూపంబున రాహువు 7. రూపంబులుదాల్చి (4) 6, 19. 20, 21, 22, 29, 38, 46, 54, 67, 75, 90, 91, రాహు, 7, 12, 13, 16, 23, 24, 25, 27, 39, 46 రాహుకేతువులు (5) 4, 6, వేల్పులపంక్తి 6, 19, 21, 22 వేల్పులబంత్తి 16 వేల్పులబంతి 20 దేవతలబంత్తి (6) 7. నమృతంబు ద్రావంజూచి; 93, 94 ంబుపయోగించు చున్న (7) 7. 28, 71 దానిసెరింగి; 25. వారిసెరింగ్గి

నారాయణునకుం జెప్పిన [8] నయ్యమృతంబ్బు వాని [9] కంఠబిలంబ్బు సార
కుండ [3] ముంద్దఱు. [11] ౧౪

క. అమరారి[1]మర్దనుండు స క్రము గ్రక్కున[2] నేయ రాహుకంఠము దెగి దే
హము ధరణింబడియెం దన్ముఖ మమృతస్పర్శమున నక్షయంబై బ[3]నిలిచెన్.

వ. నాంటంగోలె రాహునకుం జన్ద్రాదిత్యులతోడి[1] [2]విరోధంబ్బు శాశ్వతం
బ్బయి ప్రవర్తిల్లుచుండెఁ[3]. ౧౫

సీ. అంత్త దేవాహితు[1]లమృతంబు గానక యెంత్తయు నలిగి బ[2]లీన్ద్రుంగూడి
మంత్తనంబ్బుండ్డియ[3]మత్స్యులతోడి[3]పో[4] త్తిం త్తియచాలునిం క్కేలోయను
సంత్తసకట్టి[6]యు[5] త్సాహసమేతులై యంత్తంబ్బులేని ర[5]థాశ్వములను [చు
దంత్తులనమితప[5]దాతులనొడంగూర్చియంత్తకాకారులై [5]యాచ్చియమర
వరులందాంకి యేసి[5]రురుతరశరపటు జాతవాతరయ విధూతమగుచు
జెదర[7]జలద[8]పంక్తి[5]బెదర[9]వజ్రాయుధు, [10]హృదయ ముదిలం[11]గొనంగ[5]
ద్రిదశగణము. ౧౭

మహాస్రగ్ధర. అమరేన్ద్రారాతు లిట్లా[5]హవముఖమున నే-యంగ్గం దత్తీక్ష్ణబాణా
ఘము ఘోరంబై బ నురానీ[5]కము[1]పయిం బెలుచం[5]గ్గప్పినం జ్జూచి దైతో్య

---

(8) 7. 23, 28, 29, 34, 39, 43, 90 జెప్పిన నమృతంబు (9) 7. వాని 9. కంఠంబు జొరకుండ్డ (10) 12. జొరకుండ్డ 16. చొంకుండ్డ (11) 7. ముందట.

౧౯. (1) 4, 6, 8, 12, 19, 21, 22, 28, 29, 30, 31, 33, 34, 33, 42, 43, 45, 53 అమరారి మథనుకరచక్రము 7. అమరారిమర్దనుని 16 చక్రము గ్రక్కున 11, అమరారిమథను 17 అమరారిదమను, (2) 5, 83 ప్రేము 7, 11, 16, 17, 18, 29, 33 గ్రక్కున గొనియె 4, 6, 8, 12, గొనుడు 19, 20, 21, 22, 28 30, 31, 42, 43, 53, గొనిన; 34, 38, 45 చక్రముగొని గ్రక్కునవైవ (3) 16. వెలయన్.

౨౦. (1) 6. తోడ (2) 7, 12, 13, 14, 16 రాహుకేతువులకు 22. విరోధంబ్బు రాహునకు...తోడశాశ్వ...; (3) 5. చుండ్డినంత్తా.

౨౧. (1) 19 దేవారాతు (2) 93, 94, వగచి (3) 6 తోటి (4) 13, 20, పొం దింత్తియ 14 పొందింత్తియె (5) 7 నసుచు (6) 13 సంతతకట్టి 16 సెంతయు సమకట్టి యాశ్వ్యాసమేతులై 23, 38, 89, సమకట్టియంత్త, (7) 5, 6 బెదరె 9 చపల (8) 9. జలజ పంక్తి (9) 5, 6 చెదరె 9 జపల (10) మదినిదిగులురనగ (11) 6 ముదిలగొనగ 7, 20 ముదిలికొనగ.

౨౨. (1) 6 సురానీకములను,

[2]త్తములం గ్రోదండ్డ చక్రోగ్ర[3]గద్యతభుజులు మహాదారుణుల్ వీరలఁ[4]గ్రీ
రమణుల్ [4]దువ్వారవాత్యోగ్రయమున నరనారాయణుల్ దాంకిరల్కఁ

మ. నరచాప[1]ప్రవిముక్త దారుణ బృహన్నారాచఘాతల్ భయం
కరదై తేయ నికాయకాయములపై [2]గగ్గెం ద్రిశల్ నిండ్డ బం
ధురధాత్రీధరతుంగ శృంగతట సంగ్రద్దోహం[2]బుపై గప్పు దు
ర్ధరధారాధర ముక్తసంతత పయోగ్రధారావళిం బ్రాల్చు[3]చున్. 83

మ. పతదుర్వీధర [1] ధాతునిర్ఝర జలాగ్రభంబై మహాదేహ ని
ర్గత సాంద్రారుణపూర మొక్కమొగి [2]నోగ్రక్ర్రెస్సి నారాయణో
న్నతదోర్దండ్డ విముక్తచక్ర నిహతి గ్రన్నాకద్విషన్నస్తక
వ్రతతుల్ ఘోరరణాంబునంబ్బడియె భూ గ్భాగంబు గంప్పింపగన్.

వ॥ ఇట్లు సముద్రతీరంబున నమురాసురలకు [1] నతిఘోరయుద్ధంబయ్యె నందు నరనారాయణు లపార [2] పరాక్రములై యసుర [3] నీరులం [4] బొక్కఁడ్డిం జంప్పిన నుక్కడంగ్గి దెసదెసలి[5] యసురలు [6] సముద్రంబుసొచ్చిన నమరులు[7] నమరలబ్ధవిజయులై యమరపతి నమృతరక్షణార్థంబు ప్రార్థించ్చి యథాస్థానంబున మందర[8] నగంబుం [9] బ్రతిష్ఠించ్చి తమతమ నివా సంబుల సుఖంబుండి రంత్త. 84

క. అమృతముతో నుద్భవమై, యమరేశ్వర యోగ్యమైన గ్ర హయరత్నము ద
ద్వివమలోదధి తీరంబునం, గొమరుగ నేకతమ యిచ్చం గ్రమ్మఱు
చుంన్నఁ. 85

---

(2) 5, 6, 7, 23, 24, 25, 26, 27, 29, 30, 31, 33, 34, 36, 38, 39, 40, 43, 44, 45, 47, 48, 58, 90 దైత్యోధములఁ (3) 6 చక్రోద్ధత, (4) 7. 24, రమణుఁందువ్వార 23, రమణుర్దువ్వార, (5) 7. 24, నరనారాయణుఁం 23 నరనారాయణుర్.

83. (1) 8. నరబాణోగ్రనిముక్త, (2) 4. సంక్రోహంబుతో, (3) 4. బొల్పుచోఁ 6. 16, బోల్చుచుఁ.

84. (1) 6. ధరధామ, (2) 6. జులక్కంజేసి 6. నొలక్కంద్రెళ్ళి 9. నొలక్కండస్సి 27, 33, నలక్కంద్రెస్సి; 23, 36. నొలక్కవ్రస్సి; 26. వలక్కవ్రస్సి; 31, 34, నేలంద్రెళ్లి.

85. (1) 5. సురాసురలకు మహోగ్రోర 7. సురాసురులకు, (2) 5. నపారబలపరాక్రములై, (3) 4 యసురవరులం, (4) 7, 25, 38, 46, 49, నసురుల నుక్కడంగ్గ దెక్కండ్రం, (5) 5, 16 దెసచెకి దిక్కుదప్పి 7. దెసచెడి నముద్రంబుజొచ్చిన 19, 22, నుక్కుచెడి దెసచెడి 20, నుక్కడంగ్గి యసురలు 27 యసురలుక్కుచెడి చిక్కి, (6) 16. శేషించిన యసురలు, (7) 5, 7, నమరవరులు, (8) 4, 5, 6, మహానగంబు, (9) 4. (10) 4, 5 నివానంబుల కుంజని.

వ. కద్రువయు వినుతయు వినోదార్థంబు విహరించుచు[1] వారు కరిమకరని[2]క రాఘూతజాతవాతోద్ధూత తుంగతరంగా[3]గ్ర సముచ్చల జ్జలకణాసారచ్ఛ టాచ్ఛాదిత గగనతలంబై బనదాని నుద్యానవనంబునుం[4] బోలె బహు[5] విద్రుమలతాలంకృతం బై బనదాని నాటకప్రయోగంబునుం బోలె ఘనరస పాత్రశోభి[6] తరంగ్గరమ్యం బై బనదాని దివంబునుం బోలె నహిమకరభరితం బై బనదాని మఱియు. 82

చ. అలఘుఫణీంద్రలోకకుహ[1]రాంతర[2]దీప్త మణిస్ఫు[3]రత్ప్రభా
వలి గలదాని శశ్వ[4]దుదగ్వాసమహావ్రత శీతపీడితా
చలమునిసౌఖ్యహేతు విలసద్బడబాగ్ని శిఖాచయంబులన్
[4]వెలుంగెడుదానిం గాంచి రరవిందనిభానన లమ్మహోదధిన్. 83

మ. వివిధోత్తుంగతరంగ ఘట్టన[1]చలద్వేలానిలై [2]లావలీ
లవలీలుంగ్గలవంగ సంగ్గతలతాలాస్యంబు[3]లీక్షింప్పుచు
న్నవళాట్లుల్ [4]సని కాంచి రంత నెదురన్నత్తీరదేశంబున
న్నవదాతాంబుజ ఫేనపుంజనిభ నగ్యశ్వోత్తము న్నవ్వుల్. 84

వ. కని కద్రువ వినుతంబ్జూచి చూడవె[1] యల్ల [2]యతిధవళంబై బన యశ్వంబు [3]నందు సంపూర్ణచన్ద్రినందు[4] నల్లయుంబోలె, వాలప్రదేశంబున్నందు[5]

---

82. (1) 4. చున్నవారు 6 విహరింప్పుచున్నవారు, (2) 4, 93, 94 నికరకరాఘూత 6, మకరకరాఘూత, (3) 4, తరంగనంఘట్టన నుచ్చలజ్జలాసారచయోచ్ఛోదితగగన. 5 (4) 5. ఉద్యానంబునంబోలె, (5) 5, బహువిధ విద్రుమ, (6) 4, 7, శోభితదంగరమ్య 9, 12, 16, 23, శోభితరంగ్గరమ్య, (7) 4, 5 దివసకరుండునుంబోలె 6, దివసంబునుంబోలె.

83. (1) 11 కుహరాంతక (2) 6. దీపమణి (3) 93, 94, దుపవాస (4) 39. వెలగెడు.

84. పద్యము తరువాత "మరియు" "మరియును" అను వచనము కానవచ్చుచున్నది.

85. (1) 5, 6, 8, ఘట్టిత (2) 4. శైతావలీ 6. శైలావనీ. (3) 4. వీక్షించుచున్; 5, 6, 7, 8, 11, 12, 23, 29, 30, 33, 36, 38, 39, 43, 46, 54, 67, 71, 75, లీక్షింప్పుచున్; 27, 34, వీక్షింప్పుచున్, 28, లక్షింపుచున్; (4) 22. చనుదెంచి కాంచి రెదురన్.

30. (1) 4. చూడుమల్లదె (2) 5. యల్లదె 6. యల్లది; 93, 94 యల్లయది (3) 7, 8, 23, 24, 26, 28, 30, 50 యశ్వోత్తమంబునందు (4) 4, 5 చంద్రునందున్న కందునంబోలె వాలంబు నల్లనైయున్నదనిన, 17, చంద్రునందుల నల్లయుబోలె (5) 5, 6, వాలంబునల్లనై యున్నయది 7, 24, 25, 26, 27, 28, 30, 35, 39 నల్లనైయున్నదనిన.

నల్లయైయున్నయది యనిన విని వినుత నగి [6] నీవే కన్నులంజూచి తెక్కడి [7] యది నల్ల యీయశ్వరాజు [8] మూర్ఖి మహాపురుషు [9] సత్కీర్తియుంబోలె నతి [10] నిర్మలంబై బ్ర యొప్పుచున్నయది యనిన [11] విని వినుతకుం గద్రు ఏ యిట్లనియె. 30

తే. గీ. అంమ్మహాశ్వంబు ధవళదేహంబ్బనన్ [1] నల్లగలిగిన నీవిష్టకానాకు దాసి వగుము నుతి యన్ద నల్ల లేదయ్యెనేని నీకు నే దాసినగుదుం బంధన్ని దము సఖము. 31

వ. అని యిట్లిద్దఱు నొండ్రొరులకు జూసీత్వంబ్బ [2] వణంబ్బుగా నోడివి పం న్నిదంబ్బ [3] నచిన వినుత యయ్యశ్వంబ్బ డాసి [4] చూతము రంమ్మనినం గద్రువ యిప్పుడు వ్రెద్దు లేదు [5] జేపకడ [6] చూతనుని [7] తమ [8] నివాసం బ్బులకుం బోబ్బయి [9] యున్నయప్పుడు. 32

సీ. కద్రువ కొడుకులకడకేగి యేను మిం మ్మొద్దఱు [7] వేండ్రెదరనన్నలార నాపంప్పనేయుండుటనంన్ను [1] రక్షింప్పండు [3] కామచారులకు దుష్కర ము గలదె

---

(6) 6, నగికన్నలం (7) 4, 11, 12, 16, 23, 24, 26, 28, 38, 39 తెక్కడిది 5, 24, 28, తెక్కడిది నల్లన 6. తెక్కడి నల్లయయ్యశ్వ 7. జూచితే యక్కడనల్ల 8. తెక్కడినల్లన 14. యెక్కంన్నులంజూచితే యకాక్కాయెక్కడనల్ల 20 జూచితె యకాక్కాయెక్కడినల్ల 35 జూచితెయెక్కడిదినల్ల 25, 27, 31, 34, 49 జూచితివెక్కడియనినల్ల. (8) 7, 23, 24, 26, 30, 34, 38, 44, 45, 46, 49, 67, 75, యశ్వరాజమూర్తి (9) 5. కీర్తియునుం బోలె నతిధవళంబై 6, 7, 24, 28, 38, 46, 49, 54, పురుషకీర్తి; 93, 94 పురుషుని. (10) 6. ధవళంబై బ్ర (11) 5. యనిననవ్వినలకు.

31. (1) 6. నల్లగల్గినపుడ నీవు. (2) 7, 14, జరుగు 17, 18, 19, 20, 22, 24, 25, 28, 30, 33, 34, 35, 38, 39, 39, 40, 41, 42, 43, 44, 46, 47, 48, 49, 50, 51, 53 54, 71, 75, 89, చరుగు; 26, 27, 29, 31, సరము.

32. (1) 9. అని యిద్దరు నొండొరుల పన్నిదంబులు సరచి (2) 4, 7, దాసీత్వంబు నోడివి 5. అని యిద్దరు నొండొరులకుం బన్నిదంబు చరచి దాసీత్వంబు నోడివిరవ్వినత. (3) 4 పన్నిదంబులు 6. నోడివి చరచిన. 93, 94 చటి. (4) 7. డాయం బోయిచూతము రమ్మని మగుడివచ్చి 8. చూడమని మగుడించిన నయ్యిద్దరు తమతమ 11. 24, 25, 26, 27, 28, 29, 31, 34, 36, 38, 39, 43, 45, 46, 47 చూతము రంమ్మని కద్రువ వినతయు మగుడి వచ్చి, 12 చూతము రంమ్మనిన మగుడివచ్చి 13 చూతమని మగుడి తమతమ; 23. మగుడవచ్చి; (5) 9. ప్రొద్దులేదు పతిపరిచర్యాకాలంబయ్యె కేపకడయ చూతము రంమ్మనిన మగుడివచ్చి తమ (6) 1, 9, 11, కేపకడమ; 93, 94 కేపకడ. (7) 1, 5, చూతమని యిద్దరు మగుడి వచ్చి 6. చూతము రంమ్మని మగుడివచ్చి (8) 5. తమతమ (9) 4. బోయి యుండిరంత్తా

33. (1) 6. నడిగెద (2) 4. మంన్నింపుండు (3) 6. గామచారులకు

[4]యుల్ల తెల్లని తురగోత్తము [5] వాలంబ్బు నల్ల సేసితిరేని [6]నాకు దాసి
యగు [7] మనవినుత మీరగట్లు [8] సేయనినాండు దానికి మతి యేను దాసి
నగుదుం

జట్ట [9] పంన్నిదంబ్బుగసఱిచితి [10] మిట్లుగా [11] ననినం బాము లెల్లనననయ[12]
మిదియుం

దల్లివనిచెనని [13] యగ[14]ధర్మపుసేయంగ నగునె యెఱుక [15] గలరె[16]మగువ
[17] లెందు. 33

వ. అని యందఱుం దమలో [1] విచారించ్చి యధమ్మారంభంబ్బునకు నుము
ఖులు గాకయున్నం గద్రువ గోపోద్దీపిత [2] ముఖులై. 3౮

క. అనుపమముగ [1] జనమేజయుం డను జనపతిచేయు సర్పయాగనిమి త్తం
బ్బునం [2] బాములు వంచత్వము సనియెడ [3] మని యురగములకు [4] శాపం
బ్బిచ్చెన్. 3౫

---

(4) 4. యొల్లుతెల్లని 5. యున్నతెల్లని 6, 13, యల్లదెల్లని 9. యొల్లతెల్లని హయ
వల్లభు వాలంబు 11. యెల్లతెల్లని తురగేశ్వరు వాలంబు 12. యల్లతురంగము తెల్లనివా
లంబు 22. యుత్తతెల్లని 83. వడలుతెల్లని 23. యొళ్ళతెల్లని 26 యల్లతురగోత్తము తెల్లనివా
లంబు 34, 93, 94 యొడలు తెల్లని (5) 13. తురగోత్తము కడకేంగి; 29, 50, తురంగాధిపు
వాలంబు (6) 5. 93, 94 నల్లజేయుమనిని (7) 1. యగును నవ్వినత 6. యగునని విను,
(8) 5. రట్ల (9) 5, 8, 14, 16, 18, 20 చట్టబంన్నిందంబు 7, 17, 20, 29, 33, 34
36, 38, 39, 42, 43, 44, 46, 47, 48, 53, 54, 71, 75, 90, 91, చట్టంబంన్నిదంబు,
35. నట్టపన్నిదంబు (10) 7. మట్లుగా; 93, 94 చఱిచితి మిట్లుగా. (11) 7. శేయుమనిన వారు
చింతనొంద్ది (12) 4. మిద్ది (13) 5. దల్లివంచ్చెనని యధమ్మాంబు సేయంగ (14) 4. యధ
మ్మాంబు 6. యధమ్మాము (15) 9. యిట్లులగరె (16) 5, 7, 8, 13, 14, 19, 20, 24,
28, 29, 34, 35, 43, 75, గలదె (17) 5, 7, 8, 24, 28, 29, 34, 35, 43, 75 లందు
13, 14, 20 లకును.

3౭. (1) 4. దమలో నందరు విచారించికొని 5 (2) 9. కోపోద్దీపితులై.

3౮. (1) 4. అనుపమగా. 6. అనుపమమగు (2) 4. బునంబంచ్చత్వముం బొందంగ జని
యడమని యురగులకును. 8. బున బంచత్వము బొందగ 12 బునుబంచత్వము బొందగ 16. పాము
లెల్ల మృతమై (3) 5 సనియెడరని 7, 9, 11, 13, 14, 18, 22 సనియుడమని 8, 12, 16, 17,
జనియెదరని 20, చనియడమని 83, సనియుమని 7, 9, 11, 13, 14, 18, 22, 24, 25, 26,
28, 29, 30, 31, 35, 36, 38, 39, 41, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 53, 54, 90,
సనియుడమని 27, సనియెదరని (4) 12. యురగులకును 16, తల్లియధిక 17, యురగజనని.

వ. అంద్దు [1] శాపానుభవభీతచిత్తుండై కిరీటకుణ్డలుడు దల్లినంచ్చిన రూపంబున నుచ్చైశ్శ్రవంబు వాలంబు [2] సిలంబుగాం [3] బట్టి వ్రేలు చుంన్న [4] మఱునాండు [5] కద్రువయు వినుతయుంజ్జని యత్తురంగం బ్బుం [6] జూచి [7] నినుత యోటుపడి [8] కద్రువకు దాసియై [9] నోసి [10] పనులు సేయుచుంన్నంత్తం బంచ్చశతవర్షంబుల్లు నిండ్డి [11] రెండ్డవ నండ్డు బ్బవిసిన నంద్దు. 3౬

ఉ. ఆతతపక్షమారుత [1] ప్రేరిత ప్రవికమ్పితఘూర్ణిత తాచల
వ్రాతమహార్ణవుణ్డు బలకమన్నిజదేహ సముజ్జ్వలప్రభా
ధూతపతంగ్గతేజుణ్డుదిగీతుణ్డయి తాక్ష్యుణ్డు దల్లికిన్నటిం
ప్రీతి యొనప్పుచుం నెగసెభీకరజనంబ్బుస నభ్రవీథికిన్. 32

క. దారుణ కల్పాన్త మరు, త్ప్రేరిత [1] హవ్యవహశిఖలగపెల్లిదియని బృ
న్దారక ముసిబృన్దస్తుతి, భోరనం [2] దా సగ్గిసూ క్తగములతో [3] నెగసెన్. 3౮

క. హరికులిశక్షతి [1] యొఱుంగని గురుతరపక్షములతోడి [2] కులగిరి వ్రాలెన్
గరుడండు [3] గగనగతి నురు, తర జవమున నరుగుదెంచి [4] వ్రేలిక్రమ్మెక్కెన్. 3౯

---

3౬. (1) 4, 6, 14, 19, 21, 26 శాపభయానుభీతుండై; 5, 30, 31, 34, శాపభయ భీతుండై 8. శాపంబునకు భీతుండై 9. శాపభీతుండై 12. శాపభయపీడితుండైన 13. శాపభ యభన 16. శాపభయాన్వితుండై; 18, 20 శాపభయానుభవ; 27, 39, శాపభవానుభవభీతుండై (2) 7, 34, 46, 47, 48 వాలంబుననీలంబు (3) 8. జుట్టి (4) 4, 5, 6, వ్రేలినవమ్మఱునాండు కద్రువయు (5) 6. మఱునాండు కద్రుపయు; 93, 94 రేపకడంగద్రువును. (6) 4, 6, తురం గంబునంజూచి దానియందు నల్లలేకుండుటయు వాలంబు నల్లనౌటవినతి (7) 5. జూచిన (8) 20. యోడుపడి (9) 1. నోపి 5. యోసి 18. నోశి; 3, 8, 11, 12, 17, 23, 24, 25, 28, 30, 31, 34, 36, 38, 39, 47, 49, 51, 67, 93, 94 తాపిన; 2 మోసిన 6. నోడి; 9, 83 నోచిన 16, నోలిం 14. నోపిన 27. యొలసిన (10) 1. కోరినట్లుపనులు 9, 20 పనిసేయుచుం న్నంత (11) 4. 6, 7, 23, 24, 25, 26, 27, 28, 29 నిండియయ్యండంబవిసిన.

3౭. (1) 4. ప్రతికంపిత.

3౮. (1) 6, ప్రేరిత యూహవ్యవాహు పెల్లది (2) 4, 5, 7, 8, 12, 14, 19, 20, 23, 24, 27, 29, 30, 31, 33, 36, 38, 39, 46, 47, 75 భోరనంగా 16, 21, 22, భోరునదా 17, భోరన తానగ్గి (3) 4. 5, 6, 7, 23, 34, 36, 38, 39, 46, 47, 67, నెగసెన్; 2, 8 నెసంగెన్.

3౮. వ పద్యము తిరువాత "వ. ఆంత్ర" అని కొన్ని ప్రతులయందున్నది.

3౯. (1) 8, 12, 16, 23, 24. 29-31, 39, 43. 47, 49, కీలమెగుగని (2) 6. తోటి (3) 1. (4) 4, 5 తరగతినరుదెంచి యపుడు 6. తరగతి జవనరుగుదెంచి (5) 7, 30, 39, 42, 48, 51, 54 నేగుదెంచి.

చ. తడయక [1] మ్రొక్కియుండ్న వినుతాసుతు నప్పటిసూచి యా త్మలో
నిడుగడ [2] సేయుచుం గ్గడు నహింపక కద్రువ వానిం బిల్చి నా
కొడుకుల [3] నెల్ల నె త్తికొనిక్రమ్మరుచుండ్డుమ [4] యేమివంచినన్
[5]మడువక చేయు మీ [6] వని సమప్పణసేసెం బ్రభుత్వ మేప్పడన్. ర౦

వ. గరుడండును గద్రువ [1] వంచిన పని.లెల్లను [2] వినుతయనుమతంబ్బున[3]
నతివినయపరుండై చేయుచు. ర౧

క. ఆపన్నగముఖ్యులం దన, * వీంప్పునం బెట్టికొని పఱిచినవిపినములు మహా
ద్వీపములు [1] గిరులు [2] నఖిలది, శాపాలపురములుం [3] జూపెంజన [4] వార
లకున్. ర౨

వ. ఒక్కనాండు సప్తమారుత జవంబ్బున సప్తాశ్వమండలంబ్బుదాంక నెగసిన
నమ్మాత్తాణ్డు చణ్డకిరణాంబ్బు వేడిమి [1] దాంకి మాండి [2] గరుడనివీంపున
నుంన్న యురగులు [3] దొరంగి [4] నేలంబ్బడి మూచ్ఛవ్రోయినం జూచి
కద్రువ గడు నలిగి గరుడనిం బదటి యతిభక్తి [5] నిన్ద్రు నారాధించి. ర3

చ. నర సుర సిద్ధ కిమ్పురుషనాగ [1] నభశ్చర ముఖ్యులెల్ల నీ
కరుణయ [2] వేం [3] చి మణ్డ్రు ద్రిజగంబ్బులు నీకులిశాభిరక్షణ
స్ఫురణనచేసి నుస్థిరతంబొందుం బురన్దర [4] సవ్వలోకను
న్దర శరణంబు [5] నాకగుముగదానవసూదన పాకశాసనా. ర౪

ర౦. (1) 6. వచ్చియుండ్న (2) 1. నిడుగడు సేయుచుం (3) 6. నీవు లెత్తికొని (4) 7, 8, 9 చుండుమునేమి 11. చుండుమనేమిపంచినన్ 83, 8 యేమిబంచినన్ 22 యేమివచ్చినన్ (5) 4, 5, మడపక 6, దడవక ...వనివపప్పక 7, 8, మరువక 16. మడుపక (6) 7. మీపని 23, మాపని.

ర౧. (1) 6. పనిచిన (2) 4, 5 లెల్లను నతివినయపరుండై చేయుచు; (3) 9, 11 యనుమతినతి.

ర౨. (1) 4, 5, నదులు, (2) 4. నిఖిల (3) 8. పురములు నూప (4) 6, 7, 23-25, 28-33, 38, 46-49, 51, 53, జని 8. జనువా డెలమిన్: 26, 27, జనువారలకున్;

* వీంపులో నరసున్న యుండవలెనో కూడదో నిర్ణయించుట కష్టము; వ్రాత ప్రతులలోఁ దఱుచుగఁ గాన్పించుచున్నది.

ర3. (1) 9, వేడిమి మాడి గరుడని 25. వేడిమింజేసి మాడి (2) 4, 6, (3) 4, 5, 7, 14, యురగంబులు, 8, యురగంబులెల్ల (4) 6, దొరిగి 7, నొరిగి 14, సొరిగి (5) 4, 5, 6, భక్తితో నింద్రు 7, బదరియింద్రు.

ర౪. (1) 4, 6, 7, 30, 33, నాగవియచ్చర (2) 4. కరుణము 13. కరుణనె (3) 5, వేచి 13, వేంచి (4) 4, 5, భక్తలోక, (5) 6. శరణంబ్బు.

వ. అని స్తుతియించ్చి పర్జన్యప్రసాదంబున[1] మహావృష్టి[2] గొడుకులపయింగ్గురి యించ్చి[3] యయ్యురగుల విగతపరితాపులంజేసి క్రమ్మన గర్వ్వంబున నుఱక గరుడని వినుతనుం బ్బనులుగొనుచున్నంత్త నొక్కనాండు గరుడండ్డు దల్లి కిట్లనియె. రఱ

ఉ. ఆయతపక్షతుండ్డహతికీనక్కులశైలములెల్ల నుగ్గుగాం
జేయు మహాబలంబ్బును బ్రశిద్ధియునుం గ్గల నాకు నీపనిం
బ్బాయక యొమ్మునం[1] దెపుడుం[2] బాములమోనను[3] వారికిం బ్బనుల్
[4]సేయను నేమిగారణము[5] సెప్పుము దీనిం బయోరుహాననా. రఱ

వ. అని యడిగిన వినుత దనకుం గద్రునతోడి[1] పన్నిదంబ్బున[2] నైన దాసీత్వంబ్బును దత్కారణంబై బ్బన[3] యనూరుశాపంబ్బునుం గ్గొడుకున కేప్పడం[4] జెప్పి యిట్లనియె. రఱ

క. నీకతమున నాదాస్యము ప్రాకటముగం[1] బాయుననినపోలుకెదలోనం
జ్జొనియూఱడి నిర్గత శోకస్థితి నున్నదాన[2] జూవె ఖగేన్ద్రా. రఱ

వ. కొడుకులు సమర్థులైనం ద్దల్లిదండ్రుల యిడుములు[1] వాయుట యెంద్దు నుం గ్గలయది గావున నీయట్టి[2] సత్పుత్త్రుంబ్బడసియు దాసినై యుండ్డు దానన[3] యసిన[4] విని వైనతేయుండ్డు[5] దద్దయు దుఃఖితుండ్డై యొక్కనాండు గాద్రవేయుల కిట్లనియె. రఱ

రఱ. (1) 9. ప్రసాదంబు బడసిమహా 93, 94 వడిసి మహా (2) 7, 28, మహావృష్టి వడసి కొడుకుల (3) 6. గురియించి విగత.

రఱ. (1) 3, 5, 6, 8, 9, 13, 14, 18, 20, 23, 29, 30, 35, 40, 41, 42, 48, 90. దడవు 17, రొమ్మునందు కడుం 19, 21, 22, రొమ్మున గంద్రవడి 34, 83. రొమ్మునంద్రునిడి 93, 94 మోమ్మునందవుడు. (2) 7. బ్రోవను 16. వాముల మోవగ (3) 4. వీనికిం (4) 5, సేయుచునుండ నేమియది 33. నేమి యిదిచెప్పుము.

రఱ. (1) 4. తోటి (2) 4. దనకు నైన (3) 5, 6, 8, 23, 24, 25, 26, 27, 28, 29, 34, 36, 38, 39, తత్కారణంబును గొడుకునకు జెప్పి యిట్లనియె 7. తత్కారణంబును గొడుకున కేప్పడం (4) 4. కేప్పడ నంతయుం.

రఱ. (1) 7. ప్రాకటభుజపాయు (2) 4. 5, 6, జూవ్వె.

రఱ. (1) 5. 6, యిడుములెల్ల బాయుట 4. యిడుముల నెల్లం బాపుట ప్రసిద్ధంబని యెంచునుం జెప్పుటగలను నీయట్టి 7, 28, యుడుముల 12, యుడుము లెల్లన్ (2) 5, మహా జవసత్పుత్త్రుం 4. మహోత్వ సంపన్ను సుపుత్రుం బడసి దాసిన యేనుండుదానవే (3) 7, 20, యుండుదునే 23, యుండుట తగవే (4) 5 యసిన వైనతేయుండు (5) 7, వైనతేయుండ్డొక్కనాండు.

క. మాయీదాస్యమువాయు [1] ను, పాయముసేయుండ్డు నంన్నాబనుపుఁడ్డిష్టం
బ్బేయది దానిన తెత్తు నజేయుండనై యమరవరులంగెజోకొని[2]యేనిఁ. ౪౦

వ. అనిన నయ్యురగులు [1] గరుడని కిట్లనిరి. ౪౧

చ. అమితపరాక్రమంబ్బును రణీయంబ్బును లావును గల్లు ఖేచరో
త్తముండవు నీవు నీదయిసఁదాస్యము వాంపికొనంగ [1] నీకుం జి
త్తము గలదేని భూరిభుజగేదర్పము శక్తియు నేప్పఁడంగ్గ మా
కమృతము దెచ్చి యిమ్మనినఁనవ్విహగేన్ద్రుండు సన్తసంబ్బునఁ. ౪౨

వ. అట్ల [1] చేయుదు నమృతంబ్బుదెచ్చి [1] మీకిచ్చి యేనునుం దల్లియు [3] దా
స్యంబ్బువలన విముక్తుల మగువారమని నొడివి తద్వృత్తాన్తంబ్బంత్తయుం
దల్లికిం [4] జెప్పి యమృత హరణార్థం [5] బ్బరిగెదనని మ్రొక్కిన [6] వినుత
సంత్తసిల్లి కొడుకుం గ్గౌంగిలించుకొని[7]. ౪౩

చ. అనిలుండు వహ్నియు గ్గ మమ్మృతాంశుండు వీం పలుండు మస్తకం
బ్బినుండు సమస్తదేహమునుఁనెప్పుడుంగాచుచు నీ క[1]భీష్టముల్
ఘనముగం జేయుచుండ్డెడ [2] జగన్నుత యున్నతియు న్జయంబ్బుంజే
కొనుమని.యిచ్చె దీవనలుఁగోరి ఖగేన్ద్రునకుం [3] బ్రియాబ్బునఁ ౪౪

వ. గరుడండ్డును దల్లి [1] దీవనలు గైకొని గమనోన్ముఖుండ్డై యమృతంబ్బు
దెచ్చునప్పటి లావు [2] గలుగవలయు నాకాహారం బ్బు[3]పదేశింప్పమునిన
[4]వినుత యిట్లనియె. ౪౫

---

౪౦. (1) 4, 6, వాయ, (2) 8, 9, 11, 12, 17, 18, 30, 33, 40, 41, 42, 45, 47, 48, 50, 51, 53, 71, 75, 89, 90, యమరవరులచే గొనియెనఁ.

౪౧. (1) 5, కరుణించి గరుడున కిట్లనిరి; 4, 6, గరుణించి గరుడనికి.

౪౨. (1) 4. కొనంగబూను చిత్తము 6. వాపికొనంగబూన 7, 9, 19, 22, 26, 27, 28, 35, 36, బాచికొనంగ 13, వాంపుకొనంగ 23, బాపికొనంగ.

౪౩. (1) 4, 5, అట్లసేయుదు; 93, 94, చేయుదు నేనమ్మ, (2) 4, 5, దెచ్చియిచ్చి యేనునుం, (3) 5, దానీత్వంబుబాసి 4. దానీత్వంబుపలననుబాసి, (4) 19, దల్లి కరుంగంజెప్పి, (5) 4, యమృతహరణార్థంబున కరిగెద, (6) 4. మ్రొక్కిన సంతసిల్లి, (7) 4, 5, 6, కౌంగిలించుకొని యిట్లనియె.

౪౪. (1) 4, 6, నీకు నిష్టములఁ, (2) 3, 23, జేయుచుండ్దురు జగన్నుతి యున్నతి 9, 13, 17, 19, 22, 83, జేయుచుండెడు 14. జేయుచుండెడ, (3) 4, 5, 6, 7, 13, 19, 25, 26, 29, 30, 31, 33, 36, 39, 40, 41, 45, 47, 50, 71, 90, మున్మదంబ్బునఁ.

౪౫. (1) 4. దీవెనలు నేకొని 20 దీవెనెలు 22 దీవెనులు, (2) 5, 6 లావుపలయు; 93, 94 నాకు లావుగలుగవలయు, (3) 5, 6, ప్రసాదింప్ప మునిన, (4) 93, 94 బుపదేశింప్పం డనిన 7, 26 బుపదేశింపవె యనిన.

క. విషనిధికుక్షీ నసంఖ్యము నిషాదగణ [2] ముండ్డి ధారుణీప్రజకుం గడుఁ
విషమమును జేయు [2] దాని నిమిషమున భక్షించి చనుమఁగమిత్ర [3]
విభూతీ. ౪౬

వ. భక్షణవిషయంబున బ్రాహ్మణునిం [1] బరిహరించుచునది యనిన [2] గరుడండ్డు
నాకు బ్రాహ్మణు [3] నెఱుంగుదెఱుం గైఱింగింపు [4] మనిన వినుత యిట్లు
నియె. ౪౭

క. రయమున మ్రింగుదు [1] గాలము, క్రియ నెవ్వండు కంఠబిలముఁ క్రిందిదికిం
జన కి [2]
గ్నియపోలె [3] నేర్చఁ డుండ్డును భయరహితా వానినెఱుంగుఁ [4] బ్రాహ్మణకు
లుంగాఁ. ౪౮

తే. గీ. కోపితుండ్డైన [1] విప్రుండుఁ ఘోరశస్త్ర, మగు మహావిషమగు నగ్నిఁ
యగు నతణ్డా
యర్చితుండ్డైన జనులకుఁ నభిమతార్థ, సిద్ధికరుండగు [2] గురుండగుంఁ జేయుం
[3] బ్రీతి. ౪౯

వ. అని బ్రాహ్మణస్వరూపంబ్బుం జెప్పిన నెఱుంగి వినుత వీడ్కొని గరుడం
డ్డతిత్వరితగతిం [1] బఱచి సముద్రోదరంబ్బున [2] నుండ్న నిషాదుల ననేకశ
[3] తసహస్రసంఖ్యలవారిం బాతాళవివరంబునుం [4] బోని తనకణ్ణబిలంబుం
[5] దెఱచి యండ్రఱ [6] నొక్క పెట్ట మ్రింగిన నం ద్రొక్కవిప్రుణ్ణుండ్డి కుత్తు

---

౪౬. (1) 6, నిషధగణంబ్బుండి 8. నిషాదబలముండ్డి, (2) జేయువారి 2. విషమము సేతురువారిని...5. విషమము సేసెడివారినిమిషమున.. 4. సేయువానినిమిష 6. సేసెడువారి, (3) 1, 4, 7, 9, 14, 30, 33, 34, ధ్వంసి.

౪౭. (1) 4, 5, 8, 13, బ్రాహ్మణుం బరిహరింపుమనిన 6, బ్రాహ్మనిం బరిహరింప్ప మనిన, (2) 6. యనినవాఁడు, (3) 5, 8, బ్రాహ్మణుఱెఱుం గెఱుంగింపు...7. బ్రాహ్మణుఱెరిం గ్నింపువలయుననిన 22. ఱెఱుంగెఱుంగ్నింప్పుండ్డ న, (4) 6. డనిన.

౪౮. (1) 6. మ్రింగెడు 13. మ్రింగ్డు కాలముక్రియ, (2) 6, కజ్జ్వలపోలె 7. అగ్ని యపోలె 19, 22, కగ్నియబోలె 21 కగ్నియుపోలె, (3) 5. దహించును. 4, 6 లో దహించును, (4) 5. బ్రాహ్మణు లగుటఁ 4 బ్రాహ్మణులుగాఁ 13, 14, 17 బ్రాహ్మణుం గాంఁగ.

౪౯. (1) 6. కోపితుండ్డయి విప్రుండు, (2) 13 సర్వముం జేయుంబ్రీతి, (3) 4. జేయుబ్రియము.

౫౦. (1) 4. గతింజని (2) 6. సముద్రంబు దరినుండ్న (3) 4 నసేక సహస్రసంఖ్యలం గలుగువారిం 4. వివరంబ్బునబోని 12 వివరంబపోని (5) 4. కంఠంబుదెరచి (6) 4, 5, 6, 9, నొక్కట

కకు [7] డిగక నిప్పనుంబోలె నేచ్చుచున్న [8] నెఱుంగ్గి నాకర్ణబిలంబున [9] వి
ప్రుండున్న [10]వాండేని వెలువడిపచ్చునది యనిన [11] గరుడని కవ్విప్రుం
డిట్లనియె. ౬౦

ఉ. విప్రుండ నుంన్నవాండ నపవిత్ర నిషాది మదీయభార్య గీ
త్తిప్రియ దీనిం బెట్టి చనుగాడెంచుము [1] ధమ్మ్మవె నాకు నావుడు[2]వి
ప్రులంబొంద్దియుంన్న యపవిత్రులుం బూజ్యుల [3] కారె కావునన్
విప్రకులుణ్ణ వెల్వడుముగావేగమ నీవును నీనిషాదియున్.

వ. అనిన నా గరుడని యనుగ్రహంబ్బున [1] బ్రాహ్మణుండు నిషాదీసహితుండై
[2]వెలువడివచ్చి గరుడని దీవించి [3] యథేచ్ఛంజనియె గరుడండ్డును గగనం
బ్బునంబ్బఅచి [4] గన్ధమాదనంబ్బునం ద్దపంబ్బు సేయుచున్న కశ్యపుంగని
నమస్కరించి [5] యన్నజ్జననీ దాస్య నిరాసార్థం బ్బురగుల కమృతంబ్బుం
దేర [6] నరిగెద నిషాదఖాదనంబ్బున నాంకలి వ్రోవకున్నయది నా కాహా
రంబ్బుం బ్రసాదింప్ప [7] మనినం గొడుకు [8] కడంకకు మెచ్చి కశ్యపప్రజా
పతి యిట్లనియె. ౬౩

క. అనలవిభుండు విభావనుం డను విప్రుండు నియమవన్తుంగాడత్తాఁధ్యుండ్డై
తనరి నుఖముంన్న నాతని యనుజుండు మఱి నుప్రతీకుంగాడనువాండతనిఁ.

క. మనపితృవర్గము వడసిన ధనము విభాగించ్చి [1] యిమ్ము [2]ధమ్మస్థితి నా
కని యడుగంబోయిన న య్యనుజునకు విభావనుణ్ణగాజ్ఞాకరమునఁ. ౬౫

---

(7) 4, 5, 6, కుత్తుకకుండిగ్గక 7, 8, 23, 24, 27, 28, 35, 45, 53, 54 దిగక (8) 6. నెరుచుచుంన్న 71. నెఱుచున్న. (9) 4, 6, నా కంఠబిలంబుననున్న వాండవు విప్రుండవేని (10) 6. విప్రుండున్న వాండవేని (11) 4. యనినవందున్న విప్రుండు గరుడుని కిట్లనియె 7 గరుడనికి విప్రుండిట్లనియె.

౬౧. (1) 4. 93, 94 యుక్తమె 5, 8 ధమ్మమి 13. ధమ్మముగాము (2) 5, 6, నావుడఁ, 93, 94 నావుండున్ (3) 5. పూజ్యులె 13. యపవిత్రలు పూజ్యలు.

౬౨. (1) 5, 6, యనుగ్రహంబు వడసి (2) సహితంబుగా. (3) 5, 6, దీవించి యరిగె గరుడుంతను. 4, 6, దీవించి యవ్విప్రుండరిగె గరుడండ్డును 7, వచ్చి వాని దీవించి 9, 11, 35, 50, యథేష్టం బరిగె (4) 4, 6 బఱచి కశ్యపుం (5) 4, నమస్కరించి జనని దాస్య (6) 6, 7, 24, 26, 30, 33, దేనరిగెద; (7) 5, 6, ప్రసాదింపుడనిన. (8) 4. కణంకకు.

౬౫. (1) 1. ధనము విభాగించినాకు ధమ్మస్థితినిమ్మని...4, 19, 20, 22, 24, 26, 27, 28, 33, 39, 43, 46, 47, 89, విభాగించి నాకు ధమ్మస్థితినిమ్మని యడుగుచుండ... 6 విభాగించి నాకు ధమ్మస్థితి నిమ్మని యడుగుచుండ్డంగా విభావసుండు వాంకార మునఁ 9, 11, 12, 14, ధమ్మస్థితినిమ్మని యడుగుచుండ బోయినయనుజునకు 17, 19 నిమ్మని యడుగుచుండంగా మరి (2) 5. నాకు ధమ్మస్థితి నిమ్మని యడుగుచుండ్డ బోయిన యనుజు...;

క. తా నలిగియిచ్చె శాపం బేనుంగవై యుండ్డుమని సహింపక వాండుమానుగం గూర్మ్మమ వగుమని వానికిం బ్రతిశాపమిచ్చెవనులోభ మునక ౬౫

వ. ఇట్లన్నయుం ద్దమ్ముండ్డును ననోన్యశాపంబ్బలంజేసి యోజనత్రయోత్సేధంబు [1] గలిగి దశయోజన వృ [2] త్తంబైన కూర్మ్మంబును [3] షడ్యోజనోత్సేదంబ్బు [4] గలిగి [5] ద్వాదశయోజన విస్తృతంబైన [6] గజాంబ్బునై [7]సరోవరవిపినంబ్బులనుండ్డి యత్తనిమి త్తంబైన పూర్వ్వవైరంబ్బునం [8]దమలో నిత్యంబ్బు నొండ్డొంట్టితోడం బెనంగ్గి [9] పోరుచుండ్డు నవి నీకాహారంబ్బు [10] నుం మ్మరుగుము కార్య్యసిద్ధి [11] యయ్యెడమనిన గరుడండ్డును మనోవేగంబ్బునంబ్బఅచి యారెట్టినిం గాంచ్చి. ౬౬

క. చఱచి [1] యొకచేతం గూర్మ్మ ముం బెఱచేత [2] గజాంబ్బు బట్టికైవనచి[3] ఖగేన్ద్రుం డ్డిటికికొనిపోనిగగనవీథి[5]బ్బఱచె వియచ్చర విమానకోట్లులు దూలన్[6]. ౬౭

క. కనకవ్రతతీ వితతులం [1] బెనఁగిన సురభూరుహమ్ములంగ్రెడ్డయు బెడంగై [2] తనరిన యలమ్బతీక్ష్ణంబ్బున కరిగె [3] నగంబ్బు లొక్కకోమొగి గ్రక్కదలన్[4]. ౬౮

---

౬౬. (1) త్రయోత్సేనకంబును గలిగి; 23, 27 త్రయోత్సేకంబు (2) 6, 93, 94 విస్తృతంబైన 7 విస్తీర్ణంబ్బు కూర్మ్మంబ్బును (3) 6, 7. ద్వాదశయోజ (4) 7. త్సేకంబు (5) 6, షడ్యోజ 7. షష్టియోజన (6) 7. విస్తీర్ణంబ్బును నయిన (7) 4, 5, ద్వాదశయోజనోత్సేధంబు గలిగి షడ్యోజన విస్తృతంబయిన గజంబ్బును...5. దశయోజన విస్తృతంబైన కూర్మంబును (8) 4, 5, పూర్వవైరంబునంజేసి 7, 34, 43, 44 పూర్వ్వవైరంబ్బునం బోరుచుండ్డునని (9) 5. నొండొంటితో బెనంగుచుండ్డునని (10) 5. కాహారంబగు నరుగుము 7 నాహారంబ్బుగాంగొని యరుగుము (11) 7, 11, 12, 14, 17, 21, 26, 28, 30, 33, 35, 41, 42. 43, 45, 46, 47, 48, 51, 67, 71, 75, 90, 91, డయ్యడమనిన 8, 24, 34 యయ్యెడుననిన 9. యయ్యెడుమనిన 13, 16, యయ్యెడుమని.

౬౭. (1) 4, 6, 19, 22, 23, 24, 30, 31, 33, 35, 46, 47, 48, 54, 75. ఉరక నొకచేత కూర్మ్మము 5. ఉరక పెరచేత గజముమం బొకచేంగూర్మ్మంబు 9, 12 చెరుకనొక చేత 16. ఉరికికొని 28. చెరుకనొకచేత; (2) 7, 23, 24, 26, 28, 34. బెఱచేతను గజము (3) 4. బెఱచఱగేంద్రుం...(4) 5, 6, 16, డుకికొని (5) 13 గగనవీథికి (6) 16. చెదరన్.

౬౮. (1) 4. కనకప్రభాప్రతతులను 5. కనకప్రదీప్తవితతుల 7. కనకప్రతతిప్రతతులు 8, 12, 13, 16, 19, 20, 22, 23, 27, 28, 39, 43, 45, 51. కనకప్రతతి వితతుల (2) 4. సుర భూరుహంబు వెన్దయుబెడగై బెనగొను 18. కనకప్రతి వితతులుగా 24. కనకప్రదీపలతలన్ 26. కనకప్రతి వితతులచే (3) 4. కేంగె (4) 13 గ్రక్కతిలన్ 16, 17. గ్రక్కుదలన్.

వ. అంద్దు [1] రోహణంబ్బను పాదపోత్తమంబ్బు గరుడనింగ్గని [2] సమ్భాషించ్చి శత [3] యోజనంబ్బు లాయతంబ్బైన [4] మదీయశాఖ్ఖపై నుండ్డి యిగ్గజ కచ్ఛపంబ్బుల భక్షించి పొంమ్మనిన గరుడండ్డు [5] నట్లచేయుదునని యమ్మహా శాఖపై నూంద సమకట్టి యండ్డు. ౬౯

క. [1]పాదంబులు వెట్టుడుం ద ర్ప్పాదపఘనశాఖ విఱిగి[2] భ్రల్లన నుచ్చై ర్ప్పాదమున [3] దిక్కులద్రువంగ భేదిల్లె విహ్వలతలుగభీతిం బ్బఱివ్వ. ౭౦

వ. అమ్మహాశాఖ నవలమ్బించ్చి తలక్రిందై యాదిత్యకిరణంబ్బులు [1] దమకాహా రంబ్బుగాం దపంబ్బుసేయుచుంన్న వాలఖిల్య [1] మహాముని గణంబ్బులం జూచి యిదిభూమిపయిం బ్బడిన నిమ్మునులకు బాధయగునని [3] దానింగ్గఱచి కొని గజకచ్ఛపంబ్బులం గ్గరంబ్బుల [4] నిఱికికొని గరుడండ్డు గగనంబ్బునం బ్బఱచి తనకు నూంద [5] నిమ్మగు ప్రదేశంబ్బెంద్దునుం గ్గానక గన్ధమాద నంబ్బునకుం జని [6] యండ్డు దపంబ్బుసేయుచుంన్న కశ్యపుంగ్గనుంగ్గొని మ్రొక్కిన. ౭౧

చ. కనకమహీధరప్రతిమకాయు [1] మహాజవ నిర్జిత్రప్రభ ఞ్జను నవిచిన్త్యభూరి బలసత్త్వసమన్వితు దీప్త హవ్యవా హనసము వై నతేయునిం దరోదాస్యగత [2] ద్రుమశాఖనుంన్నయ త్నఘుల వాలఖిల్యులనుగనమ్మునినాథుండు సూచి [3] నెమ్మితోఁ. ౭౨

---

౬౯. (1) 13. రోహిణంబను పటపాదపో (2) 4 యతనితో సంభాషించ్చి 7, గరు డని సంభాషించ్చి 18. గరుడనితో సంభాషించ్చి (3) 4, 5, 8, 9, 12, 14, 16, 17, 22-28 30, 31, 33, 34, 41, 43, 45, 46, 47, 71, 90, నూరుయోజనంబు (4) 6. లాయిత్తంబైన మదియ్య శాఖలనుండి 7 లాయతంబైన 8, 12, 16, లాయితంబైన (5) 4, 93, 94 గగుడండ మ్మహాశాఖపై ...7. నగ్గరుడుండ్డు.

౭౦. (1) 5, 6. వెట్టనుం 7, 22, 23, 26, 33, 75, మెట్టుడు 16. రెండిద 19. పాదం బుల మెట్టడు; 24, 29, బెట్టుడు (2) 1, 3, 4, 5, 6. భ్రల్లన 5, 7, 12, 16, 27, 30, 46, 67, 75 భ్రల్లని 9. బ్రళ్ళని 11, 22. బ్రల్లన 13. బెళ్ళన 18, 33, 43. బ్రల్లని; 23. భ్రల్లున; 28, 34, 42, 44, 45, 89, 93, 94 భల్లన; 35. ప్రల్లన; (3) 5, 6, ర్ప్నాదమది.

౭౧. (1) 1. మ్రొక్కినకశ్యపుండు 4, 5, 6, 12, కశ్యపుంగని నమస్కరించినం గశ్య పప్రజాపతియును 7. గరుడుండ్డు మ్రొక్కిన కశ్యపప్రజాపతియును 13. కస్యపుంగ్గని నమస్క రించ్చిన 14. కస్యపుంగని నమస్కరించినంజూచి యతండ్డు (2) 4, 5, 6, 7, వాలఖిల్యునిగణం బులం (3) 5, 6, ననియమ్మహాశాఖ (4) 4. నిఱికొని 7. గజకచ్ఛపంబుల నిఱికొని (5) 5, 6. నుండ (6) 4. జనితపంబు (7) 5 కిరణంబ్బులాహారంబుగా మానవ్రతంబునం దపంబు...

౭౨. (1) 7, 28, కాయమహాజవ (2) 7. యుతద్రుమ (3) 5. జూచె 8, 11, నాథు డునూచి (4) 6, ప్రీతితోఁ.

వ. ఇగ్గరుడండ్డు భువనహిత[1] మహారమ్భుండ్డు బలసమన్వితుండ్డు మీకు బాధ
యగునని యి త్తరుశాఖ విడువనేరకుంన్నవాండు వీనికింగరుణించ్చి మీరొ
ండ్డుగడ కరుగుండ్డనిన వాలఖిల్యులు[2] గశ్యపు ప్రార్థనం[3] జ్జేసి దానివిడిచి[4]
హిమవ న్తంబ్బునకుం[5] జ్జనిరి గరుడండ్డును[6] ముఖనిక్షి ప్తశాఖాస్ఖలిత[7] వదను
ణ్డగుచుం దండ్రి కిట్లనియె. 23

క. ధరణీసుర విరహితమగు నరణ్యదేశంబ్బు మాకుఁనానతియిం డ్డి
త్తరుశాఖ విడుపవలయును గరమునిరోధ[1] మిదియనినంఁగశ్యపుం డనియెఁ.

క. హిమశైలకన్దరా భా[1]గముకడ నిష్పురుషనగముఁగల దచ్చో నీ
ద్రుమశాఖ విడువు మది దా నమానుష మగమ్య మీశ్వరాదులకైనఁ.

వ. అది[1] యిన్దులకు లక్షయోజనంబ్బులు గల దరుగుమనిన గరుడండ్డును మనో
వేగంబ్బునం[2] బ్బఱిచి యా నిష్పురుషనగంబ్బునం ద త్తరుశాఖ విడిచి
హిమవ న్తంబ్బు [2] మీందికింబో[3]బ్బయి [4] గజకచ్ఛపంబ్బుల భక్షించి మహా
సో త్త్వ సమ్పన్నుండ్డై నాకలోకంబున కెగయ సమకట్టి పక్షివిక్షేపంబ్బుం
జేసిన. 24

క. ఘనపక్షానిల చలితా వనిరుహాములవలనం దొఱఁగెఁ[1] గేవరపుష్పచయం
బ్బనిమిష జయార్థఁ మరిగెడు వినుతానుతుమీందం బుష్పవృష్టియ[2] పో
లెఁ. 22

వ. ఇ ట్లమృతహరణార్థఁంబ్బు[2] గరుడండ్డు గగనంబ్బున కెగసిన[3] నట దేవలో
కంబ్బునందు.

---

23. (1) 5. హితప్రారంభుండు (2) 4. వాలఖిల్యు లనుగ్రహించి కశ్యపప్రార్థనంబు నంజేసి విడిచి...5. కరుణించ్చి కశ్యపప్రార్థనంజ్జేసి: 6. వాలఖిల్యులు గరుణించి (3) 1. ప్రార్థనంబునంజేసి (4) 1. విడిచి మునివరులుహిమ...(5) 6. హిమవత్పర్వతంబునకుం 7. హిమవంతంబ్బున కరిగి (6) 4. తచ్ఛాఖానిక్షి ప్త స్ఖలితవదనుండగుచు (7) 5, 6, 9, 11, వచనుం.

24. (1) 12. నిరోధంబయినన.

25. (1) 5. కంద్రరాభోగమునను.

26. (1) 11. యందులకు 12. యిందుకు 47. యిచ్చటికి, (2) 5, జనంబ్బునం, (3) 4, 5, హిమవంతంబునకుం బోయి.. ; (4) బోయియందుల, (5) 6, జవసత్త్వ.

27. (1) 4, 6, దొరుగు వనపుష్ప 17, వనిరుహాముల దొరుగునట్టి, (2) 12, పుష్టిం బోలెఁ 27. పుష్టియగునిలెఁ.

28. (1) 4. అమృతహరణార్థఁంబునకుం గరుడండు, (2) 4. కెగసినట 7. కెగసిన దేవ.

మాలిని. సురపతి సభం జూడంజూడ నజ్జారవృష్టుల్
గురిసెం గులిశధారల్ గుణ్ఠితం[1] బ్బంద్దె దిక్కు-
ఞ్జర[2] మదములడంగ్గెసవ్వదిక్పాలకాస్తుఁ
కరణములు భయోద్వే[3]గంబునఁ సఞ్చలించ్చెఁ[4]. ౭౯

వ. ఇట్టి మహోత్పాతంబ్బులు వుట్టిన సురపతి బృహస్పతిం జూచి యిది యేమి నిమిత్తంబ్బని యడిగిన దానినంత్తయు[1] నెఱుంగ్గి బృహస్పతి సురపతి కిట్లనియె. ౮౦

సీ. బ్రహ్మణ్యుండగు[1]కశ్యపబ్రహ్మవరమున వినుతకుంబుట్టినయనఘమూర్తి
వాలఖిల్యులదయవరపక్షికులమున కిన్దుండై పరగిన[2]రున్ద్రతేజుం
డుదధిలోనుండన్న యత్యుగ్రనిషాదుల [3]నారంగ్గ మ్రింగినఘోరవీరుం
డిభకచ్ఛపముల రోహిణ శాఖతోనెత్తి కొని దివిం బఱచినయనిలవేగి
వీంగి[5] తనతల్లి దాస్యంబ్బనీంగంబూని తడయ కమృతంబ్బు గొనిపోవం
గడంగివచ్చెం
గామరూప సమ్పన్నుండుగామగమనుం డతండు నీకు నసాధ్యుండుశతమ
ఖుండ్డ. ౮౧

వ. అగ్గరుడని మాహాత్మ్యంబ్బు నీవును నెఱుంగ్గుదు పది యెట్లనినం దొల్లి కశ్యపప్రజాపతి వుత్పాత్తిఁయై భవ[2]త్ప్రభృతులైన దేవగణంబ్బులను వాలఖిల్యప్రముఖులైన[3] మహాముని గణమ్బులను దనకు సహాయులం [4]గాం బడసి పుత్త్రకామేష్టిసేయునాండు నీవు నీబలంబ్బునకుం ద్దగిన యిథ్మ

---

౭౯. (1) 4, 9, 11, 13, 16. కుంతితంబొందె, 6, కుంతితంబట్టె; 14, కుప్తితంబొందెై (2) 7, 24, 25, 30, 31, 33, 41, 42, 48, 54, దిక్కుంజరుల మదమడంగ్గెఁ 11, దిక్కుంజరములమదమింకెఁ 14, దిక్కుంజరముల మదమిక్కెఁ, (3) 5, 6, భయోద్రేకంబ్బులఁ సంభ్రమించ్చెఁ 9, భయోద్యోగంబు 14, భయోద్వేగంబుసై 34, భయోద్రేకంబ్బునఁ; (4) 7, చంచలించ్చెఁ; 28, 33, 47, సంభ్రమించ్చెఁ; 35, సంభవించ్చెఁ.

౮౦. (1) 4, 7, దాని నెరింగి 5, 6, నెరింగి బృహస్పతి యిట్లనియె. (2) 7. బృహస్పతి యిట్లనియె.

౮౧. (1) 14. బ్రాహ్మణుండగు (2) 1, 6, 7, 9, 12, 18, 24, 28, 31, 34, 35; 39, 40, 43, 45, 51, 53, 90, రుద్రతేజు. 13, 14, 17, 20, 23, యిన్ధతేజు 16. కేంద్రతేజు 19, 22, 25, 27, 29, 36, 47, 48, 50, 54, సాంద్రతేజు; 33, యింద్రతేజు, 91. చంద్రతేజు (3) 4. నారయ (4) 5. రాహిణి (5) 5. వీంక.

౮౨. (1) 18. ఆగరుడని, (2) 4, 5, 6, 8 భవత్ప్రముఖులైన, (3) 4. దేవమునిగణంబుల, 24, 27, 29, 34, 35 వాలఖిల్యగణంబుల, (4) 6. సహాయంబ్బుగాంబడసి.

భారంబు [5]మోచికొని వడంకుచు [6] వచ్చువారి నల్పసత్త్వుల నట్లుష్మప్ర మాణదేహుల ననవరతోపవాస [7] కృశీభూత శరీరుల [8] వాలఖిల్య మహా మునులంజూచి నగిన నమ్మునులు సిగ్గువడి [9] కడునలిగి. గ-అ

క. రణవిజయుం డనలతేజుం డ్డణిమాది గుణాఢ్యుం డుదితుం[1]డయ్యెడ [1] వీరా గ్రణి శతమఖుకంటెను శతగుణ వీయ్యుడ్డైన పుత్త్రు[2]కు [2] డ్డజితుడ్డై. గ-3

వ. [1] వాండు రెండ్లగు నిన్ద్రుండయ్యెడ[2] మని మహావీర్యవన్తంబులైన మన్త్రంబుల [3] వేల్చుచున్నంత నంత్తయు నెఱుంగి నీవు కశ్యపుపాలికిం బోయి నాకుం గ్గరుణింప్పుండని వారింబ్రార్థించినం [4] గశ్యపప్రజాపతి యమ్మునుల కిట్లనియె. గ-ర

ఉ. ఉండ్డు నితండ్డ పద్మజు నియోగమునం ద్రిజగంబులంద్దు ని
న్ద్రుండయి భూతరాశిం దనరిదోబ్బల శక్తిం గడంగికాచుచున్
రెండవు నిన్ద్రుండైన విపరీతమగున్ భువనప్రవృత్తి మీ [గ-ఱ
రొండువిధంబు సేయుండిది [1] నీయుక్తమె బ్రహ్మనియుక్తి [2] యుండ్డంగన్.

---

(5) 4. యిచ్ఛభారంబశ్రమంబునందాల్చి తెచ్చినవాండవై 5. పలాశేధ్మంబులు భరం ప్పడి మోచికొని; 6. యిమ్మహాభారంబశ్రమంబున దాల్చినవాండవై, (6) 8 మోచికొని వచ్చువారి, (7) 6.అనవరతప్రతాపవానకృశీభూత, (8) 4. వాలఖిల్యమునులం జూచి నగిన నమ్మహామునులు సిగ్గువడి కరంబలిగి, 7, 8. వాలఖిల్యుల గణంబులంజూచి, (9) 6. కరంబలిగి.

గ-3. (1) 2. డయ్యెడి 4, 6, 16, 17, డయ్యెడు. 5 డయ్యెడ 7, 11, 12, 24, 25, 28-33, 35, 40, 43, 44, 45, 46, 47, 48, 53, 71, 78, డయ్యడ 8, 9, డయ్యడు, (2) 4. 7, ణ్డుదితుండ్డై 9. పుత్రకుడుధీరుడ్డై.

గ-ర. (1) 6. వీండు, (2) 7, 11, 12, 17, 18, 19, 20, 22-33, 35, 36, 39-48, 51, 53, 54, 67, 71, 75, 90, 91, డయ్యడమని, 9. డయ్యడుమని, 13. డయ్యెడుమని, 34. డయ్యెడు నని, (3) 4, మంత్రంబులువేల్చి సుపుత్రుంబడసి పుత్రార్థియైన కస్యపునకు...నీవంత్తయు నెరింగిన వాలఖిల్యుల పాలికింబోయి నంన్నుంగరుణిప్పుండని వారింబ్రార్థించ్చుచున్న కస్యప ప్రజాపతి...5, 6, 7. మంత్రంబులవేల్చి సుపుత్రుంబడసి పుత్రార్థియైన కస్యపునకు నిచ్చిన పంతయు నెరింగ్గి నీవు వాలఖిల్యుల పాలికింబోయి నాకుంగరుణించ్చుడని ప్రార్థించ్చు చున్నం..., (4) 9, 11, 12, 17, 23, 24, 26-36, 39, 43, 45, 46, 47, 51, 67, 71, 91, ప్రార్థించుచున్న.

గ-ఱ. (1) 25, 28, నేయుటది, (3) నియుక్త ముండ్డగన్.

వ. మీవచనం బబ్బమోహుంబ్బు గావున నింక్క[1] నాకునుద్భవిల్లెడు పుత్త్రుండు వటీకులంబ్బునకెల్ల నిన్ద్రుండయ్యెడ[2] మని కశ్యపుండు వారల[3] నొడం బబ్బుచి నీయిన్ద్రత్వం బేకాధిష్ఠితంబ్బుసేసె నట్టి కశ్యపప్రజాపతి యజ్ఞ మహిమను వాలఖిల్యులతపోమహిమను వినుతకుంబ్బుట్టి విహగేన్ద్రుండైన యాగరుడుడ్డిప్ప[4] డమృతహరణార్థం[5]. బరుగుదెంచ్చుటంజ్జేసి స్వర్గ లోకంబ్బున మహోత్పాతంబ్బులు వుట్టెనని[6] నురపతికి బృహస్పతి సెప్పిన విని యిన్ద్రుండమృత రక్షకులనెల్ల రావించ్చి మీర లతిప్రయత్నంబ్బున నమృతంబ్బు రక్షించుకొని యుండ్డుణ్డని పంచ్చిన[7] వల్లెయని. ౮౬

క. వారలు బహుప్రకారాకారులు[1] వీరులు నిశాత[2] ఖడ్గాది మహా
దారుణశస్త్రధరులు కృష్ణారుణ సిత[3] పీత ఘనత రాజ్జత్రాణుల్. ౮౭

క. సమకట్టి యొక్కమొగి న[1] ప్రమాదులై నిలిచి రేయుం గ[2] బవలును రక్షో
ద్యములై యమృతముచుట్టును నమేయబలు లుండ్డిరం త్తనతి రభసమునన్.

మ. వితతోల్కాశని పుఙ్జమొక్కొ యనంగా గ వినీథి[1] నుత్క్షిప్త[2] ప
ట్టిశవాతాహతిందూలి తూల[3] శకలా గ్ర కారంబ్బులై వారిద
ప్రతతుల్ సాల్వడి[3] నల్లడం జ్జెదరంగాం గ బాతెఱ మనోవేగుండై
పతగేన్ద్రుణ్డమృతాన్తికంబ్బునకుం దగ్గత్పాలుర్ భ[4] యంబ్బుండ్డంగన్.

వ. అంత[1]. ౯౦

క. కల్పాన్తానలకీలా కల్పాయత[1] పటుం బటీగణవిభు శో[1] య్యా
కల్పంగని యమృతరక్షు లనల్పక్రోధులయి తాంకిగ రాచ్చిక కడంక్కన్.

---

౮౬. (1) 7,31, 33, 34, 43, 44, 46, నింక్కనయ్యెడుపుత్రుండ్డు, (2) 1. నింద్రుండగునని, 6. నింద్రుండయ్యెడునని 7, 9, 11, 12, 16, 17, 18, 23-35, 39, 44, 46, 47, 48, 51, 67, 71, 75, 90, డయ్యడమని, 8. డయ్యడుమని 19, 93, 94 డయ్యెడుమని, (3) 4. వారినొడంబఱచి, 5. నొడంబరచె, (4) 4. డిప్పడు...వచ్చుటంజేసి, (5) 5. 6, 7, బువచ్చుటంజేసి, (6) 6. వుట్టెనని బృహస్పతిసెప్పిన, (7) 5. పనిచిన; 93, 94, పంచిన వల్లేయని.

౮౭. (1) 5. ధీరులు, (2) 4, 6, నిశాత ఘనఖడ్గమహా, (3) 4, 5, 6. సితవర్ణఘన...

౮౮. (1) 4 5, 6 నప్రమత్తులై, (2) 5, 6 బగలును.

౮౯. (1) 5, విక్రంవీథి 20, విన్వీది, (2) 5, నిక్షిప్త, (3) 5. వాడ్డడి 7. పాల్వడి 8. బాల్వడి 13, 20, 54, చాల్వడి 14, 23-29, 35, 39, 43 చాల్వడి, (4) 4, 6, 13, దత్పాలుల్ 5, దిక్పాలుల్, (5) 9, 16, దూలితూలి.

౯౦. (1) ఇది కొన్నిప్రతులలో లేదు.

౯౧. (1) 4. కల్పాతతపటు 6. కల్పాతతభటు 7, 30, 34, 46 కల్పాతత పటపటీగణ, (2) 4. కాయ్యాకక్కిన్.

క. తడంబడ [1] నేసియు [2] వైచియుం బొడిచియు వివిధాస్త్రశస్త్రములనుద్ధతులై
కడుకొని [3] యుద్ధముసేసిరి గడిమిమెయిన్ [4] విబుధవరులు [5] గరుడనితోడన్ [6].

వ. గరుడుండును [1] నిజపక్షవిక్షిప్త రజోవృష్టి నమరవరుల దృష్టిపథంబుగప్పి స్వర్గలోకంబు [2] నిరవలోకంబుగాం జేసిన నమరేంద్రు పనుపునం బ్బవను డ్డారజోవృష్టి [3] సెదరవీంచె [4] నంత్త 3

మాలిని. పరశు కులిశ కుంత ప్రాస [1] బాణాసనోద్య
త్పరిఘ కణయ [2] చక్ర ప్రస్ఫరద్బాహుసేనా
పరివృతుండయి [3] తాంకె [4] భామనుండన్నహోకి
జ్కరుండు సమరకేళీ గర్వితుం వైనతేయుం. 8

క. బలవత్ఖగేంద్ర [1] కోపా నలభస్మీభూతుండై తృణంబునవాండున్
బలమతి క్రాంగె నుదగ్ర జ్వలనజ్వాలావలీఢ [2] శలభమపోలెన్. 11

---

3. (1) 4, 7. నేచియు, (2) 23. నడిచియు, (3) 8 కడొని 11. కుడుకొని, (4) 4, 6, 17. మెయి 14, 19, 20. కడిమిమెరసి. (5) 4, 6, 17. న్నమరవరులు 14, 19, 20. యమరవరులు, (6) 1. మీందన్.

3. (1) 4, 5. విక్షేపరజోవ్రిష్టి నమరవరుల నంధులంజేసి దృష్టిపథంబు...6. నమరవరుల నంధులంజేసి దృష్టిపథంబ్బు, (2) 4. నిరవలోకంబుజేసిన 5, 14, 16. నిరాలోకంబుగాఁ; 6. నిరావలోక, (3) 4, 9, 12. ఒరవవీచె; 5, బారవీచె 6. బరవవీచినంత్త, (4) 1. వీంచె.

8. (1) 4, 6, బాణాసిశస్త్రీపరిఘ... (2) 34, 44, పరిఘముసల. (3) 5, 6, డనిం చాంకెన్, (4) 1. 83, 23, 26, 31, 45, భావనుండన్ 4. భవ్యకుండన్ 5, 21, 24, 29, 36, 75, భామకుండన్ 6. 13, 20, 41, 54, భవ్యకుండన్ 11, 28, 39, 47, 50, బబ్బరుండన్ 12, భామకుండన్ 16. భావనుండన్ 18. భావనుండన్ 22, భామనుండన్ 53, బాధ్వహుండన్ 25. భవ్యలేజాండ్డు తిక్కిం 67, 89, భావుకుండన్ 27, 35, 38, 44, 46, 75, 91 పావకుండన్ 34, బాధవుండన్ 43, భావకుండన్ 71, భవ్యుండుంగ్గా 30 భవ్యడవ్నవాకిం.

11. (1) 6. శోపానల, (2) 7. జ్వాలావలీఢ, ఈ పద్యము తరువాత కొన్నిప్రతులందు "వ. మరియమ" అనుపూట కనఁబడుచున్నది.

సీ. పఱుతుఁడ్డాగ్ర నఖక్షత దేహులై భోరన[1] నవర క్త ధారలొలుక
విహగేన్ద్రానకునోడి నిహతులై [2] సురవరుల్ సురరాజు మఱువు సొచ్చిరి గడంగి
సాధ్యుల[3]నాయాస సాధ్యులై పాఱిర పూర్వాభిముఖులయి[4]గర్వముడిగి
వసువులు రుద్రులు వసుహీన విప్రుల క్రియ దక్షిణాశ్రితులయిరి[5]భీతి
వంది యపరదిక్కుంబొందిరాదిత్య లాశ్వినులు నుత్తరమునకొనరంబఱచి
రనల వరుణ పవన ధనదయమానురల్ వీంక[6] దఱిగికాంద్రి [7]శీకులయిరి.

క. తలరంగ రేణుక క్ర[1]థన ప్రలిహ[2]ప్రరుజాశ్వ [3]కృంత[4]పదనఖులను [5]ర[6]
క్తులం గులిశనిశాతనఖావలిం బఱిన్ద్రుండు వ్రచ్చి వందఱి[7]లాడెన్. ౯౨

వ. ఇట్లు నిర్జరవరుల [1] నెల్లనిర్జించ్చి యూర్జితుఁడై [2] గరుడ డ్డమృతస్థానం
బ్బునకరిగి పరివేష్టించి ఘోరసమీర ప్రేరితంబై [3] దుర్వార శిఖా
జిహ్వాల నమ్బరంబ్బు నాస్వాదించ్చు[4]చుంన్న యనలంబుంగ్గని తత్క్షణంబ
సకల నదీ[5]జలంబ్బుల నెల్లం బుక్కిలించ్చుకొని వచ్చి యయ్యనలంబు
నాఱంజల్లి[6] తీక్ష్ణధారాసమన్వితంబై దేవనిర్మితంబై పరిభ్రమించ్చు[7]
చున్న యస్త్రచక్రంబ్బు న[8]న్తరాన్తరంబ్బున [9] సంక్షిప్తదేహుఁడై
చొచ్చి యచ్చక్రంబ్బు క్రిందఁ. ౯౫

---

౯౬. (1) 6, 7, 8, 14, 23-34, 36, 38-40, 43, 44, 46, 47, 53, 54, 67, 71, 75, 90, 93, 94 భోరున, (2) 4. నివాతులై యెటసారి 5. వివాతులై, (3) 6. సాధుల నాయస 8, 9, 17. సాధ్యులనాయాస, (4) 6. ముఖులైరి, (5) 4, 93, 94 భీతిగొంది 11. భీతిగొంది, (6) 5. వీంక 7. వీకదగిలి 11. వీకదరగి 16 వీంకదప్పి 21. వీకదక్కి; 23, 27, వేక 50. 71, వీకదప్పిగాంది, (7) 6. కాంద్రిచీకులయిరి 12. గాందిశీకులయిరి.

౯౭. (1) 4, కోధన 5, 6, 7, 16, 18, 22, 24, 26-33, 38, 40-42, 44, 45, 46, 47, 49-51, 54, 71, 75, 89, కుధర 9, 25, 48, కుధన 12, కుదర 23, కుధరన్ 34, క్రోధన 35, కుందన 67, కృధన, (2) 4, ప్రలిభ 6, ప్రలహ 22, ప్రణుహ 26, ప్రలహిత్ర రుజాశ్వ, (3) 4, ప్రమథాశ్వ 12, ప్రమజాశ్వ, (4) 5, కృత్త 26, కుంత, (5) 5, పతననిమిష 6, పతనఖులను 16, పదనఖముల 22, నఘములనుం ఖఱులు 26, పతనఖుల, (6) 6, 16, 24, 27, 30, 33, 34, 35, 38, 47, 51, పఱుల 26, విపఱుల 23, యఱుల, (7) 5, పంద్రరులాడెన్,

౯౮. (1) 6, వరులనిర్జించి, (2) 4, యూర్జితుండైన 9, యూర్జితుండై (3 4, ప్రేరితంబై బన, (4) 6, నాస్వాదింప్పచున్న 13, నాశ్వాసించు, (5) 12, నదీనజల, (6) 4, 12, యతితీక్ష్ణశిప్తధారంబయి 5, తీక్ష్ణదీప్తద్వారంబై బన, (7) 11, పరిభ్రమింప్ప చున్న, (8) 4, నంబరాంత్తరంబున 5, క్రిందనంత్తరాంతరంబ్బున 12, చక్రంబు నంతరాయిం బ్బున 13, 16, నంతరాళంబున; 24, నంత్తరానంత్తరంబున; 34, చక్రాంత్తరంబ్బుగని; (9 11, సంకుచితదేహుండై.

౩. ఘోరవికార సంన్నిహిత కోపముఖంబ్బులు దీప్తవిద్యుదు
[1] ల్కారుణ దారుణాక్షములుకైన నిజదృష్టి విషాగ్ని నన్యులం
జేరంగనీక యేచ్చుఁం [2] బ్రకాసిద్ధముగా నమృతంబ్బు చుట్టు ర
క్షాకతి నుంన్న యుగ్రభుజగంబ్బుల కెట్టినిగాంచి చెచ్చెఱఁ. ౯౯

వ. అయ్యుర్గంబ్బులం దనపక్షరజోవృష్టి [1] నక్తంబ్బులజ్లేసి వాని శిరంబ్బులు
ద్రొక్కి పరాక్రమంబెసగ నమృతంబ్బు గొని గరుడండు గగనంబ్బున
కెగసిన. ౧౦౦

క. కలహామున నిట్లు నురవీరులం బల్వారకోచ్చి యొక్కరుండ యమృత
ముం[1] ద్రెక్కలిగొని యాస్వాదింప్పక యల్లోలుండగు వానింజూచికహరియిట్లనియె. ౧౦౨

క. నీ విజయోత్సాహమునకు లావునకు [1] జవంబ్బునకు నకలౌల్యమునకు స
ద్భావమునకు మెచ్చి వరం బ్బీవచ్చితి[2] వేండు మెద్ది కి యిష్టమునీకుఁ. ౧౦౩

వ. అని ప్రసంన్నుడ్డై యానతిచ్చిన [1] యాదిదేవుండ్డగు శ్రీమన్నారాయణునకు
నమస్కరించ్చి గరుడ ణ్డిట్లనియె. ౧౦౩

సీ. అమృతాశనంబ్బు నేకయకయును దేవ నాకజరామరత్వంబ్బు [1] కి నంద్దుట
యును
నఖిలలోకంబ్బుల కి కగ్రణి [1] వైన నీయగ్రంబ్బునంద్దు ని కి న్నధికభక్తిం
గొలుచుచు నునికియుం కి గోరితిం గరుణతో దయసేయు ముద్ధతకైత్యభేది
యనవుడు వారికి కి నభిమతంబ్బులు వీతుండ్డై యిచ్చి హరియిట్టు కి లనియె
నాకు
ననఘు వాహనంబ్బకివై మహాధ్వజనువై యుండ్డుమనినం బఱి కి యు[3]ను
బ్రసాద
మనుచుమొక్కి పఱచె కి [4] నంత్త నాతనిమ్రొంద వజ్రమెత్తివై చో కి
వాసవుండ్డు. ౧౦౪

---

౯౯. (1) 4, ల్కారుణపారజిహ్వలనుచై, (2) 9, యేచుచు.

౧౦౦. (1) 4, 6, నంధులం.

౧౦౧. (1) 4 మిన్నులగొని 5, 17, 23-25, 27, 29-31, 34-36, 46, 47-51, 54, 67, 91 కెక్కలింగొని 7, కెక్కలియాస్వాదింప్పకగొని 4, యక్కలిగొని 9, క్రక్కలిగొని 22, 26, 38, 39, 44, 45, కెక్కలిగొని 33, నిక్కలిగొని.

౧౦౨. (1) 4, జలంబ్బునకు, (2) 6, గోరుమెద్ది.

౧౦౩. (1) 4, యానతిచ్చిన నారాయణునకు 6, యానతిచ్చిన నారాయణునకు గరుడం.

౧౦౪. (1) 5, అమరాజరత్వంబు లందుటయును; (2) 4, క్రగణిగైన, (3) 93, 94, ప్రసాద, (4) 11, నంతనగ్గరుడుపై, (5) 8, పరచె.

వ. అదియును నమ్బరంబున నగ్నికణంబులు[1] సెదరం బబలెంచి పక్షిరాజు పక్షంబులు దాంకవచ్చినం [2]జ్ఞూచి గరుడణ్ణు నగి నీచేయు వేదన[3] నన్నుం[4] దాంకదు నీవు మహాసమ్భవంబ్ [6] వగుటను దేవేన్ద్రినాయుధంబ్ వగుటను నిన్ను నవమానింపంగాదు[7] గావున. మదీయైకపర్ణ శకల చ్ఛేదంబ్ సేయము నాయంద్దు[8] నీశక్తి యింత్తియ యనిన సకలభూత సఙ్ఘంబెల్ల నాతని పర్ణంబుల నుస్థిరత్వంబునకు మెచ్చి నుపవ్యాణ్ణని పొగడిరి నురేన్ద్రిణ్ణును నవ్విహగేన్ద్రి మాహాత్మ్యంబునకు మెచ్చి యచ్చెరువంద్ది యిట్లనియె. ౧౦౫

ఆ. వె. నిరుపమానశౌర్య్య[1] గ నీతోడం[2] జెలిమి[3] సే
యంగ్గ నా[4] కభీష్ట గ మైనయదియు
నిట్టి విక్రమంబ్ గ నిట్టి సామర్థ్యంబ్యం
గలడె[5] యొరుల కి గ జ్జగంబ్ననం[6]ద్దు ౧౦౬

క. [1] అమరుండ వజరుండ వజితుండ వమేయుండవు నీకు నమృత[1] గ మది
యేల ఖగో
త్తమ దీని నరులకిచ్చిన నమరులకును వారసాధ్య గ లగుదురు[3] వ్రొర్వ.

క. నీ[1] వరులకు నీ యమృతం బ్బీవలువదు నాకు[2] మగుడ గ నిచ్చిన నీ కి
ష్టావాప్తి యగు విధంబ్బేం గావించ్చెద ననిన హరికి గ గరుడ ణ్ణనియె.

వ. ఏను నుదీయమాతృదాసీత్వ నిరాసార్థం [1] బ్బమృతంబు దెచ్చియిత్తునని[2] కాద్రవేయులతో నొడివి వచ్చినవాండ నీ యమృతంబ్బుం గొనిపోయి

---

౧౦౫. (1) 6, దలరం 7, చెదరంబరచి, (2) 1, దాంకినజూచి 2, తాకుదెంచినజూచి, (3) 9, 11, 16, వేధనంన్నుం, (4) 18, నాకుందాంకదు, (5) 8, సోంకదు, (6) 7, వని, యును, (7) 4, నే నవమానింపంగాదు 13, 14, 18, 25, 31, 42, 48, 53, 54, 67, 75, నవమానింపందగదు, (8) 7, నాయందు నీవునేయు ప్రయత్నం బింతియె.

౧౦౬. (1) 6, నిరుపమానశక్తి, (2) 4, 5, నీతోడిచెలిమి, (3) 6, జేయంగ్గ, (4) 1, 4, 6, 22, నాకు బుద్ధియయ్యెబ్రీతి 5, నాకు నిష్టమయ్యెబ్రీతి; (5) 9, గలవె, (6) 4, 5, 6, లంద్దు.

౧౦౭. (1) 7, అమరుడవజేయుడవునీ, (2) 7, అమృతమేల వడసితివిఖగో, (3) 4, బోర్ 18 వోర్.

౧౦౯. (1) 93, 94 వొరులకు, (2) 93, 94 మురల.

౧౦౯. (1) 6 నిరాసార్థంబ్బరగులకు నమ్ము, (2) 4, 5, 6 కద్రువపుత్రులతో నొడివి 7, కద్రువపుత్రులకు నొడివి 12, కద్రువపుత్రులతో నొడ్డి,

వారలకిచ్చి [3] మదీయ జననీదాస్యంబు [4] వాంపిగొనిన నురగు లీయమృతం బుపయోగింపకుండ [5] నుండ్దఱి నీవు గొని చనుమనిన నగ్గరుడని మహాను భావంబునకు మెచ్చి నీబల [6] పరాక్రమంబులు వినవలతుం జెప్ప [7] మనిన నయ్యిన్నునకు గరుడ డిట్లనియె. ౧౦౯

క. పరనిన్దయు నాత్మగుణో
త్కరపరికీర్తనముం [1] జేయఁగా నుచితమె స
త్పురుషుల కైనను నీ కచ్చెరువుగ నాకలతెఱంగుం [2] జెప్పెదం బ్రీతిన్. ౧౧౦

ఉ॥ స్థావరజఙ్గమప్రవిత [1] తంబగు [1] భూవలయంబు నెల్ల నా
లావునఁబూని [2] తాల్తు నవిలఙ్ఘ్య పయోధిజలంబు లెల్ల రా
త్నావళితోన చల్లుదు బృహన్నిజపక్ష పమీరణంబునన్
దేవగణేశ యీక్షణమ [3] త్రిమ్మరివత్తుం ద్రివిష్టపంబులన్. ౧౧౧

వ. అని చెప్పిన గరుడని జవసత్త్వ సామర్థ్యంబులకు [8] మెచ్చి సంత్తసిల్లి [2] నీవు నాతో [3] నెప్పుడు బద్ధసఖ్యుఁడవై [4] యుండ్డవలయునని [5] వెండ్డియు దేవే న్ద్రుండు గరుడని కిట్లనియె. ౧౧౨

క. నాకభిమత మొనరించితి
నీ కిష్టము సెప్పికొనుమ [1] నిన దుర్మదులై
మాకిట్లహితముం జేసిన
యాకద్రువ పుత్త్ర్ల లశన మయ్యెడ [2] నాకున్.

క. భవదభి రక్ష్యములగు [1] నీ
భువనంబులయండ్డు సర్ప [2] కములఁ ద్రిమ్మరుటన్
దివిజాధిప నీ కెఱుఁగింపవలసె నీ యాజ్ఞ నాకుం [3] బడయంగవలసెన్.

త్వంబు వాపిగొని చనఁటిది యురగఁలుపయోగింపకుండ్డ నీవుగొనిచనుమనిన .గరుడని...5విను, మదీయది..., వారికిచ్చి నాతల్లి దాసీత్వంబు బాసిగొనిన దీనినురగు లుపయోగింపకుండ్డ నీవు గొని చనుమనిన గరుడని, (4) 1, 22, వాచిగొనిన 11, వాచిన దీనినురగులుప, 12, బాసిగొనిన 16, 18, 19, బాచిగొనిన, (5) 5. బుపయోగింపకుండనీవు...; (6) పరాక్రమ విక్రమం బ్బులు, (7) 1, వినవలతుం జెప్పవే యనిన.

౧౧౦. (1) 5. కీర్తనయుం; (2) 11. తెరంగు సెప్పెద.

౧౧౧. (1) 5. ప్రతిహితంబగు, (2) 9. లావునజేసి, (3) 4. ద్రివిష్టపంబులుం.

౧౧౨. (1) 6. సామర్థ్యంబునకు, (2) 1. సంతోసిల్లి, (3) 6. నాతోడబద్ధ, (4) 4, 5, యుండుమని యొడంబరిచి వెండియు, (5) 6. ననియొడంబరచివెండ్డియు నింద్రుండు వానికిట్లనియె.

౧౧3. (1) 6. సెప్పమనిన సెరిదుమ్మాదులై, (2) 7, 11, 12, 18, 24, 28-31, 33, 36, 41, 42, 44, 46, 47, 48, 49, 51, 53, 54, 71, 75, 89, 90, మయ్యడ 8, 22, మయ్యాడు 9, 13, 15, 16, 20, మయ్యెడు 125, మయ్యడి.

౧౧౪. (1) 5 భవదభి రక్షణమగునీ 9. భవదభి లక్ష్యములగు, (2) 34 నపక్షముల త్రిమ్మరుటన్; (3) 4. బడయవలయుటన్. 12. బడయటవలయున్, 16. బడయగ వలయున్.

వ. అని గరుడణ్డు దనకు నురగభోజనత్వంబు నురపతిచేతం బ్బడసి తదనుగమ్యమానుడ్డై యురగులయొద్దకు వచ్చి మరకతరుచి [1] భరితంబై బ్బన [2] కుశస్థలంబు బ్బన నమృతకలశంబు బ్బ [3] నిలిపి యురగులకుం [4] జూపి యిట్లనియె.

క. అనిమిషనాథ నుగుప్తమయిన యమృతము దెచ్చి మీకు నే నిచ్చితి నన్న జ్జననీ దాస్యము వా సెను దినకరపవనాగ్ని తుహిన నే [1] దీప్తులు గు[2]తిగాఁ.

వ. మీరలు [1] స్నానాలంకృతులరై వచ్చి దీని నుపయోగింపుణ్డని పంచి తల్లిందనవీం పెక్కించ్చుకొని వినాగేన్ద్ర ణ్డురగుల కదృశ్యుడ్డై యుంన్న నురేన్ద్ర వీడ్కొని చనియె నిట నురగులును నమృతోపయోగ కుతూహలంబు బ్బన నొండొరులం [2] గ్గడవం గృతస్నానాలఙ్కృతులై [3] చనుదెంచ్చుటకు ముంద్దఱు. ౧౧౭

క. అమరాధిపుం డ్డమృతము గొని యమరావతికరిగి తొట్టి నే యట్టుల నుష్ట [1] నమున [1] నవిచలితరణోత్సుకుండ్డై రక్షించ్చుకొని సుఖస్థితి [3] నుండ్డెఁ.

వ. అంత్త నయ్యురగులు [1] నమృతం బ్బుపయోగింప్పం గానక దాని యున్న స్థానంబ్బని [2] దబ్బలు నాకిన నాలుకలు రెండ్డుగా [3] వ్యయ్యుటంజ్జేసి నాంటంగోలె [4] ద్విజిహ్వాలునాం బరగిరి యమృతస్థితింజ్జేసి [5] దబ్బలు పవిత్రంబ్బు లయ్యెఁ. ౧౧౮

క. ఈ సౌపర్ణాఖ్యానము భానురముగ వినిన పుణ్య నే పరులకు నధిక శ్రీసమ్పద [1] లగు దురితనిరాసంబ్బగుం బాయు నురగ నే రత్నోభయముల్.

---

౧౧౫. (1) 4, 5, రుచిర 6, 14, 18, 19, 20 22-25, 27, 28, 29, 31, 36, 39, 45, 46, మరకత భరితం 16, మరకత పరిస్తరణంబైన, (2) 4. కుశాస్తరణంబున నయ్యమృతంబు 12. కుశస్థండిలంబున 33, కుశలస్థలంబున, (3) 4, 5, డించి 6, 9, 23-29, 31, 33, 35, 36, 45, 90, నమృతంబు నిలిపి, (4) 6. యురగుల కిట్లనియె.

౧౧౬. (1) 13, దీప్తుల, 20 విప్రులు, (2) 13, గురిగాఁ 18. సరిగాఁ 19. గురిగఁ 20 యెరుగఁ 34, గురిసెఁ.

౧౧౭. (1) 6. గృతస్నానాలంకరణులై 7, 8, 23-26, 29, 30, 35, 45, 47, 49, 54, కృతస్నానులై, (2) 8. నొండొరువులుగృత 9. నొండొరుంగడవ. (3) జనుదేర నంతకముందర 5. చనుదేరనంత్త 12 చనుదేర నంత్తకు ముంద్దర.

౧౧౮. (1) 9 సువిధానమున. (2) 5, 6, నమునందచలిత, (3) 1, 2, 3, సుఖంబున నుండెఁ.

౧౧౯. (1) 6. నయ్యురగుల కయ్యమృతంబు పట్టుగానక, (2) 5, 6, స్థానంబు దబ్బలు, (3) 4. రెండు వ్రయ్యలాటంజేసి, (4) 4, 5, 6, బాములు ద్విజిహ్వాలునాం బరగె, (5) 4, 5. నమృతస్పర్శంజేసి 6. నమృతస్పర్శనంబునంజేసి.

౧౨౦. (1) 4, 6, శ్రీ నంపదయగు.

అనుబంధము II

నన్నయకాలపు కావ్యభాషకును నానాఁటి వ్యావహారిక భాషకును. నెంతోభేదము లేకుండెను. శాసనముల భాషవలన నీ విషయము బోధపడఁ గలదు. ఉదాహరణములుగ నీక్రింది శాసన ప్రయోగముల నీయవచ్చును.

I. నందంపూడి శాసనమందలి సీమలఁ గెలిపెడు తెనుఁగుభాగము.

(1) పూర్వతః ఇయ్యూరియుం బిల్లెమపెద్దపూడ్డియుం బొలగరునున పల్లమున కొండ్డియగుంట సీమా.

(2) ఆగ్నేయతః ఇయ్యూరియుం బిల్లెమపెద్దపూడ్డియు నెరపులయుం బొలగరునున ముయ్యలికుట్ర సీమా.

(3) దక్షిణతః ఇయ్యూరియు నెరపులయుం బొలగరునున తాడ్లఱేవ సీమా.

(4) నైఋత్యతః ఇయ్యూరియు నెరపులయు ముందరమునయుం బొలగరునున ముయ్యలికుట్ర సీమా.

(5) పశ్చిమతః ఇయ్యూరియు ముందరమునయు నుఱికుఱితియుం బొలగరునున ముయ్యలికుట్ర సీమా.

(6) వాయవ్యతః ఇయ్యూరియు మడకుఱితియుం బిల్లెమపెద్దపూడ్డియుం బొలగరునున ముయ్యలికుట్రన గొల్లఱేవ సీమా.

(7) ఉత్తరతః ఇయ్యూరియుం బిల్లెమపెద్ద పూడ్డియుం బొలగరునున [యే*]ఱువ గడ్డయ సీమా.

(8) ఐశాన్యతః ఇయ్యూరియు (o) బిల్లెమపెద్ద పూడ్డియుం బొలగరునున మట్టితోడి తాటియో (=యొ)ద్ద చింతయ సీమా.

II. రాజరాజు కోరుమిల్లి శాసనములోని తెనుఁగుభాగము.

(1) పూర్వతః కూడకు నియ్యూరికి మద్దికొలియ సీమా.

(2) అగ్నేయతః ముణ్డకొలియ సీమా.

(3) దక్షిణతః వానపల్లియు సంపుటి యయు మామణ్డాదియు సీమేవ సీమా.

(4) నైఋత్యతఃగోదావరియ సీమా.

(5) పశ్చిమతః బూరువుతోఁగ్యసీమా.

(6) వాయవ్యతః వీన్నిదియు మాసరయు సీమైవ సీమా.

(7) ఉత్తరతః మాసరపొణ్బిడ్డవర్మ్ విల్మిడ్డికొలియ సీమా.
(8) ఈశానతః ఎట్టివంక్ యుత్తరమున కడలిబాది సీమా.

III. ఏడవ విజయాదిత్యుని ర్యాలి శాసనములోని తెనుఁగు భాగము
(నాయొద్ద నున్నది, ప్రచురింపలేదు.)

పూర్వ్వతః కూహాం, దక్షిణతః కడముంగ్గ, పశ్చిమతః సంప్పనియ, ఉత్తరతః కోరుమల్లి। అస్యైవక్షేత్ర సీమానః। పూర్వ్వతఃి మామండ్లేటి పొల మునుం గూడపొలమునుం గోరుమిల్లి పొలమునుం గూడిన ముయ్యాలి కుట్రుననుండి దక్షిణ మిఱ్ఱిపోయిన ముణ్డకోలియ సీమా। ఆగ్నేయతః కూడ పొలములోని కడములకోలి పడుమటి కొమ్మునుం గహాముక్కునయు మామండ్లేటి పొలమునుం గూడిన ముయ్యలికుట్ర సీమా। దక్షిణతః మామండ్లేటి కాట్రేని వనము దక్షిణంబున ఎంగట్ట పొదల సీమా। నైరృత్యతః కుట్టులోపుగాం గల పొలమునకు సంపనియ పొలగరున సీమా। పశ్చిమత: కోరుమిల్లి నారనవెద్దిరి చనిమెల్లి మొననుండ్డి తూప్పిఁంచ్చి వచ్చిన నారన పడంగవుల చీననుండి ఉత్తర మిఱ్ఱిపోయిన కోరుమిల్లి పొలగరున సీమా। వాయవ్యతః కోరుమిల్లి పొలములో నుత్తర మిఱ్ఱిపోయిన అడ్డపుందోవ దక్షిణముతలయ సీమా। ఉత్తరతః అడ్డపుందోవ దక్షిణమునతలనుండి తూపిఁఱ్ఱి పోయిన కోరుమిల్లి పొలమును మామండ్లేటి పొలమునడిమి అవుఱుగడ్డలలోని పల్లమ సీమా। ఈశాన్యతః కోరుమిల్లి పొలగరునున మామండ్లేటి పొలగరునున నడిమి అవుఱు గడ్డలలోని పల్లముననుండి దక్షిణ మిఱ్ఱిపోయిన కోరుమిల్లి పొలమున మొల్లి మొన నైరృతిమూలయ సీమా.

IV. ఏడవవిజయాదిత్యుని క్రిందుయి శాసనమునుండి
(నాయొద్దనున్నది; ప్రచురింపఁ బడలేదు)

" అస్యగ్రామసీమానః। పూర్వ్వతః వీరవిజయాదిత్యబ్రహ్మదేయః, దక్షిణతః పచ్చఱిపల్లిః। పశ్చిమతః పాడిరిపల్లిఃి। ఉత్తరతః దాఁకొరామం। అస్యైవక్షేత్రసీమానః। పూర్వ్వతః క్రుండదిపళువ తూప్పునకట్టయు వీరవిజయాదిత్య బ్రహ్మదేయమున పొలగరును ఢాకలోమియయు వాడపొలగ రునునుంగూడిన ముయ్యలికుట్రసీమా। ఆగ్నేయతఃి ముయ్యలికుట్రుననుండి దక్షిణమిఱ్ఱిపొతిన చోదిపల్లమసీమా। దక్షిణతః వీరవిజయాదిత్య బ్రహ్మదే యమున పొలగరునునం గ్రుందుదిపొలగరునునం బొతిన అవుఱుగడ్డలలోని క్రయ్యయసీమా। నైరృత్యత: కణ్ణఱిమను నేఱిసీమా। పశ్చిమత:గాడవా లుంబుట్టల పడుమటి అవుఱుగడ్డలలోని క్రయ్యనుండి రాజరాజవీ ఆనివే అనుం? బెద్దఢాకరేమి పొలమునుం గ్రుందుదిపొలమునం గూడిన ముయ్యలి కుట్రసీమా। వాయవ్యత: వెద్దఢాకరేమి పృతవప పొలమునయుం గరణపుం

బొలమునయుం గ్రందుదిపొలమునయు నడిమిపెద్దవ్రంత్తయు దక్షిణమిఱ్ఱి వచ్చిన పొలగరునునుం గూచియనాయకు చీఱు(మి) పడుమటి కట్టయు నిచ్చే ఱువున ఆగ్నేయమున మూలనుండి వచ్చిన ఎంగట్ట సీమా। ఉత్తరతః క్రుందుది పడువ ఉత్తరమునకట్టయు నయ్యవాడ పొలగరును నడిమి ఎంగట్ట సీమా। ఈశాన్యతః ఇప్పడువ కీశాన్యమునకట్టయ సీమా॥

V. చాళుక్యఅమ్మరాజు (II) మలియపూండ్డి తామ్రశాసనము.

(శక 867; క్రీ. శ. 945. 6. (నెల్లూరు శాసనములు, సంపుటము I. పుట. 181.)

గ్రామావధులు	క్షేత్రావధులు.
1. పూర్వ్వతః మంజునూరు	1. పూర్వ్వతః గొల్లవి గుంట్ట
2. దక్షిణతః యినిమిలి	2. ఆగ్నేయతః రావియచేరియచెఱువు
3. పశ్చిమతః కల్వకూరు	3. దక్షిణతః స్థాపితశిలా
4. ఉత్తరతః ధర్మ్మపురము	4. నైరుత్య స్థాపితశిలైవ
	5. పశ్చిమతః పల్కపట్టికోట్టబోయు తట్టాకశ్చ
	6. వాయవ్యతః స్థాపితశిలైవ
	7. ఉత్తరతః దువచరువు
	8. ఈశాన్యాం కలలుకురి ఏర్వీక చేని సీమైవసీమా

వై యుదాహరణములు పదునొకండవ శతాబ్దము నాఁటివ్యావహారిక భాషాస్వరూపమును దిఙ్మాత్రముగఁ బ్రదర్శించుటకుఁ జాలును. ఈ క్రింద "దక్షిణహిందూదేశశాసనములు, నాల్గవసంపుటము నుండి యేర్పఱిచిన పదునొకండవ శతాబ్దమునాఁటి యాంధ్రభాషావిశేషములు గొన్ని చూపఁబడినవి. కుండలీకరణము చేయఁబడిన యంకెలు శకసంవత్సరములను దెలుపును:

(1) ఈ క్రింది శబ్దములలో నర్థానుస్వారములు కానవచ్చుచున్నవి: ఏంట (సం॥రమున) శక. 977; ఏట్టి (సం॥రపు) శక 1017; కూంతుఱు (శక 977); కూంతు (987); తోఁట (1009); నేంట్టి (986); నెట్టి (995); మూట్టి (1014); మ్రాంకులు (1009); ఆణ్డువాణ్డు (1006); పోంకలు (1006); బోణ్డు = గొల్ల (969); మూణ్డు (986); మిాన్ది (960).

(2) ఈ క్రిందిపదములందు శకటరేఫము గాన్పించుచున్నది :—కూంతుఱు (977); ఎఱియమ (1014), గొఱియలు (960) చెఱువు (1006); ఎఱిదుయ (1022).

(3) ఈ క్రింది కొలతలపేళ్లు దెలియవచ్చుచున్నవి :—

అడ్డమన (అర్ధమాన) 960; అరసోల (1006); ఇరువుసనడ్డొండు (1006) = 2½ కుంచములు; కుంచ్చము (1006); బహు. కుంచ్చాలు (960); ఖ (ఇది

ఖండము లేక ఖండికకు సంజ్ఞకాఁబోలు; ఇదిపుట్టికి సమానమేమో); తూం (ఇది తూమునకు సంజ్ఞయేమో) 1004; త్రిభువనాంకుశమున (నేమాన)-ఇదియొక ప్రమాణమునకుఁబేరు, 986, 990 (2), 977, 995, 1022; పల 1006 (ఇది పలమునకు గుఱుతుకావచ్చును); పుట్టి (1006); బహు. పుట్లు (1022); పుణి 960 (ఇది యేమానమో తెలియదు. శ. ర. లో పురి=ధాన్యముపోసియుంచుటకు గడ్డితోకట్టినకూటు; కూటు=గరిసె, అని యున్నది.); మ 960 (ఇది మానకు సంజ్ఞయేమో); మన (ఇది మానకు రూపాంతరమా? 986); మాన 960, 990, 995, 1003, (2); ముత్తుము (1009), ముమ్మడిభీమ కుంచ్చము (1006); యె (ఇది దేనికి సంజ్ఞయో తెలియదు; దూరమును కొలుచు నొకమానము).

(4) ఈక్రింది గ్రామనామములును దేశనామములును దెలియవచ్చుచున్నవి:—

కూవనూరి వేనూరడయా వేలాగిరి (1028); గంగ్గగొండ్డి చోడవలనాండు (1022); గంజాట్ట పంచనదిముడి (1027); గుద్దవాదినాండు (1022, 1006); గొల్లపల్లు (1009); చోడమండ్డలము (1027); డాకరేమి (960); తిరిముడ పడరయి నచ్చె (1022), తిరువింజలూరునాండు (1027); నిత్య వినోదవలనాండు (1028); పెద్దడాకరేమి (1006, 1022); ప్రోలునాండ్డు (1006); పెద్దమున్నూఱు (మున్నూరు గ్రామముల యొక సమూహము) 1006; వెన్నకోటము (1028); వెలువలిపలి (ఇది 'పలివెల' యేమో) 1004; విశఖవట్టనము (990); శుంకటూరు (ప్రోలునాంటిలోనిది 1006);

(5) ఈక్రింది శబ్దములు కనఁబడుచున్నవి:

అక్కిపోరి = ? (శ. ర. పోఱఁడు = బాలుఁడు, పడుచువాఁడు) 960; అఖండ్డవత్తి (990); అట్లు = ఆ విధము (987); అడపు = ఆజ్ఞ ? (1003, 1017, 1022); అనుంగు = స్నేహితుఁడు (1006); అమరన్ (987); అయిన (* అగు) 987; అయ్యపొలము = ఒక పొలముపేరు (1009); అరదివ్య=సగము దీపము (1003); అఱు (నెలలు) = ఆఱు (960); అవ (చూ. శోలవ) = అవ్వ (1014); అసము = యశము (987); ఆకాశ క్షేత్రపలు = క్షేత్రపాలురు ? (960); ఆకాస క్షేత్రపాలినికి (960); ఆంకులు = తమలపాకులు (1006); ఆచంద్రార్కము (990, 995, 1009); ఆండువాండ్రు (1006); ఆన = ఆజ్ఞ (1022); ఆవ్వరు (960, 969); ఆసారి (= జాళ్లుచెక్కువాఁడు) 995; ఇందుల = ఈ స్థలములోని (1006); ఇనుప ఎట్లు (986, 1004); ఇన్నుఎట్లు (1017) = ఏఁడెలు ? ; ఇరువుస = శర. ఇరుస, = రెండు.కుంచములు (1006); ఉత్తరాయన సంక్రాన్తి (1003, 1006); ఉప్ప (1006); ఎంగిట్లు = ఎంగిళ్లు (1006); ఎత్తు (చూ. ఎంగిట్లెత్తు) 1006; ఎందు = ఎచ్చటనైనను (987);

ఎడ్లు = పశువులు; ఆవులు (969, 990, 995, 1006, 1014, 1022); ఎనవెం బ్రలు = ? ఎన + వెన్ను + ప్రాలు = మంచి యెన్నులనుండి రాల్చిన ధాన్య మును దంపిన బియ్యము ?; ఏంట = సంవత్సరమున (977); ఏంది = ఏంబది (1006); ఐన (చూ. పది యెన్మిదిగా నైన) 1006; ఒక్కట్టి = ఒకటి (ప్రథ మైకవచనము), 995; ఒక్కట్టికి (977); ంకిన్ (1006); ఓయంగల = పోయం గల (1014); కట్టున = స్తంభముపై (960); కన్యసంక్రాంత్తి (986); కమల నేత్రి (987), కల్పవనివానికి (1006); కల = ఉన్న, చూ. దేవభండ్డారమునం గల (1006); కాన్ = చొప్పున (అడ్డెణ్ణుగాన్) 1006; పనియెన్మిదిగానైన (1006); కాంత్తలు (987); కిలరము=పశువులదొడ్డి (986, 990, 995, 1003); కిలారము (977), కిలరుము (1006); కుడువన్ (* కుడుచు) 1006; కుడ్వంగల (1006), కూంతు (987); కూంతుఱు (1006); కూంత్తుఱు (1004), కృష్ణపక్ష మున (1004); కొడుకు (990, 1017); కొడ్కు (1003); కొణ్ణణ్ణు = తీసికొన్న వాఁడు, చూ. గంజాట్ట పంచనదిముడి గొణ్ణణు (1027); కోమటి (990); కోమట్ల (వసమునా) 960; కోమట్లు (960); గంగ (987); గుడి=దేవాలయము (960); గొతియలు (960); చి(ఇది చిన్నమునకు సంజ్ఞయేమో (1006); (చిడు)ంగల నూనియ=చిఱునువ్వుల నూనె? చెల్లంగలనూనె? శ. ర. చిడుఁగు= అల్పము (1006); చెఱువు (1006); జగదేకసుందరి (987); జీవిత చిన్నములు (1006); జీవితమాఱు (1006); డంగ్గుంబ్రాలు = దంచి, తొడుతీసి, మెఱుగు పోటువేసిన బియ్యము (1006); డంచ్చి = దంచి (* డంచు) 1006; తనకున్ (987); తులామాసమున (990); తొల్లి = పూర్వము (987); తోణ్ణ (1009); తోణ్ణపట్టు (1009) = తోఁటయున్న నేల; తోఁటనేల (1009), త్రయోదశి (990); త్రోవ (1009); దక్షి(క్షి?)ణమున (1006); దక్షిణాయన (నిమిత్త మున) 969; దగుంప్రల = దంగ్గుంబ్రాల (960); దణ్ణువివియ (1004); దివస పడి (960, 990), (దివియ) 960, 990, 995, 1003); దీనికిన్ (995); దేవని (* దేవం డు), చూ. బెజయిత దేవని కూంతు, 987; దేవభండ్డారము (1006), నచ్చె=ఒక గ్రామము (1022); నంజుగ్లు=నంచుకొనునవి; నూంసము కాదు (1006); నంబి= పూజారి (1022); నం ది= నలువది (1006); నల్వుర వసమునా (995); నల్వురు (1004, 1022); నవి(య) = పల్లము (1009); నఱపంగ్గలవాసు (1006) నాణ్ణి (* నాణ్ణు = దేశము) 1006; నాలవు = నాలవ (1022); నాలుపువుట్లు (1022); నాలువురు (1003); నిమిత్తమున (986, 995, 969, 1003); నిమిత్యమున (1003); నిత్యపడి (977, 1003); నివేద్యము (960); నీళ్లు = నీళ్లు (1006); నురువు = నురుగు (987); నూనియ (1006); నెయి (969, 986, 990, 995, 1003, 1004), నెయు (1023); నెలలు (ఆఱునెలలు) 960; నే = నేయి (ఇది

విశేషణమా?) 960; నే = నేయి (960); నేతి (ఔప) 960, నే మాన = నేతిమాన (990, 995), నేట్టి (* నేడ్డు = ఈ దినము) 995; నేల = క్షేత్రము (1022); నేల (చూ. తోంటనేల) 1009; పట్టు)చూ. ఇల్లు పట్టు = ఇల్లు కట్టుటకుఁ జాలినంత స్థలము (1004); పట్టు (ముత్తుమువడ్లపట్టు)= ముత్తుము వడ్లు విత్తుటకుఁ (జాలినంత పొలము) 1009; పట్టు, చూ. తోట్ట పట్టు = తోఁట వేయుటకుఁ జాలినంత స్థలము, 1009; పడి (దివనపడి, 986, 990, 995; నిత్యపడి 977) పదియెన్మిది (1006); పప్పు (960, 1006); పరు వడి = ఎక్కువగా 987, పయ్యంతం=మధ్యభాగమున, అవధిగాఁగల (1022); పల్లు = పల్లె, చూ. గొల్లపల్లు (1009); పాలినికి = పాలునికి, చూ. క్షేత్ర పాలినికి (960); పాలు = భాగము (1022); పిరిదేవర (కీలరుమున) = పెద్ద దేవుని కిలారమున (1006); పుట్టము (వెల్లపుట్టము) 960; పుట్లు. బహు. 1006; పురుడించ్చునట్లు (987); పూట (1003), పూంట (1004); పూట్ట (1022) = జామీను; పెడ్డెము = పెండ్లాము (995); పెండ్లాము (1003); పెడరు = పెరడు (శ. ర. పెడలు = పెరడు, కన్న. తెపెడ=వెనుక భాగము) 1004; పెట్టింగ్గల (అంకులు) = ఇవ్వవలసిన, 1006; పెట్టించ్చిన సత్రము 1006; పెట్టిన = స్థాపించిన (990); పెట్టిన = ఉంచిన990, 1003; పేర = నామమున (1006);పోంకలు (1006); పోల్ = పోలునట్టి (987); ప్రల=ప్రాల=బియ్యము యొక్క (960); బెరసిన = కలసిన, మొత్తమైన (977, 986, 990, 995, 1003); బెల్ల = బెల్లము (ఆనాఁడు బెల్లమును కుంచములతోఁ గొలుచు చుండిరి) 1006; బోణ్డు = గొల్ల (969); బోయిని (1003); బోయుణ్డు (969); బోయుతోడి (960); బోయుని (1004); బోల (వసమున 960, 990, 1003); బోలు, (ఏక.బోండు) 995, 1003; బ్రాహ్మనికి 1006; బ్రాహ్మలు, బ్రాహ్మ లకు 1006; భీమేశ్వర మహాదేవర (969); భీమేశ్వర వల్లభునకు, 987; భూమి దేవి 987; మణ్డతోన్ = కుండతో (987); మహాదేవి (1004); మాటి (1006); మానెణ్డు (969); మిరియముల అరసోల (1006); మూణ్డగు (986); మిన్ది (960); ముడి - చూ. పంచనది ముడి = కూడలి 1027; 300 టి = మున్నూటి 1006; ముప్పదివుట్లు (1006); మొదవులు (1003); మ్రాంకులు (1009); రట్టడికము (1022); రాయణ్డు (1022); రెణ్డు (960); లికి (ఖ) తము (995); లోపుగా = లోపల (1004); లోవైన = కూడిన (చూ. నావియ బాదియ కొమ్మయబోయుణ్డును లోవైన యావ్వారు బోలవసమున) 969; లోహ దణ్డు దివియ (1004); లోహదివి (1014); లోహదివియ (986); లోహపు దివియ (1003); వట్ల = భట్ల, చూ. సిడమవట్ల తోట్ట (1009); వడ్లు (1006); వడ్లెడి (1006); వసమున (960, 990, 995, 1003, 1022); వనుమున (986);

వాండ్లు, చూ. అండ్లువాండ్లు (1006); విడ్చు = ఉంచు (1028); నిడిచిన = ఉంచిన (1022); విత్తుపట్టు (1006); వినివారి = ఆకాశగంగ (987); వెల్ల పుట్టము (960); వేయి (మ్రొంకులు) 1009; శత్రము = సత్రము (1006, 1009); శాక వషట్కంబ్బులు (990); శ్రాహి = నడచుచున్న సం॥ రము (1003, 1004); సక్కు = పిండి? పేలపిండి? 1006; సంధ్య దివియలు (960); సన్నిధానమునన్ (1006); సన్నాణియుతముగన్ (987); సరసిజాస్య (987); సరించువారు (960); సరింపంగల వారుంగా (1003); సరింప్పంగలవరు (960) = ఇచ్చు; సరియ = సమానమే 987; సరియించువారు (960); సరియిచ్చువారు (995); సరియించ్చువారు (986, 1003); సరియింప్పన్ (960); సరియింప్పం గలవారుగా (1004); సర్వాకర పరిహారముగా (1006); సితమణి బద్ధము (987); సెట్టి, చూ. మేడయసెట్టి; చేసి = చొప్పన, చూ. మానెండ్లు సేసి (969).

(6) ఈ క్రింది మనుష్యులపేళ్లు తెలియవచ్చుచున్నవి: అప్పయ (1009); అయ్తిబోలె ఎఱియడు (1022); ఎఱియడు (1022); ఎఱియమ (1014); కనియ (1006); కన్నియ (1014); కన్నియ (1003); కత్తిరాజు (995); కాటబోల కొమ్మియ (1014); కాటియ (977, 995; 986, 1006); కాటిబోల నావియ (1022); కుపమ (9777); కులోత్తుంగచోడ (1009); కుసి బోల నావయ (1027); కోటనంబి సిడమువట్లు (1009); కోనముమ్మడిరాజు (1004); కొమ్మకవ తల్లియ (995); కొమ్మబోల కన్నియ (1014); కొమ్మ బోల పెద్దియ (990); కొమ్మబోల కన్నియ (1003); కొమ్మబోల కాటియ (995); కొమ్మయ (969); కొమ్మియ (1014, 1003, 1006, 986); గుడిసాని (1017); చందన (1014); చామబోయు వెంట్టియ (977); చామబోల చం దన (1014); చామబోల నావయ (1004); చామబోల వెంట్టియ (995); చామియబోయు చందియ (1006); చామియబోయు (960); చామియబోయు వంట్టియ (990); చామియబోయు వెంట్టియ (986); చాలుక్య విక్రమ (1003, 1004); చెల్వియ (960); చోడసెట్టి (969); జయమ (1006); తికలింగా గాధిపతి 1003; తిరుచుట్టంబల ముడయాను శోలవ (1014), తలరాసి నవియ (1017); తలరాసి నావయ (1027); తల్లియ (990, 995); త్రైలోక్య మల్ల దేవర (977); దేవాంను వామయ (1003); దొడ్డన (995); దొడ్డియ (986); దొడ్డియ (990); నవబోల పోలియ (1003); నవియ పోలణ్ణు (1003); నవి యబోయు, విణ. (1017); నారాయణ భట్లు (977); నావని. విణ. 1004; నావబోల భీమయ (977); నావయ (1027); నావియ (969, 986, 1022); నూంకయ (1027); పద్మావతి (1003); పరాంతక పరందీవరాయణ్ణు (1022);

విశేషణమా?) 960; నే = నేయి (960); నేతి (ఔప) 960, నే మాన = నేతిమాన (990, 995), నేట్టి (* నేడ్డు = ఈ దినము) 995; నేల = క్షేత్రము (1022); నేల (చూ. తోంటనేల) 1009; పట్టు)చూ. ఇల్లు పట్టు = ఇల్లు కట్టుటకుఁ జాలినంత స్థలము (1004); పట్టు (ముత్తుమువడ్లపట్టు)= ముత్తుము వడ్లు విత్తుటకుఁ (జాలినంత పొలము) 1009; పట్టు, చూ. తోట్ట పట్టు = తోఁట వేయుటకుఁ జాలినంత స్థలము, 1009; పడి (దివనపడి, 986, 990, 995; నిత్యపడి 977) పదియెన్మిది (1006); పప్పు (960, 1006); పరు వడి = ఎక్కువగా 987, పయ్యంతం=మధ్యభాగమున, అవధిగాఁగల (1022); పల్లు = పల్లె, చూ. గొల్లపల్లు (1009); పాలినికి = పాలునికి, చూ. క్షేత్ర పాలినికి (960); పాలు = భాగము (1022); పిరిదేవర (కీలరుమున) = పెద్ద దేవుని కిలారమున (1006); పుట్టము (వెల్లపుట్టము) 960; పుట్లు. బహు. 1006; పురుడించ్చునట్లు (987); పూట (1003), పూంట (1004); పూట్ట (1022) = జామీను; పెడ్డెము = పెండ్లాము (995); పెండ్లాము (1003); పెడరు = పెరడు (శ. ర. పెడలు = పెరడు, కన్న. తెపెడ=వెనుక భాగము) 1004; పెట్టంగ్గల (ఆంకులు) = ఇవ్వవలసిన, 1006; పెట్టించ్చిన సత్రము 1006; పెట్టిన = స్థాపించిన (990); పెట్టిన = ఉంచిన990, 1003; పేర = నామమున (1006);పోంకలు (1006); పోల్ = పోలునట్టి (987); ప్రల=ప్రాల=బియ్యము యొక్క (960); బెరసిన = కలసిన, మొత్తమైన (977, 986, 990, 995, 1003); బెల్ల = బెల్లము (ఆనాఁడు బెల్లమును కుంచములతోఁ గొలుచు చుండిరి) 1006; బోణ్డు = గొల్ల (969); బోయిని (1003); బోయుణ్డు (969); బోయుతోడి (960); బోయుని (1004); బోల (వసమున 960, 990, 1003); బోలు, (ఏక.బోండు) 995, 1003; బ్రాహ్మనికి 1006; బ్రాహ్మలు, బ్రాహ్మ లకు 1006; భీమేశ్వర మహాదేవర (969); భీమేశ్వర వల్లభునకు, 987; భూమి దేవి 987; మణ్డతోన్ = కుండతో (987); మహాదేవి (1004); మాటి (1006); మానెణ్డు (969); మిరియముల అరసోల (1006); మూణ్డగు (986); మిన్ది (960); ముడి - చూ. పంచనది ముడి = కూడలి 1027; 300 టి = మున్నూటి 1006; ముప్పదివుట్లు (1006); మొదవులు (1003); మ్రాంకులు (1009); రట్టడికము (1022); రాయణ్డు (1022); రెణ్డు (960); లికి (ఖ) తము (995); లోపుగా = లోపల (1004); లోపైన = కూడిన (చూ. నావియ బాదియ కొమ్మయబోయుణ్డును లోపైన యావ్వారు బోలవసమున) 969; లోహా దణ్డు దివియ (1004); లోహాదివి (1014); లోహాదివియ (986); లోహపు దివియ (1003); వట్ల = భట్ల, చూ. సిడమవట్ల తోట్ట (1009); వడ్లు (1006); వడ్లెడి (1006); వసమున (960, 990, 995, 1003, 1022); వనుమున (986);

వాండ్రి, చూ. ఆండ్రువాండ్రి (1006); విడ్చు = ఉంచు (1028); నిడిచిన = ఉంచిన (1022); విత్తుపట్టు (1006); వినివారి = ఆకాశగంగ (987); వెల్ల పుట్టము (960); వేయి (మ్రొ)ంకులు 1009; శత్రము = సత్రము (1006, 1009); శాక వర్ష)ంబ్బులు (990); శ్రాహి = నడచుచున్న సం॥ రము (1003, 1004); సక్కు = పిండి? పేలపిండి? 1006; సంధ్య దివియలు (960); సన్నిధానమునన్ (1006); సన్నణియుతముగన్ (987); సరసిజాస్య (987); సరించువారు (960); సరింపంగల వారుంగా (1003); సరింప్పంగలవరు (960) = ఇచ్చు; సరియ = సమానమే 987; సరియించువారు (960); సరియిచ్చువారు (995); సరియించ్చువారు (986, 1003); సరియింప్పన్ (960); సరియింప్పం గలవారుగా (1004); సర్వా=కర పరిహారముగా (1006); సితమణి బన్ధము (987); సెట్టి, చూ. మేడయసెట్టి; చేసి = చొప్పన, చూ. మానెండ్లు సేసి (969).

(6) ఈ క్రింది మనుష్యులపేళ్లు తెలియవచ్చుచున్నవి: అప్పయ (1009); అయ్తిబోలె ఎఱియడు (1022); ఎఱియడు (1022); ఎఱియమ (1014); కనియ (1006); కన్నియ (1014); కన్నియ (1003); క త్తి=రాజు (995); కాటబోల కొమ్మియ (1014); కాటియ (977, 995; 986, 1006); కాటిబోల నావియ (1022); కుపమ (9777); కులోత్తుంగచోడ (1009); కుసి బోల నావయ (1027); కోటనంబి సిడమువట్లు (1009); కోనముమ్మడిరాజు (1004); కొమ్మకవ తల్లియ (995); కొమ్మబోల కన్నియ (1014); కొమ్మ బోల పెద్దియ (990); కొమ్మబోల కన్నియ (1003); కొమ్మబోల కాటియ (995); కొమ్మయ (969); కొమ్మియ (1014, 1003, 1006, 986); గుడిసాని (1017); చందన (1014); చామబోయు వెంట్టియ (977); చామబోల చం దన (1014); చామబోల నావయ (1004); చామబోల వెంట్టియు (995); చామియబోయు చందియ (1006); చామియబోయు (960); చామియబోయు వంట్టియ (990); చామియబోయు వెంట్టియ (986); చాలుక్య విక్రమ (1003, 1004); చెల్వియ (960); చోడసెట్టి (969); జయము (1006); తికలింగా గాధిపతి 1003; తిరుచుట్టంబల ముడయాను శోలవ (1014), తలరాసి నవియ (1017); తలరాసి నావయ (1027); తల్లియ (990, 995); త్రైలోక్య మల్ల దేవర (977); దేవాంసు వామయ (1003); దొడ్డన (995); దొడ్డియ (986); దొడ్డియ (990); నవబోల పోలియ (1003); నవియ పోలణ్ణు (1003); నవి యబోయు, విణ. (1017); నారాయణ భట్లు (977); నావని. విణ. 1004; నావబోల భీమయ (977); నావయ (1027); నావియ (969, 986, 1022); నూంకయ (1027); పద్మావతి (1003); పరాంతక పరందీవరాయణ్ణు (1022);

విశేషణమా?) 960; నే = నేయి (960); నేతి (ఔప) 960, నే మాన = నేతిమాన (990, 995), నేట్టి (* నేడ్డు = ఈ దినము) 995; నేల = క్షేత్రము (1022); నేల (చూ. తోంటనేల) 1009; పట్టు)చూ. ఇల్లు పట్టు = ఇల్లు కట్టుటకుఁ జాలినంత స్థలము (1004); పట్టు (ముత్తుమువడ్లపట్టు)= ముత్తుము వడ్లు విత్తుటకుఁ (జాలినంత పొలము) 1009; పట్టు, చూ. తోట్ట పట్టు = తోఁట వేయుటకుఁ జాలినంత స్థలము, 1009; పడి (దివసపడి, 986, 990, 995; నిత్యపడి 977) పదియెన్నిది (1006); పప్పు (960, 1006); పరు వడి = ఎక్కువగా 987, పయ్యంతం=మధ్యభాగమున, అవధిగాఁగల (1022); పల్లు = పల్లె, చూ. గొల్లపల్లు (1009); పాలినికి = పాలునికి, చూ. క్షేత్ర పాలినికి (960); పాలు = భాగము (1022); పిరిదేవర (కిలరుమున) = పెద్ద దేవుని కిలారమున (1006); పుట్టము (వెల్లపుట్టము) 960; పుట్లు. బహు. 1006; పురుడించ్చునట్లు (987); పూట (1003), పూంట (1004); పూట్ట (1022) = జామీను; పెడ్డెము = పెండ్లాము (995); పెండ్లాము (1003); పెడరు = పెరడు (శ. ర. పెడలు = పెరడు, కన్న. తెపెడ=వెనుక భాగము) 1004; పెట్టింగ్గల (అంకులు) = ఇవ్వవలసిన, 1006; పెట్టించ్చిన సత్రము 1006; పెట్టిన = స్థాపించిన (990); పెట్టిన = ఉంచిన990, 1003; పేర = నామమున (1006);పోంకలు (1006); పోల్ = పోలునట్టి (987); ప్రల=ప్రాల=బియ్యము యొక్క (960); బెరసిన = కలసిన, మొత్తమైన (977, 986, 990, 995, 1003); బెల్ల = బెల్లము (ఆనాఁడు బెల్లమును కుంచములతోఁ గొలుచు చుండిరి) 1006; బోణ్డు = గొల్ల (969); బోయిని (1003); బోయుణ్డు (969); బోయుతోడి (960); బోయుని (1004); బోల (వసమున 960, 990, 1003); బోలు, (ఏక.బోండు) 995, 1003; బ్రాహ్మనికి 1006; బ్రాహ్మలు, బ్రాహ్మ లకు 1006; భీమేశ్వర మహాదేవర (969); భీమేశ్వర వల్లభునకు, 987; భూమి దేవి 987; మణ్డతోన్ = కుండతో (987); మహాదేవి (1004); మాట (1006); మానెణ్డు (969); మిరియముల అరసోల (1006); మూణ్డగు (986); మిన్ది (960); ముడి - చూ. పంచనది ముడి = కూడలి 1027; 300 టి = మున్నూటి 1006; ముప్పదివుట్లు (1006); మొదవులు (1003); మ్రాంకులు (1009); రట్టడికము (1022); రాయణ్డు (1022); రెణ్డు (960); లికి (ఖ) తము (995); లోపుగా = లోపల (1004); లోపైన = కూడిన (చూ. నావియ బాదియ కొమ్మయబోయుణ్డును లోపైన యావ్వారు బోలవసమున) 969; లోహ దణ్డు దివియ (1004); లోహదివి (1014); లోహదివియ (986); లోహపు దివియ (1003); వట్ల = భట్ల, చూ. సిడమవట్ల తోట్ట (1009); వడ్లు (1006); వడ్లెడి (1006); వసమున (960, 990, 995, 1003, 1022); వనుమున (986);

వాండ్లు, చూ. ఆండ్లువాండ్లు (1006); విడ్చు = ఉంచు (1028); నిడిచిన = ఉంచిన (1022); విత్తుపట్టు (1006); వినివారి = ఆకాశగంగ (987); వెల్ల పుట్టము (960); వేయి (మూంకులు) 1009; శత్రము = సత్రము (1006, 1009); శాక వమ్బులు (990); శ్రాహి = నడచుచున్న సం॥ రము (1003, 1004); సక్కు = పిండి? పేలపిండి? 1006; సంధ్య దివియలు (960); సన్నిధానమునన్ (1006); సన్నణియుతముగన్ (987); సరసిజాస్య (987); సరించువారు (960); సరింపంగల వారుంగా (1003); సరింప్పంగలవరు (960) = ఇచ్చు; సరియ = సమానమే 987; సరియించువారు (960); సరియిచ్చువారు (995); సరియించ్చువారు (986, 1003); సరియింప్పన్ (960); సరియింప్పం గలవారుగా (1004); సర్వాకర పరిహారముగా (1006); సితమణి బన్ధము (987); సెట్టి, చూ. మేడయసెట్టి; చేసి = చొప్పన, చూ. మానెణ్డు నేసి (969).

(6) ఈ క్రింది మనుష్యులపేళ్లు తెలియవచ్చుచున్నవి: అప్పయ (1009); అయ్తిబోలె ఎఱియడు (1022); ఎఱియడు (1022); ఎఱియమ (1014); కనియ (1006); కన్నియ (1014); కన్నియ (1003); కత్తిరాజు (995); కాటబోల కొమ్మియ (1014); కాటియ (977, 995; 986, 1006); కాటిబోల నావియ (1022); కుపమ (9777); కులోత్తుంగచోడ (1009); కుసి బోల నావయ (1027); కోటనంబి సిడమువట్లు (1009); కోనముమ్మడిరాజు (1004); కొమ్మకవ తల్లియ (995); కొమ్మబోల కన్నియ (1014); కొమ్మ బోల పెద్దియ (990); కొమ్మబోల కన్నియ (1003); కొమ్మబోల కాటియ (995); కొమ్మయ (969); కొమ్మియ (1014, 1003, 1006, 986); గుడిసాని (1017); చందన (1014); చామబోయు వెంట్టియ (977); చామబోల చం దన (1014); చామబోల నావయ (1004); చామబోల వెంట్టియ (995); చామియబోయు చందియ (1006); చామియబోయు (960); చామియబోయు వంట్టియ (990); చామియబోయు వెంట్టియ (986); చాలుక్య విక్రమ (1003, 1004); చెల్వయ (960); చోడసెట్టి (969); జయమ (1006); తికలింగా గాధిపతి 1003; తిరుచుట్టంబల ముడయాను శోలవ (1014), తలరాసి నవియ (1017); తలరాసి నావయ (1027); తల్లియ (990, 995); త్రైలోక్య మల్ల దేవర (977); దేవాంసు వామయ (1003); దొడ్డన (995); దొడ్డయ (986); దొడ్డియ (990); నవబోల పోలియ (1003); నవియ పోలణ్డు (1003); నవి యబోయు, విణ. (1017); నారాయణ భట్లు (977); నావని. విణ. 1004; నావబోల భీమయ (977); నావయ (1027); నావియ (969, 986, 1022); మూంకయ (1027); పద్మావతి (1003); పరాంతక పరందీవరాయణ్డు (1022);

విశేషణమా?) 960; నే = నేయి (960); నేతి (ఔప) 960, నే మాన = నేతిమాన (990, 995), నేట్టే (* నేడ్డు = ఈ దినము) 995; నేల = క్షేత్రము (1022); నేల (చూ. తోంటనేల) 1009; పట్టు)చూ. ఇల్లు వట్టు = ఇల్లు కట్టుటకుఁ జాలినంత స్థలము (1004); పట్టు (ముత్తుమువడ్లపట్టు)= ముత్తుము వడ్లు విత్తుటకుఁ (జాలినంత పొలము) 1009; పట్టు, చూ. తోట్ట పట్టు = తోఁట వేయుటకుఁ జాలినంత స్థలము, 1009; పడి (దివసపడి, 986, 990, 995; నిత్యపడి 977) పదియెన్మిది (1006); పప్పు (960, 1006); పరు వడి = ఎక్కువగా 987, పయ్యంతం=మధ్యభాగమున, అవధిగాఁగల (1022); పల్లు = పల్లె, చూ. గొల్లపల్లు (1009); పాలినికి = పాలునికి, చూ. క్షేత్ర పాలినికి (960); పాలు = భాగము (1022); పిరిదేవర (కీలరుమున) = పెద్ద దేవుని కిలారమున (1006); పుట్టము (వెల్లపుట్టము) 960; పుట్లు. బహు. 1006; పురుడించ్చునట్లు (987); పూట (1003), పూంట (1004); పూట్ట (1022) = జామీను; పెడ్డెము = పెండ్లాము (995); పెండ్లాము (1003); పెడరు = పెరడు (శ. ర. పెడలు = పెరడు, కన్న. తెపెడ=వెనుక భాగము) 1004; పెట్టింగ్గల (అంకులు) = ఇవ్వవలసిన, 1006; పెట్టించ్చిన సత్రము 1006; పెట్టిన = స్థాపించిన (990); పెట్టిన = ఉంచిన990, 1003; పేర = నామమున (1006);పోంకలు (1006); పోల్ = పోలునట్టి (987); ప్రల=ప్రాల=బియ్యము యొక్క (960); బెరసిన = కలసిన, మొత్తమైన (977, 986, 990, 995, 1003); బెల్ల = బెల్లము (ఆనాఁడు బెల్లమును కుంచములతోఁ గొలుచు చుండిరి) 1006; బోణ్ణు = గొల్ల (969); బోయిని (1003); బోయుణ్ణు (969); బోయుతోడి (960), బోయుని (1004); బోల (వసమున 960, 990, 1003); బోలు, (ఏక.బోండు) 995, 1003; బ్రాహ్మనికి 1006; బ్రాహ్మలు, బ్రాహ్మ లకు 1006; భీమేశ్వర మహాదేవర (969); భీమేశ్వర వల్లభునకు, 987; భూమి దేవి 987; మణ్ణతోన్ = కుండతో (987); మహాదేవి (1004); మాట (1006); మానెణ్ణు (969); మిరియముల అరసోల (1006); మూణ్ణగు (986); మిన్ది (960); ముడి - చూ. పంచనది ముడి = కూడలి 1027; 300 టి = మున్నూటి 1006; ముప్పదివుట్లు (1006); మొదవులు (1003); మ్రాంకులు (1009); రట్టడికము (1022); రాయణ్ణు (1022); రెణ్ణు (960); లికి (ఖ) తము (995); లోపుగా = లోపల (1004); లోపైన = కూడిన (చూ. నావియ బాదియ కొమ్మయబోయుణ్ణును లోపైన యావ్వారు బోలవసమున) 969; లోహ దణ్ణు దివియ (1004); లోహదివి (1014); లోహదివియ (986); లోహపు దివియ (1003); వట్ల = భట్ల, చూ. సిడమవట్ల తోట్ట (1009); వడ్లు (1006); వడ్లెడి (1006); వసమున (960, 990, 995, 1003, 1022); వనుమున (986);

వాండ్లు, చూ. అండ్లువాండ్లు (1006); విడ్చు = ఉంచు (1028); నిడిచిన = ఉంచిన (1022); విత్తుపట్టు (1006); వినివారి = ఆకాశగంగ (987); వెల్ల పుట్టము (960); వేయి (మ్రొ)ంకులు 1009; శత్రము = సత్రము (1006, 1009); శాక వర్ణంబ్బులు (990); శ్రాహి = నడచుచున్న సం॥ రము (1003, 1004); సక్కు = పిండి? పేలపిండి? 1006; సంధ్య దివియలు (960); సన్నిధానమునన్ (1006); సన్నాణియుతముగన్ (987); సరసిజాస్య (987); సరించువారు (960); సరింపంగల వారుంగా (1003); సరింప్పంగలవరు (960) = ఇచ్చు; సరియ = సమానమే 987; సరియించువారు (960); సరియిచ్చువారు (995); సరియించ్చువారు (986, 1003); సరియింప్పన్ (960); సరియింప్పం గలవారుగా (1004); సర్వాకర పరిహారముగా (1006); సితమణి బద్ధము (987); సెట్టి, చూ. మేడయసెట్టి; చేసి = చొప్పన, చూ. మానెండ్లు నేసి (969).

(6) ఈ క్రింది మనుష్యులపేళ్లు తెలియవచ్చుచున్నవి: అప్పయ (1009); అయ్తిబోలె ఎఱియడు (1022); ఎఱియడు (1022); ఎఱియము (1014); కనియ (1006); కన్నియ (1014); కన్నియ (1003); కత్తిరాజు (995); కాటబోల కొమ్మియ (1014); కాటియ (977, 995; 986, 1006); కాటిబోల నావియ (1022); కుపమ (9777); కులోత్తుంగచోడ (1009); కుసి బోల నావయ (1027); కోటనంబి సిడమువట్లు (1009); కోనముమ్మడిరాజు (1004); కొమ్మకవ తల్లియ (995); కొమ్మబోల కన్నియ (1014); కొమ్మ బోల పెద్దియ (990); కొమ్మబోల కన్నియ (1003); కొమ్మబోల కాటియ (995); కొమ్మయ (969); కొమ్మియ (1014, 1003, 1006, 986); గుడిసాని (1017); చందన (1014); చామబోయు వెంట్టియ (977); చామబోల చం దన (1014); చామబోల నావయ (1004); చామబోల వెంట్టియ (995); చామియబోయు చందియ (1006); చామియబోయు (960); చామియబోయు వంట్టియ (990); చామియబోయు వెంట్టియ (986); చాలుక్య విక్రమ (1003, 1004); చెల్వయ (960); చోడసెట్టి (969); జయమ (1006); తికలింగా గాధిపతి 1003; తిరుచుట్టంబల ముడయాను శోలవ (1014), తలరాసి నవియ (1017); తలరాసి నావయ (1027); తల్లియ (990, 995); త్రైలోక్య మల్ల దేవర (977); దేవాంసు వామయ (1003); దొడ్డన (995); దొడ్డియ (986); దొడ్డియ (990); నవబోల పోలియ (1003); నవియ పోలణ్డు (1003); నవి యబోయు, విణ. (1017); నారాయణ భట్లు (977); నావని. విణ. 1004; నావబోల భీమయ (977); నావయ (1027); నావియ (969, 986, 1022); నూంకయ (1027); పద్మావతి (1003); పరాంతక పరందీవరాయండు (1022);

విశేషణమా?) 960; నే = నేయి (960); నేతి (ఔప) 960, నే మాన = నేతిమాన (990, 995), నేట్టే (* నేడ్డు = ఈ దినము) 995; నేల = క్షేత్రము (1022); నేల (చూ. తోంటనేల) 1009; పట్టు)చూ. ఇల్లు పట్టు = ఇల్లు కట్టుటకుఁ జాలినంత స్థలము (1004); పట్టు (ముత్తుమువడ్లపట్టు)= ముత్తుము వడ్లు విత్తుటకుఁ (జాలినంత పొలము) 1009; పట్టు, చూ. తోట్ట పట్టు = తోఁట వేయుటకుఁ జాలినంత స్థలము, 1009; పడి (దివసపడి, 986, 990, 995; నిత్యపడి 977) పదియెన్మిది (1006); పప్పు (960, 1006); పరు వడి = ఎక్కువగా 987, పయ్యంతం=మధ్యభాగమున, అవధిగాఁగల (1022); పల్లు = పల్లె, చూ. గొల్లపల్లు (1009); పాలినికి = పాలునికి, చూ. క్షేత్ర పాలినికి (960); పాలు = భాగము (1022); పిరిదేవర (కీలరుమున) = పెద్ద దేవుని కిలారమున (1006); పుట్టము (వెల్లపుట్టము) 960; పుట్లు. బహు. 1006; పురుడించ్చునట్లు (987); పూట (1003), పూంట (1004); పూట్ట (1022) = జామీను; పెడ్డెము = పెండ్లాము (995); పెండ్లాము (1003); పెడరు = పెరడు (శ. ర. పెడలు = పెరడు, కన్న. తెపెడ=వెనుక భాగము) 1004; పెట్టింగ్గల (అంకులు) = ఇవ్వవలసిన, 1006; పెట్టించ్చిన సత్రము 1006; పెట్టిన = స్థాపించిన (990); పెట్టిన = ఉంచిన990, 1003; పేర = నామమున (1006);పోంకలు (1006); పోల్ = పోలునట్టి (987); ప్రల=ప్రాల=బియ్యము యొక్క (960); బెరసిన = కలసిన, మొత్తమైన (977, 986, 990, 995, 1003); బెల్ల = బెల్లము (ఆనాఁడు బెల్లమును కుంచములతోఁ గొలుచు చుండిరి) 1006; బోణ్డు = గొల్ల (969); బోయిని (1003); బోయుణ్డు (969); బోయుతోడి (960); బోయుని (1004); బోల (వసమున 960, 990, 1003); బోలు, (ఏక.బోండు) 995, 1003; బ్రాహ్మనికి 1006; బ్రాహ్మలు, బ్రాహ్మ లకు 1006; భీమేశ్వర మహాదేవర (969); భీమేశ్వర వల్లభునకు, 987; భూమి దేవి 987; మణ్డతోన్ = కుండతో (987); మహాదేవి (1004); మాటి (1006); మానెణ్డు (969); మిరియముల అరసోల (1006); మూణ్డగు (986); మిన్ది (960); ముడి - చూ. పంచనది ముడి = కూడలి 1027; 300 టి = మున్నూటి 1006; ముప్పదివుట్లు (1006); మొదవులు (1003); మ్రాంకులు (1009); రట్టడికము (1022); రాయణ్డు (1022); రెణ్డు (960); లికి (ఖ) తము (995); లోపుగా = లోపల (1004); లోపైన = కూడిన (చూ. నావియ బాదియ కొమ్మయబోయుణ్డును లోపైన యావ్వారు బోలవసమున) 969; లోహ దణ్డు దివియ (1004); లోహదివి (1014); లోహదివియ (986); లోహపు దివియ (1003); వట్ల = భట్ల, చూ. సిడమవట్ల తోట్ట (1009); వడ్లు (1006); వడ్లెడి (1006); వసమున (960, 990, 995, 1003, 1022); వనుమున (986);

వాండ్లు, చూ. అండ్లువాండ్లు (1006); విడ్చు = ఉంచు (1028); నిడిచిన = ఉంచిన (1022); విత్తుపట్టు (1006); వినివారి = ఆకాశగంగ (987); వెల్ల పుట్టము (960); వేయి (మ్రొంకులు) 1009; శత్రము = సత్రము (1006, 1009); శాక వషఁంబ్బులు (990); శ్రాహి = నడచుచున్న సం॥ రము (1003, 1004); సక్కఁ = పిండి? పేలపిండి? 1006; సంధ్య దివియలు (960); సన్నిధానమునన్ (1006); సన్మణియుతముగన్ (987); సరసిజాస్య (987); సరించువారు (960); సరింపంగల వారుంగా (1003); సరింప్పంగలవరు (960) = ఇచ్చు; సరియ = సమానమే 987; సరియించువారు (960); సరియిచ్చువారు (995); సరియించ్చువారు (986, 1003); సరియింప్పన్ (960); సరియింప్పం గలవారుగా (1004); సర్వాఁకర పరిహారముగా (1006); సితమణి బద్ధము (987); సెట్టి, చూ. మేడయసెట్టి; చేసి = చొప్పన, చూ. మానెండ్లు నేసి (969).

(6) ఈ క్రింది మనుష్యులపేళ్లు తెలియవచ్చుచున్నవి: అప్పయ (1009); అయ్తిబోలె ఎఱియడు (1022); ఎఱియడు (1022); ఎఱియము (1014); కనియ (1006); కన్నియ (1014); కన్నియ (1003); కత్తిరాజు (995); కాటబోల కొమ్మియ (1014); కాటియ (977, 995; 986, 1006); కాటిబోల నావియ (1022); కుపమ (9777); కులోత్తుంగచోడ (1009); కుసి బోల నావయ (1027); కోటనంబి సిడమువట్లు (1009); కోసమువ్మడిరాజు (1004); కొమ్మకవ తల్లియ (995); కొమ్మబోల కన్నియ (1014); కొమ్మ బోల పెద్దియ (990); కొమ్మబోల కన్నియ (1003); కొమ్మబోల కాటియ (995); కొమ్మయ (969); కొమ్మియ (1014, 1003, 1006, 986); గుడిసాని (1017); చందన (1014); చామబోయు వెంట్టియ (977); చామబోల చం దన (1014); చామబోల నావయ (1004); చామబోల వెంట్టియ (995); చామియబోయు చందియ (1006); చామియబోయు (960); చామియబోయు వంట్టియ (990); చామియబోయు వెంట్టియ (986); చాలుక్య విక్రమ (1003, 1004); చెల్వయ (960); చోడసెట్టి (969); జయమ (1006); తికలింగా గాధిపతి 1003; తిరుచుట్టంబల ముడయాను శోలవ (1014), తలరాసి నవియ (1017); తలరాసి నావయ (1027); తల్లియ (990, 995); త్రైలోక్య మల్ల దేవర (977); దేవాంసు వామయ (1003); దొడ్డన (995); దొడ్డయ (986); దొడ్డియ (990); నవబోల పోలియ (1003); నవియ పోలండ్లు (1003); నవి యబోయు, విణ. (1017); నారాయణ భట్లు (977); నావని. విణ. 1004; నావబోల భీమయ (977); నావయ (1027); నావియ (969, 986, 1022); మాంకయ (1027); పద్మావతి (1003); పరాంతక పరందీవరాయండ్లు (1022);

విశేషణమా?) 960; నే = నేయి (960); నేతి (ఔప) 960, నే మాన = నేతిమాన (990, 995), నేట్టే (* నేడ్డు = ఈ దినము) 995; నేల = క్షేత్రము (1022); నేల (చూ. తోంటనేల) 1009; పట్టు)చూ. ఇల్లు పట్టు = ఇల్లు కట్టుటకుఁ జాలినంత స్థలము (1004); పట్టు (ముత్తుమువడ్లపట్టు)= ముత్తుము వడ్లు విత్తుటకుఁ (జాలినంత పొలము) 1009; పట్టు, చూ. తోట్ట పట్టు = తోఁట వేయుటకుఁ జాలినంత స్థలము, 1009; పడి (దివసపడి, 986, 990, 995; నిత్యపడి 977) పదియెన్మిది (1006); పప్పు (960, 1006); పరు వడి = ఎక్కువగా 987, పయ్యంతం=మధ్యభాగమున, అవధిగాఁగల (1022); పల్లు = పల్లె, చూ. గొల్లపల్లు (1009); పాలినికి = పాలునికి, చూ. క్షేత్ర పాలినికి (960); పాలు = భాగము (1022); పిరిదేవర (కీలరుమున) = పెద్ద దేవుని కిలారమున (1006); పుట్టము (వెల్లపుట్టము) 960; పుట్లు. బహు. 1006; పురుడించ్చునట్లు (987); పూట (1003), పూంట (1004); పూట్ట (1022) = జామీను; పెడ్డెము = పెండ్లాము (995); పెండ్లాము (1003); పెడరు = పెరడు (శ. ర. పెడలు = పెరడు, కన్న. తెపెడ=వెనుక భాగము) 1004; పెట్టంగ్గల (అంకులు) = ఇవ్వవలసిన, 1006; పెట్టించ్చిన సత్రము 1006; పెట్టిన = స్థాపించిన (990); పెట్టిన = ఉంచిన990, 1003; పేర = నామమున (1006);పోంకలు (1006); పోల్ = పోలునట్టి (987); ప్రల=ప్రాల=బియ్యము యొక్క (960); బెరసిన = కలసిన, మొత్తమైన (977, 986, 990, 995, 1003); బెల్ల = బెల్లము (ఆనాఁడు బెల్లమును కుంచములతోఁ గొలుచు చుండిరి) 1006; బోణ్డు = గొల్ల (969); బోయిని (1003); బోయుణ్డు (969); బోయుతోడి (960), బోయుని (1004); బోల (వసమున 960, 990, 1003); బోలు, (ఏక.బోండు) 995, 1003; బ్రాహ్మనికి 1006; బ్రాహ్మలు, బ్రాహ్మ లకు 1006; భీమేశ్వర మహాదేవర (969); భీమేశ్వర వల్లభునకు, 987; భూమి దేవి 987; మణ్డతోన్ = కుండతో (987); మహాదేవి (1004); మాటి (1006); మానెణ్డు (969); మిరియముల అరసోల (1006); మూణ్డగు (986); మిన్ది (960); ముడి - చూ. పంచనది ముడి = కూడలి 1027; 300 టి = మున్నూటి 1006; ముప్పదివుట్లు (1006); మొదవులు (1003); మ్రాంకులు (1009); రట్టడికము (1022); రాయణ్డు (1022); రెణ్డు (960); లికి (ఖ) తము (995); లోపుగా = లోపల (1004); లోవైన = కూడిన (చూ. నావియ బాదియ కొమ్మయబోయుణ్డును లోవైన యావ్వారు బోలవసమున) 969; లోహ దణ్డు దివియ (1004); లోహదివి (1014); లోహదివియ (986); లోహపు దివియ (1003); వట్ల = భట్ల, చూ. సిడమవట్ల తోట్ట (1009); వడ్లు (1006); వడ్లెడి (1006); వసమున (960, 990, 995, 1003, 1022); వనుమున (986);

వాండ్లు, చూ. ఆండ్లువాండ్లు (1006); విచ్చు = ఉంచు (1028); నిడిచిన = ఉంచిన (1022); విత్తుపట్టు (1006); వినివారి = ఆకాశగంగ (987); వెల్ల పుట్టము (960); వేయి (మ్రాంకులు) 1009; శత్రము = సత్రము (1006, 1009); శాక వమ్బులు (990); శ్రాహి = నడచుచున్న సం॥ రము (1003, 1004); సక్కు = పిండి? పేలపిండి? 1006; సంధ్య దివియలు (960); సన్నిధానమునన్ (1006); సన్మణియుతముగన్ (987); సనసిజాస్య (987); సరించువారు (960); సరింపంగల వారుంగా (1003); సరింప్పంగలవరు (960) = ఇచ్చు; సరియ = సమానమే 987; సరియించువారు (960); సరియిచ్చువారు (995); సరియించ్చువారు (986, 1003); సరియింప్పన్ (960); సరియింప్పం గలవారుగా (1004); సర్వాకర పరిహారముగా (1006); సితమణి బన్ధము (987); సెట్టి, చూ. మేడయసెట్టి; చేసి = చొప్పన, చూ. మానెండ్లు సేసి (969).

(6) ఈ క్రింది మనుష్యులపేళ్లు తెలియవచ్చుచున్నవి: అప్పయ (1009); అయ్యిబోలె ఎఱియడు (1022); ఎఱియడు (1022); ఎఱియమ (1014); కనియ (1006); కన్నియ (1014); కన్నియ (1003); కత్తిరాజు (995); కాటబోల కొమ్మియ (1014); కాటియ (977, 995; 986, 1006); కాటిబోల నావియ (1022); కుపమ (9777); కులోత్తుంగచోడ (1009); కుసి బోల నావయ (1027); కోటనంబి సిడమువట్లు (1009); కోనముమ్మడిరాజు (1004); కొమ్మకవ తల్లియ (995); కొమ్మబోల కన్నియ (1014); కొమ్మ బోల పెద్దియ (990); కొమ్మబోల కన్నియ (1003); కొమ్మబోల కాటియ (995); కొమ్మయ (969); కొమ్మియ (1014, 1003, 1006, 986); గుడిసాని (1017); చందన (1014); చామబోయు వెంట్టియ (977); చామబోల చం దన (1014); చామబోల నావయ (1004); చామబోల వెంట్టియు (995); చామియబోయు చందియ (1006); చామియబోయు (960); చామియబోయు వంట్టియ (990); చామియబోయు వెంట్టియ (986); చాలుక్య విక్రమ (1003, 1004); చెల్వయ (960); చోడసెట్టి (969); జయమ (1006); తికలింగా గాధిపతి 1003; తిరుచుట్టంబల ముడయాను శోలవ (1014), తలరాసి నవియ (1017); తలరాసి నావయ (1027); తల్లియ (990, 995); త్రైలోక్య మల్ల దేవర (977); దేవాంసు వామయ (1003); దొడ్డన (995); దొడ్డయ (986); దొడ్డియ (990); నవబోల పోలియ (1003); నవియ పోలణ్డు (1003); నవి యబోయు, విణ. (1017); నారాయణ భట్లు (977); నావని. విణ. 1004; నావబోల భీమయ (977); నావయ (1027); నావియ (969, 986, 1022); నూంకయ (1027); పద్మావతి (1003); పరాంతక పరందీవరాయణ్డు (1022);

పరకాన్య (తోటనేల) 1009; పాపయ (990), పెడమ రాజపరాజ (మహా దేవి) 1004; పెద్దనాచాయ్యేణ (1003, 969, 987, 990, 986); పెద్దిబోల నావయ (1027); పెద్దియ (990); పెమ్మా నడిగలు (1022); పోతియ (1006, 1003, 1014); పోలబోల నావయ (1027); పోలియ (1003); బదియబోయు దొడ్డియ (990); బల్ల అప్పయ (1009); బాదబోయు (977, 1027); బాదబోల (995, 1003, 1014); బాదియ (969, 986, 1006); బెజయిత దేవని (987); బేతనాచాయ్య (977); బేతినాయకు (1006); బ్రమన (1017); భీమియ (977, 986); భీమీశ్వర దేవర, భీమీస్వరా మహాదేవర (960); మాదియ (1003); మారపాసారి (995); మునియన (1027); మొందియ (1014); మేడియ (990); యమినీశ్వర మహాదేవర (1006); యమేశ్వర మహాదేవర (1003); రాకుదిరి కత్తిరాజు (995); రాజకేసరి వమ్మ (1022); రాజరాజ దేవర (1003); రాజరాజ మనిత్తరియణ్ణు (1028); రాజేంద్ర ...మ్మచక్రవత్తి (1003); రాయన (1009); రుద్రయ (1003) రేకమ (995); రేవలదేవి (987); లక్ష్మీదేవి (1004); వంటియ (990); వత్సరాయణ్ణు (1027), వలణాంటి వేణాట్టు కరువలి (1022); విష్ణువర్ధన విన్నగనాడ్వాని (గుడిసాని) 1017; వెంట్టియ (977, 995); శ్రీ భీమేశ్వర మహాదేవర (990, 995, 1003); శ్రీ విష్ణువర్ధన మహారాజులైన శ్రీ రాజరాజ దేవర (969); శ్రీ విష్ణువర్ధన భూవిభు (987); సప్తమ విష్ణువర్ధనుణ్ణు (1022); సర్వలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజుల (986, 990, 995, 1003); సీలమదేవి (1009); సోమలదేవి (987).

ఈ క్రింది పౌరుషనామములు దెలియవచ్చుచున్నవి :—

అణ్డి (1028); దదిపట్టలక (960); పడిహారి (1003); ప్రధాని (977, 1003); మొదలి (1003); సమరమొదలి (1006); స్థానపతులు (986); ముదిసెలి (986).

(8) వ్యాకరణ విషయములు.

(i) షష్ఠీవిభక్తి రూపములు :

చామియబోయు వెంట్టియ (986); బేతినాయకు కూంతుఱు (1006); చామియబోయువంటియ (990).

నావని (1004, 1027); ఎఱియని (1022); బోల (969, 1003); డంగ్గుంబ్రాల (కుంచము) 1006.

భూవిభు(దయ) 987.

చక్రవర్తి పెండ్లాము (1003); కర్తిరాజు పెండ్లెము (995); కులో త్తుంగ చోడదేవర అనుంగు (1006); రాజరాజ దేవరప్రధాని (1003); నారాయణభట్లు కుంత్తుఱు (977); ఆ రుద్రదేవర ముదిసెలి (986); సెట్టి కొడుకు (990); దేవరప్రధాని (972).

తన (యిచ్చిన) 969; నేమాన (977, 1003, 1022); నే (మన) 986; నే (కుంచ్చము) 1006.

ఎన వెంబ్రలకుం కుంచ్చ (1006).

(ii) సమాసములు :

త్రిభువనాంకుశ నేమాన (995); లోహాదివియ (990); దివసపడి (990, 995); సంవత్సర జీవితమాటి (1006); సమరమొదలి (1006).

నచ్చెనంబి (1022); చెఱువు దక్షిణమున (1006).

ఒకపుట్టి ముత్తము (= ఒకపుట్టియు నొకముత్తము) 1009.

మిరియముల అరసోల (1006).

త్రిభువనాంకుశమున నేమాన (986, 990); దక్షిణమున మధ్యమున (1009); విశఖవట్టనమున కోమటి (960); కిలరమున చామబోల వెంట్టియ (995).

అఖండ్డవర్తి లోహపు దివియ (1003); లోహపు ధూపారదివియ (995).

(iii) సంధులు : తెచ్చు + ఆణ్ణువాణ్ణి = తెచ్చునాణ్ణువాణ్ణి (1006)
బోయు + అడపున = బోయునడపున (1017)
ఈ + మార్గ్గమున = ఇమార్గ్గమున (1006)
కుంచ్చమునన్ +ఇరువుస=కుంచ్చమున నిరువుస (1006)
కరువలి + ఆన = కరువలియాన (1022).

(* లోపుగా + ఇల్లువట్టు = లోపుగా యిల్లువట్టు (1009).

(iv) నామ విభక్తులు : దీనికిన్ (990); ఇరువండ్రకున్ (1006); ఇద్దఱకున్ (1006), అయ్యపొలమున = అందు (1009); పురోహితునికి (1006); ఆచంద్రార్క్కర్ముకు (నిచ్చిరి) (1009); ఇందుల (1006).

(v) అవధారణము : మానన (1003); వారియంద (1022); దొడ్డియయ కాటియయ (977); తోవయ (1009); నవియ (1009); వీరిక (1004).

(vi) ప్రశ్నార్థకము : సరియా? = సరియే? (987).

(vii) అక్షరలోపము, పూర్వాచ్చునకు దీర్ఘము :

వసమునా = వసమునన్ (995); కుంచ్చాలు (1006).

(viii) బహువచనములు :

వడ్లు (1009); ఇరువణ్ణి (1006); బోలు (1003), నంజుడ్లు (1006); సీడ్లు (1006); ఎంగిడ్లు (1006).

(ix) ఔపవిభక్తికములు :

నాంటి (1022); నాట్టి (1006); మున్నాటి (1006); ఏట్టి (1017); నేంటి (986); నేట్టి (995); ఏడింటన్ (1006); మూట్ట, 193ట్ట (1014); ఊరి (1006, 1009), రెట్టి (960); ఒకంటికి (1006); నేతి (1006).

(x) ఆదేశములు : (అ) ద్రుతముపై :

భీమేశ్వర మహాదేవరకుంబెట్టిన (1003); ఏంబదిం బదియెన్మిది (1006); మ్రాంకులతోడంగూడన్ (1009); వడ్లుంబ్రాలును (1006), దొడ్డనయుం గొమ్మకవ (995); వెంటియయుం గామబోల (995); దేవరకుం జక్రవర్తి (977); ఇచ్చెందనకు (987) త్రిభువనాంకుశమునం బోయంగల (977); గంగ నాం బరువడి (987); దేవరకుంబెట్టిన (990, 1003), వసమునంబెట్టిన (990, 1003); విసివారిం బురుడించ్చునట్లు (987); భూమిదేవింబోల్ (987); భీమ యయుం గొమ్మబోల (977); ఒక్కంటికిం గిలారమున (977); పోల్పం గాం త్తలు (987); సరియిచ్చువారుగానుం గిలరమున (995); * వెంబ్రలకుం కుంచ్చ 1006, వసమునవెట్టిన 960,—వీనిలో నాదేశము కనఁబడదు. దేవ రకుబెట్టిన,—ఒకటి బోయంగలవణ్ణు (1003). (ఇచట నాదేశము వచ్చినను ననుస్వారము కనఁబడదు.)

(ఆ) గసడదవాదేశము :

నిత్యపడివెట్టంగల (1006); అసము వెరుగన్ (987); బెరసినవారు వంప్ప (1014); దివసపడి వ్రాయంగల (986, 990); ఎనుబదివ్రాంకలు (1006); ముప్పదివుట్లు (1006); మానెండ్లుసేసి (969); మత్తేభగమనదొల్లి (987); నీడ్లు దెచ్చు నాండువాణ్ణి (1006).

* (1) రుద్రయవెట్టిన (ఇచట నాదేశము రాలేదు); (2) చామబోయు వెంట్టియ (977, 986); చామబోలవెంట్టియ (995); చామియబోయువంట్టియ (990)—వీనిలో 'వెంట్టియ, పంట్టియ' యనునవి శబ్దము లయినయెడల నాదేశము తప్ప. 'వెంట్టియ, వంట్టియ' యనునవే సరియైన రూపములు గావచ్చును. (3) త్రిభువనాంకుశమున వ్రాయంగల (1017); కట్టునవెట్టియు,- (ఇచట నాదేశము రాకూడదు ; అయినను కనఁబడుచున్నది.)

(xi) వాక్యరచన :

దక్షిణమున మధ్యమున అప్పయతోఁట పట్టును రాయనతోఁట నవియు నుం జన కోటనంబి సిడమవట్ల తోఁటనవియ (1009).

(xii) క్రియలు : (1) క్రియావిశేషణములు :

వడ్డెడి (బ్రాహ్మనికి) 1006; అవే = అయే, 1022, నాలవు (పాలు) 1022; (నంబి)యైన (1022); పెట్టిన (995); అయ్న = అయిన (1003); కనిన (987); ఇచ్చి(న) 1006; 969; పోయంగల (977, 986; 990); పోయంగ్లల (1006); ఓయంగల (1014); పెట్టంగ్లల (1006);చిమంగ్లల? (1006);కుడ్వంగల (1006); సరింప్పంగల (1003).


(2) తుమున్నర్థకములు : కా(న్) (1003); పోల్పన్ (987); పంపన్ (1014); నాన్ (987).

(3) సంపూర్ణక్రియలు: ఇచ్చే(న్) 987; ఇచ్చిరి (1022); సరియించువరు (960); పోయంగలవణ్ణు (1003); సరింప్పంగలవరు (990); పోయంగలవారు (1003); సరియింప్పంగలవారు (990); నటపంగ్లలవారు (1006).

అనుబంధము. III

ఆంధ్రశబ్ద చింతామణి

హృదయము.



ఆంధ్రశబ్దచింతామణి నన్నయభట్టవిరచితమా కాదా యను విషయమున భిన్నాభిప్రాయములు గలవు. వీరేశలింగముపంతులుగారు కవులచరిత్రమును వ్రాయువఱకును పండితసంప్రదాయమున నన్నయయే చింతామణికర్త యని విశ్వసింపఁబడుచుండెను. కాని, వీరేశలింగముపంతులుగారు I. కేతన తనకుఁబూర్వ మాంధ్రవ్యాకరణములు లేవని చెప్పియుండుట; II. ఆంధ్రశబ్ద చింతామణినిగూర్చి యప్పకవి కూర్చిన కట్టుకథ, III. చింతామణి సూత్రములకును నన్నయప్రయోగములకును గల విరోధము, అనుమొదలగు కారణములచేఁ జింతామణి నన్నయరచియించినది కాదని వ్రాసిరి. ఈవ్రాత పండితుల విమర్శకు గుఱియైనది. మొదటనుండియు నన్నయకుండిన శబ్దానుశాసన బిరుదమిప్పుడు పోవునను భీతి పండితుల కావహించినది. కావున చింతామణి కర్తృత్వము నాతనికి నిలుప వారనేక ప్రయత్నములఁ జేయుచున్నారు.

చింతామణి కర్తృత్వవిషయమున నీక్రిందివిశేషములను గమనింప వలసియుండును:

(1) బాలసరస్వతికిఁ బూర్వమం దాంధ్రశబ్దచింతామణియునికిని గూర్చి మనమూహింపవలసినదే కాని, మఱియొకరీతి ప్రమాణము కానరాదు. బాలసరస్వతియే యాంధ్రశబ్దచింతామణిని రచించెనని చెప్పు వాదమునకును నాధారములేదు. అతఁడధర్వణుని కారికల నుదాహరించుటచేత నాగ్రంథమాతనికిఁ బూర్వమున నుండెననియే చెప్పవలెను.

(2) అధర్వణుని కారికావళి యాంధ్రశబ్దచింతామణికి వివరణమునకును సవరణమునకును నేర్పడిన గ్రంథమనుటకు సందేహములేదు. కావునఁ జింతామణి కారికావళికిఁ బూర్వమందే యుండెననుటకు సందేహములేదు.

(3) కేతన కాంధ్రశబ్దచింతామణినిగూర్చి తెలియదనుట స్పష్టము. భారతశేషము నారంభించి పూర్తిచేసిన తిక్కనకు శిష్యుఁడగు కేతనకు భారతకవియగు నన్నయభట్టే యాంధ్రశబ్దచింతామణిని రచించియుండినచో దానిని గూర్చి తెలియకున్న వింతయే యగును.

(4) కారికావళి చింతామణికి వివరణ గ్రంథమయినను నధర్వణుని కాలము మనకు నిశ్చయముగాఁ దెలియదు. లిపినిగూర్చి తెలుపు కారికలవలన నాతని కాలమును నిర్ణయింప నెంచుట సాహసము. కావున నాంధ్రశబ్ద చింతామణికాలముఁగూర్చి చెప్పవలసినప్పు డది కారికావళికంటెఁ బూర్వపు దనియు, కారికావళి బాలసరస్వతి వ్యాఖ్యకంటెఁ బూర్వపుదనియు మాత్రము చెప్పవలెను.

(5) వీరేశలింగము పంతులుగారు నన్నయభారత ప్రయోగములకు విరుద్ధములని యుదాహరించిన సూత్రము లట్టి విరోధము గలవి కావు. ఆ సూత్రముల కుదాహరణములు నన్నయరచిత భారతభాగమునఁ గాన్పించుచున్నవి. కాని, నన్నయభారతమునందలి యనేక ప్రయోగములకుఁ జింతామణియందుగతి లేదనియు, సూత్రములవలన నిష్పన్నములగు ననేకరూపములు నన్నయభారతమునఁగాని యాతని కాలపు శాసనములందుగాని కానరావనియు గ్రహింపవలసియుండును.

(6) కొంద అనునట్లు చింతామణి తత్సమరూపసాధనప్రక్రియయే ప్రధానముగఁగల గ్రంథముకాదు. కేవలముఁ దత్సమరూపములనే సాధించునట్లు కానవచ్చుసూత్రములు చింతామణియందు కొలఁదిగమాత్రమున్నవి.

(7) ఆంధ్రశబ్దచింతామణి నన్నయకృతము కాదన్న నాతనికీర్తి గౌరవములకు హాని కలుగునంతటి ముఖ్యగ్రంథముకాదు. అది సమగ్రగ్రంథముకాదు. దానియందలి పరిభాషయందును, సూత్రరచనయందును, భాషయందును ననేకములగు లోపములున్నవి.

(8) చింతామణివలన తత్సమాచ్చికాంధ్రభాషయందు సందేహము లేకుండ నొక్క రూపముకూడ నేర్పడఁజాలదు. ఆంధ్రవ్యాకరణమును సంస్కృతమున రచియించుటవలనఁ గలుగు ననర్థమిది.

(9) నన్నయకుఁ బూర్వము తెనుగు కవిత్వము లేకపోలేదు. పెద్ద తెనుఁగు గ్రంథమింతవఱకును నన్నయకుఁ బూర్వపుది మనకు లభింపకున్నను, లభ్యములగు పద్యముల భాష కావ్యోపయోగియగు భాషయేకాని వేఱు కాదు. నన్నయభారత భాషకును నానాఁటి శాసనస్థమగు వ్యావహారికభాషకును నెక్కువ భేదము కానరాదు.

(10) ఆంధ్రశబ్దచింతామణికిఁ బూర్వము వ్యాకరణము లుండెడివనుట కందలి 'అన్యవ్యాకరణ, కేచిత్, విదుః, ఇష్యతే,' మొనలగు పదములు చెప్పక చెప్పుచున్నవి.

పై దానినిబట్టి నన్నయ తెనుఁగునఁ బ్రథమకవికాఁడు; అతఁడాంధ్రశబ్దచింతామణిని రచించియుండఁడు; రచించియుండినచోఁ దాను ప్రసిద్ధముగ

చేసిన ప్రయోగములను సాధించుటకు సూత్రములను రచింపక, తాను చేయని ప్రయోగములకు రచించుట యస్వాభావికము. అతనికి శబ్దశాసన బిరుదము వేఱుకారణమునఁ గలిగియుండును. ఆంధ్రశబ్దచింతామణి ప్రథమాంధ్ర వ్యాకరణమును గాదు, అను విషయములు స్పష్టపడుచున్నవి.

ఆంధ్రశబ్ద చింతామణి

టీక.

సంజ్ఞాపరిచ్ఛేదము.

1. విశ్వశ్రేయఃకావ్యమ్.

కావ్యము విశ్వమునకు శ్రేయస్సునుగలిగించుట ప్రయోజనముగాఁ గలది; తత్కర్తకును పఠితకును శ్రోతకును నానందమును గలిగించి తన్మూలముగ శ్రేయమును గలిగించునని యభిప్రాయము.

2. తదదోషౌ పరికృతౌ చ వాగర్థౌ.

అది (కావ్యము) దోషములు లేనట్టియు, నలంకారములతోఁ గూడినట్టియు శబ్దము, అర్థము ననువానితోఁ గూడియుండును.

3. సా వాగ్యా రసవృత్తిః.

ఏది రసమే వృత్తిగాఁ గలదియగునో యది వాక్కనఁబడును. (కావ్యభాషకు రసమే ప్రధానము; ఆనందము ప్రధానోద్దేశముగాఁగల వ్యావహారిక భాషకును రసము ప్రధానమే.)

4. సాధ్యో హి రసో యథాతథం కవిభిః

రసము కవులచేత వారివారి నేర్పునుబట్టి సాధింపఁ బగినది గదా.

5. స్వస్థాన వేషభాషాభిమతా స్సంతో రసప్రలుబ్ధధియఃి.
లోకే బహునున్యంతే వైకృతకావ్యాని చాన్య దపహాయ.

రసమునందు లోభము నందిన బుద్ధిగలవారు తమ దేశమును, తమ వేషమును, తమభాషను బ్రేమించినవారై, ఇతర కావ్యములనువిడిచి, (సంస్కృతకావ్యములనేకాక) వైకృతకావ్యములను గూడ (అనఁగా ఆంధ్రకావ్యములవంటి ప్రాకృతకావ్యములను) గౌరవింతురు.

6. సిద్ధి ర్లోకా ద్ధ్యాత్మ్యా.

(శబ్ద) సిద్ధి లోకమువలనఁ దెలియఁదగినది. (అనఁగా లోకవ్యవహారమువలననే శబ్దస్వరూపమును దెలిసికొనవలెను.)

7. లోకోఽనన్యాదృశశ్చ నిత్యశ్చ.

(శబ్ద) లోకము ప్రత్యేకస్వరూపముగలది; అది (ప్రవాహరూపమున) నిత్యమైనది కూడను.

8. సంస్కారార్థో నియమః.

వ్యాకరణమువలన చేయఁబడిన నియమము సంస్కారము ప్రయోజనముగాఁ గలది; అనగా 'ఇది ప్రకృతి, ఇది ప్రత్యయము' అని విడఁదీసి నిరూపించుటయే ప్రయోజనముగాఁ గలది.

9. అనియమో దాక్షిణాత్యం హి.

నియమము లేకపోవుటచే గ్రామ్యమగును గదా. సరియగు ప్రకృతి ప్రత్యయ సంయోజనములేని శబ్దము గ్రామ్యము. ఉదా. ప్రభ్వాణి, దాతృఁడు = దాత; తొమ్మండ్రుగురు, అందునకు; మొద.

10. యత్త్వపభ్రంశః.

ఏది యపభ్రంశమో (యది గ్రామ్యము). శబ్దస్వరూపము స్పష్టార్థ ప్రతిపాదకము గానిచో నపభ్రంశము.

11. శాస్త్రమపౌరుషమాద్యం పాణినికనిత్య ప్రయోగలక్ష్మ్యనుత్
దృశ్య మతిస్థవిరం యజ్ఞాత్వా శబ్దాప్రయుక్త ఆర్షసమృ.

ఈశాస్త్రమును (ఆంధ్రశబ్దచింతామణిని) ఏపురుషుఁడును (అనఁగా నన్నయభట్టుగాని మఱెవ్వరుఁగాని) రచింపలేదు; ఇది మొట్టమొదటిది; నిత్యముగా నిలుచునట్టి యనేక ప్రయోగములే దీనికిగుఱుతు; ఇదిచాలప్రాచీనమైనదిగాఁ జూడదగినది. దీనిని తెలిసికొని ప్రయోగించినశబ్దము ఋషిప్రోక్తమువలె శిరసావహింపఁదగినది (లేదా, ఆర్షప్రయోగమునలె క్వాచిత్కముగ గావ్యములందు ప్రయోగింపఁదగినది.)

12. ఆద్యాః ప్రకృతి శ్చాద్యే.

(ఈ యాంధ్రభాషకు) సంస్కృతమును ప్రాకృతమును మూలములు.

13. ఏషా తయోర్భవే ద్వికృతిః.

ఇది (ఈ యాంధ్రభాష) యా రెండిటికిని వికృతియగుచున్నది; (ఆంధ్ర భాష సంస్కృతప్రాకృత భాషలకు వికారము; తజ్జన్యము.)

14. కేవలతయానుసర్వ త్యుభే చ యేయం యథా తథం భాషా.

ఈ భాష యేది గలదో (ఆంధ్రభాష) యా రెండిటిని స్వతంత్రముగ తనకుఁగల ప్రత్యేక వైకృత లక్షణములతో ననుసరించుచున్నది.

15. ఆద్యాయాః షష్ఠ్యాశేద్వర్ణాః.

సంస్కృతమునకు వర్ణము లేఁబది. (వర్ణశబ్దమిందు ధ్వనికిఁ బర్యాయ పదముగ వాడఁబడినది.)

16. ప్రకృతేస్తు తే దశోనా న్యుఃఁ.

ప్రాకృతమునకన్ననో యవి (ఆ వర్ణములు) పదితక్కువ యగుచున్నవి; (అనఁగా నలువది)

17. షట్త్రింశ దత్ర తే.

అవి యిందు (ఆంధ్రభాషయందు) ముప్పదియాఱు. (దీనికి 'షట్త్రింశదిహ' = ఇచ్చట (నవి) ముప్పదియేడు, అను పాఠాంతరము గలదు.)

18. అన్యే చానుప్రవిశన్తి శబ్దయోగవశాత్.

ఇతరములును (ఈ ముప్పదియాఱు-లేక ముప్పదియేడు-కాక తక్కిన, సంస్కృతప్రాకృతములందలి వర్ణములును) నాయా (తత్తన్ము) శబ్దములతోఁ గూడి (యాంధ్రమునఁ) బ్రవేశించుచున్నవి.

19. ద్వివిధా దుదితే దోతోఽచౌ వక్రతమౌ చ తావ వ్యనుస్వారౌ.

రెండు విధములగు (హ్రస్వము, దీర్ఘము నగు) అ, ఉ, ఇ, ఎ, ఒ, లును వక్రతమము (ఐ, ఔ)లును (పూర్ణము, అర్ధము నను) రెండనుస్వారములును అచ్చులు.

20. క గ చ జ యు గ ట డ ణ త ద న ప బ మ య ర ల వ స హ ళ ం తు హల్వర్గాఃఁ.

క, గ; దంత్యములగు చ,జలు, తాలవ్యములగు చ, జలు; ట,డ,ణ; త, ద,న;ప,బ, మ య,ర,ల,వ; స,హ,ళ, అను వర్ణసమూహము హల్వర్గము. (దీనికి 'కగ,చజయుగ, టడణ, తదన, పబమ, య,ర యుగ, ల, వ, స, హాశ్చ హలఃఁ' అను పాఠాంతరము గలదు. ఇందు రేఫమును శకటరేఫమును బ్రత్యేకముగఁ బరిగణితము లయినవి; శవర్ణము బ్రత్యేకముగఁ బఠింపఁబడలేదు.)

21. సిద్ధ స్సాధ్య శ్చానుస్వారఃఁ పూర్ణార్ధ భేదతో ద్వివిధఃఁ.

సిద్ధమును సాధ్యమును నగు ననుస్వారము పూర్ణము, అర్ధము, నను భేదములచే రెండు విధములు; (అనఁగా సిద్ధపూర్ణము, సాధ్యపూర్ణము; సిద్ధార్ధము సాధ్యార్ధము, అని నాలుగు విధము లగును.)

22. హ్రస్వా త్పూర్ణోఽపి భవేత్.

హ్రస్వవర్ణముకంటెఁ బరమందున్న యర్ధానుస్వారము పూర్ణానుస్వారము కూడ నగును. కడంక, కడంక్క; అరంటి, అరంట్టి; మొద.

23. దీర్ఘా చ్చేత్ ఖణ్డ ఏవ స జ్ఞేయఃఁ.

అది (అర్ధానుస్వారము) దీర్ఘముకంటెఁ బరమైయున్నయెడల ఖండానుస్వారమనియే తెలిసికొనవలెను. (వాండు, వీండు, ఆంకలి, పోంక, వేండ,

మొదలగువానిలోని యనుస్వారము ఖండానుస్వారముగానే యుండునుగాని పూర్ణానుస్వారము కానేరదు. (* దీర్ఘముమీఁది యనుస్వారము పూర్ణానుస్వారమే యగునేమో యని తోఁచుచున్నది.)

24. అద్ యఃక్రియాసు భూతార్థద్యోతిన మాద్యగం వినా సర్వఃం.

భూతకాలికార్థమును దెలిపునట్టియు (కనియెన్, వినియెన్, పోయెన్), పదాది నున్నట్టియు (యెవఁడు, యేమి, యెప్పుడు, యెక్కడ, యెంత, యిత ఁడు, యిప్పుడు, యిక్కడ, యింత, యిల్లు,) యకారముతప్ప తక్కిన యకారము లత్వవిశిష్టములుగానే యుండును.

* ఈ సూత్రము చాల వివాదగ్రస్తమయినది. (1)ఇందలి 'క్రియాసు' అనునది భూతార్థద్యోతినం, ఆద్యగం, అను రెంటికిని నన్వయించునా ? అట్ల యినచో 'ఆద్యగం' అనునది 'యేఁగెను, యిచ్చెను' మొదలగు క్రియారూప ములను దెలుపును. 'క్రియాసు' అనునది 'భూతార్థద్యోతినం' అనుదానితో సూత్ర మన్వయించినయెడల కొన్ని దేశ్యపదముల యాదిని అదవ్యతిరిక్త ములగు నచ్చులతోఁగూడిన యకార ముండునని ధ్వనించుచున్నది. అప్పుడు, 'యానాది, యాడ = ఎక్కడ, యిప్పుడు, యిల్లు, యెప్పుడు, యేమి' యను రూపము లుండునను నర్థము తేలుచున్నది. ఒత్వముతోఁగూడిన 'యొక్క' అను విభక్తి ప్రత్యయమును నీవర్గములోఁ జేరును. 'నన్నయకాలమున' నిట్లదవ్యతిరిక్తములగు నచ్చులలోఁగూడిన యకారమాదియందుగలపదములుండె ననుటకుఁ బ్రమాణము క్వాచిత్కముగఁ గానవచ్చుచున్నది. దక్షిణ ఇండియా శాసనములసంపుటము IV. లో 1009 సంఖ్యగల శాసనమున 'లోపుగా యిల్లు వట్టు' అని యొక్కప్రయోగము కాన్పించుచున్నది. ఇట్టివానిని నిషేధించు టకే యీసూత్రము పుట్టియుండును. కాని, 'లోపుగా యిల్లునట్టు' అనుదానిని బట్టి 'ఇల్లు' యకారాది యని నిర్ణయింప వీలులేదు. 'కా' అనునది కళగా నుచ్చరింపఁబడుటచేత యడాగమము వచ్చియుండవచ్చును.

(3) 'ఆద్యగం' అనుదానికి పదాదినుండు 'ఎ' త్వముతోఁగూడిన యకా రము మాత్రమని యందఱు వ్యాఖ్యాతలును వ్రాసిరి. కాని, యది ఆ, ఇ, ఈ, ఎ, ఏ, ఒ, ల కన్నిటికిని జెల్లును: యాడ, యిల్లు, యీడు, యెప్పుడు, యేమి, యొక్క.

(4) ఈ సూత్రము దేశ్యశబ్దములకు మాత్రము వర్తించునని యెట్టి సూచనయులేదు. కావున, చింతామణిని నన్నయయే రచియించియుండిన పక్షమున నాతని కాలమునను నేటి వ్యవహారమునందువలె 'యెముఁడు, యెమున, యెతి,' మొదలగు శబ్దములు నుండెనని చెప్పవలసియుండును. 'సర్వ

త్రాజ్వాకార్యం జ్ఞేయం' అను రాబోవు సూత్రమువలన 'వాఁడెముఁడు, అడెము న, ఇతఁడెతి' మొదలగు సంధులును చింతామణి కిష్టము లగును.

(5) ఈ సూత్రము 'పోయెదన్, పోయెడున్, పోయెడిన్' మొదలయిన తద్ధర్మార్థక క్రియలలోని 'యె' వర్ణమునకు గతిని కల్పించకున్నది. కావున, 'అద్యఃక్రియానుభూతాద్యర్థసముద్భోతినం వినా సర్వఃఁ' అను పాఠాంతర మే సరియైనదని చెప్పవలసియుండును. ఇందువలన నన్నయకాలమున వికృతి పదముల మొదల నచ్చులకు యకారముతోడి యుచ్చారణముండెడిదను నప్రామాణిక సిద్ధాంతమునకుఁ దావులేకుండుటయేకాక, తద్ధర్మార్థక క్రియలయందలి యెత్వమునకును గతి కలుగును. కన్నడమున 'యారు' అను రూపమున్నది గావునఁ దెనుఁగున నన్నయకాలమునను 'యెవరు' అను రూపమున్నదని వాదించుటయు సరికాదు. కన్నడమున 'యారు' నవీనరూపము; అట్లే తెనుఁగునను 'యెవరు' అర్వాచీనరూపము. నన్నయకాలమున నట్టి రూపము లుండెననుటకుఁ బ్రమాణము దొరకువఱకును నీవిషయమై యెట్టి సిద్ధాంతమును జేయ వీలులేదు. చింతామణికర్త నన్నయయే యని స్థిరపఱుచుట కాతని కాలమున పదాదిని యెకారముండుననుటకు చింతామణిసూత్రమునే యుదాహరించుట తగదు.

25. యశ్రుతి మార్యా లఘుయం ప్రవదన్తి ప్రాణతఙ్పరం ప్రాణమ్.

అచ్చుకంటె నచ్చుపరమగునపుడు గలుగు యశ్రుతి నార్యులు లఘు యకారమని (నొక్కి) చెప్పుచున్నారు. (ఈ సూత్రమున 'ప్రవదన్తి' 'ప్ర' యను నుపసర్గము గణముకొఱకు చేర్చఁబడినది.)

26. లఘవో ఽ లఘుశ్చేతి ద్వేధాన్తస్థాన్ విదన్తి శాస్త్రారఃఁ.

శాస్త్రమును వ్రాసినవా రంతస్థములను (య, ర, ల, వ, లను) లఘు వులనియు నలఘువులనియు రెండు విధములుగాఁ దెలిసికొనుచున్నారు.

27. అన్యేఽన్య వ్యాకరణస్పష్టాఃఁ.

ఇందు (రేఫముగాక) యితరము లితర వ్యాకరణములందు స్పష్టము చేయఁబడియున్నవి. ('వ్యో ర్లఘుప్రయత్నతర శ్శాకటాయనస్య' అను పాణినీయ సూత్రమువలన య, వ, లకు లఘ్వలఘుభేదముచే ద్వైవిధ్యము స్పష్టము, అను నహోబలుని వాక్యము సరికాదు. ఇందువలన శాకటాయనుని మతమున య, వ, లకు లఘుప్రయత్నతరత్వ మున్నదనియే తెలియుచున్నది గాని, య, వ లకుఁ గొన్నియెడల గురూచ్చారణమును గొన్నియెడల లఘూచ్చారణమును నుండునని స్పష్టముగా లేదు. 'లస్యద్వైవిధ్యం 'లోళ' ఇతి వాల్మీకి సూత్రే స్ఫుటమ్' అను నహోబలుని వాక్యమును

నసంగతమే. లకారమునకుఁ బ్రాకృతమున శకారము గలుగునని యీ సూత్ర
ము బోధించుచున్నది. కాని, యది లకారపు గురులఘూచ్చారణములను బోధింప
లేదు. కావున, 'అన్యవ్యాకరణ' శబ్దము సంస్కృత ప్రాకృత వ్యాకరణములకుఁ
గాక యాంధ్రవ్యాకరణములకు మాత్రము వర్తించునని యనుకొనవలెను.

28. ర స్త్వత్ర గృహ్యతే ద్వివిధః.

రకార మన్ననో యిచట (ఆంధ్రమున) రెండు విధములుగ గ్రహింపఁ
బడుచున్నది. రకారము సాధు రేఫమనియు శకట రేఫమనియు రెండు విధము
లనుట కంటె ర, అ లను ప్రత్యేకాక్షరములుగఁ బరిగణించుటయే
సరి. రెండిటికిని ధ్వనిపుట్టు స్థానము వేఱు, ప్రయత్నము వేఱు; ఆ ధ్వనులకు
సంకేతములగు వర్ణముల స్వరూపమును వేఱు.

29. నాన్యేషాం వైధర్మ్యం లఘ్వ్ లఘూనామ్.

లఘ్వ్లఘు భేదములుగల (రేఫముగాని) యితరములకు వైధర్మ్యము
లేదు. (అనఁగా పద్యములలో యతి ప్రాసస్థానములందు ఆయా ధ్వనుల
లఘ్వ్లఘూచ్చారణములకు మైత్రి గలదు.)

30. రయోస్తు నిత్యం స్యాత్.

రేఫ శకట రేఫముల కెల్లప్పుడును (వైధర్మ్యము) గలదు. ప్రాసస్థాన
మందును యతిస్థానమందును వానికి మైత్రి లేదు.)—ఈ నిషేధ సూత్రము
రేఫ శకటరేఫలకు యతి ప్రాసస్థానములందు కవులు మైత్రిని గల్పించిన
యనంతరము పుట్టి యుండవలెను. పదుమూఁడవ శతాబ్దము వఱకును దెనుఁగు
కవులు రేఫ శకటరేఫ సాంకర్యమును జేయలేదు. శాసనములందును జను
లకు శకటరేఫ జ్ఞానము పదునాల్గవ శతాబ్దమువఱకును నుండెనిదని స్పష్టపడు
చున్నది.

31. .అద్దన్త్య స్తాలవ్య శ్చ ర్వక్క్రస్యా న్మిథఃసవర్ణశ్చ.

(సంస్కృత చు-ప్రత్యాహారము చ, ఛ, జ, ఝు, ఞ లకుసంజ్ఞ; తెనుఁ
గున చ, జ, లకు మాత్ర మది నిలుచును.) దంత్యములైన చ, జలు హ్రస్వ
-అకారముతోఁ గూడి యుండును; తాలవ్యములగు చజలు ఎ ఏ ఒ ఓకార
ములతోఁ గూడియుండును. ఇవి పరస్పరము సవర్ణములు; అనఁగా వీనికి
యతి ప్రాసస్థానములందు మైత్రిగలదు. -అత్ అని తపరకరణముఁ జేయుట
చేతను, వక్రమని ప్రత్యేకముగ ఎ, ఏ,ఒ,ఓ లను మాత్రము చెప్పుటచేతను
బై రీతిగ నర్థము చేయవలసి వచ్చెను. కాని, అ,ఆ, ఉ,ఊ,ఒ,ఓ, ఐ,ఔ లతోఁ
గూడిన తెనుఁగు చ, జ, లు దంత్యములనియు, ఇ, ఈ, ఎ, ఏలం గూడినవి
తాలవ్యము లనియుఁ జెప్పవలెను. ఒ, ఓ, లతోఁగూడిన చ జలును తాలవ్య
ములగునను నపార్థ మీ సూత్రమునకుఁ గలుగుచున్నది.

32. వికృతి పదాదౌ ప్రథమాన్తస్థ తృతీయానునాసికౌ నస్తః.

తెనుఁగు పదముల మొదల యకారమును, ణకారమును నుండవు.

33. క్వచిదపి నస్త ఉదూతౌ దన్తోష్ఠ భవనస్య వికృతి శబ్దాదౌ.

ఒకప్పుడు తెనుఁగు పదముల మొదల వకారముపై ఉ, ఊ లుండవు.) పై రెండు సూత్రములును బ్రక్షిప్తములని కొందఱు యభిప్రాయము. కాని, 'అద్యాః క్రియాను' అను సూత్రము చింతామణిలోని దైనయెడల నిదియు నందలిదే యని చెప్పుట కాక్షేపణ ముండఁగూడదు. వీనితోఁబాటు 'ళ, ఱ' లాది యందుగల తెనుఁగు పదములు నుండవనియుఁ జెప్పవలసి యుండును.

34. ప్రాతిపదికం హి నామ.

ప్రాతిపదికమే నామము గదా. 'హి' అనునది పాద పూరణార్థము. ప్రాతిపదికమునకు 'నామ' మను సంజ్ఞను చింతామణికర్త యేర్పాటు చేసినాఁడు.

35. ప్రత్యయ ఇహ వర్ణకః.

ఇచ్చట (ఈ యాంధ్రశబ్దచింతామణిలో ప్రత్యయమునకు వర్ణకమను సంజ్ఞ) చేయఁబడినది.

36. క్రియా ధాతుః.

ధాతువునకు 'క్రియ' అను సంజ్ఞగలదు. (ఈ సంజ్ఞ గూడ చింతామణి కర్త యేర్పఱిచినదే.)

37. ప్రాణా స్సమాసతోఽచః.

పై 18-వ సూత్రమున (ద్వివిధాదుది దేదోతో, మొద.) వివరింపఁబడిన వర్ణములనుగూడ ప్రాణ శబ్దమువలన గ్రహింపవలెను. సంస్కృతమున నచ్ - ప్రత్యాహారమునకు నీ సూత్రమందలి ప్రాణముల పరిగణనమునకును సరిపోకయున్నను, సంస్కృత ప్రత్యాహారమగు 'అచ్' సంజ్ఞనే తెనుఁగునందలి ప్రాణములకును వ్యవహరించుకొనవలసినదని చింతామణికారుఁడు తెలుపుచున్నాఁడు.

38. బిన్దు రనుస్వారః.

ఈ యాంధ్రశబ్దచింతామణియందు అనుస్వారమునకు బిందువను సంజ్ఞ యేర్పఱుపఁబడినది. బిందువు వర్ణస్వరూపమును అనుస్వారము ధ్వని స్వరూపమును దెలుపునవైనను బిందువు, అనుస్వారము, అను పదములు పర్యాయపదములుగా నీగ్రంథమున వాడఁబడునని యీ సూత్రమున సంకేతము చేయఁబడినది.

39. ఏజ్ధోవక్ర్.

(పిమ్మట) ఏజ్ ప్రత్యాహారస్థ స్వరములు వక్రములను సంజ్ఞగలవి (అని చింతామణికారుఁడు సంకేతించుచున్నాఁడు. మాహేశ్వర సూత్రముల ప్రకార మేర్పడిన ఏజ్-ప్రత్యాహారము తెనుఁగునకు వర్తింపదు. సంస్కృత మున ఏ, ఓ, లు మాత్రము ఏజ్ ప్రత్యాహారమునఁ జేరును. తెనుఁగున వానికి హ్రస్వములగు ఎ, ఒ, లు గూడఁ జేరును. ఈ సూత్రమున 'ఏజ్' అనఁగా ఎ, ఏ, ఒ, ఓ, లని గ్రహింపవలెనని చింతామణికర్త యాశయము. ఏజ్ ప్రత్యాహారము ధ్వనికి సంబంధించినదియు, వక్రత్వ మక్షరస్వరూప మునకు సంబంధించినదియు నగుచుండఁగా, 'నీరెంటిని బర్యాయపదములుగ నిగ్రంథమున నుపయోగించితి'నని తత్కర్త తెలుపుచున్నాఁడు. ఇదిగాక వాస్తవముగ నక్షరములన్నియు కొలఁదిగనో గొప్పగనో వక్రములే యైనను ఎ, ఏ, ఒ, ఓ, లకు మాత్రము వక్రసంజ్ఞ యీ సూత్రమున సంకేతింపఁ బడినది. ఇందలి 'అథో' అనుపదము పాదపూరణార్థము; మంగళార్థమని కొంద ఱనుకొందురు గాక!

40. వక్రతమ ఐచ్.

ఐచ్ ప్రత్యాహారస్థ స్వరములగు ఐ, ఔ, లకు అక్షరస్వరూప బోధక మగు వక్రతమసంజ్ఞ (యిందు సంకేతము చేయఁబడినది.)

41. హల న్త్యా స్సమానతః ప్రాణినః.

ప్రాణము (అచ్చు)లతోఁ గూడినవి ప్రాణులు (అనగా, క, గా, ణి, నో, మొదలయినవి); లేదా ప్రాణములను బొంది వ్యవహరింపఁబడునట్టివి ప్రాణులు (అనఁగా క్, గ్, ణ్, మొదలయినవి.) రెండవయర్థమే చింతామణ్యభి ప్రేతము. ఈ ప్రాణులకు హల్లు లను సంకేతము (చింతామణియందు చేయఁ బడినది.) సంస్కృతమునందలి హల్-ప్రత్యాహారము తెనుఁగునందలి పై 19-వ సూత్రమున వివరింపఁబడిన ధ్వనులకు సరిపడకున్నను హల్-సంజ్ఞను వీనికిఁగూడ చింతామణికర్త విధించుచున్నాఁడు.

42. ద్రుతాఖ్యో నః.

న వర్ణము ద్రుతమను పేరుగలది. నకారపుపొల్లు (-న్) ద్రుతమని యీ సూత్రమున కర్థము చెప్ప వీలులేదు. అట్లు చెప్పదలఁచినచోఁ జింతా మణికర్త 'ద్రుతాఖ్యోన్' అనియుండును. చూ. నఃకౌ; భూతార్థానాం తు నః క్రియాణాం స్యాత్ (నఃన.) కాని, యాతని యుద్దేశము ద్రుతము నకారపుఁ బొల్లనియే. (చూ. చారార్థేఽత ఉదపి రఃరః=ర్; అద్యఃయః=య్. 'నః స్యాత్తద్ధర్మోక్తేః,' నఃన్.

43. అయిగవుగా దేశౌ స్తః క్రమేణ సర్వత్ర వక్రతమయోర్వా.

ఐ, ఔ, ల కెల్లయెడలను వైకల్పికముగ 'అవు', 'అవు' అనునవాదేశ ములగును. ఈసూత్ర మధికపాఠముగఁ గాన్పించుచున్నది.

44. కచటతపాఃపరుషాఖ్యాఃఁ.

క, చ, ట, త, ప, అను నైదింటికిని బరుషములని యీ సూత్రము వలన సంకేతము చేయఁబడినది.

45. గజడదబాస్తు సరళాఃఁ.

గ, జ, డ, ద, బ, అనున వన్నినో సరళములను సంజ్ఞను బొందును.

46. స్థిరా ఇతరే.

ఇతర హల్లులకు స్థిరములని సంజ్ఞ (యిందివ్వఁబడినది.) *పరుష, సరళ, స్థిర, సంజ్ఞలు సంస్కృతవ్యాకరణ సిద్ధములుగావు. ఆంధ్రశబ్దచింతామణి సూత్ర నిర్మాణముకొఱ కీసంజ్ఞలు విధింపఁబడినవి.

47. తిజ్మధ్య, శేషషష్ఠీ, నుస్, కర్మప్రవచనీయజవిభక్తిః
కిఞ్చిత్, ప్రశంస, నాద్భుత, నన్తాప, యదా, తదా, కి, మేవాంశ్చ,
క్త్వా, కిల, తూష్ణీ, మాద్యా నభిదథతికలా, ద్యుతో నయేషాంస్యాత్.

ద్రుతము వేనికి లేదో యట్టివి కళలని చెప్పుదురు. (అవి యేవియనఁగా) (1) తిజ్మధ్యములు (అనఁగా తిఙ్గులలో, అనఁగా క్రియాప్రత్యయములలో, మధ్యమపురుష ప్రత్యయములును, ర, మాంతక్రియలును; చూ. క్రియా పరిచ్ఛేదము - సూత్రము 25):—

ఉదాహరణములు: చేయుచున్నాము, చేయుదుము, చేసితిమి; మొదలగు నుత్తమపురుష బహువచనక్రియలు; చేయుచున్నారు, చేయుదురు, చేసిరి మొదలగు ప్రథమపురుష బహువచనక్రియలు; చేయుచున్నావు, చేయుదువు, చేసితివి, మొదలగు మధ్యమపురుషైకవచనక్రియలు; చేయుచున్నారు, చేయుదురు, చేసెదరు, చేసితిరి మొదలగు మధ్యమపురుష బహువచనక్రియలు; (2) శేషషష్ఠీ='యొక్క' అను షష్ఠీవిభక్తిప్రత్యయము; (3) నుస్=ప్రథమావిభక్తి ప్రత్యయములు ('నుస్' అనునది సంస్కృత వ్యాకరణ మందలి ప్రత్యాహారము; ఇది 'ను, ఔ, జస్' అను ప్రథమా వైభక్తికైక, ద్వి, బహువచన ప్రత్యయములకు సంజ్ఞ. ప్రాకృతమున ద్వివచనముగాని, సంస్కృత ప్రత్యయములుగాని లేకున్నను ప్రాకృతవ్యాకరణములలో 'నుస్' మొదలగు ప్రత్యాహారములనే యుపయోగించియున్నారు. ఆ సంప్రదాయము ననుసరించి చింతామణికర్తగూడ 'నుస్' మొదలగు ప్రత్యాహారములను తెనుఁగు విభక్తులకును వాడియున్నాఁడు. ఈ సూత్రమున 'నుస్' అనఁగా

ఏ (నే)ను, తాను పదములుతప్పఁ బ్రథమా విభక్తియందున్న పదములన్నియు నని చింతామణికర్త యభిప్రాయము. కొందఱు వ్యాఖ్యాతలు 'డు, ము, వు, లు' అను ప్రత్యయములను మాత్ర మీ సందర్భమున నుదాహరించుట పొరబాటు. (4) కర్మ ప్రవచనీయజ విభక్తిః=(చింతామణిలోని వక్ష్యమాణసూత్రము చొప్పున) 'కూర్చి'యను విభక్తిప్రత్యయము; (5) కిఞ్చిత్ = 'కొంచెము' అను నర్థమును దెలుపు ఇంచుక; మొద. (6) ప్రశంసన = పొగడ్తను దెలుపు 'ఔర' మొదలయినవి; (7) అద్భుత = ఆశ్చర్యమును దెలుపు 'ఆహా, ఓహో, బళీ, మొదలయినవి; (8) సన్తాప = విచారమును దెలుపు 'అయ్యో, అక్కటా,' మొదలయినవి; (9) యదా = ఎప్పుడు, ఎన్నఁడు, మొదలయినవి; (10)తదా=అప్పుడు, మొదలయినవి; (11) కిమ్=ఏమి, ఏల, మొదలయినవి; (12) ఏవ = అ; ఏ, మొదలగునవి (ఉదా. అదియ, అదియే); (13) క్త్వా = క్త్వార్థకములగు 'చేసి, కొట్టి,' మొదలగునవియు, వ్యతిరేక క్త్వార్థకములగు 'చేయక, కొట్టక,' మొదలగునవియు ('క్త్వా' అను నది సంస్కృత సంజ్ఞకాదు; చింతామణియందు క్రొత్తగా కల్పింపఁబడినది. 'భుక్త్వా, త్యక్త్వా' మొదలగువానియందలి 'క్త్వా'అనుదానినిబట్టి యిది యేర్పడియుండును.); (14) కిల = కదా, మొదలయినవి; (15) తూష్ణీమ్ = మిన్నక, ఊరక, మొదలయినవి; ఇవిగాక 'ఆద్యాక్' అను పదముచేనింకను కళాసంజ్ఞ నం దఁదగిన వున్నవని తెలియవలెను (ఉదా. చేయుచున్న, చేసిన, చేయు, అను ధాతుజ విశేషణములు).

48. అన్యే ద్రుతప్రకృతయో యే స్యుర్హ్యనుజీవితద్రుతా నిత్యమ్.

ఏవి నిత్యముగా ద్రుతముతోఁగూడి ప్రవర్తించుచుండునో యట్టి యితరములు ద్రుతప్రకృతు లనఁబడును.

49. తజ్జా సమా చ దేశ్యా గ్రామ్యా చేయం చతుర్విధా భవతి.

ఈ (యాంధ్రభాష) వానినుండి (సంస్కృతప్రాకృతములనుండి) పుట్టినది, లేక తద్భవమనియు; వానితో (సంస్కృతప్రాకృతములతో) సమమైనది, లేక తత్సమమనియు; (ఆంధ్ర) దేశమునకు సంబంధించినది, లేక దేశ్యమనియు, గ్రామ్యమనియు. నాలుగువిధములుగా నున్నది. ఈ తద్భవ, తత్సమ, దేశ్య, గ్రామ్యభేదములు శబ్దములకు వర్తించును; వాక్యనిర్మాణము విషయము ననువర్తించునో లేదో యను విషయముగూడ చింతామణ్యభిప్రేతమగునో కాదో చెప్పలేము. వ్యాఖ్యాతలందఱును నీభేదములను శబ్దములకే యని తలంచిరి. వస్తాడు. ఇస్తిని, పంచాకుమయ్య, చూడీచెప్పతారు, మొదలగు నుదాహరణములను గ్రామ్యవిషయమున లాక్షణికులు చెప్పియుండు

టచే వాక్యనిర్మాణవిషయమునను నీభేదములు వర్తించుననియే యనుకొన వలసియున్నది.

50. ప్రకృతిద్వయజా తజ్జా.

ఆంధ్రమునకుఁ బ్రకృతులని చెప్పఁబడిన సంస్కృతప్రాకృతముల రెంటనుండియు (వర్ణలోప, వర్ణాగమ, వర్ణాదేశ, వర్ణవ్యత్యయములచే) జనించినది తద్భవము.

51. తుల్యా తు సమా.

ప్రకృతిద్వయముతో ననఁగా సంస్కృతప్రాకృతములతో సమమయినది. అనఁగా సంస్కృతప్రాకృత పదములకుఁ దెనుఁగువిభక్తులు మాత్రము చేరి యేర్పడినది తత్సమము.

52. ప్రవాహినీ దేశ్యా.

(ఆంధ్ర) దేశవ్యవహారమునఁ బ్రవాహరూపమున నానావిధపరిణామములకు లోనయ్యుఁ దన కేవలతను, స్వాతంత్ర్యమును గోల్పోక,యూనాఁటి స్వరూపమే యీనాఁటిది గూడనను నిత్యత్వభ్రమను గల్పించునట్టిది దేశ్యము.

53. విరళోక్తే చోపాదిక శబ్దాన్ ప్రవ్యాహరన్తు శబ్దజ్ఞా,
ఇహ తు ప్రవ్యాహార్యం సఙ్కేతిత సుప్రసిద్ధమేవ పదమ్.

శబ్దజ్ఞు లనఁగా లాక్షణికులు విరళప్రయోగముగల 'పేచ,' 'ఊష' మొదలగు రూపములను తమ యిచ్చచొప్పునఁ బ్రయోగించుకొందురుగాక. ఈ (యాంధ్ర) భాషయందుమాత్రము వ్యవహార సంకేతితార్థముగలిగి, సుప్రసిద్ధమయిన పదమును మాత్రమే ప్రయోగింపవలెను. (తద్భవ, తత్సమ, దేశ్యములను బై సూత్రములలో నిర్వచించి, యీయార్యాగీతియందు చింతామణికర్త భాషలో నాల్గవభేదమగు గ్రామ్యమును విస్తరించి చెప్పుచున్నాఁడు. వ్యవహారవిదూరమై, యల్పప్రయోగరహితమై, లోకమున సుప్రసిద్ధముగానిదై, లోకముచే సంకేతింపఁబడినదికాని,యనఁగా దేశమున నెల్లవారికి నర్థముకాని,శబ్దమే గ్రామ్యమనియీసూత్రమునభిప్రాయము.'ప్రవ్యాహార్యమ్' అను పదముచేతనే వ్యవహారమున కిందు ప్రాధాన్యమీఁబడినదని గ్రహింపవలెను. 'ప్ర' అను నుపసర్గము సుప్రసిద్ధవ్యవహారమును సూచించుచున్నది.

54. న పదా న్యవ్యయ సుప్తిఙ్ త్వా తుమునామ్.

(ప్రాతర్, సాయమ్, మొదలగు) సంస్కృతావ్యయములయు; హరిణా, భాషాయాం, మొదలగు సంస్కృత సుబంతరూపములయు, భవతి, భవతః, భవన్తి, అభవత్, మొదలగు సంస్కృతతిఙంత రూపములయు; భుక్త్వా, ప్రణమ్య, మొదలగు సంస్కృత త్వాంత రూపములయు; గంతుమ్, రంతుమ్

మొదలగు సంస్కృత తుమున్నంత రూపములయు ప్రయోగ మీ యాంధ్ర భాషయందు లేదు.

55. అనుకృతేఽస్తి వాక్యం తు.

అనుకరణమునందుమాత్రము సంస్కృతవాక్యము కలదు. ఉదా. "భూయానుః పురుషోత్తమాంబుజభవ శ్రీకన్ధరా శ్శ్రేయసే" యని ... స్తుతియించి".

56. ఇన్ద్రాద్యా అపి చ గణాః.

ఇంద్రగణములు మొదలయినవి (అనఁగా చంద్రగణములుగూడ) తెనుఁగుపద్యములందు గణము లగుచున్నవి.

57. వళిరాద్యమ్.

పద్యపాదమందలి మొదటి (యక్షరము) నకు వళియని పేరు. 'వళి' యనునది సంస్కృతపదము కాదు.

58. అన్తరాక్షరం ప్రాసః.

పద్యపాదమున వళితరువాతి యక్షరము, అనఁగా రెండవ యక్షరము, ప్రాసవర్ణము.

(59. శుభవర్ణా శ్శుభశబ్దా యే చ శుభగణా స్త ఏవ కావ్యాదౌ గ్రాహ్యాః.)

కావ్యారంభమున మంగళకరములగు వర్ణములను, శబ్దములను, గణములను మాత్రము వాడవలెను. ఈ సూత్రము ప్రక్షిప్తమై యుండును.

(60. పు, రాస్త్ర, రస, గిరి, రుద్రే, ష్వ, క, చ, ట, హ, నూత్యకా నిన్ద్యాః.)

పాదమునందలి మూఁడు, అయిదు, ఆఱు, ఏడు, పదునొకండు, అగు స్థానములలో అ, క, చ, ట, హ, అను నక్షరములు నింద్యములు (అనఁగా వాని నుపయోగింపఁ గూడదు.)—ఈ సూత్రమును బ్రక్షిప్తమే కానచ్చును.

(61. ఆద్యోవళి, ర్ద్వితీయో వర్ణః ప్రాసోఽత్ర పాదపాదేషు)

పద్యమందలి ప్రతిపాదమునందును మొదటి వర్ణము వళి; రెండవ వర్ణము ప్రాసము. ఈ సూత్రమును బ్రక్షిప్తమే కావచ్చును. 55, 56-వ సూత్రములలో నీ విషయము చెప్పఁబడియే యున్నది. 'అత్ర పాదపాదేషు' అను పదములిం దధికముగా నున్నవి. అభిప్రాయము స్పష్టపడుట కీ పదము లావశ్యకములే యగుచున్నవి.

62. స్వస్వ చరణేషు పూర్వం ప్రాస స్సర్వేషు చైక ఏవ స్యాత్.

తమతమ చరణములందు పూర్వ ముంచఁబడిన ప్రాసాక్షరమే యీ పద్యము నన్ని పాదములందును నుండును. ఈ సూత్రము ప్రక్షిప్త మనవీలు లేదు. సంస్కృతచ్ఛందశ్శాస్త్రమున లేని తెనుఁగునకుఁ గల విశేష నియమ మిందు తెలుపఁబడినది.

(63. వృత్తం జాతి శ్చేతి ద్వివిధం పద్యమ్.)

పద్యము వృత్తము, జాతియునని రెండు విధములు.

64. గణైర్నిసర్గాఖ్యై స్సంబద్ధం వృత్తమ్ స్యాత్.

నిసర్గగణములతోఁ గూర్పఁబడినది వృత్తము. నిసర్గగణము లనఁగా మ, న, భ, జ, స, య, ర, త, అనునవి. వీనితరువాతపాదాంతమున గగ,గల, లగ, లల, ములును గొన్నిపద్యములందు చేరుచుండును.

65. ఉపగణమాత్రాభి రన్వితా జాతిః.

ఇంద్రాద్యుపగణములతోఁగూడిన పద్యమునకు జాతి యని పేరు.

66. శాస్త్రార ఏక మాత్రాం లఘూ, ర్ద్విమాత్రో గురో, రితి వదన్తి.

శాస్త్రకారులు లఘువున కొక్కమాత్రయు, గురువునకు రెండుమాత్రలు నుండునని చెప్పుదురు.

67. కాలా గగ లల సంజ్ఞా.

రెండు గురువులకు గగమనియు, రెండు లఘువులకు లల మనియు సంజ్ఞలు.

68. స్లో హగణః.

గలమునకు హగణమని పేరు.

69. లఘుగురూ లగో వగణః.

లఘువుపై గురువుచేరి లగమగును; దానికి వగణమని పేరు.

70. దీర్ఘు స్సంయుక్తా ద్యది పూర్ణానుస్వారపూర్వవర్ణశ్చ ఏతే గురవః.

దీర్ఘాక్షరమును, సంయుక్తాక్షరముకంటెఁ బూర్వవర్ణమును, పూర్ణానుస్వారముకంటెఁ బూర్వవర్ణమును, ఇవి గురువులు.

71. శేషా స్సర్వే లఘ్వక్షరా ఇతి జ్ఞేయాః.

తక్కినవన్నియు లఘ్వక్షరములని తెలిసికొనవలెను.

72. గత్రితయం లత్రితయం మనసంజ్ఞా.

మూఁడు గురువులుగలది మగణము; మూఁడు లఘువులు గలది నగణము, అను సంజ్ఞలను గలవి.

73. ఆద్యమధ్యమాన్త్యార్ణాః గురవశ్చే ద్భజసగణాః.

ఆదియందును మధ్యమందును, అంతమందును గురువులుండి (తక్కిన రెండు వర్ణములును లఘువు లైనయెడల వానికి వరుసగా భ, జ, స, గణము లని పేరు.

74. లఘువోయది య, ర, త, సంజ్ఞికాఃక్రమతః.

ఆది, మధ్యమ, అంతములందు లఘువుండి, తక్కిన రెండక్షరములును గురువులైనయెడల వానికిఁ గ్రమముగా య, ర, త, గణములని పేరగును.

* 54-వ సూత్రమునుండి యింతవఱకును గల సూత్రములు ఛందస్సు నకు సంబంధించినవి. వీనిలో 57-వ సూత్రమునుండి 72-వ సూత్రమువఱ కును గలవి యప్పకవీయమున నున్నవి. ఇవి యన్నియుఁ బ్రక్షిప్తములని యహోబలుఁడు సూచించియున్నాఁడు. కాని, యీ పరిచ్ఛేదమున మొదటి నాలుగు సూత్రములందును నలంకారభాగమును బై సూత్రములందు ఛందోభాగమును జింతామణికర్త వివరించి, తక్కిన భాగమంతయు వ్యాకరణ మనకు వినియోగించియుండును.

ఈ క్రింది లిపిస్వరూపబోధకములగు నార్యాగీతుల నప్పకవి యాంధ్ర శబ్దచింతామణి లోనివిగా నుదాహరించియున్నాఁడు.

బాలేన్దు, పరిధి, శృం, గావర్త, కుశాగ్రంథి, దాత్ర, పరశు సమాఃఆద్యాఃఇభకర తుల్యాస్తద్దీర్ఘాఃశూలసన్నిభా వన్యాఃదర, శార్ఙ, పిప్పలక, లాంకుశ, పన్నగ సన్నిభాఃక్రమాత్ పరుషాఃస్తన్భవిలేఖాధిక్యాస్త ఏవ వర్గద్వితీయ వర్ణాద్యాఃకీర, తరి, హస్తి మస్తక, శుక్తి, తులాసన, వితర్ది, సీరసమాఃఅన్తస్థా శ్చోష్మాణోఃదన్త్యచజౌ గురురలౌ చ బిన్దుయుతౌ.

దీని వివరణము: 'అ' అర్ధ చంద్రాకారము గలది; 'ఇ' నున్న యాకారమున నుండును; 'ఉ' కొమ్ము నాకారమున నుండును (ఏజంతువు కొమ్మో తెలియదు. ఆవు కొమ్మా?); 'ఋ' (నీటి) నుడి యాకారమున నుండును; 'ఌ' దర్భముడి యాకారము గలది; 'ఎ' కొడవలి రూపముగలది; 'ఒ' గండ్రగొడ్డలి యాకృతి నుండును; పయి 'అ, ఇ, ఉ, ఋ, ఌ, ఎ, ఒ, ల దీర్ఘములు ఏనుఁగు తొండమువలె నుండును; ఐ, ఔలు శూలములను బోలి యుండును.

'క' శంఖమువలెను, 'చ' విష్ణువు ధనుస్సువలెను (విష్ణువుధనుస్సు నాకారము సాధారణ ధనురాకారముకాదా?) 'ట' రావియాకు వలెను, 'త' అంకుశమువలెను, 'ప' పాముపలెను నుండును; వర్గ ద్వితీయవర్ణములగు 'ఖ, ఛ,

ఠ, ఢ, ఫ,' లు వరుసగా 'క, చ, ట, త, ప' ల యక్షరములక్రింద స్తంభాకారముగ గీతల నుంచుటవలన నేర్పడును; 'య' చిలుకవలెను, 'ర' ఓడవలెను, 'ల' ఏనుఁగు తలకాయవలెను, 'వ' ముత్యపుఁ జిప్పవలెను; 'శ' త్రాను నడ్డకట్టవలెను, 'ష' అరుగువలెను, 'హ' నాఁగటివలెను నుండును. దంత్య చజలును, గురు రలలును బిందువు (బొట్టు) తోఁ గూడియుండును.

పైని వర్ణింపఁబడిన యక్షరముల యాకారమునుబట్టి యాంధ్రశబ్ద చింతామణి కాలమును నిర్ణయింపనెంచుట హాస్యాస్పదము. (i) ఆ యార్యా గీతులలో 'గ, జ, డ, ద, బ, ణ, న, మ' ల యాకారము వర్ణింపఁ బడలేదు; కావున నా లిపుల స్వరూపవర్ణన మసంపూర్ణము. (ii) అచ్చుల దీర్ఘముల యిభకరతుల్యత్వ మొక్క-'అ' కారమునకుఁ జెల్లునేమోకాని తక్కినవానికి వర్తింపదు. (iii) ఖ, ఛ, ఠ, ఢ, ఫ, ల క్రింద ఒత్తుండుననియు నది స్తంభాకారమున నుండుననుటయు పదునొకండవ శతాబ్దపు లిపికేకాదు, పందొమ్మిదవ శతాబ్దారంభమున నున్న లిపికిని వర్తింపదు. నేఁటి లిపిలోఁగూడ ఖ, ఠ, లకు వర్తింపదు. (iv) దంత్య చజలు (క్రిందనో, మీఁదనో, ముందుగనో, వెనుకనో) బిందువు (బొట్టు) తోఁ గూడియుండు ననుట కెట్టి యాధారమును గానరాదు. (v) పై గీతులలోని యక్షరస్వరూపము పదునొకండవ శతాబ్దము నాఁటిదని నిర్ణయింప నెంచినవాఁడు నన్నయభట్టే స్వయముగ దగ్గఱనుండి చెక్కించిన నందంపూడి శాసనమును జూడవలసియుండును. పసిబాలు రాకాశమునఁ బోవు మేఘములనుజూచి యిది గుఱ్ఱమువలె నున్నది, యిది యేనుఁగువలె నున్నది యని యూహించి యాటలాడుకొన్నట్లు చేసినను నందంపూడి శాసనలిపికిని పై గీతులయందు వర్ణితమయిన లిపికిని పోలిక తగులదు. కావున నీ యార్యాగీతులు ప్రక్షిప్తము లనవలెను; లేదా, చింతామణి నన్నయకృతము కాదనియైన ననవలెను.

ఇది సంజ్ఞా పరిచ్ఛేదము.

శ్రీః

ఆంధ్రశబ్దచింతామణిః

సంధిపరిచ్ఛేదః.

1. సంధిర్నామ.

హ్రస్వ - ఉకారమునకుఁ గాక తక్కిన యచ్చుల కచ్చుపరమగు నప్పుడు సంధికాదు. ఇందువలన ఉత్తున కచ్చుపరమగు నపుడు సంధి నిత్యముగా నగునని యీ సూత్రము దెలుపుచున్నదని యందురు; కాని యీ యర్థము పొసగదు. 'ధైర్యము లేని వానికి జయము కలుగదు' అన్నప్పుడు ధైర్యముగల వాని కెల్లప్పుడును జయము కలుగునని చెప్ప వీలులేదు గదా.

2. వాఽత్థ.

అత్తుకంటె నచ్చు పరమైనచో సంధివైకల్పిక (బహుళ) ముగ నగును. స్త్రీవాచక, తద్ధిత, సంబోధన, అవధారణార్థకశబ్దముల తుది యత్తువై సంధి కలుగదు గావున, నత్తునకు సంధి బహుళమని 'చెప్పుటయే యుక్తము. 'వా' అనుదానికి మతికొన్ని సూత్రములందును బహుళమనియే యర్థము కలుగుచున్నది.

3. అనాదిము విభక్తి మూతో వా.

ప్రథమేతర విభక్తుల తుది యుత్తున కచ్చుపరమునగునపుడు సంధి వైకల్పికముగ నగును. ద్వితీయావిభక్తియందు 'ను', చతుర్థియందు 'కొఱకు', షష్ఠియందు 'కు', సప్తమియందు 'అందు, ఇందు', అనునవి యుదంతములు. వీనిలో కొఱకు, కు, అందు, ఇందు, లవై నచ్చు వచ్చునపుడు వైకల్పికసంధిని గూర్చి వివాదములేదు. కాని, ద్వితీయావిభక్తి ప్రత్యయమగు నువర్ణము విషయమునఁ గొంత వివాదమేర్పడినది. 'రామ' శబ్దము 'మహత్తోఽత ఉ ద్విభక్తా' అను సూత్రముప్రకారము 'రాము' అనియైనది; దానిపై ద్వితీయయందు 'ను' చేరఁగా 'నిరమోమహతామ్' అను సూత్రము ప్రకారము 'ను' స్థానమున 'ని' చేరినది. ఈ నివర్ణము 'తిజ్నధ్యశేష షష్ఠీ' త్యాది సూత్రముల వలన ద్రుతాంతముకాఁగా 'రామునిన్' అనురూపమేర్పడినది. దీనిపై నచ్చుచేరి 'రామునిన్+అడిగెను' అనునప్పుడు 'అనాదిషు' మొదలగు సూత్రమువలన సంధికానప్పుడు 'రామునినడిగెను' అని యగును. సంధియగునపుడు 'రాము నడిగెను' అని యగును; ఈ పక్షమున నికారసంధి నంగీకరింపవలసి యుండును.

'లుక్చస్యాత్' అను సూత్రము ప్రకారము 'రామునిన్' లోని 'ని' వర్ణము లోపించినచో దానితోబాటు దానిమీఁది ద్రుతముగూడ లోపించునుగదా. అప్పుడు 'రాము+అడిగెను' అని యున్నప్పుడు 'రామడిగెను' అను సంధియైన రూపమును, సంధికలుగనప్పుడు 'రాము యడిగెను' అను సంధికాని రూపమును గలుగవలెను. ఈ రెండును ననిష్టరూపము లయినను సూత్రమునుబట్టి యని వార్యము లగుచున్నవి. 'రాము+అడిగెను' అనునప్పుడు 'రాము' అను పదమున ద్వితీయార్థప్రతీతియున్నది కావున నచట ద్రుతముకలిగి 'రామునడిగెను' అను రూపము సిద్ధించునని యెవరైనఁ జెప్పవచ్చును. అప్పుడది సంధికలుగనందు కుదాహరణమగును, కాని సంధియగు పక్షమున 'రామడిగెను' అను రూపము సూత్రము ప్రకారము కలుగుచునేయున్నది. ఈ యనిష్టరూపములను వారించుట కొక మార్గమున్నది. 'రాము+నున్' అనియుండఁగా 'నిరమోమహత్తాం' 'లుక్చస్యాత్' అను సూత్రములను వెంటనే పట్టింపక, పరమందున్న యచ్చుతోఁగలిగిన వైకల్పిక సంధి మూలమున 'రామును నడిగెను, రామునడిగెను' అనురూపములను గల్పించుకొని మొదటి రూపమునందు'నిరమో మహత్తాం' అను సూత్రమును వర్తింపఁజేసి 'రాముని నడిగెను' అను రూపమునకు నిష్పత్తిని గల్పింపవచ్చును. ఈ మార్గము నవలంబించునపుడు 'లుక్చస్యాత్' అను సూత్రమునకుఁ బ్రసక్తియుండదు. కావుననే 'ను' వర్ణములోపింపఁగా మరల ద్రుతమెట్లు కలిగిన దను శంకయుఁగలుగదు. రామడిగెను, రాముయడిగెను నను రూపములును నిందుమూలమున నివారింపఁబడును.

'అనాదిష్వ' మొదలగు సూత్రమునకు వ్యాఖ్యాతలందఱును 'నన్నేలు, నన్ననేలు, మమ్మేలు, మమ్మనేలు' అను నుదాహరణముల నిచ్చియున్నారు. నా, నీ; మా, మీ; అను శబ్దములకు 'న్న మ్మా హ్రస్వాశ్చాదే రమి శసిచ'అను సూత్రమువలన ద్వితీయైక బహునచనములందు ద్వితీయావిభక్తి ప్రత్యయమునకుఁ బూర్వమున 'నన్న, నిన్న; మమ్మ, మిమ్మ' అను రూపము లేర్పడుచున్నవి. వీనిపై ద్వితీయా 'ను' వర్ణము ద్రుతముతోఁజేరి 'నన్ననున్, నిన్ననున్, మమ్మనున్, మిమ్మనున్' అని నిలువఁగా, వానిపై నచ్చుచేరి 'నన్నేలె, నన్ననునేలె; నిన్నేలె, నిన్ననునేలె; మమ్మేలె, మమ్మనునేలె; మిమ్మేలె, మిమ్మనునేలె' అను రూపములు 'అనాదిష్వి' త్యాది సూత్రమువలన సిద్ధించుచున్నవి. అయిన 'నన్నేలె, నిన్నేలె, మమ్మేలె, మిమ్మేలె', అను రూపములకు గతియేమని యడిగిన నది యాంధ్రశబ్దచింతామణియందు లేదనియే చెప్పవలెను. మమ్మేలె, మిమ్మేలె, అను రూపములకు 'నపదాన్యవ్యయనుష్టిజ్క్త్వా తుమునామ్' అను సూత్రముప్రకారము గతి కల్పింపనెంచుటయు సరికాదు. సంస్కృతమందలి యాయా రూపముల నట్లే తెనుఁగున నుపయో

గింపఁ గూడదని యీ సూత్రము చెప్పుచున్నది గాని, యది మమ్ము, మిమ్ము, తమ్ము'లపై లవర్ణకమును నిషేధించుట కేర్పడినదిగాదు. నన్ను, మమ్ము, నిన్ను మిమ్ము, లలోని ద్విత్వయుత న్ను, మ్ములలోని యొకహల్లు 'అన్యతర లుక్చ యుక్తస్య' అను సూత్రమువలన లోపింపఁగా 'నను, మము, నిను, మిము' అను రూపము లేర్పడుచున్నవి. వీనికి ద్వితీయావిభక్తిప్రత్యమము చేరఁగా 'ననునున్, మమునున్, నినునున్, మిమునున్' అను ననిష్టరూపము లేర్పడుచున్నవి. ఈ రూపములపై నచ్చు చేరునపుడు 'అనాదిషు' మొదలగుసూత్రముచే ననునునేలె, మమును నేలె, నినును నేలె, మిమునునేలె, మొదలగు ననిష్ట సంధులును నేర్పడుచున్నవి. చింతామణి చొప్పున నివి యన్నియు ననివార్యములు.

4. నిత్య మనుత్తమపురుషక్రియా స్వితఃి.

ఉత్తమపురుషవ్యతిరిక్త క్రియలం దిత్తునకు సంధి నిత్యము; అనఁగా మధ్యమపురుష క్రియలందును (చేసితివి, చేసితిరి, మొద.), ప్రథమపురుషక్రియలందును (చేసిరి, మొద.) గల తుదియిత్తున కచ్చు పరమగునపుడు సంధి నిత్యముగ నగును. ఇందువలన నుత్తమపురుషక్రియల యిత్తునకు సంధికాదో, వైకల్పికమో తెలియలేదు; కాని, వ్యాఖ్యాత లిదంతములగు నుత్తమపురుషక్రియలను కిమాదిగణములో చేర్చి వానికిఁ బ్రాయస్సంధిని విధించుచున్నారు. అప్పకవి ఉత్తమపురుష బహువచన క్రియలు తిజ్మధ్యములలోఁ బఠింపఁబడుటచేత నట్టివానికిఁ బ్రాణసంధి నిత్యమును, నేకవచనమున నుత్తమపురుషేదంతక్రియల యిత్తునకు సంధి వైకల్పికమునునని చెప్పియున్నాఁడు. కాని, నన్నయ భారత ప్రయోగము లుత్తమపురుష బహువచనమందలి యిత్తునకుఁ బ్రాయస్సంధినే సూచించుచున్నవి. ఇదంతములగు నుత్తమపురుషైక వచనక్రియల తుది యిత్తునకు సంధి ప్రాయస్త్వమునుగూర్చి సందేహము లేకున్నను తత్తద్రూపసాధనప్రక్రియనుగూర్చి యించుక యభిప్రాయభేదము గలదు. "ఉత్వయుతో వనకారా స్యాతాం మధ్యోత్తమైక వచనానామ్," "భూతాదిదుతాం పరేషామిత్" అను సూత్రములవలన 'కొలుచు' ధాతువు భూత కాలికోత్తమ పురుషైక వచనక్రియ 'కొలిచితిని' అని యేర్పడుచున్నది. 'తిజ్మధ్యే' తి సూత్రముచే నిది ద్రుతప్రకృతికము గావున దానికి 'కొలిచితినిన్' అనురూప మేర్పడుచున్నది. దీనిపై నచ్చు చేరునప్పుడు 'కొలిచితినంబను, కొలిచితినినంబను' అను రెండు రూపములు 'నిత్యమనుత్త' మేత్యాది ప్రస్తుతసూత్రమువలన నేర్పడుచున్నవి. కాని, 'కొలిచితంబను' అనురూప మేర్పడదు. నన్నయభారతమున 'కొలిచితంబను' వంటి సంధితోడి రూపములు కనఁబడవు. 'కొలిచితినినంబను' వంటి సంధిరూపమునకు 'అంటిని నిందఱికు' (ఆది. IV. 108) నను నుదా

హరణము కానవచ్చుచున్నది. ఇట్లుండ 'కొలిచి తబ్జిజను' అను రీతిగలవి ప్రాయస్సంధిపక్షోదాహరణములనియు, 'కొలిచితి నబ్జిజన్' అను రీతిగలవి యరుదుగ నుండఁదగిన సంధ్యభావపక్షమునందలి యుదాహరణములనియు సహోబలుఁ డుదాహరించుట కేవల మసంగతమై యున్నదని బ్ర. శ్రీ. వర్ధుల చిన సీతారామస్వామి శాస్త్రులవారు తమ "చిన్తామణివిషయపరిశోధన" మను గ్రంథమున వ్రాసియున్నారు.

శ్రీ శాస్త్రులవారు తమగ్రంథమున మఱియొక సందర్భమున వ్రాసిన రీతిగా 'అంటినిన్' అనునది సముచ్చయార్థబోధక మనుకొనినఁ దమవాదము నకు బాధ కలుగకపోదు. ప్రకరణమునుబట్టి యచట సముచ్చయార్థమునే చెప్పవలసినట్లు తోఁచుచున్నది.

"ఏను నీయింతియునుగాని యెఱుంగ రన్యు, లర్థిఁ గణ్వమహాముని యాశ్రమంబునందు గాంధర్వవిధి వివాహమునఁ గరము, నెమ్మిఁజేసితి దీనిఁ బాణిగ్రహణము, అన్యు లెఱుఁగమిఁజేసి లోకాపవాద, భీతి నెఱిఁగియు నిత్తన్విఁ బ్రీతిదప్పి యెఱుఁగ నంటినిన్." (ఆది. IV. 107; 108.)

"అప్పుడు పాణిగ్రహణము చేస్తిని, ఇప్పు డెఱుఁగనంటిని కూడా నున్ను; రెండున్ను నిజమే," నన్నయ భారతమున 'కొలిచితిని నంబను' వంటి రూపములు మఱిలేవు.

ఇఁక 'గొలిచి తబ్జిజన్' వంటి సంధిరూపములు నన్నయ భారతమునఁ గానరావనుట వాస్తవమే. నన్నయ 'కొలిచితి' మొదలగు రూపములపై నచ్చును జేర్చుటకు సందర్భపడలేదు. కాని, 'కొలిచితిన్' వంటి రూపములపై హల్లువచ్చుసందర్భములు గొన్ని కలుగుటచే 'న్' అనునది ద్రుతము గావున శ్రీ శాస్త్రులవారి మతమున నీ నకారపొల్లును ద్రుతమనఁ గూడదు) సరళ స్థిరవర్ణములు పరములుకాఁగా నాద్రుతము లోపించిన యుదాహరణములు నన్నయభారతమున లేకపోలేదు. 'వెక్కు సూచితి జగత్పరిపూజ్యము లైన; నిల్పితిఁ బ్రకాశముగా' (ఆది. I. 10); వచ్చితి నీకును (ఆది. III. 108); ఇచ్చే, పల్కితి, పుచ్చితి, పుట్టించితి, మసలితి, రోసితి, వచ్చితి, మొదలగు రూపములు గాన్పించుచున్నవి. ఈ రూపము లున్నవని శాస్త్రుల వారు గ్రహింపక పోలేదు. కాని, వాని ప్రక్రియను వేఱువిధముగ సాధించి యున్నారు. 'కొలిచితినిన్' అను రూపమందలి తుది ద్రుతనకారము 'వాక్యాంత గతపదానాంచ' అను సూత్రముచే లోపింపఁజేసిరి. 'కొలిచితిన్' అనునది సమాపకక్రియ గావున దానిని వాక్యముగానే వారు పరిగణించి యుందురు. సరే; మిగిలిన 'కొలిచితిని' లోని 'ని' వర్ణము మీఁది యిత్తు 'ను' వర్ణమందలి యుత్తునుండి పుట్టినది గనుకను, 'కవిభల్లాట్టి

క్రియాణాం నామ్నాం చోల్లోప ఇష్యతేహ్యేషు' అను సూత్రము చొప్పున నువర్ణమందలి యుత్తు లోపించును గావునను, ఉత్తునుండి జనించిన ఇత్తు కూడ లోపించునని వారి యభిప్రాయము. ఒక వర్ణమునకు విధింపఁబడిన కార్యము లన్నియుఁ దజ్జన్య వర్ణములకుఁగూడ వర్తించునా యను ప్రశ్న మిచట జనింపకపోదు. ఇదిగాక 'కవిభల్లుఖై' రిత్యాది సూత్రము పదాంత మందలి వర్ణములకు వర్తించునాయని మఱియొక ప్రశ్నయుఁ గలుగుచున్నది. 'పలుకు, పల్కు; అనుచు, అన్చు' మొదలగువాని కింతవఱకును లాక్షణికు లీసూత్రమును వర్తింపఁ జేయుచున్నారు. అది యట్లుండనిండు. వారి ప్రక్రియప్రకార మిప్పుడు 'కొలిచితిఁ' అనురూప మేర్పడినది. ఇందలి తుది నకారము మరల 'వాక్యాంత పదగతానాంచ' అనుసూత్రము ప్రకారము లోపించునని వారు చెప్పుచున్నారు. 'వాక్యాంత పదగతానాంచ' అనుసూత్రము ద్రుతవిషయకము. 'కొలిచితిఁ' అని వారి ప్రక్రియ చొప్పున నేర్పడిన రూపమందలి తుది నకారమునకు ద్రుతసంజ్ఞ చెల్లునా? వారి మతమున 'తి' వర్ణ ముత్తమపురుషైక వచన ప్రత్యయము కాదు; కావున దానిమీఁది నకారము ద్రుతమునుగాదు. కావున నది లోపించుటకుఁ బ్రసక్తియు లేదు. కాని, 'కొలిచితి' వంటి రూపములు భారతమునఁ గాన్పించుచున్నవి. ఇన్ని యనుపపత్తులతోఁగూడిన యీ చుట్టుమార్గమును బట్టుట కంటె శాస్త్రులవా రహోబలాదులు త్రొక్కినమార్గము ననుసరించుటయే సమంజసమని తోఁచుచున్నది.

ప్రథమపురుషక్రియలందలి యిత్తునకుఁ గలుగు సంధివిషయమునఁ గూడ వివాదము గలదు. పై సూత్రము ప్రకార మీయిత్తునకు సంధి నిత్యము కాఁదగియుండఁగా నన్నయభారతమున: 'అందు గొందఱధిక హాస్యంబు సేసిరి, యడవి నేమిరో సెదనిరి కొందఱు' (ఆర. II. 102) అని యొక చోటను, 'క్రమమువడసి యొక్క సమయంబుసేసిరి యొనర దానితెఱఁగు వినుము తల్లి' (ఆది. VI. 267) అని మఱియొకచోటను ప్రయోగములు సంధ్యభావముతోఁ గాన్పించుచున్నవి. కావునఁ జింతామణి నన్నయకృతము కాఁజాలదనియు, నన్నయకృతమే యగుచోఁ దన ప్రయోగములకు సూత్రమున గతిఁ గల్పించియుండుననియుఁ జెప్పుదురు. పై యుదాహరణములలో నా క్రియలు వాక్యాంతమునను పాదాంతమునను నుండుటచే నచట సంధి కలుగకున్నను దోషములేదని కొందఱు చెప్పుదురు. కాని, చింతామణియందు పాదాంతమునఁగాని వాక్యాంతమునఁగాని సంధి లేమిదోషము కాదని సూత్రింపఁబఱియుండలేదు. అట్టిచోట్ల సంధి లేమి దోషము కాదనుట నన్నయ ప్రయోగములనుబట్టి యూహించిన నూహింతురుగాక. అది చింతామణి హృదయమని

యెట్లు చెప్పనగును ? నన్నయయుఁ బాదాంతమున సంధిలేమిని బాటింపలేదు. "సర్వ తీర్థాభిగమనంబు సర్వవేద సమధిగమము సత్యంబుతో సరియుఁగావు, ఎఱుఁగుమెల్ల ధర్మంబుల కెందుఁ బెద్దయండ్రు సత్యంబు ధర్మజ్ఞులైన మనులు" (ఆది. IV. 96) అను పద్యములో 'సరియుఁ గావు' అను పాఠము తప్పు. 'సరియుఁగావ' అని యేవార్థకాకారముతోడనే యనేక తాళపత్ర ప్రతులందు కాన్పించుచున్నది.

5. పరిమితౌ సమస్తానామ్.

పరిమాణార్థక ప్రత్యయము (పదములు కూడనా ?) పరమగుచుండఁగా నన్ని యచ్చులకును సంధియగును. 'ఎడు, ఎండు, ఇయండు' అనునవి పరిమితిని దెలుపు ప్రత్యయములు. ఇవి పరమగునపుడు నిత్యసంధియగును. ఉదా. అడ్డెడు, మూనెండు, పతీయండు, మొదలగునవి పదునొకండవశతాబ్దపు శాసనములందు కాన్పించుచున్నవి. లి వర్ణాంత శబ్దములపై ఎడు వర్ణకము పరమగునపు డాశబ్దముల తుదివర్ణము లోపించును: దోసెడు, పిడికెడు, గుప్పెడు, మొద. రివర్ణాంత శబ్దములపై ఎడు వర్ణకము పరమగునపుడును 'ఱి' వర్ణము లోపించున ట్లుదాహరణముగ 'విస్తరి+ఎడు'=విస్తెడు అనుదాని నొక యాధునిక వైయాకరణుఁడు వ్రాసియుండుట యవిచార మూలకము. 'ఎడు' వర్ణకముగాక 'అంత' మొదలగు పదములును పరిమాణవాచకములే; కాని, యవి పరమగునపుడు సంధి వైకల్పికము 'కంచంత కాఁపురము' (కంచి. +అంత) మొదలగు సంధిరూపము లిందువలన సురక్షితము లగుచున్నవి.

6. నః స్యా త్తద్ధర్మ్యతః (పాఠా. న స్యా త్తద్ధర్మ్యతఃపి).

తద్ధర్మ్యకారముకంటె నచ్చుపరమగునపుడు నకార మాగమముగా వచ్చును. (పాఠాంతరము ప్రకారము తద్ధర్మ్యకారమున కచ్చు పరమగునపుడు సంధి కలుగదు.)

తద్ధర్మ్యకారమనఁగా (i) తద్ధర్మార్థక సమాపకక్రియల తుది ఉకారము: చేయుదు (న్), చేయుదుము, చేయుదువు, చేయుదురు, మొద. (ii) తద్ధర్మార్థకధాతుజ విశేషణముల తుది యుకారము: చేయు, చేసెడు, మొద. రెండును గ్రహింపఁబడుచున్నవి. వీనిలో మొదటి వర్గపువాని కచ్చుపరమగునపుడు 'సన్ధిర్నాచోఽచ్యనుతః' మొదలగు సూత్రముల ప్రకారము సంధి సిద్ధించుచున్నది. కావున రెండవ వర్గములోని యుదంతధాతుజ విశేషణములు మాత్రమే యీ సూత్రమున నుద్దిష్టము లనుకొనవలెను. ఇక ధాతుజ విశేషణములు కళలా, ద్రుతప్రకృతికములా యను ప్రశ్నకు వచ్చు సమాధానమునుబట్టి 'న స్యాత్', 'నః స్యాత్' అను పాఠములలో నేది సరియైనదో నిర్ణయింపవలయును. అవి ద్రుతప్రకృతములై నచో 'దిఙ్మాత్రే' త్యాది సూత్ర

మందలి 'ఆద్యాన్' అను వర్గములో వానిని జేర్పఁగూడదు; కళలైనచోఁ జేర్పవలెను. 'చేయుచున్న, చేసిన' అను మొదలగు వర్తమాన భూతార్థక ధాతుజ విశేషణములు కళలగుట నుప్రసిద్ధము; కావున, తద్ధర్మార్థక ధాతుజవిశేషణములును గళలే యనుట యసంగతము కానేరదు. అందుచేత నప్పకవి చెప్పిన చొప్పున 'నఃస్యాత్' అను పాఠమే సరియైనదని చెప్పవలసియుండును. (చూ. పుటలు 372, 373.)

7. చో ర్వాస్యా ద్వర్తమాన విహితవ్య.

'చురితి క్రియాపదానాం సర్వేషాం వర్తమానకాలే స్యాత్' అని క్రియాపరిచ్ఛేదమున విధింపఁబడిన చువర్ణమునందలి యుత్తున కచ్చుపర మగునపుడు సంధివైకల్పికముగా నగును. చేయుచిట్లు (చేయుచుఁ+ఇట్లు) (ఆది. I. 7); వినుచునుండు (వినుచుఁ+ఉండు) (ఆది. I. 71.)

* 8. తద్వ త్తదాదిజన్య.

తదాదులనుండి పుట్టినదానికిని (అనఁగా తదాదులకుఁ బర్యాయపదములగు వైకృత పదములకును) అచ్చుపర మగునపు డట్లే యగును.

పూర్వ సూత్రముల క్రమమునుబట్టి యీ సూత్రమును నుత్తును గూర్చిన సంధినే తెలుపుచున్నదని యనుకొనవలెను. అట్లనుకొన్నచో 'వాఁడు, వీఁడు, ఎవఁడు, వారు, వీరు, ఎవరు, అతఁడు, ఇతఁడు, ఎతఁడు,' మొదలగు నహద్వాచక పదములను గ్రహింపవలసియుండును. అప్పుడు వానిపై నచ్చు పర మగునపు డుత్తునకు సంధివైకల్పికముగ నగునని పై సూత్రమున కర్థము చేయవలసి యుండును. కాని, యట్లుచేయుట ప్రయోగములకు విరుద్ధమగును. కావున వ్యాఖ్యాత లుత్తరసూత్రమగు 'ప్రాయస్తు స్యాత్కిమాదిక స్యేతఃి' అనుదానినుండి 'ఇతఃి' అనుపదము నపకర్షముచేసి యీ సూత్రమున వర్తింపఁజేసి, తదాదులనఁగా 'అది, ఇది, ఏది, అవి, ఇవి, ఏవి' యనువానిని గ్రహించియున్నారు. కాని, ఉత్తరసూత్రమందలి 'ఇతః' అనుదాని నపకర్షముచేయునప్పుడు దానిలోని 'ప్రాయస్తు' అనుదానిని గూడ నపకర్షము చేయవలసియుండును గాని, పూర్వసూత్రమందలి 'వా' అనుదాని ననుసంధింపఁగూడదు. 'ప్రాయఃి' అనుదానికిని 'వా' అనుదానికిని నర్థమున నించుక భేదముకలదు.

ఈ సూత్రము నన్నయ ప్రయోగములకు విరుద్ధముగ లేకున్నను నన్నయ 'అది, ఇది, ఏది, అవి, ఇవి, ఏవి' అనువానిపై నచ్చు వచ్చునపుడు సంధిచేయకుండుటచేత నన్నయకు సంధిరహితరూపములే యిష్టములనియు, చింతామణి నన్నయవిరచితము గాదనియుఁ జెప్పుట కాస్పదముగలుగుచున్నది. (చూ. పుటలు 1342, 1343.)

* 9. ప్రాయస్తు స్యాత్కిమాదికస్యేతః.

కిమ్=ఏమి, మొదలగువాని యిత్తునకన్ననో యచ్చు పరమగునపుడు సంధి తఅచుగ నగును. ఈ సూత్రమున 'ఆదికస్య' అను పదమును బట్టి చిన్నయసూర్యాదులు 'మతి, కిషష్ఠి' యనువానిని కిమాది గణమునఁ జేర్చిరి. కిమ రకము లైన యిదంతములగు వైకృతశబ్దము లితరములు లేవు. 'ప్రాయస్తు స్యాత్' అనఁగా 'ఏమి' లోని యిత్తున కచ్చు పరమగునపుడు సంధియగుటయుఁ గలదను నర్థము స్ఫురించుచున్నది. 'సంధిర్నాచోఽచ్యనుతఘ' అనుసూత్రము ప్రకార మిత్తునకు సంధికాఁగూడకున్నను 'ఏమి,మతి' శబ్దములలోని యిత్తునకు మాత్రము సంధియొకప్పుడు కలుగవచ్చునని యీ సూత్రమునభిప్రాయము. కాని, నన్నయభారతప్రయోగములందు సంధికలుగుట కుదాహరణములు కానరాకున్నవి. (చూ. పుట 1472.) 'కి' షష్ఠికి మతియొక సూత్రముక్రింద గతి సిద్ధింపకుండుటచేత లాక్షణికులు దానిని కిమాది గణములోఁ జేర్చినారు. కాని, దాని నట్లుచేర్చుట సమంజసము కాదు. 'అనాదిషు విభక్తిష్వీదుతోర్వా' అని సూత్రమును సవరించుకొనవలసియుండును; ఆ యూర్యాగీతి గణములను సవరించుట సంస్కృతకవులపని.

10. అపి శబ్దార్థ స్యేతః.

అపి శబ్దారముగల యిదంత వైకృతపదమగు 'ఏని' లోని తుది యిత్తున కచ్చు పరమగునపుడు సంధి వైకల్పికముగ (ప్రాయికముగ?) నగును. ఇందు 9-వ సూత్రమునుండి ప్రాయశ్శబ్దమును దెచ్చుకొనవలెనో, 7-వ సూత్రమునుండి 'వా' అను దానిని దెచ్చుకొనవలెనో తెలియదు.

నన్నయభారతమున 'ఏనియున్, ఏనిన్, ఏని, ఏన్, ఏ' అను వివిధరూపములు కాన్పించుచున్నవి. వై సూత్రము ప్రకార మిదంతమగు 'ఏని' శబ్దమే యపిశబ్దార్థకమవి స్పష్టపడుచున్నది. కాని, యిది కళయో ద్రుతప్రకృతికమో తేలదు. 'తిఙ్ఞధ్యే'తి సూత్రమునందలి 'ఆద్యాన్'లో దీనిని చేర్చవలెనా? చేర్చిన 'ఏనియున్' అను రూపము సిద్ధించును; చేర్చకున్న 'ఏనిన్' అను రూపము సిద్ధించును. 'ఏని' అనునది 'ఏఁడు' అను సర్వనామమునకు ద్వితీయైక వచన రూపమనుకొని 'నిరమోమహతాం' అను సూత్రమును బట్టించుటకు 'నాకు నీ వెన్నండేని నవమానంబున్ దలంచితిఁ' (ఆది. II. 154.); ఎద్దియేని నొక్క యపూర్వంబయిన దాని (సభా. I. 4.); ఎందేనినుండి (ఆది. III. 181.); ఎయ్యేనియు నొక్క స్త్రీయందు (ఆది. IV. 127.); - ఇత్యాది నన్నయ ప్రయోగము లాటంకము లగుచున్నవి. ఇఁక 'ఏని' లోని 'ని' వర్ణము ద్రుతము కాదుగదా; 'కవిభల్లసైఃఁ' అను సూత్రమును వర్తింపఁ జేయుదమన్ననది 'ను' స్థానమున వచ్చినదియుఁ గాదు. కావున నట్టిసంధి స్థలములందు 'అపిశ

ద్ధార్థస్యేతః" అను సూత్రము ననుసంధించుకొనవలెను; కాని, సంధియందే యీ సూత్రమువలన నిత్వమునకు లోపము గలుగఁగలదు గాని, వాక్యావసానమునను నట్టి లోపము కలుగుట సాధింపఁ బడనేరదు. సంధియందే కాక స్వతంత్రముగను నేనిశబ్దములోని 'ఇ'కారము లోపించును. ఈ 'ఇ'కారము లోపింపఁగా మిగిలిన 'ఏన్'లో నకారపుఁబొల్లు ద్రుతముగాకున్నను ద్రుతమునకుఁ గలుగు కార్యములు కలుగుచుండును. ఉదా. సపత్నులపేర్నిఁజూచియేఁజూవె సహింపనోపక కృశుండవివర్ణుఁడనైతి (సభా. II. 114)

11. చో రే రుపధాత్తశ్చ లుగ్వా స్యాత్.

'చి' వర్ణము పరమగుచుండఁగా నుపధావర్ణమగు రివర్ణముమీఁది యిత్తు వైకల్పికముగా లోపించును: అమరిచి, అమర్చి. సాధారణముగానుపధయనఁ దుదివర్ణమచ్చయినను హల్లయినను దానికిఁ బూర్వమందున్న యచ్చుగాని హల్లుగాని యైనను నిచట తుదివర్ణమునకు ముందున్న యచ్చుతోడి హల్లని వ్యాఖ్యానము చేసికొనవలెను. 'అమరిచి' అనునప్పుడు సాధారణముగ 'చ్'అనునది యుపధావర్ణము గావలసియుండును. అమరుచు, అమర్చు, అను రూపములు 'కవిభల్లశ్చైఃఁ' అను సూత్రమువలన సిద్ధించుచున్నవి. కాని, అమరిచెన్, అనునది 'అమర్చెన్' గామాఱుటకు చింతామణియందు గతిలేదు. 'చో' అనునది 'చె' మొదలగువానికిని నుపలక్షణమని యహోబలుఁడు సర్దినాఁడు. సూత్రమందలి 'చ'కారమునకుఁ బ్రయోజనముగానరాదు.

12. శత్రృర్థేతూత శ్చో నోఃఁ.

'ధాతువునందలి' నువర్ణమునకు శత్రర్థకచువర్ణము పరమగుచుండఁగా నుపధాస్థానమున నుండు నా నువర్ణములోని యుత్తునకు లోపము వైకల్పికముగా (బహుళముగా ?) నగును. (ఉపధానిర్వచనమును గూర్చి వై సూత్రము నొద్దఁజూడవలెను.) అనుచున్, అన్‌చున్; కనుచున్, కన్‌చున్, మొద.

13. తస్య స్యాచ్చ పూర్ణబిన్దురపి.

దానికి పూర్ణబిందువుకూడ నగును:—దానికనఁగాదేనికి ? 'ను'వర్ణమునకా ? నువర్ణములోని యుత్తునకా ? వైసూత్రమును బట్టి 'ను'వర్ణములోని యుత్తునకనియే చెప్పవలయును. కాని, 'ను' వర్ణమునకని సూత్రకారుని యభిప్రాయమైనట్లనుకొనవలెను. అనుచున్, అంచున్; కనుచున్, కంచున్; వినుచున్, వించున్; మొద.—11-వ సూత్రములోని 'వా'అనుదానికి 'బహుళ'మనియే యర్థముచేయవలెను. 12-13-వ సూత్రములవలన నేర్పడు కార్యములు 'చను' ధాతువునకుఁ గలుగవు: చన్చున్, చంచున్, అను రూపములు

లేవు; అట్లే దీర్ఘపూర్వమగు 'ను'వర్ణమున కీకార్యములు గలుగవు: ఆనుచున్, ఈనుచున్, ఊనుచున్, పూనుచున్, మానుచున్, మొదలగువానియందు లోపములేదు, కావున పూర్ణబిందువును లేదు.

14. శబ్దాత్తచ్ఛబ్దాతః.

శబ్దముకంటెఁ బరమయిన 'అది' అను తచ్ఛబ్దార్థక పదమందలి తొలి యత్తునకు లోపము వైకల్పికముగ నగును. ఈ సూత్రమున ననువర్తించు చున్న 'వా' కు బహుళమని కాక వైకల్పికమనియే యర్థము చెప్పవలెను. నాది, నాయది; రామునిది, రామునియది మొద.

15. పోశ్చ తదాద్యర్థవాచకే పూతః.

తదాద్యర్థక వైకృతపదములగు అపుడు, ఇపుడు, ఎపుడు అనువాని లోని 'పు' వర్ణమునందలి యుత్తునకును లోపము వైకల్పికముగ నగును: అపుడు, అప్డు; ఇపుడు, ఇప్డు; ఎపుడు, ఎప్డు ('అప్డు') అని భారతము ఆది. VI. 168 లో నొక్కసారిమాత్రము వచ్చినది. ఇప్డు, ఎప్డు, లను నన్నయప్రయోగించలేదు.)

16. ప్రథమా వైభక్తిక మోర్బిన్దుశ్చ మహాన్ పతిక్రియార్థేషు.

ప్రథమావిభక్తికి సంబంధించిన మువర్ణముమీఁది యుత్వమునకును 'పడు' మొదలగు క్రియలు పరములగునపుడు లోపము వైకల్పికముగ నగును. అట్టియెడ శేషించిన మకారస్థానమున పూర్ణబిందువుగూడ వచ్చును అని సూత్రార్థము; కాని, మువర్ణమున కంతటికిని లోపము గలుగునని సూత్రకారుని యభిప్రాయము. అట్లు కాకున్న 'భయమ్‌పడు' అను రూపము సిద్ధించును; భయపడు అను రూపము సిద్ధింపదు. అహోబలుఁడీ సందర్భమున 'పదంపడి' యని యుదాహరించుట ప్రమాదము; 'పదముపడి' అను రూపము లేదు. ఇందు 'పదము' అనునది శబ్దముకానట్లు తోఁచుచున్నది. 'పదపడి' శబ్దవ్యుత్పత్తి విచార్యము. ఉదా. భయమువడు, భయపడు, భయంపడు; మొద.

ఈ సూత్రమునందలి కార్యము కర్తృవాచి మువర్ణమునకుఁ గలుగదు: 'గజమువడియె' అని యగునుగాని 'గజంపడియె, గజపడియె' నను రూపములు గలుగవు.

మువర్ణము ప్రథమా వైభక్తికము గావున దానివై వచ్చు పరుషములకు గసడదవ లగును. 'భయమువడు'; కాని, మువర్ణలోపమును, పూర్ణబిందువులును వచ్చునప్పుడును గసడదవాదేశము వచ్చునాయని యహోబలుఁడు శంకించుకొని 'స్థానివదాదేశోఽనల్విధౌ' అను పాణినీయసూత్రమును స్మరించి గసడదవాదేశము వచ్చునని నిర్ణయించుట ప్రమాదికము. 'భయవడి, భయంవడి' అను రూపములు లేవు.

* 17. తస్య సమాసే పుంపూ.

దానికి (ప్రథమావైభక్తిక ము వర్ణమునకు) సమాసమునందు పు, ంపు, లు వచ్చును. ఈసూత్ర మిచ్చటిదికాదు; కాని కొన్నిపాఠములం దిచట పఠింపఁబడినది. ఇది ప్రక్షిప్తమనియే తోఁచుచున్నది. 'సమాసే' అనఁగా నెట్టి సమాసమందైనను నని యర్థమునచ్చును. షష్ఠీసమాసమునను మువర్ణ మునకుఁ బుంపు లగుట యశాస్త్రీయము; నన్నయగ్రంథమున నాకార్యము కర్మధారయ సమాసమునందైనను గలుగునేమో విచార్యము. చింతామణి నన్నయకృతము కానిచో నీ సూత్రమును నయినచో నిఁకముందు వచ్చు సూత్రమును గ్రహింపవలయును.

* 18. నుమ్మోఽతో హ ల్యథర్వణాచార్యమతాత్.

(అథర్వణాచార్యుని మతమువలన నుత్తునకు హల్లు పరమగుచుండఁగా) నుమ్మునకూడ (నాగమముగా) వచ్చును. ఈ సూత్రమునందు 'అథర్వణాచార్య మతాత్' అని చేర్చుట తగదు. అథర్వణుఁడు చింతామణికర్తకంటెఁ దరువాతి కాలపువాఁడు. 'నుమ్మోతః' అను సూత్రము తరువాత 'హలి' అని చేరినను, నిచట హల్లనునది పురుష సరళములకు మాత్రము వర్తించునని కొందఱి మతము. అందు, కూర్చి, పట్టి, అను ప్రత్యయములు పరమందున్నను, 'తనము' అను ప్రత్యయము పరమందున్నను గూడ నీకార్యము కలుగవచ్చు నని యథర్వణకారికల మతము. తళుకుంగజ్జలు, సరసపున్నారువు, తెలుపుం దనము, జ్ఞానముంబట్టి, వర్షముంగూర్చి, 'హలి' అని సూత్రమందు లేకున్న 'వనమునందు' మొదలగు రూపము లీ సూత్రమువలననే సిద్ధించును. 'తెల్లం దనము' మొదలగు ప్రయోగము లీ సూత్రమువలన సాధింపఁబడవు.

'నుమ్' అను దానిలోని యిద్వర్ణమగు మకారమునకుఁ బ్రయోజనము చింతామణియందు తెలుపఁబడలేదు.

(19. ధాతుపద సమ్భవానాం విశేషణానా మత్తత్థా ను మచి.)

ధాతు పదములనుండి పుట్టు విశేషణముల (తద్ధర్మార్థక ధాతుజన్య విశేషణముల—చేయు, చేసెడు, మొద.) యుత్తున కచ్చు పరమగునపుడు ను మాగమమగును. ఇందు ఇద్వర్ణమగు మకారమునకుఁ బ్రయోజనము తెలియదు. 'నఃస్యాత్తద్ధర్మోక్తేః' అను సూత్రము నర్థమునే యీ సూత్రము మఱి యొక విధముగఁ దెలుపుచున్నది. కావున నీ రెండు సూత్రములలో నొకటి ప్రక్షిప్తము కావలెను. ప్రస్తుత సూత్రమే ప్రక్షిప్తమైనట్లు తోఁచు చున్నది. కాని, ధాతుజవిశేషణములు, అందును తద్ధర్మార్థక ధాతుజన్య విశేషణములు కళలని తెలుపుటకీ సూత్రము చాలియున్నది. ఉదా. చేయు నతఁడు, చేసెడు నతఁడు, మొద.

20. షష్ట్యా ఉతోఽచి నుమ్ సే చ.

షష్ఠీ సమాసమున నుత్తునకచ్చు పరమగునపుడు నుమాగమ మగును. ఉదా. రాజునాజ్ఞ, పామునెమ్ములు, మొద.

21. ఆద్య స్యా మ్రేడితేఽన్త్యలోపశ్చ.

ఆమ్రేడితము పరమగుచుండఁగా మొదటిపదము తుది వర్ణమునకు లోపముకూడఁ గలుగును. ఇంచుకించుక, ఇంచించుక; నాఁడునాఁడు, నానాఁడు; పోర పోర, పోపోర; ఇంటి కింటికి, ఇంటింటికి. ఒకప్పుడు మొదటి శబ్దము తుది యచ్చుమాత్రము లోపించును: ఆహాహా, ఓహోహో, ఔరౌరా, మొద.

22. అహమాదీనాం ద్విత్వమ్.

'అహమ్' మొదలగు శబ్దములకు (అనుకరణమున) వాని తుదిహల్లులకు ద్విత్వము వైకల్పికముగా నగును. (నన్నయ యిట్టి సంధికార్యముల కుదాహరణములగు ప్రయోగములఁ జేయలేదు. పదునొకండవ శతాబ్దమున నీసూత్రమున కుదాహరణములు గానరావు. ఉదా. దాసోఽహమ్మనె; దాసోఽహమనె; మకారేతర హల్లుల కనుకరణమున ద్విత్వము నిత్యము: కింతత్తనియె; ఇదంజగత్తనియె; మొద. అహమాదులలోఁ జేరు నితర పదములుగ త్వమ్, స్వమ్,ల నుదాహరింపవచ్చును. కస్త్వమ్మనె, కస్త్వమనె; మదీయం స్వమ్మ (-మ)నె; మొద. ద్వితీయైకవచనమున వచ్చు 'అమ్', 'మ్'లతోఁ గూడిన రూపములను గూడ నహమాదిగణములోఁ జేర్పవచ్చును. ఏతత్పలమ్మ (-మ)నె; వందే భగవన్తమ్మ (-మ)నె; మొద.)

23. లోపో నమ ఆదికే విసర్గస్య.

'నమః' మొదలగు శబ్దములలోని తుదివిసర్గమున కనుకరణమున లోపము (నిత్యముగ) కలుగును: (దీనికిని నన్నయభారతమునఁ గాని పదనొకండవ శతాబ్దమువఱకునుగల శాసనములందుగాని ప్రయోగములు కానరావు. రామాయ నమ యనియె;—విసర్గమున కోత్వముగూడ నగునని యథర్వణుని కారిక గలదు: రామాయ నమో యనియె. 'నమ' ఆదులెవ్వియో నిర్ణయింప వీలులేదు. 'భూయస్, జ్యాయస్, కనీయస్' మొదలగు వాని నీగణమునఁ జేర్పవచ్చును. నమ ఆదికములుగాని శబ్దముల విసర్గమున కనుకరణమున కేమి యగునో, యితరములగు నచ్చులుగాని హల్లులుగాని యంతమందుగల సంస్కృత పదములపై ననుకరణము గలుగునపు డేమియగునో చింతామణి వివరింపలేదు.

24. * బోరద్భుత శబ్దార్థే.

అద్భుతార్థముగల వైకృత పదమగు 'అబ్బురము' అనుదానిలోని 'బు' వర్ణమునకు లోపము వైకల్పికముగా నగును: అబ్బురము, అబ్బురము. (ఈ రీతిగఁ బ్రత్యేక పదములందు గలుగు కార్యములను జింతామణి మతి యెచ్చటను వివరింపలేదుగావున నీ సూత్రము ప్రక్షిప్తమై యుండును.)

25. * పోశ్చ తదాద్యర్ధవాచకే మాతః.

పై సూత్రమును నీ సూత్రమును గలిసి యొక యార్యాగీ త్యర్ధముగ నొక పాఠము గలదు; కాని, యీ సూత్రమే 'శబ్దాత్తచ్ఛబ్దాతః' అను దానితో గలిసి యార్యాగీ త్యర్ధముగఁ గొన్ని ప్రతులలో నున్నది. ఈ సూత్రము పునరుక్తమగుటకుఁ గారణము లేకుండుటచేతను, 'బోరద్భుత శబ్దార్థే' అను సూత్రము ప్రక్షిప్త మగుటచేతను నీ రెండును గలిసిన పాఠము త్యజింపఁ దగినది.

26. * లోపో వా స్యాత్తేషా మితశ్చ తద్వత్త్రివిక్రమమతేన.

త్రివిక్రమమతముచొప్పున వాని యిత్తునకును లోపము వైకల్పికము గానగును. (ఇందు తేషాం='వాని' యనునది 'కవిభల్లాటుఃఁ' అనుహలంత పరిచ్ఛేదములోని సూత్రమునఁ జెప్పఁబడిన 'క్రియాణాం', 'నామ్నాం' అను వాని తో నన్వయించును. అప్పకవి యీ సూత్రము నిచ్చట చెప్పుట తగదు. ఈ సూత్రము ప్రక్షిప్తమనుటకు హేతువు కానరాదు. ఉదా. నేరిచి, నేర్చి; నేరిచెన్, నేర్చెన్; వేలిచి, వేల్చి; వేలిచెన్, వేల్చెన్; మొద.

27. * పరుషా ద్ద్రుతప్రకృతికా త్సరళాఃస్యుఃఁ.

ద్రుతప్రకృతికములకంటెఁ బరములయిన పరుషములు నిత్యముగా సరళములగును. (సూత్రమునందు 'ద్రుతాత్' అనినఁ జాలును.) ఉదా. రామున్ + కొలిచెద = రాముగ్ గొలిచెద; దానిన్ + చేయుదును = దానిన్ జేయుదును; చేసెన్ + టక్కు = చేసెన్ డక్కు; చేసెన్ + తప్పు = చేసెన్ దప్పు, కొలిచెన్ + ప్రభువున్ = కొలిచెన్ బ్రభువున్; మొద.

28. * తద్ద్రుతంచ బిందుఃస్యాత్.

దాని (ఆ ద్రుతప్రకృతిక శబ్దపు) ద్రుతము బిందువు కూడనగును. 'బిందురనుస్వారఃఁ' అను సూత్రము చొప్పున ద్రుతమున కనుస్వారోచ్చారణముగూడఁ గలుగునని యర్థము; అనఁగా నా ద్రుతమునకు దాని తరువాత వచ్చు హల్లు వర్గమునకు సంబంధించిన యానునాసికోచ్చారణము గలుగును. రామున్ గొలిచెద; రాముఙ్ గొలిచెద; దానిన్ జేయుదును, దానిఞ్ జేయు

దును; చేసెన్ డక్కు, చేసెణ్ డక్కు; చేసెన్ దప్పు, చేసెన్‌దప్పు (తవర్గీయానునాసికము నకారమే కనుక నిచట మాఱలేదు); కొలిచెన్ బ్రభువున్, కొలిచెమ్ బ్రభువున్; మొద. బిందువన నున్నయని యర్థమును జెప్పవచ్చును గాని నున్న వ్రాఁతకునంబంధించినది; ఈ సూత్రముచ్చారణమును విధించుచున్నది గావున బిందువునకు నున్నయని యర్థము చెప్పుట తగదేమో.

29. * అవికారగతే తస్మిన్నపి సరళా ఏవ సన్తి తే పరతః.

దానికి (ద్రుతమునకు బిందువను సంజ్ఞగల యనుస్వారోచ్చారణమునకు) వికారము గలుగకున్నను అవి (పరుషములు) సరళములుగానే యుండును (అనఁగా ద్రుతమునై బరుషములకు సరళాదేశము నిత్యము. ఈ సందర్భమున ద్రుతమునకు స్వత్వరూప మండుననియుఁ బూర్ణార్థబిందువులు గలుగుననియు, సంశ్లేషము గలుగుననియు వ్యాఖ్యాతలు చెప్పు సర్థము లసంగతములు. చింతామణియందు ద్రుతమునకు స్వత్వరూపమును గూర్చిన ప్రశంసయే లేదు. 'తద్ద్రుతంచ బిందుఃస్యాత్' అనునప్పుడు చింతామణి పరిభాషప్రకారము (పూర్ణ, అర్ధ) అనుస్వారోచ్చారణమునే గ్రహింప వలెను గాని 'నిండునున్న, అరనున్న' లను గ్రహింపఁ గూడదు. 'అరనున్న'కు గుఱుతుఁ (నాఁడేకాక యీనాఁటివఱకు నెన్నడును లేదు.) 'న్' అను నకారపు పొల్లు నిలుచునపుడు గలుగు సంధిరూపమే సంశ్లేష రూపమగుటచేత సంశ్లేషమునుగూర్చి ప్రత్యేకముగఁ దెలుపుటయు ననావశ్యకము.

30. * గసడదవాస్స్యాది ప్రథమావిభక్తికా దాత్మస్మదోర్వినైవేతే.

ఇవి (పరుషములు) తాను, ఏ (నే)ను పదములకంటెఁ దప్పఁ దక్కిన ప్రథమావిభక్తిక ప్రత్యయములపై (అనఁగా డు, ము, వు, లు, లపై) వరుసగా గ, స, డ, ద, వ లగును, (ఇచట 'మాత్రా' అను పదమునకు 'గుఱుతు' అని యర్థము చేయఁబడినది. కాని, 'మాత్రా' శబ్దమునకు కార్త్స్న్యార్థమును వ్యాఖ్యాతలు చెప్పిరి. పదము ప్రథమా విభక్తి రూపమున నున్నంతమాత్రముచేత వానిపై వచ్చు పరుషములకు గసడదవ లాలాదేశమగునని యీ పఱిమున నర్థముచెప్పవలెను. ఈ యర్థమే ప్రయోగములకనుకూలముగ నుండి 'అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు', అంత, ఇంత, ఎంత, అట్లు, ఇట్లు, ఎట్లు, అట, ఇట, ఎట, ఏమి, మొదలగు నవ్యయముల మీఁదను, ద్రుతాంతములు కాని సమాపక క్రియారూపముల మీఁదను, ద్వంద్వసమాసములయందును గసడదవాదేశము కలుగుటకుఁ దావేర్పడుచున్నది.

ఈ సూత్రము తాను (నేను) పదములపై గసడదవాదేశము కలుగదని చెప్పుచున్నది; కాని, ప్రయోగములనుబట్టి కలుగుననియే చెప్పవలెను.

కలుగుటనుగాని, కలుగ కుండుటనుగాని నిర్ణయింపఁగల ప్రయోగములు నన్నయ గ్రంథమునఁగాని యాతనికాలపు శాసనములందు గాని కానరా లేదు. తిక్కన మాత్రము 'ఏను' పదముపై 'ప' కు 'వ' ఆదేశముగా నిలిపి నాఁడు. ఏను పదముతోఁబాటు తాను పదమును ద్రుతాంతము గానల్లె తలంపవలసియుండును. ఏను, తాను పదములు ద్రుతాంతము లగుట యర్వాచీనకాలమునఁ గలిగినది. కావున చింతామణి నన్నయకృతము కాదేమో యని సందేహించుటకు మఱియొక కారణ మేర్పడుచున్నది.

31. * న వికృతిశబ్దా త్పరత స్సాంస్కృతికానాం భవన్తి గసడదవాఙ్గ.

(ప్రథమా మాత్రములగు) వికృతిశబ్దముకంటెఁ బరమయిన సాంస్కృతిక శబ్దముల (తొలి పరుషములకు) గసడదవ లాదేశములు గావు.

నన్నయకాలమున వికృతిశబ్దములకంటెఁ బరమయిన పరుషములకుఁ గసడదవాదేశము కలుగుటకుఁ బ్రయోగములు కానవచ్చుచున్నవి. కావున, చింతామణి నన్నయకృతము కాదనుట కిది మఱియొక హేతువగుచున్నది.

32. * లుగ్వా ద్రుతప్రకృతికాత్పరత స్సరళే స్థిరే చ నస్య స్యాత్.

ద్రుత ప్రకృతికముకంటె (నాదేశ వర్ణములుగాని) సరళములును స్థిర వర్ణములును బరమగునపుడు (వానిముందున్న నకారమునకు (అనఁగా ద్రుత మునకు) లోపము వైకల్పికముగ నగును. వచ్చెన్ + గరుడుఁడు = వచ్చెన్ గరుడుఁడు, వచ్చె గరుడుఁడు; వచ్చెన్ + ధర్మరాజు = వచ్చెన్ ధర్మరాజు; వచ్చె ధర్మరాజు. మొద.

33. * అలుకి చ సంశ్లేషః స్యాత్.

ద్రుత లోపము కలుగునపుడు సంశ్లేషముకూడ నగును. (ఈ సూత్రము నభిప్రాయము స్పష్టముగాలేదు. 'లుగ్వా' అను సూత్రము ప్రకారము లోపము కలుగనప్పుడు ద్రుతమగు నకారపుఁ బొల్లుపై సరళమో స్థిరమో నిలుచునప్పుడు సంశ్లేషమే యగుచున్నది. 'వచ్చెన్ ధాత్రీపతి' అనుటకును 'వచ్చెన్ధాత్రీపతి' అనుటకును వ్రాఁతలోఁదప్ప నుచ్చారణములో నెట్టి భేదమును లేదు. అట్టియెడ నీ సూత్రము ప్రయోజనము గానరాదు.)

34. * బిన్దుం ప్రవదన్తి తం క్వచిత్ కేచిత్.

కొంద ఱొకప్పుడు దానిని (ద్రుతమును) బిందువని నొక్కి చెప్పుచున్నారు.'బిన్దు రనుస్వారః'అను సూత్రముచొప్పున సరళాక్షరమునకు ముందు నిలుచు ద్రుతమున కనుస్వారోచ్చారణమనఁగాఁ దత్ద్వర్గీయానునాసికోచ్చారణము గలుగునని కొందఱి యభిప్రాయము. త్రవ్వెఁడొలను; వచ్చెఁడురుడుఁడు, వచ్చెఁడునుఁడు; తెచ్చెఁడుత్రము, వచ్చెఁడురాసంధుఁడు, వీచెఁడుంఱూ

మారుతము; వినెణ్ణంకారధ్వని, మ్రోగెణ్ణమరుకము, మ్రోగెణ్ణక్క; పోయెన్దర్పము, ఆడెన్ధర్మజుఁడు, పాఱెన్నది; కఱచెమ్మనిఁ, కఱఁగించెమ్బంగారము, తాండవించెమ్భవుఁడు; చంపె ఁయముఁడు, చచ్చె ఁరాక్షసుఁడు, పుట్టె ఁలవుడు, వేసె ఁవర్ణము, రక్షించె ఁశంకరుఁడు, సంహరించె ఁషణ్ముఖుఁడు, ధరించెన్ హరుండు; మొద.—బిందువనఁగా నున్నయని యర్థము చేయఁగూడదు. అట్లు చేయుట చింతామణి పరిభాషకు విరుద్ధము.

35. * సర్వత్రాజ్ఞ్వత్ర్యం జ్ఞేయం యస్య.

యకారమున కన్నియెడలను నచ్చునకువలెఁ గార్య (మగునని) తెలిసికొనఁదగినది. ఇచట 'యస్య' అనుటవలన నన్నివిధములగు యకారములకును గాక 'అద్ యః క్రియాసు భూతార్థద్యోతిన మాద్యగం వినా సర్వః' అను సూత్రమునఁ దెలుపఁబడిన వైకృతపదముల తొలుతనుండు యకారమునకని వ్యాఖ్యానము చేసికొనవలెను. సాధారణముగా 'సర్వత్రాజ్ఞ్వత్ర్యం జ్ఞేయం యస్య ద్రుతప్రకృతికేభ్యః' అని ద్రుతప్రకృతికములకంటె వచ్చు యకారమునకే యచ్చార్యము గలుగునని వ్యాఖ్యాతలు వ్రాయుచుందురు. అచ్చార్యము ద్రుతప్రకృతికములకంటెనేకాక యన్నియెడలను గలుగును గావున 'ద్రుత ప్రకృతికేభ్యః' అను పదము నీ సూత్రమునఁ జేర్పఁగూడదు. అతఁడు + యెవఁడు = అతఁడు + ఎవఁడు = అతఁడెవఁడు; పుస్తకమున్ + యిచ్చెను = పుస్తకమున్ + ఇచ్చెను = పుస్తకము నిచ్చెను; చెప్పినన్ + యేమి = చెప్పినన్ + ఏమి = చెప్పిననేమి; మొద.

36. * ద్రుతప్రకృతికేభ్యో లుక్సంశ్లేషౌ నాచి.

ద్రుత ప్రకృతికముల కంటె నచ్చు పరమగునపుడు (ద్రుతమునకు) లోపమును సంశ్లేషమును గలుగవు.(ద్రుతమునకుఁ బరుషములు పరమగునపుడు సరళాదేశమును ద్రుతమునకు బిందు సంశ్లేషములును, తక్కిన హల్లులు పరమగునపుడు లోపబిందు సంశ్లేషములును గలుగునని యింతకుముందు తెలుపఁబడినది. ఇంక ద్రుతమున కచ్చు పరమగునపు డేమికార్యము గలుగునను ప్రశ్న పుట్టఁగా దానికి లోపమును సంశ్లేషమును గలుగవని యీ సూత్రము తెలుపుచున్నది. బిందువుగూడఁ గలుగదని చెప్పవలసియుండెను, కాని, యీ సూత్రముదానిని తెలుపలేదు. ద్రుతమున కచ్చు పరమగునపుడు సంశ్లేషముగలుగదనిన సర్థమేమో విశదము కాలేదు. 'సర్వమున్నతని' మొదలగు వానియందువలె ద్రుతమున కనఁగా నకారపుఁ బొల్లులకు ద్విత్వము గలుగదని సూత్రకారుని యభిప్రాయమై యుండును. కాని, 'పాడెన్ధర్యుఁడు' మొదలగు వానియందలి సంశ్లేషమునకును 'సర్వమున్నతని' మొదలగు వానియందలి సంశ్లేషమునకును జాలభేదము గలదు. మొదటి యుదాహరణమున నకారపుఁ

బొల్లుక్రింద హల్లుచేరినది; రెండవదానియందు ద్రుతమునకు ద్విత్వము గలిగినది. ఇట్టి ద్విత్వమునే సంశ్లేష మందురేని, యీ ద్విత్వము నన్నయ భారతమునఁ గానవచ్చుచున్నది (ధైర్యశక్తి కిన్నరుదుగ, మొద.); కాఁబట్టి చింతామణి నన్నయరచితము కాదనుటకు మఱియొక హేతు వేర్పడుచున్నది.

37. * ద్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు.

సమాసములందు ద్రుతముల కెల్ల నొడల లోపము గలుగును.

'షష్ఠీ భవే ద్వితీయాతుల్యా తత్పురుష సంస్థితా నామ్నామ్' అను సూత్రముచేత రాముని గుణములు, రాము గుణములు, రాముల గుణములు, అజురాణి, కవినేర్పు, మొదలగువానియందు రాముని, రాము, రాముల, అజు, కవి, అనునవి సంబంధార్థక షష్ఠియందున్నవి. వాని రూపములు ద్వితీయా విభక్తి రూపములతో సమానముగా నున్నవి. ద్వితీయా విభక్తిక రూపములు ద్రుతాంతములు గావున, నివియు ద్రుతాంతములు గావలసివచ్చును. వాని ద్రుతాంతత్వమును దొలఁగించుటకు 'ద్రుతస్య సర్వత్రలుక్ సమాసేషు' అను ప్రస్తుత సూత్రము కల్పితమయినదని వ్యాఖ్యాతలా సూత్రము నర్థమును వివరించినారు. 'తిజ్నధ్యేతి సూత్రముచేత నింతకుముందే నిషిద్ధమయిన ద్రుతమున్నదని 'షష్ఠీ భవే' త్తను సూత్రముచేత నేల కల్పింపవలెనో దానిని మఱియొక సూత్రముచేత నేల మఱల నిషేధింపవలెనో తెలియదు. వైయాకరణుల మార్గములట్టివి; లేదా వ్యాఖ్యాతల మార్గమట్టిది. 'సమాసేషు' అనునప్పుడు కేవల షష్ఠీ సమాసములనే గ్రహింపఁ గూడదు. నెలన్ తాల్పు + నెలతాల్పు (ద్వితీయా తత్పురుషము); నెలన్ = నెలచేత తక్కువవాఁడు (ఇచటఁ దృతీయకు ద్వితీయారూపమువచ్చి ద్రుతాంతముగా నున్నది) = నెలతక్కువవాఁడు; దేవరమేలు (ఇది చతుర్థీతత్పురుషార్థమును గలిగియున్నను 'దేవర' పదము షష్ఠీరూపము గలిగి ద్వితీయాతుల్యత్వముతో ద్రుతమును బొంది ప్రస్తుత సూత్రముచే ద్రుతలోపము కలుగఁగా నేర్పడిన సమాసము); ఇల్లేదొంగభయము (పంచమీ తత్పురుషము); రాముని బాణము (షష్ఠీరూపము, ద్వితీయా తుల్యత్వము, ద్రుతము, ద్రుతలోపము) మాటన్ (సప్తమికి ద్వితీయ, ద్రుతము, సమాసమున ద్రుతలోపము.) ఇవి వ్యధికరణ సమాసములు. సమానాధికరణమున సరసపు + (నుమ్మోచ్చతఃన్ (ద్రుతము) + వచనము, అని యుండఁగా ప్రస్తుత సూత్రము వలన ద్రుతలోపము గలిగి 'సరసపువచనము' అయినది. 'చేయు+ అతఁడు' -ఇచట 'చేయు' కళయైనయెడల'నుమ్మోచ్చతఃన్' అను సూత్రము చొప్పున 'చేయునతఁడు' అను రూపమేర్పడఁగా 'ద్రుతస్య సర్వత్ర లుక్' అను దానిని బట్టి ద్రుతలోపము కలుగును. అప్పుడు 'నఃస్యాత్' అనుసూత్ర

ము చొప్పున మఱల నకారము వచ్చుచున్నది. ద్రుతాంతమైన యెడల 'ద్రుతస్యసర్వత్ర లుక్నమాసేషు' అను ప్రస్తుత సూత్రముచొప్పున ద్రుత ము లోపించి తిరుగ 'చేయు + అతఁడు'అని నిలువఁగా 'నఃస్యాత్' అను సూత్రము చొప్పున మరల ద్రుతము చేరుచున్నది; ఏ పక్షమందయినను 'నఃస్యాత్' అను పాఠమే సరియగును. ఇట్లే, యితర సమాసములందును నెఱుం గవలెను. 'సర్వత్ర' అని సూత్రమునందున్నను ద్రుతలోపము సమాసము లందు సర్వత్ర నిత్యముగాఁ గలుగదు. ఉదా. తలంబ్రాలు, ఊరఁబంది, చిగురుఁగేలు, మొదలయినవి.

38. * నుమ్మోతఃసమాసములందు ఉత్తునకు (ఎల్లయెడల) 'నుమ్మ' కూడ వచ్చును. ఈ కార్య ముత్తునకుఁ బరుష సరళములు పరమగునపుడు గలుగునని కొందఱం దురుగాని యెట్టి హల్లుగాని యచ్చుగాని పరమైనను గలుగును. ('నుమ్' అను దాని యందు నుకార మిద్వర్ణము. 'మిదచోఽంత్యాత్పరః' అను పరిభాషను బట్టి పూర్వపదము తుది యచ్చుపై వచ్చి దాని కవయవముగా నకారము చేరు నని తెలియవలెను. ఈ నుమాగమముత్తుపై పదము పరమగునపుడేకాక 'తనము' అను ప్రత్యయము చేరునప్పుడును గలుగును. అమిశ్రసమాసమున స్త్రీసమముకంటె నుమాగమము గలుగునని యొకమతము. మువర్ణకమునకు వికారములగు 'పు,ఁపు' లపైఁగూడ నుమ్మ వచ్చును. ఉదా. గండుంగోయిల, తళుకుంజెక్కులు, మురువుండొక్కులు, సొగసుం దలిరులు, కులుకుంబలుకులు, తళుకుంగజ్జెలు, అలరుంజొంపములు, పొలుపుండాలు, సొగసుంబర్హము; తెనుఁగున్ వ్యాకరణము; సొగసుందనము, సరసపుంబలుకు, గరువపున్మారువు; మొద. - అదంత శబ్దములమీఁదను నీకార్యము గలుగును. తెల్లందనము, ఎఱ్ఱంజెఱువు, మొద. అందు, పట్టి, కూర్చి, విభక్తులు పరమగునపుడును నుత్తుపై నుమాగమమగునని యథర్వణుఁడు చెప్పెను. నన్నయకాలమున 'అందు' వర్ణకము పరమగునపుడు నుమాగమముగాక నవర్ణాగమమే తఱి చుగఁ గాన్పించుచున్నది. వసమునయందు మొద. పట్టి, కూర్చి, అను విభక్తి ప్రత్యయములు నన్నయకాలమునఁ గానరాలేదు. ఒకనేళ నుండినను వానికిఁ బూర్వమందు వచ్చునది యాగమమగు 'నుమ్మ' కాదు. ద్వితీయావిభక్తిపై వచ్చు ద్రుతమే యచట నిలుచుచున్నది.

39. * పరుషాణాం గసడదవాఃస్యుఃపదాద్వన్ద్వే. ద్వన్ద్వసమాసమందు పదముకంటెఁ బరమయిన పరుషములకు వరు సగా గసడదవలు (నిత్యముగ) నాదేశములగును: కూరగాయలు, అక్క సెల్లెండ్రు, టక్కుడొక్కులు, తల్లిదండ్రులు, ఊరువల్లెలు. "గసడదవాఃస్యుఃపదా

ప్రథమా మాత్రాత్' అను సూత్రముచేతనే ద్వంద్వసమాసమునఁగూడ గసడదవాదేశము సిద్ధించుచుండఁగా నీ సూత్రమువలన సమాసములలో ద్వంద్వసమాసములందే యీకార్యము గలుగునుగాని యితరసమాసములందు గలుగదని నిషేధించుట కీసూత్ర మావశ్యకమైనది.

40. * సామానాధికరణ్యే మూదన్తానాం టుగాగమోఽచి స్యాత్.

కర్మధారయసమాసములం దుదంత శబ్దముల కచ్చు పరమగునపుడు 'టు' గా గమమగును. కఱకు + అమ్మ = కఱకుటమ్మ; సరసపు + అలుక = సరసపుటలుక. అచ్చు పరమగునపుడు టుగాగము నన్నయ భారతమునఁ గాన రాలేదుగాని, శాసనములలో 'ఉట్పుటుంబల్లె' మొదలగుచోట్ల హల్లు పరమగునపుడు గానవచ్చుచున్నది.

41. * దారార్థేరేత ఉదపి రః.

'దారాః' అను నర్థముగల తెనుఁగుశబ్దమును 'ఆలు' అనుపదము పరమగునపుడు (సమాసమందు) పూర్వపదము తుదియత్తున కుత్తుగూడఁ గలుగఁగా, దానిపై రేఫాగమమును వచ్చును. 'అపి' ని ఉత్తుతోఁ గలిపి చదివిన యెడల సాధారణముగ నత్తున కుత్తు కలుగదనియు, అయినను గొన్నియెడల నది కలుగుననియు నర్థము చెప్పవలెను. అట్టియెడ దేశ్యశబ్దములందు తుదియత్తున కుత్తు సాధారణముగఁ గలుగదనియు, సంస్కృతశబ్దములపై తఱుచుగఁ గలుగుననియు చింతామణి హృదయమును గ్రహింపనలెను: పేదరాలు, బాలింతరాలు; గుణవంతురాలు; మొద. 'అపి' శబ్దమును 'రః' తోఁ గలిపి చదివినయెడల నుత్తు తప్పక వచ్చుననియు, రేఫాగమముగూడఁ గలుగుననియుఁ జెప్పవలెను. అప్పు డీసూత్రము తత్సమశబ్దములకు మాత్రము వర్తించును. 'అతః' అనుదానితోఁ గలిపి 'అపి' శబ్దమును బఠించినయెడల నద్వ్యతిరిక్తాచ్చులకుఁగూడ నుదాదేశముఁ గలుగునని యర్థము చెప్పవలెను: పాపజాతురాలు మొద. ఉదంతశబ్దములపై నుదాదేశమునకుఁ బ్రసక్తి లేదు: సొగసురాలు, గొడ్డురాలు. సూత్రమున 'దారార్థే' అనుటవలన 'ఆలు' శబ్దమునకు సమాసములందు 'భార్య' అనునర్థమును గ్రహింపవలెనని ధ్వనించుచున్నదిగాని దానిని 'స్త్రీమాత్రపరము' గ గ్రహింపవలెను. 'ద్రుతోత్థ్యోనః' అనునపుడు 'నః=న్' అని యెట్లు గ్రహింపవలెనో యట్లే యీ సూత్రమునఁగూడ 'రః=ర్' అని గ్రహింపవలెను.

42. * మోస్తు విభక్త్యేకవచనకే పుంవా.

ప్రకరణమును బట్టి కర్మధారయ సమాసమున నిభక్త్యేకవచనమందుండు మువర్ణమునకుఁ 'బుంపు' లు వచ్చును. 'తస్య సమాసే పుంవా'

(చూ. సూత్రము17) అనుపాఠముచిం**తామణి** నన్నయకృతమయినచో బ్రహ్మీ ప్తము. ప్రస్తుతసూత్రమునకుఁ గూడ నన్నయభారతమునఁ దగిన **యుదా** హరణములు గానరావు. వీనిపుట్టిన పాపంబువేళ (-ంపు?) మొద.

43. * ప్రథమలుగపి ద్వినులోఃఁ.

న్ను, ల్లు అను పదముల తుది ద్విత్వను, లు, వర్ణములలో మొదటి **ను,** లు, లకు లోపమును (సమాసమునందు) వైకల్పికముగఁ గలుగును. ఈ సూత్ర మున 'ద్వినుల్వోఃఁ' అనుటవలన 'న్ను, ల్లు' లు 'ను ను', 'లులు' ల సంయో గమువలనఁ గలుగుచున్నవని ధ్వనించుచున్నది గాని, వాస్తవముగ నవియట్లు గలుగలేదు. 'కన్ను, ముల్లు' అను నుచ్చారణక్రమము గల పదములను వ్రాఁతయందు 'కన్ను, ముల్లు' లుగ వ్రాయుట వ్రాఁతయందలి దోషము గాని వేఱుగాదు. 'కన్ను, ముల్లు' అను వ్రాఁత కనుక్ (క్?), ములుల్ (-ల?) అను నుచ్చారణక్రమము దెలుపుచున్నది. ఈ పదములందు రెండు **ను**-వర్ణ ములుగాని, రెండు లు వర్ణములుగానిలేవు; ఉన్నవనుకొనుట భ్రమ. 'కన్ను,' ముల్లు' అనువానిలోని మొదటి నకార లకారములకు సమాసములందు లోపముగూడఁ గలుగునని చెప్పబోయి సూత్రకారుఁ డిట్లు చెప్పియుండును. ప్రకరణములబట్టి కర్మధారయసమాసములందుకలుగు నీకార్యమునకు కన్ను దోయి, కనుదోయి; ముల్లుకంప, ములుకంప; కల్లుకుండ, కలుకుండ; మొద లగున వుదాహరణము లగును. 'అపి' శబ్దముచేత నే 'తల్లిదండ్రులు, తలి దం డ్రులు' మొదలగు ద్వంద్వసమాసములందును, ఇల్లుసేరెఁ, ఇలుసేరెఁ, మొదలగు వ్యస్త ప్రయోగములందును గూడ నీ కార్యము కలుగునని సమ ర్థించుకొనవలెను. 'విలుకాఁడు' మొదలగు వానియందు లోపము నిత్యము. 'న్ను, ల్లు' లంతమందుగల యన్నిపదములందును నీలోపము గలుగదు. అన్ను, చెన్ను, తన్ను (=తాపు), తెన్ను అనునవి 'అను, చెను, తను, తెను' లు గావు చెల్లు, పెల్లు, లు 'చెలు, పెలు' లుగ మాఱవు. ద్విత్వాక్షరములలో నిట్లొక హల్లు లోపించుట యుత్వవిశిష్టములగు న, ల, ల మీఁదనే కాక యితరహల్లుల మీఁదఁ గూడ నగును. నిప్పట్టి, నిప్పటి; తాయెత్తు, తాయెతు; రావుత్తు, రావుతు; దుమ్ము, దుము; కొఱ్ఱు, కొఱు; నువ్వు, నువు; పువ్వు, పువు; మొద లయినవి. ఉత్వవిశిష్టములగు ద్విత్వహల్లులందేకాక యితరాచ్చులతోఁగూడి యున్నవానియందును నీ లోపము కాన్పించును; చిన్న, చిన; నల్ల, నల; బిడ్డ, బిడ; పెద్ద, పెద; మువ్వ, మువ; చిట్టి, చిటి: పొట్టి, పొటి; రెడ్డి, రెడి; దో దుమ్మి, దోదుమి, నుయ్యి, నుయి; నెయ్యి, నెయి; జెట్టి, జెటి; తల్లి, తలి; నెత్తె నెతె; దివ్వె, దివె; మొద.

44. * ఇచ్చు విభక్త్యన్తిమస్య.

విభక్తి ప్రత్యయముల యంత్యాచ్చునకు మాఱుగ సమాసమునం దిత్తు కూడఁజేరును. ఈ కార్యము 'చేత, తోడ, వలన' లకు మాత్రము గలుగును. ఉదా. నీ చేతిప్రాపు, వానితోడి చెలిమి, దొంగవలని భయము. సూత్రము నందలి చకార మీ కార్యములకు బాహ్యళకత్వమును దెలుపును. చేత, తోడ వలన, ల వంటివే యగు 'చే, తో, కొఱకు, కంటె, లో' అనువాని కీ కార్యము గలుగదు. 'లోపల' వైఁగలుగును; లోపలి.

45. * జేరలి చ.

సప్తమ్యేకవచన ప్రత్యయము లని చెప్పఁబడిన 'అందు, ఇందు' లకు 'అలి' గాగమము సమాసమునందు గలుగును. 'జేఁ' అనుటవలన నవర్ణకమును కూడ గ్రహింపవలసి యున్నను నా ప్రత్యయముపై నలిగాగమము గలుగదు. అలిగాగమముతోడి రూపములు నన్నయభారతమునఁ గాని యాతని నాఁటి శాసనములందుగాని కానరావు. ఆ కాలమున 'ఉల' గాగమమే కానవచ్చుచున్నది. అందులవారు, ఇందులవారు, మొద. అలిగాగమము తోడి రూపము లర్వాచీనములు; ఉల గాగమముతోడి రూపములు సర్వసాధారణముగ నుండఁగా నలిగాగమముతోడి రూపములును గలవని సూత్రము నందలి 'చ' కారమువలన గ్రహింపవలసి యుండును. నన్నయయే చింతామణి కర్తయైనచో నలిగాగమముతోడి ప్రయోగములను జేయకుండుట విచిత్రమే.

46. ఔపవిభక్తికసంజ్ఞా వర్ణాష్టింట్యాదయో భవన్తీహ.

ఇచట (అనఁగా నాంధ్రభాషయందు) టి, ంటి, మొదలగు నౌప విభక్తిక సంజ్ఞలుగల వర్ణములున్నవి. ఆదిశబ్దముచే 'ఇ, తి' వర్ణములను గ్రహింపవలెను. కొన్ని వైకృతపదములపై ఇ, టి, ంటి, తి, అను వర్ణములను జేర్చిన పిదపఁ బ్రథమేతర విభక్తుల యేకవచనమున విభక్తి ప్రత్యయములను జేర్పవలెను. కావున నీ 'ఇ, టి, ంటి, తి' వర్ణముల కుపవిభక్తులను పేరు గలిగినది. ఏ పదములపై నుపవిభక్తి ప్రత్యయములు చేరునో యా పదము లౌపవిభక్తికములని చెప్పవలెను. కాని, యీసూత్రము 'ఇ, టి, ంటి, తి' వర్ణములకే ఔపవిభక్తికములను సంజ్ఞనిచ్చుచున్నది. ఉదా. కొలను, కొలని; నీరు, నీటి; ఇల్లు, ఇంటి; వాయి, వాతి; మొద.

47. *రుల్వాదేర్నామ్నాం స్యుస్తేహ విభక్తౌ సమాసే చ.

అవి (ఔపవిభక్తికవర్ణములు) ము, లు, మొదలగున వంతమందుగల శబ్దముల తుది వర్ణములకు విభక్తి ప్రత్యయము పరమగునప్పుడును సమాసములందును గలుగుట సుప్రసిద్ధము.

48. * వాతాస్మదో ర్ద్రుతస్య స్యాల్లుక్.

ఉదా. ఊరు, ఊరికి; కాలు, కాలికి; ఊరివారు, కాలినడక; ఏటినీరు, ఇంటిగోడ, వాతిబియ్యము, మొద.

ఆత్మన్, అస్మద్, అను సంస్కృత పదముల (కు సరియగు వైకృతపదముల) ద్రుతమునకు లోపము వైకల్పికముగ నగును.—ఆత్మన్, అస్మద్ అను పదములకు సరియగు వైకృత సర్వనామముల రూపములు హలంతపరిచ్ఛేదమున తెలుపఁ బడినవి. తెనుఁగు వ్యాకరణమును సంస్కృతమున వివరించుటవలననె న్నియో సందేహములకుఁ దావేర్పడుచున్నది. (1)సంస్కృతమునందలి 'ఆత్మన్' శబ్దమునకు చింతామణి ప్రకారము తెనుఁగునరూపము 'తాను' అగును, 'తానున్' అను రూపమేర్పడి ద్రుతము లోపింపఁగా 'తాను' అని మఱల నిలుచును. (2) అస్మచ్ఛబ్దమునకుఁ దెనుఁగున సరిపోవు రూపములు 'మా' మన, అనునవి రెండు గలవు. ఇవి ద్రుతప్రకృతికము లనుట యసందర్భము; సూత్రకారుఁ డీ రూపములనుగాక 'నా' అను రూపమునే యుద్దేశించి యుండును. కాని, 'నా' అనునదియు తెనుఁగున ద్రుతప్రకృతికము కాదు. అయిన నాతఁడుద్దేశించినది 'నా' అనుదాని ప్రథమైకవచనరూపమైయుండును. అది యేది? 'ప్రథమాయా ఏ దస్మదః', దేశ్యా దస్మచ్ఛబ్దా త్సుజసో న్నమ్నాస్తృ, అను సూత్రముల ప్రకారము 'ఏను' అను నేకవచనరూపమును, ఏము అను బహువచనరూపమును ప్రథమావిభక్తియం దేర్పడును. వీనిలో 'ఏను' నుమాత్రము మనము స్వీకరింపవలయునని చింతామణియాశయమై యుండును. ఇది ద్రుతప్రకృతికము గావున 'ఏనున్' అనుదాని తుది ద్రుతము లోపింపఁగా సంధియందు 'ఏను' అనిమాత్రము నిలుచును.

ఇట్లుండఁగా సంధియం దచ్చు పరమగునపుడు 'ఏనున్ + ఇప్పుడు=ఏనునిప్పుడు; ఏను+ఇప్పుడు = ఏనిప్పుడు; తా(?)నున్ + ఇప్పుడు=తా(?)నునిప్పుడు; తా(?)ను+ఇప్పుడు=తానిప్పుడు' అను రూపములును (2) హల్లులలోఁ (i) బరుషములు పరమగునపుడు 'ఏనున్+పలికితి = ఏనుమ్బలికితి, ఏనున్బలికితి; ఏను+పలికితి = ఏనువలికితి; తా(?)నున్+పలికె= తా(?)నుమ్బలికె, తా(?)నున్బలికె; తాను+పలికె=తానువలికె; అను సంధిరూపములును; (ii) స్థిరవర్ణములు పరమగునపుడు, ఏనున్+భరించితి = ఏనుమ్భరించితి, ఏనుమ్భరించితి; ఏను+భరించితి=ఏనుభరించితి; తా(?)నున్+భరించె= తా(?)నుమ్భరించె, తా(?)నున్భరించె; తా(?)ను+భరించె=తాను భరించె అనునిట్టి రూపములును గలుగును. 'ఏను విదప డిగియెద' అనుచోట్ల గలుగు గసడదవాదేశము నీవిధముగనై న సాధింపవచ్చును. చింతామణివలన సాధింపఁదగిన రూపము లివియైయుండఁగా వ్యాఖ్యాతలు 'నేఁ జదివితి, నే వచ్చితి, తాఁజదివె' తావచ్చె, మొదలగు

రూపములను సాధింప నెంచుట చింత్యము. చింతామణి యట్టి రూపముల నిష్పత్తిని దెలుపలేదు. 'కవిభల్లక్షి క్రియాణామ్' అను మొదలగు సూత్ర ముచేత 'తా(?)ను, నేను,' పదములతుది యుత్వములోపించినను మిగిలిన నకార పుఁ బొల్లు ద్రుతమనుటకుఁ జింతామణియం దాధారములేదు. తాన్, నేన్, అను రూపములలోని నకారపుఁ బొల్లు లోపించుటకును జింతామణియందు గతి కాన్పింపదు.

49. * వాక్యాస్థగతపదానాంచ.

వాక్యాంతమున నిలిచిన ద్రుతప్రకృతిక పదముల ద్రుతమునకును లోపము వైకల్పికముగ నగును. ఉదా. వాఁడువచ్చెన్, వాఁడువచ్చె.

50. * నలడాదే రన్త రుతశ్చ.


(పద) మధ్యమందుండు న, ల, డ, మొదలగు వర్ణములమీఁది యుత్వమునకును లోపము (వైకల్పికముగా) నగును. ఉదా. పునుక, పున్క; చిలుకఁ చిల్క; కడుపు, కడ్పు; -ఇతర హల్లులమీఁది పదమధ్యోకార లోపమునకు: పెటులు, పెట్లు; నెత్తురు, నెత్రు; విదురుచు, విద్రుచు; చప్పుడు, చప్డు; కప్పురము, కప్రము; అబ్బురము, అబ్రము; పముజు, పంజు; చెయువు, చెయ్వు; కూరుకు, కూర్క; మాఱుపు, మార్పు; తెవులు, తెవ్లు; సాళువము, సాళ్వము; మొదలగునవి.

కొన్నియెడల నీ కార్యము గలుగదు. తగులు, మిగులు; మొద.

51. * అన్యేషాం ప్రయోగమహితానామ్.

(కవులచే గ్రంథములందును, జనులచే వ్యవహారమునందును) ప్రసిద్ధ ముగఁ బ్రయుక్తములగు పదముల యుత్తునకేకాక పదమధ్యగతములగు నిత రాచ్చులకును లోపము (వైకల్పికముగా) నగును:— ఉదా. అత్తునకు లోపము. ఉంగరము, ఉంగ్రము; పట్టనము, పట్నము; ఇంటరము, ఇంట్రము; బొండలము, బొండ్లము; కొలఁది, కొల్ది; పొత్తరము, పొత్రము; మొద. ఇత్తునకు లోపము: పొగడిత, పొగ్డ; విడియము, విడ్యము; ముత్తియము, ముత్యము; పెండిలి, పెండ్లి; పెనిమిటి, పెన్మిటి; మొద.

ఇది సంధి పరిచ్ఛేదము.



శ్రీః

ఆంధ్రశబ్దచింతామణిః.

వ్యుత్పత్తిపరిచ్ఛేదః.

---

1. డు, ము, వు, ల వఃి ప్రథమా స్యాత్.

డు, ము, వు, లు అనునవి ప్రథమావిభక్తి యగును. (ప్రథమావిభక్తిని దెలియఁజేయు ప్రత్యయముల నుట)—'డు, ము, వు, ల వఃి' అనునది సమాహారద్వంద్వసమాసముగాఁ దీసికొనవలెను. సమాహారద్వంద్వమయి నయెడల సమాసము నపుంసలింగైకవచనమున నుండవలెను. ఇతరేతరయోగద్వంద్వమైనచో 'ప్రథమాఃి న్యుఃి' అని యుండవలెను. ఈ సూత్రము సంస్కృతసంప్రదాయమునకుఁ దప్పినది.

2. * కూర్చి ల, ను, నయో భవేద్ద్వితీయా తు.

ద్వితీయ యన్ననో కూర్చి, ల, ను, ని అను విభక్తి ప్రత్యయములను గలది యగును. ఈ సూత్రముగూడ సంస్కృత సంప్రదాయమునకుఁ దప్పినది. 'కూర్చి, ల, ను, ని భవేత్' అనికాని, 'ద్వితీయాస్తు' అనికాని సూత్రమును సవరింపవలసియుండును. దీనిలో 'కూర్చి' అనునది నన్నయభారతమున లేదు; ఈ గ్రంథరచనమున కనంతరము చాలకాలమువఱకు నాంధ్రకావ్యములందు గాన్పింపదు. ఇందు 'తు' అనునది నిరర్థకము; పాదపూరణము కొఱకుఁ జేరినది.

3. తో, చేత, తోడ, చే, చ తృతీయాయాఃి

తో, చేత, తోడ, చే, అనునవి కూడ తృతీయా (విభక్తి) కగును. ఇందు 'చ' కు ప్రయోజనము కానరాదు. తో, చేత, తోడ, తో, లు గాక యింకను ను ప్రసిద్ధములగు తృతీయావిభక్తి ప్రత్యయము లున్నయెడల నీ 'చ' సార్థకమగును; మెయిన్, మైన్; చేసి; కొని; మొదలగునవి తృతీయార్థమున నున్నను నవి ను ప్రసిద్ధములు గావు.

4. కొఱకు, కై, చతుర్థ్యాఃి స్తఃి.

కొఱకు, కై, (అనునవి) చతుర్థికగును (చతుర్థీవిభక్తి ప్రత్యయము లనుట.) వీనిలో 'కొఱకు'ను నన్నయ వాడలేదు. అతనికాలపు శాసనము లందును నది. కానరాదు. 'కై' అనుదాని కొకటిరెండు ప్రయోగము లున్నను

వానిని 'కు+అయి' అని ఛేదముచేయవచ్చును. ఆ స్థలములం దచ్చునకే ప్రా ధాన్య మిూఁ బడినది; - కాబట్టి 'కై' కూడ చతుర్థీవిభ క్తి ' ప్రత్యయముగ నన్నయ యంగీకరించియుండఁడు.

5. * పట్టి, వలన,కంటే, ఇతి పఞ్చమి.

పట్టి, వలన, కంటె, అనునవి పఞ్చమి (యందు వచ్చు ప్రత్యయములు)

ఇందు 'పట్టి' అనునది నన్నయ రచించిన భారతమందుగాని, యాతని కాలపు శాసనములందుగాని కానరాదు. (చింతామణి నన్నయకృతమా?); కంటే అని దీర్ఘముగఁజెప్పట యార్యాగీతిగణములు చెడకుండుటకు. సంస్కృ తములో ఛందోబద్ధముగా లేనుఁగువ్యాకరణమును రచించినప్ప డిట్టి పొర పాట్లు తీఁతవ్యములు. సూత్రమునందు 'పఞ్చమ్యాఁ' అని యుండవలెను.

6. * అథ లోపల, కి, కు, యొూ, క్కాన్యా.

పిమ్మట లోపల, కి, కు, యొక్క, అనునవి యన్య (షష్ఠీ) విభ క్తిప్రత్య యము (లగును).

'అథ' అనుపదము పాదపూరణార్థము. 'అథాతోబ్రహ్మ (ధర్మ) జిజ్ఞాసా' లోని 'అథ' వంటిదికాదిది. మంగళార్థమని కొంద ఱనుకొందురుగాక. 'లోపల' ను జెప్పి 'లో' ను విడుచుట యెందుకో తెలియదు. 'తోడ, తో; చేత,చేలను సూత్రకారుఁడు చెప్పియున్నాఁడుగదా.— 'యొక్క'ను షష్ఠీవిభ క్తి ప్రత్యయ ములలో నేలచేర్పనలెనోకూడఁ జింత్యము; అది కావ్యములలోఁ గానరాదు; వ్యవహారమున లేదు. వ్యాఖ్యానములందు మాత్రము లేనుఁగు తెలియని సంస్కృతపండితులు కొందఱు వాని నుపయోగించుట కలదు.—సూత్రమున 'షష్ఠీ' అనుటకు 'అన్యా' అనుట గణసౌకర్యార్థము. ఈ 'అన్య' పదమునే ' విషయనిమిత్తాదిజా తష్టై వాన్యా' అనుసూత్రమున 'స ప్తమీ విభ క్తి' పరముగా నుపయోగింపఁబడినది.— 'యొక్కాన్యా' అని సంధిచేయుట విచా ర్యము. 'యొక్కా అన్యాయాఃఁ' అనవలసియుండెను. ఏమిచేయను? వ్యాకరణ మును సంస్కృతములోనే వ్రాయవలెను; ఆర్యాగీతులలోనే వ్రాయవలెను. సంస్కృతాంధ్రపండితులు వీని నార్షప్రయోగములందు రేమో.

7. అం ద్విందు నాస్తు స ప్తమీ.

అందు, ఇందు, న, లన్ననో స ప్తమీ(విభ క్తి ప్రత్యయములు).

'ఇందు' ప్రత్యయమెట్లగునో తెలియదు. 'రామునందు' అనునట్లు ' రామునిందు' అని నన్నయ వాడుచుండెనని పండితులు వాదింతురేమో. 'జే రలిచ' అను సూత్రముతోసము 'ఇందు' ఇందు చేరినదని సమర్థించుకొన

వలెను. నన్నయకాలమున ' అలి' గాగమము లేదని యింతకుముందు చెప్పఁబడినది-'తు' నిరర్థకము; '(ద్వితీయా) తు' వంటిదే.—సప్తమ్యాం'అనవలెను.

* 8. ఓ యీ త్యామన్త్రణం చ వికృతౌ స్యాత్.

'ఓయి' అని పిలుచుటగూడ వికృతియందు (తత్సమేతరములపై) అగును.

'ఓయి' అను నామంత్రణ సంజ్ఞను నన్నయ వాడలేదు. దీనిని విభక్తి ప్రత్యయములలోఁ జేర్చి యేలచెప్పవలెనో తెలియదు. రామోయి! రాముఁడోయి ! అని నన్నయకాలమున పిలుచుచుండిరందురా ? ' చ ' కారమును బట్టి 'ఓయి' తోఁబాటు మఱికొన్ని ప్రసిద్ధములగు (చింతామణి చెప్పినట్టి) ఆమంత్రణ సంజ్ఞలుండెడివందురా? అయిన నవి యేవి? వానినేల చింతామణి వివరింపలేదు.

9. స్త్రీ పశు జడాన్వినా న్యే మహదాఖ్యాం.

స్త్రీ వాచకములు, పశువాచకములు, జడవాచకములు నగు పదములు దప్ప తక్కినవి మహత్తు లను పేరుగలవి.

ఈ సూత్రమందు 'పశు' అను పదము 'తిర్యక్కు'ల కన్నిటికి నుపలక్షణమనవలెను. లేకున్నఁ బక్షులను సరీసృపములను, మత్స్య, భేకాది జంతుజాలమును, కీటకములను దెలుపు పదములనుగూడ మహద్వాచక పదములనవలసియుండును. గుణవాచకపదములను గూడ స్త్రీ పశు జడవాచక పదములతో సూత్రమునఁ బరిగణనము చేయవలసియుండును. సూత్రమున మనుష్యులలోఁ బురుషులను దెలియఁజేయు పదములు మహద్వాచకములనియు, మహద్వాచకములుగానిపదము లమహద్వాచకములనియు జెప్పిన బాగుండెడిది. మానవ పురుషత్వారోపణము చేయఁబడిన ప్రాణులను జడపదార్థములను దెలియఁజేయు పదములును మహద్వాచకములే యనవలయును; ఉదా. గరుడుఁడు, హనుమంతుఁడు, జాంబవంతుఁడు; సూర్యుఁడు, చంద్రుఁడు, సముద్రుఁడు, మేఘుఁడు; పులియఁడు, బూచిగాఁడు; జన్నఁడు, నీలఁడు, దేవుఁడు,రాక్షసుఁడు, మొదలయినవి. మహదమహత్సంజ్ఞలు సంస్కృత వ్యాకరణసిద్ధములు కావు గనుక ప్రత్యేకముగ వాని నేర్పఱుపవలసివచ్చినవి.

10. తద్విశేషణాశ్చాపి.

వాని (మహద్వాచకపదముల) విశేషణములుగూడను (మహద్వాచకములే). ఉదా: రాముఁడు నుగుణాభిరాముఁడు; సీత జనకపుత్రి; తాత మంచివాఁడు. మొద.

11. మహతోఽత ఉద్ విభక్తా.

విభ క్తిప్రత్యయము పరమగుచుండఁగాఁ (దత్సమము) అకారాంత (పుంలింగ) మహదాద్యాచక శబ్దము తుది అత్తున కుత్తు ఆదేశమగును: రామ-రాము. ఈకార్యము తత్సమపదములమీఁదనే కలుగును.

12. మహతస్సార్ధ్వ జనితో భవే త్సంసి.

పుంలింగమునందుండు మహదాద్యాచకమగు నిదంతముకాని (తత్సమ) పదము ప్రథమైకవచనమున డుఱ్ఱు అగును. (జిత్తునాంధ్రశబ్దచింతామణి నిర్వ చింపలేదు. జిత్తు బిందుపూర్వకమగు నను నాంధ్రవ్యాకరణ పరిభాష చింతా మణికిఁ బూర్వమందుండియు నుండును.) ఉదా: రాముఁడు, శంభుఁడు. మొద

13. ఆమ న్త్రణ సుజనో స్సఁ క్రమేణ చా దార దాగమా వ న్తే.

సంబోధన ప్రథమైకవచనమునందు హ్రస్వ అకారమును, దీర్ఘాకార మును, ప్రథమా బహువచనమున 'ఆర' అను హ్రస్వఅకారమందుగల ప్రత్యయ మును నంతాగమములుగ వచ్చును. 'క్రమేణచాత్' అనుదానిని 'క్రమేణ చ+అత్' అని కాని, క్రమేణ చ+ఆత్, అనికాని విడఁదీయవచ్చును. తపర కరణము చేయుటవలన హ్రస్వాకారమో, దీర్ఘాకారమో, సూత్రకారోద్ది ష్టమై యుండును; కాని, యీరీతిగా గోడమీఁది పిల్లివాటముగ సూత్రరచన చేయుట సూత్రలక్షణమగు నసందిగ్ధతకుఁ దోడ్పడదు. గాని, 'ఆరత్' అని 'ఆర' వైఁ దపరకరణము చేయుటవలన 'ఆరా' అను నాగమమును నిషేధించి నట్లే యగుచున్నది. సూత్రమువలన 'రాముఁడ, 'రాములార, శంభుఁడ, శంభు లార', అను రూపములు సిద్ధించుచున్నవి, రాముఁడా, శంభుఁడా, అనువానిఁ బోలిన రూపములును సిద్ధించుచున్నవని యనుకొనవచ్చును. 'రాములారా' అను నిట్టి రూపములు సిద్ధింపవు. ఈ యాగమము అమహదాద్యాచక పదముల మీఁదఁగూడఁగలుగును: వనమ (-మా?). వనములార; తరువ (-వా), తరువు లార; మొదలయినవి. వైకృతపదముల మీఁదఁగూడ నీ యాగమములే వచ్చును: మేఁక (-కా), మేఁకలార; చెట్ట (-ట్టా), చెట్టులార; మొద. 'అని తః' అను పదము పూర్వసూత్రమునుండి యనువర్తించుచున్నది. అనిదంత ములపై ననుటవలన నెదంతములగు 'కన్నె, ఒంఱె, ఱోడె' మొదలగువాని నేకవచనమున నెట్లు పిలువవలెనో తెలియరాదు; వానికి బహువచనమున లుపర్ణముపై ఆరదాగమము వచ్చును. కన్నెలార, ఒంఱెలార, ఱోడెలార, మొదలయినవి. తేలు, తేల, తేలా (?); తేళ్లు, తేళ్లార (?); ఎద్దు, ఎద్ద (-ద్దా?), ఎడ్లార (?).—ఇట్టిచోట్ల నెట్లు పిలువవలెనో చింతామణినిబట్టి నిర్ణయింపలేము. 'అనితః' అని పూర్వసూత్రమునుండి యనువర్తింపక పోయినయెడల 'హరియు

(-యా)' అను మొదలగు సంబోధన ప్రథమైకవచన రూపము లేర్పడును; అనువర్తించినయెడల హరి, (-రీ); హరులార, మొదలగు రూపములకుఁ జింతామణియందు దిక్కులేకుండను.

14. లుజసో లశసోఽలాన్తాత్.

లకారాంతముకాని పదము ప్రథమాబహువచనమున లువర్ణకమును, ద్వితీయా బహువచనమున లవర్ణకమును (వచ్చును)—ఈ సూత్రము తత్సమ వైకృతపదములకు రెంటికిని వర్తించును. రాములు, రాములన్; హరులు, హరులన్; శంభులు, శంభులన్, దాతలు, దాతలన్; గుణవంతులు, గుణవంతులన్; స్త్రీలు, స్త్రీలన్; నూటలు, మాటలన్; పాములు, పాములన్; గేఁదెలు, గేఁదెలన్; మొద. 'లు జసః' అనుటవలన జస్సున్స్థానమున 'లు' వర్ణకము వచ్చునని యర్థము; అందుచే 'లు' అనునది ప్రథమా బహువచనమున వచ్చు ప్రత్యయమని తెలియుచున్నది. 'డుములువలఁ ప్రథమాస్యాత్' అను సూత్రమున లువర్ణము ప్రథమావిభక్తి వర్ణకముగ నింతకుముందే తెలుపఁబడినది. ఈ సూత్రమున నది ప్రథమాబహువచనమునందు వచ్చునని ప్రత్యేకింపఁబడినది. అందువలన 'డు, ము, వు', ప్రథమైకవచనమున వచ్చునని తేలుచున్నది. ఇఁక 'లశసః' అనునప్పుడు 'శస్సు' స్థానమున 'ల' వర్ణము వచ్చునని వ్యాఖ్యానము చేయవలెను. అప్పుడు ద్వితీయా బహువచనమున రామశబ్దమునకు 'రాముల' అని నిలుచును. ఇది ద్రుతప్రకృతికము గావున 'రాములన్' అని యగును. 'కూర్చి, ల, ను, ని', లు ద్వితీయావిభక్తి వర్ణకములుగఁ జింతామణి చెప్పుటచేతను, వానిలో 'ల' వర్ణమును ద్వితీయా బహువచనమునకుఁ బ్రత్యేకించుటచేతను, మిగిలిన 'కూర్చి, ను, ని', లేకవచనమునందు మాత్రము వచ్చునని చెప్పవలసి వచ్చును. నకారపుఁబొల్లే ద్రుతముగావునను, ప్రత్యయముపై మఱలఁ 'బ్రత్యయముచేరుట కూడదనుట వైయాకరణ సంప్రదాయ మగుటచేతను 'రాములను' అనుఁగానిఁబోలు రూపములు చింతామణి ప్రకారము సిద్ధింపవు. 'అలాన్తాత్' అనుటవలన బెజవాడ యుద్ధమల్లుని శాసనములోని 'మలినురు' అను రూపమునకు గతి కలుగదు. ఈ సూత్రము వైకృతపదములకును వర్తించుచున్నయెడల 'బలియురు' మొదలగు రూపములకు గతిలేదు.

15. లాన్తా త్తు రురా తయోర్ణ్యమేణన్తః.

లాంత పదమున కన్ననో యా రెంటికిని (లు, ల వర్ణకములకు) రు, ర, లు వరుసగ నగును. బాలుఁడు, బాలురు, బాలురన్; 'లాంత' మనుటవలన నతివ్యాప్తికలుగుచున్నది: అనలురు, అనిలురు, మొదలగు బహువచనరూపములు లేవు. లాంతమనఁగా నెట్టి యచ్చుతోఁగూడినదో స్పష్టముకాలేదు. అది దీర్ఘు

పూర్వమగు నదంత మహద్వాచక తత్సమ లకారమని కొంద ఱందురు. కాని, సూత్రముచలన నీ విషయము స్పష్టముకాదు. అట్లనుకొన్నచో మల్లురు, మల్లురన్, దయాళుఁడు, దయాళురన్, మొదలగురూపము లీ సూత్రముచలన సిద్ధింపవు.

16. ని రమో మహతామ్.

మహద్వాచక పదములకు ద్వితీయైకవచనమున ని వర్ణకము వచ్చును: రాముని (న్), శంభునిన్, రంగనిన్, మాలనిన్, అల్లునిన్ మొదలయినవి. ని వర్ణము డుమంత శబ్దములమీఁదనే వచ్చును; కావున తాతను (న్) అన్నను (న్), మామను (న్), మొదలగువానియందు రాదు.

17. లు క్ప స్యా త్.

(ఆ నివర్ణమునకు) లోపముకూడ నగును. 'చ' కారము బాహుళకత్వ మును దెలుపును: రాముఁన్, శంభుఁన్, బలియుఁన్, మొద. వైకృ తాదంత డుమం తములం దుత్తున కుత్తుకలుగనప్పుడు నివర్ణమునకు లోపము కలుగదు. ఉదంత వైకృత డుమంతములపై నివర్ణలోపము వైకల్పికము: అల్లునిన్, అల్లున్; తమ్ము నిన్, తమ్మున్ మొద.

18. కర్మప్రవచనీయకే కూర్చి,
కర్మప్రవచనీయార్థమున 'కూర్చి' (యనునది వచ్చును.)

సంస్కృతమున 'అను, ఉప, ప్రతి, పరి, అభి, అధి, ను, అతి, అపి' అనునవి యుపసర్గగతిసంజ్ఞికములయినను ద్వితీయా విభక్త్యంత రూపముపైఁ జేరి కర్మమును స్పష్టముగఁ బ్రకటించుచుఁ గర్మప్రవచనీయసంజ్ఞను బొందు చున్నవి. అవి కర్మప్రవచనీయములుగ నుపయోగింపఁబడినప్పు డవ్యయములై క్రియలయర్థముతో నన్వయించుచుండును. ఉదా. నదీ మన్వవసితా సేనా=సేన నది వెంబడివిడిసియున్నది; అనుహరిం సురాఃసురలు హరికంటె హీనులు; ఉప హరిం సురాఃసురలు హరికంటె హీనులు: వృక్షం ప్రతి(-పరి,-అను)విద్యో తతేవిద్యుత్ = మెఱపుచెట్టువంక (-ప్రక్క,- వైపు) మెఱయుచున్నది; భక్తో విష్ణుంప్రతి (-పరి-అను) = విష్ణునియెడ (- వంక,- యందు) భక్తుఁడు; హరిం ప్రతిఃలక్ష్మీ = లక్ష్మీ హరిపాలు; వృక్షంవృక్షంప్రతి (-పరి అను) సిఞ్చతి=చెట్టు చెట్టును తడుపుచున్నాఁడు. హరిమభి వర్తతే = హరివంకఁ దిరుగుచున్నాఁడు. భక్తో హరిమభి = హరియెడ (-వంక) భక్తుఁడు; దేవం దేవమభి సిఞ్చతి = దేవతను దేవతను అభిషేకించుచున్నాఁడు; నుసిక్తం భవతా = తాము బాగుగా నభిషేకించినారు; అతిదేవాన్ కృష్ణః = కృష్ణుఁడు దేవతల కధికుఁడు; అపి స్తుయా ద్విష్ణుమ్ = విష్ణునిగూడ స్తుతింపఁగలఁడు; మొదలయినవి.

పై వివరణమునుబట్టి కర్మ ప్రవచనీయకము లనునవి సాధారణముగఁ గర్మమును దెలుపు పదముల ద్వితీయా విభక్త్యంతరూపములపైఁ జేరుచుండు ననియు, తాము మాత్రము విభక్తి ప్రత్యయములు కావనియుఁ దెలిసికొన వచ్చును. కాని చింతామణి 'కూర్చి' ని ద్వితీయా విభక్తి ప్రత్యయముగాఁ దెలుపుచున్నది. అట్లు చెప్పుట వైయాకరణ సంప్రదాయ విరుద్ధము. 'కూర్చి' యెప్పుడును ద్వితీయా విభక్త్యంతపదములమీఁదనే వచ్చుచుండుటచే దానికిఁ గర్మ ప్రవచనీయ సంజ్ఞ తగియున్నది, కాని యది ద్వితీయా విభక్తి 'ప్రత్యయము' కానేరదు. 'కూర్చి' అను నొక్కదానినే కర్మ ప్రవచనీయార్థమునఁ జెప్పి, తత్తుల్యములగు 'వంక, ఎడ, అందు, వెంబడి, ప్రక్క, వైపు, పట్టి, చేసి' మొదలగు వానినిగూడఁ గర్మ ప్రవచనీయ సంజ్ఞికములుగ నుదాహరింప కుండుట చింత్యము.

19. మహతో నిత్తా విభక్తా టాదౌ వచనద్వయే కర్మేణస్తః

మహదాద్యాచక పదములకంటెఁ బరముగ తృతీయ మొదలుకొని యుండు విభక్తి ప్రత్యయములు చేరునపుడు (వాని ప్రాతిపదికములపైఁ దొలుత) నేక వచనమున 'ని' అనునదియు, బహువచనమున 'ల' అనునదియు (నాగమాక్షరములుగ) వచ్చును. తృతీయాదివిభక్తులందు ప్రత్యయములు చేరుటకుముందు ప్రథమేతర విభక్తి ప్రాతిపదికముపై నేకవచనమున 'ని' అనునదియు, బహువచనమున 'ల' అనునదియు నాగమములుగఁ జేరునని యర్థము. ద్వితీయైక వచన బహువచనములందు క్రమముగా 'ని, ల' అనునవి ప్రత్యయము లగుచుండఁగా నవి తృతీయాదులం దాగమవర్ణము లగుచున్నవని యభిప్రాయము: రామునిచేత, రాములచేత; మొద. ఏకవచనమున 'ని' గాగమము వైకల్పిక మని సూత్రమువలనఁ దెలియదు గాన 'రాముచేత' మొదలగు రూపములును గలవు. ఈ సూత్రమునందలి 'మహతః' అను పదము డుమంతములగు తత్సమ వైకృత మహదాద్యాచక పదములకే చెల్లును.

20. టాది విభక్తౌ ని న్యేకే.

తృతీయాద్యేక వచనములందు నిగాగమము లేదని కొంద(అందురు). రామునిచేత, రామునికొఱకు, రామునికంటె, రామునికి, రామునియందు, అను నిగాగమముతోడి రూపము లుండవనియు 'రాముచేత' మొదలగు రూపములే యుండుననియు నొక మతముగలదని యభిప్రాయము. కొంద అనుట వలన చింతామణికిఁ బూర్వమం ధ్రవ్యాకరణములు గలవని స్పష్టమగుచున్నది.

21. నామన్త్రణే డు జిత్యన్యే.

సంబోధన (ప్రథమైక వచనమున డు మంత శబ్దములపై) డుబ్బు చేరదని యితరు (లందురు.) అనఁగా 'రామ!' అను నిట్టి రూపమేకాని,

రాముఁడ' అను దానినిబోలు రూప ముండదని కొందఱు యభిప్రాయమని సూత్రము చెప్పుచున్నది.

20, 21 సూత్రములందలి కార్యములు చింతామణి కర్త కిష్టములో కావో స్పష్టముకాలేదు.

22. టా స శ్చేతఃఁ.

తృతీయావిభక్త్యేక బహువచనముల రెంటను చేత వర్ణకమగును— 'టాస్' అను ప్రత్యాహారము ప్రాకృత వ్యాకరణమునను సరించియున్నది. 'తో, చేత, తోడ, చే, చ తృతీయాయా' అనిచెప్పి మఱల 'చేత'ను గూర్చి సూత్రించుట ప్రథమా ద్వితీయా విభక్తి ప్రత్యయములుగా నిరూపింపఁబడినవానిలోఁ గొన్ని యేకవచనమందును గొన్ని బహువచనమునందును జేరుచుండఁగా, తృతీయైక బహువచనముల రెంటను చేత వర్ణకమే చేరునని చెప్పుటకు. తృతీయావిభక్తి సంస్కృతమునం దేయే యర్థములందు వచ్చునో యా యర్థములలో (సహార్థమునందు తప్ప) దక్కినయర్థములందు చేత వర్ణకము వచ్చునని సూత్రకారుని యభిప్రాయము. ఆ యర్థములందెల్ల తెనుఁగున చేతవర్ణకము వచ్చునాయనువిషయము విచార్యము. 'చే'వర్ణకమునుగూర్చి చింతామణిప్రత్యేకముగఁ దెలుపకున్నను నదియు 'చేత'యను నర్థమునందే వచ్చునని తత్కర్తయాశయమై యుండును.

23. జేసఁ కైకొఱకూ.

చతుర్థీ విభక్తి యందు కై, కొఱకు' అనునవి (ప్రత్యయములుగ) వచ్చును. కై, కొఱకు, లను నన్నయవాడలేదనియు, నాతనికాలపు శాసనములందయినను, నవి కానరావనియు నింతకుముందు తెలుపఁబడినది.

24. జసి స ఉచ్యతే వలనఁ.

పంచమికేకబహువచనముల రెంటను వలన వర్ణకము చెప్పబడుచున్నది.

25. నఁ కా.

'కు' వర్ణకము పరమగుచుండఁగాఁ బ్రథమేతర విభక్త్యేకవచనప్రతిపదికమువై నగాగమ మగును. ఇంతకుముందు తృతీయాది విభక్త్యేకవచనమున 'ని' గాగమ మగునని చెప్పఁబడినది. ఈ సూత్రముప్రకారము 'కు' వర్ణము పరమగునప్పుడు 'ని' గాగమము రాదనియు, నగాగమ వచ్చుననియుఁ దెలియుచున్నది. రామునకు, శంభునకు, గురునకు, తమ్మునకు, అల్లునకు మొద. అదంతపదములకడ డుజ్జు పరమగునపు డుత్తున కుత్తుచేరునట్టియు, నుదంతమంతములైనట్టియు పదములమీఁదనే యీ 'న' గాగమము కలుగును.

షష్ఠియందు 'కు' వర్ణకము పరమగునపుడే నగాగమము కలుగును: కి, యొక్క, లో, లోపల అనునవి చేరునపుడు 'ని' గాగమమే కలుగును. రామునికి, రాముని (యొక్క), రామునిలో, రాముని లోపల.

26. జసఙి కు రనితామ్.

ఇదంతములుకాని పదముల షష్ఠ్యేకబహువచనముల రెంటను కు వర్ణకము వచ్చును. ఇందువలనఁ బై సూత్ర వ్యాఖ్యవలన నేర్పడిన 'రామునికి, శంభునికి', మొదలగురూపములు కలుగవని తెలియుచున్నది. ఈ సూత్రము తత్సమవైకృత పదము లన్నిటిని జెల్లును: రామునకు, శంభునకు, దాతకు, తాతకు మొద.

27. అందు జిపఃి.

సప్తమ్యేక బహువచనముల రెంటను 'అందు' వర్ణకముచేరును. 'మహతో నిలో' అను సూత్రముచేత నిగాగమము : రామునియందు, శంభుని యందు, మగనియందు. 'టాది విభక్తౌ నిర్నే త్యేకే,' 'నుమ్చాతఃి' అను సూత్రములవలన 'రామునందు, శంభునందు మొద. తక్కినచోట్ల నాగమము లేకుండ దాతయందు, తాతయందు, మూటయందు, చెట్టునందు మొద.

28. నవిభక్తినా మిందు.

దగ్గఱగా నున్న (వస్తువులను దెలుపు పదముల) కిందువర్ణకమగును— 'ఇందు' అనునది ప్రత్యయము కాదని యింతకుముందు చెప్పఁబడినది.

29. తోడ సహార్థే టాసఃి.

తృతీయైక బహువచనముల రెంటను సహార్థమున 'తోడ' వర్ణకము వచ్చును.—తృతీయా విభక్తికి సంస్కృతమునఁగల యనేకార్థములలోసహార్థక మొకటి; ఆ యర్థమున 'తోడ' వర్ణకము వచ్చునని యర్థము. తక్కినయర్థము లందు 'చేత' వర్ణకమగునని సూత్రకారుని యభిప్రాయము.— సహార్థమున 'చేత' వర్ణకముచేరుటయుఁ గలదు. కత్తిచేత నఱికెను. కత్తితోడనఱికెను.— సూత్రకారుఁడు 'తో' వర్ణకమును తృతీయా విభక్తిప్రత్యయముగఁ జెప్పియు దాని యుపయోగమును బ్రత్యేకముగ వివరింపకుండుట యది 'తోడ' యర్థమందే వచ్చునను నభిప్రాయముతో నైయుండును.

30. పట్టీతి తు పఞ్చమీ గుణే హేతౌ.

'పట్టి' యనునదన్నో పంచమియందు గుణము, హేతువు, అనుసర్థము లందు వచ్చును. జాడ్యముంబట్టి (గుణము) మంచమెక్కెను; జ్ఞానముంబట్టి (హేతువు)మోక్షముకలుగును; మొద. 'పట్టి'వర్ణకము నన్నయకాలమునఁ గాన

రాదని యింతకుముందు దెలుపఁబడినది. 'పఞ్చమీ' అనుటకు 'పఞ్చమ్యాఃఅని కాని 'ఙ సి నఃఅనికాని యనవలసియుండెను.

31. కంటే ఽ న్యారాదాదేః.

'అన్య, ఆరాత్' మొదలగు నర్థములందు 'కంటె' వర్ణకము పంచమ్యర్థమున నేక బహువచనములందు వచ్చును. 'కంటే' అని దీర్ఘముచెప్పుట గణములుసరిపోవుటకు; తెనుఁగు వ్యాకరణమును సంస్కృతమునందును ఛందోబద్ధముగ వ్రాయుటవలన ననర్థమిది. "అన్యారా దితర ర్తే దిక్శబ్దాం చూ త్తర పదాజాహియు క్తమ్" అని పాణిని సూత్రము:

కృష్ణునికంటె నన్యుఁడు (భిన్నుడు, ఇతరుఁడు); వనముకంటెదగ్గఱ (దూరమున); 'ఋతే' అనునర్థమునఁ దెనుఁగున: బంచమిరాదు: కృష్ణుఁడుతప్ప); గ్రామముకంటెఁబూర్వము: ఫాల్గునము చైత్రముకంటెఁ బూర్వము (కాని) కాయముయొక్క పూర్వము); గ్రామముకంటె వెనుక; గ్రామముకంటె బయట, మొద.

32. లోపల నిర్ధారణోద్భవా షష్ఠీ.

'లోపల' వర్ణకము నిర్ధారణార్థమునఁ బుట్టిన షష్ఠీ(ప్రత్యయము).

సూత్రమున 'ఉద్భవా' యనుట గణముకోసము; నిర్ధారణోద్భవాయాఃషష్ఠ్యాఃఅనియుండవలెను. 'అందు' వర్ణకమును గూడ నిర్ధారణార్థమున నుపయోగింపవచ్చును; అయినను జింతామణి దానిని సప్తమీప్రత్యయముగఁ దెలుపుచున్నది. 'అందు' అను నర్థమున 'లోపల'వర్ణకము నుపయోగింపవచ్చును; అయినను నది షష్ఠీప్రత్యయముగఁ జెప్పఁబడినది. నిర్ధారణార్థము లేకున్నను నన్నయ 'లో,లోపల'లను వాడియున్నాఁడు. అవి ప్రత్యయములు కావనియు 'అంతర్' అను నవ్యయము నర్థముగల దేశ్యపదములనియు నహోబలుని తలంపు.

33. యొక్క చ శేషే షష్ఠీ.

సంబంధార్థమున 'యొక్క' అనుప్రత్యయము షష్ఠియందువచ్చును. 'యొక్క'కు కావ్యములందుగాని, వ్యవహారమునందుగాని ప్రయోగము లేదని యింతకుముందు చెప్పఁబడినది.

34. విషయనిమిత్తాదిజా తత్రై వాన్యా.

అట్లే ఇతరమైన 'న' అనుసప్తమీ ప్రత్యయమును విషయనిమిత్తాద్యర్థములందు వచ్చును.—ఈ సూత్రమున కహోబలుఁడు "విషయనిమిత్తాద్యర్థజా అన్యా విభక్తిఃసప్తమీత్యర్థఃతత్రైవ తేన ప్రకారేణ ప్రథమాంతత్వలక్షణేన తిష్ఠతీత్యర్థఃఆదిశబ్దేన సత్యర్థప్రధాన సప్తమీ గ్రాహ్యా" అనివ్యాఖ్యా

నము వ్రాసినాఁడు. తక్కినవ్యాఖ్యాత లందఱు నతఁడు చెప్పినరీతినే చెప్పియున్నారు. కాని, 'అన్యా' అనుపదము సప్తమీ ప్రత్యయమగు 'న'వర్ణకమును మాత్రము దెలియఁజేయునని తలంపవచ్చును. ఈ పరిచ్ఛేదమున సూత్రకారుఁ డవలంబించిన సూత్రరచనా విధానక్రమమునుబట్టిచూడ మొదల తత్తద్విభక్తులందువచ్చు ప్రత్యయములను సాముదాయకముగఁజెప్పి, పిదప నాయాప్రత్యయములలో నేవి యేయేయర్థముల నుపయోగపడునో వివరించియున్నాఁడని బోధపఱచికొనవచ్చును. ఇంతవఱకును నన్నివిభక్తులందలి యన్ని ప్రత్యయములను గూర్చియు సూత్రకారుఁడు తెలిపియున్నాఁడు; ఇఁకమిగిలిన యన్యప్రత్యయము 'న'అనునది. ఇదిగాక యింతవఱకును మహాద్వాచకానిదంతపదములపైఁజేరు ప్రత్యయములను గూర్చియే తెలుపఁబడినది. దీనితరువాతి సూత్రమునుండియుఁ బ్రకరణము మాఱుచున్నది. కావున మహాద్వాచక పదములపై 'న' వర్ణక మెప్పుడుచేరు ననునదియే ప్రస్తుత సూత్రవిషయమనుటకుసందేహములేదు. అది మహాద్వాచకపదములపై నెట్లు చేరునో చెప్పనెంచి యవి 'విషయమునన్, నిమిత్తమునన్, కారణమునన్, కృతమునన్,మూలమునన్' మొదలగు నవర్ణకయుత నప్తమ్యంత పదములతోఁ గలసియుండునని యీసూత్రమున సూత్రకారుఁడు వివరించియున్నాఁడు; నీకృతమునఁ (శాసితరి త్వయి) గౌరవాన్వయ మకిల్బిషకీర్తిఁ బ్రకాశితంబగున్ (ఆర. I. 51); మొద.

35 స్యాదమహతాం విభక్తౌ సోశ్చ ము.

అమహద్వాచకాదంత (తత్సమ)పదములకు విభక్తి పరమగుచుండఁగాఁ బ్రథమైకవచనమున మువర్ణకముకూడ వచ్చును: ఫలము, వనము, మొద. (ఇందు 'చ'కారము ఛందస్సు కొఱకు.)

36. తదుపరి ముబూ ప్రాచామ్.

ప్రాచీనుల మతమున (నా ముపర్ణకముపై మఱల) ము, బు, అనునది (చేరును)— ఇందువలన 'ఫలమును, ఫలముబు; వనమును, వనముబు' అనురూపములేర్పడును. ఇట్లుండఁగా 'కవిభల్లప్రై' రిత్యాదిసూత్రముచేత మొదటిమువ్వముమీఁది యుత్వము లోపించి 'వనమ్ము, వనమ్బు; ఫలమ్ము, ఫలమ్బు; అనురూపములు కలుగుచున్నవి.

37. సోర్లుగితః.

ఇత్తుకంటెఁబరమైన ప్రథమైకవచన ప్రత్యయమునకుఁ లోపము(కలుగును.) హరి+డుజ్ = హరి; మొద.

38. ఉ దృహాత్వే.

బహువచనమున నిదంతశబ్దముల యిత్తున కుత్తువచ్చును; హరి+లు =హరు+లు=హరులు మొద.

39. సంబుద్ధౌ నాత్.

సంబోధనమున (18-వ సూత్రమునఁజెప్పఁబడిన) అ (ఆ?)త్తు చేరదు: హరి ! మొద.

40. ఇతాం జసఃకి శ్చ.

ఇదంతశబ్దముల షష్ఠ్యేకవచనమున 'కి'వర్ణకముగూడ వచ్చును. హరికి. (ఇందు'చ' కారము ఛందస్సుకొఱకు.)

41. టాడా వితో నసిః స్యాత్.

తృతీయా ద్యేకవచనములందు (19-వ సూత్రమునఁజెప్పఁబడిన) నిగాగమము కలుగదు. 'రామునికి' అనునట్లు 'హరినికి' అని కాదనుట.

42. ఈదన్తా ఇద్వా దేవ కృతహ్రస్వాఃస్యాఃస్యాఃస్య

46. డుజ్ మహత్సదానాం వా.

(ఉదంత తత్సమ పదములపై) డుజ్జు వైకల్పికముగ (వచ్చును.) శంభుఁడు, శంభువు; గురుఁడు, గురువు మొద. ఓదంత తత్సమ మహదాద్యచ్ఛ పదములు లేవు.

47. డు జతౌ తు నప్లుత స్స్యా త్సంబుద్ధా వి త్యుతాం విదుఃకేచిత్.

ఉదంతశబ్దములకు సంబోధన ప్రథమైకవచనమునఁ జెప్పఁబడిన డుజ్, అత్, అను ప్రత్యయములు చేరవనియు, (వానితుది యుత్వమునకు) ప్లుతము వచ్చుననియుఁ గొందఱు తెలిసికొందురు. అనఁగా, శంభుఁడా, తరువా, అను నిట్టి రూపము లుండవనియు, శంభూ 3, తరూ 3, మొదలగు రూపములు కలుగుననియుఁ గొందఱు చెప్పుదురని యభిప్రాయము. ఈ మతము చింతామణికర్త కిష్టమో యిష్టముకాదో విశదము కాలేదు.

48. దీర్ఘాణాం హ్రస్వఃస్యాత్.

(సంస్కృతదీర్ఘాజంతశబ్దములు తత్సమము లగునపుడు వాని తుది) దీర్ఘమునకు హ్రస్వమగును: మాలా, మాల; నదీ, నది; యవాగూఃయవాగువు, మొద.

49. న చ దేశ్యపదే.

దేశ్యపదము తుది దీర్ఘమునకు మాత్రము హ్రస్వము కలుగదు. (సూత్రమున 'చ' కు బదులు 'తు' ఉండవలెను. నన్నయకాలమున దీర్ఘాంతములగు దేశ్యపదముల కుదాహరణములు కానరాలేదు.

50. న చైకవర్ణేఽపి.

సంస్కృతమందలి దీర్ఘాంతములయి యేకవర్ణము గలిగిన పదముల తుది దీర్ఘమునకును హ్రస్వము కలుగదు: స్త్రీ, శ్రీ, మొద.

51. డా బవిధాత్రాదే రుః.

'విధాతృ' మొదలగుశబ్దములఁదప్పఁ దక్కిన ఋదంత శబ్దముల తుది ఋత్తునకు 'డాప్' (ఆ) వచ్చును: దాతృ, దాతా; పితృ, పితా; మాతృ, మాతా; స్వసృ, స్వసా; రఫితృ, రఫితా. మొద. దీర్ఘమునకు హ్రస్వము కలిగి 'దాత, పిత, మాత, స్వస, రఫిత' మొదలగు రూపము లేర్పడును.

52. తస్య చ వా.

దానికి (విధాత్రాది గణమునకు) డాప్పు (ఆ) వైకల్పికముగ (వచ్చును.) విధాతృఁడు, విధాత; మొద. ('తస్య' అనునది 'అవిధాత్రాదేః' అనుదానితో నన్వయించుచున్నను ప్రకరణమును బట్టి 'విధాత్రాదేః' అని క్లిష్టాన్వయము జేసికొనవలెను.)

53. తావుభౌ రమేశ సమౌ.

ఆ రెండును (వరుసగా) రమా, ఈశ, అను శబ్దములను బోలియుం డును. ('తావుభౌ' అనునప్పుడు అవిధాత్రాదులు, విధాత్రాదులు నని స్పష్ట మగు నర్థము వచ్చుచున్నను 'డాబంతరూపములు, అడాబంతరూపములునునని క్లిష్టార్థమును జేసికొనవలెను.) సంస్కృతమున ఋదంతములై తత్సమము లగునప్పుడు డా బంతములయిన రూపములు రమా శబ్దమువంటివియు, అడా బంతములు ఈశ శబ్దమువంటివనియుఁ దెలియవలెను. దాత; విధాత, విధాతృ డు, ఈ కార్యములు దీర్ఘాణాం హ్రాస్వో స్యాత్, నుహత స్నోర్ధ్వ జనితో భవే త్సంసి' అను సూత్రములచేతనే సిద్ధించుచుండుట చేతఁ బ్రస్తుతసూత్ర మనావశ్యక మగుచున్నది.

54. క్వచి దమహతోఽపి డుజ్ స్యాత్.

ఒకయెడ నమహత్తులకంటెఁ గూడ డుజ్జు వచ్చును; పులియఁడు, బూచిగాఁడు, నీలఁడు, జన్నఁడు. (ఇవి జంతువులపేళ్లు.) ఇట్టిపేళ్లు నన్నయకాల మున నున్నందు కుదాహరణములు కానరాలేదు.

55. ఏకాదే రమహతాం చ డా వు న్న.

ఏకాదిగణమునందలి పదములకును నమహద్వాచక పదములకును డువర్ణకము పరమగుచుండఁగా, దాని ప్రాతిపదికమందలి తుది యుత్తున కుత్తురాదు. ఒకఁడు, అతఁడు, ఇతఁడు, గండఁడు, మనుమఁడు, మగఁడు, మొదలయిన వేకాదులు; కత్తళఁడు, కైరఁడు, జన్నఁడు, నీలఁడు మొదలగున వమహద్వాచకములు. 'ఒకఁడు'ను నన్నయ మహద్వాచకముగ వాడలేదు.

56. స్త్రీత్వ బహుత్వ నురాదే రసమాసే.

నురాది గణనుందలి పదములు సమాస గతములు కానప్పుడు, స్త్రీత్వ మును బొంది (అనఁగా స్త్రీసమములై) బహుత్వమం దుండును. (చింతామణి కర్త నేరక యార్యాగీతులలో సూత్రరచన నారంభించినాఁడు. 'నుర' శబ్దము నకుమాత్ర మసమాసమందు స్త్రీత్వ బహుత్వములు కలుగునని చెప్పుట యాతని యభిప్రాయము. గణము కుదురక 'నుర' శబ్దమును 'నాది' శబ్దము తోఁ గలిపి సమాసము చేసినాఁడు. కాని' ఆది' శబ్దమువలన గ్రహింపఁ దగిన నుర శబ్దమును బోలు పదములు లేవు—'స్త్రీత్వ బహుత్వే' అని సూత్రమునం దుండవలెను; కాని యిట్లన్నచో గణభంగము కలుగును. 'స్త్రీత్వ బహుత్వ సమాసే' అని గణముల కొఱకు వ్రాసిన నర్థమే యుండదు. వ్యాఖ్యాత లెట్లో పాట్లుపడి 'నురలు', భూనురుఁడు, భూనురులు అను రూప

ములను సాధించుకొనవలెను. యోధ, శుంఠ, మొదలగువాని నీ సూత్రమున కుదాహరణములుగఁ గొంద ఱిచ్చియున్నారు. అట్లుచేయుట తగదు.

57. లు గ్భవే తు క్కాశాదే రోన్నఃఁ.

కుశ, మొదలగు పదము లనుహాత్తులుగనుక వానికిఁ బ్రథమైక వచన ము-వర్ణము రావలెను. కాని, వాని కీసూత్రముచలన మువర్ణము లోపిం చుచున్నది: కుశలు, దర్భలు; కుశాదులను నుదాదులఁజేర్చిన నీ సూత్ర మనావ శ్యక మగును; కాని, సూత్రకర్త యట్లు చేయక కుశాదులకుఁ బ్రత్యేక సూత్రమును గల్పించి యున్నాఁడు; అందుచేత 'స్త్రీత్వ బహుత్వే' అను సమాస మీ సూత్రములోని కనువర్తింపదు. కావున నేకవచనమున 'కుశ, దర్భ' అను నేకవచన రూపములును సిద్ధించుచున్నవి. ఇది వికల్పమును విధించు సూత్రముకాదు. కావున కుశము, దర్భము, అను రూపము లుండఁ గూడదు. కాని, శబ్దరత్నాకరమున 'కుశము' అను రూపము చేరినది. 'కుశ' అను పదము 1. స్త్రీ లింగము, ఆకారాంతము = త్రాడు; దీనికి 'కుశ' యను తత్సమరూపము మువర్ణ లోపముచేఁ గలుగలేదు; దీర్ఘమునకు హ్రస్వము కలిగినది. 2. నపుంసకలింగము, అకారాంతము=నీళ్లు; ఈ యర్థమున మువర్ణ మును బహువచన లువర్ణమును జేరి 'కుశములు' అను రూపమేర్పడవలెను. 3. పుంలింగము, అదంతము, అమహద్వాచకము = కుశద్వీపము, త్రాడు, దర్భ; దీనికి 'కుశము' అను తత్సమ రూపము గలుగును. ప్రస్తుత సూత్రము 'దర్భ' యను నర్థముగల కుశ శబ్దమునకు మాత్రము వర్తించునని సూత్ర కారుని యభిప్రాయమై యుండును. దానికి కుశ, కుశము, కుశలు, కుశములు, అను రూపము లేక బహువచనములందు కలుగుచున్నవి. కాని, యీ సూత్రము, కుశము, కుశములు, అను రూపములను నిషేధించుచున్నది. అహోబలుఁడు కుశాది గణమున హంస, కుశ, దర్భ, దూత, చరిత, చరిత్ర, భ్రమ, అభిలాష, విజృంభణ, అశ్రిత, పులక, అలక, తరంగ, వేగ, కుండ, పనస, స్ఫురణ, ఘోష మొదలగువానిని జేర్చినాఁడు. వీనిలోఁ 'దర్భ' శబ్ద మునకు నిత్యముగ ములోపము గలుగును: దర్భ, దర్భలు. (దర్భము, దర్భ ములు అను రూపములులేవు.) దూత శబ్దము నీ గణములో నేల చేర్చవలెనో తెలియదు; ఇది జనశబ్దమువంటిది కావున, కుశాది గణములో జేరునని యహో బలుఁడు చెప్పుటయందలి యభిప్రాయ మేమో తెలియదు. 'జన' అని ప్రథ మైకవచన రూపముగాని, 'జనలు' అను ప్రథమాబహువచన రూపము గాని, 'దూతము' అను రూపముగాని యుండునని యాతని యభిప్రాయమా? సూత్రమున 'మోర్లుక్' అని యున్నదిగాని, 'సోర్లుక్' అని లేదు. అతఁడు 'వేగ, కుండ'లను గూడ నీ గణమునఁ జేర్చుట ప్రమాదమే. 'వేగ, వేగలు,'

అనురూపము లుండవు, 'కుండము' అను నర్థమున 'కుండ' అను తత్సమపద ముండదు. వైకృతపదమగు 'కుండ' కైనను 'కుండము' అను నర్థము లేదు. ఈ సూత్రమువలన కుశాదుల మువర్ణ లోపము నిత్యమని తెలియుచుండఁగా నహోబలుఁడు 'సోర్లుక్' అనక 'మోర్లుక్' అనుట యీ విధి యనిత్యమని వింత వ్యాఖ్యానమును జేసియున్నాఁడు. అట్టి యభిప్రాయము గలవాఁడగుట చేతనే యాతఁడు కుశాది గణమున నిత్య వికల్ప ము-లోపము గల వివిధ పదములను గుశాది గణమునఁ జేర్చియున్నాఁడు.

58. షష్ఠీ విశేషణానాం ప్రథమా స్యాత్.

షష్ఠీ విభక్తి ప్రత్యయముతోఁ గూడిన పదములకు విశేషణములయిన పదములు ప్రథమావిభక్తి యందుండును: ఉదా. అనేక పురాణ పుణ్య కథా కథన దక్షుండు వ్యాసశిష్యుండైన రోమహర్షణునకుఁ బుత్రుండ (ఆది. I. 28); నన్నయ యీ రీతిగా 'అయిన', 'అగు' మొదలగు ధాతుజ విశేష ములతో వ్యవహితములయినప్పుడే షష్ఠీవిశేషణములకుఁ బ్రథమా విభక్తిని వాడియున్నాఁడు. 'అనఘచరితుఁడు రఘునందనునకుఁ బ్రణతి' అనునిట్టి ప్రయోగముల నాతఁడు చేయలేదు. ప్రథమయగుట షష్ఠీ విశేషణములకే కాక యితరవిభక్తులయందున్న పదముల విశేషణములకును గలుగును: నుగుణాభి రాముఁడు రాముని(లో) (-వలన, -కంటె, -యందు.) మొద.

59. వ్యవహితాశ్చ సర్వే న్యుఃఽ.

ప్రథమ యందున్న యన్ని విశేషణములకును వాని విశేష్యముల కును మధ్యమున మఱికొన్ని పదములును రావచ్చును ఉదా. రాముఁ గొలిచెద నుగుణాభిరాముఁన్; ఈ సూత్రము ప్రయోజనము తెలియదు; సంస్కృత మునను విశేష్య తద్విశేషణములు వ్యవహితములుగ నుండవచ్చును గదా.

60. వికృతౌ చ స్త్రీలింగాఃఽ స్త్రీలింగక సర్వనామధేయాఃఽ స్యుఃఽ.

ఆంధ్రభాషయందును తత్సమ 'స్త్రీవాచక' స్త్రీలింగ శబ్దముల విశే షణములును స్త్రీలింగమునందే యుండును; సీత భక్తవత్సల; ద్రౌపది మహా పతివ్రత; మొద. క్రింది సూత్రమున నమహతీవాచక పదములను వేర్కొ నుటచే నీ సూత్రము మహతీవాచకపదములకే వర్తించును. తత్సమ స్త్రీ వాచక పదములకే కాక, తత్సమేతర స్త్రీవాచక పదముల తత్సమ విశేషణ ములును స్త్రీలింగమునందే యుండును. 'పాలమున్నీటి కూఁతురు పద్మహస్త.

61. ఉభయవిధ మమహతీనామ్.

మహతీవాచకములు కాని, తత్సమామహద్వాచకపదముల తత్సమ విశేషణములు స్త్రీ లింగములుగఁ గాని, నపుంసకలింగములుగ గాని, యుండ

వచ్చును: పద్మలత మనోహర (-ము); (వైకృత పదములు మహతీతరా మహాద్వాచకము లగునపుడు మాత్రము వాని తత్సమ విశేషణములు నపుం సక లింగమందే యుండును.)—'అమహతీనామ్' అనుటవలన మహద్వాచక ములును, మహతీతరామహాద్వాచకములును నని గ్రహింపవలసి యున్నను సూత్రకారుని యాశయమున మహద్వాచక పదముల కీసూత్రముతో బ్రసక్తిలేదు. మహతీత రామహద్వాచకములను మాత్ర మీ సూత్రము వలన గ్రహింపవలెను.

62. నియత స్త్రీ ప్రత్యయస్తు సర్వాసామ్.

కాని, అన్ని స్త్రీలింగ శబ్దములకును వాని వానికి నియతములైన స్త్రీ ప్రత్యయములే చేరును. అనఁగా నాయా శబ్దములకు సంస్కృత వ్యాకరణ మున స్త్రీలింగ శబ్దములకు విహితములగు టాప్, జీప్, జీష్, మొదలయిన ప్రత్యయములు చేరును. అవి దీర్ఘములయినచోఁ దత్సమము లగునపుడు హ్రస్వములగును: సీత సర్వాభీష్ట ప్రదాత్రి; రామకృప సంతాపహారిణి; మొద.

63. ఇతరత్ర చ ద్వితీయా.

అజంత సంస్కృతనపుంసకలింగ శబ్దములై మహన్మహతీవాచకములగు పదములకును అజంత పుంలింగములై మహతీతరామహద్వాచకములైన పద ములకును, వాని సంస్కృత ద్వితీయైకవచన (తుల్య)రూపములు ప్రథమైక వచనమున నిలుచును: మిత్రము, కలత్రము, వృకీము. "స్యా దమహతాం విభక్తౌ సోశ్చ ము"అను సూత్రమువలన'మిత్రము' మొదలగు మహద్వాచక పదములు సిద్ధింపవు. 'దార' శబ్ద మమహద్వాచక మగుటచేత, నాసూత్రము వలన 'దారము' అను ననిష్టరూపము సిద్ధించును. 'ఇతరత్ర చ' అనుటవలన నింత వఱకు ననుక్తములగు పదములకు ప్రథమైకవచన రూపసిద్ధి యీసూత్రము వలనఁ గలుగుచున్నది. సూత్రమందలి 'చ' కారమువలన 'దార' శబ్దమునకు 'ము'వర్ణము కలుగదని యూహింపవలెను.

(సూత్రమందలి 'ఇతరత్ర' అనుదానికి 'ద్వితీయేతర విభక్తియందు' అని యర్థముచేసి, ద్వితీయేతర విభక్త్యర్థమున ద్వితీయా విభక్తి నచ్చునని యహోబలుఁడు వ్యాఖ్యానించి, 'హేతిని నఱకెన్,' 'హేతిచేత నఱకెన్'; 'అయోధ్య నున్నవాఁడు, అయోధ్యయందున్నవాఁడు' అను నుదాహరణముల నిచ్చియున్నాఁడు. ఈ కార్యమేకాక తక్కినయిట్టి యితరకార్యములును,ననఁగా నాకవిభక్త్యర్థమున మఱియొకవిభక్తివచ్చుట 'అన్యస్యాపి క్వచి ద్భవేచ్ఛాన్యా' అను పాలంతపరిచ్ఛేదమందలి సూత్రముచే సిద్ధించుచున్నది. కావున, నీ

సూత్రమున నొక్క ద్వితీయకుఁ బ్రత్యేకముగ విధిని గల్పించుట నావశ్యకముగఁ దోచుచున్నది.)

64. తస్యాఃప్రథమా చ జడపదానాం స్యాత్.

జడవాచకపదములకుఁ గలిగిన యా ద్వితీయారూపమునకే ప్రథమా విభక్తిత్వముగూడ గలుగును: రాజు రథమెక్కెను (రథము నెక్కెను); వృక్షమునాఁటెను (వృక్షమును నాఁటెను; మొదలయినవి.)ఇట్టి కార్యము మువర్ణాంతములగు మహన్మహతీవాచకపదములకుఁ గలుగదు: మిత్రమునడిగెను (ఈయర్థమున 'మిత్ర మడిగెను' అని యనఁగూడదు.); కలత్రము నడిగెను. (ఈయర్థమున 'కలత్రమడిగెను' అని యనఁగూడదు.) కావుననే జడపదములకు మాత్ర మీకార్యము కలుగునని సూత్రకారుఁడు వచించెను.

65. స్తోఽ వావౌ శైనావోఃశ.

శై, నౌ, అను పదములకుఁ బ్రథమైకవచనమున వాని తుది యచ్చులకు వరుసగా ఓ, అవ, అనున వాదేశములుగ వచ్చును: రో, నావ.

66. స్త్రీవ ద్ధ్రాఃశ.

'గ్లౌ' అనుశబ్దము తత్సమమగునపుడు స్త్రీలింగశబ్దములకువలెనే కార్యమగును. 'అనుతాం స్త్రియాం' అను వక్ష్యమాణ సూత్రముచే 'గ్లౌ' శబ్దముపైఁ బ్రథమైకవచనమున విభక్తిప్రత్యయములోపించి 'గ్లౌ'అనిమాత్రము నిలుచును.

67. భూదివోస్తు జ్ఞా యత్తత్.

భూ, దివ్, అను శబ్దములకు సంస్కృతమునఁగల సప్తమ్యేకవచన రూపమే తెనుఁగునఁ బ్రథమైకవచనరూప మగును: భువి, దివి.—'భువి, దివి' అను రూపములను నన్నయ ప్రథమైకవచనమున వాడినట్లు గానరాదు: భువిన్, దివిన్, అని సప్తమ్యర్థమునందు మాత్ర మవి ప్రయోగింపఁబడునేమో. 'హృద్, సరస్' శబ్దములును భూ, దివ్, శబ్దములవంటివే: హృది. సరసి; ఇవి సప్తమ్యంతరూపములు; వీనిని దొల్లింటికవులు సప్తమియందే ప్రయోగించియున్నను రానురానవి ప్రథమయందును వాడఁబడఁజొచ్చినవి.

* ఇంతవఱకును సూత్రరచనను తత్సమపదరూపనిష్పత్తి ప్రధానముగా సాగించి యిఁక దత్సమేతరరూపములఁగూర్చి చింతామణికర్త వివరించుచున్నాఁడు.

68. వాఽయిరవు ర్వక్తమా.

అయి, అవు, అనునవి వైకల్పికముగ వక్తమము (ఐ,ఔ)లగును.

'వాఽయ్యవ్యూ వక్యితమా' అని సూత్రముండవలెనేమో. సూత్రమునకు సంస్కృతశబ్దమునందలి ఐ, ఔ; లు గలపదములు తద్భవము లగునప్పుడు వాని ఐ, ఔ, లు 'అయి, అవ్' అని వరుసగ నవ్వుననికూడ నర్థము చెప్ప వచ్చును. అయిన=ఐన; మయిల=మైల; సయిదోడు=సైదోడు; కయిత=కైత; అవ్వును=ఔను; తవ్వుడు=తొడు; సవ్వురు = సొరు;—కైకేయి = కయికేయి, కయిక; వ్యవహారమునఁ దత్సమైకారౌకారములను అయి, అవ్ లుగ నుచ్చరించుట సర్వసాధారణము: సయింధవుడు, చయిత్రము, తయిలము; సవ్యము, కవ్యటిల్యము, గవ్వురనము, దవ్వుర్బల్యము, పవ్వురుషము, మవ్వునము; మొద.

69. ఉర్దన్వ్యే రః.

ఋకారాంతశబ్దముల తుది ఋకారమునకు ద్వ్యంద్వసమాసమందు తెనుఁగున రేఫ మాదేశమగును. ఈసూత్రము "క్షత్రియవంశ్యులై భువిని గావఁగఁ బుట్టిన ... మాంధాత్ర రఘుఋతీశులు" అను నన్నయరచిత పద్యమందలి 'మాంధాత్ర' అను రూపమును సాధించుటకుఁబుట్టినది. కాని, 'మాంధాత్ర రఘుఋతీశులు' అనుపాఠము తప్పయియుండును. 'మాంధాతృరఘుఋతీశులు' అనుపాఠమే చాల వ్యాఁతప్రతులయందు కాన్పించుచున్నది, 'మంధాతృ' అనుపాఠము సంయుక్తాసంయుక్త ప్రాసమున కుదాహరణమగును. అట్టిప్రాసము ద్రావిడచ్ఛందస్సంప్రదాయమునకు విరుద్ధముకాదు. ఈసూత్రము సరియైన దైనయెడల 'మాత్రపితలు, మాత్రపిత్రులు, మాతాపిత్రులు, పిత్రపుత్త్రులు, భ్రాత్రస్వస్రలు, మొదలగు నెన్నో భాషాసంప్రదాయ విరుద్ధ రూపము లేర్పడును.

70. క్వచి ద్గకారో వః.

ఒక్కయెడ గకారము వకారమగును. వకారము గకారమగునని కూడ నీసూత్రమున కర్థముచేయవచ్చును. వైశాఖ, వేసఁగి, వేసవి (ఇది గకారమువకారమగుట కుదాహరణము); పగ్వాళము, పవడము, పగడము (ఇది వకారముగకారమగుట కుదాహరణము.) తెనుఁగున 'ఇరువురు, మువ్వురు, నలువురు, ఏవురు, ఆర్వురు, ఏడ్వురు, అను 'వ' కారముతోడి రూపములు ప్రాచీనములు; ఇరుగురు, ముగ్గురు, నలుగురు, ఏఁగురు (ఐదుగురు), ఆఱుగురు, ఏడుగురు, అను గకారముతోడి వర్ష్యాచీనములు.

71. స్వస్రాన్నామ్నిఁ కుఙ్ నో ర్బహువచనే.

నువర్ణాంత వైకృత శబ్దములకు బహువచన (లువర్ణ)ము పరమగు నపుడు 'ను'వర్ణమునకు బిందుపూర్వక కువర్ణమాదేశమగును: కొలను, కొలఁకులు; వలను, వలఁకులు; మొద.

72. కుత్వచిన్నలోపశ్చ.

(ఆ నువర్ణాంతశబ్దములలోఁ గొన్నిటికి బహువచన లువర్ణము పరమగు నపుడా) నువర్ణమునకు లోపము కూడఁగలుగును; మీను, మీలు; పేను, పేలు; చేను, చేలు; మొద. సూత్రమునందలి 'చ' కారమువలన 'మీఁకులు, పేఁకులు, చేఁకులు' అను ననిష్టరూపములును నేర్పడుచున్నవి కాని, సూత్ర కారుఁ డట్టి రూపము లుండునని యభిప్రాయపడి యుండఁడు.

73. సలలో ర్బిందుయుతోడు ర్వా లులయోఃః.

లు వర్ణముతోఁగూడిన లకారమునకు (అనఁగా పదములమీఁదనుండు -ల్లు అను సంయుక్తాక్షరమునకు (బహువచన సంజ్ఞలగు) లుల లు పరమగు చుండఁగా 'ల్లు' కు బిందువుతోఁ గూడిన డువర్ణము వచ్చును. ఇల్లు + లు = ఇండు + లు = ఇండులు, మొదలయినవి. 'కుత్రచిత్' అనునది పూర్వ సూత్రమునుండి యనువర్తించుచున్నది గనుక 'రెల్లు' = గడ్డి; కల్లు = మద్యము; పల్లు = పల్లము మొదలగు పదముల కీకార్యము కలుగదు. ఇది వైకల్పికత్వమును దెలుపు సూత్ర మనుకొని కొందఱు ఇల్లులు, విల్లులు మొద లగు రూపములు నున్న వందురు, అట్టి రూపములు వ్యవహారమున లేవు. 'గోకులమిల్లులు' మొదలగు కవి ప్రయోగములు కృతకములు. సూత్రము నందు 'బిందు' వను దానికిఁ బూర్ణబిందువని యర్థము చెప్పవలెను.

74. ఉల్లు గపి తయోర్గి పరతఃః.

(ఆ బహువచన లు ల వర్ణములు) పరమగుచుండఁగా (ఆదేశముగా వచ్చిన డు వర్ణము మీఁది యుత్తునకు లోపముగూడఁ గలుగును: విండులు, విండ్లు; ఇండులు, ఇండ్లు; మొద.

75. నిత్యం దారాదేశ్చ స్యాల్లో ర్లులయో రుశా చ తత్స్థఃః.

దారార్థకమగు ఆలు శబ్దము యొక్కయు నట్టి యితర శబ్దములయుఁ దుదినుండు లు వర్ణమునకును (పై రెండు సూత్రములందు చెప్పఁబడిన కార్యము, అనఁగా బిందుయుత డు వర్ణము బహువచన లు ల వర్ణములు పర మగునపుడు కలుగుటయు, నాడు వర్ణమీఁది యుత్తునకు లోపము గూడఁ గలుగుటయు) నిత్యముగ సంభవించును. ఇది గాక (యీ శబ్దముల విషయ మున) బహువచన లు, ల వర్ణకములకు రు, ర, అనునవియు క్రమముగ నాదేశము లగును. ఆలు, ఆండ్రు, ఆండ్ర్; కోడలు, కోడండ్రు, కోడం డ్రన్ మొద. సూత్రమందు 'నిత్యం' అనుటవలన 'ఆండురు, కోడండురు' మొదలగు రూపము లుండవనియు, 'చ' అనుటవలన 'ఆండ్లు, ఆండ్లన్' అను

రూపములు నుండుననియు నర్థము చెప్పుట కవకాశ మున్నది. ఈ రెండు విధము లగు రూపములును నన్నయ ప్రయోగములకు వ్యతిరేకములు.

76. రో లగి.

రేఫమునకు లకారమగును. 71-వ సూత్రములోని 'బహువచనే' అను పదమిం దనువర్తించుచున్నది. రేఫ మనఁగా పదము తుదినుండు రేఫ మనియే యర్థము చేసికొనవలెను; ఇదిగాక రేఫ శకట రేఫముల రెంటిని గ్రహింపవలెను. ఏఱు + లు = ఏఱు + లు = ఏలులు; గోరు+లు = గోలు+లు = గోలులు; మొద. ఈ సూత్రమునకు 'లకారము రేఫమగును' అని కూడ నర్థము చేయవచ్చునుగాని యట్లు చేయుట సూత్రకారుని యుద్దేశమై యుండదు.

77. డలటా ముదితాం తస్య చ వా లుక్.

ఉదంత, ఇదంత డ, ల, ట, లంతమందుగల పదముల తుది ఉత్తు, ఇత్తు లకును, చానియొక్క (అనఁగా పై సూత్రమున కాదేశముగా వచ్చిన లకా రము మీఁది ఉత్తునకును వైకల్పికముగా లోపము గలుగును; త్రాడు+లు = త్రాడ్ + లు = త్రాడ్లు, త్రాడులు; తడి + లు = తడ్ + లు = తడ్లు, తడులు; చాలు + లు = చాల్ + లు = చాల్లు, చాలులు; అంబలి + లు = అంబల్ + లు = అంబల్లు, అంబలులు; పాటు + లు = పాట్ + లు = పాట్లు, పాటులు; మేటి + లు=మేట్ + లు = మేట్లు, మేటులు; గోరు+లు = గోలు+లు = గోల్ + లు = గోల్లు, గోలులు, గోరులు, గోర్లు; ఏఱు+లు = ఏలు+లు= ఏల్ +లు=ఏల్లు, ఏలులు, ఏఱులు, ఏఱ్లు.

'డలటేభ్య ఉదితాం' అనినచో 'ఉదిత్తు' లకు వైకల్పికలోపము; 'డలటా ముదితాం' అనినచో 'ఉదిత్తులను గలిగిన డలటలకు గాని, డలట లతోఁ గూడిన యుదిత్తులకుఁగాని వైకల్పికలోపము; డలటలకు లోపమును సూత్రకారుఁ డుద్దేశించియుండఁడు. ఇట్లే 'తస్య' అను పదమువలన వైకల్పిక లోపము రేఫమునకో, దాని కాదేశమున వచ్చిన లకారమునకో, వానిపై వచ్చు అ, ఇ, ఉ, లను నచ్చులకో స్పష్టము కాలేదు; రేఫము మీఁది యుత్వ మునకని వ్యాఖ్యాత లెట్లో సరిపెట్టుకొనుచున్నారు.

చింతామణియందు బహువచనమున డ, ల, ల కాదేశముగా నలఘు లకారము వచ్చునని చెప్పఁబడియుండలేదు. 'రోలఃఁ' అను సూత్రమువలనఁ గలిగిన లకార మలఘులకార మనికూడ నందులేదు. కాఁబట్టి త్రాళ్లు, తళ్లు, చాళ్లు, అంబళ్లు, ఏళ్లు, గోళ్లు, మొదలగు నలఘు లకారముతోఁ గూడిన బహు వచన రూపములు చింతామణివలన సిద్ధింపవు. రలడల కభేదము తెనుఁగున

నన్నియెడలను వర్తింపదు; ఎట్టి చోట్ల నభేదమో చింతామణి యెచ్చటను చెప్పలేదు. 'లోళఃి' అను ప్రకృత వ్యాకరణ సూత్రము తెనుఁగున నెంత వఱకు వర్తించునో చింతామణి వివరింపలేదు. 'రోలఃి' అను సూత్ర మన్ని పదాంత 'రు' వర్ణములకును వర్తింపదు. చూ. అకరు, అగరు, అవురు, తగరు, అలరు, మొదలగు మూఁడు వర్ణములు గల పదములు; ఆరు, కారు, కోరు, కారు, గారు, ఆఱు, చూఱు, చేరు, తీరు, తేరు, దూరు, పోరు, సేరు, మొద లగు దీర్ఘపూర్వ రువర్ణాంతపదములు.

78. సలో లోశ్చ.

లకారముతోఁగూడిన లు వర్ణమునకును (బహువచన లు, ల వర్ణకములు పరమగునపుడు లోపముగూడ వైకల్పికముగ నగును.) విల్లు+లు = విల్+లు = విల్లు (లకారమున కలఘుత్వము నూహించినయెడల 'విళ్లు'; ఇళ్లు మళ్లు, కళ్లు, ఇళ్లు, చెళ్లు, పళ్లు; మధ్యార్థక కల్లు శబ్దమునందును, నిమ్నార్థక పల్లు శబ్దము మీఁదను నీ కార్యము కలుగదు. 'విళ్లు' వంటి రూపములు నన్నయ కాల మున లేవు; కాని, చింతామణి దానిని సాధించుచున్నది. వ్యాఖ్యాత లీసూత్ర మునకు 'పందిళ్వేసి, అంబళ్గాచి' అను నుదాహరణముల నిచ్చుట పొరబాటు. ప్రకరణమును బట్టి బహువచనమునఁ గొన్ని పదములందు గలుగు మార్పు లను గూర్చి యీ సూత్రమునకుఁ బూర్వపరములం దున్న సూత్రములు తెలుపుచున్నవి; కావున నీ సూత్రమును నట్టి కార్యమునే వివరించుచున్న దన వలెను.

"రోలో డలటా ముదితాం, తస్య చ వా లుక్ సలో లోశ్చ" అను నది యార్యాగీతి యర్ధభాగమునకుఁ గొఱవడియున్నది.

79. ఔపవిభక్తిక లీనా మిల్లు గ్బహుళం తథైవ డుశ్చ స్యాత్.

ఔపవిభక్తిక లివర్ణాంత శబ్దముల తుది యిత్తునను బహువచన లు, ల వర్ణములు పరమగునపుడు బహుళముగా లోపము కలుగును; అట్లే డు వర్ణ మును గలుగును: కొడవలి+లు = కొడవల్+లు = కొడవల్లు (-ళ్లు?); కొడవడు+ లు = కొడవడులు, కొడవడ్లు; కొడవలులు; ఇళ్లు, గొడ్లల్లు (-ళ్లు?), గొడ్డడులు, గొడ్డడ్లు, గొడ్డలులు, మొద. 'డు' వర్ణమన బిందుపూర్వక డు వర్ణకమని వ్యాఖ్యాతలు వ్రాయుటకు చింతామణి యం దాధారము లేదు.

80. అపి సంయుక్తసమాప్తో భూయోంఽతే లుఃి ప్రదృశ్యతే నామ్నామ్.

బహువచన లు వర్ణము పూర్వవర్ణముతో సంయుక్తమయి బహువచన రూపము సమాప్తమయినను నా సంయుక్తవర్ణముపై మరల లు వర్ణము కనఁబడుచున్నది. ఉదా. విండ్లు, విండ్లులు; ఆండ్రు, ఆండ్రులు (-రు?); త్రాండ్లు,

త్రాడ్లులు; తడ్లు, తడ్లులు; చాల్లు, చాల్లులు; అంబల్లు, అంబల్లులు; పాట్లు, పాట్లులు; మేట్లు, మేట్లులు; గోల్లు, గోల్లులు; గోర్లు, గోర్లులు; ఏల్లు, ఏల్లులు; ఏఱ్ఱు, ఏఱ్ఱులు; విల్లు (-ళ్లు), విల్లు(-ళ్లు?) లు; కొడవల్లు (-ళ్లు?) లు, కొడవట్లు (లు), మొద.

81. కేషాంచి దుదన్తానాం నేతి విభక్తా వునో లుక్ స్యాత్.

కొన్ని యుదంతశబ్దములకు 'న' అను సప్తమీవిభక్తి ప్రత్యయము పర మగునపుడు శబ్దము తుదియుత్వమునకును బ్రత్యయమందలి తొలి నకారపుఁ బొల్లునకును లోపము కలుగును; చోటు+నఁ అనియుండఁగా ఉత్వనకార ములులోపించి 'చోట్+అన్' అని నిలిచి, 'చోటన్' అనురూప మేర్పడును. ఇట్లే, మీఁదన్, క్రిందన్, ఊరన్, మొద. 'కొన్ని' యనుటవలన నీకార్య మాపవిభక్తిక శబ్దములమీఁదనే కలుగును; కొంగునన్, వీపునన్, మొదలగుచోట్లఁ గలుగదు.

ప్రక్క, దారి, మొదలగు నదంత ఇదంత శబ్దములమీఁద 'న' వర్ణకము చేరునప్పుడును అన్, ఇన్, అనువానికిని లోపము గలుగును. వింటన్, కంటన్, వాఁకిటన్, మొదలగుచోట్లఁ గొన్ని విశేషకార్యములు గలుగును. ఇట్టివానిని చింతామణి వివరింపలేదు.

82. ఔపవిభక్తికనామ్నా మత్వం స్యా త్సప్తమీ తృతీయార్థే.

ఔపవిభక్తిక శబ్దములకు సప్తమీ తృతీయార్థములందు అత్వము వచ్చును. ('సప్తమీ తృతీయార్థయోఃఽ' అని సూత్రమున నుండవలెనేమో.) అత్వమువచ్చుననిన దేనిపై వచ్చునో, యను విషయముగాని, దేనికాదేశముగ వచ్చునో యను విషయముగాని విశదము కాలేదు. 'చేయి+అ' అని అత్వ మాగమముగా వచ్చుననియో, లేదా, ఇత్ స్థానమున నత్వము వచ్చుననియో లేదా 'చేతి' లోని యిత్ స్థానమున వచ్చుననియో, చింతామణి యభిప్రాయ మేమియు స్పష్టముగా లేదు. ప్రథమేతర విభక్తి ప్రాతిపదికము తుదియచ్చు స్థానమున సప్తమీ తృతీయార్థములందు ఏకవచనమున అత్తు చేరుననియు, ఆకార్యము వైకల్పికమనియు, తృతీయా సప్తమీ విభక్తిప్రత్యయములు ద్రుత ప్రకృతికములుగావున నీయత్తును ద్రుతప్రకృతికమే యనియు నెట్లయిన నీసూత్రమున కర్థము చెప్పికొనవలెను.

83. అనుతాం స్త్రియాం సమానాం సర్వస్య స్త్రీసమస్య చ నుర్లోపః.

స్త్రీలింగమందు తత్సమానుదంతశబ్దములకును, సమస్తమైన (దేశ్య) స్త్రీ సమశబ్దములకును, బ్రథమైకవచనప్రత్యయములగు 'డు, ము, వు' లు లోపించును (అనఁగాచేరవు.) ఉదా. సీత, గౌరి; తాత, అవ్వ; మాట;మఱఁది

వెలఁది, కోఁతి, బంటు, ఆలు, పోతు, మొద. సులోపముగలుగు 'దార' మొదలగు పదము లింకను ననేక విధములైన వున్నవి. వానిని చింతామణి వివరింప లేదు. సులోపము గలుగుటయే స్త్రీ సమత్వమునకు లక్షణ మగునపుడు, స్త్రీ సమములకు సులోపము కలుగును అనిచెప్పుట నిర్వచనపద్ధతికాదు.

84. ఏద న్తతా చ నామ్నా మన్యతరస్యా మియాన్తానామ్.

'ఇయ' అనున దంతమందుగల పదములకు ఆ 'ఇయ' కు మాఱుగ 'ఏ' అనునది గూడ వైకల్పికముగ వచ్చును: కన్నియ, కన్నె; వన్నియ, వన్నె; గోనియ, గోనె; మొద. 'ఇయము' అంతమందుగల పదముల 'ఇయము' నకు మాఱుగ 'ఎము' వచ్చుననియు చెప్పికొనవచ్చును; కడియము, కడెము; ముత్తియము, ముత్తెము; మొద:— సూత్రమునందు 'ఎదన్తతాచ' అనియుండవలెను; కాని, యట్లున్నచో గణభంగము కలుగును. గణభంగము కలుగునని తప్పు టుపదేశముఁ జేయుట తగదుగదా.

85. వికృతౌ సర్వే శబ్దాఃక్లీబసమాఃస్త్రీసమా శ్చ; నాఽన్యే స్యుః.

తత్సమేతరాంధ్రపదము లన్నియు నపుంసకలింగ సమములును స్త్రీ సమములునై యుండును; ఇతరములు లేవు. నపుంసకలింగసమము లనఁగా 'ము, వు' వర్ణకములు ప్రథమైకవచనమునఁ జేరు శబ్దములు; వేసము, అరదము, పుట్టువు. మొద. స్త్రీసమము లనఁగాఁ బ్రథమైక వచనప్రత్యయములు చేరనివి: మాట, కోట, సాగను, మఱఁది మొద. ఇతరములు లేవనఁగా పుం సమములు లేవని తేలుచున్నది. కాని, మగఁడు, మనుమఁడు, అల్లుఁడు, మొదలగునవి కానవచ్చుచున్నవి. వ్యాఖ్యాతలు వీని నేకాదిగణములోఁ జేర్చుకొనవలెనను చున్నారు. అట్లు చేర్చినంత మాత్రమున వాని పుం సమత్వము పోదుగదా.

86. క్లీబసమా అమహద్వత్.

నపుంసక సమశబ్దములు మహద్వాచకములవలె నుండును. చింతామణి యందీ మహద్వాచక పదములకు విధించిన విధులే క్లీబసమములకును వర్తించు నని యర్థము.

87. స్త్రీవ్యత్యుఃస్త్రీసమాఃి

వైకృతములగు స్త్రీ సమములు తత్సమములగు స్త్రీ లింగశబ్దముల వలె నుండును. అనగాఁ జింతామణియందు స్త్రీలింగశబ్దములకు విధింపఁబడిన విధులు స్త్రీ సమములకును వర్తించు నని యర్థము.

88. సమా స్తు సమాఃి.

తత్సమములు వాని ప్రకృతులకుఁ గల లింగములనే కలిగియుండును.

ఇది యజంత పరిచ్ఛేదము.

శ్రీః

ఆంధ్రశబ్దచింతామణిః

హలన్త పరిచ్ఛేదః

1. ప్రథమైకవచనతుల్యం సర్వత్ర హలన్త మగుణవత్ప్రభృతి.

గుణవద్గణములో చేరని హలంతపదము తత్సమమగునపు డెల్లయెడలను ప్రథమావిభక్తియందుఁ దాని(సంస్కృత)ప్రథమైకవచన రూపమును బోలియుండును; వాక్, మరుత్, రాట్ మొదలయినవి.

2. గుణవద్గణో ద్వితీయైకవచనతుల్యో భవే ద్విక్కృతౌ.

ఆంధ్రమున గుణవద్గణమందలి పదములు తత్సమము లగునపుడు ప్రథమైకవచనమున సంస్కృతమందలి యా పదముల ద్వితీయైకవచనరూపములను బోలియుండును: గుణవంతమ్, మతిమంతమ్, విద్వాంసమ్, మొదలయినవి.

3. ద్విత్వోత్వే సర్వహలాం హ్రస్వాత్.

హ్రస్వాచ్చుకంటెఁ బరమందున్న సమస్తహల్లులకును ద్విత్వమును ఉత్వమును (వచ్చును.) ఉదా. మరుత్తు, ద్విట్టు మొదలయినవి.

4. ద్విత్వంతు దీర్ఘతో బహుళమ్.

దీర్ఘాచ్చుకంటెఁ బరమందుండు హల్లులకు ద్విత్వము బహుళముగా నగును; (ఉత్వముతప్పక వచ్చును) ఉదా: వాక్కు, వాకు:— కాని, రాటు, విరాటు, అను నిట్టి రూపములు గలుగవు.

5. అగుణవతాం సర్వాహలాం సోర్లోపః.

గుణవద్గణములోఁ జేరని సర్వహలంతశబ్దములమీఁదను ప్రథమైక వచన ప్రత్యయము లోపించును: ఉదా. రాట్, రాట్టు; 'రాటుఁడు' అని కాదు.

6. గుణవతాం డుమూ ప్రాగ్వత్.

గుణవద్గణములోఁ జేరిన పదములకు అజంతశబ్దములకువలె 'డు, ము,' అను వర్ణకములు గలుగును: హనుమంతుఁడు, బలవంతము; మొదలయినవి.

. ఆత్మన ఇమనంతానాం డా వా.

ఆత్మన్‌శబ్దమునకును ఇమనిజంత శబ్దములకును 'డా' ప్రత్యయము వికల్పముగా నగును. 'డా' అనుదానిలో 'డ' కార మిత్తుగావున ప్రత్యయము 'ఆ' అనునది. డిత్తనుటవలన 'ఆత్మన్, గరిమన్, లఘిమన్' మొదలగువానిలోని తుది 'అన్' లోపించి, దానిస్థానమున 'ఆ' చేరును. కావున, ఆత్మా, గరిమా, లఘిమా' మొదలగురూపము లేర్పడును.'దీర్ఘాణాం హ్రస్వోఽస్యాత్' అనుసూత్రమువలన 'ఆత్మ, గరిమ, లఘిమ' అను తత్సమ ప్రథమైక వచన రూపములు కలుగును. సూత్రము ఇక 'డా' చేరుటవైకల్పికమని చెప్పుటచేత 'ఆత్మన్, గరిమన్, లఘిమన్' అను రూపము లట్లే మిగులును; ఆ రూపములకుఁ దత్సమత్వమునఁ బ్రథమైకవచనరూపము లేమగునో చింతామణి తెలుపలేదు: 'ద్వితోర్వేత్వే' అను సూత్రమువలన 'ఆత్మన్ను, గరిమన్ను, లఘిమన్ను' మొదలగు ననిష్టరూపము లేర్పడుచున్నవి. అట్టిరూపము లేర్పడుట చింతామణికర్తయాశయముకాదు. 'ఆత్మ, గరిమ, లఘిమ' మొదలగు రూపములతోఁబాటు 'ఆత్మము, ఆత్ముఁడు, గరిమము, లఘిమము' మొదలగు రూపములును గలుగునని తెలుపుటయే యాతనియుద్దేశము. ఆ రూపకల్పనమునకు 'డా వా' యని చెప్పుటవలనఁ బ్రయోజనములేదు. 'ఆత్మము' మొదలగు రూపములు గలుగుటకు ముందు 'డా' నిత్యముగవచ్చి తీరవలెను. అట్లు వచ్చిన రూపము వైకల్పికముగ స్త్రీ సమమగునని వేఱే చెప్పవలసియుండును.

8. డు స్న్యా త్సదా రాజ్ఞః.

రాజన్ శబ్దమునకు వై 'డు' అను ప్రత్యయము నిత్యముగా వచ్చును. 'డు' అనుదానిలో 'డ' కార మిత్సంజ్ఞ గలది గావునఁ జేరునట్టి ప్రత్యయము 'ఉ' అనునది. అది చేరునప్పుడు 'రాజన్' శబ్దములోని తుది 'అన్' లోపించి తత్సమ ప్రథమైక వచనమున 'రాజు' అను రూప మేర్పడును.

9. సాన్తా దపయఃి ప్రభృతేః స్లోపః.

పయోగణమునకుఁ జెందని సంస్కృత సకారాంత పదములు దత్సమములగునప్పుడు వానితుది సకారము వైకల్పికముగ లోపించును. అట్లు లోపించినరూపము ప్రాతిపదికము కాఁగా దానివై డు, ము, వు, ప్రత్యయములు చేరును. మనము, యశము, తేజము, మొదలగునవి. ఇది వైకల్పికత్వమును విధించు సూత్రముగఁ గాన్పించుచున్నది. కావున 'ద్వి తోర్వేత్వే, అను సూత్రమువలన 'మనన్ను, యశన్ను, తేజన్ను' అను రూపములును గలుగును. వీనిలోఁ గొన్నిటితుది ద్విత్వాక్షరములలో నొకటి లోపించును: 'శిరను,

మనను; మొద. పయఃప్రభృతుల తుది సకారమునకు లోపము గలుగదు. పయస్సు, వయస్సు, విహాయస్సు, మొద.

10. అన్యేషాం చ వాలు గంతస్య.

సకారాంత వ్యతిరిక్త హలంతపదముల తుది హల్లునకును లోపము వైకల్పికముగ నగును: జగత్తు, జగము.

11. ప్రాకృతభవ సంస్కృతభవ సంస్కృతవత్ ప్రాకృతభవ వికృతి భవాఃఁ.

ప్రాకృతభవములై యాంధ్రభాషయందు వెలసినశబ్దములు సంస్కృత సమములు సంస్కృతభవములు, దేశ్యములునగు ప్రాకృత భాషాశబ్దములను బోలియుండును.—ఇంతవఱకును సంస్కృతసమ ప్రాకృతస మాంధ్ర శబ్దముల రూపనిష్పత్తిని దెలిపి చింతామణికర్త యీ సూత్రమున నాంధ్రమందలి ప్రాకృతభవశబ్దములను గూర్చి తెలిపియున్నాఁడు.

12. వ్యతిరిక్తా భూయాంసఃఁ.

1. ప్రాకృతభాషాశబ్దములకు (వర్ణలోప, వర్ణాగమ, వర్ణాదేశ, వర్ణవ్యత్యయాదులచే) భిన్నములగు ప్రాకృతభవములును (నాంధ్రభాషయందు) అనేకములుగలవు. —లేదా. 2. (ఇంతకుముం దాంధ్రమందలి సంస్కృతసమ, ప్రాకృతసమ, ప్రాకృతభవములను గూర్చి తెలుపఁబడి యుండుటచేత) నింకను మిగిలిన (సంస్కృతభవ) శబ్దము లనేకములును (నాంధ్రభాషయందు గలవు).

13. వ్యతిరిక్తా సంప్రదాయతో వేద్యాఃఁ.

అట్టి వ్యతిరిక్తములైన ప్రాకృతభవశబ్దములుగాని, సంస్కృతభవ శబ్దములుగాని (వ్యవహార)సంప్రదాయమువలనఁ దెలిసికొనఁ దగినవి. (ఇట్లు చెప్పి సూత్రకారుఁడు సంస్కృత ప్రాకృతముల కత్యంతభిన్నము లగు కొన్నిశబ్దములనుగూర్చి కొంత వివరింపఁబూని తెనుఁగునందలి 'సర్వనామము' లను గూర్చి తెలుపఁబోవుచున్నాఁడు.)

14. దేశ్యా దస్మ ద్యుష్మచ్ఛబ్దా త్సుజసో ర్నమా వురూ చ స్తఃఁ.

దేశ్యములయిన అస్మత్, యుష్మత్, అను (నర్థములుగల) శబ్దముల కంటె ప్రథమైక బహువచనములందు (క్రమముగా) ను, ము; వు,రు, అనునవి వచ్చును.— సంస్కృతమున 'అస్మత్' అనిన 'మావలన' ననియుఁ యుష్మద్, అనిన 'మీవలన' ననియుఁ బంచమ్యర్థములు గలుగును. అది ప్రాతిపదికములుగా నిలుచునేని 'నా','నీ,మా, మీ' అనునర్థములను బొందును. వాని ప్రథమైకవచనరూపము లీ సూత్రమున నుద్దిష్టములయినయెడల 'అహమ్' 'త్వమ్'

అను నర్థములను గ్రహింపవలెను. ఈ మూఁడర్థములలోను బంచమ్యర్థకరూప ములు సూత్రకారుఁ డుద్దేశించినవై యుండవు. ఇఁక దేశ్యాస్మద్ యుష్మ చ్ఛబ్దములు 'నా, నీ' యనునవికాని, ఏ(నే)ను, ఈ(నీ)వు, అనునవికాని కావలెను. సూత్రకారుఁడు సాధింపవలసిన రూపములు ప్రథమైక వచన రూపములగు 'ఏ(నే)ను, ఈ (నీ) వు' అనునవి కావున సూత్రమందలి దేశ్యాస్మద్యుష్మచ్ఛబ్దములకు 'నా, నీ' అనియే అర్థము చెప్పవలెను. 'నా, నీ' అను పదములు ప్రాతిపదికము లని ముందుగ తెలిసియుండినఁ గాని యీ సూత్ర మునకును ముందుసూత్రములకును నర్థమును వివరించుట కష్టము. 'నా, నీ' పదము లస్మద్యుష్మ దర్థకములని యెచ్చటను జింతామణియందు చెప్పఁబడి యుండలేదు. ప్రస్తుతసూత్రమువలన నాను, నాము; నీవు, నీరు; అను ప్రథ మైక బహువచన రూపములు క్రమముగా దేశ్యా ద్యుష్మచ్ఛబ్దముల కేర్పడు చున్నవి.

15. న్ను మ్మా వ్యాస్వశ్చాదే రమి శసి చ.

ద్వితీయైకవచనమున 'న్ను' అనునదియు, ద్వితీయా బహువచనమున 'మ్ము' అనునదియు 'నా, నీ' లవైఁజేరును; అట్లు చేరునప్పుడు 'నా, నీ' లకు హ్రస్వము గలుగును; ఇందువలన 'నన్ను, నమ్ము; నిన్ను, నిమ్ము' అనురూపము లేర్పడుచున్నవి. (సూత్రమునాదిని 'న్ను' అని యెట్లుచ్చరింప వలెనో తెలియకున్నది. వాక్యాదిని భిన్నవర్ణ సంయోగముగల సంయుక్తాక్షరముల నుచ్చరింపవచ్చునుగాని, ద్విత్వాక్షరముల నుచ్చరింప వీలులేదుగదా.)

16. అన్యతర లుక్చ యుక్తస్య.

ఈ 'న్ను, మ్ము' లను సంయుక్తాక్షరములలో నొక (హల్లు) లోపించు టయుఁ గలదు. (లుక్ అనునది హల్లునకే వర్తించునుగాని యచ్చునకుఁ గాదని యనుకొనవలెను.) ఇందువలన 'నను, నము; నిను, నిము'; అను రూపము లేర్పడుచున్నవి.

17. కి ర్న జమఃి.

షష్ఠ్యేక బహువచనములందు వీనిపై 'కి' వర్ణకము చేరదు ('కు' వర్ణ కము చేరునని యభిప్రాయము. 'జమఃి కు రనితామ్' అను సూత్రమువలన నిదంతములపై 'కు' చేరదనుటచే 'కి' చేరునని తెలియుచున్నది. కావున 'నీ' అనుదానిపై 'కి' చేరి 'నీకి' అను రూపమేర్పడదనియు, 'నీకు' అనియే యేర్పడు ననియు నీ సూత్రము నభిప్రాయ మయియుండును. 'అనితామ్' అనుటవలన హ్రస్వ ఇకారమునే గ్రహింపవలసి యుండుటచేతను, 'ఈ' కారమని త్తే కావు నను బ్రస్తుతసూత్ర మనావశ్యకమనియే చెప్పవలెను.

18. ప్రథమాయా మే దస్మదః.

'అస్మద్' అను సంస్కృత శబ్దముస్థానమునఁ దెనుఁగునఁ బ్రథమైక బహువచనములందు దీర్ఘమయిన ఏకారము నిలుచును: ఇందువలన 'ఏను, ఏము' అను ప్రథమారూపము లేర్పడుచున్నవి. లేదా. 'నా' అనుదానిలోని 'ఆ' కారమున కేత్వము కలిగిన దనుకొన్నయెడల నేను, నేము, అను రూపము లేర్పడును.

19. ఏతయో ర్బహుత్వే మః.

ఈ సూత్రమునకు రెండు విధములుగ నర్థము చెప్పవచ్చును. (1) ఆ రెండింటిలో (అనఁగా ప్రథమైకబహువచన రూపములలో) బహువచనరూపమునవచ్చిన 'ఏత్' అనుదానికి మకారము చేరును. (అది పూర్వమందు చేరునా, పరమందుచేరునా యను విషయమీ సూత్రమువలనఁ దెలియదు; పూర్వమందేయని యనుకొందము.) ఇందువలన 'మేము' అను రూప మేర్పడుచున్నది. (2) ఆ రెండింటికిని (అనఁగా అస్మద్, యుష్మద్, అను శబ్దములకు) బహుత్వమున (నన్నివిభక్తులందును) 'మ' కారము వచ్చును. మకార మాగమాఁకర మనుకొన్నయెడల 'ఏము' శబ్దమునుండి 'మేము' అను రూపము కలుగును. ఆదేశముగావచ్చిన దనుకొన్నయెడల 'నేము' అను దానిలోని నకారమునకు మకార మాదేశమైనదని చెప్పవలెను. కాని, మీరు అను రూపనిష్పత్తికది 'న' కారమున కాదేశముగ వచ్చినదని యనుకొనవలెను. ఇట్లే తక్కిన విభక్తులయందును నాయారూపముల నూహించుకొనవలెను.

అస్మచ్ఛబ్దము.

	ఏక.	బహు.
ప్ర.	ఏను, నేను	ఏము, నేము, మేము.
ద్వి.	నన్ను	మమ్ము
తృ.	నా చేత (మొద.)	మా చేత (మొద.)
చ.	నా కొఱకు (కై)	మా కొఱకు (కై)
పం.	నా వలన (మొద.)	మా వలన (మొద.)
ష.	నా (కు మొద.)	మా (కు మొద.)
స.	నా యందు	మా యందు

యుష్మచ్ఛబ్దము.

	ఏక.	బహు.
ప్ర.	నీవు	మీరు
ద్వి.	నిన్ను	మిమ్ము
తృ.	నీ చేత (మొద.)	మీ చేత (మొద.)
చ.	నీ కొఱకు (కై)	మీ కొఱకు (కై)
పం.	నీ వలన (మొద.)	మీ వలన (మొద.)
ష.	నీ (కు మొద.)	మీ (కు మొద.)
స.	నీ యందు	మీ యందు

చింతామణిప్రకార మేర్పడిన పై రూపములలో 'నేను' అనుదానిని సన్నయ వాడలేదు. ఆతని కాలమున కింకను 'ఏను' అనురూపమే కాని, 'నేను' అను రూపము కలుగలేదని తోఁచుచున్నవి. 'ఈవు, ఈరు, ఈరలు, మీరలు' అను రూపములు నన్నయ భారతమునఁ గానవచ్చుచున్నది. వానికిఁ జింతామణియందు గతి కానరాదు.

20. హ్రస్వే టాదౌ నమవాన్ ద్వయవ ద్వచనద్వయేఽన్యయోరాత్మా.

ఆత్మార్థక దేశ్యసర్వనామమగు 'తా' అనుదానికి తృతీయాదివిభక్తులందు హ్రస్వాను కలుగఁగా నా హ్రస్వ 'త' వర్ణముపై నేకవచనమున 'న' వర్ణమును, బహువచనమున 'మ' వర్ణమును చేరి, 'తన, తమ' అను రూపము లేర్పడును. ఆ యా విభక్తి ప్రత్యయము లా రూపములపై జేరును. తక్కిన విభక్తులందు, అనఁగా ప్రథమా ద్వితీయా విభక్తులందు దాని రూపములన్మద్యుష్మచ్ఛబ్దములకువలె గలుఁగును: తాను, తాము; తన్ను, తమ్ము, ఈవిధి తుదియక్షరముల విషయముననే వర్తించును; అస్మచ్ఛబ్దమునకు విధించిన యా ద్యక్షరమునకు గలుగు మార్పులు 'తా' శబ్దమునకు రావు. 'తమరు' అను రూపము చింతామణివలన సిద్ధింపదు.

21. భూయ ఉభయార్థవాచీ యఃకశ్చి ద్భవతి నిత్య బహువచనః.

మరల నన్మ ద్యుష్మదర్థముల రెంటిని దెలుపు నొకానొకటి (సర్వనామము) ఉన్నది. అది నిత్యబహువచనము: మన.

22. తస్య జసో ము శసో లఁ.

దానికి ప్రథమాబహువచనమున 'ము' వర్ణమును, ద్వితీయా బహువచనమున 'ల' వర్ణమును గలుగును: మనము, మనల (న్).

23. ప్రాగ్వత్సర్వం భిసాదికేఽన్యత్ర.

దాని తృతీయావిభక్తులందలి బహువచనము అన్నాద్యుష్మచ్ఛబ్ద ములకువలె నుండును. మనచేత, మనకొఱకు, మనవలన, మనకు, మనయందు.

24. కవిభల్లాదైగి క్రియాణాం నామ్నాం చోల్లోప ఇష్యతే హ్యేషు.
ప్రథమైకవచనమాత్రే వికృతౌ నాన్తాదయోఽపి కథ్యన్తే.

క్రియలలోను నామపదములలోను గల ఉత్తునకు లోపము కవిభల్ల టులచేతఁ గోరఁబడుచున్నది. వికృతి (యగు నాంధ్రభాషలో) ప్రథమైకవచన మాత్రమందు నకారము మొదలగున వంతమందుగల పదములును జెప్పఁ బడుచున్నవి.

'కవి భల్లటులు' అనువారు ప్రాచీన వ్యాకరణాచార్యులని యహో బలుఁడు చెప్పుచున్నాఁడు. ఇందువలన నాంధ్రశబ్ద చింతామణికిఁ బూర్వమున నాంధ్రవ్యాకరణము లున్నవని తెలియుచున్నది; కాని, యీ కవిభల్లటు లెవరో యేకాలపువారో యెట్టి వ్యాకరణములను రచించిరో యించుకయుఁ దెలియదు. ఈ 'భల్లట' అను పురుష సంజ్ఞావాచక పదము 'మమ్మట, లొల్లట' మొదలగు కాశ్మీర సంస్కృతకవుల పేళ్లను బోలియున్నది. తెనుఁగువారి కిట్టి పేళ్లింతవఱకును గానరాలేదు. 'భల్లట' శబ్దము శ్రేష్ఠవాచక మగునా? అగు నేని 'కవిశ్రేష్ఠులచేఁ గోరఁబడుచున్నది' అను వాక్యమువలనఁ జింతా మణికిఁ బూర్వ మాంధ్రకవి 'శ్రేష్ఠు' లుండెడివారని తేలుచున్నది.

'క్రియలలోను నామపదములలోను ఉత్తునకు లోపము' అనఁగా నా లోప మాయాపదముల ఆదియందున్న యుత్తునకో మధ్యమందున్న ఉత్తునకో, యంతమందున్న ఉత్తునకో స్పష్టము కాలేదు. ఆదియందున్న యుత్తున కయి నచో 'వురువు, ప్రువ్వు; కురుడు (కన్న.) క్రుడ్డు, గ్రుడ్డు' మొదలగున వుదా హరణములగును; మధ్యమమందున్న యుత్తునకన్నచో అపుడు, అప్డు, నేరుచు, నేర్చు, మొదలగున వుదాహరణము లగును. ఇట్టివానిలోఁ గొన్ని 'శత్రాదే తూత శ్చౌ నోఃఁ' 'ఓశ్చ తదాద్యర్థవాచకే షూతఃఁ' 'ప్రథమా వైభక్తి క మోఃఁ' అని సంధిపరిచ్ఛేదమునఁ జెప్పఁబడియున్నవి. ఇట్టి చోట్లనే యుల్లో పము చింతామణికర్త కిష్టమైనను 'గవిభల్లటులు' ఇతరస్థలముల యందును నాలోపమున కిష్టపడుచున్నారని యర్థము తేలుచున్నది. ఉల్లోపము పదముల యంత్యోత్తున కన్నచో 'చేయుచున్నాను, చేయుచున్నాము; చేయుదును, చేయుదుము; చేయఁగలను, చేయగలము; చేయఁబడుదును, చేయఁబడుదుము; చేయను, చేయము; చేయుచున్నావు, చేయుచున్నారు; చేయుదువు, చేయు దురు; చేయఁగలవు, చేయఁగలరు; చేయఁబడుదువు, చేయఁబడుదురు; చేయవు,

చేయరు; చేయుచున్నాఁడు, చేయుచున్నారు; చేయును, చేయుదురు; చేయఁ గలఁడు, చేయఁగలరు; చేయఁబడును, చేయఁబడుదురు; చేయఁడు, చేయరు —అను నిట్టి క్రియాపదముల తుది యుత్తు లోపించినచో చేయుదున్, చేయఁగలన్, చేయన్; చేయున్, చేయఁబడున్' మొదలగు కావ్యస్థ రూపము లేర్పడును. అవశోబలాదులు 'ర' వర్ణకాంత క్రియాపదముల తుది ర వర్ణ ము నుత్తునకు లోపము నూహించి 'చూడర్జనులు, వత్తుర్ఘనులు, ఎట్లు సహిం తుర్' అను నుదాహరణముల నిచ్చియున్నారు. ఇట్టివి కొన్ని కవిప్రయుక్త ములు. వ్యవహారమున నీ లోపము మఱికొన్ని క్రియలయందును గలుగుచున్నది. 'చేస్తు(యుచు) న్నాన్ (-మ్, వ్,-ర్) మొదలయిన పలుకుబడులు లోకమున నిత్యమును వినఁబడుచున్నవి. ఇట్టి వ్యావహారిక రూపములకు గతి కల్పించుట కును నీ సూత్రము పుట్టియుండునేమో. 'వస్తు (చ్చుచు) న్నాడ్' వంటి పలుకు బడి తెనుఁగుదేశమున నేమూలనైన వ్యవహారమున నుండకపోదు; ఉండకున్న కవిభల్లటు లిట్లు సూత్రింతురా? కవి భల్లటుల కాలమున నిట్టిరూపములు కావ్యములందును నుండెడివేమో! ఇట్టి దేశ్యభాషాప్రవాహిని కొన్నాళ్లు కాలగర్భమున నంతర్వాహిని యై నిలిచి, యిపుడు మరల పైకుబుకుచున్న దేమో!

క్రియలయం దెట్లో నామములందును తుది యుత్తునకుఁ గొన్నియెడల లోపము గలుగును; అట్టివి ప్రథమైకవచనమందు మాత్రము కానవచ్చు చున్నవని 'ఉల్లోప ఇష్యతే హ్యేషు ప్రథమైకవచన మాత్రే' అని యన్వ యించినచో నర్థము కాఁగలదు. ప్రథమైకవచన మనుదానికి 'క్రియలయందు ప్రథమపురుషైకవచన' మనియు 'నామములందు ప్రథమావిభక్త్యేక వచన' మనియు నర్థము చెప్పినయెడల 'చేయుచున్నాఁడ్, చేసెన్, చేయన్, చేయఁగలఁడ్, చేయఁడ్' మొదలగు క్రియారూపములును, 'వాఁడ్, రాముఁడ్, శంభుఁడ్, చెల్లెల్, చోట్, పేర్, ఆవ్, గోవ్' మొదలగు నామపద రూప ములును సిద్ధించును. కాని, 'ప్రథమైకవచనమాత్రే విభక్తౌ నాంతాద యోఽపి కథ్యన్తే' అని యన్వయము చేసిన యెడల ఆ నకారములుకాని యితరము లెవ్వియో స్పష్టము కాలేదు. కావున వానిని ప్రయోగములనుబట్టి తెలిసికొనవలెను. ను, లు, ర వర్ణములు నాంతాది గణమునఁ జేరునేమో; మేను, మేన్; తేలు, తేల్; పలుకులు, పలుకుల్; పేరు, పేర్; పలువురు, పలు వుర్; మొద. 'నాంతాదయఃి' అనునప్పు డాదిశబ్దముచే 'కన్ను, చన్ను, విన్ను, విల్లు, కల్లు, పల్లు' మొదలగు ద్విత్వాక్షరము లంతమందుగల శబ్దము లనుగూడ గ్రహింపవలెను: కన్గోయి, చన్గవ, విల్కాఁడు, కల్పెంట, పల్ దోముపుల్ల; మొద.

34. భూతార్థానాం తు నఃక్రియాణాం స్యాత్.

ధాతువులు భూతార్థమును దెలియఁజేయునప్పుడన్ననో వానివై 'న' అనునది చేరును. 'క్త్వా భూతయోఃక్రియాంత స్యేత్' అను సూత్రమువలన 'జయించు' అను ధాతువువై ఇత్తుచేరఁగా 'జయించి' అయి, దానిమీఁద 'న' చేరునపుడు 'జయించిన' అను రూప మేర్పడుచున్నది. ఇట్లే తక్కిన ధాతువుల కును నెఱుంగునది.

35. కర్మాదేఃకర్తృత్వం ప్రథమాచ నవర్ణకశ్చ తద్వత్ స్యాత్.

న వర్ణము చేరిన భూతార్థకధాతుజ విశేషణములతోఁ జేరిన కర్మాది వాచక పదములు కర్తృత్వమును బొంది, ప్రథమావిభక్తిని పొందును; అప్పుడు పూర్వమువలెనే (34-వ సూత్రమునఁ జెప్పఁబడినట్లే) భూతార్థ వాచకములవై న వర్ణము చేరిన ధాతుజ విశేషణమా కర్తృవాచక ప్రథమా విభక్తికరూపముతో నిలుచును: నీవు నుతించిన రాజు = నీచే నుతింపఁబడిన రాజు (ఇచట రాజు కర్మపదమైనను ప్రథమావిభక్తయం దున్నది); నీవు ప్రహరించిన ఖడ్గము (ఇచట ఖడ్గము కరణము); నీవు గోవునిచ్చిన బ్రాహ్మణుఁడు (బ్రాహ్మణ శబ్దము సంప్రదానమున నున్నది); నీవు పూలుగోసిన చెట్టు (చెట్టు శబ్దమపాదానమున నున్నది); నీవు భుజించిన చోటు (చోటు శబ్దమధికరణమున నున్నది); సూత్రమున భూతార్థమునఁ జేరు న వర్ణకమాత్రము చెప్పఁబడినదిగాని, కర్మాదులకు గర్తృత్వమును ప్రథమావిభక్తియుఁ దక్కిన ధాతుజవిశేషణములతోఁ గూడినప్పుడును గలుగును; నీవు చేయనిపని; చేయుచున్నపని; చేయుపని మొద.

36. షష్ఠీభవే ద్వితీయాతుల్యా తత్పురుషసంస్థితా నామ్నామ్.

తత్పురుష సమాసమందు ప్రాతిపదికములకుఁ బూర్వమందు నిలిచిన షష్ఠీవిభక్తికరూపము ద్వితీయావిభక్తిరూపముతో సమానముగానుండును. అనఁగా ద్వితీయావిభక్తి విషయమై చెప్పఁబడిన 'లశసోఽలాన్తాత్', 'లాంతాత్తురోఽస్తి' 'నిరమో మహతామ్', 'లుక్చస్యాత్', మొదలగుసూత్రములీ షష్ఠీరూపమునకును వర్తించునని యర్థము. షష్ఠీతత్పురుషసమాసమందలి షష్ఠీరూపము సంబంధార్థబోధకమగు 'యొక్క' అను శేషషష్ఠ్యర్థమును గలిగియుండును. ద్వితీయాతుల్యరూప మీషష్ఠికి వచ్చుటచే నది ద్రుతాంతము కావలసియున్నను 'ద్రుతస్య సర్వత్రలు క్సమానేషు' అను సూత్రము చొప్పున ద్రుతము లోపించినదని చెప్పవలెను: ఉదా. రామునిగుణములు, రాము గుణములు, రాముల గుణములు, కవినేర్పు మొద.

37. ఇ దుపో త్త మో త్తమానాం బహువచన ఉపో త్తమేత ఉ ద్భవతి.

తుది నర్ణమును దానికిఁ బూర్వ వర్ణమును హ్రస్వ - ఇకారముగాఁ గల పదములకు బహు వచన లువర్ణము పరమగు నపుడుపో త్తమవర్ణము మీఁది యిత్తునకు ఉ త్తువచ్చును. ఉదా. కలికి, కలుకిలు (ఉద్బహుత్వే అను సూత్రముచేత 'కలుకులు, ములికి, ములుకులు; బుడిపి, బుడుపులు, మొద.)

38. అస్మ ద్యుష్మ ద్వాచ్యా దేకత్వ ఇతో నిపీ.

నేను, నీవు, అని చెప్పవలయు ఇదంతరూపములపై నేకవచనమునఁ గ్రమముగా 'ని', 'వి', అనునవి వచ్చును: నేను హరిని; నీవు శూలివి, మొద. ఇట్లే, నేను రక్షించితిని, నీవు రక్షించితివి, మొద.

39. పరేషాం తు ధర్మోత్తమ మధ్యమవత్.

ఇతరములకన్ననో తద్ధర్మార్థక ఉత్తమ మధ్యమపురుష క్రియలకువలె నగును.— ఈ సూత్రమున కర్థము స్పష్టముగా లేదు. 'పరేషాం' అనుదానికి (i) అస్మద్యుష్మ ద్వాచ్యములు కాని (అనఁగా తదర్థ వాచ్యములగు) ఇదంత శబ్దములకు (ii) అస్మ ద్యుష్మ ద్వాచ్యములై ఇదంతములు కాని వానికి (iii) అస్మ ద్యుష్మ ద్వాచ్యములునుగాక యిదంతములునుగాక యుండువానికి, అని మూఁడువిధముల నర్థము చెప్పవచ్చును. పైసూత్రములో 'ఏకత్వే' అని యుండుటచేతను, దీనితరువాతి సూత్రమగు 'బహుషు న మధ్యమవత్' అను దానిలో బహువచనమునఁగలుగు కార్యము బ్రత్యేకముగ నుపదిష్టమగుట చేతను, నీ సూత్రమువలనఁ గలుగు కార్యము లేకవచనమునకే వర్తించునని యనుకొనవలెను. అప్పుడు (i) మొదటి పక్షమున 'వాఁడు కవి, వాఁడు చేయును' మొదలగు రూపములేర్పడును. 'ప్రథమైకవచనలోప స్తద్ధర్మాతీతయోర్గి క్రియా ణాం స్యాత్' అను సూత్రమిచట వర్తించును. (ii) రెండవపక్షమున నేను సీతను, నేను రాముఁడను; నీవు సీతవు, నీవు రాముఁడవు' మొదలగు రూపము లేర్పడును. ఈ పక్షమందు 'ఉతోఽచ్చ సర్వేషు' అను సూత్రమునుగూడ వర్తింపఁజేయవలెను; 'నేనుచేయుదును, నీవుచేయుదువు' అను రూపములును నేర్పడునుగాని యిచట నుత్తున కత్వమురాదు; (iii) మూఁడవపక్షమున 'వాఁడు రాముఁడు, ఆమె సీత,' మొదలగు రూపములేర్పడును. 'ప్రథమైకవచన లోపగి' అను సూత్ర మిచట వర్తించును.

(iv) 'పరేషాం' అను పదమును 'ఏకత్వే' అను పదముతో నెట్లో యన్వయింపఁ జేసినయెడల 'ఏకవచనేతరములైన' అనఁగా 'బహువచనమం దున్న' అను నర్థము వచ్చును. అప్పుడు (అ) 'అస్మద్యుష్మ ద్వాచ్య ములు కాని వానికి బహువచనమున' (ఆ) అస్మద్యుష్మ ద్వాచ్యములకు

బహువచనమున నను రెండర్థములు గలుగును. వీనిలో మొదటిపక్షమున వారు రాములు, సీతలు; వారుచేయుదురు మొదలగున వుదాహరణములగును; రెండవపక్షమున మేము రాములము, మేము సీతలము; మీరు రాములరు, మీరు సీతలరు; మొదలగు రూపము లేర్పడును; మేము చేయుదుము, మీరు చేయుదురు, మొదలగు రూపములు నేర్పడునుగాని వీనికి 'ఉతోఽచ్చ సర్వేషు' అను సూత్రము వర్తింపదు.

ఇట్లర్థవివరణముఁ జేయవలసియున్నను నీ సూత్ర మేకవచనములకే వర్తించుననియు, చేయుదును, చేయుదువు, చేయును, చేయుదుము, చేయుదురు, మొదలగు రూపముల నిష్పత్తి క్రియాపరిచ్ఛేదమందలి సూత్రములచేఁ గలుగుచున్నది గావున నట్టివానికి వర్తింపదనియు, నామపదములపైఁ క్రియాప్రత్యయములు చేరువిధానమునే నది బోధించుచున్నదనియు ననుకొనవలెను.

40. బహుషు న మధ్యమవత్.

బహువచనమున (తద్ధర్మ) మధ్యమపురుష రూపములు గలుగవు.—ఇచట బహువచనమున ననఁగా అది దుదంతముల మూఁడు పురుషముల బహువచనమునందును నని యర్థము. బహువచనమందలి యీయీరూపములు పైసూత్రముచే సిద్ధించుచున్నవి; కాని, యీ సూత్రమున నా రూపములలో మధ్యమపురుష బహువచనము మధ్యమపురుష బహువచన ప్రత్యయముచే నేర్పడదని చెప్పఁబడినది. అయిన నది యెట్లేర్పడునో చింతామణి తెలుపలేదు. ప్రథమపురుష బహువచనమున వచ్చు 'రు' వర్ణమే మధ్యమపురుషమునను వచ్చుచున్నదనియు, మధ్యమపురుష బహువచనమునకుఁ బ్రత్యేక ప్రత్యయము బహువచనమున లేదనియుఁ జింతామణి యాశయమై యుండవచ్చును.

41. సర్వ విభక్తి సంస్కృత తుల్యా.

తెనుఁగునందలి యీయీ విభక్తుల యర్థములు, సంస్కృతము నందలి విభక్తుల యర్థమునే గలిగి యుండును.

42. అన్యస్యాఁ క్వచి ద్భవే చ్చాన్యా.

ఒకయెడ నొక విభక్తికి మఱియొక విభక్తియువచ్చును: రథమెక్కెను. (ద్వితీయార్థమునఁ బ్రథమ); రామునకు నమస్కారము (చతుర్థ్యర్థమున షష్ఠి); అతఁడు నీ కధికుఁడు (పంచమ్యర్థమున షష్ఠి); భక్తుల పాదములు నా శిరమునఁ దాల్తును (తృతీయార్థమున సప్తమి); ఖడ్గమున నఱకెను. (తృతీయార్థమున సప్తమి); పురమేఁగెను (ద్వితీయా చతుర్థ్యర్థముల ప్రథమ) మొదలయినవి,

43. ఏకత్వం భేదకగత బహువచనానాం చ దృశ్యతే విక్రతౌ.

వికృతియైన యాంధ్రభాషయందు బహువచనమునందున్న విశేష్యములతోఁ జేరిన విశేషణములకు ఏకవచనమును వచ్చును. సంస్కృతమునందన్ననో విశేష్యమునకుఁ గల లింగ, వచన, విభక్తులు తద్విశేషణములకును వచ్చును: ఇంపయినమాటలు, ఇష్టమయిన పనులు, మొద.

44. ద్విగుకర్మధారయే, తత్పురుష ద్వన్ద్వౌ, (చ సా) బహువ్రీహిః.
అన్యే చ కేచి దుపమానోత్తరపదలోప రూపకా ఖ్యాద్యాః
పరిదృశ్యా ఇహ.

ద్విగువు, కర్మధారయము, తత్పురుషము, ద్వంద్వము, బహువ్రీహి, (అను సంస్కృతవ్యాకరణప్రోక్త సమాసములును), ఉపమాన సమాసము, ఉత్తరపదలోప సమాసము, రూపకసమాసము, మొదలగు పేళ్లుగల కొన్ని యితర సమాసములును నిందు (ఆంధ్రభాషయందు) బాగుగా చూడఁదగినవి. తెనుఁగునందలి దేశ్యపదముల సమాసము లీసూత్రమునఁ దెలుపఁబడినవి. ఉదాహరణములు:

I. ద్విగువు: i. ఏకపదాభవి: (అ)సంస్కృత సమాస లక్షణములుగలవి. ఇరుసంజె, ముప్రొద్దు, ముక్కాలు మొదలయినవి.

ii. అనేకపదాభవి: ఇద్దఱుతల్లుల ముద్దుబిడ్డఁడు, ఏడుగుఱ్ఱాల రౌతు, మొద.

II. కర్మధారయము: సమానాధికరణము:

i. విశేషణపూర్వపదకర్మధారయము: ఎఱ్ఱఁగలువ; నల్లమబ్బు; మంచినీళ్లు, మొద.

ii. విశేష్యపూర్వపద కర్మధారయములు: వేల్పుఁ బెద్ద, మొద.

iii. విశేషణోభయపద కర్మధారయము: నులివెచ్చ, లేయెఱుపు, మొద.

iv. ఉపమానోత్తర పద కర్మధారయము: చూపుగుఱ్ఱము, మోఁతగాడిద, తిండిపులి, మొద.

v. ఉపమాన పూర్వపద కర్మధారయము: చిగురుఁగేలు, జుంటి మోవి, మొద.

vi. సంభావనాపూర్వపద కర్మధారయము: మామిడిచెట్టు, మల్లెపువ్వు, మొద.

vii. అవధారణ పూర్వపద కర్మధారయము: పలుకుఁ జక్కెర, కలిమి జవరాలు, మొద.

III. తత్పురుషము: వ్యధికరణము—

i. ప్రథమా తత్పురుషము: ముంజేయి, మొనగాలు, కడ కన్ను, మొద.

ii. ద్వితీయా తత్పురుషము: పట్టుఁ బుట్టముఁ దాల్పు, గాడ్పు మేఁపరి, మొద.

iii. తృతీయా తత్పురుషము; నెలతక్కువవాఁడు, మొద.

iv. చతుర్థీ తత్పురుషము: దేవరమేలు, మోఁతకూలి, మొద.

v. పంచమీతత్పురుషము: దొంగభయము, గాలిదెబ్బ, మొద.

vi. షష్ఠీ తత్పురుషము: ఆలకాఁపరి, ముత్యాలదండ, మొద.

vii. సప్తమీ తత్పురుషము: మాటనేర్పరి, మొద.

IV. ద్వంద్వ సమాసము:

i. ద్విపదేతరేతరయోగద్వంద్వము: తల్లిదండ్రులు, కూరగాయలు, మొద.

ii. బహుపదేతరేతరయోగద్వంద్వము: నక్క కాకి జింకలు, మొద. (ఇట్టి సమాసములు తెనుఁగున మృగ్యములు.)

iii. ద్విపద సమాహార ద్వంద్వము: ఎఱుపు తెలుపు వన్నె; తీయ పుల్లని పండు, మొద.

iv. బహుపద సమాహార ద్వంద్వము: కమ్మని వెచ్చని తెలియోగిరము, మొద.

V. బహువ్రీహి సమాసము:

i. ద్విపద బహువ్రీహి: చలివెలుఁగు, ముక్కంటి, మొద.

ii. బహుపద బహువ్రీహి : నీలిమబ్బుచాయ నెమ్మేనివాఁడు, మొద.

iii. సంఖ్యోభయపద బహువ్రీహి: రెండు మూఁడు గదుల రెయిలుబండి, మొద.

iv. సంఖ్యోత్తరపద బహువ్రీహి: ఇంచుమించు నూఱు, మొద.

v. సహపూర్వపద బహువ్రీహి: తోఁబుట్టువు, తోడికోడలు, మొద.

vi. దిగంతరాళ లక్షణ బహువ్రీహిః: ఆ యి ల్లిచటికిఁ దూర్పు దక్షిణములుగా నున్నది.

vii. వ్యతిహార లక్షణ బహువ్రీహిః: చేయిచేయిపట్టి, జుట్టుజుట్టు గ్రహించి, గొంతుక గొంతుక నొక్కుకొని పోట్లాడిరి.

(ఆ) సంస్కృతమునఁ గానరాని తెనుఁగు సమాసములు.

I. ఉపమాన సమాసము: కేలుదమ్మి, చెక్కుటద్దము, మొద. ఇట్టి సంస్కృతసమాసములును గలవు: హస్తపద్మము, పురుషవ్యాఘ్రుఁడు, మొద. దీనిని సంస్కృతేతర సమాసములలో నేల చేర్చవలెనో తెలియదు.

II. ఉత్తరపదలోప సమాసము: గాజులసెట్టి = గాజులమ్ము సెట్టి; వంట లక్క = వంటలుచేయు అక్క (స్త్రీ), మొద. దీనిని మధ్యమపదలోపి సమాస మనియు నందురు.

III. రూపక సమాసము: కొనుమిన్ను, కనుదమ్మి, మొద.

45. కార్యా ఔపవిభక్తికవ దంతవిధయశ్చ.

తెనుఁగు సమాసములం ఔపవిభక్తిక శబ్దములకువలె (ఇ, టి, ంటి, తి, అను వర్ణములను గూడఁ జేర్చవలసియుండును: ముక్కంటి, వాఁడివాతి, మొద.

46. లోప శ్చ విభక్త్యాదే శ్శబ్దేషు స్యా త్సమాసకాజ్జేషు.

సమాసకములోని శబ్దములందలి విభక్త్యాదులకు లోపమును గలు గును. సమాసకనిర్వచనము క్రిందిసూత్రమునఁ జేయఁబడినది: ఉదా. వేల్పు దొర, రాచేకొమరుఁడు, జవ్వాదిసెట్టి మొదలగునవి.

47. కేవల వికృతి పదై ర్య త్సమాపకం తం బ్రువన్తివాక్యజ్ఞాఃి.

కేవలము తెనుఁగు పదములు మాత్రము చేరిన సమాస మేది గలదో దానిని వైయాకరణులు సమాసక మని చెప్పుచున్నారు: పాలమున్నీటి కూఁతురు. పడగఁదాల్పు మొద.

48. సంస్కృత వైకృతశబ్దై ర్మిశ్రసమాస స్య ఏవ విజ్ఞేయఃి.

సంస్కృతపదములును వైకృతపదములును సమసించినది మిశ్రసమా సమని తెలియవలెను. వేఁగీవిషయము, చలుక్యవంశము, పరగండ భైరవుఁడు, కఱకంఠుఁడు, దీపకంభము, నిత్యపడి, భీమకోల, అవసరమాళ, మొద.

49. సంస్కృతసదేన పరిమిత మాన్ధ్రపదం కర్మధారయో భవతి.

పరిమితమయిన యాంధ్రపదము సంస్కృత పదముతో సమసించి కర్మ ధారయసమాస మగును. ఇచట 'పరిమిత' శబ్దమున కఱుపరిమితియని

బాలసరస్వత్యహోబలాదులును, 'శబ్దపరిమితి' యని యథర్వణుఁడును వ్యాఖ్యానము వ్రాసియున్నారు. అథర్వణుఁడును నక్షరపరిమితినే యూహించి నట్లు బాలసరస్వత్యహోబలు లభిప్రాయపడి యథర్వణుఁడు రచించిన కారికగా 'ఆంధ్రషడ్వర్ణ పర్యంతం సంస్కృతేన సమస్యతే (పదంస్యా త్కర్మధారయే) అనుదాని నుదాహరించి 'వాఁడి మయూఖములు, వేడి పయోధారలు' మొద లగువాని నుదాహరించియున్నారు. బ్రహ్మశ్రీ వజ్ఝుల చిన సీతారామస్వామి శాస్త్రులవా రీవిషయమును విమర్శించుచు:

మలయాళమంచలి మణిప్రవాళ శైలియందుగానవచ్చు శుద్ధసంస్కృత శుద్ధదేశ్యపదముల సమాసములు తమకాలమం దుండుటఁ జూచి యాంధ్ర పండితులు వానిని గర్హించిరి; కాని, వాఁడి మయూఖములు మొదలగు నన్నయ ప్రయోగములకు గతియేమని చర్చించికొని 'సంస్కృతపదేన పరిమిత మాంధ్ర పదం కర్మధారయో భవతి' అని చింతామణిసూత్ర మట్టి ప్రయోగములకు రక్షక మగుచున్నదని సమర్థించియు నా యక్షర పరిమితి యెంతవఱకుఁ దగునని యాశంకించుకొని 'షడ్వర్ణపర్యంత' మని యొక మితిని గల్పించి తదనుగుణముగా 'ఆంధ్రః షడ్వర్ణపర్యంత 'మిత్యాది కారిక నేర్పఱిచికొనిరి. కాల క్రమమున నాకారిక యథర్వణకారికావళిలోని దనుకొని దాని నందులోనికిఁ జొప్పించిరి. ఇట్టి ప్రక్షిప్త కారికనుజూచి భ్రమ ప్రమాదములకు లోనై బాలసరస్వత్యహోబలాదులు దాని నథర్వణుఁడు రచించినట్లే యుదాహరించిరి. ఆ కారిక యథర్వణుఁడు రచించినదికాదు. చింతామణి సూత్రమునందలి 'పరిమిత' పదమునకు వాస్తవమైన యర్థము నథర్వణుడు—

"ద్వ్యక్షరాది చతుర్వర్ణ పర్యంత జననామసు
లోపస్సాద్యద్వాది వర్ణానాం శబ్దే రాయాదికే పరే;
క్వచి దిత్వం క్వచి తన్మత్వం క్వచి త్పత్వం"

అని యీరీతిగా వివరించియున్నాఁడు ఇదియే సరియైనయర్థము. శుద్ధ సంస్కృత శబ్దముతో నాంధ్రశబ్దములకు యథేచ్ఛముగా సమాసముచేయ వలనుపడదు. బిరుదాదివాచక పరిమితాంధ్ర పదములతోనే శుద్ధసంస్కృత పదము కర్మధారయ సమాసముగా (కృష్ణరాయఁడు) సమసించును' అని వివరించియున్నారు. ఈ విషయమై కొన్ని సందేహములు కలుగుచున్నవి:—

i. మణిప్రవాళశైలి నాంధ్రకావ్యముల నెవ్వరైన రచించిరా? యను నది మొదటిది. కవులు శతకములలోఁ గోరి రచించిన ఒకటి రెండు పద్యములను జూపినఁ జాలదు.

ii. 'ఆంధ్రఃషడ్వర్ణ పర్యంత'మను కారిక యథర్వణుని గ్రంథములో నుండుట చింతామణి యాశయమునకు విరుద్ధ మగుటకుఁ గారణమేమి? అది ప్రక్షిప్తము కానియెడలఁ జింతామణి సూత్రమున కెట్టిబాధ కలుగుచున్నది? బాధ కలిగినచో 'వాఁడిమయూఖములు' మొదలగు సమాసములందలి యాంధ్ర పదములం దెన్నివర్ణములైన నుండవచ్చునా? 'పరిమిత' శబ్దముచేఁ జింతామణి కర్త యా యక్షరముల సంఖ్యను నియమింపకపోయినను నవి పరిమితముగా నుండవలెనని సూచించె నని చెప్పిన నేమిదోషము కలుగును?

iii. బాలనరస్వ త్యహోబలులో మతియెవ్వరో 'ఆంధ్రఃషడ్వర్ణే' త్యాదికారిక సథర్వణుని కంటఁగట్టిరనుట సమంజసమా? ఆంధ్రవై యాకరణ సంప్రదాయమున నున్న విషయమునే వారును గ్రహించిరని యేల చెప్పఁ గూడదు?

iv. 'సంస్కృతపదేన పరిమితమాంధ్రపదం' అనిన నాంధ్రపదము సమాసమునఁ బూర్వపదముగ నుండవలెనా? పరపదముగ నుండవలెనా? పూర్వపదమన్నయెడల 'దీపకంభము, అనియంకభీమకోల, చాలుక్యభీమకోల, అవసరమాటి (నాణెము), నిత్యపడి, 'కృష్ణరాయ' మొదలగు సమాసములు దుష్టములగును; పరపదమేయని యన్నయెడల 'వేఁగీ విషయాధీశ చాలుక్య కులతిలక, పరగండభైరవ, నన్నయభట్ట, కఱికంఠ, మొదలగునవి దుష్టము లగును. ఈ రెండువిధములైన సమాసములును నాంధ్రమునను౦డుటచేత నే చింతామణికర్తయే కాక యాంధ్రవైయాకరణులందఱు వాని నంగీకరించిరని చెప్పఁగూడదా? ఱట్టి సమాసములను బిరుదాది వాచకములకే యన్వ యించుట ప్రయోగములకు విరుద్ధముకాదా?

v. 'ద్వ్యక్షరాది చతుర్వర్ణ పర్యంత జననామను' అను కారికయందు మాత్ర మక్షర పరిమితి వచింపఁబడలేదా? జననామను' అని కంఠోక్తిగాఁ గారిక చెప్పచుండఁగా 'బిరుదాది వాచకపదము' అని 'ఆది' శబ్దము నేల చేర్ప వలెను? 'ఆది' శబ్దముచేఁదక్కిన వ్యవహారసిద్ధ శుద్ధసంస్కృతవైకృత పదముల సమాసముల నేల గ్రహింపఁగూడదు?

vi. చింతామణి సూత్రము కర్మధారయసమాసమును గూర్చి మాత్రము చెప్పచున్నది. 'కృష్ణరాయఁడు' అనునది సంభావనా పూర్వ పద కర్మధారయ సమాస మనవచ్చునా? 'రాయ' శబ్ద ము రాజులు కాని వారి కుండఁగూడదా? 'సీతారామస్వామి' అను నప్పుడు 'సీతారామః ఇతి స్వామీ' అని సంజ్ఞావాచకపదమునకు విగ్రహము చెప్పనగునా? అట్లను

కొన్నను చింతామణిసూత్ర మొక్క సంభావనాపూర్వపద కర్మధారయ సమాసములకే వర్తించు నని యేల చెప్పవలెను?

బాగుగ నాలోచించి చూడఁగాఁ చింతామణిలోని పై సూత్రము 'వాఁడిమయూఖములు' మొదలగు కర్మధారయ సమాసములకే వర్తించు నని చెప్పవలయునని తోఁచుచున్నది. కృష్ణరాయఁడు, అంచయాన, కఱి కంఠుఁడు, ఇత్యాది సమాసములు 48-వ సూత్రమునఁ జెప్పఁబడిన మిశ్ర సమాసముల కుదాహరణము లగును.

50. స్వస్వ విభక్తి వికారై ర్బహవశ్చ యథాతథం సమస్యన్తే.

తమతమ విభక్తివికారములతో ననేకశబ్దములు న్యవహారాను సారముగ సమాసములగును— రాజునాజ్ఞ, రామునియానతి, ఊరివాఁడు, ఊరఁబంది, నీతోడిచెలిమి, నావలని నేరము, మొదలయినవి.

ఇది హలంత పరిచ్ఛేదము.

శ్రీ

ఆంధ్ర శబ్ద చింతామణి

హృదయము.

——:o:——

క్రియా పరిచ్ఛేదము.

1. ఉపకృతి పరిణతి సంవృతి భేదా త్త్రివిధాః క్రియాః.

ధాతువులు ఉపకృతి యనియు, పరిణతి యనియు, సంవృతి యనియు భేదములచే మూఁడువిధములుగ నుండును.

2. పుషణ్వాది రుపకృతిః.

పుష, ను, మొదలగునవి యుపకృతి (ధాతువులు).

3. అథ భూ జ్యాదిః పరిణతిః.

పిమ్మట భూ, జి, మొదలగునవి పరిణతి (ధాతువులు).

4. అన్యా తు రజ్జి వ స్యాదిః.

ఇతరమైన (మూఁడవ) దన్నో (అనగా సంవృతి) రజ్జి, వసి, మొదలగు ధాతువులను గలది.

5. స్యా దుపకృతిగి కృదన్తా.

ఉపకృతి ధాతువు కృత్ప్రత్యయ మంతమందు గలదిగా నుండును: పుష్+(ఘఞ్) = పోష ; ను+(క్తి) = నుతి ; మొదలగు కృదంత రూపములు తెనుఁగు క్రియలకును ప్రాతిపదికము లగును.

6. సా పరిణతి రయవ రన్వైవ భవేత్.

ఆ పరిణతి ధాతువు 'అయ్, అవ్, అర్' అనువానితోఁ గూడియే (తెనుఁగునఁ) ప్రాతిపదికముగ నుండును. జి = జయ్ ; భూ = భవ్ ; హృ = హర్ ; మొద.

7. సంవృతి రహతాకారా.

సంవృతి ధాతువు తెనుఁగునఁ ప్రాతిపదికమగునప్పు డెట్టిమార్పును గలుగదు. రంజ్, వస్, మొద.

8. జ్ఞేయం త్రివిధాను చ క్రియా స్వేవమ్.

(పై) మూఁడు విధములగు ధాతువులయందు నిట్లే తెలిసికొనవలెను.

9. తద్ధర్మ వర్తమా నాతీ తాగామ్యర్థకాని క్రియా జ్ఞేయాని.

క్రియలు, i. తద్ధర్మార్థకములు, ii. వర్తమానార్థకములు, iii. భూతార్థకములు. iv. భవిష్యదర్థకములు నని (నాలుగు విధములయిన వానిఁగా) తెలిసికొనవలెను.

10. తత్ర ద్వితీయ తుర్యా యా తౌ స్త స్సానుబన్ధకా జేవ.

అందు రెండవదియు (వర్తమానార్థక క్రియయు), నాలుగవది (భవిష్యదర్థక క్రియయు) అనుబంధములు గలిగియే యుండును.

11. వసతి రనుబన్ధక స్సాన్య ద్యత్ర లడర్థో వివక్షిత స్తత్ర.

ఎచట లడర్థము (వర్తమానార్థము) చెప్పవలసియున్నదో యచట, వసతి ధాత్వర్థకమగు 'ఉన్న' అనునది యనుబంధముగఁ జేరును. ('వసతి' ధాతువునకుఁ దెనుఁగు 'ఉండు' అనునది కాని, 'ఉన్న' అనునది కాదు; అయినను 'ఉన్న' అని చెప్పుకొనకపోయినచో ముందు సూత్రముల కర్థము నడవదు కావున నా యర్థమే గ్రహింపఁబడినది. పుష్=పోష్+ఉండు (ఉన్న) అనియుండఁగా.

12. అస్తి రనుబన్ధక స్సాన్య ద్యత్ర లృడర్థో వివక్షిత స్తత్ర.

ఎచట లృడర్థము (భవిష్యదర్థము) చెప్పవలసియుండునో యచట అస్తి ధాత్వర్థముగల 'కల' అను అనుబంధము చేరును. ('అస్తి' అన్నను 'ఉండు' ధాతువునే చెప్పికొనవచ్చును; కాని, వ్యాఖ్యాతలు 'కలుగు' ధాతువును చెప్పుకొమ్మందురు. అట్లే చేయుదమన్నను 'కల' అనున దనుబంధమును నర్థ మెట్లువచ్చునో తెలియదు. అయినను 'కల' అను ననుబంధముచే యొప్పుకొనకున్న ముందు గ్రంథము నడువదు.) పుష్=పోష్+కలుగు (కల) అని యుండఁగా.

13. భవతి క్రియాపదానాం త్రివిధానా మించుగాగమః.

(ఉపకృతి, పరిణతి, సంవృతి అను) మూఁడు భేదములుగల మూఁడు విధములగు ధాతువులమీఁదను 'ఇంచు (క్)' అను నాగమము స్వార్థమునఁ జేరును. పోష్+ఇంచు+ఉండు (ఉన్న); పోష్+ఇంచు+కలుగు (కల) జయ్+ఇంచు+ఉండు (ఉన్న); కలుగు (కల); భవ్+ఇంచు+ఉండు+కలుగు (ఉన్న);(కల); హార్+ఇంచు+ఉండు+కలుగు,(కల); రంజ్+ఇంచు+ఉండు(ఉన్న) కలుగు (కల); వస్+ఇంచు+ఉండు (ఉన్న); కలుగు (కల) అని యుండఁగా.

14. ణేశ్చ.

ణి జర్థమునందును [ఇంచు(క్) అనున] దాగమముగా వచ్చును. పోషించు+ఇంచు, అనియుండగా.

15. అనుబన్ధప్రార్థనయోర్ణా వ్యతిరేకాదిశే చ చోఽపస్స్యాత్.

అనుబన్ధవర్ణములు పరమగునపుడును (అనఁగాఁ బూర్వోక్తములయిన 'ఉన్న, కల' అనునవి పరమైనప్పుడును, ప్రార్థనార్థమందును, ణిచ్చుపరమగునపుడును, వ్యతిరేకాద్యర్థములందును గూడ చకారమునకు పకార మాదేశమగును: అనుబన్ధములకు: పోషింపు+ఉండు (ఉన్న); కలుగు (కల); ప్రార్థనార్థమున: పోషింపు; ణిజర్థమున: పోషింపు+ఇంచు+ఉండు (ఉన్న); కలుగు (కల); వ్యతిరేకార్థమున: పోషింపు, అని యుండఁగా. (చోఽపస్స్యాత్ అనునప్పుడు ఉత్వవిశిష్టమైన) చకారమునకు 'ప' కారము (వ్ఁ, ప) ఆదేశమగుననియు నర్థము చెప్పుకొనవచ్చును. అప్పుడు కొన్ని యనిష్టరూపము లేర్పడును. ముందుగా లక్ష్యము తెలిసియున్నఁదప్ప సూత్రములోని 'చోఁ' అనుదానికి చువర్ణమందలి హల్మాత్రమునకని యర్థము చెప్ప వీలు లేదు.

16. వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్.

వ్యతిరేకాద్యర్థమునను భవిష్యదర్థమునందును హ్రస్వ అకారము చేరును: వ్యతిరేకార్థమున: పోషింపు+ఆ=పోషింప; భవిష్యదర్థమున: పోషింపు+అ+కల=పోషింప+కల, మొద. ('భావిని చ+ఆత్' అనియుఁ బదచ్ఛేదముఁ జేయవచ్చును. అప్పుడు 'పోషింపా+డు, ము, వు, రు, డుజ్, రు' అను ననిష్టరూపములును సిద్ధించును.)

17. క్త్వా భూతయోర్ణి క్రియాల్ప స్యేత్.

క్త్వార్థమునందును భూతార్థమునందును ధాతువుతుది (యుత్తునకు) హ్రస్వ ఇకారము చేరును- క్త్వార్థమున: పోషించు+ఇ=పోషించి, పోషింపించి; భూతార్థమున: పోషించి-, పోషింపించి-.

18. ప్రథమైకవచనలోపస్తద్ధర్మాతీతయోః క్రియాణాం స్యాత్.

భూతతద్ధర్మార్థములందు క్రియలకు ప్రథమపురుషైకవచనప్రత్యయము లోపించును.

19. వ్యతిరేకార్థే లృటి లటి డుజ్ స్యాత్.

వ్యతిరేకార్థమునను లృట్టు (భవిష్యదర్థము) నందును, లట్టు (వర్తమానార్థము) నందును (ప్రథమైకవచనమున) బిందుపూర్వక డు వర్ణము వచ్చును:

వ్యతిరేకార్థమునకు పోషింపఁడు; భవిష్యదర్థమున: పోషింప+కలుగుఁడు(కలఁడు); వర్తమానార్థమున ('చురితి క్రియాపదానాం' అను సూత్రమువలన 'చు' చేరఁగా) పోషించుపుండుఁడు, పోషించుపున్నఁడు.

20. స్త్ర్యర్థే వున ర్దుదీ భవతః.

మహత్యర్థక క్రియాపదమునకన్ననో వ్యతిరేకార్థమునను, భవిష్యదర్థమందును, వర్తమానార్థమునను ప్రథమ పురుషైకవచనమున దు, ది, అనునవి చేరును: (వీనిలో 'దు' ఎప్పుడు చేరునో 'ది' యెప్పుడుచేరునో స్పష్టముగా లేదు. కాని, వ్యతిరేకార్థ, భవిష్యదర్థములందు 'దు' వర్ణకమును, వర్తమానార్థమున 'ది' వర్ణకమును నగునని యెట్లయిన సరిపెట్టుకొనవలసియున్నది)- వ్యతిరేకార్థమున 'పోషింపదు' భవిష్యదర్థమున: పోషింప కలుగుదు (కలదు); వర్తమానార్థమున: పోషించుపుండుది; పోషించుపున్నది.

21. అన్యస్తా చ్చాధాతో ర్ధాతుత్వ వివక్షయైవ భవ తీంచుక్.

ధాతువుకాని యితరముమీఁద ధాతుత్వవివక్షచేత ఇంచు (క్) అనున దాగమముగా వచ్చును: పల్లవ+ఇంచు, కరుణ+ఇంచు, మొద. ఇట్టిచోట్ల నత్తునకు సంధి నిత్యమని చెప్పికొనవలెను: పల్లవించు, కరుణించు, మొద.

22. తిర్యగ్జడేషు కర్తృషు బహువచనం చైకవచన మేన స్యా ద్భూతే తద్ధర్మే చ.

తిర్యగ్వాచకపదములును జడవాచకపదములును వాక్యమున కర్తృపదము లగుచుండఁగా వానితో నన్వయించు క్రియాపదముల భూత తద్ధర్మార్థక ప్రథమపురుష బహువచనరూపము ప్రథమపురుషైకవచన రూపమేయగును: ఆవు (లు) పోషించు (ంచె) ను; చెట్టు (లు) పోషించు (ంచె) ను, మొద.

23. అన్యత్ర వు వీ.

భూతతద్ధర్మార్థములు గాక యితరములగు వ్యతిరేక భవిష్య ద్వర్తమానార్థములందు తిర్యగ్జడవాచక పదములు కర్తలగునపుడు బహువచనమున వ్యతిరేకభవిష్యదర్థములందు వు వర్ణకమును వర్తమానార్థమున వి వర్ణకమును జేరును. వ్యతిరేకార్థమున: ఆవులు(చెట్లు) పోషింపవు; భవిష్యదర్థమున: ఆవులు (చెట్లు) పోషింపకలుగు (కల) వు; వర్తమానార్థమున: ఆవులు (చెట్లు) పోషించు పుండువి (పున్నవి).

24. స్త్రీవ దేకవచనం తు.

తిర్యగ్జడవాచకపదములు కర్తలగునపు డేకవచనమున స్త్రీ వాచకపదములు కర్తలగునప్పుడు వచ్చు ప్రత్యయములే వచ్చును. వ్యతిరేకార్థమున: ఆవు

) (చెట్టు) పోషింపదు; భవిష్యదర్థమున: ఆవు(చెట్టు) పోషింప కలుగు (కల)దు; వర్తమానార్థమున; ఆవు (చెట్టు) పోషించు పుండు (పున్న) ది.

25. ఉత్వయుతౌ వనకారా స్యాతాం మధ్యోత్తమైకవచనానామ్.

(అన్నిక్రియలకు నన్ని యర్థములందును) మధ్యమపురుషైకవచన ముస 'వు' వర్ణకమును, ఉత్తమపురుషైకవచనమున 'ను' వర్ణకమును వచ్చును.

26. సర్వేషాం బహువచనే రు ఇతి స్యాత్.

అన్ని ధాతువులకును అన్ని యర్థములందును బహువచనమున 'రు' వర్ణకము వచ్చును.

27. ఉత్తమస్య తు భవే న్ముః.

ఉత్తమపురుష బహువచనమునకన్ననో ము వర్ణకము చేరును; అనఁగా రు వర్ణకము ప్రథమ మధ్యమ పురుషములందు మాత్రము వచ్చునని యర్థము.

28. ఏకత్వేఽథ బహుత్వే ముడుజౌ సంప్రార్థనార్థకేమ్ము ష్ణుఁ

పిమ్మట సంప్రార్థనాద్యర్థములం దేక బహువచనములఁ గ్రమముగా ము, డుజ్ అనునవి చేరును. పోషింపుము, పోషింపుఁడు.

29. దా చోర్లుక్ తద్ధర్మే.

తద్ధర్మమందు 'దు' అనునది పరమగుచుండఁగా దాని పూర్వమం దుండు 'చు' వర్ణమునకు లోపము కలుగును. ఈ దుగాగమము క్రింది 31-వ సూత్రమున విధింపఁబడినది. ముందు దుగామమును విధించి పిదప నీ లోప మును జెప్పిన బాగుండెడిది.

30. ప్రథమైక స్యై దభవే చ్చ భూతార్థే.

ప్రథమ పురుషైక వచనమున భూతార్థమందు 'ఎ' (ఏ ?) అనునది వచ్చును కూడ. 'క్త్వాభూతయోః క్రియా న్తస్యేత్' అని యింతకుముందు 'ఇ' త్తును విధించియున్నాఁడు. ప్రస్తుత సూత్రమువలనఁ దక్కిన భూతార్థములందు అనఁగా క్త్వార్థమందును, ప్రథమా బహువచన, మధ్యమోత్తమైక బహు వచనములందు ఇత్తువచ్చును; కాని, ప్రథమైకవచనమున ఎ (ఏ ?) త్తు వచ్చునని తెలియుచున్నది. పోషించె (న్).

31. దు, తి, వర్ణకౌ క్రమాత్ స్తః.

దు, తి, అను వర్ణకములు క్రమముగా నగును.— ఏ యర్థములందు ? తద్ధర్మభూతార్థములందని పూర్వసూత్రముల రెంటనుండియు గ్రహింప వలెను. పోషించుదు (ను-ము,-వు,-రు); పోషించితి (ను, ము, వు, రు).

32. నాద్యస్యాదేర్ధి.

(మొదటిదాని తద్ధర్మార్థముయొక్క) మొదటిదానికి (ప్రథమైకవచన మునకు దు, తి, అను నాగమము) లేదు. పోషించును. బహువచనమున దుగాగమ మున్నదనియే యర్థము: పోషించుదురు.

33. ద్వయోశ్చ భూతార్థే.

భూతార్థమున (ప్రథమ పురుషైక బహువచనముల) రెంటికిని లేదు. పోషించె (న్), పోషించి (రు).

34. బిన్దుపరస్య తకారో దోర్ధి స్యాత్.

బిందువుకంటె బరమందున్న యాగమ దుక్కునకు తకారమగును. 'పోషించు+దు' అని యుండగా 'జా చోర్లుక్తద్ధర్మే' అను సూత్రమువలన 'పోషిం+దు' అని నిలువగా నీ సూత్రము వలన 'దు' వర్ణమునకు తకార మువచ్చి 'పోషిం+త్' అని యగును. దువర్ణములోని హల్మాత్రమునకే తకా రాదేశమని యహంబలుడనెనుగాని, ముందుగా లక్ష్యము తెలిసియున్నదప్ప ఓట్లర్థము చెప్పుట కవకాశములేదు.

35. భూతా దుతాం పరేషా ఖిత్.

భూతార్థముకంటె బరమందున్న (ప్రత్యయముల) యుత్తున కిత్తగును. అనగా భూతార్థమున 'ను, ము, వు, రు' అను ప్రత్యయములు 'ని, మి, వి, రి' అగును.

36. లఘ్వేకాక్షరపూర్వ క్రియా న్తిమ స్యానయో భవే ది ద్వా.

లఘువగు నేకాక్షరము పూర్వమందు గల, అయంతము గాని ధాతువు తుది వర్ణమునకు ఇత్తు వైకల్పికముగా నగును; 'ఘట్' అనునది ధాతువు; దీనిలో తుది వర్ణమునకుం బూర్వవర్ణ మొక్కటే యున్నది; అది లఘువు; 'ఘట్' ధాతువు 'అయ్' అంతముకాదు; కాబట్టి ఘట్+ఇంచు = ఘటించు అనియు, ఘటి+ఇంచు = ఘటియించు అనియు రెండు రూపము లేర్పడు చున్నవి. 'రంజ్' ధాతువు తుది వర్ణమున కేకాక్షరమే పూర్వమందున్నను నది లఘువుకాదు. కావున, దానివై నిత్తు చేరదు: రంజించు; 'కరుణ' అను నామధాతువునకును 'విహర్' అను నుపసర్గముతో గూడిన ధాతువునకును తుదివర్ణమునకుం బూర్వాక్షరము లఘువయినను నది యేకాక్షరము కాదు గావున నిత్తురాదు: కరుణించు, విహరించు. 'జయ్' అను ధాతువునకు బూర్వమం దున్నది లఘువు నేకాక్షరము నైనను నది అయంతము గావున దానివై నిత్తురాదు: జయించు. సూత్రమున 'వా' అనునది బాహుళకార్థమున నువ

యోగింపఁబడినది; కావున, నొకప్పుడు ప్రాదియోగమున లఘ్వేకాక్షర పూర్వ ముకాని యంత్య వర్ణముగల ధాతువుపై నిత్తు చేసుటయుఁ గలదు. ఉ త్తర్, దీని తుదివర్ణ పూర్వమున నేకాక్షరము లేకున్నను 'ఉ త్తర్+ఇంచె = ఉ త్తరించె; ఉ త్తరి+ఇంచె = ఉ త్తరియించె' అను రెండు రూపములును గలుగుచున్నవి.

37. తిఙ్మధ్యనామకా స్సు ర్మధ్యమపురుషాశ్చ యే రమాంతా శ్చ.

మధ్యమపురుష ప్రత్యయములును (వు, రు, వి, రి, ము, డుఙ్ ంత, మాంత క్రియలును (ఉ త్తమ బహువచన ము, మి, వర్ణకములు, ప్రథమాబహువచన రు, రి, ప్రత్యయములు), తిఙ్మధ్యమములను పేరు గల వగును. తిఙ్మధ్యమములు కళలని సంజ్ఞాప్రకరణమునఁ జెప్పఁబడినది.

38. చో రాత్మనే పదార్థే గృహ్ణాతా వాగమస్య వే త్వం స్యాత్.

క్రియాఫలము కర్తకు చెందునప్పుడు తెనుఁగునఁ జేరు 'కొను' ధాతువు పరమగుచుండఁగా ఆగమముగా వచ్చిన యించు (క్కు) నందలి తుది చు వర్ణమువై వైకల్పికముగ హ్రస్వ ఇకారము చేరును: పోషించికొను, పోషించుకొను, మొద.

39. రఞ్జతి ఘట్యాదీనాం బిన్దో శ్చ స్యాపి లా వుభౌ భవతఃగి.

రఞ్జతి, ఘటి (రంజ్, ఘట్) మొదలగు ధాతువులపై జేరు నించుగాగ మమునందలి 'ంచ్' అనుదానికి 'ల్గ్' అనున దాదేశముగ వచ్చును: రంజించ్ +ఉ=రంజిల్గ్+ఉ=రంజిల్లు, ఘటించ్+ఉ=ఘటిల్గ్+ఉ=ఘటిల్లు, మొద.

40. నతు ణౌ భవే చ్చ లోపో ణ్యర్థే యో వర్తతే పరే తస్మిన్.

ణిచ్చుపరమగునప్పు డున్ననో 'ంచ్' కు 'ల్గ్' రాదు: పోషింపించు ('పోషింపిల్లు' అని కాదు); ణ్యర్థమునందున్నచ్చు ఇంచుగాగమము పరమగు చుండఁగా స్వార్థమున మొదట రంజతి ఘట్యాదిధాతువులపైఁ జేరిన యించు క్కు-నకు లోపము గలుగును: రంజ్(+ఇంచు+స్వార్థము) +ఇంచు (ణ్యర్థము), ఇంట్లుండఁగా స్వార్థేంచుక్కు- లోపించి 'రంజించు' అనియే ణ్యర్థమున నిలుచును.

41. వ్యనరాగమః క్రియాణామ్.

ధాతువులకుఁ బైని వివరించిన యాగమములే కాక యింకను ననేకవిధ ములైన యాగమములు (ఇంతకుముంను చెప్పినయర్థములందును చెప్పనియర్థ ములందును వచ్చును.) ఇది 'కాఁపుదల' సూత్రము; ఇది యనుక్త, దురుక్త, అత్యుక్త, పునరుక్త, అన్యథోక్త విషయముల నన్నిటిని సంరక్షించుట కేర్పడి నది. ఇంతవఱకును జింతామణియందు క్రియలను గూర్చి చెప్పఁబడినదానిని బట్టి యీ క్రింది రీతి సమాపకక్రియారూపము లేర్పడుచున్నవి.

బంధం

ర్థము.

	బహు
ుంపి	రక్షింపించుచున్నము
	...
ుంపి	రక్షింపించుపున్నము
ుంపి	రక్షింపింపుపున్నము
ుంపి	రక్షింపించుచున్నరు
	...
ుంపి	రక్షింపించుపున్నరు
ుంపి	రక్షింపింపుపున్నరు
ుంపి	రక్షింపించుచున్నరు
	...
ుంపి	రక్షింపించుపున్నరు
ుంపి	రక్షింపింపుపున్నరు
ుంపి	రక్షింపించుచున్నరు
	...
ుంపి	రక్షింపించుపున్నరు
ుంపి	రక్షింపింపుపున్నరు
ుంపి	రక్షింపించుచున్నవి
	...
ుంపి	రక్షింపించుపున్నవి
ుంపి	రక్షింపింపుపున్నవి

సబంధము.

ఏక
రక్షింపించకలను
రక్షింపింపకలను
రక్షింపించకలవు
రక్షింపింపకలవు
రక్షింపించకలఁడు
రక్షింపింపకలఁడు
రక్షింపించకలదు
రక్షింపింపకలదు
రక్షింపించకలదు
రక్షింపింపకలదు

పురుషము.		స్వార్థము.		ణిజర్థము.	
		తద్ధర్మము.			
		ఏక	బహు	ఏక	బహు
ఉత్తమ		పోషింత్ను (నా)	పోషింత్ము	పోషింపింత్ను (నా)	పోషింపింత్ము
మధ్యమ		పోషింత్వు	పోషింత్రు	పోషింపింత్వు	పోషింపింత్రు
ప్రథమ	మహత్	పోషించు (వా)	పోషింత్రు	పోషింపించు (నా)	పోషింపింత్రు
	మహతీ	పోషించు (నా)	పోషింత్రు	పోషింపించు (నా)	పోషింపింత్రు
	తిర్యగ్జడ	పోషించు (నా)	పోషించు (నా)	పోషింపించు (నా)	పోషింపించు (నా)
		భూతము.			
ఉత్తమ		పోషించితిని (నా)	పోషించితిమి	పోషింపించితిని (నా)	పోషింపించితిమి
మధ్యను		పోషించితివి	పోషించితిరి	పోషింపించితివి	పోషింపించితిరి
ప్రథమ	మహత్	పోషించె (వా)	పోషించిరి	పోషింపించె (నా)	పోషింపించిరి
	మహతీ	పోషించె (నా)	పోషించిరి	పోషింపించె (నా)	పోషింపించిరి
	తిర్యగ్జడ	పోషించె (నా)	పోషించె (నా)	పోషింపించె (నా)	పోషింపించెన్
		న్యతిరేకము.			
ఉత్తమ		పోషింపను	పోషింపము	పోషింపించను	పోషింపించము
				పోషింపింపను	పోషింపింపము

పురుషము.	స్వార్థము.		ణిజర్థము.	
	తద్ధర్మము.			
	ఏక	బహు	ఏక	బహు
మధ్యమ	పోషింపవు	పోషింపరు	పోషింపించవు	పోషింపించరు
			పోషింపింపవు	పోషింపింపరు
ప్రథమ మహత్తు	పోషింపఁడు	పోషింపరు	పోషింపించఁడు	పోషింపించరు
			పోషింపింపఁడు	పోషింపింపరు
మహతీ	పోషింపదు	పోషింపరు	పోషింపించదు	పోషింపించరు
			పోషింపింపదు	పోషింపింపరు
తిర్యగ్జడ	పోషింపదు	పోషింపవు	పోషింపించదు	పోషింపించవు
			పోషింపింపదు	పోషింపింపవు
	సంప్రార్థనము.			
మధ్యమ	పోషింపుము	పోషింపుఁడు	పోషింపించుము	పోషింపించుఁడు
			పోషింపింపుము	పోషింపింపుఁడు

i. పైరూపములలో 'ఉన్న' అనుబంధముపై 'ను, ము, వు, రు, డుజ్' లు చేరునప్పుడు దాని తుది యత్తునకు దీర్ఘము కలుగునని చింతామణియందు లేదు కావునఁ గొన్ని యనిష్టరూపము లేర్పడుచున్నవి.

ii. భవిష్యదర్థక రూపములందు 'అత్' వచ్చునని యున్నదికాని, ఆ యత్తుపై నుమాగమము వచ్చునని చెప్పఁబడి యుండలేదు; కావునఁ గొన్ని యనిష్టరూపము లేర్పడుచున్నవి.

iii. 'చోఃపస్న్యస్యాత్' అనునప్పుడు 'చు' వర్ణమున కంతటికిని అత్వవిశిష్టమగు పత్వమో, పొల్లుపకారమో కలుగును గావున, గొన్ని యనిష్ట రూపము లేర్పడుచున్నవి. వానిని పై పట్టికలలో వివరింపలేదు.

iv. పత్వముగలుగు చు వర్ణము ధాతువుపై స్వార్థమునఁజేరు చు వర్ణమో, 'చు రితి క్రియాపదానాం' అను సూత్రమువలననే వర్తమానకాలమున ధాతువులపైఁ జేరిన చు వర్ణమో, లేక రెండునో తెలియదు. స్వార్థంచుచ్చు వర్ణమనుకొనినఁ గొన్నియనిష్టరూపములును, వర్తమానార్థమున వచ్చునదనుకొన్నఁ గొన్నియు, రెండును ననుకొన్న మఱికొన్నియుఁ గలుగుచున్నవి.

v. 'వసతి' యనిన 'ఉండు' అనియు, 'అస్తి' అనిన 'కలుగు' అనియు నర్థము చెప్పవలెనో, యట్టి యర్థము గల యితర తత్సమాచ్చిక ధాతువులను గ్రహింపవలెనో తెలియదు. 'ఉన్న' కల, అను అనుబంధములనే యేల చేర్పవలెనో తెలియదు.

vi. పట్టికలందు వివరించిన యనేక రూపములకు నన్నయభారతమునఁ బ్రయోగములు కానరావు.

vii. నన్నయ వాడిన యనేక తత్సమక్రియారూపములకైను చింతామణియందు గతికానరాదు.

viii. శత్రర్థక, తుమున్నర్థక, వ్యతిరేక క్త్వార్థకాద్యసమాపక క్రియారూపనిష్పత్తి చింతామణివలనఁ దెలియదు.

ix. ధాతుజవిశేషణములలో భూతార్థ, ప్రతిషేధార్థములు గలవానిని గూర్చియే చింతామణివలనఁ దెలియును; తక్కినవానినిగూర్చి తెలియదు.

x. ఆశీర్లింగార్థములందు గలుగు క్రియారూపములనుగూర్చి చింతామణివలనఁ దెలియదు.

xi. ఎదు, ఎద, ఎడు, ఎడి, మొదలగు ప్రత్యయములతోడి రూపముల కునుఁ జింతామణియందు గతిలేదు.

దేశ్యక్రియల కాయా యర్థములందు గలుగు రూపములనుగూర్చి ప్రస్తకియే లేదు. కావున 8-వ సూత్రమున చెప్పఁబడిన యాత్మనేపదార్థక

'కొను' ధాతువుపై నెట్టి రూపములు గలుగునో చింతామణినిబట్టి తెలిసికొన వీలులేదు.

ఇట్టివాని కన్నిటికిని 'పునరాగమః క్రియాణామ్' అను సూత్రమే శరణ్య మగుచున్నది. దానిమూలమున కావ్యములందును వ్యవహారమునందును గల యాయా యను క్ర రూపములను సాధించుకొనవచ్చును. ఈ సూత్రమునందలి 'ఆగమ' శబ్దము వైయాకరణ సంప్రదాయము ననుసరించి యాదేశ, లోప, వర్ణవ్యత్యయములకును నుపలక్షణమనియుఁ జెప్పికొనవచ్చును.

42. పర్యాప్తో మన్మతే తు సజ్కేతః.

నా మతమున నాంధ్రశబ్దములఁగూర్చి చేయవలసిన వ్యాకరణ సంకేతము ముగిసినది.

* 43. సంప్రార్థనార్థకా దీత్.

సంప్రార్థనమున క్రియలపై వచ్చు ముడుబ్బులపై దీర్ఘమగు ఈ కారము వచ్చును: పోషింపుమీ, పోషింపుఁడీ; మొద. ఇట్టి రూపములు నన్నయభారత మున లేవు.

* 44. ఏ దాతౌ ప్రశ్నలక్షణౌ భవతః.

దీర్ఘములగు ఏకారమును, ఆకారమును ప్రశ్నమునకు గుఱుతు లగు చున్నవి. ఏత్, ఆత్, అనునవి చేరిన ప్రశ్నరూపములు నన్నయకాలమునఁ గానరావు. ఈ 'ఏ, ఆ' లు క్రియల యే రూపములపైఁ జేరునో చింతామణి వలనఁ దెలియరాదు.

* 45. ఏదోతౌ వ్యతిరేకాదపి సంప్రార్థనపరా క్రియాణాం స్తః.

క్రియల వ్యతిరేకార్థకరూపములమీఁదఁ గూడ ఏ, ఓ, లు చేరి సంప్రార్థనమును దెలియఁజేయును: పోషింపవే, పోషింపవో, పోషింపరే, పోషింపరో మొద. ఇట్టి రూపములును నన్నయకాలమునఁ గానరావు. 'వ్యతి రేకాదపి' అనుటవలన నింక నేయే రూపములపై నవి చేరునో స్పష్టము కాలేదు.

46. భావే టవర్ణకోఽన్యే సర్వేషాం చ క్రియాపదానాం స్యాత్.

అన్ని ధాతువులమీఁదను భావార్థమున టవర్ణము చేరును: పోషించుట, మొదలయినవి.

47. కర్మణ్యనుబన్ధకః స్యా త్పతిధాతుః కర్తృవచ్చ తద్విధయశ్చ.

కర్మార్థమున 'పడు' ధాతు వనుబంధముగఁ జేరును. దానిపైఁ గర్మార్థ మందువలె కార్యములగును, 'పడు' ధాతువు దేశ్యము కావునను, దేశ్యధాతువు

నుండి కలుగు సమాపకాసమాపక క్రియారూపములఁ గూర్చి చింతామణి తెలుపలేదు కావునను, కర్మణ్యర్థమునఁ గలుగు రూపములను జింతామణి నుండి తెలిసికొన వీలులేదు.

48. అత్వాది తత్సమానామివ దేశ్యానాం క్రియాపదానాం స్యాత్.

తత్సమ క్రియాపదములకువలె దేశ్యక్రియాపదములకును 'వ్యతిరేక' భావ్యర్థములందు గలుగు అత్వము మొదలగు కార్యములు కలుగును. 'అత్వాది' అని చెప్పుటవలన నెట్టికార్యములు కలుగునో తెలిసికొన వీలులేదు. దేశ్యక్రియాపదముల రూపప్రక్రియను దెలిసికొనుట కీసూత్ర మొక్కటియే యున్నది. అది యిదమిత్థమని యించుకయుఁ దెలుపదు. తత్సమక్రియాపద ములవలె దేశ్యధాతువులనుండి క్రియాపదముల నేర్పఱిచినయెడల నెన్నియో యనిష్టరూపము లేర్పడఁ గలవు.

49. వర్ణాగమో విశేషఁ పురుషే ష్వర్థేషు చాఽపి వచనేషు.

(దేశ్యక్రియాపదములందు) పురుషములందును, అర్థములందును, వచనములందును తత్సమ క్రియాపదములందు వర్ణాగమము విశేషముగఁ గలుగును. ఈ సూత్రమును బట్టి, దేశ్యక్రియల గ్రాంథిక వ్యావహారికరూపముల నన్నిటిని సాధింపవచ్చును. ఇందలి వర్ణాగమ మనునది వర్ణాదేశ, వర్ణలోప, వర్ణవ్యత్యయములకును నుపలక్షణ మనుకొనవలెను. అట్లనుకొనకున్నయెడల ననేక గ్రాంథిక క్రియాపదముల రూపనిష్పత్తియు కలుగదు.

క్రియాపరిచ్ఛేదమందలి సూత్రములేకాక తక్కిన పరిచ్ఛేదములందలి సూత్రములును దత్సమపదముల రూపములను మాత్రము సాధించుననియు, దేశ్యపదములరూపములను గ్వాచిత్కముగమాత్రము సాధించుచున్నవనియుఁ గంతోక్తగ నేదేని సూత్రము దేశ్యరూపముల సాధనప్రక్రియకే యని చెప్పకుండినయెడల నది తత్సమపదములకు వర్తించునని మాత్రము చెప్పవలయు ననియుఁ గొంద ఱందురు. చింతామణిసూత్రములను బరిశీలించి, వానిని (i) తత్సమదేశ్యములకు రెంటికిని వర్తించునవి (ii) కేవల తత్సమరూప సాధనఁజేయునవి (iii) కేవలదేశ్యములకు వర్తించునవి యని మూఁడు వర్గములుగ నేర్పఱుపవచ్చును.

(i) తత్సమదేశ్యములకు రెంటికిని వర్తించునవి.

సంజ్ఞాపరిచ్ఛేదము: 1-4; 6-16, 18, 49-52; 56-74=39 సూత్రములు.

సంధిపరిచ్ఛేదము: 1-51 = 51 సూత్రములు.

అజంతపరిచ్ఛేదము: 1-14; 16-19; 22-41; 45-47; 58-61; 63, 46, 68, 70 = 52 సూత్రములు.

హలంతపరిచ్ఛేదము: 32-43; 50 = 13 సూత్రములు.

క్రియాపరిచ్ఛేదము: 9-35, 37-49 = 40 సూత్రములు.

మొత్తము: 195 సూత్రములు.

(ii) కేవల తత్సమములకు సంబంధించినవి.

అజంత పరిచ్ఛేదము: 15, 20, 21, 42, 48, 50, 53, 56, 57, 62, 65- 67, 69, = 41 సూత్రములు.

హలంతపరిచ్ఛేదము: 1-10 = 10 సూత్రములు.

క్రియాపరిచ్ఛేదము: 1-8; 36 = 9 సూత్రములు.

మొత్తము: 33 సూత్రములు.

(iii) కేవల దేశ్యములకు వర్తించునవి.

సంజ్ఞాపరిచ్ఛేదము: 5, 17, 19- 48; 53- 55; = 35 సూత్రములు.

అజంతపరిచ్ఛేదము: 43, 44, 49, 54, 55, 71- 88=23 సూత్రములు.

హలంతపరిచ్ఛేదము: 11-31; 44, 49, = 23 సూత్రములు.

మొత్తము: 81 సూత్రములు.

ఇట్లు 309 సూత్రములలో ముప్పదిమూడు మాత్రము తత్సమరూప సాధన కుమాత్ర మనుకూలముగ నున్నవి. అందును గొన్నిటిని దేశ్యరూప సాధనకనుగుణముగ గూడ నన్వయింపవచ్చును. అందుచే నాంధ్రశబ్దచింతామణి తత్సమప్రక్రియను బోధించుట కేర్పడిన దనుట తగదు.

ఉత్తరాంధ్రము

పండ్రెండవ ప్రకరణము.

ఉత్తరాంధ్రము

పండ్రెండవ ప్రకరణము.

నన్నయకాలపు భాషకు లక్షణము నేర్పఱిచిన రీతిగాఁ బ్రతిశతాబ్దము నందలి భాషకును నేర్పఱిచినఁగాని యాంధ్రభాషాచరిత్రమును సంపూర్ణముగ వివరించుటకు వీలులేకుండును. అట్టి పనిఁజేయుట యొకరిద్దఱకు సాధ్యమగు పనికాదు. పూర్వకాలపు భాషయంతయును నేఁడు లేదు; గ్రంథరూపమునఁ గంటఁబడిన భాషకు మాత్ర మెట్లయిన లక్షణము నేర్పఱుచుకొనవచ్చును. కాని, యట్లు మిగిలిన భాషయైనను నాఁటనుండి నేటివఱకు నిలిచిన శాసనాదికముల మూలమున మనకుఁ గానవచ్చునది మాత్రమే సంపూర్ణ ప్రమాణమగును. తాళపత్రములపై మనకుఁ జేరిన పూర్వభాషవిషయమున నంత నిబ్బరముగ లక్షణము నేర్పఱుచుట కష్టను. తాళపత్ర గ్రంథము లా యా కాలములనాఁటివి నేటివఱకు నొక్కరూపమున మనకు లభింపకున్నవి. వ్యాయసకాండ్ర భ్రమ ప్రమాదములచేతనేమి, తరువాతి పండితులును గవులును వానియందు చేసిన నూర్పులవలననేమి, యాయా గ్రంథములు యథాకవిగ్రథితములుగ మనకు లభింపకున్నవి. అట్టియెడ నాయా కాలములందలి శాసనముల మూలమునను తాళపత్రగ్రంథపరిశోధనమువలనను నొక్కొక గ్రంథమునందలి భాషను నిర్ణయించుకొనవలసియుండును. అట్టిపని యింతవఱకును జరిగియుండలేదు. కావున సాధ్యమయినంతవఱకు ముద్రిత గ్రంథముల మూలమునను, నందలి పుటలయడుగున తత్తత్పరిష్కర్త లను గ్రహించిన పాఠాంతరముల మూలమునను నెట్లో పాఠములను సరిపెట్టుకొనవలసియున్నది. ఇట్లు చేయుటవలన నొకరీతిగ మాత్రము భాషాచరిత్రము నేర్పఱుచుకొనఁగలము.

నన్నయకాలపు ఆంధ్రభాషాలక్షణము నేర్పఱుప నేను బ్రయత్నించినట్లే యితరకవుల గ్రంథములకును నితరులు లక్షణము నేర్పఱుపఁ బ్రయత్నింపవలసియున్నది. అట్టి ప్రత్యేకలక్షణగ్రంథములు బయలువెడలువఱకును భాషాచరిత్ర నిర్మాణవిషయమున మనకు సంతృప్తి గలుగఁజాలదు. నన్నయకాలమునకుఁ దరువాతికాలపు ప్రయోగము లాయా సందర్భములం దీ గ్రంథమునఁ బొందుపఱుపఁబడియున్నవి. ప్రస్తుత పరిశోధనముల స్థితిలో నంతకంటె నెక్కువగఁ జేయుట సాధ్యముకాదు.

ఆయా ప్రకరణములం దిప్పటివఱకు సేకరింపఁబడిన ప్రయోగములు సాధ్యమయినంతవఱకుఁ జేర్పఁబడినవి. వానియందు చేరక మిగిలిన ప్రయోగములలోఁ గొన్నిటి నుత్తరాంధ్ర మనుపేర నీ ప్రకరణమునఁ బొందుపఱుపఁ బ్రయత్నించుచున్నాను.

లాక్షణికులు దమ కపశబ్దములుగాఁ దోఁచినవానిని గ్రామ్యములుగ నిషేధించియున్నారు. ఇట్టి నిషేధమునకుఁ గారణము తమకుఁ బూర్వుల కావ్యములం దాయా రూపములు లేకుండుటయుఁ దనుకాలమున నవి తల చూపుచుండుటయు నని యనుకొనవచ్చును. పూర్వలాక్షణికు లిట్టి దృష్టితోనాయాశబ్దరూపములను నిషేధించినను దరువాతికవులు వానిని ప్రయోగింపక మానరైరి. వ్యవహారము లక్షణముకంటె వారికి బలవత్తరమయ్యెను. అర్వాచీనలాక్షణికులకుఁ బూర్వలక్షణమే ప్రమాణమయ్యెను. గాని, కవుల ప్రయోగములు కాలేదు. కావున నానాఁటికిని లక్షణముకంటె నిషేధమే యెక్కువ యగుచువచ్చెను. ప్రయోగములను వ్యవహారమును విడిచి లక్షణమును గూర్చి నెంచుట నేలవిడిచి సాముచేయుట వంటిదయ్యెను. కావుననే, యొక లాక్షణికుఁడు విధించినదాని నింకొకఁ డాక్షేపించుటయు నొకఁడు నిషేధించిన దాని నింకొకఁడు గ్రహించుటయు సంభవించెను.

ఆంధ్రవ్యాకరణ సంప్రదాయ మనేకవిధములుగ నున్నది. ఒకటి యాంధ్రశబ్ద చింతామణియే సంపూర్ణ వ్యాకరణమని తలంచి, దానియందలి లక్షణము నతిక్రమించిన ప్రయోగములను నిషేధించునది. మఱియొకటి యథర్వణుని సంప్రదాయము. ఆంధ్రశబ్ద చింతామణి యసంపూర్ణ లక్షణ గ్రంథమని తలంచి దానిని సవరించి వివరించునట్టిది. అహోబలుఁ డాంధ్రశబ్ద చింతామ ణ్యథర్వణకారికావళులతోఁ దెనుఁగు లక్షణమున కవధిఁ గల్పించి నాఁడు. కాని, తరువాతివారగు కూచిమంచి తిమ్మకవియు, నడిదము సూర కవియు నాయవధి నతిక్రమించి కవులకు మార్గదర్శకులైరి. తరువాతఁ జిన్నయసూరి యహోబలుని సంప్రదాయమును నిలబెట్టుటకు బాలవ్యాకరణ మును రచించెను. బహుజనపల్లి సీతారామాచార్యులవా రథర్వణసంప్రదా యమును సాగించుచు బాలవ్యాకరణమునకుఁ గారికా రూపమునఁ బ్రౌఢ వ్యాకరణమును రచించిరి. ఈ లాక్షణికుల సంప్రదాయమునకుఁ జేరని యాంధ్రభాషాభూషణాది వ్యాకరణములును గొన్ని పొడచూపినవి. ఈ లక్షణగ్రంథముల చరిత్ర మెట్లున్నను, వీనిలో నొకటిగాని, యన్నియుఁగాని యాంధ్రభాషకు సంపూర్ణలక్షణమును జేకూర్చునట్టివి కావు. ఆయా లక్షణ కర్తల దృష్టికి సాధువులని తోచిన ప్రయోగములకు మాత్రము లక్షణము

పుట్టినది. తక్కినవానిలోఁ గొన్నిటికి నిషేధము కలిగినది; మిగిలిన యనంత భాష లక్షణాగతికమైనది.

ఆంధ్రశబ్ద చింతామణి కావ్యభాషకు నియమమును గల్పించుటకై యేర్పడినది. కావునఁనే "విశ్వశ్రేయఃకావ్యమ్; తదదోషౌ పరికృతౌ చ వాగర్థౌ; సా వా గ్యా రసవృత్తిః; సాధ్యోహి రసో యథా త(య)థం కవిభిః" అను నార్యాగీతితో నాలక్షణగ్రంథ మారంభ మగుచున్నది. పిదప "స్వస్థాన వేషభాషాభిమతా స్సన్తో రసప్రలుబ్ధధియః లోకే బహుమన్యన్తే వైకృత కావ్యాని చాన్య దపహాయ" అవి రసప్రలుబ్ధ ధీమంతులు వైకృత కావ్యములను బహుమానింతురని తెలుపఁబడినది.

వ్యాకరణము ప్రయోజనము రసముకాదు. రసదృష్టితో పాణిన్యాదులు సంస్కృతమునకును నితరు లితర భాషలకును వ్యాకరణమును వ్రాసియుండలేదు. భాషా స్వరూపము నేర్పరించుటయే లక్షణ గ్రంథముల ప్రయోజనము. వ్యాకరణ మొక శాస్త్రము; అది భాషా తత్త్వమును నిరూపించునట్టిది. అది చేయు నియమములు రాజాజ్ఞలవంటివి కావు; అవి సంస్కారమే ప్రయోజనముగాఁ గలవి. "వర్ణలోప, వర్ణాగమ, వర్ణవ్యత్యయ, ప్రకృతి భావలక్షణ స్సంస్కారః" అని కాత్యాయనుని ప్రాతిశాఖ్యము. ఇక్కడ నీ శబ్ద రూపమున నీ వర్ణమునకు లోపము గలిగినది; ఇక్కడ నీ వర్ణ మాగమముగా వచ్చివది; ఇక్కడ వర్ణ వ్యత్యయము గలిగినది; ఇక్కడ నిది ప్రకృతి భావమున నిలచినది, అని తెలియఁజేయుటయే సంస్కారము.

ఇట్లుండఁగా నున్నరూపమును మార్చియు, నిషేధించియుఁ జేసిన నియమము గ్రాహ్యము కాఁజాలదు. అట్టి నియమమును జేసినను లోకము చాని ననుసరింపదు. పంచాంగములు మాఱిన గ్రహగతులు మాఱవు; వృక్ష శాస్త్రము సరిగ లేకున్నఁ జెట్లు తమ సహజ స్వరూపమును విడనాఁడవు. అయిన భాషకు నియమ మక్కఱలేదా యని యనేకు లడుగుచుందురు. నియమము లేని భాషయే లేదని దానికిఁ బ్రత్యుత్తరము; పదప్రత్యయ విభాగము, విభక్తి, వచన, లింగ, పురుషములు మున్నగు వ్యాకరణవిషయములు సంపూర్ణముగ లేని భాషయే యుండఁజాలదు. అయిన భాషా విషయమునఁ బ్రమాణ మక్కఱలేదా యని యడుగవచ్చును. ప్రమాణమనునది యొక కల్పిత భావము; ప్రమాణమైన మనుష్యుఁడు, ప్రమాణమైన గుఱ్ఱము, ప్రమాణమైన చెట్టు నను వ్యక్తులెట్లు దుర్లభములో, ప్రమాణ భాషా విషయమునఁగూడ నంతే. ఏదో యొక ప్రామాణిక కృతకభాషను గల్పించి కొన్నను, నది యా రూపమునఁ జిరకాల ముండఁజాలదు. ప్రపంచమునకును భాషకును పరిణామము సహజము. పరిణామప్రవాహ రూపమున లోకము

నకు నిత్యత్వము గలదు. నన్నయనాఁ డుండిన మనుష్యులవంటి మనుష్యులు, నాచారములవంటి యాచారములు, వ్యవహారములవంటి వ్యవహారములు, నేఁడట్లు లేవో, నాఁటి భాషయు నేఁడులేదు. అది పరిణామమును బొంది నది. కొందఱు పాఁడయిన దనవచ్చును; బాల్యమునుండి యీవనమును బ్రాపించుట పాఁడగుట యైనయెడల నేఁటిభాష పాఁడైనదే యగును. అయిన నేమి చేయవలెను ? మన వ్యవహారమును మానుకోఁ గలమా? తిరుగ బాల భాషితము నభ్యసింప వలెనా?

"సిద్ధిర్లోకా ద్ధ్రశ్యా" అను సూత్రములోని 'లోక' శబ్దమునకు 'శిష్ట లోకమని కొందఱును, 'కవిలోక' మని కొందఱును, ప్రాచీనకవి' లోక మని కొందఱును, "ప్రాచీనతమఁ"డగు నన్నయ యొక్కఁడే యీ లోకమనికొంద ఱును నర్థమునుచెప్పి, లక్షణమును జాల సంకుచితము చేసిరి. నన్నయ విడి చిన యరణ్యపర్వ భాగమును బూరించిన యెఱ్ఱన్నకే నన్నయభాషా తత్త్వము సరిగ పట్టుపడనప్పు డాతని కింకను దూరమున నున్న మన కది వేద్యమగుట కష్టమని వేఱుగఁ జెప్పనక్కఱలేదు. శ్రమ చేయఁగాచేయఁగా నేమూలనుండియో కొంతభాగమును మాత్రము కనుగొనుటకు వీలగునే కాని, యీకాలపు భాషకు సంపూర్ణ లక్షణము నేర్పఱుచుటకు శక్యముకాదు.అట్టి లక్షణమును సంపూర్ణముగ నేర్పఱుచుటకు సాధన సామగ్రి చాలదు. భారత కథలో రెండున్నర పర్వముల కథకు సరిపోయిన భాషను మాత్రము నన్నయ యుపయోగించినాఁడు; అదిగాక చాలవఱకు సంస్కృత పదములతోఁ గాల క్షేపము చేసినాఁడు; ఆ నాఁటి తక్కిన భాషకు స్వరూప మెట్లుండెనో తెలిసి కొనుటకు శాసనములు కొంత తోడ్పడుచున్నవి; కాని, వాని మూలమునను నెక్కువ ప్రయోజనము గలుగదు.

ప్రాచీన కావ్యములను జదువుకొని యందలి మార్గమునే యవలంబింప వలెననుట యనుసరింప సాధ్యముకాని యుపదేశము. జీవితకాలమంతయు భాష యందు కృషిచేసిన పండితులకే ప్రాచీనాంధ్రభాషాలక్షణము దుర్లభముగానుండ, సామాన్యజనుల కది యందని మాఱనిపండే యగును. ఏనాఁటి వ్యవహార మానాఁటిది; ఏనాఁటిభాష యానాఁటిది. శబ్దములను విచారము లేకుండ నిషేధించుటవలన లాభములేదు.

ప్రాచీన లాక్షణికులు చేసిన నిషేధములు తమ లక్షణగ్రంథము లందే నిలిచినవి. "ఉత్తరాంధ్ర కవులూరక యుండ"లేదు. తమకుఁ దోచి నట్లు దాము గ్రంథములను రచించిరి; తమ వ్యవహారమునందున్న రూప ములను విడనాడక ప్రయోగించుకొనిరి. వారును రసప్రలుబ్ధ ధీశాలులే. వారి గ్రంథములును నాఁడును నేఁడును దెనుఁగువారి కాదరణ పాత్రములైనవి.

ఆంధ్రశబ్దచింతామణికారుఁడు "విరళాన్ వేచోపాదికశబ్దాన్ ప్రవ్యాహరన్తు శబ్దజ్ఞాఁ, ఇహ తు ప్రవ్యాహార్యం సంకేతిత సుప్రసిద్ధ మేవ పదమ్" అని ఘంటాఘోషముగా చెప్పినను లాక్షణికులు వ్యవహారమున సంకేతిత సుప్రసిద్ధములైన పదములను నిషేధించి, యెన్నఁడో కవులు వాడినట్టియు నేఁడు వ్యవహారభ్రష్టములైనట్టియు పదములనే యతిప్రీతితోఁజూచుచు, ప్రాచీనశబ్ద స్వరూపము తమకు గోచరింపని పట్టుల, వ్యావహారికరూపము దుష్టమను తలంపుతోఁ గృతకరూపములతో రసపుష్టిఁ గలిగింపనెంచుట భాషకు కీడుగలిగించుట గాని వేఱుగాదు.

ఈక్రింద నాయాలాక్షణికులు నిషేధించిన రూపములును, నారూపముల నుత్తరాంధ్రకవు లెట్లు తమగ్రంథములందు వాడినదియుఁ జూపఁబడును.

కేతన నిషేధించిన రూపములు.

పంచకుము, తోపించకుము; వాటిని; మమ్మా = మమ్మును; గొంటూరమ్మ; ఏదాలు; మోసేటివారు; అసనేనువారు; వాఁడి; బొడిగ; ఈఁడు, ఇనుతి; పంపేరు, తెంపేరు; పాఁపేరు, చూసేరు; ఇందాము, కందాము; ఇస్తి; అటుకు; దవ్వు; వెగడు; అషువలె, ఇషువలె; ఆడ, ఈడ, ఏడ; అచ్చు; ఇచ్చు; నోయన్, కాయన్, వేయకుండు; ఆఁడు, బొమ్మఁడు; గద్ద, గుద్ద.

అప్పకవి.

చెవులు, కనులు, బుగ్గలు, పండ్లు, చండ్లు, బొడ్డు, ముడ్డి, కాళ్లు, చెంచు, ఉయ్యల, పయ్యద, తాయతు; తన్ను, నిన్ను, నన్ను, లు ద్రుతప్రకృతికములు కావు. కనెన్, వినెన్; రేఫ శకటరేఫములకు యతిప్రాసల విషయమున విరోధము.

అవహోబలుఁడు.

అంట, కొంట, మొద.

చిన్నయసూరి.

1. వస్తాఁడు, తెస్తాఁడు; వచ్చేని, తెచ్చేని; వచ్చేవాఁడు, తెచ్చేవాఁడు; వచ్చేటివాఁడు, తెచ్చేటివాఁడు.

2. స్త్రీవాచక తత్సమ సంబోధనాంతంబులకు సంధిలేదు; సంస్కృతీయంబునకు సంధియగునని యథర్వణాచార్యులు చెప్పిరిగాని, దానికిం బూర్వ కాలంబులందుఁ బ్రయోగంబు మృగ్యంబు.

3. క్ష్వార్థంబైన యిత్తునకు సంధి లేదు.

4. కూఁతురులు, కూఁతుళ్లు, కూఁతురి నిత్యాది రూపంబులు గ్రామ్యంబు లని యెఱుంగునది.

5. ఆకర్ణించుదురు, దంచుదురు, ఆకర్ణించన్, దంచన్, ఆకర్ణించక, దంచక, ఇత్యాది రూపములు ప్రామాదికములు.

6. చేతురు, కోతు రిత్యాదు లసాధువులని యెఱుంగునది.

వైయాయా వ్యాకరణకర్తలు నిషేధించిన రూపములకు గ్రంథముల నుండి పెక్కులుదాహరణముల నీయవచ్చును. వానినన్నిటిని గవులు యథేచ్ఛ ముగఁబ్రయోగించికొనిరి. అట్టియెడ వానికిని బ్రమాణత్వమును గల్పించుటకు సూత్రములను జేయుట వైయాకరణుల ధర్మము.

లాక్షణికులు నిషేధించిన యాయా విషయములందేకాక యింక ననేక విషయములందు పూర్వాంధ్రమునకును నుత్తరాంధ్రమునకును భేదములు గలవు. ఆభేదములను చూపుటమాత్ర మీ యాంధ్రభాషా చరిత్రము పని. ఆంధ్రభాషాలక్షణమును విశాలముచేయుట కాయా ప్రయోగము లుపకరింపఁగలవు.వీనిలోఁ గొన్నిటిని గుప్తార్థప్రకాశికాకారులగు కీ.శే. బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రులుగారు చూపియేయున్నారు. కాని,వారు వాని నంగీకరింపక యవి లక్షణ సురక్షితంబులుకావని పరిహరించిరి. ఆయా ప్రయోగము లపరిహార్యములనియు, వానినిజేకొని విశాల మగు వ్యాకరణము నాంధ్రభాషకుఁ గల్పింపవలయుననియు భాషాభివృద్ధిని జ్ఞానవ్యాపనమును గోరువారికి వేఱు చెప్ప నక్కఱలేదు.

సంస్కృతము.

తెనుఁగున సంస్కృతము వాడుక యనేక విధములుగ మాఱినది. సంస్కృతపదముల యుచ్చారణము తెనుఁగువారి నోటఁబడి యెన్నియో రీతులఁ బరివర్తనము నొందినది. అందుమూలమునఁ దత్సమములును నర్ధతత్సమములును, తద్భవములును గలిగినవి. తత్సమములలో నతిప్రాచీనములు కొన్ని; నర్వాచీన తత్సమములు కొన్ని; తద్భవములలోఁ బ్రాచీనతద్భవములు కొన్ని, యర్వాచీనతద్భవములు కొన్ని. మిక్కిలియు వికారమునొందిన తద్భవము లనేకములు దేశ్యములుగఁ బరిగణింపఁబడుచున్నవి. కేవల తత్సమములుగా నేఁడు వ్యవహారము నున్న పదములును నాంధ్రభాషాసంప్రదాయము ననుసరించి యుచ్చారణమున మార్పుఁజెందినవి.

వ్యవహారమునఁబడిన సంస్కృతపదములు మార్పు నొందుట సహజమే; కాని, గ్రంథకర్తలును గవులును నట్టి మార్పులను గణింపక యాపదములను ప్రయోగించుటయే వింత. సంస్కృతభాష మఱుఁగులు గమనించుట కష్టమైన పనియే; దానికి సంస్కృత వ్యాకరణమును సంపూర్ణముగ నభ్యసింపవలెను; సంస్కృత వాఙ్మయముతో బాగుగఁ బరిచయము గలుగవలెను. ఇంత కృషి చేసినను నిత్యమును నా భాషతో సంబంధము లేకపోవుటచే నెన్నియో

సందేహములు గలుగుచునే యుండును. సాధారణజనులమాట యటుండ సంస్కృతము నభ్యసించి కవులయినవారి గ్రంథములందే సంస్కృతభాషాను సారులుగాని యనేక ప్రయోగములు దొరలియున్నవి. ఆపండితకవులును వ్యవహారధోరణికి లోఁబడక తప్పినదికాదు. సంస్కృతవాఙ్మయమునందలి గాఢ్య మార్గము ననుసరించుటచేతఁ గాదంబర్యాదులందునలె దీర్ఘసమాసములును, సంస్కృతలక్షణమే ప్రధానదృష్టిగా నుంచుకొనుటచేతఁ దెనుఁగువాడుకకు విలక్షణమైన ప్రయోగములు, మున్నగువానిని గూర్చి యిట విచారింపఁ బనిలేదు. సంస్కృతవ్యాకరణమునకు విరుద్ధములైన కొన్ని ప్రయోగములను మాత్ర మిచట నుదాహరించుట యుక్తము.

1. లింగవ్యత్యయము.

నపుంసకలింగమునకు స్త్రీలింగము.

అనివారణ (నిర్వ. IV. 49); అర్పణ (పాండు. IV. 160; చెన్నమల్లు శత. 16); ఆరాధన (విక్ర. II. 145).

ఉద్యాపన (కళా. IV. 31); గ్రహతారకాకులము (నిర్వ. V. 56) చిహ్న (పద్మపు. V. 65); త్రాణ (మను. V. 71; విక్ర. VI. 126); నర్తన (రామరా. I. 308); నిష్కర్ష (ఉ. రా. V. పు. 91); పరిపాలన (నిర్వ. VIII. 19); పునశ్చరణ (పద్మపు. V. 14); పూజన (సమీ. II. 55).

పోషణ (రామరా. I. 297); ప్రశ్న (ఉ. రా. I. పు. 15; పద్మపు. V. 49); మధ్య (పాండు. III. 185; కవిక. III. 26); యోచన (యోజన?) ఉ. రా. పు. 55, రక్షణ (విక్ర. II. 39); సంపాదన (హరి. పూ. VIII. పు. 194); సమర్పణ (ప్రభులిం. పు. 53); సృజన (సమీ. I. 179); సంబోధన, స్ఫురణ, ఖేలన (నన్నయ ప్రయోగములు).

స్త్రీలింగమునకు నపుంసకలింగము.

మాయము (విక్ర. II. 137; ఉ. రా. పు. 156).

పుంలింగమునకు స్త్రీలింగము.

ఊహాపోహాలు (ఉ. రా. పు. 36); ఊహ (పాండు. IV. 11; విష్ణుపు. II. 170); విమర్శ (చెన్నబ. పు. 91); మొద.

స్త్రీలింగమునకుఁ బుంలింగము.

స్వర్గార్థి = స్వర్గార్థిని (కుమా. భా. I. 846).

పుంలింగమునకు నపుంసకలింగము.

సహాయముగా (నిర్వ. V. 52).

2. ఉపసర్గముల వాడుక.

ప్రత్యేష్టమితిథిన్ (కాశీ. II. 69; IV. 184); ప్రతిచతుర్థిని (కాశీ. V. 170); ప్రతి మందిరంబునన్ (హరవి. IV. 51); ప్రతి గృహంబునన్. (హరవి. IV. 54).

3. అవ్యయములకు విభక్తి ప్రత్యయములు చేరుట.

మనుష్యమాత్రమునకు (వరాహ. III. 36); కలహంసగమనల మధ్యంబునందు (శకుం. పరి. I. పు. 11); ప్రాయము (అర్థభేదము: వయస్సు) (కవిక.III. 16); ఇన్నియు నవశ్యంబులు (కవిక.II. 15); అయిదు వారములు= సార్లు (కాశీ. V. 195).

4. అవ్యయములు విశేష్యములుగా వాడఁబడుట.

ఒక్కమాత్ర జయాపజయంబులు (నిర్వ. V. 29); వారత్రయము (మను. IV. 92); ప్రదక్షిణంబులు దిరుగు (వరాహ. IV. 5); సమ్మతమై (నిర్వ. V. 29).

5. సంస్కృతావ్యయములను విడిగా వాడుట.

అథవా నన్నుఁ బుట్టింప నూహగల్గిన (వరాహ. II. 156); కించిత్తును (మను. IV. 115); తూచా (తు, చ) తప్పకుండక్ (విక్ర. I. 110); ఏ వినా కలుగునే యితరుఁడ నని (శంక. విజ. పు. 8); దీనన వినా (సమా. III. 95); వృథా శపింతురే (మను. IV); ఏమన్నన్ వృథా యిత్తఱిన్ (కళా. IV. 19); దానిమూలమున సదా నిల్చు మహాదేవుండు (వరాహ. X. 143). చూ. 11-వ శతా. తెనుఁగుభాష: అవ్యయములు.

* 'ముచ్చమూఁడు మాఱులు' అనునది 'మృశ్నమూఁడునూఱులు' (వరాహ. VIII. 9) అని సంస్కృతీకరింపఁబడినది.

6. సమాసములు.

ఆబాలవృద్ధులై (హరి. పూ. VII. పు. 168); దుస్సాధ్యము (ఉ. రా. పు. 126); తత్పరులు (ప్రత్యేకముగా ప్రయోగము) నిర్వ. IX. 64; ఎంత దాసోహపరుఁడు (చెన్నబ. పు. 50); పథశ్రమము (కుమా. భా. I. 126); పథశ్రాంత (దశకు. VIII. 15); పథశ్రమాపనోదనార్థము (దశకు. XI. 27, 78); పుస్తకవీణాపాణికి = వీణాపుస్తకపాణికి (హరవి. వీథి. 4); అస్తప్రాప్తుఁడు (మను. V. 32); త్రైలోక్య రాజ్యలక్ష్మి (సర్వమా. పు. 5); మోక్షమంటపంబునకు జయకారంబుసేసి (భీమ. II. 50); వాగ్వివాదము (హరవి. III. 59); నరస్వామి (వరాహ. V. 6); నవనవ సౌరభములు (మను. IV. 118); ఆబాలవృద్ధ నరనారీకము (హరి. పూ. IX. పు. 204); ఆ సమస్తాంగనలు

(హరి. పూ. VIII. పు. 182); 'సమస్తమనుష్యులు' అనవచ్చునా ? —కనక ఘటీనిర్వాంత సుగంధిజలంబులు (మను. V. 72); దైవచేష్టితము లెవ్వరికిం గడవంగరాదు (నిర్వ. IX. 74); దోర్విలాసతన్ (నిర్వ. V. 52); గౌరవ శాంతమూర్తి (నిర్వ. III. 4); ఉచితపరుఁడు (నిర్వ. IV. 77); పుణ్యాధిగ్రా ముఁడు (నిర్వ. VI. 1).

7. తత్సమములు.

మూర్ఖు, వృద్ధు, మొద. నన్నయవాడినవి; సామంతు (నిర్వ. I. 43); సఖుఁడు (వరాహ. I. 99; III. 113; IV. 7; శకుం. పరి. II. పు. 45; 43; పాండు. IV. 130; హరవి. పీఠి. 12; ప్రభులిం. పు. 53); భూగ్రాణహుఁడు (పాండు. IV. 131); శిరనుపై (వరాహ. X. 146); దీని సామ్యమున "వయనువానిఁజెందు వరవిద్యలన్నియు" "పయనులో వేసిన పంచదార"—ఇట్టి ప్రయోగములు సాధువు లగునా?—సరసిలో (వరాహ. I. 100)—దీని సామ్యమున 'శిరసిమీఁద' ననవచ్చునా ?

8. సంస్కృతక్రియలు తత్సమము లగుట.

అవధారు (ఉ. రా. I. పు. 19)=అవధర.

9. అపూర్వశబ్దప్రయోగములు.

తెనుఁగున గొన్ని సంస్కృతపదములు సకృత్తుగాఁ జేరినవి. పండ్రెండు సములు (వరాహ. V. 52; XII. 9).

10. పాణిని వ్యాకరణమునకు లొంగని శబ్దరూపములు.

కమలనేత్రి; బాలకి (కుమా. భా. II. 103).

(11) తప్పుగా 'ఇమనిచ్' ప్రత్యయముచేరుట.

ప్రౌఢిమ (కాశీ. I; కళా. III. 109).

12. అర్థభేదములతో సంస్కృతపదములను వాడుట.

శోధించి = వెదకి (కాశీ. IV. 104); తాత్పర్యము = శ్రద్ధ (విక్ర. II. 143); మాయము = కనఁబడకుండుట (విక్ర. II. 137; ఉ. రా. పు. 156); అబద్ధములు = అసత్యములు (ఉ. రా. పు. 112); భేషజము=మోసము (హరవి. III. 90); వివరంబు = వివరణము (ఉ. రా. పు. 47; శకుం. పరి. II. పు. 31); వివరించి (మను. VI. 67; కళా. III. 138); స్థలవిశేషము = వింత (శకుం. పరి. II. 24); ఆయత్తము = సిద్ధమగుట (వరాహ. VI. 39).

13. అర్ధతత్సమములు.

మనకేయానమ్మ యూమానముల్ (వైజ. పు. 62); పరామరిసింపు (సమీ. I. 178).

14. తెనుఁగు సంప్రదాయము కాదని లాక్షణికులు విడనాడిన క్రియారూపములు.

ఉపచరించు, సకర్మకక్రియ (కాశీ. IV. 61); గమనించు (వరాహ. II. 8; శకుం. పరి. II. పు. 24, 46); దృష్టించు (హరి. పూ. VIII. పు. 184); నివర్తించు (హర. వి. III. 36); పరామరిసింపు (సమీ. I. 178); పరిచరియించు (విక్ర. I. 192); పరిణయించు (పాంచా. పరి. III. పు. 26); పుష్టించు (శకుం. పరి. II. పు. 39); ప్రయాణించు (జైమి. VIII. 85); ప్రతివసియించు (కాశీ. II. 18); సంభజించు (కాశీ. III. 174); విశేషించు (కళా. II. 173); శీలించు (ప్రభులిం. I. పు. 5); సప్రాణించు (హరి. పూ. VII. 173).

15. మిశ్ర సమాసములు.

i. తెనుఁగుపదములు మొదటఁగలవి.

అరినాఁటి వేశ్యాభుజంగుఁడు (నిర్వ. I. 35); చలపకారము (మను. V. 58); చలపకారి (మను. V. 58); వేఁటకరుల్ (మను. IV. 50); కటిక భావము (ఉ. రా. పు. 116); కవలపుత్త్రులు (పద్మపు. IX. 21); పట్టివర్ధనము (పద్మపు. VII. 167); తలిదండ్రిదులవంటివారలు (రంగారా. II. 96); పొలిమేరసీమ (కాశీ. III. 118); నడిసన్నరాజులన్ (ఉ. హరి. IV. 151); అన్నయమంత్రి, లక్ష్మమాంబ, గంగమాంబ, రంగయామాత్యుఁడు, అంబమాంబిక, అనంతమాంబిక, తిమ్మమాంబ, కొండమాంబ, నాగమాంబిక (పాండు. I); నరసమాంబ (ఉ. రా. I. పు. 3); బుక్కమాంబ (మను. I. 27); నాగమాంబిక (మను. I. 31); పోతమాంబ (శకుం. పరి. I. పు. 6); అన్నమాంబ (కాశీ. I. 24).

ii. సంస్కృతపద మాదియందు గలవి.

అల్పదనము (పాండు. III. 62); తనుగాలి (నిర్వ. IV. 78); నిత్యపెండ్లికొడుకు (రాధామా. III. పు. 43); భూరివాన (నిర్వ. I. 65); పరివారసన్నాహబిరుదు (నిర్వ. I. 35); తరుపండులు (నిర్వ. VII. 101); నమచౌకపు నెత్తము (వరాహ. X. 112); మదహత్తి (ఉ. రా. పు. 79); జ్యేష్ఠకాపురము (పద్మపు. VI. 114); త్రిభువనపెండేరున్ (నిర్వ. II. 102); సోమప (కాశీ. VII. 59); స్వామివారు (దశావ. పు. 49);—ఇట్లే వ్యవహారమున 'అతి, ప్రతి, బహు, అనేక' అనువానితోఁ దెనుఁగు పదములు సమసించుచుండును.

iii. సంస్కృత సమాసముల పోలిక నేర్పడిన సమాసములు.

హేమాహేమీలు, ఘటాఘటీలు (వరాహ. X. 8).

లాక్షణికులును నేటి కొందఱు పండితులును నిషేధించిన కొన్ని పదములు.

1. ఆడ— ఆడాడ (యయా. పు. 7); ఆడకాడకున్ (వరాహ. III 23; XII. 43).

2. ఈడ—ఈడకు (రాధామా. III. పు. 45, 46, 49); మొద.

3. ఏడ—ఏడకు (రాధామా. III. పు. 49, 57, 41); ఏడవి (రాధామా. I. పు. 17); ఏడ(కువల. II. 42); ఏనేడ నిందాస్పదులేడ (భార. ఆది. VIII).

4. ఆతల } = ఆతల (ప్రభా. I. 81); ఆతలకీతలకు వెడలి నమ్మలు
5. ఈతల } (రామాభ్యు.VIII. 114); తనమానసం బీతలాతలైనన్ (వరాహ. XI. 55).

6. ఎత్తుకొనివచ్చు—ఆ ముద్దియకు బుద్ధిచెప్పి యెత్తుకొనివచ్చెదము (ప్రభా. V. 18).

7. కండ్లు, కన్నులు—తలలో పేనులు కండ్లలోని పుసి (శుకచ. పు. 14); కన్నులు (కాశీ. V. 167); కలికి కాన్ఁగల్లన్నులతెలుపు (ఆది. III. 29); చన్నులుఁ గన్నులు (విరా. I. 245); వెడఁదకన్నులవాని వెయినామముల వాని (పాండు. I. 213; IV. 121. నిర్వ. VI. 80).

8. కానుక—(ప్రభా. I. 64; మను. V. 42).

9. కాళ్లు—కడకాళ్లు పట్టి వానిని (ఆది. VI); రోయుతీఁగ కాళ్లం బెనఁగె (ఆది. V.);కుంతి ... గంగనీళ్లఁ గాళ్లు మొగంబుఁ గడిగికొని (ఆది.V.18); భీమసేనుండు ... కాళ్లుగడిగికొని యాచమనంబుసేసి (ఆది. VI. 289); అర్జునునికాళ్ల యొప్పిదము (విరా. I. 228); (నుల్లుని) కాళ్లును జేతులు వ్రేల (విరా. II. 17); నిరతముగాదు గాండివము నిల్వఁగ నోపవు గాళ్లు (భీష్మ. I. 181); కృపవుట్ట నన్నకాళ్లంబడియెన్ (నిర్వ. రా. VI. 14); కాళ్లులు (నిర్వ. IX. 39); కాళ్లగజ్జెలు (వరాహ. IV. 128); కాళ్లు (మను. III. 137); నెఱికురులు ... నిబ్బరంపు గుబ్బచన్నులు ... తొడలపెక్కువ ... కాళ్లు (పాండు. I. 126); మోకాళ్లు (కాశీ. V. 110); కాళ్లన్ (నిర్వ. VI. 14); కచ్చపంబులఁ బోలి మిఁగాళ్లు దనరు (ప్రభా. II. 86); కృష్ణుఁడొడిసి కాళ్లుపట్టి పెన్-దోఁకహి చావుమనుచు ఖరునిఁదోఁచెఁ గాళ్లుమీఁదుగాన్ (ఈ రూపమును నిషేధించిన యప్పకవియే యప్పకవీయమున (IV. 277); కలికి నెఱివేణి చెలు

వంబు గాళ్లఁబెనఁగ (విజయ.); మీఁగాళ్లు (సారంగ.); కాళ్లవేళ్లు (దశావ. పు. 73.)

10. ఉంగుటము—(నిర్వ. I. 26).

11. గల్లము—(మను. V. 69); గల్లఘోణులు (పాండు. I. 64, 194).

12. కొప్ప—విభుఁడు రాధికకొప్పు విచ్చిన తోడనే వల్లభు సిగవిచ్చె వనజగంధి (గోపీనాథకవి: శ్రీ కృష్ణ జన్మఖండము.) విప్పఁగప్పగు గొప్పకొప్పున విరినల్ల గలువలదండలు చెలువుమీఱ (తారాశ).

13. చన్నులు—హారపరీతో మిషమున, భూరమణుఁడు గమిచె నింతి పొంకపుఁ జన్నుల్ (నైష.); చన్నుల కొవ్విదంబు; ఇట్టి చన్నుల పెంపు (సింగన); చంద్రికలువ్రాలెఁ జన్నుల ముత్యాల సరము లమర (ఉ. హరి.); చన్నులు (పాండు. III. 94); అన్నుల చన్నులు (భాగవ.); ఎటులోర్వ నున్నదో యీ కన్నెచన్నులు గోపసింహుని గోటి కుమ్మలకును (రాధికా.)

14. చెంగు—(వరాహ. XI. 109); 'చేంగు' (వరాహ.)

15. చెవులు—చెవులకు నుత్సవం బొందుచుండ (ఆర. I. 357); చెవులకు నింపెసఁగ (శాంతి. III. 385); నా చెవుల కింపారన్ (శాంతి. VI. 135); చెవులార వింటి (ఆశ్వ. II. 130; V. II; VI. 73; IX. 90); కావ్యంబు సరనులైన కవుల చెవులకు నెక్కినఁగాని నమ్మఁడెందుఁ బరిణతి గలుగు కవీశ్వరుండు (నిర్వ. I. 9); పవడంపుఁ జొత్తుల చెవుల రూపడఁగంగ (విరా. I. 228); వీఁగుఁ జన్నులపయిఁ గేలమర్చుఁ దనూలత లించుక కొంకఁ గుంతలం, బులు మెలపొందఁగాఁ జెవుల పొందునఁ జేర్చుఁ గూడి వేడుకన్ (నిర్వ. VIII. 47); చెవులు (శకుం. పరి. III. పు. 53; పాండు. III. 94; IV. 121; దశావ. పు. 46, 112, 297; నిర్వ. III. 152, 154; IV. 98; VI. 41; I. 9, 72, 79; IV. 22; VI. 73; విక్ర. IV. 35;) (స్త్రీ వర్ణనము); ఉ. రా. పు. 142; పద్మపు. III. 145;) (పురుష వర్ణనము) చెవులను గడియలు వడ (పాండు. III. 103); చెవియొసఁగు (పాండు. I. 151); చెవులకున్ (శకుం. పరి. II. పు. 38, 31, 18; మను. IV. 34; వరాహ. IV. 7; II. 101; I. 102; ప్రభా. V. 39; III. 96); కవులకుఁ జెవుల పండువులు సేయ (ఈ రూపమును నిషేధించిన యప్పకవియే యప్పకవీయమున IV. 384).

16. తావు; (వరాహ. III. 12; మను. V. 15; ఉ. రా. V. పు. 90; పాండు. III. 105; ప్రభులిం. పు. 64).

17. తగుల్పడు—వీరలగుట్టు నీ పోగునకుఁ దగుల్పడినదియే (ప్రభా. V. 75).

18. తల్లకెడవు— (వరాహ.)

19. ద్రొబ్బు—ద్రొబ్బినఁ జూచి (భోజరా. III. 38; కళా. V. 17); (కారవార్థమున).

20. పండులు, పండ్లు = దంతములు వినుము జరానుబంధమున వెండ్రుక తండముఁ బండ్లు వీనులుం గనుఁగవయుం జరం బొరయు (అనుశా. I. 147); పండ్లు వేర్వాసి కదలు చూపకయమున్న (కాశీ. IV. III. 84); భాగ్యనిధి ముప్పదియు రెండుపండ్లవాఁడు (కాశీ IV. 31;) భక్తి నృస్థుఁడుగాఁగఁ బాటించెనే వేల్పు ప్రహ్లాదుఁగడుఁ బాలపండ్లనాఁడు (పాండు II. 137); గొగ్గిపండులు (వరాహ. II. 45 (ప్రసయతి); II. 132; V. 117, 124; VII. 40; కాశీ. IV. 37; VII. 31, 84, 92).

21. పిల్ల మెఱుములు: వరాహ.

22. బొడ్డు: ఒక్కొక చన్నును, జెవియును, జెక్కును, జను, బొడ్డు, మూఁపు (సభా. I. 143); బొడ్డు క్రింది యంగములు విప్రుఁ జోఁకిన నచటు గడుగవలయు (విజ్ఞా. III. 100); బొడ్డుబంటిగా (వరాహ. X. 53); నాసికాపుటములు, నయనముల్, శ్రోత్రముల్, బొడ్డును, వక్షంబు, భుజములందు (వరాహ. X. 52); అనంతరంబు బొడ్డు నిరువుకొంచుం (కాశీ. V. 224); ప్రియుఁడగు బొడ్డుఁదమ్మి తొలిబిడ్డఁడు (భాగ. II. 240); జగన్నాథు బొడ్డుఁ దమ్మిని బ్రహ్మపుట్టె మొదట (భాగ. IX. 376); బొడ్డుఁ దామర పువ్వునఁ బొడమినట్టి ముద్దుఁబాపఁడు (చిత్రభా. IV. 120); అన్నెలఁత బొడ్డు పొన్నవిరి (పద్మభా. II. 83; కాశీ. V. 167); ముజ్జగంబుల చూలు బొడ్డువాఁడు (రామాభ్యు. II. పు. 45); అన్నెలఁత బొడ్డుఁ బొన్నవిరి (నా. పంచ. II. పు. 84).

23. బొక్క: (భోజరా. VI. 284);

24. ముడ్డి: (మల్లయుద్ధమున) గడ్డముక్రింద ముడ్డియాని (గణపవరపు వేంకటకవి); కళాపూర్ణోదయము.

25. లవణివెట్టు: వరాహ.

26. విడిచివాటు: వరాహ.

27. వెంట్రుకలు: వినుము జరానుబంధమున వెంట్రుక తండము. (భార. అను. I. 147.) కొనవెంట్రుకలు (వేం. పంచ. పు. 98.)

28. వెళ్లు—(వరాహ. IV. 32).

29. సభికులు—(ఉ. రా. పు. 152, 163, 90; చెన్నబ. 138, 155).

వై శబ్దములను నితరముల నిట్టివానిని లాక్షణికులును గొందఱు నేటి పండితులును నిష్టానుసారముగ నిషేధించిరి; నిషేధించుచునున్నారు. ఇట్లు చేయుటకుఁ గారణ మవి మాండలికపదము లగుటయు, నుత్తమ వర్ణముల వారి వ్యవహారమున నుండకుండుటయు, తమ మండల వ్యవహారమున నశ్లీలము లగుటయునై యుండనోపును. ఇట్టివానిని గ్రంథములందు వాడవచ్చునా, కూడదా, యను ప్రశ్నము నడుగకముందు వీనిని గవులు గ్రంథములందు వాడ లేదా? వాడిన నేలవాడిరి? యను ప్రశ్నములకు సమాధానము చెప్పవలసి యుండును. కవు లిట్టి పదముల నెన్నిటినో వాడిరి. వారికి వ్యవహారము దురతిక్రమణీయ మయ్యెను. తమ మండలమున తమ భాషయందున్న పదములపై వారికి గౌరవము పోలేదు. పదములు తమ మండలమునందుమాత్రము ప్రచారమునం దున్న వైనను, వారి కావిచారమే లేకుండెను. తమ గ్రంథములను రసవంతములుగఁ జేయుటయే వారి తలంపు. రసోత్పాదనమునకుఁ బామరజన భాషణమును గూడ వారు చేకొనక విడువలేదు; లేదా, మనకిప్పుడు పామరజన భాషితమని తోచు పదము లానాఁ డుత్తమ వర్ణములవారిలోఁ బ్రచారమునందుండి యుండవలెను. అశ్లీల పదములను రసికుఁడైన కవి యెన్నఁడును గోరి ప్రయోగింపఁడు. కొన్ని మండలములలో నశ్లీలములుగాఁ దోచు పదములు, మఱికొన్ని మండలములలో సద్వ్యవహారమం దుండును. తన వ్యవహారమున నున్న పదములను విడిచి కవి ముందడుగు వేయలేఁడు; వేయనెంచినఁ గవిత కుంటువడిపోవును.

ఈక్రింద కవులు వాడినవై రీతి పదములు కొన్ని యుదాహరింపఁబడినవి.

అంటలుగట్టు (కేశములు) (వరాహ. XII. 14); అంటిపండ్లు (పాండు. I. 118); అద్దు (మను. III. 16); అవల = అవుల (పాండు. IV. 273). ఆడంగులు (వరాహ. XI. 103); ఆఁడది (ఉ. రా. పు. 75; యయా. పు. 31); ఇచ్చలన్ = విచ్చలన్ (విక్ర. V. 214); ఇడుమ (ఏకవచనము) (నిర్వ; V. 9); ఉయ్యాల (కళా. VI. 188); ఉయ్యెల (కళా. VI. 190); ఊపిరి (ఉషాక. I. 85); ఊసరవెల్లి (ఉ. రా. పు. 121); ఊసుపోక (నిర్వ. IX. 26); ఎనక (చెన్న బ. పు. 69); ఏఁకట (వరాహ. XII. 68); ఏవల (పద్మపు. X. 80); చ. ఐ, శ్వరియము (రంగరాట్. పు. 39); ఒడ్డు. చూ. ఒడ్డూపొడుగూ గల మనుష్యుఁడు (వరాహ. X. 114); కడమ (కళా. IV. 145); కనిపించు = చూపించు (ప్రభా. I. 116); బ్రదుకుఁగన్నారులేరు (ఉ. హరి. IV. 60); కలవరింతలు (కళా. V. 54); కానుక (ఉ. హరి. I. 83); కాళాస్తి =కాళహస్తి (పాండు. I. 75); కింక (ప్రాస.) (నిర్వ. III. 91); కుక్కదేపి (వరాహ. V. 67); కుదించి = కుద్దించి (వరాహ. XII. 7); కులుకు (నిర్వ.

III. 153); కూఁకలు వేయు (శకుం. పరి. III. 52); కూఁకలువెట్టు (పాండు. II. 208); కొంచెమగు నాభరణంబులు (నిర్వ. VI. 58); కోరికి (భారతము); కోరిక (మార్క్ం. పాండు. I. 63; II. 89; కళా. I. 187); కోరికె (తప తీసం.); గండి (కుమా. భా. I. IV. 60); గుప్ప = తొయ్యి (నిర్వ. III. 16); గొడగులు = గొడుగులు (కుమా. భా. II. 111); గొడుగులు (కుమా. భా. II. 595, 607); గోసడఁచు = గోస+అడఁచు (నిర్వ. II. 93); ఘుల్లన (కాశీ. VII. 160); ఘూల్లుమను (రాధామా. III. పు. 59); చక్కనిది = తిన్నని నది (వరాహ. VIII. 5); చక్కిలిగింత (కళా. III. 46); చదికిలఁబడు (పాండు. III. 92); చనగలు గోధుమల్-శకలులు (ప్రభులీం. పు. 179); చనువు (కవిక. II. 18); చల్దిచిక్కము (పాండు. IV. 64); చాఁదుచేసిన నల్ల-చారుగాఁచి (హరవి. II. 121); క్రిందిచాయ = దిక్కు (కళా. I. 155); చావు పుట్టువులను ఝాడించలేరు (ప్రభులీం. పు. 87); చిముడు (ప్రభా. I. 133); చిలుకపోటులచేతఁ జిరిగిన సహకారఫలములు (పాండు. I. 118); చెంచు (యతి) (కాశీ. I. 91; V. 71; ఉ. రా. పు. 127; శకుం. పరి. II. పు. 24; వరాహ. II. 109, 111, 26);- మొలదట్టిచెఱఁగఁడెక్కుచు (మను. IV. 57); చేరులు = చారులు, చోరులు? (పాండు. II. 24); చైవదలించుకొను (సత్య. కృ. సం. II. పు. 47); చొక్కటము (పాండు. V. 20); చొల్లెము (ఉ. హరి. I. 58); చోఁపుడుఁగోలలు (మను. IV. 55); జమిలి (వరాహ. X. 174); జాలి = దుఃఖము (ఉ. హరి. II. 12); ఝళిపించి (కాశీ. IV. 51); ఝంకించి (కాశీ. III. 231; IV. 68); డొంకఁగొలను (నిర్వ. III. 72); నీటిడొంకలు (పాండు.V.157); తమ్మంట్లు=తమ్ముల్లు, తమ్మెట్లు (వరహ. XI. 8); తిప్పలు = కష్టములు (వరహ. III. 65); తిమురు, తెంపు, పొగరు, పోతరము (శకుం. పరి. II. పు. 21)ః తీఁగెలు (మను. V. 58); తొడిమ (భారతములో లేదు) పాండు. IV. 3;- కుక్కలుదోలి కఱచునో = వెంటఁబెట్టి (భోజరా. IV. 138); చేటలఁద్రవ్వి = ఎత్తి (వరాహ. II. 145); దారబందములు (ఉ. హరి. I. 53); దివిటీ (కుమా. భా. I. V. 71); దేవర (వరాహ. I. 15); దొంతరపూవులు (పాండు. IV. 74); పూర్వాంధ్రము: దొరకొను. ఉత్తరాంధ్రము: దొరకు, దొరుకు: దొరకమికి (ప్రభా. II. 111); దొరకుక్ (భీమ. II. 19); దొరకకునికి (పాండు. IV. 157); దొరకు (పాండు. II. 89, 198, కళా. II. 62); దొరకదు (వరాహ. VII. 99); దొరకెక్ (ప్రభా. IV. 43); దొరికె (ఉ. రా. I. పు. 2); దొరికిన (ఉ. రా. పు. 71); దొరుకు (శంక. విజ.); 'దొరకు'నకు నిజర్థమున: దొరకించు (కాశీ.IV. 255); వీనికి దీనిని దొరికించెనే దైవము (కళా. III. 86); దొరికించుకొనుము (ప్రభా. III. 123);

అన్నములు దొరకింప (వరాహ. VII. 99); నడుము (పాండు. V. 174); నడుమంత్రంబునన్ (ఉ. రా. I. పు. 21); నలుకుడువడి (ఉ. రా. V. పు. 93); మేడపై నిలుపు (మను. V. 63); భ్రాంతిఁబోనూఁకి (ప్రభులిం. పు. 137); నమలి (విష్ణుపు. IV. 347); పంచదారపానకంబులు (కాశీ. IV. 66); పంట్రకోలలు (మను. IV. 56); పండ్లపేనము (పాండు. I. 118); పనుపు వసంతంబు (కళా. II. 10); పనుపు (పాండు. IV. 16); పాటి = ప్రమాణము. చూ. వాఁడు నీపాటివాఁడా? ఎట్టిపాటి, ఏపాటి, ఈపాటికి, ఆపాటికి (హరవి. II. 128); పాఁతు = లోఁతు (వరాహ. X. III); పాసెము (భీమ. II. 67); పీఁకె (హరవి. III. 41); పుడుకు = చిదుము (వరాహ. XII. 3); పెండ్లికొడుకులు = అల్లుళ్లు (కాశీ. VII. 69; భీమ. II. 7); పెదపెద = పెద్దపెద్ద; వ్యవహారము: పెదపెద్ద (వరాహ. II. 69; X. 154; పాండు. III. 53); పెయ్యావులు (రాధికా. I. పు. 3); పెళుసు (వేం. పంచ. పు. 106); (పడచు) పైద= పడ్డ,దూడ (భోజరా. IV. 138); పొటిపొటితలఁపులు (పాండు. V. 50) చూ. చిటిపొటిమాటలు; పోసరము (వేం. పంచ. పు. 70); ప్రంగలు (మను. IV. 21); ప్రొద్దువంకఁగనుంగొనుచు (శకుం. పరి. II. పు. 42); తొడలబంటి= తొడబంటి (ఉ. రా. పు. 106); బయిళ్లు (వరాహ. VIII. 75); బరవసము= పైన్యము (నిర్వ. IV. 44; III. 94); బనుమము (మను. IV. 19); ఎనిమిది బార్యల కనకము (పద్మపు. X. 52); బెజ్జము (కాశీ. V. 105); బెరుకు (ప్రభా. V. 109); బైలుపడు (సత్య. కృ. సం. I. పు. 18); బ్రతుకు (విష్ణుపు VII. 373; హరి. పూ. VII. పు. 170; దశావ. పు. 47); బ్రెమయు (హరవి. II. 44); మండెంగలు (భీమ. II. 67); మడమ (మను. IV. 115); మడిమ (కళా. IV. 151); మడిమంచ = బలహీనత (మను. VI. 26); మడిమట్ర(పాండు. III. 24); మంది = కీటము (శకుం. పరి. I. పు. 18); మందిమ= జనము, బంధువులు (ఉ. రా. పు. 107); (ఇరువదొక్క) మాటు (హరి. పూ. IV. పు. 63); మానిసిమట్ర (శకుం. పరి II. పు. 22); మాద్రి= మాదిరి (పాండు. I. 3); మావిఁడిమోక (ప్రస.)-(హరవి. వీథి. 1);మిక్కుటము (ఉ. రా. I. పు. 26; నిర్వ. VI. 98); మిడిదల (కళా. VI. 42); ముద్దెడు (చెన్నబ. పు. 104); మొగంబు మురియించుచు (హరి. పూ. VIII. పు. 192); మువ్వంటల దినములు (హరి. పూ. VIII. పు. 186); బరణి మూకుడు వుచ్చినగతిన్ (వరాహ. XII. 10); మెల్పు (వరాహ. X 39); మొలక (పాండు. III. 191; IV. 38); మొల్క (పాండు. III. 104; IV 23; V. 128; కళా. IV. 75); మొక్క (పాండు. III. 179;వరాహ. IV. 147); మొగమాటలు (కళా. III. 178); వ్యక్కతునకలుగా మొత్తు (నిర్వ.

XII. 11); మోక=మొక్క (వరాహ. IV. 168; నిర్వ. VIII.32, 35); మోన (కాశీ. VI. 6). చూ. మోనులెత్తు. కన్న. మోన;— రాయభారము (హరవి. III. 91); రూపసి (ఉ. హరి. V. 155); రూపు =రూపము (కళా. I. IV. 14); రెంటెము (వరాహ. XI. 7); లెస్సలా ? (కాశీ. II. 71); లెస్సగాక (కాశీ. VII. 182); వంక = వలన (వరాహ. IV. 103); వగ్గుతపసి (మను. IV. 85); వట్టి మొగనూటలు (కళా. III. 178); వరుస = క్రమము (వరాహ. VII. 25); వరుస = రీతి (వరాహ. IX. 21); వలము= లావు (వరాహ. X. 111); కడువలమైనట్టియొడలు (నా. పంచ. II. 77; వల్పు= వలపు (మను. VI. 31); ఒకవార = ప్రక్క (దశావ. పు. 35); విచారించు= ఆలోచించు (ప్రభా. I. 74); విసుపించు = తెలియఁజేయు (కళా. V. 183); వియ్యము = వియ్యంకుఁడు (వరాహ. V. 55); విసికి విసిమాలి (భీమ. II. 101); వెతకు (ప్రాస)-(శంకరవి. 6); (వాన) వెలుపు (హరవి. II. 23); వెల్పు (హరవి. II. 24, 25); వానవెలిచెక్ (హరవి. II. 25); వెల్లిక్ (వరాహ. I. 6); వేగిరము (వరాహ. IV. 203); వేపారి (మను. V. 58)—ఇల్లేలు, బేహారి, బేహారము; 'వెవారము' అని యెందు కనఁగూడదో? వేయు = వైచు (వరాహ. II. 37); వైపు = ఉపాయము. విధము (ప్రభా. II. 26); సంచకరము = సంస్కారము (ఉ. హరి. 163). రూ. సంచకరవు; సత్తరువు (కళా. IV. 198); సళ్లు = సడలు (కువల. II. 58); (నిర్వIX. 46); సిలుగులు = చిక్కులు (ఉ. హరి. II. 64); సుబ్బు = వైకి తెలియు (ప్రభా. I. 134; III. 44; IV. 17); సెంకించు (నిర్వ. VI. 11);—సెపియుంచు (సర్వ. మా. I. 76); 'జెపించు' అనకూడదా?—సెలవు వెట్టు = ఆజ్ఞాపించు (వరాహ. III. 44); సేకరించుకొను = తెప్పిరిల్లు (మను. IV. 115); సయితము (వరాహ. IV. 97); సైతము (వరాహ. I. 82; II. 101; VI. 57; VII. 90; VIII. 28; కాశీ. VI. 224); మొదలైనవి.

వై రూపములన్నియు మాండలీకపదములు; అయినను నాయామండలము కవులు వానిని వాడియేయున్నారు. ఇతరమండలములలో నాయాపదములకు వేఱు రూపములుగాని, వేఱర్థములుగాని కలవు.

పదములు నానాఁటికి మాఱుచువచ్చినవి. ఏకాలపుమాట లా కాలమున నాదరణపాత్రములైనవి. అట్టి పదము మాఱినరూపములు రూపాంతరములుగ లక్షణగ్రంథముల లోనికిని, నిఘంటువులలోనికి నెక్కినవి. లక్షణగ్రంథములయు నిఘంటువులయు ప్రభావమెక్కువ యయి, వ్యవహార పరిత్యాగము కలిగిన నాఁటనుండియు నిట్టి రూపము లన్నియు గ్రంథములలోని కెక్కసాగినవి. కాని, లక్షణకారులును నిఘంటుకారులును నిట్లు మాఱిన

రూపముల నన్నిటిని దమగ్రంథములందు చేర్చరైరి. లక్షణమేర్పడకయు, నిఘంటువులలోని కెక్కకయు వ్యవహారమున నిలిచినపదములు ప్రయోగార్హములు కావనియు, గ్రామ్యము లనియుఁ బండితులు నిషేధింపఁజొచ్చిరి. ఇది గాక పదము లెంత ప్రాచీనములు నెంతవ్యవహార దూరములైన నంత ప్రయోగార్హములను నభిప్రాయము ప్రబలెను.

రూపమునందుగాని యర్థమునందుగాని మార్పునొందిన కొన్నిపదముల కుదాహరణము లీ క్రిందఁ బొందుపఱుపఁబడినవి:—ఇనుపారు=ఇంపారు (నిర్వ. II. 90); చూ. నినుపారు=నింపారు, మొద. కాని, మునుపు=ముంపు; ఇనుప = ఇంప, మొదలగు రూపాంతరములు గలుగలేదు;-ఉఱుతలు = ఉడుతలు (వరాహ. XII. 42); ఊడ్చు = విడుచు (పాండు. II. 236); ఎమ్మె= ఎముక (మను. IV. 60); అమ్మ = అంబు (మను. IV. 60); ఒడసెల = ఒడిసె (వేం. పంచ. పు. 57); కన్పట్టు = కనఁబడు (ప్రభా. II. 42); కమ్మని కంపు (కాశీ. II. 44); పొగపుఁగంపులు (కాశీ. VII. 185); అద్దొంతర పూవులంగలుగు తోరపుఁగంపులు (పాండు. IV. 74); పొగడపూవంటి కంపుల మదాంబువులు (మను. V. 98); కానిక = కానుక (ఉ. హరి. I. 53; కాశీ. VII. 151); (పురుషుఁడు) కోకకట్టు (కళా. III. 267); కుక్కు– = కూఁకు– = కునుకు (ప్రభా. IV. 59; V. 72); గగ్గోడు = గగ్గోలు (హరవి. VI. 47); వెండారము = వెండేరము (కాశీ. III. 240); చివ్ర; చివురు = చిగురు (సమీ. I. 134); చెప్ప = చర్మము (ప్రభులిం. పు. 86); దాఁగురు మూఁతలు = దాఁగుడుమూఁతలు (విక్ర. V. 32; పాండు. III. 177); తట్టువ = తట్టు (లక్ష్మీ-నారాయణీయములో 'తట్టువా, తట్టువము' అను రూపము లీయఁబడినవి)—మను. IV. 113;-తివియు = తీయు (పాండు. III. 22; కళా. II. 128); తెట్టువ = తెట్టు (నిర్వ. I. 59); తెడ్డుండుహారము = గరిఁకెడు (భీమ. II. 97); తొల్పన్ = విశే. తొల, తొలి; 'తొలువన్,' అనవలెనా ? 'తొలువన్' అనవలెనా ? (హరి. పూ. VIII. పు. 187); దాఁగురింతలు (హరి. పూ. VIII. పు. 183); దాఁగురుముచ్చులు = దాఁగనమ్మిచ్చులు (వరాహ. XII. 43); దిట్టకిరాతుఁడు (మను. IV. 57, V. 89); దొరలు = దొర్లు (మను. V. 40); నడ = నడక (పాండు. I. 41); పడిగ = పడగ (కళా. IV. 195); పలికించు = పలుకరించు (కళా. IV. 94); పుడుక= పుడక (వరాహ. VIII. 5); ముక్కు–నఁబంటి = ముక్కు–బంటి (వేం. పంచ. పు. 21); 'జనకునిబడి' - ఇప్పుడు 'బడి' 'వెంబడి'లో మాత్రమున్నది (మను. V. 43); నాబడిన్రమ్మ (ఉ. రా. పు. 38); బిందెలు = చిన్న మంటికడవలు; ఇత్తడి, మొ. బిందె; మంటికడవ, అని నేటివ్యవహారము; (శకుం. ఫరి. II.

పు. 29); బ్రదుకు = బ్రతుకు (ప్రభా. IV. 33); మావిపండు = మావిఁడి (సర్వ. మూ. II. 87); 'మావిఁడి' అను పదము పదునొకండవ శతాబ్దము నుండియు నున్నది; 'మావి' అను రూపము కవికల్పితమా ?—మెండుకొను= నిండుకొను (మను. IV. 27); మొగడ = * మొగ్డ = మొగ్గ (వరాహ. XII. 43); మోసల = మొగసాల (నిర్వ. IX. 69) 'మొగసాల' యేపూర్వ రూపము; ఇది 'మోసాల, మోసల'గా మాఱినది. వలదు కుక్కలన్విఁడు వంగన్ = అక్కఱలేదు (మను. IV. 20); ఒకసరియై వర్తించు = రీతిగా (వరాహ. IX. 20); అతఁడు మొదలయిన సురలు (వరాహ. X. 75); ఇట్టి చోట్ల 'మొదలు' పదమొక్క వ్యక్తిపేరుచెప్పిన తరువాతనే పూర్వకాలమున నుండెడిదేమో. నేఁడు 'రాముఁడు, కృష్ణుఁడు, గోవిందుఁడు, మొదలయిన వారు, అని వాడుచున్నాము.—అలవి = వీలు (మను. IV. 44); పొడవు = రూపము (పద్మపు. VII. 75); తోఁచు = కనఁబడు (కుమా. భా. II. 107. 118, 232); తెలివి = వెలుఁగు (కాశీ. IV. 121); చే = చేయి (నిర్వ. II. 11) దీనికి నేఁడు వ్యక్తముగా వ్యవహారము లేదు.

ఈ క్రిందిపదములవంటి వెన్నో భాషనుండి లోపించినవి :

అలబలము (మను. IV. 53); ఆమెత (హరి. పూ. పు. 188); ఇట్టాడ రాని = సమీపింపశక్యముగాని; తమి. ఈడ్, ఈడు = మార్కొను (పాండు. I. 11); ఉడుపకుక్కలు (మను. IV. 51); ఉల్ల (కాశీ. VII. 244); ఉల్లెడ (మను. V. 71; ఆము. VI. 182); శ. ర. ఉల్లడ; అక్కటికము (మను I. 4); అక్కటిక (పద్మపు. IX. 131); ఒడగొడ్డము (హరవి. II. 132), ఒఱ. గొడ్డము (శ. ర. కారుఁడు దీనికి 'వఱగొడ్డము' సరియైనరూపమని చెప్పినాఁడు. ఈ రెండురూపములును నేఁడులేవు.) (హరవి. II. 132); ఒలుకులబూది (నరాహ. IX. 88); కట్టుపకాసి (హరి. పూ. VIII. పు. 184); కఱదులు (శ. ర. కఱద) (ప్రభా. III. 47, 52); కలువడగలు (కుమా. భా. II. 42); కలివడగలు (కుమా. భా. II. 43)-శ. ర. 'కలువడము'; కాలాజికుంచెలు (ప్రభులిం. I. పు. 14); కావడించు (పాండు. III. 89); కావున = కనుక (వాజ్మయమునఁ జూలతఱచు); కిన్ను (కవిక. IV. 42); కెల్లు = కలకలధ్వని (హరవి. III. 81); కొఱకు = కొఱను (కళా. III. 98); కోండ్రవేలు (కాశీ. IV. 299); క్కేఁకటించు (హరి. పూ. VII. పు. 174); గిరువులు = శత్రువులు మఱల తిరుగఁబడకుండ పూఁటగానుంచినవారు (వరాహ. II. 118); గిరవులు (విక్ర. IV. 60); గొడ్డిగములు (వరాహ. X. 15)-శ. ర. గొడ్డగములు, దీనికి 'గొడ్డగము' ఏకవచనమగునా ?—గాసెన (మను. IV. 33); చీటకము (కాశీ. V. 88); తోకొను (పాండు. II. 180) 'వానితోపాటు' అని నేఁటి

వ్యవహారమున నున్నది.—పయ్యద (కవిక. V. 85); పాగడలు = పడగలు (వరాహ. VI. 71); మేంత (కాశీ. VII. 97); (వేల్పుం) బూవ (శకుం. పరి. II. పు. 41); (తనయుండు) పెడము పెట్టినవేళ (వరాహ. VIII. 53); (ఎడ్ల) బరి = ప్రక్క (పాండు. II. 103); బారాది (పాండు. IV. 232); మే=మేయి, మెయి, మేను (కళా. III. 81); ఈ పదము లెవ్వియు నేటివాడుకలో లేవు.—మ్రక్కించు (హరి. పూ. IV. పు. 83); వయ్యము = వంధ్యము (హరవి. III. 16); మొదలయినవి.

సముచ్చయచిహ్నమగు -'ఉన్' లోపించి పూర్వాచ్చు దీర్ఘమగుట వ్యవహారమందుగలదు. అట్టి దీర్ఘములతోఁగూడిన ప్రయోగములు కావ్యము లందును జేరినవి.

శా. వెన్నాఁగడయున్ ఫలంబొసఁగెదన్ - వేగంబ రారమ్మ మా యన్నా (కవిచిం.)

క. రోల్లారోఁకండ్ల బాడరోయక మఱియున్ (వరాహ. VII. 22.)

క. అన్నాదమ్ములఁగని (హరి. ఉ. IV. 15).

క. రో, ల్లారోఁకండ్లంబాడిన, కూరుము లిపు డింత దాఁచుకొన్న నడఁగునే (ప్రభా. V. 25).

క. చేతావాతాగొట్టె, ఘాతుకులు (సంపంగి. శత).

క. తల్లీ, తామరయును బోలియుండి తగవువిడుతురే. (హరి. V. 200.)

చ. వినీవినమిం బురిలోనిసైనికుల్ (జైమిని.)

ఉ. వినీవినని భంగి (నైష. VI. 33.)

ఉ. అయినా (ఉ. హరి. V. 198); ఏమీయెఱుఁగఁడు (ఉ. హరి, V. 195);

క. నందీ కన్నుల నశ్రులు, చిందీ, తాపంబుమేనఁ, జెందీ, హృదయం బందీ, కుందీ, యెందీ, యిందీవరనయన వెదకి యిందన లేదా (పార్శ్వ.)

క. నమ్మమి మృత్యువు; పెద్దయు, నమ్మఁట యపమృత్యువగుట నరపతి నమ్మా, నమ్మక (శాంతి. II. 351. 1901 ముద్రణము)

శా. చల్లాయంబలి ద్రావితిన్ రుచులు దోసంబంచుఁ బోనాడితిన్ (శ్రీనా. వీధి.)

శా. కూడీకూడని చిన్నకూఁకటిలతో - గోపాలక శ్రేణితో.

ఒకప్పుడు సముచ్చయచిహ్నమగు 'ఉన్' లోని 'ఉ'మాత్రములోపించును: ఉదా: ఏమిన్ (నిర్వ. VIII. 15); ఇట్టిదింగలదె (నిర్వ. VI. 22; V. 22); అంతర్యామివి న్నీవ (మను. II. 75).

ఒకప్పుడు సముచ్చయముపై మరల సముచ్చయముచేయును: దశగ్రీవుండునుం బోవునే (నిర్వ. IV. 89); ఇంకనుంగొన్ని నాళ్లు (కళా. III. 70).

ఒకప్పుడు సముచ్చయము తుమర్థక క్రియారూపముల మీఁదను జేరును: ఒసగను ... కావింపనుంబనిచి (హరి. పూ. VII. పు. 168)

పదములతుది ద్రుతములోపించి, పూర్వాచ్చుదీర్ఘమయి, విశేషార్థముల నిచ్చుట వ్యవహారమునఁగలదు. అట్టి ప్రయోగములను కవులుచేసినారు.

శా. బాలా! ... చాలానేఁగలుగంగ నింతపనికి న్సంతాపముం బొందఁగా, నేలా ... చింతించుటల్, మేలా .. (అని. II. 88).

క. జాలారి ..., కాలారి ..., మేలారసి ..., చాలారసికత్వ మబ్బె సర్వేశునకున్ (గౌరీ.)

చౌపదము: సతతభక్తియుత - సన్మనిజాలా,
కృతనుతులను రా- గిలుపృథుశీలా,
కృతయుగమునను స్వ - కృతమయిలీలా
క్షితివృషగిరియనఁ - జెలఁగును జాలా. (ప్రబం.)

క. నీలా ..., హేలా ..., చాలావేఁడిన హరిమీ, రేలా ... (మృత్యుం.)

సీ. నేనిద్రబోవుదాఁ - కానిద్రఁబోవదు (వైజ. II. 126.)

ఉ. ఇం, కాగలకార్యమేమి (పట్టాభి.)

ఉ. ఇం, కామటికొన్ని గూర్పనలె (ప్రభో.)

శా. ఇం, కా రావోయి వరంబువేఁడుము (రామస్త.)

క. కూడా నుండుదమోయని (రాధా.)

ఉ. ఐ, నా కల దొక్కవిన్నపము-నాకుసురాధిప! (దశా.)

శా. ఓలెండా యిటువంటి ఛాందసము లెన్నైనా గలావు (దశా.100.)

క. కావలెనా పనిలే దయి, నా వినుము. (పార్వ.)

ఉ. ఎంతవారినై, నా మదిలెక్కవెట్టక (సానం.)

శా. నాయుద్యోగమింకేరికై, నా శీఘ్రంబుగనిచ్చిపంపుము (సానం.)

ఉ. ఎట్లులై, నా నినుఁజేరవచ్చెద (మిత్రవిం. IV. పు. 56; దశావ. 54, 78, 100, 310); ఐనా; (66. దశావ. చూచినా;) 137. ఇంకా

సముచ్చయార్థక 'ఉన్' ప్రత్యయము చేరునప్పుడు యడాగమము చేరవలసినచోట్ల వ్యవహారమున నాగమ యకారము లోపించుటగలదు. అట్లు

లోపించునప్పుడు ద్రుతమునకు ద్విత్వమును, దానిపై నిత్వోత్వములును గలుగును. ఒకప్పుడాద్రుతము లోపించి పూర్వాచ్చునకు దీర్ఘముకలుగును:మతిన్ని, మఱి. కావ్యములందు నకారద్విత్వ రూపములులేవుగాని 'న్, ని'లు నిలుచుట గలదు. ద్రుతలోపమును బూర్వాచ్చునకు దీర్ఘమును గలిగిన రూపములును గావ్యములందు గలవు.

క. అనుజులకు నడ్డపడి యే,మిని జేయఁగ నీవుఁజూచిమెచ్చితి
(ఉద్యో. II. 13)

క. తనకై కాదే మదినెల్లను గోరుటవినుము దాఁబ్రళయ మొందెన యే మిని (శల్య, I. 58.)

క. అ ట్లే,మిని బలుకకుండి (అశ్వ. II. 21).

శా. తల్లిందండ్రియు నన్నుఁగానని మనస్తాపంబునంబొక్కఁగా (మను. III. 98.)

మ. స్తవముల్ సేయు శ్రుతుల్ సమస్త జగదంతర్యామి విన్నీవ (మను II. 75).

ఉ. తండ్రివితల్లియుం బతివి-దైవమవున్ సఖవిన్ గురుండవున్
(భాగ. I. 252.)

తరళము. క్రోధవశాఖ్యయున్ సురసాఖ్యయున్ సురభిన్ మునిన్ మొదలుగా (భాగ. VI. 256.)

ఏమీకొంక (భోజరా. VII. 75)

శా. వాలింగీలియు వాయుపుత్త్రిసరియే (నిర్వ. VII. 99.)

శా. ఏమించేయకయున్నఁ గ్రొవ్వి యిట కేతెంచితే (నిర్వ.)

మ. చం, డికయంతర్హితయైన మామయుమఱందిన్ నిద్రమేలాఁంచు.
(జైమిని. VIII. 116.)

ఉ. అదిన్, జెప్పెదనంచు (కళా. IV. 50.)

మ. మతిం, దెనుఁగుంగబ్బము లెన్నియేని (ప్రభా. I. 6.)

ఉ. మిక్కిలిం, గంటికినించువాని (పాండు. III. 61.)

మ. ఎచ్చోటికో, చని వెండిం జనుదెంచి (పాండు. V. 21.)

మిక్కిలిన్ (పాండు. V. 26.); ఉన్నట్టిదిన్ లేదు (పార్వ. 45); దక్కిన దింబలె (రామాభ్యు. V. 138); మతిన్ (సమీ. I. 83; III. 153).

ఇట్లే కొన్నిసమస్తపదములలో మొదటిపదము తుదియచ్చు దీర్ఘమును, హ్రస్వమును గూడనగును. అట్టిస్థలములందు దీర్ఘము ద్రుతలోపమువలనఁ గలిగిన దనచ్చును.

చ. కడలొను కటీదీప్తు లె-గాదిగఁ గన్గొను (ఆము. II. 50)

క. మల్లామడియగు మదనుఁడు (ఉ. హరి. V. 166).

శా. రొ-క్కారొక్కము ల్దిట్టి (కాళ. III. 58.)

చ. ఒకానొక నిద్దురఁ గన్ను మోఁప్పి (కాశీ. III. 99.)

చ. కకాపికలొమది నమ్మ చెల్లఁగా, యనుచు ...య - దాయదలై (కువల. II. 31.)

క. చెల్లాచెదరై యశ్వులు, పెల్లగిలంబఱచిరి (నిర్వ. IV. 75).

క. అడ్డాదిడ్డాలు వలుకు - నంతటిలోనన్ (బసవ. పిడు.)

మ. రా- కాపోక గావించె (చంపూరా. V. 39.)

ఎగాదిగ (కువల. IV. 177. పారాశే. II. 77; దశా. 319; రాధా; II. 39; రాధికా. I. 127; శశాం. II. 77; సమా. II. 154).

దిక్కామొగములు (పారి. V. 37); వళావళి (బహు. II. 56). ఏత్వాతత్వాలు (బసవ. VII. 275); బటాబయలు (సారం. 112).

శేనా, తలా, అను నవ్యయములును నిట్లే యేర్పడియుండవచ్చును.

క. పూజల్, సేనాగా నొనరించిన, నానీలగళుండు మెచ్చునా. (ప్రభు.)

క. ఏలాసేనామాటలు, బాలా (బసవ. పిడు).

గీ. అదితలాయొక ముద్దెడు నారగించి (పరమ. IV. 236.)

ఉ. అందఱకుం దలాయొకటి - స్వార్థము గల్గుట దోఁపఁబల్కె (ప్రభా. V. 88.)

పదమధ్యాచ్చు లోపించి సమీపహల్లులగు ఱ, డ లకును, సంయోగము గలుగు నపు డా రెండింటికిని 'ళ్ల' ఆదేశమగును. ఒకప్పు డా సంయుక్తాక్షరము నకుఁ బూర్వమునందు ననుస్వారము లోపించును. ఇట్టి రూపములు గ్రామ్యము లని కొంద ఱందురుగాని వానికిఁ గావ్యములందు ప్రయోగములు గలవు.

గీ. జరిగెనూడెను జారెను నుటికివెళ్లె (ఆంధ్ర. మానన.)

గీ. భావజుఁడు వెళ్లిపోయిన పాడు మేడపగిది (కళా. III. 83)

ఉ. ఒ, ళ్లారకమున్నవచ్చి యొకయంగన సూచె నరేంద్రచంద్రునిన్ (కవిక. I. 6).

సీ. నల్లించు కళ్లెముల్ - ఘుళ్లనంగ (కృష్ణరా. వి. I. 53)

ఉ. వాకిలి వెళ్లి కల్లమాటాడదు (భాగ. VI. 27)

సీ. మళ్లువారును నిల్చి- త్రెళ్లువారు (భాగ. VI. 81)

గీ. త్రుళ్లికొతును బడవైచి - వల్లివచ్చు (రాధికా. II. 121)

సీ. ఒళ్లేల విటిచెదే - యుజ్జ్వలాంగి (రా. వి. III. 115)

క. వెల్లింపఁ గాఁగఁ దగ, దుల్లంబున హితుఁడటంచు(రుక్మాం. III. 17)

మ. వె, ల్లిన రీతిం బడుఁబ్రేలి మాత్రికమణుల్ (వరాహ. IV. 35)

ఆ. వె. ఇల్లు, వెళ్లలేదటంచు - మెల్లన ముదుగులు, పాఱవిడుచు చుండు (వైజ. III. 93)

-'ట' అనునదియే భావార్థక ప్రత్యయము గాని, '-అడము' కాదనియు నది గ్రామ్యమనియుఁ గొందఱ యభిప్రాయము. 'అటము' 'అడము' అను నవి వ్యవహారమందే కాక కవులచేఁగూడ విశేషముగఁ బ్రయోగింపఁ బడి యున్నవి. ఉదాహరణములు:

సీ. కడవన్నె బొమ్మ చె-క్కడపు చొక్కపుఁ గోళ్లు బగడంపునికరంపుఁ బట్టియలును (ఉత్తరరామాయణము. పుట. 222)

సీ. తొలివేల్పురా ప్రతి-మల చక్కడపుగండ, పెండెంబు డాకాల-దండిజూప (ఉత్తరరామాయణము. పుట. 43.)

సీ. నెలరాల పుంచివన్నెలుమీఱఁ గట్టిన కట్టడమరుగునఁ గ్రాలుచుండ (ఉత్తరరామాయణము. పుట. 23.)

గీ. దాని చక్కఁదనంబును దాని మెఱుఁగు, దానికట్టడపుంబని (ఉత్తర రామాయణము. పుట. 24)

సీ. ద్రవ్వటంబులతఱిఁ - ద్రవ్వటంబులువెట్టి, తగునట్లు కఱ్ఱు గుద్దలి గడించి (కళాపూర్ణోదయము. IV. 78).

గీ. మొదలఁ గాశీపురమునకు - ముట్టడమ్ముగ, సకల గృహాములఁ దన మూర్తి సంగ్రహించె (కాశీఖండము. V. 301.)

ఆ. వె. మనసురాదునాకు - మానినీమణులార, ప్రేలడములు గట్టిపెట్టి రండు (చంద్రాంగద చరిత్రము. II. 104).

ఆ. వె. అటఁగుళిందుసేమ - మరయుచుఁ దండ్రి వ్రా, యడముఁజూచి భక్తి నంది యందు (జైమినీభారతము VIII. 82).

క. వెల్లువ ముట్టినపగిదిం, దల్లడమునఁ గూడఁ బారి (నిర్వచనోత్తర రామాయణము. IV. 94).

క. తఱచగుఁ బెనుసందడిలో, నిఱుకటమునఁ బడ్డ నృపతి. (నైషధము IV. 124).

సీ. పిలుపిచ్చవిద్యలు - వీకవన్నియలును బెలుచదనంబులుఁ -బ్రేలడములు కేరడంబులు సాళ-గింపులు కిల్బి షా, క్రీడనంబులు నడ -కించుటలును (పాండురంగ మహాత్మ్యము. III. 43).

సీ. గీ. తెచ్చుకోల్లాంకలును మోర-త్రిప్పడమ్ము, లలరఁగేలిక కరుదెంచె నల్ల రంభ (పార్వతీపరిణయము. V. పుట. 98).

చ. ... కెంపుపొల్లె చె, క్కడమున (పార్వతీపరిణయము. V. 104.)

గీ. ఎత్తినప్పుడు విడియుచో - నిఱుకటంపుఁ దెరువునందు (భారతము: సౌప్తికపర్వము. I. 25).

ఉ. ఇమ్మెయిన్, జూవడమైనఁజూచి యిది చందము గాదని యంటిఁగాక (భారతము, ఉద్యోగపర్వము. III. 61).

చ. సతకడముల్ పురాణములు - సామెతలుం బరిహాసకంబు లింగిత ములు జారచారిణుల - కేళిచరిత్రముల న్వచింపుచున్. (హంసవింశతి.II.43.)

'ఉన్న, కల, న, వర్ణకంబులమీఁది తచ్ఛబ్ద వకారంబునకు లోపంబు విభాషనగు' అని చిన్నయసూరి. ఈ లక్షణము చాలదు. దీనివలన ఉత్తమపురుషము: 'వండినాను, వండినాము; మధ్యమపురుషము: వండినావు, వండినారు; నీవురాజు; మొదలగురూపములు సిద్ధింపవు. కాని, యిట్టిరూపములు వ్యవహారమునందును గ్రంథములందును గలవు. ఇట్లే 'కలుగు' ధాతువునుండి పై సూత్రమువలన గ్రంథములందు కానఁబడు 'కలాను, కలాము; కలావు, కలారలు, కలారు; కలాఁడు, కలారు' ననురూపములు సిద్ధింపవు.

క. బలువేమి చేతవేసరు, చెలికిం జిపిటంబులీయఁ జేకొని కృపతోఁ గలిమిచ్చినావు (అప్ప. IV. 411).

చ. అనితరవామలూరు జవనాంతర వాసముఁ జెందినావు (ఉ. రా. పు. 317.)

శా. భీ, తిత్యాగం బొనరించినాననుడు నత్కీరుం డుమాజానికిన్ (కాళ. మా. III. 218.)

శా. అయ్యా యెక్కడనుండి యిక్కడకు లీలార్థంబు విచ్చేసినారు (కాళ. మా.)

ఆ. వె. చంచలింపకిట్టిసాహసకృత్యంబు, చేసినావుగాన(నిరంకు.IV.44.)

గీ. కోరి గోదావరీ మహాతీరమందుఁ బొలఁతుకలఁగూడి క్రీడకుఁ బోయినావె. (పట్టాభి. I. 15).

పంచచా. నరాధినాథ నన్నుఁబాసి - నావటంచు (పట్టాభి. V. 174).

గీ. నీవ తల్లి విదండ్రివి నీవగురువు (భాస్కర. రామా. బాలకాం.629).

శా. ఏయే దేశములన్వసించితిరి మీ-రేయే గిరుల్ సూచి నా
రేయే తీర్థములందు గ్రుంకిడితి రే - యేద్వీపముల్ మెట్టినా
రేయే పుణ్యవనాళిఁ ద్రిమ్మరితి రే - యే తోయధుల్ డాసినా
రాయాచోటులఁ గల్గువింతలు మహా - త్మా నాకెఱుంగింపవే.
(మనుచ. I. 68.)

ఉ. ఇటుసంగతుల్ చనుదెంచినారు మీ, రెల్లను (హరి. పూ. V. పుట 101).

గీ. అడవిలో గొల్లమందలయందు వెరిగినారు ... చీరలడుగునంతటి వారె మీరు (హరి. పూ. IX. పుట 205).

మ. ధైర్యాకారులోలు నీ,యనఁగాకున్నఁగలావె యన్యులకు నీ యంచ త్పభావోన్నతుల్ (ఉ. రా. పుట. 182).

మత్త. వారు నాథులు గాఁగలారని - వారికానతియిచ్చె (ప్రభా. IV. 15).

గీ. సకలమహిమలు నీదుపట్టికిని జేకుఱుం; గలా వంగలార్వఁ గురంగ నయన (సమీ. II. 171).

గీ. పావనిగలాఁడు (సమీ. IV. 40).

ఉండినాఁడ నగుటన్ (సమీ. VII. 35); కట్టినాఁడను (పాండు. IV. 106); లీంగతనుఁడైన నన్ను (వరాహ. X. 69); నీలకంఠ డనఁదనకు. (వరాహ. X. 92); అర్థించినాను (దశావ. పు. 208; అహ. సం. పు. 10); అలసినాను (,, 315); చేసినాను (,, 213); పండినాను (,, 209); దాచిన దానను (కాశీ. IV. 105); పలికినాను (సమీ. III. 104); మఱచినాఁడ (ప్రభా. I. 73); మెచ్చినాఁడను (కవిక. II. 78); వచ్చినాను (ఉ. రా. పు. 60); దూపట్టినాను (శకుం. పరి. I. పు. 18); కొన్నాఁడను (వరాహ. VI. 20); పుట్టించినాఁడ (వరాహ. VI. 75); వెచ్చినాఁడను (వరాహ. II. 155); తెచ్చినాఁడను (వరాహ. II. 119; కాశీ. VIII. 244); వచ్చినాఁడను (కళా. III. 141); కావించినాను (ఉ. రా. పు. 145).

ఉన్నారము (కాశీ. V. 9; VI. 294; కళా. I. 181); మెచ్చినారము (కళా. కాశీ. V. 300; VI. 221; వరాహ. XII. 39); వండుచున్నారము (కాశీ. VIII. 136); కడపినారము(కాశీ.VIII. 148); నడచినాము (రంగారా. II. 171); వచ్చినారము (శకుం. పరి. II. పు. 22); చెప్పినారము (వరాహ. XII. 44); విన్నారము (కాశీ. I. 15).

తలంచినావు (దశావ. పు. 87); చొచ్చినావు (దశావ పు. 295); పట్టినావు (పు. 296; సమీ. VI. 225); ప్రతిష్ఠించినాఁడవు (కాశీ. IV. 182); వీక్షింపుచున్నాఁడవు (కాశీ. VII. 73); కూడియున్నాఁడవు (కాశీ. VII. 73); తెచ్చినాఁడవు (కాశీ. VIII. 244); చేసినావు (సమీ. V. 176); వచ్చినావు (రంగారా. II. 171; ప్రభులిం. I. పు. 38; II. పు. 46; ఉ. రా. పు. 124, 37,23); నీవు కలవాఁడు (కాశీ. III. 47); ఎవ్వఁడురోరి (ఉ.హరి. III. 43); దుర్లభుఁడగు నీవు (పాండు. IV. 110); నీ వాదిభూతుఁడగుట (పాండు. II. 55); రాజవా నీవు యమధర్మరాజుగాని (రాధికా. II. 91); పెద్దవాఁడవుదువు (రాధామా. I. పు. 12); ధురంధరుండై వెలుంగువాఁడవు (హరి. పూ. VII. పు.175); మడియించినావు (ప్రభులిం. పు. 102); కూర్చుకొన్నావు (ప్రభులిం. పు. 102); చెప్పినాఁడవు (కాశీ. I. 13); కైకొన్నావు (సమీ. VI. 44); తలఁచినావు (చెన్నబ. పు. 127). కమరినాఁడవు (ఉ. హరి. IV. 286); దాచినావు (ఉ. రా. పు. 104); మెచ్చినావు (ఉ. రా. పు. 140); పూనినావు (,, 141); వంచినావు (ఉషాక. III. 56); తెచ్చినాఁడవు (విష్ణుపు. VI. 79); మించినావు (ఉ. రా. పు. 53); హసించినావు (ఉ. రా. పు. 42); ఐనావు (ఉ.రా.పు. 42); రచియించినాఁడవు (శకుం. పరి. I పు. 4); ఆరాధించినాఁడవు (వరాహ. IX. 115); మెప్పించినాఁడవు, తెప్పించినాఁడవు, కల్పించినాఁడవు (వరాహ. XI. 54).

భూతమునం దుత్తమపురుషైకవచనమున 'తిని', మధ్యమ పురుషైకవచనమున 'తివి' అనునవి ధాతువు క్త్వార్థకరూపమువై చేరును. వాని 'ని, వి' లు వైకల్పికముగ లోపించును. అప్పు డుత్తమ మధ్యమ పురుషైకవచనములం దొక్కటేరూపము నిలుచును. దానిపై 'ఏని' పదము చేరినచో 'తేని' అని యగును; ఇందలి తుది 'ని' వర్ణమొకప్పుడు లోపించును. అప్పుడు క్త్వార్థకరూపమువై 'తే' మాత్రము నిలుచును. వ్యవహారమునం దీ 'తే' రూపము త్తమ మధ్యమ పురుషైకవచనములనుండి ప్రథమైకవచనరూపమునకును మూఁడుపురుషముల బహువచనరూపములకును వ్యాపించినది. చుకారాంత, యుకారాంత ధాతువులపై 'తే'చేరునప్పుడు చ,య,లుల సకారముగా వ్యవహారమున మాఱుచుండును. 'తే' ద్రుతప్రకృతికముగను, కళగనుగూడ వాడఁబడుచున్నది.

అంగజాస్త్రవృత్తము: ఆర్తవగిరివ్వ్లై తే, నంగజాస్త్రవృత్తమంద గించుఁ. (అప్ప.)

క. అడిగితినఁట లేకుంటే, యోడితినఁట (ఉ. నై.)

క. తెమ్మని నే నగరవై చి- తే నీతఁడు (వేం. పంచ. I. 70).

శా. నిను నిల్లాలంచు నే నమ్మియుం,బే నీవిట్లు దురాశఁ జెందఁదగునే. (దశావ. పుట. 195.)

శా...కన్నఁగొనలం బ్రార్థించినం గూడదం,బే నెమ్మోములవంచి యున్నురనుచున్ (దశావ. 309).

క. పాలువిటిగితే వెరుగగునే (వైజ. II. 101).

శా. ఈశాల యై, తే రామామణి యేది కానము (దశావ. 295).

శా...దుర్యోధనుం, డై తేనేమి పృథా తనూభవవివాహంబు (పాం చా. 43.)

క ... వేళపాళలు, దెలియంగలవాఁడు దొరకి-తేవాసి (పార్వ. 26.)

క. నీతోడఁ జర్చసేయఁగఁబోతే నామననుకొకటి పొడమినఁబొడమున్. (రాధామా. 8); ఉందురంటే ... దక్కఁదఁటంచె ... పోవునఁటంచె ... ఏలుమఁటంచె (రాధామా. 8); సీ. అల్లి తేనే ... మీఁటితేనే ... పాడితేనే .. ఆడితేనే (రాధికా. పు. 14); ఇహమున్నహి పరమున్నహి యైతే; మిగిలినందులకై తే (రాధామా. I. పు. 13).

శా. నేనొల్లనం,బే లాలింపరె తల్లిదండ్రులు (శ్రీకాళ. శత. 52).

శా. ప్రతికర్మంబించుకే చేయఁగాఁ బోతే దోషముగాన (శ్రీకాళ. శత. 69).

క. మామిళ్లకాజ్ఞయైతే, కామిని గ్రుక్కిళ్లకాజ్ఞకలదే యెందున్ (రాధామా. III. పు. 52).

"ముజ్జు పరంబగునపుడు కోశబ్దంబు కొనునకు బహుళంబుగా నగు" నని చిన్నయసూరి. "బహుళం బనుటచే దీనికి నొకానొకచో నతిచారంబని యెఱుంగునది" అని యాతఁడే చెప్పెను. అతిచార మనుటచేత నాతనికా రూపము లనిష్టములని స్ఫురించుచున్నది. గుప్తార్థప్రకాశికాకారుఁడు ముజ్జు పరంబగునపుడేకాక 'మిజి, నుజి' ప్రత్యయాది సమావేశమునందును నీయా దేశంబు కానంబడియెడి నని పై బాహుళకార్థమును వివరించి "అన్ను నెవ్వతె కందుకో నలవిగాదుగా" (రాజశే. II). "అస్మద్వచ, శ్శ్రీదాంపత్యము నాక నాకయనుకో సిగ్గయ్యెడున్ (రాజశే. III). అను ప్రయోగముల నిచ్చినాఁడు. ఈ క్రింద మఱికొన్ని ప్రయోగములు చూపఁబడుచున్నవి.

చ. ...విధాత పాటలిమ మధ్యమసంధ్యకుఁ జేయలేని యా, కొఱఁతయుఁ దీర్చుకోఁ దొగరుకొల్పిన కైవడి (ఆము. II. 18.)

క. ఆకలీయును నాఁకలియును, బై కో పై కొక్క వానిపై వైచిన (ఉ. నైష. 30.)

గీ. ఏను ప్రార్థింపఁ గైకోక యిట్టివానిఁ గాని వరియింప నంటివి (కళా. VI. 49.)

సీ. సేవ సేయించుకోఁ జిత్తగింపఁడు నుమా నాచేత శ్రీ విశ్వనాయకుండు (కాశీఖం. 122).

శా. పట్టుకో నుద్యోగించి (కాశీ. V. 149); చేయించుకోన్ (కాశీ. 160); ఊఁకో (కాశీ. VII. 173).

గీ. ధైర్య నిర్జితమందరాహార్య భార్య, తనయ యేలయ్య కైకోవు ధర్మబుద్ధి (కాశీఖం. VII 82).

శా. కుంతీ ద్రౌపదులం బ్రభావతి గనుం- గో నేఁగెడున్ (జైమిని) II. 104)

మ. ఇటఁ గైకోవయ్య విస్తారమా, కడనిల్పంగద వయ్య (దశావ. 22.)

క. నాతోడం, బోరాడలేవు పోరా, కోరాయభయంబు, నిల్పుకోరా తనువున్. (దశావ. 92.)

మ. నిమేష వ్యాఖ్యఁ గైకోని దృక్సరసీజంబులు (నైష. V. 182.)

గీ. జవ్వనంబిచ్చి నుదిమిఁ గోఁజాల మనుచు (విష్ణు. VI. 177.)

శా. అర్కేందూపల రత్న నిర్మిత మహాహర్మ్యాగ్ర భాగంబులం దార్కోఁ దారక మండలంబుఁ గని ... (భీమ. III. 93.)

చ. కై, తగవున రత్నకుండల కదంబక ముందనువేఁడి పుచ్చుకోఁ దెగువ మనోభవుండు తియతియ్యని సింగిణి వింటి కొప్పునం దగిలించె దట్టివాటి వనితాచికురంబులఁ బోలు సింజినిన్ (భీమ. V. 95.)

గీ. ...అష్ట దిశలుఁ, దాన కైకొని కైకోఁ డతండు నురల (హరవి.)

శా. ...దట్టనగరీ రామా సముత్తుంగ వ, క్షోజ ద్వంద్వ శిఖాంకుర స్ఫురణఁ గైకోన్ విష్ణురా జర్మిలిన్ (హరవి.)

శా. కాముం జీరికిఁ గోక ... (హరవి.)

'ముజ్జు పరనుగునపుడు కో శబ్దము కొనునకు బహుళముగా నగు; ముజ్జు పరంబగు నపుడు దీర్ఘంబునకు హ్రస్వంబును మువర్ణకంబునకు మామిడియు నగు' నను బాల వ్యాకరణ సూత్రములచే 'చెప్పుకో = చెప్పు కొనుము' మొదలగు రూపములు సిద్ధింపవు. 'కో' పదాదేశము బహుళమనుట చేత నిట్టి రూపములు గలిగినవని చెప్ప వీలులేదు. ఇట్టి వానిలో 'ము'వర్ణ నిషేధమునకు లక్షణము లేదు.

ఇదిగో, అదిగో, వాఁడుగో, వీఁడుగో, ఇవిగో, అవిగో, వారుగో, వీరుగో, మున్నగు ప్రయోగములును గ్రంథములందును వ్యవహారమునందును గాన్పించు చున్నవి. ఇట్టివానియందు 'గో' పదము కేవలావ్యయమైనది; 'గొను' ధాత్వర్థము మఱుఁగుపడినది. వీనిలో 'గొను', 'గో' అయిన పిదప ముజ్జు నిత్యముగ లోపించును. 'వీఁడుగో' కుమాఱుగ 'ఇడుగో' అను రూపము వ్యవహారమున నెల్లయెడల వ్యాపించినది. వాఁడుగో, వీఁడుగో, వారుగో, వీరుగో, అను రూపములు కేవల మాండలికములుగ నచ్చటచ్చట వ్యవహారమున వినఁబడుచున్నవి.

యుకారాంత ధాతువులపై క్త్వార్థకే కారము చేరునప్పుడే కాక యితర సన్నివేశము లందును యకారమునకు సకార మాదేశముగ నిలుచును.

క. ఒక గిండిలో గళముఁ దొట్టంగా, నా సవమును గడువడిగాఁ, బోనొ
కొని యచటికిఁదాఁ బ్రమదమున వచ్చెన్ (కవిజన. చ. IV. 53.)

ఉ. సరసత్వము మీఱఁ జేరె నే, నుందరు డింపుతోడఁ గల- నుంబల
సూదన భోగభాగ్యుఁడై (ద్రౌపదీ పరిణయము.)

ఉ. శ్రీసతి చన్నుఁ గ్రేవలను జెక్కుల నొక్కటఁ బత్రభంగముల్
వ్రాసుటకున్ విరించి నిట- లంబున నొక్కట భాగ్య వర్ణముల్ వ్రాసుట
కున్ జతుర్ముఖ విలాసముఁ బూనిన వేల్పు సత్కృపోల్లాస మెలర్పఁ బ్రోచు
శుభలక్షణుఁ గొప్పల వల్ల భూవరున్. (రాజరా. పు. 500.)

సీ. ఎన్ని జన్మము లెత్తి యేమేమి పుణ్యముల్ సేసుటనో (వీరనారా
యణ. 17.)

క. రోసంబున వీ రిరువురు, భానుర కమలాసనాఖ్యబాణంబులు
తా మేసుట కుపక్రమింపఁగ, వ్యాస మహామౌని సింహుఁ డడ్డం బగుచున్.
(శశి. పుట. 81.)

ఉభయ ప్రార్థనంబున ధాతువుపై 'దాము' 'తాము' లు వ్యవహారమునందును గ్రంథములందును జేరుట గలదు:

మ. ...ఓరీ నీకుఁ దోఁబుట్టువే, విన మేకైవడిఁ జావఁగల్గెఁ జెపుమా
విందాము నిక్కంబుగాన్. (చెన్నబ. III. 119).

సీ. ...ముసరుఁ దేంట్లనుదోలి మధుపానములు సేయఁ గదలుదామ,
పులిన దేశములందు పిలిచి బంతులుదీతి యానందమయులమై యాడుదామ,
కాళికా స్తంభసంకాశ దేశములందుఁ బుష్ప శయ్యలమీఁదఁ బొందుదామ,
సరిజనము లందికోతామ...తృప్తిఁ బొందుదామ. (పట్టాభి. III. 78).

మ. కోటలో,పల నిల్తామటు గానిచో (రంగారా. II. 181).

గీ. హరిని గని రాధ 'యలయూట- లాడుదాము' (రాధికా. I. 57.)

సీ. గౌతమీ స్నానానఁ గడతేఱు దామంకె, మొనసి చన్నీళ్లలో మునుఁగలేను (నృ. శత. 8).

సీ. ఎగిరిపొయ్యే టందుకే యుపాయంబైనఁ జేయఁబోదా మంకె చేతఁగాదు. (నృ. శత. 41).

పగలు తీర్థమంచు (రామాభ్యు. I. 16).

చేసినది, పోయినది, మొదలగురూపములందలి నవర్ణము మీఁది యత్తునకు వ్యవహారమున లోపము గలుగును. 'ఉన్నది' అను క్రియారూప మందును 'న్న'యందలి ద్విత్వమును నత్తునులోపించును. ఇట్టిరూపములు కవిప్ర యోగములందు గాన్పించుచున్నవి.

ఉ. కాననంబులో, ఘోటక మొక్కటుంది (పట్టాభి. IV. పుట III).

గీ. ప్రొద్దుపోయింది నుండని - బుజ్జగించి (భీమ.)

క. కొలిచింది రామచంద్రుని, దలఁచింది పరస్వరూప ధ్యానము సేయన్ వలచింది ముక్తిలలనను, నిలిచింది పురాకృతంబు నిజమని తెలుపన్. (రామస్తవరాజము.)

క. పలికింది వేదతుల్యము, చిలికిందికృపా రసంబు (రామస్తవరాజము.)

మ. కరినేలిందిహళిక్కి, ద్రౌపదికిఁ గోకల్ మెచ్చి యిచ్చింది దబ్బర కాకానురునింగటాక్షమునఁ జేపట్టిం దబద్ధంబహో (దేవకీనందన శత. 100).

ఆ. పురుషుఁడొన్నిగతులఁ బుట్టింది మొదలుగ (వేమనశత. I. 118).

శా. రోసిందేఁటిది రోఁతలేఁటివి మనోరోగస్థుఁడై దేహి తాఁ
బూసిందేఁటిది పూఁతలేఁటివి మదాపూతంబు లీదేహముల్
మూసిందేఁటిది మూఁతలేఁటివి సదామూఢత్వమేకాని తాఁ
జేసిందేఁటిది చేఁతలేఁటివి వృథా శ్రీకాళహస్తీశ్వరా.
(శ్రీకాళ. శత. 71).

వ్యతిరేకక్తా ర్థకము లొకప్పుడు కావ్యములందు దృష్టాంతములుగఁ గానఁబడుచున్నవి. వ్యవహారమునందును నిట్లే యున్నది.

క. ఆధారములే, కను సంతానచ్ఛేదంబున వ్రేలెదము (భార. ఆది. II. 139.)

క. కాఱడవిఁబఱచు మృగముల నూఱడకం దిగిచి (ఆది. IV. 18).

సీ. సురఁటిలేకనె వచ్చితి రదేమి పల్కన్న సురఁటిఁదెచ్చెదనని జరిగె నొకతె (ఉ. నై. V. 28).

క. కాలు కదలింపలేకన్, వాలెము నడుగున నొడలనువైచి (కవిజ నచ. చ.)

క. ఆచకనె యానతియ్యఁగఁ దోఁచదసాధ్యంబు కవనధోరణిపట్లన్. (ప్రబం. పుట. 5.)

క. తడఁబడకంబోయి సావధానము గాఁగన్ (శివ. 41).

గీ. అంగజవ్యాధులను మాన్పకం గరంబు (సారం. II. 177).

క. ఏవలాడ వినలే,కను దేశభ్రమణవృత్తిఁ గైకొనిమతియున్. (హంస. III. 147).

(దశావ. పు.45.) ఉండకన్; (దశావ. పు115.) చేయకన్; (దశావ. పు 289) విడువకనె; (,, 297.) ఓర్వకన్ (,, 303.) లేకనే.

ఇట్లే ద్రుతము కొన్ని కళలగు నవ్యయములపైఁజేరి వానికర్థభేదములను గల్పించుచుండును. ఇట్టిద్రుతములు వ్యవహారమున లోపించి తమకుఁబూర్వ మందుండు నచ్చునకు దీర్ఘము గల్పించుచుండును.

క. క్రమ్మఱి, తిరుగన్, మఱిన్, మఱిల ... పునఃపదంబున .. కివి యాఖ్యలగు. (ఆంధ్ర. మానవ. II. 61.)

ఉ. అంటినఁ గందుకెందళుకు లంగములం గలవాని మిక్కిలిన్, గంటికి నించువాని (పాండు. II. 61).

మ. వినుమున్ శౌరికినోడి సంగమ మరు-ద్వేషియెచ్చోటికో చని వెండిం జనుదెంచి (పాండు. V. 21).

కొన్నియెడల నీ ద్రుతము కళలగు సంపూర్ణక్రియా రూపములపైఁ చేరి సముచ్చయ చిహ్నముగ నిలుచును.

క. కాదుంగూడ దటన్నను, వాదునకు న్విడుమునన్ను (పరమ.V.66).

చ. జనక నిమేషముందడయ-సంగతిగాదును మాకు (ప్రభా. II. 50).

ఉ. వేళబమంచుఁ జేయ నొక-వీసముఁగల్గదు హింసతప్పదున్ (ప్రభా. III. 145).

ఏవార్థకమగు 'ఏ' వైఁగూడ వ్యవహారమున ద్రుతముచేరును; ఇట్టి ప్రయోగములును గావ్యములం దున్నవి:

క. వినుపించిన నింతేనా, యని యందఱునవ్వ (శుక. III. 121).

"అనుబంధప్రార్థనయో ర్క్ష్ణా వ్యతిరేకాదికే చ చోఃపఃస్యాత్" అను బంధప్రార్థనములందును ణిచ్చునందును, వ్యతిరేకాదిరూపములందును చువర్ణ మునకును పవర్ణము వచ్చును అని ఆంధ్రశబ్దచింతామణి. "ఆగమాన్యచకా

రంబుల కద్విరుక్తంబులకు ముత్తుపరంబగునపుడు పవలగు." "ఆగమచకా రంబునకు నెఱనున్నమీఁది దానికిఁ దుక్కుపరంబగునపుడు పకారంబు విభాషనగు" అని బాలవ్యాకరణము. వైసూత్రములవలన 'ఆకర్ణించుదురు, దంచుదురు, ఆకర్ణించుము, ఆకర్ణించుఁడు, ఆకర్ణించఁ, ఆకర్ణించక, మొదలగు ప్రయోగములకు ప్రమాణము సిద్ధింపదు. కాని యట్టి రూపములు వ్యవహారమునను కావ్యములందును నున్నవి. ఉదాహరణములు:

సీ. ఇనసూనుఁడొంట ధాత్రి నధార్మికులఁ దన్న నేర్చిన ట్లుంఘ్రుల్ విదుర్చఁ దొడఁగె. (ఇందు. ప. II. 16).

ఉ. అంచితలీల భోజవసుధాధిపు డప్పుడ బాహ్యసీమ నిర్మించఁగఁబంచె (ఇందు. ప. V. 69).

చ. నీవు వరింతువో వరిం, చవో యని యెన్నుచుం గుడిభుజం బదరన్ (ఇందు. ప. V. 165).

మ. ప్రబంధంబూని నిర్మించుటే, సరసత్వంబని ప్రాజ్ఞులార ! నిరసించంబోకుఁడీ (ఉ. రా. I).

మ. కన్నయ్య కాపట్య మెం,చఁడొ? విన్నయ్యలు విశ్వసింపుదురె ? యేసంబంధమున్లేని యీ నడి నావంటి లతాంగికిన్ విధి ఘటించం జెల్లునే ? యక్కటా (ఉ రా. I).

మ. జనకుం జేరి కుమారి యేమియు గణిం-చ న్నేరకున్నంతటన్ (ఉ. రా. I).

సీ. శక్తిగర్భీకరిం - చకయుండెనా యరుంధతి నొక్కగతి నీడనంగ వచ్చు (ఉ. రా. I).

శా. సారంగంబువలెన్నిజాగతిఁ దలం-చన్ (ఉ. రా. I).

శా. వి, శ్వాసంబు ల్గనిపించ నేమియొనరిం-చన్నమ్మఁబుట్టించినా, వో (ఉ. రా. I).

క. వ్యా, పించఁగాచిన తరువులు, గాంచనతరువుల తెఱంగుఁ గైకొన నచటన్. (ఉ. రా. I).

శా. శాపోక్తుల్ పచరింపకున్న నెదిరిం-చ న్రాదె (ఉ. రా. I).

శా. సారంగ ప్రమదా మహోన్నతిరహిం - చన్ (ఉ. రా. I).

గీ. ఏమి తప్పు లాచరించితినొ యన్నియును క్షమి-యించుఁ డనుచు (ఉ. రా. I).

ఉ. మిమ్ము బో, ధించఁగ నేర్తురే యొరులు దేవరయానతి యిచ్చినట్లు కా, వించనొకింత నేర్తు (ఉ. రా. I).

సీ. చంచరీకము ఝుంక - రించ వెఱచు (కకుత్స్థ. I. 151).

గీ. పెంచియొకచోట ననువై న - టించఁజాలు మించి యొకచోట విభువై ఁ జ - రించఁజాలు (కకుత్స్థ. II. 32).

చ. భీరులకెల్ల భీతిఁదీ, ర్చుము వెసఁబొమ్మ నమ్మ మను-చుంగదలెన్ (కళా. IV. 13).

క. ఊ, హించ నొక నాల్గుగడియలు, సంచారమువలయు (కళా. III. 60).

క. ఎవ్వారిని బో, రించని లక్షణమొకటి ద - రింపఁగ వశమే (కళా. II. 5).

గీ. ఆనల్వ్రాఁత ననుభ, వించకయె భువిలోనఁ దప్పించుకొనుట కేరి కై నను శక్యంబె (కవిజనచ. II. 27).

గీ. రఘునాథ ధరణివిభుఁడు, దరణినిభుఁడు ప్రతాపసంతతులవలన నంచు బుధలోకమెల్ల వ - ర్ణించమించు (కువల. I. 54).

ఆ-వె. కొంచెమనక చిత్త - గించవలయు (కృష్ణరా. II. 138).

గీ. మంచి దేవస్థలంబు వీ - క్షించ నెంచి (కృష్ణరా. IV. 134).

లయగ్రాహి. మించమణి ఘంటలు ర-హించఁ గటిచక్రములు (చంద్రభా. II. 108).

ఉ. గ, ద్దించఁగ నేమి గారణము - తెల్పఁగదోయి (చంద్రభా. III. 28)

శా. స్వామీ తావక భుక్తశేషము భుజిం-చంగల్గి (చెన్నబ.).

క. మంచిది, మీరీసతిఁ బో, షించుండని యొప్పగించి (దశా. IV).

క. ఓ, పంచశరాకృతి ! మది లో, భించక యిటురమ్ము (నిర్వ. వి. రా.).

ఉ. నిర్జరవల్లభుఁ డంత నెమ్మదిం, దోఁచక (నిర్వ. వి. రా.).

ఉ. నిజేశుకోర్కి గా, వించఁగ నిశ్చయించి (నిర్వ. వి. రా.).

ఉ. నుతిం, చంగల దేవతాపదవి - సాది (నిరంకు. II. 67).

సీ. పొంచుండి కోఁతి ని - ద్రించఁడేని (నీలా. I. 43).

సీ. ముసిఁడి మ్రానను బండ్లు పసమీఱఁ గల్గించి, యిచ్చున కేల పుట్టించఁడయ్యె (నీలా. I. III).

గీ. కుడిభుజంబునఁ జక్ర - మ్యెడమవలన శంఖమునుగాఁగ గురుఁడు గూ - ర్చుంగవలయు (పద్మ. ఉ. ఖ. V. 34).

ఆ-వె. ఖలమైన కోటఁ గ, ట్టించవలయునని త - లంచినాఁడు (పరమ. V. 9).

సీ. తల్లిదండ్రులఁజూల, పఱచవై సంతోష - పఱచవైతి (పాండు. III. 36).

క. తోఁచినవగ రచియించెదఁ, దోఁచనిచోఁ జిలువకట్టు - దొరతోడ్డై వా యోఁచకనె యానతియ్యఁగఁ, తోఁచ దసాధ్యంబు కవన - ధోరణిపట్లన్. (ప్రబం.)

సీ. హెచ్చి చేపట్లకు వచ్చు నాతని విలో, కించి ప్రార్థనము గా - వించ వలయు (ప్రబో.).

ఉ. కాంచన దీప్తిచేఁ బసిఁడి - గట్టు తెఱంగు నగ్గిలికోట సూ, చించఁగ (ప్రభా. V. 198).

మ. శారీరభా, జనయంత్రంబు ఘటించి దానిఁ దిరిగిం - చున్ యుక్తి చింతించి (బసవ.).

శా. గ్రామ్య బ్రహ్మచారుల్ దువా, ళించున్ (బహు.).

గీ. నంచుకొంచు నొకించుక - దించఁబోక (బహు.).

సీ. అధిపుపై సుమనోమ - యాంబక వ్రాతంబు, నించ నల్లుని బ్రతి - ష్ఠించ దేని (బహు. I. 46).

సీ. చంచలాకార ని - ర్జించఁదగునె (భాను.).

ఆ. వె. నిశ్చ, యించలేక మోము - వంచినడచు (భాను. V. 244).

క. పంచగ్రహ మిహరుని వ, ర్తించని లగ్నమున (రా. వి.).

శా. కుంతలశ్రేణి న, ర్తించున్ (రాజశే. II. 129).

సీ: మించివారాశి లం - ఘించఁగలఁడె (రాజశే, III. 24).

మ. శరణ న్వారలయాపదల్ పరిహరిం - చ న్నాముఁ డుండంగ (రామ స్త.).

సీ. గోటిచేతను వీణె మీటితేనే సరా, కొంచక ఱా ల్లఱి-గించవలదె (రాధికా. III. 110).

గీ. చల్లకై వచ్చి ముంతఁదాఁ - చంగనేల (రాధికా. II. 126).

మత్త. వ, ర్తించరాఁడని యింతినన్నుఁ బ్రతిజ్ఞ చేసిన నట్లు కావించఁ బాల్పడినాఁడ (రుక్మాం.).

క. కొంచెపు విలుగొని న న్నెది, రించంగా లేవు (రుక్మాం.).

గీ. క్రించు వెడవింటి జోదు జ - యించరాదు (వరా. IV. 18).

శా. స్థానాస్థాపిత రత్నరాజమహా - రించం దేరు డిగ్గె న్వడిన్ (వరా.).

గీ. ఇంచుకయులేదు సుమ్మభా - వించ; సీ. ని, ద్రించమేల్కొని విలో - కించ; గీ. నుతులు, గాంచునే దేవుఁడతనిఁ బూజించు మనుపు.

సీ. కోపించకు మంచూర - డించిమనులు (వరా.).

శా. శాఖాఫల, జ్వల నావాఙ్ముఖమై తపంబు సవరిం-చన్నాఁగె (వసు. III. 165).

ఉ. మంచు మునుంగు వూని లవ - మాత్రము పద్మిని మోముదమ్మి దీ, పించమి (వసు. IV. 82).

గీ. కంచుకంబేల యింకఁ జా - లించరాదు (వసు. IV. 84).

శా. వినయాహ్లాదంబు లెంతే విజృం, భించన్ - భక్తిన్మము న్నేఁడు ద, ర్శించన్ (విజయ. II. 65).

శా. శుభోదర్కంబు గావించ దీ, వించన్ (విజయ. II. 76).

ఉ. సై, రించునె ... గా, వించఁడె ..., దంచఁడె (విజయ. III. 59).

గీ. చూచి చెప్పితినని మీకుఁ - దోఁచవలదు (వేం. శ్వ.).

ఉ. సందుచూచి లం, కించఁగనోపు నీ పసిఁడిగిన్నియ (వైజ. IV. 109).

గీ. చూచినాఁడను నీ వింక దాఁచవలదు (శశాం. IV. 18).

మ. చపలాఖీమణి నిన్వివాహ మొనరిం - చం గార్య మూహింపు చున్ (శుక.).

గీ. మించి తగినట్టి బుద్ధి చె - ప్పించవచ్చు (శుక.).

సీ. శంకరహార, శబ్దంబు లుచ్చరిం - చంగవచ్చు (శుక.).

గీ. ఎంచిచూచిన మది విశ్వ-సించరాదు (షట్చ. IV. 116).

క. ఒక యింతియుఁ దానఁ జలిం, చక యున్నం గినిసి శంభు - సాధ నుఁడు (సమీ. I. 171).

శా. సామర్థ్యం బొకయింత నీకుఁ గనుపిం - చం జేసితిన్ (సమీ. III. 115).

మ. జవముం దేజము మించ నీ కిటుఘటిం - చం జెల్లెఁగాక (సమీ. III. 130).

మ. జవసంచార మలంతి యానము గణిం - చన్ శక్యనే మారుతిన్ (సమీ. III. 190).

సీ. రవిపున, స్సంచార మెనయఁ గాం - ఛీంచఁడేని (సమీ. III. 194).

స్రగ్ధర. క, ల్పించన్ దన్‌గోరువారిన్ (సమీ. IV. 265).

మ. చనుదేరం దృణలీలఁ బాదహతిఁ ద్రుం - చం దైత్యుఁ డత్యుద్ధతిన్ (సమీ. V. 30).

మ. శరవర్షంబునఁ బెక్కుతూఁపులు జనిం - చ న్మించి వీరత్వమున్ (సమీ. V. 68).

మ. సకల వ్యాప్తి రహించురూపు గనిపిం - చన్ విస్మయస్వాంతుఁడై (సమీ. V. 97).

గీ. జఠరగోళంబునను వసిం-చక యమున్న (సమీ. VI. 26).

ఆ-వె. అనుచు మమ్ముఁ గనుచు - ననుచు మనంబున, మనుచు మునుచు వేఁడు - కొనుచునున్న (సమీ. III. 33).

లయగ్రాహి. అంచల రు - చించ కల యించుల కలంచి గమకించున్ (సానం. III).

క. తాలిమి, డించక ... తాఁ జలి,యించక; మ. దో, సము ను మ్మెందు నిరాపనిందలు గడిం - చున్ (సారం. III. 12); - సీ. అపకార మెప్డు తి - లం చఁడయో యెంత మంచివాఁడు (సారం. III. 83); నన్ను నీ, డేర్చఁదలంచి (సారం. III. 185).

సహాయక క్రియయగు ఇచ్చు ధాతువు మధ్యమ పురుషమునందు వచ్చు 'మ్ము' లోపించి లుప్తమైన యిత్తునకు దీర్ఘ మగును: కానీ, పోనీ, రానీ, మొద.

శా. నీతిం దానఁదలంచి చేయఁబనిగా - నీ కాకపోనీ (ఆము. IV. 214).

మ. .. పాదములో త్త రమ్మనుట గానీ ... వీఁగు డెమ్మనుట గానీ ... కన్నులు విచ్చి చూచుటయెకానీ (కళా. IV. 112).

ఉ. కావున రూపయూపన వికస్వర గర్వ భయంబుచేతఁ గానీ, విభుఁ డిచ్చు మన్ననల - నెయ్యపుటాలనటంచు నమ్మికానీ, వినయాదు లేమఱిక (కళా. VII. 94).

శా. నీ చెల్వం బిది నిక్క మట్లయినఁగానీ (కాళ. మా. II. 13).

మ. నిరవద్యస్థి భ క్తితోడ ననుఁగానీ, శంభుఁగానీ, రమేశ్వరుఁగానీ గుఱి యించి (కాశీ.).

సీ. ... ఉపవాసముండనీ, ... దేవతార్చనము సేయంగనీ ... పుణ్య తీర్థంబు లాడనీ ... (కాశీ.).

క. ఎంత జడుఁడైనఁగానీ (నైష. VI. 23).

మ. నియతిం బాతికయెత్తుకాంచనముగా - నీ వెండిగానీ (పాండు. II. 87).

క. ఉత్తముఁడు సత్కర్మం, బులుగానీ దుష్కర్మంబులుగానీ హరికి నిచ్చి పొరయఁడు వానిన్ (వరాహ. II. 13).

క. తానెంత యెగసి పడినం, గానీ (రా. వి. III. 101).

'కొని' యనుక్త్వార్థకరూపము ధాతువు పల్లవించుట కుపయోగపడు నప్పుడు పదునాఱవ శతాబ్దమునుండియుఁ గావ్యములందు 'క' గ మాఱుచు వచ్చెను. వ్యవహారమునందును నిట్లే కలదు. 'కొని' 'క'గమాఱునప్పుడు ధాతు వుతుది ఉకారము మాఱదు. ఒకప్పుడు 'క' కు మాఱుగ 'కు' కూడఁ గాన వచ్చును :

అందుక (జైమిని. V. 116; శశాంక. V. 31); ఆక్రమించుక (ప్రబం. వేం. వి. 64); ఆదుక (రుక్మి. I.); ఇడుక (రుక్మి. ప. I. 82); ఈడ్చుక (రాజ శే. II); ఉంచుక (రాధా. I. పుట. 10); ఊదుక (విజయ. I. 134); ఎక్కుక (అప్ప. IV. 316); ఎత్తుక (జైమిని. V. 62; భా. రా. I. 30; ,, II. 102); కట్టుక (దశా. 346; బసవ. పిడు. 78; బిల్హ.; నృసిం. శత; నుమ. శత; జైమిని. IV; సుభ. III.); కఱచుక (హంస. I. 193); కొట్టుక (రాధికా.); గదుముక షట్చ. IV); చించుక (కాళ. మా); చీకిలించుక (కాశీ. III. 195); చుట్టుక (బసవ. పిడు. పుట. 118; జైమిని. VII; షట్చ. IV); చూచుక (నిరంకు. II. 58); చెప్పుక (రుక్మి. V); చేరుక (రుక్మి. IV); చేసుక (దశా. 93); తట్టుక (పార్వ. 16); తప్పించుక (నుమ. శత.); తార్చుక (రుక్మి. II); తీసుక (భాస్క. శత.); తెచ్చుక (ఉ. రా. I. 107; నిరంకు. II. 122); నాటుక (భాగ. V. ii. 145); పంచుక (కాళ. మా. I. 75); పట్టుక (ఆము. VI. 85; బిల్హ.; భాగ; శకుంత. పుట. 80; నృసిం. శత. రుక్మి. III; అచ్చ. యు. కాం; రాజ శే. III. ఆము. VI; ఆంధ్రభా. స్వర్గ. I); పుచ్చుక (దశా. 45. పుట); పెట్టుక (అప్ప. V. 91; ఉ. రా. I. 165; పట్టాభి. పుట. 45; రాధికా; వైజ. II, 10; శశి. పుట. 43; రుక్మి. V; షట్చ. I; హంస. V); పెఱుకుక (వరా. II. 174); పొంచుక (సానం. పు. 46); పొడుచుక (హంస. IV); మోకారించుక (కాళ. మా. IV. 73); మోచుక (ఆము. VI. 84); వంచుక (గంధ. 26); వేసుక (ఉ. రా. I. పుట. 10); వ్రచ్చుక (పంచ. సుహృ.); సంధించుక (పద్మ. ఉ. ఖ. III. 72).

ఈడ్చుకు (మార్క. 358); జీఱుక (సమీ. II. 44).

" చువర్ణంబుతోడి దుగ్గకారంబు తకారంబగు, నిలుతురు, పిలుతురు, అడతురు, కడతురు, చింతురు, పెంతురు, పచింతురు, వచింతురు;—చేతురు, కోతురీత్యాదులసాధువులని యెఱుంగునది. "—బాలవ్యాకరణము. క్రియా పరి. సూ. 108.

ఈ లక్షణమునుబట్టి (1) నిలుచుదురు, చించుదురు, వచించుదురు మొదలయిన 'చుదురు' రూపములు, అనఁగా దేశ్యక్రియలలోని స్వార్థమందున్న చువర్ణమూ, ప్రేరణార్థమందున్న చువర్ణము, తత్సమ క్రియలయందలి 'ఇంచు' లోని చువర్ణములమీఁద 'దురు' రాఁగా కలిగిన రూపములును; (2) చేయు, కోయు, మొదలగు యుకారాంత క్రియల తద్ధర్మార్థక రూపములందు 'చేయుదురు, కోయుదురు' మున్నగు వానిలోని 'యుదు' కు మాఱుగ వచ్చిన 'తు' తోఁ గూడిన 'చేతును, చేతుము, చేతువు, చేతురు' మొదలగు రూపములును నసాధువు లగుచున్నవి.

(i) వీనిలో మొదటి తెగకుఁ జేరిన రూపములకు విన్నకోట వెద్దన్న లక్షణముచేసి సాధుత్వమును గల్పించియున్నాఁడు.

క. తుద బహువచనమునకు నిం, పుదురును నింతురునునయ్యెఁ బుడమి యెడల నిం, చుదురును గలుగుఁ బ్రయోగాస్పదములు దేశీయసరణిఁ జనుఁ దెలియంగన్."

నన్నయ తిక్కనాది ప్రాచీనకవు లీ 'చుదురు' రూపములను వాడలేదు. అరణ్యపర్వము II. 255 లో మాత్రము "ఏమేమ మున్ను బూజింపుదుము రుద్రు - నిందని వేడ్క" నని యున్నదిగాని, ప్రాఁతప్రతులలో "ఏమేము మున్ను బూజింతుము రుద్రుని - నిందనివేడ్క" నని, యున్నది. నంది మల్లయ్య, ఘంట సింగయ్యలు రచించిన వరాహపురాణ రచనమునాఁటికి 'చుదురు, పుదురు' రూపములు గ్రంథములలోనికి వచ్చినవి.

గీ. రూపమునునై న తనువు లా - ర్యులు వచింపు, దురు వరుస మూఁడటంచు నం - దుల (వరాహ. VII. 110).

గీ. వేదమార్గ రహస్యైక వేత్తలైన, భూనిలింపో త్తములు యజిం - పుదురు బ్రహ్మ (వరాహ. X. 76).

సీ. అచట జాంబూనదం - బను వైడిఁ జేసిన, తొడవులు ధరియింపు - దురు దివిజులు (వరాహ. X. 119).

'-ంచు' అంతమందుగల ధాతువులపై ప్రథమా తద్ధర్మక బహువచన క్రియాప్రత్యయముగ 'దురు' చేర్చునప్పుడు 'చు' కు పత్వము రాదని కొందఱి యభిప్రాయము. కాని, గ్రంథములందు ప్రయోగము లున్నవి.

ఆశ్రయింపుదును (విష్ణుపు. I. 204); అనుభవింపుదురు (శకుం. పరి. III. పు. 59); ఒనరింపుదును (విష్ణుపు. II. 136); వసియింపుదున్ (పాండు. II. 224); చలియింపుదునే (వరాహ. III. 36); ఇతని చెయ్వుల్ మున్ను వీక్షింపుదున్ (కళా. III. 89); పూజింపుదుము (వరాహ. V. 54); సన్నుతింపుదున్ (ఉ. రా. పు. 124).

వసియింపుదువు (విష్ణుపు. II. 317); ఆచరింపుదువు (ఉ. రా. పు. 135); సృజియింపుదువు (వరాహ. II. 33); సమయింపుదువు (వరాహ. II. 33)

ఘటియింపుదురు (ఉ. రా. పు. 132); బడలింపుదురు (ఉ. రా. పు. 140); కావింపుదురు (వరాహ. V. 54); జన్మింపుదురు (విష్ణుపు. II. 317); ఆపాదింపుదురు (విష్ణుపు. VI. 136); వినుతింపుదురు (ఉ. రా. పు. 118); నుతియింపుదురు (పాండు. V. 279); నుతింపుదురు (పా. II. 146); వసింపు, దురు వరుస మూఁడ - టంచు నం - దుల నధర్మ (వరాహ. VII. 110).

ఒనర్పుదురు (పాండు. V. 292).

(ii) చేతురు, కోతురు.

ఉత్తరాంధ్ర కవులందఱును 'చేతురు, కోతురు' వంటి రూపములను వాడియున్నారు. గణపవరపు వేంకటకవి తన "సర్వలక్షణశిరోమణి" లో నీ రూపములకు లక్షణమును జెప్పియున్నాఁడు:

క. చూతము, చూతమ్మనఁగాఁ, ద్రోతును ద్రోయుదును నాఁగ దొరువు దొరియనన్, నేతును నేరుతుననఁగన్, జేతును, జేయుదును నాఁగఁజెలుం వెందుహరీ."

కొన్ని ప్రయోగములు.

గీ. సారె పద్యంపుఁ బలుకైఁ జమురుప్రాతు, నెప్పుడును బెద్దపలక పొక్కెత్తఁజేతు. (హంస. III. 142).

ఉ. కొండలు పిండిసేతుమె మొగులైరు వెక్కట మ్రింగివైతుమో (అచ్చ. రా. పు. 72).

మ. అన్యులె, వ్వరు గన్నం దను నిందసేతురను భావం బెంతయుం బూనఁడో (అహ. సంక్ర. పు. 52).

చ. కటకట ! మోసపోతిఁగదె ... ఏమిసేతునే (చెన్నబ. III. 86).

సీ. కునుమము ల్గోతుమా - ముసరుఁదేంట్లను దోలి, మధుపానములు సేయఁ గదలుదామ ... సరిజనములంది కోతామ ... (పట్టా. రా. పు. 78).

చ. ఏ, మని తలపోతు నట్టి శుభగాకృతి నే మఱువంగ నేర్తునే (భోజ. I. 65).

గీ. కడమనడతలు దెలుతముగాక యనుచు (శుక. పు. 105).

గీ. ఖలుల జిహ్వాలు గోతురు - కాలభటులు (శేషధ. III. 42).

క. పరిషుంబులచేఁ, దోలూడఁ దీతు రొక్కని (సానం. పు. 26).

సీ. వేమరుఁ జట్రాత వేతు రొకని ... కొసరి యంగంబులఁ గోతు రొకని (సానం. పు. 26).

శా. ఏమిసేతు మనుచు న్నిర్విణ్ణతం జెంద (ఉ. రా. పు. 85).

క. అవివేకులు గాంక్షసేతు రపయశమునకున్ (ఉ. రా. పు. 228).

ఆ. నుతులు సేతునెపుడు నతులిత సంస్కృత పటు కవిత్వగరిమ పట్టు వడఁగ (కృష్ణరా. I. 10).

గీ. చేరి చుంబించి మోహింపఁ జేతురనిన (నైష. V. 68).

ఉ. దయ్యము యేమిసేతునని తల్లడమందుచు (భోజ. III. 218.)

ఇంకను నూర్లకొలఁది ప్రయోగములు గలవు.

దోతురు (కళా. I. 123); రా, చూతువు (ఉ. హరి. I. 45).

'-ంచు' అంతమందుగల ధాతువులయందలి 'చు' వర్ణమున కాదేశముగ 'పు' వర్ణము చేరి కలిగిన కృదూహ్యపములును గ్రామ్యము లని కొందఱు పండితుల యభిప్రాయము. ఇది సరికాదు. గ్రంథములందు ప్రయోగములున్నవి.

క. అనుదినము వేయుఁ దిరుముడి
కిని మృష్టాన్నముల నారగింపు లిడక యా
యన భుజియింపఁడు మున్నగ ... ... (పరమయోగి విలాసము IV. 143).

చుకారాంత యుకారాంత ధాతువులపై 'త' వర్ణము చేరి వ్యవహారమందనేక క్రియారూపములున్నవి. వానిని లాక్షణికులు గ్రామ్యములుగ బరిగణించినను గవులు దమ గ్రంథములందు వాడక విడువలేదు.

శా. దస్త్రాలున్ మసిబుట్టలున్ గలములున్ చారొక్కన్న చింతంబళుల్
పుస్తల్ గారెఁడు దుస్తులున్ జెమట కంపుంగొట్టు నీకావులున్
అస్తవ్యస్తపుఁ గస్నడంబును భయంబై తోఁచు గడ్డంబులున్
వస్తూ చూస్తిమి రోస్తిమిన్ బలుకులన్ వ్యాపారులం గూరిరులన్.
(శ్రీనాథుని చాటుధార).

ఉ. భావ మహానుభావ కడు - భాగ్యముసేసితి విల్లువెల్లి నీ
వేవగ వశ్యవిద్య ఘటి - యించితో, యేశకునాన వస్తివ్రో
భూవలయంబు లోపలను - బోఁడిమిఁ జెందిన మోహనాంగియే
లా వలపించి మోహము చె - లంగఁగఁ జేసితి చూచినంతటన్.
(ప్రభులింగలీల, పుట. 13.)

క. తను విస్తిని మన సిస్తిని, ధన మిస్తినటంచు నాడఁదగునా యింకా
తను ధనము లేడగలిగెను, పనుపడ నీకిదియు భక్తిపాటియె బసవా.
(ప్రభులింగలీల, పుట. 54.)

మ. అలయింతప్పుడె యిల్లుదూరి, సతులన్ హాస్యంబుగానవ్వి, వా
రలవెన్నల్దిని, జారచోరతతి ధూ - ర్తస్వామివై, నేఁడు నా
చెలులే పిల్వఁగ నెమ్మి రావలసి వ - స్తే నేరికిం జుల్కనో
చలమేలయ్య మహాత్మ నీదుదయ కృ - ష్ణా! యాపదుద్ధారకా.
(రామస్తవరాజము, 20.)

చ. తపములనెన్ని చేసితినో - దానము లెన్ని తలంచి యిస్తినో
జపములనెన్ని సల్పితినో - సద్వ్రత యాగములెన్ని చేస్తినో.
(పట్టాభిరామాయణము, పుట. 41.)

క. తోఁచినది మనవిచేస్తిమి, చూచి కటాక్షింపవలయు సుందరమూర్తీ.
(పట్టాభి రామాయణము, పుట. 75.)

క. వస్తాఁడు నీలభూపతి, తెస్తాఁడు ధనంబు నీ క - తి ప్రమదముగా
నిస్తాఁడు విరహవేదనఁ, జస్తాఁడా నమ్మ మదిని - సంశయమేలా.
(చంద్రలేఖా విలాపము, పుట. 78.)

ఎడను, ఎదము,-ఎదవు, -ఎదరు, అంతమందుగల క్రియారూపములు వ్యవహారమునందు -ఏను, -ఏము, -ఏవు, -ఏరు, లుగా మాఱినవి. ప్రథమ పురుషైక వచనమునందు '-ఎదఁడు' రూపమును గల్పించికొని వ్యవహారమున దానిని 'ఏడు'గఁ గూడ మార్చుదురు. ఇట్టి రూపములు సూక్ష్మార్థ సంఘటన మునకు భాష కత్యావశ్యకములు. వానిని గ్రాంథికములుచేసి వాడినచో నుద్దిష్టార్థము సరిగ స్ఫురింపదు. ఈ సూక్ష్మార్థభేదమును విడనాడలేక కవులు వ్యావహారిక రూపములను దమ గ్రంథములందు వాడి యున్నారు.

i. తప్పక యీపని జరుగును.

శా. డొనొనే వెలయాలనా యిటులనీ - వాడన్, బళా, చాలు, పో
పో నవ్వే రెవరైన విన్న ... (దశావతార చరిత్రము 218).

ii. ఇట్లు చేయవచ్చును.

చ. న,ప్పులు పచరించినట్లు చన-వుల్ నెరపే వది మంచిమాటగా,దు ...
(రంగరాట్చందస్సు. II. 169.)

ఉ. రా, గిల్ల మయూరపింఛ మడి-గే వని వెన్నెరు లంటనిచ్చు ...
(రాధామాధవ సంవాదము. I. పుట. 5.)

iii. అట్లు చేయవచ్చును. కాని చేయకూడదు.

చ. చెలి కలనైన నన్ను మఱి-చేవు నుమీ యెవరెన్ని చెప్పినన్.
(రాధామాధవసంవాదము. III. పుట. 55.)

iv. వర్తమానార్థ బోధకము.

ఉ. ఏమి చూ,చేవని నవ్వుచుం బయటఁ-జేఁ దడియొత్తి ... (రాధామాధవసంవాదము I. పుట. 3.)

v. తద్ధర్మార్థబోధకము.

మ. మ,మ్మును గన్నమ్మ యిదేటిబుద్ధి వలదే-మ్రొక్కేము నీకాళ్లకున్.
(పార్వతీపరిణయము.)

ను. మముం జంపఁజూ,చినఁ జచ్చేమని పల్కినారు (రంగరాట్చందస్సు II. 245.)

శా. శ్రీకుంభిన్యధికారమిచ్చి కృశియిం-చే వెంతరాజత్వము (షట్చక్ర వర్తి చరిత్రము, III. 140).

vi. విధ్యర్థమున.

కృష్ణుని దోడితెచ్చి యతనిం గూర్చేది (మిత్రవిం. I. పు. 41.)

ఎన్నేవు (దశావ. పు. 6); నవ్వేరు (,, పు. 205); ఒసంగే (,, పు. 158); చచ్చేము (రంగారా. II. 245); అలిగేవేమయ్య (రాధామా. II. పు. 24); వేడుకవచ్చే నన్నాఁడా (రాధామా. II. 36); నన్నుమఱచేవునుమీ (రాధామా, III. పు. 55); ఎంచేరు (లొండమాన్. పు. 315); చెణికేవు (ఉషా. క. I. 84).

ఉకారాంత తద్ధర్మార్థకవిశేషణములపై 'అది' చేరి క్రియారూపములును క్రియాజన్యవిశేష్యములును నేర్పడును. అప్పుడు నగాగమము వచ్చి, చేయునది, చెప్పునది, మొదలగు రూపము లేర్పడును. ఈ రూపములందలి 'ఉనది' అనునది 'ఏది' గా వ్యవహారమునందు గానవచ్చుచున్నది. 'ఏది' రూపమునకు బదులుగ 'ఉనది' రూపమును వాడినచో నర్థస్ఫూర్తి సంపూర్ణము కానేరదు. దీని నాలోచించియే యర్వాచీనకవు లారూపమును యథేచ్ఛముగఁ దమ గ్రంథములందు వాడియున్నారు.

i. క్రియారూపములు.

క. శ్రీరామకృష్ణులకుఁ బని; ధారుణి నెవరైనఁ దమ్ముఁ దలఁచినవారిన్ జేరేదే దయచేతను (రామస్తవరాజము; 18).

ii. క్రియాజన్య విశేష్యములు.

శా. ఈ రీతిం గొనియాడు నారదునిఁ దా-నీక్షించి సత్ప్రేమ నింకా రావొయి వరంబు వేఁడుమను నా - కాకుత్స్థతో మాని నిన్ జేరేదిమ్మని కోర నిచ్చె దయతో - శ్రీరామచంద్రుండు (రామస్తవరాజము, పుట. 12.)

క. దిటచెడక దిగులుగొని సట, సొటవ్రోవక వెనుక ముందు చూడక బొంకే డెటులని చింతింపక యా, ఘటకుచ తడఁబడక యత్తఁగన్గొని పలికెన్. (హంసవింశతి, V. 186.)

మ. కొలిచేదిం బగలేక నేనడిగితే - కోపించుటే లేక ... (దేవకీనందన శతకము, 42.)

ప్రశ్నార్థకమందు వ్యవహారమున 'ఈనా' అనునదిచేరి సూక్ష్మమగు నర్థభేదమును గలిగించును. వచ్చునా, వచ్చీనా, యనురూపముల కర్థమునందు చాలభేదము గలదు. ఒక పనికొఱకు నిరీక్షించుచు, నది కలుగునో లేదో యను

సందేహముతోఁ గూడిన హృదయావేగమును 'ఈనా' రూపము తెలుపును. ఇట్టి రూపములను గవులు వాడియున్నారు.

క. ఇచ్చోటికి మనకృష్ణుఁడు
వచ్చీనా, ప్రియునిగూడి - వరలెడిభాగ్యం
బిచ్చీనా, యిఁకదైవము
తెచ్చీనా బోటియొకతె - తెఱవలలోనన్.

(కృష్ణలీలావిలాసము. పుట. 26.)

ఒకప్పుడు 'ఆ పనికాదు' అను నిశ్చయార్థమును నిట్టి రూపములకుఁ గలుగును:—

క. నాకేమి దేహసుఖము, పు
రాకృతమేకాక నేఁడు - రాబొయ్యీనా ?

(నిరంకుశోపాఖ్యానము. II. 59.)

పలుకనయ్యీనని; అడ్డమయ్యీనని; కండెలయ్యీనని (రాధికా. III. 33.)

ధాతువుపై 'ఏ', 'ఏటి' అను ప్రత్యయములుచేరియు వ్యవహారమునఁ దద్ధర్మార్థక విశేషణము లేర్పడును. ఇట్టిరూపములు మధ్యయుగము నాఁటి నుండియు కావ్యముల కెక్కినవి.

శా. శృంగారంబును దోఁచుదానిని రచిం-చే మార్గమెల్లందగన్

(ధనుర్విద్యావిలాసము, 161.)

శా. శ్రీమత్పర్వతరాజకన్యను వరిం-చేవేళ (పార్వతీపరిణయము. I. 1).

శా. పా, టింతుర్వెద్దలు దద్దనమ్మి నుయిదాఁ-టేవానికిం జింతయా
కంతైనం గడమేనియుం గడముగా- దాయంచునూహించుచున్.

(పాండురంగమాహాత్మ్యము IV. 275.)

మ. ... గుడిమ్రిం-గేవానికిం దల్పులప్పడముల్గావు ... (ప్రబోధచంద్రోదయము, 67.)

చ. అటువలె దృశ్య విస్మరణ - నందకశాస్త్ర మనేటి నూతిలో.

(వరాహపురాణము.)

శా. ముందున, న్నేలేరీతిగనేలు నామది కిదే-యిష్టంబు ప్రాణేశ్వరా

(వేంకటేశ్వరమాహాత్మ్యము, పుట. 159.)

శా. పరమార్థమైన సెలవిం-తా లేకపడ్డప్పు డి, చ్చే నీచుం డది పోవ దుఃఖపడఁ దానిట్లయ్యెనే యేఁటికిన్ (సానందోపాఖ్యానము, పుట. 30.)

శా. ఈ నేలపైఁ, బాఱేచీమలు (రంగారా. III. 243.)

గీ. ఆతనివధూటి శుకఘోటి - నలరుమేటి
యొడయఁ డేలేటి సీమాటి - యొఱపుగోటి
కొన నెగయమ్మిఁటి యిదియేఁటి - కులుకనేటి
పోటి కెదిరేటి శుభవాటి - నీటుమెఱయ.

(హంసవింశతి, II. 185).

శా. వండే నేర్పులఁ బెక్కుకీర్తులరుచుల్ - వర్తింపవే శాకముల్.

(దేవకీనందనశతకము, 10).

నమ్మేటట్టి (నురాభాం. పు. 42); కొలిచేటి (నురాభాం. పు. 50); ఉండే (రామరా. 341, 343), ఉండేవారలు (చెన్నబ. పు. 140); తెగించి తిరిగే పుణ్యాత్మునిన్ (రాధామా. II. 31); నేను మెలిగే పాపాన (రాధామా. పు. 45); అడిగేవారు ... మాటాడేటివారో ... తుడిచేవారో (రాధామా. పు. 46); దయచేసేవారు (రాధామా. II. పు. 45).

"తిదుటలు పరంబులగునపు డన్వాదుల నుస్థానంబున నున్నయు. నుండు డులోపంబును విభాషనగు." ఉదా. అందురు, అనుదురు; అనుట, అంట; ఉందురు, ఉండుదురు; ఉంట, ఉండుట; అను, కను, కొను, తిను, మను, విను, ఇవి యన్వాదులు.—చిన్నయసూరి.

అనుదురు, కనుదురు, కొనుదురు, తినుదరు, వినుదురు—అను రూపములు గ్రంథములందు కాన్పింపవు. మనుదురు, మందురు, అను రెండు రూపములును గలవు. ఇట్లే అనితివి, కనితివి, కొనితివి, తినితివి, వినితివి, -ఈ రూపములును గ్రాంథికములు కానట్లు తోచుచున్నది. మనితివి, మంటివి, ఈ రెండు రూపములును గ్రాంథికములే—అంట, కంట, కొంట, మొదలగు రూపముల గ్రాహ్యములని యధర్వణుననుసరించిన యహోబలుని మతము.నన్నయ తప్పఁ దక్కిన కవులెల్ల నీ రూపములను దమ గ్రంథములందు వాడిరి.

సీ. స్వప్నభాషితముగా జరుగుచుండును మేలుకొంట యనఁగ మేలు కంట యనఁగ (ఆం. భా. I. 147).

సీ. గీ. తొంట, చెక్కు, తడప -యంట త్వగాఖ్యయా (ఆం. భా. II. 37).

సీ. ఆఁకలియన, గొదయనఁగ నా కొంట నాఁ, గను (ఆం. భా. II. 260).

గీ. నిపుణుఁ డయ్యె నటంటకుఁ ద్రిపురవైరి (ఆం. నా. శే. పు. 96. ప. 32).

క. పేళ్లై, చను వీఱించె నటంటకు (ఆం. నా. సం. II. 40.)

ఉ. ఇందు కొక్కమా, టంటయకాదు (ఆము. II. 32.)

గీ. గచ్చులనుకొంట యోమచ్చె - కంటులార (ఇందు. పరి. పు. 33.)

ఉ. ద్వాదశి పుణ్య కాలమునఁదైలమునం దలయంటి కొంట (కవి రామనో. పు. 80.)

చ. ఓడల బండ్లు బండ్లనో, డలుఁ జనుదెంచునంట యకటా వినరే (కేయూర. III. పు. 102.)

క. రెండు గన్నులు పొలియం, గొంట యుడుగుటకు నొకక, న్నుంటకు సంతసము నొందు టుచితము నీకున్ (కేయూర. III. 133.)

మ. కృపఁ జేకొంటయుఁ గన్పడ న్నిలుపుము (చెన్న. పు.)

ఉ. జనకప్రభు కూఁతురి నేలుకొంట యా, రామున కొప్పె. (నిర్వ. ఉ. రా. పు. 23.)

సీ. పనిగొంట నీకుఁ బ్రాభవముగాదె (నైష. III. 126.)

గీ. చెలిమిసేయుట పగగొంట - తెలియనరిది (నైష. III. 159.)

గీ. పలుకకుంట తిరస్కార -కలనముద్ర (నైష. III. పు. 67.)

ఉ. మ్రుచ్చు లిట్లునూ, లొక్కంట (ప్రభా. V. 167.)

చ. మానిని కోపము వేఁడికొంటయుం, దనదు ప్రతిజ్ఞయుం దెలివె (హరి. II. 74.)

శా. పతిఁజేకొంట యుక్తంబు (హరి. V. 61.)

చ. వలతురు నాథులంట (భార. ఆర. V. 200.)

ఉ. చత్తునంట దా, మెచ్చగునయ్యా (భార. ఆర. VI. 53.)

క. ఇ, ట్లంటంగట్టందగునే, యంటకునగి (అనుశా. I. 26.)

చ. ఆతనిసొమ్ము వుచ్చికొం, టయును. (అనుశా. V. 3.)

చ. పరిశాంతి యొనర్చికొంటయున్ (అనుశా. V. 31.)

చ. ఇ, మ్మొదిత వధింతునంట గడు - మోసముగా దొకో (భార. ఆర. VII. 142.)

ఉ. పాండునృపాలు పాలు గై, కొంటయ చాలు (ఉద్యో. III. 59.)

ఉ. సుజనవత్సల నీవిటులంట (ఉద్యో. III. 74.)

క. పొలికలనిది, గంట నిధానంబుఁ గంటకాదే. (భీష్మ. I. 62.)

చ. మగుడం బురికొంట (కర్ణ. I. 137.)

క. కృష్ణ గాండీవుల ని, ట్లంట యుడిగి (కర్ణ. II. 85.)

పిలుకుమార్చెదనంట యుదాత్తమైనధైర్యమహిమగాదె

(శల్య. II. 39.)

చ. సకలోర్వియుఁ గైకొనుమంట (శల్య. II. 115.)
సీ. బండొక్క యొడలు, కైకొంట (స్త్రీ. I. 34.)
ఉ. దుఃఖముల్, శత్రులచెయ్దినంటయును - సన్మతి దా ధనమూల మంటయున్ (శాంతి. I. 207.)

చ. ఇటులంట యుక్తము (శాంతి. I. 346.)
క. కచ్చపంబు - గౌరుం బట్టం, గంట ... (ఆను. I. 220.)
చ. కనుగొంటకుఁ గన్నువలంతి గాదు (అశ్వ. II. 31.)
తరల. విపక్షి కుండెలు తింట లో,పలనెఱింగి (భాగ. IX. 158.)
క. చెలువుని గనుగొంట యిందుచే భాగ్యంబో (రాజశే. II.)

ఉ. భానుకులప్రసూతులు గృపాపరులంట, యవధ్య హింసకున్ బూనని పుణ్యులంట. గుణభూషణులంట, యథాపరాధ దం డానుపమానశౌర్య విదులంట, మునిప్రియులంట, నేఁ డయో కానక కన్న మానుతుఁ బొకారిచి యిన్నియు మిథ్యసేసితే (రామాభ్యు. II. 52.)

గీ. స్వప్నమునైనఁ గనుగొంట -సందియంబు (రుక్మా. II. 80.)
క. మీలను, గ్రక్కునఁ బట్టుకొని తింట (రుక్మా. III. 27.)
సీ. మొగముమూందఱి నంట - మొదలె లేదు (విజయ. I. 85.)
గీ. కీర్తి కాయంబుఁ గైకొంట -కార్తియేల (హరవి. II. 35.)
గీ. నవ్వుఁ బాటు. గాదెయిట్లంట (హరివ. ఉ. భా. III. 47.)
శా. ఆశక్తివై, కొంటన్ మేనుమలంచి పట్టుకొని (ఉ. హరి. V. 257.)

అనుట, అంట యగుటకుఁ గేతన లక్షణము వ్రాసినను దక్కినవారు దానిని చేకొనకుంట వింతగా నున్నది.

"క. తినుటకుఁ దింట యగును,
మతి కొనుటకుఁ గొంటయగుఁ గనుటకును గంట యగున్,
వినుటకు వింట యగును దా,
ననుటకు నంట యగు వలసినప్పుడు గృతులన్".

తెనుఁగు మఱుఁగులు.

వ్యాకరణము భాషాశరీరమును భేదించి తత్తదవయవ నిర్మాణమును మాత్రము నిరూపింపఁ గలదు. కాని, యా శరీరములోని జీవస్వరూపమును నిర్ణయించుటకు దానికి సాధ్యముకాదు. భాషాజీవమంతయుఁ బలుకుబడిలో నిండియుండును. ఆ పలుకుబళ్ల నన్నిటిని విడఁదీసి బయటఁబెట్టుట కష్టసాధ్యము.

కాలము, దేశము ననుసరించి పలుకుబడియు మాఱుచుండుటచే నా యా మఱుఁగులను బహిరంగపఱుచుట యసాధ్యమగు పని. ఆ మఱుఁగులస్వరూప మిట్లుండునని దిక్ప్రదర్శనముగా చూపవచ్చును.

(1) సహాయ క్రియలు.

ఒకొక్కక్రియ యొకొక్కరీతి శబ్దములతో నూత్రము చేరుచుండును. దానిని మఱియొకరీతి పదములతోవాడుట భాషామర్యాద నతిక్రమించుట యగును: ఉదాహరణములు.

నాలుక మొదలంటంబట్టు (హరి. పూ. VIII. పు. 193); పరాజయ మందు (నిర్వ. VII. 71); భయమందు (నిర్వ. VII. 71); ఓలగంబైన దేవేం ద్రుండు (శకుం. పరి. I. పు. 15); వివాహమగు (నిర్వ. I. 23. II. 35. 53. 83; పాండు. I. 66; శకుం. పరి. I. పు. 8; వరాహ. VI. 30); పెండ్లియగు (భోజరా. III. 120); చెప్పియంపు (ప్రభా. I. 79); కాలాగు=ఆగు (శకుం పరి. I. 18); అభిషేకమాడు (పాండు. I. 2); అలుగులపాలాడిరి = అలుగుల పాలుచేసిరి; పనుపాడు (పాండు. II. 193); పెండ్లియాడు (నిర్వ. I. 23; పాం డు. II. 152);మున్నాడు (శకుం. పరి. III. పు. 59); మేనతికంబులాడు =పరి హసించు (మను. IV. 96); రేపాడు (కాశీ. VII. 250; ఉ. రా. I. పు. 5); వీడుజోడాడు (శకుం. పరి. I. పు. 1); హెచ్చును గుందునాడు (శకుం. పరి. I. పు. 10); వేణియూటూర్చు (హరవి. II. 108); ఉబ్బనిచ్చు = పొక్కనిచ్చు, వైకిరానిచ్చు (కళా. I. 190); పోనిచ్చు = తోలు (కళా. I. 155); ప్రయ్యి డు (కాశీ. V. 163); విషంబిడు (నిర్వ. IX. 3); జీవకళయుట్టిపడు (ప్రభా.I. 137); కెలసముండు (రామాభ్యు. II. పు. 37); కాపుండు, కాఁపురముండు (కాశీ. V. 14); మంతనంబుండు (కాశీ. V. 295); కొలువుండు (పాండు. IV. 134; II. 195); కోపురంబుండు (మను. III 54); తపముండు (శకుం. పరి. II. పు. 27; 38); పాలెముండు (భీమ. III. 86); పేరోలగంబుండు (ఉ. హరి. IV. 141); సుఖనుండు (పాండు. I. 133); కోరికలీరికలెత్తు (రామరా. పు. 14. విక్ర. I. 120); చేవయెక్కు (ఉ. హరి. III. 4); లావెక్కించు = పురి కొలుపు (ఉ. హరి. III. 32); ఎదురేఁగు, చూ ఱూరేఁగు (నిర్వ. II. ర); తపం బొనరించు (కాశీ. V. 332); నిష్ఠీవనంబొనర్చు (కాశీ. III. 154);ప్రేమ యొనర్చు (కాశీ. V. 332); ప్రాణాయామంబొనరించు (కాశీ. V. 209);రణం బొనర్చు (కాశీ. V. 191); సత్కారంబొనర్చు (శకుం. పరి. II. పు. 33); అవ సరము కలుగు (ప్రభా. I. 110); ఎడగలుగన్ (కళా. II. 68); అచ్చికాచు (కాశీ. V. 125); అలమటగుడుచు (ఉ. హరి. V. 93); ఓలమాసకుడుచు; దిసంతులుకొట్టు (వరాహ. X. 41; మను; కళా); కైకొను (వరాహ. XII.25=

లక్ష్యపెట్టు); గువ్వకరిగొను (వరాహ. X. 41; శకుం. పరి.); చక్కిలిగింతలు గొనె మనంబు (శకుం. పరి. II. 40); మొదలుకొని వినిపించెద (ఉ. హరి. IV. 5; కళా. IV. 20); సందుకొను (కళా. IV 4); ఆగ్రహంబుచిప్పిలు (వరాహ. IV. 71); అంతర్ధానంబుసేయు (కాశీ. VI.138); ఏకాంతంబుసేయు (కాశీ.V.319); ఆసచేయు (ఉ.హరి. I.53.III.53.); పలుచసేయు (పాండు. II. 16; 29); పెండ్లి చేయు (కాశీ. VI. 171); వాంఛిచేయు (వరాహ.XI. 128); వివాహముచేయు (వరాహ. 119); శరణార్థిసేయు (ప్రభులిం. పు. 84); సరిదాఁకు (కళా. .159); వలసలు దీయు (ఉ. రా. V. పు. 92); సేదదీర్చు(విక్ర I. 158); చిత్తముఁ గూడదెచ్చుకొను (నిర్వ. IX. 12); మూర్ఛదెలియు (ఉ. హరి. III. 53); తెప్పలఁదేలు (విక్ర. V. 96; 192); తొప్పగఁదోఁగు (విక్ర VI. 140); డిగ్గఁద్రావు (నిర్వ. VI. 6; హరవి, VI. 9); చదికిలంద్రొక్కు (ఉ. హరి.III. 52); పండుగ నిండించు = పూర్తిచేయు;- 'పెండ్లినిండినది' అనవచ్చునా? (హరి. పూ. VII. పు. 169); చెప్పిపంపు=పిలువ బంపు (కాశీ. VI. 139); కంఠబిలంబుపట్టు (కాశీ. VII. 108); కనుపట్టు=కనఁబడు (మను. III. 75); కీర్తిపట్టునే (ఉ. హరి.III.4); చేపట్టు (పాండు.II.17); దర్భముల్ వల్కంబట్టదు(కుమా. భాగ. II. 506); బొడుదలవట్టు (వరహ. III.33); మూట పట్టిపుచ్చుకొను (ప్రభా. IV. 30); వ్రతములువట్టు (వరాహ. II. 176); పట్టువఱుచు = లొంగఁదీయు (నిర్వ. VII. 57); శంఖముపట్టు, చూ. ఉమ్మతిత్తిపట్టు, శ్రుతిపట్టు (నిర్వ. VI. 144); దరువులుపాడు (వరాహ. IV. 45); ఉబుసువుచ్చు (కళా. III. 5); కప్పిపుచ్చు (ప్రభా. IV. 37); విద్యలలోనన పుట్టిపెరిగినట్టి గట్టియోగ్యుఁడు (వరాహ. IX. 43); కానుకకప్పముపెట్టు (శకుం. పరి. I. పు. 19); తెప్పపెట్టు=వేయు (వరాహ. IX. 115); లగ్నము పెట్టు (వరాహ. III. 27); వెచ్చపెట్టు=అమ్ము, ఇచ్చు (వరాహ. V. 12); సళ్లఁబెట్టు (మను. IV. 78); ఆనఁబొడుచు (కళా. III. 194); మూర్ఛపోవు (నిర్వ. III. 30); కన్నఁబ్రాముఁ (ఉ. హరి. II. 6).

'పడు'ధాతువు కర్మణ్యర్థమందేకాక యింక ననేకార్థములందును వచ్చును.

అడ్డపడు (నిర్వ. VI. 118; III. 7, 6; I. 37; VI. 77); అగపడు (నిర్వ. I. 38); అలవడు (నిర్వ. I. 8); అల్లటుపడు (మను. IV. 102); అవియంగాఁబడు (దశకు. VI. 51); ఒదుంగువడు (నిర్వ. III. 20); ఒల్వవడ్డనరసింహునికంటె (కుమా. I. 432); పొగడ్తలాసపడక (నిర్వ. I. 38); లంకయాసపడుట (నిర్వ. III. 94); కట్టఁబడు (పాండు. III. 75); కట్టువడు (మను. IV. 27); పులుగడుగంగఁబడ్డ నునుమిత్యము (పాండు. III. 9); కదియంబడు (దశకు. XII. 65); తారుగలఁగంబడిరి (దశకు. X. 60); మీర

లొగలఁగఁబడనేల (దశకు. VI 61); కాటువడు (నిర్వ. III. 76); కాడువడు (నిర్వ. I. 76; కానఁబడు (నైష. III. 96; మను. VI. 94); కాల్పువడు (కుమా. భా. I. 432); కొట్టువడు (మను. IV. 86); గోరగిల్లఁబడు (మను. IV 35); చాఁగఁబడు (నిర్వ. II. 76; VII. 108); చాఁపకట్టువడు (నిర్వ. III. 92); చిక్కువడు (నిర్వ. III. 87); చేడ్పడు (నిర్వ. III. 76); చొప్పడు (నిర్వ. V. 16); చొరంబడు (నిర్వ. III, 24, 34); డిగ్గఁబడు (కుమా. భా. I. 367), డిందంబడు (కుమా. III. భా. II. 697); తన్నువడు (నైష. VII. 170); తటియఁబడు (మను. IV. 27); తలఁపఁబడుదు దానితోడన (కుమా. భా. I. 733); తలపడు (నిర్వ. I. 6; III. 7;V. 29); తిట్టులఁబడు (మను. IV. 86); తిరుగుడునడు (నిర్వ. VI. 129; I. 59); తూఱఁబడు (నిర్వ. III. 76); తెగఁబడు (దశకు. V. 97); తేఁటపడు (నిర్వ. I. 8); తొట్రువడు (నిర్వ. II. 24); తోర్పువడు (నైష. VII. 170); దాఁటువడు (మను. IV, 27); నాటువడు (కుమా. భా. I. 432); నిలఁబడు (మను. IV. 59); (నేత్రములు) నిలువులువడు (నిర్వ. VI. 144, 139); నిల్వఁబడు (దశమ. VII. 141); పట్టువడు (నిర్వ. VII. 2); మను. IV. 84); పనివడు (ప్రా. పనుపడు ఉ. హరి. III. 5); పరిభవంబువడు (నిర్వ. V. 20); పఱియవడు (మను. IV. 115); బునఁగఁబడు (మను. IV. 79); మొగులుపేరఁబడిన విధమునన్ (కుమా. భా. I. 88); పొదియఁబడు (కుమా. భా. II, 266); పొదువఁబడు (దశకు. XI. 55; మను. V. 71); ప్రాఁతవడ్డమాటలు (నిర్వ. I. 6), బెగడువడు (నిర్వ. III. 87); బోరగిలఁబడు (నిర్వ. I, 40); మఱుంగువడు (మను. IV. 27); మర్గఁబడు (కుమా. భా. II. 912); మాటవడు (నిర్వ. VI. 83); ముచ్చటపడు (కళా. II. 88; III. 99); మునుఁగువడు (నిర్వ. III. 24); ముట్టఁబడు (నిర్వ. III. 76); మ్రొక్కఁబడు (కుమా. భా. II. 936); మ్రొగ్గఁబడు (కుమా. భా. II. 718); వడియంబడినొడలు (మను. III. 118); వినంబడు (మను. IV. 115); వీరులనఁ గొంద ఱిమ్మహి వినఁగఁబడిరి (నిర్వ. VII. 127); ఆడుమొఱ వినఁబడియెన్ (మను. IV. 66); వేఁడబడు (కుమా.భా. II. 437); వ్రేలఁబడు (మను. V. 50); సిగ్గువడు (నిర్వ. V. 123).

పడ్డపాటు (నిర్వ. VII. 64); మడివ్రాపు (కాశీ. VII. 76), కలసి మలసి=కలసిమెలసి (నిర్వ. VI. 89); మిడుకుమూలు (ఉ. హరి. III. 52); చిట్టమిడుచు (కాశీ. IV. 283); ఆజ్ఞకుమిగులు (పద్మపు. V. 29); ముచ్చముణుఁగు (పద్మపు. IV. 74); కూడిమాడు (శకుం. పరి. II. పు. 28; వరాహ. IV. 163); పూరిమేయు (వరాహ. IV. 97); పొయిరాఁజు (పాండు. I. 101; మను. I); వేఁటవచ్చు (వరాహ. II. 51); విందువచ్చు (హరవి. I. 19).

మందలవిడు (నిర్వ. VII. 68); దండువదలు (పద్మపు. VII. 199); అంతరంగం బులకువచ్చు (పాండు. I. 98); చేవిడు (కళా. I. 119); చంకల్వేయు (వరాహ. XI. 92); పాఱువైచు (నిర్వ. XI. 92); అఱచేత నోరువ్రేసెన్ = మూసెను (ఉ. హరి. IV. 268).

(2) పలుకుబడులు.

ఎట్టైటూ చెప్పము (కళా. IV. 4); నీయుదయంబరయ రెండునెల లయ్యెనో కాదో యెట్టువలికితిమ్మెయి = అయినదో లేదో (కళా. V. 8); అది యటుండనిమ్ము (కళా. I. 180); అరఁటిపం డొలిచి చేతికి నిచ్చిన రీతి (కళా. I. 7); అవురుసవురు (కాశీ. VII. 87, 180); ఈవిపట్టునఁ గొంచె మెఱుఁగడు (కళా. I. 95); కయ్యమునకుం గాల్దాచులాగు (కళా. I. 147); కానుక కప్పము వెట్టరు (శకుం. పరి. I. పు. 19); దండుగదర్శనంబులు (శకుం. పరి. I. పు. 19); కొంగుముడివేసికొని = తప్పకుండ (ప్రభా. V. 84); చుట్టుపట్టున = ఆధు. చుట్టుపట్ల (కళా. III. 85, 178; ప్రభా. III. 146); తగ్గుమొగ్గులేక (కళా. III. 267); తెకతేరఁగ నీ కెగవిడిచిపోయె; ప్రాఁవగ నాకాణాచియైన వలపులపంటవ (కళా. III. 192); నిన్ను అనత్యవాదినిగాఁ దలంప నంత వింతవాఁడనే (కళా. IV. 26); పొక్కిటి తమ్మికడుపు చల్లనై (కళా. V. 42); వింజమాకిడినట్లు (కళా. V. 10); కుడితొడవై వామపాదం బిడి యితరముమీఁద నితరమునిడి నిశ్చలతం గడుఁగుదురు (కళా. V. 154); (వాని) రెండవుజన్మంబుఁ గనిపెట్టికొనియుండె (కళా. VI. 70); పడ్డదిపాటుగఁ దీరమునింగిపోయిరే (కళా. VI. 75); నేఁటికి జేఁపటంతటన్ (ఉ. రా. పు. 112); బట్టతలలు మోకాళ్లు ముళ్లుపెట్టు (కళా. VI. 75); రాయిరప్ప (కళా. VI. 80); బంటుబానిస, చేలుచెట్లు (కళా. VI. 80); బైరముపెయ్యలు (కళా. VI. 80); నీపండెమాడుకొమ్ము (కళా. VI. 115); నీయాట యోడ వచ్చినది (కళా. VI. 115), నామాటకేమి (కళా. I. 181); నీకు నాతోడు నుమ్ము (కళా. I. 190); గుచ్చిగుచ్చియడుగు (కళా. I. 198); గరిడిముచ్చు (కళా. II. 45); వచ్చెనో రాదో యా కమలహాసిని = వచ్చీరావడముతోనే (కళా. II. 70); అందుకుఁదోడు (భోజరా. VI. 142); పంచముపాడుసేసె (వరాహ. I. 30); చూ. పటాపంచలు, పంచబంగాళము; లోఁతుపాఁతు (వరాహ. I. 32); పిసవెట్టే! (వరాహ. II. 18); ఎంగిలిచేతఁ గాకినేయఁజాలవు (వరాహ. II. 146); చెల్లాచెదరై రి—చూ. పంచముపాడు, పంచబంగాళము (వరాహ. III. 58); వెడబొబ్బలు (వరాహ. V. 21); షష్టాష్టకమెట్లుపట్టె (వరాహ. V. 15); వేఁటవెంబడి (వరాహ. VIII. 67); సందిగొంది (వరాహ. V. 116); పంతంబులు సంతఁబెట్టు (వరాహ. VI. 65); మనను

చివుకురనన్ (వరాహ VI. 71); ముచ్చెమురియబలిసి (వరాహ. V. 33); ప్రియములపుట్టలు, వినయమణిపెట్టెలు (వరాహ. IV. 37); అదనంబుగా ధనంబుఁగూడఁబెట్టి, యూఁగకుంగాటీక, పామునకుం బలివెట్టక, రట్టునకుం దిట్టునకు నొడిగట్టికొని, కట్టిడులై పొట్టలు పోసికొందురు(వరాహ. IV. 123) వాయివడ్డతామర (మను. III. 60), తామరతంపము (మను. VI. 118)—తామరదంపము' అనవచ్చునా? "తామరతంపర" తప్పా?—మ్లెచ్ఛనట్టినచేను (మను. V. 26); జాడుబేడు (శకుం. పరి. I. పు. 6); కసిగాటులుగా (శకుం. పరి. II. పు. 43). నిప్పచ్చరంబైనభాషణంబులు (హరవి. VII. 148);నాతోడు= ఒట్టు (అహ. సం. పు. 13);విద్యలవెరగల్లు (రాధామా. I. పు. 11); అడ్డా దిడ్డులు (కువల. II. 24); ఏటావలగిలిగింతలు (సారం. II. పు. 28) పచ్చితురక (సాం. II. పు. 32); వేటాఱుతునియలు (పాండు. II. 116) గెంటు గుంటునులేక (పాండు. II. 55); నిజాలతొడవు, చుట్టాల నురభి (పాండు. I. 67); ఆప్రొద్దు ప్రొయిరాజనట్టినిశ్వేద (పాండు. I. 101); పుండువంటి చ్ఛీలి (పాండు. II. 29); చదువు సంధ్యలు (పాండు. II. 55) కంపలఁ బడ్డకాకి (పాండు. III. 84); గొంతెమ గోరికలు(పాండు. IV. 197); ఱాయివంటి హృదయంబులు (పాండు. V. 212); కోనాలగొంది (పాండు. V. 296); సడిసన్న (హరవి. IV. 23); తెరువుపెసర (కవిక. IV. 121) సరి క్రొత్త (కవిక. III. 212); లోఁబడక పోయి రగుటన్ = లోఁబడక పోవుట చేత (కవిక. II. 146); వెనుచక్కి పింజవదలం జేపట్లకువచ్చు (ఉ. రా. పు. 121); ఇంచుక వెలితిచావు (ఉ. హరి. III. 77); తోలితొప్పఱ వెట్టు (ఉ. హరి. I. 43); వఱ్ఱు మదరంట వ్రేసెను (ఉ. హరి. I. 46); తలపువ్వు వాడదు (ఉ. హరి. I. 21); తలపూ వాడక (విక్ర. VI. 98); బీరపుఁ బొత్తము గట్టుకొనిపోయె బోయిన పోకై (ఉ. హరి. I. 32); లేమికి బొమ్మ గట్టఁడే (విక్ర. I. 73); అయోధ్యకు బొమ్మవెట్టి (విక్ర. VI. 41); గట్టి పుణ్యంబు (విక్ర. I. 197); ఎక్కడ కొట్టునో (సమీ. VI. 179); కడుపు చల్లంగ వేదాలఁ గన్నతల్లి (కాశీ. III. 186); కడుపు చల్లంగ శ్రుతి విద్యఁ గన్నతల్లి (కాశీ. V. 110); కడుపు చల్లంగఁ గాంచె (కాశీ. V. 174); పంచకర వాట్లు (కాశీ. IV. 18); చెడ్డయింటి చెదారము (కాశీ. IV. 65); చీటికి మాటికి (కాశీ. IV. 270); ఎవ్వనితో నెచ్చోటం జివ్వకుఁ జేసాచవలదు (కాశీ. I. 109); పట్టి పాలార్పంగ (కాశీ. IV. 266); మట్టి మల్లాడి (ప్రభులిం. పు. 152); కనుగలిగి యుండు (శకుం. పరి. పు. 51); చెవులు వట్టియాడించు (నిర్వ. IX. 22); లోకముతోడి వానిఁగా (నిర్వ. VII. 56); మగువల నొక్కయెడం

గూడబెట్టుఁడు (ఉ. హరి. I. 53); దానవులమీఁద నడచెన్ (ఉ. హరి. I. 24); కసిగొను (నిర్వ. III. 43) -మొదలయినవి.

(3) సామెతలు.

ఆలినొల్లని వాఁడు దా నీలకూర, కుప్ప చాలలేదన్నట్లు (వరాహ. VII. 47).

వేల్పు లేనుఁగునకు వీఁపు గూనుపోయె (వరాహ. X. 15).

పేద కోపంబెల్ల పెదవులచేటు (ప్రభులిం. పు. 102).

కానని వానిచేఁ గన్నడియున్నఁ గానంగ రానట్లు (ప్రభులిం. పు. 147) మొదలయినవి.

మీరె వచించినారు (చెన్నబ. పు. 111); మీ రున్నారు (సమీ. IV. 5); మీరు ... ఏతెంచినారు (పాండు. IV. 96); మీరు ... అంతటి వారె(హరి. పూ. IV. పు. 204); మీరు పెరిగినారు (హరి. పూ. IX. పు. 205); మీరు శ్రమ మొందినారు (కళా. IV. 111); మీరు పెద్దలగుటన్ (వరాహ. IX. 132); మీరు ... అరుదెంచినారు (వేంక. మహా. శిష్టు. పు. 5, 21); మీ రలసినారు (శకుం. పరి. II. పు. 33); మీరు సూచినారు (మను. I. 68); మీరు చేసినారు (వరాహ. III. 95); మీ రేఁగుదెంచినారు (వరాహ. I. 133); విన్నారుగదమ్మ (ప్ర భా. III. 120).

కట్టినాఁడు (కాశీ. II.101; II. 51; VI.255); ఎఱిగినాఁడు (కాశీ.VI). 45);తిన్నాఁడు (కాశీ.VII. 45; చుట్టినాఁడు (ఉ.హరి.II.180); కూడుకొ,న్నాఁడు (ఉ. రా. పు. 34); పట్టినాఁడు (వరాహ. III. 65); నిలిచినాఁడు (వరాహ. I. 52); తలంచినాఁడు (కళా. V. 186).

ఉన్నారు (పాండు. I. 110); నిలిపినారు (కాశీ. IV. 66); వచ్చినారు (కాశీ. VIII. 63); దిద్దినారు (ప్రభులిం. పు. 46).

చిక్కఁగలానె (దశావ. పు. 50). గలాను (సమీ. II. 254); గలావు (దశావ. పు. 100; సమీ. VI. 48. 148); గలాఁడు (సమీ. IV. 40. పాండు. IV. 110); గలారు (సమీ. IV. 79. ఉరా. పు. 63); (అవి) గలావు (సమీ. II. 171).

వాక్యాన్వయము.

ఈ క్రిందివాక్యముల యన్వయమును గమనింప నగును:—

ఆర్యురు నొక్కొక భూమి పతులగుదురు (నిర్వ. I. X. 64).

నీవుఁ గొడుకును గృహముఁ జాడు సేసితివి (కాశీ. IV. 107).

(నీకు) జోడు లేరు (విక్ర. I. 47).
వాఁడును నీవు నేమవుదురో (ఉ. హరి. II. 133).
ప్రజలెల్లన్ ... పలెఁడున్ (హరవి. II. 97).
అడవులు దున్నక విత్తక ఫలించును (విష్ణుపు. II. 147).
సఖీజనంబును దానుఁ దద్భోకంబునకు భార్యయయ్యె (పాండు. V. 311).
ఇవి యొకొక్కఁక వేగంబున నొకొక్కఁక నది యేర్పడినవి (వరాహ. X. 157).

నెచ్చెలులుఁ దాను నచ్చెలువ బ్రయాణమయ్యె (కళా. III. 175).

అవధారణము.

అవధారణార్థక 'అ' కార 'ఏ'కారముల వాడుక యందును, నర్థములం దును గొన్ని విశేషములు కానవచ్చుచున్నవి:

కమలాప్తుఁ డుదయింపకయ మున్న బుటుకున మునుఁగు (పాండు. V. 286).

పోవుచు + అ = పోవుచ (కుమా. భా. II. 66).
ఇప్పనికి + అ = ఇప్పనిక (హరి. పూ. VIII. పు. 193).
ఇంతతోన (హరి. పూ. VI. పు. 171); = దీనితోనే (సరి).
ఇంతన మేమియయ్యె = ఇంతమాత్రము చేత (హరి. పూ. VII. పు. 170.)
తనుదానే ... అంఁటె=తనకు తానే అంటుకొన్నది (వరాహ. VIII. 26).
తనుదానె కీలొక్కవిధము (వరాహ. XII. 29).

కొన్ని సమస్యలు.

భాషలోనున్న వ్యాకరణాదిరూపములను యథాసంభవముగానే గ్రహింపవలెను గాని, సామ్యమునుబట్టి క్రొత్తరూపములను గల్పింపఁ గూడదు. సామ్యముండి వ్యవహారమునఁ గానవచ్చు వానిని నిరాకరింపఁ గూడదు.

ఇన్ని+నాళ్లు = ఇన్నాళ్లు; ఇది గ్రాంథికము. ఇన్ని+నీళ్లు = ఇన్నీళ్లు, అని వ్యవహారమున నున్నది. దీనిని నిషేధింపఁగూడదు.

ఇంత+తనుక = ఇందనుక; గ్రాంథికము; కాని, ఇంత+త్రాడు=ఇంద్రాడు అనురూపము తప్పు; వ్యవహారమున లేదు గనుక.

పెద్ద + తనము = పెత్తనము; గ్రాంథికము; కాని, పెద్ద +త్రాచు = పెత్త్రాచు, అనునది తప్పు; పెద్ద+తండ్రి = పెత్తండ్రి, ఇది ఒప్పు, వ్యవహారమున నున్నది గనుక.

చెఱి + ఒక = చెఱియొక, ఇది గ్రాంథికరూపము; 'చెఱొక' అనునది వ్యావహారికము, ఒప్పు.

నాదు + ఇల్లు, అక్క, ఊరు—ఇట్టిచోట్ల సంధి యెట్లు గలుగును?

కుంచము + ఎడు = కుంచెడు; కంచము + ఎడు = కంచెడు, అగును.

కాని, పల్లెము + ఎడు + పల్లెడు అనికాని, గజము + ఎడు = గజెడు, అనికాని కావు; వ్యవహారమున నివి లేవుకావున నవి తప్పు.

'అంతటితో' అనురూపము వ్యవహారముననున్నది; ఇది అర్వాచీన రూపము. ఇందలి 'టి' వర్ణస్వరూపమేమి? అంతటి, ఇంతటి, ఎంతటి, అను రూపములు కన్నడమునందలి అన్తుటు, ఇన్తుటు, ఎన్తుటు, ల నుండికలిగిన వేమో. 'ఎన్నటికి' అనుదానిలో 'కి' చేరినది; 'ఎన్నటిని' అని 'ని'వర్ణమును జేర్చఁగూడదు.

'నిన్నుండి, నీనుండి' అను రెండు పంచమీవిభక్త్యంత రూపములు వ్యవహారమున నున్నవి. వీనిలో నేది గ్రాంథికము?

నీవెందుకు వచ్చినావు = ఏమికారణమున వచ్చినావు, అని నేఁటి గ్రంథకర్తలు వాడుచున్నారు. 'ఎందులకు' అనుదానికి గ్రంథములలో 'ఏస్థలమునకు' అని కాననచ్చుచున్నది. హేత్వర్థమునందు గ్రంథస్థ ప్రయోగములున్నవా? వ్యవహారమున 'ఎందులకు' లేదు. 'అందులకు' అని నేఁడు హేత్వర్థమున దస్తావేజులలో వ్రాయుచున్నారు.

'అడవికివేఁటమైనరిగె' (పాండు. V.) అని ప్రయోగమున్నది. దీని సామ్యమున 'వాఁడిట సదువుమై వచ్చె', 'తిండిమైవచ్చెను తిరుమలయ్య' అను నట్లుపయోగింపవచ్చునా?

'వారెల్లరు' అనునట్లు 'అవియెల్లవి', 'మేమెల్లము' అని అనవచ్చునా? 'ఎల్లజనులు' అనునట్లు 'ఎల్లరుజనులు' అనవచ్చునా? ప్రయోగములు కలవా? వ్యవహారమునలేవు.

'ఎవరికివారేపెద్దలు' అన్నట్లు 'ఎవరికంటెవారేపెద్దలు' అనవచ్చునా; 'నేఁడేనాళ్లనుండియుఁ దిండిలేకయున్నాను' ఇది గ్రాంథికమా? చూ. పాండు. IV. 153.

జైమినీభారతమున 'అనపత్యమువంక నీ కూర్ధ్వలోకములులేవు' అను ప్రయోగమున్నది. దానిసామ్యమున 'అనావృష్టివంకఁ బంటలు వండవు' అనవచ్చునా?

'నన్నువ్రతము నోమించుము', 'దేవునికినన్నుఁ బూజసేయింపుము,' అనువాక్యములు సాధువులా? చూ. కాశీ. VII. 60.

'పిల్లనుబోధించుటకొక కథనెప్పెదను', ఈ వాక్యముసాధువా? చూ. శాంతి. IV. 418.

'వారినధ్యయనంబు సేయింపుము,' 'వారినిబనిసేయింపుము' అనురూపములు సాధువులా? చూ. శాంతి. VI. 140.

'నీ మనస్సు నర్థమునకుం గామమునకుం దొలఁగించి ధర్మమునకును మోక్షమునకును గుదురుసేయుము' అన్వయవచ్చునా? చూ. శాంతి. VI. 78.

'ఏము నలుగురము' (నైష.) VII.—ఇట్లు 'ఇవినాలుగందు నిదుత్తమము' అనవచ్చునా?

'పదియింటికి, పదింటికి' అనునట్లు 'రెంటియింటికి, మూఁటియింటికి' అనవచ్చునా? రెండింటికి, మూఁడింటికి, అనున వర్వాచీన గ్రాంథికరూపములు.

'పదొక్కండు' అని వరాహ. IX. 84; పన్నిద్దఱు, పన్నెండు, పన్నిరువురు, అనునట్లు, పన్నొక్కండు అనఁగూడదు; వ్యవహారమునలేదు గావున—

ఈ క్రిందిరూపములు సాధువులా? పదునొక్కపుస్తకములు, పదియొక-, పదునొకఁడు-, పదొకొండు-, పదునొకటి-, పుస్తకములు; ఇరువదియొకటి వంకాయలు, ఇరువదియునొకఁడు— మొద. వంకాయలు; ఇరువదియొకటివు, పదునొకటివ, ఒకటివునాఁడు.

నలువదుండ్రుగురు, నలువదుగుండ్రు, నలువదుగుండ్రురు, నల్వదుగురు, నలుబదుగురు, నలుబదువురు, నల్బదుగురు—ఇట్లు 'నలువదిమంది' అనుటకు రూపములు సాధువులా?

ఇరువండ్రిద్దఱు, ఇరువదుగురు, ఇరువదిగురు, ఇరువదురు, ఇరువదుండ్రు, ఇర్వదుండ్రుగురు; నలువదుగురు, నలువదువురు, నలువదిగురు, నలువదివురు, నలువదురు, నలువదుండ్రు, నలువదుండ్రురు—ఈ రూపముల మాటయేమి?

మా వాఁడు, మా వాండ్రు, మా వారు—వీని యర్థభేదమేమి?

'పెక్కింటికి' అనునట్లు 'అనేకింటికి' అనవచ్చునా? వ్యవహారమున నున్నది. నేఁటిగ్రంథకర్తలు వాడుచున్నారు.

'పెక్కురు' అన్నట్లు ఎక్కురు, పలురు, తక్కురు; పలువురు, పలుగురు, అన్నట్లు ఎక్కువురు, ఎక్కగురు, పెనుగురు, పెనువురు, కొలఁదిగురు, కొలఁదివురు; పెక్కండ్రు అన్నట్లు 'తక్కండ్రు, ఎక్కండ్రు' అనవచ్చునా?

ఎనమనూఱు, ఎనమనూఱు, అనవచ్చును; ఎనమనూట యొకటి, అనవచ్చునా?

నూటొకటి, నూటయొకటి, నూటాయొకటి, అనునవి సాధువులా ?

'అయిదువేలమంది' అనుటకు 'అయిదువేవురు', 'ఏనువేవురు'; 'మూఁడువందలమంది' అనుటకు 'మూఁడు నూఱుగురు, మూఁడునూర్వురు' అనవచ్చునా ?

'ఇన్నూఱు' అన్నట్లు 'ఇనువంద, ఇరువంద, రెండువంద, రెండునూఱు, ఇరువేయి, మువ్వేయి, మువ్వేలు, మూఁడువేయి' అనురూపములు సాధువులు కావు; వ్యవహారమున లేవు గనుక.

గోర్వెచ్చచముగు (పాండు. III. 74)-ఇట్లు, 'వెచ్చనే గరిచెండువేయవన్మ' అనవచ్చునా ?

'అమ్మెఇచ్చినది' అనుటకు 'అమ్మయ యిచ్చినది' అనవచ్చునా ?

'నీవేచెప్పితి; నీవచెప్పితి; నీవుచెప్పితివే, ఆమాట.' 'కాని, నీవుచెప్పితివయా మాట, నీవుచెప్పిత యామాట' అనురూపములు సాధువులా ?

వాఁడు రాకమునుపే (వాఁడురాకమునుప); ఇదేనాది (ఇదనాది); ఇదినాదే (ఇదినాద); అంతకుముందే (అంతకుమంద); ముందుగానే (ముందుగాన); ముందరే (ముందర)-కుండలీకరించిన రూపములు సాధువులా ?

'ఈ పనిచేసిన దెవరు ?' ఈ వాక్యము నన్వయమెట్లు ?

'రాజా, రమ్ము, నీవు, నీ మంత్రులును' ఇది సాధువా ? చూ. హరి. ఉ. II. 137.

'మీ రడిగినప్పుడు వా రిచ్చారా? మరి, వా రిచ్చినప్పుడు మీ రివ్వవద్దూ? - దీనికి గ్రాంథికభాషయేమి ? ఇచ్చిరా ? ఇచ్చిరే ? వలదా ?

'వాఁడు లేనే లేఁడు; రానే రాఁడు; ఎత్తనేలేఁడు' - వీనికి 'లేనలేఁడు, రానరాఁడు, ఎత్తనలేఁడు, - వీనిని రూపాంతరములుగ గ్రహింపవచ్చునా ?

'నీవు వచ్చితివేని మేలు', 'నీవు వచ్చితివయితివేని మేలు', ఏది సాధువు ? రెండును. 'నీ విట్లుచెప్పవయితివే' - ఇది సాధువే.

'నీవు వచ్చితివేనిమేలు, కాదేని నష్టము కలుగును.' - 'కావేని' అనవలెనా ?

'మీనాన్ననూరిచ్చారా ? నేను నూరిచ్చానా ? ఆ రెండువందలుపెట్టి ఏదయినా కొనుకో.' - దీనికి గ్రాంథికాంధ్రమేమి ?

చరింపుట (వరా. III. 125) - ఇట్లు, 'వధింపుట' అనవచ్చునా ?

'చెప్పనూ' అనుటకు 'చెపుమా' అనునది గ్రాంథికరూపాంతరము. కప్పుమా, విప్పుమా, అనువానికి కపుమా, విపుమా, అనునవి రూపాంతరములనవచ్చునా ?

'కావుట' అనునట్లు 'ఈవుట', 'కావుడున్' అనునట్లు 'ఈవుడున్' - అనవచ్చునా ?

వేఁగు, వేఁగుదెంచు, అనునట్లు, చేకొను, చేకొనుదెంచు, అనవచ్చునా? 'ఏఁగించు' అనునట్లు 'చనించు' అనవచ్చునా ? 'చనుదెంచు' నకు ప్రేరణ రూపము 'చనుదెంపించు' అగునా ?

'గూనుగిల్లు' అనునట్లు 'కుంటుగిల్లు, చెవుడుగిల్లు, గ్రుడ్డిగిల్లు' అన వచ్చునా ?

'అదిగో' సాధువు. 'దానిని గో' అనవచ్చునా ? కూడదు. వ్యవహార మునలేదు గనుక.

'కోపగించు' నకు 'కోపించు' అని రూపాంతర మున్నది.

చిత్తగించు, పంతగించు, లకు మూఁగ 'చిత్తించు, పంతించు' లను వాడవచ్చునా ?

తల్లక్రిందుల, తలక్రిందుల, తల్లక్రిందల, తలక్రిందల;-ఈ జంటలలో నేదిసాధువు ? 'తలక్రిందయినది' అనుటకు రూపాంతరముగ 'తల్లక్రిందయినది' అని వాడవచ్చునా ?

'కొంపోవు' అనునట్లు 'తింపోవు, కొంతెమ్మ' అనకూడదు; వ్యవహార విరుద్ధము గనుక.

'పినవీరన', 'చినసీతారామస్వామి' అనునట్లు చిననాఁడు, పిననాఁడు, అనవచ్చునా ?

'ముక్కునఁ బంటి' అనునట్లు 'మొమ్మునఁ బంటి' అనవచ్చునా ?

'నీ మయము, తన మయము' -ఇవి గ్రాంథిక రూపములు. 'నెత్తురు మయము' తప్పందురు. ఏల ?

'నాఁడు నాఁటికి' అనునట్లు 'మూఁడుమూఁటికి,' 'అప్పు డప్పటికి' అన వచ్చునా ?

తొల్లి = మొదలు = ఆరంభము = ఆది = ప్రథమము. 'మొదలు పెట్టు' అనునట్లు 'తొల్లి పెట్టు, ఆరంభపెట్టు, ఆదిపెట్టు, ప్రథమపెట్టు', అనకూడదు. వ్యవహారమున నట్లనరు గనుక.

మఱునాఁడు, మఱుసనాఁడు, మఱునునాఁడు, మఱునటి నాఁడు—ఇవి గ్రాంథిక రూపములు; కాని, 'మఱునేఁడు' మొదలగు రూపములు లేవు.

'ఇంటిల్లిపాది' -ఇది వ్యవహారమున నున్నది. గ్రంథములలో నున్నదా? ఒప్పా ? తప్పా ?

'ఇదివఱలో', ఆయూరివఱకు, ఇదినఱకు' ఈ రూపములు గ్రాంథిక ములా ? 'ఇదివఱకటిదాఁకా' -ఈ రూపము తప్పా ? వ్యవహారమున వినఁ బడుచున్నది.

తుచ్ఛము, తద్భవరూపములు, తొచ్చెము, తొచ్చియము. అట్లే, 'గుచ్ఛము' నకు 'గొచ్చెము, గొచ్చియము' తద్భవరూపములు కావు. 'శపించు'నకు తద్భవ రూపము 'సెపించు'; కాని, 'శాపము'నకు 'శేపము' తద్భవము కాదు.

'చెలియ'—దీనికి బహువచన రూప మేమి ?

'పదండి', 'పదుండి'—ఏది సాధువు ?

అర్వాచీన కృతులందును, వ్యవహారమునందును గ్రియల తుమున్నంత రూపములవై సంపూర్ణక్రియలు చేరకయే సంపూర్ణ క్రియలుగ నా రూపములు వాడఁబడుచున్నవి.

ఏమిచెప్ప (కాశీ. VI. 256; కాశీ. VII. 234; మను. III. 41; మను. IV. 21; ప్రభా. III. 63; ప్రభా. IV. 55; ప్రభులిం. పు. 112; కళా. II. 128; కళా. IV. 16; కళా. V. 6).

ఏమని చెప్ప (కాశీ. VII. 234, శకుం. పరి. II. పు. 25. వరాహ. VII. 90; ప్రభా. V. 110; కళా. III. 215).

భూతార్థమునఁ బ్రథమ పురుషైకవచనమున 'ఎన్' లోని ఎ - కార మును 'అ'గా నుచ్చరించుట వ్యవహారమున నున్నది. దీని ననుసరించియే యీ క్రింది కవిప్రయోగ మున్నది: 'అయ్యో నీ నుతు గ్రద్ద దన్నుకొని పో-యన్ భీతి వాపోవఁగన్' (వేం. పంచ. I. 76).

నన్నయకాలపు భాషయందు ' ఉండు' ధాతువునకుఁ గల రూపములు తరువాతి కాలమున నెట్లు మాఱినవ్రో ఈక్రింద నాయా రూపముల ప్రక్రియ చూపఁబడియున్నది:—

ఉన్నవాఁడను (ఉన్నాఁడను, ఉన్నాము); ఉన్నవారము (ఉన్నారము, ఉన్నాము); ఉన్నవాఁడవు (ఉన్నాఁడవు, ఉన్నావు); *ఉన్నవారలు (ఉన్నారు); ఉన్నవాఁడు (ఉన్నాఁడు); ఉన్నవారు (ఉన్నారు).

ఉండితిని (ఉంటిని -కళా. IV. 143); ఉండితిమి (ఉంటిమి); ఉండితివి (ఉంటివి); ఉండితిరి (ఉంటిరి).

ఉండుదును (ఉందును కాశీ. V. 10); ఉండుదుము (ఉందుము, ప్రభులిం. పు. 85); ఉండుదువు (ఉందువు); ఉండుదురు (ఉందురు, ఉ. రా. పు. 35).

వ్యతిరేకార్థక క్రియవై 'ఆ, ఏ'లు చేరి ప్రశ్నార్థకములై నిశ్చయార్థమును దెలుపును. 'కాదు' అనునది 'కదు' అగును. వానివై ప్రశ్నార్థక

ఆకారైకారములు చేరి 'కాదా, కాదే, కదా, కదే,' అగును. వీని తుది దీర్ఘములు హ్రస్వములై 'కాద, కాదె, కద, కదె' అగును. ఇట్లే 'కాను + ఏ (ఎ) = కానే, కానె; కాము + ఏ (ఎ) = కామే, కామె; కాఁడు + ఏ (ఎ) = కాఁడే, కాఁడె; కారు + ఏ (ఎ) = కారే, కారె; అగును. కాని, యీరూపము లందలి మొదటి దీర్ఘము హ్రస్వమయి, కనె; కమె, కవె, కరె, కఁడె మొదలగు రూపములు సిద్ధింపవు. మధ్యమపురుషమునందు కాదే, కాదె, కదే, కదె, కదవే, కదవె, కదరే, కదరె, అను రూపములును, ప్రథమ పురుషమునందు కాదే, కాదె, కదే, కదె, కాదా, కాద, కదా, కద, అను రూపములును కలుగును. ఈ యర్థమునందే వ్యతిరేకార్థక క్రియలపై 'అటవే' అనునదియు మహత్యర్థమునందు చేరును. తుది '-వే' తోడి రూపములు రానురాను మధ్యమ పురుషమున మహత్యర్థమున నెలకొనినవి. 'మీరు చూచితిరి గదా, నేను చెప్పితిని గదా, అను రూపములం దన్వయము కుదురదు. నేను చెప్పితిని కానా, చెప్పితిఁగానె, చెప్పితిఁగదె, అనువాని కాధారము కావ్యములందు కానరాదు. నిల్పంగదవయ్య (దశావ. పు. 21); వినుపింపంగదయ్య (దశావ. పు. 22)-అను రెండు రూపములును గలవు.

మూఁడేకాదా రాత్రులు (కళా. II. 129); పోవంగలేనేకదా (మను. III. 104); తెల్పఁగదవే (మను. II. 39); కావఁగదవే (మను. II. 75); మేళవింపఁ గదవే (మను. III. 75); రాగదవమ్మ (విష్ణుపు. IV. 114); విడువంగదే మహాత్మ (విష్ణుపు. IV. 339); కరుణించఁగదె (విష్ణుపు. V. 38); మన్నించఁగదే (విష్ణుపు. V. 47); ప్రోవఁగదరయ్యా (ఉ. రా. V. పు. 88); నీవేకదయ్యా (సమీ. V. 214); హరింపఁగదయ్యా (సమీ. VII 62); -మాన్పవయ్య (సమీ. VII 62); కావ్యముకాదె కద (సమీ. VII. 95).

'వలయు' ధాతువు పూర్వాంధ్రమున సాధారణముగ ఉపక్రియగానుండు సందర్భములలో నుత్తరాంధ్రమున నది స్వతంత్రక్రియగాఁ గూడ నుపయోగింపఁబడినది. 'వలయును' అనుదానికి 'వలెన్' అనునది యుత్తరాంధ్రరూపము:- వలెన్ (వరాహ. I. 93); వినఁగవలె (వరాహ. II. 31); చూడంగవలె (వరాహ. II. 145); దేవా, వలె మాకునొక్క దళవాయి (వరాహ. VI. 80); కావలె (వరాహ. IV. 103); ఏమివలె (వరాహ. VI. 136); పతిగావలె (వరాహ. VI. 15); చేర్పఁగావలెన్ (శకుం. పరి. II. పు. 28); వలెను (విక్ర. I. 110); కావలె మనకు (ప్రభులిం. II. పు. 47); 'నేఁగావలె నన్ననాఁడు' (పాండు. II. 210); 'వలయును' అనుటకు 'కావలెను' అనువాడుక చాల నర్వాచీనము. పూర్వాంధ్రమున 'నేవలసినయప్పుడు' అని యుండును.

ప్రార్థనార్థక క్రియలలో 'చెప్పుమా' అను క్రియయందలి 'ప్ప'లోని ద్విత్వముపోవును: చెపుమా, చెపుము, మొద. కాని, అట్టిరూపములనే కలిగిన తప్పుము, విప్పుము, మొదలగువానియందుగాని, కొట్టుము, తిట్టుము; మొదలగు వానియందుగాని ద్విత్వలోపముకలుగదు. '-ఇమ్మ' నకు 'ఈ' యగును; నవ్వినన్నవ్వనీ, పోయినం బోవనీ (కాళ. III. 29); పార్వతీ, గిరికలంగానీ, రమావిష్ణులంగానీ (వరాహ. IX. 62); కానీ (దశావ. పు. 31, 128); కానీర (రాధికా. III. 161).

'చూడుము' అనుటకు 'చూడనవధరింపుము' (వరాహ. XI. 105) అని గౌరవార్థమున వాడఁబడినది.

'తల! తల! మంచివాఁడవు' (భోజరా. IV. 226)- 'తలఁగుము=వెడలిపొమ్ము' అనుటకు 'తల' అనునది ప్రార్థనార్థకరూపము. నష్టధాతువగు 'తలు' నుండి పుట్టినది.

'పాయు, తొలంగు, మోసరిలు, పాపదమంచు' (కనిక. I. 62); ఇందు 'పాయుము' లోని ము-వర్ణములోపించుట విశేషము. యు-కారాంతధాతువుల మీఁది ప్రార్థనార్థక మువర్ణము వ్యవహారమున తొలఁగును. తొలఁగినప్పుడు ధాతువుపై ఇత్వము చేరును. 'పోయి (పొయ్యి), మోయి(మొయ్యి),' మొద. గ్రంథములందును నిట్టి మువర్ణము తొలఁగుట పూర్వాంధ్రమునఁ గానరాదు.

ఉభయప్రార్థనమునను 'పోవు' ధాతువునకు 'పద' అని వ్యవహారము; కావ్యములందును నీ రూపము గలదు. 'పద,పై 'ము'వర్ణమును చేర్చి శ్రీనాథుఁడును ప్రయోగించినాఁడు. 'పదమా షట్పదమాలికాపరిలసత్పాథోధునీ సంపదాస్పద నానానలిప్రవాహ లహరీ సంభార గోదావరీ. భీమ. చూ. మను. III. 34, 94 పదమా; 'పదము' అనుటకు'పొదము' అని రూపాంతరము. ఇది ఏకవచనము; బహువచనము 'పొదఁడు.' 'పద' కు 'పా' కూడ రూపాంతరమే. 'పొదమని' (పద్మపు. X. 27).

'కానీర, రారా, పోరా'- (చూ. రాధికా. III. 161) అనువానిలోని 'ర, రా'లు మహదాచకము, మధ్యమపురుషము ఏకవచనమునందు వచ్చును. ఇట్టి రూపములు ఉత్తరాంధ్రకావ్యములందుఁ గలవు. వీనికిబహువచనమందు రూపములు కావ్యములందు లేవు కాని, వ్యవహారమున 'కానీయ్రా, కానియ్యర్రా, రార్రా, పోర్రా, తేర్రా' అని కలవు.

'లేవే' (సారం. I. పు. 5)- ఇది మహత్యర్థకము, మధ్యమపురుషము, ఏకవచనమున ఉత్తరాంధ్రవ్యవహారమున నెలకొన్నది. 'వే' తోడిరూపములు ఉత్తరాంధ్రకావ్యములందు మహన్మహత్యర్థములందు కానవచ్చుచున్నవి.

'కలపమునొందకువే' (ఉ. హరి. V. 87); అంత మదింపకువే (కళా. III 195); ఇట్టి నిషేధార్థక ప్రార్థనార్థకరూపములు కొన్ని కావ్యములందు కానవచ్చుచున్నవి. ఇట్టి రూపములు మాండలికములు. గఱిణాదిని పుట్టిన పాటలలో తఱచుగ నీరూపములు కాన్పించును.

'విడెముశాయవే, నను విడనాడకువే' మొద.

"ఆదేతౌ ప్రశ్నలక్షణౌభవతః"అను నాంధ్రశబ్దచింతామణి సూత్రము చొప్పున 'తెలియఁడే, తెలియఁడా' అను రెండు రూపములును బ్రశ్నార్థకములు. నన్నయకృత భారతభాగమున నీరెండు రూపములును లేవు. తరువాతి కవులలో 'ఏ' దంతనులగు ప్రశ్నార్థక క్రియలు కానవచ్చుచున్నవి. ఆదంత ప్రశ్నార్థకములు మధ్యయుగము నాఁటనుండియుకనఁబడుచున్నవి.—తెలియఁడా (కాశీ. III. 101); పుచ్చుకొనవా = పుచ్చుకొన్నావు కావా (కాశీ. IV. 104); తానేమి బిడ్డలఁగానదా = కనలేదా (కాశీ. IV. 266).

ప్రశ్నార్థమున 'ఏఁడీ, ఏఁడి, ఏరీ, ఏరి' అనురూపములు మధ్యయుగమునుండియుఁ గానవచ్చుచున్నవి: ఏరి (రామాభ్యు. VII. 192).

'కాకేమి' అనుదానికి 'తప్పక యగును' అనునర్థము మొదటనుండియు నున్నది. మధ్యయుగమునుండియు కవులారూపమును 'కానిమ్మ' అనునర్థమునను వాడిరి. —ఐనదయ్యెడుఁ గాకేమి (పాండు. IV. 167).

'ఈవుత, కావుత' మొదలగు ఆశీరూపములు రెండువచనములందును వచ్చును. బహువచనమునఁ బూర్వాంధ్రమందు ప్రయోగములు మృగ్యములు.-'ఈవుత నుపర్వులందఱు' (విష్ణుపు. V. 350).

శాపార్థమున 'తనబుద్ధికాటఁ గలియ' (హరవి. III. 99); వలరాయా ...నీతలరాయా (యయా. పు. 74); నీవాంఛపాడుగాను (హరవి. III. 22)-అను నిట్టి తుమున్నర్థక క్రియారూపములు మధ్యయుగమునఁనుండియుఁ గావ్యములందును వ్యవహారమునందును గాన్పించుచున్నవి.

ఈ క్రిందిరూపములు నేఁటి వ్యవహారమున నంతగాఁ గానరావు.-తీఁడిరించె (కాశీ. III. 231); పాపములను డంచెను (కాశీ. III. 108); ఉఱుఁడు బృహస్పతి మీయెడ (ఉ. హరి. III 101); చూ. ఉఱుఁడు నురేంద్రునైన; తలంత్రు (భీమ. III. 34); ఎంతటికీనోపదు = సమర్థముకాదు (పాండు. III. 42); తిగిచెన్=తీసెన్ (పాండు. III. 30); ఉక్కెన్ (హరవి. VI. 38). ఈ పదము శ. ర. లోలేదు.-తివిసెన్ (వరాహ.XII. 7); గోమేధయజ్ఞఫలంబు ప్రాపింతురు వరాహ. V. 69- 'వారికి ఫలంబుప్రాపించును' అని 'ప్రాపించు' అను ధాతువును సకర్మకముగా నేఁడు వాడవచ్చునా ?- వినను=నేను వినలేదు (వరాహ. III .138); ఇంకనెయ్యది పనిచెదవు పనుపుము (హరి. పూ. VII.

169- 'పనిచెదవో' అని నేటిరూపము); ఏమిసెప్పంగఁగలదు=చెప్పగఁనేమి గలదు (కాశీ. III. 107); ఒక్క విస్మయంబు వినఁగల దవధరింపుము= వినుట కుఁగలదు (ఉ. హా. III. 108); ఏమనంగ నేర్చువాఁడను (కాశీ. IV. 113); ఆలింగనము సేయ నగపడరాదు (ప్రభులిం. I. 39); అల్లమ మాయల కగపడ రాదు (ప్రభులిం. II. పు. 45); ఔస్త్రముల కగపడువాఁడు గాఁడు (ప్రభులిం. పు. 49);ననుబోఁటివారికెన్నటి కగ్గమగును (ప్రభులిం. II. పు. 87); నన్నుఁ బనిచిపనిగొనుము (వరాహ. VII. 90); పనివినె=పోయెను (వరాహ.VI. 77); మీమామలు వుత్తెంచినం బనివింటిని= ఆజ్ఞ ననుసరించితిని (వరాహ. V. 25); మెలఁపుకొనుండు = మెలఁగించు కొనుండు (ప్రభులిం. పు. 105); నీవుగుణశీలురఁ దెచ్చెదుసుమ్మ = తేవలదు; ఉత్తరాంధ్రము 'తెచ్చేవు సుమా' విష్ణుపు. IV. 112); తోఁకవఁగలము = తోఁకయఁ గలము (వరాహ. IV. 75); మోవలేను = మోయలేను (వరాహ.VIII. 57); వినుపింతు (కవిక. I. 76) పిలుపించెన్ (కళా. II. 22); చూచెదుగాని = చూతువుగాని (ప్రభా. III. 134); ఏమి పనికిని తలంచితివి=ఎందుకు (వరాహ. V. 40). ఏమి గార్యంబుఁ దలంచి విచ్చేసితిరి (వరాహ. V. 40, ఎందుకు). పవరించె = పవ్వళించె (వరాహ. III. 157); వెఱపించుకొనదె=తన్నుజూచి భయపడునట్లు చేయదా (-వరాహ. VI. 31); వెదకం బోవలదయ్యె (కవిక. II. 100); రాయునే ర్తురె (ఉ. హరి. I.7); ఎఱసె; ఏఁపె (ఉ. హరి. I. 8); చాలెన్ (ఉ. హరి. I. 14, సమర్థుఁడయ్యెను); చాలవేన్ = సమర్థుఁడవు కాకపోతే (ఉ. హరి. I. 17); తిరుగఁబడఁ జొచ్చె = మఱలఁ జొచ్చెను (ఉ. హరి. I. 19) (నేటి వాడుక=ఎదిరించు); సంకుల సమరంబు చెల్లు సమయంబున (ఉ. హరి. I. 27); ఎఱుంగరాదు(కాశీ. II. 43); కూడదంతఃపూజ గురుకృపలేక = చేకూ రదు (ప్రభులిం. పు. 137).

ఈ క్రింది రూపములు మధ్యయుగమునాఁటనుండియు వచ్చుచున్నవి:-

ఈ రక్కను నెట్లునేసెదనో చూడుండు (హరి. పూ. VIII. 192); నిజ పాపంబ కాదు, ఉభయ వంశముల పాపములుఁ బోఁగొట్టునది (కళా. IV. 138). చూ. నేటివ్యవహారము 'ఒక్క నిన్నే కాదు, ఈ లోకములో నెవ్వనినైనఁ గెలువఁగలను; ఇచట'కాదు' న కన్వయమేమి? తెలిసికొనుము (ఉ. హరి. I. 10) పూర్వాంధ్రము 'ఎఱిఁగికొనుము') వారువీరనక యందఱు (కళా. I. 126. 'అనక' కన్వయమేమి ?); అందిపో=అందితివో (కళా. I. 143); గయ్యాళించు (కళా. III. 223); కాఁబోలు=పూర్వాంధ్రము 'కావలయు' (కళా. IV. 186); నగిపించెన్ (కళా. V. 60); ఇవ్వనిత నీకేమియగును (కళా. V. 114); పోల్చె

(కళా. I. 194, అకర్మక క్రియ); పోయెఁబో (కళా. II. 79); చూడఁబట్టదె (హరి. పూ. VIII. పు. 203); పొందుము విజయంబు (వరాహ. III. 27-పూర్వాంధ్రము 'విజయంబునం బొందుము'); నిండించె (వరాహ. II. 163-పూర్వాంధ్రము 'నించె'); వేసికొంటి (వరాహ. VIII. 25); నేఁడెల్ల వెళ్లఁబడుదుము (వరాహ. VII. 35); తిరిగినచ్చినది = మఱలివచ్చినది (వరాహ. V. 167); అడ్డవెట్టరాదు (వరాహ. II. 15, పూర్వాంధ్రము 'అడ్డవెట్టఁగాదు = సాధ్యముకాదు); దాఁటరాదు = దాఁట సాధ్యముకాదు (వరాహ. IV. 123; పూర్వాంధ్రము, దాఁటఁగాదు); కావంబోలును (మను. III. 47. పూర్వాంధ్రము, కాచెంగావలయు); ఏను దుర్వ్యసనంబున మృగయా విహారంబునకుఁ గడంగినదిలేదు (శకుం. పరి. II. పు. 26); నా కీపుస్తకములు అక్కఱలేదు; ఈ కుండ నాలుగుకుంచాలు పట్టుతుంది. ఈ పని నాలుగురోజులు పడుతుంది; ఇట్టి ప్రయోగములు శకుంతలాపరిణయమునఁ గలవు;—మఱైను తుమ్మెద (సత్య. కృ. సం. I. పు. 27); మోసెన్ (పాండు. III. 21-పూర్వాంధ్రము 'మోచెన్'); మెల్వాదు (పాండు. V. 193); సూర్యుఁడుండఁగాయును, చంద్రుఁడు వెన్నెలఁగాయును (విష్ణుపు. III. 94-'కాయు' సకర్మకముగా ప్రయోగము); వెన్నెలల్ గాయఁదొడంగె (కవిక. III. 100-అకర్మక ప్రయోగము); ఎల్లుండికిని బ్రాణములు గానిపింతున్ (విష్ణుపు. VII. 117 - 'కొను' ధాతువునకుఁ బ్రేరణార్థకరూపము); వర్షములు వెలిచె (కవిక. II. 60 మాండలికము); ధీశాలికాకకాదు (నమో. VII. 14); మీవంటి దాంపత్యంబు మాకుఁ గలుగ వరంబు దయసేయుండు=మీ దాంపత్యము వంటిది (వరాహ. III. 108); తల్తురు (కళా. II. 101).

'అగు' ధాతువు.

పూర్వాంధ్రమున 'కాక' అని ప్రయోగించుచోట్ల నుత్తరాంధ్రమున 'కాని' అనుపదము వాడుకలోనికి వచ్చినది. ఉత్తరాంధ్రకవులు 'కాక', 'కాని' అను రెండురూపములను దమగ్రంథములందు వాడిరి.

అంజెనవుగాక (ఉ. హరి. I. 75); చేసెఁగావలయుఁగాక (ప్రభా. III. 160); ఎక్కడేకాక (కళా. I. 179); మాటలాడింతముగాక (కళా. V. 7); నీవారిని నీవు సన్నుతి గావింపవుగాని (ఉ. రా. పు. 97); ఇనుక యెన్న వచ్చుఁగాని మాయలీలలెఱుఁగరాదు (వరాహ. VII. 54); ఇతండకాని (కళా. II. 74); వెంగళరాయఁడెంతరణవీరుఁడో కాని (రంగారా. III. 206); మొక్కెదఁగాని (దశావ. పు. 155); నిలుచునో యేమోకాని (కళా. I. 157); ఏగతినిబట్టతలలు మోకాళ్లు ముళ్లుపెట్టఁగలదో కాని (కళా. IV. 75); లేఁజిగురుకెప్పుడొకజిగిలేదుగాని (శుకచ. పు. 8,84); పలుకంగఁదగునెవే

యైనఁగాని (శంక. విజ. పు. 19); ఎవ్వఁడో కాని వీఁడు (విష్ణుపు. III. 285); మీ రారగింతురుగాని (పాండు. IV. 153); నీచరిత్రంబు వినికాని మోహంబు విడువరాదు (వరాహ. V. 68); చూచుకొందము గాని (భోజరా. IV. 185).

పూర్వాంధ్రమున 'కూడని' యనునర్థమున 'కాని'యని యనుచుండిరి; నేఁటి వాడుకలో 'రాని' అని యున్నది.

తలఁపఁగాని తలంపు = తలఁపరాని (హరవి. IV. 56).

కావున, కాన, అను పదములు 'అగు' ధాతువునుండి కలిగినవని యందురు. కాని, యెట్లు కలిగినవో తెలియదు. 'కృత్వా' అను సంస్కృత క్రియారూపము ప్రాకృతమున 'కాఊణ'అని యగును. అది తెనుఁగు నందలి 'కావున' వలెనే యుపయోగింపఁబడును. ప్రాకృతములోని 'కాఊణ' పదమే తెనుఁగున 'కావున' అను రూపమునఁ బ్రవేశించినదేమో. అదియే 'కాన' అను రూపమును బొందియుండును. వీనిలో 'కావున' ద్రుతప్రకృతికముగాను కళగానుగూడ నుపయోగింపఁబడుచున్నది. 'కాన' పూర్వాంధ్రమున కళ. 'కావునన్' ద్రుతాంతము గావునఁ 'గాన' ను గూడ దాని సామ్యమున ద్రుతాంతముగానే యర్వాచీనకవులు వాడిరి.

కావున (కళ) (కళా; I. 194; II. 63). కాన (కళ) (నిర్వ; IV. 42. పాండు. II. 228; IV. 96); - కానన్ (ద్రుతాంతము) (వరాహ. II. 146.) కానం జక్రాంకితమునఁ గార్యము గలదే (శంక. నిజ. పు. 13).

'అగు' బంధుత్వమును గూడఁ దెలుపును: అయినవారి కాకులలోను, కానివారికి కంచాలలోను; అతడు నీకే మవుతాడు; వనితా ! వారు నీకేమి కావలయు ?

అయినన్ - అయినా: ఇవి ముందు చెప్పినదానికి విరుద్ధముగా చెప్పఁబోవుదానిని సూచించును.

'అగు', 'అవు', 'అవును' - ఇవి యంగీకారార్థములుగూడ నగును. వీనిపై 'ర, రా' లు చేర్చిన నాశ్చర్యమును దెలుపును.

అవుఁగాక - ఇది చెప్పినదాని నంగీకరించుచు, దానికిఁగల యాక్షేపణమును సూచించును. 'కానిమ్ము' అను నర్థమునను దీనికి వాడుక కలదు.

'కా' అనునది 'కాదా' అను నర్థమున గ్రంథములం దున్నది.

"అవుగా ! మీ రిట మున్ను గన్గొననితావు - ల్లేవుగా" (విజయ.) ఇది నేఁడు మాండలికముగ వాడుకలో నున్నవి.

'కదా' అనురూపము 'కావా' లోని తొలిస్వరమునకు హ్రస్వము కలుగుట వలనఁ గలిగినది.

'కాకేమి' అనునది పూర్వాంధ్రమున 'అయ్యెంగాకేయి', 'చేసెంగాకేమి' అను రీతిని సంపూర్ణక్రియలమీఁదనే ప్రయోగములందుఁ గానవచ్చుచున్నది. నేఁడు దానిని వ్యస్తముగా వాడుచున్నాము. 'ఎందుకుకాదు, అగుటలో సందేహమేమున్నది?' అని యర్థము.

కావున, కాన లకు నేఁటి వ్యవహారమున 'కాఁబట్టి' అని యున్నది. 'కాఁబోలు' అనుదానికి పూర్వాంధ్రమున 'అగుఁబోలు' ననియు రూపముండెను. 'పోలు' ధాతు వితర ధాతువులమీఁదను పూర్వాంధ్రమునఁ జేరుచుండెను. చేయంబోలు, కొట్టంబోలు మొద. నేఁ డిట్టి వ్యవహారము లేదు.

కావుట, కావుత, కాత, కదరె మున్నగు 'నగు' ధాతుజములగు రూపములు నేఁటి వ్యవహారమునుండి లోపించినవి.

నేఁటి వ్యవహారమున 'కదరా' అనునది మహాద్వాచకముల మీఁదను, 'కదే, కాదే' అనునవి మహతీవాచకముల మీఁదను వచ్చును. 'కదవే', 'పదవే' అనురూపములును మహత్యర్థమున వాడుకలో నున్నవి. "వస్తాను పదవే, వడ్డించమనవే."

అనుబంధము. I.

వ్యవహారములోఁ జాలకాలము నుండియు నిలిచియున్నను, నేఁడు గ్రామ్యమని కొందఱిచే నిరసింపఁబడుచున్న కొన్ని రూపములు శాసనము లందు విరివిగ వాడఁబడియున్నవి. అట్టి రూపములలోఁ గొన్ని గ్రంథముల లోనికిని బ్రవేశించినవి. పూర్వ వ్యవహారమునం దున్నట్లు శాసనముల వలనఁ దెలియవచ్చునట్టియు, గ్రంథస్థము లయినట్టియుఁ గొన్ని శబ్ద రూపము లీ క్రింద నీయఁబడినవి.

(1) ఇస్తిమి, చేస్తిమి, చేయింస్తిమి, రాజ్యంసేస్తుండి, విడిస్తిమి, సమర్పింస్తిమి, పాలింస్తూను, సేవసేస్తున్నాడు మొద.—

12-వ శతాబ్దము యొనమదలలోని నాలుగు శాసనములు, 14-వ శతాబ్దము బెజవాడలోని ఒక శాసనము.— శ్రీనాథునిచాటుధార (1435 సం॥); ప్రభులింగలీల (1520 సం॥); రామస్తవరాజము (1520 సం.)

(2) పెట్టింది, చేసింది మొద.—

13-వ శతాబ్దము శ్రీకాకుళములోని యొకశాసనము; ధూర్జటి రచించిన కాళహస్తీశ్వర శతకము, గౌరన రచించిన హరిశ్చంద్రోపాఖ్యానము.

(3) తోంటాను, మొద.—

11-వ శతాబ్దము బెజవాడలోని మూఁడు శాసనములు; 18-వ శతాబ్దపు నాలుగు శాసనములు; పదుమూఁడవ శతాబ్దపు రెండు శాసనములు; 14-వ శతాబ్దపు ఒకశాసనము;—ధూర్జటి రచించిన కాళహస్తీశ్వరశతకము (1550 సం.)

(4) రెండున్న, మరిన్న, వేయిన్నేనూరు, మొద.—

11-వ శతాబ్దము ద్రాక్షారామనుందలి యొక శాసనము; 12-వ శతాబ్దము యొనమదలలోని యొక శాసనము; 13-వ శతాబ్దపు మూఁడు శాసనములు; 14-వ శతాబ్దపు 15 శాసనములు; 15-వ శతాబ్దపు 12 శాసనములు.—తిక్కన నిర్వచనోత్తరరామాణయము (1200 సం.)

(5) ఏంటాను, అనే, అనేటి, దనకా, కూడాను, ఎవ్వరు తప్పినాను; మొద.—

11-వ శతాబ్దము బెజవాడ 1 శాసనము; 12-వ శతాబ్దము, యొనమదల 1 శాసనము; 13-వ శతాబ్దము 2 శాసనములు; 14-వ శతాబ్దము

4 శాసనములు; 15-వ శతాబ్దము 23 శాసనములు.-శ్రీనాథుని హరవిలాసము (1435 సం.) వరాహపురాణము (1500 సం.)

(6) ఇరువై, ముప్పై, నలుభై, నలుభయి, ఏంభై, మొద.—

11-వ శతాబ్దము ద్రాక్షారామము 2 శాసనములు; 12-వ శతాబ్దము మొనమదల 6 శాసనములు; 13-వ శతాబ్దము 1 శాసనము; 14-వ శతాబ్దము 6 శాసనములు.—శ్రీనాథుని హరవిలాసము (1435 సం.)

(7) రెండో, మూండో, మొద.—

12-వ శతాబ్దము, ద్రాక్షారామము 1 శాసనము; 15-వ శతాబ్దము 4 శాసనములు.—కంసాలిరుద్రయ్య నిరంకుశోపాఖ్యానము (1620 సం.); అప్పకవి (1660 సం.)

(8) చేసుకొని, చేసుకొన్న, మొద.—

15-వ శతాబ్దము తిరుపతి 4 శాసనములు.—రంగరాట్చందస్సు (1790 సం.)

(9) నడపుక వచ్చేటందుకు, మొద.—

15-వ శతాబ్దము, హంపి 1 శాసనము.—పద్మపురాణము (1340 సం.); అనంతునిచందస్సు (1430 సం.)

(10) అందరిచేత, ఇద్దరికి, నలుగురిలో, మొద.—

14-వ శతాబ్దము మొనమదల 1 శాసనము; 15-వ శతాబ్దము 2 శాసనములు.—శృంగారశాకుంతలము (1450 సం.)

(11) దేవున్ని, మొద.—

15-వ శతాబ్దము, తిరుపతి, 1 శాసనము;—రామస్తవరాజము. (1520 సం.)

(12) రాజుకు, ఇందుకు, తూప్పుకు, మొద.—

15-వ శతాబ్దము 7 శాసనములు.—అనంతుని చందస్సు (1430 సం.)

(13) కొమాళ్లు, మొద.—

15-వ శతాబ్దము, బెజవాడ, 1 శాసనము.—సారంగధరచరిత్రము (1630 సం.); హంసవింశతి (1800 సం.)

(14) అనుభవించుము, పాలించక, మొద.—

15-వ శతాబ్దము, తాడిపత్రి, 2 శాసనములు.—మడికిసింగన్న వాసిష్ఠ రామాయణము (1340 సం.); కళాపూర్ణోదయము (1570 సం.)

(15) వెనక, గనక, మొద.—

11-వ శతాబ్దము, బెజవాడ 1 శాసనము; 15-వ శతాబ్దము 4 శాసనములు.—అప్పకవి (1660 సం.)

(16) వల్ల—

15-వ శతాబ్దము, కొండవీడు, 1 శాసనము.—శ్రీనాథుని నైషధము (1435 సం.); మనుచరిత్రము (1530 సం.)

(17) వద్ద—

15-వ శతాబ్దము, బెజవాడ, 1 శాసనము. రంగనాథరామాయణము (1200 సం.); ప్రభావతీపరిణయము (1570 సం.); చిత్రభారతము (1600 సం.)

(18) కిందను—

15-వ శతాబ్దము, గుంటూరు, 3 శాసనములు.—

(19) సంకీర్తనశావ, పండితులచాత, మొద.—

15-వ శతాబ్దము, హంపి, 2 శాసనములు.

(20) యవ్వరు—

15-వ శతాబ్దము, తాడిపర్తి, 4 శాసనములు;—శృంగార శాకుంతము (1450 సం.)

(21) పట్టణం, విశ్వనాథపట్నం—

13-వ శతాబ్దము, యెనమదల, 1 శాసనము.

(22) భంగారం, భావి, భావ, మొద.—

11-వ శతాబ్దము, ద్రాక్షారామము; 12-వ శతాబ్దము; శ్రీకాకుళము 2 శాసనములు; 14-వ శతాబ్దము, యెనమదల, 1 శాసనము; 15-వ శతాబ్దము, బెజవాడ, 4 శాసనములు.

(23) కరణీకం—

15-వ శతాబ్దము, హంపి, 1 శాసనము.

(24) వైకటి, వుత్తరాన, మొద.—

16-వ శతాబ్దము, గుంటూరు, 2 శాసనములు.

(25) మామిడాడ, మొద.—

14-వ శతాబ్దము, యెనమదల, 2 శాసనములు.

(26) బ్రాహ్మలు—

12-వ శతాబ్దము; యెనమదల 1 శాసనము; 14-వ శతాబ్దము, బెజవాడ 1 శాసనము; 15-వ శతాబ్దము, తిరుపతి, 1 శాసనము.—బసవ పురాణము (1320 సం.)

(27) బ్రహ్మహత్య—

15-వ శతాబ్దము, గుంటూరు, 1- శాసనము.

(28) ప్రథాని—

11-వ శతాబ్దము, ద్రాక్షారామము 4 శాసనములు.